E. C. – Epigraphia Carnatica Volumes.

E. I. – Epigraphia Indica Volume.

F. – Hindustani –English Dictionary-Fallon.

J. B. B. R. A. S. – Journal of the Bombay Branch of Royal Asiatic Society.

J. O. B. H. S. – Journal of the Bihar Historical Society.

H. A. S. – Hyderabad Archaeological Series.

H. E. D. (F) – Hindustani–English Dictionary (Fallow).

H. O. D.
H. D. } – History of Dharmasastra. (Kane).

H. V. – Hemadri's Vratakhamda.

I. A. – Indian Antiquary Volumes.

I. C. – Indian Culture. (Journal).

K. – Kittel's Kannada–English Dictionary.

L. L. – Luder's lists (Epigraphica Indica. Vol. X).

L. T. I. – Lexicon of Travancore Inscriptions.

M. – Molesworth–Marathi–English Dictionary.

M E R Madras Epigraphical Reports

MY A R - Mysore Archaeological Reports

M. T L. or T L. — Madras University Tamil Lexicons

N I - Nellore Inscription

P B -Percy Brown's Indian architecture

S I I - South Indian Inscriptions

S I T I - South Indian Temple Inscriptions

T D I — - Tirupathi Devastanam Inscriptions or

T. T. D E S — do do Epigraphical series.

W - Wilson's Glossary of Revenue terms and phrases

తెలుగు

ఆం సా ప. ప — ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక

ఇం — ఇంగ్లీష్

ఉ — ఉర్దు

క — కన్నడము

త — తమిళము

తె శా. కా. శా. — తెలింగాణా శాసనములు_కాకతీయ శాసనములు

తె శా. ఇ శా. — తెలింగాణా శాసనములు_ఇతర శాసనములు

ప. — పర్షియన్

పా ర. మ. — పాండురంగమాహాత్మ్యము

పు. శా.	పురాతనశాసనములు. ఆంధ్రసర్వస్వము. ఎల్లియట్ సంకలనము
భార.	ఆంధ్రమహాభారతము
మ.	మహారాష్ట్రము
వృ ప. కో.	వృత్తిపదకోశము
శ.	శకసంవత్సరము
శ. ర.	శబ్దరత్నాకరము
శా. ప. మం.	శాసన పద్యమంజరి
సం.	సంస్కృతము
సూ. ని.	సూర్యరాయాంధ్ర నిఘంటువు
హం విం.	హంసవింశతి కావ్యము
హిం.	హిందూస్థానీ

TRANSLITERATION

శాసనశబ్దకోశములోని తెలుగు పదములకు ఇంగ్లీషు లిపి వ్రాయుటకు నుపయోగించిన
అక్షరములగుర్తు లీదిగువ సూచింపబడినవి

అ	a	గ	ga	న	na	దీర్ఘము	āīūē
ఆ	ā	ఘ	gha	ప	pa		
ఇ	i	ఙ	n	ఫ	pha		
ఈ	ī	చ	ca	బ	ba		
ఉ	u	ఛ	cha	భ	bha		
ఊ	ū	జ	ja	మ	ma		
ఋ	r	ఝ	jha	య	ya		
ఎ	e	ఞ	ñ	ర	ra		
ఏ	ē	ట	ta	ఱ	ṟ or ṛ		
ఐ	ai	ఠ	tha	ల	la		
ఒ	o	డ	da	ళ	la		
ఓ	ō	ఢ	dha	వ	va		
ఔ	au	ణ	na	శ	śa		
ం	m	త	ta	ష	sa		
ః	h	థ	tha	స	sa		
క	ka	ద	da	హ	ha		
ఖ	kha	ధ	dha	ఴ	z		

గమనిక

[అర్థవివరణములందు దొరలిన తప్పుల సవరణ వీనిని చదువరులు ముఖ్యముగా గమనింప ప్రార్థితులు మిగిలిన ముద్రణస్ఖాలిత్యములు లోపములు గ్రంథము కడపటి భాగమున వేఱొక పట్టికలో నొసగబడినవి]

పుట	తప్పు	ఒప్పు
42	ఉత్తరవాసస్సు *uttaravāsassu* ఉత్తరానక్షత్రము *The twelth lunar star*	ఉత్తరవాసస్సు *uttaravāsassu* ఉత్తరీయము *An upper-garment* (సూ ని) (*k*)
77	కృష్ణాష్టమి *krnāstami* శ్రావణశుద్ధఅష్టమి *The eighth day of the lunar month of srāvana*	కృష్ణాష్టమి *krsnāstami* శ్రావణబహుళఅష్టమి *The eighth day of the dark fortnight of the lunar month of śrāvana*
99	గోరోజనాలు *gōrōjanālu* పశువు పిత్తరసమునుండి తీయబడిన యొకానొక పసుపువచ్చనిపదార్థము *A brighty yellow pigment prepared from the bile of a cow*	గోరోజనాలు *gōrōjanālu* ధాన్యవిశేషము *A kind of paddy* (సూ ని)
101	ఘంటపరియలము, *ghamtapariyalamu* దేవాలయమునందలి పూజోపకరణవిశేషము	ఘంటపరియలము *ghamṭapariyalamu* జేగంట *A gong a flat saucer like bell*
124	తిరునక్షత్రము *tirunaksatramu* రామానుజీయ శ్రీవైష్ణవధర్మమున మృతనక్షత్రము *The period or time of stars during which the Vaishna-vaite Alwars died*	తిరునక్షత్రము *tirunaksatramu* రామానుజీయ శ్రీవైష్ణవధర్మమున వైష్ణవ ఆళ్వారుల జన్మనక్షత్రములు *The birth stars of Sri Vaishnava Alwars according to Vaishnava faith*
138	తోళన్ *tōlan* *The sign of the ablative case*	తోళన్ *tōlan* *The sign of the instrumental case*
176	పట్టోద్ధతి *pattōddhati* రాజ్యాభిషేకమునకు యోగ్యమైనట్టిది యువరాణి *Heir apparent*	పట్టోద్ధతి *pattōdhati* రాజ్యాభిషిక్తురాలు *Woman who is elevated to the crown*
271	విమలతృతీయ *vimalatrtīya* విమలవిదియ	విమలతృతీయ *vimalatrtiya* విమల తదియ

శాసన శబ్దకోశము

అ

అ *a* ఏవార్థకము *An intensive affix* పూర్వతః ఇయ్యారియుం బిల్లెమ ... బోలగరుసున పల్లమున కొండియగుణ్ట నడుమ సీమా। ఆగ్నేయతః ... బిల్లెమ పెద్దపూణ్డియు। నెరపుల యుం బోల గరుసున ముప్పారికల్ సీమా। దక్షిణతః ఇయ్యారియు నెరపులయుం బోల గరుసున। తాడ్లజేవసీమా। *EI* Vol IV, 43 (శ 975) తొణ్టగట్టుయ సీమము సప్తగోదావరియ సీమము *SII* IV, 1114 తోణ్టయ సీమము *SII* IV, 1115

అంకకాఱుడు *amkakārudu* (క అంకకాఱ) శూరుడు అంకకాడు మొనగాడు *A hero A veritable champion* సత్తిగ నంకకాఱ— ... *SII* VI, 102 (శ 928)

అంకణము *amkanamu* ఇంటిలో రెండు దూలములు లేక స్తంభముల నడిమి ప్రదేశము (సూ ని) ముప్పదిరెండు చదరపు మూరలు ఎనిమిది చదరపు గజములు *A space between any two beams or pillars (B) thirty two square cubits or eight square yards (m a m) A measure of land a definite quantity of ground a division of house consisting of so many amkanams (W)* శ్రీమన్మహామండ్డలేశ్వర ఎంగయ్యదేవ మహారాజులు తమ తల్లి దంద్రిం గారికిన్ని సేయించ్చిన ధర్మాలు తమ తాత మాదవవర్మకుం బ్రత్యక్షమైన దుర్గాదేవికి తొలి నిర్మితమై వుండిన గర్భగృహము ముందరి అంతరాళికమున్ను పదిలం సేయించ్చి ఆ ముందరను నల్ల శిలపు రాళ్లను అంతరాళికమును ఆముందరను తొమ్మిది అంకణాల రంగ మంటపమున్ను ఆ ముందరను భోగమంటపమైన మూండు అంకణాల భద్రమున్ను కట్టించ్చి *SII* IV, 789 (శ 1440)

అంకణము *amkanamu* (క అంకె) అధికారము వశము *Authority control* వాసుకి రవి సోమేశ్వరుండు మొదలైన దేవళు ఇభరాంరా అంకణానను ఖిలమై పోతేను *SII* X, 749 (శ 1505)

అంకిలి *amkili* నిరోధము ప్రతిబంధము *Obstruction* తిమ్మారెడ్డిం గారు సర్వమాన్యముగాను దేవరకు ఇచ్చిరిగాన యీ చెరులువాడ దేవరకుం జెల్లనీక యెవ్వరు అంక్కిలి శేశినాను గంగకత్తను గోవున్ను బ్రాంహ్మనిన్నిం జంపిన పాపానం బోవువారు *NI* Ongole, 30 (శ 1404)

అంగజీతము *amgajītamu* స్వంతజీతము *Personal salary* శ్రీ వీర ప్రతాప దేవరాయ మహారాయరు విజయనగరాన సింహాసనారూఢులై ... చేయుచుండంగాను, ఆ దేవరాయ మహారాయుల కుమారుండు శ్రీ వీరరామచంద్రరాయ ఒడయలు ఉదయగిరిన సుఖాన రాజ్యము చేయుచుంను కట్టిగ కంటినాయని గారి కొడుకు భావినాయని గారికి అంగజీతానకు బోయ వీళ్లలో యిచ్చిన గుందుళ్లపాటి పొలములోను *NI* Kanigiri, 4 (శ 1338)

అంగటి ముద్ర సుంకము *amgati mudra sumkamu* అంగడ వీధిని అమ్ముటకై తెచ్చు ధాన్యాది సరకులపై ముద్ర వేయుటకు విధింపబడిన పన్ను లేక రుసుము *Fees levied for affixing seal on the produce brought for sale in the market* కాకతి కుల తిలక ప్రతాప రుద్రదేవ మహ రాజు పృథివి రాజ్యము సేయుచుండ్డంగా శ్రీ మద్దేవరి నాయనింగారు దేవర అంగ్గభోగలకు ధారాపూర్వకము సేసియిచ్చిన వ్రిత్తి దేవరపసులకు పుల్లరి మాన్యమున్ను సుంకం సర్వ మాన్యంగానున్ను అంగటిముద్ర సుంకంవల్ల నిత్యద్రమ్మన్ను బచ్చులు దీయం సర్వ ... *NI* Darsi, 35 (శ 1232)

అంగడ సిద్ధాయము *amgada-siddāyamu* అంగడిపై నిర్ణీతమైన పన్ను *Fixed fee collected from each shop or stall* అంగడ సిద్ధాయము ఇంటికి రు ౧ దేవరకుంగానికి ఇంటివ ... *HAS* 13, 36 (శ 1046)

అంగడి నాయకుడు *amgadi nāyakudu* దుకాణములపై అధికారి ఆపణాధికారి *Superintendent of market* ఒడ్డవాది చింగమ శెట్టి మనుమండు భీముశెట్టి కొడుకు అంగడినాయకుండైన అజ్జను శెట్టి *SII* V, 1163 (శ 1206)

అంగడివిధి *amgadivīdhi* దుకాణములున్న వీధి *A market place or street where shops are kept* శ్రీ వీరసదాశివరాయలు విద్యానగరమందు రత్నసింహాసనారూఢులై పృథ్వీరాజ్యము ఏకచ్ఛత్రమై యేలుచుండగాను। శ్రీమన్మహా మండలెశ్వర మాడరాజు మల్లరాజుం గారి మనుమండు వల్లభరాజుంగారి కుమారుండు తిమ్మరాజుంగారు విద్యానగరము పెద్ద అంగడివీధి మైలసంతకు పడమటనుండే మాధవదేవరకు ఈ రంగ్గమంటపము అంకణాలు ... అంకణాలున్ను సమర్పించెను *SII* IV, 248 (శ 1467)

అంగడిసుంకము *amgadisumkamu* బజారులో గాని, సంతలో గాని అంగడిపై విధింపబడు పన్ను (త అంకాటికూలి) *(1) Tax collected from stalls opened in the Bazaar (T L) (2) A tax on shops or stalls of a village in which there is a market (W)* (1) మలయమున గణపతిదేవ మహారాజులు తమ జీయ మహాదేవ రాజు పేరు సెప్పి గజ్జరన మహాదేవేశ్వర శ్రీ మహాదేవరను ప్రతిష్ఠ సేసి నివేద్యపడులకూను అంగరంగభోగాలకూను నందమూరుపల్లియ చుటూను అంగడిసుంకము నగతిల చిన్నము గోమట్ల పరక వీసము యెడ సుంకపం గుడిమట్ల పెనుముట్లలం నీంటికి దీపలకు గం ... ఆతుకూర కండ పొలాన ఖం బండిని కుంసెండు పెటుకమానెండుగా లెకను ఆ సంద్రాక్కర్క స్థాయిగా నిల్పె॥ *SII* V, 116 (శ 1170) (2) అమల్లె బోయని పెద్దకొడ్కు పారిసెన బోయుండు గుడివాడ కుందేశ్వర శ్రీ మహాదేవరకు నిచ్చిన అంగడి సుంకము ఏమి సర కమ్మినాను మాడ

వీసాము లెక్కను వెలి వ్యవహారులు పెట్టువారు కోమటి పెండ్లిని కూంత్తువారు రుంక అచ్చువారు *SII* V, 212

అంగభోగము *amgabhōgamu* గర్భగుడిలోని మూలస్థాన దేవరకు చేయు స్నానవసనాభరణగంధపుష్పధూపదీపనైవేద్యాది వైభవములు *Various forms of enjoyments for the fixed image in the garbha–gṛha* చూడుడు-రంగభోగము (1) కాకతియ్య గణపతి దేవమహారాజులు రాజ్యంబు సేయుచుండంగా సకల రాజ్య సముద్ధరుండును శ్రీ కరణాధిపతియు నైన శ్రీ నామదేవ పండితులు పల్లినాంటిలోని దుగ్యపట్టణమునందు వంకేశ్వర దేవరకూం బరివార దేవతలకూ మధ్యాహ్నపు మూవటి జీవిరం బియ్యం నాగేశ్వర దేవరకు ఇరు ప్రొద్దటి జీవిరము బియ్యం పాగేశ్వర దేవరకు ఇరుప్రొద్దటి జీవిరం బియ్యం ఈ జీవిరాల వప్పునకుం బెసలు మా౩ ఈ జీవిరాలకు నెయిసోలలు ౩ వంకేశ్వర దేవరకు అఖండం నేతి దీపం అఖండం నూనెదీపాలు నాగేశ్వర దేవరకు అఖండం నూనె దీపం సంధ్యాకాల మన్నిటికి పరివార దేవతలకూ దీప మెత్తేది॥ శ్రీగంధ మెండాటికి గ ౩౦ గుగ్గిలం గ ౩ విడెంపోకలు అన్ని దేవర్లకూ నిత్య ౨౮ అకులు ౧౬ పంచపర్వాలు ౫ కి దేవర విభవ వెచ్చంగ ౨ సేసేది॥ చాతుర్మాస్య నెలలు ౪న్ను నిత్య యేవుర పాన్పతులకు భోజనం తెన్నగాం బెట్టేది॥ ఇంతవట్టు దేవరకు అంగభోగము *SII* X, 334 (శ 1178) (2) ఈ క్షేత్ర మనుభవించి దేవరం గొలిచిడి సానులు నరిసింహ్యాదేవ చక్రవర్తుల భోగస్త్రీ వీరక్కగారి కూంతులు బుద్దెసాని మాంకసానిన్ని గొలవాడ పోతునట్టవుని కూంతులు తల్లసానిన్ని పోలగంగా సానిన్ని అంగభోగ మమృత మణికై పెంకలపాటి ఉత్తరానను కలువలపల్లి పాటి పందుము క్షేత్రము పెట్టిరి *SII* VI, 668 (శ 1359) (3) శ్రీవీరప్రతాప కృష్ణదేవమహారాయలు సింహాద్రినాధునికి శ్రీఅంగభోగానకు గంధం పలం॥ అగరు మా౨ కపూ౯రం చిన్నం కస్తూరి చిన్నం॥ పన్నీరు చి ౪ కుంకుమ పూ౬ చి ౧ పూల దండలు ౪ మాలెలు ౪ *SII* VI, 695 (శ 1441)

అంగము *amgamu* దేహము, శరీరము *Body* బంకాడిన నంగంబు నం బట్టి యాలిని మగని నింకొ్కడు చంపిన దణ్డువు లేదు *EI* XXX, P 280, 284 *(900-1000 AD)*

అంగరంగభోగాలు *amgaramgabhōgālu* (చూడుడు అంగభోగము రంగభోగము దేవుని ఉత్సవవిగ్రహమునకు చేయు గీతవాయిద్య నృత్యాది వైభవములు *Different kinds of enjoyments associated with the processional deity Decoration and illumination of God (B)* (1) శ్రీ వెలినాటి గొంకరాజులు శ్రీ త్రిపురాంతక దేవర అంగరంగ భోగాలకు కమ్మనాంటిలోని గుండేటిదరి బేటలపాడు చతుస్సీమమూనను ధారాపూర్వ౯కము సేసి ఇచ్చె *SII* X, 63 (శ 1028) (2) శ్రీ మన్మహా మండలేశ్వర కాకతియ్య రుద్రదేవ మహారాజులు శ్రీమత్ కుమారగిరి త్రిపురాంతక దేవర అంగరంగ భోగాలకు కొండవల్లి నాంటిలోని రేవూరును చతుస్సీమమును సకలాయ సహితముగా ధారాపూర్వ౯కముగా నిచ్చిరి *SII X, 241* (శ 1107)

అంగరక్ష *amgaraksha* శరీరరక్షకుడు *Bodyguard* కకేత రుద్రయ రాజులు అంగరక్ష *SII* VI, 591 (శ 1197)

అంగరవారము *amgaravāramu* అంగారకవారము, మంగళవారము *Tuesday* కుంభమాసమున కృష్ణపక్షమున అంగరవారము నాణ్డు *SII* IV, 1337. (శ 1086)

అంగరేక *amgarēka* దేవుని విగ్రహమునకు చందనాది మైపూతలగావించి, అలంకారవస్త్రాదికముల గావించు దేవకర్మి *One who decorates and embelishes the deity* శ్రీ గోపినాథదేవర విత్తి క్షేత్రాలు సేసిన క్రమము రంగభోగాల వారి జీత రావులు అంగరేకకు న ౫ *SII* X, 422 (శ 1191)

అంచులవారు *amculavāru* చిత్రకారులు వస్త్రములకు అంచులు నేయు నిమిత్తము చిత్రములు వ్రాయువారు ముచ్చి (వా) *Persons who prepare designs for the borders of cloth for the use of weavers Designeis painters (B)* యేకలాస ఖానునింగారు అద్దంకిసీమలో ధర్మవరమునందు తన పేర యేకలాసఖానపుర మని పేట కట్టించి ఆ పేటకు కౌంలు ఇచ్చిన వివరం॥ మగ్గంలోకి సాలె జాంగ్రడ వారు మొదలి వహిర్ం॥ రెండోవహిర్ం॥ మూండోవహి మాల మగ్గాలకున్నుర్ం॥ అంచులవారు మొదలి వహిర్ం॥ రెండోవహిర్ం *SII* X, 753 (శ 1522)

అంజీపని *amjīpani* చెఱువులు, ఏటికాల్వలు మరమ్మతు చేయుటకు రైతులు ఎకరా కొక్కరు చొప్పున జేరి ఎట్టి కూలి గొనక చేయుపని *Customary labour Forced labour (m a m)* వీండ్లకూ వుండె పశ్వులు సన్నజీవాలున్ను పుల్లరి లేకుండానున్ను యిదేగాక వీండ్లతో పాటు చెర్వుల అంజీపనిచేసే ఈ నాల్గు గ్రామాదులలో వుండె వాడ్డెలు పుల్లరి మాత్రం లేకుండానున్ను *NI* Kandukur, 48 (శ 1573)

అంజ్జివణ్ణతువ్యాపారి *amjjivannatuvyāpāri* సంచానసంవారు (త అంచువణ్ణం) ఒకనొక వర్తకసంఘము దానికి చెందిన వర్తకుడు *Trade guild (T L) (2) A merchant belonging to a tiade guild* శ్రీమతు విశాఖపట్టణంమ్మైన కులోత్తుంగచోడ పట్టణమున నగరము పన్నిద్దఱును మకులవల్లి పట్టణమున అంజ్జివణ్ణతువ్యాపారి పత్తనాదిత్య మలమాండల మాతామనకు నిచ్చిన శాసనపత్రము *SII* X, 551 (శ 1018)

అంటన్య *amtanya* భోజన పాత్రము *A plate for food offering to the deity* శ్రీ నరసింహ తీర్థ౯ శ్రీపాదాలు శ్రీ కుమ్మ౯ నాథుని నగరియందు శ్రీ రామనాథునికి సీతాపరమేశ్వరిన్ని లక్ష్మణ దేవరన్ను ప్రతిష్టించి అంట్టన్యమగా ఉరువులు పది ఇంతవట్టు శ్రీ రామనాథునికి పెట్టిరి *SII* V, 1172 (శ 1215)

అంటిది *amtidi* అటువంటిది అట్టిది అమహదర్థక ప్రథమైకవచన రూపము *The singular of the third person nueter* యీదివియ ఆచంద్రాక౯ము నడపంగలయంటిది *SII* V, 1032 (శ 1048)

అంతరంగకుడు *amtaramgakudu* రాజవైద్యుడు *A Court physician* ఖల్గు ఖండ విషయే మహాసామన్త, శ్రీ సామన్త, దండనాయక, అంతరంగ కుమారామాత్య। ఉపరిక। విషయపతి। గ్రామపతి। భాగి। భోగ్యాది విషయ జనపదానాం అన్యాంశ్చ చాట భట వల్లభ జాతీయాన్ యథార్హం మానయతి ఆదిశతి చ విదితమస్తు *EII* XXIV-17, P 133

అంతరాయము *amtarāyamu* (1) దేవాలయాంతరాదాయము (2) భూఫలసాయముపై చెల్లించు రొక్క రూపమగు పన్ను *(1) In-*

ternal revenue of a temple (LTI) (2) Along with kudimai (Paid in money) implied dues payable on the produce of land This is paid in money (M E R 1923-24), P 110 (1) భీమేశ క్రముకవనాలి పాలికై యోఽదేయః స్యాత్ర్పతిసమ మంతరాయసంజ్ఞః *SII* IV, 1214 (శ 1088) (2) కోన సత్యరాజుల కొడుకు భీమరాజు అంతరాయములో పైన సమస్తాయములు విడిచి సర్వకార పరిహారముగా ధర్మువుగా నిచ్చిన నేల ఖణ్డువులు ౩౹ *SII* IV, 1098 (శ 1075) (3) తాలంద పంద్రెణ్టిలోని తటాకాన వలయు చుట్టున భూమి సమస్తాయములు కోరు అంత్తరయ అభినవాయములు శ్రీ కామార్ణవ దేవర వీర భద్రేశ్వర దేవర సన్నిధానమున ధారాపూర్వకము సేసి ఇచ్చితిమి *SII* X, 707 (శ 1075) (4) శ్రీ రాజేంద్ర చోడిపణ్డయ నంత్తరాయము లోపుగా సప్తగోదావర సంగ్గమమున శ్రీమారిహారేశ్వర దేవరకు హవిబల్లియచ్చనలు నడుచునట్టుగా ధారాపూర్వకము సేసి సర్వకరపరిహారముగా ఇచ్చిరి *SII* IV, 1059 (5) తిరివీథి, అణ్డరులు, మేదఱు సామణ్డరు పెమ్మడి అణ్డరు విచ్చిన పొలనకుం ద్రావిణ్డికి అప్పబోగసానివి సంప్పదలు లోపు గోమణ్డల మరియాదలు బాయ మెచ్చెడి అర్ద్దాయ, అంతరాయ, వెణ్డయ కారములులోపైన సమాస్తాయములు ఇచ్చితిమి *SII* IV, 1048

అంతరాళమండపము • *amtarālamandapamu* గర్భగృహము ముందలి మండపము *Porch before sanctuary of the temple Ante-temple*

గర్భగృహము	అంతరాళికము	ముఖమండపము

(1) నాగేంద్ర దేవ చక్రవర్తికిని భవాని దేవంమ గారికిని సుపుత్రుండైన కుమార యెఱ్ఱమయంగారు సమర్పించిన ధర్మాల వివరం పంచ్చ ధారలలోను పెట్టిన క్షేత్రం వీరికి అంతరాళ మండపము వరుంపించ్చి *SII* IV, 663 (శ 1354)

ఆంతరాళికము *amtarālikamu* అంతరాళ మండపము (*Same as amtaralamandapamu*) సీ॥ డంబైన గర్భగృహం బంతరాళికంబును ముఖమంటపమును జెలంగ (హం విం 1 180) ఆ కేశవునికి గర్భగృహం అంతరాళికాలున్ను భూదేవి లక్ష్మీదేవికి గరుడ కంభమున్ను నీలకంఠేశ్వరుని గుడిని తమ తండ్రి మల్లమరాజుకున్ను తమ తల్లి గంగ్గమంగారికిన్నిం బున్యంముగాను అనంతములైన దండములు సమర్పించ్చి ప్రతిష్ట శేశెను *SII* X, 746 (శ 1487)

అంతవట్టు *amtavattu* అంత మేర వ్యాపించిన ప్రదేశము *The area Covered by the entire place* నానాదేశినగరం సంఘానము పొత్తపినాడు అంతవట్టూను త్రిపురాంతకం పేరిట నమ్మిన సరకునకు మాడను రెండేశి కనరి వీసాల లెక్కను మగమ ఇచ్చిరి *SII* X, 429. (శ 1192)

అంతవట్టు *amtavattu* సర్వము *All* అంతయును స్వస్తి శ్రీ మన్మహా మండలేశ్వర మూరురాయజగద్దళ చలమర్తిగండ కాకతియ్య రుద్రయ్య దేవమహారాజుల లెంకక శ్రీ త్రిపురాంత్తక దేవ దివ్య శ్రీ పాదపద్మారాధకులైన శ్రీమంతు శ్రీకంఠ శివగురు దేవకుల హస్తానం దగిన అంతవట్టు అత్తఽ మిచ్చి *SII* X, 428 (శ 1192)

అంతవట్టు *amtavattu* అపరిమాణముకొలది, యావత్తు, అంతపర్యంతము *All, the whole* దోచెన పెగ్గడ గణపయ సంసిద్ధస్థానమ్మైన వేల్పూర అడ్డవట్టమేర అంతవట్టూను యేమి యేనాను విలిచిన అమ్మిన *SII* X, 314 (శ 1169)

అందలము *amdalamu* (సం ఆందోళః) పల్లకి దేవుని యూరేగింపుటుత్సవమునకై వినియోగింపబడు పాలకి *Palanquin for the procession of the deity see Upparapu godugulu* మహాదేవరకుం జేల్లేటి వైభోగాలు అంద్దలమూను భారతి జయ మార్గ (శ 1318)

అందలము *amdalamu* (సం ఆందోళః క అన్దళ) పాలకి సామంత చిహ్నములలో నొకటి *A palanquin An insignia of a subordinate chief* శ్రీలలనుండు దాయగజసింఘము సోడియ గొంకకధారిణీ పాలక శేఖరుం డతని భక్తికి శక్తికి మెచ్చి యందలం బాలలితాతపత్ర నిచయంబును గాహడునుం దయారస ఘాలితదోషపంకుడగు కంటని కిచ్చె నమాత్య లక్ష్మితోన్ *SII* IV, 675 (శ 1062)

అందు *amdu* అధికరణమును దెలుపు సప్తమీవిభక్తి ప్రత్యయము వైషయిక సప్తమి *In relation to Locative affix showing relationship* కం౹ చతురుపధాశుద్ధమహా౹ మతి గంటని తమ్ముం డుచితమార్గుఽండు గొంక౹ క్షితిపాలకునం దనిమిష౹ పతియందు గురుండు పోలెం బరగుచు నుండెన్ *SII* IV, 675 (శ 1062)

అందుల *amdula* అందు సప్తమీవిభక్తి ప్రత్యయము ఏకవచనార్థము *Singular locative affix* అందుల గొల్లమంతయును ఈ మూాండు దీపములు నడపింప్పంగలవారము *SII* X, 208 (శ 1122)

అంబరము *ambaramu* (సం అంబరం) ఆకాశము శూన్యమను సంఖ్యకు సాంకేతిక పదము *The sky, the symbolic expression for number zero* శాకాబ్దే చంద్ర బాణాంబర శశిగణితే సౌమ్య సంవత్సరే *SII* X, 27 (శ 1051)

అంబష్ఠుడు *ambastadu* మంగలివాడు వానికి ప్రత్యేకముగా గ్రామములో నిచ్చిన వృత్తి సూచితము *Barber a seperate gift of land is provided along with other propessional of the village* అంబిష్ఠస్యైకః౹ ఇతిగుణవృత్తి భాగాద్వశః E IV 10 (శ 1024)

అంబిక *ambika* తల్లి గౌరవపూర్వకమైన స్త్రీ నామాంత్య పదము *An honourable suffix to the names of women of status* వెలనాటిలోని చావులూరికి రడ్డియైన అయ్యతునాయకునకుం కులాంగనయైన అయ్యమాంబిక చావులూరి శ్రీగోకేశ్వర దేవరకు నఖండవర్తిఽ దీపమున కిచ్చిన గొఱియలు ౨౫ *SII* X, 112 (శ 1065) 33 (4)

అంబుదపథము *ambudapathamu* ఆకాశము శూన్యసంఖ్యకు సాంకేతిక పదము *A symbolic expression for number zero* శాకాబ్దే గుణ భూభృదంబుదపథ శ్వేతాంశుభి స్సమ్మితే *SII* IV, 676 (శ 1078)

అంబుప్రదానము *ambupradānamu* వాపీకూప తటాకాది జలాశయ ప్రతిష్ఠ ప్రపాస్థాపనము *The consecration of wells, tanks and watersheds for the use of water by the public* గేహదానం వివిధతర వటీదాన మంబుప్రదానం *HAS* 13 50. (శ 1198)

అంమజియ్య *ammajiyya* అమ్మజియ్య అమ్మవారు దేవుని భార్య *The consort of the deity* అనపోతాయరెడ్డింగారి కుమారుండు కొమరగిరిరెడ్డింగారు ప్రిథివి రాజ్యము సేయుచుండ చొక్కన సింగనంగారిని తంగ్గెడ యేలం బెట్టినను శ్రీ అనంతగిరి శ్రీనరసింహుండు చొక్కనంగారికి సంన్నిధైతేను శ్రీనరసింహునికింన్ని అంమజియ్యాలకుంన్ను ఆడువార్లకుంను కలుతిరుముట్టులు గట్టించ్చి ఆగమోక్త ప్రకారాన ప్రతిష్ఠలు చేయించి *SII* X, 565. (శ 1313)

అంమ్మంగారు *ammmamgāru* గ్రామదేవత *Village goddess* కంమ్మదాఇపల్లె అమ్మంగారిక్కి అమృత పడ్లకుంన్ను దీపారాధన కున్ను *NI* Rapur, 10

అంమ్మవారు *ammmavāru* గ్రామదేవత *Village goddess* అంమ్మ వారి పుభయం గుమ్మరాజు గురవయ్య సదాశేవ *NI* Nellore, 119

అక *aka* అక్క స్త్రీనామాంత్య పదము దారక = దారక్క కామక = కామక్క, ఎఱియక = ఎఱియక్క *An honorafic suffix to the feminine names* (1) ప్రోలనకూంతుఱు పేరక *SII* IV, 676 (శ 1073) (2) సానిసూరనదారకయు ఎఱుయనకాటకయు కొమ్మనప్రమానకయు ప్రమానవకామకయు కానువకాలెకయు మల్లవ ఎఱియకయు కేశవమల్లకయు *SII* VI, 200.

అకరము *akaramu* పన్నులేని భూమి అగ్రహారము *Place or land or property obtained free of tax or exempted from payment of tax An agrahara* శ్రీకాంతా నిలయంబు శిష్ట జనతా సేవ్యంబు శాలివనానిక। ప్రాంత జలాశయోద్గత ఒనన్నీరేజకో భాన్వితం శాకీన్న ద్విజనర్దనంబు రమణీయ స్థానమై కమ్మలో। నాకా ధీశపురంబు కంచె నిది మేల్నా నొప్పు రాయూరిలను। రాజితకీర్తులట్టి యకరంబునం గమ్మ కులోద్భవులు *SII* VI, 235 (శ 1080) శ్రీ కరణ రాచపడి హత్తుపురవరిసూరపోతు అమరవెల్లి గ్రామమునన్ను పదిపుట్ల భూమి తాంబ్రశాసనము అకరముంగా బడసి *SII* V, 1342

అకాకాని *akākāni* (ప అకాకానీ హిం ఆగాఖాన్) నాయకుఁడు *The Chief the leader* ను (వాలాలాయిం)గారు చెప్పన్న దేశాలకూ పాచ్ఛాయి చేస్తుపుండంగాను అమారతు అయాలతు పనహో మొకబ్రజుల హాజరతు అకాకాని లవారు *SII* X, 772 (శ 1618)

అకాళప్రసాదంపళ్యము *akāla-prasādam-palyamu* అకాళప్రసాదమను భక్ష్య విశేషము అది యుంచిన పళ్ళెము *A kind of edible and the plate containing the same* శ్రీవల్లభునికి సమర్పించి యీ ఐయిదు గ్రామాల ఆయంవల్లాను శేశిన నిత్యనైవేద్య కట్టడ ,అకాళ ప్రసాదం పళ్యాలుఃు *SII* IV, 981. (శ 1440)

అకు *aku* అగు, అవు. పళ్ళుమహా పాతకన (కు) పళ్ళుమహా పాతకు అగు *EI*, XXVII, 42 A,C *(600 700 AD)*

అక్కసాల *akkasāla* (క అక్కసాలె త అక్కసాలై) స్వర్ణ కారుడు *A goldsmith* ఇతి కర నిశ్చయ మకరో దాచంద్రాక్కకం వరాంతకో నృపతిః। అక్కసాల పేరు మట్టికి చి ౮ *SII* IV, 1384

అక్కాలపాయసం *akkālapāyasam* భక్ష్య విశేషము *A kind of edible* పొత్తపినాంటి సీమలోని తాళ్లపాక గ్రామం ౧ ఈ గ్రామ మందుగల రొఖధాన్యాలు సవ్వఁమున్ను దేవుని శ్రీ భండారానకు రూపుసేసుకొని దేవునికి దిన ౧ కి అరగించే అమృత పడి నైవేద్యం పళెలు ౧౦ అక్కాలపాయసం మండ్లలు ౨ అప్పపళు ౨ ఈ మరియాదను ఆచంద్రాక్క స్థాఇగాను నడపంగల వారు *SII* IV, 282 (శ 1486)

అక్షతదియ *aksatadiya* అక్షయ తృతీయాతిథి వైశాఖ శుద్ధ తదియ అక్షయ పుణ్యమును గలిగించు పుణ్యతిథి ఈ దినము కృతయుగారంభమని భావింప బడుచున్నది దీనినే పరశురామజయంతియని పిలుతురు ఆ నాడుచేయు స్నాన, దానాది కార్యములవల్ల అక్షయ పుణ్యము లభించునని భావింపబడుచున్నది *The third lunar day of the light half of Vaisakha It is supposed to be the anniversary of creation or the first day of Satyayuga or Kritayuga It is considered to be the birthday of Parasurama The merit obtained from taking a bathe and from offerings on the day is considered to be imperishable and hence the name* జయ సంవత్సర వైశాఖ శు ౩ అక్షతదియ మన్వాది పుణ్యకాల మందును *NI* Gudur, (III) (శ 1456)

అక్షపటలుడు *aksapata'udu* అక్షపటలము = వ్యవహారపత్రములు జాగ్రత్తపరచు కొట్టు దాని రక్షకుడు *Person in charge of records Keeper of record room* దేశాక్షపటలాధికృత హరిదత్త సూనునా మ పరేణ లిఖిత మితి *EI* XII,

అక్షయదీపము *aksayadīpamu* అఖండదీపము *A perpectual lamp* ఉదయగిరి సాధించి పడిరాయని దోలి దాక్షారామ భీమేశ్వర దేవరకు అక్షయ దీపంబులు నిలిపి ధర్మసమేతుండైన రాజెనాయకునికి *HAS* 3 (శ 1157)

అక్షయపుణ్యము *aklhayapnyamu* క్షయములేనిపుణ్యము *Inexhaustible religious merit* శ్రీ కొప్పేశ్వర శ్రీమన్మహాదేవరకు కాకతీయ్య ప్రతాపరుద్రదేవరాజులు ప్రిథ్వీరాజ్యము సేయంగాను స్వస్తి శ్రీ మన్మహాప్రధాని అంనయప్రెగ్గడ వారికి అభివ్రిద్ధిగాను అక్కయం గారి కొడుక్క రుద్రాజునింగారి తంముండు లింగముంగారు మల్లయంగారికి రుద్రదేవనింగారికి అక్షయ పుణ్యాలుగాః *SII* V, 110 (శ 1239) శ్రీమతు వేమయరెడ్డింగారు తమతమ్ముండు మల్లయరడ్డింగారికి అక్షయ పుణ్యముగాను గుడిమీంది సువన్న కలశాలు ఐదున్ను పహిండిపట్టమున్ను కల్పాంతర స్థాయిగాను సమప్పణ సేసిరి। *SII* VI, 243 (శ 1267)

అక్షయభండాధికారులు *aksayabhamdādhikārulu* అక్షయము = తఱుగని, భండారము = బొక్కసము, అధికారి = పరిపాలకుడు, ఉద్యోగి *The superintendent of the treasury which is inexhaustible or which is always full* ఆత్రేయ గోత్రుక్షైన

పెద్దిసోమయాజుల పుత్రులు నారాయణవాజిపేయాజుల పౌత్రులు అక్షయ భండారాధికారులైన నారాయణ ప్రధానులు "తస్యాన్వదన తథండారాధికృతో స్థిరః। నారాయణబుధః ప్రధాని రితి విశ్రుతః॥ *SII* VI, 982 (శ 1218)

అక్షయసుకృతము *aksayasukrtamu* అక్షయము+సుకృతము క్షయములేని పుణ్యము *Inexhaustible religious merit* అల్లాడ్రెడ్డిం గారి కుమారులైన వీరారెడ్డింగారికిన్ని వేమారెడ్డింగారికిన్ని అక్షయ సుకృతంగాను నాణ్ణరెడ్డి పోతిసేండు చేయించ్చెను *SII* V, 673

అక్షరము *aksaramu* అకారాది వర్ణములు అక్షరాలా యనగా అంకె లను లిఖితపూర్వకముగా చెప్పుట *The figures expressed in words or writing* శ్రీ వీరప్రతాప శ్రీవీరకృష్ణదేవరాయ మహారాయలు తిరువెంగళనాథుని దర్శించి తిరువెంగళనాథ దేవునికి కనకాభిషేకం చేసిన రాఖవరహాలు గ 30 000 అక్షరాలాను ముప్పైవేలవరహాలున్ను *SII* IV, 282 (శ 1486)

అక్షోదకధారాపూర్వకము *aksōdakadhārapūrvakamu* భూమి దానము అక్షతలతో నీరువిడిచి చేయువిధానము *Gift (of land) made with libation of water and consecrated rice* శ్రీవత్సగోత్రం ఆపస్తంభ సూత్రం యజుశ్శాఖాధ్యాయులైన బెన్నెకంటివిశ్వనాథయ్య కొమాళ్లు మల్లరుసయ్యవారు చందలూరి పొలాన ఇచ్చిన క్షేత్రం గ్రామం దక్షిణపు దిక్కున రావినూంతుల చెరువుకు తూర్పునాను, పూరితూర్పు నాను కూడాను కేసరిపాటిని క్షేత్రం ౫ ౦ అక్షోదక ధారాపూర్వకము గాను ఇస్తిమి *NI* ongole, (28) (శ 1456)

అఖండదీపహస్తప్రతిమ *akhamdadīpahastapratima* హస్త ప్రతిమాకారముగల అఖండదీపస్తంభము *A lampstand made of a figure with hands* గంగామహాదేవింగారు శ్రీ కూమ్మనాధుని సన్నిధిని అఖండదీపహస్తప్రతిమన్ను సమర్పించిరి పాదాదాచంద్ర తారాకర్కం దీపహస్తాం సుశోభితాం। కూమ్మనస్యాగ్రే ప్రదీప్యర్థ ప్రతిమామప్రతిభాం ॥ *SII* V, 1189 (శ 1265)

అఖండ నెయి దీపము *akhamda nera dīpamu* దేవాలయములో నిత్యము దేవుని సన్నిధిని వెలిగెడు దీపము *A lamp which is always kept burning a cresset* శ్రీ రంగనాథ భట్టోపధ్యాయ భార్య గంగాదేవి తన భర్తకు పుణ్యాభివృద్ధిగా శ్రీ నరసింహనాథుని సన్నిధియందు నిత్యమున్ను అఖండ నెయి దీపము వెలుంగుటకు శ్రీ భండార మందు పెట్టిన గండమాడలు పద్దెండు చిన్నలు ఏను *SII* VI, 886 (శ 1211)

అఖండ వర్తిలోహ దండుదివియ *akhamda-vartilōha-dandu divıya* ఇనుప కమ్మితో జేయబడిన అఖండ దీపము *A lamp post made of iron* వెలనాణ్టి పలివేరి త్రిపురుష దేవరకు నాచంద్రార్కర్క మఖండ్డ వత్తి దివియలు మూండ్టికి దండ్ణనాయక తిక్కపయ్య నాయకు లిచ్చిన గొఱియలు నూటయేంభది *SII* X, 6 (శ 965) అఖండ్డ వత్తి దివియ అరకు ఇందుల గొల్ల భీమయ బోయుని కొడుకు కాటియ బోయండ్డైన శ్రీ పురుషోత్తమ కోని వనమునం బెట్టిన ఇన్పయొద్దు ౨౫ లెక్కను నిత్యయ పడి యరమానిక నెయి పోయంగలవారు *SII* V, 21

అఖసాలి *akhasāli* (క అక్కసాలె త అక్కసాలై) స్వర్ణకారుడు *A goldsmith* శంకర సూమనా ఉత్కీర్ణం శాసనం అధికృత నగన అఖశాలి భోఇనా ఇతి॥ *EI*. XIII, 19

అఖిల దేశాల తెలికి వేగురు *akhila-dēsāla-telikivēguru* వివిధ ప్రాంతములకుచెందిన నేయి తెలిక కులమువారు *The thousand sects of oil mongers belonging to various countries* బెజవాడ మల్లేశ్వర దేవ దివ్యశ్రీపాదప్రద్మారాధకులైన అఖిలదేశాల తెలికి వేగురు బెజవాడ మల్లేశ్వర దేవరముందటి నందిమండపము చేయించ్చిన ధర్మము *SII* IV, 774 శ (1331)

అఖిలదేశాల పదునెన్మిది మంది శ్రీవర్ణవులు *akhila dēsāla padinenmidi-mamdi-Sri-Varh avulu* పదునెనిమిది దేశాలకు చెందిన శ్రీ వైష్ణవులు శ్రీ మద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప దేవరాయ మహారాయలుకుం బుణ్యముగాను కొండ శ్రీనరసింహ దేవుని వసంత పున్నమ తిరునాళ్ల మహోత్సవం అఖిల దేశాల పదినెన్మిది మంది శ్రీ వైష్ణవులున్ను యెంభైఆరు దేశాల చాలు మూల సమస్త భక్తులున్ను వేంచేసి కొలువంగాను *NI* Ongole, 132 (శ 1365)

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకులు *akhilāmdakōti brahmāmda nāyakulu* సర్వజగత్ప్రభువైన దేవుడు *The lord of the entire Universe, a title applied to the supreme deity* అఖిలాండ కోటి బ్రంహ్మాండ నాయకులైన ముక్తనూతులపాటి చెన్నమల్లి ఖార్జునదేవునకు *NI* Ongole, (83). (శ 1327) శ్రీ మద ఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులైన కొంచెలికోట వరద రాజస్వామికి *NI* CP, 12 (శ 1360)

అగండ్డదీపము *agamdadīpamu* అఖండ దీపము *A perpetual lamp a cresset* శ్రీ మోంగోలని శ్రీ మూలస్థాన శ్రీ భీమేశ్వర శ్రీ మన్మహా దేవర ముందటి నందిమండపము నందు అత్తిలి దేవయరడి తమ తల్లి మేడ మరడి సానికి తండ్రి నాగిరెడ్డికి ధర్మునగం బెట్టిన శిలా కంబమూను అగండ్డ దీపమూను *SII* X, 511 (శ 1237)

అగడి, అగడత *agadi agadata* అగడ్త, కందకము *A ditch, a moat* శ్రీ వీరతిరుమలదేవ మహారాయల నవరము చిన్నప్ప నాయనింగారు పెనుగొండ పట్టణం కట్టుక యేలుచున్న తిరుమలదేవ మహా రాయల ప్రతాపాన పెనుగొండ పెద కోటకు ప్రతి పిల్లకోట (ప్రేతి) వాకిళు బురుజులు అగడత మొదలినవి కట్టిచ్చి పెదకోట అగడిన్ని దుగ్గం కోటాను జీర్ణోద్ధారణం చేయించ్చెను *SII* VII, 563 (శ 1499)

అగణ్టు *agantu* గంటు లేక పోవుట గట్టు కరశేషము *Exemplian from gantu* శ్రీ భీమేశ్వర దేవరకు పీట్టమకొడ్కు మడ పలి నూంకొండయైయిన మగదరాయ క్షేత్రపోలు నాణ్ణందమ రట్టడికమున కవడ్డరట్టడికమున అలరోనకు ఉత్తు నేల అగణ్టులోపుగా నిచ్చితిమి *SII* IV, 1250 (శ 1044)

అగుర్వు. *agurvu* (క అగుర్వు) ఆశ్చర్యము. విస్మయము *Amazement, astonishment* (1) అంబరవనువియ ద్రమితాంకుమిత శకధాత్రి

పాబ్దములు బహుధాన్య వర్ష వైశాఖ సితపక్ష వారిజోదరతిథి గురువాసరమున నగువ్యగాంగం గడుభక్తి విషువు సంక్రాంతిం గొట్టియడొన శంకరునకు *SII* VI, 625 (శ 1080) (2) గొడుగులు నందలంబును నగువర్ణగుచున్న మహావిభూతియుం బ్బడసెను విశ్వకర్మ్మముని శార్వ్వతివల్లభుచేత విద్యమెయిం గొడుగులు నన్దలంబును నగువ్వర్గుచున్న మహావిభూతియుం బ్బడసెను నెల్లమడ్డ జనపాలకుచేతను నూరం డమ్మర్ మైయి *SII* VI, 117 (శ 1040)

అగుష్టి *agusti* (సం అగ్నిష్ట క-అగ్గిటిగె) కుంపటి శీతకాలములో చలి కాచుకొనుటకై యేర్పాటైన కుంపటి *A gift of fire place or furnace made to keep warm in winter* ఏవురు బ్రాహ్మణులకు అగ్రాసనమునకు విద్యా చ్ఛత్రమునకుంగా నిచ్చి ఇంద్ద సీతుంగాలమునకు అగుష్టియు డాకాలమునకూం జలివంద్దిరియుం బెట్టించి *SII* V, 1342

అగ్నివిశ్యగోత్రము *agnivisyagōtramu* ఒకానొక ఋషిగోత్రము బ్రాహ్మణ గోత్రము *Linage of a sage Agnivisya* అగ్నివేశ్యస గోత్రాయాశీతితార్కకాయ భోజస్వామినే।

అగ్రమహిషి *agramahisi* పట్టపురాణి *The chief consort, Queen* శ్రీమద్బుద్ధ మహేశ్వరాగ్రమహిషీ గుండాంబికా సువ్రతా। శ్రీమన్మహామండ లేశ్వర బుద్దరాజుల శ్రీమహాదేవులైన గుండమ దేవులు॰ *SII* IV, 680 (శ 1093)

అగ్రహారము *agrahāramu* బ్రాహ్మణులు గాని, వైశ్యులు గాని నివసించుటకై నిర్మింపబడిన గ్రామ భేదము వారికి సర్వకర పరిహారముగా పోషణార్థమిచ్చెడు వసతి బ్రాహ్మణాగ్రహారము *A village occupied by Brahmins or Vaisyas and held rent free under special grants, a village granted to Brahmins in general for sustenance* సీ॥ దక్షిణగంగనాఁ దద్దయు నొప్పిన గోదావరియు జగదాదియైన। భీమేశ్వరంబును బెడఁగగుచున్న శ్రీ పర్వతంబును జూచి యుర్విలోన। ననఘమై శిష్టాగ్రహార భూయిష్ఠమై ధరణీసురోత్తమ మాధ్వర నిధాన। పుణ్యసమృద్ధమై పొలుచు వేఁగిదేశ విభవంబుఁజూచుచు విభుఁడు దక్షి। తే॥ ణాంబురాశి తీర్థంబున కరిగి దురిత। హారియైన కావేరి మహాసముద్ర। సంగమంబున భూసురేశ్వరుల కభిమ। తార్థదానంబు లిచ్చి కృతార్థుఁ డగుచు। భార ఆ ప 130 తస్మైకోరమియనామ్నే సువర్ణ భాణ్డాగార శ్రీ కరణ। ముఖ్యాయా యెలవఱ్ఱు గ్రామ స్సర్వ్వకర। పరిహారేణ అగ్రహారీ కృత్య ఆ జ్ఞప్తిః కటకరాజః। పోతన భట్ట కావ్యం జొన్నాచాయ్యర్ లిఖితమ్। రెండవ అమ్మరాజు ఎలవఱ్ఱు శాసనము *IA* XII, p 91-95

అగ్రహారికుడు *agrahārikudu* అగ్రహారమును బొందిన వాడు, అగ్రహారాధిపతి అగ్రహారములో నివసించువాడు *Officer-in charge of an agrahāra (H O D P 977) Resident of agrahāra* భట్లపల్లె అగ్రహారికుడు కరంరాజు భటు రామరాజు. *NI* Darsi-5.

అగ్రాసనము *agrāsanamu* బ్రాహ్మణ సత్రము అగ్రమనగా భోజన పడి, ఆసనమనగా స్థలము, *Agra — A measure of food given as alms, Āsana=Place (A) A feeding house for Brahmins* సీ॥ అనఘుఁడై యెనుబది యెనిమిది వేవురు। బ్రాహ్మణ ప్రవరుల బ్రహ్మవిదుల। వెలియంగ నల్లిండ్ల నిలిపి ప్రత్యేకంబ। ముప్పంద్రు దాసుల నొప్పనిచ్చి। ముదముతో రక్షించు బదివేవు రుత్తమ। భూవరులతని యగ్రాసనములఁ। గలధౌతమయ పాత్రములఁ బ్రతిదినమును గుడువను గట్టను దొడువఁబూయ। ఆ॥ ననుభవింపఁ గలుగు టదియేమి పురుషార్థమయ్య। కష్టపురుషు నట్టు లొరుల। పేర్మిఁ జూచుచుండ నిర్మించె విధి నన్ను। ననిన శకుని యిట్టు లనియెఁ బతికి భార సభా ద్వి ఆ ప 121 రాజనారాయణ గంగ్గకుల తిలక వైశ్యమారాయని కొడ్కు శ్రీకరణ రాచపడిహత్తు పురవరి నూరపోతు అషవెల్లి గ్రామము నన్దు పదిపుట్ల భూమి తాంబ్రశాసనము అకరముగాం బడసి దీనిలో నేను పుట్ల భూమి గంగ్గనారాయణ బ్రహ్మదేయమున మాధవషడంగవుల కొడ్కు మొదలుగా నేవురు బాహ్మణులకు అగ్రాసనమునకు విద్యాచ్ఛత్రమునకుంగా నిచ్చి ఇంద్దే సీతుంగాలమునకు అగుష్టియు డాకాలమునకుం జలివంద్దిరియుం బెట్టిరి *SII* V, 1342

అచ్చట్ట భట్టా ప్రవేశము *accatta Bhattā pravēsamu* అఛాట భట ప్రవేశము, ఒకవిధమగు స్వామ్యము మండలాధికారులకు, భటులకు ప్రవేశము లేకుండుట భూదానములయందు ప్ర తి గ్ర హీ త ల కొసగు స్వామ్యములలో నొకటి *Not to be entered by (Chatas) District officers and soldiers (Bhatas) one of the previleges confered on the donees in respect of land grants* తాంపవా గ్రామ వాహిర పంచాత్రింశతఁగా మేణసార్థం గోనత్త విషయోయం ప్రసిద్ధాశ్చతుస్సీమా వచ్ఛిన్నః నజలస్థల సర్వ్వ పీడావివర్జితః అఛట్టభట్టా ప్రవేశో భూమిచ్ఛిద్ర పిధాన న్యాయే నాచందాక్కర్ క్షితిసమకాలం మూడవ వజ్రహస్తుని నరసీ పట్నము శాసనము (శ 967)

అచ్చరువు *accaruvu* అచ్చెరువు (ఆశ్చర్యమ్) (క అచ్చరి) ఆశ్చర్యము *Surprise* చం॥ ఉరుతర శౌర్యముం బృథుబలోన్నతియుం దగబట్టి వైచుడున్। హరసుతుశక్తి పోర దహనార్చులు వర్వగ బోరి తాకిబె। ట్టిరుమెయి నుచ్చి క్రౌంచు నొక యించుక పెంపున గెల్చి వేల్పులచ్చరువడి పిచ్చలింప భుజశక్తియు షణ్ముఖు నుగ్రశక్తితోన్। కు సం ఆశ్వా 10 ప 121 శ్రీ మహేన్ద్రిన్ మానరవిమాఉరా పిడుగు మగన్టు పుదలి పేఋలువాన్టు కాపి చోళముత్తురాజు అచ్చవ్వర్గను అరివరజమున్టు అన్వాన్టు, దన్తియమ్మ మాగ్గుతోళన్ పొడిచి పడియెన్ (రేనాటి చోళులు) *EI* XXVII, 42-L (600 700 *A D*)

అచ్చు . *accu* ఇచ్చు నియతముగా చెల్లించు *To give, to supply regularly* (చూడు, సంస్కృత భాగము) (1) ఏంటూ పంద్రెండు గోకన రూకలు అచ్చువాండు *SII* X 35, (శ 1157) (2) ఈ దీపముకాను బోయుండు గొరు ౨౪ అచ్చువాండు *SII* X, 352 (శ 1177) (3) శ్రీ నరసింహనాథుని శ్రీభండారమునకు గండలు ఏడు మాడలు అచ్చి అధివరమున పండ్దుము క్షేత్రము గొని ప్రతిదివసము పుష్పమాలలు చాతుటకు పుష్పవాటిక పెట్టిరి "పంచ్ఛ సంఖ్యాకమాడాః ప్రాదాదాచంద్రతారం హరిశిఖరి తశేపుష్పవాటీ నిమిత్తం" । *SII* VI, 713 (శ 1207)

అచ్చుకట్టు *accukattu* అచ్చు + కట్టు పొలమును వ్యవసాయమున కనువుగ మడులుగా జేయు నిబద్ధము *Preparation of lands for wet cultivation by proper demarcation embanking the*

field in plots or, partitions (B) వీరప్రతాప విజయబుక్కరాజులు అధికారి బొమ్మరాజు శింగరాజుం గారి పంపున మీపూరి అధికారం చేసి నాగరాజుం రాజుంగారిచేత మీరు యిప్పించుకుని రంగచెరు మీదను అచ్చుకట్టు గట్టను యిచ్చిన పది మరుతులలోన రెండు మరుతులు చెరువునకు మాన్యముగాను వెలిసెను N I Darsi 47 (శ 1351)

అచ్చుగాను *accugānu* విధిగా చెల్లించునట్లుగా *To make a compulsary payment* శ్రీ నరసింహనాథుని తిరునాళ పాంక్యన్య దివ్యమహా ఉత్సవాలయందు ఆరగించెడి ఉప్పన్నాలకు శ్రీభండరమునకు తెలికటు అచ్చుగాను గండమాడలు 8 *SII* VI. 969 (శ 1226)

అచ్చువాండు *accuvāṃdu* తప్పక చెల్లింపగలవాడు *A person who must pay the amount without fail* శ్రీమతు దొంతలపాటి పోతె పెద్దింగారు అరదీపము పెట్టినారము శ్రీమత్సేనాధిపతియైన అన్నయ్యంగారు అరదీపము పెట్టినారము ఈ రెండరదీపములును సెల దీపముగా వెన్నబోయనికి పెట్టినారము వెన్నబోయుండు పంటగోరు ౨౪ అచ్చువాండు *SII* X, 386.

అచ్చువొడిచిన భూమి *accuvoḍicinabhumi* అచ్చు కట్టిన భూమి *A land with well defined boundary* పురుషోత్తమమండలి కుణ్డు పెట్టిన అఖండ వర్తి దీపమునకు ఇదేవరగుడి ఉత్తరమున అచ్చు వొడిచిన భూమి గొలకోలను ఏ నూఱు గుంట్లల పుట్టి ౧ *SII* V, 1046 (శ 1109)

అజరతి *ajarati* హజరతి (ప హజరత్ హి హజరత్) రాజులను గొప్పవారిని గూర్చి చెప్పు బిరుదపదము *A title used for rulers and great men* శ్రీ వీరప్రతాప శ్రీవీరరామ దేవరాయ్యల వారు అనెగొంది శింహ్వాసనమందు అజరతి గోలుకొండ చంద్రగిరి, గండి కోట మొదలైన రాజ్యాలు చేస్తుండి మఖాఅలింఖాను కుమార ముముదు ఖానునిం గారికి పాశెం యేలుబడి ముఖాసా యిచ్చివుండ్రి గనక *SII* X 758 (శ 1580)

అజసంక్రమణము *aja samkramanamu* మేష సంక్రమణము *The day on which the sun enters the sign of the Zodaic Aries* శకసమములు మహిగుణ వృషధ్వజ సంఖ్యగం జైత్రకృష్ణ పక్షకతిథిం జంద్రజాహ్నజసంక్రమణంబున *SII* X, 249 (శ 1131)

అజ్యవటని *ajyavatani* ఆజ్య (సం ఆజ్యం) పాలు వటము స్థాలి ఘృతం వా యది వా తైలం పయో వా దధి యాచకం। ఆజ్యస్థానే నియుక్తా తామాజ్యశబ్దే విధీయతే॥(A) *A vessel holding milk* మావటి ధూపావసరానకు నిత్యమున్ను కుంచెండు అజ్యవటని పాలు తెచ్చిపెటను సింగిరి కిల్లారి కొడుకు చంద్రు కిల్లారి వశమున బెటిన మోదాలు ఈరువై పను ౨౫ ఏకాఖండాజ్యయు త్రాధిక మధురపయ శ్శాష్ట కుంభాజ్య సిద్ధాన్ ప్రాదాద్గాస్తత్వసంఖ్యా స్త్రదవనకృతయే వల్లభాస్యాధివృత్త్యై *SII* VI 889 (శ 1287)

అటిక *atika* అట్టిక మూతి వెడల్పుగల చిన్నకుండ దాక (నూ ని) *A small carthern vessel with a wide mouth* ప్రతాపార్జున దేవరాజులు శ్రీ నరసింహనాథునికి నిత్యమున్ను నజుఅవసరమందు అరసోలను త్రిగుణి అనుపము అటికలు ౨ కై రెండు కుంచ్చలు నరహరి వ్రప్రమేదోంద్రిక జామకతిం। ప్రాదాత్ స్వాభీష్టసిద్ధ్యై సకలగుణనిధి ప్రత్యహం సాంధ్యకాలే క్షీరం వస్థాయ భోక్తుం ప్రకటిత విభవస్స్వర్జున క్షోణిపాలః *SII* VI, 829 (శ 1384)

అట్కులు *aṭkulu* అటుకులు అడుకులు వడ్లు నానబెట్టి, యెండబెట్టి, దంచి నవి *Rice, wetted, parched, and pounded* శ్రీకూర్మనాథునికి శ్రీనరహరి తీర్థ శ్రీ పాదములు ప్రతి సంవ్వత్సర మందున్ను ఉప్పన్న ఉపకరణ ద్రవ్యాలకుంగా అట్కులు చుపొల్లుంగా ప ౨౧ *SII* V 1249 (శ 1215)

అట్టి *atti* అట్టివాడు, అటువంటివాడు *Resembling the same person* కంటనామాత్యువర్ణనము శ్రీలలనా పరిగ్రహుండు శ్రీధరునగ్ర తమా భవుండు విద్యాలలనుండు గంటుండుదయస్థితి నొప్పుటంజేసి పౌషణం జేలికి యిచ్చెం జేమ్మినుతికెక్కె వదాన్యత ప్రస్ఫురించె భూపాలక నీతి విస్తరణ వట్టముగట్టె ధరాతలంబునను అట్టి కంటనామాత్యుకుల స్వామి *SII* IV, 675 (శ 1062)

అట్ల *atla* అట్లుగా, ఆవిధముగా *In that manner only* శ్రీ। శొల్లి భీమేశ్వర వల్లభునకు సితమణిబన్ధ మిచ్చె సన్మణియుతముగ నురువిచ్చె గంగనా ంబరువడి వినివారిం బురుమండించునట్ల నరిసిజాస్య *SII* IV, 1007 (శ 987)

అట్లు *aṭlu* భక్ష్య విశేషము *A kind of cake* శ్రీ నరసింహ్వనాథునికి అమృతమణికి శ్రీ అముడుపడి తల్యలు ౧౧ కుడుములు ౧౫ అట్లుభోండలు ౧౦ పునులు ౧౦౦ *SII* VI, 823 (శ 1310)

అట్లు *atlu* అట్టులు, అట్లు, ఆ ప్రకారముగా, విధముగా *particle According to (B)* రమనతో బెజవాడ కెల్ల బెడంగును రక్షయుంగాను న్దమతాత వల్లవరాజు వేరెఱు దానుం గట్టించెం గ్రమమున దానికి కలశ బిడ్డట్లుగా మొగమాడు వమరంగ శ్రీయుద్ధమల్లు డెత్తించె E I XV, 9 (శ 820)

అడ (అడ్డ) *ada* అడ్డ రెండు మానికల కొలది కుంచములో సగము *A measure of two manikas (B)* అఖణ్డవర్తి దివియలు మూట్టికి దణ్డనాయక తిక్కవయ్య నాయకు లిచ్చిన గొఱియలు నూట యేంబది వీనిం జేకొని సంస్తానక్రమమున నిత్య మూణ్డు మానికలు ముప్పది భిమనడం బోయంగల వాణ్డు *SII* X, 6 (శ 965)

అడక్యాముడు *aḍakyāmudu* (త అడకైక+అముదు) **అడికముదు** *adikamudu* తాంబూలము *An offering of betel leaf and arecanut to the deity* సర్వలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజులు కులోత్తుంగ చోడమణ్డలమున గంగ్గంగొండ చోడవలనాంట్టి సకల మంతనాంట్టి రాజనారాయణ పురమున రాజనారాయణ విన్నగుఱు వారి గాడి తూర్పున ముకమణ్డపమున వెలుపల వల్లిపీరమున విజయంచ్చేసి ఉణ్డి నిబంన్ధసేసినపడి అడక్యాముడునకు పొంకలు ౧౫ యాకులు 30 *SII* V, 66

అడప *aḍapa*-అడపము అడపము వాడు తాంబూల కరండవాహి *The person who carries the pouch containing betel and betelnuts etc, for the master or king* శ్రీమతు అనపోతయరెడ్డింగారి ఆనతిని

అడపవేమనం గారు రెడ్డిం గార్కిం బుణ్యముగాను అఖండ దీపాన కిచ్చిన మోదాలు ౨౫ *SII* X, 555 (శ 1278)

అడపము *adapamu* (చూడుడు అడప) కరండవాహి *see adapa* జగనొబ్బగండ గాయిగోపాలా ద్యనేకబిరుదాంకితుండైన దొడ్డమరెడ్డి అల్లాడ భూపాలుని అడపం పెద్దనంగారు *SII* V 113 (శ 1338)

అడపు *adapu* (క అడపు, అడవు) వరుస లేక వంతు (సూ ని) ఉపదర్శనము (1) *Turn, a deposit or pledge* శ్రీమద్దణనాయక మామ పెణయ శ్రీభీమేశ్వరమహాదేవరకుందమ తండ్రి మారినాయకునికిం బెట్టిన అఖండవర్తిఁ దివియ ౧॥ తమతల్లి మల్లసానికిం బెట్టిన అఖండవర్తిఁ దివియ ౧॥ తమకుంగా బెట్టిన అఖండవర్తిఁ దివియ ౧॥ తమ కొడుకు మారినాయకునికింగా బెట్టిన అఖండవర్తిఁ దివియ ౧॥ రెణ్డవుకొడుకు మరినాయకునికిం బెట్టిన దివియ ౧॥ కిలరమునబోలు నలువురుంబూంణ్ట మొదలియడవునగా భీమబోలయాయ్తివసమున విడిచిన యినుప ఎడ్లు ౫౦ నిత్యపడినేతిమాన ౧ రెణ్డవు నడపున ఔంవబోల మెణ్డని వసమున విడిచిన ఇనుప ఎడ్లు ౫౦ నితపడినేతిమాన ౧ మూణ్డవుయడపున నవాలకాప్రోలని వసమున విడిచిన నిత్యపడి నేతిమా ౧ నిచ్చిన ఇనుప ఎడ్లు ౫౦ నత్యపడి నేతిమాన ౧ నాలవనడపున కామనిప్రోల నివసమున *SII* VI, 1068 (శ 1061)

అడఱు *adaru* ఎడరు శోభము, దైన్యము, *Grief sorrow, misery* రమణతో నాదిదామల రాసికెక్క దీనజనుల నడఱెల్లం దీర్చుఁచున్న యన ఘచారిత్రు మామపం డనిన పొగడ విందుము నెల్ల భూభుజుల సభల *SII* VI, 123. (శ 1132)

అడియవాలు *adiyavālu* అడియడు అడియరిం భక్తుడు పాదసేవకుడు *A devotee a worshipper at the feet of the deity or lord* శ్రీవిత్వత్తు చన్ద్రాదిత్యుల కలియన్తగాలంబుగ నడియవాలు కవుల ఆయంబు (విప్పర్ల శాసనము) *SII* VI, 585

అడుక్కోళ్లు *adukkōllu* (త అట్టైకోల్) సంవత్సరమునకొకసారివిధించు పన్ను *An annual levy (L T I)* సీ॥ హేరాదియొద్దాది॥ ఖారాదు అను వచ్చు గోణెఅతగొగాలు గోతములన మాలాసునగలు కంట్లాలు కంబడి కట్టి మూటలు చిక్కాలు బాటమండువల లారణము బట్టువారలడుక్కోలు సుంకము చీటికాసులు మగాలు హంసవింశతి ఆ 4, ప 84 (1) శ్రీమన్‌మహామండలేశ్వర శిద్ధరాజు తింమ్మరాజయ్య దేవమహారాజులుంగారు నాదిండ్ల వద్దను వుర అంగడి ప్రజలకు యిచ్చిన కాంపుకు చేనికి పాళ్ళు ౧ నగరికి పాలున్ను బీడు కాంపుకు నాలుగుపాళ్ళున్ను నగరికి పాలున్ను వులిచెలికె కాంపుకు మూండు పాళున్ను నగరికి పాలున్ను యెడ్లచెలికె కాంప్రుకు రెండు పాళ్ళున్ను నగరికి పాలున్ను ఆయం అడుకోళ్ళు పన్ను పరాయాలు తొలుయేండు మాన్యం రెండోయేండు ౧ కి పంగ రు౧ కిర్ ౬ న్ను మూండో యేండు ౧ కి ర్ ౮న్ను కలకాలానకు చెత్రిశావేదనలు మడి ౧ కి వరు ౧ కి ర్ ౧౦ లెఖను నడుపువారము *SII* VI, 810 (శ 1481) (2) దున్ని పండించ్చిన నానాధాన్యమున్ను త్రిభాగిలెఖను రాజుకు పాలు ౧ కుళావకు పాళ్ళు ౨ బీడుదున్ని పండించిన ధాన్యం రాజుకు పాలు ౧ కళాపాళ్ళు ౩ ఆయమడుకోళ్ళకు ఖ ౧ కి ౧౧॥ *SII* X, 753 (శ 1522)

అడుగడుగు *adugadugu* ఎల్లప్పటికి *Time after time Always* శ్రీ బోడిరాజుల అన్నుపశెయరి కోడుక బాదిరాజెన్వాన్ఘ రాజమానంబు మూన్నువుట్టు ఆణ్లవట్టు క్షేత్రంబును వ సివళయారి యనబు నాకు ఇచ్చిరి దీనిరక్షిఞ్చిన వాని అడుగడు గశ్వమేధంబున ఫలం బగు ప్రాచీనతెలుగులిపి శాసనము *N I Kanigiri (25)*

అడువులొత్తు *aduvulottu* (క త అడి = పాదము) అడువు అడుగు అడుగులొత్తుపాదములొత్తు ఇక్కడ పాదసేవచేయు నను నర్థము స్ఫురించును అడువులొత్తెడి నంగాణ్డి యనగా పాదసేవకురాలైన నంగాణ్డి శ్రీకులోత్తుంగ చోడదేవర అడువులొత్తెడి నంగాణ్డి కూంత్తుఱు ఉయ్యామ కూంత్తుఱు కోనరాజేంద్ర చోడయ రాజుల అనుంగ్గు పెరియాణ్డి *SII* IV, 1249

అడ్డగడసుంకము *addagada sumkamu* అడ్డ యనగా నొకే స్థలమున పెద్దయెత్తున నిత్యమును జరిగెడు వ్యాపార స్థలము వర్తకసంఘము జరిపెడు వ్యాపార స్థలము అట్టి వ్యాపార ప్రదేశమునకు గొనితెచ్చు క్రయ విక్రయ సరకులపై విధింపబడు సుంకము (సం హట్ట) *Adda– Any business constantly going on especially on a large scale, A company or association of persons engaged in the same business, a place where it is transacted, and duty levied on the goods at that place* (1) శ్రీరఘునాయకుల స్థలం చదలువాడ గ్రామానను అంమ్మికొనే పదార్థాఁలకున్ను ధాన్యాలకున్ను వచే ఆద్దంకి అమ్మనబ్రోలి శీమల అడగడ సుంఖము మూలవీసాలున్ను శ్రీ రఘునాయలక్కు సమర్పిఁంస్తమి N I Ongole 31 (శ 1481) (2) రంగపరాజయ్యదేవ మహారాజులుంగారు చదులువాడ శ్రీ రంగనాయకులకు చదులువాడ మల్లవరము అలవలపాడు మొదలైన గ్రామాల అడ్డగడ సుంకం విహిత కట్నాలు స్థలభరితాలు సుంకం మూలవీసాలు బడి మొదలైన సుంక ఆదాయము శ్రీరఘునాయకులకు ధారవోవిన సమర్పిఁంచిరి N I Ongole, 29 (శ 1488)

అడ్డగాడి *addagādi* అగ్నిష్టము *Firepan* విశ్వేశ్వర సముద్రమూను వెలిపొలమూను మూండుపాడ్లు సేసి అందులోను ఒకపాలు గలంత మల్లయకు ఉవ్వికె రెండుపాడ్లు ఎలుకుర్కి ప్రసన్న విశ్వేశ్వర దేవరకు సమర్పిఁంచ్చినందుల వినియోగము భోగమువారు పదినెనమంద్రకు ఎనిమిదిమఱుతురూను అడ్డగాడికిన్ని చలివందిరికిన్ని అడ్డ॥ HAS. 13. 1

అడ్డనూళ్లు *addanūllu* తెలిక వేపుర జాతిబేధము *One of the thousand sects of oil mongers,* యేచవెలిమనూళ్లు, పత్తిపాలు, నరియూళ్లు, కుమురాళ్లు, మట్టూళ్లు, పోవణ్లు, శ్రావకులు, ఉణ్డ్రూళ్లు, అనుమగొణ్డలు, అడ్డనూళ్లు, ఇయ్యాదివి కుల సహస్ర భేద ప్రసిద్ధాః తెలిక కుల లబ్ధజన్మానః *E I* VI, 35 (శ 1006)

అడ్డపుంద్రోవ *addapumdrōva* అడ్డము + త్రోవ అడ్డత్రోవ *A cross road or way* వాయవ్యతః కోరుమిల్లి పొలములోను త్తరమించ్చి

పోయిన అడ్డపుంద్రోవ దక్షణము తలయసీమ ఉత్తరతః అడ్డపుంద్రోవ ఆం సా ప ప 24—౧

అడ్డలి *addali* తాకట్టు న్యాసము నిక్షేపము *A security or pledge* పదాలు ఊళ్ల సిద్ధాయమున్ను శ్రీగంధకస్తూరి, కర్పూరములు మొదలైన ఈ పదార్థము లెక్కను దెబ్బై రెండు నియోగాలకు జాపితాలకున్ను స్థాన వ్రయాలకున్ను నడపికొని యడ్డలిగా వేసిరి HAS, 19–55 (శ 1242)

అడ్డవట్టమేర *addavattamēra* క్రయ విక్రయములకు నిర్ణీతమైన గ్రామసీమ *The boundary of the place within which the sales and purchases of commodities are made in a village within the boundary of a market place of a village* దోచెనపెగ్గడ గణపయ సంసిద్ధస్థానమైన వేల్పూర అడ్డవట్ట మేర అంతవట్టూను యేమి యేనాను విల్చిన అమ్మిన . ఇమేరలు ఎవ్వరు దప్పికొన్న గణపతిదేవ మహారాజులానా *SII* X, 314 (శ 1169)

అడ్డవట్టసుంకము *addavatta sumkamu* సంతలోగాని, నిర్దిష్ట స్థలములోగాని వివిధ సామాగ్రి, జీవధనమును అమ్మిన సొమ్ముపై విధింపబడు సుంకము *Fees or taxes levied on income by sale of various commodities and animals brought for sale in a market or at an approved place for the purpose* (1) కమ్మనాంటి స్థలము అడ్డవట్ట సుంకఋల గొట్టియదొన శ్రీ శంకర మహాదేవరకు అఖండ దీపమునకు నిత్యమానెండు సమరూ నివేద్యమునకు నిత్యతూమెండు వడ్లూ నాచంద్రార్కముగా నిచ్చితిమి *SII* VI, 617 (శ 1067) (2) శ్రీమన్మహామండలేశ్వర కాకతియ్య గణపతిదేవ మహారాజులకు ధమ్మార్థము వేల్పునూరి రామేశ్వర మహాస్థానమునకు దోచెనపెగ్గడ గణపయ సంసిద్ధస్థానమైన వేల్పూర అడ్డవట్ట మేర అంవట్టూను యేమియేనాను విలిచిన గుఱ్ఱము విల్చిన యెద్దు విలిచిన ఖఁడి విల్చిన వరు విల్చిన గొఱ్ఱెల విలిచిన అమ్మిన పెండ్లిసేసిన నువ్వులు గిల్చిన కొల్చు విల్చిన కెలవగనందచ్చి అమ్మినాను గావుల ముద్ర సుంకము వరుస రూకలు సహితము ఇమేరలు *SII* X, 314 (శ 1169) (3) కాకతీయ రుద్రదేవ మహారాజులు పెద్దగంజాము అడ్డవట్టసుంకము మిక్కిలి దీపాలకు ఇచ్చితిమి *SII* X, 427 (శ 1192) (4) శ్రీ మన్మహామండలేశ్వర కాకతియ్య రుద్రదేవ మహారాజులకుం బుణ్యముగాను శ్రీక్రిష్ణవేణ్ణానదీ తీరంబున కొల్లూరి అడ్డవట్ట సుంఖము పోలనమంచిరాజు *SII* X, 447 (శ 1201)

అడ్డవట్టసుంకఋలు *adduvatta sumkarulu* అడ్డవట్ట సుంకమును వసూలుచేయువారు (చూడుడు అడ్డవట్టసుంకము) *Persons employed to collect addava ṭa sumkamu* కమ్మనాంటి స్థలము అడ్డవట్ట సుంకఋలుగొట్టియదొన శ్రీశంకర మహాదేవరకు నఖండదీపమునకు నిత్యమానెండు సమరూనివేద్యమునకు నిత్యతూమెండు వడ్లూ నాచంద్రార్కముగా నిచ్చితిమి *SII* VI, 617 (శ 1067)

అడ్డి *addi* అడ్డు, అడ్డగించు, విరోధించు *Causing obstruction becoming enmical* కుసుమాయుధుండు పట్టంబెత్తి ఖడ్గసహాయుండై నేల యెల్లంగాదంబూని మడిగొణనాడ్డాందిగ వేగిదేసము విష్ణువర్ధనుతోనడ్డి రాజ్యంబు సేయుచున్న తె శా ఇ శా - 12

అడ్డిచేయు *addicēyu* అడ్డుపెట్టు, నిరోధించు *To obstruct* యింద్దుకు యవరు యీధర్మానకు అడ్డిచేసినవారికి కాశిలో గోహత్య చేసిన పాపాన పోదురు *N I Atmakur 38*

అడ్డు *addu* అడ్డము తాకట్టు అడ్డునడపెడి వాడనగా జామీనుదారుడు *surety* ఈ వ్రయం ఎవరిపేర వ్రాసినది అడ్డునడపెడివానికి ఒకమేర వెలసేసి తె శా కా శా-81

అడ్డుగు *addugu* పణార్థము రూకలో సగము *Half of a Fanamu* (1) మగమమీంద మరిన్ని రాగభోగాల కూనసీమను కేసరి అడ్డుగు ఈ క్రమాన నుభయ నానాదేశిని ఆచంద్రార్కముగా నిపిస్తిమి *SII* IV, 935. (శ 1191) (2) స్వస్తిశ్రీ మన్మహారాయ గజసాహిణి గుండయనాయనింగారు మగతలను రాజ్యంబు సేయుచూనుండి మగతల సమస్తమైన పరివారముచే తాను మగతల శ్రీస్వయంభు మల్లినాధదేవరకు అంగరంగ భోగానకు ప్రతివర్షమున్ను బంటపేరను అడ్డుగు ౧, ధొరపేరను రెండు సిన్నాలు ఇప్పించి చెల్లించెను *HA SII* 19 38 (శ 1222)

అడ్డెన *Addena* ధూపార్తి. *A large Censer* (1) శ్రీమల్లిఖార్జున మహాదేవరకు గుడియెత్తించి అడ్డేనియుయుం పరీయలమునుం జట్టమునుం ధూపఖండ్డయు ధూపహారిణియు దీపారిణియు అఖండదీపములు రెండును ఘంటయు సంఘును నిచ్చితిమి *NI* Kavali (8) (శ 1110) (2) ఆ రెంటి అవసరానకును బెట్టిన పళ్లెరముయెత్తు పలములు చట్వముయెత్తు పలుములు అడ్డెనయెత్తు పలములు ఇంతవట్టును వీర ఆచంద్రార్క స్థాఇగాం బెట్టితిమి *SII* V 125 (శ 1218)

అడ్యండు *adyamdu* అడ్డ+ఎడు అడ్డెడు కుంచములో సగము రెండు మానికలు *Half of a Kunchamu or two manikas* కళింగ పరీక్ష మహపాత్ర శ్రీస్వప్నేశ్వర జియ్యనంగారి భార్య శ్రీ సీతాదేవి శ్రీకుమర్ణనాథుని దివ్యసన్నిధిని అఖండదీపానకు ప్రతిదినమును అడ్యండేసి నున్యకును శ్రీకూమ్మర్ణనాథ్థుని శ్రీభాండారానకు పద్మనిధి పెటిన గండమాడలు ౨౦ *SII* V, 1211 (శ 1302)

అణా *anā* అణా ఒక అణా *one anē* యీ స్వామివారి నైవేద్య దీపారాధనలకు అల్లూరు పొలంలో మెట్ట యెన్మిది కుచ్చళ్ళు మాగాణి ఖ విత్తుల గొర్రు మాన్యంగాక యిస్కపొలం సాగుబడి చేసేవారు వ్రాయించి యిచ్చిన దానపత్రం ప్రకారం హెచ్చు శిస్తుగల పయిర్ల భూమికి కుంటకు అణాన్ను తగ్గుశిస్తు పయిలర్ణకు కుంటకు డబ్బున్ను యీవలసినది *NI* Ongole 5

అణ్డరులు *andarulu* (ఏ అణ్డి) శివయోగులు *Religious mendicants of the Saiva sect (w)* తిరివీథి అణ్డరులు మేదడ్లు సొమణ్డరు పెమ్మర్ణడి అణ్డరు విచ్చిన పొలనకుం ద్రావిణ్డికి అప్ప(ప్ప) భోగసలివి సంప్పదలు లోవుగామణ్డల మరియాదలు బాయమెచ్చెండి అర్ద్ధాయ అన్తరాయ వెణ్డయకారయములు లోపైన సమస్తాయములు ఇచ్చితిమి *SII* IV 1048

అతివ్రిష్టి అనావ్రిష్టి *ativristi–anāvristi* అధికవర్షము వర్షాభావము సస్యములను పాడుచేయునట్టి కాలమానము ఈతిబాధలలో నొకటి *The vicissitudes of season which affect the crop* ఇమేర

కోరునకు అరికి సెలవుగాను సవాఃయమునకు రామరడిదేవరకు వైశాఖ మాసముననుం పంటాను ముప్పది మాడలు పెట్టంగలవారు రాజికము దైవికము అతి[వృష్టి అనా[వృష్టి అరసికొనువారు ఇగుత్త ఆ చం[ద్రాకర్క స్థాయికంము చెల్లేది *NI* Atmakur, 7 (శ 1168)

అది *adi* అది అదిగాక *In addition* అరువద్యదిపను HAS 19-81

అది *adi* [కియలపైవచ్చి విధ్యర్థమును దెలుపు [పత్యయము నడుపు+ అది=నడుపవలయును (1) గుణ్డపకొడుకు బడియకటయయనియంక్క భీమేశ్వరదేవరకు నఖండ్డవర్తి దీపమెత్తేదిదీని నాచం[ద్రాకర్కము నడపునది *SII* V, 1144 (శ 991) (2) ఊరుదాసిన భూమి ఇరుపుటినేల అచం[దకర్కము నడపంగ్గలయది *SII* V, 1034. (శ 1054)

అడ్డమడి *addamaḍi* అర్ధమడ కొంతభాగము మా[తమే సేద్యమున కనువగు భూమి *Land partially only fit for cultivation (w)* చింతకుంట్ల చెన్నమరాజు కొచ్చెర్లకోట జనార్దనదేవర్కు నగరు కట్టించి దేవుని అమృతపళ్లకు నాగులచెరువువెనక ఒక వరిమడిన్ని ముద్దపాటి పొలానను, వెలిపొలం రెండున్ను వెలిచేనున్ను, గంగలచెరువు[కింద అర్ధమడిన్ని వుభయం వరిమడులుగ దారపోస్తిమి *NI* Darsi, 37 (శ 1455)

అద్దము *addamu* (సం ఆదర్శః) దర్పణము *Looking-glass* [శ్రీమన్మహామండ్డలేశ్వర కోనరాజేం[ద్రచోడండైన వెన్నచోడయరాజు మహాదేవి తనకు ధర్మార్థముగా [శ్రీభీమేశ్వర దేవరకుం బెట్టిన నిశాంత కాంతివిరాజిత మహాచం[దమండ్డలాకారమగు నద్దము ౧ ఆ చం[ద్రాకర్కస్థాయిగా ధర్మువు సేసెను *SII* IV, 1145 (శ 1159)

అద్దముపట్టు *addamupaṭṭu* విష్ణ్వాలయములలో నొనర్చు అవసరములలో నొకటి దేవునికి నిత్యమున్ను చేయుసేవ దర్పణ దర్శనము *An occasion of holding the looking glass to the deity* (1) [శ్రీ నరసింహ్యనాథునికి నిత్యమున్ను తేపటి చందనలాగి వేళను అద్దంపట్టను [ముగుపెట్టను *SII* VI, 1099 (2) కళింగ పరీక్షవ[త ధర్మదస జీయ్యన తనకు అభిష్టార్థసిద్ధిగా [శ్రీనరసింహనాథుని నగరను గండమాడలు పదిలెక్కమా ౧౦ పద్మనిధివెటి రెండు కుంచాలు [పసదము నెలపడి అపాలు ౬ పండాది జీతము ఎనిమిది చిన్నాలు ఇంతవటున్ను వృత్తిగాం బడసి కుతరిగోపళికం బెలెను ఈగోపళి ఇంతవట్టు న్ను భుజించి పనాళ్లకు ఒకనాండు అద్దము వటి [ముగు వెటంగలారు *SII* VI, 1128 (శ 1298)

అద్ధవద్ధుపాలు *addhavaddhupālu* బాగుగా కాచిన పాలు ఇగురగాచినపాలు పక్వదుగ్ధము *A well boiled or full boiled milk* ఒడ్డవాది జయంతరాజు తనకు ఆయురారోగ్యైశ్వర్య పు[త విజయాభివృద్ధిగాను [శ్రీ నరసింహనాథునిక [పతిదినెమున్ను అద్ధ వద్దు పాలారగింప్పవెట్టిన మోదాలు ౧౦౦। స[ప్రత్యహని పక్వదుద్ధ సన్నివేదన సిద్దయే సవత్స్యం గోశతం [పాదాన్మృ హారే స్సుమనోహరం॥ *SII* VI, 867. (శ 1261)

అ[ద్రి *adri* (సం అ[దిః) పర్వతము, ఆఖునొక్కటి సంఖ్య 7 సప్తపర్వతములు *A symbolic expression for seven denoting seven mountains* శకాబ్దము విభా[ది దిగ్మితమునవెలయ *SII* X 138 (శ 1078)

అధికారి *adhikāri* దేవాలయాధికారులు స్థానపతులు *Manager or Superintendent of the temple* (1) ఈ [పసాదములోను చెల్యేడి మన్నణలు ఆధికారులకు కుఌ పడము ౧। *SII* Vol V, 1204 (శ 1219) (2) ఆధికారి [శ్రీరామదానికి ముయ్యే దాము పుట్టెడు వెలిపొలమును (తె శా కా శా 42)

అధికృతుడు *adhikrituḍu* అధికారి జమఖర్చులను పర్యవేక్షించువాడు *Superintendent, inspector of receipts and disbursments* పల్లవానాన్ ధర్మమహారాజ [శ్రీ సింహవర్మా ముణ్డరాష్ట్రే పికిరె [గామే [గామేయకాన్ అ[తాధికృతాన్ సర్వాధ్యక్షవల్లవ శాసనసంచారిణ శ్చాజ్ఞాపయతి పల్లవసింహవర్మ పికిర శాసనము *EI* Vol VIII, 15

అధిపతి *adhipati* యజమాని *Owner* దణ్డెణ కేతన పోతన కన్నను యిన్నల్వురు గవచెరువులకు అధిపతులు పడువాడలపాలెము శాసనము. (రాజరాజనరేం[ద సంచిక)

అధివరము *adhivaramu* (క అడి) దిగువభాగము కొండదిగువభాగము. *Foot, bottom or base of any thing* [శ్రీ నరసింహనాథుని [శ్రీ భండారమునకు గండలు పనుమాడలు అచ్చి అధివరమున పందుము క్షే[తము కొని *SII* VI, 713 (శ 1207)

అధిష్టాత *adhiṣṭāta* (సం ఆధిష్టాతా) అధికారి, యజమాని, సంరక్షకుఁడు *Superintendent, Chief protector* ఇక్షే[తానకుం ఇవుపవనానకుంన్। ఆవాహనాసన పాదార్ఘ్యాచమనస్నాన వస్త్రో[పవీత గంధ్ధ పుష్పాక్షతాభరణ ధూపదీప నైవేద్య తాంబూలాదిగాం గల షోడశోపచారాలకున్ను, అంగ్గరంగ్గ వైభోగాలకున్ను పూజాహారి పెద లింగయ్యను అధిష్టాతంగాజేసి *SII* X, 737 (శ 1448)

అధిష్ఠానము *adhiṣṭānamu* (స అధిష్ఠానం) రాజధానీనగరము *Capital Town* గొగ్గిభటరశ దక్షిణ భూజాయ మానుంబయిన అలకువలరా [పియతనయంబయిన ఉజేనీపిశాచ నామధేయుంబు తుఖుతటాక నామాభిధాన నగరాధిష్ఠానుంబయి యేఖువ విషయం బేళన్ తస్య మా[తాదత్తం *EI* Vol XXIX, 21

అధ్యక్ష *adhyaksa* (సం అధ్యక్షః) అధికారి నియంత పర్యవేక్షకుఁడు. *A Superintendent, controller, master* (A) (1) తదస్మి[న్నాజ్యే సర్వ్వ మహామా[తాధ్యక్ష రాజపురుషాః సంచరన్తశ్చైనం [గ్రామం సర్వపరిహారైః పరిహరన్తు, పరిహారయన్తుయో వాస్మదాజ్ఞామతిలంఘయేన్మ పావః॥ (పల్లవశాసనము) A P G A S 6. (2) [శ్రీ వేంగ్గిదేశ చాళుక్యనంక్కకాల పరమణ్డల చూలకాల పతిదేవగురుద్విజభక్తులు . [శ్రీమన్మహామండ్డలిక బొద్దయనాయకుల అధ్యక్షనాగదేవణ్డు *SII* IV, 744 (శ 1056)

అధ్యాపకుడు *adhyāpakuḍu*, వేదపారములను జెప్పువాడు *A Vedic teacher* రుగ్యజుస్సామవేదనాం సమ్యగధ్యాపకాస్త్రయః

పదవాక్య ప్రమాణానాం సాహిత్య స్యాగమస్య చః పంచవ్యాఖ్యాకృతో వైద్యకాయ స్థాదా విచక్షణా। దశానామపిచైతేషాం ప్రత్యేకం పుట్టికా ద్వయం॥ *SII* X, 395 (శ 1188)

అన *ana* (త అణై) అడ్డకట్టు *Causeway* శ్రీ వీరప్రతాపశ్రీ వీర శ్రీరంగ్గరాయదేవ మహారాయలయ్యవారు రాజ్యం సేయుచుండ్డి ప్రత్తికొండ్డ తిమ్మరాజయ్యవారు చంన్న కేశ్వరరాయని ప్రతిష్ట సేఇంచ్చి దేవుని పళిగల్క (?) వరిచేనిడి పెద్ద అనకిందను చోడెపంద్దుము వరిమడిన్ని యిస్తిమి *NI* Rapur, 41. (శ 1497)

అనంతచతుర్దశి *anamtachaturdasi* భాద్రపద శుక్లచతుర్దశి (అనంతవ్రత తిథి) *The fourteenth day of the bright fortnight of the lunar month of Bhadrapada* శ్రీమతు ఉండవెల్లి అనంతశయన దేవరకు వసంత మహోత్సవ సంక్రాంతి అనంత చతుర్దశి దీపావళి తిథి శ్రీజయంతిదివ్యె తిథులు పక్షంబులలోను తిథి మహానైవద్యారం నవకలు ఇచిన బియ్యం ఖ ౧। పెనలు న ౧। *SII* X, 560 (శ 1268)

అనంతపుణ్యసంపదలు *anamtapunya sampadalu* శాశ్వతమైన సుకృత భాగ్యములు *An inexhanstible religious merit and fortune* ఇధర్మ్మమునకు యెవ్వరైన సహాయముసేసి ప్రతిపాలించినవారు అనంత పుణ్యసంపద లనుభవించ్చి దేవేంద్ర పదవి వలయంగలవారు *SII* X 448 (శ 1209)

అనంతములైనదండములు *anamtamulainadamdamulu* అనేక నమస్కారములు *Many a bow* పోలిచెలఁ చన్నరాయని దివ్య శ్రీపాదపద్మాలకు దామెర చన్నప్పనాయనింగారు అనంతములైన దండము సమర్పించ్చి యిచ్చిన ధర్మ శాసనం *NI* Kanigiri 15 (శ 1501)

అనంతవ్రతము *anamtavratamu* భాద్రపద శుద్ధ చతుర్దశినాడు అనంతుని గూర్చి చేయువ్రతము పదునాల్గు ముళ్లతో నల్లబడిన త్రాడు కుడిచేతికి వ్రతము చేయువారు కట్టుకొందురు ఈ వ్రతము పదునాల్గు సంవత్సరములు చేయుదురు *A festival performed on the fourteenth day of bright fortnight of Bhadrapada in honour of ananta (vishnu) A cord with fourteen knots is tied on the right arm on the festival day It is performed yearly for fourteen years* మల్యాల గుండయభార్య కుప్పమాంబిక శాసనము ఆమెచేసిన వ్రతములు - శ్రీ కోనవంశ నిజశేఖర బుద్ధయాఖ్యపుత్రీ పవిత్ర చరితో భరితోగుణో ఘైః। శృంగారసారకరణిః కరణీయదక్షా కుప్పాంబికా జనిచ తస్య సతీ కలత్రమ్॥ లక్ష్మీనారాయణాఖ్యామ్ జలశయన మథానన్యశయ్యాభిధానం సానంతానంతభిధేయమ్ వ్రత మసిత సిత ద్వాదశీషు వ్రతంచ। కల్పోక్తం తచ్చతచ్చ వ్యధిత కులనతిస్తోమ సీమంత భూషా। కూపాహోవాడి వాపీ సళివవనతడాగ శ్రీముకంద ప్రతిష్ఠాం। *HAS* 13-50 (శ. 1198)

అనటికాయ *anatikāya* అరటికాయ *A raw plantain* ఈ తోంట పోంక నాళికేరపుకాయ అనటికాయ ఇంతవటున్ను వన ప్రవేశము చేయగలవారు *SII* VI, 932 (శ 1272)

అనాదిశాసనము *anādisāsanamu* పురాతనపు శాసనము *An old inscription* శ్రీమన్మహామండలేశ్వర కాకతియ్య గణపతిదేవ మహారాజులు అనాది శాసనము సూచి కమ్మనాంటిలోని దయ్యాలరేవూరు కాడిపెట్టి, చిత్రకాండ, విప్రాగ్రహారంబు అనాదిగా నెఱింగించ్చితిమి *NI* Ongole-17 (శా 1140)

అను *anu* అనువాడు *Person so called* శ్రీమహేన్ద్రి సమాన రవిమాఋకాపి మగన్దు పుదలి పళువాన్దు కాపి అన్వన్దలను అరివర రజమున్దు అన్వన్దు *SII* X 632

అనుంగు *anumgu* (స అనుగః క అనుగ త అణుక్కన్) ఇష్టుడు అనుచరుడు *Companion, follower* కాకతి గణపతిదేవ మహారాజుల అనుగు జాయప నాయకుణ్డు *SII* IV 1045 (శ 1175)

అనుంగు(స్త్రీ) *anumgu* ప్రియురాలు ఇష్టురాలు, ననుపకత్తె *A dear female friend* కెందూరి చోడ మహారాత్తైన పెమ్మాణడి దేవని అనుంగు రేకమదేవి కొమ్మూరి యగస్త్యేశ్వర మహాదేవరకు అఖండవత్తిఁ దీపమునకుం కెట్టిన ఉత్తమ గండమాడలుఽ *SII* X 88 (శ 1051) శ్రీకులోత్తుంగ చోడదేవర అడుపులొత్తైడి నంగాడ్డి కూంతురు ఉయ్యమ కూంతుఱు కోన రాజేంద్రచోడయ రాజుల అనుంగ్గు పెరియాణ్డి *SII* IV, 1249

అనుభవించు . *anubhavimchu*, పొందు *To experience* కుసుమాయుధు పెద్దకొడు కనేక రిపునృపతి మణిమకుటమకరికాకషణ మశృణిత చరణయుగల కలావత్తరంబు రాజ్యంబు సేయుచు నిష్టవిషయ కామభోగంబు లనుభవించుచు సుఖంబుణ్డి *A P G A S* 9-2

అనుమగొణ్డలు *anumagondalu* తెలిక వేవురు జాతిభేదము *One of the thousand sects of oil mergers* (చూడుడు అడ్డనూఌ)

అనురాగము *anurāgamu* ప్రేమ, భక్తి, శ్రద్ధ (సం అనురాగః) *Affection, devotion, attachment* కడు ననురాగచిత్తమునం గల్గి నిజం బగుచుండ నిచ్చె నీ జడనిధులుం దివాకరుండు జంద్రుండునుం గల యంత్తకాలమును *SII* IV 672 (శ 1061)

అనువుపఱచు . *anuvuparacu* పొందుపరచు *To perform suitably or appropriately* నందన భాద్రపద శుద్ధ దశమిని సోమవారము నాండు ప్రేమతోడ। నెనమదల వీరన్న కిరవుగాం ప్రాకారము భోగరాగంబు లనువుపఱచె మల్లనరనాథు చినబొమ్మ మనుజవిభుండు *SII* IV, 936 (శ 1453)

అనుసంధానము *anusamdhānamu* ఏర్పాటు, చట్టము *Plan or scheme (K)* శ్రీనరహరితీర్థ శ్రీపాదముల అనుసంధానము శ్రీనరసింహనాథుని నిత్యార్చన నిమిత్తము *SII* VI, 943 (శ 1214)

అనేకకోటిగోబ్రాహ్మణవధ *anēka kōti gōbrahmana vadha* కోటానుకోట్ల గోవులయొక్కయు, బ్రాహ్మణులయొక్కయు వధ

The slayer of innumerable crores of cows and brahmins (చూడుడు అనేక కోటిగోవులదానము) SII X, 479 (శ 1216)

అనేకకోటిగోవులదానము *anēkakōṭigōvuladānamu* పెక్కుకోట్ల గోదానములు *The gift of several crores of cows* ప్రతాపరుద్రుని సేనాని అడిదంమల్లు త్రిపురాంతక దేవుని వివాహమహోత్సవము గావించుటకు చేసిన ధర్మశాసనము ఈధర్మమునకు దవకుండా నడపినవారు శ్రీపర్వతమునాను వారాణసిని కురుక్షేత్రమునందును అనేక కోటిగోవులు దానముచేసిన ఫలమున్ను ఈరావుల అందు అనేక శతక్రతువులు సేసిన ఫలమున్ను బొందుదురు దలంచిన అనేక కోటి గోబ్రాహ్మణవధ సేసిన పాపానం (బోదురు) SII X, 479 (శ 1216)

అనేకవస్తువాహనోత్సవములు *anēka vastu vāhanōtsava mulu* అనేక అనేకములైన, వస్తు = భాగ్యములు, సొమ్ములు, వాహనములు=గుఱ్ఱములు, ఏనుగులు, పల్లకి మొదలైన యానములు ఉత్సవములు, ఉత్సవకార్యములు ఉత్సవములు=*Festivities property, wealth* వాహన = *conveyance of anykind* వస్తు=*Several kinds of property vehicles and festivities* శ్రీ నిరవద్యు ణ్డనేక సమరసంఘట్టన భుజాసిభాసురుడై తమయ (న్న) రాజ్యశ్రీ కెల్ల స్థానె యరుహాడై చేకొని నిల్పి భీమపలుక్కియం దనేక వస్తు వాహనోత్సవము ల్బడయుచు A P G A S 9-2

అనేకశతక్రతువులు *anēkas'atakratuvulu* పెక్కువందల యజ్ఞములు *Several hundreds of sacrifices* చూడుడు అనేక కోటి గోవుల దానము SII X, 479. (శ 1216)

అన్తయు *antayu* ఎల్ల, సర్వము (క అనితుమ్ త అనైతుమ్) *All, the whole* శ్రీభీమేశ్వర మహాదేవరకుం బోయి వెలుమపల్లి విష్ణు దేవరకు పెట్టిన దేవభోగమునుం బోయి నిచ్చిన భూమి అంన్తయు సర్వకారపరిహారముగా నిచ్చితిమి SII IV, 1102 (శ 1072)

అన్న *anna* జ్యేష్ఠ సోదరుడు *Elder brother* శ్రీ నిరవదు ణ్డనేక సమరసంఘట్టణ భుజాసి భాసురుడై తమయన్న రాజ్య శ్రీ కెల్ల స్థాన యరుహుడై చేకొని నిల్పి HAS 19-81

అన్న *anna* (సం జనకః, క అణ్ణ త అణ్ణన్) తండ్రి, దేవనామముల కనుప్రయుక్తము వీరేశ్వరుడు వీరన్నగా చెప్పబడినాడు *A suffix to the name of deity* ఎనమదల వీరేశ్వరుడు వెనమదల వీరన్న కిరవుగాం బ్రాకారమును భోగరాగంబు లనువుపఱచె మల్లనరనాథు చిన బొమ్మ మనుజవిభుండు॥ SII IV, 936 (శ 1458)

అన్నదానము *annadānamu* భోజన ప్రదానము *Gifting of food* భూదానం భూరిదానం రథతురగపదాదాన మన్నప్రదానం గోదానం గేహదానం వివిధ వరపటీదాన మంబు ప్రదానం। రత్నచ్ఛత్ర ప్రదానం విధివిహిత మహాదాన మన్యశ్చ సర్వం కుప్పాంబా కల్పవల్లీ ముహరకృత సతాం వయ్యకశయ్యాప్రదానం HAS. 13-50 (శ 1198)

అన్నవస్త్రసమర్పణము *annavastra samarpaṇamu* అన్నము పెట్టుట, వస్త్రములిచ్చుట *Gift of food and clothing* క్షేత్రాణి శిష్టాన్యలాభని దేవదేవాంగ భోగాలయ ముఖ్యకృత్యే। ఉపేయుషాం శైవతపోధనానాంకాశానసానాం శివశాసనానాం విద్యార్థినాం పాశుపతవ్రతానా మప్యన్నవస్త్రాది సమర్పణాయ SII X, 385 (శ 1183)

అన్నసత్రము *annasatramu* అన్న ప్రదాన గృహము *A choultry for feeding (brahmins and mundicants)* శ్రీ విరలా సింహాద్రి నారసింహార్పణ మనవరతం దత్తతో నన్నసత్రం విప్రాణాం గాంగ ధారా సలిలవిలసితే దేవ సైవేద్య సిద్ధై॥ SII VI, 1171 (శ 1519)

అన్ని *anni* సమస్తము (అంతశబ్దముయొక్క అమహదర్థక బహువచన రూపము) *Every* శ్రీ భీమేశ్వర మహాదేవర వివాహోత్సవము నన్ని దినములకుం తిరువీధితపస్సులకుం SII IV, 1098 (శ 1075).

అన్నిటికి *annitiki* అన్ని+టి సర్వము సమస్తము సంధ్యాకాల మన్నిటికి ననగా, అన్ని సంధ్యాకాలములయందు *All* నాగేశ్వర దేవరకు అఖండం నూనెదీపం సంధ్యాకాల మన్నిటికి పరివార దేవతలకూ దీపమెత్తేది SII X, 333 (శ 1178)

అన్నిదేవడ్లు *annidēvadlu* అందఱు (ఇచ్చట అంత శబ్దముయొక్క అమహదర్థక బహువచనరూపమైన 'అన్ని' శబ్దము, అంత శబ్దమునకు మహన్మహత్త్వర్థక రూపమైన అందఱు శబ్దమునకు ప్రత్యాయమానముగ నుపయోగింపబడినది) *All the deities* నాగేశ్వర దేవరకు అఖండ నూనెదీపం ౧ సంధ్యాకాలమన్నిటికి పరివార దేవతలకూ దీపమెత్తేది శ్రీ గంధమెందాటికి గ ౩ గుగ్గిలం గ ౩ విడెంపోంకలు అన్ని దేవడ్లకూ నిత్య ౨౮ ఆకులు ౧౬ SII X, 334 (శ 1178)

అన్నిబుధులు *annibudhulu* అన్ని శబ్దము మహదర్థక బహువచనార్థమునఁ బ్రయోగము చూడుడు అన్ని దేవడ్లు *All intelligentmen* ఎనమదల వీరన్నకిరవుగాం బ్రాకారమును భోగ రాగంబులనువు పఱచె తన నాథుం డయ్యప దండనాయకునకు పుణ్యంబుగా నన్ని బుధులు వొగడ। మల్లనరనాథు చిన బొమ్మ మనుజవిభుండు॥ SII IV, 936 (శ 1458)

అన్నియము *anniyamu* (సం అన్యాయ) అన్యాయము దోషము కళంకము *Impropriety, irregularity* పనస పరదులకు దీనిపయి అన్నియంబు వొడిచిన వన్నుబరనసివేవురు పఱచిన చుణుకటు SII X, 616

అన్యథా *anyadhā* మరియొక విధముగా *Otherwise, in a different manner.* ఈధర్మమునకు ఎవ్వరైన అన్యథా తలంచినవారు గంగాతీరమందలి పదివేలు కపిలగోవుల వధించిన పాపానం బోవువారు N. I Darsi-1 (శ 1194)

అన్వన్టు *anvanru* అనువాడు. *Person so called* శ్రీ మహేంద్ర సమాన ... పుదలిపీకు వాన్టుకాపి అన్వన్టులను అరివర జమున్టు అన్వన్టు SII X, 632

అన్వయ కాంప్పులు *anvayakāmpulu* పితృపితామహ క్రమమున వచ్చిన కాపులు లేక సేవకులు, రక్షకులు *Hereditary attendants* శ్రీసర్వలోకాశ్రయ శ్రీవిష్ణు వర్ధన మహారాజులు త్రిభువన చక్రవర్తి శ్రీపరాంతక దేవర రాజ సర్వజ్ఞుండు జననాథ పురంబున రాజ్యాభివర్ధన (కోం), సుఖంబున రాజ్యంబు సేయుచుండి తన యన్వయ కాంపులైనవారి SII IV, 737 (శ 1037)

అన్వయ భృత్యుడు *anvayabhṛtyudu* వంశానుక్రమముగ వచ్చిన సేవకుడు, కులసేవకుడు *A hereditary attendant* (1) ధారుణి నట్టు గొంక్క వసుధా విభునన్వయ భృత్యుండైన కొల్లారి విభుండ శౌర్యగుణమొప్పంగం జింతమ నాయకుండు దేజోరమణీయ్యుండు పడసె సుస్థరలీల వెలుగంగా ప్రతిహారి పదార్థ మాద్యమున నారవితారక శాసనంబుగాన్॥ SII Vol IV, 943 (2) అరయనట్టి గొంక్కనృపు నన్వయ భృత్యుండు విశ్వశాసన శ్రీరమణీయ్యుమై తన రంజింతమ నాయకుద్ధరించెం గొల్లారి విభుండు వంశమహిమోన్నతు లన్నియు నేప్పడం బ్రతిహారి పదార్థ పూర్వముగ నారవితారక శాసనంగాన్॥ SII IV, 945 (శ 1074)

అప *apa* అప్ప (క అప్ప త అప్పన్) తండ్రి చట్ట+అప=చట్టప పురుషనామాంత్యములకు జేర్చు గౌరవపదము *An honourfic suffix to the masculine names* శ్రీ విష్ణువర్ధన ప్రసాదచ్చట్ట పాఖ్యేన యింద్రికీలే ప్రతిష్ఠితః పార్థీశ్వరః। SII Vol X, 16

అపహరించు *apaharimcu* దొంగిలించు నశింపచేయు, అక్రమముగా ఆక్రమించు *To steal destroy, encroach* ఈ వృత్తి నెవ్వండేని అపహరించినవాని పితృ పితామహులు ౬౦ వేలేండ్లు న(య)క నరకానం బడువారు SII X, 4 (శ 925)

అపుత్రికము *aputrikamu* (సం అపుత్రకః) పుత్రుడు లేకపోవుట వారసులు లేకపోవుట మను స్మృతిప్రకారము అపుత్రిక ద్రవ్యము భూపాలునిపాలు *Escheat property and according to manusmruti, it is a state property*, స్వస్తి శ్రీమతు అనవోతయరెడ్డింగారు మోటుపల్లికిం గోంపువచ్చు పరదేశ వ్యవహారములకును అపుత్రికమున్ను కడ్డాయము మానితిమి SII X, 556 (శ 1280)

అపూర్వము *apūrvamu*, వింత, చోద్యము *Novel, extraordinary* పద్మినీ పురమున సోమనాథునకపూర్వముగా నిరుసంధ్య దీపమా। నరసిజగర్భ వక్త్రశర చంద్ర శశాంక్క శకాబ్ద సంఖ్యలను SII V, 183 (శ 1154)

అపూర్వి బ్రాహ్మణులు, *apūrvi Bramhanulu* వేదాధ్యయనముచేసిన బ్రాహ్మణులు-అట్టి తీర్థవాసులు *Bhramin pilgrims well versed in Vedas (T L) Brahmanas well vesked in Vedas, mostly such pilgrims visiting holy places (S.I T I Vol III, Part II)* ముడిగొండచోడబ్రహ్మ మారాయనిచే సాలాభోగమునకు పెమ్మడి రాజరాజ మాడలు ముప్పదియుం జేకొని చంద్రాదిత్యవలె నిత్య ఐవురు అపూర్వి బ్రాహ్మనులకు మిష్టాన్న భోజనమునకు నొక్కొకనికి తిరుమడపల్లికి అచెడికుంచము ౨ పడిని నాల్గు కుంచములు కుంచములు ఇరువదిగా 1 నెల కాలము నడవంగలవారము. SII Vol VI, 200

అప్ప *appa* జేష్టసోదరి *The elder sister* విజయాదిత్యదేవ చక్రవర్తిఅప్ప శ్రీ గోమతిదేవి SII VI, 1257 (శ 1177)

అప్పటికి *appatiki* ఆ సమయమునకు *At the time of* అడవల్లదేవరన ప్రాతికి మంత్రభోనము నప్పటికి తేవటి సంధ్యకుం దెల్లంప్రాల కుంచ్చములు ఎన్మిది SII VI, 1323 (శ, 1037)

అప్పనము *appanamu* కరము భాగధేయము *Tribute, tax* కాకతీయ రుద్రదేవ మహారాజులు రాజ్యంబుసేయుచుండంగాను సెట్టి పెద్దగంజా వ పిన్నేశ్వరదేవర ప్రతిష్టసేసి ఆ దేవరకు అఖండదీపాలు ౨ కి ఇచిన గొతెలు వీరి మిక్కిలి గొతెలు ఎన్నగలను అరి అప్పనము పుల్లరి మన్నన SII X, 427 (శ 1192).

అప్పపలు *appapalu* అప్పపళ్లు (ప పడి బ పళ్ళు) అప్పాలపళ్లు, నిత్య నియమితమైన అప్పముల భోజ్యము *A fixed daily allowance of cakes made of rice mixed with jaggery* పొతపి నాంటి సీమలోని తాళ్లపాక గ్రామం ౧, ఈ గ్రామందుంగల రొఖ ధాన్యాలు సర్వమున్ను దేవుని శ్రీభండారానకు రూపు సేసుకొని దేవునికి ది ౧ కి అరగించే అమృతపడి నైవేద్యం పళెలు ౧౦ అక్కాల పాయసం మండ్డలు ౨ అప్పపళు ౨ ఈ మరియాదను ఆ చంద్రార్కస్థాఇగాను నడపంగలవారు। SII IV, 282 (శ 1436)

అప్పల భోగము *appala bhōgamu* అప్పాల భోగము అప్పము (సం అపూపః త అప్పం) బెల్లము పిండియు గలిపిచేసిన గుండ్రని భక్ష్యము అప్పాల నైవేద్యము *An offering made of cakes made of rice mixed with jaggery* ఒడ్డాది అర్జునదేవరాజు తనకు ఇష్టార్థ సిద్ధిగాం అంకకపల్లియందు అపలభోగము శ్రీభండారానకుం బ్రవేశము చేసి రాత్రి ఒక అవసరము పదిమార ప్రజ అరగించిన వెనుకను ఈ ప్రసాదము కొనంగలవారు SII VI, 876 (శ 1299)

అప్పలు *appalu* అప్పములు (సం అపూపః త అప్పం) గుడాపూపము బెల్లముపిండియు గలిపిచేసిన గుండ్రని భక్ష్యము (సూ, ని) *A kind of sweet cake* శ్రీ కూర్మనాథునికి శ్రీ నరహరి తీర్థ శ్రీ పాదములు ప్రతి సంవత్సరమందున్ను మూలబేరమునకు ఉప్పన్న ఉపకరణ ద్రవ్యాలకుంగా అప్పలు పెట్లు ౨ SII V, 1249 (శ 1215)

అప్పు: *appu* ఋణము *Debt* మురారి మహారెడ్డింగారు భీంవ్వర పుంగరణం రుద్రయ అచ్చి అప్పు ట800 న్ను ఇందుక్క వచ్చిన వడ్డి ట౧౦౦ న్ను వెరసి యే నూరున్ను భీమేశ్వనికి నిత్య నైవేద్యాలకు సమర్పణ సేశేను। ఇందు వారి వంశమువారు ఎవ్వరువచ్చి అచ్చారదన చేశినాను భీమలింగం సుంన్నావమలలో ఏనూరుంబెట్టి కరణికం చేకువరు వీరా సేవశానం ప్రవిత్తినేల దేవరల చైత్ర పర్వానకు ఇస్తిమి SII V, 45.

అబ్దపదము *abda padamu* అబ్ద+పథము, మేఘమార్గము, ఆకాశము శూన్య సంఖ్యకు సాంకేతిక పదము *The sky, The symbolic exprssion for number zero* నంద ద్విపాబ్ద పదశీతమయూఖ సంఖ్యా సంఖ్యాతశక శరదుత్తర సంక్రమాణే। *SII* X. 161 (శ 1089)

అభయ దానము *abhaya dānamu* (సం అభయదానం) భయములేదని మాట యిచ్చుట *Guarantee of safety (or protetion from danger)* తే గీ॥ అర్థిగోరిన వస్తువు లర్థితోడ। నీగి యెల్ల దానములకు నెక్కుడరయ। అఖిల భూతమ్ములకు నభయంబు నిచ్చు। టంతకంటెను మేలందు రార్యజనులు (భా॥ అనుశా ప ద్వి ఆ ప ३६६) శ్రీ వీర ప్రతాప శ్రీకృష్ణదేవమహారాయలు విజయనగరాన నుండ్డి పూర్వఁ దిగ్విజయ యాత్రకు విచ్చేసి పూసపాటి రాచిరాజు శ్రీనాథరాజు లక్ష్మి పతిరాజు మొదలుగాను పాత్ర సామంతులాను మన్నెవారినిన్ని జీవగ్రాహంగాను పట్టుకొని వారికి అభయదానం ఇచ్చి ధరణికోట అమరేశ్వ రానకు విచ్చేసి॥ *SII* VI, 248 (శ 1487)

అభయ శాసనము *abhaya śāsanamu* రక్షణార్థమై చేసిన ప్రతిజ్ఞా శాసనము *Edict assuring safety* తేనానేన శ్రీగణపతిదేవ మహారాజేన సకలద్వీపాంత కోపదేశాంతర పట్టణేభ్యః సాయాంత్రికేభ్య ఏవమ భయ శాసనం దత్తం *EI.* XII, P 188

అభయ హస్తము *abhaya hastamu* అభయ ప్రదానము (భయము లేదని సూచించుటకు అఱచేతివెళ్ళను నిలువుగా బట్టి ముందటికి చాచిన చేయి సూ ని) *Guarantee of safety or protection* బంగారు సుంఖము మానితిమి గంధమునకు బడి సుంఖము పూర్వ మరియాదలోను మూంటను ఒకటిని మానితిమి తేలిన సరకులకును బడిసుంఖా పూర్వ మర్యాదక్రమాననే కొనువారము యీ క్రమానకు సర్వమయినవారునూ వారికిలాను అభయహస్తముగా నిస్తిమి అన పోతారెడ్డి మోటుపల్లి శాసనము రెడ్డి సంచిక అనుబంధము (శ 1280)

అభిదానము *abhidānamu* (సం అభిదానం) గ్రంథము ప్రసంగము *Treatise, discourse* గోపాళ సేనాపతుల కొడుకు నరసింహదాసులైన నారాయ సేనపతులు కలింగదేశ పరీక్షకై వచ్చి శ్రీ సింగిరియందు పురాణ వ్యాకరణ కావ్య నాటకాభిదానాలు పఠింపించ్చేటి విద్వఁ బ్రాహ్మణులు మువురకు నిబన్ధాలు ౫ ను *SII* VI, 904.

అభినవాయము *abhinavāyamu* కరవిశేషము *A kind of tax* అణ్ణమూరి యలము సిద్ధయసమస్తాయ అంత్తరాయ అభినవాయములు సర్వ సంపదలు గణ్టులోపుగా దేవభోగముసేసి శ్రీభీమేశ్వర మహాదేవరకు హావి బలియచ్చఁనలకుంగా నిచ్చి శిలశాసనము వెట్టించిరి *SII* IV, 1268 (2) శ్రీవీరచోడ చతుర్వేది మంగల నామ్నానుసప్రతిష్ఠాగ్రహారీ కృత్యప్రతి సంవత్సర మంత్రప్రతిభాగం సార్ధం నిష్కకరం పరికల్ప్య యదతోన్యత్సిద్ధాయా వెండాయాభినవాదికం యచ్చ క్రీడాకుల్క నామకం యచ్చవణిగ్భ్యః పూర్ణోపజీవిభ్యశ్చ రాజగ్రాహ్యంతత్సర్వం పరిహృత్య సర్వకర పరిహారేణ దత్తమితి। *EI*. V, 10 (శ 1024)

అభిషేకము *abhisēkamu* (సం అభిషేకః) దేవునికి జలతైలాదులలో గావించు స్నానము *Bathing or sprinkling with water or oil of a deity to whom the worship is offered, ablution* శ్రీమతు అనవోతయ రెడ్డింగారి ఆనతిని అడప వేమవంగారు గౌరీపరమేశ్వరికి నేతి నూనెను అభిషేకమున్ను మహా ఉపహారమున్ను ౫३० పుట్ల బియ్యా నను ఎఘ్నేశ్వరునికి యంత్రాలున్ను త్రిపురాంత్తక దేవరకు నూఱు మాళ్ళత్తు బంగారాన ఉంగరమున్ను సమప్పిఁచిన పుణ్యకాల మప్పుడు రెడ్డింగార్కిం బుణ్యముగాను -డప వేమనంగారు అఖండ దీపాన కిచ్చిన మోదాలు -౨౫ *SII* X, 555 (శ 1278)

అభిషేక మండపము *abhisēka maṁdapamu* పట్టాభిషేక మండపము *The pavilian or hall where the king is anointed* పరాంతక జగన్నుత చక్రవర్తిఁ। ఏషజననాథ పురియాం ప్రధాన ప్రసాదాంతవ్వఁర్తిఁ న్యభిషేకమంటపే దివ్యశియ్యా మాసేనః జనపద రక్షణాయ బ్రహ్మాదిరాజం ప్రత్యాజ్ఞాపితావాఁ *SII.* IV, 1384

అభ్యంతరము *abyamtaramu* (సం అభ్యంతర) *Being included in one of a group or body)* అభ్యంతరకరణము దగ్గఱగా జేసి కలుపుట రెండు నొకటిగాఁజేయుట రెండుక్షేత్రము లొకటిగా జేర్చి దాన మిచ్చిన విషయము ద్యోతకము *To join two separate pieces into one (Here two separate fields are joined to gether and made one piece for purpose of grant)* అమ్మణం గురంనామ గ్రామే దక్షిణ దిగ్భాగే రాజవిషయాధ్యక్ష సత్కారపూర్వకం దశకారికోద్రవ బీజావాపక్షేత్ర మాదాయ అడ్డకినామగ్రామే ఉత్తర దిగ్భాగే పూర్వవద్దశఖారికోద్రవ బీజావాపక్షేత్ర మాదాయ యేతస్మి న్గ్రామే అభ్యంతరీ కృత్య *EI* Vol. XVIII, 25

అభ్యాగతి *abhyāgati* అతిథి *A guest, a visitor (A)*

అముదు *amudu* దేమునికిచ్చు పాలు, పెరుగు నెయ్యి, అన్నము, తాంబూలాది ఆరగింపు ద్రవ్యములు *An affix to the names of articles of food, drink, as offered to the deity* శ్రీమతు సూరపరాజులు దమ జీవితంబైన కాశేపల్లిం గొమ్మిశ్వర దేవర కముదునకు నిచ్చిన చేను *SII* X, 75.

అమరగాడు *amaragādu* అమరము ననుభవించువాడు *The holder of an amaramu* వెలుగోటి వెంకటపతి నాయనింగారు ఆకుపల్లెచెరువు వేయించిన ధర్మఁశాసనం యిగ్రామాన చెరువు మేరలు పూర్వాఁనయే దారిగా నడిచినవో ఆమేర ధాన్యం చెరువు పనిమోఖం శాయంగట్టడ శేయించ్చినారు గనుక ఇగ్రామం సంథాతాన వున్నాను అమరగాని వశాన యే దొరయేలినాను గుత్తగాని వశానవున్నాను చెరువుకు నిన్నఁయమై మేర ధాన్యం చెరువు పనిముఖం శేయించంగలవారు N I *Rapur* (8) (శ 1560)

అమరము. *amaramu* (త అమరం) రాజునకు వలయునప్పుడు దండును సమకూర్చుటకు గాని, మరి యే యితర కార్యములందు సహాయ పడుటకు గాని, నిర్ణయించుకొని సామంతుల కీయబడిన భూస్వామ్యము *A grant of the revenue of a treat of land (or, village on condition of military (or, public service (2) A feudal*

tenure *A district given to a chieftain on condition that, he shall supply the king with certain troops when required, land granted in free gift (B) (3)A military fief* (1)సాయప నేని వెంకటాద్రినాయని వారికి పుణ్యంగాను భూదానమున కోరు మామిళ్ల రఘుపతీశ్వర శాస్త్రుర్లకు బత్తానికి ఇచ్చిన భూదాన శాసనము మాకు గురాలుమడ్లుగ్రామం అమరంకు యిచ్చిరి గనుక నీలావరు వెంకటస్వామినిన్ని సంజీవరాయ దేవుళంను యుద్ధరిస్తిమి N I *Podili 18* (శ 1291) (2) శ్రీవీరప్రతాప శ్రీ వీరరంగ్గారాయ దేవ మహారాయ లయ్యవారు పెనుగొండను రత్నసింహాసనారూఢులై రాజ్యం సేయు చుండ్డి ప్రత్తికొండ తిమ్మరాజయ్య వారు ఉదయగిరి సీమను అమరం పాలించ్చి మోగళూరి గ్రామాన చంన్నకేశ్వరరాయన్ని ప్రతిష్టసేయించి N I *Rapur* 41 (శ 1497)

అమాత్యశిఖామణి *amātya sikhāmani* మంత్రిపుంగవుడు *A pre eminent minister* విమలాదిత్యుని వజ్రామాత్యుడు (వజ్జియ పెగ్గడ) చాలుక్యచూడామణి పాదభక్తో, భక్తైకచూడామణి రీశ మూర్తిః కీర్త్యర్ణనితో మాత్యశిఖామణిః శ్రీ సౌజన్య రత్నాకర నామ ధేయః E 1 Vol VI, 36 (శ. 933)

అమారతు *amāratu* (వ ఇమారత్ హైం ఇమారత్) ప్రభుత్వ కార్యాలయము *Any large building, public works or public building (H E D (F)* అమరతు అయాలతు పనిహా మొకర్రబుల హాజరతు అకాకాని లవారు *SII* X, 772 (శ 1618)

అమావాస్య ఉత్సవము *amāvās'ya otsavamu* అమావాస్య నాడు చేయు యుత్సవము అమావాస్య పంచపర్వములలో నొకటి *The festival performed on a new moon day* శ్రీ కూమ్మర్ణనాథునికి ప్రతి మాసమునా అమావాస్య ఉత్సవము చెల్లుటకు ప్రోలమమ్మ కూం త్తుఋ మామిడి అమ్మ శ్రీకూమ్మర్ణనాథ దేవర శ్రీ బండారమున ఒడికిన మల్లమాడలు *SII* V, 1304 (శ 1168)

అమీను *aminu* (హైం అమీన్) మండలకరగ్రాహి *An officer employed by government to collect the revenues of a district* తాడికొండ్డ పొలంకు మ॥ పరిమివారు గరకసా చేసినందుక మహంమదమీను హుజురుకు వచ్చి మాల్సు చేసిరి *SII* X, 759 (శ 1585)

అముదుపడి *amudupadi* (త అముతుపటి) అముదు+పడి *A measure of food offering to the deity in the temple* (1) శ్రీ మతు సూరపరాజులు దమ జీవితంబైన కాళేపల్లిం గొమ్మీశ్వర దేవర కముదునకు నిచ్చినచేను (*SII* X,75 శ 10) (3)గోపీనాథదేవర (వి త్తిక్షేత్రాలు సేసినక్రమము దేవర అముదుపడి నీర్నేలమ౨1 *SII* X, 422 (శ 1191)(3) శ్రీ మన్మహామణ్డలేశ్వర మన్మ మణ్డయ రాజు సకలీశ్వరదేవర అముదునకు మూణ్డువుట్లును *SII* X, 288

అముదువండు బ్రాహ్మడు *amudu vamdu brahmadu* దేవుని నైవే ద్యాన్నము వండు బ్రాహ్మణుడు *The cook brahmin in the temple who prepares the daily offerings of food to the deity.* సర్వలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజులు రాజనారాయణపుర మున విజయంచ్చేసి ఉణ్డి నిబన్దసేసినపడి అముదువండ్లు బ్రాహ్మనికి మాడ ౧ దిన ౧ బ్రాలకుంచ్చలు *SII*. V, 66

అమృతగోటికా కుంభాలు *amruta gōtikā kumbhālu* పాయస ఘటికలు *Small earthern vessels of milk* పట్టనాయక ఏకాంబర సానుమల్లుండు తనకు అభీష్టార్థసిధిగాను శ్రీ నరసింహ్వ నాథునికి నిత్యమున్ను మాపటి ధూప అవసరమందు ఆరగింపను అమృత గోటికాకుంభాలు రెంటికిన్ని నిరుతపాలుకుంచాలు ౧౦ త్రిగుణి అర్ధాము పాలుకుంచాలు ౪ లింటికిన్ని నిరుతాపాలుకుంచాలు ౧౨ సేమంత్రిపాలు కుంచాలు రెంటికిన్ని నిరుతపాలుకుంచాలు ౬౫ నిరుతపాలుకుంచాలు ౨౮ ఇంటికిన్ని తెచిపెట్టను ఇద్దఅవశనను పెటిన మోదాలు ౪౦౦ నరహరేర్ధూర్పావసానేనిశి। గ్వాధక్షీర చతుష్ట యాడకమదాత్ సేమంత్రికాం స్రేయసే నైవేద్యాయ గవాం చతుశ్శతమధోవింశచ్ఛిరే కాంబరః। ఏతా సాం చైవ దోగ్ధూగ్రిణాం పాయసో ఘటికద్వయ। అభీష్ట పుణ్య సంసిద్ధై సమరీచం సశకర్ణరం॥ *SII* VI, 1124 (శ 1?10)

అమృతపడి నైవేద్యము *amrutapadi Naivēdyamu* (త అముత పటి) అమృతము + పడి + నైవేద్యము = అమృతము=ఆహారము, అన్నము *Boiled rice food offering to the deity in the temple* రాయలతిరుపతిశాసనము పొతపినాంటి సీమలోని తాళ్లపాక గ్రామం ౧ ఈ గ్రామమందుగల రొఖధాన్యాలు సవర్ణమున్ను దేవుని శ్రీభాండారానకు రూపుసేసుకొని దేవునికి దిన ౧ కి ఆరగించే అమృతపడి నైవేద్యం పళెలు ౧౦ *SII* IV, 282 (శ 1436)

అమృతపాళి అవసరము: *amrtapāli avasaramu* దేవునిచేయు అవ సర విశేషము *A kind of service due to the deity* గోకన్నర్ణ చక్రవర్తిర్ణ మహాదేవు అంమ్మంగారి వివాహామప్పుడు ధారాదత్తం చేయించ్చింద్ది దేవగ్రామమును। అమృతపాళి అవసరానకు న ౧ కి *SII* X, 239

అమృతమణి భోగము. *amrtamani bhōgamu* దేవునికి చేయు భోగ విశేషము *A kind of bhoga perfomed to the deity* (1) కొప్పులయంగారి దేవులు ముప్పమదేవి శ్రీ నరసింహ్వనాథునికి అమృతమణికి అదులోపలి ఊరు సమర్పించెను ఇందుల ఆయమందున్ను వీరి పగమెచ్చుగండ బోగముసేసిన నిన్నర్ణయము। శ్రీఅముదుపడి తల్యాలు ౧౧ కుడుములు ౧౫ అట్లు భోండలు ౧౦ పునులు ౧౦౦ వెంజా మరలు ౨ తిరుమజ్జనముకలశ ౧ ఇందులకు పెరుఉకుంచ ౧ పలుకుంచ్చలు ౪ పాన్న పాలుకలశలు ౨కి కుంచలు ౬ గోకుంచలు ౧౦ ఇంతవట్టున్ను సమర్పణసేసి *SII* VI, 823 (శ 1310) (2) విప్రాదాసాజీ యనింగారు తోంటపటువు ౧ న ౧౦ ను కేశవభారతి శ్రీపాదలచేతను క్రయము ఆఋ నూఋ మాడలకు ౬౦ కొని స్వామి అమృతమణికి సమ ర్పించెను *SII* VI, 1112 (శ 1315) (3) రాత్రిదువ అవస రమందును ఆరగింపను అమృతమణి భోగానకును కకరాలు ౨ ఆపాలు ౨ భడలు మనోహరలడు ౪ అర్సలు ౨ వ్సకేశి ౪ అటికలు ౨ కపురకాంతులు ౪ తిరంభోజనము పకాళఒరయలు ౨ మళుమని ౧ వళ్య ౧ పానాలు ౨ సరదు ఇప॥ అదపచుడి ఆకులు కటండు

పోంకలు ౫ ఇంతవట్టు నిత్యమున్ను అరగింపుటకై SII VI, 914 (శ, 1370)

అమృకము (అమరకము) *amrukamu (amarakamu)* అమరు ధాతువునుండి పుట్టు భావార్థక కృదంతము భూస్వామికిని సేద్యగానికిని మధ్య జరుగు ఫలగ్రహణవిషయమై జరుగు అతుకుబడి *Lease* కపిలేశ్వర మహారాయలరాజ్యాన రఘుదేవనరేంద్రమహాపాత్రులు రాజమహేంద్ర వరపు రాజ్యం ఏలికాలమందును శ్రీ త్రినేత్రదేవగణపికి భండ్దారు అధికారి శ్రీ పురోహిత శ్రీ విశ్వేశ్వర పురోహితుల అధికార మందును శ్రీంగ్గారరాయని తిరుపతి మహాజనాలువాఱు అమృకాలు అఇనక్షేత్రాలు అనుభవింపంగాను విడిపించినవి SII V, 100

అమృతము *amrtamu* భోజనము *food* దివ్యరూపం శ్రీనివాసం విచిత్రం కృత్వా తత్రైవాకరో త్ప్రతిష్ఠితం। భూమిం క్రీత్వాసై శ్ర త్యదాదత్ర భక్తాగ్రగ్రామే ధీమానశేష నిత్యామృతాయ। ప్రాదాదమృతాయ విదిత మాచంద్రాకర్కేః(ద్రాక్షారామ శాసనము) E I XXI, 23

అమేధ్యకీటము *amēdhyakīṭamu* పురీషములోని పురుగు శాసనాంతమున శాసనదత్తముల రక్షింపని వారలకు శాపగర్భ శ్లోకముల పురాణేతిహాసములనుండి క్రోడీకరింపఁబడి యుద్ఘాటింపఁబడుట యాచారము *A worm in excrement Imprecatory verses at the end of the grants are cited from Puranas etc, stating that he who destroys or abets to destruction dwells in hell etc* తనదత్త మన్యదత్తంబనజనదు స్వదత్త మెట్లట్ల రక్షింపనియతం। డఖువదివేళం। డ్లనవరత నమేధ్యకీటమై జనియించున్ SI I X, 177 (శ 1098)

అమ్మ *amma* బ్రాహ్మణ పురుషనామాంత్యపదము తాత+అమ్మ= తాతమ్మ పాద+అమ్మ=పాదమ్మ *An affix to the brahmin masculine names* (సంస్కృతశాసనములో ప్రతిగ్రహీతల నామములు) వత్సగోత్రస్య మహీసరస్వామినః పౌత్రాయ తాతమ్మస్వామినః పుత్రాయ పాదమ్మ స్వామినః। ET I X, 22 (శ 596)

అమ్మంగరు *ammamgāru* అమ్మంగారు అమ్మగారు స్త్రీనామములను తుదనుపూజ్యతను దెలుపు పదము *Respectable suffix to the feminine names* శ్రీమతుకాలపనాయండు రుద్రయదేవ అమ్మంగరికి పుణ్యముగాను ఇనుమడ్ల శ్రీ సోమేశ్వర మహాదేవరకు గుడిమండపము ఎత్తించి అంగరంగ భోగానకు ఔటిన చేను SII VI, 603 (శ 10)

అమ్ముకడ సుంకము *ammukadasunkamu*, విక్రయించిన వస్తువులపై విధింపబడిన సుంకము *Taxes or Fees levied of articles brought for sale. A sales tax.* మారమరాజును ప్రోలమరాజు జాముధారపయః మారినేండును ప్రతాపరుద్రదేవ మహారాజులకు ధర్మార్థముగాను అమ్మబడి సుంకము శ్రీ గోపినాథునికి సమర్పించిరి SII X, 413. (శ 1189) మల్లప్రోలి చిమ్మేశ్వర మహాదేవరకు అంగరక్ష చానయనాయంకులు పెట్టిన క్షేత్రము అమ్ముబడిని సుంకము మాడనువఅక లెక్కను పెటితిమి SII X, 451 (శ 1202) కాకతీయ ప్రతాపరుద్రమహారాజులకు పుణ్యముగాను శ్రీమతు మయిదెవ వెంకంగారు కొండూరి స్థలమూడ్లు ౧౮ కికదేల్మ దిత్తులకు గడ్డుగకానిక అమ్ముకడ సుంకాలుంను మాంన్యము ఇస్తిమి SII X, 521 (శ 1239)

అమ్మగుడి *ammagudi* అమ్మవారిగుడి గ్రామదేవతలఆలయము *The temple of Village goddess* శ్రీ మతుర్దండ నాయక ప్రోలెనాయకుండు శ్రీరామీశ్వర దేవరను ప్రతిష్ఠచేయించి గుడి ఎత్తించి గణేశ్వరునిం ప్రతిష్ఠసేసి గాడి ఎత్తించి కుమారస్వామి దేవర గుడప్రోల నమ్మగుడి నెత్తించ్చిచెఱ్ఱువులు నాల్గుం గట్టించ్చిన వాండు SII X, 289 (శ 1160)

అమ్ముబడి సుంకము *ammubadi sumkamu* అమ్ముకడ సుంకము (చూ అమ్ముకడసుంకము) *See ammukada Sumkamu* (1) దేంగఅమూండి పూజారుల తమ ఇండ్ల అముబడి సుంఖములేదు SII Vol X, 58 (శ 1002) (2) కాకతియ్య ప్రతాపరుద్రిమహారాజులు రాజ్యము సేయుచుండగా తంగెడస్థలము పదునెనిమిది సమయాలవారూను ఉభయనానాదేశి పెక్కుండ్రు ను తంగెడగంటల రామనాధ దేవరకు రంగభోగానకు అమ్ముబడివిలువలకుమాడకుమాడ బడి వీసాము ఇస్తిమి (SII X, 485 (శ 1280)

అయన *ayana* అయిన ప్రతినామము మైన *Alias* ఘంటశాల యయ్యచోడ పాండ్యపురము SII X, 115 (శ 1066)

అయనము *ayanamu* (సం అయనం) ఉత్తరదక్షిణాయనములు *Summer and winter Solstice* సవ్వఁలోకాశ్రయశ్రీ విష్ణువర్ధన మహారాజులు రాజనారాయణపురమున రాజనారాయణ విన్నగరాఱు వారిగుడి పల్లిపిరమున విజయంచ్చేసి ఉడ్డి నిబంధ చేసినపడి అయనము రెంట్టికి విషుములు రెంటువచేండ్డి నిడ్డిహస్తా నక్షత్రమున కుంగా స్థితిపడి విడువఁగలవారు SII V, 66

అయాలతు *ayālatu* (వ ఇయాలత్) ప్రభుత్వము *Government Dominion (P E D (S))*అయాతుల శాహిరామల్కి అమీమలిక వొట యాలుగారు చేశిన ప్రతాపధర్మశాసన క్రమమెట్లన్నను SII X 751 (శ 1514)

అయిన *ayina* తగునట్టు *Agreeable, suitable* పుణ్యకుమారున్ను గణ్ణమానున్ను మఱున్న పిడుకు మదముదితి స్తుత్తమోత్తమున్నయిన వాన్ను E I XXVII, - 42,F (శ 600 700 AD)

అయిన *ayina* వెలకు సమానమైన, తెచ్చు లభింపజేయు *For to fetch* చోడగంగ్గదేవని చోడమహాదేవి శ్రీ భీమేశ్వర మహాదేవరకిలరమున బోలు నల్వురుం బుంట్టగామూణ్డవునడపున పుష్పాకసూరనివసమునం ఔట్టిన కులోత్తుంగ్గమాడలు పదిట్టినై యిన యిన్నవెండ్లు ౩౦ SII VI, 1052 (శ 1088)

అఇ(యి)గాండ్లు *ayigāmdlu* గ్రామాధికారులు సేవకులు *The officers and servants of a village, the whole establishment, A village servant or officer, one entitled to Aya or proportion of the crop for his services to the community (w)* మా పేరిట గట్టించిన అగ్రహారములో నిత్యదానం సేసుక వుండే యిరువైనలుగురు అఇగాండ్లు తిరుమాలిగెకు అర తలిగె లెఖ పండెండు తలిగెలున్ను *SII* V 874 (శ 1542)

అయిరాని రూక *ayirāni rūka* అయి రేని(ఐరేని)రూక ఐరేని= అరిమెనకుండలు, వివాహకాలమందు నిలువు చిత్రిత జలపూర్ణ కుంభములు *(Painted vessels used at weddings)* అయిరాని రూక లనగా పెండ్లి రూకలు *A marriage tax* నాదిండ్లం పెండ్లిసేసినవారు కొడ్కువారు గద్యానమున నడువున అయిరానిరూకాను విద్యామంతులకు పూజారి ౫౩ *SII* X, 107 (శ 1061)

అయ్న *ayna* అగు *To be* శ్రీవిక్రమాదిత్య నృపాగ్రతనయుణ్డయ్న చాళుక్యశ్రీమునకు రనమర్దాన్వయ కులతిలకుణ్డయ్న కుసుమాయుధుణ్డు. H A S 19 81

అయ్న *ayna* అయిన,ఐన అగుధాతువుయొక్క భూతార్థకము *Became, proved to be* శ్రీమత్కడెయరాజు గుణగణాభరణుణ్డు దన ఈస్వ(శ్వ)రునకుం గార్త్తికేయుణ్డుం బోలె చౌషష్టికల(లా) విసా(శా)రదు ణ్డయ్న అయ్యవయ్యయు సకలశాస్త్రార్థపారగులయ్న పె(ద) వణ్డరంగులు భారతి విభవసం॥ చైత్రము.

అయ్య *ayya* తండ్రి *Father* ఘంటసాల కామక తమయయ్య పోతి నాయకునకు తమ యమ్మ ప్రోలమకు ధర్మార్త్థముగా నఖండవర్త్తి దివియకుం బెట్టిన గొఱియలు ౫౦ నిత్య మానెండు నెయి వోయంగల వాండు *SII* X, 84 (శ 1047)

అయ్య *ayya* (బ అయ్యలు) అయ్యవారు అయ్యనులు అయ్యకులము వారు ఒకానొక చతుర్థ జాతి భేదము వీరికి పెద్ద మున్నూరు, చిన మున్నూరు, అను శాఖాభేదము కలదు *One of the sects belonging to the caste, divided into peda munnuru and cina munnur Temple servants* స్వస్తి సవ్వలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజుల ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరంబ్లు ౭ నేణ్డు శ్రీ మత్సమస్త సేనాధిపతి వెలనాంటి గొంకయ శ్రీ మూలస్థాన దేవరకు నఖండ వర్త్తి దివియ యొక్కొంటికిం బెట్టిన వెల్లెల్ల యెంభదియు ఇని మిత్తమునన వీరశ్రీ కుమారస్వామిదేవరకు నఖణ్డవర్త్తి దివియలు రెంటికిం బెట్టిన వెల్లెడ్లు నూఱును వీనిం జేకొని గొమ్మబోయిని కొడుక దిక్కియ మహాసేనమున నిత్య మూణ్డు మానికలు నెయి వోయం గల వాణ్డు సేబ్రోలి స్థానపతియును మున్నూవ్వురు అయ్యలు మున్నూవ్వరు సానులుం బ్రతిపాలింపంగలవారు *SII* VI 109 (శ 998)

అయ్య *ayya* స్త్రీనామాంత్య పదము అయ్యవారని క్షత్రియ స్త్రీలను పిలుచుట విజయనగర ప్రాంతము లందు ఆచారము కలదు *Suffix to the names of respectable class of women especially kshatriya ladies in the circars (here* నాగయ్య, లక్ష్మయ్య, రుక్మయ్య,*mean* నాగమ్మ,లక్ష్మమ్మ, రుక్మమ్మ అనంత పళ్ళయస్యానస్ అగ్రజా భూసురోత్తమః నాగయ్యా అపి లక్ష్మయ్యా రుక్మయ్యా యితి యోషితాం। త్రిస్సృణా మపి సాధ్వీనాం భర్తాయ సుగుణాం నతః *SII* V 1285

అయ్యంగరు *ayyamgaru* అయ్యంగారు అయ్యగారు పూజ్యపురుషుడు *A respectable person* శ్రీమతు రాచగురుదేవర ననతిక్రమమున శ్రీమతు కాశీశ్వరశివా అయ్యంగరు సాని ప్రిత్తులు పెట్టిన వైయినము *SII* X, 396 (శ 1183)

అయ్యకులము *ayyakulamu* చతుర్థకులము నాల్గవ జాతి *Fourth caste* చామెనబోయిని కొడుకు నాగనబోయుండు నాగన బోయని నాగసానికొడు కయ్యకులమున వాం డీ శివాలయము గట్టించిన మల్లెబోయిని మేనల్లుడు గుండెబోయుండు గుడివాడ కుందేశ్వర శ్రీ మహాదేవరకుం బెట్టిన ఖండదీప మొక్కటి కుందేశాయాతి భక్త్యా ప్రథిత కలితిధౌ నాగనూను ఐలాఢ్యః గుండః పద్మాన నాంఘ్రిద్వయభవకులజో నాగమాంబాసుపుత్రః॥ *SII* VI, 218 (శ 1165)

అయ్యనులు *ayyanulu* దేవాలయ పరిచారకులు *Temple Servants* శ్రీ మన్మహామణ్డలేశ్వర కులోత్తుంగ చోడ గోంక్కరాజుల పెగ్గడ జక్కన శ్రీ కుమారస్వామి దేవర కాచంద్రార్కం మఖండవర్త్తి దీపమునకుం బెట్టిన బిరుదుమాడలు ౧౩ దీని మున్నూవ్వురు సానులు మున్నూవ్వరు యయ్యనులు మానులుం బ్రతిపాలింపం గ్గలవారు *SII* VI, 10 (శ 1075) *See* అయ్యలు, అయ్యవారు, అయిగాండ్లు

అయ్యరు *ayyaru,* అయ్య దక్షిణ దేశమున స్మార్త బ్రాహ్మణుల నామాంతమున ప్రయుక్తము అయ్యంగారు వైష్ణవబ్రాహ్మణుల నామాంతమున ప్రయుక్తము *A suffix to smartha Brahmin masculine names* తెయమయ్యరు ఆదిత్య గ్రహంబు నిల్పి సూర్యగ్రహన నిమిత్తంబున చోడమహారాజు వేణ్డికొని యా(దిత్య)భటరలకు నిచ్చిన దియ్యారిపడును *SII* X, 593 (600 700 *A D*)

అయ్యవారు *ayyavāru* అయ్యనులు అయ్యకులమువారు దేవాలయ పరిచారకులు *Temple Servants* అయ్యవారు మున్నూఅపురూను తమ ఉన్న పొలమునకు దేవరకు ఒకపాలు కోరుపెట్టి తారు మూండు వాడ్లు గుడుచువారు *EI* V, 17 (శ 1135)

అయ్యవార్లు *ayyavārlu*, అయ్యగారు, అయ్యంగారు, పూజ్యపురుషుండు *A respectable person* వేదాంత ప్రవర్తకు లయిన కందాళ్ల దొడ్డయాచార్యుల అయ్యవార్లు *NI* P 8 (శ 1578)

అయ్యావళియ ఐవత్తు ఐనూర్వరు *ayyāvaliyaivattu ainurvaru* అయ్యావళి (ఐహోలు) పురమునకుఁజెందిన యయిదువందల వర్తకులు వీరు కాకతీయుల కాలమున ప్రసిద్ధిని గాంచిన వర్తక గణమునకు జెందిన వారు *The 'ainnurvar' often styled the Five Hundred banijas of Ayyavolepura (Aihole)were the most celebrated of the medieval South Indian merchant guild especially during the kakatiya period* అయ్యావళియ ఐవత్తుఐనూర్వరు మిగళుం శ్రీ బ్రహ్మ విష్ణు మహేశ్వరు రాధకులైన శ్రీమతు వరద

రాజును నానాదేశ పెక్కండ్రు గూడి సమయకార్యార్థని కై శ్రీ త్రిపురాంతక మహాదేవర సంనిధికి వచ్చి *SII*. X, 473 (శ 1214)

అయ్యేడమ. *ayyedama* అవుగాక ఆశీరర్థకము *Benedictive mood* తెనుంగున నాశీర్వచనరీతి యయ్యేడ గావుత బ్రోవుత గాతన తగునా వెన్నునిదయ మేల్ గావుత బ్రోవుత కరుణన్ రక్షించుగాత శుభము లయ్యేడనా రమ్మ సెయ్యుము లెమ్మన విధ్యర్థమయ్యే -ఆంధ్ర కౌముది (1) ఇష్టార్థ సిద్ధియుం నైయ్యేడమ HAS 19-87. (శ 1108) (2) హరిదశ్వం డజాచ్యుతశం। కరమూర్తి త్రయీమయుండు గమలావుండు శాంమ్కరుండు దయగాంచుచుండెడం। గరుణారస పూర్ణ్ణహృదయుం గాటయ శ్రీతింని HAS 3 (శ 1157) (3) శ్రీ మతు కామిరెడ్డి సూరవరడ్డికిని వెన్నసానికిన్ని ధర్ముడవు అయ్యేడమని అఖండదీప మెత్తె N. I Kavali 31 (శ 1139)

అర: *ara* అర్ధ అఖండదీపము అరదీపము చూడుడు 'అరదీపము' *A kind of akhanda lamp* అఖణ్డవర్త్తి దివియ అరకు ఇందుల గొల్ల భీమయబోయనికొడుకు కాటయ బోయన్రైన శ్రీ పురుషోత్తమ కోని వనమునం శెట్టిన ఇన్ను యెడ్లు ౨౫ *SII*. V, 21

అరంగు. *aramgu* అరఁగు, అరుఁగు, వేదిక, తిన్నె *A pial* శ్రీ మృకండే శ్వర దేవరకు ముందటి భద్ర్యమండపమును అందు సుత్తర్లవున్న కళ్యాణ మండపమున్ను దేవరకు నానాభరణమున్ను తూర్పున మండపానకు అరం గులున్ను ఇంతవట్టు ధర్మాలు సంపూర్ణ్ణముగాం జేయించి *SII* V, 118 (శ 1260)

అరకాసు: *arakāsu* అర్ధకాసు కాసులో సగము కాసనగా దుగ్గాణిలో పదియవపాలు దానిలో సగము అరకాసు *Half of a farthing (B)* కటువది రామనాథదేవరకు సకల ధాన్యాలూను పసర కమ్మిసాను విసామును పణమున నరకాసు నిర్నయించి సరకు గొన్నవారు పెట్టెడిది *NI* Ongole, 58 (శ 1282)

అరటితోపు *aratitōpu* అరటితోట దేవాలయపు పుష్కరిణిగట్టుపై అరటితోట వేయించి, ఆ తోట ఫలము దేవునికైంకర్యాదులకు వినియో గించుట కేర్పఱిచిన కట్టడ *The consecration of a Plantain grove on the banks of the sacred tank, the usufruct of which is intended to meet the expenses of temple worship* పెమ్మాసాని కుమారతిమ్మానాయనివారు చేయించ్చిన ధర్మ శాసనం మాయేలుబడి అయిన కువ్వంలో తిరుకుళంగట్టను తిమ్మప్పనాయని అరటితోపు వేయింస్తిమి ఈ తోపున్ను యీ తోపులో గలిగిన సకల వృక్షాదుల ఫలాదులున్ను స్వామి కైంకర్యాలకు నడిచేటట్టుగా కట్టడ చేసిన శాసనము *SII* X, 763 (శ 1592)

అరణము: *aranamu* పెండ్లికాలమందు తల్లిదండ్రులు పెండ్లికుమార్తె కిచ్చు వస్తు, ధన, భూరూపకమైన కానుక. *A marriage gift, nuptial grant by the parents to daughter in the form of money, ornaments or landed property* స్వస్తిసమస్తలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజులైన విజయాదిత్య దేవచక్రవర్తి దమ కూంతులు మైలారదేవిని యనంటినూరవరాజున కిచ్చి అనంట్ల గుండ్లాము అల్లు సుత్తరాన పొంక్కతోంట్ల యేనూటుతోడ నరణ మిచ్చెను *SII* X, 349 (శ 1177)

అరతళిగె *aratalige* అరతళియ ప్రసాదము తళిగె యనగా భోజన పాత్రము దానియందు నిత్యము దేవుని ఆరగింపునకు పెట్టెడు ప్రసాద ములో సగము *Half a plate or measure of food* మా పేరిటను గట్టించిన అగ్రహారములో నిత్యవాసం సేసుక వుండే యిరువైనలుగురు ఆఇగాండ్లు తిరుమాలిగెకు అరతలిగె తెఖ పండెండు తళిగెలున్ను *SII* Vol V, 874. (శ 1542)

అరదాసు *aradāsu* (వ అర్జ్ దాష్త్) వినతిపత్రము అరదాస్ *A representation, written petition [H E D (F)]* అని విన్నపం చేస్తేను రాణేదారి అకామియ్య నైబురాణేదారి అయిదర జాలాంగా రున్న మల్కవొడయులుంగారికి అరదాసు పంప్ప నవధరించిరి *SII* X, 745 (శ 1542)

అరదివియ *aradiviya* అఖండదీపభేదము అరదీప మనగా సగము దీప మని యర్థముకాదు ఇదియొక పడి విశేషము అఖండ దీపమునకు పంద్రెండు మాడలు గాని, ఇరువదియైదు గొఱ్ఱెలు లేక మోదాలు సమ ర్పించి, వానివల్ల వచ్చు నిత్యమానెడు నెయి వినియోగింప బడుచుండెను అరదివియకు పదమూడు గొఱ్ఱెలు లేక మోదాల వచ్చు నిత్యసోలెడు నెయి వినియోగింపఁబడుచుండెను *The word 'ara' does not mean "half" but it denotes certain kind of measure For an 'akhanda', twenty five ewes or cows which fetch one 'mana' of ghee, are gifted, and for an 'aradipamu' (a kind of akhamda) thirteen ewes or twelve mādās are gifted, fetching only 1/4 of a mana of ghee* శ్రీమన్మహామండలేశ్వర రాజేంద్ర కోనలోకరాజులు ఆచం ద్రార్కకం మఖండవర్త్తి దివియకుం శెట్టిన బిరుదుమాడలు పంద్రెండు వీనిం కేకొని కేతరాజు ప్రమానె అరదివియయు పొన్నాచారి అరదివియయుం నిద్దఱుం గూడి నిత్యమానెండు నెయివోయంగల వారు *SII* Vol. VI, No 175 (శ 1072) (2) పండనాయకుల నామన పెగ్గడ (శ్రీ) భావనారాయణదేవర కాచంద్రార్కకం మఖండ వర్త్తి దీపమునకుం శెట్టిన బిరుదుమాడలు పంద్రెండు। వీనిం కేకొని ఇందుల కాపులు మధువన పండితుల కొడుకు పెమ్మార్యడి అరదివియయుం గామరాజు కొడుకు నాగదేవణ అరదివియయుంగా నిద్దఱుం గూడి నిత్యమానెండు నెయి వోయంగ్గలవారు। *SII* Vol VI, No 151 (శ 1076) (3) మారెబోయుండు తమ తాత, తన తల్లిదండ్రులకు తనకు ధర్మార్థముగా అరదీపమునకు శెట్టిన మోదాలు ౧౩ (*SII* Vol IV, No 729 (శ 1143) (4) సూరిబోయుండు తమ తల్లి దండ్రులకు తనకు ధర్మార్థముగా అరదీపమునకుం శెట్టిన మోదాలు ౧౩ *SII* Vol IV, No. 730. (శ 1144)

అరదీపము *aradīpamu* చూడుడు అరదివియ (1) శ్రీ చతుర్దశ భువనాధీశ్వరుడైన విజెయువాడ మల్లీశ్వర శ్రీ మహాదేవరకు అఱదీపానకు నిత్యసోలెండు నెయి అచంద్రతారకంబు నడపువాండు *SII* IV, 754 (శ 1057) (2) శ్రీకకొలని శ్రీ వల్లభునికి అరదీపానకుం బెట్టిన మోదాలు పదమూండు *SII* IV, 984 (శ 1220)

అరపైకము *arapaikamu* పైకములో సగము పైకమనగా రెండు కాసులు అరపైక మనగా ఒక కాసు *Half of a Paika -a small copper coin* (రాయల కొండవీడు శాసనము) జొన్నలు కొఱలు ఉప్పు మామిడికాయలు ఉశిరికెకాయలు వెంకాయలు ఇండుపకాయలు మావెన వీనికి గోనె ౧ కి అరపైకం లెఖను *EI* Vol VI, P 235-239 (శ 1442)

అరమాడ *aramāda* మాడలో సగము *Half of a māda* శ్రీకకొలని శ్రీ వల్లభునికి అరదీపానకుం బెట్టిన మోదలు పదమూండు వీనిం జేకొని మంకనబోఇని అల్లుండు పెదబోండు పంట్ల అరమాడ లెక్క ఆచంద్రాక్కౖముగాను అచ్చువాండు *SII* IV, 984 (శ 1220)

అరమాన *aramāna* అర్ధమాన మానెడులో సగము *Half of a mana* రెడ్డవు నడపున పెద్ద బోలపావని అడపున అొంపబోల అయిత వసమునం బెట్టిన ఇనువ ఎడ్లుం ౨౫ ట్టికి అరమాన ౧ *SII* IV, 1141

అరయు *arayu* (క అరయు త అరాయ్) జాగ్రత్తగా చూచి సంరక్షించు *To take care of, to protect* వీరు చెఱువులు అరసి కొని యుండువారు *SII* X, 475 (శ 1215)

అరసోల *arasōla* సోలలో సగము గిద్ద *One eighth of a mana* ముమ్మడి భీమ కుంచ్చమున నిరువున నడ్డెణుగా నెనవెంబ్రలకుం కుంచ్చ ౩౦ ది౦ బదియెన్మిదిగా నైన డంగ్గుం బ్రాల కుంచ్చ ౪౦ ది పప్పు కుంచ్చా ౩ నేతికు ౧ నంజుడ్లు ౪ మిరియముల అరసోల ౧ సక్కుపల ౩ ఉప్పుకు ౧ బెల్లకు ౩౦ *SII* IV, 1015 (శ 1006)

అరి *ari* పన్ను *Tax* (1) స్వస్తి రెడ్డువాడల పట్టనావురకు, అరియు, డగు, తెఱెయు, ఎర్థాయంబు, దణ్డు, దసవరాధంబును సవఱాదవరి యారువు ఊరిదాయసేసి ఇచ్చి ఆం పా వ వ 22-5 (2) గోపినాథ దేవర వ్రిత్తి క్షేత్రాలు సేసినక్రమము – దేవర దీపాలకు నూనె నడపెడి గానువు ౧ కి అరి సుంకము పన్ను కానిక ఎల్లమేరలూను సర్వ్వమాన్యము *SII* X, 422 (శ 1191) (3) కాకతీయ రుద్రదేవ మహారాజులు రాజ్యంబు సేయుచుండంగాను సెట్టిపెద్ద గంజాన పిన్నేశ్వరదేవర ప్రతిష్టసేసి ఆ దేవరకు అఖండదీపాలు ౨ కి ఇచినగొఱెలు వీరి మిక్కిలి గొఱెలు ఎన్నగల్లను అరి అప్పనము పుల్లరి మన్నన *SII* X, 427 (శ 1192)

అరికచేను *arikacēnu* అరికచేను *A field in which a species of grain (paspalum frumentaccum) is cultivated (B)* మేలు నాయక కొనని నాయకుండు పెనుంగొలిని ఉత్తరమున వన్న కేసరి చేరువం బెట్టిన అరికచేను ఖ-౧ *SII* VII, 737 (శ 1110)

అరిగాపు *arigāpu* కప్పము చెల్లించువాఁడు *Tributary* ఆతని తమ్ము డన్వయ వియత్తల మిత్రు డసేవదిక్తటఖ్యాతయశో త్తరక్షీమణ్డు సుఖస్థితి రాజై యర్థివేష్టిత జ్ఞాతలనాథు లెల్ల నరిగాంపుల మాడ్కిన శీలు వెట్ట మొందాత యయాతివేణు నిగ ధమ్మౖజుల ట్లతిప్రగల్భుండై *SII* VI, 737 (శ 1087)

అరివాణము : *arivānamu* వరుమానము పంట ఉత్పత్తి *Income, produce, yield,* శ్రీమత్ చోలమహారాజుల్లు రేనాణ్డేమి వేలునేల శ్రీమత్ భిక్కరజు నిల్చిన ధత్తి ఆపి మన గొరవల కిచ్చిన నేల నూటయిరువది మఱుతుడ్లు రాజమానంబు దీని యరివాణంబు పాణ్డ్రెణ్డు వుట్లు గొలుగు *SII* Vol X, No 594

అరుంధతీవ్రతము *arumdhatīvratamu* పుణ్యస్త్రీలు అరుంధతీ దేవినిగూర్చి చేయు వ్రతము పుత్రపౌత్రాభివృద్ధికిని సౌభాగ్యమునకును వసంతకాల ప్రారంభమునఁ దృతీయా తిథిని యీ వ్రతమును గావింతురు అరుంధతీవ్రతం వక్ష్యే సదా సౌభాగ్యదాయకం । యేన చీర్ణేన సమ్యక్ నారీసౌభాగ్యభాజనా॥ జాయతే రూపసంపన్నా పుత్రపౌత్ర సమన్వితా। వసంత ఋతుం సమాసాద్య తృతీయాయాం సురర్షభ॥–హేమాద్రివ్రత కాండ సంపుటము 2 పు 812-815 *This is intended for women only, for freedom from widowhood and for sons, performed on 3rd tithi in the beginning of Vasanta (spring season)* లక్ష్మీనారాయణాఖ్యామ్ జలశయన మహాన్య శయ్యాభిధానమ్ । సానంతారుంధతీయమ్ H. A S 1350 (శ 1198)

అరువనము . (అరువణము) *aruvanamu* 1 మాన్యములపై విధింప బడిన అరుపణముల పన్ను 2 దేవాదాయ భూములపై విధింపబడిన పన్ను (1) *A tax of six panas on Manya Lands* (2) *A quitnent for tenancy of land in connection with a religious establishment* E I Vol XVIII, P 177 (1) శ్రీమద నంత్తవమ్మఁ దేవర విజయరాజ్య సంవత్సరంబులు కులోత్తుంగచోడ పట్టణమున నగరము పన్నిద్దఱును మాలమాండలమాతో మనకు నిచ్చిన శాసనపత్రము పల్లిరిలో నైన ఇళ్ళకు అరువనముకాన్కి వీని పరిహరించ్చితిమి *SII* VI, 651. (శ 1018) (2) శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగ పృథ్వీశ్వర మహారాజుల వ్యాపారి పల్లిలోపున ఇంటకు నరువనము కానిక విడువంబడి వీరిం బరిహరించ్చితిమి *SII* X, 211. (శ 1200)

అరుసు : *arusu* (క అరస త అరర్స) రాజు ప్రభువు, రాజకీ యోద్యోగులు, మంత్రులు మొదలగు వారి నామాంత్యములఁ జేర్చు బిరుదనామము *A title generally used at the end of the names of high royal dignitaries and ministers* శ్రీమన్మహా శరః

ప్రధాన సాళువ తింమరుసయ్యవారి రాజ్యభారధురంధురులైన కౌండిన్య సగోత్ర ఆపస్తంభసూత్ర యజుశ్శాఖాధ్యాయులైన రెంట్టూరి చిట్టమరుసుంగారు *SII* VI, 702 (శ 1440)

అరుసుమఠము *arusumathamu* ఒకానొక శైవమఠము శ్రీశైల దేవాలయమున నుండిన మఠము *A saiva monastery in the temple of srisaila* శ్రీపర్వ్వత మల్లినాథదేవర అరుసుమఠము వారికి *SII* X, 404 (శ 1187)

అర్కమంటపము · *arkamamtapamu* సూర్యమంటపము రథాకారముగల మంటప విశేషము రథసప్తమినాడు దేవుని సేవ నొనర్చుటకై దేవాలయములో నిర్మింపబడెడు ప్రత్యేక మంటపము *A porch constructed in the shape of a chariot of the sun, especially used for the festival of the deity on the Radhasaptami day* నంద్ది దీపావళి నాట్యకళ్యాణహోమ శనివార గయార్కమంటపములు। దిరుచుట్టిమాలియ దివ్యలింగంబుల గుళ్లు వజ్రంపు రాకోట గోపురములు। నాశాళ గేహములు సోపానభాండ్డాగార వివిధ ధాన్యాలయములు। వంటయిండ్లు సతుర్ద్వార కవాటములు। ప్రేమద్రాక్షారామ భీమనాథు। నగరనాచంద్రతారకోంనతులు దిశల వెలయఁజేయించె ననవేమ వేచురాను। *SII* IV, 1379 (శ 1308)

అర్కము *arkamu* సూర్యుడున్నంతకాలము *As long as the sun exists* అయ్యెవ అక్కర్కముగాను ఇస్తిమి *NI* Rapur, 55

అర్కరశ్మి *arkarasmi* శాసన సంవత్సరము (కాలము) ను దెలుపుటలో వేయి సంఖ్యకు సాంకేతికము సూర్యుడు సహస్రకిరణుఁడు *A symbolic expression for one thousand in dating the inscriptions, the sun being possessed with one thousand rays* శాకాబ్దే నయనార్కరశ్మి గణితే వారేకవేన్మ్యవ్యతీపాతే శ్రావణకే జనార్దన ఇతి ఖ్యాతో వినీతాగ్రణీ *SII* V, 1126 (శ 1002)

అర్కుడు *arkudu* (సం అర్కః) సూర్యుఁడు శాసనకాలమును దెలుపుటలో పండ్రెండవ సంఖ్యకు సాంకేతికపదము ద్వాదశాదిత్యులు *A symbolic expression in dating the inscriptions for number twelve denoting twelve celestial suns* శ్రీశకరాజ్యాభిషేకవత్సరములు జలనిధి తర్కార్క సంఖ్యం బరగం బ్రవిమలతర చిత్రభాను సంవత్సరమ్మున *SII* X, 550 (శ 1264)

అర్ఘ్యమంత్రజలపాత్రలు *arghyamamtrajalapātralu* అర్ఘ్య + మంత్రజల + పాత్రలు పూజనీయము మంత్రములతో పవిత్రము చేయఁబడిన నీటి గిన్నెలు *Vessels with water which is required for worship and prayer to a deity* ఇనుపాదము లచ్చింపంగం జనుభోజని అర్ఘ్య మంత్రజలపాత్రలు దావినువిదినాంగం బంచ్చెను ఘనముగం దనయాన వాడిచి కరికాలుం డిలను॥ *SII* VI, 628 (శ 1146)

అర్చకపారంపర్యము · *arcakapāramparyamu* అర్చక పరంపరము. అర్చక కులక్రమము *Hereditary succession of temple priest* శ్రీ అచుతదేవమహారాయలకు పుణ్యంగాను రామేశ్వరదేవునికి దధ్యాన్నమవసరం ఆచంద్రార్కస్థాయిగాను అర్చకపారంపర్యమున్ చల్లం గలది *SII* IV, 801 (శ 1458)

అర్చకమిరాశి *arcakamirāsi* దేవాలయములో పూజారులకు వంశపారంపర్యముగా ననుభవించుట కేర్పడిన గ్రామమాన్యము *Village granted to the temple priests with hereditary right of property for conducting the daily worship of the deity* మాల్యద్రిహరిపూజాపరులైన మానెకొండ కేశవదీక్షితులవారికి జగనొబ్బగొండ జితగోపాల పల్లవత్రినేత్ర వైరివీరబసవశంకరాది బిరుదులుగల పర్వతాన సోపానాలు నిస్సీమ భూదాన హేమాద్రి దానాలున్ను చేశిన వేమాయరెడ్డింగారి నప్తులును పినకోమటిరెడ్డింగారి పౌత్రులున్ను శ్రీగిరిరెడ్డింగారి పుత్రులున్ను అయిన మహారాజ శ్రీమల్లాయరెడ్డింగారు వ్రాయించియిచ్చిన ధర్మశాసనం కందుకూరికి చెల్లెచుండి సంమచెరుకూరు కామయపలి ఆదూరు పెంటరేల యీ కసుపాలు వీటిపతెలుకూడా విష్ణుదేవాలయాల అర్చక మిరాశి యీ పుణ్యకాలమందు ధారాగ్రహీతం చేస్తిమి *NI* C P, 3 (శ 1328)

అర్చన *arcana* అర్చనము దేవతాపూజ *Worship of the deity* శ్రీమన్మహామండలేశ్వర కులతుంగ రాజేంద్రచోడ మన్మచోడరాజులు యనవరథ కళ్యాణాభ్యుదయ సహస్ర ఫలభోగభాగిణీ ద్వితీయ లక్ష్మిసమానులైన శ్రీమతు పిన్నమ్మజియ్యంగారు తమ యేలికలగుచున్న క్రాంజకల్యాణకేశవదేవర అచ్చర్చన అముదుపడులకు ౫౩ *SII* VI, 704 (శ 1086)

అర్చనఖండిక *arcanakhamdika* దేవుని నిత్యపూజ నైవేద్యాది కైంకర్యముల నిమిత్తము పూజారి కిచ్చెడు ఖండిక ఖండిక యనఁగా పన్నులేకుండ వంశపారంపర్యముగ ననుభవించెడు భూమి *Land granted to the temple priest, to be enjoyed hereditarily and without payment of taxes etc, for conducting the daily worship of the deity* శ్రీమన్మహామండ్డలేశ్వర గొబ్బూరి తింమ్మరాజయ్య దేవమహారాజులు అయ్యవారి కార్యకర్తలైన రామాపండ్డితులుంగారు అనంత్తములైన దండ్డములు సమర్పించి యిచ్చిన భూదాన ధర్మ శాసనక్రమ మెట్లుంన్నను స్వామి నిత్యనైవేద్య కట్ట దీపారాధన అంగ్గరంగ్గవైభవాలకుంన్ను సాగివచ్చియ్యట్టుగాను కొండ్డవీటి శీమలోని నాదింఢ్ల గ్రామానను గ్రామానకు నిరుృతిభాగానను అచ్చర్చనఖండికెకు దగ్గరను వెలిపొలం। *SII* IV, 686 (శ. 1502)

అర్చనభోగము *arcanabhōgamu* దేవుని నిత్యపూజ, నైవేద్యాది కైంకర్యముల నిమిత్తము పూజారి కిచ్చిన స్వామ్యము *Land granted to the temple priest for conducting the daily worship of the deity* (1) శ్రీరంగభట్ల మనుమండు నెరుమాడినంబిని తిరువారాధన శేయంబెట్టి దేవర అచ్చర్చన భోగమునకు చేను *NI* Kanigiri, 24 (శ 1190) (2) శ్రీ గోపినాథదేవర వ్రిత్తి శేత్రాలు। అచ్చర్చన భోగమునకు వెలిపొలము ౫౩ దీపాల నూనెకు వెలిపొలమున ౧౦। *SII* X, 422 (శ 1191)

అర్చనవృత్తి: *arcanavrtti* దేవుని నిత్యపూజనైవేద్యాది కైంకర్యముల నిమిత్తము పూజారి కిచ్చెడు మాన్యము *Land granted to the temple priest for conducting worship* (1) అఋలూరి

శ్రీ ఇష్టకామేశ్వర దేవఱకు అర్చన వ్రిత్తి ౮౦౦ గంటలు. *NI* Ongole, 9–10 (శ 1242) (2) శ్రీ కాకతీయ ప్రతాపరుద్రదేవ మహారాజులు పొలముప్పడపాటిని వేయికుంటలున్ను ౧౦౦౦ నల్లనీరు నేలగాతునంతవరకు కొంతవటు వెలిపొలమునుగాను అర్చన వ్రిత్తిగా నిస్తిమి *NI* Kandukur, 40 (శ 1244)

అర్చనాభోగ నిత్య నైవేద్యము *arcanābhōga nitya naivē-dyamu* అర్చనము భోగము నిత్యనైవేద్యములు *Worship, enjoyments, and the daily offerings of the deity* ఒంగోలని శ్రీ మల్లినాథదేవరకు అచర్నాభోగనిత్య నివేద్యముల కిచ్చిన వెలిపొలము ఊరి పశ్చిమ భాగమున గుంటలు ౩౦౦ *NI* Ongole, 151 (శ 1170)

అర్తము *artamu* అర్థము ధనము *Money* శ్రీ త్రిపురాంతక దేవ దివ్య శ్రీపాదపద్మారాధకులైన శ్రీమతు శ్రీకంఠ శివగురు దేవకుల హస్తానం దగిన అంతవట్టు అర్తమిచ్చి *SII* X, 428 (శ 1192)

అర్ధ అఖండము *ardha akhamdamu* అరదీపము (సం పాదార ఖణ్డార్ధ మనంతకీర్తిః) అఖండదీపభేదము శ్రీ బల్వవాఖ్యో నృపతిః అర్ధ అఖణ్డనకు అరువ శాకాబ్దసంఖ్యే ఋతుబాణరుద్రే) వివాహ దివ్యోత్సవ హర్షకాలే పాదాదఖణ్డార్ధ మనన్తకీర్తిః॥ *SII* IV, 1022 (శ 1154)

అర్ధజాము అవసరము *ardhajāmu avasaramu* దేవునికి రాత్రి అర్ధజామువేళ చేయు కైంకర్యము *Various kinds of worship performed to the deity before midnight* భీమయరెడ్డింగారి కొడుకు చోడయరెడ్డింగారు తమకుం బుణ్యముగాను అర్ధజాము అవసరానకుం బెట్టిన క్షేత్రము ఈ యర్ధజాము అవసరానకు దీరపెట్టిన పల్లెరము విస్సలు ౩ వ ౧౪ అడ్డెన ఎత్తు విస్యలు ౨ వ ౨ చట్వము వ ౧౦ దూబఘుంట్ల విస్స ౧ వ ౪ నవఱు శంఖు విస్స ౧ వల ౧౦ *SII* V, 131 (శ 1218)

అర్ధతమలము *ardhatamalamu* తమలముపడి విభేదము మేలినాయకుంగా పద్రుడకు పేరు ఒకక్కట్ట నిత్య రెండు కుంచాలు కూడును అర్ధ తమలమును నెలకును అప్పాలు మూండును పండాది జీతకొల్చు నల్వయి రెండు పుట్లు *SII* V, 1188. (శ 1172)

అర్ధమండపము *ardhamamdapamu.* గర్భగుడికి ముందుండెడి మండపము *Hall immediately in front of the inner most shrine of the temple* శ్రీ సాళువ తింమరుసులుంగారు పూర్వాన రామేశ్వర దేవునికి సాగివచ్చే మడనూరు అర్ధమండప గర్భగృహములు విచ్చి సిఖరం గట్టియ్యండంకున్ను దేవుని అమృతపళ్లకున్ను సాళువ తిమ్మరుసయ్యంగారు కట్టమలయ్యకు యిప్పించి యీ ధర్మము సెల్లించ్చె *NI* Ongole, 71 (శ 1421)

అర్ధరాజ్యము : *ardharājyamu* ద్వైరాజ్యము *A dual kingship* మంచికొణ్డనాణ్డాదిగ వేంగిదేశము విష్ణువర్ధనుతో నర్ధరాజ్యంబు సేయుచున్న కుసుమాయుధు పెద్దకొడు కనేక రిపునృపతి (కొఱవి శాసనము) *HAS* 19–81

అర్ధవటము *ardhavaṭamu* సగమువరకు కాచినపాలు అని తోచు చున్నది *Milk boiled to half the quantity(?)* శ్రీనరసింహనాథ దేవరకు అమృతమణికి। పచ్చిపాలు బారామాణికా కుంచ్చాన పదింటికిన్ని అర్ధవటముగాను కుంచాలు ౫ *SII* VI, 1000 (శ 1229)

అర్ధసమస్య *ardhasamasya* సగముపన్ను *Half the rate (or) fee* (1) మహారాజ యిభురాం శహ వొడెలుంగారు నిరూప ప్రకారానను కాంపులకు ౧ కి పంన్ను నెర సమస్యమంత బ్రంహ్మలు-శుభవానులు తురకవార్కి కుచ్చల ౧ కి పంన్ను అర్ధసమశ్యాను కాంపుల యెడ్లు పసులు కొల్చు నెరసమశ్యాను బ్రంహ్మలు శుభవానులు తురక వార్కి పసులు మాపు కడ్మ యిఖ్ఖు కొల్వుకు అర్ధసమశ్యను *SII* X, 748 (శ 1499) (2) నానాధాన్యాదులకు తూనికె సర్కు విభాన్యాలకు పూర్వ భానువంశంబు అర్ధసమస్య తమ సరుకులకు నెర సమస్య *SII* IV, 711 (శ 1515)

అర్ధాంగలక్ష్మి : *ardhāmgalaksmi* అర్ధ+అంగ+లక్ష్మి భార్య *Wife, She who forms half the part of body and is a veritable goddess of wealth* శ్రాహివిషువత్సంక్రాన్తినిమిత్తాముస తేపల్య దుగ్గరాజుల అర్ధాంగలక్ష్మియైన బొప్పాదేవులు శ్రీ భీమేశ్వర మహాదేవరకుం బెట్టిన అఖండవర్తి లోహదణ్డుదివియ *SA* IV, 1071 (శ 1085)

అర్ధాయము *ardhāyamu* భూమ్యాదుల విషయమై ప్రభుత్వమునకు రావలసిన నాల్గవవంతు గాని, మూడుపాళ్లు గాని, సగము గాని ఫల గ్రహము లేక పన్ను సంపూర్ణముకాని ధాన్యరాశి *Assessment at half the usual rate although the proportion is not strictly maintained, the share of the government being for 1/4 to 3/4 (Kg) An incomplete heap of corn* అర్ధాయ అన్తరాయ వెణ్డయకాలములు లోనైన సమస్తాయములు *SII* IV, 1048.

అర్ధోదయ అమావాస్య . *ardhōdaya amāvāsya* సూర్యుఁడు మకరరాశిలో నుండగా పుష్యబహుళ అమావాస్య ఆదివారము శ్రవణ నక్షత్ర వ్యతీపాతయోగమున సంభవించు పుణ్యకాలము *The ardho-daya yoga is the rising of the sun and moon in conjuction at the beginning of which the sun is in Capricorn The ardhodaya takes place on the new moon tithi of the amantha pausha provided this tithi falls on a sunday, when during time the Nakshatra is 'Sravana' and Yoga 'Vyatipata'* (1) నేంటి పౌష్యమాసమున శ్రవణ వ్యతీపాతార్కవార సహితమైన అర్ధోదయ మను పేరంగల అమావాస్యనాండును ఇదివస మున సూర్యగ్రహణ సహితమైన సోమవారము నాండును నరహరి తీర్థ శ్రీపాదములు శ్రీ సింహగిరినాథుని దివ్యసన్నిధియందు అఖండ దీపాలు నాలువు వెలుంగుటకు మోదాలు ౨౫ను *SII* Vol VI, 965 (శ 1218) (2) దుమ్ముఖ సంవత్సర పుష్యబహుళ పంచాదశి భానువారమందును అర్ధోదయ పుణ్యకాలమందు। దొడ్డమరెడ్డి అల్లాడ భూపాలుని అడపం పెద్దనంగారు పలవెల కొవ్వలింగమునకు కల్యాణవేడితోడి శిలామండ్డపం గట్టించి *SII* Vol V, 113 (శ 1338) (3) శ్రీ శాకేకరబాణ విశ్వగణితే సాధారణే వత్సరే

పాపేర్ధోదయ నామ్ని పుణ్యా సమయే కౌంతేయ గంగాతశె గ్రామం దుంఫిణి నామకం। *EI* V, 9. (శ 1332)

అర్మ (మెయి) *armameyı* ప్రేమ, అరిమి (క అరుమె) *Love, affection* (1) అనుపమ సాహస స్ఫురణ నమ్మర్మమెయిం దలపోయ నాళిం జేక్కొర్టని కడు వీరులై నెగడు కున్నులు బొండ్లతోడి యూడనర్ (2) గొడుగులు నన్నలంబును నగవర్గరుచున్న మహావిభూతియుం బ్రడ సెను నెఱమణ్ణ జనపాలకు చేతను నూరం దమ్మర్మమైయి *SII* VI, 117 (శ 1040)

అఱ *ara* ధర్మము *gift, endowment* శ్రీ పురుషోత్తమ జియ్యన శ్రీ నరసిహ్మనాథునికి మాంపాడను పొలము వీని నిమిత్యము ఈ అఱకు నరువనుపుటండు జలక్షేత్రము పెట్టిరి *SII* VI, 1061 (శ 1396)

అఱకంభంవేసినకర *arakambhaṃ vēsınakara* చిన్న స్తంభము పాతబడిన గట్టు సీమాచిహ్నము *An embankment on which a small pole has been erected A boundary pole* తోంటకు తూర్పుర్కు యెలమర్తిపాడు దక్షిణానకు కూనాయకుంట ఉత్తరపు గట్టు పడమటికి యఱగంభము వేసినకర ఉత్తరానకు వేమసానెక్క తోంట *SII* IV, 997

అఱియ *arıya* (సం ఆర్య) పురుషనామాంత పదము ముప్ప + అఱియ = ముప్పఱియ ముప్పయ్య *A suffix to the masculine proper names* దుత్తిక సోమీశ్వరదేవరకు కొడుకు ముప్పఱియ యఖణ్డవర్తిర్ దివియకు *SII* X, 60 (శ 1018)

అఱువు (అరువు) *aruvu, aruvu* నియతముగా నిచ్చు చెల్లించు *To supply regularıly* కులోత్తుంగ్గ మాడలు పది యింణ్టనైన యాన్ప మెడ్లు ౫౦ యూనింగొని అఱువంగ్గల త్రిభువనాంకుశనేమాన ౧ *SII* IV, 1072

అర్చనపడి *arcana padı* నైవేద్య పూజా కైంకర్యములకు ప్రత్యేక ముగా నిచ్చెడు భృత్యము *An extra allowance for the worship and the preparation of food to the deity* పూజారులకు అర్చన భోగం వెలిసెనుకు ౬౦౦ నీరు నెలకు ౫౦౦। అర్చనపడి జీతం వెలిసెనుకు ౧౦౦ నీరు నెలకు ౧౦౦। సంకుగట్టినజీతం వెలిసెనుకు ౬౦౦। పూలకు ౫౦ భోగంవారికి జీతం వెలిసెనుకు ౪౦౦।నీరు నెలకు ౫౦౦। *NI* kandukur, 79

అలంకారవేటి : *alamkāravēṭı* అలంకారవేదిక వేటి = వేదిక, ఆస నము = పీఠము - అలంకారము, పీఠము *The pedestal for decoration* ఎలమచ్చి చోడగంగదేవరాజులు శ్రీ నరసిహ్మనాథుని సంన్నిధిని సమర్పించిన కొలువురు అలంకారవేటియందు మాళలారు *SII* VI, 705 (శ 1318)

అలంపక్షేత్రము *alampaksētramu* అలగా బీడు గయాళుభూమి *Waste land* గ్రామ పశ్చిమ దిశ పెనుంగొణ్డాధక ప్రమాణేన శత వ్రీహి ఖణ్డికా బీజావాప ప్రమాణ పెద్దఅలంపక్షేత్ర మస్యాతధయః। పెద్ద అలంపక్షేత్ర స్యోత్తరస్యాం దిశి పెనుగొండాధకేనైవ వింశతివ్రీహి ఖణ్డికాబీజావాప ప్రమాణం త్రోవిణ్డిక్షేత్రం।—అం సా ప ప (తూర్పు చాళుక్య శక్తివర్మ ప్రభువట్టుశాసనము)

అలపు *alapu* (ప అల్ఫ్) వెయ్యి *A thousand* తిరునైనుతి స్వామియా చ౧ మహేనప్యాలు నన అలపు ౧౦౦౦కు నేండు *SII* X, 751. (శ 1514)

అలపు *alapu* (హిం అలబ్బు) సేవకుడు *Slave* స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౫౨౩ అగునేంటి శార్వరి సంవత్సర నిజశ్రావణ శు ౭ బు సుహ్యానన్॥ అలపుర్నకు ౧౦౦౮ (ఇహరి) అలపుచంద్దు నవరు ననతిస్యా అలపు॥ *SII* X, 753 (శ 1522)

అలముసీమము *alamusīmamu* బీడు, జొన్న మొదలైన మెరక చేలలో మొలచిన గడ్డి - అదిగల భూమి *Waste land (w)* (1) నత్తె రాజు తన వృత్తియైన అరియవట్టనమున విడ్చిన ఊడ్పునేల పదు పుట్లకుం జతుస్సీమములు ప్రమల ఆవకుం దుప్పర్న అలము సీమము దక్షిణము మానిణ్డివాడ పొలగరున సీమము నైరతిముల చెఱువులోపుగాం బడుమట గరువసీమము ఉత్తరమున చెఱువనకు ఇశానమున చెఱువులోపుగా ఎఱ సీమము యీ పన్నన *SII* IV 1364 (శ 1043) (2) ఉమిల నాంటి తొండ్డవాడ జియ్యహరినాంటి జియ్యహరి తిరుమలయి శ్రీవరాంతకేశ్వర మహాదేవరకు నీ యూరి తలయచుట్టు అలమూ లో పై సర్వర్కరపరిహారము ఇఱ ఇలి దేవదానమై యిద్దేవరకు నాచంద్రా ర్కర్ము ననుభవింపం గలవారుగా దయసేసిరి *SII* IV, 1226

అలవాటి *alavāṭı* పతిఅనమ పంచ్చధారల యెలవాటిపందుము క్షేత్రపెట్టిరి *SII* VI, 660 (శ 1417)

అలి *alı* (క అల్లి) అందు దానిలో తెనుగు కన్నడ మిశ్రమ శాసనము *A locative suffix in Kannada* (నానాదేశాల వర్త కులు త్రిపురాంతక దేవుని కిచ్చిన శాసనము) త్యాగదలికణ్ణ సెంబవరుం (భోగదలి దేవేంద్ర సెంబవరుం సాహనదలి అఱ్జన సెంబవరుం) కాంతి దలి నకుల సెంబవరుం *SII* X, 473 (శ 1214)

అలి . *alı* (ప అలి హి అలీ) ఉత్తమమైన *Grand, uppermost, eminent* మోతిమదవుల తుల అలియు తలల అలియా అ(న)ల తన తల అయాలతుల శాహిరామామల్క అమీమలక వొడయలుగారు చేశిన ప్రతాప ధర్మశాసన క్రమ మెట్లన్నను *SII* X, 751 (శ 1514)

అలియా : *alıyā*, (ప అలియా) గొప్ప *High, sublime* (చూ అలి) *See Alı*

అలియు . *alıyu* (ప ఉలియ) అత్యున్నతమైన *Eminent, grand, uppermost* చూ అలియా *See Alıya*

అలుకము : *alukamu* దేవాలయము *Temple* క్రిష్ణప్పగారి శ్యేష్ఠభార్య లక్ష్మమ్మగారు అలుకము కోనేరు మంటపము కట్టించి చేశిన ధర్మశాసనము *NI.* Gudur, 19 (శ 1619)

అలుకు : *aluku* శుద్ధిచేయు (పేడవేసి శుద్ధిసేయు) (దేవాలయము, దాని ఆవరణము పరిశుభ్రము చేయుటకు పూజారి కిచ్చిన వృత్తి సూచకము) *To smear the floor of the temple and its precincts with macerated cowdung. (A grant is made to the temple priest to keep the precincts of the temple clean)* శ్రీ కొప్పేశ్వర దేవరకు నిడ్లలుకను నివేద్యమునకుం గాం బూజారి సూరయకుం బెట్టిన కొలందమ భూమి ఖండు వొక్కండు SII X, 150 (శ 1088)

అలుగు . *alugu* చెఱువులో నెక్కువగా నున్న నీరు పోవుటకు కట్టించిన మార్గము *Sluice* తమతండ్రి కొమార తిం మానాయనికి పుణ్యంగాను కులూరి చెఱువు తూర్పు వలుగు కట్టించుమని సభవారునూ నంనా ఆనతిచ్చె గనుక చెఱువుకు అలుగు ముప్పది మూడు శిలాస్తంభాలు నిలిపి యిరుగడల సంతవి పారువులు సోపానాలు కలుగు కట్టంగాను ఆచంద్రార్కస్థాయిగా రుద్రప్పనాయిండు కట్టించినది NI Atmakur, 35 (శ 1534)

అలుపటిపని *alupatipani* అలికి ముగ్గులు పెట్టి, వంటసామగ్రి మొదలగునవి శుద్ధిచేయుకార్యము *The service af cleaning cooking vessels or cleaning the floor before or after the feeding is over* ఈందుల కీ బ్రాహ్మలకుం గుడ్వంగల యలుపటిపని పలలు ౧౫౦ ను చట్టువము ౧ ట్టి నైన పల ౪ నంగా నిమ్మార్గణమును నడపం గలవారు SII V, 1248 (శ 1034)

అలువు *aluvu* అలుగు జలనిర్గమన మార్గము తూము *Sluice* గ్రామసీమలు। దీని తూర్పున నల్లంజెఱ్వు అల్వు SII X, 248 (శ 1181)

అల్లు *al'u* అల్లుడు *Son in law* అందులోని మామిడితోంటను ఆచంద్రార్కక్షస్థాయిగాను అల్లుసూరిశెట్టి ఇచ్చెను SII X, 494 (శ 1228)

అళియు . *aliyu* దీని స్డప్పినవారు ప్రయాగ వారణాసి యళిసినవారు SII VI, 102 (శ 928)

అళిపుట *aliputa* (క అళి) భగ్నముచేయు, నాశనముచేయు *To destroy* దీనిం జేబ్రోలు యేలెడు వారతిరంబేలు వారొండుసోటి గొరగలును బెట్టు వేరుగను జను యీ స్తితి సేకొణి కాచువార దీనిన్దారు నిల్చినవారు స్థితి దప్పి యళిపుట పాపంబుగాన EII XV, 9 (శ 820)

అళిసిన *alisina* (క అళి) నాశనముచేయు, నష్టముగావించు ఇచ్చిన దత్తి దీని నళిసినవాణ్డు SII X, 29 దీని నళిసిన వారు అఱువదివేవేండ్లు నరక యోని నుణ్డుదురు — ఏడువాడల పాలెపు శాసనము

అవ . *ava* (క అవ్వ త అవ్వె సం అంబ) అవ్వ. పూజ్యురాలగు స్త్రీ *Affix to feminine names. A title of respect* దళిచేరి తై్రపురుష స్థానమ్మున మహాదేవరకు నియ్యారి జన్నియభట్ల కూస్తుఱు గొణ్డవ SII X, 8 (శ 988)

అవధరించు *avadharimcu* విచ్చేయు *Arrive* తమ వుభయము గాను సమర్పించ నవధరించిరి SII IV, 295 (శ 1484)

అవధరించు . *avadharimcu* చిత్తగించు శ్రద్ధతో స్వీకరించు *To favour with attention* శ్రీ వీరప్రతాప శ్రీ వీరక్రిష్ణరాయ మహారాయలదేవులు తిరుమలంమ్మదేవులు తిరువెంగళనాథ దేవునికి అనవాల నైవేద్యం అవెనరానకు పైడిగిన్నె ౧ కి తూకాలు ౩౨౪ పరిమళాలు అవధరించను సమప్పించిన పైడితట్ట ౧ కి తూకాలు ౧౦ న్ని తమ వుభయముగాను సమప్పించ నవధరించిరి SII. IV, 295 (శ 1484)

అవధరించు *avadharimcu* జరుపు *To conduct* ధూపదీప నైవేద్యాలకును అంగ్గరంగ్గ వైభవాలకును తిరుమలరాయలవారికి పుణ్యంగాను సహిరణ్యోదక దానధారా పూర్వకముగాను దేవునికి కళ్యాణం నవధరించడముకు దండము సమప్పించ్చి NI Gudur. 82 (శ 1466)

అవధరించు : *avadharimcu* స్వీకరించు *To accept with favour* ఈ గ్రామము అష్టభోగతేజస్వామ్యములున్ను దేవుండు అవధరించుగాత NI Kandukur IV, 80 (శ 1458)

అవధాని . *avadhāni* అవధానము గలవాఁడు ఎచ్చరిక గలవాడు వేదములు బాగుగా వచ్చినవాఁడు (B) *He who is attentive, A person who is well versed in vedas* వ్యత్తిమంతో ద్విజవరా శిఖ్యంతే సంప్రతం క్రమాత్। శ్రీ యెఱ్ఱయావధానీంద్రః కౌండిన్యోప్పయవర్యభూః। ఇంగువు శ్రీ మంచనావధానీంద్రో మఖదీక్షితః। — అల్లయ దొడ్డారెడ్డి కొంకుదుర శాసనము EI V, 9. (శ 1352)

అవనాయము *avanāyamu* ఒక విధమైన పన్ను *A kind of Tax or fee* (1) శ్రీ మన్మహామండలేశ్వర కాకతియ్య ప్రతాపరుద్ర మహారాజులు నెలందలూరి మహాజనాలకు నెలందనూరూను గ్రామగ్రాసపు పల్లులు ఆండపూరు మందడము మంనూరు అప్పాపురము ఇ అఇదు ఊళ్ళా సుంకమూను సాదమూను మాడలు అఇన అవనాయాలూను క్రితమున పలినవారు కొందురని విచ్చాం పులు మాకుం జెప్పిరి వారుం గొంట అన్యాయముగాన మేమీకు సుంకమూ, సాదమూ అవనాయాలు లోనైన అష్టభోగతేజస్వామ్యముగాను సర్వ్వమాన్యముగా నిస్తిమి SII X, 496 (శ 1280) స్వస్తి శ్రీ మన్మహామండలేశ్వర కాకతియ్య ప్రతాపరుద్ర మహారాజులు శ్రీ వాకిటి ఎఱ్ఱయ వెంకంగారు సహితమైన ఇరువయి రెండూళ్ల దేవస్థానాల ప్రవిత్తులకానిక గడ్డుగ మాడలూను అయాళ్ల ప్రవిత్తులుగల మహాజనాలకు పుట్టి పహిండ్డిని పుట్టి

కొలువూను ఉపకృతిని సుంకమూను పనుల పుల్లరిని కానికలూను సహిత మైన అవసాయాలూను ప్రతాపరుద్రదేవ మహారాజులకు పుణ్యము గాను సర్వ్వ మాన్యముగాను ధారపోసి గౌరీశ్వర శ్రీ మహా దేవర గుడిముందట శాసనగంభము ప్రతిష్ఠింస్తిమి *SII* X,509 (శ 1236)

అవరోధము *avarōdhamu* అడ్డము *Restraint, obstruction* యీ భగవద్భాగవత కైంకర్యానకు వచ్చే రెండు గ్రామాలకున్ను అవ రోధం తలంచినవారు కాశిలో బ్రంహ్మహత్య, స్త్రీహత్య, గోహత్య పితృమాతృవధ శేశిన దోషాన పోంగలవారు *SII* V, 874 (శ 1542)

అవసరద్యాయముడు . *avasaradyāyamudu* ఆరగింపు అముడు పడి *The service of food offering to the deity* శ్రీమన్మహా రామనాథదేవరకును అవసరద్యాయముడునకు వైలుములగుంట్ల మరుట్టి బ్రాహ్మణవ్రిత్తులు బిట్రగుంటను ఇచ్చిన వెలిచేను గు ౯౬ం *NI* Kandukuru, 52 (శ 1224)

అవసరము *avasaramu* దేవాలయములో సూర్యోదయము మొదలు అర్ధరాత్రివరకు దేవునికి వివిధకాలములందు గావించు అంగరంగభోగ ములు ధూపదీప నైవేద్యాది కైంకర్య సమయములకు అవసరములని పేరు *In every temple there are three to six different times, beginning from early morning and ending at midnight, during which pujas are performed and offerings made, the pujas are of different degrees of elaborateness and offerings of various kinds of preparations, such as rice sugar-rice cakes etc , and each of these different times of puja and offerings is called an "avasara" This is common in both the vaishnava and Saiva temples* (1) శ్రీ త్రిపురాంతక మహాదేవరకు ప్రాతః సంధ్యా మధ్యాహ్న సంధ్య నడుమను తమ పేరింట ఒక అవసరము కల్పించి *SII* X, 464 (శ 1212) దేవాలయములో సూర్యోదయము మొదలు అర్ధరాత్రము వఱకు దేవుని వివిధకాలములందు జరుగు అంగరంగభోగములూ ధూపదీప నైవేద్యాది కైంకర్యములకు అవసరము అని పేరు (2) శ్రీమతు గండపెండార అంబదేవ మహారాజులు శ్రీ త్రిపురాంత్త శ్రీమన్మహా దేవరకు ప్రాతః సంధ్య మధ్యాహ్న సంధ్య నడుమను తమ పేరింటను ఒక అవసరము కల్పించి *SII* X, 464 (శ 1212) (3) శ్రీ అహో బలదేవర నిత్యఅవసరానకు కొవరగిరిరెడ్డింగారికి సుకృతముగాను కాటమరెడ్డి వేమారెడ్డింగారు కలువచేఱు కొమరగిరిపురమని దారపోసి సమర్ప్పణ నేసిరి *SII* X, 577. (శ 1332)

అవసరము *avasaramu* దేవునికి పూజా నైవేద్యాది కైంకర్యము *Worship and offerings to the deity* కంచరాజు మల్లయ్య కొమారుండు తిరుమలయ్య చేశిన అవసరం *D.T I* Vol. VI,128

అవసరము · *avasaramu.* (సం అవసర). సమయము కాలము. *occasion, time* తులాశుక్ల పున్నమయు గురువారమున విహారవాడ వీట శ్రీ పాదములు గంగ్గస్థానము సేసిన యవసరమునం జోలు గంగ్గరావు తరాజులకు విన్నపము సేసి *SII* X, 691 (శ 1061)

అవసరము పళెము *avasaramu palemu* అవసరములందు సర్పించు నైవేద్య పళ్ళెము *A plate of offering to the deity on an occasion of each kind of worship* శ్రీ మల్లికార్జునదేవునికి అమృతపళకుం చెల్లే యిరువుటి వరివి త్తనాలు వారే పొలముంను మేము మాకుం బుంటెంగా కాటిపరతి రామయ దేవునికి నిత్యకృత్యమై మా పేరిటను నొక అవసరపళెం నయివేద్యం సాగే అటుగాను కటడసేశి ఆ యిరువుటి వరివితులు వారే పొలముంన్ను యిస్తిమి *SII* IV, 799

అవియు *aviyu* పగులు, బద్దలవు *To break or burst* ఈ సంప్రదాయమునకుం కెల్లెడు అప్పాలు విద్యాలకుగా ఏండాదికి మాడలు పదియును తల్యలు అవిసిన చిక్కంచేయుటకు మాడయుగా సర్వ్వ వ్రయమును మోదిలిమాడల పోలినిం కెలం గలయది. *SII* V (శ 1172)

అవు *avu* అగునకు పూర్వరూపము స్వస్తి సకవషంబులు దొంభ నూట యిరువది యెన్మిది యవు వరాభవ సంవత్సరంబునం *SII* VI, 102 (శ 928)

అవు *avu* అగు సంఖ్యావాచకములపై పూరణార్థమునవచ్చు 'అవ' ఆగమమునకు పూర్వరూపము *A suffix to numeral nouns* స్వస్తి సకవషంబులు దొంభనూట యిరువదియెన్మిదియవు వరాభవ సంవత్స రంబునం *SII* VI, 102 (శ 928)

అవుఱు *avuru* అవురు, జేరు తృణవిశేషము *Rushes bulrushes* ఉత్తరస్యాం దిశి దీనితూప్పున పుట్టయు దీనిక తూప్పున జీడిమ్రానున్ను దీనికి ఆగ్నేయమున తుమ్మమ్రానితోడి పుట్టయును దీనిక ఆగ్నేయమున వేముతోడి పుట్టయును దీనికి తూప్పున చంద్రమానితోడి పుట్టయు దీనికతూప్పున వెలంగమ్రానును ఆగ్నేయమున గొట్టుమ్రానును దీనికి ఆగ్నేయమున చంద్రమ్రానును దీనికి దక్షిణమున ములుమ్రేంతువును దీనికి దక్షిణమున దారికియుం బొలకుంబట్టి పొలమునం గూడినచోటి అవుఱుగుణ్టయును *EI* Vol V, 10 (శ 1024)

అవుఱుగడ్డ *avurugadda* అవురుగట్టు అవురుపొదకంచె *A fence of bulrushes* కోరుమిల్లిపొలమును మావుణ్డేటి పొలమునడిమి అవుఱు గడ్డలలోని పల్లమసీమా దక్షిణతః వీరవిజయాదిత్య బ్రహ్మదేయమున పొల గరుసునం బాయున అవుఱుగడ్డలలోని క్రయ్యాయసీమా—అం సా వ వ సం 24 1

అశనాచ్ఛాదనలు. *asanācchādanalu* అన్నవస్త్రములు. *Food and clothing* శ్రీ కూమ్మ్రనాథాని సన్నిధిని అరుసోడయారి గోత్రు లైన నాగిసెటింగారి సుపుత్రుండు మాంకుపిళంగారు తగాంకు హనిం సిద్ధిగా వెలుంగలనట్టుగాం శెటిన దీవ్యవతిమ ౧ ఇయఖండ్డ దీపాన నేతికి

బెటిన మోదాలు ౫౦ పెయ్యలు ౨౦ గా ౧౦౦ శ్రీ కూర్మనాధని కాంపఇన విద్దబోఇని కొడుకూ అవుభళుకోనారె తన వళము సెసికొని నిత్య అద్యంజేసి తెఖను నెలకు నెఇన ౭౦ జేసి శ్రీ భండారానం దెచ్చిపెట్టువాండు అశనాచ్ఛాదనలకు సర్వకాలానకున్ను ప్రవేశము అఇంది ఇధర్మము ఆచంద్రార్కమై సాగంగలదు *SII* V, 1175 (శ 1341)

అశూన్యశయ్యావ్రతము *aśūnyaśayyāvratamu* ఇది యొక వ్రతవిశేషము శ్రావణమాసము కృష్ణపక్ష ద్వితీయాతిథినుండి నాల్గు మాసములు శ్రీహరిని లక్ష్మీదేవిని పూజించు వ్రతము మగవానికి భార్యావియోగము, స్త్రీకి వైధవ్యమును దొలగించును *This vrata is begun from second day of the dark fortnight of Sravana for four months Lakshmi and Hari are worshipped This Vrata secures avaidhavya to women and a Viyoga to men H O D* Vol V, Part I చూడుడు అనంతవ్రతము *See Ananta Vratamu*

అశేషనకరము *aśesanakaramu* సమస్తమైన వర్తక సంఘము వారు *The entire merchant guild* అశేష నకరమూను ఘడ యారానకు ఇచ్చిన అయము ఇంటను పాదిక బియ్యము *H A S* 13-14 (1228 *AD*)

అశేషమహాజనాలు *aśesamahājanālu* సమస్త మహాజనులు గ్రామములోని పెద్దలు *All the respectful, elderly residents of the Village* (1) శ్రీమన్మహామండలేశ్వర కామరాజుల మల్లిదేవరాజుల ప్రోలమరాజు ఎఱయనపెగడ బయ్యనపెగ్గడ బేతనయు బొల్లనయుం గూడి రాజులకు ధర్మువుగాం గొడమగూడ అశేషమహాజనాలకు నిచ్చిన శిలాశాసనం బెట్టన్ర (*Imperial cholas*) *SII* X, 119 (శ 1069) (2) దుగ్గతేలపూండి అశేష మహాజనులును ఇవని దుగ్గమపూండి మొఱమపూండి పొలమెర సమ్మంధము గణపతి దేవమహారాజు వెలనాండు చేకొని తన పెగ్గడ మల్లపరాజును రుద్రపరాజును భూమి నిల్పం బుత్తెంచె (కాకతీయులు) *SII* X, 261 (శ 1136) (3) కేశవదేవరకు రాక్షస సంవత్సరము సోమగ్రహణమునాండు అశేష మహాజనాలు మగము ఈచిరి (కాకతీయులు) *SII* X, 309 (శ 1168)

అశేష విద్వజ్జన మహాజనాలు *aśesa vidvajjana mahājanālu* సమస్త విద్వాంసమండలి *A great multitude of learned men or a congregation of the entire group of learned men* ఎనుమదల బలంజగొడ్ల నారాయణదాసులూ వారి తమ్మడు గొడ్ల గోపాలదాసులూను గనెకపాడు ఆ యూరి అశెష విద్వన్మహాజనాలచేత కాలోచిత మూల్యము పెట్టి విలిచికొనిరి *SII* VI, 120 (శ 1197) శ్రీ భావనారాయణ పెరుమాళ్ళకును కుంమంగూరి అశేష విద్వన్మహాజనాలచేత లంకపల్లి భావనవారి తంములు నరహరి తెలుంగరి కాలోచిత మూల్యము పెట్టి విలిచికొని *SII* VI, 119 (శ 1315)

అశేషవిద్వన్మహాజనాలు *aśesavidvanmahājanālu* అశేష+ విద్వన్మహాజనాలు = సర్వవిద్వాంసశ్రేష్ఠులు *All distinguished cultured persons* శ్రీ గోష్ఠివననాథుండైన భావనారాయణదేవరకు హావిబలాచ్ఛనలకూను శాస్త్రోక్తమైన వైశాఖమహోత్సవమునకునుగాను గనకెపాడు ఆ యూరి అశేషవిద్వన్మహాజనాలచేత యెనుమందల బలంజగొడ్ల నారాయణదాసులూను వారి తముండు గొడ్ల గోపాళదాసులూ తల్లిదండ్రులకుం బుణ్యముగాను భావనారాయణదేవరకు ధారాపూర్వకముచేసి ఇచ్చిరి *SII* X, 435 (శ 1197)

అశేష సల్వి సంపదలు *aśesa salvi sampadalu* సమస్త భాగ్య భోగ్యములు *All kinds of fortunes and enjoyments* మారట్టదికము వలయుచుట్ట అలము ఏనువుట్లునేల గండాశెష సల్విసంపదలతోం గూడం ఆడవల్లదేవర నంబ్రాటికి మంత్రబోనమునప్పటికి *SII* IV, 1323. (శ 1037)

అశ్వము *aśvamu* గుఱ్ఱము ఏడవ సంఖ్య, 7 సూర్యాశ్వములు ఏడు *Numeral seven that being the number of the horses of the sun* చంద్రాశ్వార్ణవ శీతాంశుసంఖ్యా తె శకవత్సరే। సౌమ్య సంవత్సరే మాసి శ్రావణే శశివాసరే॥ *NI* C P 14 (శ 1471)

అశ్వలాయన సూత్రుడు *aśvalāyanasūtrudu* అశ్వలాయన ఋషి రచించిన ఋగ్వేదీయ శ్రౌతగృహ్య సూత్రములు అవలంబించువాడు *The person who belongs to the school of Asvalayana* అశ్వలాయన సూత్రః శ్రీవత్సగోత్రో ద్విజోత్తమః ప్రాదాదఖణ్డితం దీపం ఎఱదోరచమూపతిః॥ *SII* V, 1101 (శ 1154)

అశ్వవైద్యుడు *aśvavaidyudu* అశ్వాయుర్వేదవేత్త *Doctor dealing with the diseases of horses* అశ్వవైద్య పండితుల సుపుత్రుండు ఆత్రేయగోత్రులు వాసుదేవ పండితులు అశ్వాయుర్వేద వేత్తా॥ *SII* Vol V, 130 (శ 1222)

అష్ట *asta* ఎనిమిదిసంఖ్య శాసన సంవత్సరకాలసంఖ్యను దెల్పుసంఖ్యా పదము *The word used to express 'eight' for the number in the year of the date of inscription* అష్టపంచయుగశైకసంఖ్యయా సంయుతే నృపశకస్య వత్సరాః ధాతృమాధవ వలక్షసప్తమి పుష్య తార హారిలగ్నకే శుభే। *NI* C P 15 (శ 1258)

అష్టభూతి *asta bhūti* అష్టైశ్వర్యములు అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము అను ఎనిమిది ఐశ్వర్యములు రఘుదేవపురందత్త్వా రఘుదేవనృపాత్మజః శ్రీమతో వాసుదేవస్య ప్రీతయే సాకల్పతః। అష్టభోగ సహితం రఘుదేవ శాష్ట భూతించ విధాయ *EI* XXXIII (శ 1378)

అష్టభోగతేజస్వామ్యములు *Ashtabhōgatēja swāmyamulu* *The eight respects in which an absolute conveyance is made or rights* (విక్రయ, దాన,వినిమయ, జల, తరు, పాషాణ, నిధి, నిక్షేపములు) తనకు బెజవాడను శాసనస్థమై అష్టభోగస్వామ్యముగాను చెల్లివచ్చి క్షేత్రము నాలుగుపుట్లవల్లాను *SII* IV, 772 (శ 1359) ఆక్షేత్రానకు జెల్లెచుతుళ్ళిమ లోనుగాం గల నిధినిక్షేప జల పాషాణ అక్షిణి ఆగామిసిద్ధసాధ్యంబు లనియెడి అష్టభోగతేజస్వామ్యాలును అనుభవించుమని రామయదేవుని అమృతవల్లకు ఇస్తిమి *SII* IV, 800 (శ 1435)

అష్టభోగసల్వీసంపదలు *aṣṭabhōgasalvīsampadalu* ఎనిమిది విధములైన సంపదలు గృహశయ్యావస్త్రాభరణ స్త్రీ పుష్ప సుగంధ ద్రవ్య తాంబూలములు- లేక - అన్నము, వస్త్రము, గంధము, పుష్పము, తాంబూలము, స్త్రీ, శయన, సంగీతములు *Eight sources of pleasure Viz Habitation, Beb, Raiment, Jewels, women, Flowers, Perfumes and Betal leaves aneca nuts, or music* అణ్ణమూరి రట్టడికములతోం అష్టభోగసల్వీసంపదలతో శ్రీ భీమేశ్వర మహాదేవరకు సర్వ్వనమ్మతిం ఉరి నిచ్చితిమి SII IV, 1186 (శ, 1075) గ్రామం గుంఫిణి నామకం సహలికం సైశ్వర్య భోగాష్టకం విప్రేభ్యోల్లయ దొడ్డభూపతి దదా దాచంద్రమాతారకం *Konkuduru plates of Allayadodda* EI V, 9 (శ 1352)

అష్టభోగస్వామ్య స్వతంత్రములు *aṣṭabhōgaswāmya svatantramulu* చూ అష్టభోగ తేజస్వామ్యములు సీమామూలం ప్రతిగ్రామమున ఉందున్న పదహారు ఖారల ఘడను పెద్దపూరికి ఇన్నూరు కుంటలున్ను చిన్నపూరికి నూరుగుంట్లల క్షేత్రమున్ను సర్వమాన్యములుంన్ను యీలాగు నిర్ణయంచేసి సహిరణ్యోదక ధారాపూర్వకముగా నిచ్చి స్తిమి చీమకుర్తి శాసనము EI XXXI, 41 (శ 1257)

అష్టమంగళములు *aṣṭamaṃgalamulu* అష్టప్రకారమైన మంగళ ద్రవ్యములు మృగరాజు, వృషభము, నాగము, కలశము వ్యజనము, వైజయంతి, భేరి, దీపము *Lion, bull, elephant, waterjar, fan, flag, trumpet, and light (This is the traditional meaning From the inscription, it is presumed and eight plates are intended for offering incense to the deity)* ఒడ్డదిభీమన పెగడ తనకు ఇష్టార్థసిద్ధ పరిపూర్తిగా శ్రీ నరసింహనాథునికి నిత్యమున్ను తనపెట్టిన వెండి కడువలకు శ్రీ రామనాయనికి నేడిపేటను పుటండు క్షేత్రము పెటెను ధూపావసరాన అష్టమంగళాలకుం బెట్టిన వెండి తేకలు ఎనిమిది 'సోయం స్నానాయ కుంభద్వయ మకృతకృతే న్నిర్త్య మానేతు మంభోవృత్తిం శంఖాది సన్మంగళరుచిరాః పట్టికాశ్చాష్టపాత్రం॥ SII VI, 839 (శ 1287)

అష్టలోక ధర్మపాలకులు *astalōka dharmapālakulu* అష్ట దిక్పాలకులు ఎనిమిది దిక్కుల యధిపతులు తూర్పు ఇంద్రుడు, ఆగ్నేయము - అగ్ని దక్షిణము - యముడు, నిర్భృతి - నిర్భతి, పడుమర - వరుణుడు, వాయవ్యము - వాయిదేవుడు, ఉత్తరము - కుబేరుడు, ఈశానము - ఈశానుడు *East - Indra, South-east-Fire deity, South - Yama, South-west - Nairuti, West - Varuna, North-west - Air deity, North Kubera, North-east - Isana* ఒడ్డుంగట్టు చెన్నని పాదగ్రామద్వయం ఆచంద్రార్క స్థాయిగాను క్షీరనది మాకేటికూడలి పుణ్యసంగంలోను ధారాదత్తంసేశి సమర్పించం స్తిమి అష్టలోక దిక్పాలకుల సాక్షిగాన. ఇ స్తిమి NI Kandukur, 10.

అష్టలోకపాలగసాక్షి. *astalokapālagasākshi* అష్టదిక్పాలుర సాక్షికము ఇంద్ర, అగ్ని, యమ, నిరుతి, వరుణ, వాయు, కుబేర, ఈశానులు, అను అష్టదిక్పాలురు వారలసాక్షికము. *The regents of eight cardinal points (Indra, Agni, Yama, Niriti, Varuna Vāyu, Kubēra, Isāna) as witnesses* గౌడకపిలేశ్వర మహారాయల రాజ్యాన పాత్రబెహరాలకు మానికలు బియ్యం ప్రసాద మున్ను దమ పెసాణంకొలుచు వ(ఇ)కళ్లాన తూర్ధబేహారి కొలుచున్ను అష్టలోకపాలగసాక్షిగాను ఇస్తిమి SII V, 101

అష్టవర్గయోగనిరతుడు. *aṣṭavargayōganiratudu* (1) యమ (2) నియమ (3) ఆసన (4) ధ్యాన (5) ధారణ (6) ప్రాణాయామ (7) ప్రత్యాహార (8) సమాధులు యమనియమాసన ధ్యానధారణ ప్రాణాయామ ప్రత్యాహార సమాధి యాష్టయోగ నిరతుండును నిరాహార నియమాన్వితుండును పరమయోగింద్రుడును నైన శ్రీ కరకంటకేసయ్య గార్కి WI Rapur 37

అష్టవిధకర్మ *aṣṭavidhakarma* ఎనిమిది విధములైన కర్మములు జ్ఞానవరణీయము దర్శనావరణీయము, వేదనీయము, మోహనీయము, ఆయుష్యము, నామము, గోత్రము, అంతరాయము జైనమతప్రకారము పైని చెప్పబడిన అష్టవిధకర్మలను విసర్జించవలెను *According to the Jaina doctrine an aspirant for salvation must get rid of these eight varieties of karma* అట్టవిధకర్మ్మంమెల్ల మనట్టుంబరిగొణ్డు కొడిపెసెంబుదె బగేయిమ్। EI X 26

అష్టసీమము. *astasīmamulu* ఎనిమిది దిక్కులయందలి సరిహద్దులు పూర్వ ఆగ్నేయ, దక్షిణ, నైఋతి, పశ్చిమ, వాయవ్య, ఉత్తర, ఈశాన్య *East, South-east, South, South west, West, North-west, North North-east* శ్రీమన్మహామండలేశ్వర కాకతియ్య రుద్రదేవ మహారాజులు శ్రీ త్రిపురాంతకదేవర అంగరంగ భోగాలకు కొండపల్లి వాంటిలోని రేపూరును చతుస్సీమమును కట్టెదనపల్లికి పొలమెర అష్టసీమములుంను రేపూరికి అష్టశీమము SII X 241 (శ 1107)

అష్టాదశజాతి పరిహారము *aṣṭādasajātipariharamu* అష్టాదశ ప్రజలపై విధించు పన్నుపర్యాయాల పరిహారము *Exemption o all taxes and fees from eighteen castes aṣṭadasaprajalu* అప స్తంబసూత్రేభ్యః గౌతమ గోత్రేభ్యో జ్యేష్ఠకర్మ్మభ్యః సపానీయ పాతం బ్రహ్మదేయం కృత్వా అష్టాదశజాతిపరిహారోపేతః దేవభోగ హలవర్జ్జమస్మాభిస్సమ్ప్రదత్తః॥ (పల్లవశాసనము) A P G A S 6

అష్టాదశ తీర్థులు *aṣṭādasa tīrthulu* ప్రభువునకు రాజ్య కార్య నిర్వహణమునందు సహాయపడు మంత్రిపురోహితాది పదునెనమండుగు రుద్యోగులు (1) పౌరోహిత (2) దండనాథ (3) అధ్యక్ష (4) అధికారి (5) మంత్రి (6) ప్రధాన (7) మహాప్రగాడి (8) భండారి (9) సేనానాయక (10) సన్ధివిగ్రహి (11) ప్రతిహారి (12) అంతస్థిత (13) ద్వారపాల (14) కరణిక (15) దండపాణి (16) కురారి (17) స్థలవార (18) యువరాజు లనెడు పదునెనమండ్రు *The eighteen nobles in close attendance on the king in discharge of his administrative duties* స సమస్త భువనాశ్రయ శ్రీ విజయాదిత్య మహారాజ పరమేశ్వర పరమభట్టారకః పరమబ్రహ్మణ్యః నాతవాడి విషయ నివాసినో రాష్ట్రకూట ప్రముఖాకుటుంబినః స్వమాహూయ మంత్రి పురోహిత సేనాపతి యువరాజా ధ్యష్టాదశ తీర్థాద్యక్షం ఇత్థమాజ్ఞాపయతి (రెండవ అమ్మరాజ విజయాదిత్యుడు) EI XXXI, 6

అష్టాదశ ధర్మములు *astādasadharmamulu* పదునెనిమిది ధర్మములు స్వస్తి అనేక శాస్త్రార్థాన్వయ విప్రవాజివంశ పూర్వ్వ శ్రోత్రియ పంచశతబ్రాహ్మణ వేదవేదాంగోపాంగాష్టాదశ ధర్మ్మ సంయుక్త గోదావరీ పశ్చిమ మాషపురిబ్రాహ్మణ *SII* X, 79 (శ 1040)

అష్టాదశ ప్రజలు *astādasa prajalu* పదునెనిమిది కులములకు చెందిన జనులు బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర, వ్యావహారిక, గోరక్షక, శిల్పిక, పంచాణ, కుంభకార, తంతువాయ, క్షౌరక, రజక, వస్త్రచ్ఛేదక, చర్మకార, తిలఘాతుక, లబ్ధక, చండాల, మాతంగులు అను పదునెనిమిది కులాలవారు (1) స్వస్తి శ్రీమన్మహాప్రధాని పురవరి మహాదేవ నాయంకులు తేకుంబెడ్డ అష్టాదసి ప్రజల అనుమతిని ఆ స్తళము ఊడ్లసువన్నా ఁయరువలని భూమింగూలిమాడబడి పాతుకలెఖను ఆ యూరి మూలస్థానం భోగనాథ దేవర భోగానకై ఇచ్చిరి *HAS* 13–54 (శ 1280) (2) శ్రీమన్మహామండలేశ్వర కాకతియ్య ప్రతాప రుద్రదేవ మహారాజులు పృథ్వీరాజ్యము సేయుచుండగాను మాచేటి అష్టాదశప్రజాను మూలస్థానము మల్లేశ్వరదేవరకు నిత్య నైవేద్య *HAS* 13–*km* (శ 1282)

అష్టాదశవిధ పరిహారము *ashṭadaśavidha parihāramu* పదునెనిమిది విధములైన పరిహారములు *Eighteen kinds of Immunities* శ్రీ విజయస్కంధవర్మ్మణః వచనేన కర్మ్మరాష్ట్రే అధికృతాః ఆయుక్తకాః ఒంగోడు గ్రామశ్చ వక్తవ్యాః అస్మైకాశ్యపాయ ద్వివేదాయ షడఙ్గపారగాయ గోలశర్మ్మణే ఏషః ఒంగోడుగ్రామః సాత్త్వికేన దానేన దేవభోగహలవజ్జః బ్రహ్మదేయీకృత్య అష్టాదశ పరిహారైశ్చ సంప్రత్తః తస్మాత్ సర్వ్వ పరిహారైః పరిహరత్తవ్యః యో స్మాతిక్రమే తద్దనురూపం దండ మర్హతి విజయ సంవత్సరే త్రయ త్రింశే హేమంత పక్షే తృతీయే త్రయోదశ్యాం లిఖిత మిదం శాసనమ్ —ఒంగోడు పల్లవ విజయస్కందవర్మ శాసనము *EI* XV, 11 A

అష్టైశ్వర్యములు *astaisvaryamu* ఎనిమిది ఐశ్వర్యములు అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్య, ఈశత్వ, వశిత్వములు (సూ ని) దాసీ, బంధు, సుత, భృత్య, వస్తు, వాహన, ధన, ధాన్య ములు, అను నెనిమిది ఐశ్వర్యములు స ఐశ్వర్యాష్టక మష్టభోగ సహితం *IA* XX, P 391

అసంఖ్యాత మహామహేశ్వరులు *asamkyhāta mahāmahēśvarulu* లెక్కపట్టరాని శివభక్తులు *Innumerable worshippers of Siva* శ్రీ త్రిపురాంతక శ్రీమన్మహా దేవర సంన్నిధిని స్వస్తిశ్రీ త్రిపురాంతక దేవ దివ్య శ్రీ పాదపద్మారాధకులైన త్రిపురాంతక దేవర క్షేత్రవాసి అసంఖ్యాత మహామహేశ్వరులకూను స్వస్తిశ్రీ త్రిపురాంతక దేవ దివ్య శ్రీపాదాపద్మారాధకులైన శ్రీ చంద్రభూషణ శివాచాయ్యర్లూను శ్రీ త్రిపురాంతక దేవర పూజారులు మొదలైన డెబ్బయి రెండు నియోగాలవారూను *SII* X, 502. (శ 1284)

అసము *asamu* (సం యశః) కీర్తి *Fame*

గీ॥ గనక రచిత రుచిర కల్పావనీరుహ
కుసుమ మిచ్చెం దనకు నసము వెరుగ
వెణ్డిమణ్డతో నఖణ్డిత ద్యుతి దీప
మమర నిచ్చె విమలకమలనేత్రి

SII. IV, 1007 (శ 987)

అసితసిత ద్వాదశీవ్రతము *asitasita dvādaśī vratamu* ద్వాదశీవ్రతములు *The vrāta performed in the bright or dark fortnight in a month* శ్రీ గోనవంశ నిజశేఖర బుద్ధయాఖ్య పుత్రీ పవిత్ర చరితా భరితో గుణోఘైః। శృంగారసార కరణీః కరణీయ దక్షాకుప్పాంబికో జనిచ తస్యసతీకలత్రమ్॥ లక్ష్మీనారాయణాఖ్యమ్ జలశయన మథా శూన్యశయ్యాభిధానం సా నం తారుంధతీయమ్ వ్రత మసితసితద్వాదశీషు వ్రతంచ। కల్పోక్తం తచ్చతచ్చ వ్యథిత కులసతీస్తోమ సీమంతభూషా కూపాహావాడి వాపీ సశివ వనతడాగ శ్రీ ముకుంద ప్రతిష్ఠాం॥ *HAS* 13–50 (శ 1198)

అస్త . *asta* యుద్ధము, పోరు అను అర్థము స్ఫురించును *War* (?) శ్రీ విక్రమాదిత్య నృపాగ్ర తనయుణ్డయ్న చాలుక్య భీమునకు శౌచ కన్దర్పునకు వేంగీశ్వరునకు రనమద్దాన్వయ కులతిలకుణ్డయ్న కుసుమాయుధుణ్డు గన్నర బల్లహుని కస్త పాత్తం బయ్న *HAS* 19–81.

అస్వమేధము *asvamēdhamu* అశ్వమేధయాగము అశ్వమును ప్రధానముగా గ్రహించి చేయునట్టి యజ్ఞ విశేషము సార్వభౌముడగు రాజాచరించుట కధికారి సకల పాప సంహారకము, మహాక్రతువు *Horse sacrifice* పండరంగు పరమ మహేశ్వరుణ్డు ఆదిత్య భటారనికి ఇచ్చిన భూమి యెనుబోదివుడ్ల అడ్లపట్టునేల దమ్మపురంబున దమ్ముత్రులు వీని రక్షిఞ్చిన వారికి అస్వమేధంబున వలంబు అగు *EI* XIX. 47 (శ 770)

ఆ

ఆ *ā A demonstrative prefix* (1) అనంతగిరి శ్రీ నరసింహునికి అముతోపళ్లకు నిచ్చిన చేలు తంగెడపొలాన ముప్పందుము ఖ ౧ న ౧౦। పినగాఅపాటను ఆ దొర రెడ్డిపుట్టెండు ఖ ౧। ఆకరాజుపల్లిని ఆ దొర అనసంగ్గమనేండు పుట్టెండు ఖ ౧। తక్కెళ్లపాటను ఆదొర పాలవాయ సొమాయరెడ్డి పందుమున ౧౦।

ఆ *ā* పని, ఎడల తప్పిరా తప్పరేని తప్పనయెడల *In the event of, in case* యీమరియ్యాదను చెయ్యక తమ్మళవారు తప్పిరా వారి బొమ్మునను యీశ్వరుని త్రిసూలం విఱుగును। *SII* IV, 659 (శ 1407)

ఆండి *āmdi* విశ్వకర్మకుల పురుషనామాంత్య పదము *Suffix to masculine names of the community of smiths* శ్రీ మన్మహామండలేశ్వర కులోత్తుంగచోడ గొంక్కరాజున కిష్టభృత్యుండును విశ్వకమ్మకుల సంభవుడును జననాథనందనుండు నైన కూతాండికొడుకు నూంకాండి *SII* IV, 673 (శ 1063)

ఆంధ్రభాష *āmdhrabhāsa* తెలుగుభాష *The Andhra language or Telugu language* అథసీమాలతుఙాన్యాంధ్రభాషయా॥ *NI* CP, 17 (శ 1176)

ఆంబోతు *āmbōtu* అచ్చుఎద్దు పశుజాతివృద్ధికై ఆవులతో కూడా అబోతు నిచ్చుట యాచారము *Bull A gift of a bull in addition to the cows to increase the live stock (the object being that perpetual supply of ghee is maintained for the lamps)*(1)బెజవాడమల్లీశ్వర శ్రీ మహాదేవరకు అఖండదీపమునకు కోన కంద్రాడి భీమరాజులు ఇచ్చిన మొదవులు ౨౫ ఆంబోతును నిచ్చితిమి *SII* IV, 780 (శ 1135) (2) శ్రీమతు ముమ్మడినాయుండు శ్రీ త్రిపురాంతక శ్రీ మహాదేవరకు అఖండదీపానకు ఇచ్చిన మోదాలు ౫౦ ఆంబోతులు ౩। *SII* X, 471 (శ 1213) (3) అంబదేవరాజుగారికిని లోకినాయకునింగారికి బుణ్యముగాను వారి బంటుపోతిరడి తల్లయరడి శ్రీ త్రిపురాంతకదేవర అఖండదీపాలకు ఆబోతూను నూఱు ౧౦౦ గంగుఆవులును ఇచ్చితిమి *SII* X 548 (శ 1257)

ఆకాశము *ākāśamu* (సం ఆకాశమ్) గగనము శూన్యసంఖ్యా సాంకేతిక పదము *A symbolic expression for number zero* శాకాబ్దే జలజాతసంభవ రసాకాశేందుభి స్సమ్మితే *SII* X, 121 (శ 1069)

ఆకుతోటవారు *ākutōtavāru* తమలపాకులతోట పెంచువారు *Cultivation of Betel - gardens Persons who grow Betel gardens* శ్రీ వీరనారాయణదేవుని రంగభోగము ఆచంద్రాక్కస్థాయిగాను చెల్లను ధారాపూర్వకమ్మె యిచ్చిన మేరలు ఆకుతోటవారు రె ౧౦ *SII* X 528 (శ 1241)

ఆకుమళ్లపట్టు *ākumallapattu* వరినారుపోయుటకు ఉపయోగింపబడు పొలము ఆకుమడి *A field set apart for sowing the paddy for purpose of transplantation afterwards* భావయ్యకు కళిమికోట గోపయ్యంగారు తూప్పుటావ తోంపుగుంట తూప్పుగట్టున బ్రిందావనము వెట్టించి భావ్వరాన తమ నిరుపాధిక వ్రిత్తి ఖ ౩ వల్ని ఆకుమళ్ళపట్టున ౧ చేను సమప్పించి *SII* V, 28 (శ 1319)

ఆకులు *ākulu* తమలపాకులు *Betel leaves*

ఆకులు *ākulu* చెవికమ్మలు కర్ణభూషావిశేషము *A kind of ornament for the ear* శ్రీ త్రిపురాంతకదేవరకు శ్రీమతు గండపెండార త్రిపురారిదేవ మహారాజులు మూడు పట్టాలూను పవాండి ఆకులు ౨ ను ఇచ్చిరి *SII* X, 43 (శ 1194)

ఆక్షేపించు *āksēpimcu* అడ్డగించు *To obstruct* ధమ్మనికి యవ్వరు ఆక్షేపంచినాను ఆశ్రయించ్చినాను యీ శాసనం యవరు తీసవేసనాను వాండు యీ వూరి వెట్టివానికి బుట్టినవాండు వా డాలిని యీ వూరి వెట్టివాడు చెరచికొన్నట్టె *NI* Rapur, 59

ఆక్షేపించు *āksēpimcu* అపహరించు *To steal* విరన్న కనుపూరి గ్రామానం చెల్లిన సుంకము సవ్వమాన్యముగాను ఇప్పించినం సమ ఆచంద్రాకంగాను నడపంగలది సుంకము యెవ్వరుదాంచి ఆక్షేపించినాను ఈ గ్రామం యేలేవారు ఆక్షేపించ్చినాను గులాపువాన్కి మానం ఇచ్చినవాండే *NI* Gudur, 42 (శ 1538)

ఆగమి *āgami* ఆగామి ఆగంతుకుడు *A wayfarer* ఆగమి తొంమంద్రకుం తొమ్మిది అడ్డలుం తొమ్మిది పందుములున్న. —తెశాకాశా 42

ఆగమోక్తము *āgamōktamu* దేవపూజా విధానమును తత్సంబంధ విషయములను దెల్పు వైఖానస పాంచరాత్రాదికము *Traditional doctrines of Vaikhanasa pāncaratrika inculcating the worship of the deities* తిమ్మరాజుంగారు విద్యానగరము పెద్ద అంగడివీధి మైలసంతకు పడమట నుండే మాధవదేవరకు ఈరంగ్గమంటపము అంకణాలు ౨౫ ఇరువయి అయిదు అంకణాలున్న ఆగమోక్తా (క్తా) లైన నిత్యోత్సవాల యందుల నృత్యగీతవాద్యాళి వైభవాలకు యోగ్యముగాను ఆచంద్రాక్కస్థాయిగాను తమతండ్రి వల్లభరాజుంగారికిన్ని

తమతల్లి వెంగళమ్మగారికిన్ని పుణ్యమౌనట్లుగాను సమర్పించెను మంగళం మహాశ్రీ శ్రీంజేయుః *SII* IV, 248 (శ 1467).

ఆగొష్టు *āgostu* ఆగష్టునెల *The month of August* దుందుభి నామ సంవత్సర శ్రావణ శు ౧౩ బుధవారం ౧౮౦౩ సంవ్వత్సర ఆగొష్టునెల ౧౧ తేది కరేడు బింగినిపల్లెసంద్దు పొలిమేర మహారాజ రాజశ్రీ శ్రీజాన్‌పినువారకు త్రయివర్య మహల్లాకు తాలూకా నెల్లూరు వంగ్గవోలు కలకటరు దొరవారి హుకుం ప్రకారం *NI* Kandukur, 42 (శ 1755)

ఆచంద్రసహితము *ācamdrasahitamu* చంద్రుడున్నంతకాలము *As long as the moon exists* రుద్రవనాఇసింగారు ఆ తూము కట్టించినారు గనక తమ తండ్రి చంచమనేనికి తమ తల్లి కాంచమంగార్కిన్ని పుణ్యంగా ఆచంద్రసహితం ఇపుణ్యం ఇదేచుఃకో గాత *NI* Rapur, 60 (శ 1584)

ఆచంద్రార్కము *ācamdrārkamu* సూర్యచంద్రులు కలయంత కాలము చిరకాలము *As long as the sun and moon endure, for an indefinite time* గుండబోయిని కొడ్కు అంగరిక సోమెన వసమునం బెట్టిన గొఱియలు ఎంభది వీని నాచంద్రాకఃము పుత్ర పౌత్రానీకము నడపం గలవారు *SII,* X, 90 (శ 1054)

ఆచంద్రార్కస్థాయి *ācamdrārkasthayi* చంద్రుడు సూర్యు డున్నవఱకు *As long as the moon and the sun endure* ఇగుత్త ఆచంద్రాక్కఃస్థాయికంము చెల్లెడి *NI* Atmakur, 7 (శ 1168)

ఆచారి *ācāri* చూడుడు 'ఆచార్యుడు

ఆచార్య భోగము *ācārvabhōgamu* ఉపాధ్యాయుని కిచ్చు వేతనము *The fee of the preceptor* శ్రీ విశ్వేశ్వరగోళ క్యామాచార్యఃత్వే ప్రతిష్ఠితః। ఏతస్సర్వఃం సదాచారః పరిపాల్యో జిఃతం సదా। నిష్కాణాం శితమాచాయ్యః భోగం భుంజీత దేశికః। *SII* X, 395 (శ 1183)

ఆచార్యుడు *ācāryudu* దేవాలయమునందు పూజాపునస్కారముల నడుపు పూజారి *A temple priest A conductor of religious ceremonies in a temple* ఎఱకమ నాయకుఃఱాలు శ్రీ మధుకేశ్వర దేవరకుం బెట్టిన అఖండదీపము ఒక్కంటి మాడలు ౫ ఈ మాడలుం ఇందుల గంగ్గన స్థానాపతి సూద్ర సేరిందమ ఆచాయ్యః భోగమునందు వుట్టెండునేల ఆచంద్రాక్కఃము నడపంగ్గలాండుగాం బుచ్చికొన్న మాడలు ౫ *SII* V, 1129. (శ 1100) (2) శ్రీ విశ్వేశ్వర గోళక్యామాచార్యత్వే ప్రతిష్ఠితః ఏతత్సర్వఃం సదాచారః పరిపాల్యో జిఃతం సదా నిష్కాణాంశత మాచాయ్యఃభోగం భుంజీతదేశికః। *SII* X, 395 (శ 1183) (3) నారాయణనంబి యయ్న ఆచాయ్యఃనకు ముమ్మడి భీమకొల నాచాయ్యఃభోగముగా నిచ్చిన యుడుబు భూమి ఖ *SII* V, 82

ఆచార్యులు *ācāryulu* విశ్వకర్మ కులపురుష పట్టుపేరు *A title assumed by artificers Suffix to the names of artificers, blacksmiths, goldsmiths etc* (1) లిఖితం పెద్దనాచాయ్యః *SII* IV, 1008 (2) లిఖితం సురచాయ్యఃస్య — 1009 (3) లిఖితం బేతనాచాయ్యః—1010 (4) లికితము మారపాసారి, *SII* IV, 1011 (5) లిఖితం డగరేమి భీమేశ్వరపాద ఆసరియైన వీరరాజేంద్ర ఆసరి *SII* IV, 1271 (6) లిఖితం సూరాచారి *SII* IV, 1275 (7) లిఖితండకరేమి సూరాచరియైన రాజేంద్ర చోడ ఆచరి *SII* IV, 1288 (8) శ్రీ విశ్వనాధభోగాన ప్రసాద మన్ననలు ఆచాయ్యఃలు అర్ధనార్య *SII* V, 1214 (శ 1281) (9) బ్రహ్మబ్రహ్మసుతః ప్రయోగ నిపుణాజీవిన్తిత ద్విద్యయా విశ్వం యోన్య బభూవ కమ్మఃసదతో యో విశ్వకమ్మఃభవత్ తిగ్మాంశో శ్వశురస్తమేవ తరణిం సంరోప్య చక్రభ్రమా చక్రేచక్ర ముఖామ రాయుధ వరాణ్యాచ్ఛిన్నత త్తేజసా। తద్వం శేతత్సమో జాతః ఉల్లపార్య సంజ్ఞితః। జాణాచాయ్యః స్సురస్తస్య తద్వంశాంబోధి చంద్రమాః। *SII* X, 16 (శ 1088)

అచ్ఛాదనము *āccadanamu* (సం ఆచ్ఛాదనం) మఱుగుపఱచుట అదృశ్యమవుట మాయము *Disappearance* ఇందు వారి వంశము వారు ఎవ్వరు వచ్చి ఆచ్ఛాదన చేశినాను భీమలింగం సుంన్నాపనులలో ఏనూరుబెట్టి కరణికం చేశువరు *SII* V, 45

ఆజ్ఞప్తి *ājñapti* దూతకుడు *Executor* (1) ఆజ్ఞప్తి రస్య కట కాధి రాజాః। *EI* 43 (శ 975) (2) శ్రీ విజయరాజ్య సంవత్సరే చ్చ్యుత్తర వింశతి సంవత్సరే దత్తస్వాన్య శాసన స్యాజ్ఞప్తిః, పంచప్రధానాః। కార్యకర్తా విద్దయభట్టః। లేఖకః పొన్నాచార్యః। *EI* V, 10 (శ 1024)

ఆజ్ఞాధారులు • *ājnādhārulu* అజ్ఞ+ధారులు ప్రభువుల ఆజ్ఞాను వర్తులు ఉత్తరువుప్రకారము నడుచునారు *Persons who obey the orders or command of the superior,* శ్రీ మంన్మల్లికార్జున మహాలింగదేవ దివ్య శ్రీపాదపద్మారాధకులైయిన శ్రీకయిలాసం మీంది దేవాపృథివి మహామహంత్తు ముఖ్యమయిన సిద్ధబిఃావృత్తి అయంగారి ఆగ్నాధారులయిన కెమిదేవని శాంతయగారు *SII* IV, 799.

ఆఠకము *āṭhakamu* (సం ఆఢకం) ఆఢకము పరిమాణవిశేషము తూము (నాల్గు కుంచముల కొలది) *A measure of grain, the fourth of a drova=64 prasthas (A) one tumu* సర్వేఃష్వపి కొండపల్లేః ఖలేఖలే ప్యారక మాత్ర ధాన్యం *SII* X, 565 (శ 1312)

ఆడవణ్డు *ādavandu* ప్రభువు, అధికారి *Ruler or master* గోమంగ్గల ఆడవణ్డైన వీరచోడ వైశ్రావనశ్రేష్ఠి। *SII* V, 65

ఆడి . *ādi* (సం ఆణిః, క ఆణి) *Limit, boundary* పొలము తూపుః రేమణపేఱువ ఆడి। దక్షిణమున గుంటకొని ఆడి। పడుమట ఆడి। ఉత్తరమున త్రోవ ఆడి। *SII* X, 69 (శ. 1084)

ఆడు *ādu* చేయు *To commit* (1) ముక్కు దఱిగినను వఱిచినను చురియం వెఱికినను ముఱ్చిలినను అంకాృడినను ఇరువాద్యది ఏనుంద్రమ్మలు *APGAS* 9–2. (2) అంకాడిన నంగంబునంబట్టి యాలిని మగని నింకొ్కడు చంపిన దణ్డువులేదు *EI* XXX, 46.

ఆడువారలు *ādavāralu* ఆళ్వార్లు ద్రావిడ ప్రబంధ కర్తలగు పంద్రెండుగురు విష్ణుభక్తులు *The twelve vaishnava saints who composed each a portion of dravida prabhandam* (1) అన వేమారెడ్డింగారు ప్రిథివి రాజ్యము చేయుచుండంగాను తంగెడ శ్రీ గోపినాంథ దేవర సంనిధిని మాచెమరెడ్డింగారికిం బుణ్యముగాను అవుభళ్ళాధని దేవులెంకంగారు కలుతిరుముట్టము గట్టి ఆడువారలం బన్నిద్దఱాను ఆచంద్రార్కర్కస్థాయిగాను ప్రతిష్ఠసేసెను *SII* X, 557 (శ 1265) (2) అనవోతాయరెడ్డింగారి కుమారుండు కొమరగిరిరెడ్డింగారు ప్రిథివి రాజ్యము చేయుచుంను చొక్కన సింగనంగారిని తంగ్గెడ యేలంశెట్టినను శ్రీ అనంతగిరిని శ్రీ నరసింహ్యండు చొక్కన సింగనంగారికి సంన్నిదైతేను శ్రీ నరసింహ్యునికింని అంమజియ్యాలకుంను ఆడువార్లకుంను గరుడాడువారికింని పచుమంత్రాడువారికింని కలుతిరుముట్టలు గట్టించి ఆగమోక్త ప్రకారాన ప్రతిష్ఠలు సేయించి *SII* X, 565 (శ, 1318)

ఆడువాళ్లు *ādavāllu* ఆళ్వార్లు ద్రావిడ ప్రబంధ కర్తలగు విష్ణు భక్తులు *The vaishnava saints each of whom wrote a portion of Dravida Prabhandam* అయ్యపదేవ మహారాజులు ఆడువాళ్లు ఆరగింపులకు *SII* V, 102 (శ 1364)

ఆడ్లపట్టు *ādlapaṭṭu* అడ్లు, అళ్లు, కోద్రవము సస్యవిశేషము. కొంతకొలమానమైన అళ్లవిత్తనములుగా జల్లదగినంతభూమి భూపరిమాణ విశేషము బీజావాపక్షేత్రము *Land required for sowing a paricular quantity of seeds of a species of grain* పణ్డరంగు పరమమహేశ్వరుణ్డు ఆదిత్యభటరానికి ఇచ్చిన భూమి యెనుబదివుడ్ల ఆడ్లపట్టునేల దమ్మపురంబున దమ్మవులు వీని రక్షిజ్చినవారికి అశ్వమేధంబున పలంబు *EI* XIX, 47 (2) ఆడ్లపట్టు నూఱుగ *SII* VI, 114 (3) భీమరట్టాడి కిచ్చిన రూవు తన ఎవ్వకంచిని తొమ్మిదిమట్టు లాడ్లపట్టు *SII* VI, 115 (4) కణ్డిరాడ చీఱువులోన డెంభయి పుట్లు ఆడ్లవట్టు విలిచి అమరేశ్వరమున *SII* IV, 1281

ఆడ్లు: *ādlu* అరికెలు – ధాన్యవిశేషము *A kind of grain.* పణ్డరంగు పరమమహేశ్వరుణ్డు ఆదిత్యభటారనికి ఇచ్చిన భూమి యెనుబొది అడ్లపట్టునేల-అద్దంకిశాసనము *EI* XIX-47 (శ 770)

ఆడ్లుపట్టు *ādlupaṭṭu* ఆడ్లపట్టు రెన్నువట్టి పదేన్డుంబు అడ్లుపట్టు ద్రుగ్గాదేవి నేలయు (లక్ష్మీపురశాసనము) భారతి - విభవ జ్యేష్ఠము

ఆడ్వాని *ādvāni* ప్రభువు విన్నగనాడ్వాని యనగా విష్ణుదేవుడు అని యర్థము *Ruler, master Here Vinnaganadvani means the God Vishnu* విష్ణువర్ధన విన్నగనాడ్వాని గుడిసాని *SII* IV, 1300, (శ. 1017)

ఆడ్వారు *ādvāru* ప్రభువు, విన్నకరాడ్వారి యనగా విష్ణుదేవుడు *The God Vishnu.* గంగ్గంగొణ్డ చోడవలనాణ్టి ప్రోలనాణ్టి చుత్తమల్లి చతుర్వేదిమంగ్గలమున శ్రీపురుషోత్తమమున వీరచోడ విన్నకరాడ్వారికి శ్రీవీర పెమ్మాడిదేవర మహాదేవి ఆడ్వారు తెంచియం గ్రానడ్లు పెట్టిన అఖణ్డవర్తి దివియ *SII.* V, 16

ఆణ్డి: *āndi* స్త్రీ నామాంతముల ననుప్రయుక్తము *Suffix to women's names* వాసుకి రవి సోమేశ్వర మహాదేవరకు ఇయూరి ప్రవిత్తికత్యయ సానియైన క్షవకూంతులు సోమాణ్డి కూంతులు మలయమున తమ్ముం ప్రోలిరాజ పెద్దము ముదిగొణ్డరుదేవి *SII* X, 13

ఆణ్డువాణ్డ్రు *ānduvāndru* *SII* IV, 1015 (శ 1006)

ఆత్రేయగోత్రము *ātreyagōtramu* ఒకానొక ఋషిగోత్రము ఈ గోత్రములో బ్రహ్మక్షత్రియులు కలరు *The lineage of Atri Both brahmins and kshatriyas claim the same lineage as per the illustration given* (1) భవశ్రీ కోగి పెదింగారి కొడుకులు నాగడుక పెదిగారు ఆత్రేయగోత్రులు *SII* IV, 958 (శ 1188) (2) ఆత్రేయ గోత్రం సోమవంశోద్భవులైన శ్రీమన్మహామండలేశ్వర రామరాజు కోనేటయ్య *SII* IV, 280 (శ 1478) (3) మాహిమ్మత్యధిప ప్రథామహిమభి మ్మార్జద్యద్భుజ క్రీడాయా సౌహ్రో బిరుదంక రుద్ర ఉదయై రాత్రేయ గోత్రోర్జమైః తత శ్శోర్దమహాపాలాదజీ జనర యోదయః *SII* VI, 657 (4) ఆత్రేయగోత్రజుడైన అనమనాయుని కొడుకు పద్మనాయుండు *SII* VI, 881 (శ 1297) (5) కార్తవీర్య క్షోణీనాథా న్వవాయ ప్రసురుతరబలః కోనచోడ క్షితీశః ఆత్రేగ్గోత్రవదీపో హారిరిపనతే *SII* VI, 1181 (శ 1164)

ఆదాయము *ādāyamu* రాబడి *Income Revenue* శ్రీమనన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీ సదాశివ మహారాయలు విజయనగరమందు వజ్రసింహాసనారూఢులై మానాయంకరానకు శెల్లి వచ్చె వుదయగిరి దుర్గమందును శ్రీరగునాయకులకు పూర్వానకు నడిచివచ్చె గ్రామాల చిల్లరసరకులవల్లను వచ్చే ఆదాయమున్ను నిత్యమున్ను కోవిలకు నిత్యనైవేద్యాదులు దీపారాధన జఱిగించెడి ఉపహారాలును యాత్రియాలు మాటలాడు తాను దేవుని గుడిలో లెఖ సంప్రతినకు తదాతిథి సూర్యగ్రహణ పుణ్యకాలమందు సహిరణ్యోదక దానా ధారా పూర్వకముగాను ధారవోసి యిస్తిమి *NI* Udayagiri, 22 (శ 1424)

ఆదిగా *ādigā* సహితముగా *Including* నేల యెల్లం గావం బాని మంచికొణ్డనాణ్డాదిగా వేంగిదేశము విష్ణువర్ధనుతో వర్ధర్జరాజ్యంబు సేయుచున్న కుసుమాయుధు పెద్దకొడుకు *HAS* 19.

ఆదిత్యగ్రిహము (గృహము) *ādityagrihamu.* సూర్యాలయము *The temple of sun* శ్రీమత్ సోడమహారాజులు తేయమయ్యకు ఆదిత్యగ్రి(హం)బు నిల్పి శూర్య(గ్ర)గ్రహణ నిమిత్తంబున చోడమహారాజు వేడ్కికొని భటరలకు *SII* X, 593

ఆదిత్యచంద్రులుకలయంతకాలము· *ādityacamdrulukalayamta kālamu* సూర్యచంద్రులు ప్రకాశించు పర్యంతము *As long as the sun and moon last or endure* శ్రీ భీమేశ్వర మహాదేవరకు నఖండ దీపమున కిచ్చిన గొఱియలు ౫౫. వీనిం తేకొని నన్నియబోయిని కొడ్కు బొల్లె నిత్యమానెండు నెయిపోసి తన పుత్రాను పుత్రులు పంకాను క్రమంబున నాదిత్యచంద్రులకలయంతగాలము నడపం గలవాడు *SII* IV, 930 (శ 1087)

ఆదిత్యభటారకుడు *ādityabhatārakudu* సూర్యదేవుడు *The sun God* పణ్డరంగు పరమమహేశ్వరుణ్డు ఆదిత్యభటారనికి ఇచ్చిన భూమి యెనుబోది వుడ్ల అడ్లపట్టు *EI* XIX, (శ 770)

ఆదిత్యవారము *ādityavāramu* ఆదివారము *Sunday* శ్రీమదనంతవర్మ్మదేవర ప్రవర్ధ్ధమాన విజయరాజ్య సంవత్సరంబులు ౨౩ శ్రాహిసింహశుక్లాష్టమియు నాదిత్యవార నిమిత్తమున శ్రీ మధుకేశ్వర దేవరకు *SII* V, 1033. (శ 1020)

ఆదిమూలంగుడి *ādimūlamgudi* గర్భగుడి *The central shrine in which the God is installed* సర్వ్వదరపు శ్రీ భావనారాయణ దేవుని తిరుచుట్టుమాలా ఆదిమూలంగుడి గోపాళదేవుళం నడుము క్రొత్తగాను ఆయత్తం చేయించి సమర్పణ చేసెను *SII* V, 25 (శ 1424)

ఆదివినాయకదేవర *ādivināyakadēvara* పురాతనకాలమున ప్రతిష్ఠింపఁబడిన వినాయకుడు *God Vighneswara consecrated in primeval times* శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగ్గ రాజేంద్ర చోడయ రాజుల ముదినరి ఇలిందవాడ సురవరెడ్డి మాత్యేలోని ఆదివినాయక దేవరకు మధ్యాహ్న సంధ్య నారగింప్పంగ్గల కుడుములు అనంత్తారామము పడుమటి దిక్కున వెయిన్నేనుఱు వొంక్కక్రమాంకులు *SII* IV, 1099 (శ 1088)

ఆద్యుడు *ādyudu* పురవరి రాయూరి ఆద్యుడు ఇఱిల సోమినాయకు వ పురవరిరాజ శిఖామణి గంగ్గబ్రహ్మ మారాయండైన దొమ్మన తనతండ్రి లక్ష్మణపెగ్గడకు తల్లి దోరమకుంగా శ్రీ మధుకేశ్వర దేవరకు నఖణ్డదీప ౧— నగరేకలింగదేశే స్వయంభువే మధుకేశ్వర దేవాయ। లక్ష్మణ తనయో ధీమా౯ భారద్వాజాన్వయో దాయమాంబికాపుత్రః। చాలుక్య గంగనృపతేః పురవరి గణకేశ్వరో దొమ్మనామాత్యః। *SII* V, 1098 – 1099 (శ 1053)

ఆన *āna* ఒట్టు తోడు *Oath* మాగ్గ౯ము దప్పితిమేని గొంకరాజునాన విద్యతప్పిన శ్రీ భీమేశ్వర మహాదేవర యాన *SII* IV, 1174

ఆన *āna* ఒట్టు, తోడు, ప్రమాణము *Adjuration oath* ఈ మాగ్గ౯మునకు శ్రీ యని యంక్క భీమరావుత దేవర ఆన జగన్నాథ దేవర ఆన ఈ యూడ్లమండల నాయకులువ్రాలు *SII* V, 1290 (శ 1152)

ఆనతిక్రమము *ānatikramamu* ఆజ్ఞాప్రకారము *In accordance with the order* అని తల్లంమ్మగారుంను అల్లాడి రెడ్డింగారికి కుమారుండు ఆమెయకుం పతి వీరభద్రారెడ్డిగారుంన్ను తమ రాయ త్రిపురారి జియ్యంగారికిని ఘోడమల్లు పినుమయ్యంగారి ఆనతిక్రమానను మహా బృహస్పతి పుణ్యకాలమందు గవుతమీ మహానదీ తీరమంద్దును మాక్కండేశ్వర మృకండేశ్వర రుద్రపాదాల సంనిధిని ధారవోశి సర్వ్వమాన్యముగాను మానితిమి *SII* V, 114 (శ 1345)

ఆనతిపడి *ānatipadi* ఆజ్ఞప్తి యను అర్థము తోచుచున్నది *Executors* దేవర పన్నిధానమునం జోడగంగ్గవైరాగి యాణ్డొరుచేతందమ పెట్టించిన సత్రమునకు ధారాపూర్వ్వకము నేసి యిచ్చిన శిలాశాసనమునకు ఆనతిపడి రిసియనప్రెగడవ్రాలు కేసనప్రెగ్గడవ్రాలు దండనాయక మణ్డనివ్రాలు *SII* IV, 1102 (శ 1072)

ఆనవాలనైవేద్యము : *ānavālanaivēdyamu* ఇగురగాచిన పాలనైవేద్యము *An offering of well boiled milk* శ్రీ వీరక్రిష్ణరాయమహారాయలదేవులు తిరుమలంమ్మ దేవులు తిరువెంగళనాథ దేవునికి ఆనవాలనైవేద్యం అవెసరానకు పైడిగింన్నె ౧ టికి *SII* IV, 295 (శ 1434)

ఆనవాలమోదాలు *ānavālamōdālu* దేవుని ఆనవాలనైవేద్యమునకు పాలనిమిత్తమున కిచ్చిన పాడియావులు *Cows given so that their milk is used for the milk offering to the deity* శ్రీకూమ్మ౯నాథదేవర లక్ష్మీభూమిసహితమై మధ్యాన సెజ్జ అవసరమున ఆరగింప్ప పాయస తలియలు ౨ణ్టికి ఈందపురమున గొల్లప్రోల కోనారిలోపైన కాంపులు ఈచ్చిన ఆనవాల మోదాలు ౨౫ *SII* V, 1294 (శ 1167)

ఆనినెల *āninela* మిథాన మాసము *The month in which the sun transits in* బహుధాన్యసంవత్సర ఆనినెల మొదటి తేదినబాబు సాహెబులవారి కాయ౯కత౯ లయిన *SII* X, 781

ఆపణము . *āpanamu* అంగడి దుకాణము *Shop in the market* (ఇచ్చట దుకాణములపై, అంగళ్ళపై విధించెడు పన్ను సూచితము) *A tax on market shop is indicated Tax on market shop* యదస్మి౯ గ్రామే లోహచర్మకారాపణ పట్టకార ప్రావారాచ్ఛర రజ్జు ప్రతిహారాపణా జీవికకరాణి, నాహలముఖ ధరకూపదర్శక తంతువాయద్యూత వివాహ నాపితదేయాదీని చ సర్వపరిహారకారు దేయానిచ యాన్యన్యాని చాస్మద్భాగాని తాన్యస్మై సర్వప్రకార బ్రహ్మదే యీకృత్య దత్తాని *EI* X,

ఆపస్తంభసూత్రుడు *āpastambhasūtrudu* ఆపస్తంభుడు కల్పస్మృతికారుడు - ధర్మశాస్త్రకర్త ఆ సూత్ర విధాన మవలంభించువాడు *Person who belongs to the creed or school of Apasthambha* అనుపరత ధర్మక్రియాపరేణ కాశ్యప గోత్రాయ ఆపస్తంభ సూత్రవిదే బ్రాహ్మణాయ కొట్టిశమ్మ౯ణే *IA* IX, P 102 ఆకివాస్తవ్యాయ కౌణ్డిన్యస గోత్రాయ ఆపస్తంభసూత్రపారంగతాయ రుద్రశమ్మణః పుత్రాయ స్వామి శమ్మ౯ణే *A P G A S* 8 (శ 500–600)

ఆభరణము · *ābharanamu* (సం ఆభరణము) సొమ్ము అలంకారము *An ornament, decoration* శ్రీ మన్మహామండలేశ్వర చోడెరాజు నాదింఢ్ల మూలస్థాన మహాదేవరకు ఈ దేవర కాభరణములు నేసెడివారు నాదింఢ్ల యెక్క సాలమవర్తి౯కామ అజ్జైప్రోవెల ఖ౩ *SII* IV, 663.

ఆభరద్వసుగోత్రుడు *ābharadvasugōtrudu* ఆభరద్వసు ఋషి గోత్రమునకు చెందినవాడు *A person who belongs to the linage of Abharadvasu* వల్లభఘట శాస్యంశీ యాజుశ్శాఖోప్యాభరద్వసోర్వంశః। *EI* XXXIII, 43 (శ 1265)

ఆమణి *āmani* ఆమని వసంతఋతువు పంటకోసి జాగ్రత్త పెట్టించు సమయము *The spring season Harvest time (B)* పేరామణి పున్నమనాండ్లు ఏనూఱుద్రమ్మలరి పెట్టి సుఖంబు మనుము *A P G A S 9*

ఆమీలు *āmīlu* (హిం ఆమిల్) అమలుదారుడు *Revenue officer, An officer of Government in the financial department, especially a collector of revenue on the part of the Government, or of the farmer of revenue, also himself a farmer of or a contractor for the revenue under the native system and invested with supreme authority both civil and military (W)* వెలుగోటికుమార యాచమనాయని వారు తుంబూరు పొలంలో ప్ర. పౌధుం (పందుము) విత్తనాల వట్టు ఖండ్రిగె మారంరెడ్డి కృష్టారెడ్డని మా ఆమిలును నయివేద్యంములకు తిరునాళ్ళయున్ను చేయించువారు *NI. Sulurpet 18* (శ 1716)

ఆముదాలు *āmudālu* అముతములు *oilseeds* నూలూను మినులు బియ్యం అముదాలుంన్ను యీ మొదలైన కాయధాన్యాలు గోనెకి ఒటి లెఖ *NI Udayagiri 25*

ఆయతనము *āyatanamu* దేవాలయము శ్రీ మన్మల్యాలగుండ దండాధీశ్వరుండు వర్ధమాన పురంబునందు శ్రీ నాగేశ్వర దేవరకుం ప్రాకార గోపురోపేతంబైన విలసితాయతనంబు నిర్మించి శకవషంబులు ౧౧౬౬ వ ర్తిల్లంగా "|ప్రాకార గోపురోపేతమే తన్మంటప మండితం| వాపిక్రీడావనోల్లాసితస్యాయతన మాతనోత్ తె శాసం 2–6 (కాకతీయ శాసనములు)

> చం॥ అమరంగ శైవవైష్ణవ సిజారుహ బౌద్ధములైన యిచతు
> స్సమయముల ప్రభిగ్మరము శంకయహేతువు శైవమెల్ల నే
> క మయని యైక్యభావమున గల్మషదూరుండు మల్లిరెడ్డియ
> త్యమిత గుణాఢ్యుం డీయతులితాయతనంబులు నిల్పెం బ్రీతితోన॥
> తె శా 2–3 (ఇతరశాసనములు)

ఆయము: *āyamu* పరిమాణము క్షేత్రమానము *measure, extent, dimension as of a house or field* ఆ దక్షిణపువీధిని ౩౦ సేతులు ఆ వీధి దక్షిణపు శ్రేణి నిడుపు ఆ దక్షిణపు వీధి ఎన్మిదిసేతులు ఆ దక్షిణపుని మొగసాలనిడుపు ౩౪ యిటిబెలుదుని నాయ మగుచున్నది *SII X, 438* (శ 1198)

ఆయము-ఆయలు *āyamu āyalu* సుంకము ఈ క్రింది సాసనములలో అమ్మకపు వస్తువులపై వస్తురూపముగాగాని, సొమ్మురూపముగా గాని విధింపబడిన సుంకము. *The tax levied on various articles sold by the merchant guild* (1) శ్రీ మన్మహామండ్లేశ్వర త్రిభువన మల్లదేవచోడ మహారాజులు భోజనపు మహాజనమున సకలము యాయము చీరమలవం బాదిక ఖండికట్టం బాదిక తలకట్టం విసాము సాలియ చీర ఖండి కట్టనడ్డుపు దలకట్టం బాదిక ఈ సంత్తనమ్మిన సాలియ చీర గద్దెనాన వీసాము పోంక పెఱ్కనూఱు వోంక్కలు ఉల్లి వసువు సొంఠి బెల్లము మొదలుగా నెత్తిటి ఖండమ.. బెఱ్క నెమిలము గంచ్చుగద్దెనానంగానియుం గానిచితిమి *SII VI, 637* (శ 1069).

(2) గణపతిదేవ మహారాజులు ప్రథివీరాజ్యంబు సేయుచుండంగాను శ్రీ వీరభద్రేశ్వరదేవరకు అంగరంగభోగాలకు మరియును ఇచ్చిన ఆయలు దేశి పరదేశి చిర ఇచ్చిన ఆ ల అందు మాడ దేశివారు ఇచ్చిన ఆయము నీలిఅందు మాడను రెండువీసాలు। పోకమరను స్వదేశి పరదేశి బేహారూలూను నఖరమూను ఇచ్చిన ఆయము పోకలఅందు లక్షను పాదికసానిర్చరూను। ఆకులపెంటను ఇచ్చిన ఆయము పెఱుకకవలెడు ఆకులు। కూరకాయ బేహార లెల్లాను ఇచ్చిన ఆయలు కూరకాయ ఖండ్లఅందు ఖండిని పాదిక। నారికాళవుకాయ మాడుఫలపుకాయ కమ్మరేను పండ్లు మొదలుగాగల ఫలజాతుర దెల్లాను ఖండిన పాదిక। ఊరుకాయల ఖండ్ల అందు ఖండిని పాదిక। నూవుల పెంట అందు స్వదేశి పరదేశి బేహారు లెల్లాను ఇచ్చిన ఆయలు నూవులు గోధుమలు పెసలు వడ్లు జొన్నలు మొదలుగాగల బసిఖండాలం దెల్లాను ఖండినిమానెడు। నూనె నేతి ఖండ్ల అందు ఖండి మానెడు బసిఖండాలందు పది పెటికల మానెడు। ఉప్పు పెంట అందు స్వదేశి పరదేశి విడ్లబేహారు లెల్లాను ఇచ్చిన ఆయలు పది పెటికల మానెడు ఖండ్లందుబె మానెడు। నూనె బేహారులెల్లాను ఇచ్చిన ఆయము కడున నిత్యబుఱెడు మరె। అశేషనగరమూను ఘడియారానకు ఇచ్చిన ఆయము ఇంటను పాధిక బియ్యము సంతనఖరము ఇచ్చిన ఆయము ఉపహారానకు నిత్య అంగడిని బుఱెడు సేసి బియ్యము కరెపిడు కుడురు కమ్మ చొప్పదలుగాగల గంధ్యఖండాలందు మాడ-బాదిక। అవలు మిరియాలు తేనె కానుఘ నూనె మొదలుగాగల కొలఖండాలం దెల్లాను మాడపాదిక। గంధ్యవారును తగరంవారును మూసలవారును ఇచ్చిన ఆయము తరగమునందు సీసమునందు రాగి అందు తులాన పలమెడు। లోహాలం దెల్లాను ఈ లెఖ। ఉభయ నానాదేశిని ఇచ్చిన ఆయలు చందనమునందు తులాన పలమెడు। కప్పూరమునందు వీసెను రెండు సిన్నాలు। జవాది అందు మాడవఱుక। కస్తూరి అందు విసాలను రెండు సిన్నాలు। పట్టునూలి అందు తులాన చిన్నము। మాంజిష్ట అందుమాడను అరవీసాము దంతముదాసూరి పట్టుపచ్చ పట్టండు కొడె=బాదిక పవడమునందువీశ= చిన్నము ముత్యము రుద్రాక్ష గాజుపూస మొదలుగాగల మణిఖండాలం దెల్లాను మాడ=వీసాము। ఉభయనానాదేశిని ఇచ్చిన ఆయలు పసువునందు ఉల్లి అందు జాజునందు అల్లమునందు కంద అందు పెండ్లమునందు మాడను రెండు వీసాలు। ఉభయనానాదేశిని ఇచ్చిన ఆయలు నూలమలగల అందు గొఱుపదాల మలగలందు మలగబాదిక। మంచాల ల అందు నూంట చిన్నము। నసువట్టలందు నూంట చిన్నము *H A S 13–14.*

ఆయముకాండ్లు *āyamukāmdlu* పంటకాలువలపై నధికారము కల్గి, వాని నీటిని సాగుచేయుటకు అనుమతి ఇచ్చువారు *Holders of subchannels for using water* చంగలపట్టు జ్యాగీరు సీమలో అజూరు దగ్గర మేలుపాకలోను అగ్రహారం బాని వనమాన సాశ్వతం (అగ్రహారం చేసిన ప్రమాణ స్వాస్థ్యం) ఊరికి ఉత్తరం చరువుకు దక్షిణ పాశ్వర్డమి కాలువ కబారుల తలయాడుకాండ్లు ఆయదు(ము)కాండ్లు మాన్యమున్ను మేలుపాక (చంగల్పట్టు జాల్లా) మహాదేవేంద్ర సరస్వతి శాసనము (శ 1608)

ఆయమేరలు *āyamēralu* గ్రామాధికారులకు, గ్రామసేవకులకు పంటనూర్పుకాలమున నిచ్చు పంటలోని కొంతభాగము *Portions of crop assigned at harvest time to the village servants or officers(w)* శ్రీమతు ఇంకొలని తిరుమలరెడ్డింగారు పఅచూరిభిమేశ్వర దేవర శ్రీ గోపీనాతదేవర దేవుళ్ళకును అశేషవిద్వజ్జనాలకును ఇచ్చిన ధమ్మశాసనము మీరు అనుభవించిన ప్రవృత్తిక్షేత్రాలకు మీరు పెట్టి

(శ్రో)త్రియ కట్నాలకు ఆయమేరలు పిశాళకును పుణ్యముగాను మానితిమి *SII* X, 586 (శ 1370)

ఆయ(వ్రి)త్తులు *āyavrittulu* ఆయవృత్తులు ఆయమునకై చేయబడిన నిబంధము *A regulation for the collection of revenue* గణపదేవమహారాజు పేర గణపేశ్వరమును సకల భక్తుల పేరను సకలేశ్వరమును ప్రతిష్ఠ చిల్లరి దేవరకు అంగరంగభోగాలకు ఇచ్చిన ఆయ(వ్రి)త్తులు తమ అమెడి చరలు దగెడినాన వీసము ఇస్తిమి తె శా-ఇ శా 19

ఆయసుంకము *āyasumkamu* సుంకాదాయము *The income or source of revenue by the levy of taxes and fees* శ్రీమన్మహామండలేశ్వర అల్లాడ పెమ్మయదేవ మహారాజులు పెదవిప్పఱితి శ్రీమన్మహామల్లేశ్వర శ్రీమహాదేవ రంగ్గభోగమున జలమూఱి తెరువు వడుమట రావికుంట పొలమున ఖ ౧౦ పుటి నేను ఆయసుంక్క ము వంగ లేకుండా నిస్తిమి *SII* VI 588 (శ 1186)

ఆయుక్తకుడు *āyuktakudu* మండలాధిపతి, అమాత్యుడు *Officer incharge of a district much the same as the Amachas of the Satavaha records and Vishayapaties of later inscriptions* (1) "అపిచ సర్వ్వాని యోగ నియుక్తాయుక్తక విషయపతి మిశ్రైః సావల్లికో పరిహర్తవ్యా" - వేగినాటి శాలంకాయనుల రెండు క్రొత్త శాసనములు ఆం సా వ వ 11,2,3 (2) శ్రీ విజయస్కంధవర్మ్మణః వచనేన కమ్మరాష్ట్రేఅధికృతాః ఆయుక్తకాః జింగోడు గ్రామశ్చ వక్తవ్యాః అస్మైకాశ్యపాయ ద్వివేదాయ షడంగపారగాయ గోలశర్మ్మణే *EI* XV, 11-A

ఆరంభము *ārambhamu* (క ఆరమ్భ) వ్యవసాయము *Cultivation* కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజులు ప్రిథివీ రాజ్యము సేయుచుండంగాను శ్రీ మల్నాథ దేవుని ఆయూరి పదునెన్మిది సమయాల సమస్త ప్రజానురంగ భోగానకై కాకెతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజులకుం బుణ్యముగాను పెట్టిన వ్రిత్తి కోమట్లు ఆరంభము సేయనివారు ఇంటం బాదిక *HAS* 13-30 (శ 1225)

ఆరగింపు *āragimpu* దేవునికి చేయు నివేదనము *An offering to the deity* రఘునాయకుల్కున్ను నంబెరుమాళ్లకున్ను వెంకటేశ్వరులకున్ను తిరువడికిన్ని ఆరగింప్ప శేశి మా పేరిటను గట్టించిన అగ్రహారములో *SII* V, 874 (శ 1542) ఇంతవొట్టున్ను స్వామి శ్రీ భండారానకే పడితరం ఆరగింపులున్ను *TDI* VI, 36

ఆరతికన్య *āratikanya* స్త్రీప్రతిమాకారముగల దీపస్తంభము *A lamp stand with the image of a female* మల్లప్రోలి చిమ్మేశ్వర శ్రీ మహాదేవరకు దానయ నాయంక వారు పెట్టిన సొమ్ములు ఆరతికన్య ౧ *SII* X, 451 (శ 1202)

ఆరతికప్పురం *āratikappuram* హారతికర్పూరము దేవునికి నీరాజన మిచ్చుటకు ఉపయోగింపబడు కర్పూరము *Camphor for waving lights before the deity (as an act of adoration)* ఆకప్పరము ఎత్తు ఆరతికప్పురం ౮౧ ఎత్తు గుగ్గిలం గ ౨ ఎత్తు యింత వట్టు పదార్థాలు నడపువారు *SII* X, 503 (శ 1234).

ఆరతిపల్యాలు. *āratipalyālu* ధూపారతి *Censer* మంచిరాజుంగారు మాండుకేశ్వర దేవరకు ప్రీతిగా మధ్యాహ్నపు అవసరము ఉపహారమును ఆరతిపల్యాలు మొదలైన దేవోపచారాలు సేఇంచెను *WI* Ongole, 78 (శ 1275)

ఆరభ్యం· *ārabhyam* (క ఆరభ్య) ఆరభ్యము ప్రారంభము. *Beginning (K)* రామయదేవ మహారాజులు పినయెఱువలోను తమ నాయంకఱానకుం జెల్లె దొనకొండనుం కలావరమేశ్వరికి ఇచ్చిన ధంమ్మశాసనం పూర్వాన అంమ్మంగారి నియపు రాజ్యంవారికి యెదుం ౧ కిం చెర్వుగుత్తలు ప్లవంగ సంవత్సర కార్తిక శుద్ధ ౧ ఆరభ్యంగాను పండెటికిన్ని గుత్తధాన్యము రాజ్యమువారు మాని NI. Darsi, 23 (శ 1349)

ఆరవితారకము *āravitārakamu* సూర్యుడు నక్షత్రములు ప్రకాశించునంతకాలము కలకాలము *As long as the sun and moon shine, Everlastingly* శ్రీయుత పుణ్యకీర్తనలు నేకొని నూంకమ భక్తిం జోడనారాయణ దివ్యసన్నిధిం జిరస్థిరదీపము నిల్పె నా శకాబ్దాయతి వేదశైలగగనాబ్జమితంబుగ ఫాల్గుణామల శ్రీయువతీశ సత్తిథిని జెల్వుగ నా రవితారకంబుగానూ॥ *SII* IV, 945 (శ 1074)

ఆరాధ్య(ప్రె)గ్గడలు *ārādhyapreggadalu* శైవగురు ప్రధాన పురుషులు *The chiefs of (aradhya) saiva preceptors* శ్రీ మల్లికార్జున దేవుని శ్రీకార్య్య నిమిత్తమయి శ్రీ కైలాసం మింది క్షేత్రవాసి అసంఖ్యాత మహామహేశ్వరులుం గణమరము శ్రీవీరభద్రదేవర ముఖమంరపమునను మహావడ్డోలగంలబై యుండంగాను శ్రీ మల్లికార్జున దేవుని అంగరంగభోగాలు ముఖ్యమైన అసంఖ్యాకుల అనతిక్రమమున నడచెద మని అరసమరము ఈశ్వర శివాచాయ్యులుం నారాధ్య ప్రెగ్గడలుం నిచ్చిన ప్రతిజ్ఞాశాసన స్తంభక్రమ మెట్లంన్నను (శ్రీశైలము) *SII* X, 504 (శ. 1235)

ఆరాధ్యులు *ārādhyulu* పూజ్యులు శైవబ్రాహ్మణుల కుపయోగించు గౌరవవాచకము *A title given to those brahmins who are of the lingayat caste* ఈ ఆరగించ్చిన ప్రసాదములోను మాకు ప్రసాద వరియాలాలు ఇచ్చిన మా ఆరాధ్యులు చీయ్యమామల నంబియైన నిత్యోత్సవ దాసయైన అంజనపు చింగమనాయకునికి నిత్యప్రసాదతల్యొక్కండును విడియ ౧ అప్ప ౧ *SII* VI, 1118 (శ 1208)

ఆరామము *ārāmamu* (సం ఆరామః) ఉపవనము విహారభూమి ఆంధ్రప్రదేశములో ప్రసిద్ధ శైవ క్షేత్రములు పంచారామములు - అమరారామ (అమరావతి - గుంటూరు మండలము) ద్రాక్షారామ, కుమారారామములు (ద్రాక్షారామ చాళుక్య భీమవర గ్రామములు తూర్పు గోదావరి మండలము) క్షీరారామము (పాలకొలను-పడుమటి గోదావరి

మండలము) భీమారామము (గుణిపూడి భీమవరము-పడుమటి గోదావరి మండలము) *A grove, a garden A suffix to the place names of five sacred Saiva shrines in the Andhra Pradesh (1) Amararama (Amaravati in the Guntur District) (2) Daksharama and (3) Kumararama (Daksharama and Chalukya Bhimavaram in the East Godavari Dt) (4) Ksirarama (Palakolanu) (5) Bhimavaram (Gunupudi Bhimavaram in the west Godavari Dt)* ధీరోధాత్తుణ్డు గామినాయకుణ్డు భక్తిం జేసి నిత్యస్థితిని భూరిఖ్యాతి శకక్షితీశసమములు భూశైల దిక్యంఖ్యయం దారామంబుల కెల్ల నాయకము నా నత్యున్నతిం బొల్చు దాక్షారామంబున నిల్పె దీపము సదాఖణ్డ ప్రభాభాసిగాను॥ *SII* IV, 1073 (శ 1071)

ఆరి *āri A nominative singular masculine terminate or suffix* అరు, యార్, యారు (బహు) మహద్వాచక నామాంత ప్రత్యయము శమ్మాఁరి - పోటియారి *Telugu chola records* *EI* XXVI *and* XXVII.

ఆరి *āri* గ్రామసీమలు దీని ఈ శాసనమున గుముడు తోడి యారి ప్రమాను *EI* V, 10 (శ 1024)

ఆరువంట్య . *āruvamtya* పానీయశాల చలివందిరి *A shed on the road side in which water, or butter milk is distributed to travellers* *EI* VI, 1022 (శ 1442)

ఆరోగ్యశాల *ārōgyaśala* వైద్యశాల *Hospital* శ్రీ విశ్వేశ్వర దేశికః -ఏతతుశ్శ్రేత్రంతు పుట్టినాం వింశత్యా భ్యధికం శతం। వెలంగపూండి సహితం దత్తం మందరనామని॥ త్రిధావిభజ్యతత్సృష్టమేకంభాగం పినాకినే॥ విద్యార్థినో పరం భాగం శుద్ధశైవ మఠాయ చ। ప్రసూత్యారోగ్యశాలాభ్యాం విప్రసత్రాయ చేతరం। ప్రాదా ద్విశ్వేశ్వర శివశ్శైవసిద్ధాంతపారగః॥ *SII* X, 395. (శ 1188)

ఆర్ద్రోత్సవము *ārdrōtsavamu* ఆర్ద్రానక్షత్రయుక్త మార్గశిర పూర్ణిమనాడు శివుని గౌరవార్థమై చేయు ఉత్సవము శివుడు నటేశమూర్తి దాల్చిన జన్మదినము, *Ardra fistival in honour of Siva, Siva in his incarnation of Nateśa is said to have been born on Margaśira pūrnimā under the Naksahtra Ardra The combination could take place only when some months previous to Margasira was Adhika, (Indian chronology)* దాక్షారామ భీమేశ్వరునకు - తస్యైవ మార్గశీర్షే దేవస్యార్ద్రోత్సవ స్య విధేః। జీరచివా డాభిహితం గ్రామం ప్రాదాత్స ఏవ నృపః। *SII* IV, 1214 (శ 1088)

ఆర్యుడు *āryudu* ద్విజుఁడు, పూజ్యుఁడు, బ్రాహ్మణపురుష నామాంత్యమున ప్రయుక్తము *An esteemed person, An honourafic suffix to the names of Brahmins* స్వస్తి శ్రీమత్త్రిణయన పలవ పరివృత నిరూపిత పుణ్యరూప సత్రశాగ్రహారావతార యోగ్య కమ్మాఁరుహ కమ్మరాష్ట్రే ఇడుపులపాటి నామగ్రామాగ్రహార కాత్యాయన సూత్రకాణ్యశాఖో గ్రిహ్యేభ్యో నానాగోత్రేభ్యో వేదవిద్భ్యో బ్రాహ్మణేభ్య స్సర్వకార పరిహార మాచంద్రార్కం దత్తం॥ సూరనాయ్యాః। దామనాయ్యాః। ముత్తనాయ్యాః। కొమ్మనాయ్యాః। బ్రహ్మనాయ్యాః। ప్రోలనాయ్యాః। దామనాయ్యాః। చెవ్వనాయ్యాః। ఐయ్యనాయ్యాః। భీమనాయ్యాః। అనేక భరద్వాజ గోత్రాయ॥ కేశవాయ్యాః। పద్మనాభఆయ్యాః। మారనాయ్యాః కౌసిక గోత్ర॥ *SII* X, 248 (శ 1131)

ఆర్సముడు *ārsamudu* అరిసెల నైవేద్యము *A food offering* ముందటి అర్సముడు ఆచంద్రార్కము శెష్టియ చేయంపగలవాణ్డు *SII* V, 65

ఆఱువాళవారు *āruvālavāru* ఆఱువారు హరభక్తులు శివభక్తులు *The devotees of Siva* అమరేశ్వర శ్రీ మహాదేవర పూజారులు ఆఱువాళవారూను వసంత నందికోలగణ కొమారి విత్తి శంకర నాయినికి నీరు నేల (శ) ౨ వెలిపొలము ఖ౨ *SII* V, 225 (శ 1210)

ఆఱువేలు. *āruvēlu* ఆఱ్వేలనాడు షట్సహస్రదేశము *The six thousand country velanadu* నిజప్రవిత్తిమింద విదతంబుగ నోపిలిసిద్ధవిన్నసిద్ధనకు నన్గుందమ్ముండు ప్రతాపమునం జని కమ్మనాండు సేకొని గణపతికు దయంగూడి తదాజ్ఞ వహించ్చి యేలెం బావనమగు నాఱువేలును నవక్రపరాక్రమ విక్రమంబునను *SII* V, 628 (శ 1146)

ఆలనేయి *ālanēyi* ఆవునెయ్యి దీపారాధనాది దేవతాపూజలకు ఆవునెయ్యి ముఖ్యము *Ghee made out of cows' milk, considered best for use in the lights before the deity*

గీ॥ ఆలనేయి ముఖ్యము మహిషాది మేష
జనిత ఘృతములుఁ దైలంబు మనుజనాథ
మధ్యమములగు

భార అను ఆశ్వా ౪ 22

శ్రీ కాకొలని శ్రీ వల్లభల్కు సాహశిపడివము బొప్పదేవడు నిత్యమానెడు ఆలనేత అఖండదీపమునకు ఇరువదేనుధేనువుల సమర్పించె। *SII* IV, 977

ఆలవటముకొ(కు)లుపు *ālavaṭamu kokulupu* ఆలవట్టముసేవ *The service of waving the fan to the deity* కంసల్యదేవి శ్రీనరసింహ్యానాధునికి ఇవటిదుప అవసరమందు ఆలవటముకొలుపు ఒకటి సమర్పించెను ఇ ఆలవటము కులుపునకు తమ్మినంబ్యాళ చేతను వెండి టంకలు అఇదుపెటి *SII* VI, 710 (శ 1231)

ఆలావట్టము· *ālāvaṭṭamu* (సం ఆలావర్తమ్ త ఆలవట్టం) ఆలవట్టము గుడ్డతోగాని, తాటాకుతోగాని చేయబడిన విసనకర్ర వీజనము *A fan round or square made of cloth or palm leaves* వీరనరసింహదేవరాజుల మహాదేవి గంగామహాదేవి . శ్రీ నరసింహ

నాథునికి సమర్పించిన చరకులు పహిండికాను ఆలావట్టము "పిజనం స్వర్ణదండం" (సంస్కృతభాగము) *SII* VI, 933 (శ 1271)

ఆలి *āli* గట్టు కట్ట *Ridge or bank* దక్షిణతః పెంజెఱుపుకట్ట డిగ్గువాలిత్రోవ (సీమావిభాగము) *EI* VI 347 (శ 933)

ఆలు *ālu* (క అళ్ త అల్) పురుషనామాంత్య ప్రత్యయము వ్యక్తి వయసున పెద్దవాడు సేవకుడు *A Suffix to proper masculine names, an individual a grownup person in general, a servant* చిఱుంబూరి రేవణకాలు *EI* XXVII–42 A (600-700 *AD*) ఎరికల్ ముత్తురాజుల్ల కుడికాళ్లు *EI* XXVII, 42–B (600 700 *AD*)

ఆవకట్టు *āvakattu* పల్లపునేల లేక జాడవగట్టు *The boundary of low level land* పశ్చిమతః గోజావనామ తటాకం పునః నాగువుల చెఱువు కట్టు కందికట్టు కడకట్టు ఉత్తరతః అవకట్టు *EI* XXXI, 20 (659 *A D*)

ఆవ(వు)జకాండు, ఆవజీండు *āva (vu) jakāmdu, āvajīmdu* అవజమువాయించువాడు *A person who beats the kettledrum* (1) ఈ దేవర కిచ్చిన నొంచ్చిన పాటిపొలము ఖ ౧౪౦॥ ఆవజీండు దాడపోజు జామె ఖ ౬ *SII* IV, 677 (శ 1055) (2) అవుజకాండు కరడకాండు కహళకాండు మేలి నాయకుంగా పదుంద్రకు పేరు ఒక్కొక్కణ్ణ నిత్య రెండు కుంచాలు కూడుంగా కొల్వు *SII* V, 1188 (శ 1172) (3) అవజకానికి ఖ ౧ *SII* X, 422

ఆవజవృత్తి *āvajavritti* ఆవజము వాయించువాని కిచ్చిన నిబంధము *Subsistence allowance for the person who beats the ketlledrum* శ్రీ మతు ఉీరారామేశ్వరమున సానిమున్నూర్వుర వాడరు నాయకులు మల్లమారేనికి నట్టవ వ్రిత్తియు నావజవ్రిత్తియు నాచంద్రార్కముగా నిచ్చితిమి *SII* V, 162 (శ 1091)

ఆవనాయము *āvanāyamu* అయ విశేషము *A Tax or fee* కాటయరెడ్డి వేమాయరెడ్డింగారి కూవిత అనితల్లంమ్మంగారుంను అల్లాడ రెడ్డింగారికి కుమారుండు ఆమెకుం బతి వీరభద్రారెడ్డింగారుంన్నూ పాలించ్చిన దేవబ్రాహ్మణ శీమలను కొని అయముంను అవునాయము ధారవోశి సర్వమాన్యముగాను మానితిమి *SII* V, 114 (శ 1345)

ఆవర్జము *āvarjamu* ఆవజము వాద్యవిశేషము *A brazen kettle drum* ఈ భోగ పరిష జనార్దన మహాసేనాపతులు భోగానకై గొలిచిడి అవజమున్ను భేరిని వాయించిటి జానకసుందరా *SII* VI, 1052 (శ 1272)

ఆవేదనము *āvēdanamu* ప్రభుత్వమునకు చెల్లింపవలసిన పన్నులు మొదలగునవి *Royal dues* ఆవేదనాని షట్త్రింశత్ త్యక్త్వా కపిలేశ్వరుని శాసనము *J O B H S* VI, P 107

ఆశించు *āśimcu* కోరు అపేక్షించు *To covet* యిందు అమరము గుత్తచేసిన దొరలు ఆచంద్రార్క స్థాయిగా నడుపించగలవారు యవరు ఆశించ్చి నడపకున్నాను గంగలో గోబ్రాంహ్మల వధించిన పాపానం బోదురు *NI* Kandukur 5

ఎడసుంకము· *edasumkamu* దేవుని పూజాద్రవ్యములతో నిచ్చు సుంకము *Duty paid along with offering to the deity* గణపతి దేవ మహారాజులు తమజీయ మహాదేవరాజు పేరుచెప్ప గజ్జరన మహాదేవేశ్వర శ్రీ మహాదేవరను ప్రతిష్ఠసేసి నివేద్యపడులకు నూ అంగరంగ భోగాలకూను నందమూరు పల్లియచుట్టూను అంగడిసుంకమున గతి౯లచిన్నము గోమట్ల వరకవీసము యెసుంకప ౧ ఆ సంద్రార్కర్క౯ స్థాయిగా నిస్థి। *SII* V, 116 (శ 1170)

ఎడవొలము *edavolamu* ఎడ+పొలము ఎడము=మధ్యభాగము *The field between* మహామండలేశ్వర చోడనృపతి నాదిండ్ల తూబాటి ఎడవొలమున నాచంద్రార్కర్క౯ము శిలాశాసనవృత్తిగాం బెట్టిన ఖ ౩॥ *SII* IV, 662 (శ 1157)

ఎడ్లచెలికకాంపు *edlacelıkakāmpu* ఎడ్లచే దున్నింపబడు భూ సేద్యము వ్యవసాయమున కనువగు భూమి *Land fit for ploughing and cultivation* శ్రీమత౯ మహామండ్డలేశ్వర శిద్ధరాజు తిరుమ రాజయ్యదేవ మహారాజులుంగారు నాదిండ్లవద్దను వచ్చి అంగడి ప్రజలకు ఇచ్చిన బీడుకాంపుకు నాలుగు పాళ్ళున్ను నగరికి పాలున్ను పులిచెలిక కాంపుకు మూండు పాళ్ళున్ను నగరికి పాలున్ను యెడ్లచెలికె కాంపుకు రెండు పాళ్లున్ను నగరికి పాలున్ను *SII* IV, 810 (శ 1481)

ఎడ్కిగోత్రము *edkigōtramu* ఇది వైశ్యకుల గోత్రము *This gōtra relates to vaisya caste* కొండవీటి కోటం దెడ్కిగోత్రమున ఉత్తరిసెట్టి తమ తండ్రి ముండ్రాడిసెట్టికి SII V, 1258. (శ 1154)

ఎడ్లు *edlu* ఆవులు లేక గొఱ్ఱెలు (ఆడుపశువులు) *The female species of animals–cows or sheep* (1) చోడసెట్టి దన యిచ్చిన యఖండవర్తిఁ దివియకు నిచ్చిన యావ్వఁర బోల వసమున నిచ్చిన ఎడ్లు ౫౦ SII IV, 1008 (శ 969) (2) బోలు నల్వుర వసమునా బెట్టిన యెడ్ల ౫౧ దివసపడి వోయంగల త్రిభువనాంకుశ నేమాన ౧ SII IV, 1011. (శ 995) (3) బోలవసమున నిచ్చిన ఎడ్లు ౫౦ కి నిత్యపడి త్రిభువనాంకుశమునం బోయంగల నేమా ౧ SII IV, 1010 (శ 977) (4) అఖణ్డవర్తిఁ లోహదివి। దీనికి నాచంద్రార్కకఁము నెయిసరియించువారుగా శ్రీ భీమేశ్వర కిలరమున బోలవసమునం బెట్టిన ఎడ్లు ౫౦ SII IV, 1009 (శ 1004) (5) దండనాయక కామనయ్య పెట్టిన అఖణ్డవర్తిఁ దివియలు రెణ్డు రెంట్టికి బెరసిన నల్వుర వసమునం బెట్టిన రెణ్డు దివ్యలకు విడిచిన ఎడ్లు ౧౦౦ SII V, 63 (శ 1019)

ఎడ్లుంకోడులు *edlumkōdulu* ఎడ్డులు, ఎడ్లు, కోడె, కోడెలు, రెండేండ్లప్రాయపు ఎద్దులు *Bullocks and the young of them of two years old* శ్రీ త్రిపురాంతక దేవరికి దీపాలకుం బుత్తెంచిన మోదాలు ౧౯౫ వడ్డలు పెయ్యలుగాను ౧౨౭ ఎడ్లుం కోడులు ౧౨౦ SII X, 224.

ఎఱుంబోది (ఎనుంబది) *enumbodi* (క ఎమ్బత్తు త ఎణ్బదు) ఎనుబది (ఎనిమిదిపదులు) *Eighty* స్వస్తి శ్రీమఁ సకలలోకాశ్రయ జయసింధువల్లభ మహారాజులాకున్ ప్రవర్ధఁమాన విజయరాజ్య సంవత్సరంబుళ్ ఎఱుంబోది అన్నేణ్డి అమ్మఁపూణ్ణమనాణ్డుం మ్లావిండిరాజులు ముట్టు కలిముడి రాజుల్ మ్లావిండి సముద్రరక్తై నాకు బణిసేసిన కల్పివీటు రుఱ్ఱ మద్దికదుమూటికి విత్ప్రత్తి ఉత్తరంబున పులొంబున చెఱువుపడు మాటి కోటన్ ఎఱుంబోంది పుట్టు ఆఱ్ఱపట్టుచేను। తూప్పఁన కోటితాటి తోంటళాయుపడువారంబు ఇచ్చిరి వాఱపడువారంబు మ్లావిండీశ్వరంబున కళాకణ్డుగు మిచ్చి కుడుచువారు యిఱ్ఱకాను ఏవెఱుగువారు విత్ప్రఱ్ఱు గాణంబు న్దొల్గొట్టునం గాణంబు చువ్వటూరు గాణంబు SII V, 584 (చాళుక్య జయసింహ మహారాజు విప్పఱ్ఱు శాసనము)

ఎణ్డ్రు (ఎండ్రు). *endru* కాయధాన్యము పెసలు, కందులు, మినుములు మొదలగునవి *pulses* పెసఱు మిన్ము అన్మలోపైన ఎణ్డ్రునకు పు ౧ ణ్టికి చి ౬ SII IV,1084 (కులోత్తుంగచోడదేవుని శాసనము)

ఎత్తు *ettu* రాబట్టు వసూలుచేయు *To collect* ఇసుంకము ఎత్తి దేవరకు శ్రీగంధమూను గుగ్గిలమూనూ విడెము పోంకలూను ఆకులూ విల్చి త్రికాల అవసరాలకూను నంబులు నడుపువారు SII X, 422. (శ 1191)

ఎత్తు. *ettu* (క ఎత్తు త ఎడుత్తన్) స్థాపించు నిర్మించు *To erect, to raise* చాళుక్య రాజ్య పదవీ మూలస్తంభ ఎలభాయసింహ్య సింహ్య సింహ్య ప్రదీశవల్లభులైన పోతినేని సుపుత్రులు పోతయ, మారయలు ఎత్తించ్చిన శాసనము SII X, 422 (శ 1199)

ఎత్తు *ettu* జరుపు నడుపు *To conduct* ఎను మొదడ్ల కాంపుల వసమున నివేద్యము పై పెరువున కిచ్చిన మొదవు లేను వీరు దమతమ వరుసల నాండు యీ పడి నివేద్యంబు దేవరకు ఎత్తకనాంటి దినంబునం గుడిచిన వాణ్డు పెద్దకొడ్కు కపాలం గుడిచినవారు SII V, 235 (శ 1080)

ఎత్తు. *ettu* భారము *weight* ఆ రెంటి అవసరానకును బెట్టిన పల్లెరము ఎత్తు పలములు చట్వము ఎత్తు పలములు SII V, 125 (శ 1218)

ఎదిరేణ్డు *edirēndu* ఎదురు+ఏణ్డు *The year opposite* (1) శ్రీమదనంతవమ్మఁ దేవరప్రవర్ధఁమాన విజయరాజ్య సంవత్సరంబులు ౫౯ గుణ్రాహి ఎదురేణ్టి ధనుమాఁసశుక్ల అష్టమియు మంగ్గలవారమునాండు SII V, 1019 (శ 1056) (2) శ్రీ మదనంతవమ్మఁ దేవర ప్రవర్ధఁమాన విజయరాజ్య సంవత్సర ౬౫ క్రాహి ఎదురేంటి ఉత్తరాయన సంక్రాంత్తి పున్నమియుం మంగలవారము SII V, 1030 (శ 1063)

ఎన. *ena* ఎన్న, అన్న పురుషనామాంత్య ప్రత్యయము మాదెన-మాదెన్న *suffix to the proper male names* ఈ చోడెరాజును సుంక్యవెగ్గడ మావెనయు మాదెనయు మండలంబును శ్రీ మూలస్థావన మహాదేవర SII IV, 663

ఎనమందుము *enamamdumu* (ఎణ్ పది, ఎన్మిది) ఎనిమిదితూములు బెజవాడ మల్లేశ్వర శ్రీ మహాదేవరకు అఖండదీపాలకు ద్రుబ్బుపొలము నందు రేంగులచేను పుట్యండు సిద్దమును మోచపాటి దక్షిణాన నెనమందుము కాబెరసిభూమి దీపానకు నిచ్చిన ఖ ౧ న ౧౦। SII IV, (శ 1157)

ఎనుంభనూఱు *enumbhanūru* ఎనిమిదివందలు *Eight hundred* పోంకతోణ్ట ద్రమాంకులుఎనుంభనూఱం లెఖ్రమాంకులు ౮౦౦॥ SII IV, 1087

ఎనుములు *enumalu* (క ఎమ్మె త ఎరుమై) బఱ్ఱెలు, గేదెలు *she buffaloes* (1) అఖండవర్తిగాం బెట్టిన దీపమునకు గుణ్డియబోయుని కొడుకు పావనబోయునియుం గొనసబోయుని కొడుకు గుణ్డియబోయుని యువసమునం బెట్టిన ఎనుములు ౨౦ EI. VI, 21 (శ 1087) (2) శ్రీ భీమేశ్వర మహాదేవరకిలరమున పూంటగాంగాటబోల నావయ వసమునవిడిచిన యెనుములు యిరువయేను నిత్యపడి వోయంగల త్రిభువనాంకుశ నేమానయు ౧। SII IV, 1187

ఎన్మిది. *enmidi* (క ఎంటి త ఎట్టి) ఏడునొకటి *Eight* ఈవటి సంధ్యకుం దెల్లంబ్రాల కుంచములు ఎన్మిది SII IV, 1323 (శ 1087)

ఎన్ము: *enmu* ఎనుము (క. ఎమ్మె త ఎరుమై). ఎనుము, బఱ్ఱె, గేదె, మహిషి *A she-buffalo* నిత్య ౨ అఖండములు రాజు ఆనతములు

నలుగురును నడపగలాండు బచేశ్వర శ్రీ దేవరఎమ్మ ౨౪ సమప్పించిచ్చి తిమి SII X, 721

ఎమ్మలు *emmalu* చూడుడు-ఎనుములు బఱ్ఱెలు *she buffaloes* నిత్యపడి వోయంగల పాలకుంచ్చుములు పదియేడింటికి విడ్చిన పసులు ముప్పదియెమ్మలు SII IV, 1291

ఎరగద్యాణము *eragadyānamu* నాణ్యవిశేషము *A kind of coin* వాని జీవితంబు దణ్డువు వరియారబంబు పదువరంబు వెల్లారంబు ఎరగద్యాణంబు పేకామణి పున్నమనాణ్డు ఏనూఱుఁద్రమ్మలరి వెట్టి సుఖంబు మనము – కొంఅవిశాసనము A P G A S 9-2

ఎరిహారము *erihāramu* ఎఱిహారము భక్ష్యవిశేషము తియ్యని బియ్యపు అట్టు *A sweet rice pancake (K)* మా పేరిటను గట్టించిన అగ్రహారములో నిత్యనివాసం సేసుక వుండే యిరువైనలుగురు అఖగాండ్లు తిరుమాలిగెకు అరతలిగె లెఖ వండెండు తళిగెలున్ను స్వయాంప్పాకం పరిచార్యకం తలిగెడు కాలు వుగ్రణం అరతలిగెన్ను ఎరిహారంబు ముక్కాలు తలిగెన్ను SII V, 874. (శ 1542)

ఎరోవ్కకపున్నమ : *ervōka punnama* గరువాకపున్నమ జ్యేష్ఠ శుద్ధపూర్ణిమ రైతులు ఏరేట దుక్కిదున్నుట కారంభించు పున్నమ *The full moon day on which the cultivation is begun.* దీనికి వక్రంబు వచ్చువారు వేపుగ్గఁవిలలభారవాపియ వ్రచ్చినవారు శోణ్టయి నిల్పట్టు సిద్ధాయంబు రెంఞగద్యలు ఎవ్వోఁకపున్నమం బెట్టువారు

ఎఱ *era* ధర్మము *charity* ఎఱకును వెలియై SII X, 29

ఎఱ(సీమము) *era (sīmamu)* ఎఱ=భూమిభేదము కృష్ణభూమి (క ఎరె=నల్లనిభూమి - *soil of a black colour*) *A black soil (k)* నత్తెరాజు తనవ్రిత్తియైన అరియ వట్టనమున విడ్చిన ఊద్వునేల ఏడు పుట్లకుం జతుస్సీమములు ప్రమల ఆవకుం దువ్వఁన అలము సీమము దక్షిణము మావిడ్డివాడ పొలగరున సీమము నైరతిముల చెఱ్వులోపుగాం బదుమట గరువ సీమము ఉత్తరమున చెల్వునకు ఇశానమున చెఱ్వు లోపుగా ఎఱసీమము SII IV, 1364 (శ 1048)

ఎఱపు *erapu* (క ఎరవు) నాశనముచేయు, భంగమొనర్చు *To destroy, damage, impair* దీని నెడపక నడిపిరేని ఆఱూది వేశేణ్ణ స్వర్గఁమ్మన నుండం గాన్తురు దీని నెఱపిరేని వేయి గామువేయి గుళ్లను నఱిసిన వారు – ఏడువాడల పాలెపు శాసనము రాజరాజ నరేంద్ర పట్టాభిషేక సంచిక

ఎఱవట్టము *eravaṭṭamu* (క ఎఱెపట్టు) శ్రేష్ఠత ఘనత ఆధిక్యము *Eminent, chief*

చ॥ మితగుణ శీలరూపములె మేనకనూర్వఁశి రంభం బోలి సం స్తుతి కెఱవట్టమై వెలయు సొక్కమ శీలమునందు మానవీ వితతి నధఃక్కరించి శా వ మంజరి 46 (శ 1088)

ఎఱసెట్లపు గోత్రము *eraseṭlapugōtramu* ఇదియొక వైశ్యకుల గోత్రము *This gōtra relates to a vaisya caste* చిరముగ ఘంటసాల యెఱసెట్లపు గోత్రము వెన్నసెట్టికిని సరసిజనేత్రి దారమకు సత్పుత్రవానము పెట్టెం పద్మినీపురమున సోమనాథున SII V, 183

ఎఱాసి *erāsi* చచ్చి (త ఎఱి), యుద్ధముచేసి (క ఏఱ్) *after meeting with death, after fighting in battle* పాఱా చన్దా౯ దిత్యన్తు పసులకు పొడిచి ఎఱాసి వీరలోకంబు సనియె –(వైదుంబుల శాసనము) SII X, 622

ఎఱుమటము . *erumaṭamu* ప్రధానమైన మఠము *A chief monastary* ఎఱుమటమున దినం గుండ లు తపసులు బ్రాహ్మనులుంగా ఇరువణ్డ్రికును నంజ్జుడు SII IV, 1296

ఎలమువరు : *elamuvaru* ఎలమువారు (ఎల = సాక్షి) సాక్షులు *Witnesses* దినికి వక్రంబు వచ్చిన గచ్చురు రెణ్డువడల ఎలెమువరు లెముల చేసనదియు చన్ను విరిపయినాడు వరుగళ్లిన ఎళెములచెసిన సెయుడు సను ఆం సా వ వ 22 5

ఎల్ల *ella* (క ఎల్ల) సమగ్రము కృత్స్నము *All, the whole* కేతనపెగ్గడ కేశవునకత్యంత భక్తితో నిలిపె నఖణ్డదీపంబు కలి యుగ కాలంబు కలయంత్తకెల్ల SII VI, 648 (శ 1069)

ఎళువరి *eluvari* ఏలువాడు ప్రభువు *Master* స్వస్తిశ్రీ పులియడి యమకన్తు ఎమ్ముదురు ఎళువరి కొడుకు ఉప్పదుల చాకల గున్డగడలియ కళవన్తు SII X, 610

ఎసగు *esagu* ఒప్పు శోభిల్లు *To be or to happen, to shine*

వననిధివేష్టితావనిలోనం గల యగ్ర
హారంబులకు మణిహారలీల
మానైన పెరువలి మాధవదేవర
కెత్తించె గుడి భక్తి యెసగం గొమ్మ
మాంబిక తత్పూనుండగు చోడదండేశుండు SII 644

అంబుజగర్భఁవంశమణియై దయం బట్టపుమెట్ట యగ్రహారంబుగ నిచ్చి యందయుడు రాజశిఖామణికి న్నరున్నివాసం బెసగంగ నిల్పి SII IV, 1064 (శ 1071)

నరసిపురిమంత్రి మాదము
వరభూమిని నాచమాంబ వనజాతునకున్
ధరం బెట్టె నంద్యదీపము
హారయనకఖేందు శశిశకాబ్దము బెసగన్ (శ 1108)

ఏ

ఏ *ē* వ్యతిరేకార్థమునిచ్చు ప్రత్యయము కాదు అను అర్థము *An affix denoting contrariety*

క॥ చోడని మఱందలు విజయుతు
కోడలు కామాక్షితీశుకులసతి నిఖిలా
మ్రేడితచరిత్రం ద్రిపసతు
లీడే శ్రీదేవికిని మహీదేవికలను SII VI, 634 (శ 1075)

ఏంటుబడి *Ēmtabadi* ప్రతి సంవత్సరము చెల్లించుటకు నియమితమైన చెల్లింపు *An yearly contribution* తక్కిన ప్రజలూను ధారలువోసి ఇచ్చిన క్రమము కోమటివారలు పంట మాడ లెక్కాను సాలెవారు పంట బడి ఆఱుచిన్నాల లెక్కను గొల్లవారు పంటబడి నాల్గుసిన్నాల లెక్కను ఇంతవట్టూన్ను భూమిన్ని ధారలువోసి ఇస్తిమి H A S 13-26

ఏంటేట *Ēmṭēṭa* ఏట+ఏట ప్రతిసంవత్సరము *yearly* శ్రీ భండారమున పెట్టిన గండమాడలు రెంటికి పంటేట ఈ ఉత్పన్నము చెలంగల్దు SII VI, 706 (శ 1220)

ఏండాది *Ēmḍādi* ఏఁడాది సంవత్సరము *year* ఈ పొలము శ్రీ భండారమునకు కోష్టముగాంగ్గొని ఇద్దఱి దాసరులకు నిత్యప్రాసాద కూడుతల్య ౧ నెలకు అప్పాలు ౮ విద్యాలు ౧౨ ఏండ్డాదికి జీతము చిన్నలు ౧౪ ఈంతవట్టును శ్రీ భండారమున ఆచంద్రాక్కఁ౯ముగా చెల్లి నిచ్చితిమి SII. V, 1151 (శ 1227)

ఏండాదిజీతము *Ēmḍādijītamu* ఏడాదికొకసారి యిచ్చుజీతము *The yearly salary or wages* వత్రా శ్రీదమఁ౯దాసు జీయన సీనరసింహ నాదుని తా కటించిన దమ్మఁ౯ద్వారనకు కొలుఉండటి బోదిగకు రెండు కుంచాలు ప్రసాదము ఏండాది జీతము మాడ ఒకడొండ వన మాల పెట్టను ఏండాది జీతముచిన్నాలు ౮ SII VI, 1136 (శ 1296)

ఏండు *Ēmḍu* ఏట సంవత్సరము *year* కొప్పరపు కాంపులున్న తక్కెడు దున్నె ప్రజలును దున్నె ప్యాలికి పంటం చిన్నము లెఖను ఆ సాలెవారు పంటను మగ్గానాను అడ్డెడులెఖను భోగానకు ఇస్తిమి SII X, 533 (శ 1245)

ఏందుము *Ēmdumu* అయిదుతూముల పరిమితిగల భూమి అయిదు నకరములు *An area of land of five nakarams* (1) ఆకరాజుపల్లిని వచ్చునబేతినింగారు యేందుముచేను *SII* X, 557 (శ 1265) (2) గోపాయరెడ్డి తన జీవితముమీంది చేనివల్ని గాఙ్లపాటం బెట్టిన చేను యేందుము న ౫ SII X, 565. (శ 1818)

ఏకచ్ఛత్రము *Ēkacchatramu* ఏకచ్ఛత్రము ఏకాతపత్రము *one parasol, one royal power or sway* శ్రీ మన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ వీర సదాశివరాయలు విద్యానగరమందు రత్నసింహాసనారూఢులై పృద్వీరాజ్యము ఏకచ్ఛత్రమై ఏలుచుండంగాను SII IV 248 (శ 1467)

ఏకచ్ఛాయ *Ēkacchāya* ఒకే ప్రకారము ఏకో ప్రకారము *Uniformly in one and the same way* ఈయూరిఫలభోగమునంద్ధు ఈయూరి ఎల్లమనాయకు పతినాయకు కొమారినాయకు నారపనాయకు కొడుకు పతినాయకుండుం చింగ్గమనాయకు బెరసి నాయకులుం గరణ అప్పినాయకుండునునై ఏకచ్ఛాయంద్దు ప్రతి పంవత్సరములు నాలువుట్లుం బందుమేసి మూన్య శ్రీ భండారమునుకుం గొలిచుటంజేసి ఈ దీపము చెల్లంగలయది SII VI, 1199 (శ 1129)

ఏకదురంధరుడు *Ēkaduramdharudu* అప్రతిమాన ప్రభువు *Sole Governor, an unrivaled chief* శ్రీకృష్ణ క్షితిపాచ్చ తిమ్మసచివాత్పల్లంకికాం చామరే ఛత్రం యో వినికొండ గుత్తి కనకక్ష్మాభృత్పురాధ్యక్షతాం మత్తేభాశ్వపదాతిసంకులమహాసేనాధిపత్యం మహత్త్రాజ్యైక ధురంధరత్వ మగమ న్నాదిండ్ల యప్ప్రభుః। EI VI, 108-133

ఏకధాడి *Ēkadhāḍi* ఏకధాటి ఒకే దండయాత్ర *A single desolating assault on the enemy* శ్రీ వీరప్రతాప శ్రీకృష్ణదేవ మహారాయలు విజయనగరాన నుండ్డి పూర్వ్వఁ౯దిగ్విజయయాత్రకు విచ్చేసి అద్దంకి వినికొండ మొదలైన గిరిదుగ్గఁ౯ స్థలదుగ్గాఁ౯లు లన్నిన్ని యేకధాడింగైకొని SII V, 248 (శ 1437)

ఏకభోగము *Ēkabhōgamu* సర్వాధికారములతో నొక్కఁడే యనుభవించు స్వామ్యము (భూమి, గ్రామము) *A sole and entire right of enjoyment (of land or village)*

గీ॥ ఏకభోగంబుగాగ నేలేఱు గరుసు
కడలి సీమంబు గౌతమీ గంగమేర
కప్పురపు గ్రోవి కాశ్మీరఖండ మవది
యేలె విశ్వకుటుంబి భీమేశ్వరుండు భీమఖండము 5-88

శ్రీమద్దణ్ణనాయక మామ పండ్డయ వెలనాంట్టిం దమ ప్రభుత్వ మేకభోగమైన చెఱుకుం బల్లి గోకేశ్వరదేవరకు సపరివారముగా గుడ్లు గట్టించ్చి దేవరకు నివేద్య భోగాత్థఁ౯ముగా నిచ్చిన వరిభూమి - ముప్పదేనుపుట్లాడ్ల పట్టు।. SII VI, 123 (శ 1054)

ఏకభోగి *Ēkabhōgi* ఏకభోగముగా ననుభవించువాఁడు. సర్వాధికారి *Complete authority, master* శ్రీమన్మహామణ్డలేశ్వర కులోత్తుంగచోడ రాజుల ప్రధాని పెనుముది ఏకభోగి కాశ్యగోత్రజుణ్డు సత్యమాది భీమనపెగ్గడ కొడుకు అప్పనపెగ్గడ SII IV, 1316.

ఏకము *ēkamu* ఒకటి *Number one* అష్టపంచయుగశైక సంఖ్యాంసంయుతే నృపశకస్య వత్సరాః NICP 15. (శ 1258)

ఏకవింశతి నరకాలు. *ēka vimśati narakālu* ఇరువదియొక్క విధములైన నరకములు (1) తామిస్రము (2) లోహశంకువు (3) మహానిరయము (4)శాల్మలి (5) రౌరవము (6) కుంభలము (7) పూతిమృత్తికము (8) కాలసూత్రము (9) లోహితోదము (10) సవిషము(11)సంప్రతాపము (12) మహానరకము (13) కాకోలము (14)సంజీవనము (15)మహాపథము (16) అవీచి (17) అంధతామిస్రము (18) కుంభీపాకము (19) అసిపత్రము (20) తపనము (21) సంఘాతము *Twenty one kinds of hells as enumerated* యి శాశ్వత దమ్మఃవుకు యవ్వరు యేమి యుపహతి వుట్టించినాను యేకవింశతినరకాలలోను పడువారు యీ శాసనము సాయాన్న ఒడయుల అనతిని పొద్దరను వ్రాయించ్చిన శాసనము NI Nellore 29

ఏకసంకులు *ēkasamkulu* సంకు (సం శంఖ) *The conch-shell*, మల్లికకామన ఇచ్చినది కేఘంట రాచవారి ఇలిధూపఘంట యేకసంకులు దివ్యధారకును గోవులు ౧౩ NI Kanigiri, 24. (శ 1190)

ఏకాంగవీరుడు. *ēkāmga vīrudu* ఎక్కటి *warrior fighting singly* ఏకాంగ వీరులున్ను ప్రౌఢవీరులు కాయఃవీరులున్ను కదన ప్రచండ దిశావలయండ సుంకపరివఃజితులును పంచలోహాధిపతు బోగర పంన్ను మొదలుంగాను ఎల్లవద్నును మన్నించి ధారపోసితిమి SII IV, 972

ఏకాకివైష్ణవులు *ēkāki vaisnavulu* వైష్ణవబ్రహ్మచారులు *The vaishnava bachelors* (1) ఈ ప్రసాదులోను చెల్వోడి మన్ననలు నంబ్యరులు పడము ౨। ఏకకివైష్ణవులు కు ౧ అడ్డ పడలు ౧। SII V, 1204 (శ 1219) (2) నంబ్యాళకు శశిబడా ౧ మండా ౧ ఏకాకి వైష్ణవులకు శశిబండా ౧ మండా ౧ SII VI. 1126 (శ 1299) (3) ఏకాకిశ్రీవైష్ణవులకు చిన్నలు ౧౨ SII VI. 928 (శ 1300) (4) దివకొలువు ఏకాకిశ్రీవైష్ణములు మం SII VI, 1008 (శ 1311)

ఏగించు *ēgimcu* ఊరేగించు *To carry the deity in procession through the village streets* కోనప్పయదేవ మహారాజులుం గారు . చివథమఃశాసనం తిరువెంగళనాథుని పల్లకి ఉచాహంచేసి ప్రతి శనివారం పలకి యేగించుకొని పెనుగొండ పట్టంలోన పల్లకి సేవ ఏగించి SII. VII. 556 (శ 1469)

ఏటికాల్వవెట్టి. *ēṭikālvaveṭṭi* ఏటికాల్వల మరమ్మతు చేయునప్పుడు కూలితేకుండ చేయుపని *Service or repairs to the river channel without receiving wages* శ్రీరంగ్గ రాజయ్యవారికి బుణ్యంగాను మేషసంక్రాంతి పుణ్యకాలమందు అంగరంగ వైభవ అరగింపులుకున్ను ధారాపూర్వకంగాను సంగమేశ్వరునికి. ధారపోసి యిచ్చి పట్టిపనులు చిల్లర పరకస్తులు యేటికాల్వవెట్టి సహా మానితిమి NI Nellore - 105 (శ 1492)

ఏనగు *ēnagu* అయిదు అవు *Which is five* విజయరాజ్య సంవత్సరంబుళ్ యేనగు నాణ్డు EI XXVII. - 42 (600-700 AD)

ఏని *ēni* ఎడల చేవర్థకము *If* కొలను యేవారేలిరేని యిందుల మన్నియతీలు యీ దీపమునకు సరిపంగలవారు SII X, 83 (శ 1047)

ఏను *ēnu* అయిదు *Five* కదలదేవని ఇచిన దతం ఏనుపుట్లు వీడు పటునేలుపు భజ మూడు పుట్లు SII X, 35

ఏనుంబండ్రెండు *ēnumbamdremdu* అయిదు పంన్రెండ్లు అరువది *Sixty* దీనికి పూనుకొనువారు నేనుంబండ్రెండుద్దుల సాసనము నిచ్చితి NI Nellore 17

ఏపది *ēpadi* అయిదుపదులు ఏబది *Fifty* తమ తేంక్క యడుదగలో ఏపది మొదువు SII IV, 1074 (శ 1104)

ఏబది *ēbadi* అయిదుపదులు *Fifty* రాచమానమ్మున ఏబది తిరువుళపాఅకు ఇచ్చిన పన్నాన EI XXVII. - 42 C (600-700 A D)

ఏరి *ēri* పురుష నామాంతముల ప్రయుక్తమగు ప్రత్యయము *A suffix to the masculine names* స్వస్తి పలివేరి విష్ణుదేవరకు నిందుల దివాకర పెద్దేరి కొడుకు పోతయ SII X, 9 (శ 983) శ్రీ గోయిన్దపోతేరి మన్మరాలు జపోతేరి కున్తుళ్ లోకిమ SII X, 56

ఏరు *ēru* (క ఆర్ త ఏర్) ఎద్దులనుగట్టి దున్నుటకు సిద్ధపఱచిన నాఁగలి *A plough, a plough with bullocks complete (K) A tax on the plough is indicated in the inscription* ఇతి కర నిశ్చయ మకరోద్రాచంద్రార్కఃగ పరాంతకో నృపతిః। ఏరు ౧ట్టికి చి ౧౦ SII IV, 1384

ఏఱు *ēṟu* నది *River* విజయాదిత్యుని పాంబఱ్ఱు శాసనము (1) అన్యక్షేత్ర ద్వయస్య పశ్చిమతః యేఱు *IA* VIII, P 73 (2) తాడేపల్లి పొలిమేరగట్టు పడుమట పెలింగలేటి పొలమేరగట్టు SII X, 563 (శ 1312)

ఏలికలు *ēlikalu* ప్రభువు ప్రభువునకు గౌరవార్థము ప్రయోగించు బహువచన ప్రత్యయము ఇక్కడ కులదేవతయని యర్థము *Family deity.* శ్రీమతు పిన్నమ్మ జియ్యంగారు తమ యేలికలగుచున్న ప్రాంజ కల్యాణకేశవదేవరఅచ్చఃన అమదు పడులకు SII IV, 704 (శ 1086)

ఏలికి *ēliki* ప్రభుత్వము *Rulership, government* స్వస్తిశ్రీ మను మహామండలేశ్వర పల్లినాంటి వీరుడు అనుంగుందేవ మహారాజుల ఏలికి కంమ్మ నాంటిలోని ద్రోణాది కేసవదేవుల SII X, 233.

ఏళన్· *ēḷan* పరిపాలించుచుండగా *While ruling* ధనఞ్జయుఱు రేనాణ్డు ఏళన్ చిరుమ్బూరి రేవనకాలు SII XXVIII, 42-A (600-700 *A D*)

ఏళన: *ēḷana* పరిపాలనాకాలమున *During the reign of* (1)స్వస్తిశ్రీమఙ్విక్రమాదిత్యచోఱ మహారాజుల ఏళనచోఱ మహాదేవుళ్ ఉత్తమాదిత్య సాదుస్తకముళ్ చిఱుంబూరు ఏళన SII X, 600 (2) ఆ ధనంజయున్టు రేనాణ్డు ఏళన చిఱుంబూరి రేవణకాలు SII X, 607

ఏళు. *ēḷu* ఏలు పరిపాలించు *To rule* (చూ ఎళువేళు) *See Eluvelu*

ఏళువేళు. *ēḷuvēḷu* ఏడువేలు ఏడువేల దేశము ఏడువేల గ్రామములు గల దేశము రేనాడు *The seven thousand country – Renadu* శ్రీ బైద్యుమ్బ మహారాజు రేనాణ్డి ఏళువేళు ఏళుచుణ్డి రాజు సమరంబు అలగి SII X, 639

ఐ

ఐ. *ai* కూడి *Conjointly* అనియంక భీమకోలను ముప్పందుము భూమి అఖండ దీపమునను ఈ సాహినిం గాలముఖమైన కమ్మఙయు నిందుల పెంౘెండుకాంపులునై పెట్టిరి SII X, 702 (శ 1071)

ఐ: *ai* ఆయి, అనుసరించి, పట్టి *Towards* తుల్యభాగ దక్షిణపు ధరి మోపుకొని రెండూళ్ళ పొలాల నడుమ పూర్వ మంద్దులప్రాంతపుంత్త దక్షిణపు ముఖమై వచ్చింద్ది ఆ పుంత్తపడుమఱ మొఖమై వచ్చి పసులపూణి వేరువరపు నడిమి ప్రాంతపుంత మోచెను EI.XIII,23 (శ 1856)

ఐతేని *aitēni* ఐక్యమైనందున ఇక్కడ శివునందైతేని అనగా శివ సాయుజ్యము పొందినందున యని యర్థము చనిపోయెను *Absorbed into the essence of the God Siva, (died)* ఆ వెనుకను తమతోం బుట్టిన అన్న పరుతక మ్మల్లినాధనింగోరు శివునందైతేని ఆ తమ్ముండు మంచిరాజుంగారు శ్రీ పర్వ్వత లింగాలం దెప్పించి NI Ongole, 78. (శ 1275)

ఐన *aina* అయినట్టి *Being* (1) త్రికళింగాధిపతి శ్రీమదనంత్త వమ్మఙదేవరైన చోడగంగదేవర SII V, 1025 (శ 1088) (2) నానాదేసి విక్రమగంగ వీరపేంట్టయైన భోగాపురము SII X, 710 (శ 1100)

ఐనవారు *ainavāru* అయిన=అగు ధాతువునుండి యేర్పడిన భూతార్థక విశేషణరూపము వారు = వాండ్రు తగినవారు *Persons who are fit or suitable* కొణ్డనాతవాడి రాజులైనవారు SII VI, 250

ఐరేని· *airēni* వారయినయెడల *Should they happen to do so* అఖణ్డవత్తి దివియ ౧ణ్టికి ఔట్టినమాడ ౨ చోఱగంగ్గదేవర శ్రీ భుజన వర్ధనగా నడపంగలవారు నడపరై రేని గంగ్గకఙ్ఱం గవిలలం జంపిన వారు SII X, 664 (శ 1044)

ఒ

ఒ: *o* ఒకటి ఒకటికి హ్రస్వరూపము *numeral one contraction of word okati* సూరసానికి జీతము గండమా ఒ ౧ సింగారిని కుంతుఱు ఙావసానికి జీతము గండమాడ ఒ ౧ SII V, 1225 (శ 1271)

ఒండు· *omdu* అన్యము *Another* శ్రీ మన్మహామణ్డలేశ్వర కామన చోడమహారాజులు వనూరి హోంకార దేవికి నన్నురు సర్వ్వకార పరిహారము ఆచంద్రార్కఙమునకు నిచ్చితిమి దీని మా వంసమున వారైన నొన్డు వంశమున వారైన నీదమ్మవు రక్షించునట్టిది *NI* ongole-90 (శ 1109)

ఒందు *omdu* క్రి చెందు, వఱలు, ఒప్పు, సంభవించు *To have, befall, happen* ఇక్కడ "శక సంవత్సర మొప్పగా" నని యర్థము స్ఫురించును *Happened, befell*

సీ॥ శ్రీ శకునేణ్డు భూపతి పై శైల
నన్దాబ్జభవ సంఖ్య నొంది వేంగి
దేశంబు గిమిడియగోనల గిడ్రిసింగి
దేశంబు మఱి యొడ్డ దేశ మనంగ
శా ప మం – 4 (శ 997)

ఒక *oka* ఒకటి సంఖ్యార్థము *One* గణపమదేవులు దీపానకు యొక గానుగును ఇచ్చిరి SII IV, 939 (శ 1088)

ఒకణ్డు (ఒకండు) *akandu* ఒకటి *One* భీమరాజు కొడుకు నూకయ పెట్టిన యఖణ్డవర్తిఁ లోహదణ్డు దివియ ఒకణ్డు SII IV, 1020 (శ 1040) అఖణ్డవర్తిఁ దివియ యొకంటికి SII V, 17 అఖణ్డవర్తిఁ ఒకణ్టికి SII IV, 1254

ఒకొణ్డు *okondu* ఒకటి *One* అఖణ్డవర్తిఁ దివి యొకొణ్డు SII V, 73

ఒక్క *okka* ఒక సఖ్యార్థకము *One* యీ దేవరకు మఱియు నొక్క దీపంబున కిచ్చిన గొఱియలు ౫౦ SII IV, 677 (శ 1056)

ఒక్కంటి *okkamti* ఒకటి *one* అఖణ్డవర్తిఁ దివియయొక్కటికి SII V, 12

ఒక్కట్టి *okkaṭṭi* *one* ఆచంద్రార్కస్థాయింగాం బెట్టినదీపము ఒక్కట్టిం SII V, 1063 (శ 1061)

ఒక్కణ్టి *okkanti* ఒకటి *one* అఖణ్డవర్తిఁ లోహప్రదీపార దియ యొక్కణ్టి SII IV, 1011 (శ 995) అఖణ్డవర్తిఁదియ యొకణ్టికి SII V 15

ఒక్కణ్డు *okkandu* ఒకటి *one* అఖణ్డవర్తిఁలోహదణ్డు దివియ ఒక్కణ్డు SII IV, 1282 (శ 1086)

ఒక్కొండు *okkomdu* ఒక్క+ఒండు ఒక్కొండు ఒక్కఁడు అమహ దర్థక ప్రథమైక వచనరూపముగా 'ఒకటి' యని వ్యవహరింపఁబడుచున్నది *Numeral one* వెలనాటి గొంకయ — అఖణ్డదివియ యొక్కొంటికిం బెట్టిన వెల్లెడ్ల యెంభదియు SII VI, 109, (శ 998)

ఒక్కొకడ్లు *okkokadlu* ఒక్కొకఁడు, ఒక్కఁడొకఁడు ఒక్కడొక్కఁడు + లు = ఒక్కడొక్కడ్లు ఒక్కరొక్కరు *Each one of them* యీదేవరక నరనియ పెగ్గడగుండెన దీపము పెట్టించి యిచ్చిన గొఱియలు ౫౦। వీనిం జేకొని ప్రోలెబోయితమ్ముఁడు కుండ్దనయు నల్లుండుగా మెనయుం దమ పుత్రిను పౌత్రక మొకొక్కడ్లు మానెండునేని నెయిగా రెండుదీపములకు నాచంద్రార్కము నిచ్చ అడ్డెండునే యిద్దఱుం బోయం గలవారు SII IV, 667 (శ 1054)

ఒట్టు : *oṭṭu* (క త ఒట్టు) ప్రతిజ్ఞ నిర్ణయము వాగ్దత్తము *A vow, a solemn, promise(k) A pledge(w)* వెలియంగు నిర్యొట్టు టిన్ని మలినురై విడిసిన ప్రోల గల శాసనపతులును రాజు పట్టంబు గట్టిన పతియు. EII XV-9 (శ 820)

ఒడదాలు *odadālu* వస్తువిశేషము *A kind of utensil* దాక్షారామ శ్రీ భీమేశ్వర శ్రీ మమ్మహాదేవరకు వాల్లెంక్క పోతానేనింగారు సమర్పించిన వివరము। పహిండి పిన్నలడున్ను సహిండి కుండ్లాను ఒడదాలున్ను SII IV, 1344 (శ 1892)

ఒడయరి *odayari* (క ఒడెయ త ఉడైయర్) ఒడయుఁడు ప్రభువు *A master chief leader (k)* శ్రీ మన్మహామండలేశ్వర కన్నర దేవ చోడమహారాజుల పెగ్గడ నల్లపెగ్గడ కంచెఱ్ఱుల భీమేశ్వరదేవరకు నఖండదీపమునకు నిచ్చిన మొదవులు పంద్రెండు వీనిం బయింబెట్టికొని యడయరి యాచంద్ర తారకముగాం దన పుత్రాను పుత్రిక మున నిత్య మానెండు నెయిపోయం గ్గలవారు శా వ మం 43 (శ 1081)

ఒడుకు (ఒడ్కు) *oduku odku* ప్రవేశముచేయు, పెట్టు, ఇచ్చు *To give, to deposit* శ్రీ కూర్మనాథుని శ్రీభండారమునకు ఒడ్కుపఱ్ఱ గండమాడలు పదు SII V, 1168 (శ 1198) (2) శ్రీ నరసింహ్వనాథునికి పెట్టిన పుష్పవాటిక నిబంధ్గని నిత్యము సేవంతి తిరుమాల చాతుటకు శ్రీ భండారమున ఒడ్కుప్రాంతము చిన్నాలు పందొమిది పాదిక। SII VI 885 (శ 1210) (3) నారాయణ సేనాపతులు కళింగ దేశ పరీక్షకై వచ్చి శ్రీ సింహగిరి ఆండ్దు శ్రీనరసింహ నాథుని నవరియందు ౧౮౦ గండమాడ లొడ్కి చేసిన దమ్మములు "దశ్యా భాండార గేహే" SII VI, 904 (శ 1213)

ఒడ్యసంప్రదాయము *odya sampradāyamu* ఒడ్య, ఒడ్డ, (ఓఢ్ర) ఓఢ్రదేశపు మర్యాద లేక ఆచారము *Traditional usage of the odhra country (orissa)* చండమహాదేవి తముండు శ్రీ గోవింద జియ్యన శ్రీ నరసింహ్వనాథునికి తిరుమజ్జనం చెల్లంగ మొదలుగను చందనఅగిరాంకను ఒడ్యసం ప్రదాయన ఒజ్య శ్రీ రామవైష్ణవునికొడుకు గరుడదాసు సకీర్తనలునం జేయను కుంచ ప్రసాదము ౧. SII VI, 722 (శ 1312)

ఒత్తుకాండు *ottukāmdu* ఉపగాయకుడు సుతిగాడు *A drone player (B)* (బంత్తుకాంఋ బ వ పొట్టనూరి) వైశ్యకులోత్తముడైన అమరపడిరాయడుతనకు నాయరారోగ్యైశ్వర్యాభివృద్ధిగాను శ్రీనరసింహ సన్నిధిని ఉభయ సంధ్యలయందు నిత్యమున్ను వీణాగానము చికెడి గాయకులుఇద్దఱు ఒత్తుకాంఋ ఇద్దరకుంగా పెట్టిన నిబంధాలు"గీతాని వీణయా గాతు న్నిత్యం గాయకయో ర్ద్వయోః। గాయంతినాం చతస్రాణా ముపగాయకయో రపి" SII VI, 955 (శ 1271)

ఒత్తులు *ottulu* మురుగులవంటి హస్తాభరణములు *Bracelets* వీరనరసిహ్యదేవని దేవులైన గంగామహాదేవులు శ్రీకాకొలని శ్రీవల్లభరాయనికి సమర్పించిన సువస్తువులు సంన్నంపూన పేఋ ౧ ఘంటలు ౪ పిన్నలి ౧ ఒత్తులు ౨ పద్మతడుకులు ౨ SII VI, 975 (శ 1275)

ఒయారము: *oyāramu* ఆభరణ విశేషము *A kind of ornament* శ్రీ త్రిపురాంతక దేవరకు శ్రీమతు గండపెండార త్రిపురారిదేవ మహారాజులు మూడు పట్టాలూను గంగావతారమున్ను పెద్దపువు ౧ని (ఒ)యారము మినుంగు తోడి నూలు ౧ ని మాల్యపువు ౧ని పహిండి ఆకులు ౨ను గుంటగాలు ౨ను ఇచ్చిరి SII X, 431. (శ 1194)

ఒలుపుంబప్పు. *olupumbappu* పొట్టుతీసిన చాయపప్పు *Grain freed from husk* కులోత్తుంగ రాజేంద్రచోడయ రాజుల కొట్టరి వెలనాడ్టిలోని నిడుంబ్రోలి నల్పినాయకుని కొడుకు కొట్టూరి ఎఱమనాయకుణ్డు శ్రీ భీమేశ్వర మహాదేవరకుం బల్లి అవిసా నివేద్యమునకు దిలెట్టికి నిత్యపడి కొట్టరుపునండ్ల కుంచమునం దెల్ల దంగ్గుంబ్రాలకు ౭ ము నేతి

మా ౧ను ఒలుప్పంబప్పు మాన ౨ ణ్డును పెరువుకుం ౧ను SII VI, 1114

ఒళబండారము *olabamdāramu* ప్రభుత్వ భండారము *The Government treasury* శ్రీమన్మహామండలేశ్వర శ్రీ ప్రతాప విజయబుక్కరాయ మహారాయల కుమారుండు దేవరాయ మహారాయలు పృథివీరాజ్యం చెయంగాను మంగినపూండి ప్రతాపరాయల ఒళబండారానకుం NI Darsi, 47 (శ 1351)

ఒసగు *osagu* ఇచ్చు *To give* స్వస్తి సమస్త రాజన్య చూడామణి। కిరణరంజితపాదసరసిజాతుం।డగు కాకతియ్య ధరాధీశు శ్రీవాకి।లికి నంగరక్షకయై ప్రకటశౌర్యోౕ।ధనుం డనంబరగి యమ్మనుజేంద్రుం। డొసగిన SII IV, 952 (శ 1286)

ఓ

ఓ *ō* అవు రెండు + అవు=రెండవు రెండవ, రెండో మూండు + అవు=మూ౹డవు మూ౹డవ మూడో *The elongation of the Word "avu"* (1) కిలరమున బోలు నలువురుం బూణ్టగా మూండో నడపున రాజెనబోయినియండ్డు SII IV, 1153 (శ 1108) (2) రెండో యొండు SII IV, 810 (శ 1481) (3) రెండో మేళం పాత్ర భవాని SII IV, 702. (శ 1440) (4) రెండోవహి మూండో వహి SII IV, 711. (శ 1515)

ఓం నమోనమః నమస్సకలవిదే *ōm namōnamah namassakalavidē* *Obeisance, Obeisance, Obeisance to Omniscint* కుందస్వామినే (న) ఏవాస్య శాసనస్యస్వామి నాన్యేస్తి (స్వామి నాజ్ఞప్తిః॥ శ్రీ నమోనమః నమస్సకలవిదే॥ EI X, 22 (శ 596)

ఓం నమోనారాయణాయ *ōm namōnārāyanāya* భగవంతు౹డగు నారాయణునకు నమస్కారములు శాసన ప్రారంభ ప్రార్థనము *Om Adoration to Narayana The indication at the beginning of the inscription* ఓమ్ నమోనారాయణాయ మొదటి చాళుక్య భీముని బెజవాడ శాసనము EI V, 16 *(undated)*

ఓగిరము *ōgiramu* (సం ఆహారః క ఓగర) అన్నము ఆహారము *Boiled rice* దేవరకు వేగోజాముబడి విశ్వేశ్వర సంధ్య యోగిరం బియ్యము ఇద్దుమునకు ఊరిలోపలి మటము డాసిన పశ్చిమ దిక్కుం దక్షిణాన కమ్మతం SII X, 340 (శ 1174)

ఓగిరముపడి *ōgiramupadi* దేవని ఆరగింపుకొరకై యిచ్చిన పడి *A fixed measure for the daily food or oblation of the deity* గోపినాథుని ఓగిరముపడికి ఇచ్చిన ఖ ౧ చేను SII X, 490 (శ 1228)

ఓగిరాలు *ōgirālu* భోజనములు ఆహారము ఓగిరముపళ్లు *Daily fixed measure for food offering to the deity* శ్రీ మన్మహామండలేశ్వర దోరమరాజు కుం బుణ్యముగాను కంచెర్ల శ్రీరామేశ్వర మహాదేవుని ఓగిరాలకు విప్పల్లకులాన్వయుండైన మల్లినాయుండు పెట్టిన SII X, 218

ఓగు *ōgu* ఒట్టు శపథము *An oath* యీమార్గణము భీమేశ్వర మహాదేవర సన్నిధిని సత్యముసేసి యోగుం గొంటిమి SII IV, 1270 — 75

ఓజు *ōju* శిల్పి శిల్పులపేర్ల తుదిని వచ్చు బిరుదాంకము *Architect, suffix to the names of architects* (1) వలివేరి స్వయంబుదేవర గుడ్లకుం బనిచేసిన కాసె మోజునకుంబెట్టిన క్షేత్రము SII X, 61 (శ 1026) (2) ఆదిత్య నిర్మిత దేవప్రాసాదాయ నావోజుల పోతోజు తిప్పోజు నామ్నే శిల్పికాచార్యాయ దేవప్రతిష్ఠావేలాయాం సిద్ధమాన్యరూపతయా నివర్తన షష్టి పరిమితాం ప్రాదాత్ SII X, 66 (శ 1088)

ఓదిమ్రాను. *ōdimrānu* వృక్షవిశేషము ఒద్ది *Cedina pinuata* చూ - అవులు *avuru*

ఓమ్ *ōm* (సం ఓమ్) ఓమ్ అను ప్రణవాక్షరము ఓంకారము శాసనారంభములందు లిఖించు పవిత్రాక్షరము *The sacred syllable written at the beginning of an inscription in general* ఓమ్। జితంభగవతా। స్వస్తి। శ్రీ విజయస్కంధావారారో న్మేమాటూరావాసకా త్పరమ బ్రహ్మణస్య పృధ్వీతలైక వీరస్య ప్రపౌత్రో మహారాజ శ్రీ స్కంధవర్మణః EI VIII, 15

ఓయు *ōyu* పోయు *To pour* నిత్యపడి ఓయంగల త్రిభువనాం కుళమునసేమాన ౧ SII IV, 1009 (శ 1014)

ఓలమంగలగోత్రము *ōlamamgalagōtramu* ఇదియొక చతుర్థకుల (శూద్ర) గోత్రము చూరాండినాయకసుతో ద్రావిడః శూద్రసత్తమః। తాలాడి విషయవ్యక్త కలువచేబు పదస్థిరః। ఓలమంగలగోత్రాంక భూషణామాంకి నాయకః। కామాండి నామధేయాయాః స్వకూతుః పుణ్యవృద్ధయే। SII VI, 957 (శ 1219)

ఓలిపుట్టలు *ōliputtalu* పుట్టల వరుస *A row of ant hills* అస్య క్షేత్రస్య సీమానః। ఆగ్నేయతః నెల్లికుదిరికిం బాటిన త్రోవ। దక్షిణమున యోలిపుట్టలు సీమా SII VI, 124

ఓవిరము *ōviramu* ఓవిరము (సం ఆహారః క ఓగిర) అన్నము ఆహారము *Food* వంకేశ్వరదేవరకూం బరివార దేవతలకూం మధ్యాహ్నపు మాపటి ఓవిరం బియ్యం ఈ ఓవిరాల పప్పునకుం బెసలు మా ౩ ఈఓవిరాలకు నెయి సోలలు ౩ SII X, 334 (శ 1173)

క

క *ka* ఆత్మనేపదార్థమందు అనుప్రయుక్తమైన కొను ధాతువుకు క్త్వార్థకరూపమైన 'కొని'కి వికల్పముగా వచ్చు ఆదేశము పుచ్చుక= పుచ్చుకొని, వ్రాసుక=వ్రాసుకొని యీ కట్టడన పుచ్చుక కోవిల లెఖ వ్రాసుక మీ పుత్రపౌత్ర పారంపర్యం త్తం అనుభవించి బ్రతుకువాడు NI Udayagiri 22 (శ 1474)

కంచము *kamcamu* భోజనపాత్రము *A plate for taking food* ఈ ధర్మమునకు దప్పిన గంగ్గకట్టు బదివేల గపిలల బొడ్చినవారు పంచమహాపాతకము సేసినవారు తల్లిదండ్రుల దేవిదేవరు కంచ్చాన విషము పెట్టినవారు NI Kanali 48 (శ 1195)

కంచుంబుత్తడిదివియ *kamcumbuttadidiviya* స్త్రీప్రతిమాకారముతోఁ జేయఁబడిన దీపస్తంభము *Lamp stand made of bronze, and in the form of a woman*

కం॥ మిధునము నన్న దరసి
బుధదినమున దివియ గంచుంబుత్తడిచే భూ
దధి గుణ శశికముల ధీ
నిధి నాగయ మాంకు గూర్మనిలయునకొసగె॥

SII V, 1175 (శ 1347)

కంచుఅడ్డెన *kamcuaddena* కంచుతో చేసిన ధూపాత్రి *A large censer made of bronze* మల్లవ్రోలి చిమ్మీశ్వర మహాదేవరకు దానయనాయంక వారు పెట్టిన సొమ్ములు కంచుఅడ్డెన ౧॰ SII X, 451 (శ 1202)

కంచుకంభము *kamcukambhamu* కంచుతో జేయబడిన దీపస్తంభము *A lamp stand made of bronze* (1) బెజవాడ మల్లేశ్వరదేవరకు ఆ నాగనబోయుండు వీరిపెట్టిన కంచుకంబము దీని యెత్తు వ ౧౦౦౦। SII IV, 765 (శ 1189)

కంచుతల్య *kamcutalya* (సం కాంస్యస్థాళి) కంచు = లోహభేదము తల్య (త తళిగె) భోజనపాత్రము *A plate made of dronze* శ్రీ వీరనరసింహ్యదేవర అవసరమున ఆరగించెడి మడపల్లు పది ఈ మడపల్లకుం బెట్టిన కంచుతల్య ౧ ఙ గండకొలవిస్సలు ౨ ట్టి లెక్కం బెట్టిన తల్యలు పది SII V, 1188 (శ 1172) (2) నరసింహ దానులైన నారాయణ సేనాపతులు శ్రీ నరసింహనాథుని నగరి యరిదు ౧౫౦ గండమాడలొక్కి సేసిన దమ్మర్పణలు మూండు నైవేద్యము లారగింపుటకు పెద్దకంచుతల్య ౧ ను ఈ చివ్వలు ౩ ను 'కాంస్యస్థాళీం పఞ్రిం వివిధరసలసద్వ్యఞ్జనైః పంచపాత్రీ స్సన్నైవేద్యత్రయార్ధ్యాం'' SII VI, 904 (శ 1218)

కంచుతుల *kamcutula* కంచుతో జేయబడిన పాత్రవిశేషము. తుల=పాత్రవిశేషము *A kind of vessel made of bronze Tula=a kind of vessel (K)* శ్రీ సువర్ణన వెండితుల కంచుతుల తూకము తిమ్మాజి ప్రతాపరాయనింగారు సింహ్యాద్రినాథునికి సమర్పణగాను ''తిమ్మాజినామవిదితో మహాన్ ప్రతాపరాయో దదౌ రజతకాంస్యతులే ద్విశేభ్యః। SII VI, 1171 (శ 1519)

కంచుదివ్వకంభము *kamcudivyakambhamu* కంచుతో జేయ బడిన దీపస్తంభము *A lamp stand made of bronze* ఇ అఖండానకు కంచుదివ్వకంభం యెత్తు విస్సలు ౬ వ ౫। SII V, 136. (శ 1218)

కంచుదివ్వదండు *kamcudivyadamdu* కంచుతో జేయఁబడిన దీపదండము *The lamp post made of bronze* ఇ దీపం వెలుంగను కంచుదివ్వదండు ౧ వి వ ౧౦ SII. VI, 579 (శ 1330)

కంచుదీపస్తంభము *kamcudipastambhamu* కంచుకంభము *A lomp stand made of bronze* కూనవరాజుంగారు శ్రీ నరసింహ్యనాథుని అనవరతమును వెలుంగుటకు సమర్పించ్చినాండు కంచుదీపస్తంభము హంసనహితముగాను SII VI, 865 (శ 1325)

కంచునంజేసిన ప్రతిమాదీపగంభము *kamcunamjesina pratimādīpagambhamu* కంచుతోచేయఁబడిన ప్రతిమాకారముగల దీపస్తంభము *Lamp stand made of a bronze in the shape of woman holding the lamp* మంచిట్టినరారెనేండు అల్లాడరెడ్డింగారికి సుకృతముగాను భీమయ్యకు అఖండదీపానకు కంచునం జేసిన ప్రతిమాదీపగంభమున్నూ సమర్పణ చేశెను SII IV, 1378 (శ 1339)

కంచుప్రతిమ *kamcupratima* (సం కాంస్య ప్రతికృతి) కంచుతో జేయబడిన స్త్రీ యాకారము గల దీపస్తంభము *Lamp stand made of bronze in the form of woman holding the lamp* శ్రీ రేబి మల్లు శ్రీ నరసింహ్యనాథుని సన్నిధిని అఖండదీపము ఒకటి సమర్పించెను ఇ దీపానకు కంచు ప్రతిమ ఒకటి 'సోయంపాత్రవిధాత్మనః ప్రతికృతిం కాస్యం ప్రదీపోజ్వలాం'' SII VI, 805 (శ 1394).

కంటడము : *kamṭadamu* (క కణ్టక) విఘ్నము చెరుపు *An obstacle, an impediment (K)* ఈ ధర్మ్మర్పునకు నెవ్వరు కంటడ పరచిరి వారు తమ తల్లిదండ్రి కంచాన విషము వెట్టినవారు NI. Ongole. 74

కంటె . *kamṭe* పంచమీవిభక్తిప్రత్యయము *The sign of the ablative case*

అందు గిరీశుకంటె సుభగాగ్రని అక్కర్ణజు కంటె దాని శ్రీ
నందను కంట్టె రూపి సురనాథుని కంట్టె విశానుణ్డాపగా
నంద్దను కంట్టె శౌచి నళినప్రియు కంట్టెం బ్రతాపి దణ్డధి
న్నంద్దను కంట్టె సూన్రి (కు) తుణ్ణునందగు బంగ్గి ధరాతలంబునమ॥

SII, V, 100.

కంఠమాల. *kamthamāla* చక్రాకారమైన కంఠాభరణము *A necklace* శ్రీకృష్ణదేవమహారాయలు సింహ్యాద్రినాథున్ని దర్శించి దేవునికి సమర్పించిన కంఠమాల ౧కి ముత్యాలు ౯౦ SII VI, 694 (శ 1438)

కంఠిక *kamthika* కంఠభూషణము యౌవరాజ్యాభిషేక సూచకము *Necklet or necklace An insignia of an anointment to the position of a yuvaraja (W)* (1) తస్యాగ్రసూను రమ్మరాజ సప్తవర్షాణి॥ తత్సత విజయాదిత్యం కృత కంఠికా పట్టబంధాభిషేకమ్॥ EI V, 16 E (934-945 *AD*) (2) విలసత్కంఠికాద్దామకంఠా SII I, 47

కండము. *kamdamu* కలకండము శర్కరాభేదము *Sugar candy* అముదుపడి పిండివంటలకు పెళలు మినుములు తు ౨ నెఇ అ ౨ కండము పల ౨ ఇంత పట్టున్ను సమర్పణసేసి ఇప్రసాదానకు కొలుపులు ౪౪ కొలవంగలారు, SII VI, 823 (శ 1310)

కండెగోల *kamdegola* ఇదియొక విధమైన కొలతబద్ద నాలుగు హస్తములు పొడవుగల దండము దేవాలయ ప్రాకారములను గ్రామముల త్రోవలను గొలుచుట కుపయోగపడుచుండెను (1) ధనర్గ్రహస్త వింశత్యంగులం, ధనుర్ముష్టి కేశైశ్చతుర్గుణై ర్దండమ్ (2) దండేన గ్రామాదీనాం విన్యాసం కారయేత్ గార్హపత్య మష్టశతాంగులంధనః ప్రథిప్రాకారమానం (వైఖానసాగమము) *A stick or staff of a length equal to four hastas, used generally for measuring walls surrounding temple etc* యీ కండెగోలకు గంధం మల్లు కర్త దాజారామపురాధిప భీమేశ్వర నగర సర్వకృత్యానాం। జయతిధనుగ్రహదండః ప్రోలయ తిమ్మక్షితీంద్ర దత్తోయం SII IV, 1345

కంద. *kamda* సూరణము ఒక జాతి కూరదుంప ఉభయనానాదేశినిచ్చిన ఆయాలు కంద అందు పెండలము నందు మాడను రెండు వీసాలు, SII. VII. 734 (1228 *A D*)

కందర్పాహము. *kamdarpāhamu* కందర్పతిథి త్రయోదశి త్రయోదశితిథికి మన్మథు డధిదేవత *The astrological lord of the thirteenth lunar day is cupid* శాకాబ్దే వ్యోమ రామ జ్వలన శశిగుణే శ్రావణే శుక్లపక్షే కందర్పాహే। NI Kamdukur, 19 (శ 1330)

కంపనము *kampanamu* రాష్ట్రపరిపాలనా దేశ విభాగము *An administrative division* గండపెండారు గంగయసాహిణి శ్రీ త్రిపురాంతకము మూలస్థానదేవర అంగరంగభోగాలకు గణపతిదేవ రాజులకు తనకు ధర్మువుగాను దువలి కంపనము బోయలపల్లిని రెడ్ల పల్లిపొలమూను చతుస్సీమమూను ధారాపూర్వకం సేసి ఇచ్చెను SII X, 332 (శ 1172)

కంబము *kambamu* (సం స్కంభ ప్రా కంభో, క కమ్బ, త కంబ) స్తంభము *A pillar* బుద్దన పెట్లూరం దనకట్టిన చెఱువు కావూరి శ్రీ త్రిపురాంతకేశ్వరదేవరకు హవిబలి అర్చనలకు నాచంద్రాకర్క స్థాయిగా నిచ్చి కంబము నిలిపె SII X. 129 (శ 1075)

కంస్యతాళము *kamsyatālamu* కంచుతోఁజేయబడిన తాళవుచిప్ప *A cymbal made of bronze* వీరనరసింహ దేవరాజుల మహాదేవి గంగాదేవి ఈ భోగపరీక్ష జనార్దన మహాసేనాపతులు భోగానకై గొలిచిడ్రి తూకినమున్ను కంస్యతాళమున్ను వాయించిటి కంచి సుందరా SII VI, 1052 (శ 1272)

కక్కరాలు *kakkarālu* భక్ష్యవిశేషము *A kind of eatable* కృష్ణదేవమహారాయలు — సింహ్యాగిరి అప్పనికి నడచే భోగవిహాణం। నైవేద్యానకు కక్కరాలు ౪ SII VI, 695 (శ 1441)

కటకరాజు *katakarāju* రాజశిబిరపర్యవేక్షకుడు *The superintendent of royal camp* ఆజ్ఞప్తిః కటకరాజః, పోతనభట్టకావ్యం, తొన్నాచార్యుర్ లిఖితమ్ I A XII, P 91-95

కటకేశుడు. *katakēśudu* కటకరాజు *The superintendent of royal camp* ఆజ్ఞప్తిః కటకేశో I A XIV, 55 (శ 944)

కట్ట *kaṭṭa* చెఱువుగట్టు తీరము *The embankment* గ్రామసీమలు — (1) పూర్వతః త్రుందుది పడువ తూర్పున కట్టయు కూచినాయకు చెఱువు పడుమటికట్టయూ ఆ సా వ వ 24 సం 1 (2) అస్యావధయః। పూర్వతః కొత నడిపియ చెఱువు పడుమటికట్ట॥ EI VI, 36

కట్ట *kaṭṭa* అడ్డకట్ట సేతువు గ్రామనామాంతరముల ప్రయుక్తము *A bund, suffix to the names of the villages* ఆగ్నేయతః యప్పికట్ట మటిపూండ్డి పొలమేర ముయ్యలికుట్టు పుట్టయ. సీమా। SII VI, 124 (శ 1094)

కట్టడ *kaṭṭada* (క కట్టళె కట్టళై) నియమము ఏర్పాటు దేవకార్యనిమిత్తమునకై యొనర్చు నిబంధనము *(1) An order, rule, a regulation (K) (2) The term as applied to temple endowment signifies a special endowment for specific service or religious charity in the temple (w)* (1) సింహ్యగిరి అప్పనికి నడచే భోగవిహాణంకటడు (శ్రీకృష్ణదేవమహారాయలు) SII VI, 695 (శ 1441) (2) యీ కోవిల స్థలకరణికం నయనారు తిరువెంగళయ్యంగారి పుత్రపౌత్రపర్యంతం లెఖ్ఖవ్రాయను గట్టడ చేశిన్ని SII IV, 280 (శ 1478)

కట్టనుంగు : *kaṭṭanumgu* కట్టు+అనుంగు మిక్కిలియిష్టుఁడు ఎన్నికయైన స్నేహితుఁడు కట్టు=గొప్ప *Great (K)* అనుంగు=ఆప్తుడు సహకారి *A companion, follower (K) A close friend, follower, or companion* (1) "అనహాయసాహస రస ప్రియు మణ్డమహీతలేశు కట్టనుంగు సుదగ్రశౌర్యు సుభటాగ్రణి ప్రోలమపుత్రసూరణిని" SII VI, 117 (2) దివ్యమగు నఖణ్డ దీపంబు పెట్టి జుట్టేకు కట్టానుంగ్గు సాసనికుండు ధీయుతుండ్డు గాసినాయకు కూరిమితమ్ముండు SII V, 1075

కట్టమేరలు *kattamēralu* గ్రామసేవకులపై విధింపబడిన చెల్లింపులు *Rents or fees fixed and paid by village servants* శ్రీమన్ మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీ సదాశివరాయ మహారాజులు పృథ్విసామ్రాజ్యం సేయంగాను శ్రీమన్ మహామండలేశ్వర రామరాజు రామయ్యదేవ మహారాజులకు పూడిగం సేసి మంగ్గళ తింమ్మోజు కొండ్డోజుగారు రాయలకు మనవి విన్నపం సేసుకొని రాయరాజ్యాన నెల్లాను మంగళవార్కి కట్టమేరలా, కోరుపంన్ను, కానికె, ఖడాయం వెట్టి, అటి పంన్ను లేకుండాను రాయశాసనం పుచ్చుకొని NI Kanigiri 20 (శ 1476)

కట్టు *kattu* వ్యవస్థాపనము అంతర్భాగము *Regulation, forming part of* తాలాడునాండు కట్టున కలువచేలు ద్రావిడకుల జీల మంగల గోత్రజుండైన సూరాండి నాయకు కొడుకు మాంకినాయకుడు SII VI, 957 (శ 1219)

కట్టు *kattu* గట్టు, తీరము *Embankment boundary* పశ్చిమతః గోజావ నామ తటాకం పునః నాగువుల చెఱువుకట్టు కందికట్టు కడ కట్టు ఉత్తరతః ఆవకట్టు - (మొదటి తూర్పు చాళుక్య జయసింహుని శాసనము) EI XXXI, 20 (659 *AD*)

కట్టు *kattu* బంధనము నియమము *Rule or regulation* చెల్వయ భీమీస్వరమహాదేవర గుడిమీన్ది రెణ్డు ధ్వజములు యాచంద్రార్క్కముకట్టున వెట్టియు వెల్లవుట్టము యఱువెలల యకిృపోరి నరియించువరు SII IV, 1014 (శ 960)

కట్టు *kattu* చెల్లింపు నిక్షేపము *Payment deposit* ఈ బ్రిందావనము చేరడి ఈద్దఱు శ్రీవైష్ణవులకున్ను ప్రసాదముకూడు తూములు ౨ చెలెడి అటుగాను శ్రీభండారమునకు తొమ్మిది మాడలు కట్టు పెట్టి వడసినారు SII V, 1193 (శ 1258)

కట్టుక *kattuka* కట్టుకొని,పరిపాలనాధికారము గలిగి *With powers of administration* శ్రీవీర తిరుమలదేవ మహారాయల నవరము చిన్నప్పనాయనింగారు పెనుగొండ పట్టణం కట్టుక యేలుచున్న తిరుమల దేవమహారాయాల ప్రశాపాన SII VII, 563 (శ 1499)

కట్నంగానికలు *katnamgānikalu* కట్నముసు గానికయను కట్న మనఁగా ప్రభువునకు గౌరవార్థము చెల్లించెడు ద్రవ్యము కానికయనఁగా దేవునికి ద్రవ్యరూపముగాగాని, ఫలరూపముగాగాని భక్తితో నిచ్చు వస్తువులు *Presents made to the superiors (or a ruler), a nazar (W) Voluntary offering, commonly in money, gold, fruits Gift to temple (M T L)* శ్రీమన్మహామండలేశ్వర రామ రాజు శ్రీ రంగరాజులుంగారి పుత్రులైన యరదిరుమల రాజయ్యదేవ మహారాజులుంగారు మంగళగిరి శ్రీ నరసింహ్వుల దిగువ తిరువతి స్థలానం గాపురమున్న నానావర్ణాల ప్రజలకుంను కట్నంగానికలు త్రివాచ కంగాను మానితిమి SII IV, 709. (శ 1480)

కడపల *kadapala* చివరిది, కడపటిది *The end* సీమాచిహ్నాని సర్వాణి విలిఖ్యంతే। ఆంధ్రభాషాయా। పశ్చిమానకు ఆవలంక పడుమట గొంగపూండివారి గుట్టలు కడపల। ఈ లంకకె ఉత్తరానను గొంగపూండివారి నేయించిన గుట్టలు కడపల। ఫుత్తరానకు పూరంమ్మ చెఱువు పుత్తరపుగట్టు కడపల। భారతి వృష - కార్తికము

కడములకోట. *kadamulakōta* కడిమిచెట్లకోట (సం కదంబః) కడము=నీపము, కడపచెట్టు కోట=కంచె లేక గుబురు *A clump or hedge of Nauclea cadamba* (1) అంతట పొదమ్రోదుగున్ను మూండుకడములున్ను మన్నవి (2) అంతనుండి ఉత్తరం ముఖమై వచ్చి కడముల కోటం గలసేను ఆ పుంత కడముల కోటనుండి ఉత్తరముఖమై వచ్చి వేమవరవు గ్రామగ్రాన పూర్విప్రాంతం గల సేను। EI XII, 23 (శ 1356)

కడియాలజోడు *kadiyālajōdu* హస్తభూషావిశేషద్వయము కంకణ ద్వయము (క కడగ) *Two bracelets* శ్రీ కృష్ణదేవరాయులు తిరువెంగళనాథదేవున్ని దర్శించి మాణిక్యాలు ౧౦౦ వజ్రాల ౩౨౨ సహితంగాను తూంకాలు ౨౭౫ కి సమర్పించిన వజ్రమాణిక్యాల శిఖరం కడియాలజోడు ౧ న్ని SII IV, 282 (శ 1436)

కడు *kadu* అత్యంతము, మిక్కిలి *Beyond the proper limit, excessive* అనుపమసాహసస్ఫురన నమ్మగమెయిం దలపోయ నాతిం లేక్కొంగని కడువీరులై నెగడుకున్నల బొంద్దల తోడియాడనన్ SII IV, 117 (2) వైశాఖ సితపక్ష వారిజోదర తిథి గురువాసరమున నగువ్వలంగాంగం గడుభక్తి విషువు సంక్రాంతిం గొట్టించియదొన శంకరునకు భక్త శంకరునకు SII VI, 625 (శ 1080)

కడువ *kaduva* (సం ఘటః ప్రా ఘడో) కుండ *An earthen pot* కడువెలు మూండు చిన్ను (౩) తులసి మాళకు చిన్నలు అఱు చిన్నలు SII VI, 812 (శ 1312)

కడ్డాయము *kaddāyamu* కట్టాయము, అధికమూల్యము పెట్టి విధిగా నొనర్పు క్రయము *Compulsory purchase of goods at high prices (B)* అనపోతారెడ్డి మంత్రి శ్రీ సోమ మంత్రీశ్వరుడు మోటుపల్లిలోని శాసన స్తంభము పరదేసి వ్యవహారులకును అపుత్రికమున్ను కడ్డాయమున్ను మానితిమి SII, X, 556 (శ 1280)

కడ్లాము *kallāmu* కళ్లాము (సం ఖలః ప్రా ఖలో త కళం) ధాన్యము నూర్చెడు చోటు *Threshing floor* ఆసానివారు నరసింగదేవర గుడిముందట నివేశనం బొమ్మెడివారి కడ్లాము ఇంతవట్టు ఇచ్చిరి SII V, 225 (శ 1210)

కణ్చగార్లు *kancagārlu* కంచర్లు *Braziers* కణ్చగార్లు కొట్టిరి EI. XXX, 14. (699 700 *AD*)

కణ్ఠియ. *kanthiya* (సం కంఠికా) కంఠాలంకార విశేషము *A necklace* రణమర్దక శ్రీ మదన భుజవీర్యబలపరాక్రమంబున నైచ్చి కణ్ఠియం గట్టి పట్టంబెత్తి ఖడ్గసహాయుడై నేలయెల్లం గావంబూని తె శా ఇ శా 12

కత్తు. *kattu* (ఉ ఖత్,హిం ఖత్) ఉత్తరము *A note, a letter* మల్కిబొడయులుంగారు అంద్ది శాత సుంఖం మాని రాణేదార్ల పేరను

కంఠం వేయించుమని కురుచకత్తు వ్వంప్ప నవధరించ్చను SII X, 745 (శ 1452)

కడుపు *kadupu* (క కడుపు త కడుప్పు) గోగణము గొఱ్ఱెల మంద *A herd of cattle, a flock of sheep* (1) మాడను వీసాము ధారవోసి దివ్వెకడుపుల పేరను బయ్యరాజు మరెబోయండు కడుపు దవనాయుండు పెట్టిన దివ్వెకడుపులు బూమాం ప్రోలెబోయుని కడుపు ఒకటి ముస్సెనబోయుని కడుపు ఒకటి SII X, 527 (శ 1241) (2) యీ యావుల కోడెలను అంబోతులం తెళిడి పెయ్యలను కడుపునం గూచ్చిఁది SII IV, 659 (శ 1407)

కనకదండవెంజామర *kanakadamdavemjāmara* కనకదండము = బంగారుకామ వెంజామర = వింజామరము తెల్లనిచామరము *A chowry with golden staff* శ్రీ భీమేశ్వరమహాదేవరకు యిందుల కొణ్ణిక మున్నూంటి సానిసంకరమ కూంతురి సంకరను పెట్టిన కనకదణ్డ వెంజామర SII IV, 1372 (శ 1191)

కనకదండె *kanakadamde* బంగారుదండము *A golden staff*

కనకధ్వజము. *kanakadhvajamu* బంగారు టెక్కెము *A golden banner* రామభూపాలునకు కూమ్మి పుత్రియైన పోతమ శ్రీ త్రిపురాంతకదేవర కనకధ్వజంబు SII X, 550 (శ 1264)

కనకమయకళశము *kanakamayakalaśamu* బంగారుతో చేయబడిన కలశము *A golden vase* అమునాస్థాపి శ్రీపతి దివ్య విమానాగ్ర కనకమయ కళశమ్ TDI VI, 135

కనకవలయము *kanaka valayamu* ఆభరణ విశేషము బంగారు కడియము హస్తభూషావిశేషము పాదభూషావిశేషము *A bracelet or armlet made of gold* దాక్షారామ భీమేశ్వర మహాదేవరకు శ్రీ కులోత్తుంగ చోడ గొంకరాజుల పెట్టిన కనకవలయ ఒ ణ్డి గద్య ౮౦౦ SII IV, 1142 (శ 1064)

కనకవృషము *kanakavrısamu* బంగారముతోఁజేసిన నంది *A bull made of gold* శ్రీ భీమేశ్వరమహాదేవరకు కాటమనాయకుణ్డు కనకవృషమును కొమ్మున నాగనిచ్చి "హరప్రియ వృషభవాహాయం నాగమేకమ్ ప్రదాయ" SII IV, 1031 (శ 1062)

కనకాభిషేకము *kanakābhısekamu* స్వర్ణస్నానము బంగారు నాణెములతో దేవునికిగాని ప్రఖ్యాతపురుషునికిగాని చేయు పూజా స్నానము ఇచ్చట కృష్ణదేవరాయలు శ్రీ వెంకటేశ్వరస్వామికి చేసిన కనకాభిషేకము సూచితము *Worship of a deity or honouring a distinguished personage by pouring coins of gold on his head* శ్రీ వీరప్రతాప శ్రీ వీరకృష్ణదేవరాయలు ప్రతాపరుద్రగజపతి మీందను దండు విచ్చేశి శ్రీ ప్రతాపరుద్ర గజపతిని కొండవీటి దనకాను విరుగంబొడిచిన ఉదయగిరి దుర్గముంన్ను కైకొని విజయనగరం రాజధానికి విచ్చేస్తున్ను తిరుమలమీందికి విచ్చేశి తిరువేంగళనాథుని దశించి తిరువెంగళనాథదేవునికి కనకాభిషేకం చేశిన రొఖవరహాలు గ 30,000 ఇదే అక్షరాలాను ముప్పై వేలు SII IV, 282. (శ 1436)

కనగడంపత్తిదీపము *kanagadamvattıdīpamu* బంగారుపూతగల అఖండవర్తి దీపస్తంభము *A perpetual lamp stand with gold plating* అనంతీశ్వరమహాదేవరకు నిండలి సాని కొడుక్కబమ్మన తమతంఢ్రి మావిసెట్టికి, తల్లి కోనసానికి ధర్మువు కనగడంవత్తిదీపము SII. X, 5 (శ 1087)

కనరివీసాలు *kanarıvısālu* నాణెవిశేషము *A kind of coin* నానాదేశినగరం సంఘానను పొత్తపినాడు అంతట్టూను త్రిపురాంతకం పేంట నమ్మిన నరకునకు మాడకు రెండేశి కనరివీసాలలెక్కను మగమ ఇచ్చిరి SII X, 429 (శ 1192)

కన్నడరాజులు *kannadarājulu* కన్నడదేశపురాజులు. *The rulers of the kannada country* వొడ్డిరాజు కన్నడ హిందూరాజులు దప్పిరా యింద్రకీలాద్రి పుణ్యక్షేత్ర క్రిష్ణవేణ్యాతీరమంద్దు గోవు బ్రాహ్మణి జంప్పిన దోషానం బోవువారు SII X 745 (శ 1452)

కన్నీరు మున్నీరు. *kannīrumunnīru* కంటినీటి సముద్రము *The ocean of tears* రాజేంద్ర విను తొల్లి రాజలాంచ్చనంతొ వేలసంఖ్యలు దైత్యవిభులుం దన్ను ఆక్రమించ్చిన భూమిభారమానం జాలక గోరూపుయై బ్రహ్మ జేరంబోయి కన్నీరుమున్నీరురోదనం శాయ కరుణతో భావించి। NI Kandukur, 26 (శ 1170)

కన్మరి *kanmarı* కమ్మరి ఇనుపపనివాఁడు ఈ శాసనములో కమ్మరలపై విధింపబడిన పన్ను సూచితము *A blacksmith In the inscription, the tax on blacksmiths is indicated* ఇతికర నిశ్చయమకరో దాచంద్రాక్కౌం పరాంతకో నృపతిః। కన్మరి పేరు ౧ ణ్టికి చి ౮ SII IV, 1384

కన్యకావాదము · *kanyakā vādamu* యువతీవశీకరణ తంత్రవిశేషము *Science of love of maidens* పదాంజన ఖడ్గయోగఘుటికా కంన్యకావాద మంత్రవాద ధాత్రువాద ధూమ్రవాద గారుడవాద రసవాద వాదిగళని NI Udayagiri, 14 (శ 1168)

కన్యమాసము . *kanya māsamu* సూర్యుఁడు కన్యారాశిలో సంచరించుకాలము, *The month (solar) in which the sun moves in the sixth sign Virgo* స్వస్తి శ్రీ శకాబ్దంబులు గు నేణ్టి కన్యమాస సూయ్యగ్రహణ నిమిత్తమున SII X, 693 (శ. 1068)

కన్యసంక్రాంతి *kanyasamkrāmtı* సూర్యుడు కన్యారాశిలో ప్రవేశించు కాలము కన్యాసంక్రమణము *The time in which the sun enters the sign of Virgo* శ్రీ విష్ణువర్ధన మహారాజుల ప్రవర్ధమాన విజయరాజ్య సంవ ౩ అగు నేంటి కన్యసంక్రాంతి నిమిత్తమున స్థానపతులు ·శ్రీ భీమేశ్వర మహాదేవరకు నిచ్చిన అఖండవర్తిలోహదివియ SII IV, 1013 (శ 986)

కన్యాదానము *kanyā dānamu* కన్య నొకవరుని కిచ్చి వివాహము గావించుట షోడశమహాదానములలో నొకటి *Giving a girl in marriage without taking any money One of the sixteen*

great gifts ఆదిం జెప్పంగంబడ్డ ధమ్మ్మఁవులు ధమ్మ్మఁరంభుణే చ్రేసె విద్యాదానంబు హిరణ్యదానమును భూదానంబు గోదాన కన్యాదానం బూలు నాంగ్గంబూని మహిలోనను పుట్టపుంబట్ట నుత్పాదించె న్మటి తమ్మ్మ భోము ద్భోగి సత్రంబులు ప్రపలు చెక్కలును SII VI, 100

కపచెట్టు *kapacettu* వృక్షవిశేషము *A kind of tree* అంతట వేమవరపుపొలములోను పుంత దగ్గఱను ఒక కపచెట్టు ఉన్నది EI XIII 23 (శ 1856)

కపిగోత్రుడు *kapigōtrudu* కపిఋషిగోత్రుడు *A person who belongs to the lineage of sage Kapi* (1) కపిగోత్రే సూర్య్యఁదేవ భట్టోపాధ్యాయో పురాణ పారకాః SII V, 1233 (2) (చోడభక్తిరాజు పెంటపాడుశాసనము) వరదయగణవయ ఛామన ఘట శాస్త్యభిరామ్ర్రయో యజుర్వేదీ। మౌద్గల్య పూతిమాష కపిగోత్రాశ్చార్థ భాగినః క్రమశః EI XXXII, 43 (శ 1265)

కపిలబావి *kapila bāvi* (త కపిలై) కపిలెనూయి మోటగలనూయి *Well with a water lift or wheel* మదనూరిడ చెరువ్సీమ పొలం వివరము తూర్పుఁం బడమురలకు పోతుగట్టు అందుకు తూర్పుఁకపిల బావి తూర్పుఁనం బెలిగుంట NI Ongole 71 (శ 1421)

కపురాలు *kapurālu* గర్భగుడి కప్పుపై నున్న రాళ్లదూలములు *The stone beams covering the sanctum* మహాదేవిచెలఁ శ్రీ చెన్నకేశవదేవర నగరి గర్భగ్రుహ మందుల దూలం విఱిగివడితేని క్రొత్తపెటించిన దూలపువకెను కపురాలున్ను దారశాఖలున్ను గండెవట్ల తలుపులున్ను పేరూరి ముక్తిరాజుంగారు తమతండ్రి అప్పలురాజుంగారి కిన్ని తమతల్లి పోసాన్నింగారికిన్ని తమతోపుట్టి అన్న పెద్దిరాజుంగారి కిన్ని పుణ్యంగాను చేయించిన వరువుంబని SII X, 569 (శ 1816)

కప్పడము *kappadamu* (క కప్పడ సం కర్పటి) సన్యాసుల శాటి *Cloth worn by mendicants* శ్రీ భీమేశ్వర మహాదేవరకుం దిరివీథిం బనియతవస్సులు వదుణ్ణికు నిరుపూట నకుం గప్పడమునకుం నిత్యనిబన్ధము SII IV, 1048

కమతము *kamatamu* (క కమత త కమత్తోళిల్) సాగుబడి సేద్యము భూస్వామి (జమిందారు, జాగీరుదారు, ఈనాందారు) తన స్వంత పరికరములతో కూలివాండ్ర సహాయమున నొనర్చు వ్యవసాయము *The land which a zamindar, Jagirdar, or Inamdar keeps in his own hands, cultivated by labourers, in distinction to that, which he lets out in farm (w) The cultivation which owner carries on with his own stock, but by the labour of another who is paid for his work (k)* కోటినే చినతింమానాయనింగారు ఇచ్చిన చెరువు ధర్మశాసనం వుదయగిరి శీమలోని విడవలూరి గ్రామానను పండిన నానాధాన్యాలకు నగరికమతాల ములువు లును భటవృత్తిమాన్యాలును సహా వి త్తినపుటికల పుట్టికి కుంచడు మేర సాగింస్తిమి NI Nellore, (124) (శ 1504)

కమలనేత్రి *kamalanētri* కమలనేత్ర యనుటకు మారుగా కమలనేత్రి యను ప్రయోగము కమలమువంటి నేత్రములుగలది శ్రీ వెణ్ణిమణ్ణతోని ఖణ్డిత ద్యుతిదీపు మమర నిచ్చె విమలకమలనేత్రి SII IV, 1007 (శ 987)

కమ్మకులోద్భవుడు *kammakulōdbhavudu* కరణకమ్మ కులమున జన్మించిన బ్రాహ్మణుడు *Person who is born in karana kamma brahmin family* రాజితకీర్తులఁలట్టి యకరంబునం గమ్మకులోద్భవులు భరద్వాజ మునీంద్రగోత్రజులు వలుపురు SII VI, 235

కమ్మకోమటి *kammakōmati* కమ్మనాటికోమటి *A vaisya belonging to kammanadu* (1) విశాఖపట్టనమున కమ్మకోమటి మేడిస్సెట్టి కొడుకు పాపయ శ్రీ భీమేశ్వర మహాదేవరకుం బెట్టిన అఖణ్డ వత్తిఁ లోహదివియ ౧ SII IV, 1012 (శ 990) (2) జననాథ పురమున కమ్మకోమటి మేడిసెట్టికొడుకు కొమ్మిసెట్టి శ్రీ భీమేశ్వర మహాదేవరకుం బెట్టిన అఖణ్డవత్తిఁ లోహదణ్డుదివియ ౧ SII IV, 1091 (శ 1072)

కమ్మద్విజుడు *kammadvijudu* కరణకమ్మ బ్రాహ్మణుడు *Brahmin belonging to karana kamma family* శ్రీ మత్యంద్రమహీతలే స్తి నగరం తే నాంజనా సూనునా దత్తం వానర సైజ్ఞివం ప్రకటితం కమ్మ ద్విజేభ్య స్సిరం॥ SII IV 664 (శ 1060)

కమ్మరుడు *kammarudu* కమ్మనాటివాడు కమ్మాన్వయుడు *Person born in kammanādu* బెజవాడ కమ్మరుడై తమకొడ్క సెట్టి ప్రోలిసెట్టి "కమ్మాన్వయానన్ద శ్రీ ప్రోలిసెట్టిగ్నుణి" SII IV, 1279 (శ 1128)

కమ్మరేనుపండ్లు *kammarēnupamdlu* కమ్మరేగుపండ్లు ఒదరి విశేషము (సూ ని) ఒక ఫలవిశేషము *A kind of fruit* కూరకాయ శేహారు తెల్లాను ఇచ్చిన ఆయాలు కూరకాయ భండ్లయందు కంమ రెనుపండ్లు భండిన పాదిక SII VII, 734 (1228 *AD*)

కమ్మవైశ్యుడు. *kammavaisyudu* కమ్మనాటి కోమటి *Vaisya belonging to kammanadu* (1) ప్రేంపల్లిభావనారాయణదేవరకు కమ్మవైశ్యులలోం గనువృత్తి నకరపురుముండైన నగరీశ్వర తమ్మి సెట్టియైన బ్రమ్మిసెట్టికిం జక్కమనాయకుఱాలికి నుపుత్రుండైన కన్ని సెట్టి SII IV, 136 (శ 1071)

(2) వరగం గమ్మవైశ్యనిధి భట్టిపురేశుండు ప్రోలిసెట్టి కం బురుహదళాక్షి ప్రోలమ సుపుత్రుండు యాయ్తమసెట్టి పెట్టె శ్రీ నరసిపురంబు క్రిష్ణునకు సంధ్యదీపము శాశ్వతంబుగాం బురకరకైరవా ప్త శశిభూరి శకర్వులులుర్వీఁ పర్వఁంగాను।

SII V, 179 (శ 1158)

కమ్మాసారి *kammāsāri* కమ్మరవాడు. లోహకారుడు. ఈ శాసనములో కమ్మరవాండ్రపై విధించిన పన్ను సూచింపబడినది *Blacksmith In the inscription, the tax levied on blacksmiths*

is indicated ఇతి కరనిశ్చయ మకరో దాచంద్రాక్కర్ణం పరాంత కో నృపతః। కమ్మాసారి పేరు ౧ ణ్టకి చి ౮ SII IV, 1384

కమ్మి *kammi* వెదురు లోనగువాని కమ్మి (క ర) కడ్డి (సూ ని) కొలమానము *A bamboo pole A measure, a line* పొలం కొల నిన్నర్ణయం యీ పిడి మూరకమ్మిని వగ్గం ౧కి ముప్పయి యెనిమిదింటి లెఖను గ్రామాలు ౧౬ టి కిన్ని SII X, 748 (శ 1499)

కయిలుపాటు *kayilupāṭu* కయలు, కైలు + పాటు, కయలు, కైలు పండినధాన్యపు కొలత (క ర) పాటు=పద్ధతి కర్షకుడును,ప్రభుత్వమును,పంటధాన్యమును పంచుకొనుటకు బూర్వముగల ధాన్యరాశి పరిమాణము *The actual measurement of the crop after it is threshed and before its division between the cultivator and the tenant* మందపాటి కుమార రామభద్రరాజుగారు వ్రాయించ్చిన భూదానధర్మశాసన పత్రిక క్రమమెట్లన్నను మాకు మన్నెకావలి సరిదేశముఖ మిరాసీల్కుంన్ను యిజారాకుంన్నును నడుస్తూవుంన్న చీమకుర్తి సముతులో కొప్పోలు పొలానీ మీకు కయిలు పాటునకు ౨ రెండ్లు కుచ్చళ్లపొలిం సర్వమాన్యం NI Ongole 102 (శ 1684)

కయ్య *kayya* వరిభూమి *A rice field* మాకు గురాలమద్గు గ్రామం అమరంకు యిచ్చిరి గన్కు నీలావరు వెంకటస్వామినిన్ని సంజీవరాయల దేవుళంను యుద్ధరిస్తివి గన్కును నారెండు దోవఉత్తరం తూప్పర్ణ భాగాన కైఇ ఇచ్చినా రతండు NI Podili, 18 (శ 1291)

కర *kara* (క కరె, తు కఱ) గట్టు *Bank* విక్రమేంద్రభట్టారక వర్మర్ణ చెర్యోర కర తుణ్డినామధేయా గ్రామేయకా యేవం అజ్ఞాపయతి APAS-8 (అరవశతాబ్దము)

కరండవాదకుడు *karamda vādakudu* కరండమును వాయించువాడు కరండము ఆనద్ధవాద్యములు పదునెనిమిదింటిలో నొకటి దానిని వాయించువాడు *A person who plays on karamda, a kind of drum, one of the eighteen kinds of musical instruments* ఏకైకోభజతి మృదంగనాదకో ద్వాత్రిం నన్వ ల రం।ధ పూరకళ్ప్రత్యేకం చరణయుగం తు కాహలాయ ధ్మాతారౌ। జలజ కరండవాద కౌ చ। H A S 13-1

కరడకాండు *karadakāmdu* కరడమును వాయించువాడు జేగంటను ప్రమోగించువాడు *karadi=An oblong drum beatten on both sides (k) A person who beats the said drum* ఈ సాహసముల్లుండు తనసేసినఈధమ్మర్ణవులు మద్యలకాంద్రుడుఆఖువురునుఆవుజకాండు కరడకాండు కహాళకాండు మేలినాయకుంగా పద్రకుపేరు ఒక్కణ్టి నిత్యరెండు కుంచాలు కూడును అర్ధర్ణతమలమును నెలకు అప్పాలు మూండును పండాది జీతకొల్చు నల్వయి రెండు పుట్లు - SII V, 1188. (శ 1172)

కరణకర్మికము · *karanakarmikamu* దేవాలయ కర్మకారులును, లెక్కలనువ్రాయువాడును *The temple servants and the accountant jointly* సూరవరాజు పంప్పున శ్రీ వీరభద్రేశ్వర మహాదేవర స్థానపతులుం బూజారులుం కరణకమ్మిర్ణకంగ్గాను ఇచ్చిన శాసననిబద్ధము SII X, 194 (శ 1098)

కరణము *karanamu* గ్రామలెక్కలు వ్రాయువాడు గ్రామాధికారముఖ్యుఁడు ప్రతినిధి కార్యకర్త *A village accountant, one of the chief officers of village a deputy, an agent* (1) స్వస్తి శ్రీ మన్మహా మండ్డలేశ్వరప్పల మహాదేవికరణము కేతరాజు విజయువాడ మల్లేశ్వర శ్రీ మహాదేవరకు అఖండ్డదీపమునకు నిచ్చిన మోదాలు SII IV, 788 (శ 1168) (2) రామనాథదేవరకు గణపతిదేవ మహారాజులకుం దమ తల్లిదంద్రులకుం ధమ్మర్ణవుగాను గరణము మారయం రావూరి దగ్గుబాటి పొలమరునుం బెట్టిన చేను ౧ ౫ SII X, 303 (శ 1167) (3) శ్రీ సూరేశ్వర దేవర గోపురము కలకోట వెట్టించ్చిన వాండు కారెంపూండి పూర్వర్ణవ్రిత్తికాడు కందప్పర్ణదేవనికొడుకు కరణము అన్నిపెద్ది SII X, 402 (శ 1186) (4) స్వస్తిశ్రీ ప్రతాపరుద్రదేవ మహారాజులకు అఅలూరి కరణాలున్ను రెడ్లున్ను NI Ongole, 8 (శ 1239)

కరణాయము *karanāyamu*, కరణ మనగా పొలము భూమి *A field (k)* ఆయము=పన్ను *Tax or fee levied on fields* శ్రీ మన్మహామండలేశ్వర కొండ పడమటి బుద్ధరాజులు మహాదేవరకు నొంచిన పాటి నుం గరణాయముగా సమస్తాయములు SII X, 227

కరణీకకాణయాచికాపులు *karanīkakāṇayācikāpulu* కరణములును కాణయాచి కాపులును *The accountants and mirasidars* వుదయగిరి దుగర్ణమందును శ్రీ రగునాయకులకు గ్రామాలు చిల్లర నరకులవల్లవచ్చే ఆదాయమున్ను నిత్యమున్ను కోవిలకు నిత్యనైవేద్యాదులు దీపారాధన జఱిగించెడి ఉపహారాలును ఇస్తిమి ఈ కరణీక కాణయాచి కాపులను కట్టడి నెల ౧కి చక్ర గ ౧ వరహాలెఖను నేండు ౧కి చక్ర గ ౫౨ పంద్రెండు వరహాలున్ను దిన్న ౫కి ప్రసాదం పశినాలుగు పండ్లున్ను యీ కట్టడిన పుచ్చుక కోవిలలెఖ వ్రాసుక — మీ పుత్రపౌవిత్ర పారంపర్యంత్తం అనుభవించి బ్రతుకువారు NI Udayagiri, 22 (శ 1474)

కరణీకపుమాన్యము *karanikapumānyamu* గ్రామలెక్కలను వ్రాయుట కిచ్చిన మాన్యము *The rent-free land given for performance of the office of karanam* మచ్చపురం బొల్లికొండ అనుమంత్త పెరుమాళ్ల ప్రతిష్ట శేయించ్చిన మచ్చపురపు కరణం సమర్పిర్ణంస్తిమి మా కరణీకపుమాన్యంలోను పండిన నానాధాన్యాలు పాలినవుట్ల కల్లాను ఖ ౧ కి=ళ్లై సాగింస్తిమి NI Darsi 52 (శ 1519)

కరణీకవర్తన: *karanīkavartana* (1) కరణము భుక్తికై లేక జీతముకై విధింపఁబడిన పన్ను (2) కరణీకపుమాన్యము (1) *A cess levied originally for the support of the District accountant* (2) *Subsistence paid for the profession of karanika* ఇటువంటి యేకలాస ఖానునింగారు ధర్మవరమునంద్దు తన పేర యెకలాస ఖానపురమని పేట గట్టించి యీ పేటకు కొంలు ఇచ్చిన వివరం। కరణీకవతర్ణన ౪౦। SII X, 753 (శ 1522)

కరనము *karanamu* కార్యనిర్వహణము *Execution, agency, instrument (B)* సకలశాస్త్రార్థపారగులయ్న పెదవణ్డరంగులు అయమపెగ్గెర్ణడలుం గరనమ్మున వణ్డరంగును ఈధమ్మర్ణనివ్వర్ణహనోద్యో

గము న (కు) బృహస్పతి సమానుయ్న పెగ్గెడ కాడెయగారి కొడుకు బెజెయరాజు భా విభవ చైత్రము

కరము *karamu* పన్ను భాగధేయము *Tribute, toll, tax, The revenue of the state, settled allowance to village officers and servants (w)* (1) కొట్టువట్టినామ గ్రామస్సర్వకర పరిహారం కృత్వా దత్తః అస్యావధి విధేః IA XX, P 414 (2) తస్మై కోరమియ నామ్నే సువర్ణ భాండాగార శ్రీ కరణ ముఖ్యాయా యొలవట్టి గ్రామస్సర్వ కరపరిహారేణ అగ్రహారీకృత్య IA. XII. 91-95

కరము . *karamu* హస్తము రెండను సంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for numeral two* శాకాబ్దె కర నంద ఖేందు గణితే SII X, 171 (శ 1092)

కరవటము *karavaṭamu* (కం ఖరవాటం) క్రయ విక్రయ స్థానము *Market place*, కొండవీటిసీమలోని సుంకము సాగినచోట నల్లాను మూలవీసాలు కొండవీడు వుండు వసంతగరువులాను ఆరు వంట్యా లాను ఉప్పులాలు కరవటాలాను తిరుమలపర్వతాలు మొదలైన వచ్చి పోయి హేది మా న నిర్ణయము EI VI, 230-239 (శ 1442)

కరవట్నాలు *karavaṭnālu* కరపట్టణములు కర=తీరము (క ర) *Bank or shore* వట్నము=పట్టణము నగరము *Town* సముద్రతీర పట్టణము *A sea coast town*, స్వస్తిశ్రీ మతు అనపోతయరెడింగారు మోటు పల్లికిం గోంపు వచ్చు వ్యవహారులకును వ్యవ హారాలవచ్చే కర వట్నాల ద్వీపాంతరాల వెవహారులకును యిచ్చిన శాసన గంభము SII X, 556 (శ 1280)

కరవాక *karavāka* సముద్రపుగట్టు నోరనుండెడి చెమ్మనేల (క ర) *A back water or marsh near the sea (B)* పాకల బింగిన పల్లె తుమ్మలపెంట నరకారు వుదరగిరి జువ్వలదిన్నె క్రిష్ణాపట్నం గంగ పట్నం నరకారు సర్వేపల్లి యిశికపల్లి గోగులపల్లి అల్లూరు నరకారు కంభం వగైరా కరవాక బందల్లలో (ఉప్పు) వట్టె అంబాడీలు NI C P 4 (శ 1668)

కరవాలభైరవమంటపము . *karavālaBhairavamamṭāpamu* కరవాలభైరవ బిరుదాంకితుడగు చాళుక్యరాజుచే నిర్మింపబడిన మంటపము *A porch constructed by karavalabhairava, A title of an Eastern Chalukya King* డుత్తిక వానికి రవి సోమీ శ్వరదేవర ముందట శ్రీ విజయాదిత్య దేవర యెత్తించి కరవాల భైరవ మంటపము SII X, 11 (శ 1142)

కరికపిలి *karikapili* కపిలగోవు *A black cow* దీన్ని లేదన్న వారు గంగకటిత కరికపిలిం బొడిచిన పాపానం బోఇ పెద్దకొడ కును కపాలానం గుడిచినవారు NI Darsi, 24 (శ 1180)

కరియముదు *kariyamudu* కరి+అముదు కటి *kari* = వచ్చిది గాని వండినదిగాని కూర *Vegetable of any kind, raw or boiled A vegetable offering* (1) మహామండలేశ్వర ఇనుమడి దేవమహా రాజులు చెన్నకేశవ పెరుమాళ్లు తిరుప్రతిష్ట తిరుముట్టము కళాంశ నిర్వాహము శేసి॥ కరియముదునకూను వూవులకును తోటలు ౨॥ NI Kanigiri, 24 (శ 1190) (2) అటిఅముదు SII V, 1249 (శ 1215).

కరియెముదుతళిఘె *kariyemudutalighe* కరియముదు పెట్టు పాత్రము *A plate containing the vegetable offering or curry* మంగళగిరిశ్రీనరసింహ్వులకు తాళ్లపాక చినతిరుమలయ్యగారు సమర్పించ్చి యిచ్చిన క్షేత్రం ఇందుకు వినియోగం॥ శ్రీ వైష్ణ వులు యెనమండ్రకున్ను కలువు చమరు కరియమొదుతళిఘె ఆకులు సహితం సమర్పణ SII IV, 710

కర్కటకసంక్రంతి *karkatakasamkramti* సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించుదినము *The day on which the sun enters the sign of Cancer* శ్రీ మదనన్తదేవ ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్స ౩౩ గు (శాహి కక్కుటక సంక్రాంతి మొదలుగా SII V, 1032 (శ 1048)

కర్ణంవరులు *karnamvarulu* కరణమువరులు కరణమువారు *The village accountant* వెంగనకు క వ రొఖాలు వకెన్ని కనణంవరుల సమతిద యిచిన ధిలు ౬౦౦ SII- X, 781

కర్పూరకాంతులు *karpūrakāmtulu* భక్ష్యవిశేషము *A kind of edible* రాయలసింహాచల శాసనము నైవేద్యానకు కపూర కాంతులు ౮ SII VI, 695 (శ 1441)

కర్పూరము· *karp ramu* ఘనసారము *Camphor* ఉభయ నానా దేశి నిచ్చిన ఆయాలు కప్పూరమునందు వీశెను రెండు సింనాలు SII VII, 734 (1228 *AD*)

కర్పూరవర్తి అఖండదీపము *karpūravarti akhamdadīpamu* నిత్యము కర్పూర ధూపమునకై వినియోగింపబడు దీపము *A lamp cup for lighting camphor for ārati* శ్రీ మన్మహామండ్లేశ్వర కొణ్డపడమటి బుద్ధరాజుల పెట్టిన కపూరవర్తిక యఖణ్డ దీప ౧కి ప్రాదాద్దీపమఖణ్డమూ జ్జ్విత యెశః కపూ్రరవత్తుజ్వలం SII IV, 1050. (శ 1078)

కర్పూరవర్తిఅఖండదీపము *karpūravarti akhamdadīpamu* కర్పూరవర్తిసహితమైన అఖండదీపము దీపదానములలో శ్రేష్ఠము

> తే॥ సల్లకీజాత నిర్యాస మెల్ల దేవ
> తలకు మే లంతకంటెను గుగ్గిలము తెన్స
> యగలు గంధర్వ యక్షోరగాదులకుం బ్రి
> యంబు ధూపదానమునెడ నధిపవర్య

వ ధూపదానంబులయందు నధికతరంబు కర్పూరధూపంబు ఆం మ అను 4 - 12, 18)

శ్రీ మన్మహామండ్లేశ్వర కొణ్డపడుమటి బుద్ధరాజుల పెట్టిన కప్పూర వత్తిక యఖణ్డ దీప ౧ కి ప్రాదా ద్దీప మఖణ్డ మూజ్జ్విత యెశః కప్పూర వత్త్యుజ్వలం। SII IV, 1050 (శ 1078)

కర్పూరవ_ర్తిలోహదణ్డుదివియ *karpūravartilōhadaṇḍudiviya* కర్పూరహారతికై వినియోగింపబడు లోహదండముగల దీపము *A metal lamp cup for lighting camphor for arati* బయ్యపనాయ కుణ్డు శ్రీ భీమేశ్వరమహాదేవరకుం బెట్టినకర్పూర్ఙరవ_ర్తిఱలోహదణ్డు దివియ ౧ ఈ దీపము కర్పూర్ఙరము నిత్యపడి రూ ౧ ణ్డికి SII IV, 1130 (శ 1079)

కర్పూరవిడియము: *karpūraviḍiyamu* కర్పూరము+విడియము కర్పూరద్రవ్యముతోఁ గూడిన తాంబూలము పచ్చకర్పూరాది సుగంధ ద్రవ్యములతో మిశితమైన తాంబూలము *Betel with aneca-nut with its spices like camphor* శ్రీ నరసింహనాథునికి మూపటి ధూపావసరమందు తన ద_త్తమైన పాలారగించిన వెనకను ఒక కప్పురవిడియము ఆరగింపను శ్రీ భండారమందు పద్మనిధి గండమాడలు ౬౦ పెట్టి నిత్యమున్ను విడియము ౧ ఆకు పోంకలు పాదికె_త్తు పచ్చ కప్పుఱరము "తాంబూలించ నివేదితుం స్వవిహితశ్రీరార్పణానంతరం" SII VI, 882 (శ 1287)

కర్మ *karma* కర్మి కొలువుకాడు సేవకుడు దేవాలయ పరిచారకుడు *The servant employed in the temple* అనియంక భీమకోలను ముప్పందుము భూమి యఖండదీపమునకు ఈ ప్రాహినిం గాలముఖమైన కమ్మఱయు నింతుల పంద్రెండ్రి కాంపులునై పెట్టిరి SII X, 702 (శ 1071)

కర్మదాసి *karmadāsi* లోహకారకులమునకు జెందిన సేవకుడు భక్తుడు *A servant or devotee belonging to brazier class* విద్దాచరి తమ్ముణ్డు మల్లాచరి। మట్టిత్రినేత్రుణ్డు ప్రాగ్మరభిరుదగల గ్రహ_స్తంబ భిరుద నిగ్రహ సంగ్రమజాతలటా కమ్మఱదాసి శ్రీమతు మల్లాచారి ప్రశ_స్తి॥ SII V, 64

కర్మి *karmi* కర్మకారి అధికారి *Agent or an official other than a servant employed in a temple* రాజనరయణి విన్నెగ రాడ్వారి దేవదానమైన ప్రోలునాణ్టిలోని పులిగుణ్ట ముట్టుపంగెన పాని ప్రవి_త్తి యెఱియక కూంతుఋ బ్రమ్మకకు శ్రీవైష్ణవులు చనులు నిబకఋనం గమ్మిఱయైన పద్మరసు SII V, 62

కర్మికరణాలు: *karmikaraṇālu* కర్మ లనగా దేవకర్ములు పరిచారకులు కరణాలు=అధికారులు స్థానపతులు *The servants and the officers af the temple* (చూ కరణకర్మికము) శ్రీభీమేశ్వర మహాదేవర కమ్మిఱకరణాలు యీ దీవము ఆచంద్రకర్కఱము నడపంగ్గల వారు SII IV, 1115

కఱచేడలు *karacēḍalu,* భక్ష్యవిశేషము *A kind of eatable* శ్రీ నరసింహనాథుని భండారమందు పూండి కోమటియంగారు తెలిక్కట్టు గండమాడలు ౨౨ పెటి పడశినద్రవ్యము। నిత్యమున్ను ప్రసాదకుంచ్చలు ౪। పెరుపుపట్టువ ౧। అప్పాలు ౨। విడియాలు ౨। కఱచేడలు ౨ SII VI, 833 (శ 1280)

కఱలువారు· *karaluvāru* (క కఱి పచ్చికూర *raw vegetable*) కూరలుతెచ్చిపెట్టువారు (కఱ్యముదునకై) *Persons who bring raw vegetables (form the garden) for the preparation of the vegetable offering (to the deity)* ఇందుకు పురాఇనయు నిచేత తోంటగటు విక్రయముగ విలిచిపెట్టిరి। కఱలువరుకు ౧॥ కుమ్మరులు క ౧ కోనికాంద్రు అ ౧ మాణికాలు మా ౧।।। కఱలవారికి వీరి వసాన పెటిన మా ౪। (SII VI, 729)

కఱిచీడ్లు *karicīḍlu* కఱచేడలు భక్ష్యవిశేషము *A kind of eatable* శ్రీ నరసింహనాథుని భండారమందు ఇరువై గండమాడలు పెటి నిత్యపడి పాల ప్రసాదము తల్యండు పెరుపు రెండు కుంచాలు అప్పాలు రెండు విడియాలు రెండు కఱిచీడ్లు రెండ్లు పడశిరి SII VI 893 (శ 1278)

కఱితి *kariti* కఱిత + ఇ=కఱితి గట్టు *Bank* సీమానిర్ణయము, క్షేత్రసీమాని పూర్వ్వతః ముయ్యాలి కుట్టున శామీ ఆగ్నేయతః గుణ్ట దక్షిణతః గుణ్డేటి అ(య) కఱితి వేములగోను నారితిత (నైఋతః) వెంచ దక్షిణమున పరువులు పశ్చిమతః పటియ కఱితి EI XVIII 226 - 235

కఱ్ఱ (కఱత) *karta kaṛata* తీరము ఒడ్డు *Bank, shore* (1) దీనికి విలంబము పుట్టించిన వాండు గంగక_ఱ్ఱ వేయి గవిలల బొడిచినవాండు। వారణాసి వ్రచ్చినవాండు SII IV, 989 (శ 1085) (2) దీనినెవ్వరేని విఘ్నము చేసినవారు గంగక_ఱ్ఱ వేయిగవిలల వేయి గవిలల దధియించ్చినవాండు SII IV, 930 (శ 1087),

కఱ్యముదులరసవర్గములు *kaṛyamudularasavargamulu* కఱ్యముదునకు గావలసిన రసవర్గములు రసవర్గము లనఁగా కూరవండుటకొఱకు ఉప్పు, మిరియము మొదలైన ద్రవ్యములు *All the condiments required for the preparation of vegetable offering to the deity* ఉపేంద్ర దేవచక్రవ_ర్తుఱల సుపుత్రులైన రాయనారాఈణ చక్రవ_ర్తుఱలు శ్రీ శ్రీరారామ శ్రీ మహాదేవరకు దీపావళీ మహోత్సవాల నివేద్యాలకు పందుమేసి బియమును ఇ నివేద్యాల మీంది కఱ్యముదుల రసవగ్గాఱలకునై క్షేత్రము SII V, 138. (శ 1288)

కఱ్ఱపనివాడు *kaṛṛapanivāḍu* వంటకట్టెలు తెచ్చువాడు *person who fetches fuel for cooking purposes* కులోత్తుంగచోడ శత్రము పడ్డెడి బ్రాహ్మనికిం బ్రాకు ౩ జీవిత చి ౨ కఱ్ఱపనివానికిం బ్రాకు ౩ జీవితమాడ ౧ SII IV, 1015 (శ 1006)

కఱ్ఱిఅముదు . *kaṛṛiamudu* (చూడుడు కరియముదు) *A vegetable offering* పూజార్థఱమై తిరుమజ్జనమునకు చందనము పుష్పాలు ధూపద్రవ్య దీపమునకు మడపడ్లపై కఱ్ఱిఅముదునకు విడ్యాలు రెండు అప్పాలు పదియింటికింగా పండాదికి నాలువుమాడయు పడుచిన్నాలు పాదికయు SII V, 1188 (శ 1172)

కఱ్ఱు . *kaṛṛu* గట్టు *Bank* దీనిఉ_త్తరము వలని కనుమకు ను_త్తరమైన తుమ్మమ్రానున్ను దీనిఉ_త్తరమున కనుమకట్టి గొంకమ్రానున్ను దీని ఉ_త్తరమున వీరదరిపటికఱ్ఱును దీనిక ఉ_త్తరమున ఙెల్లిగడ్డ వీరదరి పటం గూడినచోటును EI V, 10. (శ 1024)

కలకండము : *kalakamdamu* శర్కరాభేదము *Sugar candy* శ్రీ మల్లికార్జునదేవరకు మధ్యాహ్నపు అవసరాలకు కలకండం పోళి పూరీలకు SII X, 503 (శ 1264)

కలకటరు *kalakaṭaru* (ఆంగ్లము) జిల్లా అధికారి *Collector of a District* చూడుడు "అగోష్టు"

కలప · *kalapa* దారుసామగ్రి *Wood for preparation house hold materials like beams, doors etc* దోసపాటి రుద్రయ హరి హరదేవనికి శ్రీ తొండేశ్వర దేవరనగరికి ఆ యూరి దక్షిణపు వలని తన తొంటన ౫ రాట్నము కలప ఆడి ఎడ్ల ౨ సహితముగా నిచ్చె HAS, 19-68 (శ 1176)

కలము· *kalamu* భూమానవిశేషము *A land measure* ఆ గ్రామంలో కనువడి కలానికి కానుగోయి దేశముఖ మర (మేర) ౩ మూడు అడ్డలున్ను. EI. XIV, 26 (శ 1608)

కలము *kalamu* (ఫ కలమ్) పడవ, ఓడ *A boat, ship* కల మున ఆయమనఁగా నెగుమతి దిగుమతి సరకుల దెచ్చు పడవలపై విధించిన పన్ను లేక సుంకము *Tax or fee levied on each boat Customs duties,* దివి గణపతీశ్వర మహాదేవరకు పదినెనిమిది విషయముల ఉభయ నానాదేసియు నంగెగడ్డ నిచ్చిన ఆయము కలమునం బడ్డచిన్నము

కలయంత. *kalayamta* కల+అంత కలంత ఉన్నంత *As long as* దీవియవెట్టెం బద్మావతియును శోణీనళశులు గలయంతకును ముదమున EI IV, (శ 997)

కలయంతకాలము *kalayamtakālamu* కలుగునంతకాలము ఉన్నంత కాలము ఇక్కడ ఆదిత్యచంద్రుల కలయంతకాల మనగా శాశ్వతమని యర్థము *The period of existence of the sun and moon As long as the sun and the moon endure* (1) చన్ద్రాదిత్యల కల యంతకాలము SII VI, 585 (2) ఆదిత్యచంద్రుల కలయన్తకు బొయ్యగలవాణ్డు SII V, 71 (3) దీవియవెట్టెం బద్మావతియును శోణీనళశులు గలయంతకును ముదమున-దీర్ఘాంసిశాసనము IV, 29 (శ 997)

కలశపాణః *kalasapāna* నీళ్లుతెచ్చుట కుపయోగపడెడు రాగికుండ *A water vessel, a vase made of copper* శ్రీ కూర్మనాథు నికి ఉరువులు తంబరువారు (వా) కలశపాణ ఈ కలశపాణ ౧। SII V, 1172 (శ 1215).

కలితనము *kalitanamu* పరాక్రమము *Bravery* సూద్రక పళ్ళ తలతోడి కులముచాడను కలితనముచాడు SII VI, 117 (శ 1040)

కలియుగకాలము. *kaliyugakālamu* కృతాది చతుర్యుగములలో తుదియుగము *The last of the four yugas The age of kali* కేతనామాత్య రత్నమమర లక్ష్మీధరుడైన కేశవున కత్యంత భక్తితో నాచంద్రతారకముగాంగ నిలిపె నఖణ్డదీపంబు గలియుగకాలంబు కలి యంత్త కెల్ల SII V, 648 (శ 1069)

కలియుగము *kaliyugamu* కృత, త్రేత, ద్వాపర, కలియుగములను నాల్గు యుగములలో కడపటిది శాసనకాలమును దెల్పు పద్ధతులలో నొకటి నాల్గులక్షల ముప్పదిరెండువేల మనుష్యసంవత్సరములు గలది క్రీ పూ 3102 సంవత్సరము ఫిబ్రవరి పదమూడవతేదీనుండి ప్రారం భము *The fourth age of the world, consisting of* 4,32,000 *years and commencing from 13th February 3102 BC* శుభ మస్తు కలియుగప్రమాణం నాలుగు లక్షలున్ను ముప్పై రెండువేల యేండ్లు స్వస్తి శ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షాలు వేయింని నమూటడెభై రెండుయేండ్లు అను నేటి సాధారణ నామసంవత్సర మాఘ శుధ పంచమీ సోమవారమునాడు యిభురాహిము శహాశుతుబునములుకు వొడయులుగారిక్కి కోయలకొండ పాళింనిలిపిన శ్యాసన కంభం। HAS 19–32 (శ 1472)

కలియుగాబ్దాలు. *kaliyugābdālu* కలియుగాది సంవత్సరములు *The years from the commencement of kaliyuga* స్వస్తి శ్రీ శాలివాహన శకాబ్దాలు ౧౬౫౦ కలియుగాబ్దాలు ౪౮౩౩ కాంగా అక్షయ సంవత్సర ఆశ్వీజ శు ౨ SII X, 776 (శ 1658)

కలివర్షము· *kalivarsamu* కలియుగసంవత్సము *The year of the kali age* గతేషుకలివర్షేషు। వహ్నినాగాష్టవార్ధిషు। శుభకృత్యం వత్సరాదావూర్జా నాగేశ్వరాలయ॥ నేటికుభకృతు మందు యార్జ గడ్డ కోదండరామన దేశాయిగారు గుడికట్టించిరి SII V, 83. (శ 1704)

కలుకోట· *kalukōta* ఱాతితో నిర్మింపఁబడిన దేవాలయ ప్రాకారము *The wall constructed with stone, around the temple.* (జన్నిగ దేవమహారాజు) శ్రీ సూరేశ్వరదేవర గోపురము కలుకోట పెట్టించిన వాండు కారెంపూడి పూర్వప్రిత్తికాండు కందర్పదేవని కొడుకు కర ణము అన్నిపెద్ది SII X, 402 (శ 1186)

కలుగాడి . *kalugādi* రాతితో నిర్మింపబడిన తొట్టి పశువులు నీరు త్రాగుటకై నీరునింపుటకై యుపయోగింపబడు రాతితొట్టి *A stone trough (or) tub intended to store water for the purposes of drinking water by the Cattle* (1) పోతనబోయుండు ఊరిపడ్మటం జేయించ్చిన ఇట్టికనుయిని కలుగాడిని ఆగాడికి నీల్లెత్తివారికి జీతానకని SII V, 213 (శ 1159) (2) శ్రీ మనుమహామండ లేశ్వర కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజులు దివ్యశ్రీ పాదపద్మా రాధకులైన గజసాహిణి గుండయనాయంకులు రాజ్యంబు సేయు చుండంగాను ప్రప్పిచెల్ల సమస్తప్రజాను సుఖులై యుండగాను ఆగ్రామమునకు కలుగాడి ధర్మమునకు గాడినూంతను త్తివారి జీతమునకు SII X, 488 (శ. 1221)

కలుగుడి *kalugudi* రాతితో నిర్మింపబడిన దేవాలయము *Temple constructed with stone* అబ్బాపండితులు నల్లంగొండ శ్రీ రంగ రాజులకు సమర్పించిన కలుగుడి తిరువళ్లము NI Udayagiri 7

కలుతిరుముట్టము · *kalutirumuṭṭamu* రాతితో నిర్మింపబడిన దేవాలయము *A temple built with stone* అనవేయరెడ్డింగారు ప్రిథివి రాజ్యము సేయుచుండగాను తంగెడ శ్రీ గోపినాథదేవర సంనిధిని మాచెమరెడ్డింగారికిం బుణ్యముగాను అవుభళ్నాధనిదేవు వెంకంగారు కలుతిరుముట్టము గట్టి ఆడుపారలం బన్నిద్దఱాను ప్రతిష్ఠ సేసెను SII X, 557 (శ 1295)

కలుతూము *kalutumu* రాతితో నిర్మింపబడిన తూము *A sluice made of stone* శ్రీ మన్మహామండలేశ్వర కందూరి ఒదయన చోడ మహారాజు రాజ్యానం గొండపల్లి పెద్దచెఱ్వునకుం గలుతూము వెట్టిచ్చి H A S 19 – 18 (శ 1097)

కలుహారగంధి *kaluhāragamdhi* కల్హారగంధి సౌగంధికము వంటి పరిమళముగల శ్రీ మేరు గుణావతారుండగు మేడనికిం గలుహార గన్ధి అంభోరుహనేత్రి అన్వయవిభూషణి నాంరగు మేడమాంబకునుం SII VI, 672 (శ 1061)

కల్పాంతరస్థాయి *kalpāmtarasthāyi* కల్పము=ప్రళయము kalpa=distruction or the end of the world- ప్రళయాంతము వఱకు నిల్చునది *Lasting till the end of the world* శ్రీ మతువేమయరడ్డింగారు తమతమ్ముండు మల్లయరడ్డింగారికి అక్షయ పుణ్యముగాను గుడిమీంది సువన్నకలశాలు కల్పాంతరస్థాయిగాను సమప్పణ చేసెరి SII V 243 (శ 1267).

కల్యాణగోత్రము *kalyānagōtramu* ఒకానొక వైష్ణవ వంశగోత్రము *A vaishnava family deriving from the lineage of the sage Kalyana* వరదళమ్మాళ కల్యాణగోత్ర॥ SII V, 1231

కల్యాణవేది *kalyānavēdi* కళ్యాణమండపము *The porch marriage festival of the deity* రెంటూరి చిట్టమరునుంగారు కాకాండిని అంగడి వీరేశ్వరునింన్ని భద్రకాళింన్ని। విషభేశ్వర నింని చేయించ్చి పతిష్ఠలు చేసి। గర్భగృహం। అంతరాళకం। శిఖరం। మండపం। ప్రకారం। గోపురాలు। కళ్యాణవేది మొదలైనవి కట్టించ్చి SII IV, 702 (శ 1440)

కల్యాణోత్సవము *kalyānōtsavamu* దేవుని వివాహోత్సవము *The marriage festival (of the deity)* శ్రీ భీమేశ్వర మహాదేవర కల్యాణోత్సవ నిమిత్తమున శ్రీమన్మహామణ్డలేశ్వర భీమగొట్టము బయ్యరాజుల ద్వితీయ లక్ష్మిసమానమైన లక్ష్మిమహాదేవులు SII IV, 1209 (శ 1079)

కల్లు *kallu* ఱాయి గ్రామనామాంత్య పదము *Stone A suffix to place-names* శ్రీ త్రిపురాంతక శ్రీ మహాదేవర అంగరంగ భోగములకు దంన్నాలకోట స్థళములోని నమిలికల్లు అనియెడి గ్రామము SII X, 553 (శ 1275)

కల్లుమఠము *kallumaṭhamu* శ్రీశైలక్షేత్రము నందలి సుప్రసిద్ధ శైవమఠము *A saiva monastery in the sacred shrine of the Srisaila* కాకతీయ్య ప్రతాపరుద్రదేవ మహారాజులు రాజ్యము సేయుచుండగాను శ్రీ మనుమహాప్రధాని వేపేటికామయ్యంగారు శ్రీ పర్వతము శ్రీ మల్లికార్జునదేవర మధ్యాన్న అవసరాలకు కల్లుమఠమువారికి కంన్నాటిలోని చిలుకల గుడిపాడును రేగడు ఖ ౧౦ న్ని ఇస్తిమి SII X, 503 (శ 1234)

కళపాత్ర *kalapātra* పాత్రవిశేషము *A kind of plate* శ్రీ నరహరి తీర్థ శ్రీపాదాలు శ్రీ కూమ్మనాథుని సన్నిధిని ఈ కళశ పాణ ౧ ముత ౧ కళపాత్ర ౧ గా ఉరువులు పెట్టిరి SII V, 1172 (శ 1215)

కళసనిర్వాణము *kalasanirvānamu* దేవాలయ శిఖరాగ్రముపైన లోహముతో చేయబడిన కళసాకారముగల అలంకరణమును ప్రతిష్ఠించుట *Placing of an ornamental piece of brass etc, on the spine of a temple the placing of a gilt ornament in the form of a vase on the pinnacle of a pagoda* భీమజీయన దన చేతిదనమున కళశ నిర్వాణముగాం జేయించిన ఈత్రికూటము H A S 13 – 49 (శ 1138)

కళింగపరీక్ష *kalimgapariksa* కళింగనగరపాలకుడు (సం కళింగ నగరాధ్యక్ష - సంస్కృతభాగము) *The commissioner or superintendent of the town of Kalinga* (1) క॰ ౕ ౕ పురుసోత్తము జయ్యనన్య వెవరణకాలె భోగపరీక్షకన్య నారాయణ సేనావతి రథికారే॥ SII V, 1205 (2) కళింగపరీక్షులు హేమకరాపాత్రుండును రవిదాసపటానాయుండును శ్రీకూర్మనాథదేవరకు ఖండరన కలంపి గ్రామనకు మన్నవిడిచిరి। కళింగనగరాధ్యక్షా హేమన్ధరవీకుళౌ।౨ శ్రీ కూర్మనాథ పరిచారక రక్షణాయ లోకోపకార మిదం పరలోక సాధ్యం। శైలాభిధాన మతిదుష్కరకర్మకాభ్యాం త్యక్తం కళింగనగర ప్రతిపాలకాభ్యాం। SII V, 1198 – 99 (శ 1378)

కళింగభండారము *kalingabhamdāramu* కళింగదేశమునకుం జెందెడి భండారము *The treasury relating to the Kalinga dominion, the contents of which go to the kalinga ruler* ప్రతాపశ్రీపురుషోత్తమ దేవమహారాజులు శ్రీ నరసింహనాథుని నగరియందు ఇం త్తవ్వట్టుకై కళింగభండారాన పెద్దసుంఖానకుం జెల్లిచ్చి సింహాద్రి అటవరాన ఱవు పర్వతభోగసుంఖ్యం యేండాదికిన్ని పనుకాణి టంకాలు ౩౦౦ మున్నూఱు ఇభోగానకు ఇచ్చెను SII VI, 844 (శ 1394)

కళింగరక్షపాలుడు *kalingaraksapāludu* కళింగదేశ రక్షపాలకుడు లేదా కళింగనగరాధ్యక్షుడు కళింగపరీక్ష *The protector of the realm of Kalinga, or the superintendent of the town of Kalinga* శ్రీ వీరాధివీర శ్రీ భానుదేవరు కళింగరక్షపాలకు కొదమ సింహ్యామైన తామరసెఱున పురమజి శ్రీరామ సేనాపతులు SII V, 1183 (శ 1248)

కళింగవ్యాపారి *kalingavyāpāri* కళింగదేశవర్తకుడు *The trader belonging to the kalinga country* కళింగవ్యాపారి కంచి

మహాసేనాపతి తన భార్యార్ధకుం బుణ్యముగా శ్రీ నరసింహ నాథునికినిత్యమున్ను ఒక తిరుమాల చాతను SII VI, 819 (శ 1295)

కళ్యాణమండపము *kalyānamaṇdapamu* దేవుని కళ్యాణోత్సవము లకై నిర్మింపబడిన ప్రత్యేక మండపము *A porch constructed to celebrate the marriage festival of the deity* తస్యోదంచిత పంచ్చధారనగరీ ధమేశ్వర స్యోజితం ప్రత్యబ్దం పరిణేతు రీశితురిదం సంజాతచేతోభువః। కళ్యాణోత్సవమండ్డపం సవిభవం ప్రాకల్పయ వృక్తి మార్గ శ్చాళుక్యాన్వయ విష్ణువర్ధనకులః శ్రీ విశ్వభూమీశ్వరః॥ SII VI, 665

కవదివియకోలలు. *kavadiviyakōlalu* జంట దివిటీలు *Two torches* పీర శ్రీబలి అవసరమునాపట్టను పెటిన ఇనూవ కవదివియకోలలు పదియును తంబ్బముం త్త ఒక్కండు SII V, 1265 (శ 1129)

కవల్య *kavalya* తమలపాకులమోద *A bundle of betel leaves* శ్రీ కూమ్మనాథదేవరు ఆరగించ్చెడి నైవేద్యములు విడియాల పోంకలు మున్నూఱును ఆకులు పదు గట్టుం గవల్యయును కప్పూరము ఎత్తు రెండు పాదికలును SII V, 1275.

కవిరాజ్యగోత్రులు *kavirajyagōtrulu* ఇది యొక బ్రాహ్మణేతర కుల గోత్రము *A lineage of that name relating to the fourth caste* కవిరాజ్యగోత్రులైన జగోస్వరమహాసేనపతి సువుత్రుండు అఇన కళింగమాణి శ్రీ విస్వనథజునంగరూ SII V, 1239 (శ 1340),

కవులపసురము *kavulapasuramu* కపిలగోవు *A tawny cow* ఇమార్గము బానరాణ వచ్చినవారము గంగ్గకఱత కవులపసు రము పథియించినవారము SII VI, 200

కవులుమర్యాద *kavulumaryāda* కవులుకట్టుబాటు *The lease agreement* శ్రీ వీర సదాశివమహారాయలు పృథివిసామ్రాజ్యం చేయుచుండ్డంగాను శ్రీరంగరాజులుంగారు తిరుమంగయాళువారికు సమప్పించిన తోంట యీ చతుస్సీమకున్ను లోనైన స్థలం ఘటునరికి వాంగుపూడి పించ్చి చేయించ్చిన కవులు మర్యాదను యేండు ౧ కి ఘంట్టిగ ౧ వరహానీచొవనను శ్రీ విర తేశ్వరులు శ్రీ భాండారానకు ఎమ ప్పించ్చి మాకు (ఠ) పాళికి వచ్చిన ఆదాయము SII IV 279 (శ 1488)

కవుల్లాయము *kavullāyamu* కౌళ్లపై వచ్చు రాబడి *Lease fees* ఇదిగాక వూళ్లోను కవుల్లాయమున్ను బంబెల్ను దేవునికి దీపారాధనకు యిస్తిమి NI, Gudur, 110 (శ 1586)

కశిపుడు *kasipudu* కశ్యపగోత్రుడు *Person belonging to the kasyapagōtra* కోటగణపతిదేవమహారాజులు . తమకు ధమ్మార్ఢంబుగా నిచ్చిన వ్రిత్తులు కశిపులైన కామదేవపెద్ది ౧ తు ౧౦ SII X, 281 (శ 1166) (ఇచ్చట 'కశిపులు' - గౌరవార్థక బహువచనము

కశ్యపగోత్రుడు. *kasyapagōtrudu* కశ్యపముని గోత్రుడు *A person who belongs to the lineage of Kasyapa* శ్రీరామభట్టః మాధవ భట్టః ఇతి కశ్యపగోత్రజాః EI V, 10 (శ 1024)

కశ్యపుడు *kasyapudu* కశ్యపగోత్రుడైన బ్రాహ్మణుడు *Brahmin who belongs to the lineage of sage Kasyapa* కోట గణపతిదేవ మహారాజు తమకుం ధమ్మార్థంబుగా నిచ్చిన వ్రిత్తులు కశ్యపులైన ఎఱపోతపెద్ది ఖ ౧ SII X, 281 (శ 1156)

కసవువాడు *kasavuvādu* పెంటనూడ్చువాడు *Person who sweeps rubbish* దేవరఆలముప్రవన ౽౪ వంటచెఱకులకు న ౪ నంకు వానికి న ౧౪ తోంటవానికి న ౧ కసవువానికి న ౪ గిడవవారికి న ౪ నంకువారికి వరిచేను గు ౺ NI Atmakur, 25 (శ 1207)

కసుబే *kasubē* (ప్ర కసబ్ హిం కసబా) ఒకచిన్న పట్టణము *A small town* తర్వాత కసుబే కాండికొండ్డకాశ్యరతు వనికో బతు SII X, 759 (శ 1585)

కస్తూరి *kastūri* మృగమదము *Musk* ఉభయ నానాదేశి నిచ్చిన ఆయాలు కస్తూరి అందు నూఱు విణాలను రెండు ఎన్నాలు SII VII, 734 (1228 AD)

కహళకాడు *kahalakādu* కాహళియూదువాడు కాహళ కాహళి= బాకా *A horn (k) A person who blows the horn* ఈ సంప్ర దాయమునట్టు వునికి జీతము పండాదికి మంద్యలకాండ్రు ఆఱువురును ఆవుజకాండు కరడకాండు కహళకాండు (కరడకాండు) మేలినాయ కుంగా పదుండ్రకు పేరు ఒక్కణ్ణి నిత్య రెండు కుంచ్చాలు కూడును అర్ధ తమలమును నెలకును అప్పాలు మూండును పండ ది జీతకొల్పు నల్వయి రెండు పుట్లు SII V, 1188 (శ 1172)

కా

కాంగా *kāmgā* (కాన్ + కాన్) కాగా, కావున, అగునట్టి *'Which is'* స్వస్తి శ్రీ శాలివాహన శకాబ్దాలు ౧౬౫౮ కలియుగాబ్దాలు ౪౮౫౭ కాంగా అక్షయ సంవత్సర అశ్విజ శు ౨ SII X, 776 (శ 1658)

కాండ *kāmda* గ్రామనామాంత్యపదము *A suffix to village names* గణపతి నృపతేః కాకతీశస్య రాజ్యే కాకాండాఖ్యే గ్రహరే వ్యతనుత విధివత్ కేశవస్య ప్రతిష్ఠాం దేవో SII X, 309 (శ 1168)

కాండవశాఖ. *kāmdavasākha* శుక్లయజుర్వేదమునకు చెందినశాఖ *The school of white yajurveda* గోపాళ మహాసేనాపతులకొడుకు నరసింహదాసులైన నారాయణ సేనాపతులు కళింగదేశపరీక్షకై వచ్చి శ్రీ సింహగిరియందు కాండవశాఖ తైత్తిరీయశాఖలు చదువించ్చెటి ఘడి కానులైన బ్రాహ్మణుల కిద్దఱకు నిబన్ధాలు మూండును SII VI, 904

కాండు *kāṁḍu* వృత్తికారులకు మతుబర్థమున జేర్చు పదము *A common appellation added to the names of persons who follow certain professions* దేవకి దేవరల వంగపుత్రిత్తులు మద్దెల కాంద్రు ముప్వురు ముండు మఱుతురా మూండుపుట్లు ఆవండికొనికి మఱుతురు భూమి వాసెకానికి మఱుతురు భూమిన్ని యెత్తుకానికి ఆబందుమున్న కొడిలకానికి మత్తురుం బట్టిన్ని తె శా కా శా 40

కాంపపెట్టు *kāmpapettu* రక్షణము కొఱకై ఏర్పాటుచేయు *To make arrangement for protection* అనియంక భీమీశ్వర దేవరకుం దిరువాండి కూంత్తులు రాజరాజదేవర వేలామున నడ్వం గాంపవెట్టి అఖండవత్తిఃదివియ ఆచంద్రాక్కఃము నడవంగలవారు SII V, 1137 (శ 1014)

కాంపు. *kāmpu* వ్యవసాయదారుడు *Cultivator* అనియంక భీమ కోలను ముప్పందుము భూమి అఖండదీపమునకు ఈ(స్రాహినిం గాలముఖ మైన కమ్మఃయు నిందుల పంద్రెణ్టి కాంపులునై పెట్టిరి SII X, 702. (శ 1071)

కాంపు *kāmpu* రక్షకుడు కావలివాడు *Guard, watchman* గొట్యదొన భీమేశ్వరదేవరకు అఖణ్డదీపములు రెణ్టికి నిచ్చిన ఎడ్లు ౧౦౦ వీనిం జేకొని భీమేశ్వరమహాదేవర దీవియ కాంపులైన కేతబోయుణ్డును నల్లబోయుణ్డును రెణ్డఖణ్డదీపములకు నిత్య అడ్డెండు నెయి బోయంగ్గల వారు శాస మం 24 (శ 1070)

కాంస్యతులాభారము *kāmsyatulābhāramu* కంచుతో తులాభారము తూగుట *The rite of weighing against one's person's weight of bronze and distributing it to priests and brahmins* రణితతుల। కాంస్యతులాభారాలు ప్రతాపరాయండు తూగెను॥ తులాప్రదానేన సుపూజయాచ మృష్టాంన్నదానేన సువర్ణదానై। సంరాజితే విఠ్ఠలసేవకోయం ప్రతాపరాయో జగతి ప్రసిద్ధః॥ SII V, 1215 (శ 1519)

కాంస్యపాత్రము· *kāmsyapātramu* కంచుపాత్రము *Bronze vessel* గ్రామం చ సుఖసందోహం నిత్యదీపామృతాయ చ। విమలం కాంస్యపాత్రం చ నైవేద్యాయ దదౌ ప్రభుః॥ NI Ongole, 72 (శ 1368)

కాకితము *kākitamu* (ప కాఘజ్) కాగితము *A paper* ఇటువంటి యెకలాసఖానునిం గారు అద్దంకి సీమలో ధర్మవరమునంద్దు తనపేర యెకలాసఖానపురమని పేట గట్టించి యీ పేటకు కౌంలు ఇచ్చినవివరం। మొదలి పంటికిన్ని రెండో పంటికిన్ని కాకితంలో కౌలుప్రకారమే మూండో పంటనుండి యెల్లకాలానకున్న సలాసు మింద్ద నాల్గోపాలు। SII X, 753 (శ 1522)

కాటుకవట్టు *kāṭukavaṭṭu* ఇదియొక ఒట్టు చచ్చిపోయినవాని కండ్లకు కాటుకపెట్టుట యనునది పాతకములలో నొకటిగా చెప్పబడినది *To apply collyrium* ఈ ధమ్మఃవునకు నెవ్వరేని విఘ్నము దలంచ్చినవారు గంగకఱిత వేయి సేనూఱు గవులం బొడ్చినవారు శ్రీవాణరాసి ప్రచ్చినవారు పెద్దకొడుకు కపాలనమునం గాటుకవట్టినవారు SII X, 173 (శ. 1092)

కాట్యాయనసగోత్రము *kātyāyanasagōtramu* ఒకానొక బ్రాహ్మణ గోత్రము *The lineage of the sage kātyāyana* కాట్యాయనసగోత్రాయ తైత్తరీయ సబ్రహ్మచారి బ్రాహ్మణ నాగశమఃణే (మారరకుల అనంతశక్తివర్మ శాసనము) EI XXVIII, 39

కాట్యాయనసగోత్రుడు *kātyāyanasagōtrudu* కాట్యాయన ఋషి గోత్రమునకు చెందినవాడు *A person who belongs to the lineage fo sage Katyayana* కాట్యాయనసగోత్రాయ తైత్తిరీయ సబ్రహ్మచారి బ్రాహ్మణ నాగశమ్మఃణే దుగ్గఃశమ్మఃణేభ్యో EI XXVIII, 39

కాత్రేనివనము *kātrēnivanamu* స్మశానము *Burial ground* గ్రామసీమలు దక్షిణతః మావుణ్డేటి కాత్రేనివనము ఆ సా ప ప 24 1

కాడారంభము *kādārambhamu* (త కాటారంపం) వర్షాధారముచే నొనర్చు మెట్టదుక్కు మెట్టపంటకై చేయుసేద్యము *Dry land or land which depends entirely upon rain for watering, the cultivation of such land (W) Dry cultivation (B)* శ్రీమన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ అచ్యుతదేవ రాయ మహారాయలు మాకు నాయంకరానకు పాలింస్తేను చెల్లివచ్చె గుత్తిరాజ్యంలోని పెన్నబడి స్థలంలోని తాడిపరపను ఆరామేశ్వర దేవునికి దధ్యంన్న అవసరానకు కాడారంభం వెలిపొలం కొలపాటి చేను ఖ ౪ అక్షరాలాను కోలపాటి నాలుగు పుట్లు వెలిచేను ఇస్తిమి SII IV, 801 (శ 1453)

కాడ్లుగడుగు *kādlugadugu* కాళ్లను నీళ్లతో క్షాళనముచేయు దాన మిచ్చుటకు పూర్వము దాత ప్రతిగ్రహీతకు కాళ్లుగడిగి దానమిచ్చుట ఆచారము *Washing the feet with water The custom of donor washing the feet of the donee before confering the gift* కామ్డూరి గోకణ్ణఃచోడమహారాజులు గామనపెగ్గడయల్లుండు గవలియ భీమనపెగ్గడకుం గుక్కుడము ౩౦ టి బడి మాడుప్పుల ప్రభుత్వ మష్టభోగ తేజసామ్యసహితముగాం గాడ్లుగడిగి ధారాపూర్వఃకము సేసిరి HAS 13 - 32 (శ 1043)

కాణము *kāṇamu* (క కాణాచి త కాణియార్చి) వంశపరంపరాగతమైనభూమిఅనుభవము *A heriditary right, particularly of enjoying a certain office or land (B) Right of possession (k)* స్వస్తి శ్రీమత్ సకలలోకాశ్రయ జయసింఘవల్లభ మహారాజులాకుఃపాఱవడువారంబు ప్లూవిండీశ్వరంబున కశాకండుగు మిచ్చి కుడుచువారు యుల్లకాను ఏవెఱుగువారు విత్తత్తిగాణంబు (న్ద్రొ) గ్లొట్టినం గాణంబు చువ్వటూరు గాణంబు SII VI, 584

కాణయాచిస్వాస్థ్యము *kāṇayācisvāsthyamu* వంశపరంపరాగతమైన హక్కు *A hereditary proprietorship* వీరిండ్లకు ముంద్దర గతి గల్పించవలెను విండ్లకు మాన్యాప్యామ్యాలున్న కాణయాచి స్వాస్త్యం యిప్పించవలెను NI Kandukur - 41 (శ 1606)

కాణి *kāṇi* తమిళదేశము నందలి భూపరిమాణ విశేషము 1 3 యకరములు పై శాల్యముగలభూమి *A land measure common in Tamil nadu An extent of land equal to 1 3 acres* హజరతు అలంగీరుపాఛాం అవరంగజేబు సుచాఖాను బాజరు రజబుఖానుదు ఫౌజదారి చేస్తూ పుతేరి కాపుకరణాలూ తిమ్మాభట్లకు ఫరుమానా పుతేరిలో కొండపొలంకాణి (౧) గుంటలు ౭౦౦ అడ్డు ౨౫లు యిందుకు యెవరు వచయేస్తున్నారో వారికి నరకం SII X, 755

కాణ్వశాఖ *kāṇvaśākha* శుక్లయజుర్వేదులలోని యొక శాఖవారు *A branch of white yajurveda brahmins* కాణ్వశాఖ కౌండిన్య గోత్ర సోమయ ఘటశాని కేతనలింగయ దొమ్మన మల్లియ ఘటశాని నళ్ళ యాజుశ్శాఖః। కాణ్వాధితిసోమయ ఘటశాని అల్లాడివిదపి బుగ్వేదీ EI XXXIII, 43 (శ 1265)

కాత్యాయనసూత్రము *kātyāyanasūtramu* బోధాయనాదినవ కల్పసూత్రములలో నొకటి *One of the nine kalpasutras* (1)శుక్లయజుశాఖ కాత్యాయన సూత్రులైన త్రిపురాంతకి తిమ్మాజి ప్రతాపరాయనింగారు SII VI, 1171 (శ 1519) (2) ఆత్రేయ గోత్రసముద్భవః రామాభిధాన పుణ్యపుత్రః కాత్యాయన సూత్రావలంబకః శ్రీ వరదమదనగోపాల శర్మనామా బ్రాహ్మణః। SII V, 1262 (శ 1785)

కాని *kāni* (సం కాకణి) ఒకచిన్న నాణెము *A kind of small coin* (A) శ్రీ మన్మహామణ్డలేశ్వర త్రిభువనమల్లదేవచోడ మహారాజు భోజనపు మహాజనము నకరము మానకలము నెములము గంచ్చు గద్దె నానం గానియుం గా నిచ్చితిమి SII VI, 637 (శ 1069)

కానిక *kānika* (1) రొక్కరూపమున ప్రతి వెలి(భూపరిమాణము) పై నిచ్చు పన్ను (2) ప్రభువులకుగాని పై అధికారులకుగాని శాబేదారు ఇచ్చు బహుమానము (3) దేవునికి భక్తిపూర్వకముగా నిచ్చు ద్రవ్యము *(1) A tax paid in money on each veli of land* (M E R 1914–15 P 107–108 1917–18 P 165 116)*(2) A present from an inferior to a superior, a donation (w) (3) An offering made in homage to a deity (B)* (1) అంబదేవరాజు శ్రీ త్రిపురాంతక దేవర ఊళ్లను కానిక మొదలుగా సకలమూ మన్నించి ఈ స్థానంవారిం గొలుపు కొనకుండాను ప్రతిపాలించెను SII X, 465 (శ 1212) (2) కాకతియ్య ప్రతాపరుద్రరాజులు రాజ్యము సేయుచు నుండంగాను శ్రీ వాకిటి ఎఱయవెంకంగారు త్రిపురాంతక దేవర ఊళ్ళను కానిక మొదలుగా సకలము మన్నించిరి స్థానము వారిం గొలుపుకొనకుండాను ప్రతిపాలించెను SII X, 509 (శ 1212) (3) శ్రీ చెన్నకేశవదేవ పెరుమాడ్లకు మయిదేవ వెంకంగారి కొడుకు రుద్రదేవునింగారు ఎల్లనాంటికిని కానిక మంనిం స్తిమి SII X, 499. (శ 1288)

కానికదానము *kānikadānamu* (చూడుడు కానిక) దేవునికిచ్చిన కానికదానము *Gift of kānika to the deity* వెలిగోటితిమ్మప్పనాయనింగారు సంగమేశ్వర దేవునికిం సమర్పించి యిచ్చిన ధర్మశాసనం యీ సంగాన నగరికి శెట్టి శేడిగఖడాయం సంగమేశ్వరుని తిర్థం కానిక దానము NI Nellore, 105 (శ 1492)

కానికమాడలు *kānikamāḍalu* కానుకగా నిచ్చిన మాడలు (బంగారునాణెములు) *Gift of gold coins(madalu) as a kanika* కృష్ణదేవరాయలు ఎంహొబ్రదినాథున్ని దర్శించి దేవునికి సమర్పించిన కానికమాడలు గ ౨౦౦౦ SII VI, 694 (శ 1488)

కాను *kānu* హేతువును దెల్పును *On account of* మాల్చిడుగు రట్టగుళ్ల అణతిగాను వసంతీశ్వరంబున కిచ్చినది EI XXVII, 42 (600-700 AD)

కాను *kānu* స్థల నిర్దేశమును సూచించును *At the place of* పుణ్యకుమారున్ను గణ్యమానును ఉత్తమోత్తమున్ణయిన వాన్ను చిర్వలి యపటుకాను రేనాణ్డేలుచు EI XXVII, 42 F (600 700 AD)

కాను *kānu* అగుచుండగా *Happening* శ్రీపృధివీవల్లభ మహారాజాధిరాజ విక్రమాదిత్య పరమేశ్వర భటారుళాకున్ శ్రీ మదున్నత ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరంబు శాచంద్రతారపురస్సరమ్ ద్వితీయవర్షం ప్రవర్తమానం కాను EI XXIX, 21

కాను *kānu* వేళ,సమయము అను నర్థ మిచ్చును (బృహస్పతిహోరవేళ) *At the time of (brihaspathi hora)* కార్తికచికున విదియ సోమవారమ్బు పుణరు పుషమ్బు బ్రిహస్పతిహోరకాను EI XXVII, 42 (600 700 AD)

కాను *kānu* విధము పద్ధతి *In the manner of* కుణ్డికాళ్లు నివబుకాను ఇచ్చిన పన్నస EI XXVII, 42 B (600–700 AD)

కానుగోయి *kānugōyi* అధికృతుడు సర్వకులిక్క, భూస్వామ్యము లతో నార్జింపబడిన పెద్ద మండలము యొక్క అధికారి *A remembrancer or a overseer, an officer of a large district acquainted with its customs and with the nature of its landed tenures (k)* ఆ గ్రామంలో కనువడి కలానికి కానుగోయి దేశముఖ మర (మేర) ఽ మూడు అడ్డలున్ను EI XIV, 26 (శ 1608)

కాన్కి *kānki* కానిక, కానుక (క కాణికె త కాణిక్కై) దేవునికి సమర్పించు ద్రవ్యము *An offering or present or gift in coin made in homage to deity* (1) పల్లిరి లోపైన ఇళ్లకులరువనము కాన్కి పరిహరించితిమి SII X, 651 (శ 1013) (2) కొట్యదొన శ్రీ కేశవదేవరకు నిచ్చిన కాన్కి ఊరరూకయు సుల్వరి పాదికయు నిచ్చితిమి SII VI, 639 (శ 1069)

కాపు *kāpu* రక్షణము *protection* దీని నడుపువారు దేవరకాపై సుఖంబుణ్డువాణ్డు। HAS 13 – 6 (శ 1001)

కాపుకూలి *kāpu-kūli* పసులకాపరి కిచ్చు భృతి *The wages of herdsman* మోదాలకు కాపుకూలి పాలుకాంచ్చెడివారికి లోపైన ప్రయములకు SII VI, 1000 (శ 1229)

కామకాయనసగోత్రుడు *kāmakāyanasagōtrudu* కామకాయన ఋషిగోత్రమునకు చెందినవాడు *A person who belongs to the lineage of Kamakayana* శ్రీకృష్ణభట్టః నారాయణభట్టః కామకాయనసగోత్రజాః EI V, 10 (శ 1024)

కామభోగము *kāmabhōgamu* దేవునికిచేయు భోగవిశేషము *A kind of oblation to the deity* శ్రీ కోటకేతమహారాజులు చలుకురి కొమర భీమేశ్వరదేవర పునఃప్రతిష్ఠ సేయించి కామభోగాన్కిచ్చిన ప్రవిత్తి ఖంటికలు ౧౦॥ SII V, 207 (శ 1131)

కాముకాయనసగోత్రము *kāmukāyanasagōtramu* ఒకానొక బ్రాహ్మణగోత్రము *A lineage belonging to the sage Kamukayana* కాముకాయనసగోత్రాభ్యాం శంకరస్వామి శర్మాభ్యాం (వినయాదిత్యుని ముపిణిపణ్డు శాసనము) IA VI, 38 (శ 618)

కాయిగసురు *kāyagasuru* కాయకసురు పచ్చికాయలు పిందెలు *Raw and unripened fruits* మిగిలిన సందుగొందులను కాయగసురు తీసుకొన్నాను రుకలు లేదు తమలోతాము కొట్లాడి యవరు చాడిచేసినాను చాడివినేవానికిందిని తమతల్లిదండ్రాజుల వానప్రాసిలో వధియించ్చిన పాపాన పోదురు SII VII, 557 (శ 1558)

కాయధాన్యములు *kāyadhānyamulu* కాయనుండి పుట్టు ధాన్యములు పెసలు, మినుములు మొదలగునవి *Pulses, all sorts of grain contained in pods (B)* నూలూను మినులు బియ్యం ఆముదాలుంన్ను యీ మొదలైన కాయధాన్యాలు NI Udayagiri, 25 (*Undated*)

కాయస్థుడు *kāyasthudu* కరణము, గణకుఁడు, లెక్కలువ్రాయువాడు వైశ్యస్త్రీయందు క్షత్రియునకు జన్మించినవాడు *A caste so termed or a member of it sprung from a kshatriya father and Vaisya mother, the occupation of which is that of the writer or accountant and it is one of the respectful of mixed classes (W)* అనియంక్క భీమేశ్వర కుప్పిలి కాయస్థులైన పోలినాయకు ఎలకమనాయకుఱాలి కొడుక్క శ్రీకరణ గంగ్గవిద్యాధర వైశ్యమ రాయండైన సొమ్ముల రేవన SII V, 1136 (శ 1064)

కారుకూనలు *kārukūnalu* (క కారకూన) గుమాస్తా పన్నులు మొదలైన సుంకములు వసూలుచేయువాఁడు *A clerk or toll man Revenue Inspector* దివాణం కారుకూనలు స్థళకరణాలు మొదలైన గ్రామాల పిన్నపెద్దలు తెవ్వంఁవేఇంచిన వివరం NI Rapur, 61

కారుజొన్న. *kārujonna* ఎండకాలమునందు చల్లెడుజొన్న (చూడుడు కారువరి శ ర) జొన్న (క జోళ త జోళమ్) సస్యవిశేషము యావనాళము *The great millet sown in the hot season* భోగము వరిచేలు పాలికి దున్ని పంటాన. నూటపపదేను పుట్లు వడ్లు కారువరి సగం పాలికిం న్ని నువ్వు (గోగుమ) కారుజొన్న పెసరు వెలిసేను కోకసుంకమ్ము కోర అర్థిపట్టి ముక్కలు మాడాన్నులెక్క ధుని కాంపు కెల్లకాలము బెట్టంగలంవారు NI Atmakur, 25 (శ 1207)

కారువరి *kāruvari* ఎండకాలమందు చల్లెడు వరిధాన్యము *Paddy sowed in the hot season* (చూ కారుజొన్న శ ర) *See kārujonna*

కార్తికపర్వము *kārtikaparvamu* కార్తికమాసములోని పంచపర్వములలో నొకటి రవిసంక్రమణము శ్రీ మన్మహామండలేశ్వర వెలనాంటి గొంకరాజులు స్వస్తి శకవర్షఁంబులు అగు నేంటి సర్వజిత్తు సంవత్సర కార్తిఁకపర్వ నిమిత్తమున శ్రీ తిపురాంతక దేవర అంగరంగ భోగాలకు SII X, 63 (శ 1028)

కార్తికపర్వము *kārtikaparvamu* కార్తికశుద్ధపౌర్ణమి యగు పర్వదినము *The full moon day of the lunar month of Kartika* హేమళంబి సంవత్సర కార్తిఁక శు ౧౫ బుధ వ౹ శ్రీ త్రిపురాంతక మహాదేవరకు మనంగెరవుతు కార్తిఁకపర్వఁ నిమిత్తమున తమ తల్లి మాళసానికి దమ్మఁవుగా నిచ్చిన మోదాలు ౧౩ SII X, 287 (శ 1159)

కార్తికము *kārtikamu* కార్తికమాసము *The lunar month Kārtika* విజయసంవత్సరః ౨ కార్తిఁక శుక్లపక్షస్య త్రయోదశ్యాం కాపట్టిదత్తా (దామోదరవర్మ శాసనము) EI XVII, 18

కార్తిక వైశాఖలు *kārtika vaisākhalu* కార్తిక వైశాఖ మాసములందు రెండు కారులలోను పండినపంట *The crop yielded in the two months of Kartika and Vaisakha in an year* కాకతీయ్య రుద్ర మహారాజుల పట్టసాహిణి దాడిగంన్న నాయంకులు గుడిమెట్ట శ్రీ విశ్వనాథదేవరకు బేత్రప్రోలి నాలుగు మత్తుఁరులున్న కొంగలు నాలు మత్తఁరులున్న కార్తిఁక వైశాఖాలు అచంద్రాక్కఁస్తాయిగా ఇచ్చిరి SII X, 421 (శ 1190)

కార్త్య *kārtya* ఇక్కడ పక్షమను అర్థము *Fortnight* తులాశుక్ల కార్త్యఁపున్నమయుం గురువారమున విహారవాడ పీట శ్రీపాదములు గంగస్నానము చేయు నవసరమున SII X, 690 (శ 1016)

కార్యకర్త *kāryakarta* కార్యనిర్వాహకుడు *An agent, a conductor of affaires whether for himself or for other (W) A deputy* (1) శ్రీ మహామండలేశ్వర రామరాజు తిరుమలరాజయ్యదేవ మహారాజులుంగారి కార్యఁకర్తఁ అయిన కొండమరాజు SII VII, 534. (శ 1482) (2) శ్రీ వీరవెంకటపతిరాయదేవ మహాదేవరాయల అయ్యవారి కార్యకర్తఁలైన కూచినాయనింగారు NI Udayagiri, 23 (శ 1508) (3) శ్రీ మనుమహామండలేశ్వర తాడిగొట్ల తిమరాజువారి కార్యకర్తఁలైన తిమ్మరాజుగారు NI Rapur, 10

కార్యఖడ్గదురంధరుడు *kāryakhadgaduramdharudu* కార్య నిర్వాహకమునందును ఖడ్గ (కత్తి) ప్రయోగమునందును నిపుణుఁడు *One who is well accomplished both in work and war* శ్రీ మద్గొంక్క మహీపాల కాయఁఖడ్గదురంధరః॥ పెన్నది గ్రామ వాస్తవ్యో భీమనామాత్యనందనః SII IV, 1316 (శ 1068)

కార్యభారకుడు *kāryabhārakudu* కార్యభారము వహించువాడు కార్యకర్త *A deputy, an agent* గణపతి జాతేశ రమణియ్య కాయ్యర్యభారకు వెంకవంటికోకునకు నుత్పలాపు। సూరమాంబకుం గీర్తిఁసారోదయుం నన్నయకుం బుణ్యముగ జగత్ప్రకటితముగ SII X, 337 (శ 1173)

కార్యవీరుడు *kāryavīrudu* ప్రయోజనము సాధించువాఁడు *The champion of a cause* (చూడుడు ఏకాంగవీరుడు) SII IV, 972

కాలకాలాంతరము *kālakālāmtaramu* కలకాలము *For ever* దీనిం గాలకాలన్తరముం జననీక నడ్మం గాదని ప్రసిజియించ్చిన శాహత్తరి నియోగముల అందెవ్వండ్డేని కల్లెననిన జల్పి ఈ కంభస్తితి సెట్టినరాజు గగ్గెనేని వారణాసి వేయిగవిలల వేవురు బ్రాహ్మల జంపి నెత్తురు ద్రావినవారు SII X, 645 (శ 982)

కాలము *kālamu* సమయము *Occasion Time* పార్థివ సంవత్సర పౌష్య బ ౧౪ బు। సంక్రాంత్రికాలమున SII VI, 130 (శ 1207)

కాలము *kālamu* సంవత్సరము *Year* కరగజకేందుసంఖ్య శక కాలము వొల్పుగ భావపట్టుదేవర SII VI 181 (శ 1082)

కాలముఖము *kālamukhamu* కాలానుగుణమైన కార్యము. *In accordance with the times fixed* అని యంకభీమకోలను ముప్పందుము భూమి అఖండదీపమునకు ఈప్రసాహినిం గాలముఖమైన కమ్మఁయు నిందుల వంగ్రడెట్టి కాంపులునై పెట్టెరి SII X, 702 (శ 1071)

కాలమేఘదాసుడు *kālameghadāsudu* శైవదేవతాభేదమగు క్షేత్ర పాలుని నామములలో నొకటి కాలమేఘుని లింగాకారముగ పూజించు వాడు *Person who worships Ksetrapala a savaite deity under the name of Kalamegha* కొలని ప్రసన్నకేశవదేవరకుం బాడిడి కొల్లపనాయకు కొడుకు బుమర పెట్టిన సంధ్యదీపము కాలమేగ దాసులు నడపంగలవారు SII V, 180 (శ 1181)

కాలసంఖ్య *kālasamkhya* దానమిచ్చిన సంవత్సరము *The year of grant* రాజమహేంద్ర పోతెపిచోడు నన్నూరి హోంకారదేవికి సర్వకరపరిహారముగా నిచ్చిరి వీర యిచిన కాలసంఖ్యలు శకవర్షం బులు ౧౦౧౦ NI Ongole, 92 (శ 1010)

కాలాముఖవ్రతము *kālāmukhavratamu* శైవమత భేదములలో నొకటి వీరు (1) కపాలములో భోజనముచేయుట (2) చితాభస్మమును పూసికొనుట, (3) ఆ భస్మమును భుజించుట, (4) దండమును దరించుట, (5) కల్లుకుండను పెట్టుకొనుట, (6) శివుని ఆ కుండపై నిలిపి ఆరాధించుట మొదలగు ఆచారములు కలవారు ఇవియే వారికి ఇహపర సాధనములని వారి మతము *A saiva sect, holding the following as means of attainment of desires concerning the world and next- (1) eating food in a skull, (2) besmearing the body with the ashes of the dead body,(3) eating the ashes, (4) holding a cut, keeping a pot of wine and, (6) worshipping to god as seated therein (vaishnavism, Saivism and minor religious systems-R G Bhandarkar)* దానయిత్వా తటాకా ద్వౌ దేవాయ తదనంతరం ప్రాలూప్పఁర సముత్పన్నం ద్రితకాలాముఖ వ్రతం॥ మల్లికార్జునన మత్యర్థ్యఁ తస్మై తత్వార్థఁ భావినే। సొమేశ్వరం వరంస్థానం ప్రాదా దాచంద్రతారకం॥ (కన్నరదేవచోడుని మంత్రి మారయ శాసనము) SII X, 74 (శ 1087)

కాలి *kāli* కాలువ కాలువకు పూర్వరూపము *A canal* ఆగ్నేయతః వేతెంగున ఏనిక అలమున చోడతాత కాలియసీమా। ఉప్పుచేలును నక్కలకాలియం గలసిన ముయ్యనికుట్టు మేరగాన వచ్చి ఈశాన్యతః। EI IV, 93-8 (శ 1117)

కాలుతళిగె *kālutalige* (క కాలు త కాల్ = *One fourth*) తలిగెలో నాల్గవవంతు *One fourth of a plate of food* పరిహారంబు ముక్కాలు తలిగెను। ఘటికాచలం మా క వారికి కాలుతలిగె కూఁ వద్నాలుగు తలిగెలుంన్ను SII V, 874 (శ 1542)

కాలుదెరువు *kāluderuvu* కాలిబాట *A foot path* కట్టైదనపల్లికి అష్టసీమలుంను। పడుమటతెలలదొన చికిరేనూను మిద్దచెఱువు కాలు దెరువు చిత్తగుట్టాను SII X, 241 (శ 1107)

కాలువ *kāluva* కాలువ *canal* అంగరంగభోగాలకు ఇచ్చివృతి ప్రోల సముద్రము వడుమట కొమ్మనను కూచినేనికాలువను కార్తికకై శాఖలం పెట్టినది పదిమఱుతురు తె శా 1- కా శా 32 (శ 1180)

కాలువపనిముఖాలు *kāluvapanimukhālu* కాలువ మరమ్మతులు *Repairs to canals* యీ గ్రామ సంధాతాన అమరగాని వశాన యేదొరయేలినా గుత్తగాని వశానవున్నా యే కాంపుకరణమైన మేర ధాన్యం చెర్వుపని ముఖాలు కాలువపనిముఖాలు చేయించువారు NI Rapur, 34 (శ 1560)

కాలోచితమూల్యము *kālocitamūlyamu* కాలమునుబట్టి యిచ్చిన ధర *The cost or price according to the season or times* ఏంబై మోదాలను ఇచ్చి శ్రీ భండరమున దీపదండ్డునకు కాలోచిత మూల్యము పెట్టెం గ్గాన SII VI, 1138 (శ 1208)

కాల్పుట్లు *kālputlu* పుట్టిలో నాల్గవభాగము *One fourth of a putti, a land measure* దేవర భోగములోన దేవర అంగభోగానకు గాల్పుట్లుం కాల్మఱుతురు ౫ పూజార్లకు గాల్పుట్లు కాల్మఱుతురులు ౪ HAS 13-36, (శ 1046)

కాల్మఱుతురు *kālmaruturu* మఱుతురులో నాల్గవభాగము *One fourth of a maruturu* దేవరభోగములోన దేవర అంగభోగానకు గాల్పుట్లు ౧౦ కాల్మఱుతురు ౫ పూజారకు గాల్పుట్లు కాల్మఱుతులు ౪ HAS 13-36 (శ 1046)

కాళకాడు . *kālakādu* కాహళి యూదువాడు బూరగొమ్ము ఊదువాడు *A person who blows the horn* శ్రీ గోపినాథ దేవర రంగభోగాలవారి జీతరావులు కాళకానికి ఖ ౧ SII X, 422 (శ 1191)

కాళయుక్తి *kālayukti* కాళయుక్తి సంవత్సరము *The fifty second cyclic year of the Indian calendar* స్వస్తిశ్రీ శుభశకవర్షంబులు ౧౧౮౦ అగు నేంటి కాలయుక్తి సంవత్సర నిజకార్తీక శు ౧౫ మంవాంట్టి సోమగ్రహణ నిమిత్తమున SII X, 359 (శ 1180)

కాళింగనాయకులు *kālimganāyakulu* కళింగ ప్రభుత్వోద్యోగులు *The officers belonging to Kalinga administration* దేవుని ప్రసాద మన్ననలు — గంగ్గధర పండితులు కుంచ్చలు రెండు వడము ఒక్కండు కాళింగనాయకులు కుంచ్చ రెండువడము ఒక్కండు SII V, 1204 (శ 1219)

కాళింగముద్ర *kālimgamudra* కాళింగ ప్రభుత్వమునకు జెందిన ముద్రకర్త *An apparitor, the lowest local officer attached to the high priest in the temple* శ్రీ విశ్వనాథభోగాన ప్రసాద మన్ననలు కాళింగ్గిముద్రకు కుంచాలు ౨ SII V, 1214 (శ 1231)

కావడి *kāvadi* (ప్రా కావడీ క త కావడి) నీళ్ళు లోనగునవి మోయుటకై రెండుకొనలను ఉట్లమర్చిన వెదురుబద్ద (సూ ని) *A yoke for carrying the water etc* తంబకడువలు ౨ ను వీనియందు ప్రతి దివసమున్ను జలకమోక కావడితెచ్చుటకు నిబంద్ద ౧ ను SII VI, 904 (శ 1208)

కావడివడుగు *kāvadivadugu* నీళ్ళకావడి తెచ్చు బ్రాహ్మణుడు *The brahmin who fetches water on a yoke* శ్రీ గోపినాథ దేవర ప్రిత్తి క్షేత్రాలు రంగభోగాలవారి జీతరావులు తిరుమజ్జనానకు తీర్థాలు తెచ్చెడి కావడివడుగునకు న ౫, SII X, 422 (శ 1191)

కావున *kāvuna* అగుటచేత *Therefore* నిర్ధూత కలికాల కల్మషుండు గావున నెల్లండు నిమ్మదాతినిశ్చిత మితవాణి గావున విశుద్ధయశోనిధి దాన కావునన్ SII VI, 234

కాశ *kāśa* కాసె గ్రావకారుడు *A mason, stone cutter* యీ ధర్మము యవ్వరు చెల్లనీకున్నాను గంగధరిని గంగిగోవు జంపిన పాపాన బోదురు॥ కాశ పుత్తరాచారి శికితం॥ SII V, 120 (శ 1562)

కాశ్మీరదేశగాయినులు . *kāśmīradēśagayinulu* కాశ్మీర దేశపు, గాయకులు *The musicians belonging to the country of Kashmir* ఏకః కాశ్మీరదేశగాయిన్య చ్చతుర్దశ పుట్టికా SII X, 39 (శ 1188)

కాశ్యపగోత్రము *kāśyapagōtramu*. ఒకానొక ఋషిగోత్రము బ్రాహ్మణేతర ప్రభువులు వహించిన గోత్రము *The lineage of kasyapa here relating to a nonbrahmin ruler of the land* మహామండలేశ్వర వీరమహేశ్వరి కోడూపుర్వర నరేశ్వర సూయ్యవంశోద్భవకులతిలక కాశ్యపగోత్ర కలికాలాన్వయ నామాది సమస్త ప్రశస్తి సహితం శ్రీమహామండలేశ్వర కందూరి గోకర్ణ్న దేవ చోడమహారాజులు HAS 19 - 44

కాశ్యపగోత్రుడు *kāśyapagōtrudu* కాశ్యపమునిగోత్ర బ్రాహ్మణుడు *A brahmin who belongs to the lineage of sage Kasyapa* అనుపరత ధర్మక్రియాపరేణ కాశ్యపగోత్రాయ ఆపస్తంభ సూత్రవిదే బ్రాహ్మణాయ కొట్టి శర్మణే IA IX, 102

కాశ్యపగోత్రుడు : *kāśyapagōtrudu* కాశ్యపముని గోత్రమువాడు ఈ గోత్రము బ్రాహ్మణేతరులైన సూర్యవంశపు రాజులు వహించుటయును గలదు *Person who belongs to the lineage of sage kasyapa - held by nonbrahmin rulers of solar race also* (1) మహామణ్డలేశ్వర వీరమాహేశ్వర కోడూరు పురవరేశ్వర సూర్య్యవంశోద్భవతిలక కాశ్యపగోత్ర కరికాలాన్వయ ఎఱువ తొండయ రాజులు SII IV, 1215 (2) కాశ్యపగోత్ర సూర్య వంశోద్భవులైన కురుచేటి ఓబళరాజుంగారి కొమారుండు శ్రీ రంగరాజులుంగారు SII IV, 279 (శ 1498)

కాశ్యపుడు. *kāśyapudu* కాశ్యపగోత్రుడు *Person who belongs to the lineage of sage Kāsvapa* కోటగణపతిదేవ మహారాజులు తమకుం ధర్మార్థంబుగా నిచ్చిన ప్రిత్తులు కాశ్యపులైన దేవపెద్దికూచి SII X, 281 (శ 1156)

కాషాయచక్రవర్తి *kāsāyacakravarti* సన్యాసి *Mendicant* శ్రీమతు బోలాయినింగారు కాషాయచక్రవర్తులకు కొట్టెదొనను పెలిసేను ప్రిత్తి ఖ ౨ ఆచంద్రార్కర్కముగాం బ్రెట్టిరి సర్వమాన్యము SII V, 632

కాసియబూరడు *kāsiyabūradu* గ్రావకారుడు *Sculptor* కాసియబూరండైన చాలుక్య సుందరయాచరికిం జిలుకభూమి ఖ ౾ గరువుభూమి ఖ ౾ SII V, 80

కాసు· *kāsu* (సం కార్షః క కాసు త కాసు) దుగ్గానిలో నాల్గవ భాగము తక్కువవిలువగల రాగినాణెము *A coin in general, whether gold, silver, or copper, the smallest copper coin (K)* రాజుకుగోన ౧ కి కాసు ౧ వకీర్ల అన్నవస్త్రాలకు మాలు వేయించను చలివందిరిలు పెట్టించను మొదలైన ధర్మాలకు గోనె ౧ కి కాసు ౧ యీ కాసులవల్ల అయిన పదార్థం మొఖాసీలు అధికార్లు కాంపులు కరణాలు తాము పుచ్చుకొని దివాణాన జమచేసిరో వారిలోనున్ను SII X 753 (శ 1522)

కాస్యవాడు· *kāsyavādu* గ్రావకారుడు। జాతిపనివాడు కాసె+వాడు = *A mason, a stone cutter* ఈ దేవర కిచ్చిన నొంచ్చిని పాటి పొలము ఖ ౧౪౦। వీనిలో కాస్యవారిద్దఱకు మూండేని కా ఖ౬ SII IV, 677 శ్రీ మన్ మహామండలేశ్వర తిరుమలదేవరాజులు తమతండ్రి వేదగిరి రాజుగారికి పుణ్యముగాను నయంబదేవర ముఖమండపము కటించిన కాసెవారు కొమోజు గంగోజు గోపోజు అనమోజును ప్రిత్తిగాను పెటినచేను. SII X, 356 (శ. 1179)

కి

కిడఱ *kidara* క్రీడారము కీడెఱ వర్తకుల క్రయవిక్రయము పై విధింపబడు పన్ను *Sales Tax-what is due from merchants* కిడఱ లోపుగా పుట్టి ౧ కి SII IV, 1384

కిరీటము *kirīṭamu* (సం కిరీటః) మకుటము ప్రభువులు లేక దేవతా విగ్రహములు శిరస్సులపై దాల్చు భూషణవిశేషము *A diadem, crown, crest* ఆ నాగనబోయుండు సేయించిన కిరీటము ౧ దీనియెత్తు నగ ౨౮ వన్నె ౧ ౫ వీరి పెటిన కంచుకంబము ౧ దీని యెత్తు ప ౧౦౦౦ SII IV, 765 (శ 1189)

కిలరము. *kilaramu* పశువులమంద *A herd of cattle* శ్రీ భీమేశ్వర మహాదేవర కిలరమున శెరసిన బోలవసమునం బెట్టిన ఎడ్లు ౩౦ SII IV, 1012 (శ 990)

కిలారము *kilāramu* పశువులమంద *A herd of cattle* త్రైలోక్య మల్లదేవర ప్రధాని నారాయణ భట్లు కుంతుఱు కుపమ పెట్టిన అఖణ్డవర్తిఁ లోహపు దివియ యొక్కంటికిం గిలారమున శెరసిన బోల వసమున నిచ్చిన ఎడ్లు SII IV, 1010 (శ 977)

కిలారి *kilāri* పసులకాపరి *A herds man* పెరుఉ కలస ఒకటికి ఖలారి నిజోగి అని పడిరయని కొడుకు పారసుకిలారి SII VI, 709 (శ 1388)

కిల్లారి *killāri* కిలారి పసులకాపరి *A herdsman* ఇదిపమునకు కచికిల్లారి కొడుకు కుపమ కిల్లారి వసానాను పెట్టిన మోదాలు ౩౦ SII VI, 711 (శ 1381)

కిల్లెమజుకూరువారు *killemajukūruvāru* (ప్ర కిలామజ్ కూర్ హిం కిలా) పైన జెప్పబడిన కోటగలవారు చూ వజారతు *See vajāratu* SII X 759 (శ 1585)

కీ

కీడాడు *kīḍāḍu* కీడు + ఆడు నిందించు *To speak ill* త్రివాచి కంగా జేడిగ అయిదుమాళున్ను మానితిమి గనక యీ స్వాస్థ్యాన్కు యవ్వడు అవరోధం దలచి కీడోడినా NI Rapur, 49 (శ,1559) యీ పూజ్యాలకు యవండు అనించి కీడాడిన NI Udayagiri, 47.

కీడెఱ *kīḍera* కరవిశేషము వర్తకుల క్రయవిక్రయములపై విధింపబడెడు సుంకము లేక పన్ను అయినట్లు తోచెడిని *Sales Tax – What is due from the merchants* (1) వీరచోడ చతుర్వేది మంగల నామ్నా సుప్రతిష్ఠాగ్రహారే కృత్య ప్రతిసంవత్సర మత్ర ప్రతిభాగం సార్ధం నిష్కం కరం పరికల్ప్య యదతోన్యత్సిద్ధాయా వేద్ధాయఖిల వాదికం యచ్చ కీడెఱకుల్కా నామకం యచ్చవణిగ్భ్యః పూర్వోప జీవి భ్యచ్చ రాజగ్రాహ్యం పరిహృత్య సర్వకరపరిహారేణ దత్తమితి EI V, 10 (శ 1024) (2) శ్రీ పరాంతక నరేంద్రః వేంగినాడైన ఉత్తమచోడమణ్డలమున డిమిలనాంటి తొండ్డవాడ జియ్యహారి నాంటి జియ్యహారి తిరుమలయి శ్రీ పరాంతకేశ్వర మహాదేవరకు నియారి వలయుచుట్టూ అలమూ పన్నసయు నంతరాయముం గీడెరయు లోపై సర్వకారపరిహారము ఇఱయిలు దేవాదానమై యిదేవరకు ననుభవిం పంగలవారుగా దయసేసిరి SII IV, 1226

కీలక *kīlaka* కీలకసంవత్సరము *The forty second cyclic year of the Indian calendar* శకవషంబులు ౧౦౬౨ కీలక సంవత్సర సంక్రాంతి నిమిత్తమున SII X, 316 (శ 1170)

కు

కు *ku* కుచ్చెలకు హ్రస్వరూపము *A contraction for the word kucchela - a land measure* అఱ్చన పడి జీతం వెలిసేను కు ౧౧౦ నీరునేల కు ౧౦౦ ॥ NI Kandukur, 79

కు *ku* అగునకు హ్రస్వరూపము *To become* పన్నమహాపాతక నకు EI XXVII, 42 A (600 - 700 *AD*) పన్నమహాపాతకు అగు EI XXVII, 42 C (600 - 700 *AD*)

కుంచప్రసాదము *kumcaprasādamu* భగవంతునికి నైవేద్యముగా నిచ్చిన కుంచెడు పరిమాణముగల అన్నము *A measure of food offering equivalent to four mānikās* చింగునాయక గోపినాథు చేత మా ౮ ణికి కుంచప్రసాదము రావుపట్టె ఈ ప్రసాదము నిత్య కుడిచి వీరికి పుణ్యముగ శ్రీ నరసింహుని నిత్యమున్ను తిరుమాల పెటంగలాండు SII VI, 716 (శ 1269)

కుంచము *kuṃcamu* నాలుగుమానికల ప్రమాణముగల కొలపాత్రము నాలుగు మానికల ధాన్య ద్రవపదార్థముల కొలుచుట కుపయోగింపబడు ఉపకరణము *A vessel or instrument to measure four manikas of grain or any liquid* శ్రీ చోడగంగ్గదేవ రిచ్చి శక్రమునం గుడ్వంగల బ్రాహ్మ్మ లిరువణ్డ్రికు దిన ౧ కిం బేర ముమ్మడి భీమ కుంచ్చమున నిరువున నడ్డెణ్డుగా నెనవెంబ్రలకుం కుంచ్చ ౩౦ SII IV, 1015

కుంట *kumṭa* (సం కుండమ్ క కుంటె త కుంటం) పల్లపు ప్రదేశము, కొలను గ్రామనామాంత్యపదము *A suffix to village names* యెఱ్ఱగుంటలు చింతకుంట దూబగుంటలు వెరశి ఊళ్లు SII X (శ 1241)

కుంట *kumta* భూపరిమాణ విశేషము

కం మానుగ నిడుపు వెడల్పున
గా నొక్కొక కోల కుంట కదియఁగ పుట్టెం
జేనూరు కుంట లరువది
యే నొకతూమెండు తదర్థ మిరుసనఁ బరఁగుఁ

A land measure according to one statement 1060 square feet to another 19600 or the 32nd part of Katti (W)

రాజాధిరాజ మహారాజ యిభురాంశీవ పొడలుంగారి నిరూపన ప్రకారాను రావిపూండి స్థలం గ్రామాల ప్రజలు తమలోం దాము వొప్పిచేసుకొన్న పొలం కొలనిన్నఁయం। యీ పిడి మూర కమ్మిని పగ్గం ౧కి ముప్పయి యెనిమిదింటి లెఖను గ్రామాలు ౧౯ టింన్ని చక్రవలయాకారంగాను కొలతగాను అఇన పొలము కచల ౧కి కుంటలు ౩౬౦ లెఖను యిందుకు ధాన్యం న ౩ లెఖాను రావిపూండి కు ౩-౨౪ మందారం కు ౩౩౪ పెనుంబాకకు -౨౪౪ SII X, 748 (శ, 1499)

కుండ *kumda* మట్టి మున్నగువానితో జేసిన పాత్ర మృదాది భాండము *A pot made of earth etc* ముప్పంద్రు శ్రీవైష్ణవ నాయకులు యెత్తంగలారు ఒఖ కుండ్డ ౧ కంస్తాలి నాయకులు ముప్వురున్ను ఒఖ కుండ్డ ౧ అప్పనంబింగారు మంచినంబింగారు ఒఖ కుండ్డ ౧ విన్నపముచేయువారు ఆండమ్మంగారు అప్పల్లంగారును ఒఖ కుండ్డ ౧ SII V, 1191 (శ 1271)

కుండినులు *kumdinulu* కౌండిన్యసగోత్రులు *Persons belonging to the lineage of sage Kowndinya* కోట గణపతిదేవ మహారాజులు తమకుం ధమ్మార్థంబుగా నిచ్చిన వ్రిత్తులు కుండినులైన విద్దనప్పన ఖ ౧ SII X, 281. (శ 1156)

కుంతాకుంతి *kumtākumti* బల్లెముతో బల్లెముచే చి యుద్ధము చేయుట *Spear to spear* రాజనరేంద్రుని కలిదిండి శాసనములో యుద్ధవర్ణన - ముష్టాముష్టి క్వచి ద్దృష్టమ్ కేశాకే శ్యభవత్ క్షణం। దండాదండి క్వచి త్ప్రోక్తమ్ కుంతాకుంతి నిరంతరమ్ EI XXIX, 8.

కుంతుఱు *kumturu* కూతురు *Daughter* త్రైలోక్యమల్లదేవర ప్రధాని నారాయణభట్లు కుంతుఱు కుపమ SII IV, 1010. (శ 977)

కుంభమాసము *kumbhamāsamu* సూర్యుడు కుంభరాశిలో సంచరించు నెల *The month in which the sun transists in Acquarius* స్వస్తిశ్రీ నకాబ్దంబులు గు నేణ్టి కుంభ శుక్ల పంచమియు గురువారమున SII X, 694 (శ 1065)

కుంభము : *kumbhamu* (సం కుంభః) ఇరువది ద్రోణముల కొలత గల ధాన్యము *A measure of grain equal to twenty Dronas (A)* ఆ నత్యేశ్వర మహాదేవరకుం త్రిసంధ్యల నివేద్యము నకుంగా ఎన్మిది గుంభములు బియమునకు సూరి దక్షిణ దిక్కున చెఱ్వు వెనకం బుట్టిన్ని NI Ongole. 59 (శ 1089)

కుంభికము • *kumbhikamu* కుంభీపాకమను నరకవిశేషము *A kind of hell* శ్రీగౌడనియోగి ౧౦ వుట్లు సేను సూర్యోఁల కల యంత్రకాలము చెల్లించిన వారికి యాయువున యెడు (ము) ననద్రోహి మహాశాళిది సేను ద్రిప్పి నాయుష్యహీనమగు గుంభికమున భడ్డు SII VI, 209 (శ 1098)

కుంభోదయము • *kumbhōdayamu* కుంభలగ్నకాలము *The time of the day in which Aquarius rises above the horizon* శాకాబ్దే నవనాగభేద్వగణితే కృష్ణ ద్వితీయా తిథౌ। మాసే కార్తిక నామ్ని వాసరవరే కుంభోదయే సుస్థితే॥ ప్రాసాదస్య వినిర్మితస్య శిఖరే నత్యేశ్వర స్యాదరాత్। NI Ongole, 60 (శ 1089)

కుక్షిచ్ఛేదము • *kuksicchēdamu* కుక్షి=కడుపు గర్భము, *Stomach, womb* ఛేదము=త్రుంచుట, ఖండనము *Cutting off, destruction The removal or cutting off the womb or stomach* బీజచ్ఛేద శిరచ్ఛేద కుక్షిచ్ఛేద కమ్మఁభిః వీరభద్ర సమాఖ్యాతా దశ గ్రామస్య రక్షకః SII X, 395 (శ 1188)

కుచ్చెళ్లు *kuccellu* భూపరిమాణ విశేషము ఎనిమిదిగొర్లు నేల ముప్పదిరెండు కుంటల కొలది ఆంగ్లమానమున మూడెకరముల పంద్రెండు సెంట్ల భూమి *A land measure of thirty two kuntas roughly 3 12 acres of land* (1) ముక్తినూతలపాటి పొలానను తూర్పుఁన కేసరిపాటి కుచ్చులక్షేత్రం NI Ongole, 83 (శ 1327) (2) ఆ దేవరకు తూర్పుఁ తట్టున కుచ్చులచేను ధారవోశి ఇచ్చిన ధమ్మఁశాసనం NI Darsi, 73 (శ 1509) (3) ఇవి మొదలైన వ్రిక్షాలు పెట్టించ్చి వువుందోట కావించ్చి దేవుని దక్షిణాను చెఱువు కట్టించ్చి ఆ చెఱువు మోపుకొని రెండు కుచ్చెళ్ళక్షేత్రం సోదకం సహితంగాను సమప్పిఁంచె SII X, 737 (శ 1488)

కుటువ . *kutuva* కూడిక చేరిక *Proximity* దగు బంఱు నామ గ్రామః దక్షిణతః పాగుహూరుగ్రామసీమాస్వరిత మయూరు కుటువ మేతికాడః EI XXIV, 18

కుడ • *kuda* గూడు (1) గోడయందు దీపము మొదలగునవి యుంచుట కేర్పడినగుంట (2) దీపస్తంభము *A niche in the wall for keeping light, a stand containing a light (B)* దూర్పుఁనాణ్టి ముసుణ్డూరి జక్కిరెడ్డి కొడ్కు గొణ్డయ కమ్మనాణ్టి శ్రీ బావదేవరకు దివ్యకుడలుగాని గుడివారి వలనం శెట్టిన వెల్లెడ్లు ౩౦ తిరుచుట్టుమాలియ కుడలుగా కోఁలి కిచిరి। SII VI, 1 9

కుడలు *kudalu* పాత్రలు *Small earthern vessels into which oil, ghee etc , is put* ఉత్తమ చోడవలనాంటి తూర్పుఁనాణ్టి ముసుణ్డూరి జక్కిరడ్డి కొడ్కు గొణ్డయ కమ్మనాణ్టి శ్రీ బావదేవరకు దివ్యకుడలుగాని గుడివారివలనం శెట్టిన వెల్లెడ్లు ౩౦ తిరుచుట్టుమాలియ కుడలుగా కాసిల కిచిరి। SII V, 179.

కుడిపినవారు . *kudipinavāru* అనుభవించినవారు *Persons who possess and enjoy* దీనికాచి కుడిపినవారు (భూమి) దానముఖి పలమ్ము వక్రపఱిచినవారు పంచ్చమహాపాతకమ్ముపడు EI XXVII 42 D (600–700 *AD*)

కుడియ *kadiya* గుడి పరిచారకుడు అని తోచుచున్నది కుడియలకు బొట్లు పర్యాయపదముగా వాడబడినది శ్రీ భీమేశ్వరదేవదానమైన ఈయ్యూరిదే (ఞ) నాధనదన కుడియలు ఞణ్డకుం శేర్కొనికి నంతరాయ వెణ్డయాయములుట్టి రాంగ్గల భూమి ౩౭౩న ౮ గాం బొట్టుఁణ్డ్రికుం గ్రోవల్లిం శెట్టిన SII IV, 1284

కుడుక . *kuduka* (శ కుడుక్కై) గిన్నె, పాత్ర, గంధము మొదలగునవి యుంచు పాత్ర దాక్షారామ శ్రీ భీమేశ్వర మహాదేవరకు

వాల్లెంక్క పోతానేనింగారు సమర్పించ్చిన వివరము। అదమున్ను కుడుక తాళచిటి తాళాలున్ను SII IV, 1344. (శ 1392)

కుడుచు *kuducu* ఫలవరచుకొను *To turn to profit* అయూరి పొలాన కొండావను భీమయదేవుని దివ్యననిదు న ౫ వెరసి ఖ ౧ న ౨ సేన ౦ శేసి కుడిచి మోంగొలని పూజారి పెదరాజు ౯ చంద్రార్కస్థాయిగా నడపువారు SII. X, 531. (శ 1248)

కుడుచు *kuducu* భుజించు *To eat* వీరు దమతమ వరుసలనాండు యీ పడి నివేద్యంబు దేవరకు నెత్తకనాంటి దినమునం గుడిచినవాణ్డు పెద్దకొడుక్కు కపాలంబునం గుడిచినవాండు SII VI, 235 (శ 1080)

కుడుము *kudumu* (క కుడుబు, కుడుంబు) మోదకము *A cake boiled in rice* శ్రీ అముదువడి తల్యలు ౧౧ కుడుములు ౧౫ అట్లు భోండలు ౧౦ SII VI, 823 (శ 1810)

కుణ్డినగోత్రుడు *kundinagōtrudu* కుండినముని గోత్రమునకు చెందినవాడు *A person who belongs the lineage of sage Kundina* నిరవద్యభట్టః వాజపేయయాజీ ఇతిషష్ఠిః కుణ్డినగోత్రజాః॥ EI V, 10 (శ 1024)

కుతుబు *kutubu* (వ కుత్‌బ్) ప్రశంస *Praise* ఆ హజరతి మహమదు ఖుల్లి కుతుబు పాదశహ వొడయులుంగారు SII VI, 1184 (శ 1526)

కుత్సగోత్రుడు *kutsagōtrudu* ఒకానొక ఋషిగోత్రము *Person belonging to the lineage of sage Kutsa* శ్రీమయభట్టః ఇతి చత్వారః కుత్సగోత్రజాః। EI V, 10 (శ 1024)

కుదురు *kuduru* ప్రాపు ఆశ్రయము అందము గ్రామనామాంత ములనను ప్రయుక్తము *Settlement, beauty, suffix to the names of villages* కమ్మనాంటిలోని పల్లమెట్టలోపుగా నుప్పం గొండూరి చతుస్సీమమున పెద్దగంజామునుం గడకుదురునుం గూర వాడయిం బాయుండొట్టునుం చిన్నగంజామును లోనైన యుప్పలముల SII VI, 606

కుని *kuni* చేనిలో నొకమూల కోసుగానున్న భాగము (వ్యవకో) *An angle, a bit of land, a corner of land* దక్షిణానకు। ఆకోడుదగ్గట వచ్చిన పోతుగట్టు పడుమర ముఖమై పోయి కునివడి దక్షిణ ముఖముగా సాగి మాంకిగుంట లోపలగా వచ్చి కునివడి కావయనాయకుని పోలవరశాసనము (శ 1267)

కున్తురు *kunturu* కూతురు *Daughter* శ్రీ గోయిన్ద పోతేరి మన్నజూలు పోతేరి కున్తుర్ లోకమ SII X, 56

కున్నలు *kunnulu* (నం కుణకః) కూన (వ కున్నడు) శిశువులు, బిడ్డలు *Suckling, child*

అనుపమసాహసస్ఫురన నమ్మక మెయిం దలపోయనాళిం బే
క్కొర్కని కడుపీరులై నెగడు కున్నలు బొందలతోడి యూడనం
జను అనహాయ సాహసరసప్రియు మణ్డమహీతలేశు క
ట్టనుగు నుదగ్రశౌర్యుక సుభటాగ్రణి బ్రోలమపుత్రు సూరదిని
SII VI, 117 (శ 1040)

కుమారపున్నమ *kumārapunnama* భాద్రపదపౌర్ణమి *The full moon day in the month of Bhādrapada* జీహరినాయకుండు తనకు నభివృద్ధిగాను శ్రీ నరసింహనాథునికి కుమారపున్నమనాంటి రాత్రి యందు ఆరగింపున నైవేద్యములు అప్పాలు నారికేరవుం గాయలు తెయ్యలు లోనైన వస్తువులకు వీరు శ్రీ భాండారమున పెట్టిన గండ మాడలు రెంట్టికి వంచేట ఈ ఉత్పన్నము చెల్లంగల్దు। 'భాద్రపదే పూర్ణిమాయాం రాత్రౌ॥' SII VI, 706 (శ 1220)

కుమారామాత్యుడు *kumārāmātyudu* ఆబాల్యమునుండియు రాజ సేవలోనున్న మంత్రి "కౌమారాదారభ్య అమాత్యః" *One who has been in the service of the king from the time when he was the boy* ఖల్లుఖండవిషయే మహాసామన్త దండనాయక దండపాశిక అంతరంగ కుమారామాత్య ఉపరిక విషయపతి గ్రామపతి భాగిభోగ్యాది విషయజనపదానాం అన్యాంశ్చ చాట, భట, వల్లభ జాతీ యాన యథార్హం మానయతి ఆదిశతి చ విదితమస్తు EI XXIV, 133

కుమారుడు *kumārudu* యువరాజు *The crown prince* శ్రీ మన్మహామండలేశ్వర కాకతీయ్య కుమార రుద్రదేవ మహారాజులకు పుణ్యముగాను రాయసకల సేనాధిపతి సోమయాదుల రుద్రదేవనింగారు జువులకంటి మూలస్థానం భీమనాథదేవరకు ఇచ్చిన వ్రిత్తి SII X, 469 (శ 1218)

కుముదాళ్లు *kumudāllu* తెలికిపేవురజాతి భేదము *One of the thousand sects of the oil mongers* (చూ అడ్డనూళ్లు *See Addanūllu*

కుమ్మరిసారె *kummarisāri* కుమ్మరిసారె కుమ్మరవాడు కుండలు చేయుట కుపయోగించు చక్రము ఈశాసనము కుమ్మరిసారిపై విధింపబడిన సుంకము సూచించుచున్నది *The potteris wheel A tax on the same is indicated in the inscription* ఇతి కరనిశ్చయ మకరో దాచంద్రార్కం వరాంతకో నృపతిః। కుమ్మరిసారి ౧ ణ్టికి చి ౮ SII IV, 1384

కుమ్మర *kummara* (నం కులాలకః) కుమ్మరకులమువాడు *Potter* ఈ దేవరకిచ్చిన నొంచ్చినిపాటి పొలము ఖ ౧౪౦। వినిలో కుమ్మరమల్లె ఖ ౧ SII IV 677

కురుచకత్తు *kurucakattu* (ప్ర ఖర్చ హిం ఖరచ వ ఖట్ హిం ఖట్) వ్రయము కావించుట కిచ్చిన ఉత్తరువు *A written order for incurring expenditure, a letter or epistle of outlay or grant* మల్కిబొడయలుంగారు అంద్దికాతసుంఖం మావి శాడేదార్ల పేరను కంథం వేయించ్చుమని కురుచకత్తు వ్రంవ్ప నవధరించను SII X, 745 (శ 1580)

కుఱుంగడ *kurumgada* కుఱుగడ యుద్ధసాధన విశేషము (సూ ని) *An instrument of war, a kind of weapon*

వెలనాంటికిం దొడ వనంగా
వెలసిన కుఱుంగడలు గలుగువీరుండు నిజదో
ర్బలమును బలిమియుం బాడియుం
గలవాం డధికారపదవి గలవాండు మహిని

SII V, 162 (శ 1091)

కుఱువ *kuruva* మెరక ఉన్నతస్థలము కొండమీద నేర్పడిన కాలి త్రోవ *A raised ground, a foot path on the hill* (1) పెఱి నాటికుఱువ I A XIII, 51-57 (918-25 *AD*) (2) తిరు పతి మార్గకురువ ప్రతిష్ఠత వెంకటాధీశ్వర విగ్రహుండు TDI VI, 25 (శ 1550)

కులకరణి *kulakarani* వంశపరంపరముగా కరణికముచేయువాడు *A heriditary accountant One of the principal village functionaries the village registrar and accountant* (*w*) వ్రాసిన కులకరణి తడమరశిర్రాలు తె శా। ఇ శా 4 (శ 1467)

కులకాంత : *kulakāmta* కులాంగన సద్వంశసంజాతయు, సుశీలయు నగుస్త్రీ *A virtuous and highborn woman* అనఘుండా కునకా తనికిం గులకాన్తయైన యంగ్గన ఎఱిమాంబకును SII, IV, 1073 (శ 1071)

కులపర్వతములు *kulaparvatamulu* ఇవి యేడు హిమవంతము, వింధ్యము, నిషధము, మాల్యవంతము, పారియాత్రము, గంధమాదన ము, హేమకూటము *The seven principal mountains The Himalaya, Vindhya, Nishadha Malyavamta, Pāriyatra, Gandhamadana and Hemakuta* అమరాద్రి భీమేశ్వరావాస మబ్ధిసప్తకము శ్రీ సప్తగోదావరంబు। వలయాచలేంద్రంబు వజ్రపు కో టగుల పర్వతంబులు గోపురములు SII IV, 1380

కులపుత్రకుడు *kulaputrakudu* సద్వంశ సంజాతుడైన యువకుడు *A nobly born youth* లిఖితమిదం శాసనం కులపుత్రికేణామ్మెయ కేన వేమాదిత్య సుతేన EI I, 53 – 58, (శ 888)

కులప్రధానపదవి *kulapradhānapadavi* వంశక్రమముగా వచ్చిన ప్రధానిపదవి *The office of a heriditary minister* శ్రీ మన్మ హామండలేశ్వర కన్నారదేవ చోడ మహీపాల స్సకలభూపాలతిలకః। ఆసీ త్తస్య కులప్రధానపదవీ విభ్రాజిత శ్రీనిధి చ్భాండాగార మహాధికార మహితః ప్రత్యతుదర్మాత్మజః ధీమా నీశ్వరనాయకస్యతనయో మారా భిధానః క్రితీ నిత్యం ధర్మ్మనిబద్ధబుద్ధిరస క్రిత్పుణ్యక్రియావర్ద్ధనః SII X, 73 (శ 1087)

కులప్రధాని *kulapradhāni* వంశక్రమముగా వచ్చిన మంత్రి *A family minister* ఆసీత్తస్య కులప్రధానపదవీ విభ్రాజిత శ్రీనిధి చ్భాండా గార మహాధికారమహితః ధీమా నీశ్వరనాయకస్య తనయో మాకాభి ధానః కృతీ SII X, 73 - 4 (శ 1087)

కులబ్రాహ్మణుడు *kulabrāhmanudu* వంశపారంపర్యముగా నుండు బ్రాహ్మణుడు *A heriditary family priest* (1) (సంస్కృ తము) ర్మణః పుత్రాయ కౌండిన్యగోత్రాయ ర్మాభిధానాయ మత్కులబ్రాహ్మణాయ SII I, 38 (2) తన కులబ్రాహ్మణు ననురక్తున విరళ జపహోమతత్పరు అం భా ఆ వ। - (3) మాధవ మహారాజర్ కొట్టడు తమ్మకులబ్రాహ్మణర్ కొణ్డిందనామ గోత్రస్య గతివర్మ్మ పదేతడు మొరస నాడపెర్యూరునామ గ్రామః కన్నడశాస నము *My A R* 1914 *Para* 54 *Nandi plates of Ganga King Madhava I*

కులముపెద్దతనము-తప్పువొప్పులవర్తన *kulamu peddatanamu-tappu voppula vartana* కులపెద్దగానుండి కులమువారిలో వివాదములు సంభవించు నపుడు తప్పు ఒప్పు నిర్ణయించుట కేర్పడిన వర్త నము *A gift or endowment for the appointment of the head of the caste, and to decide the disputes among the caste people* శ్రీ మన్మహామండలేశ్వర కృష్ణరాయలయ్యవారు కళ్యాణ కలుబరిగిలో బాకువేసి నపుడు గొమ్మినాయన లక్ష్మినాయని చింన్నమనాయడు వాల్మీక నాగసముద్రం పెద్ద వీరచిన్నయ కొమారుడు పెద్దబోదెయతో కూడ లగ్గన చొచ్చి రాణవేసరి గనకరాయలయ్యవారు బహుమానము యేమి కావలెనని అడగగ ఘనగిరిలో చెల్లెగుయ్యలూరు బాగేపల్లి సహా దయశ్సాయవలెనని మనవిచేయగ అదే ప్రకారం ఇప్పించిరి యీ పెదబోదెయ్యకు గుూ చిన్నమనాయనిసీమలో కులంపెద్దతనము తప్పువొప్పులవర్తన నాగసముద్రము వుంబళి సహా ఇచ్చిరి *A fragment of copper plate grant of Srirangaraya* J A H R S IV part 4 P 199 202

కులసతి *kulasati* కులభార్య సాధ్వియగు పెండ్లాము *A virtuous wife belonging to a high family* శ్రీమన్మహామండలేశ్వర బుద్ధరాజుల కులసతి అయిన గుండమదేవులు SII IV, 684.

కులసిద్ధాయములు *kulasiddhāyamulu* కులముపై విధింపబడిన పన్నులు *The taxes levied on and due from the profession or caste* ఉదయగిరి రాజ్యంలోని బట్టెపాటి మంగళవాండ్లు నగరికిం శెట్టి యిచ్చిరి కుళసిద్ధాయాలు గవ్వంకానికెలు నః సర్వమైన వెట్టి వేములు NI Atmakur, 17 (శ 1511)

కులస్వామి *kulasvāmi* కులప్రభువు వంశపరంపరముగా వచ్చెడి ప్రభువు *A heriditary overlord* అట్టికంటనామాత్యు కులస్వామి॥ ధరసిద్ధిచేత చీఱ్పులి। హరిణమృగేంద్రుండు బడిగొలాజుణనుండాజిని। శ్రీవచ్ఛలక్ష్మ గోయింద। గిరివరవజ్రము జగజ్జిగీషుండు వేమ్మిణని SII IV, 675 (శ 1062)

కులస్వామి *kulasvāmi* ఇలవేల్పు *The family God* శ్రీ, చఱ కూరి కట్టినారాయణభట్ట వాజపేయాజులు తమ ప్రతిగ్రహలబ్ధమైన తేమద్తనామ గణపాపురము సూర్య్యగ్రహణ నిమిత్తమున కులస్వామి యైన చఱకూరి అగస్త్యేశ్వరమహాదేవరకు SII VI, 205 (శ 1150)

కులస్వామిని *kulasvāmini* కులదేవత *The family Goddess*

సీ॥ శాకాబ్దములు సహస్రమును నిన్నూంట తొం
బది యెనిమిది యగు భవ్యసంఖ్యం
గలిగి యొప్పారెడు నలసంవత్సరంబున
మాఘమాసము పూర్ణిమాదినమున
విశ్వోత్తరుం డన వేమభూపాలుండు
దమ కులస్వామిని కమృతకిరణ
రేఖావతంసకు శ్రీమూలం గూరమ్మ
కఖల జగన్మాత కంగరంగ
భోగసంసిద్ధికిని ధారవోసి యిచ్చె
గ్రామములు మూండు శ్రీకోటభూమియందు
పడిదరము మూల గూరంబ్బన పలకలూరు
దాన ఖచరేంద్రుం డాచంద్రతారకముగా
శా ప మం 68 (శ 1298)

కులాంగన *kulāmgana* కులస్త్రీ భార్య సుశీలయు సద్వంశ సంజాతురాలైన భార్య *A virtuous and high born wife* వెల నాంటిలోని దావులూరి కిరడ్డియైన అయ్యమనాయకునకుం గులాంగనయైన అయ్యమాంబ SII X, 112 (శ 1065)

కులోత్తుంగమాడలు *kulōttumgamādalu* కులోత్తుంగ చోడదేవుడు ముద్రించిన నాణెము *The coins issued by Kulottunga-chodadeva* (1) యీ దివియకుం బెట్టిన కులోత్తుంగమాడలేను SII VI, 88 (శ 1076) (2) పోతిసెట్టి అఖండదీపమున నిందుల సాని మున్నూర్తుర వనమునం బెట్టిన కులోత్తుంగమాడలు ౫ SII X, 229

కూ

కూంతు *kūmtu* కూతురు *Daughter* సకల వసుమతీశ మకుటలస ద్రత్నకిరణరుచివిరాజితచరను ణ్డయిన। రాజభుజప్రధాని బెజయితదేవని కూంతు సరియ పోల్పం గాంత లెందు SII IV, 1007 (శ 987)

కూంతురు *kūmturu* కుమార్తె *Daughter* తెక్కల్ల కొమ్మిసెట్టి కూంతురు చంచు వెమ్మిసెట్టి సోదరి ముమ్మనమ్మ SII VI, 586 (శ 996)

కూచి *kūci* బ్రాహ్మణ నామాంతపదము *A suffix to the name of Brahmin* పెనుబత్తిఁవృత్తులు కాశ్యపులైన కామదేవపెద్ది కొడుకు కేశవకూచి ఖ ౧ తు ౧౦ SII X, 281 (శ 1156)

కూటాలు, *kūtālu* కుంటలు భూపరిమాణ విశేషము చూడుడు కుంటలు శ్రీ భావనారాయణ పెరుమాళ్లకు ఎడ్లగోపీనాథు నారదగుండాము దక్షిణాన గట్టున బ్రంచావనకై నేల న ౨॥ దీనికైంకర నిబంధముకై ఖ ౧ న్ను గటిఉత్తరానను ఖ ౧ న్ను కాలోచిత మూల్యము బెట్టి క్రయం గాంగొని సమర్పించెను ఇలువట్టు ౧౨ చేతులు ఈధర్మం ఆచంద్రార్కము స్థాయి। పనివిటిగొత్తు సేయంగలవాండు। పనుంట కూలూలకుఁ- ఖ ౨ SII V, 14 (శ 1382)

కూడు *kūdu* అన్నము *Boild rice, food* శ్రీ కూర్మనాథుని బ్రహ్మపీఠా స్వస్త్యయనమునకు సింహాలిత్య లిద్దఱకు దినమున రెద్దుము కూడు రెండు విద్యలకు బెట్టిన మాడలు। "అష్టౌమాడాన్వర్ణ దత్వా గాయిన్యోర్మార్జనయుగ్మకం।" అన్నం పీఠద్వయం చక్రే న్వం స్వయనం విభో॥ SII V, 1150 (శ 1112)

కూడుజీతము *kūdujītamu* భోజనము (కూడు) నిమిత్తము భూమి రూపముగా నిచ్చుదానము,దానివల్లవచ్చుధాన్యాదిఫల మనుభవించుటకేర్పడిన జీతనిబంధము *The grant of land the usufruct of which shall be used for the daily food* (1) ప్రతి దినము శ్రీ నరసింహ నాథదేవరకు తనధర్మార్థగా నారాధింప పుష్పవాటికను అదావరమున చెఱువులో పుట్టండు సేనను ఈతోంట శేకెడి గానల్లు నలువురున్ను పూవిలు అలమాలకారలు ఇద్దఱుంగా పేర్లు ఆఱువీరకు కూడుజీతనిమిత్తము నఱువ చెఱువెనుక అఱుపుట్టులు నేనున్నంగా SII VI, 1142 (శ 1190) (2) ఇతనికి కుడు జీతనాకు జంత్రనాటి చింతాడ చెరువెనుకను జల క్షేత్రపుటి ౧ పెటితిమి SII VI, 1011 (శ 1342) (3) కిలారిని జోగులుఎఱ్ఱు సేనాపతి తిపిరి సేనాపతి కూరుమాఇ సేనాపతి ఈ ముపుర కున్ను కుడుజీతాలకు పెట్టినక్షేత్రము బొబ్బిలిదేశాన క్రాంపను ముందు పుట్లు ౩॥ SII VI, 950 (శ 1349)

కూడువర్తన *kūduvartana* నిత్యభోజనాది కృత్యముల కిచ్చిన భూదానము *The grant for daily food and maintenance* ఈ చామరకొలువు వుభ యదువకాలాలాను కొలువను గంగమారాణి కూతురుంచింగాసాని యీబిడకును కూడువర్తనకును రాయవరాన ఊరితూఱుపునను జలక్షేత్రము పుట్యడు ౧ SII VI, 1383 (శ 1388)

కూపదర్శకుడు *kūpadarśakudu* జలపరీక్షకుడు నూతికొలఱు భూమిని త్రవ్వినచో ఎక్కడ నీరువడునో ఆస్థలమును గూఢముగా తెలుసుకొనువాడు అట్టి వృత్తికారునిపై పన్ను సూచితము *Water diviner, a tax on the profession of water diviners is indicated* చూ అపణము EI XXIV, 43

కూపప్రతిష్ఠ *kūpapratiṣṭa* నూయిని శాశ్వతముగా నెలకొల్పుట *Consecration of a well* కాశ్యపగోత్ర ప్రన్నయగారు వసిష్ఠగోత్రి తృష్ణయకు భూదానధర్మశిలాశాసనం నేనుబొల్లవరాన కాశీ విశ్వనాథుని ప్రతిష్ఠచేసి దేవాలయం కూపప్రతిష్ఠనాడు మాకుచెల్లివచ్చె బొలవరం గ్రామాన ౨ యిద్ధుమాకు ధారబోశి యిస్తిమి SII X, 773 (శ 1619)

కూరగాయలు *kūragāyalu* కూరలు, కాయలు తోటకూర, అరటి కాయమొదలగు ఆకు, కాయికూరలు *Leafy vegetables, unripe fruits Vegetables in general* తోంటపూవులు పూజకు నడపెడిది। ఆతోంటనే జీవిరానకుం గూరకాయలు నడపెడిది। SII X, 334 (శ 1178)

కూరతోంట *kūratōmta* కూరగాయలు పండించుతోట *A vegetable garden* ఊరిఉత్తరాన కాడ్లలోన దేవరకు పువుందోంట ౧ కూరతోంట ౧ SII X, 422 (శ 1191)

కూరలు *kūralu* పక్వశాకపదార్థములు *Cooked vegetables* శ్రీ విష్ణువర్ధన మహారాజులైన మహాదేవిచక్రవర్తికూంతురు ఒడయదేవి అమ్మంగారు తమ పురుషుండైన కోణగణపదేవరాజునకున్ను

తమకున్ను పుణ్యముగాను దీపావళి మహోత్సవానికై పోసెడి నెఇ తెక్కల దివ్వెలకును శివరాత్రి నెఇ బ్రాహ్మలకై పెట్టిన క్షేత్రము పది పుట్లు నివేద్యానకు బియ్యము నంది తూమున తూమెండు నెయి సోలెండును కూరలు మూండును పెరుగు మానెండు SII V, 125. (శ 1218)

కూవిత *kūvita* కూతురు *Daugher* కాటమరెడ్డి వేమాయరెడ్డిం గారి కూవిత అనితల్లమ్మంగారునను SII V, 114 (శ 1345)

కృ

కృత్తిక *kṛttika* కృత్తికానక్షత్రము *The star (3rd) Krttika. The third lunar mansion* శకవరుషంబులు ౧౦౬౦ అగునేంటి కార్తిక శు వ నవమియుం గ్రిత్తికలు నాదివారమునాండు ఉవ్వు గొండూరి శ్రీ గౌరీశ్వర మహాదేవరకు నెల్లూరి మిండగుడ్డలి వైశమసెట్టి NI Ongole, 140 (శ 1140)

కృత్తికలపున్నమ *kṛttikalapunnama*. కార్తికపౌర్ణమి *The full moon day in the month of karthika* కీలక సంవత్సర కార్తిక మాసముల నందు సోమవారము క్రిత్తికల పున్నమనాడు SII X, 318 (శ 1170)

కృష్ణరేవడు *kṛsnarēvadu* నల్లరేగడుభూమి *Black cotton soil* శ్రీ మన్మహామండలేశ్వర చూఅబల్లిరాజు తమతండ్రి చూఅబల్లిరాజునకు ధర్మ్మవుగాం గమ్మనాటిలోన మా జీవితం బైన రామకూరి తూర్పున క్రిష్ణ రేవడుభూమి పదిపుట్లును యూరిఉత్తరమున రెండు పుట్లుంగా శెరసిపంణ్డెండు పుట్లు హవిబలియచ్చానలకు నిచ్చితిమి SII V, 640 (శ 1073)

కృష్ణాష్టమి *kṛsnāstami* శ్రీ కృష్ణజన్మదినము శ్రావణశుద్ధ అష్టమి *The birth of Lord Krishna, falling on the eighth day of the bright fortnight of the lunar month Sravana* శ్రీ శకవరుషంబులు అగునేంటి శ్రావణ కృష్ణాష్టమియు శుక్రవారమునాండు సర్వ్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ద్ధన మహారాజులైన ఉపేంద్రదేవ చక్రవర్తి శ్రీ నరసింహనాథుని సన్నిధియందు అఖండ దీపము వెలుగుటకు పెట్టిన గొఱియలు SII VI, 910 (శ 1278)

కె

కెలవగ *kelavaga* సమీపప్రదేశము ప్రాంతభూమి *Vicinity* దోచెనపెగ్గడ గణపయ సంసిద్ధస్థానమైన వేల్పూర అడ్డవట్టమేర అంత వట్టాను యేమి యేనా విలిచిన కెలవగ నందచ్చి అమ్మినాను SII X, 314 (శ 1169)

కెలసము. *kelasamu* (క కెలస)పని కార్యము సేవ *work, business, employment, service* ఇవి వోయి నిల్చిన దేవరభాగము గీత వాద్య నృత్య ధూపహారద శంకుధారులు లోనైన కెలసము సేసి బాయ పౌ వాధూజును ప్రవిత్తికొత్తై కుడుముంగలవారు। రెణ్డువార్తలరాని నఱాలు వొడిచిన ముప్పెకు గాల్పట్టు HAS 13-36

కే

కేదారభూమి *kēdārabhūmi* నీరునేల వరిమడి *A paddy field* దుగ్గియాభిధాన గ్రామ కేదార భూమిం నివర్తన పరిమితం SII X, 66 (శ 1088)

కేదారమేదిని *kēdāramēdini* (సం కేదారః) నీరునేల *A field under water* వరిమడి *A paddy field* మల్లారెడ్డి చుండి జనార్దన స్వామి కిచ్చినశాసనము చుండి పురే పాండు భువం చతుష్పటి మర్ధవర్ధి శాం తస్మై। ద్వి నివర్తన మితిమేషప్రాదా త్కేదారమేదినీం ప్రాజ్ఞః। NI Kandukur 19 (శ 1330)

కేరమాడు *kēramādu* ఎత్తిపొడుచు *To talk in derision* అవిన్ని పుట్టిపుట్లు పెచ్చునపుర్వు తక్కునను కీడాడి దీనికిని వారు కేరమాడినా పుత్రికంగాను కాంపులు కరణాలు అందరిగాలాను పూర్వంసాకు మాట్లాడెడివారు అడ్డంకి పెట్టుట్టు నడువువారు యేమికీడాడిన వారయ కొండోజు నడువువారు NI Ongole, 12

కేశాకేశి *kēśākēśi* జుట్టుజుట్టు పట్టుకొనుట *Catching lock to lock or hair to hair* రాజనరేంద్రుని కలిదిండి శాసనములో యుద్ధవర్ణన - ముష్టాముష్టి క్వచి ద్దృష్టమ్ కేశాకే శ్యభవత్ క్షణం। దండాదండి క్వచి త్ప్రోక్తమ్ కుంతాకుంతి నిరంతరమ్ EI XXIX, 8

కేసరిఅడ్డుగులు *kēsariaddugulu* అడ్డుగ-వణములో సగముభాగము నాణ్యవిశేషము కేసరి బిరుదుగల అడ్డుగు కావచ్చును *A kind of coin by name kēsari* శ్రీ మన్మహామండలేశ్వర కోటగణపతి దేవ రాజులు కేశవదేవరకు నాదిండ్లను దాపులురి అరవుట్లకుం గాంపుల మీందను పుట్టికి కేసరి అడ్డుగులు ఇచ్చితిమి SII IV 809 (శ 1180)

కేసరిగద్య *kēsarigadya* కేసరి గద్యాణము లేక మాడ నాణ్య విశేషము కేసరిబిరుదుగల మాడలై యుండవచ్చును *A kind of coin named kesari* ప్రోలినాయకుండు కొమ్మూరి శ్రీ యగస్తీశ్వర మహాదేవర కఖణ్డవర్తి దీపంబునకుం శెట్టిన గేసరిగద్యలు ౭ SII X, 302 (శ 1166)

కేసరిపాటిఖండిక *kēsaripāṭikhaṃdika* భూపరిమాణ విశేషము కేశసరిపాడు అను గ్రామములో నమలుపడిన ఖండిక పరిమాణము *A measure of land (khandika) generally in vogue in the village of that name* శ్రీ మంగళాద్రి రఘుపు నరసింహ్వులకు సిద్దిరాజు తిమ్మరాజయ్యవారు సమప్పించిన గ్రామాలు ఖండికలకు గుడికట్టు వివరము గోరంటక్షేత్రముకే సరిపాటి ఖ ౧ తూంశాడిక్షేత్రము కేసరిపాటి న ౨॥ నిడంబత్తను క్షేత్రం కేసరిపాటి ఖ ౪॥ కురుంగంటి క్షేత్రము కేసరిపాటి ఖ ౨। SII IV, 709

కేసరివీసము *kēsarivīsamu* నాణ్యవిశేషము కేసరిబిరుదుగల వీసమై యుండనోపును *A kind of coin named kēsari* కోటగణపతి దేవ రాజులు మూలస్థాన మహాదేవరాజులకు నాదిండ్లమ ఎల్లకాలమును ఒండిశానిన గుఱ్ఱమును తెచ్చి నమ్మిన మాడం గేసరి వీసాలు ౨ తక్కిన

జీవధనము నమ్మిన(జదైం) గేనరిపిసాలు ౨ ఇచ్చితిమి SII X, 358 (శ 1180)

కై

కైంకర్యము *kaimkaryamu* దేవతాసంబంధ నిర్మాణ కార్యములు *Service to the deity, in the form of various constructions* మహామండలేశ్వర రామరాజు కోనేటయ్య దేవమహారాజు కుమారుడు తిమ్మరాజు రఘునాయకులకు గోపురమండప ప్రాకారాలు కోనేరు మొదలయిన కైంకర్యాలుంన్నుం సేయించి NI Udayagiri (20)

కైలపసులు *kailapasulu* కపిలగోవులు *Tawny cows* ఈ ధర్మ్మకవు విఘ్నము చేసినవారు గంగకఱిత వేయికైలపసుల వధించినవారు SII VI, 1187 (శ 100)

కైలి *kaili* కైలు కయ్య పొలము *Field* కసుబాలోనుం తూర్పుక పొలానందు కైలి గొతక మందు వెలిపొలమున్ను నల్లంగట్ట క్రింద కైలిలు నా తుము వరివిత్తనాల మడిన్ని దానపత్రిక వ్రాయించి యిప్పించి NI Kandukur 41 (శ 1606)

కైవారి *kaivāri* దేవుని సన్నిధిని దేవతాస్తోత్రములు పఠించువాఁడు *Person who sings hymns of praise to God* శ్రీ విశ్వనాథ భోగాన ప్రసాదమన్ననలు శ్రీకరణములు గాయ్యకలు ౨ నట్టఉలు కుంచ్చాలు ౨ గాయ్యకలు ౨ సానులకు గాయ్యకలు ౩ కైనా గాయ్యక ౧ SII V, 1214 (శ 1281)

కొ

కొండిక *komdika* చిన్న (చూడుఁడు సంస్కృతభాగము కనీయసీ దుహితా) ఇక్కడ చిన్నకూతురు అని అర్థము *The younger (The younger daughter)* స్వస్తి శ్రీ శకాబ్దములు దగునేణ్టి ఉత్తరాయణ సంక్రాంతి నిమిత్తమున పెద్దడాక రేమి కొండిక మున్నూటి పెమ్మకడినాయకు కూంతుఱు పెమ్మకడి దుహితా కనీయసీ। SII IV, 1076

కొండికారుడు *komdikārudu* శంఖమూదువాఁడు *A couch-blower* శ్రీ మద్గంగమహాదేవి దేవస్యాగ్రే ప్రయత్నతః। కత్తుకం క శస్వర^ దివ్యం నవ్వకకాలే సుమంశం॥ భండారే కూమ్మకనాథస్య కొండికారస్య జీవితం। ద్రోణమాత్ర ప్రసాదస్య విద్యాపూవస్య సిద్ధయే। దశనిష్కసమం హేమం ప్రాదా త్రీన్త్యా మనస్వినీ॥ SII V, 1226 (శ 1247)

కొండ్డికమున్నూరు *komddikamunnūru.* చిన్నమున్నూరు ఒక చతుర్థజాతి విశేషము *Name of one of the caste people* (1) పెద్దడాకరేమి కొండిక మున్నూటి పెమ్మకడినాయకు కూంతుఱు SII IV, 1076. (2) ఒడ్డాది అర్జునదేవరాజు దేవి కొండిక మున్నూటి అడప గడియపసెట్టి వీరపనేని కూంతుఱు అక్కసానిక్కి నోముగా అర్జున దేవండు ధారాపూర్వ్వకము చేసి అచంద్రాకర్క్కమగం బెట్టిన మడువాడను యూరు ఒక్కండు SII IV, 1373. (శ. 1199) (3) అర్జున దేవరాజుల దేవి దాక్షారామ కొండ్డిక యన్నూంటి ఆట్య గడియవ సెట్టి వీరవనేని కూంతురు అక్కమదేవి SII IV, 1368 (శ 1209)

కొట్టము *kattamu* దుర్గము కోట *Fort*

పట్టంబు గటిఞ్చి ప్రథుబణ్డరంగు
బఞ్చిన సమత్తపడువతో బోయ
కొట్టంబు లణ్డెఱు గొణి వేంగినాణ్టిం
గొళల్చి యా త్రిభువనాంకుశ బణ నిల్చి

EI XIX, 47 (శ 770)

కొట్టము *koṭṭamu* కోట్టము దుర్గపురము *A fortress* కొట్టమ్మున పాఱకు కుణ్డికాళ్లుళ ఇచ్చిన పన్నస EI XXVII 42 B (600 700 *AD*)

కొట్టరి *koṭṭari* కోష్ఠాగారాధికారి (సం కోష్ఠకః=*A granary*) ధాన్యపుకొట్టుపై అధికారి *A superintendent of granary* (1) శ్రీ మన్మహామణ్డలేశ్వర కులోత్తుంగ రాజేంద్ర చోడయరాజుల కొట్టరి వెలనాణ్టిలోని నిడుంబ్రోలి సబ్బినాయకుని కొడుకు కొట్టారి విఱియమ నాయకుణ్డు శ్రీమానెఱ్ఱాభిధానః పతిహితచరితై ప్రోషయిత్వా నిజేశం కోష్టాగారాధికారం ధ్రువమలభతయః శ్రీ నిధిచోడభూపాత్॥ SII IV, 1114 (2) శ్రీ మన్మహామణ్డలేశ్వర కులోత్తుంగ్గ రాజేంద్ర చోడరాజుల కొట్టరి నింబ్రోలి సబ్బినాయకుని కొడుకు ఎఱ్ఱమ నాయకుండు NI. Ongole, 59 (శ, 1089)

కొట్టరువు (కొట్టారువు) *kattaruvu* కొట్టరి కోష్ఠాగారాధికారి ధాన్యాధిపుడు (చూడుడు సంస్కృతభాగము) *A superintendent of the granary* (1) ఇ భోగ్గము దేవభణ్డారువు సొచ్చి కొట్టారువునం బడి నడపంగ్గల యదిగాం గొట్టరువు ఎఱియమ నాయకుణ్డు ఆచంద్రార్క్కమ నడపంగల యదిగా నిచ్చి శిలశాసనము శ్రీ విమానమునం బెట్టించె SII IV, 1114 (2) శ్రీ భావనారాయణదేవరకు శ్రీ మన్మహామండలేశ్వర కులోత్తుంగరాజేంద్రచోడరాజుల కొట్టారువు సబ్బినాయకుని కొడుక్కు వెలనాణ్టిలోని నిడుంబ్రోలి శాసనుండు కొట్టారువు నెఱియనాయకుండు "శ్రీమానెఱ్ఱమనాయకో గుణవిధిః కోష్టాలయాధిష్ఠితః" SII VI, 1?2 (శ 1089) (3) భారద్వాజగోత్రులైన కొమ్మదప్రెగడ కొడుకు కొట్టరువు మల్లయప్రెగడ పెట్టిన అఖండదీపము "ధాన్యాధిపో మల్లయశ్చ క్రేదీమ మఖండ" SII X, 453 (శ 1204)

కొట్టారమండపము *koṭṭāramamdapamu* దేవుని ఉగ్రాణము *The store house of the deity* శ్రీ కులోత్తుంగ్గ చోడ గొంక్కరాజుల పెట్టిన కనకవలయ ౧ ణ్టి గద్య ౧౦౦ వీర పణ్డారిజు పేరం బెట్టించిన కనకవలయ ౧ ణ్టి గద్య ౧౦౦ లోహ అద్దము పహణ్డి కొలగము గాంగేయరాయ మణ్డపమునుం గొట్టార మణ్డపము గట్టించి దవనవనము దటాకము నిచ్చితిమి SII IV, 1142. (శ 1064).

కొట్టించు *kottimcu* త్రవ్వించు *To dig* కొరవి కిచ్చినస్థితి శిలాస్తమ్భంబు ప్రతిష్ఠించి విష్టరంబునకు వాతని కొట్టించిన చెఱువులు మఱియు తె శా ఇ శా 12

కొడమంగ్గలి *kodamamggali* మంగలి ఈ శాసనములో మంగలి కులమువారిపై విధింపబడిన పన్ను సూచితము *Barber, a tax on barber caste is indicated in the inscription* ఇతికరనిశ్చయ మకరో దాచంద్రార్కస్థం పరాంతకో నృపతిః కొడమంగ్గలిపేరు ౧ ణికి త్రయ్యు చి ౬ SII IV, 1384

కొడవలి *kodavali* కక్కులుగలిగి వక్రాకారమై గడ్డి మున్నగునవి కోయుట కుపయోగించు నొకానొక యినుప పనిముట్టు *Sickle* శ్రీ మన్మహామండలేశ్వర రామరాజు కోనేటయ్య దేవమహారాజు కొమారుండు తిమ్మరాజుగారు రఘునాయకులకు గోపుర మండప ప్రాకారాలు కోనేరు మొదలయిన సకల కెంకర్యాలున్నుం సేయించి తేరు తిరునాళ్లు సాగించ్చి వుత్సవోత్సాలకు నడచు మర్యాదకు శిలాశాసనం వేయించిన ప్రకారాన నడవుండు తేరుమీందను తిరువీథుల వేంచేసి యిప్పుడు తేరు మీందను నట్టువముట్టువకాండు పరిచారకులు వుండి యంతరువునను పంచాహాణంవారు పొకరం తలపాగ చుట్టుక మోలను వచ్చడం పిరిచుట్టు చుట్టుకం నోసలగంథం బొట్టు మాత్రం పెట్టుకొని నిడెంశాయక వులిం న్ని గూంటమున్ను చేతంబట్టిక చిల కొడవలం తీచ్చుక వచ్చువారు యీ మర్యాదకు తప్పకనడచువారు NI Udayagiri, 20

కొడుకువారు *kodukuvāru* పెండ్లికొడుకువారు మగపెండ్లివారు శారహకోటి విద్యామన్తులున్ను దెన్దులూరి కోమటిసెట్టి కొఱఇండం తెక్కు పెండిండ్లుసేసినా నొకొ పెండ్లిసేసినా నేంట నొకొ పెండ్లింగూతు వారుం గొడుకువారుంగాం దమకుం శెట్టిడి తిరువవహిండి మానుకొని జీతమునకు నాచంద్రార్కస్థముగా నిచ్చిరి SII VII, 737

కొణ్డాల్యగోత్రము *kondālyagōtramu* ఒకానొక ఋషిగోత్రము *The lineage of a sage* మూలఘటికాన్వయ కొణ్డాల్యగోత్రమున మార్తాణ్డనాయకుని కొడుకు పురవరి కామదేవపెగ్గడయైన గంగ మార్తాణ్డ బ్రహ్మరామాయణ్డు SII V, 1040

కొణ్న (కొన్న): *konna* (1) కొను క్రి పరిగ్రహించు *To receive, to accept* (2) అనుభవించు *To undergo* దేవస్వంబు లక్ష్మంబు గొణ్నవాస్తు వారనాశి న్తచ్చిన పాపంబు గొణ్నవాస్తు SII X, 611

కొత్తనేల *kottanēla* సాగుచేయని భూమి సాగున కనువగు భూమి *Uncultivated soil, soil fit for cultivation* శ్రీ విజయాదిత్య దేవరు వేంగీమణ్డలమున ప్రజకు రాజరాజమయ్యార్ధ నిచ్చిన పత్రస్త శాసనస్థితి కొత్తనేల పుట్టి యొక్కంటికి చిన్నములు రెణ్డును పాటికలు రెండును SII IV, 1243

కొత్తళాలు *kottalālu* కొత్తడములు కోటబురుజులు *Bastions* పెనుగుండదుర్గం దిగువకోటకు ప్రతిగాను పిల్లకోట శాళలు యిందుకు వాకిళ్లును కొత్తళాలు బురుజులును SII VII, 564 (శ 1489)

కొను *konu* అధికారములేక ఆక్రమించు *To occupy illegally or to seige* దేవదత్తి గొనిశేనిం దన మలమూత్రములు దాన భక్షించినవాండు HAS 13-49 (శ, 1188)

కొమ్ము. *kommu* చెఱువుకొన *The tongue or end of a tank* (*B*) అబ్బానేని కుమారుండు కస్వానేనిగారు చందలూరు యేలుచును తమ కొమారుడు ధధివతిరావుకుం పుణ్యంగాను చెర్వుదక్షిణపు కొంమ్ము కాలువాను చెర్వువు వుత్తరపుకొంమ్ము కాలువాను యీ రెండు కాల్వలు తవ్వి చెర్వు పూజితము శాన చేయించెను NI Darsi, 9 (శ 1416)

కొరవ. *korava* కొఱవ ఒకానొక కొండజాతి *A certain class of mountaineers* శ్రీ కొమెతపాలు కొణ్డయ్య ఘనరాచమణి లిఖితస్య వల్లురి అటల్లు మారయ్య పణికొనిన గుడియు గొరవక్మెచ్చి చేనిచ్చిరి NI Podili, 2

కొరునేల *korunēla* మెట్టనేల *Dry land* (*W*) ఆఱలూరి శ్రీ ఇష్టకామేశ్వర శ్రీ మహాదేవరకు రుద్రనాయినింగారు చేసిన ధర్మ శాసనం। కొరునేల పెట్టిన మత్తులువేసి ౧౫ ఆచంద్రశారాకం ఈ ప్రవృత్తి సర్వమాన్యము ఈ చేలు పకాంపులు దుంన్నాను వంగములేదు NI. Ongole, 7 (శ 1236)

కొఱడి *koradi* ఆవరణగా వేసిన పొడిమట్టి గోడ *A ridge of the field made up of earth and bushes,* పడుమట్ట అదస్తారామమున తుప్పున తోణ్డకొఱడియయసీమము SII IV, 1114

కొఱపుట్టి *koraputta* పశ్చిమతః కొఱపుట్ట తోడిగుంటయసీమా భారతి స్వభ ను శ్రావణము

కొఱయిండ్లు *korayimdlu* మిగిలిన యిండ్లు (కోమట్లయిండ్లుగాక యితర కులములవారి యిండ్లు) కొరయిల్లు=*Unfinished house* (*B*) *The houses relating to other castes (Other than Vaisyas)* శారహకోటి విద్యామన్తులున్ను దెన్దులూరి కోమటిసెట్టి కొఱఇండ్లం తెక్కు పెండ్లిండు సేసినానొకొ పెండ్లి చేసినానొకొ పెండ్లికూంతువారుం గొడుకువారుంగాం దమకుం శెట్టిరి తిఱువవహిండి మానుకొని జీతమునకు నాచంద్రార్కస్థముగా నిచ్చిరి SII VII 737 (శ 1170)

కొఱ్ఱ *korra* సస్యవిశేషము పుట్టిఒకటికి ఆరు చిన్నముల పన్ను సూచింపబడినది *A kind of grain A tax of six chinnams for a putti of the grain is indicated* ఇతికరనిశ్చయ మకరో దాచంద్రార్కస్థం పరాంతకో నృపతిః కొఱ్ఱ అరుద్ర వరువు పుట్టి ౦ కి చి ౬ SII IV, 1384

కొలకోల. *kolakōla* కొలతబద్ద *A measuring rod* అఖండ వత్తి దీపమునకు ఇ దేవరగుడి ఉత్తరమున అచ్చువొడిచిన భూమి గొల కోలను నగరవువాడ భైరవుని గుండము క్రింద్దను బెట్టిన అఖండదీపము యేనూఱు గుంట్టల పుట్టి ౦ . SII V, 1046 (శ 1109)

కొలగము *kolagamu* (క కొళగె) లోహముతో చేయబడిన బిందె పహిండికొలగమనగా బంగారుబిందె యని యర్థము *A large metal water vessel (K)* శ్రీ కులోత్తుంగ్గ చోడ గొంక్కరాజుల పెట్టిన కనకవలయ ౧ ట్టి గద్య ౧౦౦ వీరప్రఙ్ణాెిజు పేరం బెట్టించిన కనక వలయ ౧ ట్టి గద్య ౧౦౦ లోహఅద్దము పహిండివల్య గద్యల పహిండికొలగము గాంగేయరాయ మణ్డపమునుం గొట్టార మణ్డపము గట్టించి SII IV, 1140–2 (శ 1064)

కొలగోల *kolagōla* భూమ్యాదులను కొలుచుట కుపయోగించు గడ *A measuring rod* ఇంతవట్టను దేవబ్రాంమ్మణ క్షేత్రసీమ ఇక్షేత్రము కొలచె కొలగోల పదమూడు బారలకోల NI Kandukur 63 (శ 1188)

కొలనిర్ణయము *kolanirnayamu* భూమిపరిమాణపు కొలతల యొడం బడిక *Agreement on the measurement of land* రావిపూండి స్థలగ్రామాల ప్రజలు సమ్మ్యాసౌరుచుల తమలోందాము వొప్పిచేసుకొన్న కొలనిన్నణయం SII. X, 748 (శ 1490)

కొలను *kolanu* చెఱువు గ్రామనామాంత్య పదము *Suffix to place names* గణపతిదేవ మహారాజులకుం తమ తల్లిదండ్రులకుం దమ్ముణవుగాను కరణము మారయ రావూరి దగ్గుంబాటి పొలమరనుం బెట్టిన చేను ఖ ౧, ఇంకొలని తెరువున నిలగుంట దక్షిణాన SII X, 303 (శ 1167)

కొలుచు *kolucu* ధాన్యవిశేషము వరిధాన్యము *Grain paddy*, ఈ సంప్రదాయము కలుంగ్గ మండలనాయకు కూంత్తులు ముప్పంద్రకు ఈ పేరు ఒక్కంట్ట జీతము కూడుంగా కొల్చు ఏండాదికి కొల్చు పుట్లు నల్పయి రెండు SII V, 1188 (శ 1172) (2) రావుల గుంట్లనను నవా గొలణచేనున్న పక్కెలగుంట్ట దక్షిణం అఇదు గొలుణ చేనున్న యేందుము వి త్తులవట్టు వరిమడిన్ని రాశికి తూమెండేసి కొల్చున్న దేవునికి అమృతపళ్ళకు యిస్తిమి NI Kandukur, 25 (శ 1466)

కొలుచు *kolucu* కొలతవేయు *To survey* యేలీసుఖానిం గారు లిపాటసీమ చెరకుందోంటలు ఆకుందోటలు యీనాపుచేలు కొల్చి HAS 19–71 (శ 1466)

కొలుచుపెఱుక *kolucuperuka* పెఱికలో దెచ్చిన ధాన్యము, *Grain or paddy carried by a sack* శ్రీమతు ఎనమందల స్థలము పెక్కుండ్లు) శ్రీమతు గౌడీశ్వరదేవ మహాలింగ్గము అంగరంగ భోగాల కిచ్చిన మగమ్రక్రమ మెట్లన్నను కొలుచు భండివీసాలు ౨ కొలుచు పెఱుక వీసాము ౧ SII IV, 935 (శ 1191)

కొలుచుభండి *kolucubhamdi* ధాన్యపుబండి వరిధాన్యపుబండి బండిపై దెచ్చిన ధాన్యము *A cart load of paddy or grain* (చూ కొలుచు పెఱుక) *see kolucuperuka*

కొలుపులు *kolupulu* దేవునికి స్నపన, ధూప, దీప, ఆలవట్ట, పుష్ప మాలాది సేవలు *The various services rendered to the deity-like the sacred bath, offering of incence, lighting the lamp, offering of flower garland etc* అనవేమయరెడ్డి ప్రధాని నారణదాసుల కొడుకు చెన్నమనీయుండు శ్రీ నరసింహ నాథుని ధుపకాలమందు నిత్యమున్ను కొలువను ఈగోటివాడను ఆఱు పుట్లు జలక్షేత్రము శ్రీ భండరనకుం బద్మనిధిగం బెట్టి ఏడు నిబంధాలు వ త్తిగాం బడశి ఏండ్లుగురు బ్రాహ్మలకుం బెటెను శ్రీ కాయణమునయు నికి గొడవు తమ్మినా మాధవనాయునికి గొడవుచంద్ర శ్రీంగునాయునికి దివ్యకోల తి త్తిరిచింగునాయునికి తిరుమాలబేడి ఆయననాయునికి ఆల వటము అద్దమును అనంతునయునికి గరయ అట్టి చింగనయునికి ఆలవట్ట ముంగా బెట్టెను ఈ ఏడుగురుల్లు తమతమ కొలుపులు కొలిచి నిబంధ నమస్య ప్రసాద కుంచాలు ౭ అప్పులు విద్యాలు జీతము దివకోల నిబంధము గొడవునింబంధము ఈ కొలుపులు అనవేమయరెడ్డి గారు శ్రీ నరసిహ్యనాథునికి నిత్యమున్ను తిరుమజ్యను కడువ ఒ ౧ చందనలాగి అందు ఆలవట ౧। ధూవన గొ ౧ రత్రిదువన అవసరమందు దివ్యకోల ౧ తిరువజాము అవసరమందు ఆలవటము ౧ గ కొలుపులు ఖ కొలువను భండారి శ్రీరామనాయునికిని గండమాడలు ౭ ఖ పెటితిమి SII VI, 785 (శ 1297) శ్రీ నరసింహ్యనరునికి నిత్యమున్ను తిరుమజనగరయకొలుపు ౧ ధూవన దివ్యకొలుపు ౧ వెంజామరకొలుపు ౧ రాత్రిధూవన శ్రీ తులసి తిరుతోమల ౧ ఇనలు కొలుపులు సమర్పిణంచెను SII VI, 1057 (శ 1336)

కొల్వు *kolvu* ప్రభుత్వము *Government* బ్రంహ్మలు శుఖ వాసులు తురకవార్కి కుచ్చుల ౧ కి పంన్ను అర్ధణసమశ్యాను కాంపులు యెడ్లు పనులు కొల్చు నెరసమశ్యాను బ్రంహ్మలు శుఖవాసులు తురకవార్కి పనులు మాపు కడ్మయిల్లు కొల్వుకు అర్ధణసమశ్యాను సహాయబు పాదాలాన తప్పక నడచ్చుకొనువారు SII X, 748 (శ 1499)

కొళొచు *kolocu* చెక్కు *Engrave* ఆకు(బా) పసిణ్డిమిఱె కొళొచె EI XXVII, 42 I (800 *AD*)

కో

కోంపువచ్చువ్యవహారులు *kōmpuvaccuvyavahārulu* ఇతరప్రాంత ములనుండి సామాన్లను దెచ్చి యమ్మెడు వర్తకులు (సం సాయంత్రికః) *Merchants who belong to the foreign countries and who bring their goods for sale* స్వస్తి శ్రీమతు అనవోయరెడ్డింగ్గారు మోటుల్లికిం గోంపువచ్చు వ్యవహారులకును వ్యవహారాల వచ్చేకరవట్నాల ద్వీపాంతరాల వెవహారుణకును యిచ్చిన శాసనగంథము మయ్యాణదా మకరోత్ సాయంత్రికోణామిమాం SII X, 556 (శ 1280)

కోట *kōta* దుర్గము గ్రామనామాంత్యపదము *A suffix to the place names* గ్రిష్ణవేణీ సమీపంబున నాగార్జునికోట తూర్పుణన నెయ్యూరి చెఱ్వుసహితముగా SII X334 (శ 1178)

కోట *kōṭa* చుట్టుగోడ ప్రాకారము *A surrounding wall* భోగి నాథుని దివ్య శ్రీ పాదపద్మారాధకుండైన చెంతెరామినాయకుండు భోగినాథుని కోట గోపురము గటించె SII. X, 312. (శ 1169)

కోటి *kōṭi* అగ్రభాగము. *The end or tip* ఇగొల్లబోలకు చెఱువు కోటి ఉత్తరమునం శెట్టిన చేనుమూండ్లు దీపమునకు పాదము మన్నిం చ్చితిమి SII V 172 (శ 1116)

కోటిభండాలు *kōṭibhamḍālu* బండిపై తెచ్చు సరకులు *A cart load of commodities* కాకతిగణపతి జీరుగల్లు శాసనము ఆవలు మిరియాలు తేనె క్రానుపు మానె మొదలుగాగల కోటి భండాలం చెల్లాను మాడపాదిక SII VII. 734

కోటివీసాలు *kōṭivīsālu* (క కోడువీస) ఎద్దుపై మోయించుకొని తెచ్చెడు ధాన్యాదుల గోనెమూటపై విధింపబడిన వీసము పన్ను *The allowance of a vis of corn, etc, for every bullock load that comes into a town (k)* శ్రీ మన్మహామండలేశ్వర మన్మమండయ నాదిండ్ల శ్రీమూలస్థాన మహాదేవరకు నొంచినిపాటి పెరుసుంకముం గోటివీసామునుం గొడ్లువీసామునుం గొమరవీసామును శిరసము సాదమును రెండుదీపములకు నాచంద్రార్కక్రమముగా నిచ్చితి SII IV, 665 (శ 1060)

కోట్టము *kōttamu* రాజ్యవిభాగము *A territorial division* శ్రీ కులోత్తుంగ్గ చోడదేవర ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్స ౩౦ ణ్డగు శ్రహిదిన ౬౮౩ ణ్డి॥ తొణ్డనాణ్డైన జయంగొణ్డచోడ మణ్డలమున వెంగ్గుణ్ణి కోట్టమున మరుదాలనాటక్కమున శ్రీపూరును శోమడయను చంద్రశేఖరను తిరువెంగ్గాడుడయున్డైన గణ్డరాదిత్య పల్లవరయరి కొడుక్కయా గేంద్రుని తమ్ముణ్డు అరయనాయకున్డైన గురుకులరాయరు SII IV, 1021

కోడలు *kōḍalu* కుమారుని భార్య *Daughter-in-law* శ్రీమన్మహా మణ్డలేశ్వర చోడబిల్లయచోడ మహారాజుల కోడలు శ్రీయాదేవి మహాదేవులు నిజరాజధానియైన కొట్యదొన బల్లీశ్వరమహాదేవరకు నిత్య నివేద్యమునకు రాయూరం శెట్టిన భూమి ఖ ౩ SII V, 609 (శ 1085)

కోడు *kōḍu* ఊరిదరి నీటిపల్లము (కుల్యాది విశేషము) *A water course* అస్య అవధ్యః పూర్వతః పెద్దకోడు దక్షిణతః కోడు EI V, 139

కోడె · *kōḍe* గిత్త *A heifer* త్రిపురాంతకదేవర అఖండదీపానకు బ్రహ్మదేవండూ రామదేవండూ నిచ్చిన మోదాలు ౧౧ కోడె ౧ వీనిం జేకొని నిత్య సోలెండు నెయి నడపంగలవారు SII X, 393

కోణము *kōṇamu* దిక్కు మూల *Quarter* పశ్చిమె పెను కొండాఖ్యః కోణె చలకువాడకః ఉత్తరె మోనంబఱ్లుస్యాతోణె శామర వాడకః EI XIV, 3 (శ 1280)

కోద్రవఖలి *kōdravakhali* కోద్రవ + ఖలి = కోద్రవధాన్యము నూర్చెడు కళ్లము కోద్రవము=ధాన్యవిశేషము ఖలి=(సం ఖలః) కళ్లము *A threshing floor of kōdrava grain* అస్య చ గ్రామస్య సీమాలిఙ్గాని భవన్తి। పూర్వేణ శుష్కనదీ। దక్షిణేన సమ్మైర్యః। పశ్చిమేన సరిన్మేఘావళీ। ఉత్తరేణ కోద్రవఖలీ। దక్షిణేన గర్తాః ఖారతి-ధాత-మాఘము

కోనారి *kōnāri* పురుషనామాంత్యమున ప్రయుక్తమైన పదము *A suffix to masculine names* అజ్జివల్కి భారద్వాజ గోత్రమున పహిండ్డి మాధవనాయకుని కొడుక్కు సూరెపెగ్గడ వేమంగోటనుండి గజమజ గొల్లనూరు కోనారి కొడుక్కు సింగన కోనారి వశమునం శెట్టిన మోదాలు ఇరువైయేను SII VI, 728 (శ 1192)

కోనికాండ్రు *kōnikāmdru* [క కోణె *A pitcher, kitchen (K)*] కుండలు తెచ్చువారు లేక వంటవారు. *Persons who fetch pots for cooking or cooks* ఇందుకు పురాఇనయుని చేత తోంట గటు విక్రయముగ విలిచి పెట్టిరి కఱలువలకు ౧॥ కుమ్మరులు కు ౧ కోనికాండ్రు అ ౧ మాడికాలు మా ౧॥ అదమువటును SII VI, 729

కోనేరు *kōnēru* కోనేఱు (కోన+ఏఱు క త కోనేరి) చుట్టు మెట్లుకట్టిన చదరపు చెఱువు *A square tank with steps on all sides A temple tank* శ్రీ మన్మహామండలేశ్వర రామరాజు కోనేటయ్యదేవ మహారాజు కొమారుండు తిమ్మరాజుగారు రఘునాయకు లకుగోపురమండప ప్రాకారాలు కోనేరు మొదలయిన సకల కెంకర్యా లున్ను సేయించి NI Udayagiri 20

కోపరము *kōparamu* గొప్పరము శిఖరము అగ్రము *The upper part* తిమ్మిసెటి కొడుకు పుల్లిసెట్టి అప్పరు ౧౦హ్యాద్వారాన లోపలి కోపరగప్పవట విరిగితేను ఆ పట్ట తివిచి క్రొత్తాపట్ట వెట్టించెను SII VI, 926 (శ 1486)

కోమటి *kōmaṭi* మూడవ కులమువాడు వైశ్యుడు *A person who belongs to the third caste, a Vaisya* (1) చెల్వయ యూ కోమట్ల వసమునా యాచన్ద్రార్కక్రమము యాకాన క్షేత్రపలు నివేద్యము నరియింపంగలవారు SII IV, 1014 (శ 960) (2) శ్రీ విష్ణువర్ధన మహారాజుల విశఖపట్టనమున కమ్మకోమటి మేడియస్సెట్టి కొడుకు పావయ SII IV, 1012 (శ 990)

కోర *kōra* పళ్లెము భోజనపాత్రము *A plate* శ్రీ నరహరి తీర్థ శ్రీపాదాలు శ్రీ కుమ్మరనాథుని నగరియందు శ్రీరామనాథునికి సీతాపరమేశ్వరిన్ని శ్రీ లక్ష్మణదేవరన్ను ప్రతిష్టించ్చి వీరికిని కోర ఈంతవట్టు శ్రీరామనాథునికి పెట్టిరి॥ SII V, 1172. (శ 1215)

కోరికోలు *kōrikōlu* కోఱుకోలు పంటమున్నగు వానియందలి వంతు *the share in the produce of the land* శ్రీ రామేశ్వర దేవరకు విద్యాలకు నెలకు రెండు రు ౨॥ సిధాయము కోరికోలు తోవ నిచ్చిన దత్తి రాజనలు HAS 19-27

కోరు *kōru* పండినపంటలో సగముగాని, మూడవవంతుగాని లేక నిర్ణీతమైన కొంతపాలు దానిని దేవభండారము నందుగాని, ప్రభుత్వమునకు గాని చెల్లించుట, కొరువెట్టుట లేక కోరుపన్ను *The share of produce usually paid as a gift to the temple granary or assessment of the state* శ్రీ మదనంతపమ్మాదేవర విజయ రాజ్య సంవత్సరంబులు తాలాండ పంద్రెడ్డిలోని తటరానవలయ చుట్టిన భూము సమస్తాయములు కోరు . బోడగంగ్గ మాధవదేవరకు.

అరుసగొండ్దలరావుత రాచధర్మ్మువుగా నిచ్చితి SII X, 707 (శ 1075) (2) ప్రోలిచెట్టి కొడుకు సోమిసెట్టి పుష్పవనమునకుం బెట్టిన మాడలు పదియారు తన గ్రొప్పించ్చిన చెఱ్వు తూర్పు కొమ్మునబెట్టి గ్రొప్పించ్చి యీ చెఱ్వుక్రింద్ద భూమి విఱ్చి శ్రీ భణ్డారమునకుం గోరు వెట్టంగలియది SII VI, 1172 (శ 1087) (3) దేవర శ్రీ భండారమున నొడికిన త్యాగి మాడలు పది ఈ మాడలు పించ్చినికవాడ చెఱువునం బెట్టి గ్రొపించ్చుటంజేసి ఈ చెఱువు వెనుకం బుట్టండునేంద్దుము భూమి గోరుగొని ప్రతిసంవత్సరము SII VI, 1177

కోరుపట్టిచేలు *kōrupaṭṭicēlu* ఒకపట్టి కోరునేల. కోరు అనగా ధాన్య విశేషము *One patti of land which produces kōru a kind of grain* ఆ దేవర అంగభోగమునకూ రంగభోగమునకు వృత్తి కోరుపట్టి చేలున్ను ను త్తరమున నుండేటి పొలము వెలిచేని ప ౧ ను మట్టివాడి చెఱువు వెనక మాగలి నడితరం వరిచేను పట్టువినూలు NI Atmakur (45)

కోరుపన్ను *kōrupannu* (చూడుడు కోరు–) *See kōru*

కోఱ *kōra* విభాగము *A cut off portion* కాకండి శ్రీ కీర్తి గోపినాథునికి గ్రామ చతుష్టయము నంగ్గం క్షేత్రము తూర్పు దిగు భాగమున ౩౪ కోమటికుంట పడుమటన ౧౨ తూర్పున న ఖ౨ గనీ వోటు చతుస్సీమము కోఱను ఖ ౩ SII IV, 700 (శ 1184)

కోఱలు *kōralu* కొఱ్ఱలు సస్యవిశేషము *A kind of grain* కోఱలు వీనికిగోనే ౧కి అర పైకం లెఖను EI VI, 235–239 (శ 1442)

కోల *kōla* (క గోల్ త కోల్) గడ కొలతసాధనము *A stick, a rod especially a measuring one* పొత్తపినాంటికి సేలగొలచి (వెలగొల) వృత్తి కాటమరడ్డి అడుగున ముప్పై యడుగుల కోల గట్టించెను SII X, 448 (శ 1209)

కోలకాడు *kōlakāḍu* కోలము + కాడు (త కోలమ్ = ఆట) నాట్యభేదము *A dance dancing (B)* నర్తకుడు లేక కోల + కాడు = వేత్రధరుఁడు, చోపుదారుఁడు (సూ ని) *A door keeper,* కోలుకాడు (క కోలుకాఱ) సేవకుడు *A servant, peon (K)* శ్రీ గోకేశ్వర మహాదేవర పాత్రభోగమువారికి కోలవానికి ఖ ౨ శంఖువరికి పందుము SII X, 91 (శ 1054)

కోలకుంచము · *kōlakuṃcamu* పొడుగుపాటి కుంచము *A long faced Kunchamu* (1) శ్రీ దేవిరాజు సూర్య్యగ్రహణకాలమప్పుడు చంద్రుడు చేని తూర్పున ఆనూంక దేవరగుడి వానకు నూకగానున్న మాడంగోల కుంచమున్ను తవ్వేండు నూనె ఇచ్చెను HAS 19–66 (శ 1128) అరమాడం దేవర దీపానకు నొక గానుగున్న మాడ గొల్ల గుంచమున్ను తవ్వెండు నూనెను ఇచ్చెను. HAS 19–67 (శ 1196)

కోలవలము *kōlavalamu* చామరదండము *Staff of the camara (fan)* కళింగవరీత గంగాధరజీయన తనకు పుణ్యముగాను శ్రీ నరసింహనాథుని ఉభయధూపాలయందు చామరమునకు కోలవలమును పణిమారుటకును శ్రీ భండారమందు గండమాడలు పెట్టి SII VI, 813 (శ 1288)

కోవిల *kōvila* (త కోయిల్) కోవెల దేవాలయము *Temple* శ్రీ వీరప్రతాప శ్రీ సదాశివ దేవమహారాయలు ప్రథివిసామ్రాజ్యం చేయుచుండ్డంగాను అవుభళరాజుంగారు తిరుమంగ్గ యాళ్వార్లు అవధరించి కోవిల తిరుమల పెరుమాంగోవిల మొదలైన దివ్యతిరుమల నుండ్డి కయింకర్యార్థమ్మై వేంచ్చేశి స్వయంప్రాకనియమమైన చాతిన చాతాని శ్రీ వైష్ణవులకు శ్రీరామానుజకూటం ఆరగింప్పం జేశేటట్టుగా నున్ను SII IV, 280 (శ 1478)

కోవిలస్థలకరణీకము *kōvilasthalakaraṇīkamu* దేవాలయ పారుపత్యము *The management of the temple its income and expenditure etc* శ్రీ వీరప్రతాప శ్రీ సదాశివ మహారాయలు పృథివిసామ్రాజ్యంచేయుచుండ్డంగాను అవుభళరాజుంగారు తిరుమంగ్గ యాళ్వార్లకు శేయించ్చిన కయింకర్యవివరం। యీ కోవిలస్థళ కరణీకం నయనారు తిరువెంగ్గళయ్యంగార్కి పుత్ర పౌత్ర పారంపర్యం లెఖ్ఖవ్రాయడం గట్టడచేశిన్ని SII IV, 280 (శ 1478)

కోవిలస్థానికము *kōvilasthānikamu* దేవాలయాధికారము కోవిల స్థలకరణీకము *The management of the temple - its income and expenditure etc* శ్రీ వీరప్రతాప శ్రీ సదాశివ దేవ మహారాయలు పృథివిసామ్రాజ్యం చేయుచుండ్డంగాను అవుభళ రాజుంగారు తిరుమంగ్గయాళ్వార్లకు గర్భగృహం రంగమంట్టపం కట్టించి నిత్య తిరుమంజనకాలం తిరుతోంపు యివి అన్నిన్ని తిరుమంజన కాలం రామానుజయ్యంగారి వశంచేశి కోవిలస్థానికం శిష్య పారంపర్యం గాను నడువుకవచ్చేటట్టుగాను సమర్పించ్చిన గ్రామాలు SII IV, 280 (శ 1478)

కోశ *kōśa* పురుషనామాంత్యపదము ఈ శాసనములో ఆజ్ఞప్తి నామాంత్యము ప్రయుక్తము *Suffix to the names of Executor of the grant* ఆజ్ఞప్తి రత్ర హస్తకోశ వీరకోశా EI IX, 42

కోష్టము *kōstamu* (క కొట్ట) గాదె *Granary* ఈ పొలము శ్రీభండ్డారమునకు కోష్టముగాంగ్గొని ఇద్దిఱు దాసరులకు నిత్య ప్రాసాద కూడు తల్య ౧ నెలకు అప్పాలు ౮ విడ్యాలు ౧౨ పండాదికి జీతము చిన్నలు ౧౪ ఈంత్తవట్టును శ్రీ భండారమున ఆచంద్రార్కము చెల్ల నిచ్చితిమి SII V, 1151 (శ 1227)

కోష్ఠకరణము *kōṣṭhakaraṇamu* సామగ్రులుంచు కొట్టుపై అధికారి *The superintendent of the granary* ఇధర్మువు శ్రీ కూర్మ్మస్వామికి నాచంద్రార్కస్థాఇగా శ్రీ విశ్వనాథభోగము చెల్లంగ్గలయది। శ్రీ విశ్వనాథభోగాన ప్రసాదమన్ననలు కోష్ఠకరణమును బండారువారుం గాయ్యర ౧। శ్రీ కరణములు గాయ్యలు ౨ SII V, 1214 (శ 1231)

కోహలి : *kōhali* ఒకవిధమైన సువర్ణమస్తకభూషణము (చతుర్ముఖ కోహళి) (పంచముఖ కోహళి) *A kind of gold ornament over the head* (1) రాజనాయకపుత్ర యనపోతనాయకః। భీమ నాథాయ దేవాయ పాదా త్సౌవర్ణభూషణం। సంవచ్ఛళద్విశత

సంవిష్కసంమిత గౌరవం॥ కోహల్యాఖ్యా మయా దేవః। ప్రాయా ద్దాతుం మయాకులం SII IV, 1294 (2) మాకినటి ఉత్సవ పెరుమాళ శ్రీ ముఖానకు ఐదు తులాలు ౫ భంగారానను కోహలి సమప్పించినాడు SII V, 1229 (శ 1417)

కౌ

కౌండిన్యసగోత్రుడు *kaumdinyasagōtrudu* కౌండిన్య ఋషి గోత్రమునకు చెందినవాడు *A person belonging to the lineage of sage Kaundinya* ఆకివా స్తవ్యాయ కౌణ్డిన్యసగోత్రాయ ఆప స్తంభ సూత్రపారంగతాయ రుద్రశమ్మణః పుత్రాయ స్వామిశమ్మణే APGAS 8 (600 *AD*)

కౌండిల్యగోత్రజుడు *kaumdilyagōtrajudu* కౌండిల్యఋషి గోత్ర బ్రాహ్మణుడు *Brahmin belonging to the lineage of sage Kaumdilya* కౌండిల్యగోత్రస్య పెన్నాల రేవశమణా పుత్రస్య అగ్గిశర్మాకి ఇచ్చిన దతి EI XXVII, 42-11 (600-700 *AD*)

కౌత్సగోత్రము. *kautsasagōtramu* కుత్సమునిగోత్రము, *The lineage of the sage Kutsa* కౌత్సగోత్రాయ మహాశాళాయ IA VI, P 38

కౌలు *kaulu* (హిం ఖౌల్) రాజు ప్రజలకు గ్రామాదుల నిచ్చి, దానికై యొసగు అభయ పత్రము లేక ఒడంబడిక పత్రము *Written assurance or engagement as granted by Government to the cultivator of the soil* ఇటువంటి యేకలాస ఖానునింగారు అద్దంకి సీమలో ధర్మవరమునందు తన పేర యెకలా సఖానపురమని పేట గట్టించి యీ పేటకు కౌలు ఇచ్చిన వివరం SII X, 753 (శ 1522)

కౌశికగోత్రము *kausikagōtramu* ఒకానొక ఋషిగోత్రము బ్రాహ్మణుని గోత్రము *The lineage of Kausika an ascetic.* (1) నామయనహ్వాన్రః శ్రీ వేదవ్యాసభట్టః కౌశికగోత్రజః EI V 10 (శ 1024) (2) ఇతి శ్రీ కౌశిక మహర్షి గోత్రజన్మానా పశుపతిపండిత పుత్రేణ నాగనాథకవినా లిఖిత మిదం శాసనం॥ HAS 1974 (శ 1291)

క్ర

క్రమకుడు *kramakudu* వేదమందలి క్రమపాఠమును దెలిసిన వాడు *A student of Kramapatha* శ్రీ విద్దమయ్యే క్రమకో విప్రాణా ముత్సవోదయః। EI V, 16

క్రయక్షేత్రము · *krayaksētramu* వెల యిచ్చి కొన్నభూమి *Land acquired after paying the price* పంచధారల పంచాళులున్ను నాయిలున్ను గొలవాడ బుద్దసానికి యిచ్చిన క్రయక్షేత్రం మీ చేతులను కాలోచితమూల్యముపెట్టి స్వస్తుశాణి టంకాలు లెఖ్ఖా ౧౦౦ పుచ్చుకొని SII VI, 666 (శ 1869)

క్రయపత్రము : *krayapatramu* క్రయమును సూచించు పత్రము *Sale deed* పంపవ సోమయాజుల కొడుకు పెద్దిభట్లోపాధ్యాలకు గంచనప్రోలిదేవని కొడుకు నాగభట్టు ఇచ్చిన క్రయపత్రము కోడేటి పొలాన మాఖండిక జమ్మిగుంట తూర్పున కస్వకాల్వ ఉపల పడుమట న ౧౦ నేను కాలోచితమూల్యము కొంననసిన్నాలు యిరువ ఇ ఒక్కండు కొని నిరుపాధిక సొమ్మగా నిచ్చితిమి లెక్కన గ ౨ చి ౧ని పోంక్కలు ౫ ఆకులు ౧౦ SII V, 131 (శ 1218)

క్రయము · *krayamu* అమ్మకము *Sale* గడసానుల అప్పెచేతను క్రయముగొని పెటిన వ్రిత్తి బలిశపాటి తెరువు తూర్పున చేనున ౪ SII X, 295 (శ 1164)

క్రయము *krayamu* వెల *Price* మకరసంక్రాంతి కాలము నందు నుశ్నేనకేలినేండు భీమన పెగడ పోచిరాజు క్షేత్రం నడలపాటి తెరువు తూర్పున క్రయము విలిచికొని SII X, 478 (శ 1216)

క్రయలబ్ధము *krayalabdhamu* వెలకు కొనబడినది *Obtained in purchase* అమరినేండు తమ తలిదండ్రులకు ధమార్తంబుగాను ణవిపూండి అంగరంగభోగానకు చేతను క్రయలబ్ధముగా గొని SII X, 458 (శ 120)

క్రయవిక్రయము *krayavikrayamu* వెలకుకొనుట - అమ్ముట *Purchase and sale* అగ్గినేనిమారినేండు గుండపరడ్డి మా ఱెడ్డికి తన పెంకెల్వు వెనక తోంట క్రయవిక్రయముగా నిచ్చె SII X, 372 (శ 1182)

క్రయాది. *krayādi* క్రయము *Sale* అడెండు తంవ్వడు బియ్యము యోవిరలవడి సింగరాజు బోలెపెద్దిచేతను క్రయాది గొని పెటిన చేను న ౭ మక్కపాటి దేవనపెద్దిచేతను కొందకంచి తెరువు దక్షిణను క్రయాది గొని పెటినచేను న ౩ SII X, 295 (శ 1164)

క్రయ్య *krayya* కయ్య కాలువ *Canal* దక్షిణతః వీరవిజయా దిత్య బ్రహ్మదేయమున పొలగరుసునం గ్రుండుది పొలగరుసునం బాటిన అవుబుగడ్డలలోని క్రయ్యయసీమా। ఆ సా వ వ 24-1

క్రీ

క్రీడాఅము *krīdāramu* శుల్కవిశేషము *A kind of tax or impost or customs duties* వీరచోడుని పిఠాపుర శాసనము - "యదత్రోన్య త్సిద్ధాయా వేండాయాభినవాదికం యచ్చ క్రీడాఅ శుల్క నామకం యచ్చ వణిప్ప్యః పూర్వోవజీవిష్యశ్చ రాజగ్రాహ్యం తత్సర్వం హారిహృత్య EI V, 10 (శ 1024)

క్రొ

క్రొడ్లు *krodlu* ఎత్తు తూనికవిశేషము *A kind of weight* ఉత్సవము లకు పదులము తెల్లము మిరియాలు క్రొడ్లు రెండును SII VI, 1167 (శ 1142)

క్రొత్తమావాస్య *krottamāvāsya* సంవత్సరాదికి ముందు వచ్చెడు అమావాస్య *The newmoon day before the new year's day* (1) దత్వా సౌభాగ్యనామ్నా పురమపి సుకరాద్యాగ్రహారేషు సర్వ్య సంక్రాంతౌ శౌరవీట్యంతవనిధి రచనాం క్రొత్త మావాస్య యాత్రాం। SII VI, 1162 (2) సేంటి క్రొత్తఅమావాస్య బుధవారమున శ్రీ కుమ్మఱ దేవరకు అఖండదీపము పెట్టిరి SII V, 1295 (శ 1195)

క్రో

క్రోధన *krōdhana* క్రోధనసంవత్సరము *The fifty ninth cycle year of the Indian Calendar* శ్రీ స్వస్తి శకవర్షంబులు ౧౧౮౭ అగునేంటి క్రోధనసంవత్సర కార్త్తిఀ బహుళ పంచాదశి సోమ వారమునాండు SII X, 404 (శ 1187)

క్రోధి *krōdhi* క్రోధిసంవత్సరము *The thirty eighth cyclic year of the Indian Calendar* స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౨౨౬ గు నేంటి క్రోధి సంవత్సర జ్యేష్ఠ బ ౧౫ గు సూర్య్యఀగ్రహణం కాలము నందు SII X, 493 (శ 1226)

క్రోశము *krōśamu* వేయి లేక రెండువేల దండముల పరిమితి (సూ ని) అర్ధ యోజనము *A measure of distance equal to 1/2 of Yojana* చోడబల్లిదేవః సమాగత్య తస్మిన్పుణ్య తీర్థే సుప్రతిష్ఠితం సోమేశ్వర దేవ న్నత్వా భక్తి ప్రేరితమనా దేహాయ। కొవ్వర గ్గ్రామాస్య పూర్వఀదిశి క్రోశమాత్రే బిడెవల్లి నామగ్రామం ప్రాదాత్ SII X 73 (శ 1037)

క్రౌ

క్రౌచు (క్రొచ్చు) *krocu* చెక్కు *Engrave* మహాశదారున్ క్రౌచె SII X, 627 (ఏడవ శతాబ్దము)

క్లు

క్లుప్తకరము *kluptakaramu* శుల్కభేదము ఎగుమతి దిగుమతులపై శుల్కము *Customs duties* అథ చతురంబురాశి రశనాం భువమస్య సుసుత త్రిభువనమల్లదేవ ఇతి భూమిపతి ర్బభువే। నిజభుజ దర్ప సంపద సమర్పిత క్లుప్తకర ప్రతిభట గండకంఠ పరిమోటన చండభుజః। EI XII 188

క్ష

క్షపణకుడు *ksapaṇakuḍu* జైనసన్యాసి *A Jaina ascetic* చూడుడు "జినేంద్ర పదపద్మార్చక"

క్షమ *ksama* భూమి ఒకటియను సంఖ్యకు సాంకేతిక పదము *Earth. Symbolic expression for numeral one* శ్రీ శాకేశ్వర సంవత్సరే నిధివివోమ్యఈమాసమ్మితే కార్త్తిఀక్యాం గ్రహణే విషో స్స నృపతి శ్రీ నన్నిచోడ స్సుధీః గ్రామే సూరవిపాటి నామ్ని SII VI, 651 (శ 1009)

క్షయ *ksaya* క్షయసంవత్సరము *The sixtieth cyclic year of the Indian Calendar* స్వస్తిశ్రీ శకవర్షఀంబులు ౧౧౮౮ అగునేంటి క్షయసంవత్సర చైత్ర బ ౩ గు। నాంటి మేషసంక్రమణ కాలమున SII X, 407 (శ 1188)

క్షీ

క్షీణపక్షము *ksīṇapaksamu* కృష్ణపక్షము *The fort night of the waning moon* శ్రీ మర్దనస్తవమ్మఀదేవర విజయరాజ్య సంవత్సరములు ౮ యగు శకహి మాఘమాసమున క్షీణపక్షమున సుక్రవారమున SII V, 1125 (శ 1008)

క్షీరాభిషేకము *ksīrābhisēkamu* పాలతో దేవునికి చేయు స్నానము *Bathing of the idol or the deity with milk* శ్రీ మన్మహామణ్డలేశ్వర వెలనాంటి గొంకయ శ్రీ మద్దాక్షారామ భీమేశ్వర మహాదేవరకు నిచ్చిన యఖణ్డవర్త్తిఀ దీపము క్షీరాభిషేకము మొదవులు దేవరకిలమున బోలునలువురు పూంటగా మొదలి యడవున నావబోలసోమని పసమున మొదవులు ౫౦ SII IV, 1138

క్షు

క్షుల్లకుడు *ksullakuḍu* జైనశ్రావకులలో పదియవ స్థానమునొందినవాడు *A Jaina Sravaka of high order belonging to the tenth degree* (చూ జినేంద్ర పదపద్మార్చక) *See Jinemdra-padapadmārcaka*

క్షే

క్షేత్రకరములు *ksētrakaramulu* భూములపై విధించెడు వివిధములైన పదియారు పన్నులు లేక శుల్కములు *Ksetrakara is defined as consisting taxes of different kinds of the nature of Sulka, which are assessed on fields, (See Contribution to the History of Hindu Revenue system - Ghoshal)* ఉదః పూర్వ్వఀన్-తామ్ర శాసనీకృత్య పట్టక ప్రదత్తోస్మాభి రతో సాభిధేయా భూయాస్తు శ్రవణకరైః క్షేత్రకరైశ్చ సముచిత భాగభోగాదికం సముపనేతవ్యం యథాకాల భావిభిః స్వపతి దానమిదం మనునో ధర్మ్మఀ గౌరవతా। మూడవ వజ్రహస్తుని నర్సిపట్నం శాసనము (శ 967).

క్షేత్రపాలురు *ksētrapāluru* దేవాలయ క్షేత్రపాలురు *The guardian angels of the temple* ఈ చెల్వయ యాకాన క్షేత్రపాలినికి యిచ్చిన సంధ్యదివియలు రెణ్టి యాచన్ద్రార్క్కఀము నెయి సరియించువారు. SII. IV, 1014 (శ 960)

క్షేత్రము. *ksētramu* భూమి పొలము *Field* స్వస్తిశ్రీ మన్మగతల పురవరాధీశ్వర శ్రీ స్వయంభు మల్లినాథాయ మగతలనగరే మగతల ప్రవిష్టగ్రామేషుచ అంగరంగ సమస్తభోగార్థం తైస్తైస్తత్తత్కాలీనై

మ్మర్గతల స్వామిభి స్తల్లభ్దానుమతిభి రధికారిభి శ్చ దత్తం శాలి, కృష్ణ, పాండుర, క్షేత్ర జాతమేతావతం॥ HAS 19-41

క్షేత్రము - కృష్ణ *kstēramu-krsna* నల్లరేగడుభూమి *Black cotton soil* మంత్రకూటాగ్రహార మార్గస్థిత అశ్వత్థ తడాగ స్యాక్షేయదేశే కృష్ణక్షేత్రం వింశతి నివర్తన పరిమితం॥ మక్తల శాసనము HAS 19-41

క్షేత్రము - పాండుర *ksētramu - pāmdura* తెల్లని లేతరంగుగల భూమి ఇసుక, మట్టి కలిసిన నేల వర్షాధారమైన భూమి *A light coloured soil, a mixture of clay and sand, land dependent on rain water* నల్లంజేనిసమీపే ఉత్తరభాగే పాండురక్షేత్రం త్రింశ న్నివర్తన పరిమితం। - మగతల శాసనము HAS 19-41

క్షేత్రము - శాక *ksētramu - śāka* కూరనారలు పండు భూమి *Land where vegetables can be grown* మగతలనగరే బహుభి ర్దత్తం ఆయు। ఉజ్జయిని దణ్డనాయక తడాకే శాకక్షేత్రమేకం నివర్తనం తె శా 2 ఇ శా 6

క్షేత్రము - శాలి *ksētramu - śāli* శాలిక్షేత్రము వరిపండెడుభూమి *A paddy field* మగతల ఉల్లిసముద్ర పాశ్చాత్యభాగే శాలిక్షేత్రం అష్టనివర్తన పరిమితం॥ మక్తల శాసనము HAS 19-41

క్షేత్రవాసి *ksētravāsi* పుణ్యక్షేత్రవాసి (చూ అసంఖ్యాత మహా మహేశ్వరులు-) *See Asamkyātamahāmahēswarulu*

క్షేత్రవాసులు *ksētravāsulu* తీర్థవాసులు దేవాలయ పరిచారక వర్గము *The inhabitants or employees in the temple* క్షేత్ర వాసులు భాస్కరశివులకు వృ ౧ ఆనందశివులకు, అంనయదేవరకు వృ ౧ SII X, 388

క్షేత్రాలుకొలచినగడ *ksētrālukolacinagada* పొలముల వైశాల్య మును కొలుచుట కుపయోగింపబడిన నిడుపాటి కోల *A lengthy rod used to measure the boundaries of fields* క్షేత్రాలు కొలచినగడ మూరను ఇరువైనాలుగు మూరలు SII X, 509 (శ 1286)

క్షో

క్షోణిధరము *ksōnidharamu* పర్వతము ఏడను సంఖ్య కుదాహరణము *A symbolic expression for number seven* బాణక్షోణి ధరాంబరేంద్దు గణితే శాకాబ్ద SII IV, 1066 (శ 1076)

ఖ

ఖ *kha* కవర్గద్వితీయాక్షరము మహాప్రాణము వర్గ ప్రథమాక్షరమును, అల్పప్రాణమును నగు 'క' కు మారుగా వర్గద్వితీయాక్షరమును, మహా ప్రాణమును నగు ఖ కొన్ని శాసనపదములందు కలదు *The use of aspirate second letter for non aspirate first letter (ka for kha) in certain words* సుంఖము SII X, 58 (శ 1002), స్వస్తి సఖవరుషంబులు SII V, 1347 (శ 1016)

ఖ *kha* ఖండుకకు హ్రస్వరూపము *An abreviation for khanduka* ఆ రామేశ్వర దేవునికి ధర్మ్యంన్న అవసరానకు కాడారంభం వెలిపొలం కోలపాటిచేను ఖ ౪ అక్షరాలాను కోలపాటి నాలుగుపుట్లు వెలిసేను ధారవోశియిస్తిమి SII IV, 801 (శ 1453) సోమేశ్వరం వరంస్థానం ప్రాదాదాచంద్రతారకం॥ అత్రదత్తా ప్రవృత్తయః। (1) స్థాన పతయేఛాత్రఖండుకాని ౨౦ ధర్మ్మసముద్రక్షేత్రే వ్రీహి ఖ ౧౫, (2) పూజారి పవిత్రరాసి ఖ ౫ వ్రీహి ఖ ౨ కేతశౌరేః। (3) నర్త్తకాచార్య స్యముప్పనాఖ్యస్య ఖ ౬ వ్రీహి ఖ ౪ (4) నర్త్తకీ తిలకాయాః పద్మా వత్యాః ఖ ౧౨ వ్రీహి ఖ ౬ (5) బాగాఖ్యపాత్రాయాః ఖ ౪ వ్రీహి ఖ ౨ గాయకీ గౌరాయాః ఖ ౬ వ్రీహి ఖ ౪ SII X, 74 (10) మార్ద్దలిక బోతస్య ఖ ౫ వ్రీహి ఖ౩ (11) మార్దలిక మాచెనాఖ్యదేవ భోగే దశభాగ (12) ఛామరికయా విటియకయాః ఖ ౫ వ్రీహి ఖ ౪ (13) వివిధ వీజనచామర కరంకే వాహినీనాం ద్వాదశ సేవావిలాసినీ నాం ఖ ౪౮ వ్రీహి ఖ ౨౪ (14) దేవపరిచారకావ్హానకస్య ఖ ౪ వ్రీహి ఖ ౨ (15) శంఖపూరక ఛాచస్య ఖ ౩ వ్రీహి ఖ ౧ (16) శిల్పినః ఎటియాచాయ్యస్య ఖ ౩ వ్రీహి ఖ ౨ (17) శంఖవాహక మల్లస్య ఖ ౨ వ్రీహి ఖ ౧ SII X, 74

ఖ *kha* ఆకాశము శూన్య సంఖ్య కుదాహరణము *A symbolic expression for the number Zero* గిరి రామఖేందుగణితే శకభూ పాబ్దే జయాబ్దకే SII X, 74 (శ 1087)

ఖండము *khandamu* పటికబెల్లము *Sugar candy* ఈ పాల లోపలికి ఖండము పంచుధారకున్న ఈ పాలు తేను కలశలు పెటింటికొని పద్మనిధిగాను శ్రీభండారానం బెటిన మాడలు నలుపఇ ౪౦ SII VI, 789 (శ 1303)

ఖండము *khamdamu* రాష్ట్రవిభాగము *A territorial division* అస్తి ప్రశస్తనిధి మండలమ్ అంధ్రఖండమారాఖ్య గౌతమీనదీ తట మాకలింగమ్ EI IV, 51 (శ 1260)

ఖండస్ఫుటిత సంస్కారము *khamdasphuṭita samskāramu* ఖండ = పగిలిన, స్ఫుటిత = తగులబడిన, జీర్ణ = అఱిగిపోయిన (నిర్మాణభాగము), సంస్కారము = చక్కజేయుట దేవాలయము నందు పగిలిన, తగులబడిపోయిన, అఱిగిపోయిన పట్టికాస్తంభాది నిర్మాణభాగములను పునరుద్ధరించుట *Restoration of broken, burnt, wornout parts of the temple* ఖండస్ఫుటిక సంస్కారం యఃకుర్యాత్తు శివాలయే దీపారామతటాకేషు లభతే మౌలికం ఫలమ్ SII IV, 749 (శ 1068) SII IV, 717 (శ 1072) SII IV, 753 (శ 1077)

ఖండిక *khamdika* ఖండ్రిక పన్ను లేకుండ గుత్తకిచ్చిన భూఖండము *A lot of land or portion of a village, granted free of rent or on a favourable rent (B)* ఏంబయి పుట్ల లెఖా ఖ ౫౦ నేను ఖండికగా SII VI (శ 1218)

ఖండితము *khamditamu* ఖండింపు పరిష్కారము *Settlement* పెదనర్సరాజు చినరర్సరాజు క్రిష్ణమరాజుంగారు చెర్వులకు చేశిన ధర్మశాసన క్రమమెట్లనను మాకు అమరు నడ్పించ్చిన సంస్థానములోను సోమరాజుపల్లె పొలాన పండిన నానాధాన్యం దోలకం ఖ ౧ కి ఆరుమానికెలలెఖను యీ సూర్య గ్రహణ పుణ్యకాలమందు యేపాటిచేస్ని ఖరారు ఖండితము చేయించి వచ్చినాము NI Kandukur 80 (శ 1564)

ఖండుక *khamduka* ఎనుబది కుంచములు లేక పుట్టెడు కొలమానము పూర్వము భూములను విత్తనముల వెదజల్లి పంటపండించు నాచారమే యుండెను తర్వాత ఆకుపోసి యూడ్చు నాచారము లేకుండెను ఎన్ని విత్తనములు చల్లుటకు దగినభూమియో ఆ విత్తనముల కొలతను బట్టి భూమి కొలత యేర్పడెను పుట్టెడు విత్తనములు వెదజల్లుటకు దగినభూమికి పుట్టి లేక ఖండుకమనుపేరు *A ancient measure of land containing an extent of land fit to sow one putti of seeds The system of sowing beds of seeds and transplantation of the same in separate plots of land is unknown* గఙ్గా నామాధవమహాధిరాజేన శ్రీ సింహవమ్మర్ణా బ్రాహ్మణాయ వత్సగోత్రాయ యజనయాజనాధ్యాపన శాపానుగ్రహ సామర్థ్యాయ అదాన ప్రతిగ్రహాయ చైత్రమాస్యాం తిథౌ పౌర్ణమాస్యాం పరువివిషయే పరువిమహాతటాకోధస్తాత్ కమ్మటువతక్షేత్రే వఞ్చపష్టి కేదారాః సవింశత్ఖండుక వాపాః బ్రహ్మదేయ క్రమేణాద్భిః ప్రదత్తా EI XIV, 24 (458 *AD*)

ఖడాయము *khadāyamu* కడ్డాయము *An order to receive grain or salt at a high price (B)* (1) శ్రీమన్‌మహామండలేశ్వర రామరాజు రామయ్యదేవ మహారాజులకు పూడిగం సేసి మంగళతింమ్మోజు కొండ్డోజురు రాయలకు మనవిసేసుకొని రాయరాజ్యాన నల్లాను మంగళవార్కి కట్టమేరలు కోరుపంన్ను కానికె ఖడాయం పెట్టి ఆటి పంన్ను లేకుండాను సిలాశాసనం వేసి ఇచ్చిరి NI Kanigiri 20 (శ 1476) (2) వెలిగోటి తింమ్మప్పనాయనింగారు సంగమేశ్వర దేవునికిం దండం సమర్పించి యిచ్చిన ధర్మశాసనం యీ సంగాన నగరికి బెత్తె, బేడిగ, ఖడాయం, కానికదానః శ్రీరంగరాజయ్యవారికి బుణ్యంగాను సంగమేశ్వరునికి ధారవోసి యిచ్చి NI Nellore, 105 (శ 1492)

ఖడ్గయాగము *khadgayāgamu* ఖడ్గవాదము *Art of forcing, a duel (B)* సకల సురాసురోరగేంద్ర, సిద్ధవిద్యాధరానేక పరివార పరిప్రివిశాస్థాన రస రసాయినా పదాంజన ఖడ్గయాగ ఘుటిక కంన్యకావాద మంత్రవాద ధాత్రవాద ధూమ్రవాద గారుడవాద వాదిగళ NI Udayagiri, 3-14 (శ 1168)

ఖణ్డరించు *khandarimcu* గండరించు పడియచ్చు మున్నగువానిచే విగ్రహాదులను నిర్మించు, రచించు, చేయు (సూ ని) ఇచ్చట దేవాలయమును "నిర్మించు" అను నర్థము స్ఫురించును *To construct* (1) చనాదిత్యేశ్వరం బైన ఈశ్వరాలయంబు ఖణ్డరించినవాణ్డు కేశాచరి SII X, 644 (శ 982)

ఖణ్డుగవడ్లసహితము *khandugavadlasahitamu* ఖండుగవడ్లు వెదజల్లుటకు తగినది *Fit for sowing seeds of the Khamduga* రాజమానేన పఞ్చాశన్నివర్తన పరిమాణం క్షేత్రం ఖణ్డుగవడ్లసహితం దత్తం (1) *The Velnalli plates of Vikramaditya _ I* APGAS, 6 (2) *Vide - Gadwal plates of Vikramaditya I* (శ 596)

ఖబురు *khaburu* (హిం ఖబర్) వార్త, సమాచారము *Notification, announcement* హజరతి పాదుశహా వొడయులుంగారు తమ పట్టానకు ప్రధాని అయిన మల్కుఅమి శలవు ఇచ్చి యీ తిరుగంబడ్డ హరాంఖోలఁను దండించి శీమ కుదురుపరచి రమ్మని శలవు దయచేస్తేను అలాగే రాజుంగారి అనతిక్రమాన మల్కువొడయులుంగారు గోలకొండ్డ వెళ్ళివచ్చెనన్న ఖబురు విని SII X, 751 (శ 1514)

ఖర *khara* ఖర సంవత్సరము *The twenty fifth cyclic year of the Indian Calendar* ఆదిత్యేశ్వ రాయ గుణపుర గగనేందు సంఖ్యాక సకవర్షఖరాభిధానే కార్తిక శుక్ల ద్వాదశ్యాం SII X, 66 (శ 1088)

ఖరారు *kharāru* నిర్ణయము *Agreement, engagement (B)* ఖుతుపుశహాగారు మాకు అమరు నప్పించిన సంస్థానములోను సోమరాజుపల్లి పొలాన పండిన నానాధాన్యం దోలకం ఖ ౧ ఆరు మానికెల లెఖను యీ సూర్య గ్రహణ పుణ్యకాలమందు యేపాటు చేస్ని ఖరారు NI Kandukur, 80 (శ 1564)

ఖరీదు *kharīdu* (ప ఖరీద్ హిం ఖరీద్) వెల *Price, cost* పూరివారు మొదలైన చిల్లర చాకినికులకు మొదలి వహిర్। గడ్డిం ఖరీదులు మాఫితిమి SII IV, 711 (శ 1515)

ఖర్వణము *kharvanamu* (సం ఖర్వటః) క్రయవిక్రయాదులొనర్చు ముఖ్య నగరము కొండ దిగువ భాగమున నున్న పల్లె *A market-town, a village at the foot of a mountain* శ్రీశైలాభిదానోత్తమ శైశ్యాగ్రహారంబున గ్రామఖేడ ఖర్వణమడంబ పట్టణ ద్రోణాముఖ సన్నివాసంబైన కమ్మవైష్యలలోం గనుప్పు SII VI, 136 (శ 1071)

ఖలము *khalamu* (సం ఖలః) కళము *A threshing floor* సర్వేషఁ పపి కొండపల్లేః ఖలేఖలే ప్యారకమాత్ర ధాన్యం॥ (కుమారగిరి రెడ్డి కొట్టూర వసంతరాయ నృసింహుని కిచ్చిన శాసనము) SII X, 563 (శ 1312)

ఖా

ఖాను *khānu* (ఉ ఖాన్ ఖాన్) గ్రామాధికారి మహమ్మదీయులలో ఘనత వహించినవారి బిరుదు *(1) The headman or chief of several villages (2) A title of Mohammadan nobles* (1) రాజ్యఖా రుఖానుండు SII X, 733 (శ 1481) (2) బురకాయలతోట రెడ్డి కరణాలు తమ వూరి మడి పిచ్చకొలత అని ఫౌజుదారు యినాయతుఖాను సాహేబులవారితో తెల్పుకొనె SII X, 772 (శ 1618)

ఖారి *khāri* పుట్టి మానవిశేషము *A measure of capacity equivalent to sixteen dronas (K)* అన్యః ప్రతి దినం భాండారాగారె దాతవ్య తైలార్థే తైక వ్యవస్థయా స్వత్సరే ఖారి చతుష్టయ దశద్రోణపరిమితం తైలం భవతి SII V 1208 (శ 1301)

ఖాఱ్ఱునినేల *khārreninēla* చవుటు భూమి *Saline soil* పెద్ద చెఱువు లోపుగా దీనికి ఖాఱ్ఱని నేల వడుమటి పె SII IV, 1288

ఖావండుదారు *khāvamdudāru* (ఖవాన్) ప్రభువు *Lord master owner (B)* అహంమదు ఆలంఖాను మోఖాసా నముతు ముక్తీశ్వరం చాలోహజరతిగారికి సుకృతంగాను చెర్వుతూము తేజుఖాను ఖావందుదారునిగారు కట్టించిరి SII X, 765 (శ 1600)

ఖావందుదారుడు *khāvamdudārudu* (హిం ఖావంద్) యజమానుఁడు ప్రభువు *Master, lord* అహంమదు ఆలంఖాను మోఖాసా నముతు ముక్తీశ్వరం చాలోహజరతిగారికి సుకృతంగాను చెర్వుతూము తేజుఖాను ఖావందుదారునింగారు కట్టించిరి SII X, 757 (శ 1572)

ఖాహళ్లవాడు *khāhallavādu* కాహళికుడు *A person who blows bugle horn or trumpet.* శ్రీ మహోత్సవము సేయునాఙ్డు కొమ్మరారట్టడికము ఎమ్మణ్డిని నయకులకు ప్రతి సంవత్సరంబులు దోయణ్డేని పుట్టములు ప్రసాదించువారు ఖాహళ్లవాణ్డిని జగడవాణ్డును కా ఔరని చెలుక భూమి ఖ ౮ గరువు భూమి ఖ ౮ SII V, 80

ఖి

ఖిలము *khilamu* శిథిలము *Ruin* యివ్వలః గోత్రోద్భవులైన పేరారెడి జంగ్గంరెడ్డి చినవెంగనగారు నీరువ గోపాలస్వామికి ఖలపడ్డ దేవళం శిలాదేవళంగా శేయించ్చి యీ ధర్మం స్వామికి సమర్పించిరి NI. Kanigiri, 16 (శ 1579)

ఖిలారి: *khilāri* కిలారి, పసులకాపరి *A herdsman* పెరుఁకలన ఒకటికి ఖలారి నిజోగిఅని పడిరయని కొడ్కు పారను కిలారిపసనను మోదలు ౨౦। SII VI 709 (శ 1338)

ఖిల్లరి *khillari* కిలారి కిలారము+ఇ=పశులకాపరి *A watchman of the cattle* (1) వరదనపెగడ తను అభీష్టార్థసిద్ధిగా శ్రీ నరసిహ్మనాథునికి నిత్యమును రాత్రి ధూపాలవసరమందు జీను అరగింపను చంద్రమహాసేనాపతి అల్లుండుం చిత్రఖల్లరవశముసుం జెట్టిన మోదలు ౨౫ SII VI, 874 (శ 1299) (2) ఇపాలకలనలకు పెటిన మోదాలు ఏంభైఏను ౫౫ల ఖిల్లారి గోరసింగిరి సేనాపతి వసనను పెఱెను SII VI, 872 (శ 1321)

ఖిల్లారి *khillāri* కిలారి పసులకాపరి *A herdsman* ఇ అఖండదీపానకై అన్ని ఖిల్లారివశానను నెఇ నెల ౧ కుంచాలు ౭। SII VI, 721 (శ 1338).

ఖు

ఖుద్ద(న): *khudduna* (హిం ఖుద్) స్వయము, సొంతము, ముఖస్థము *Inperson, personally* యీ శాసనప్రకారాన నడిపించక యవ్వరు పుచ్చుకున్నను తురకలయినాను మఖాలో పంద్ది చంపిపాపమున బోందురు బ్రాంహ్మలు అయితేను శూద్రులయితేను గంగ కతఃను గోబ్రాహ్మలం చంపిన పాపనం పోదురు ఖుద్దున యీ కట్టడ్లం ప్రకారం యీ ధర్మశాసనం NI Kandukur, 44 (శ 1578)

ఖే

ఖేటకము *khēṭakamu* (సం ఖేటకః) ఒక చిన్న గ్రామము లేక పట్టణము *A small village or town (A)* అచ్చఃనార్థః మిహరత్త నాన్మహాన్నద్ది చెఱువుల నామ ఖేటకం। శ్రీ మహేశరవి శౌరిణాస్థిరం రుద్రదేవ నృపతిర్మశాన్యశాం। HAS, 13-3 (శ 1084)

ఖేడము *khēdamu* (సం ఖేటః) చిన్నపల్లె *A village, a small town or hamlet (A)* శ్రీశైలాభిధానోత్తమ వైశ్యాగ్రహారంబున గ్రామ ఖేడ ఖర్వ్వఃణ మడంబ పట్టణ ద్రోణాముఖ సన్నివానంబైన కమ్మవైశ్యలలోం గనుప్పత్తి SII VI, 136 (శ 1071)

గ

గ *ga* గరిసెకు సంక్షిప్తాక్షరము *Letter of abbreviation for garise* కాపులు యిచ్చిన వివరం తోట గొ ౨ కి సర్వం మాక్తా గ ౬ అరు యిచ్చినాము NI Darsi, 15 (శ 1464)

గంగాదేవి *gamgādēvi* గంగాదేవి విగ్రహము *The image of the Godd ss of Ganga* దామెర తింమ్మానాఇనింగారు తెల్లంగడ్డ చెరువు గట్టించ్చి గంగ్గాదేవిని శేఇంచ్చి ప్రతిష్టశేఇంచ్చి ఆ దేవరకు తూర్పున తట్టున కుచ్చల చేను ధారవోశి ఇచ్చిన ధర్మశాసనం NI Darsi, 73 (శ 1509)

గంగావతరణము. *gamgāvataranamu* ఆభరణవిశేషము *A kind of ornament* గంగపెండార త్రిపురారిదేవ మహారాజులు త్రిపురాంతక దేవరకు గంగావతరణమున్ను ఇచ్చిరి SII X, 431 (శ 1194)

గంగులు *gamgulu* (ప గంగి బ గంగులు) ఆవులు *Cows* చెఱ్వులు మూరు పన్నసలం ౨ిం త్త్యము సత్రము లగ్రహారములుం గుటికొనిలక్షగంగు లొక కోటి శివాలయం బఱువదివేలు జావులు శతాధ్వరములు పదివేలు బ్రహ్మలునుం జెఱిచిన యంత్రపాతకము సిద్ధము దత్తికి హింససేసినను SII X, 149 (శ 1088)

గంటవాడు *gam'avādu* గంటవాయించువాడు *A person who rings, a bell, a gong or round plate of bell metal* శ్రీ నకొమార హంబీరదేవు మహాపాత్రులు బెజవాడ రాజనారాయణదేవర నగరు కొలిచిన నానాశావకులకున్ను వెనకెపాడు అష్టభోగతేజస్వామ్యంగాను జీతవర్తనలకు యిచ్చిన ధర్మశాసనం। గంటవీరంణ కాండు జన ౩ కు న ౧ ౫ SII X, 710

గండము *gamdamu* (క గణ్ణ, గద్దె) వరిభూమి కేదారము *A paddy field* శ్రీ భీమేశ్వర మహాదేవర యుత్తర దికు యయిన మహేశ్వరదేవర దేవదానమైన వెల్బూరిం రట్టడికము గండ్డం యశేష సర్వ్వసంపదలతోంగూడం జక్రవర్త్తి శ్రీ పరాంతక దేవరకు ముప్పది మాడలు పెట్టి SII IV, 1248 (శ 1084)

గండపఱ్కమాడలు *gamdaparkamādalu* నాణెవిశేషము *A kind of coin* ఈ తోంటదాసరులు ఇద్దఱకున్ను ముత్తుము కూట్టికిన్ని జీతావకున్నగా శ్రీ భండారమందును గండపఱ్కమాడలు పదినాలు SII V, 1240 (శ 1267)

గండమాడ *gamdamāda* అర్థనిష్కము *Half of a niskha* శ్రీకూర్మ్మనాథని భండారమునం బెట్టిన గండ్డమాడలు ౪ం "ప్రాదాత్ శృంగారభోగం దశ యుగశం యుగం నిష్కమాచంద్రతారకం" EI. V, 4. (శ 1281)

గండ్డము *gamndamu* (తు కణ్డ క గణ్ణ) కేదారము, వరిభూమి *A paddy-field* శ్రీ భీమేశ్వరమహాదేవర యుత్తర దికు యయిన మహేశ్వరదేవర దేవదానమైన వెల్బూరిం రట్టడికము గండ్డం యశేష సర్వ్వసంపదలతోంగూడం జక్రవర్త్తి శ్రీ పరాంతక దేవరకు ముప్పది మాడలుపెట్టి సింగ్గలభడారణ్ణు విల్లిచ్చికొని SII IV, 1248 (శ 1084)

గందెవక్లతలుపులు *gamdevatlatalupulu* గందవట్టియ తలుపులు తలుపుమీద నమర్చెడు అడ్డుకొయ్య తలుపులు *The cross bar for holding the planks of the door and the doors* చూ కపురాలు *See Kapurālu*

గంధము వళుబడిసుంకము *gamdhamuvalubadisumkamu* గంధ ద్రవ్యముల క్రయవిక్రయాదులపై విధింపబడిన పన్ను *A tax or fee levied on sandalwood or perfumes* అనపోతారెడ్డి మోటుపల్లి శాసనము గంధము వళుబడి సుంకము పూర్వ్వమరియాదలోను మూంటను ఒకటి మానితిమి SII X, 556 (శ 1280)

గంధవారణమాడ *gamdhavāranamāda* నాణెవిశేషము *A kind of Coin* (1) గన్ధవారణమాడలు ౬ SII VI 195 (శ 1089) (2) శ్రీ భావనారాయణదేవరకు ముణ్డనాణ్టిలోని వెలుకలూరి బాదిరడ్డి కొడుకు కేతమరడ్డి అఖణ్డవర్త్తి దివియకుం బెట్టిన గన్ధవారణమాడలు ౬. వీనిం జేకొని నిత్య మానెణ్డు నెయి వోయంగల వాండు SII VI, 173 (శ 1041)

గంధహస్తిమాడ *gamdhahastimāda* గంధవారణమాడ నాణెవిశేషము *A kind of coin* (1) గన్ధహస్తిమాడ SII VI, 197 (2) భీమనథనందనవనమునకుం జంగకాయలకు వెలవెట్టిన గన్ధహస్తిమాడలు ౨ం SII IV, 1211

గంధ్యంవారు *gamdyamvāru* సుగంధాది ద్రవ్యములను అమ్మువర్తకులు *Traders in articles of perfumes* శ్రీ వీరభద్రేశ్వర దేవర అంగరంగ భోగానకు గంధ్యంవారూను మూసెలవారూను ఇచ్చిన ఆయము తగరమునందు సీసమునందు రాగిఅందు తులాన పలమెడు SII VII, 734 (*AD* 1228)

గంధ్యభండాలు *gamdhyabhamdālu* మంచిగంధము మొదలగు సుగంధద్రవ్యముల వ్యాపారము *Trade in articles of perfume like sandalwood etc* కాకతియ్య పురవరాధీశ్వర గణపతిదేవమహారాజులు సుఖసంకథా వినోదంబునం బ్రుథివీరాజ్యంబుసేయుచుండంగాను శ్రీ వీరభద్రేశ్వరదేవరకు అంగరంగభోగాలకు మరియను ఇచ్చిన ఆయాలు చిరమతీయ పరదేశి లాను ఇచ్చిన ఆయాలలందు గంధ్యభండాలందు మాడ పాదిక SII VII, 734 (1228 *AD*),

గంధ్యవారు *gamdhyavāru* గంధ్యభండాలవారు *Traders in perfumes like sandalwood etc* అవలు మిరియాలు తేనె క్రానుపు నూనె మోదలుగాగల కోటిభండాలందెల్లాను మాడ పాదిక గంధ్యవారూను తగరంవారూను మూసెలవారూను ఇచ్చిన ఆయము-తగరమునందు సీసమునందు రాగిఅందు తులాన పలమెడు లోహాలం దెల్లాను ఈ తెక్క SII VII, 734 (1228 *AD*)

గగనము *gaganamu* ఆకాశము శూన్యసంఖ్య కుదాహరణము *A symbolic expression for the number zero* గణపుర గగనేందు సంఖ్యాక శకవర్ష ఖరాభిదానే SII X, 66 (శ 1033)

గచ్ఛ: *gaccha* గురుపరివారము జైనాచార్యుని శిష్యవర్గము *The following of a particular Jainacharya* చూడుడు గణము *See Ganamu* EI IX, 6

గజదానము: *gajadānamu* ఏనుగును దానమిచ్చుట షోడశ మహాదానములలో నొకటి *The gift of an elephant - one af the sixteen great gifts* శ్రీమన్మహామండలేశ్వర రాజాధిరాజ పరమేశ్వర కలియుగ విషుణు ధర్మప్రతిపాలక అన్నదాన గజదాన కన్యాదాన భూదాన గోదాన హేమాద్రిదాన శ్రీ విరూపాక్షదేవ దివ్య శ్రీపాదపద్మారాధక శ్రీ వీరహరిహర మహారాయండు NI Kanigiri, 10 (శ 1299)

గజసాహణి *gajasāhani* గజసైన్యాధిపుడు *The commander of elephant forces* (1) మేడపనాయకుజాలి కొడుకు గజసాహిని కుప్పన SII V, 1107 (శ 1061) (2) శ్రీమన్మహాప్రధాని గజసాహణి భాస్కరదేవండూ లక్క రాజాను SII VI, 622 (శ 1170) (3) శ్రీమన్మహామండలేశ్వర కాకెత గణపతి దేవమహారాజులు గజసాహణి భాస్కరదేవని అల్లుండు బొల్లమరాజు SII VI (శ 1184) (4) తతః ప్రసన్నశ్చరిత్రై ర్భుదాసైః ప్రాదాత్ క్షీశః ఖలు జాయనాయ ఆందోళికాచ్ఛత్రసనాథచిహ్నైః సేనాధిపత్యం గజసాధనిత్యం EI III, 88

గటనము *gaṭanamu* (సం ఘటనం) కూర్పు కలయిక *Joining, bringing together, combination*

తల(ం)పు నరర్థభావమునం దర్థకసూత్రం(ం)గూడ వన్నెనలు
గొలుసుకొనంగ్గ ప్రావడ్లు గోరిన భంగిక వచ్చి ముట్టం గో
మలగతి దేసి మార్గములు మట్టు పడం గటనంబు లొప్ప నా
ద్యుల క్రియ(ం)తెప్ప నేర్చె నృపధూర్జటి భీమయ పండ్డ(ం) డిమ్మహిని
SII VI, 103 (శ 1067)

గటె. *gaṭe* ఘట్టము సరకులు కొనితెచ్చి అమ్మెడు చోటు *A market place, where articles are brought for sale* అంగరంగ భోగానకుం దాడువాయ సర్వాయమందున్న గటెనాన మాడబడి రెండేసి వీసాలలెక్కను ఇచ్చిరి SII X, 489 (శ 1222)

గట్టు *gaṭṭu* తోటలు పూవులమొక్కలు పెంచుట కనువైన మెట్టనేల *A bank, an unbankment, for purposes of growing gardens and flower gardens* (1) శ్రీ నరసింహ్యానాథునికి నిత్యమున్ను చాతను మూండు దొండవనమాలలు ముగురును సమర్పించిరి। ఇందులకు పుష్పవాటిక గట్లు రెండు సకల గుణవతీమ్మాలికాం పుల్లపుష్పాం। SII VI, 1084 (శ 1304). (2) ఇందొండవనమాల తెచిపెటం గాలాండు ఇదొండవనమాలకై తోటగటు ౧ శ్రీ గిరినాయక తమ్మినాఇనివారిచేతను గటు ౧ క్రయముగా కొనిపెటెను SII VI, 1085 (శ 1350)

గట్టు *gattu* మట్టిదిబ్బ *A mound of earth* అయిఋవవారి పాడె దక్షిణపు పార్శ్వనమండ్డి ఆ శీరాన్నె ఒక గట్టుపొడలున్ను ఆ గట్టు తూర్పుముఖమై వచ్చెను EI XIII, 23 (శ 1356)

గడసాని: *gaḍasāni* గడనసాని (బోగముది) గడమైయాడి జీవించునది (దొమ్మరిసాని) *The woman belonging to the tribe of gypsies, rope dancers (B)* ౦ర్రూరి గడసానుల అప్పెచేతను క్రయముగొని పెటిన బలిశపాటి తెరువు తూర్పున చేను న ౪ SII X, 295 (శ 1164)

గడ్డ *gadda* ఏరు *Stream* పురవరి కామన పెట్టిన భూమి పడుమటి పొలములో తూర్పునకు గడ్డయ సీమ దక్షిణమునకు పిల్లగడ్డ పడుమటి జాలు SII V, 1143 (శ 1093)

గడ్డ. *gadda* (ఏటియొక్క) ఒడ్డు (క గడ్డె త కట్టు) *A bank, a shore* సీమానిర్ణయము ఉత్తరతః ఇయ్యూరియం బిల్లెమపెద్ద పూణ్డియం బొలగరుసున (యే) ఉవ గడ్డయ సీమా। EI IV, 43 (శ 975)

గడ్డుగ *gadduga* ఒకవిధమైన పన్ను లేక సుంకము *A kind of tax or fee* కాకతియ్య ప్రతాపరుద్రదేవమహారాజులకు పుణ్యముగాను శ్రీమతు మయిదేవ వెంకంగారు కొండూరి స్థలమూడ్లు ౧౮ కి కలదేవ ప్రిత్తులకు గడ్డుగకానిక అమ్మకడసుంకాలు యింతవట్టు మాంన్యము ఇస్తిమి SII X, 521 (శ 1289).

గడ్డుగమాడలు. *gaddugamādalu* ఒకవిధమైన పన్ను లేక సుంకము *A kind of tax or fee* కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజులు రాజ్యము సేయుచుండ్డంగాను ఆనగిరి శ్రీ వాకటి ఎఱ్ఱయవెంకంగారు తమనాయంకరము స్థలము సహితమైన ఇరువయి రెండ్డూళ దేవస్థానాల ప్రిత్తుల కానిక గడ్డుగమాడలూను ప్రతాపరుద్రదేవ మహారాజులకు పుణ్యముగాను SII X, 509 (శ 1236)

గడ్డువమడి *gadduvamadi* వరిపంట, సేద్యమున కనువగు భూమి *Wet or paddy land Land fit for rice cultivation (W).* (1) గద్వమడి ప్రేంపాన దక్షిణంబునం బుట్టెడు భూమి SII X, 138 (శ 1078) (2) శ్రీ గొంకరాజునకుం గామిదేవికిం ధర్మార్థముగం బెట్టిన ధర్మ్మవులు - మల్లిఖార్జునదేవర గడ్డువమడి ఖ ౧ యీ దేవరలకు పూజారి వేమతమ్మడి। మూలస్థానదేవరకు గడ్డువమడి ఖ ౧। SII X, 151 (శ 1083) (3) శ్రీ చోడేశ్వర మహాదేవర పూజరి సూరియదేవభట్లకు ప్రోలెకు గద్వమడి భూమి ఖ ౧। SII X, 171 (శ 1092)

గద్పపన్ను: *gadpapannu* ఇంటిపన్ను *A house tax* శ్రీ రఘునాథజగదేవు మహారాజులుంగారు సదావర్తి హరిదాసు బావాజీగార్కి వ్రాయించి దయచేసిన పట్టా మా తాలూకు కలఋపూడి హన్మంతులోవ శేరిలో సదావర్తిపొలం నంతోతోలా గద్పపన్ను యీ చొప్పున మొఋటుచేసి ఇవ్వడమైనది JAHRS. IX, Part II, 13-14.

గణధరుడు *ganadharudu* జైనగురాచార్యుడు *The teacher of a Jaina school* చూడుడు గణము *See Ganamu*

గణము *ganamu* అయిదుగురు జైనసన్యాసులు గల కులసము దాయము *A unit of five monks A Jaina school* శ్రీ యాపునియసంఘ ప్రపుజ్య కోటిమడువ గణేశ ముఖ్యోయః॥ పున్నాగురుహ నంది గచ్ఛో జినసంది మునీశ్వరో గణధర సదృశః॥ తస్యాగ్రశిష్యః ప్రథితోధరాయాం దివాకరాఖ్యో మునిపుంగవోభూత్ EI IX, 6

గణిత *ganita* లెక్క *Computation* ఇ అఖండదీపానకు దినానకు అడెండేశి నేతి శెఖను ఏండాదికి పుట్లు ౪ తూ ౧౦ నెఇ ఈ నేతికి మానఅ అక్కయ కొడుకు సింగనబోఇందున్ను మానఅ పోలయ కొడుకు పోలబోఇందున్ను ఈ ఇద్దఱి వశానను పెట్టిన పసులు గణితను ౧౬౮ SII V, 1165. (శ 1382)

గణేశ్వరుడు *ganēswarudu* గణనాయకుడు, విఘ్నేశ్వరుడు లేక శివుడు *An epithet of Ganesa or Siva* పాములపాటి సమస్త ప్రజయినిం జోడ్రాజునకు ధర్మార్థంబుగాం బెట్టిన దేవర నివేద్యభూమి ఖ ౨ గణేశ్వరునికి న ౧౦ SII X, 98.

గణ్టు *gantu* స్వల్పమైన పన్ను చెల్లించుచు వంశపారంపర్యముగా ననుభవించు నొకవిధమైన భూస్వామ్యము *A hereditary under-tenure at a fixed rent (W)* శ్రీ విష్ణువర్ధన మహారాజులు గంగచోడ వలనాణ్టి ఆణ్డమూరి యలము వద్దయ నమస్తాయ అంత్రాయ అభినవాయములు సర్వసంపదలు గణ్టులోపుగా దేవభోగమునేసి శ్రీ భీమేశ్వరమహాదేవరకు హవిబలి యచ్చనలకుంగా నిచ్చి శిలశాసనము పెట్టించిరి SII IV, 1268

గణ్డవాండు *gandavāmdu* గంటవాయించువాడు *A person who rings the gong or round plate of bell metal* గణ్డవాణ్డును భావాడ్లవాణ్డ్రును జగడవాణ్డును కా బెరసి చెలుకభూమి ఖ ౮ గరువుభూమి ఖ ౮ SII V, 80

గణ్డుమడి *gandumadi* (క గణ్డ గద్దెగణ్డ) గద్దెమడి పరిమడి *A paddy field* పడుమట యేడు పుట్లాడ్లపట్టును పాటి దక్షినము గణ్డుమడి ముప్పందుము దీనికి సాక్షి కొణ్డమూరి వసియన రడ్డిని SII V, 250

గతి *gati* గతి నాలుగను సంఖ్య కుదాహరణము *A symbolic expression for number four* శాకాబ్దే గతి నద్దభేందు గణితే యామ్యాయణే॥ SII X, 179 (శ 1094)

గద్దెము *gaddemu* (సం గద్యాణమ్). గద్యానము వరహా బంగారు నాణెము *Gadyanamu* శ్రీ మన్మహామండలేశ్వర త్రిభువనమల్లదేవ చోడమహారాజు భోజనపు మహాజనమున కరము మా నకలము ఈ సంత నమ్మిన సాలియ చీర గద్దెనాన వీసము నెములము గంచ్చు గద్దె నానం గానియుం గానిచితిమి SII. VI, 637 (శ 1069)

గద్యము. *gadyamu* గద్యానము వరహా బంగారు నాణెవిశేషము. *A gold coin* దంబునర్పినివారు ౦బు గంద్యంబుల నలన (శా) స్వ (శ్వ) తంబు ధర్మవరము శాసనము భారతి-విభవ-చైత్రము

గద్యానము *gadyānamu* గద్యాణము వరహా బంగారునాణెము *A golden coin, a Varaha* (1) నతగద్యాన లిచ్చిరి। అడ్లపట్టు నూఱు గద్యానంబులు గొని పన్నసగా గారవపరిచి యిచ్చిరి SII VI, 114 (2) ప్రదత్తవా న్నైత్రమయం వితానం శ్రీ కుమ్మఠనాథాయ చ ప్రోలు భూపః॥ వీరి దత్తము నీలాలు ముత్యాలు గా ౫౮ అగిడంన ప్రోంగుడో ఈ ౧ ఆ భంగారు సహితముగా గండ ఎత్తు గద్యాలు ౨౪ రు౮ పాది ౨ పచ్చలు ౧ గుజాము ౧ SII V, 1216

గనయము *ganayamu* వింటికొప్పు *The end or tip of a bow.*

> తన్నగ్గించుచు నెఱ్ఱమండణ్డు బుధాధారుండు వన్యంగ న
> మ్మన్నేటం గనయంబుల ౹నివులకు న్మాల్పెట్టి యోడించ్చి పే
> ర్కొన్నన్న న్మణ్ణన గంధవారణ సమూఖ్యం జేసి తూంబట్టిపై
> నెన్న ౹న్విత్తిగ నాతుకూరు దయతో నిచ్చె న్నిజస్వామియును.
>
> SII X, 89 (శ 1054)

గమికాండ్లు *gamikāmdlu* అధికాండ్రు (సూ ని) *Leaders, chiefs (B)* అజరతి హనజాబుగారి ముద్రకర్తనజాబు ఘండికోటలో వుండి జగదాపిగుత్తిసీమలోను అనువ్వల్లె గ్రామాన వుండె వైశియ వారు నగరంవారు। వర్తకులు గమికాండ్లు మొదలైన ప్రజలు గోపాల స్వామికి హనుమంతరాయనికి పురోహితులు గోపాలభట్లవారికి యిచ్చిన సువనదాన శిలాశాసనక్రమం - ప్రతి నెల ౧ కి గమి ౧ కి అంగడి ౧ కి వర్తనాలు – లెఖను స్వామికి వర్తన యిందులో అర్ధసమన్య లెఖను గోపాలభట్లవారికి వర్తన సమర్పించినారం SII X, 757 (శ 1572)

గయ *gaya* గయాక్షేత్రము ఉత్తర ప్రదేశమున ఫల్గుణీ నదీతీరమున పితృ ప్రీతి యగు పవిత్రక్షేత్రము *Gaya, place of pilgrimage and place of oblations to the manes on the bank of the Phalguni river in the Utter Pradesh* ఈ ధర్మమునకు విఘ్నము సేసినవారు గయవిరజ మహేంద్రములయందు వేయు నేనూఱు గవిలలను బ్రాహ్మణులనుం జంప్పిన పాతకమునం బోదురు SII VI, 1200 (శ 1097)

గరంటె *garamte* గరిటె గంటె (త కరండి) కఱ్ఱ ఇనుము మొదలగువానితో జేసిన తెడ్డు *A spoon, ladle* శ్రీమతు ఎనమందల స్థలము పెక్కుండ్రు శ్రీమతు గౌణేశ్వరదేవ మహాలింగ్గము అంగరంగ భోగాల కిచ్చిన మగమక్రమ మెట్లన్నను గరంటె కొలుచూ నూనె గరెంటుండున్నూ SII IV, 935 (శ 1191)

గరకసా *garakasā* (హిం ఖర్ ఖషా) తగవులాట వ్యాజ్యము *Quarrel, litigation (F)* పరిమి తనఖా మహాతాజు కిల్లెముజుకూరు వారు గరకసా శిజారు చేస్తు ఉండ్డంగాను SII X, 759. (శ 1586)

గరగపని: *garagapani* గరగ యగా నీరు త్రాగుట లోనగువాని కుపయోగించు పాత్ర గరగపని యనగా దప్పితీర్చుటకు పాత్రతో నీళ్ళు

పోయు కార్యము *Garaga - A small pot or vessel The service of pouring water with the pot or vessel to quench thirst* వృత్తి నిబంధనము - గరగపనిచేయు బ్రాహ్మణునకు నుడుబు భూమి ఖ ౩ గరవు భూమి ఖ ౩ SII V, 82

గరగపనిచేయు బ్రాహ్మణుడు. *garagapanicēyu brāhmanudu* దేవమజ్జనార్థము గరగతో నీళ్లుచెచ్చు బ్రాహ్మణుడు గరగ యనగా లోహ పాత్రము *A brahmin who fetches water with a metal vessel for the daily bath of the deity* రాజనారాయణ విష్ణు గృహే సన్నిహితాయ భగవతె విష్ణుభట్టారకాయ ప్రోలునాంటి పులిగుంట నామగ్రామస్య దేవభోగీ కృత్య దత్వాతస్య గ్రామస్య క్షేత్రే తస్యైవ విష్ణుభట్టారకస్య నిబన్ధకారాణా మాచార్య్యా ప్రముఖానాం వృత్తి నిబన్ధ మాజ్ఞాపయత్తి। గరగపనిచేయు బ్రాహ్మణునకు నుడుబు భూమి ఖ ౩ గరవు భూమి ఖ ౩ SII V, 82

గరగలవారు *garagalavāru* దేవమజ్జనార్థమై గరగల దెచ్చువారు *Persons who fetch water in a metal vessel for the daily bath of the deity* శ్రీ దేవరకు వృత్తిపన్నుల వారున్ను గొడుగులవారున్ను గరగలవారున్ను ఔంటున భిన్నముసేసి శ్రీ మహా దేవవారు తారణ వత్సరమునందు ఇచ్చినవారు HAS 19-94

గరయ *garaya* లోహముతో జేయబడిన బిందె వంటపాత్ర *A small vessel made of metal* మల్లుజీయ్యన శ్రీ నరసింహనాథుని సన్నిధి నిత్యమున్ను తిరుమజన అవసరమందు గరయా ఒకటి ధూపకాలమందు గొడవు నిబంధము ఒకటి తిరుతోమాల ఒకటి ఇముండు నిబంధలును సమప్పిం౯చెను SII VI, 745 (శ 1315)

గరీబు. *garību* (హిం గరీబ్) బీదవాడు *A poor and destitute person (F)* గరీబు చౌడాగార్లకు సుంకం అధ౯ము SII X, 753 (శ 1522)

గరుడకంభము. *garudakambhamu* గరుడ స్తంభము విష్ణ్వాలయమునకు ఎదుటనుండెడి రాతి లేక దారు ధ్వజస్తంభము *A post either of wood or stone erected before a Vaishnava temple* లక్ష్మీనరసింహదేవర గరుడగంభం SII X, 570 (శ 1321)

గరుడమానిక *garudamānika* కొలమానవిశేషము గరుడముద్రిక గల మానిక మానికయనగా కుంచములో నాల్గవ భాగము *A dry measure-onefourth of a kuncamu-stamped probably with the figure of a kite - the vehicle of Vishnu* అఖండదీప ౧ టికి మొదవులు ౩౦ వీనిం జేకొని కేసెనబోయుండును పంపిన బోయుం డును గరుడమానిక నిత్యమానెండు నెయి ఆచంద్రాక్క౯ము నడిపి సుఖ మనుభవించువారు SII V, 218 (శ 1176)

గరుడాడువారు *garudāduvāru* గరుత్మంతుడు *The bird, and vehicle of Vishnu, a braminy kite* శ్రీ నరసింహ్యుండు చొక్క నసింగంగారికి సంనిధై తేను శ్రీ నరసింహ్యునికిన్ని అంమజియ్యాలకుంను ఆడువార్లకుంను గరుడాడువారికించి కలుతిరుముట్టులు గట్టించ్చి ఆగ మోక్త ప్రకారాన ప్రతిష్ఠలు సేయించ్చి SII X, 565 (శ 1313)

గరుడారోహణకంభము *garudārōhanakambhamu* దారువుతో గాని, రాతితోగాని విష్ణ్వాలయమున కెదుట కట్టబడి దాని యడుగున గరుడ విగ్రహము గల ధ్వజస్తంభము *A high pillar made of stone or wood before a temple on which a fiabean is put and its foot bears an image of Garuda (K)* ఎలమంచి విశ్వే శ్వర చక్రవర్తి౯ సింహాద్రినాథునికి దివ్యమహోత్సవలకు గరుడా రోహణ కంభం సమప్పిం౯చెను ఇదుల యినుమునకు శ్రీ భండార మందును వెటిన నునుకాణి టంకలు ౨౦। ('స్తంభం గరుత్మధ్వజ వటకల నాయోచ్చకాలేందుతారం') SII VI, 919 (శ 1323)

గరువుభూమి. *garuvubhūmi* ఖరక్షేత్రము మెరకనేల *A dryland* వృత్తి నింబంధనము నివేద్యము వణ్డెడు బ్రాహ్మణునకు నుడుబు భూమి ఖ ౩ గరువు భూమి ఖ ౩ తిరువాముడిపాడు రాజ సుందరి బ్రహ్మమ రాయని నుడుపు భూమి ఖ SII V, 82

గరుసు. *garusu* మేర, సరిహద్దు *Boundary* శ్రీ విజయాదిత్య మహారాజాధిరాజో రాజాధి పరమేశ్వరః పరమ భట్టారకః గుద్రవార విషయనివాసినో పాంబఱ్ఱునామ గ్రామస్య అస్య క్షేత్రద్వయస్య పశ్చిమతః సుగుమ్మచేను గరుసు IA VIII, 73

గర్గగోత్రుడు. *gargagōtrudu* ఒకానొక ఋషిగోత్రుడు *A person who belongs to the lineage of Garga* శ్రీ గరుడదశపురీయ భట్టః వెన్నకూతభట్టం ఇతి దా గర్గగోత్రజా EI. V, 10 (శ 1024)

గర్త. *garta* పల్లము, గొయ్యి *A ditch* అస్య గ్రామస్య సీమా లిఙ్గాని లిఖ్యంతే। పూవ్వ౯తః భొన్నహోంబరవల్లి తోనేఙ్గి గ్రామాణాం త్ర (త్రి) కూటే తోనేంగిగ్రామ వక్రగర్తా౯। పశ్చిమాయాం గర్తా౯। భారతి, కోధి శ్రావ (శ 1003)

గర్స *garsa* గరిశె గులక లేక సున్నపురాళ్ళతోగూడిన నల్లనేల *Black soil mingled with pebbles or limestone (B)* సీతారామయ్యగారు యిస్వలపాలెంలో శ్రీ స్వామివారిక్కి అర్పితంగా యిచ్చన భూమి గ ౬ యీ ఆరుగశా౯ల భూమిన్ని SII V, 1221 (శ 1731)

గర్సె. *garse* గరుసుభూమి ఖరభూమి *A hard soil* ఈ దివ్య క్షేత్రము పాఱపల్లిఉత్తరపుం బొలాన కాల్వపడమట బ్రమ్మనెది ఉత్తరాన పాస్యమువారి సేసిన గర్సె సహితముగాను ఖ ౩ SII V, 126 (శ 1218)

గలతె. *galate* (సం గలంతికా. క గణతిగె గలంతి) గిండి చెంబు *A small pitcher* శ్రీ భీమేశ్వర శ్రీమన్మహాదేవరకు వాల్లెంక్క

పోతానేనింగారు సమర్పిరంచ్చిన వివరము। ధూపదీప త్తురలున్ను రాగి గలతెలున్ను SII IV, 1344 (శ 1392)

గళ్ gal గార్లు *Plural suffix* నానోజునం తిపోజను మిల్లియ సూత్రధారిగళ్ SII X, 66 (శ 1038)

గవిరిదేవత. gavirid*ē*vata గౌరిదేవత పార్వతి *The name of Parvati, the consort of Siva* యీ పుణ్యస్థలమందు వారణాసి విశ్వేశ్వరలింగమున్ను గవిరిదేవతమ సహితమైన ప్రతిష్ఠలు ఐదు చేయించ్చి జాగుళ్ళు కట్టించ్చెను SII V, 675

గవిలె gavile కపిలగోవు *Tawny cow* రాదినెను దేవసెమ్మ్మకము ఎవ్వనైనం బొడిచిన వారు గంగ కటిత వెయి గవిలల పొడిచినవారు SII VI, 98 (శ 1058)

గవ్యము . gavyamu పెండ్లిసుంకమని శాసనపరిష్కర్తలు భావించిరి గవ్యమనగా పశువులు మేయు పొలము ఇచ్చట దానిపై విధించు పన్ను లేక పుల్లరి అని తోచెడిని *The editors of the inscription meant it as a marriage tax It may be grazing tax* ఉద యగిరి రాజ్యంలోని బట్టెపాటి మంగ్గళ వాండ్లు నగర్కిం జెట్టి యిచ్చిరి కుళసిద్ధాయాలు గవ్యం కానికేలునః సవర్ణమైన పెట్టివేములు మాన్యాలు సర్వమాన్యంగాను మాని యిచ్చినధర్మశాసనము NI Atmakur, 17 (శ 1471)

గవ్వ gavva వరాటిక ఒక చిన్న నాణెము *A small shell used as money, a cowry (B)* ఈ ఉపకరణ ద్రవ్యములు తెంకాయలు ౧౦౦ ఖండమునకుగా ఆచంద్రార్కము చెల్లుటకు విజయదేవపడిరాయల శిష్టు దేవురావుతులు పెడిదయందుం బెట్టిన వరి పండెడు పొలము రెండు పుట్లు భీరగొట్టిపు మాడలు రెంట్టి(ఁ)౦ జేయించ్చిపెట్టిన పహిండి గవ్వలు ఇర్వయి SII V, 1236 (శ 1199)

గా

గాంగేయరాయమణ్డపము: gāmg*ē*yar*ā*yamandapamu గాంగేయ రాయ బిరుదాంకితుడైన రాజు పేర వెలసిన మంటపము *A pavilion named after the king who holds the title of Gāmgēya-rāya* శ్రీ కులోత్తుంగ్గ చోడ గొంక్కరాజులు పెట్టిన గద్యల పహిణ్డి కొలగమును గాంగేయరాయ మణ్డపమును గట్టించి SII IV, 1142 (శ 1064)

గాండ్లవారు: gāmdlav*ā*ru నూనె అమ్మి జీవించువారు *Persons who live by selling oil* కొప్పరపు కోమట్లును గాన్డవారును అ బ్రాహ్మణోత్తమాది ప్రజలూను శ్రీ వరద గోపినాథనికిని శ్రీరామ లక్ష్మణులకూను భోగానకు అంతనట్టుకూను మాడను వీసాము. SII X, 533 (శ. 1245)

గాంధిసుంకాలు gāmdhisumk*ā*lu గంధ్యభండారములపై విధించెడు సుంకములు గన్ధిగ = సుగంధద్రవ్యముల నమ్మువాఁడు *A seller of perfumes (K) Tax or fees levied on sales of fragrant wares or traders in such wares* స్వస్తి సమస్త ప్రశస్తి సహితు లైన విడెము మాదయగారు రుద్రదేవ మహారాజునకుం బుణ్యముగాను పొన్నముచ్చ రామనాథదేవరకు నందాదీపమునకు అయూరంగల గాంధి సుంకాలు ఇచ్చిరి HAS 19-49 (శ 1200)

గాడా. gād*ā* స్థలము కోట *A place or abode, fort* ఇంత వట్టు బెటివాడ గాడాను కొండపల్లి గాడాను ఎల్లకాలమున్ను చెల్లియట్టు గాను త్రివాచా ధారవోశితిని SII X, 560 (శ 1268)

గాడి gādi ఖాతము కోనేటు *A square reservoir of water* శ్రీ మహేశ్వరదేవర పెండ్లిమేడ ౧ ఆ తోంట ముందర నుంన గాడి ౧ పెండ్లి మహోత్సవానకు మహేశ్వరదేవర ఎక్కి విచ్చేయను చేయించిన రథము ౧ HAS 19-58 (శ 1202)

గాడిదకడుపు gādidakadupu గాడిద గర్భము *Womb of an ass* యీ పుణ్యం యెవ్వరు దాటి నడచినా గాడిదె కడుపునందు బుట్టి నట్టివారు పరమందు నరకం అనుభవించెవారు NI Darsi, 71

గాడిదమొడ్డ gādidamodda గార్దభమేఢ్రము *The yard of a donkey* మేర కాదన్న వారి నోరిది గాడదమొడ్డ NI Darsi, 75

గాడిదెస్తనము gādidestanamu గాడిద పొదుగు *The dugs of a donkey* యీ ధమ్మర్వం అనుపాలించిన వారికి ధమర్వు గలుగును చెరిచిన యీ గ్రామంవారు గాడిదెస్తనము కవుగిలించిన పాపానం పోదురు NI Ongole, 115 (శ 1356)

గాత్స్యమదగోత్రుడు gātsyamadag*ō*trudu ఇదియొక బ్రాహ్మే తర గోత్రము *A gotra of the fourth caste* సురభివంశో ద్భవ గాత్స్యమదగోత్రులైన జంత్తటినాట గంగ్గరాజులు SII VI, 713. (శ 1207)

గానిత్యలు: gānityalu (సం గాణిక్యం) సానులు *Dancing girls* చెఱ్వువెనక వరిపొలము శ్రీదేవరకు ఖ ౧ న ౧౦ కేశవరకు ఖ ౧ న ౧౦ దండూయముతో తను గ్గానిత్యలుకు అమృతపడ్లకు నిచ్చిరి NI Darsi, 40 (శ 1066)

గానువు: gānuvu గానుగు *An oil mill* కాకతీయ ప్రతపరుద్రదేవ మహా రాజులకుం బుణ్యముగాను మోట్టుపల్లి భాన్కరదేవని మంత్రి మలయం కారు కేదారదేవరకు ఒక గానువును ఆచంద్రార్కముగాను చరి నిస్తిమి SII VI, 592. (శ 1248)

గాన్గులవారు: gāngulav*ā*ru గానుగలవారు నువ్వులు గానుగాడి నూనెను తీసి యమ్మికొని జీవించువారు తిలఘాతుకులు తెలికివాండ్రు *Oil-men.* శ్రీ వీరనారాయణదేవుని రంగభోగము అచంద్రార్క

స్థాయిగాను చెల్లను ధారాపూర్వ్వకమై యిచ్చిన మేరలు పాసెనుండు గాన్గులవారు కె SII X, 528 (శ 1241)

గాముణ్డి (గాముండి) *gāmundi* (క గావుణ్డి) గ్రామాధికారి ఈ పదము కన్నడ శాసనములలో 'గావుణ్డి' యనియే బహుళముగా ప్రయోగింపబడినది, తెలుగు శాసనములలో నిదియే ప్రథమప్రయోగము *Headman of the village It is frequently used as Gavundi in Kannada inscriptions, and this is the earliest reference in Telugu inscriptions* ఆజ్ఞప్తి న్నిఽరవద్య సకల లోకాశ్రయ శ్రీ పృథివి గాముణ్డి। రెండవ జయసింహుని పెనుకపఱు శాసనము భారతి రక్షాషి ఆశ్వయుజము (706 718 *AD*)

గాయకి *gāyaki* గాయకురాలు పాటపాడు ఆడుది *Songstress* గాయకీ గౌరాయాః ఖ ౬ ప్రీహి ఖ ౪ SII X, 74 (శ 1087)

గాయకుడు *gāyakudu* పాటపాడువాడు *Singer, songster* గాయకాదిత్యస్య ఖ ౫ ప్రీహి ఖ ౩ SII X, 74 (శ 1087)

గాయిణి *gāyini* (సం గాయనీ) గాయకురాలు పాటకత్తె *A female musician* శ్రీనృసింహస్య నిత్యం భోగం వీరనరసింహ దేవరాజుల మహాదేవి గంకమహాదేవి ఈభోగపరీక్ష జనార్దన మహాసేనా పతులు భోగానకై గొలిచిడి స్త్రీ గాఈణి తారా సుందరా ముగ్ధా సుందరా SII VI, 1052 (శ 1272)

గార *gāra* వృక్షవిశేషము *Bramble* తెండపూండికి బోయిన పెన్దెరువు తూర్పుఽన పెద్దచింతయును దీని తూర్పుఽన కోడుగా పారి చింతయును దీని తూర్పుఽన చెఱువు నుత్తరమున కట్ట వెలంగమ్రానును దీని తూర్పుఽన గొంకి తోడిగుణ్టయును దీని తూర్పుఽన వెంపమ్రానును దీని తూర్పుఽన వెలంగతోడి గారమ్రానును EI. V. 10 (శ 1024)

గారవము· *gāravamu* (సం గౌరవమ్ ప్రా గారవం) గౌరవము గొప్పతనము *Respectability*

> ధీరుండు గశ్యపగోత్రో
> ద్ధారుండు గుండిమడవిభుం డుదారుండు మదనా
> కారుండు గవలియ యన్నండు
> గారవమునం బుట్టి వంశకరుండై పేర్మిఽని

SII. VI, 128 (శ 1071)

గారాపుందనూజుడు: *gārāpumdanūjudu* గారాము+తనూజుఁడు ప్రియపుత్రుడు *Affectionate son* శ్రీరమణీయుండు సుజనాధారుండు విభుతనుతగుణనిధానుండు విజయశ్రీరమ్యమూర్త్తిః గౌతమ గారాపుందనూజుం డభయకరుండు వొగడ SII V, 162 (శ 1091)

గారు *gāru* గార్లు బహువచన ప్రత్యయము *The plural suffix* సోమాపండ్డితులు లింగ్గాంపండితులు మలాపండ్డితులుంగారు గోపినాథనికి ప్రీతిపథంగాను సమర్పిఽంచిరి SII. IV, 699 (శ 1468)

గాఘ *gāru* బహువచన ప్రత్యయము ఏకవచనమందు గౌరవార్థము ప్రయోగము గళ్ అనుదాని రూపాంతరము *An honorofic plural affix to proper names* (1) శ్రీమతు పిన్నమ్మజియ్యంగారు SII IV, 704 (శ 1086) (2) మేడయంగారికొడ్కు మాంకన పెగ్గడ SII IV, 1193 (శ 1050)

గారుడవాదము *gārudavādamu* పక్షిశాస్త్రము శకునశాస్త్రము *Science of birds, omens* చూ ఖడ్గయాగము *See khadgayāgamu*

గార్దభజన్మ *gārdabhajanma* గాడిద పుట్టుక *The birth of an ass* యీ ధర్మానకు యెవ్వరుగాని తప్పినాను గంగకఽ గోవు బ్రాహ్మల వధించిన పాపానం బోదురు హరిహరాదుల శావకు వెలి అఱ గాధఽభజన్మాన జనించి యమపురికిం బోపువారు NI Ongole 113

గార్గ్యగోత్రము *gārgyagōtramu* ఒకానొక ఋషి గోత్రము *The lineage of a sage* గార్గ్యకులానంతాఖ్యో ఘటశాసీ భాగవాన్ యజుర్వేదీ। EI XXXIII, 43 (శ 1265)

గార్య *gārya* గారె భక్ష్యవిశేషము మినుపపప్పు రుబ్బి చేసెడి వడ. *A kind of round cake made of pounding black-gram.* శ్రీ కూమ్మఽనాథునికి శ్రీ నరహరి తీర్థఽపాదములు ఉప్పన్న ఉపకరణ ద్రవ్యాలకుంగా గార్య్యఽలు పడ్లు ౪ ప ౪। SII. V, 1249. (శ 1215)

గి

గిడపవారు. *gidapavāru* కుమ్మరి *Potter* శ్రీ బలిదేవర ఆరగింపునకూ మోచికూటకవలసి తెవకూం జెల్లంగలది పడ్లు ఎడ్లు దేవర అలముపు న ౩ ౹౼ వంటచెలకులకు న ౹౼ సంకువానికి న ౧ ౹౼ తోంటవానికి న ౧ కనపువానికి న ౹౼ గిడపవానికి న ౹౼ NI Atmakur, 25 (శ 1207)

గిద్ద. *gidda* సోలయందు నాల్గవభాగము *Onefourth of a sola* శ్రీమన్మహామండలేశ్వర కాకతీయ గణపతిదేవ మహారాజులు ఓరుంగల్లు మొదలి పట్టణముగా బ్రిద్విరాజ్యం సేయుచుండంగా శ్రీ కరణాగ్రగణ్యుం డనంబరగు భీమదేవప్రెగ్గడ అమ్మిన భండాన మాడను వీసాము। నకరమునందు ఇంటి సట్టిగము ౧ నూనె గానుగను గిద్దెండు ఆకుంబెలుకను పిడియ ౧ కొల్చు అమ్మి చోట దేవమానిక HAS 19-63 (శ 1145)

గిరి: *giri* కొండ (సప్తగిరులు) ఆఱునొకటి సంఖ్యకు సాంకేతికపదము *The symbolic expression for the numeral seven* గిరి రామ ఖేందు గణితే శక భూపాబ్దే జయాబ్దకే SII X, 74 (శ 1087)

గిరిజాతిథి *girijātithi* చతుర్దశి చతుర్దశితిథికి పార్వతి లేక కాళి అధిదేవత The astrological lord of the fourteenth lunar day is Kali or Parvati సోయం జయచమూపతె గ్గిరిజా శర ద్వా చంద్ర సంఖ్యే శకేంద్రద్దే మాధవమాస శుద్ధ గిరిజా తిథ్యం శనేర్వాణ పరే EI VI, 5 (శ 1157)

గిరిదుహితృతిథి *giriduhitṛtithi* చతుర్దశి గిరిదుహిత=పార్వతి చతుర్దశిథి కధిదేవత Parvati is the astrological lord for the fourteenth lunar day శాకాబ్దస్య గుణేభ చంద్ర ధరణి సంఖ్యస్య వైశాఖకే మాసే శుక్లేచ పక్షే గిరిదుహితృతిథౌ సోమవా రేతి పుణ్యే॥ SII IV, 939 (శ 1188)

గీ

గీతవాద్యములు *gītavādyamulu* గీతమును, వాద్యమును పాటయు, మృదంగాది వాద్యమును Vocal and instrumental music
చరముగ దేవదేవునకు శ్రీ బలిదేవర దేవి శంఖులం
భరణము గీతవాద్యములు బట్టున గిరలు ధూపఘంటయుం
దిరముగుఘంట పరియలము దీపనికాయము ధేనుసంఘము
న్నరుదుగ మనుమ మండండు విర్రియంబొనరను రచియించె భక్తితోను
SII IV, 672. (శ 1061)

గీది *gidi* గీతి గీతపద్యము The stanza of Giti metre
గీది॥ రమణతోడ నుత్తరాయణతిథి నిమి
త్తమున భక్తి వెలయ ధర్మ్మయుక్తి రసమూన
(న) మితచరణున కఖిలలోకి
శార్వ్వతీశ్వరునకు SII X, 84 (శ 1047)

గు

గు *gu* గురువారమునకు సాంకేతిక అక్షరము Letter of abreviation for Guruvara Thursday శ్రీమతు శేమనంగారు శకవర్షం బులు ౧౨౦౩ అగు ప్లవ సంవత్సర శ్రావణ బ ౫ గు। SII VI, 225 (శ 1283)

గు *gu* గుంటలకు హ్రస్వరూపము A contraction for guntalu ఇందుల బ్రాహ్మణ వ్రిత్తులు పెద్దిక గు ౧౦౦ సూరపెద్ది గు ౫౦ తులసి ఆగ్నె పెద్దికి గు ౧౦ NI Ongole, 67 (శ 1176)

గుంట *gumta* భూమానవిశేషము ఎకరములో నలుబదవభాగము నలుబది చతురపుకోలల పరిమితికల భూమి నూటఇరువదియొక చదరపు గజముల భూమి
క౦॥ మానుగ నిడువు వెల్పున
గా నొక్కొక కోల కుంట కుంట కదియగ పుట్టెం
డేనూరు కుంట లరువది
యే నొక తూమెడు తరర్థ మిరునన బరగున్

A square land measure equal to 121 square yards or fortieth part of an acre A measuring rod or chain which squared constitutes the measure and also named, forty of which makes an acre (W) పురుషోత్తమ మండలికుణ్డు పెట్టిన అఖండవత్తి దీపమునకు ఇదేవరగుడి ఉత్తరమున అచ్చువోడిచిన భూమి గొలకోలనునగరపువాడ భైరవుని గుండము క్రింద్దను పెట్టిన అఖండదీపము యేనూఱు గుంట్టల పుట్టి ౧ డుం దీని నడవంగ్గలారు SII V, 1046 (శ 1109)

గుంటకాలు *gumṭakālu* గుంటలు See gumtalu శ్రీత్రిపురాంతక దేవరకు శ్రీమతుగండపెండార త్రిపురారిదేవ మహారాజులు గుంట కాలు ౨ ను ఇచ్చిరి SII X, 431 (శ 1194)

గుండకుడ్క *gumdakudka* గుండ్రకుడక A round metal casket శ్రీ నరహరితీర్థ శ్రీ పాదాలు శ్రీ కూర్మనాథునికి కంచుతల్బ ౧ కోర ౧ గుండకుడ్క ౧ చిప్పలు ౩ ధుపదీపపాత్రలు ౨ ఈ ఘంట ౧ అంట్యున్య ౧ గా ఉరువులు ౧౦ SII V, 1172 (శ 1215)

గుండము *gumdamu* నద్యాదులలో లోతు భాగము A hollow or pit in the dry bed of a stream అంతట దక్షిణం మొఖమై గ్రామ గ్రానపూరి నరున గుండాము దాంక వచ్చెను। ఆ తుల్యభాగలోని గుండాము వేమవరానకే చెల్లునని పెందలపాక యూళ్ల కాంపులు చెప్పిరి। EI XIII, 23 (శ 1356)

గుండ్రముకుంచము *gumdramukumcamu* కుంచ మనఁగా నాలుగు మానికల కొలది గుండ్రనియాకారము గల కుంచము A round vessel to measure four manikas of grain, milk, ghee etc శ్రీ రాజ నారాయణదేవరకు మూణ్డు సంధ్యల నివేద్యములకు నిత్యపడి గుండ్రము కుంచ్చమున నలు గుంచ్చములు ప్రాలకు SII V, 90 (శ 1099)

గుగ్గిలము *guggilamu* గుగ్గులువు వృక్షము యొక్క బంక A fragrant gum bdellium పొందూరి నాగరాజు అనపోతారెడ్డింగారికి సుకృతముగాను శ్రీరారామ రామేశ్వరలింగానకు ధూప అవసరవేళను ధూపానకు గుగ్గిలము వెట్టుకొఅకై దేవక్షేత్రము ఖ ౩ న్ను ఆ తోంటపట్టు న ౧ న్ను నివేశన్నమున్ను క్రయము గొని పెట్టెను ఆ క్షేత్రము అనుభ వించి వారణాశి మారనంగారి కొడుకు అబ్బన ఆచంద్రార్కమును గుగ్గిలము జరపంగలవాండు SII V, 129 (శ 1344)

గుడి *gudi* (సం కుటి త కుడి) నివాసము, దేవాలయము Temple వేగవిలాకు వే (గు) డ్లము వేశెలువుకు వేవురు వఱాను భారతి విభవ శ్యేష్ఠము

గుడికట్టు *gudikattu* గ్రామముయొక్క ఆయకట్టు లేక గ్రామములో దేవాలయము నిమిత్త మీయబడిన భూమి (1) The whole extent of land attached to a temple or a statement exhibiting it (W) (2) Levy for a temple (3) The round or total extent of land under a village (B) శ్రీ మంగళాద్రి రక్షింపు నరసింహ్వులకు సిద్దిరాజు తిమరాజయ్యవారు సమర్పించిన గ్రామాలు ఖండికలకు గుడికట్టు వివరము। క్షేత్రాలు మంగళగిరి గ్రామ ౧ కి గుడి కట్టు పొలం కుచ్చళ్ళు ౧౫౦ అవుథలాపురము గ్రా ౧ కి గుడికట్టు

కుచ్చళ్ళు ౧౦౦ నరసింగపురము గ్రా ౧ కి గుడికట్టి కుచ్చళ్లు ౬౦ పొన్నమాంబాపురము గ్రామము ౧ కి గుడికట్టు కుచ్చళ్ళు ౩౬౦ SII IV, 709 (శ 1480)

గుడికొల్వు gudikolvu గుడికొలువుగాడు గుడిసేవకుడు *Temple servant* నిడ్డు ద్రవం బోయువానికి జీవి చి ౫ వడ్ల ఖ ౨ కణులు పెట్టు వానికి కొలపు ౧ నుం గుడికొల్వునకు వడ్ల ఖ ౧౫ కడువలు పెట్టి కుమ్మరి ఒక్కనికి జీతము వడ్ల ఖ ౯ SII IV, 1248 (శ 1094)

గుడిపత్ర(పాత్ర) gudipatra గుడిసాని *The dancing girl attached to the temple* మల్లేశ్వరదేవర గుడిపత్ర కోమటిసురమ తమతలి మల్లుబసాన్కి తమ తండ్రి బోలిసెటికి ధర్మార్థముగ మల్లీశ్వర శ్రీ మహాదేవర అఖండదీపమునకు ఇ(౦)చ్చిన మోదాలు ౨౫ SII V, 89 (శ 1168)

గుడిభోగము gudibhōgamu దేవునికైంకర్య వ్రయములకు నొసగిన దేవభోగము *Temple endowment* స్వస్తి శ్రీ మన్మహామండలేశ్వర కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజుల నగరి నాయంకులు శ్రీమతు అహివి మోళయనాయంకుల్కులకుం బుణ్యముగాన చిమట భీమనాథదేవర గుడిభోగానకు భోగపనులకుగాను NI Podili, 6 (శ 1234)

గుడిమండపము gudimamdapamu దేవాలయ మండపము *The porch of the temple* శ్రీమన్మహాప్రధాని అనంతన పెగ్గడ కొడుకు మల్యపెగ్గడ డెందులూరి మూలస్థాన శ్రీ సోమేశ్వర మహాదేవరకు మా కట్టించ్చిన గుడి మణ్డపమునకు నాట్యమణ్డపమునకు నేంట సున్నము సేయించ్చిడిదానికిం SII V, 194 (శ 1155)

గుడిమణియము gudimaniyamu గుడి అధికారము స్థానాపత్యము గుడిఅధికారి స్థానపతి *The temple administration - the temple superintendent* శ్రీ మద్రాజరాజదేవర దివ్య శ్రీపాద శేవకాభయదాయ మానమహాసామంత జియ్యరు వారు పంగులూరి మూలస్థాన శ్రీ భీమేశ్వరదేవరకుం గుడిమణియమున గుచ్చెలమాన్యం ఇచ్చితిమి NI Ongole, 51 (శ 1077)

గుడిమాని gudimāni దేవాలయ పరిచారకుడు *A male servant attached to the temple* ముప్పసాని కొడుకు యల్లయ గ్రాంజ నరేంద్రేశ్వరదేవరకు సంధ్యదీపమునకుం బెట్టిన పద్దిరూకలు వీనిం జేకొని యీ గుడిమాని యైన నారభదర సంత్తతి క్రమంబున నడపంగలవాండు SII IV, 990 (శ 1080)

గుడివడుగు gudivadugu గుడిపూజారి తంబళి *The temple priest A brahmin who officiates in a temple (B)* శ్రీ మన్మహామండలేశ్వర కోటకేతరాజులు వెల్పునూరి శ్రీ రామేశ్వర మహాదేవరకు గుడివడుగులు రామదేవని వాసుదేవని వసమునం బెట్టిన అఖండదీప ౧ SII X, 200 (శ 1104)

గుడివృత్తి gudivritti దేవుని కైంకర్యవ్రయములకై యిచ్చిన దేవభోగము *Temple endowment* ఉంనంతవట్టు అంగ్గభోగానకు గుడివృత్తి గొరగకుంట వ 1½ రేనుకుంట వ ౨ కేసమిరెడికుంట . HAS, 13-1

గుడిసాని gudisāni దేవదాసి దేవాలయములో నాటపాటలు జరుపు భోగముది *Dancing girl attached to the temple* పేంపల్లి శ్రీ భావదేవరగుడి గుడిసాని సూరవదారకయు ప్రోలవ గోకవయు మానవ సూరకయు సూరవ జగవయు SII VI 200

గుడ్డవృత్తి guddavrtti దేవభోగముగా గాని బ్రాహ్మణ భోగముగా గాని యిచ్చిన భూదానము *Land granted as a free gift to a deity or brahmin, as a means of subsistence*

గీ॥ గుడ్డవృత్తులు వృత్తులుఁ గొలుచు గుత్త
చేలు గ్రామాంశములు నాధి నేల చెల్ల పా ర మ 3-16

శ్రీ పర్వత శ్రీమహేశ్వరము అమరావతి మున్నలూరి స్థలముల అసంఖ్యాత మహామహేశ్వలున్ను శ్రీ మహేశ్వరదేవరూకు మహేశ్వరము పులింజాల నడ్మిపల్లి నగళవల్లి గుంజాల గుడ్డవృత్తులు యడ్డలిగావేసిరి HAS, 19 (శ 1242)

గుణము gunamu మూడవసంఖ్య *A symbolic expression for number three* గుణ పుర గగనేందు సంఖ్యాక శకవర్ష ఖరాభిధానే SII X, 66 (శ 1033)

గుణవృత్తి gunavrtti వివిధ నియోగముల నొనర్చువారి కిచ్చు వృత్తి లేక నిబంధము *Grant for the maintainance of the holders of various professions or callings* (1) అత్రవ్యాకరణం వ్యాచక్షాణస్య వృత్యర్థం భాగపేకః। (2) మీమాంసాఖ్యాత్యాత్రే ద్వౌ। (3) వేదాంతం వ్యాఖ్యాతు రేకః। (4) ఋగ్వేద మధ్యాపయితు రేకః। (5) యజుర్వేద మధ్యాపయితు రేకః। (6) సామాని గాపయితు రేకః। (7) రూపావతారం వ్యాచక్షాణ స్త్యైకః। (8) పురాణం వాచయితు రేకః। (8) వైద్య స్త్యైకః। (10) అంబష్ఠస్యైకః। (11) విషవాదిన ఏకః। (12) జ్యోతిర్విద ఏకః॥ ఇతి గుణవృత్తిభాగాద్వాదశ॥ EI V, 10. (శ 1024)

గుణ్ట gunta కుంట *Pond* అస్య క్షేత్రస్యావధయః। పూర్వతః స్థాపిత శిలాగుణ్టయసీమా। ఉత్తరతః ఇందులగుణ్ట EI XII, 12

గుత్త gutta భూమిని ఫలపరుచుకొని దానికి నియమితమైన ప్రతిఫల మిచ్చుట కొప్పుకొనిన స్వామ్యము *Rent, farm, contract (B) An exclusive right of sale or supply of any commodity, a cantract a monopoly farm or rent an income of variable amount sold or let for a fixed sum (W)* (1) ఇ గుత్త ఆచంద్రార్కస్థాయికంము చెల్లెది NI Atmakur, 7 (శ 1168) (2) వెలుగోటి వెంకటపతి నాయనింవారు మరుపూరి చెర్వుకు ఇచ్చిన ధర్మశాసనం గ్రామసంధాతం గుత్త అమరం యేలిన నిన౯యమైన చెర్వుమేర చెర్వు కాల్వపని శేఖంచేది NI Rapur, 40 (శ 1560)

గుప్త. *gupta* వైశ్యపురుషనామాంత్య బిరుదపదము *The suffix to the masculine names of Vaisya (the third caste)* తస్మాదస్మాం న్నాఖిల గోత్రా దత్ర పవిత్రాత్పుణ్య చరిత్రా తౌ జువ్వన గుప్తః కన్నయగుప్త స్సమజాయతాం తనయావేతౌ॥ తయోర్ద్యాడ్యస్య గుణార్ణవస్య శ్రీ జువ్వనాఖ్యస్య విశాంవరిష్ఠో॥ సుతా ప్రసిద్ధాఖువి భీమగుప్తః శ్రీ పోలనాయ్యః ఖలు జువ్వనాయ్యః। SII. VI, 651

గుమి *gumi* మడుగు *Bed of the river* ఉత్తరాననుఁ విద్యారణ్య తీర్థమని వృద్ధగౌతమిలోని గుమి మొదలుగా వచ్చిన తొత్తరమూండి పొలమేర పుంత బత్తుల ముప్పడి తోంటమామిండులు మోచెను। EI IV, 46 (శ 1333)

గుముడు *gumudu* గుముడుచెట్టు *Gmeliniaarbornea* దీని ఈశానవలన గుముడుతోడి యారిమ్రానును దీనిక తూర్పున చోటి అవుఱుగుంటయును EI V, 10. (శ 1024)

గురుస్థానము. *gurusthānamu* పూజ్యస్థానము దేవతానిలయము కులదేవత *A venerable place of worship - temple of family deity* రాజరాజదేవరు తమ గురుస్థానము సోమీస్వర మహాదేవరకు గొమ్మరదక్షిణంమున సోమేశ్వర హడయరికి నిచ్చిన సరియ. SII V, 50

గుఱి *guri* నిర్ణయము ఏర్పాటు *Trust, settlement* మల్లీశ్వర మహాదేవరకు బల్యర్చన నివేద్య దీపాంగ్గ భోగరాగంబులకు మన్యపల్లి దక్షిణము బల్లములోని దేవరముపల్లి యాచంద్రార్కతారకముగాని గుఱి స్వా నాదిలుగను NI Darsi, 48 (శ 1067)

గులాము *gulāmu* (హిం ఘులామ్ క గులామ్) బానిస *A slave* ఇందుకు తప్పినవాండు గులాపువానికి మాన మిచ్చినవాడే యీ వన్కి వేయించిన శిలాధర్మశాసనములు NI Rapur 5 (శ 1558),

గూ

గూంటము *gūmṭamu* గూటము సుత్తి కొయ్యతోగాని, యినుముతోగాని చేసిన సుత్తి *A wooden or iron hammer*

గృ

గృహక్షేత్రము *grhaksētramu* ఇలుపట్టు నివేశనము *A house site* (1) గుడ్రివాడ కుందేశ్వర శ్రీ మహాదేవరకుం బెట్టిన అఖండ దీపము ౧ దీనికి మొదవులు ౩౦। వ్రీహిక్షేత్రము ఊరి ఉత్తరమున వెడ్లబోయిని గుంట పడ్మట ఖ ౩। గృహక్షేత్రము ఊరి దక్షిణమున వెడ్లపు ౧౨ నిడువు ౨౪ మూడ్లు SII. V, 216. (శ 1162) (2) గుండెబోయుండు గుడివాడ కుందేశ్వర శ్రీ మహాదేవరకుం బెట్టి నఖండదీపమొక్కటి। దీనికి మొదవులు ముప్పై సన్యక్షేత్రము చవుటపల్లి యుత్తరమున కోటికఱుత పుట్టెండుం బదేందుమూరి దక్షిణానం తెలువెనక వేంపమానుమడి గృహక్షేత్రము గుడివాడ యందూరి దక్షిణాన వెడ్లపు పంద్రెండూ నిడుపిరువయి మూడ్లు। SII V, 218 (శ 1165)

గృహము *grhamu* దేవాలయము *Temple* కైలాసశైలంబు కరణిగా హరిహర భాస్కర గ్రిహములు పరమభక్తి నెత్తబంచె వారాసికి నినుమడుంగుంగాం దటాకంబు దేఱి యూకాన మదర నిలిపె HAS 19-85

గృహస్థానము *grhasthānamu* నివేశనము *A house site* రాజతః (రాజ్ఞః) శాసనం బహ్వా (లబ్ధ్వా) పునరయం గ్రామః। గృహస్థాన ముద్యానస్థానం చ। స (శ) తము రాధాన్యోత్పన్న భూమిశ్చ స్వస్య శేషయిత్వా। భారతి రక్తాక్షి మాఘము (శ 982)

గృహీతసహస్రాయ *grhītasahasrāya* ఒకానొక బ్రాహ్మణ విద్వాంస బిరుదనామము *A title of a learned brahmin* భారద్వాజసగోత్రాయ గృహీత సాహస్రాయ జన్నస్వామినే APGAS - 6

గే

గేహదానము *gēhadānamu* గృహదానము మధ్యమతరగతికి జెందినదానములలో నొకటి విద్యా చాచ్ఛాదనా వాస పరిభో గౌషధాని చ। దానాని మధ్యమా నీతి మధ్యమద్రవ్యదానతః। *Gift of house One of the middling gifts – Learning, house for shelter, domestic paraphernalia (like cots), medicine – these are said to be middling (History of Dharmasastra Vol II Part II P 857)* భూదానం భూరిదానం రథ తురగ సదాదానమన్నప్రదానం గోదానం గేహదానం వివిధవరిపటీదాన మంబుప్రదానం HAS, 13, 50 (శ 1198)

గొ

గొడవు (గొడువు) *godavu (godugu)* ఛత్రము *Umbrella* (1) విజయరాజ్యమున శ్రీ కుమ్మరనాథునికి పెటి దత్తము శ్రీ భల్లివిమానము గొడఉలు ౮౨ SII. V, 1216, (2) కళింగపరీక్ష స్వప్నేశ్వర మహాపాత్రుని కొడుకు పాత్రశంకర జీయన శ్రీ నరసింహనాథుని ఉభయదుపాలయందు ఒక గొడువు పెట్టెను SII VI, 739 (శ 1303)

గొడవుకామె *godavukāme* ఛత్రమునుబట్టు స్త్రీ *The woman who holds the umbrella* నాదిండ్ల - ఈ దేవరకిచ్చిన నొంచ్చిని పాటి పొలము ఖ ౧౪౦ వీనిలో గొడవుకామె ఖ ౮ గొడవు భడివనికి యెడని ఖ ౨ SII IV, 667 (శ 1055)

గొడవునిబంధము· *godavunibamdhamu* గొడవు పట్టుకొనుటకై యేర్పరచిన సేవ లేక ఏర్పాటు *The service duty or obligation for carrying the umbrella* మల్లు జియ్యన శ్రీ నరసింహనాథుని సన్నిధి నిత్యమున్న తిరుమజన అవసరమందు గరయా ఒకటి ధూపకాల

మందు గొడఉ నిబంధము ఒకటి। తిరుతోమాల ఒకటి ఇముందు నిబంధలును సమప్పిర్చెను SII VI, 745 (శ 1815)

గొడవుభడివాడు *godavubhadivādu* ఛత్రమును మోసికొని తెచ్చువాడు *Person who carries the umbrella* నాదిండ్ల ఈ దేవరకిచ్చిన నొంచ్చినిపాటిపొలము ఖ ౧౨౦ వీనిలో గొడవుకామె ఖ ౨ గొడవుభడివనికి యొడని ఖ ౨ SII IV, 677 (శ 1055)

గొడుగులవారు. *godugulavāru* దేవుని ఊరేగింపు ఉత్సవములో పల్లకి వెంబడి గొడుగులను ఒట్టుకొని నడచువారు *Temple servants who carry the umbrellas of the deity during procession* గొడుగులవారికి న్నలుగురకున్ను నాలుగు పాదికలున్ను నాలుగు పందములున్ను HAS 13-21

గొత్తుసేయు. *gottusēyu* క్రమముగా జరుపు, కృతనిశ్చయముతో పనులు జరుపు *To do properly, to execute with a determination* ఈ ధర్మం అచంద్రార్కస్థాయికి పనివిటి గొత్తు సేయంగల వాండు SII V, 14 (శ 1332)

గొరగ *goraga* గొరవ (క, గొరగ) శైవభిక్షువు దేవాలయములో పనిపాటలు చేసెడు శూద్రపరిచారకుడు *A Saiva mendicant A caste or individual of it, considered as a Sudra but who is usually employed as the servant of the village temple, sweeping it, and decking the idol (W)* (1) పరగంగ బెజవాడ గొమరస్వామికి భక్తుడై గుడియు నిరుపమమతి నృపధాము దైత్తించ్చె నెగిడిచ్చెఁ మరంబు గొరగల్గాకొరు లిన్దు విడిని బృన్దంబుగొని యుణ్డువారు ంగాక యత్నారణాని వచ్చిన పాపంబుగొణ్డు EI XV, 9. (2) వల్లురి ఆటల్ల మారయ్య పడికొసిన గుడియు గొరవ క్మెచ్చి చేనిచ్చిరి NI Podili, 2

గొరగపల్లము *goragapallamu* శైవభిక్షుని వరిచేను *Wet land belonging to Saiva mendicant* అవధయః పూర్వతః మణ్డిముంక చిన్త ఉత్తరతః గొరగపల్లము EI XIX, 24.

గొఱ్ఱు. *gorru* ముప్పదిరెండు కుంటల భూమి ఒక నాగలితో దున్నగలయంత నేల మూడు ఎకరములపై గొంచె మెక్కువ వైశాల్యముగల భూమి *That extent of land which requires one plough A variable measure of land commonly equal to 3 1637 acres* ప్రత్తికొండ్ల తిమ్మరాజయ్యవారు వుదయగిరి సీమను అమరం పాలించ్చిన మొగలూరి గ్రామాన చంన్నకేశ్వర రాయన్ని ప్రతిష్టసేఇంచ్చి బెల్లంకొండ్ల వెంగళయ్య చేని స్తళం రెండ్డు గోర్లున్ను చవనేల పోలగంగ్గయ చేను రెండు గోర్లున్ను యిస్తిమి NI Rapur, 41 (శ 1497)

గొఱియ *goriya* (చూడుడు సంస్కృత భాగంలో) గొఱ్ఱె (1) చెల్వయ భీమీస్వర దేవరకు నిచ్చిన యాఖణ్డవర్తిఁ దివియ ౧ దీనికి యాచన్ద్రార్కమ్ము నెయి నరియించువారు చామియబోయు తోడియాపూర్వరు బోలవనమున పెట్టిన గొఱియలు ౫౦ నే మాన ౧ SII. IV, 1214 (శ 960) (౨) పీరియండ వల్లభపెగ్గడ అఖండవర్తిఁ దీపాన కిచ్చిన గొఱ్ఱెలు ౫౦ అనంత గోపాళవరేణ్య మూర్తేః అఖండదీపస్య కోశనార్థం అదాత్ గవిః పంచదశో సంఖ్యా॥ SII X, 406 (శ 1187)

గొఱుపడము. *gorupadamu* గోరువడము నల్లని ఉన్నితో నేసిన గొంగడి *A blanket made of black wool* ఉభయ నానాదేశిని నిచ్చిన ఆయము గొఱుపడాల మలగలందు మలగ ఖాదిక SII VII, 734 (AD 1228)

గొఱులు *gorulu* ఆభరణవిశేషము *A kind of ornament* (కాకతి ప్రతాపరుద్రదేవుడు) దానయనాయంకవారు పెట్టిన సొమ్ములు శ్రీ బలిదేవరకు గొఱులు ౨ భవిడిసంకులు ౨ SII X, 451. (శ 1202)

గొఱ్ఱె *gorya* గొఱ్ఱె *A sheep* చాగి పోతరాజునకు ధర్మార్థముగా బొద్దెబోయిని ఇచ్చిన గొఱ్ఱెలు ౫౫ SII VI, 94 (శ 1187)

గొలుగు. *golugu* గొలిసె తృణధాన్య విశేషము *Grain in general* శ్రీమత్ చోడమహారాజులు రేనాణ్డు ఏఱువేలు నేల శ్రీమత్ భికిరజు నిల్చిన దత్తి అపిమన గొరవల కిచ్చిన నేల నూటయిరువది మఱుతుణ్డు రాజమానంబు దీని యరివాణంబు పణ్డెణ్డువుట్లు గొలుగు SII X, 594

గొలుసుకొను. *golusukonu* ఒకదానితో నొకటి గొలుసువలె నంటియుండు *To form one after another like a chain.*

తలంపు సదర్థఁభావమునం దర్థత సూక్తులం గూడ వన్నఁనలు
గొలుసు గొనంగ్గ ద్రావడ్లు గోరినభంగ్గిక వచ్చి ముట్టం గో
మలగతి దెనిమార్గఁములు మట్టుపడం గ్గటనంబు లొప్ప నా
ద్యుల క్రియం జెప్పనేర్చెఁ నృపధూర్జటి భీమయపండ్డం డిమ్మహిని॥

SII VI, 103 (శ 1067)

గొల్లము. *gollamu* దేవాలయ సేవకవర్గము *The entire temple establishment* వేల్పూరి వడుగులును సానిమున్నూవ్వురును అందుల గొల్లమంతయును శ్రీమన్మహామండలేశ్వర కోటకేతరాజునకు ధర్మార్థముగాను ఈ మూండు దీవములు నడపింప్పంగ్గలవారము SII X, 208 (శ 1122)

గొళల్చి *golalci* గెల్చి *Having conquered* కొట్టంబు ల్వడ్డెణ్డుగొణి వేంగినాణ్టిం గొళల్చి యా త్రిభువనాంకుశబణ నిల్చి EI XIX

గో

గోకనగద్యాలు. *gōkanagadyālu* గోకర్ణ గద్యములు నాణెవిశేషము *A kind of a coin* వేల్పునూరి రామేశ్వర మహాదేవరకు నాచంద్రార్కఁ మఖండవర్తిఁ దీపమునకుం శెట్టిన గోకన గ ౧౨ నిత్యమానెండు నెయి పోయంగలవాండు SII X, 244 (శ. 1127)

గోకర్ణసింగరూకలు *gōkaranasimgarūkalu* నాణెవిశేషము *A kind of coin* (1) శ్రీ మన్మహామండలేశ్వర కందూరి ఉదయన చోడమహారాజుల సుంకాధికారులు కోడూరి శ్రీస్వయంభు సోమనాథ దేవరకు రెండునందాదివియలకుం గొనగి నివేద్యానకు గంగాపురము మడిగసుంకాన నాచంద్రార్కస్థాయిగాను నెలకూ x సెని కోడూరి గోకర్ణసింగరూక లిచ్చిరి HAS 19 MN 12 (2) ఈ దీపము అన్నిబోయిండు పంటా గోకన రూ ౨౪ అచ్చువాండు SII X, 351 (శ 1177)

గోకోటిదానము *gōkōtidānamu* కోటిగోవులదానము *The gift of one crore of cows* శ్రీ మద్దయాల రెయూరి అశేష మహాజెనమ్ము రామేశ్వరదేవరకుం బూజనివేద్య దీపభోగరాగములకు శివాల్యము స్థానపతియైన మాదజీయ్యకు దేవరకు నిచ్చిన భూమి దీని నడపినవారు గోకోటిదానమ్ము సెసిన ఫలంమ్మును పొందురు NI Ongole, 18 (శ 1077)

గోచరము *gōcaramu* గోచారము పచ్చిక పొలము *The range of cattle, pasturage* గంగాధరజీయ్యన నిత్యమున్ను తిరుమజన కాలమందో కుంచుడు పాలు పెట్టను నంబి గోచరాన పది మోదాలుం బెట్టి SII VI, 814. (శ 1288)

గోచర్మము *gōcarmamu* దీనికి వివిధార్థములు గలవు (1) వేయి గోవులు వంద వృషభములు కలసి మేయుటకు పరిమితిగల భూమి (2) ఒక సంవత్సరము ఒక మనుష్యుని భుక్తికి సరిపడు పంట నిచ్చు భూమి (3) పది నివర్తనముల భూమి *(1) An area of land where one thousand cows could freely gaze in the company of one hundred bulls (2) An area of land sufficient to maintain a person for a whole year (3) Ten times of nivartana* (1) తత్సర్వం పరిపూర్ణ ముజ్వలతరం భక్త్యా విధత్తేధునా వేమాంబాల్ల మహాభాగ్యవిభవో పెమభూమీశ్వరః॥ అనేక గోచర్మ మహాగ్రహారదాతా సుధీరల్లయ వేమభూపః। షడ్కాల సంపూజిత పార్వతీశో హేమాద్రిదానాని సదాకరోతి॥ SII IV, 1382 (2) కాపూరి వల్లభిసెట్టి బ్రతిష్టించిన్న కేశవపెరుమాళ్ళకూ నైవేద్యంబులకుం పెదకోమటి వేమభూపాలుని చేతను గేసరిపాటిని గోచర్మంశైన నాలుగు పుట్లుం బందుము క్షేత్రము ఇప్పించె SII X, 573 (శ 1327)

గోచారము *gōcāramu* పచ్చికపొలము పశువులు గడ్డిమేయు పొలము గోచరము *(1) Pasture land, Land kept free from cultivation as grazing ground of the village (W) (2) The range of cattle, Pasturage (K)* శ్రీ కుమ్మారనాథ దేవనన్నిధిని ఈ దీపాలు రెంటికిని కాణుగౌడు కొడ్కు నారాయణున్ను కన్న ఈ అల్లుండు పఋన్ను ఒక్క దీపానకు నిత్య అడ్డంటి లెక్కను దిన ప్రతి రెండేశి అడ్డలు నెఈ పోయంగలవారు వీరి గోచారనను ఈ మోదాలు నూఋన్ను రెండు దీపాలకున్ను ఉండంగలవి। SII V, 1157 (శ 1281)

గోటకము: *gōṭakamu* పశువుల శాల *A cattle shed* రాజేశ్వర దేవరసేని ఉత్తరాన అలకోటి దక్షిణాన గోటకము పడుమటను అలము పుంత - SII V, 128. (శ 1240)

గోదానము *gōdānamu* ఆవును దానముగా నిచ్చుట దశవిధ మహాదానములలో నొకటి ఉత్తమదానములలో నొకటి కనకాశ్వ తిలా నాగాదాసీ రథ మహీ గృహాః। కన్యా చ కపిలాధేను ర్మహాదానాని వైదశ॥ అన్నం దధిమధుత్రాణం గోభూ రుక్మా దశ్వహస్తినః దానాన్యుత్తమ దానానిఉత్తమ ద్రవ్యదానతః *The gift of a cow One of the great ten mahadanas, and the best, (History of Dharma sastra Vol II Part II P 847)* భూదానం భూరిదానం రథతురగ సదాదాన మన్నప్రదానం గోదానం గేహదానం HAS 13–50 (శ 1198)

గోదావరి *gōdāvari* గోదావరినది *The river Godavari* రాజరాజు కోరుమిల్లి శాసనము-గ్రామ సరిహద్దులు నైరృత్యతః గోదావరియ సీమా। IA XIV, 48–55 (శ 944)

గోధుమలు *gōdhumalu* ధాన్యభేదము *Wheat* దీపపాత్రలు ౧౨౦। ఆ చతుర్దశి పిండివంటకు గోధుమలు SII X, 560 (శ 1264)

గోపతిదినము *gōpatidinamu* గోపతి=సూర్యుఁడు ఆదిత్యవారము, *Sunday*

> గతి నిధి ఖేంద్దు శకాబ్ద
> ప్రవతిం గ్గాత్తికము శుక్ల పంచాదశి గో
> పతిదినమున బొల్లణతు
> లిత దీపఁబు నిల్పె హరునకు వేడ్కన్ SII X, 181 (శ 1094)

గోపురము *gōpuramu* దేవాలయ ముఖద్వారమున ఎత్తుగాఁ గట్టిన ద్వారభవనము *The colossal building over or near the gate giving entrance to a temple* కప్పట చట్టము ల్పనగోపురంబులు జగతియుఁ జప్పట ల్పొగను గులక॥ హం వి 1 180 (దేవాలయ వర్ణనము) పెదకోమటి వేమారెడ్డి శాసనము -

> అంబికకు మూఁటంగూరమ కఖలజనని
> కధిగం గట్టించె భువనమోహనము గాంగ
> సుమతి కోన్న తానతంక మంబు లైన
> గుడియుం బ్రాకారవలయంబు గోపురములు
>
> శా ప మం 68 (శ 1298)

గోబలగోత్రము *gōbalagōtramu* వైశ్యకుల గోత్రములలో నొకటి *A lineage of Vaisya caste* శ్రీ నరసింహుని శ్రీముఖభద్రంబున గోబలగోత్రులు బండారి కామిశెట్టి కొడుకు బండారిశెట్టి కొమ్మసాని సుపుత్రుండు కూనిశెట్టి సమర్పించిన వరుధుంబని NI Kandukur, 75 (శ 1371)

గోబ్రాహ్మణ న్నందతు *gōbrāhmanannamdatu* గోబ్రాహ్మణులకు సంతోష మగుగాక. *Let cows and Brahmanas rejoice* గోబ్రాహ్మణ న్నందతు స్వస్త్యస్తు ప్రజాభ్యః। EI VIII, 23

గోబ్రాహ్మణవధ *gōbrāhmanavadha* గోబ్రాహ్మణహత్య *The slaying of cow and brahmin* దీని సెవ్వరేని విలంబ్బము సేసనవారు గోబ్రాహ్మణవధ సేసినవారు పెద్ద కొడుకు కపాలమునం గుడిచినవారు SII V, (శ 1091)

గోమాంసము *gōmāṁsamu* గోవు మాంసము *The flesh of a cow* అందు మావిండి తోంటలోని మావిండి దేవధనంబ దాని ఫలంబు కెవ్వరు దిన్నా గోమాంసంబు దిన్నవారు HAS 19-87

గోమినీభామాధీశపదాబ్జభక్తులు. *gōminībhāmādhīśapadābja-bhaktulu* గోమిని యనగా మహాలక్ష్మి ఆమె భర్త విష్ణుమూర్తి విష్ణుభక్తులు *The devotees of the lotus feet of God Vishnu*

శా॥ శ్రీమద్ధర్మమార్గ పరాయణులు బుధనాశీర్వాద దవంతులు దయాధాములు సర్వజనానురక్తు లఘువిద్యస్తాత్మ లుద్యద్యశోరామారాములు వైశ్యవంశులు గుబేర ప్రాభవులు గోమినీభామాధీశ పదాబ్జ భక్తులు జగత్ప్రఖ్యాత తేజోధికులు

SII X, 82 (శ 1046)

గోమూత్రిక *gōmūtrika* చిత్రకవిత్వములోని యొకానొక బంధము శ్లో॥ వర్ణానా మేక రూపత్వం యద్యేకాంతర మర్ధయోః। గోమూత్రికేతి తత్ప్రాహుః దుష్కరం తద్విదోవిదుః॥ *An artificial verse, the second of which repeats nearly all the syllables of the first (A)* హృదయానంద కందమనెడి శ్లోకము గోమూత్రిక HAS 19-64 (శ 1167)

గోరోజనాలు *gōrōjanālu* పశువుల పిత్తరసమునుండి తీయబడిన యొకానొక పసుపుపచ్చని పదార్థము *A bright yellow pigment prepared from the bile of a cow* ఆ చతుర్దశి పిండివంటకు గోధుమలు గోరోజనాలు SII X, 560 (శ 1264)

గోవ *gōva* గోవచెట్టు *The guava tree* ఆ పాడె పడుమటి గోవ వట్టుకొని పూర్వమందుల ప్రాంతపుంత వేమవరపు దొడ్డవరపు నడుమంగాను దక్షిణం ముఖమై వచ్చెను EI XIII, 23 (శ 1356)

గోష్ఠకము *gōṣṭakamu* పశువులశాల *A cattle shed* అంద ఇశాన్యమున దేవరగుడి పడుమటను నివ్వేశనము ౧ అందగోష్టకము పడుమటను పెడలు న ౨ SII V, 124 (శ 1228)

గోసగినైవేద్యము *gōsaginaivēdyamu* ప్రాతఃకాల నైవేద్యము *The early morning food offering to the deity* గోసగి నివేద్యానకు మశిగ సుంకానకు నల్లసిద్ధమయ్య ఎజ్జసిద్ధమయ్య HAS 19 (శ 1084)

గోసహస్రము *gōsahasramu* గోసహస్రదానము షోడశ మహాదానములలో నొకటి ఒక వృషభమును, వేయి గోవులలో పది గోవులను మాత్రము తీసికొనివచ్చి, వానిని వస్త్రాదికములతో గప్పి, కొమ్ములు బంగారముతో పొదిగి, గిట్టలు వెండితో పొదిగి, అలంకరించి, చప్పరము లోనికి తీసుకొనిరావలెను బంగారుతో చేయబడిన నందికేశ్వరుని విగ్రహము ఆ గోవుల మధ్య నిలుపవలెను దాత సర్వౌషధులతో మిశితమైన నీళ్ళలో స్నానముచేసి, పువ్వులను చేతిలో బట్టుకొని, గోమాహాత్మ్యమును వర్ణించుచు వానిని పూజింపవలెను నందికేశ్వర విగ్రహమును ధర్మమూర్తిగా కీర్తింపవలెను తర్వాత నందికేశ్వర విగ్రహమును రెండు గోవులను గురునికిని, మిగిలిన ఎనిమిది గోవులను పురోహితులకును దానము చేయవలెను వేయింటిలో మిగిలిన ఆవులను బ్రాహ్మణునకొక్కనికి అయిదు పది చొప్పున దాన మీయవలెను ఇట్లు చేసినచో దాత శివసాయుజ్యమును బొందును వాని పితృ మాతృ దేవతలు తరింతురు "*Then fragrant substances should be applied to the body of a bull made to stand on the alter and ten cows out of 1000 cows should be selected They should be covered with clothes have their horns gold tipped and the hoop tipped with silver and the cows should be brought inside the pandal and honoured A golden image of Nandikesvara should be placed in the midst of the ten cows The donor should bathe in water that is medicated with the herbs called 'sarvaushadi' and with flowers in his folded hands invoke the cows with mantra expressing the greatness of cows and address the image of Nandikeswara as Dharma and should bestow the golden image of Nandi on the guru, with two cows, and donate one cow each to eight priests and to other brahmanas five or ten each out of the remaining The donor would dwell in the world of Siva and would save his pitris and maternal grandfather and other maternal ancestors* HD II Part II P 874 అర్జునుడు-అందును గోదాన, భూదాన హిరణ్యదానంబు లాదిగాఁ బెక్కు దానంబులు సేసి యజ్ఞార్థంబుగా భూసురోత్తములకు గోసహస్రము లిచ్చి ఆం భార ఆది 1-186 విజయకందరపురాత్ భగవతః సమ్యక్ సంబుద్ధస్య పాదానుధ్యాతస్య ఆనందసగోత్రస్య అసన్ధ్యగోసహ స్రానేక హిరణ్య గర్భోద్భవస్య మహారాజశ్రీ దామోదరవర్మణా వచనేక కంగూరగ్రామేయకాః వక్తవ్యః॥ EI XVII, 327

గోస్తలగోత్రము *gōstalagōtramu* ఒకానొక వైశ్యగోత్రము *The lineage of a Vaisya* పెనుంగొండ శాఖయైన ఘనగోస్తల గోత్రము పెదసెట్టి కొడుకైన వేనమకొడుకు ఎఱపోతసెట్టి SII V, 1268 (శ 1184)

గోహత్య *gōhatya* గోవధ *The slaughter of a Cow* యీ ధర్మానకు యెవ్వరు గనుక తప్పినాను గోహత్యబ్రహ్మహత్యస్త్రీహత్య మొదలైన పాపాలు చేశిన దోషానం బోయినవారు SII IV, 280 (శ 1478)

గౌ

గౌతమగోత్రము: *gautamagōtramu,* గౌతమముని గోత్రము బ్రాహ్మణగోత్రము *The lineage of the sage Goutama* వేద వేదాంగవిదో రుద్రశర్మణో నప్త్రే స్వపితు రధికగుణాధ్యాసితతనోః దామశర్మణః పుత్రాయ శివశర్మణే గౌతమగోత్రాయ JAHRS VI, 19

గౌరీవ్రతము *gaurīvratamu* గౌరీదేవినిగూర్చి చేయు వ్రతము గౌరీ పూజ చైత్ర, భాద్రపద, మాఘ శుద్ధతదియలనాడు చేయు వ్రతము *Worship of Goddess Gauri on the third lunar day of the bright half of Chaitra or Bhadrapada or Magha lunar months* ఒడ్డాది జయంతిరాజు కొడుకు అజునదేవని దేవియైన శ్రీమ

ద్రాక్షారామమున పెదముమ్మాంటి ప్రేకేటి వీరవనాయకుని కుంతులు తమ తల్లిదండ్రికి ధర్మార్థముగాను శ్రేష్టమానము పున్నమనాండు గౌరీవ్రతార్థముగాను శ్రీ భీమనాథదేవరకు "ఆసిద్వీరపరెడ్డి ఇతి విఖ్యాతో" "శ్రేష్టమాసే శకస్యాబ్దే సముద్రమునిరుద్రగే। గౌరీవ్రతాయ సద్గ్రామం సంకుభీమా వరం దదౌ॥ SII IV, 1043 (శ 1174)

గ్రా

గ్రామకణ్ఠము *grāmakanthamu* ఊరి పచ్చికబయలు *The glebe or pasture belonging to the villages (B)* సర్వప్ప అళ్వరాయనింగారు శివ్వేద్రి నృశింహ్వుని నిత్య నైవేద్యాలు తిరువళికలు రాగభోగాలకు నరవగ్రామము అగ్రామము ఫలవృక్షాలు తోంటలు పొలం మెరక పల్లాలు చెరువులు గ్రామకణ్ఠాలు సహితం సమస్తమున్ను సర్వమాన్యంగాను సమర్పణ చేసిరి SII X, 755 (శ 1526)

గ్రామకరణము: *grāmakaranamu* గ్రామముయొక్క లెక్కలు వ్రాయువాడు *A village karanamu* కొండవీటికి స్థలకరణాలున్ను పేరనమిట్టమంగ్గమూరు తంగటూరు వావిలేటిపాడు పచువ యీగ్రామాలు ఇకి గ్రామకరణాలు అయిన NI Ongole III, (శ 1548)

తిరుమజ్య(జ్జ)నము *tirumajya(jja)namu* అభిషేకము స్నపనము *The bath of the deity* (1) పూజార్థఁమై తిరుమజ్యనమునకు పుష్పాలు ధూపద్రవ్య దీవమునకు SII V, 1186 (శ 1172) (2) కాకతియ్య శ్రీ రుద్రమహాదేవి ఓరుంగల్లు నిజరాజధానిగాను రాజ్యము సేయుచుండంగాను శ్రీ గోపినాథదేవత విత్తిశేత్రాలు సేసిన క్రమము తిరుమజ్జనానకు తీర్థాఁలు తెచ్చెడి కావడివడుగునకు న ౫ SII X, 422 (శ 1191)

తిరుమడపల్లి. *tirumadapalli* దేవాలయములో నైవేద్యాది కైంకర్య వస్తువులు వండు గృహము వంటశాల *Temple kitchen* పెమ్మఁడి రాజరాజ మాడలుముప్పదియు జేకొని నిత్యఐవురు అపూర్విఁబ్రాహ్మణులకు మిష్టాన్నభోజనమునకు నొక్కనికి తిరుమడపల్లికి అచ్చెదు కుంచము పడిని నాల్గు కుంచములు SII VI, 200

తిరుమదులు *tirumadulu* తిరుమాళిగెలు, వైష్ణవ గృహములు *The house of Vaishnava families* వల్నా దేవర సమస్తమైన ప్రయంబులూ నడపి కొంచ్నూ తిరుమదులు తిరిగిరాను మొ(నాలా) చేఇంపంగా ३౨ ఎండ్లుసనం HAS 19-19 (శ 1157)

తిరుమాడులు· *tirumādulu* తిరుమాళిగెలు వైష్ణవ గురువు నివసించు గృహములు. *The houses of Vaishnava preceptors* దేవర సమస్తమైన ప్రయంబు నడపికొంచ్నూ తిరుమాడులు తిరిగిరాను మో . చేఇంపంగా నలివేంద్ర నవ్వఁం॥ శె శా కా శా - 31 (శ 1156)

తిరుమాల. *tirumāla* పవిత్రమైన పూమాల *A sacred garland of flowers* ఈ ప్రసాదము నిత్య కుడిచి వీరికి పుణ్యముగ శ్రీ నరసింహుని నిత్యమున్ను తిరుమాల పెటంగలాండు SII VI, 716 (శ 1269)

తిరుమాళిగె. *tirumālige* (కం తిరుమాళిగె త తిరుమాళిహై) వైష్ణవ గురువులు నివసించెడి గృహము *The house of a Vaishnava preceptor* మా పేరిటను గట్టించిన అగ్రహారములో నిత్యవాసం సేసుకవుండే యిరవయినలుగురు అఇయిండ్లు తిరుమాలిగెకు అరతలిగె లెఖ పండెండు తళిగళుంన్ను SII V, 874 (శ 1542)

తిరుముట్టము *tirumuttamu* దేవాలయము *Temple* (1) కోటికా కాండిని కీర్తిఁ శ్రీ గోపినాథనిని మాణికము ప్రతిష్టసేసి తిరుముట్ట మెత్తించి అంగరంగ భోగములు దేవునికి సమర్పిఁంచె SII IV, 700 (శ 1184) (2) శ్రీ మన్మకంటి కాడువెటి వంశావతారు లైన శ్రీ మన్మహామండలేశ్వర ఇనుమడిదేవ మహారాజులు చెన్నకేశవ పెరుమాళు తిరుప్రతిష్ట తిరుమూట్టము కళాంస నిర్వాఁహము శేసి NI Kanigiri, 24 (శ 1190)

తిరుమెయి. *tirumeyi* (త తిరుమేణి) తిరుమేను మూలవిగ్రహము *The idol in the garbhagriha* పెదడాకరేమి శ్రీ భీమేశ్వర మహాదేవర దేవదానమైన ఈ య్యూరి పెదముంనూటి ఎఱియక కాడప ప్రోలి తణ్డ్రి సంగ్గవుల మేడయ శ్రీ భీమేశ్వర మహాదేవరకుం దిరుమెయి బూయ జంతనమునకు నిత్యపడి వలమొంటికి నని ఇచ్చినమి SII IV, 1266

తిరుమేనికావలి. *tirumēnikāvali* దేవాలయ రక్షకుఁడు *Temple guard* శ్రీ మన్మహామండలేశ్వర రామరాజు కోనేటయ్య దేవమహా రాజులుంగారి పుత్రులు అవుభళరాజులుంగారు తిరుమంగ్గ యాళ్వార్లఁకు శేయించ్చిన కయింకర్య వివరం తిరువెళక్కు తిరుమేనికావలి యివి అన్నిన్ని SII IV, 280 (శ 1478)

తిరుయజ్ఞోపవీతము *tiruyajñōpavītamu* దేవుని వినియోగమున కుపయోగించు పవిత్రయజ్ఞసూత్రము జందెము *A sacrificial thread or cord for the use of the deity* నరసింహభారతి శ్రీపాదాలు శ్రీ నరసింహనాథుని . తిరుమంజనావసర నంతరమందు రెండు తిరు యజ్ఞోపవీతాలు చాతింప గలారు SII VI, 860 (శ 1288)

తిరువజాము. *tiruvajāmu* తిరువర్ధజాము అర్ధరాత్రి *Midnight* తరేశ్వర సాహసమల్లుండు శ్రీ నరసింహ్యనాథునికి నిత్యమున్ను మావు తిరువజాము ధూపమందు ఆలావట్టము పట్టను నిత్యమున్ను తిరు మాల బెట్టను రెండు కుంచలు ప్రసాదము పెట్టెను SII VI, 774 (శ 1302)

తిరువజ్యా అవసరము . *tiruvajyā avasaramu* తిరుమజ్జన విధి, స్నపన విధి *Sacred bath of the deity* (1) శ్రీ గోవింద జియ్యం[illegible] నరసింహ్యనాథు[illegible]కి నిత్యమున్ను తిరుమజ్యన అవసరమందు విద్యం సమర్పిఁంచెను SII VI, 722 (శ 1312)

తిరువడిపోతులు *tiruvadipōtulu* శ్రీపాదములు *Sacred feet* మహాదేవరకుం జెల్లేటివై భోగాలు అన్నిన్నిం జెల్లించి తిరువడిపోతులున్ను ఇస్తిమి - కారెంపూడి శాసనము (శ 1818) భారతి-జయ-మార్గ శీర్షము

తిరువద్యానం *tiruvadyānam* (త తిరువత్తియయణం) పవిత్ర గ్రంథపఠనము *Recitation of sacred works (T L)* శ్రీ మన్మహామండ్డలేశ్వర రామరాజు కోనేటయ్య దేవమహారాజులుంగారి పుత్రులు అవుభళరాజులుంగారు తిరుమంగ్గయాళ్వార్లఁకు శేయించ్చిన కయింకర్య వివరం। శ్రీ విరతేశ్వరులు తిరుతేరు తిరునాళ్ళు తిరువ ద్యానం సహ SII IV, 280 (శ 1478)

తిరువర్ధజాము *tiruvardhajāmu* సాయంకాలమైన పిదప అర్ధజాము కాలము జా మనఁగా ఏడున్నర గడియలకాలము (మూడుగంటలు) *A period of one and a half of hours of sunset* కళింగమణి సోమయి జీయన శ్రీ నరసింహనాథునికి తిరువద్ధఁజా మప్పుడు తళవు రయి నాయునికి దివ్యకోల నిబంద ౧ SII VI, 1116 (శ 1298)

తిరువలికోల *tiruvalikōla* దివిటీ యని తోచుచున్నది *A torch* మహాదేవరకు జెల్లేటి వై భోగాలు అన్నిన్నిం జెల్లించి తిరువలిక కోల లున్ను కారెంపూడి శాసనము (శ 1318) భారతి-జయ-మార్గ శీర్షము

తిరువళికకోల *tiruvalikakōla* (త విళుక్కు దీపము) దేవుని సమ క్షమునఁ బట్టు దీపదండము. దివిటీ *Torch* శ్రీ నరసింహ్యనాదుని సంన్నిధిని సమర్పిఁంచిన శొలువురు అలంకారవేటియందు మాళలారు బద్రయ సింగాయయ్యంగారు తిరువళికకోల పటివరు SII VI 705 (శ 1318)

తిరువళ్లము *tiruvallamu* తిరుకోళము పుష్కరిణి కోనేటు *Sacred tank of the temple* శ్రీ క్రోధన సంవత్సర మాఖ శుద్ధ దశమీ సుక్రవారం కౌశికగోత్రం యజుశాఖాధ్యాయు లయిన గంగాధర పండితుల అర్ధాఁంగ లక్ష్మి లయిన అప్పసాని అమ్మ కొమాడ్లు నరసింహ పండితుల తమ్ముండు అబ్బాపండితులు నల్లంగొండ శ్రీరంగరాజులకు సమర్పించిన కలుగుడి తిరువళ్ళము NI Udayagiri, 7

తిరువాభరణాలు *tiruvābharanālu* దేవునిభూషణములు *Ornaments for the decoration of the deity, jewels of the idol (T L)* శ్రీ భావనారాయణదేవరకు శాస్త్రోక్తఁమైన వైశాఖ తిరునాడ్లకూను విశేషతిరువారాధనాలకూను తిరువాభరణాలకూను గనెకపాడు ధారవోసి ఆచంద్రార్కకఁముకాను ఇచ్చిరి SII VI, 120 (శ 1197)

తిరువాముడి *tiruvāmudi* తిరువాయ్ముడి తిరువాయిముడి ద్రవిడ వేదము దీనియందు విష్ణుస్తుతు లుండును *The dravidian veda containing songs in praise of the God Vishnu* (1) సర్వఁ లోకాశ్రయ శ్రీ విష్ణువర్ధఁన మహారాజులు రాజనారాయణ విన్నగ రాఱు వారి గుడి తూర్పున ముఖమణ్డపమున వెలువల పల్లిపీరమున విజయంచ్చేసి ఉండి నిబన్దసేసినపడి తిరువామరిఱి విన్నపము చేయు వారికి మాడలు ३ దిన ౧ ప్రాల కుంచ్చలు ౪ SII V, 66

(2) తిరువాముడిపాడు రాజసుందర బ్రహ్మమరాయని నుడుబుభూమి ఖ గరుపుభూమి ఖ SII V, 82

తిరువారాధనము *tiruvārādhanamu* వైష్ణవపరిభాషలో దేవతార్చనము *Worship of the deity* కాశ్యపగోత్రం శ్రీరంగభట్ల మనుమండు పెరుమాడి నంబిని తిరువారాధన శేయంజెట్టి దేవరకు అర్చన భోగమునకు చేను ఇరువై రెండు కొలన నంబ NI Kanigiri, 24 (శ 1190)

తిరువారాధనసేయుబ్రాహ్మడు *tiruvārādhanasēyubrāhmadu* చూడుడు తిరువారాధనము, దేవతార్చనముసేయు బ్రాహ్మణుడు *Brahmin who performs the daily worship of the deity* సర్వలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజులు నిబన్ధసేసినపడి తిరువారాధనసేయు బ్రాహ్మనికి మాడలు ౪ దిన ౧ కి బ్రాలకుంచ్చలు ౫ SII V, 66

తిరువిడియావములు. *tiruvidiyāvamulu* (త విడైయం=తాంబూలము) విడియము = తాంబూలము *Betel with areacanut, lime, and other spices* శ్రీ చెన్న కేశవ రక్షగోపాలవర్ధనుం డైన బోళ్లెనింగారు పాండ్యదండుపోయి దిగ్విజయం సేసి వచ్చి ప్రతాపరుద్రదేవ మహారాజునకుం బుణ్యముగాను యప్పంబ్రాలూరి చెన్న కేశవ పెరుమాళ తిరువిడియావములు యముదుపడి చోతుపాళకు వంగ మాన్యముగా విడిచె SII X, 540

తిరువిళకె *tiruvilike* దీపము దేవుని కెదురుగా బెట్టు దీపము *The light in front of the deity* అనంతగిరిఒద్ద ఒక పుష్పాలతోంటను తిరువళకె చమరుకు గోవులా నిచ్చినను SII X, 565 (శ 1318)

తిరువీధిసానులు *tiruvīdhisānulu* తిరువీధులు = దేవుం డూరేగు వీధులు ఆ వీధుల నూరేగింపుతో వెడలు భోగపువాండ్రు *The dancing girls who follow the procession of the deity* చందలూరిగ్రామం కేశవనాథని శావకేశే తిరువీధిసాన్లు తిరుమలుసర్వసానింకాశికి ౨ రెండు కుచ్చళ్లచేను యిస్తిమి NI Ongole, 23. (శ 1456)

తిరువెళక్క *tiruvelakka* (త విళక్కు=దీపము) దేవుని కెదురుగా బెట్టు దీపము *The light in front of the deity* శ్రీ మన్మహామండ్లేశ్వర రామరాజు కోనేటయ్యదేవ మహారాజులుంగారి పుత్రులు అపుళళరాజుంగారు రంగమంట్టపం మొదలైనవి మేము కట్టించి నిత్య తిరుమంజనకాలం తిరుతోంపు తిరునందవనం తిరుతోమాళె తిరువెళక్క తిరుమేనికావడి తిరుకట్టి యివి అన్నిన్ని తిరుమంజనకాలం రామానుజయ్యంగారి వశం చేశి SII IV, 280 (శ 1478)

తిరుసన్నిధి *tirusannidhi* సన్నిధానము దేవుని సమక్షము *Presence or proximity of the deity* శ్రీ నరసింహనాథుని తిరుసన్నియందు అఖండదీపము వెలుంగుటకు పెట్టిన మోదాలు ౩౦ SII VI 715 (శ 1258)

తిర్తులు *tirtulu* తుర్క-దేశస్థులు మహమ్మదీయులు *Turks, muhammadans* యీ పెవ్వరికు అచ్చెర్ల చేశినాడు తిర్తులు అయిరా మశీదులో పందిని కోశినట్టు తెల్లావారు అయిరా కాశిలో గోహత్య చేశినట్లు SII X, 765 (శ 1600)

తిఱుపపహింది *tirupapahimdi* పెండ్లికాలమున దానరూపకముగా నిచ్చెడు రొక్కశుల్కము *The fee paid by way of gift at the time of marriage* మొకరి అన్నవకుం గమ్మంద్ర పొలమేర చేను పన్దమున్ను ఎల్లకాలమునకు శాశ్వత మైన జీతము శారహకోటివిద్యామన్తులున్ను దెన్దలూరి కోమటిసెట్టి కొలఇండ్లం కెక్కు పెండ్లిండ్లు సేసినా నొకొ పెండ్లిసేసినా నేంట నొకొ పెండ్లింగూతువారుం గొడుకువారుంగాం దమకు శెక్తెడి తిఱుపపహింది మానుకొని జీతమునకు నాచంద్రార్కముగా నిచ్చిరి SII VII, 737 (శ 1110)

తిలపర్వతము (దానము) *tilaparvatamu* నువ్వులను బర్వతాకారముగాఁబోసి యిచ్చు దానము షోడశమహాదానములలో నొకటి *The dana is called parvata because the substance of the grant is heaped like hills A heap has to be made of salt to represent a mountain with smaller heaps of the same substance to represent hills at the foot of a mountain (AD 2 Part II)* ధేను స పర్వత తిలపర్వత మహాదానై ప్రతిదినం య్యమాణః పవిత్రీక్రితవప్రపుర్యోయం కులక్రమాగతమాగవర్తనం సంగ్రామలబ్ధ మనంతపాలి (ధ్వజ) (అరపవిక్రమాదిత్యుని దండనాథు డగు అనంతపాలుని శాసనము) SII X, 26

తివియు *tiviyu* విఘ్నము గావించు నష్టము కలిగించు *To obstruct or to cause loss or hurt* దీని యవ్వం డైనాను తివిశలేని ఇగోవు జంపిన పాపాన బోవువాడు HAS, 19-21 (శ 1208)

తివులదేశము *tivuladēsamu* తిగులదేశము ద్రమిలనాడు *Tamil country* దొగరాచపణ్ణును పడెవాళపణ్ణును పడియేరిపణ్ణును సద్దివిగ్రహిపణ్ణును వెలిగాను న్దక్కంబడిన తివులదేశంబు మొదలుగాను జిఱుదెఱకెల్లా వాయురానిత్యంబు విడిచె EI XXX, 280-284

తీ

తీర్థకరుడు *tirthakarudu* (సం తీర్థకరః) ముని, సన్యాసి *An ascetic* శ్రీ శ్రీ॥ వందేమునిం మునివరం య్యోతిరాజరాజం వేదత్రయం త్రివిధదండధరగ్రహీతం। రామానుజం। సకళవాదనివారశస్త్రం శాఖానహ్రసనరసీవనమత్తభింగం। ఏవం వ్విధమై నున్న శ్రీ ఎంబెరుమానారు తీర్థకరులైన శ్రీ రామానుజీయ్యంగారి సమర్పణ SII V, 1193 (శ 1258)

తీర్థప్రసాదాలు *tirthaprasādālu* తీర్థమున్ను ప్రసాదమును. *Holy Water and food* వెలిగొండ తిరువెంగ్గళనాథస్వామికి శేయించిన కైంకర్యవిధము స్థళం పూర్వరీతిని దివ్యతిరుపతి శేయించి తీర్థప్రసాదాలు పెట్టించ్చి యీ కైంకర్యము ఆచంద్రార్కస్థాయిగాను గట్టించెను NI Podili, 13 (శ 1564)

తీర్థమహోత్సవము *tīrthamahōtsavamu* తిరునాళ్లు *The great festival of the deity* శ్రీమతు దావుసురత్రాణులు సర్వబలైవ మాదత్తంగారు చేజెల్ల చెన్నకేశవదేవరకిన్ని తిమ్మామ్మహోర్ఘులకున్ను దారవోశి యిచ్చిన ధర్మశాసనం వుదయగిరి రాజ్యంలోను మాకుం జెల్లె గ్రామము శ్రీ అష్టభోగ తేజస్వామ్యాలున్ను అనుభవించువాడు దేవుడ్క నగమున్ను దేవునికిని తీర్థమహోత్సవము సాగించేది NI Atmakur, 23 (శ 1606)

తీర్థస్వామి. *tirthaswāmi* పుణ్యక్షేత్రాధిపతియైన దేవత *The deity of the sacred place* ఓరుంగంటి దక్షిణాన అయ్యనవ్రోలి తీర్థస్వామి యైన శ్రీ మైలారదేవర HAS 19-74 (శ 1291)

తీర్థాలు *tīrthālu* దేవుని స్నానముకొఅకు తెచ్చెడు పవిత్రమైనజలము *Holy water for the daily bath of the deity* శ్రీ గోపీనాథ దేవర ప్రితిక్షేత్రాలు రంగభోగాలవారి జీతరావులు తిరుమజ్జనానకు తీర్థాలు తెచ్చెడి కావడివడుగునకు వ ౫ SII X, 422 (శ 1191)

తీర్థుడు *tīrthudu* (సం తీర్థః) మాధ్వగురుపరంపర సన్యాసుల నామాంతమున జేర్చు బిరుదము ఉపాధిభేదము *An honorary suffix added to the names of ascetics, saints especially of madhva brahmins, a religious teacher*

యన్మని భాషిత భాష్యం బాస్యంకిల తీర్థిక ప్రవరసంఘైః।
ఉన్మదవాది ద్విరదప్రతికుంభ మంకుశం భవతి॥
నేతుం సంధృతదండమండితకరోయః ప్రాదురాసీత్।
మునీంద్రావాతైస్సేవ్యపదారవిందయుగళానంద తీర్థో మునిః॥

EI VI, 25 (శ 1203)

తీర్పరి *tīrpari* తగవరి ధర్మజ్ఞుడు కార్యకర్త *A judge,* (1) గణపతిదేవమహారాజు సకలసేనాధిపతియైన శ్రీమన్మహాసామంత నామిరెడ్డి తీర్పరి గుద్రారమునకు వెలనాంటికి నధికారియైన గుడివాది మల్యెబోయుండు SII. V, 211 (శ 1158) (2) ఒడ్డాం రాజ్యాన తీర్పరి కేసమసెటి SII VI, 870 (శ 1321) (3) జంతాఅనాటివీటి అంగడినాయుని నగిసెటి కొడుకు తీర్పరి గంగిసెట్టి SII. VI, 878 (శ 1332)

తీఱువెట్టు. *tīṟuveṭṭu* పన్నుచెల్లించు *To pay the tax*

ఆతని తమ్ము ణ్డన్వయవియత్తల మిత్రు ణ్డనేపదికృట
ఖ్యాతయశోత్తిః పస్పు షఖ్ఖతి నాతై యద్భివేష్టిత
ఝ్మాతలనాథు తెల్ల నరిగావుల మాడ్కిన తీఱువెట్ట మాం
ధాత యయాతి వేఱు ద్రిగధర్మజుల ట్లతిప్రగల్భుం డై

SII IV, 737 (శ 1037)

తీశియిచ్చు *tiśiyiccu* వ్రాయించియిచ్చు తామ్రశాసనం తీశియిచ్చిన 'అనగా దానపట్టాపై వ్రాయించియిచ్చిన' యని అర్థము *To grant. (by engraving on a copper plate)* కంప్పిలి మాంగాణి స్వామ్యానకు చెల్లివచ్చే విరలాపురం శ్రోత్రియంమడి స్థావరంమడి సహా ధార వోయించ్చి తామ్రశాసనం తీశియిచ్చిన విరలాపురం గ్రామం వొకటిన్ని. SII IV, 280 (శ 1478)

తు

తు *tu* తూమునకు సంక్షిప్తాక్షరము *Abbreviation for a tūmu* జలక్షేత్రం పు ౧ తు ౫ ఇండ్లబంధ వెనక పు ౧ తు ౧౦ డమర చెరు వెనక పు ౧ తు ౫ గా పు ౪ ఇంతవట్టున్ను SII VI, 784 (శ 1352)

తుడిపించు *tudipimcu* నాశనముచేయు ఇచ్చట శాసనమువ్రాయించి యను నర్థము స్ఫురించుచున్నది *To wipeout, here it means to cause to engrave* ఆత్రేయగోత్రులైన శ్రీ మన్మహామండ్డలేశ్వర ఆరెవీటి రామరాజు జగ్గయదేవ మహారాజుల కొమారుండు రామరాజుం గారు। యేకామ్రనాంథనికి। అచ్యుతరాయలు పొలియూటు కట్టడశేశి సమర్పించిన। అట్లూరు పోలూరు గ్రామాలు రెండున్ను నడవంగాను సాళువనాయండు శిలాశాసనము తుడిపించ్చి తారగటకాని ఫలంశేశిన నిమిత్యం ఆగ్రామాలు సదాశివదేవమహారాయలున్ను రామరాజయ్య వారున్ను మాకు పాలించి నడపంగాను। SII IV, 815 (శ 1472)

తుమ్మమ్రాను *tummamrānu* తుమ్మచెట్టు "పొడుగాటి తెల్లంటి ముళ్ళుగల చెట్టు" (వృ ప కో) *Acacia arabica* అవుఱుగుణ్ణ నడిమి తుమ్మమ్రానును దీనికి పడుమట నరలోక భైరవుణ్డును నీటికత్తి పుట్టయు సీమా॥ - వీరచోడుని పిఠాపురశాసనము EI V, 10 (శ 1024)

తురక *turaka* తురకదేశపువాడు మహమ్మదీయుడు *A turk a mahammadan* బ్రంహ్మలు శుభవాసులు తురకవార్కి కుచ్చల ౧కి వంన్ను అర్ధసమశ్యాన. SII X, 748 (శ 1499)

తురగదానము *turagadānamu* గుఱ్ఱమును దాన మిచ్చుట ఉత్తమ దానములలో నొకటి అన్నం, దధి, మధు త్రాణం గోభూరుక్మాశ్వ హస్తినః। దానా న్యుత్తమ దానాని ఉత్తమ ద్రవ్యదానతః। *The gift of a horse, one of the best gifts - food curds, honey protection, cow, land, gold, horse and elephant - gifts of these are said to be the best (History of Dharmasastra Vol II. Part II P. 857)* భూదానం భూరిదానం రథ తురగ

సదాదాన మన్న ప్రదానం గోదానం గేహదానం వివిధవరపటీ దాన మం బుప్రదానం HAS, 13-50 (శ 1198)

తులము. *tulamu* ఒక ఉన్మానము ఒక రూపాయ యెత్తు, పలము నందు మూడవభాగము *A weight, equal to that of one rupee, ⅓ of a palamu* శ్రీమతు గంధ అశేషనగరమును ఇచ్చిన తధిగంధబండానను మధను వి ౨ గందానను తులాన పంబబుమడ నగరము HAS. 13-11

తులాపురుషమహాదానము. *tulāpurusamahādānamu* మహారాజులు చేయు మహాదానములలో నొకటి తనయెత్తు బంగారముతోగాని, వెండితోగాని తూగి, ఆసొమ్ము బ్రాహ్మణులకు చేయు దానము *A prince is weighed against gold or silver, which he then distributes among brahmin* శ్రీకృష్ణదేవమహారాయలు కృష్ణవేణ్యానదీతీరమందు అమరేశ్వరదేవుని సన్నిధిని తులాపురుషమహా దానం శేయ నవధరించి SII VI. 248 (శ 1437)

తులామానము. *tulāmāsamu* సూర్యుడు తులారాశియందు సంచరించు నెల॥ సౌరమాసము *The sola month in which the sun moves in Libra* స్వస్తి శకాబ్దంబులు ౘవునేణ్డు శ్రీమదనంత వమ్మర్మ దేవర ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరంబులు ౬౫ గల శ్రీహితులాకుక్ల కార్త్యకపున్నమయు గురువారమున SII X, 690 (శ 1061)

తూ

తూకినము. *tūkinamu* తూతకొమ్ము పిల్లగ్రోవి *A flageolet* ఈ భోగవరీఢ జనార్దన మహాసేనాపతులు భోగానకై గొలిచిడి శ్రీ తూకినమున్ను కంస్యదాళమున్ను వాయించిటి కంచిసుందరా SII. VI, 1052 (శ 1272)

తూము: *tūmu* ఒకానొక భూమానము *A measure of land*

క॥ మానుగ నిడువు పెడల్పున
గా నొక్కొక్క కోల కుంట కదియగ పుట్టెం
డేనూరు కుంటలరువది
యేనొక తూమెడు తదర్ధ మిరుసన బరగున్

కోనకంద్రవాడి సూరపోతరాజులు బెజవాడ మల్లేశ్వర శ్రీమహాదేవరకు అఖండదీపాలకు ద్రుబ్బుపొలమునందు రేంగులచేను పుట్యండు నిద్దుమును మోచపాటి దక్షిణాన నెనమందుమును కా బెరసి భూమి దీపానకు నిచిన ఖ ౦ న ౦౦॥ SII IV, 781 A (శ 1157)

తె

తెంకాయ: *temkāya* (క తెగినకాయ త తెంగాయ్) కొబ్బెర కాయ *Cocoanut* శ్రీ కూర్మనాథుని కుమారపున్నమ ఉత్సవము నకు ఆరగించెడు మడపడ్డు ౩౦ ఈ ఉపకరణద్రవ్యములు తెంకాయలు ౦౦౦ ఖండమునకుగా ఆచంద్రార్కము చెల్లుటకు విజయదేవవడిరాయల శిష్టు దేవురావుతులు పెడిడ యందుం శెట్టిన వరివండెడు పొలము రెండు పుట్లు SII V. 1236 (శ 1199)

తెంగలుతోపు: *temgalutōpu* (చూ తెంగుతోంట) *Cocoanut garden* చతుస్సీమములతోడ నుత్తరదక్షిణముల నెన్మిది దెంగలు తోపుగా శ్రీ భీమేశ్వరమహాదేవరకు మున్నూఱు మ్రాంకుల పెట్టిచ్చి సిల శాసనము వెట్టిరి SII IV, 1303

తెంగుతోంట. *temgutōmṭa* (త తెంగాయ్ కొబ్బరికాయ) కొబ్బరి తోట *Cocoanut garden* దేవర తెంగుతోంట దాను లిద్దఱు వీని నాచంద్రార్కస్థాయిగా నిచ్చితిమి SII X, 176 (శ 1098)

తెప్పదివ్యోత్సవము. *teppadivyōtsavamu* తెప్పోత్సవము *Floating festival of the deity* తిరుపతి వెంకటేశ్వరస్వామి కిచ్చిన దాన శాసనము ముక్కోటి తీర్థనాచ్చారి తెప్పదివ్యోత్సవేషు చ। శరవ్యర్థం చ సతత పుష్పదామార్పణాయ చ। EI XIX, 14 (శ 1585)

తెరువు *teruvu* బాట మార్గము *Way, road* నందిగామ తెరువు దక్షిణాన న ౧౪ అ ఉత్తరాన న ౫ రెండుతెరువుల నడాను చాగిరెడిచేత క్రయముగాని పెటినది SII X, 274 (శ 1152)

తెఱఇలియైనభూమి *teṟailiyainabhūmi* పన్ను పరిహరింపబడిన భూమి *Land exempted from tax* శ్రీమన్మహామణ్డలేశ్వర కోన పత్యరాజులకొడ్కు భీమరాజు ఈ యూరిపాడులోపుగా తెఱఇలియైయన భూమి యిచ్చిన నేలకణ్డువులు ముప్పదింగ్గా అంతరాయములోపైన సమస్తాయములు విడిచి సర్వకార పరిహారముగా ఆచంద్రార్కమునకు ధర్మువుగా నిచ్చిననేల

"క్రుందుటి గ్రామసమ్మంద్ధిక్షేత్రం త్ర్యంశత్ ఖణ్డికం
ప్రాదా త్తరకరీకృత్య సోయం భీమమహీపతిః।

SII IV, 1098 (శ 1075)

తెఱ *teṟe* (త తిఱై క తెఱ) పన్ను *Tax* అరియు దగు తెఱెయు సిద్ధాయంబు దణ్డు దనపరాధంబును సర్వబాద పరియారువు ఊరుదాయ నెని ఆ సా, వ వ 22-5

తెలికవేవురు *telikavēvuru* సహస్రశాఖాన్వయగోత్రులైన తెలిక కుటుంబములవారు (సం తైలికః) చాళుక్యరాజకుటుంబముల కిష్ట భృత్యులై ప్రశంసింపఁబడినవారు వీ రా కాలమునఁ బెక్కు దానశాసన ముల వ్రాయించి యుండిరి *An oilman, oil manufacturers of thousand branches Famous as trusted servants of the Eastern Chalukya Kings* సంతిమద్వంశభూపాలపాదపద్మోపజీవినః। భృత్యాః కృత్యవిధౌ నక్షాః శౌర్యాదిగుణశాలినః। తన్మధ్యేవరయా భక్త్యా శక్త్యా చ ప్రజ్ఞయా సదా। మదీయాన్వయ భూపాల చిత్తారాధన తత్పరాః। అయోధ్యాధీశ్వరేదాదౌ దక్షిణాశా జయైషిణా। యే సహైవ సమాయాతాః విజయాదిత్య భూభుజా। రాజవంశవశంసానాం రాజధాన్యా మహీభుజాం। పురో విజయవాటాయా యే వాస్తవ్య కుటుంబినః। యే చ వెలుమనాళ్లు ప్రత్తిపాలు, నరియ్యాళ్ళు, కుముడాళ్లు మట్టూళ్ళు. పోవణ్డు, గ్రావకులు, ఉణ్డూళ్ళు, అనుమగొణ్డలు, అడ్లనూళ్లు ఇత్యాదౌ కులసహస్రభేద ప్రసిద్ధాః తెలికకుల లబ్ధజన్మానః। EI VI, 35 (శ 1006)

తెలికికాంపులు. *telikikāmpulu* తెలికి కుల కాపులు తెలగాలు కావచ్చును *Probably the division of the fourth caste, called Telaga* గంగచూడామణి బంట్టయైన బండినిగామ తెలికి కాపులు కొణ్డియనూంక్కనలు దంత్తావోరమున తోపుమడిలోపుగా మూణ్డు పుట్ల భూమి SII V, 1076 (శ 1127)

తెలుకట్టు *telukaṭṭu* తొలికట్టు మొదలికట్టు, *An initial building or deposit* (1) భీమరాజ సాహసమల్లుండు శ్రీ నరసింహనాథునికి తిరుమాల నిత్యమున్ను చాతను భండారానను తెలుకట్టు గండమాడలు పం(డెండు పెటినందు SII VI, 898 (శ 1271) (2) శ్రీ నరసింహనాథుని భండారమందు పూండి కోమటియ్యంగారు తెలిక్కట్టు గండమాడలు ౨౨ పెటిపడశిన ద్రవ్యము SII VI, 833 (శ 1280) (3) కళింగపరీక్ష ధమ్మదానసాహసమల్లండు శ్రీ నరసింహనాథుని శ్రీ భండారమందు గండలు పం(డెండు మాడలు ౧౨ తెలికటుపెటి నిత్యమున్ను అడ్డెండు నెయి శ్రీ వరాహ దేవరసన్నిధిని అఖండదీపానకుం బోయను విలిచి పెటెను SII VI, 761 (శ 1282)

తెల్గావారు *telgāvāru* తెలగాలు తెలగావారు తెలుగుదేశమం దున్న చతుర్థకుల విశేషము *A certain division of fourth Caste* యీ చెవ్వకు అచ్చెర్ధచేశినాడు తిర్లులు అయిరా మశీదులో వందిని కోశినట్టు తెల్గావారు అయిరా కాశిలో గోహత్య చేశినట్లు SII X, 765 (శ 1600)

తెల్లం(బాలు: *tellambrālu* తెల్లగా దంచిన బియ్యము *Polished rice, rice pounded white,* శ్రీ భీమేశ్వరదేవరకు నివేద్యమునకు తెల్లం(బాలకుం కు ౦ నే మా ౧ నుంజుర్లు రెండును ఆచం(ద్రార్క్కము నడుచునట్లుగా SII IV, 1001 (శ 1072)

తెల్లదంగ్గు(బాలు *telladamggubrālu* తెల్లగా దంచిన బియ్యము *Rice well pounded and polished* సన్ధ్య ౧ టికి తెల్లదంగ్గుం (బాలుకు నది యి పప్పుకు ౧ ను నెయి మా ౧ ను శకట వ ౧ ను SII IV, 1021

తే

తేది *tēdi* తారీఖు *The date in a month according to English Calendar* స్వస్తి శ్రీ విజయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు ౧౬౨౫ అగునేటి దుందుభి నామసంవత్సర శ్రావణ శు ౧౩ బుధవారం ౧౮౦౨ సంవ్వత్సర ఆగోష్టునెల ౧౦ తేది NI Kandukur, 42 (శ 1725)

తేని. *tēni* దీని, దీనికి పూర్వరూపము *This* తేని కచ్చినవాన్టు EI XXVII, 42 (600 700 *A D*)

తేరువీధి. *tēruvīdhi* రథవీధి దేవుని రథము నూరేగింపునకై తిరుగు రచ్చ *The street Through which the car of the deity is taken round at the time of the festival* శ్రీ వీరనరసింహవమహారాయలు పృథివి సామ్రాజ్యం చేయుచుండంగాను శ్రీరంగరాజులుంగారు తిరుమంగయాళువార్లకు సమర్పించిన తోంట శ్రీ దేవరకు అమృతపడికు చెల్లివచ్చే గోరికిందను తిరువీధికి తూర్పుభాగన సున తేరువీధి అంకణాల విడుపుకు ఉత్తరము ధనురాకార మై వున్న పెద ఘటుకు దక్షిణమున్ను తూరుపున్ను యీ చతుస్సీమకున్ను లోనైన స్థళం ఘటు నరికి వాంగు పూడిపించ్చి చేయించ్చిన కవులుమర్యాద SII IV, 279 (శ 1483)

తై

తైలయెంత్రము: *tailayamtramu* నూనెదీయు యంత్రము గానుగ *Oil mill* శరణ ఢిచ్చెం దటాకమును ధరయుం శశ్వత్తైల యెంత్రంబు SII X, 151 (శ 1088)

తొ

తొంక (తోంక) (తుములు *tomka(tōmka)trumulu* తోక పుర్వులు, తోకలు గల క్రిమిజాతి ఇథమ్మలు దీని త్రిప్పినవారు గంగకటుత కవిల పొడిచినవారు అర్వదివేలెండ్లు తొంక(తుములు తొలువంగాన రకాన నుండంగలవారు NI Ongole, 139 (శ 1140)

తొంగ్గొడు *tomggodlu* (క తొంగల్) తొంగళ్లు కుచ్చులు *A bundle, a bunch (K)* శ్రీ మధుకేశ్వరదేవరగుడి శిఖరమునందు గంట్టగల ధ్వజములకు చిన్నఘంటలు మువ్వలు నెదిరిపుల నెజ్జ విలాసమున తొంగ్గొడ్లు నమిలిపురుల కుచ్చులతోం గూడిన రెణ్డు పడవలకుం SII. V, 1081 (శ 1054)

తొంటి. *tomṭi* పూర్వము *Formerly, of old*
వరగిన మల్లిదేవజనపాలుండు వొత్తిపి చోడవంశశేఖరుం డినవంశ
కత్త యనంగా గడు వాలి విరోధిరాజసంహరణుండు
దొంటి శాతల(క్రియం దగు పొత్తపిరాజధానిగా
ధర సకలంబు నేలె విదితంబగు బాహువరా(కమంబునను
SII VI, 628 (శ 1148)

తొంభనూటనల్వొది *tombhanūtanalvodi* తొమ్మిదివందలనలుబది *Nine hundred and forty* శ్రీమత్ మావ్వల గారుడణ్డు స్వ_ సకాబ్దంబు ల్దొంభనూటనల్వొది యగు నేణ్ఠి (జే)షమాసమ్మున కృష్ణపక్ష నవమీ ఆదిత్యవారం పడువాడల పాలెపు శాసనము (రాజరాజేం(ద పట్టాభిషేక సంచిక) (శ 940)

తొగ *toga* (త తొగై) జట్టు *Party* శ్రీ నరసింహ్యనాథుని సన్నిధియందు (ప్రతిదినమున్ను అఖండదీపము వెలుంగుటకు (ప్రతిమపూర్వకముగా పెట్టిన మోదాలు నిబంధకై తొగను మన్నబోయని కొడుకు (పోలబోయు వసమున మోదాలు ౨౫ SII IV, 1001. (శ 1249)

తొగటసనెవారు. *togaṭasanevāru* తొగటకులమువారు ఒకజాతి నేతకాం(డు (మా ని) *A kind of weavers caste* శ్రీవీర నారాయణదేవుని రంగభోగము ఆచం(ద్రార్కస్థాయిగాను చెల్లను

ధారాపూర్వకమై యిచ్చిన మేరలు పానెమందు తొగటసెవారు రెం౧౦ SII X. 528 (శ 1241)

తొడవు *todavu* భూషణము *Jewel, ornament* వెలసాంటికిం దొడవనంగా వెలసిన కుఱుంగడలు గలుగు వీరుండు దోర్బలమును బలిమియుం బాడియుంగలవాం డధికారపదవిగలవాండు మహిని। SII V, 162 (శ 1091)

తొఱ్ఱు *torru* పశువు గోగణము అదియుండు స్థలము లేక తొఱ్ఱ= కందరము, లేక తొఱె=విశ్రమస్థలము గ్రామనామాంతపదము *A Cowper or cave The suffix to place names* మహాదేవిచెఱ్ఱం బండుబాయి యిచ్చినది పెద్దచెఱ్వునక మ ౧ వెలివొలము శాడ్లపల్లి తెరువున ఖ ౧ వెలిదొఱ్ఱను ఊరిముందటి చెఱ్వునక మ౧ SII X, 334 (శ 1178)

తొల్లి *tolli* పూర్వము *Formerly, of old* శ్రీనరసింహనాథునికి సబనప్రధానులు, దారుప్రధాని పురుషోత్తిప్రధాని ఇచ్చిన శాసనము తొల్లి మా తాతలు పెద్ద సబ్బనప్రధానులు దారుప్రధానులు మాంకుప్రధానులు SII VI, 845 (శ 1195)

తో

తో *tō* తోడన్ తృతీయావిభక్తిప్రత్యయముయొక్క లుప్తశేషరూపము *With, along with The sign of the instrumental case* అణ్ణమూరి రట్టడికములతోం అష్టభోగ సర్వసంపదలతో శ్రీ భీమేశ్వరదేవరకు సర్వకనమ్మతిం ఉరి నిచ్చితిమి SII IV, 1186 (శ 1075)

తోంకప్రువ్వులు *tōmkapruvvulu* తోకపురుగులు *Tadpoles* దీని నెవ్వరు శేదన్న వారి నోర తోంకప్రువ్వులు NI Udayagiri, 48 (శ 1174)

తోంటగాదము *tōmṭagādamu* గాదము=గాధము మెట్ట, మెరకస్థానము తోటమెట్ట లేక దిబ్బ, తోటస్థలము *The highlevel ground of the garden or the garden plot* ఊరి దక్షిణపొలమునం దుప్పువలవెన్నన తోంటప్రమాంకుల సీమము దక్షణమున మేడిభూపంగు తోంటగాదము సీమము పడుమటి వలనవలయపాడి ప్రతియ సీమము ఉత్తరన దుద్దమగుంటయ సీమముగాం జతుస్సీమములతోడ SII IV, 1303

తోంటజీతము: *tōmṭajītamu* తోటకా పున్నందుకు నిచ్చు జీతము లేక కూలి *The wages or salary of a gardener* క్రాంజ నాగిసెట్టి వల్లభిసెట్టిని కాకాండి చెనమల్లికాజున దేవరకుం బెట్టిన పుష్పాల తోంట అందుల మామిండ్లు సహితమైన ఫలవృక్షాల లె హాయం తోంట జీతానకై పెటువారం। SII X, 534 (శ. 1246)

తోంటనూయి· *tōmṭanūyi* తోటబావి *A garden well* చోడదేవ చోడమహారాజును మలిదేవరాజును చిక్కరాజును దమ తల్లిదండ్రులకు ధమ్మ్మవుగా మోదసాలికట్టించి మడపల్లి గటించ్చి తోంటనూఇ గటించ్చి NI Kandukur, 22 (శ 1159).

తోంట(తోఁట)పట్టు *tōmtapaṭṭu* తోటభూమి *A garden land* (1) దీనికి చతుస్సీమములునుం దూర్పున దక్షిణమున అప్పయతోఁట పట్టును SII IV, 1016 (శ 1009) (2) స్వన్నమండలమున పుట్వండు భూమయు ఈందుల తన తోంటలో నన్నూలుపోంక్క చెట్లతోడి తోంటపట్టును ధారాపూర్వకము సేసి SII V, 1188 (శ 1172)

తోంటపరీక్ష. *tōmṭapariksa* తోటపై యధికారి *The superintendent of the garden* ఒడ్డవాది శ్రీరంగవర్ధనుం డైన మాంకాదిత్యదేవరాజులు శ్రీ నరసింహనాథుని భండారమందు గండమాడ లెనిమిది పెట్టి పుల్లువాడధార మొదలుగాం గ్గల సమస్త బృందావనమును తమ ధమ్మ్మవుగా విలిచికొని శ్రీనరసింహనాథునికి పెట్టిరి ఈ తోంట పరీక్షగా శ్రీ జీహరినంబ్యారుల కొడుకు పెద్దన నంబ్యారుల పెట్టిరి SII VI, 975 (శ 1210)

తోంటపఱ్ఱు. *tōmtaparru* తోటపట్టు తోటభూమి *Garden land* దేవ నాయకునికి తోంటపఱ్ఱునేల న ౧ SII IV, 1248. (శ 1034)

తోంటబంటు *tōmṭabamtu* తోటమాలి *Gardener* శ్రీమత్కురారామ చాళుక్యభీమేశ్వర శ్రీమన్మహాదేవరలకు అల్లాడభూపాలుని కుమారుండు వేమారెడ్డింగారి దేవులు జియ్య మల్లసానమ్మ ఫలవృక్షాల తోంట పట్టు ట ౪ కి క్రయముగొని ఆ తోంట జేశె తోంటబంట్టు జీతానకున్న SII V, 34 (శ 1356)

తోంటబసువు *tōmṭabasuvu* తోటవాఁడు తోటమాలి *Gardener* ఒడ్డాదిప్రధాని మల్లాపెగడ శింహ్యాద్రి అప్పరు సన్నిధిని దివ్యజల అవసరాన పూలవనమాల చాతను తోంటచేసి పూవులు దెచ్చి తోంట బసువుకు ఇక్కడనే పందుము సీను పెట్టితిమి। SII VI, 972 (శ 1305)

తోంటవాండు *tōmtavāmdu* తోటపనిచేయువాఁడు తోటమాలి *Gardener* దేవభోగమునకు తోంటవాండు ౧ NI Rapur 47 (శ. 1188)

తోంటసుంకము *tōmṭasumkamu* తోటభూమిపై విధింపఁబడు పన్ను *Tax or cess levied on garden land* శ్రీ మన్మహామండలేశ్వర కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజులకుం బుణ్యముగాను శ్రీమతు సర్వాధికారులైన సేమాని తంమయ ప్రెగడంగారి పంపునను ఆ కొడుకు పినవిచయ ప్రెగడంగారు త్రిపురాంతక శ్రీ మన్మహాదేవరకుం జల్లిపల్లిని వాఱువు పొంతోంట సుంకము ఇస్తిమి SII X, 530 (శ 1242)

తోంటోత్సవము· *tōmṭōtsavamu* వనమహోత్సవము ఉద్యానవన మధ్యస్థిత మంటపములో దేవుని దేవీసహితముగా కూర్చుండఁబెట్టి అభిషేక, అలంకరణ, నైవేద్య, నృత్తగీతములతోఁ జేయు ఉత్సవము *The garden festival of the deity, when the idol is placed in a seperately constructed pillared hall and all the festivities are celebrated* శాడితోంటోత్సవమువకు దాఖా -

పెదమున్నీటి సానియైన తాసాసాని ఉపేంద్రదేవని మహాదేవి యైన అయ్యాసాని శ్రీ భీమేశ్వర దేవరకు అంగరంగభోగ నివేద్యమునకుం బెట్టిన విశ్వనాథపట్నము SII IV, 1245 (శ 1186)

తోడచారి *tōdacāri* ఉపగాయకుడు *A fellow musician* తోడ చారికిం చెలుకభూమి ఖ ౧ గరువుభూమి ఖ ౧ SII V, 80

తోణ్టకొఱడి *tōnṭakoraḍi* తోటకోరడి తోటచుట్టును ఆవరణముగా వేసిన మట్టిగోడ *A bank or ridge, an earth fence (B)* ఇ తోణ్టపట్టునకు సీమముల తూర్పున వద్ద ప్రోలెసెట్టి తోణ్టగట్టుయ సీమము దక్షిణమున సోమాన్ద్దారి పెమ్మడి అణ్దరితోణ్ట గట్టుయసీమము పడుమట్ట అనన్తారామమున తుర్పునన తోణ్టకొఱడియయ సీమము ఉత్తరమున సప్తగోదావరియ సీమము SII IV, 1114

తోపుతిరునాళ్లు *tōputirunāllu* వనమహోత్సవము చూడుడు తోంటోత్సవము *The garden festival of the deity* శ్రీ మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీవీరవేంకటపతిరాయ దేవమహారాయలు అయ్యవారు పెనుగొండ పట్టణమందు వజ్రం హాస్య నారూఢులై పృథివి సాంమ్రాజ్యమునుచేయుచును ఉండంగాను వెంకట పిన్నయనాయనింగారు ప్రవనవిళకర గ్రామాన చెరువు కట్టిరి ఆగ్రామమున స్వామి తోపుతిరుణాళ్లమహోత్సవానికి స్వామి ప్రతిష్ఠకాలమందు సమర్పించినాము NI Udayagiri, 24 (శ 1508)

తోపుమడి *tōpumaḍi* తోటభూమి *Garden land* గంగచూడామణి బంటయైన బండినిగామ తెలికికాంపులు కొఱ్జియనూకనలు దంతా వారమున తోపుమడి లోపుగా మూణ్డుపుట్లభూమి SII V, 1076 (శ 1127)

తోమాల *tōmāla* ఆకులు పువ్వులు కూర్చి కట్టినదండ వనమాల *A string of flowers, a garland stitched with leaves and flowers* ఆ వేమిరెడింగారు క్రయంగొన్న చేను ఖ ౨ పుష్పజాతులు పెటి శ్రీభావదేవరకు త్రికాలము పువల తోమాలలు పెటి వారి జీతాన కిస్తిమి SII V, 7 (శ 1810)

తోయము. *tōyamu* దినుసు జాతి *Kind, species* కొండవీటి చదులువాడ శ్రీరాఘవేశ్వరులకు బృందావనము తోంటలోను కల నానా తోయాల ఫలవృక్షాలు సహితముగాను అరిణనాబాదు శాసనము (శ 1268)

తోయులు *tōyulu* పరివారజనము *Attendants* శ్రీ మన్మహామండలేశ్వర కాకతియ్య ప్రతాపరుద్రమహారాజులు రాజ్యము చేయుచుండంగాను తట్టిపల్లియ పురముకు తోయులకు అష్టాదశ ప్రజలును—జామేశ్వర దేవరకు HAS 19-82

తోరణము. *tōraṇamu* తోరణద్వారము *Portal* శ్రీ కుమారారామ శ్రీ భీమేశ్వర శ్రీమన్మహాదేవరకు చోడోజు కొమ్మనాను అతని తమ్ముండు ప్రోలున్ను తమ తల్లిదండ్రులకు పుణ్యముగాను క్రింది నిలువు ముందటి నందిన్ని ఘంటాను ఘంటకట్టి తోరణమున్ను తోరణకంభాలున్ను ఆచంద్రార్కంగాను సమర్పించిరి SII V, 38 (శ 1836)

తోలు *tōlu* ప్రసరించు *Swarm* ధర్మానకు విఘాతము సేసినాను వారి నోరు తోకగ్రుములు తోలును NI Kandukur, 84 (శ 1216)

తోళన్. *tōlan* తోడ తో, తృతీయావిభక్తి ప్రత్యయము *With, along with, the sign of ablative case* అరివరజమున్డు అన్వాన్దు దన్తియమ్మమాఘ్గు తోళన్ పొడుచి పడిరెన్ EI XXVII, 42 L. (600 - 700 *A D*)

త్యా

త్యాగిగద్య *tyāgigadya* త్యాగిరాజులు ముద్రించిన నాణెము *Coins issued by Tyagi chiefs* త్రికోటీశ్వర దేవరకు అఖండవర్తి దీపము ప్రమాన విడ్డవిడ్డకరమున నిత్యమానెండు నెయి బోయంగ్గలవాండు దీపమునకుం బెట్టిన త్యాగిగద్యలు SII IV, 920 (శ 1058)

త్యాగిమాడ *tyāgimāda* త్యాగిగద్యలు *Coins issued by Tyagi chiefs* శ్రీ మజ్జిహారి శ్రీ నరసింహదేవరకు మల్లిసెట్టి పెట్టిన అఖండవర్తి దీపమునకు నిత్య నరసింహమానిక మానండు నేతి కెక్కం తెకుటకు వీరు పెట్టిన త్యాగిమాడలు SII VI, 1166 (శ 1120)

త్ర

త్రయోదశి. *trayōdaśi* చాంద్రమానము పదమూడవ తిథి *The thirteenth lunar day* విజయసంవత్సరః ౨ కార్తీక శుక్లపక్షస్య త్రయోదశ్యాం పట్టికాదత్తా। (దామోదరవర్మ శాసనము) EI XVII, 18

త్రా

త్రాసునాయము. *trāsunāyamu* తూనికలపై విధించిన పన్నులవల్ల వచ్చు రాబడి *Income levied on weighment or levey of fee an each pair of scales used for weighment* శ్రీ మన్మహామండలేశ్వర కాకతియ్యరుద్రదేవ మహారాజులకు ధర్మార్థముగాను బచ్చునారెపెసెట్టి ఈపూరి అల్లాడనాంథునికి అముదువదికి త్రాసునాయము వల్లన ఇచ్చినది నెలకు గ ౧ SII X, 443 (శ 1200)

త్రి

త్రికరణశుద్ధి *trikaraṇaśuddhi* త్రికరణము లనగా మనస్సు వాక్కు, కర్మములు, వాని శుద్ధి స్వచ్ఛత *Purity or rightness of mind, speech, and body* తిథి పుణ్యకాలమందు త్రికరణశుద్ధిగాను ధారవోసి ఇస్తిమి NI Ongole, 69

త్రికాలఅవసరాలు *trikāla avasarālu* ప్రాతః, మధ్యాహ్న, సంధ్యా కాలములందు చేయబడు వివిధ పూజాపునస్కార నైవేద్యాది కార్యములు *The various services to be performed to the deity in the morning, noon, and the evening* ఇ సుంకము

ఎత్తి దేవరకు శ్రీ గంధమూను గుగ్గిలమూను విడెము పోంకలూను ఆకులూ విల్చి త్రికాల అవసరాలకూను నంబులు నడువువారు ఇంతవట్టు వ్రిత్తులూను మేరలూను SII X, 422 (శ 1191)

త్రికాలము: *trikālamu* మూడు వేళలు ప్రాతఃకాల మధ్యాహ్న సాయం కాలములు త్రిసంధ్యలు *The morning, noon, and the evening* గండిరాజు వహిండిపాటి శ్రీ చెన్నకేశవదేవరం ప్రతిష్ఠసేసి దేవరకు త్రికాలమును బూజించి SII X, 135 (శ 1077)

త్రికాలవిజ్ఞానము *trikālavijñānamu* పూర్వ వర్తమాన భవిష్య త్కాలములను గూర్చి విశేషజ్ఞానము *The knowledge in the three times - the past, present, and future* శ్లో॥ షాడ్గుణ్య ప్రవిభాగనిధి శృతురుపాయా యత్ర నిత్యక్రియస్సప్తాంగ స్థిరధీస్త్రిశక్తి నిరత స్త్రైకాల విజ్ఞానవిత్ SII IV, 1070

త్రికాలవేళలు *trikālavēlalu* ప్రాతఃకాలము, మధ్యాహ్నము, సాయంకాలము *Morning, noon, and evening* ఇ క్షేత్రంవల్లం గల అష్టభోగ తేజస్వామ్యమున్ దేవునికి త్రికాల వేళాను అవధరింపంజేశి ఆచంద్రార్కస్థాయిగా అనుభవించి బ్రదికిడి॥ NI Kandukur, 11

త్రికూటము *trikūṭamu* మూడు గర్భగృహములు గల దేవాలయము *three celled temple (P B)* (1) ప్రత్యతిష్టి పద్రేశం స్వాఖ్యయా మల్లికాజు౯నం। అన్నేశ్వరం పితున్నామ్నా మాతు రైతేశ్వరం పరం॥ ప్రసాద త్రితయమభాత్త్రికూట తుంగం। త్రేతాగ్ని ప్రతిమ మహో మహే శలింగం తె శా సం 2 శా 13 (2) శ్రీమద్వెక్కంటి పరవ రేశ్వరుండు మల్లిరెడ్డి తన కులము నిరువది యొక్క తలవారికి నిరువది యొక్క గుడ్లెత్తించి త్రికూటంబునుం దక్షిణ గుడ్లునుం దన కిహపరార్థంబుగా నెత్తిం తె శా సం 2 ఇ శా 3

త్రిగుణిపాలకలస *trigunipālakalasa* మూడవవంతు వచ్చునట్లుగా కాచినపాలు గల కలశము *Vessel containing milk boiled to one third of its quantity* ప్రతాప అజ్జున దేవరాజుల సహోదరి సిరియ్యమ్మ తనకు అభీష్టార్థసిధిగాను శ్రీ నరసింహ్వానాథునికి నిత్య మున్ను రాత్రి ధూప అవసరమందూను త్రిగుణిపాలకలసలు రెండు ఆరగింప్పను సమప్పిరించెను SII VI, 872 (శ 1321)

త్రిగుణిపాలు. *trigunipālu* ఇగురగాచిన పాలు పాలు మూడువంతు లలో నొక వంతునకు మరగించిన పాలు *Milk boiled to one third of its quantity* ప్రతాపాజున దేవరాజులు శ్రీ నరసింగనాథు నికి అమృతమణిహికి జంతరనాండు గెలిసివచ్చి పెటిన మోదాలు ౫౦ అనిరుతాపాలుకు ౫౦ కున్ను నడవు పెటి నిజోగులు ఎరూసేనాపతి అన్ని సేనాపతి కురుమాఇ సేనాపతిఇ ముగుర వసానను ఇ మోదాలకు నిజోగం పెటిది పెరువు నాలుగు పటువలున్ను ౪॥ త్రిగుణిపాలు ఖలుసలు ఆఱు ౬॥ SII VI, 966 (శ 1348)

త్రిపాటి. *tripāti* (సం త్రిపాఠి) వేదమున, సంహిత, పద, క్రమ మును బఠించువాడు *Person who is familiar with samhita, pada, and krama (A)* కులవర్ధనో కోన త్రిపాటి। తస్య శ్రీ కేశవాయ్యాదజని గుణనిధిః శ్రీ మహాదేవ సేనాధీశః। SII V, 1301

త్రిపాదపుఅడుగులగడ. *tripādapuadugulagada* మూడు పాద ముల పొడుగుగల గడ *A pole three feet in length (used for measurement of land)* కొండ మరుసయ్యావారు మాకు అమరానకు పాలించ నవధరించిన చుండిశీమలోని చెనుపల్లె దక్షిణపు పొలంలోను పులివాంగుచేపు చేను బీడు పెలిచేను త్రిపాద పడగల గడను ౧౦౦౦౦ గుంటల క్షేత్రం శీరనది మా కేటికూడలి పుణ్యనదిలోను సంగమేశ్వరుని అమృతపల్లకు సమప్పింఛాంస్తిమి NI Kandukur, 11

త్రిపురాంతకతూము *tripurāmtakatūmu* త్రిపురాంతక గ్రామ ప్రాంతముల వాడుకలో నున్న ఆ గ్రామునామ కొలమానతూము *The measure of tumu in vague in the villages about Tripuramtakam and named after the village* శ్రీ త్రిపురాంతక దేవ దివ్య శ్రీ పాదపద్మారాధకులైన శ్రీమతు శాంతి పూవ౯ శివదేశి కులు కట్టించిన గణపసముద్రము వెనకను దీపమున్కు త్రిపురాంతక దేవరని విద్యానకు ఇచ్చిన మఱుతులు త్రిపురాంతక తూమున నిత్యము బియ్యము జీగిరము నడచేది SII X, 400 (శ 1185)

త్రిప్పు *trippu* అడ్డుపెట్టు *Obstuct* యీ ధమ౯ము ఆచంద్రా క౯ముగాను పుత్రపౌత్రికము దీనికి యెవరు త్రిప్పినాను NI Ongole, 87 (శ 1219) విషువుస్సంక్రాంతి నిమిత్తంబున ధర్మువు గాను గుడిని గట్టినాము విత్తి త్రిప్పినవారు గంగకఱుత వేయిఆవులల పొడ్చినవారు NI Ongole, 81

త్రిభాగి *tribhāgi* మూడు భాగములు పొందినవాడు *Person who gets three shares* శ్రీమతు పానుగోటి రేవిరడ్డి తమ తండ్రి శేతిరడ్డికి ధమ౯ అర౯ము కాంగను వడ్డమని మహాజనాలకు పెట్టిన వ్రిత్తులు దేవన ఆయ్య౯ యెల్లన ఆయ్య౯ త్రిభాగి SII X, 279 (శ 1158)

త్రిభువనాంకుశ (వరాహ)మాన్య *tribhuvanāmkusa (varaha) mānya* త్రిభువనాంకుశు డను పేరు పూర్వ చాళుక్యుల బిరుదు నామము ఆ కాలమున కొలతల కుపయోగించెడు మానకా పేరు గల్గి యుండెను *A māna named after tribhuvanāmkusa a title of the Eastern Chalukya* (1) నిత్యపడి త్రిభువనాంకుశమునం బోయంగల నేమా ౧ SII IV, 1010 (శ 977) (2) త్రిభువ నాంకుశ నే మా ౧ SII IV, 1011 (శ 990)

త్రిభోగము *tribhōgamu* మూడు భోగములుగ విభజ్యము మొదటి భోగము ప్రభువునకు, రెండవది దేవునకు మూడవది అగ్రహారమునకు వినియోగము *The endowment divided into three bhogas or triple enjoyments-one by the king, one by the temple, and one by the agrahara* శ్రీ భీమేశ్వర పరమభట్టారక మహా స్థానాధిపతులు శ్రీ మద్వశిష్టుల వడ్డితులు భీమేశ్వర పెండోంట త్రిభోగాము ఉదగయన నిమిత్తమున శ్రీ భీమేశ్వర మహాదేవరకు నిత్యపడి విశేషనార్థ౯ముగా నిస్తితి అడుపాండు యి సధమ్మ౯పు విశేషనములు శ్రీ భీమేశ్వర మహాదేవరకు చాపమున నడ్పుదురు SII IV, 1236 (శ 1045)

త్రివాచకము: *trivācakamu* మూడు తడవులు మాట నుచ్చరిండుట *Three fold utterance* ముక్కాలుగాక నిలిచిన ఫలం మా పేరిటిన అగ్రహారంలో నిత్యవాసం సేసుకుండే యిరువైనలుగురు యథాంశాలుగా పంచుకొనేటట్టు నిర్ణయం శేశి త్రివాచకంగా సమర్పించాస్తిమి SII V, 874 (శ 1542)

త్రివేదిభట్ట *trivēdibhatta* బ్రాహ్మణ బిరుదనామము మూడు వేదము లనగా ఋగ్వేదము, సామవేదము, యజుర్వేదములు వానిలో ప్రవీణుడు *A suffix to the Brahmin names denoting proficiency in the three Vedas* దోనయత్రివేది। జన్నియత్రివేది। దత్తత్రివేదిభట్ట। దోనియిత్రివేదిభట్ట। EI V, 10 (శ 1024)

త్రిశూలము. *triśūlamu* శివుని యాయుధములలో నొకటి *A three pointed pike or spear, a trident, one of the arms of Siva* దాక్షారామ భీమేశలింగానకు గౌరీశంకర వీరయ్యంగారు సమర్పించిన దిచండ్రేశ్వరదేవరాను త్రిశూలమున్ను డాకాను కంచ్చువశ్కెరమున్ను SII IV, 1346

త్రిసంధిఉపహారము *trisamdhiupahāramu* ప్రాతః, మధ్యాహ్న సాయంకాల మనెడు మూడు సంధ్యాకాలమందు దేవునికిచ్చు నైవేద్యము *The food offering to the deity during the three periods of the day viz, morning, noon, and evening* మహాదేవి చల్ల గంగాపరమేశ్వర్కి త్రిసంధి ఉపహారం బియ్యం నిత్య మాచెల్లపాటి మానెడు రామనాథదేవరకు త్రిసంధి ఉపహారం బియ్యం పెనలు తక్వెండు నెఇ అరసోలెడు కూరలకుం SII X, 505 (శ 1285)

త్రిసజ్యఅవసరము. *trisajyaavasaramu* మూడవ సంధ్యాకాలము అవసరము *The service in the third period of the day in the night* జంత్తనాంటి సంగమరాజు తనకు అభీష్టార్థసిధిగాను శ్రీ నరసింహ్యనాథు నిత్యముగా త్రిసజ్యవసరమందు ఆరగింపను పలుత్రిగుణి పలుముండు కలశలు సమర్పించెను ఇ పాలకై మోదాలు నుబు ౧౦౦ "ప్రాదాత్ శ్రీణారపూర్ణార్ణ నభినవకలశాన్ రాత్రి ధూపావసానే శ్రీరామార్తం శంగమేశః" SII VI, 724 (శ 1321)

త్రిసరిముత్యాలచేఱు *trisarimutyālaceru* మూడు సూత్రములతో నల్లిన ముత్యాలదండ *A garland with three strings of pearls* కొమిదేవి అమంగారు తమకూంతుఋ సీతామహాదేవికి పుణ్యముగాను పెట్టిన త్రిసంముత్యాల చేఋ ఒకటి (లసత్ సమ్యన్నర్ణ వకుళ ప్రసూనశోభితాం మాలాం। త్రిసూత్రగ్రథితాం మౌక్తికాంచ భృశో జ్వలాం) SII VI, 983 (శ 1264)

త్రై

త్రైశతాగ్రిజన్మసమితి *traisatāgrijanmasamiti* పెదమున్నీటి సంఘము మున్నీటి కులములో భేదము బలిజకులభేదము *A variety of fourth caste* ఇరువుట్టిభూమి రవీందుతారకముగ నిచ్చెం త్రైశతాగ్ర జన్మసమితి యనుమతంబున SII X, 138 (శ 1078)

త్రో

త్రోచు *trōcu* తోసివేయు వృధాపుచ్చు *To turn out, reglect* ఈ ధర్మ్మము త్రోచినవాండు బ్రహ్మహత్య గోహత్యలు మొదలైన పాతకాలం బోవువాండు SII X, 563 (శ 1312)

త్రోపుఘంట *trāpughamta* ఘంటాభేదము గుడిలో వ్రేలాడదీసిన గంట *A hanging bell to rock* దూలంగన కుమారామ భీమేశ్వరునకు త్రోపుఘంటయుం గంచ్చున దీవగంభమును సమర్పించి గోవులం దనర నిచ్చి। పట్టుచీరయుం బశ్వెంబు భక్తి నొనగె SII V, 32 (1275)

త్రోవ. *trōva* మార్గము *Path or way* సరిహద్దులు ఉత్తరమున త్రోవ ఆడి SII X, 69 (శ 1084)

ద

ద · *da* దమ్మము ద్రమ్మమునకు హ్రస్వరూపము *Abbreviation for Dramma, damma, (Coin)* చూడుడు దమ్మము, ద్రమ్మము మాకు అన్నిరాజ్యాలను గలవార్కి ఆ యా స్తానాల చెల్లి జీతానను ౧ కి ద ౨ న్ను పెండ్లి రెంణంకాలు మేళానను నొక పాలున్ను ఇ ధర్మవు పనులకును ఆచంద్రార్కస్థాయిగాను ఇస్తిమి SII IV, 773

దండనాయకుడు: *daṃdanāyakudu* సేనాపతి లేక శిక్షాధికారి *A commander, judge or magistrate* (1) (చూ గ్రామేయకుడు) (తూర్పుచాళుక్యులు రెండవ విష్ణువర్ధనుడు) EI XXXI, 12 (2) రాజనారాయణ విష్ణుదేవరకు శ్రీమతు త్రిభువన మల్లదేవ చక్రవర్త్తిర్య మహాప్రధాన సంధివిగ్రహి దణ్డనాయక కామనయ్య పెట్టిన అఖణ్డవర్త్తి దివియలు రెణ్డు SII. V, 63 (శ 1019)

దండపాట · *daṃdapāṭa* పరిపాలనా రాష్ట్ర విభాగము *An administrative division* శ్రీ వీరముకుంద దేవు మహారాజులుంగారు గౌడ సాధించి కటకశింహ్యసనాశీనులై విజయశుభరాజ్యము చేయుచు నుండి రాజమహేంద్రవరపు దండపాలు ౨౦ స్థలాల బలిజ పెక్కంద్రు మొదలైన నానాపాటకాల ప్రజలకున్ను పెండ్లి కుంభాలు పాను సుంకాన

లున్న శ్రీ పురుషోత్తమందుల శ్రీజగన్నాథుని సన్నిధిని మానితిమి SII X, 739 (శ 1458)

దండములు. *damdamulu* నమస్కారము *Bowing, respectable salutation* పోలిచెలఁ చన్నరాయని దివ్య శ్రీపాదపద్మ లకు దామెర చన్నప్పనాయనింగారు అనంతములైన దండములు సమర్పించి యిచ్చిన ధర్మశాసనం। NI Kanigiri, 15 (శ 1501)

దండాదండి *damdādamdi* భుజమునకు భుజముపట్టి యుద్ధము చేయుట *Shoulder to shoulder* రాజనరేంద్రుని కలిదిండి శాసన ములో యుద్ధవర్ణన ముష్టాముష్టి క్వచిద్ద్రుష్టమ్ కేశాకేశ్య భవత్ క్షణం। దండాదండి క్వచిత్ప్రోక్తమ్ కుంతాకుంతి నిరంతరమ్। EI XXIX, 8

దండాదినాథుడు. *damdādināthudu* దండనాయకుడు సేనాపతి *A commander* కాకతి భేతభూపాల కులక్రమాగతం తదీయ రాజ్యభర నిరూపిత మహామాత్యపదవీ విరాజమాన శ్రీకాకతి బేతరసన సచివం వైజదండాధినాథః EI IX, 35

దండాధికారి *damdādhikāri* శిక్షను విధించువాడు *A police officer or magistrate* శ్రీమతు దక్షిణ దండాధికారులైన శ్రీకరణ మహానాదసేనాపతులు త్రికలింగమండల మహాద్దండాధిక సేనాధ్యక్ష నరేతి మహానాథః। SII V, 1284

దండాధిపుడు *damdādhipudu* సేనానాయకుఁడు *The commander* శ్రీ వెలనాంటి గొంకృవసుధాధీశస్య దణ్డాధిపః। పణ్డ స్తస్య సుతా పతివ్రతరతా మల్లాఖ్య హ్రీద్వల్లభిః॥ SII V, 116 (శ 1049)

దండాసి. *damdāsi* గంజాము విశాఖపట్టణము జిల్లాలోని యొక చతుర్థకుల భేదము *Name of a fourth caste in Ganjam and Visakhapatnam districts* శ్రీ మధుకేశ్వరదేవరకు అమ్మాణ్డికొడుక్క కవహర దణ్డాసి పెయ్యన పెట్టిన అఖణ్డదీవ మొక్కట్టి మాడ ౫ SII 1066 (శ 1064)

దండు *damdu* (సం దండః క దండు) సేన *Army* బిరుదనం జన్నయా తెలుగు బిజ్జన మనుమండు మల్లిదేవం డచ్చరువగుచున్న పొత్తపియ చెన్నగు వీడుగ వాలి పాకనాం డిరువదియొక్కవేయింజన నేలుచు బల్లవుదండు గెల్చి తక్కరి వర కుంభ మౌక్తిక లతాతతిం బూచె నిజాసిపుత్రికను SII IV, 628 (శ 1146)

దండుగు *damdugu* అధికారి అపరాధివలన అపరాధమునకు విధించిన జరిమానా *An import, fine* మహామండలేశ్వర బేత రాజులు శ్రీ సబ్బెన రచ్చిసెట్టి కళనయ్య నీరినేలయుం బడి మణుతురు వెలితేనునుం దర ల ష్టాక గాన్కకు సర్వఁబాధ పరిహారము దండుగువెలి HAS, 13-6 (శ 1001)

దండుత్రోవ *damdutrōva* దండు నడచెడు త్రోవ దండుబాట ఘంటాపథము (శ ర) *A kings highway through which the army passes* అందుకు నైరుత్యం చుట్టుగాను పడుమరగాను ఆకుతేటి కనుమమేర। దండుత్రోవ తెల్లరాళు గురుతు। EI XIV, 25 (శ 1470).

దండుమాన్యము *damdumānyamu* సైనికదళమును నెలకొల్పి దాని వ్రయమును భరించుటకు ప్రభువు సామంతున కిచ్చెడు మాన్యము *Land granted by the ruler to a feudatory for the maintainance of an infantry or army of soldiers* శ్రీ అవురంగ పాదుశాహెబులవారు పృథివి సామ్రాజ్యం చేయుచుండంగాను బొలవరం స్థళకరణం గోవరాజు ప్రసన్నయ ప్రోలుకంటి స్థలకరణం కృష్ణయకు భూదాన ధర్మ శిలాశాసనం। నేను బొల్లవరాన కాశీవిశ్వ నాథుని ప్రతిష్ఠసేసి దేవాలయం కూపప్రతిష్ఠనాడు మాకు చెల్లిపచ్చే బొలవరం గ్రామాన దండుమాన్యం నడ్మంటి కొలపాటి రేగడ మీకు ధారబోశి యిస్తిమి SII X, 773 (శ 1619)

దండూయము *damdūyamu* దండాయము దండుగు *An import or fine levied* చెఱ్వువెనక వరిపొలము శ్రీదేవరకు ఖ ౧ న ౧౦ కేశవరకు ఖ ౧ న ౧౦ దండూయముతో తనున్గానిత్యలుకు అమృతపడ్డకు నిచ్చిరి NI Darsi, 40 (శ 1066)

దంతము· *damtamu* దంతము *Ivory* ఉభయనానాదేశిని నిచ్చిన ఆయాలు దంతము (నందు) కోడె బాదిక SII VII, 734 A D (1228)

దంతముపాల్య: *damtamupālya* దంతముతో చేయబడిన పళ్లెము *An ivory plate* ఆ ఈతమనాయకుడును పోతినాయకుడును పురుషోత్తమదేవజియ్యంగారికి అద్రిష్టముగా ఈ కొల్పు కొల్చికొని వరు పెటిన దంతముపాల్య SII V, 1219

దంతి *damti* ఏనుగ ఎనిమిదవసంఖ్య (అష్టగజములు) *Number eight* శాకాబ్దె భుజ దంత్తి భేందు గణితే SII X, 147 (శ 1082)

దక్షిణహస్తము *daksinahastamu* కుడిచేయి *Right hand Gift is given by pouring water in the right hand* నాగరుమం గారు యిచ్చిన ధర్మశాసనము దేవప్పంగారు త్రవ్వించిన చెరుఉ సహితంగాను మీకు ఆచంద్రార్కస్థాయిగాను సర్వమాన్యంగా దేవర దక్షిణ హస్తమందు ధారవోశి సమర్పించం స్తిమి SII IV, 997

దక్షిణాయనశంక్రాంతి (సంక్రాంతి) *daksināyanaśamkrāmti* కర్కాటక సంక్రాంతి *The day on which the sun enters the sign of cancer in the Zodaic* శ్రీమన్మహామణ్డలేశ్వర కోన ముమ్మడి భీమరాజులు శ్రీ సకవర్షంబులు ౹శాహి దక్షిణాయన శంక్రాంతినాంటి ॥ SII X, 69 (శ 1084)

దక్షిణోత్తరములు· *daksinōttaramulu* దక్షిణ, ఉత్తర దిక్కులు, *The South and the North* కొమ్మిసెట్టి తమ తల్లిదండ్రులు దనకును ధర్ముర్థముగా ఘంటశాల యయ్న చోడవాండ్యపురమున శ్రీ జలధీశ్వర మహాదేవర దక్షిణోత్తరములం బెట్టిన యఖండదీపములు రెండు SII X, 115 (శ 1066)

దట్టుడు. *dattudu* దఱుడు *A hero, a brave man* వైరులను మెట్టి ధరిత్రి యెల్ల నిరమిత్రము సేయంగం బూనెం జేమ్మిఁ జతో దట్టుడు గొంకభూపతికిం దామనపుత్రుండు సచ్చరిత్రమెయిని SII X. 111 (శ 1064)

దడియ *dadiya* (క దడె) ధడెము ధాన్యాదుల కొలుచు కొల పాత్రము, పదిశేర్లు లేక నాల్గవవంతు మణుగు కొలది *A bushel or vessel for measuring grain, a measure of grain being usually a quarter of a maund (B)* కాల్వపల్లి నారాయణవు కొలిపించ్చి వకటి దడియ మూరను చినబాబరెడ్డి అడుగు SII X 758 (శ 1580)

దణ్డు *dandu* (క దణ్డు) దండువు అపరాధమునకు చెల్లించు జుల్మానా *An impost or fine levied as a punishment* ఊరి స్వామున్ ఇచ్చిన స్తితి రెండువాడల పట్టనావురకు అరియు దగు తెఱియ సిద్ధాయంబు దణ్డ దపవరాధంబును అం సా వ వసం 22-5

దత్తపట్టా *dattapattā* దానపట్ట *Gift deed* మహారాయ మహానుభావ శ్రీ వీరభద్రరాయంకర సమస్త ౨౩ అంకగ్రాహి కుంబ శుక్ల ౧౫గు కొండవీటి రేకాకొల్లి నారాయణపండతులకు దత్తపట్టా పట్టనిర్ణయ NI GP, 21

దత్తము. *dattamu* దానము *Endowment* కలింగ్గామున మధుకేశ్వర పెటిన దత్తము: SII V. 1078 (శ 1204)

దత్తి *datti* దానము దత్తమునకు ప్రాచీనరూపము దత్తి *Gift, the older form of dattamu* (1) పనూఋవిరిపటిఱి నూశెన్మణ్డు కును ఇచిన దత్తి SII X, 29 (2) శ్రీమత్ భికిరాజు నిల్పిన దత్తి SII X, 594 (3) త్రిపురారిదేవని దత్తి SII X, 422 (శ 1191)

దత్తించు *dattimcu* దానముచేయు *To endow, to gift* శ్రీమన్ మహాప్రధాని పామంతజనమున దీని దత్తించె శ్రీమల్లినాథ దేవరకు ఇచ్చి ప్రతిష్ఠ పాలించబడిన పనులు NI Ongole, 68 (శ 1176)

దధ్యంన్న అవసరము *dadhyamnnaavasaramu* దధ్యోదనఅవ సరము మిరియములు మున్నగువానితో పొగిచి పెరుగుతో కలిపిన యోగిరము *Boiled rice mixed with curds and spiced with the powder of black-pepper etc* శ్రీ నాథరాజ రామరాజ కొమారుండు సినరాయెంగారు శాడిపరతను అరామేశ్వరదేవునికి దధ్యంన్న అవసరానకు కాదారంభం పెలిపాలం కోలపాటిచేను ఖ ళ అతురాలాను కోలపాటి నాలుగుపుట్లు పెలిచేను ధారవోశియిస్తిమి SII IV, 801 (శ 1458)

దధ్యన్నము. *dadhyannamu* పెరుగుతోగూడిన యన్నము *Food mixed with curd* శ్రీమతు అమరేశ్వరలింగానకు దినవై అవుభలయ్య వారి కార్యకర్తలైవ పెనుగొండ మజ్జవాడ శిమలోను వావిలిపాటి దేవళరాజు వాగయ దండంవెంటి యిచ్చిన సాసనం దేవునికి దధ్యన్నానకు పరిమి గ్రా మ క క్షేత్రము రెండు కుచ్చెళు ఇస్తిమి SII V. 232

దప్తధారు *daptadhāru* (ప దఫదార్), చిన్న పదాతిదళముపై అధికారి *The head of a small troop of footsoldiers* అరబతనటసాహేబులవారు సౌరాష్ట్రి దేశంబులకు మాతృస్థానంబైన ఘనగిరి రాజ్య శింహాసనం మొదలైన అయిదు పరగణాల ప్రభుత్వం సేయుచుండంగాను వారి మునషీద ప్తధారులైన వెంకటరెడ్డినాయడు SII VII, 558 (శ 1856)

దమ్మ. *damma* నాలుగు కాసుల నాణెము (సూ సి) *A coin of the value of four Kāsus* ఉల్లి, పసుపు గుగ్గిలం, మెంతి, జీలకఱ ఆవాలు, కొత్తగోనేలనలగ, అల్లం నిమ్మపండ్లు, చెంకాయలు వీనికి గోనె ౧కి దమ్మమున్ను బెల్లము, దూది, నెయ్యి, శొంఠి, ఉక్కుటు లులు, ఆముదం, సంగడి, ఇప్పపూవు, ఇనుము వీనికి గోనె 1కి దమ్మ ములు రెండున్ను మామిడికాంౘ్ర గోనె ౧కి దమ్మాలు మూండు. పంచదార, పోంకలు, నూలు, తమలపాకులు వీనికి గోనె 1కి దమ్మాలు నాలుగు పిప్పలి, మిరియాలు, గంధము, కరాంబువు, జాజికాయ, జాజిపత్రి, సీసము, తగరము, రాగి వీని గోనె 1కి దమ్మాలు ఆరు EI VI, 22 (శ 1442)

దమ్మబడివీసాము *dammabadivīsāmu* ప్రతి ద్రమ్మవిలువ కొక వీసాము *A Visa for sale price of each a dramma* ఆ కూరలకు దంమ్మఁవడిని ఆదిగంగాపరమేశ్వరికి త్రిసంధి ఉపహారం బియ్యమును తండుకూరలకు దంమ్మబడి వీసాము SII X, 505 (శ 1285)

దమ్మువు. *dammuvu* ధర్మువు, ధర్మము, దానము *Gift* వణ్డరంగు పరమమహేశ్వరుణ్డు ఆదిత్యభడారనికి ఇచ్చిన భూమి యెనుబోది వుడ్ల అడ్లపట్టునేల దమ్మపురంబున దమ్మువులు వీరి రక్షిచ్చినవారికి అస్వమేధం బున పలంబు EI XIX, (శ 770)

దయసేయు. *dayasēyu* దానముచేయు *To gift or grant* స్వస్తి శ్రీ దుగిరాజు మగన్డు కొండివిల్లు రచ్చయిటికి ఇచ్చినది పన్డులు అల్లపట్టు నేను ఱెఱియరాజు దయసేసిరి NI Kandukur, 67

దర· *dara* (ప దర్) స్వయముగా *In person* ఆ కాడికొండ్ల సముతువారున్ను ఆ పరిమివారున్ను దర హాజురుకు వచ్చి మాల్మాచేశిరి SII X. 759 (శ 1555)

దరసక: *darasaka* ద్వారశాఖ ద్వారబంధపు నిడువుకమ్మి *The stone beam over the door way* శ్రీమతు భోగాలదేవి ద్రమ్మిదేవని మనుమడు భ్రమ్మిదేవ చోళ మహారాజులు మ్రోపురి భైరవుని మంధపము శ్రీ వకిలి దరసకులు ప్రదిష్ట సేఇంచెను SII X, 498 (శ 1281)

దరి *dari* ఒడ్డు గట్టు *Bank* బృందావనము చేసినారికి కనకుటిక తూర్పుర్రన పొలాన తుంగభద్ర్దరి చింతలపూడి తెరువు పడుమటను కేసరి పాటి చేను ఖ ౩ SII. VI, 120 (శ 1197).

దరివేసు: *darivēsu* (ప దర్వేష్ హిం దరవేశ్) బిచ్చగాడు *Beggar* మసనద ఏలి కుతుపనముల్క ఒదయులుంగారు దీనాంధకృపణపంగులు మొదలైన తిరిపెలకు దరివేసులకును కొండపల్లికి దక్షిణాన పెయ్యాల

గలువకను కిదర శాజాగడ లంగర సాగించి యి లంగర ధర్మణ సత్రా నకు యిచ్చి వూళ్లు SII X, 743 (శ 1452)

దరిశనము *darisanamu* రాజాదుల దర్శనార్థము యిచ్చు కానుక (చూ వి) దరిసెనము, దర్శెనము *Fee levied for visiting the king or officers* మయిదేవ వెంకంగారి కొడుకు రుద్రదేవనిం గారు ఎల్లనాంటికిని ఉపతిశి వంగము ప్రతిమాడలు కానిక దరిశనము మంనింస్తిమి SII X, 499 (శ 1488)

దరోబస్తు *darōbastu* యావత్తు *All without exception, completely (B)* యీ చెర్వుల అల్గులుగ్నున్నూ తూములుకున్నూ వషాకాలంలో అంజీలు అకుతోసిన తర్వాత మంన్ను పోశే లాగును అంజీలతో పాటు అంజీవని చేశేలాగూను నిండ్లు చెర్వులప్పుడు అపాయం వొచ్చే స్తలాల్కుం కనిపెట్టి పనిముఖం చేయిస్తూన్ను గ్రామస్తులు ముదాంవెట్టి మాదిగలు వగైరాలతో కూడా చెర్వులు కాపాడే లాగ్నును గ్రామాదుల మామూలు వరవడి ప్రకారం దరోబస్తు మాగాణికి విస్తరించి వల్లు పోనివ్వకుండా నీళ్ళు కట్టించే లాగునన్ను కట్టళ్ళు సేస్తిమి NI Kandukur, 48 (శ 1578)

దర్భాక్షత హిరణ్యోదక దానధారాపూర్వకము *darbhākṣāta hiraṇyōdaka dānadhārāpūrvakamu* దర్భలతోను, అక్షతలతోను, బంగారు దక్షిణతోను కూడి ఉదకధారాపూర్వకముగ నిచ్చిన దానము *A gift made with libation of water accompanied with Kusa Grass, wet, unbroken rice, and payment of money pre eminently of gold* (1) అనవేమరెడ్డిగారు యజనాది షట్కర్మనిరతులున్ను, ఆగమ శైవశాస్త్ర ధర్మ కర్మ పారగులున్ను అయిన దుగ్గిరాలరామలింగం మూలస్థానసోమలింగంగారికి దత్తం చేసిన సర్వాగ్రహార ధర్మశాసనక్రమ మెట్లన్నను కృష్ణాగర్భంలోను గిరిపిరేశ్వర రామేశ్వర సోమేశ్వరను పూజలు చేస్తూన్న కొండపల్లి దండపాటకు గ్రాగ్యాగమందు స్వనామగ్రామం వేమవరం ఒనవళంకారార్పణంగా దర్భాక్షత హిరణ్యోదక దానధారాపూర్వకగాను ధారవోసి యిస్తిమి రెడ్డి సంచిక అనుబంధము పుటలు 15 16 (2) ఇతి వెమ మహీపతిః కరోద్యత్కుశహేమాక్షతతోయపూర్వకం విధధేత మహాగ్రహారదానం ద్విజసంఘోత్కట శిష్టవల్లభాయ మంచాళ్ళ శాసనము రెడ్డి సంచిక అనుబంధము పుటలు–8 8

దళవాయి *dalavāyi* (దళము+వాయి) సేనానాయకుడు సుంకరికి సహాయుడైన ఉద్యోగి *A commander, an assistant to the collector of taxes or fees, a chieftain (B)* శ్రీకాకుళపు తెలుంగువల్లభుని దివ్యశ్రీ పాదపద్మములకు రాయసం కొండ్డ మరుసయ్యంగారి కార్యకర్త అయిన శింగరుసుంగారి కుమారుండు దళవాయి నాగరుసుంగారు అనంతములైన దండములు సమప్పించి యిచ్చిన ధంర్మ శాసనము SII IV, 997

దళవృత్తి *dalavrtti* దండుమాన్యము *A military fief.* సామి సెట్టి చెఱ్వు దేవరకర్ధణమును మహాజనమున కర్ధణమును పానుగంటి దళవృత్తి ఘడవట్లు ౪౦ HAS 13–16

దవనపర్వము. *davanaparvamu* (క దవనదపూణ్ణిమె) ఈ పర్వదినమున శ్రీశైలమల్లికార్జునదేవుని విగ్రహములపై దవనపత్రములుంచి ప్రజలు పూజింతురు "*On this day the people place the fragrant leaves of Davana plant on the images of the God Mallikharjuna of Srisaila*" (EI Vol V, P 31) శ్రీమతు మండలేశ్వర ఇంమడి బసవశంకర జగదగోపాల అల్లాడ పెంమయ దేవ మహారాజులు స్వస్తి సిద్ధార్థి సంవత్సర చైత్ర శు ౧౫ మం॥ నాంటి దవనపర్వ నిమిత్తమున శ్రీ త్రిపురాంతక శ్రీ మహాదేవర అఖండ దీపాన కిచ్చిన మోదాలు ౨౫ SII IX, 362 (శ 1181)

దవనపున్నమ *davanapunnama* (క దవనదపూణ్ణిమె) = దవన పూర్ణిమ చైత్ర శుద్ధపౌర్ణమినాడు దేవుని విగ్రహములపై దవన పత్రములతో పూజించుట ఆచారము *On the full moon day of chaitra the fragrant leaves of Davana plant are placed on the images of God* శ్రీ భీమేశ్వర శ్రీ మహాదేవర దవనపున్నమనాంటి డోలోత్సవము నాంటి అవిబలి అచ్చనలకు ఒడ్డాది అజ్జునదేవరాజు దేవి అక్కాసాన్కి నోముగా అజ్జునదేవండు ధారాపూర్వకము చేసి ఆచంద్రార్కముగ శెట్టిన మదువాడను యూరు ఒకొ్కండు SII IV, 1373 (శ 1197)

దవనవనము *davanavanamu* (సం దమనః = సువాసనము గల మూలికా విశేషము) దవనము పెంపఁబడిన తోట *A garden of Kundi plant, Artemisia Indica* శ్రీ కులోత్తుంగ చోడ గొంకరాజుల పెట్టిన కనకవలయ ౧ ణ్టి గద్య ౧౦౦ వీర వఙ్డ్రైజు పేరం శెట్టించిన కనకవలయ ౧ ణ్టి గద్మ ౧౦౦ లోహఅద్దము వహిణ్డివల్య వహిణ్డికోడగమును గాంగేయరాయ మణ్డపమునుం గొట్టార మణ్డపము గట్టించ్చి దవనవనమును దటాకము SII IV, 1442 (శ 1064)

దవలిమపూర్ణము *davalimapūrnamu* దవనపున్నము చూ దవన పున్నమ

క౦ నరధినిధిభేంద్దు నకవ
త్సరసంఖ్యలం గా ర్తికమున దవలిమపూన్నణ
స్థిరగురుదినమునం గొమ్మన
యురుతరదీపంబు శివున కొప్పంగ నిశ్చెను
SII X, 182 (శ 1094)

దశబందము *dasabamdamu* పంటపై పదియవవంతు పన్ను విధించి యిచ్చిన మాన్యము *An inam of copyhold taxed at 1/10 of the produce (B)* (1) కళింగబహారామాధి మహాసేనాపతి శ్రీ నరసింహనాథునికి దశబంధాల చలవు నంబ్యళ్లకు మాడ ౧ ధువవ్వరులకు కూడు జీతము దశబందానకుం గా మాడలు ౮ SII VI, 903 (శ 1300) (2) ప్రమోదూత సంవత్సరాన సాని చరువు మూడు కావుల తెగిపోయి వుండ్దె గనుక ఆ చెర్వు కింద సాగిన మడి నాల్గు ఫలాలలో మీరు చెర్వు గట్టించిన అరళ్యం పాలుదనవందం నడవంగలవారం అటుపిమ్మట ఆ చెరువు కింద గుత్త సాగిన మడికి వచ్చిన రొఖ ధాన్యములలో నగరికి మూడుపాళ్ళు మీదనవందం కావులకు వకపాలు ఈ ప్రకారం కవులు ఇచ్చివారం SII X, 769 (శ 1618)

దశభాగి *daśabhāgi* పది భాగములు పొందినవాడు *Person who gets ten shares* కాకతి గణపతిదేవుని ఇడుపులపాటి గ్రామాగ్రహారశాసనము కేతనాయ్యఁ దశభాగి। SII. X, 248 (శ 1131)

దశమిసేవలు *daśamisēvalu* ప్రతి మాసమునందును దశమిదినమున దేవుని కొనర్చు ఆరాధనము *The worship of the deity on the tenth day of the two halves of the lunar month* వినికొండ సీమలోని యీపూరను అల్లాడనాథుని దశమి శావలకు కుచ్చల క్షేత్రము SII X, 747, (శ 1496)

దశవాహనాలు *daśavāhanālu* పది వాహనములు హంస, సింహ, గరుడ, శేష, ఆంజనేయ, సూర్య చంద్రులు, రథ, అశ్వ, గజ, పుష్పక వాహనము లను పదివాహనములు *Swan, lion, kite, serpent, anjaneya (the monkey god), the sun and moon, car, horse, elephant, chariot - ten vehicles used for the procession of the deity* శ్రీమన్మహామండలేశ్వర సిద్దిరాజు అవుభళ రాజుంగారి పుత్రులైన తిమ్మరాజయ్యదేవ మహారాజులుంగారు మంగళ గిరి శ్రీ నృసింహ్వల దిగువతిరుపతిస్థలమందును యజ్ఞం దిరుమల రాజయ్యదేవ మహారాజులుంగారికి పుణ్యముగాను సేయించిన శేవలు కోనేరు దేవళాము మండపప్రాకారాలు గోపురాలు పంచ్చభేర విగ్ర హాలు దివ్యాభరణాలు తేరులు మొదలైన దశ వాహనాలు చేయిం స్తిమి SII IV, 709 (శ 1480)

దసపరాధము *dasaparādhamu* (త అబరాతం) పది యపరాధ ములు దశపరాధిప దను ఉద్యోగి శాసనములందు పేర్కొనబడినాడు అపరాధ మనగా దండయోగ్యమైన కార్యము అట్టి కార్యముపై విధించు దండువు *A fine or forfeiture levied on ten kinds of guilts* ఊరి స్వాముళ్ ఇచ్చిన స్తితి రెడ్డువాడల పట్ట నావురక్కు అరయుడగు తెజెయు సిద్దాయంబు దణ్ణు దసపరాధంబును సర్వఁబాధ పరియారువు ఊరుదాయసేఽ ఇచ్చి (అహదనకర శాసనము)

దసఱాడ్లు *dasarā'lu* దాసరులు దేవాలయ పరిచారకులు *The temple servants* శ్రీ కొమార వ ంటిర దేవుమహాపాత్రులు రాజ నారాయణ దేవరు కొలిచిన జీతవర్తనలకు దసఱాడ్లు జన్నకి న ౧౦ SII X, 740

దసవందంకాపులు *dasavamdamkāpulu* దశబంధము ఈ మా న్యము నమభవించు వ్యవసాయదారులు చెఱువు త్రవ్వుట మొదలగు ప్రజాకార్యముల నొనర్చుటకు పదియవ పాలు పన్ను పరిహారముతో నిచ్చిన భూమిని సేద్యము చేయువారు *Cultivators of land granted at a deduction of 1/10 of revenue for construction of tanks etc, or completion of any public work etc see dasa_bamdhamu* (చూ దశబంధము)

దస్తుగహా: *dastugahā* (వ దస్త్‌గహా హిం దస్త్) సామర్థ్యము అధికారము *Power ability (F)* కనుబేఱాడికొండ్ల తా॥ క్యదతు వనికోఙతువ హ్నోవఙారతు పళహంమ్మతు దస్తుగహా సైదు అబ్బుల్లాంగారి మొకాసా పుండ్డంగాను SII X, 759 (శ 1585).

దస్తువందకులు *dastuvamdakulu* దసవందకులు- దసవందకాపులు (చూ దసవందంకాపులు) *See Dasavamdamkāpulu* యీ సంవత్సరాన మీరు చెర్వు కట్టించ్చిన తర్వాతను రెండ్డుఫలాలు పరిఫలాలు దసవందం కట్టించినవార్కి పాలు నగరికి పాలు యీ చొప్పున రెండ్డు ఫలాలు గడ పంగలారు అ తర్వాతను పాగే ఫలంలోను యల్ల పట్కీడి నగరికి మూడు పాళ్ళు కటించ్చిన దస్తువందకుల్కు పాలు SII X, 771 (శ 1614)

దస్తూరి *dastūri* వ్రాత లిఖితము *Composition* మాగులూరి వీరభద్రుడు జేశెను। గర్భఁగృహ అంతరాళం దస్తూరి శ్రీశైలం గర్భ మంద్దు త్రికోటీశ్వరస్వామికి పాదపద్మారాధకుడైన బత్తుడు SII IV 919 (శ 1672)

దహనుడు *dahanudu* అగ్ని మూడవ సంఖ్యకు సాంకేతికము *A symbolic expression for number three* శకాధిపాబ్దే దహనాద్రి ఖేంద్దు మితే తిథౌ కార్తికపూర్ణిమాయాం SII IV, 1120 (శ 1078)

దా

దాటు *dātu* ఉల్లంఘించు *Transgress* యీ పుణ్యం యెవ్వరు దాటి నడచినా గాడిదె కడుపునందు బుట్టునట్టివారు పరమందు నరకం అనుభవించేవారు NI Darsi 71

దానపత్రము *dānapatramu* దానము చేసినట్లు వ్రాసి యిచ్చిన పట్టము *Gift deed* యీ శిలాశాసనం చెక్కించడం మాత్రమే కాకుండ్దా వీండ్లకు మేము తాంబ్రశాసనం దానపత్రంగ్గా వ్రాసి యిస్తిమి NI Kandukur, 48 (శ 1578)

దానపత్రిక *dānapatrika* దానము చేసినట్లు వ్రాసి యిచ్చిన పట్టము *A gift deed* విరిండ్లకు ముంద్దరగతి గన్పించవలెను విండ్లకు మాన్యాస్వామ్యాలున్ను కాణయాచి స్వాస్త్యం యిప్పించవలెను అని విన్నపం జేసిరి గాన అంద్కు కసుబాలోనుం తూర్పుఁపోలానంను కైలి గొతఁందు వెలిపొలమున్ను నల్లగట్ట క్రింద కైవిలునా తుము వరి విత్తనాల మడిన్ని దాన పత్రిక వ్రాయించి యిప్పించి NI Kandukur (శ 1606)

దాముదవులత్తు *dāmudavulattu* (ప దామ్‌దౌలత్ హిం దాం దౌలత్) వాని యదృష్టము ప్రభుత్వము *His good fortune, rule sovereignty* సైదు మహమ్మదు సాహెబు దాముదవులత్తు హయిజతు (త్రెయ్య)బు సైదు మీరా సైదల్లిహా SII X, 759 (శ 1585)

దాయజగదలమాడ *dāyajagadalamāda* మాడవిశేషము *A kind of coin* శ్రీ భీమేశ్వర మహాదేవరపల్లి యఋఅ పరమేశ్వరికి అర్ధఁజామునకు నిత్యపడిరెణ్డు గద్యలు చందనము ఆచంద్రార్కఁము నడచునట్టుగా దేవభండారమున బెట్టిన దాయజగదలమాడలేను లెక్క దాయజగదల SII VI, 1093

దాయపువారు *dāyapuvāru* దాయాదులు *Kinsmen* శ్రీమన్మహా మండలేశ్వర కొలని మణ్డలిక కేశవ దేవరాజుల బంట్లు దాయపువారును వారి అందుల మనవితి కాఋన్ను SII. V, 176 (శ.1119)

దాయము *dāyamu* దానము *Gift* ఊరి స్వామున్ ఇచ్చినస్థితి రేణ్డువాడల పట్టనావురకు అరియు డగు తెలెయు సిద్దాయంబు దణ్డుద సపరాధంబును సర్వ్వబాధపరియారువు ఊరు దాయ సెసి ఇచ్చి (అహదనకర శాసనము)
అం సా వ వ నం సంచిక

దారశాఖలు *dāraśākhalu* దారము+శాఖలు దారము (సం ద్వారమ్ ప్రా దారం) ద్వారము శాఖ=ప్రక్క స్తంభము ద్వారము యొక్క ప్రక్కస్తంభము *The side post of a door (B)*

దారి. *dāri* విధము పద్ధతి *Manner, mode* పెలుగోటి వెంకటపతి నాయనింగారు ఆకుపల్లె చెరువు వేయించిన ధర్మశాసనం యి గ్రామాన చెరువుమేరలు పూర్వాన యేదారిగాను గడిచినవో ఆమేర ధాన్యం చెరువు పని మోఖంశాయం గట్టడ వేయించ్చినారు NI Repur (3) (శ 1560)

దారి: *dāri* త్రోవ, మార్గము *Way* ఈ పూరి అల్లాడనాథుని భోగము వారి కిచ్చిన చేను బొగ్గరము పొలమునాను దారి పడుమటను SII X, 462. (శ 1211)

దావుసురత్రాణులు *dāvusuratrānulu* ప్రభువు శ్రీ మతు దావుసురత్రాణులు సర్వబలైవ మారదత్తంగారు చేజెల్ల చెన్నకేశవ దేవరికిన్ని దారవోశియిచ్చిన ధర్మశాసనం NI Atmakur 23 (శ 1609)

దాసత్వము *dāsatvamu* (సం దాస్యమ్) కొలువు, సేవ *Worship* మేడకకొమరి ముప్పిరడి తమకూంతు శ్రీగోపాళదేవరకు దాసత్వముగ నిచ్చె ఆ బిడ్డకు రెండు మొదవుల నిచ్చె అరతిపళ్యము వట మల్ల శాశ్వతముగ SII X, 588 (undated)

దాసరి: *dāsari* (బ దాసరులు) పనివాండ్రు (తోటమాలి) *Male servants (gardener)* శ్రీవాసుదేవ జీయ్యనంగారు - శ్రీ కూమ్మనాథున్కి దినప్రతిన్ని పుష్పమాల సమప్పింపను ఈసేతు గుండాన పుష్పవాడికకుముత్తుముక్షేత్రము ఇతోంట్లకుదాసరులు మువ్వురకుంగా జీతముకూడు విడ్యాలు అప్పాలకుంగా వడియలాన బంద్ల లోపలను జిక్షేత్రముప్పందుము ఇంతవట్టనకుంగా శ్రీ బండరము నంద్దు కాలోచితమూల్యము పెట్టి పుష్పవాటిక సమప్పించిరి SII V, 1151 (శ 1227)

దాసి: *dāsi* పరిచారకుడు *A servant.* పాతిరడ సురవరడి బ్రమ్మనయు దమ తల్లి దండ్రికి దమ్మంగా నంగమేశ్వర మహాదేవరకు దాసులు మువ్వరనిచ్చిరి NI. Nellore, 103 (శ 1140)

దాసి. *dāsi* బ్రాహ్మణ నామాంతముల ప్రయుక్తమైన పదము సేవకుడు, భక్తుడు అను నర్థము తోచును పండితారాధ్య చరిత్రములో కాశిదాసి అను ప్రయోగ మున్నది *A suffix to the names of Brahmins* శ్రీ భానుదేవ క్షితుః। బ్రాహ్మణ నామాని లిఖ్యంతేః కాశ్యపగోత్రే శ్రీకృష్ణదాసి తిరువెంగళదాసి నామానౌ॥ SII V, 1233

దాసినిబంధము. *dāsinibamdhamu* దేవాలయ పరిచర్య నిమిత్తమిచ్చిన వృత్తి, ఉపాధి *Endowment for the temple service* హారితగోత్రమున సేనాపతి దాసి నిబంధ్ధము ఇప్పిలిపొలము ఇలుపట్టు ఇయన భార్య్యసేకాన్యపగోత్రము చామలా అప్పన కలోచితమూల్యము పెట్టి క్రయము గొనియెను SII V, 1232

దాసు. *dāsu* భక్తుడు *A devotee* వెలిగొండ శ్రీతిరువెంగళ్నాతన్కి మీ దాసులు రావూరి రాగావరెడింగారును వెలిగోటి రంగ్గారాయిని కుమారుండు తిమానాయునింగారున్ను అనంతమైన దండ్డములు సమప్పించి యిచ్చిన ధమ్మశాసనము NI Kanigiri 5 (శ 1450)

దాసుడు. *dāsudu* (బ దాసులు) భక్తుడు *Devotee* వెలిగొండ శ్రీతిరువెంగ్గళ్నాతన్కి మీ దాసులు రావూరి రాగావరెడింగారును వెలిగోటి రంగ్గానాయిని కుమారుండు తిమానాయునింగారున్ను అనంతమైన దండ్డముకు సమప్పించి యిచ్చిన ధమ్మశాసనము NI Kanigiri 5 (శ 1450)

దాసూరిపట్టు *dāsūripaṭṭu* దాసూరి గ్రామమునకు జెందిన పట్టు *Silk manufactured probably in the village Dasur* ఉభయ నానాదేశిని నిచ్చిన ఆయాలు దాసూరి పట్టు (అందు) కోడె బాదిక SII VII, 734 (AD 1228)

ది

ది: *di* దినమునకు సాంకేతికాక్షరము *A letter of abbreviation for 'day'* అస్యశాసనస్యాజ్ఞా విష్ణుకుండ్యధిరాజ్యానో దత్తా సం ౧౭ వా వ ౭ ది ౭ శ్రీ (రెండవ మాధవవర్మ ఈపూరు శాసనము) EI XVII 21

దిక్కులు. *dikkulu,* దెస (దశదిక్కులు) సంఖ్య పది *The ten directions A symbolic word for numeral ten.* శకాబ్దము విభాద్రి దిగ్మితమున వెలయ SII X, 138 (శ 1078)

దిగ్విజయయాత్ర *digvijayayātra* దిక్కులనున్న రాజుల గెల్చుటకు జేయు యుద్ధయాత్ర *The military campaign to conquer the kings of the eight corners* శ్రీ వీరప్రతాప శ్రీ కృష్ణదేవమహారాయలు విజయనగరాననుండ్డి పూర్వ్వదిగ్విజయయాత్రకు విచ్చేసి పుదయగిరిదుర్గ్గం సాధించ్చి SII V, 248 (శ 1437)

దినప్రతి. *dinaprati* ప్రతి దినము *Every day, daily* (1) శ్రీ కూమ్మనాథున్కి దినప్రతిన్ని పుష్పమాల సమప్పింప్పను ఈ స్వేతు గుండాన ఆక్షేయాకోణమందు పుష్పవాడికకు ముత్తుము క్షేత్రము SII V, 1151 (శ 1227)

దినముదినము: *dinamudinamu* ప్రతి దినము *Every day* బహారి కోనరిసెట్టికొడుకు చంగప్ప తమతండ్రి కోనేరిసెట్టికిన్ని తమతల్లికిని పుణ్యంగాను కొరటూరి పుట్టానాథునికిన్ని పార్వతి అమ్మవారలకు నిత్యనైవేద్యానకు దినముదినము మూండు పళ్లు బియ్యము NI Nellore 36

దినేశ్వరతిథి . *dinēsvaratithi* సప్తమి సప్తమికి సూర్యుఁడధిపతి *The seventh lunar day, to astrological lord of which is the sun* శాకాబ్దే శర నేత్ర మిత్రగణితే శ్రేష్ఠేచ మాసే సితే పక్షే దేవదినే దినేశ్వరతిథౌ శ్రీ ఎజ్జినామా SII IV, 1183 (శ 1225)

దిరిశనము *dirisanamu* దర్శనము కానుక *An offering made in homage to a superior or deity* కాకతి రుద్రమదేవి శాసనము—శ్రీ గోపినాథదేవర వ్రిత్తి శెలుకాంపులు ఎవ్వరు దున్నినాను పంగతప్పు పంగసుంకము పన్నుకానికె దిరిశెనము ఏ మేరలవారూనూ ఏమిం గొనకేదు SII X, 422 (శ 1191)

దివసపడి *divasapadi* ప్రతి దినమునకు ఏర్పాటు చేయబడిన నైవేద్యము *The daily allowance of food offering* దివసపడి దగుం ప్రల కుంచాలు ౩ పప్పు మ ౧ నేపులు ౧ SII IV 1014 (శ 960)

దివాణంవారు *divānamvāru* ప్రభుత్వమువారు పరిపాలకులు రాజు కొలువుకూటమువారు *Government, persons belonging to the Government (B)* మృత్తిజానగర శీమలో అగ్రహార చామలఁమూండి దివాణంవారు SII X, 754 (శ 1524)

దివాణము *Divānamu* (త దివాన్ హిం దీవాన్) న్యాయస్థానము ప్రభుత్వము *A court, usually government* శ్రీ మహమందు ఖుల్లి పాదుశాహ వృథివిరాజు కాయంగాను మృత్తిజానగరము శీమలో అగ్రహార చామలఁపూండి దివాణంవారు SII X, 754 (శ 1524)

దివానిబంధము· *divānibhamdhamu* దివియనిబంధము *Endowment for the maintenance or up keep of the light* మంగిపూండి ముమడినాయండు శ్రీ నరసింహ్యనాథునికి నిత్యమున్ను కొలువను కొలుపులు తిరువాజామ అవసరమందును దివానిబంధం ౧ SII VI, 1090 (శ 1310)

దివారాత్రిళ్లు *divārātrillu* పగలు రాత్రి *Day and night, the whole day* ఈ దీపము దివారాత్రిళ్ళు పెరుమాళ్ళ సంనిధి వెలుగం గలదు SII V, 1165 (శ 1882)

దివియకాపు · *diviyakāpu* దివియ వెలిగించుటకు నేయి సమకూర్చి యిచ్చుటకు నియమింపఁబడిన శూద్రుడు *Person who is intended to supply ghee for lighting the lamp* గొట్యదొన భీమేశ్వర మహాదేవరకు అఖణ్డ దీపములు రెంటికి నిచ్చిన ఎడ్లు ౧౦౦ వీనిం కేకొని భీమేశ్వర మహాదేవర ౧ దివియకాంపులైన కేతబోయిఋను నల్లబోయుం డ్రును రెణ్డఖణ్డదీపములకు నిత్య అడ్డెండు బోయంగ్గల వారు॥ SII VI 162 (శ 1070)

దివ్యఎత్తుబ్రహ్మడు . *divyaettubrahmadu* దీపారాధన చేయు బ్రాహ్మణుఁడు *Brahmin who lights the lamp and looks after its upkeep* సర్వఁలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధన మహారాజులు. సకల మంత్ర నినాంటి రాజనాయణ పురమునరాజనారాయన విన్నగటు వారి గుడి పల్లి పీరమున విజయంచ్చేసఉడ్డి నిబన్ద సేసినపడి దివ్య ఎత్తు బ్రాహ్మనికి మూడదిన ౧ పాలకుంచ్చలు ౩ SII V, 66

దివ్యకోల *divyakōla* దివియకోఁ దివ్వెకోల (దివియ + కోల) (సం కాష్ఠదీపిక) దివ్వటి *Torch*

(1) పీరనరసింహ దేవరాజుల మహాదేవి గంగా మహాదేవి శ్రీనరసింహనాథునికి సమర్పించిన చరకులు వెండి దివ్యకోలలు రెండు ఈ దివ్యకోలల నేతికి భండారానం బెట్టిన మల్లమాడలు పదేను 'సర్వస్యా దీపదండద్వయ మకృతకృతవిజనం స్వర్ణఁదండం' SII, VI, 933 (శ 1271)

(2) ధూపరాశే చ కూర్మఁస్య దివ్యకోలధరౌ ద్విజౌ SII V, 1190 (శ 1274)

దివ్యకోలనిబంధము *divyakōlanibamdhamu* (చూడుడు దివ్యకోల) దివ్వటీని బట్టుకొనుటకై చేయబడిన జీవిత ఏర్పాటు *The grant of fixed property or allowance for carrying the torch* శ్రీ తమ్మనజీయ్యన శ్రీ నరసింహనాథునికి నిత్యమున్ను ఉభయ దీపాలాన్ను పడిఅమాను ఒక వెంజామరము రాత్రింటి ధువ అవసరమందు ఒక దివ్యకోల నిబందమున్ను సమర్పిఁంచెను SII VI, 768 (శ 1818)

దివ్యక్షేత్రము *divyaksetramu* దేవతా సంబంధమైన పవిత్ర స్థలము యాత్రా స్థలము *A holy place, a place of pilgrimage* క్షీరారామేశ్వర శ్రీ మహాదేవరకు సూరాసాని అరవిన్దనాయుండు అఖండ దీపానకుం బెట్టిన మోదాలు ౫౦। ఇ దివ్యక్షేత్రము ౫౦న ౧౦ నేను వీనిం కేకొని అన్నెబోయండు నిత్యనందిమానిక మానెండేసి నెయి నడపంగలవాండు SII V, 159 (శ 1199)

దివ్యచిత్తము *divyacittamu* పవిత్ర భావము *A solemn mind* తమ్ములూరి వంకియరద్దోడి య్యెత్తిచ్చిన గుడి దేవభోగమునకు దివ్య చిత్తమ్మున నిచ్చిన భూమి NI Podili, 22 (పదియవశతాబ్దము)

దివ్యటీండు . *divyatimdu* దివ్వటిని బట్టుకొనువాడు *A torch-bearer (who performes the ceremony of bearing the torch before the deity)* శ్రీ కొమారరాంబిర దేవ మహాపాత్రులు బెజవాడ రాజనారాయణదేవర నగరు కొలిచిన నానా భావకులకున్ను జీవవత్తఁ నల కిచ్చిన ధర్మఁశాననము నంకువాండు దివ్యటీండు జన ౨కి న ౧౦ SII, X, 740.

దివ్యతిథులు : *divyatithulu* దివ్యతిథులు, పవిత్రమైనతిథులు *Sacred days* అరండ చతురద౯ దీపావళి తిధి శ్రీజయంతి దివ్యతిథులు SII X, 560 (శ 12)

దివ్యతిరుపతులు . *divyatirupatulu* వైష్ణవ పుణ్యక్షేత్రములగు నూట యెనిమిది తిరుపతులు *One hundered and eight sacred places of Vaishnavaite worship* తిరుమంగ్గయాళ్వారుఁ అవధరించ్చి కోవిల తిరుమల పెరుమాంగోవిల మొదలైన దివ్యతిరుపతులనుండ్డి కయిం

కర్యార్థమై వేంచ్చేశి స్వయంపాక నియమమైన చాతిన చాతానికి శ్రీ వైష్ణవులకు శ్రీ రామానుజ కూటంగాను ఆరగింప్పం జేశేటట్టు గాను SII IV, 280 (శ 1478)

దివ్యదార • *divyadāra* క్షీరాభిషేకము *Anointing the deity with milk* మల్లికామ ఇచ్చినది జేఘంట రాచవారి ఇది ధూపఘంట యేకసంకులు దివ్యదారకును గోవులుం౧ NI Kanigiri, 24 (శ 1190)

దివ్యధార • *divyadhāra* దివియ+ధార తైలస్నానము *The oil bath of the idol (Here is a gift of an oil mill for the supply of oil for the oil bath or anointment of the idol)* గంగేశ్వరదేవనికి దివ్యధారకు ౧ గానుగు అనపోతినాఇండు ఇచ్చెను NI Darsi, 33 (శ 1292)

దివ్యనక్షత్రము • *divyanaksatramu* జన్మ నక్షత్రము *The birthstar* శ్రీ లక్ష్మీపిరాటి దివ్యనక్షత్ర మైన ఉత్తరాఫాల్గుణ నక్షత్రమునందు మా ఘణము వేంచ్చేశి ఆస్థానము కొలువ నవధరించ్చి ఆరగించ్చుటకు ఉత్సవము SII VI, 1167 (శ 1142)

దివ్యనిబంధము *divyanibamdhamu* దివియనిబంధము *Endowment for the upkeep of the light* శ్రీ నృసింహ భారతి శ్రీపాదాలు సర్వ్వదేవచింగు పాండ్యవల్లను మాడలు ౧౨ కూ పురుష సూక్త నిబంధనము దివ్య నిబంధమున్ను క్రయముగొని వారికిం బుణ్య ముగాను సర్వ్వదేవి పెద్దికిన్ని ఈ అప్పరపండ్యకున్ను ఇచ్చిరి SII. VI, 858 (శ 1284)

దివ్యపున్నమ *divyapunnama* శ్రావణపున్నమ *The full moon day in the lunar month of Sravana* శ్రావణ పున్నమయు రవి వారమునాండు కళింగ పరీక్ష శ్రీ వరహ దేవరకును పెరుమాండి దివ్యపున్నమ దివ్య నిబంధ ౧ SII VI, 775. (శ 1286)

దివ్యపొలము *divyapolamu* దేవుని దీపారాధన కగు వ్యయమును సమకూర్చుటకు నిచ్చినభూమి *Land granted for the maintenance of the light before the deity* వీరపనాయకుండు నీఇందు శేఖరనాయకుండును దుత్తిక వాసుకి రవి సోమేశ్వర శ్రీ మహాదేవరకు అఖండ దీపము ఆ చంద్రార్క్క స్థాఇగా శెటిరి దివ్యపొలము SII X, 364 (శ 1181)

దివ్యలమైగాపుకొండికాఱులు • *divyalamaigāpukondikārulu* దేవాలయములోని దివ్వెటీలను దీపములను, శుభ్రపఱచుచు, జాగ్రత్త పరచెడి సేవకులు *The temple servants who look to the up keep etc, of the torches and lights in the temple* శ్రీ విశ్వనాథభోగాన ప్రసాద మన్ననలు దివ్యలమైగాపుకొండికాఱులు గాయ్యర్ ౧ SII V, 1214 (శ 1231).

దివ్యవిమానము : *divyavimānamu* పవిత్రమైన గర్భగుడి *The sacred sanctum* అమునా స్థావి శ్రీపతి దివ్యవిమానాగ్ర కనకమయ కళశమ్. T. DI. VI, 135

దివ్యసంవత్సరములు *divyasamvatsaramulu* (సం దివ్య *splendid, excellent*), అభ్యుదయాభివృద్ధిగా నున్న పరిపాలనా సంవత్సరములు *Prosperous year of reign* కులోత్తుంగ చోడదేవర, దివ్య సంవత్స రములు ౪ EII X, 36-137

దివ్యసన్నిధానము *divyasannidhānamu* దేవునియెదుట *In the presence of the deity* ఎఱపోతనాయకుండు దేవర సన్నిధానమునందు ఆచంద్రార్క్క స్థాయిగా ధారాపువ్వకము చేసెను SII X, 709 (శ 1081)

దివ్వెకంభము *divvekambhamu*, దివియ కంభము దీపస్తంభము *A lamp stand or post, a metal lamp stand with a sancer like receptacle for the oil and wick on the top of it (K).* శ్రీ ప్రతాప రుద్రేశే నిత్యం సామ్రాజ్య దీక్షితే ॥ దానయ నాయంకరము వారుపెట్టిన సొమ్ములు శ్రీ బలిదేవరకు దివ్వె కంభము ౧ SII X, 451 (శ 1202)

దివ్వెకంమములు *divvekammamulu* దివ్య కర్మలు *Temple servants* దివ్వెకంమముల పదుంద్రకున్ను పది పాదికలు పది పందుములున్ను తె శా శా శా 1 42

దివ్వెగానుగు *divveganugu* దీపారాధనము నిమిత్తము నూనె కొఱకు నిచ్చిన గానుగు *Oil mill for the supply of oil* దివ్వె గానుగులు రెండు పోతవరపు కాంపులు ధారవోసినవి SII X, 527 (శ 1241)

దివ్వెకదుపులు *divvekadupulu* దివియ+కదుపులు చూడుడు కదుపులు దివియనేయి కొఱకు పెంపబడు గోగణము గొఱ్ఱెలమంద *A herd of cattle or flock of sheep kept for the supply of ghee for lighting the lamp* మాడను వీసాము ధారవోని దివ్వెకదుపుల పేరను. బయ్యరాజు మరెబోయుండు కదుపు దవనాయుండు పెట్టిన దివ్వెకదుపులు బూమాంది ప్రోలెబోయునికదుపు ఒకటి ముస్సెన బోలుకదుపు ఒకటి SII X, 527 (శ 1241)

దీ

దీక్షాగురువు • *dīkśāguruvu* మంత్రోపదేశము చేయు గురువు ఈ శాసనములో కాకతి గణపతిదేవుని శైవదీక్షాగురువైన విశ్వేశ్వర శంభువు పేర్కొనబడినాడు *The teacher who administers initiation Visweswara sambhu, the teacher who administered saiva initiation to kakati Ganapathi is mentioned in this inscription* అథ్యైతా నిగదస్య ధర్మ్మతనయ శ్రీ గౌడ రాథోల్లసత్పూర్వ్వగ్రాముశిఖామణిగ్గణపతిక్ష్మాపాలదీక్షాగురుః క్షీరాబ్ధేరివ చంద్రమాః కృశికలామౌలే ర్యథా షణ్ముఖః శ్రీవిశ్వేశ్వర శంభురుగ్ర తపస శ్రీ ధర్మ్మ శంభో రభూత్ SII X, 395 (శ 1188)

దీక్షితుడు • *dīksituḍu* (సం దీక్షితః). హవిర్యాగములు మున్నగు శ్రౌతకర్మముల నాచరించినవాఁడు *A person who may have*

performed a grand sacrificial ceremony వృత్తిమంతో ద్విజవరా విఖ్యంతే సాంప్రతం క్రమాత్ (1) భరద్వాజోగ్ర వేదాగ్ర్యః క్రమఘాటీ గుణోర్ణవః । శ్రీ మానన్నమ యజ్వేంద్ర సింగరార్యన దీక్షితః । (2) భారద్వాజః పెద్దయార్యః కొల్లూరంనమభట్టజః । రమ్యాగ్ర వేదనిపుణో దయావాన్ దీక్షితో మహాన్ EI V, 9 (శ 1352)

దీపగంభము *dīpagambhamu* దీపస్తంభము *A metal lamp stand with a saucer like receptacle for the oil and wick or wicks on the top* శ్రీరా రామేశ్వర శ్రీ మహాదేవరకు సింగి రెడ్డి కొడుకు సూరపరెడ్డి అఖండ దీపమునకు దీపగంభం విస్సలు ౧౦ పహిండి పుష్పమునకుం బెట్టు గండమాడలు ౧౦ SII V, 139 (శ 1129)

దీపదండము *dīpadamdamu* దీపస్తంభము *A lamp stand* శ్రీ కూర్మనాథునికి ఆచంద్రార్కముగా దీపము చెల్లుటకు శ్రీ భండారమునం బెట్టిన గండమాడలు ౫ ఈ దీపదండమునకు చిన్నాలు ౧౫। SII V, 1177 (శ 1205)

దీపపాత్రలు *dīpapātralu* ప్రమిదలు *Saucers for oil* శ్రీమతు ఉండవెల్లి అనంతశయన దేవరకు దీపావళిని అఖండ్యాలు ౧౦౮ తిరువతుల పేరాను। ౧౦౮ కిన్ని సన్నిధిను । ౧౨కి ౧౨౦ అఖండ్యాలకును చమురు నం। దూది । వి౫ దీప పాత్రలు ౧౨౦। SII X, 560 (శ 1264)

దీపప్రతిమ *dīpapratima* దేవుని విగ్రహమున కిరుప్రక్కలను పెట్టబడి రెండుచేతులను దీపపాత్రమును బట్టుగొనునట్లు చేయబడినది స్త్రీరూపక లోహదీపకంబము *A metal image of a female with a lamp cup held in both hands placed by the side of the deity* అఖండదీపానకు నిత్యమునకు ౧ అడంటికై దేవరబండరానకు పద్మనిధి మాడలు ౫౦ పెటిరి దీపప్రతిమ విస్సలు ౧౬ SII VI, 729 శ్రీ నరసింహనాథుని సన్నిధిని నిత్యమున్ను ఒకఅఖండదీపము వెలుంగుటకుం బెట్టిన మోదాలు డెబ్భైమూండు 28 దీపప్రతిమ ఒకటి SII VI, 834 (శ 1286).

దీపారతి *dīpārati* దీపముపెట్టు పళ్లెము *The patter containing burninglamp* తత్పుఘట్టా వల్లభేశ్వర దేవరకిచ్చిన జయఘంటా దూప రతి దీపారతి దేవరాజు నిచ్చిన బిందముంత్తు౧ SII X, 215

దీపారాధనము *dīpārādhanamu* దీపమును వెలిగించి దేవునికి చేయు సేవ *Adoraton to the deity, that is performed with lighting a lamp* రెంటూరి చిట్టమరుసుంగారు కాకాండిది అంగడి వీరేశ్వరునిన్ని ప్రతిష్ఠలు చేసి వెలిగండ్ల గ్రామము వీరేశ్వరుని అమృతపళ్లు దీపారాధన వివాహమహోత్సవాలకు సయితం రెండు వాంఖ్లను అంగరంగవైభవాలకు పాలుంను చేసి సమర్పించెను SII IV, 702 (శ 1440)

దీపావళిమహోత్సవము . *dīpāvālimahōtsavamu* ఆశ్వయుజమాస అమావాస్యనాడు చేయు దీపావళిపండుగ *An annual festival held on the new moonday of the lunar month of Asvayuja by lighting a row of lamps* శ్రీ శ్రీరామాకొప్పేశ్వర మహాదేవరకు తమ కట్టించ్చిన శనివారముండపము అందుల శనివార మహోత్సవాలకు వారంవారాన నివేద్యములకు బియము తూమెండూను దీపావళి మహోత్సవాల నివేద్యానకు పండుమేపి బియ్యమును SII V, 138 (శ 1288)

దు

దు . *du* దుగ్గానికి సంక్షిప్తాక్షరము *Abbreviation for duggani (a coin)* ఇభోగం తెచినవారికి అప్పము సగానకు దు । పెరను దుగ్గాణి హోఇ నిమార్గల్య బిక్కాదమ్మము లెఖను అప్పరు భండారానకు ఆయం తేసుకొని SII VI, 699 (శ 1457)

దుందుభి *dumdubhi* దుందుభి సంవత్సరము *The fifty sixth cyclic year of the Indian Calendar* శకవర్షములు ౧౦౨౪ అగు దుందుభి సంవత్సర వైశాఖ శుద్ధ తదియా SII X, 209 (శ 1124)

దుంబాలా *dumbālā* ఖండగుత్త *Land granted on light Quit rent (B)* మహారాజశ్రీ గారి కట్టడ ప్రకారం మేరామాన్యములు పుల్లరిన్ని సర్వం యినాముగా న్నదు దుంబాలాలు కూడా పనికేకుండా యిచ్చేలాగున నిర్ణయించ్చి యీ శిలాశాసనం చెక్కించడం మాత్రమే కాకుండా వీండ్లకు మేము తాంబ్రం శాసనం దానపత్రంగ్గా వ్రాసి యిస్తిమి NI Kandukur, 48 (శ 1573)

దుఃఖితము . *duhkhitamu* పాపములు *Sins*

ఎన్నంగోటి భవంబుల
దమ్నం బ్రాపించు దుఃఖతము లెల్లం జెడున్
భిన్నాపంగము మాడినం
బన్నగభూషణునిం జూడ బడసిన మాత్రను
HAS 13-56. (శ 1092)

దుగ్గాని *duggāni* దుగ+కాని రెండు దమ్మిళ్లు (శ ర) దుడ్లు, డబ్బులు ఒకానొక నిష్కవిశేషము (సూ ని) *A happy penny (B)* (1) కోమట్రెడ్డింగారి సుపుత్రుండు శ్రీ గిరీశ్వరరెడ్డి రాజ్యము సేయుచుండం కోమటి రాజు యేలెడి పట్నము కందుకూరి విరవరివారము శ్రీపర్వత ఆగ్నేయద్వారనివాసియైన కుంద సోమేశ్వర దేవరకును అంగరంగ భోగార్థము తమ తమ జీతాలవలనం వీరను యింటను ఒక్కొక్క దుగ్గాని లేఖను సమర్పించెను NI Kandukur, 43 (శ 1222) (2) శ్రీ గిరిరెడ్డింగారి కుమారుండు కోమటిరెడ్డింగారి తంముండైన మలాయరెడ్డింగారు చుండి పట్టణమందు జనార్దనదేవరను ప్రతిష్టించి దేవరమహోత్సవాలకు పరివారము చేతను బంటుబడి దుగ్గాండ్లున్ను ధారవోయించి తమ నగరను మానవతు మహోత్సవాలకు వడ్లున్ను భోగజీతాలున్ను పెట్టించి మహాదమణం చేశిరి. NI Kandukur, 18 (శ 1330)

దున్నెప్రజలు *dunneprajalu* దుక్కిని జేసి జీవించువారు, కర్షకులు సేద్యగాండ్రు *Cultivators* ప్రతాపరుద్రదేవమహారాజులకు పుణ్యముగాను కొప్పరపు శ్రీ వరదనాథనికి భోగానకు కొప్పరపు కాంపులున్ను తక్కెదున్నె ప్రజలున్ను పేరను పంటం చిన్నము లెఖను ధారవోశి ఇస్తిమి SII X, 533 (శా శ 1245)

దుర్మతి *durmati* దుర్మతి సంవత్సరము *The fifty fifth cyclic year of the Indian Calendar*

> లోహః కోయం శకస్యాబ్దే దుర్మతౌ వత్సరే శుభే।
> చైత్రే సితేతరాష్టమ్యాం వారే శుక్రాభిధానకే
>
> SII X, 395 (శ 1188)

దుర్ముఖి *durmukhi* దుర్ముఖి సంవత్సరము *The thirtieth cyclic year of the Indian Calendar* శ్రీ శకవర్షంబులు అగునేంటి దుర్ముఖి సంవత్సర కార్తిక శుక్ల ౨ నాదివారమునాండు SII X, 75

దులపుకావ *dulapukāva* స్వాధీనము వశము *Transfer, opportioment* శ్రీ మన్మహామండలేశ్వర శ్రీ ప్రతాపవిజయ బుక్కరాయ మహారాయలు పృథివీరాజ్యం చెయంగాను మంగినపూండి ప్రతాపరాయల బళబండారానకుం చిలలను విస్సమ ఒదయంగారి రంకను విం కాది రుచి రాజలింగరాజుంగారి దులపుకావచేసెను NI Darsi, 47 (శ 1351)

దూ

దూత *dūta* రాయబారి, వార్తాహరుడు రాజస్థానోద్యోగీయులలో నొకడు *An officer of the royal court Ambassador, messenger (H O D III P 127)* చూ గ్రామేయకుడు *See grameyaka* EI XXXI, 12

దూది . *dūdi* విత్తుతీసిన ప్రత్తి అఖండ దీపము వత్తుల నిమిత్తము కావలసిన ప్రత్తి *Cotton after being cleaned (for the use of the lamps before the deity)* శ్రీమతు ఉండవెల్లి అనంతశయన దేవరకు దీపావళిని అఖండ్యాలు। ౧౦౮ తిరుపతులపేరాను। ౧౦౮ కిన్ని సన్నిధిను। ౧౨౮ ౧౨౦ అఖండ్యాలకును చమురున ౧ దూది వి ౫ దీపపాత్రలు ౧౨౦ SII.X, 560 (శ 1264)

దూపాతి : *dūpāti* దీపార్తి దీపారతి దీపప్రమిద *An arati (A platter) in which a wick or wicks are burning (K)* శ్రీ మల్లికార్జున మహాదేవరకు ధూపహార్తియు దూపాతియు ఇచితిమి NI. Kavali 8 (శ 1110)

దూబ . *dūba* తూము అలుగు నీళ్లు బయటికి విడుచుటకు నిలుపుటకు నేర్పడిన తూము. దిబ్బ *Sluice or mound* పశ్చిమతః కొలనిపోతమ చేని దూబసీమా। EI IV 33 (శ 1124)

దూబఖంట *dūbakhamta* ధూప+ఘంట దేవునికి ధూపమువేయు కాలమున వాయించు గంట *A bell that is rung at the time of waving incense to the deity* దానయ నాయంకరము వారు పెట్టిన సొమ్ములు శ్రీ బలిదేవరకు దూబఖంట్లలు SII X, 451 (శ 1202)

దూలపుపట్టె *dūlapupatte* ద్వారబంధపు పట్టె *A lintel or top of the door* శ్రీ చెన్నకేశవనగరి గర్భగ్రుహ మందుల దూలం విఱిగి పడితేని క్రొత్త పెటించిన దూలపు పటెను కపుతాలున్ను దార శాఖలున్ను గందెవట్ల తలుపులున్ను పేరూరి ముక్తిరాజుంగారు తమతండ్రి అప్పలురాజుంగారికిన్ని తమతల్లి పోసానింగారికిన్ని తమతోబుట్ని అన్న పెద్దిరాజుంగారికిన్ని పుణ్యంగాను చేయించిన వరువుంబని SII X, 569 (శ 1319)

దూలము. *dūlamu* (సం స్థూలమ్ క దూల ప్రా థూలమ్) గోడపై అడ్డుగా నేయు దారువుతోగాని జాతితోగాని చేయబడిన పట్టె *A beam made of wood or stone placed on the walls,* శ్రీ చెన్నకేశవ దేవరనగరి గర్భగ్రుహమందుల దూలం విఱిగిపడితేని క్రొత్త పెటించిన దూలపుపట్టె SII X, 569 (శ 1319)

దె

దెంగు *demgu* విషయించు *To copulate*

(1) కాగొల్లు గ్రామానకు ప్రజలకు ఆండబడుచుల పెండ్లి సుంకం మానినారు యీ సుంకం యవ్వరు తీసుకొన్నను మాలదాని పూకు నాకినవాండే అంద్కు రోయకుండే వాని ఆలిని మాదిగెవాడు దెంగేది NI Nellore, (5) (శ 1575) (2) యీ శాసనం రాయిని యెవండు తీశివేసినా వాండి ఆలిని యేనుగలు గుర్రాలు గాడిదెలు పందులున్ను కుక్కలును దెంగును NI Nellore (33) (శ 1567)

దెప్పి *deppi* దూఱు, నిందించు ఇచ్చట దెప్పరించు, ఆపద నొందించు నని యర్థము సమంజసము *To slander, or to do harm or cause destruction* కలి విష్ణురాజు విడ్చిన స్థితి డాగునుండుగడు శేటియు వెట్టియుం గొనకుణ్డ నయిరింణ్చేది దీని ణ్డెప్పి చేసినవాణ్డు పఞ్చమహాపాతకం సేసినవాణ్డు SII V, 58

దెవనపర్వము . *devanaparvamu* దవనపర్వము దవన పూర్ణిమ నామదేవ పండితులు ఆనంద సంవత్సరమున చైత్ర శు ౧౫ శు - నాడు దెవనపవ్ర నిమిత్యమున శ్రీ త్రిపురాంతక మహాదేవరకు కెంకుల గుంట చతుస్సీమమూను ఆచంద్రార్కము నిచ్చె SII X, 343 (శ 1178)

దే

దేగులము : *dēgulamu* దేవులము దేవాలయము *Temple* శ్రీనిట్ట సోముళ వసినదానియు దేగులంబును శ్రీ కొమురపోలు కొడ్డయ్య ఘన రాచమణి లిఖితన్య NI Podili, 2 (వడియన శశాబ్దము)

దేవః: *dēvaḥ* దేవుడు శాసన ప్రారంభమున నుండు ఓం, శ్రీ, స్వస్తి మొదలగు శుభవాచకము *An auspicious affix of invocation at the beginning of an inscription* దేవః। శ్రీకమలావిలాస లహరీ పాత్రం కవిప్రోన్మిలిత్ క్లేశక్లిష్టజనేఖలతితశే EI VI, 25 (శ 1208)

దేవకర్మి *dēvakarmi* (త దేవకణ్మి) దేవ పరిచారకులు *Temple servants* (1) శ్రీ మహామండలేస్వర పినమల్లిదేవ చోడ మహారాజు శ్రీ భావనారాయణ దేవరకు కమ్మనాంటిలోని చేంగలు అంగరంగ భోగమునకు ధూపదీప నైవేద్యములకు నిచితిమి యిధమ్మర్వు చేకొని స్తానపతులును దేవకమ్మర్లును శ్రీవైష్ణవులూను నడవంగలవారు SII VI, 139 (శ 985) (2) యీ ధమ్మ స్తానపతులును దేవ కమ్మర్లును చేకొని నడవంగలవారు SII VI, 155 (శ 1088)

దేవకార్యము *dēvakāryamu* దేవుని పని సేవ *The work or service relating to the deity* నిందుల స్థానపతియైన తారుణీ యయు నారసింహుడు నీ దేవకార్యర్ మెల్ల విచ్చిన్నము గాకుణ్డ దేవర కుంబని సేయంగ్గలవారు SII VI, 624 (శ 1064)

దేవకులము • *dēvakulamu* దేవాలయము *A temple* విష్ణుశమ్మర సేనాపతి కృత విష్ణుహార దేవకులాయ దేవభోగహాలవర్జం (ఊరువుపల్లి శాసనము)

దేవక్షేత్రము *dēvaksētramu* దేవుని కిచ్చిన భూమి *Land endowed to deity* ప్రతాపరుద్ర దేవరాజు ప్రిద్విరాజ్యము సేయంగాను కఱువది రామనాథ దేవరకు రడ్లూను కాంపులూను సెట్లూను పదునెని మిది జాతుల వారూం గూడంచేసిన దమర్మము దేవక్షేత్రము ఎంత్తగల వారు NI Ongole, 38 (శ 1282)

దేవడుము *dēvadumu* దేవళము *Temple* మహామండుసాహ సులుతాని నిజహితుడైన మసనదపలి కుతువన మల్క ఒడయులుంగారు కిదర బాజాగడీ లంగరసాగ్గించ్చి యి లంగర ధమ్మర్సత్రానకు యిచ్చి వూళు ౨ కి కవురురున్ను కిదరబాదను కొండపల్లికింజెలి యిరువయి ఆరు స్తలాల శికు బ్రహ్మపురి దేవడుము సహా యిస్తేను SII X, 743 (శ 1452)

దేవడ్లు • *dēvadlu* దేవుడు దేవుళ్లు దేవుడ్లు దేవడ్లు *The deities* శ్రీగంధమెండాటికి గ ౩ గుగ్గిలం గ ౩ విడెంపోంకలు అన్ని దేవడ్లకూ నిత్య ౨౦ ఆకులు ౧౬ SII X, 334 (శ 1176)

దేవతార్చన: *dēvatārcana* దేవతార్చన బ్రాహ్మణుడు గృహము నందు దేవతార్చనము చేయుటకు నియోగింపఁబడిన బ్రాహ్మణుఁడు *The brahmin who is employed in a house for the performance of Devatarchana* శ్రీ మన్మహామణ్డలేశ్వర పొత్తపి కామదేవ చోడ మహారాజుల దేవతాచర్నన శ్రీదరభటు నిలిపిన నాగగంభము SII X, 235 (శ 1028)

దేవతార్చనకూటము. *dēvatārchanakūṭamu* మడపలి *Temple kitchen* శ్రీమత్ చోడిగంగవై రాగి ఆద్దారిమరమున దేశాన్తర తప స్సులకుమ్ సత్రమునకు నాచంద్రాక్కర్మము నన్నది అప్పర్కనగిరి కీశానదిక్కున దేవతార్చనకూటమునకు విజయంచ్చేసియుండ్డి యిచ్చిన శిలాశాసనమునకు ఆనతిపడి SII IV, 1102 (శా శ 1072)

దేవదత్తి *dēvadatti* దేవుని కర్పింపబడిన గ్రామము *land and property endowed to the deity* (1) శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగ రాజేంద్ర చోడయరాజుల పదనాలుగొంకయ ... చోడేశ్వర మహాదేవరకు నివేద్యపడికిని బెట్టిన భూమి ౫౩ ఈదేవదత్తి తోడకాను బ్రహ్మపురి మల్లనభట్లకు భూమి ౫౧ న ౧౦। SII X,172 (శ 1092) (2) శ్రీ మన్మహామండలేశ్వర మల్లిదేవ చోడమహారాజులు మహాప్రధాని బెట్టిన దేవదత్తి. N I. Ongole, 66

దేవదినము: *dēvadinamu* శాకాబ్దేశరనేత్ర మిత్రగణితే శ్రోష్టేచమాసే సితేపక్షే దేవదినే దినేశ్వరతిథౌ శ్రీ ఎఱ్ఱనామా SII. IV, 1183. (శ 1225)

దేవపొలము • *dēvapolamu* దేవస్వము *Land belonging to the temple or the deity* తిరారామేశ్వర శ్రీ మహాదేవరలకు పోలి శెట్టికొడుకు మారయ మహేశ్వర ప్రత్యర్త్మముగాను పెట్టిన అఖండ దీపమునకుం బెట్టిన పొలము దేవపొలానను ఒదయన భట్టోపాధ్యలచేత బెట్టుకొన్న ఖు౫ సేను ౫౨ సేనున్ను పంభయి మోదాలోను కవిటిమి గొల్ల తిపనబోయుండు చేపట్టి దేవరనగరను ఇ ఆఖండానకు నిత్యనంది మానిక మానెండు నెయి నడుపువాడు SII V, 136. (శ 1218)

దేవబ్రాహ్మణక్షేత్రవ్యతిరిక్తము • *dēvabrāhmanaksetravyatiriktamu* దేవబ్రాహ్మణ క్షేత్రముగా వినాయింపబడినది *With the exception of or set apart as land for the deity and the brahmins* శ్రీమన్మహామండలేశ్వర చాగిగణపయ మహారాజు క్రిష్ణా తీరమున దాములూరు దేవబ్రాహ్మణక్షేత్ర వ్యతిరిక్తముగా నమరేశ్వర శ్రీమహాదేవరకు ఇచ్చిరి SII V, 221

దేవబ్రాహ్మణగురుభక్తి: *dēvabrāhmanagurubhakti* దేవ, బ్రాహ్మణ, గురుల యెడ భక్తి *The reverence in God, Brahmin, and the teacher,* సమస్తరాజ్యభరనిరూపిత మహామన్త్రాధిపతి మహేశ్వరపతుపాతి దేవబ్రాహ్మణగురుభక్తిపరుణ్డు సళక్తిత్రయ సంపన్నుణ్డు మయబెజయరాజు ధర్మవరశాసనము భారతి విభవ చైత్రము

దేవబ్రాహ్మణదత్తులు *dēvabrāhmanadattulu* దేవ బ్రాహ్మణుల కిచ్చిన మాన్యములు *The endowments granted to the Gods and Brahmins* జీపిలిసిద్ధిశాసనము- ఇళ్లైలి పవ్తసంతానంబులు దేవబ్రాహ్మణదత్తులు సమస్త ధమ్మర్ంబులుం బ్రతిపాలించ్చి SII VI, 628 (శ 1146)

దేవబ్రాహ్మలు *dēvabrāhmalu* దేవుడు బ్రాహ్మణులు లేక దేవ పూజను జేసి జీవించుబ్రాహ్మణులు దేవలుడు పూజారి. *The God and the brahmin or the temple priests* అంతవట్టు ధారవోసి సర్వర్ మాన్యముగాను భీమేశ్వర దేవరకే యిచ్చిరి అష్టైశ్వర్యర్లున్ను విధి నిక్షేప జలపాషాణ తేజస్వామ్య సహితముగాను దేవబ్రాహ్మలకే చెల్లించి ఈ ధమ్మర్ము పరిపాలించినవారు SII V, 43

దేవభోగఅంతరాయము *dēvabhōgaamtarāyamu* దేవభోగము నకై ఇచ్చిన అంతరాయము *The tax amtaraya granted for the enjovment af the deity* శ్రీ భీమేశ్వర మహాదేవరగుడి యఖణ్డవర్తిఁ దివియలు వెలిగాండక్కఁది యూడ్లగాడ్ల అఖణ్డదివియ ౧ ణ్టికి చి ౩ దేవ భోగా అంతరాయమునకు పుట్టి ౧ ణ్టికి చి ౩ SII IV, 1384

దేవభోగము. *dēvabhōgamu* దేవస్వము *Endowment to the deity* శ్రీభీమేశ్వరమహాదేవరకు శ్రీమత్ చోడిగంగ్గ వైరాగి ఆణ్ధారి వశమున దేశాన్తర తపస్సులకుమ్ పెట్టినసత్రమునకు గుర్దవాదిలోని పాక అల్ల అలము శ్రీ భీమేశ్వర మహాదేవరకుం బోయి వెలుమపల్లి విష్ణుదేవరకుం బెట్టిన దేవభోగమునుం బోయినిచ్చిన భూమి అన్త్రయు సర్వ్వకార పరిహారముగా నిచ్చితిమి SII IV, 1102 (శ 1072)

దేవభోగహలము. *dēvabhōgahalamu* దేవభోగమునకై యిచ్చిన క్షేత్రము *Cultivable lands assigned to the temples* 1) త్రిలోకనాథస్య విష్ణుగృహస్వామినః అఱుతొ౦ఙు వ్రజపాలకో నాం క్రష్టుం దేవహాలంకృత్వా - భారతి రక్షాఃఉ శ్రావణము 2) ఒంగోడు గ్రామశ్చవక్త్ర్యా‌ః అస్మైకాశ్యపాయ ద్వివేదాయ షడంగపారగాయ గోలశర్మ్మణే ఒంగోడు గ్రామః స్వాతి కేనదానేన దేవభోగహలవర్జ్జః బ్రహ్మదేయీకృత్య EI XV, 246 3) అయంగ్రామః కాస్య పాయ తైత్తిరీయాయ విలాసవర్మనే సర్వపరిహారాప్తోవ దేభోగహలవర్జం అస్మదాయుర్బలవిజయాభివృద్ధయే సమేధమాన విజయరాజ్య పంచమసంవత్స రాశ్వయుజ శుక్లపక్ష తృతీయాయాం బ్రహ్మదేయీ కృత్య EI VIII, 162

దేవభోగహలవర్జము *dēvabhōgahalavarjamu* దేవస్వములు విడిచిపెట్టబడుట *Cultivated land enjoyea by temples and exempted from the grant* 1) గౌతమ గోత్రేభ్యో జ్యేష్ఠ శర్మఁ భ్యః సపానీయపాతం బ్రహ్మదేయం కృత్వా అష్టాదశజాతి పరిహారోపేతః దేవభోగహలవర్జ్జ మస్మాభి స్సమ్ప్రదత్తః (పల్లవ శాసనము) APGAS 6 2) శ్రీ సర్వ్వలోకాశ్రయ మహారాజః కమ్మ రాష్ట్రే చెన్దులుర గ్రామే గ్రామేయకానత్ర గత సర్వ్వనై యోగికవల్ల భాం శ్చాజ్ఞావయతి ఏతేభ్యః బ్రహ్మదేయ మర్యాదయా సర్వ్వపరి హారోపేతో దేవభోగహలవర్జ్జం సంప్రత్తః॥ తూర్పు చాళుక్య సర్వ లోకాశయ చెంద్రలూరు శాసనము EI VIII, 24

దేవర. *dēvara* దేవుడు *Deity,* ఇదేవర పూజారికి నాగదేవనికి ఖ ౩ SII. IV, 1059

దేవరతలారి *dēvaratalāri* దేవాలయరక్షకుడు *The temple guard* కోటకేతమహారాజులు కొమర భీమేశ్వర దేవర పునఃప్రతిష్ఠ సేయించి కామభోగా నిక్కచ్చిన వ్రిత్తి ఖంటికలు ౧౦ దేవర తలారి ప్రోలునకు న ౧౫ SII VI, 207 (శ 1081)

దేవరదివ్యశ్రీపాదములు *dēvaradivyasrīpādamulu* దేవుని పవిత్రపాదములు *The sacred feet of the deity* దేవర దివ్య శ్రీపాద పన్నిధియందు చండేశ్వర క్రయముగాను ౧౮౫౦ అటు వెరసి గ ౧౦౦౦ మాడలు భండారమునం బ్రవేశము చేసి విలిచికొని SII X, 340 (శ 1174)

దేవరదివ్యశ్రీపాదసన్నిధి *dēvaradivyasrīpādasannidhi* దేవుని దివ్యసన్నిధి *In the sacred presence of the deity* దేవర దివ్యశ్రీపాదసన్నిధియందు చండేశ్వర క్రయముగాను ౧౮౫౦ అటు వెరస గ ౧౦౦౦ మాడలు భండారమునం బ్రవేశముసేసి నిలిచికొని SII X, 340 (శ 1174)

దేవరదివ్యశ్రీపాదసన్నిధి *devaradivyasrīpādasannidhi* దేవుని సన్నిధానము *In the presence of the deity* శ్రీ త్రిపు రాంతక శ్రీ మన్మహాదేవరకు దేవరదివ్యశ్రీపాదసన్నిధియందు చండే శ్వరుని చేత క్రయముగ విలిచికొని మునుపేరు సెప్పిన అంతవట్టున కెల్లానుం దేవర భండారమునందు నూంటపంభయిమాడలు గ ౧౫౦ ప్రవే శము సేసి రెండవ విశ్వేశ్వర సంధ్య కుం దేవరదివ్యశ్రీపాద సన్నిధి యందు చండేశ్వర క్రయముగాను ౧౮౫౦ అటు వెరసి గ ౧౦౦౦ మాడలు భండా రమునం బ్రవేశము సేసి విలిచికొని SII X, 340 (శ 1174)

దేవరనివేద్యభూమి *dēvaranivedyabhūmi* దేవునినివేద్యవ్యయ మునకై దత్తము చేయబడిన చేను *The land gifted to meet the expenses of the dailv offerings of the deity* (1) పాముల పాటిసమస్త ప్రజయినింజోడ్రాజునకు ధర్మార్థ్ధముగాం బెట్టిన దేవర నివేద్యభూమి ౫౨ గణేశ్వరునికి న ౧౦ దేవతకు న ౧౦ SII X, 98 (2) తన కట్టించ్చిన చెఱ్వు వెనుకను మఱురు సేను దేవర నివేద్యము నకుంబెట్టె SII X, (శ 1059)

దేవరపరిచారకుడు *dēvaraparicārakudu* దేవుని సేవకుఁడు *Servants employed in a temple* (1) శ్రీకులోత్తుంగ చోడదేవ రాజుల విజయరాజ్య సంవత్సరంబులు ౧౫ శ్రాహి పండరాజులు దేవులు నాగలదేవి అఖండదీపమునకు పెట్టిన బిరుదుమాడలు ౧౨ వీనిం జేకొని యీ దేవరపరిచారకులు సూరెయుం భావనారాయణుండును పుత్రా నుపౌత్రికముగా నిత్యమానెండు నేయి వోయంగ్గలవారు SII. VI, 137 (2) ఇందుల పరిచారకులు పండితుల సూరెయును పెమ్మాఁడి పండెయ తొమ్మంద్రు పరిచారకులును తమ పుత్రానువవుత్రికము నిత్యమానెండు నెయి నడపంగలవారు SII VI, 169 (శ 1089) (3) పరిచారక మాధవయయు పరిచారక బ్రహ్మదేవణ్డును పరిచారక నారాయనుణ్డును SII VI, 200

దేవరపూజారులు *dēvarapūjārulu* దేవుని అర్చకులు *The temple priests* శ్రీ త్రిపురాంతకదేవర పూజారులు కుమారగిరి శివులకు వృత్తి ౧ రుద్రశివులకు ౧ త్రిపురాంతకశివులకు వృత్తి ౧ SII X, 388

దేవరబసివి. *dēvarabasivi* (బ బసువులు) (క బసవి బసివి) *A prostitute in a temple (K)* దేవరసాని *The dancing girl attached to the temple* శ్రీమన్మహాశిరఃప్రధాన సాళువ తింమ రుసయ్యవారి రాజ్యభార దురంధరులైన రెంటూరి చిటమరుసుంగారు వీరేశ్వరుని అంగరంగభోగరాగాలకు దేవర బసువులు లింగి అక్కఁ యెల్లి పెదనాగి ఆవిరిమెచ్చు తునుకసైతమైన వారికి గ్రామం దక్షిణాన గుంటూరి తెలువు వడమటను క్షేత్రం ౫౧ SII IV, 702 (శ 1440)

దేవరభండారము *dēvarabhandāramu* దేవుని ధనాగారము *The temple treasury* శ్రీ త్రిపురాంతక మన్మహాదేవరకు దేవర దివ్యశ్రీపాదసన్నిధియందు చండేశ్వరునిచేత క్రయముగ విలిచి కొని మునుపేరు సెప్పిన అంతపట్టునకెల్లానుం దేవరభండారమునందు నూంటపంభయిమాడలుగ ౧౫౦ ప్రవేశము సేసి రెండవ విశ్వేశ్వర సంధ్య కుం దేవర దివ్యశ్రీపాదసన్నిధియందు చండేశ్వర క్రయముగాను ౧౯౫౦ అటు వెరసిగ ౧౦౦౦ మాడలు భండారమునం బ్రవేశము సేసి విలిచికొని SII X, 340 (శ 1174)

దేవరవడుగులు *dēvaravadugulu* (క బడగ) (సం వటుకః) దేవరభృత్యులు *Servants employed in the temple* అఖణ్డవర్తి దివియకు పెట్టిన మొదవు లాఋ వీని దేవరవడుగులు కేకొని నిత్య మా సెండు నెయిపోయంగలవారు SII X, 71 (శ 1034)

దేవరసేవకులు *dēvarasēvakulu* దేవర పరిచారకులు *Servants employed in the temple* దేవర సేవకులకును । దెశై రెండు నియో గులకున్ను జీతవర్తనలు SII X, 239

దేవరి *dēvari* దేవి అమ్మవారు గ్రామదేవత *The Village goddess* శ్రీదొనకొణ్డ గంగదేవరిపూజరి వెంగ్గళ కొమారుండు పోతయజీయ లిడు సదాసేవ NI Darsi, 17

దేవరికము *dēvarikamu* దేవతార్చన వృత్తి పూజారి వృత్తి *The professing of conducting the worship of the deity* ఇ కేశవదేవరగుడి నంబిదేవరికము భాగ౯వగోత్ర బెర్మదేమర కూతురి కొడుకు అప్పళ ప్రెత్తినంబికి భట్లు SII X, 309 (శ 1168)

దేవసెమ్ములము *dēvasemmulamu* దీపముసెమ్మె *The lamp stand* శ్రీమన్మహామణ్డలిక రాజులు శ్రీమన్మల్లీశ్వర దేవరకుం బెట్టిన అఖణ్డదివియలు ౩౦ కి బెజవాడ బ్రహ్మబోయిని కొడ్కు కూచెన బోయుణ్ణును వీరి అల్లుణ్డు కావనబోయుణ్డునుం బెట్టిన యినుప ఎడ్ల ౧౦౦౦ । ఇది ప్రజల ప్రజల తరముగ బెజవాడ మానిక రెణ్డు మానికలు నెయి ఆచంద్రాక౯క౯ము నడవంగలవారు । యీ దివియ గూచెనబోయిని కిం బళివేల పుట్టెండు పట్టు నడపంగలవారము రాదిపెను దేవసెమ్ములను ఎవ్వండైనం బొడిచినవారు గంగకఱిత నెయిగవిలల బొడిచినవారు SII VI, 98 (శ 1058)

దేవస్తానము *dēvastānamu* దేవాలయము *Temple* భాష్క రయ్యంగారు తమ కొమారుండు యల్లయకును తమ కోడలు యల్లమకును పుణ్యముగాను సామంతపూండి గ్రామానను దేవస్తానం గట్టించె NI Darsi, 65 (శ 1460)

దేవస్వము . *dēvasvamu* (సం దేవస్వం) దేవధనము మతవిషయిక కార్యములకు కర్పించిన ధనము. *Property of the deity or property applicable to religious purposes or endowments.* దేవస్వంబు లఖ్యంబుగొన్న వాన్ఱు వారనాశిన్నచ్చిన ప వంసుగొణ్న వాన్ఱు SII X, 611.

దేవాగ్రహారము *dēvāgrahāramu* దేవుని కైంకర్యాది వినియోగ ములకై, దత్తము చేయబడిన కొంత గ్రామము భూమి *Village or land set apart and endowed to meet the services of the deity* విదితమస్తు వో యథాస్మాభి రస్మి న్నాగ్నేమే హలద్వయస్యభూశ్చ (త్వా) ద (త్త) యదా భగవతో రామేశ్వరభట్టారకస్య బలిచరుసత్ర ప్రవర్తనాయ ఖండస్ఫుటిత సంస్కారకరణాయచ దంతవాగ్వాయీచ హలస్య భూరస్త్యైవ సర్వకరైః పరిహాత్యాచంద్రార్క ప్రతిష్ఠ దేవాగ్ర హారం కృత్వా AHRS IV, 1 & 2

దేవాదాయము *dēvādāyamu* దేవునిరాబడి *The income of the deity* వెలుగోటు వెంకటపతినాయనింగారు కొమ్మిగ్రామానికి ఇచ్చిన ధమ్మ౯ శాసనం యీగ్రామాన చెర్వుమేర చెర్వు క్రింద్ద (స్థాలాయ) భూములున్ను మాన్యాలకు దేవాదాయ బ్రహ్మాదాయ మాన్యానకు మాన్యాల మీది ధాన్యం ౫౧కి లేఖను N I Rapur 34 (శ 1560)

దేవాలయము . *dēvālayamu* (సం దేవాలయః) దేవాగారము దేవుని గుడి *A temple* సూను రక్ష్యపరిశోషదవాగ్ని శ్రోత్రమాళవ మదేభ మృగారిః విక్రమేణ భువివిక్రమచక్రీ బేతభూపతి రితిప్రథితోభూత్॥ అన్మ కొండపురీవాటిం తీర్థాం శివపురాహ్వయం కృత్వా తత్రస్యనామ్నాసౌ దేవాలయ మచీకరత్॥ తె శా సం॥౨ కాకతీయశాసనములు I (శ 1018)

దేవాశ్రితులు *dēvāśritulu* దేవాలయములో దేవునికొల్చి జీవించువారు. *Attendants on the deity* శ్రీమన్మహామణ్డలేశ్వర త్రిబునమల్ల దేవచోడ మహారాజులు కొంట్యదొన శ్రీకేశవదేవరకు మాజీవితమ్మున కమ్మనాణ్టిలోని బలువఱ హవిబలి అచ్చ౯నలకు సానులకు మానులకు దేవాశ్రితులకు జీవితాత్త౯ముగా నిచ్చితిమి NI Ongole 142 (శ 1070)

దేవి *dēvi* నదీదేవత నదీనామాంత్యముల పూజ్యభావసూచకమగు ప్రత్యయము *An honorific suffix to the name of a river* అనంతరము తుంగభద్రాదేవి పశ్చిమతః పొలమేరకుంట అనంతరము నైరి త్యాం తుంగభద్రాదేవి దక్షిణముఖమైన మడుక SII X, 261. (శ 1186)

దేవి . *dēvi* (సం దేవీ) పుణ్యస్త్రీల నామాంత్యమందు గౌరవ సూచక మగు పదము *A honorific suffix to the married woman's name A respectable title applied to a lady of the first rank (A)* ప్రోలిరాజు పెండ్లము ముదిగొణ్డమదేవి SII X, 13

దేవి *dēvi* అమ్మవారు *The village goddess* పోతన పెగ్గడ చెఱ్ఱున దేవినివేద్యమునకు నిచ్చిన వీరి పొలము మఱ్ఱులు ౬ SII X, 107 (శ, 1061)

దేవుళము *dēvulamu* దేవాలయము *Temple* వీరేశ్వరుని దేవుళం సేసిన కాళవారు SII IV, 702 (శ 1440)

దేవేంద్రపదవి . *dēvemdrapadavi* దేవేంద్రుని భాగ్యము, ఉన్నత స్థానము *The affluence or status of Devendra, the chief of Gods* చూ అనంతపుణ్యసంపదలు *see ananthapunyasampadalu.*

దేశకము • *dēśakamu* దేశములోని చిన్నఅంతర్భాగము *A part of the country* శ్రీ సిద్ధవటనాథస్య సీమస్య కిలదేశకే స్వస్యోదయ గిరో ద్రస్య పశ్చిమే యోజనద్వయే EI XIV, 4 (శ 1291)

దేశభాష *dēśabhāsa* ప్రాంతీయభాష శాసనావతారిక యేభాషలో వ్రాయంబడిననను, దానమిచ్చుభాగ మాయాప్రాంతీయభాషలో వ్రాయుట నిర్దిష్టము గ్రామము భూమి గ్రామావధులు దేశభాషలోనే వ్రాయబడు చుండెను *Regional language The boundaries of the village or land granted are usually written in the regional language, though the preamble of the inscription is in sankrit or any language other than that of the place or district* (1) అస్య గ్రామస్య సీమాచిహ్నాని లిఖ్యంతే దేశభాషయా EI XIII (2) శ్రీ మద్వామనముద్రాంకశిలాశాసన చిహ్నిత అవ ధయో లిఖ్యంతే త్ర లతుకై ర్దేశభాషయా॥ NI CP 15 (శ 1258) (3) గ్రామస్యా స్యైవ సీమానోదితు ప్రాచ్యాదిషు క్రమాత్ తత్తచ్చిహ్న సమాయుక్తా లిఖ్యంతే దేశభాషయా॥ NI CP 14 (శ 1471)

దేశము . *dēśamu* (సం దేశః) చోటు, ప్రదేశము, నిర్దిష్టస్థలము *A place, any place or spot shown or pointed out (K)* డాంకాం బోయి మగుడి ఉత్తరపు ముఖమై ఊడుగులకర బట్టివచ్చి రెల్లంబడియ దాపున మూడూళ్లముత్తల నుండి దేశము డొంక్కకు వచ్చి కుని పడమటికి దిగి వందుటిదాపున మగుడి ఉత్తరానకం బోయి దేశముక్కుంట్ల తూర్పున మగుడి EI XXXI, 41

దేశముఖ్ *dēśamukh* (మ దేశముఖ్) మండల కరగ్రాహి జమీందారుడు *The head revenue officer of a district A zamindar, small baron* హేరిసాయిబులు యినాయతుఖాను బిపిణిఫ్జుదారు సరుకారు గుర్రంకొండ్డ తుంమలగారు యాదిశాశానకు వుండగాను హజేఖాను బిదుణి దేశముఖు సరకారు గురంకొండగారుంన్ను స్థలకరణం రంగన్న మొదలయిన పెద్దవారుం SII X, 772 (శ 1618)

దేశాంతరతపస్సులు : *dēśāmtaratapassulu* అన్యదేశములకు జెం దిన తపస్సులు, సాధువులు *Religious mendicants of a foreign land* భీమేశ్వర మహాదేవరకు శ్రీమత్ చోడిగంగ్గ వైరాగి అణ్డారి మర మువ దేశాంతరతపస్సులకు మేడమ పెట్టిన సత్రము SII IV,1102 (శ 1072)

దేశాటి *dēśāti* దేసటి గ్రామనాయకుడు అధికారద్యోతకమగు పదము *The term denoting office or power* ఆలుదిడ్యయ్యదేవమహా రాయ గండావ్వరము ప్రోలిరెడ్డిని ఆతుకూరిదేశాటిన్ని దూపూరిసూరమ రెడ్డిని అంన్యోన్యప్రభున్నల సంధాన కేదార దేవనిం దండపాటి దేవని నాగులవనము ఆచంద్రార్కమముగా ధారాపూర్వకము సేసి ఇచ్చి దత్తి NI Udayagiri 14 (శ 1158)

దేశాధిపతి. *dēśādhipati*, మండలము లేక విషయపతి *Same as Vishayādhipathi Head of a province or district* తదవగమ్య దేశాధిపత్యాయుక్తక వల్లభరాజ పురుషాదిభి స్సర్వపరిహారైః ర్పరిహర్త్తవ్యాని॥ (సాలంకాయన నందివర్మ పెదవేగి శాసనము భారతి, రక్తాక్షి సం॥ శ్రావణమాసము

దేశాయి *dēśāyi* ప్రధానకరగ్రాహి మండలాధికారి *(1) The administrator of a pargana The principal revenue officer (W) (2) A heriditary officer, the head of a district* నేటి శుభకృతు మందు యార్లగడ్డ కోదండరామన దేశాయీగారు గుడి కట్టించిరి

శ్రీనాగేశస్య నాగేశ్వర గణరచిత ప్రాక్ప్రతిష్ఠాపనస్య ।
స్థిత్యై కోదండరామప్రభు రభిమతదస్యాచిరా ద్వారయిత్వా॥
SII VI, 83 (శ 1704)

దేశాయికరిణికము *Dēsayikarinikamu* దేశాయికులకరణి *(a) The principal revenue officer of a Dt , and frequently recompensed by grant of land so that Desai often became a kind of petty chief in the south of India (b) The district accountant, one who prepares a general account from the several statements of the village accountants (W)* No 13 of Appendix A of E.R. 1925–26

దేశాహి • *dēśāhi* (చూ దేశాయి) *See dēsāyi* దేశాహిస్తలకరణాలు కసుబాకాంపులు కరణాలు మండలికాంపులు దేశస్తులు నాయకులు పామ కులు NI Kandukur 41 (శ 1606)

దేశిప్రధాని *dēśipradhāni* దేశివ్యాపారముఖ్యుడు *The chief of the local or native traders* శ్రీ మాన్ మారిసెట్టిసుతో దేశిప్రధానీ దుగ్గిసెట్టిః సామిసెట్టిసుతో మాధవసెట్టిః। చక్రగొట్టపు మహా ప్రధాని దుగ్గిసెట్టియు మాధవసెట్టియు SII,IV,1223 (శ 1116)

దేసటి *dēsati* (చూ దేశాయి) అధికారద్యోతకమగు పదము *See deśāyi A term denoting power or authority or lordship*

(1) ఉ॥ ఆవిభునన్వయంబ్బున గుణాడ్యు(ం)డు గండ్డ(ం)డు పుట్టెవానికిని దేవమహీజదాని అగు దేసటి పండ్డ(ం)డు వుట్టె పట్సహస్ర్సావని పెం॥ SII VI, 103 (శ 1067)

(2) త్రిభువనమల్ల దేవపొత్తపి చోడమహారాజుల యేలెడి భూమియైన కమ్మనాణ్టి రాచకొడ్కులు మందడ్లు నూకనాయకులు మొట్టవాడ గుణ్టికర్త రాచకొడ్కులు దేసట్లు నూకనాయకులునై కూడి కొట్య దొన శ్రీకేశవదేవరకు నిచ్చిన కాన్కి యూరరూకయు నుల్వరి పాదికయు నిచ్చితిమి SII VI, 639 (శ 1069)

దేసహి : *dēsahi* (చూ దేశాయి, దేసటి) *See dēśāyi, dēsati* పాకనాటిలోని దేసెంగులు నల్గఋల కాపదేసహి కొడుకు ప్రోల్ దేసహి తలాఅ ప్రొలినాయకునికి దమార్ణత్తమముగాం NI Kavali 8. (శ 1110)

దేసిమార్గములు *dēsimārgamulu* కవిత్వభేదములు సాహితీ సంప్ర దాయములు దేసి+మార్గము దేసి, దేశి దేశికవిత, దేశభాషా కవి త్వము మార్గము మార్గకవిత సంస్కృతభాషా సంప్రదాయము *Two styles, kinds of poetry distinguished from each other One in local or provincial language and idiom, and the other that of sanskrit*

తల(ం)పు నదర్థభావమునం దర్గతసూక్తుల(ం)గూడ వన్నెనలు
గొలుసుకొనంగ్గ వ్రావడ్లు గోరినభంగిన వచ్చి ముట్టం గో

మలగతి దేపిమాగ్గఁములు మట్టుపడం గటనంబు లొప్ప నా ద్యులక్రియ(ం) శెవ్వ నేర్చెఁ నృపథూర్జటి కీమయ పండ్డం డిమ్మహిని SII VI, 103. (శ 1067)

దేసియాభరణ *dēsiyābharaṇa* దేసి వ్యాపారస్థుల కాభరణము వంటివాడు *A Jewel among the native merchants* దేశిప్రధాని విక్రమగంగ వీరపేంటయైన భోగాపురమున వెన్నపదేసటి కొడుకు దేసియా భరణ నాండిసెట్టి యెత్తించ్చిన శ్రీరాజరాజ జినాలయము SII X, 710 (శ 1110)

దేసిరట్టడ్లు *dēsiraṭṭadlu* గ్రామస్థులగు ప్రధాన వ్యవసాయదారులు కుటుంబినులు *Persons who belong to the agricultural community in the village The provincial farmers in the village* (1) అనంతవమ్మఁ దేవర ప్రవర్ద్ధఁమాన విజయరాజ్య సంవత్సరంబులు భోగపురమున దేసరట్టడ్ల చేతలోకి మానిసెట్టి సెట్టు గ్రొచ్చు ద్రవ్య మిచ్చి చెట్టు క్రిద ఇఐ జేనకొల పుడ్ల దానమిచ్చిరి SII X, 665 (శ 1027) (2) విక్రమగంగ వీరపెంట యైన భోగాపురమున వెన్నపదేసటికొడ్కు దేసియాభరణనాండిసెట్టి యెత్తించ్చిన శ్రీరాజరాజ జినాలయమునకు, రాజ్య రాష్ట్ర గ్రామ వర్ధఁవగా దేసిరట్టడ్ల అన్నతమున వీరల అలము తూర్పుఁనం శెట్టిన నివేద్యభూమి SII X, 710 (శ 1100) (3) భోగపురమున దేసిరట్టడ్లును SII V, 1290 (శ 1152)

దై

దైవసాక్షి *daivasākṣi* దైవమె సాక్షి *God as witness* బోళ్నేనింగారు పాండ్యదండుపోయి దిగ్విజయం సేసివచ్చి ప్రతాపరుద్ర దేవమహారాజునకుం బుణ్యముగాను యుప్పం బ్రాలూరి చెన్న కేశవపెరుమాళతిరువిడయావములు యముదువడి చోతుపాళకు సంగమాన్యముగా విడిచె దైవసాక్షి గ్రామసాక్షి SII X, 540

దైవికము *daivikamu* దైవవశమున గలిగినది *Act of God* రామిరెడి దేవరకు వైశాఖమాసమునను పంటాను ముప్పది మాడలు పెట్టంగలవారు రాజికము దైవికము అతివృష్టి అనావృష్టి అరసికొనువారు ఇగుత్త ఆచంద్రాక్కఁస్థాయిగాను చెల్లెడి NI Atmakur 7 (శ 1168)

దొ

దొండ *domda* దండ మాల *Garland* ధరుమ్మాఇ సాహసమల్లుండు శ్రీ నరసింహ్యానాథునిని తిరువజాము అవసరమందును దొండ ఒకటి సమప్పిఁంచెను SII VI, 743 (శ 1350) వరమపురుష శ్రీ పాదాలు శ్రీ నరసింహ్యానాథునికి నిత్యముంను ధూవ అవసరమందును చాతను శ్రీ తుళసిదొండ ౧ సమప్పిఁంచిరి SII VI, 796 (శ 1352)

దొండవనమాల *domdavanamāla* పుష్పమాల *A garland of flowers* పాత్ర రామజీయన తనకు అభీష్టసిద్దిగ శ్రీ నరసింహ్వానాథునికి నిత్యమున్ను ధూపకాలమందు ఒక దొండవనమాల చాతింపను శ్రీబండరమందు పద్మనిధి గండమాడలు తొమిది పెట్టు SII VI, 734 (శ 1301)

దొగరాచపన్ను *dogarācapannu* యువరాజు పోషణ భృతికై రైతు చెల్లించు కానుక లేక పన్ను *A present or tax levied on the cultivator for the maintenance of heir-apparent* స్వస్తి అనేక సమరసంఘట్టనోపలబ్ధ విజయలక్ష్మి సమాలింగిత విశాలవక్షస్థల భువనత్రినేత్ర శ్రీమదిరాగెయ మహారాజు దన పట్టంబు గట్టిన సంవత్సరమ్మున వేనాణ్డికాపులకు దయసేసినస్థితి దొగరాచపణ్ణును పడెవాళ్ళపణ్ణును పడియెరిపణ్ణును సంధివిగ్రహపణ్ణును పెలిగాను విడిచె EI XXX, 46

దొగరాజు *dogarāju* యువరాజు *Heir apparent* స్వస్తిశ్రీ మంగిదొంగరాజుల ముద్దు (లక్ష్మిపుర శాసనము) భారతి విభవ జ్యేష్ఠము

దొన *dona* (క దొణె) మడుగు చెఱువు గ్రామ నామాంత్యముల ప్రయుక్తము *A pond, suffix to place names* ఏక్కయ తమ తండ్రి చామరాజుంగారికిం బుణ్యముగాను ఒడ్డపూండి ఆచంద్రాకఁస్థాయిగాను కొట్యదొన శంకరేశ్వరమహాదేవరకు నిచ్చె SII X, 320 (శ 1170)

దో

దోమతెర *dōmatera* దోమలు లోనికి రాకుండ మంచమునకు నాల్గు వంకల చుట్టు వలగుడ్డ దేవుని కిచ్చిన నువస్తువులలో నొకటి *A masquito curtain, a present to the deity* మంచిరాజుంగారు మాండుకేశ్వరదేవరకు ప్రీతిగాను ఉత్తరపువాకిటాను చుట్టుం నారికేళాలుం శెట్టించి నవరత్నసమలము దోమతెర సెజ్జవెట్టుంన్ను మధ్యాహ్న అవసరము ఉపహారముంను ఆరతి పల్యాలు మొదలైన దేవోపచారాలు సేయించెను NI Ongole 78 (శ 275)

దోశెపడి *dōśepaḍi* (క దోసె) బియ్యము మినపపప్పు కలిపి రుబ్బిన పిండిని పెనముపై కాల్చిన అట్టు దాని నియమిత ద్రవ్యము *A fixed allowance of a cake of riceflour, uddu etc, leacked on an iron plate* శ్రీవిరలేశ్వములు తిరువీధులు వేంచేశేటప్పుడల్లాను దోశపడిన్ని తిరునక్షత్రాలు తిరువధ్యాయాలకు దోశపడిన్ని SII IV, 280 (శ 1478)

ద్యు

ద్యు *dyu* ఆకాశము శూన్య సంఖ్యకు సంజ్ఞ *Sky Numeral Zero.* శాకాబ్దే శైల రామ ద్యు శశి పరిమితే సవ్యతిపాతయోగే। SII IV, 1036 (శ 1087)

ద్యూ

ద్యూతకుడు *dyūtakudu* జూదకాడు ఈ శాసనములో ద్యూతకులపై పన్ను విధింపు సూచితము *Gambler, the inscription states that tax on gamblers is levied during the time* చూడు ఆపణము. (*See āpaṇamu*)

ద్ర

ద్రమ్మము *drammamu* నిష్కమమున పదియావ వంతు, పరియాణు పణములు (సూ ని) *A word derived from the Greek drachme*

(4) *A coin—one sixteenth of a nishka* గురిందగుంటకలు నల్వచిమ్మనకు ద్రమ్మము రేమియకు ద్రమ్మము దేవొసొజ్జలకు మూణ్డు ద్రమ్మములు శారవకు ద్రమ్మము (గురిందగుంట శాసనము) ఆ వ వా పుట 44

ద్రమ్మలు *drammalu* ద్రమ్మములు (చూ ద్రమ్మము) *plural of dramma (See drammamu)* ఉల్లి, పసుపు గుగ్గిలం, మెంతి, జీలకఱ, ఆవాలు, కొత్తగోనెల నలగ, అల్లం, నిమ్మపండ్లు, టెంకాయలు వీనికి గోనె ౧కి దమ్మమున్ను బెల్లము, దూది, నెయ్యి, శొంఠి ఉక్కుటులులు ఆముదం, సంగడి, ఇప్పపూవు, ఇనుము వీరికి గోనె ౧కి దమ్మములు రెండున్ను మామిడితాంద్ర గోనె ౧కి దమ్మాలు మూడు పంచదార పోంకలు, నూలు, తమలపాకులు, వీనికి గోనె ౧కి దమ్మాలు నాలుగు పిప్పలి, మిరియాలు, గంధము, కరాంబువు, జాజికాయ, జాజిపత్రి, సీసము, తగరము రాగి వీనికి గోనె ౧కి దమ్మాలు ఆరు - కృష్ణరాయల కొండవీడు శాసనము E I VI, 230-239

ద్రా

ద్రావిడపెరుమాళి *drāvidaperumāli* ద్రావిడ దేశజుడైన పెరుమాళి నామ పురుషుడు *A person named perumali belonging to the Tamil country* కార్తిక దీపావళి మహోత్సవమునాండు విశ్వామిత్ర గోత్రమున ద్రావిడపెరుమాళి కొడుకు అల్లాళనాయకుండు శ్రీ సింహగిరి నాథుని దివ్యసన్నిధియందు ఆఖండదీపానకు పెటిన ధేనువులు ౩౭ " పెమ్మాళాఖ్యాత్మజాతో ద్రవిడోత్తమః" SII VI, 719 (శ 1200)

ద్రి

ద్రిఢము(దృఢము) *dridhamu (drdhamu)* ద్రిఢము (సం దృఢం) స్థిరము శాశ్వతము *Any thing fixed firm or solid* పరకామనీ లక్ష్మివల్లభు వల్లభి గామిదేవులపేరం గట్టు చెఱువు రుద్రునకు నిచ్చి ధర్మాభివృద్ధిగాంగ దీపవత్తికి గానువు ద్రిఢము సేసి SII X, 151 (శ. 1088)

ద్రు

ద్రుగ్గాదేవి *druggādēvi* దుర్గాదేవి *The Goddess Durga* ఱంగ౪ వడసివ పెణ్డువట్టు పదేన్డుంబు అడ్లుపట్టు ద్రుగ్గాదేవి నేలయు (లక్ష్మీపుర శాసనము) భారతి విభవ జ్యేష్ఠము N I Ongole 75 (శ 1202)

ద్రుహిణాలయము *druhiṇālayamu* (సం. ద్రుహిణః బ్రహ్మ) బ్రహ్మాలయము *The temple of Brahma The first deity of the Hindu trinity* శేషాంశో భూతలేస్మి న్నజని కలియుగే కొమ్మనాఖ్య ప్రసిద్ధః । రూఢః కౌణ్డిన్యగోత్రే నిజకులతిలకః కొమ్మనామ్రాగ్గ్రామముఖ్యః। ఋగ్వేదం తత్యమానః క్రమపదసహితం సాంగమచ్ఛన్యమానో। జాత శ్రీ దారనామా ద్రుహిణ హరివృషాంకాలయ స్థాపనార్థం॥ SII X, 27 (శ. 1051)

ద్రో

ద్రోంచిమ్రాను *dromcimrānu*, వృక్షవిశేషము దీనికి నాగ్నేయమున ద్రోంచిమ్రాని తోడి గొంకమ్రానును దీనిక తూర్పునవ వని మ్రానును దీనిక తూర్పున ఇలిందమ్రాని తోడి పుట్టయు సీమము EI V, 10. (శ 1024)

ద్రో

ద్రోణము *drōṇamu* (సం ద్రోణః) నాల్గు అఢకముల పరిమాణము లేక పదునాఱవ వంతు ఖారి *A measure of capacity equal to four adhakas or 1/16 of a khari* అస్యః ప్రతిదినం భాండారాగారే దాతవ్య తైలాడికైక వ్యవస్థయా న్వత్సరే ఖారిచతుష్టయ దళ ద్రోణపరిమితం తైలం భవతి SII V, 1208 (శ 1301)

ద్రోణాముఖము *drōṇāmukhamu* నాలుగువందల గ్రామములకు రాజధాని *The Capital of four hundred villages (A)* శ్రీశైలాభిధానోత్తమ వైశాగ్రహారంబున గ్రామ ఖేడ ఖర్వట మడంబ పట్టణ ద్రోణోముఖ సన్నివాసం బైన కమ్మవైవ్యలలోం గనుప్పత్తి SII VI, 136 (శ 1071)

ద్వా

ద్వాదశి *dvādaśi* చాంద్రమానము పంద్రెండవ తిథి *The twelfth Lunar day* ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరాః ఏకానాశితిః ౨౦ ౯ జేష్ఠశుక్లద్వాదశ్యాదౌ (హస్తివర్మ నరసింహపల్లి శాసనము) EI XXIII, 10

ద్వాదసులు *dvādasulu* దేవునికి ప్రతి ద్వాదశి తిథియందు గావించు కైంకర్యములు *The offerings to the deity on every twelfth lunar day in the month* శ్రీకాకుళవు తెలుంగురాయలకు శ్రీవీరప్రతాప శ్రీకృష్ణదేవరాయ మహారాయలు యిచ్చిన ధంమ్మశాసనము తోంటలు । నిత్యవసరాలు । శ్రీరామానుజకూటము । ద్వాదసులు । సహితమైన భూమి . SII IV, 981 (శ 1440)

ద్వారకాంత. *dvārakāmta* దేవసన్నిధానమున నియోగింపబడిన చామరగ్రాహిణి *A woman or a dancing girl who carries a chowrie for waving the deity.*

మాళో విద్యాధరోదా త్సకలగుణనిధి శ్చామరే ద్వే మనోజ్ఞే
నిత్యం తస్మిఉనార్థం యుగ్మన యతో యాయుజ ద్వారకాంతాః।

మాళే విద్యాధరుండు తనకు నిష్టార్థసిద్ధిగాను రెండు చామరలు పెట్టి ఈ చామరలు ఉభయధూపాలయందును పట్టనుసానులయందు సీనలు గురూమ ఈ ప్రసాదము వడళి పంచికొని భుజించి ఉభయధూపాలాను చామరలు పట్టంగలారు SII VI, 1028

ద్వారనాయకుడు. *dvāranāyakudu* దేవాలయద్వారపాలకుడు *The guardian of the inner temple* కళింగ పరీక్షకస్య పురుషోత్తమ జియ్యనస్య వెవరణకాలే భోగపరీక్షకస్య నారాయణ మహాసేనాపతి రథి

కారే ద్వారనాయకస్య కేశవనాథ పండితస్య హస్తే ఆజ్ఞపురస్సరం ఆచం ద్రకర్క దత్తం। SII V, 1205

ద్వారపాలకుడు *dvārapālakuḍu* (బ ద్వారపాలకులు) వాకిలి కాచువాడు వణిహారి *Doorkeeper* శ్రీకృష్ణరాయదేవమహారా యుల ద్వారపాలకులైన గోపకులవర్తమలుంన్ను యెదుకులప్రేష్టులుంన్ను యలగోల సింహ్వాలుం నైన తింమపనాయుండు NI Darsi, 22 (శ 1447)

ద్వారపాలకులు *dvārapālakulu* దేవాలయముఖద్వారమునందు నెల కొల్పబడిన ద్వారపాలకవిగ్రహములు *Deities guarding the inner shrine of a Hindu temple (TL)* శ్రీమహాదేవి చెలకె చెన్న కేశవ పెరుమాళకు పూర్వద్వారపాలకులను బుయ్యెన ప్రెగడ కటకరాజుం గారి కొమారుడు బుయ్యెనప్రెగడంగారు చేయించ్చినవి అలముబుతేను ఆయన కొమారుండు కొండ్డపల్లి స్థలకరణము బుయ్యెనప్రెగడ గోవింద రాజు మహాపాత్రులుంగారు తమ తండ్రి బుయ్యెనప్రెగడం గారికింన్ని బుణ్యంగాను చేయించిన వరుంబని SII X, 736 (శ 1448)

ద్వాసప్తత్యధికనియోగములు. *dvāsaptā'yadhika niyōgamulu* డెబ్బదిరెండు నియోగములు

ద్వాసప్తత్యధికాం నియోగకలనాం కర్తుం బుధగ్రామిణా ।
శ్రీమత్సాళువరాఘవాయ మహేతో నాదిండ్ల గోవప్రభుః ।
ప్రాదాదున్నవ నామకం సుఫలితం సీమా చతుష్కాన్వితం ।
EI VI, 108-133

ద్వి

ద్వి *dvi* రెండు *Numeral two* శాకాబ్దే వేదబిందు ద్విధరగణితే SII X, 454 (శ 1204)

ద్వికాలహవిర్బల్యర్చనము *dvikālahavirbalyarcanamu* ప్రాతః సాయంసంధ్యాకాలము లందు చేయు హవిర్బలియర్చనలు *Offering of worship and cooked food to the deity during morning and evening-services in the temple during morning and evening* దెంద్దులూరి వేంగ్గీశ్వర శ్రీమన్మహాదేవరకు నిత్యమై ద్వికాల హవిర్బల్యర్చనార్థము అనంతనపెగ్గడ పెండ్లము అప్పాసాని జాలరి పూండి ఆగ్నేయము దిక్కున భీమసముద్రము లోన మదమాకఋతం తెట్టిన వరిచేను న ౧౫ SII VII, 737

ద్విజభోగము *dvijabhōgamu-* ద్విజవృత్తి *A brahmin endowment* కౌండిన్యసగోత్రాయ తైత్తిరీయ సబ్రహ్మచారిణే (భ్యాం) యజ్ఞ శర్మణః పుత్రా(భ్యాం) వప్పశర్మణాయ సర్వశర్మణాయచ త్రిణ్యపిగామకా దత్తా (భ్యాం) బ్రాహ్మణదేయం కృత్వా ద్విజభోగో విసృష్టస్తమస్మాభిః శ్రోతవ్యం ఆజ్ఞా చ కర్తవ్యా EI XXXI, 15

ద్వితీయలక్ష్మి *dvitīyalakṣmi* లక్ష్మీసమానురాలు *A sacred goddess of wealth or equal to the goddess of wealth* (1) శ్రీ మదనన్తవమ్మదేవర ద్వితీయలక్ష్మియైన దెన్నమమహాదేవి SII IV, 1199 (శ 1071) (2) శ్రీ మన్మహామణ్డలేశ్వర భీర గొట్టమున బయ్యరాజుల ద్వితీయ లక్ష్మీసమానయైన లక్ష్మీమహాదేవులు SII IV, 1209 (శ 1079)

ద్విపట్టవస్త్రము *dvipaṭṭavastramu* రెండు పట్టు వలువలు, *Two clothes woven with silk* మహోపహారాయ చ రౌప్యపాత్రం పానీయ పాత్రంచ రజతార్ఘ్యపాత్రం। ద్విపట్టవస్త్రే సితచామరే చ ధేనూ కళా ధరం పురత్రినేత్రః। SII V, 1170

ద్విపము *dvipamu* ఏనుగు ఎనిమిది సంఖ్యకు సాంకేతికపదము (అష్ట గజములు) *The name of numeral eight* నంద ద్విపాబ్ద పదశీత మయూఖ సంఖ్యా శంఖాత శకవరదుత్తర సంక్రమాణే SII X,161 (శ 1089)

ద్విభాగి *dvibhāgi* రెండు వంతులు పొందినవాడు *Person who gets two shares* కాకతి గణపతిదేవుని ఇడుపులపాటి గ్రామాగ్రహార శాస నము— అనేనకౌండిన్యగోత్రాయ అన్నవాయణ దేవనాయణ ద్విభాగీ। SII X, 248 (శ 1131)

ద్విభూమికగృహము *dvibhūmikagṛhamu* (సం భూమికా = అంతస్తు) రెండు అంతస్తుల ఇల్లు *A double storied house* (జయ సేనాని చేబ్రోలులో గుడిసానులకు నిర్మించిన రెండు వరుసల రెండంతస్తుల ఇండ్లు) పురతోస్య షోడశానాం వరగణికానాం ద్విభూమికగృహాణి అలి ద్వయేన రమ్యాణ్య చీకరాజ్జయస్సైన్యేశః EI VI, 5 (శ 1157)

ద్వివేది *dvivēdi* రెండు వేదముల జదివిన బ్రాహ్మణుడు బ్రాహ్మణుల బిరుదునామము *A brahmin who is learned in two vedas An epithet of a Brahmin* వినయాదిత్యుని ముషిణిపట్టు శాసనము — కౌశికగోత్రాయ రవిశర్మణ ద్వివేదాయ I A VI, 38 (శ 618)

ధ

ధ *dha* ధడియమునకు సంజ్ఞారూపము మణుగులో నాల్గవ వంతు *A bushel or vessel for measuring grain, a measure of grain usually a quarter of a mound (B)* ఏకలసాపురం చాలుమూలాల సమస్త పెకంద్రున్ను సాగించ్చిన ధర్మకార్యాల వివరం భూమినిం గాసిన కాయధాన్యం గోనే ౧ కి ధ। లెఖాను రాటం ౧ కి ధ। లిఖ్ఖాను NI Ongole 37

ధ *dha* తవర్గ చతుర్థాక్షరము మహాప్రాణము వర్గ తృతీయాక్షరమును అల్పప్రాణమునునైన 'ద'కు మారుగా వర్గచతుర్థాక్షరమును, మహాప్రాణ మునునైన 'ధ' కొన్ని శాసనపదము లందు కాన నగును *The use of aspirate fourth letter for nonaspirate third letter (dha for da) in certain words* ఇంద్ధుల దానరు లిద్ధరకు SII V, 1238 (శ 1201)

ధనంజయగోత్రము *dhanaṃjayagōtramu* ఒక నొక క్షత్రియకుల గోత్రము *The lineage of a second caste family* ధనంజయ గోత్రులైన కీత్తిపాటి సిరిగిరిరాజుంగారి కొమారిత వల్లమ దేవులుంగారి కిన్ని కొమారుండైన శ్రీ మన్మహామండలేశ్వర సింగయ్య దేవమహా రాజులు SII IV, 789 (శ 1440)

ధనాధ్యక్షి *dhanādhyakṣi* ధనాధ్యక్షుడు *Treasurer* బెజవాడ ఏలు నయనిధి బొద్దన నారాయణుని ధనాధ్యక్షి నాగార్జునుండు SII X, 133. (శ 1075).

ధనిష్ట *dhanisṭa* ధనిష్ఠానక్షత్రము *The star Dhanista, the twenty third lunar mansion* శ్రీమతు భుజబల మల్లికార్జున మహాదేవరకు గుడి యెత్తించ్చె శకవర్షంబులు ౧౧౩౩ యగు నేంటి మార్గశిర బహుల సప్తమిన్ని ధనిష్టనక్షత్రము నాండు యాదేవరకు హవిబల్యార్చ్చనాదులకు NI Rapur 47. (శ 1133)

ధనుర్మాసము *dhanurmāsamu* సూర్యుడు ధనూరాశిలో సంచరించు నెల *The solar month in which the sun is in Sagittarius* సర్వ్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ద్ధనమహారాజుల ప్రవర్ద్ధమాన విజయ రాజ్య సంవత్సరంబులుం వదేనగు నేటి ధనుమ్మాసమున సోమగ్రహణ నిమిత్యంబున చాలుక్యభీమేశ్వరమహాదేవరకు (రాజరాజ శాసనము) SII X, 17

ధరణము *dharaṇamu* విలువ *Value* లక్కణనాయకుండు శ్రీ పాకపురాయినాయకుని చేత రెండు మాడలున్ను ధరణానకు పూవుతోంట గిబంద్దము క్రయముగొని SII VI, 897 (శ 1220)

ధరయడు. *dharayadu* బిరుదునామము *A title* వీరరాజేంద్ర చోడియధరయణ్డు దమయన్న యుత్తమచోడ ణైన రాజేంద్రచోడయధర యనికింగాం బెట్టిన యఖణ్డవత్తిఁ లోహపుదివియ SII IV, 1262

ధర్మకోనేరు *dharmakōnēru* సర్వజనోపయోగముగా నిర్మింపబడిన చెఱువు *A tank constructed for the use of the public* కస్తూరివెంకటరత్నం వేయించ్చిన ధర్మకోనేరు విక్రమ సం॥ శ్రావణ బ ౧౦ శు SII VI, 738

ధర్మగాడి *dharmagādi* ధర్మ+గాడి గాడి=పసులు నీరు త్రాగుటకు గాఁడి యేర్పడ ఱాతితో కట్టిన తొట్టి *A charitable drinking trough or manger for animals to drink water* దేవస్థానాల అంగరంగభోగాలకుంను మరముల మహేశ్వరుల అవసరాలకుంను దేవస్థానాల కూరగాయల పువుదోంటలం జేసినవారికిని ధర్మగాడ్లకుం జలివందిరులకుంగాను భండారు పోచయ అఱువై పాడ్లుసేసి ఏర్పఱచిపెట్టిన క్రమము H A S 19-41 (శ 1202)

ధర్మతిథి: *dharmatithi* ఏకాదశి *The eleventh day of the bright fortnight* శ్రీ శకవర్షే శశి రామ గగన నవ సంఖ్య ప్రభవాబ్దే ఆశ్వయుజ శుక్లపక్ష ధర్మతిథౌ శివాలయం కుర్యాత్ NI Kardukuru, 8 (శ 1309)

ధర్మదేవి. *dharmadēvi* ధర్మపత్ని *A lawfully wedded wife* నేటి విభవ సంవత్సర వైశాఖ శుద్ధ ౩ బలభద్రజయంతి త్రికాద్యతుకర త్రితీయ ప్రయుక్త బుధవారంనాడు వెలిగోటి కుమార తింమానాయనింగారికి ధర్మఁదేవి అయిన రఘుపతంమ్మగారు అనంతసాగర మహాగ్రహారమండ్డల చెరువుకాల్వశిధిల మై వుండ్డ గానుంన్ను యిరుగడల సంతనిసారువలు సొపానాలు కలుగునట్లుగాను కట్టించెను N I Atmakur-3. (శ 1550)

ధర్మద్వారము· *dharmadvāramu* ధర్మవాకిలి ద్వారము *The gift of a gate* సింహాద్రి అప్పరుకు ధర్మఁద్వారం కట్టి యీశాన్యంకడ తోంట సమప్పఁణం చేస్తిమి SII. VI, 1212

ధర్మనిర్వహణోద్యోగము *dharmanirvahaṇōdyōgamu* ధర్మ+నిర్వహణ+ఉద్యోగము ధర్మమును నెరవేర్చు ప్రయత్నము *The office of the executive of the pious duty.* ఈ ధర్మ్మఁనిర్వ్వఁహణోద్యోగమునకు బ్రహస్పతిసమానులయ్న్న పెగ్గఁడ కాడెయగారి కొడుకు బెజయరాజు సమర్థఁణ్ణని ఆత్మాన్మతంబుదం బచ్చిన ప్రసాధంబని సమస్త రాజ్యభరనిరూపిత మహామన్త్రాధిపతి బెజయరాజు మూడవ విజయాదిత్యుని ధర్మవరము శాసనము భారతి – విభవ । చైత్రము

ధర్మపత్ని. *dharmapatni* విధివిధానముగఁ బెండ్లియాడిన భార్య సహధర్మచారిణి *A lawful wife, woman married in the conformity with the established law* శ్రీమన్మహామండలేశ్వర కోట మన్మ గణపద్దేవరాజుల ధమ్మఁపత్ని యైన పోచలదేవమ్మవారు తమకు ధమాఁర్థఁమై శ్రీకాకొలని శ్రీవల్లభునికి ఆచంద్రాక్కఁమఖండదీపానకు ఇచ్చిన మోదాలు ౨౫ SII IV, 76

ధర్మపరియలము· *dharmapariyalamu* (క పరియళ, పరియాణ, పరివాణ, హరియణ, హరివాణ) దేవాలయమునందలి పూజోపకరణ విశేషము హరివాణము ఒకవిధమగు పళ్ళెరము (సూ వి) *A plate-like vessel of metal* శ్రీకూమ్మఁస్వామి దేవరకు నాచంద్రాక్కఁమునకు (మాపటం) అరదీప మహామణ్డలీక కువ్వనసాహిని ఇచ్చిన ధర్మఁపరియలము SII V, 1322 (శ 1071)

ధర్మభోగము *dharmabhōgamu* దేవుని సేవకై చేసినపుణ్యకార్యము *A religious gift for the service of the deity* నావపల్లి నీలేశ్వర దేవరకు ధమ్మఁభోగము పోతన పెట్టు అఖణ్డవత్తి దీపము . SII X, 700 (శ 1069)

ధర్మము . *dharmamu* పుణ్యము *Religious merit* శ్రీ మద్రాక్షారామమున పెదమున్నాంటి ప్రేకేటి వీరపనాయకుని కుంతుఱు సూరమదేవి తమ తల్లిదండ్రికి దమ్మాఁర్థఁముగాను SII IV, 1043 (శ 1174)

ధర్మము *dharmamu* శ్రుతిస్మృత్యాదులందు విహితమగు కృత్యము *All good works prescribed by sacred laws* శ్రీ మనుమహామండలేశ్వర యోపిలి సిద్ధనదేవ చోడరాజులు ఇక్లేలి సప్తసంతానంబులు దేవబ్రాహ్మణ దత్తులు సమస్త ధర్మంబులుం బ్రతిపాలించ్చి SII VI, 628. (శ 1146)

ధర్మవివాహము· *darmavivāhamu* సమస్తవ్యయముల భరించి యొకనికి గావించు పెండ్లి ధర్మార్థముగాఁ జేయు పెండ్లి *Marriage of another effected by defraying expenses of it* దానదధీచి సోముం డవదాతయశః ప్రసారుణ్డు పుత్రసంతానప్రసమృద్ధుం డై చెఱువు ధమ్మఁవివాహము దేవగేహము ద్యానము సత్రబంధము నిధాన మనం జనుచున్నసప్తసంతానములుం బ్రసిద్ధముగ ధారుణిపై నిలిపెం గ్రమంబునన్ SII IV, 1180 (శ 1068)

ధర్మశాసనము . *dharmaśasanamu* దానశాసనము *A charitable edict* విద్యాధికారీ శ్రీనాథో, వీరశ్రీవేమభూపతిః । అకరో దాకరో వాచాం నిర్మలం ధర్మశాసనం॥ శా. వ మం 72 (శ 1381)

ధర్మసత్రము • *dharmasatramu* ఉచితవిశ్రాంతి లేక భోజనశాల *Charitable resthouse, or feeding house* కలిగిరి సుందరయ్యె కొన్ని దినములు వదరు ప్రకారం ధర్మము నడిపిస్తు వచ్చి ధర్మసత్రం పెంకుటిల్లు కటించి NI Gudur 83 (క 1718)

ధర్మస్వామ్యాలు• *dharmasvāmyālu* దానపూర్వకముగా ప్రతిగ్రహిం పబడిన భూములు మొదలగు వానిపై లభించిన హక్కులు *Rights or titles to property obtained by free gifts* బొల్లవార్కి వచ్చిన గుడిపూండిని ఖ ౧ క్షేత్రం ధర్మస్వామ్యాల ఇడి మడి కండ్లను నాల్గో భాగముున్ను SII IV, 699 (శ 1408)

ధర్మాధ్యక్షుడు • *dharmādhyaksudu* న్యాయాధికారి *Minister of Justice, a Judge* రెండవ అమ్మరాజు బందరు శాసనము — సమస్త భువనాశ్రయ శ్రీ విజయాదిత్య మహారాజాధిరాజ పరమేశ్వర పరమ భట్టారకః వెలనాణ్డు విషయనివాసినో రాష్ట్రకూట ప్రముఖాన్ కుటుం బినస్సమస్త సామన్తాంతఃపుర మహామాత్ర పురోహితామాత్య శ్రేష్ఠి సేనా పతి శ్రీకరణ ధర్మాధ్యక్ష ద్వారకస్థానాపతో స్సమాహూయేత్థ మాజ్ఞాప యతి EI XXIV, 38

ధర్మాసనము : *dharmāsanamu* ధర్మనిర్ణయార్థము అధికారి కూర్చుండు పీఠము అట్టి యధికారి ధర్మాధికారి *Seat of justice, of administrator of Justice or law* శ్రీ భీమేశ్వర దేవరకు భారద్వాజ గోత్రమైన భీమవల్లభపురపు ధర్మాసనం లింగంభట్లు వీరెడ్డి నాగవ రాన అల్లాడరెడ్డి వేమారెడ్డింగారి చేత ప్రతిగ్రహలబ్ధమై వచ్చిన వృత్తి గృహారామ సస్యక్షేత్రాలు ధారదోశ సమర్పణం చేశెను SII IV, 1352 (శ 1352)

ధవళసంకులవారు *dhavalasamkulavāru* పంచమహా వాద్యకారు లలో నొకరు (శంఖమెమ్ము దవళ) శంఖమూదువారు *Persons who blow canchshell* శ్రీ గోపీనాధ దేవర ప్రిత్తిక్షేత్రాలు ధవళసంకుల వారు ౨ కిన ౧౦ SII X, 422 (శ 1191)

ధా

ధాత *dhāta* ధాతసంవత్సరము *The tenth cyclic year of the Indian Calendar* స్వస్తి శ్రీశకవరుషంబులు ౧౧౯౮ అగు నేంటి ధాత సంవత్సర గురువారమునాండు SII X, 438 (శ 498)

ధాత్రి • *dhātri* భూమి ఒకటి యను సంఖ్యకు సంజ్ఞ *World Numeral one* ధాత్రీ తర్క మహారుద్ర గణితే శకవత్సరే।
SII IV, 1110 (శ 1161)

ధాతువాదము• *dhātruvādamu* ధాతువాదము *Assaying in mineralogy* పదాంటిన ఖడ్గయాగ, ఘుటికా కన్యకావాద, మంత్ర వాద ధాతువాద దూమ్రవాద గారుడవాద రసవాద వాదిగళవి NI Udayagiri, 14 (శ 1160)

ధాన్యము *dhānyamu* ధాన్యములు *All kinds of grain, corn in general, (B)*, ఇటువంటి యేకలాసఖానునింగారు అర్ధంకిసీమలో ధర్మ వరమునందు తనపేర యేకలాసఖానపుర మని పేట గట్టించి యీపేటకు కొంలు ఇచ్చిన వివరం। కాంపులు దున్నిపండించిన నానాధాన్యమున్ను త్రిభాగిలెఖను రాజుకు పాలు ౧ కుళానకు పాళ్ళు ౨ బీడు దున్ని పండిం చిన ధాన్యం రాజుకు పాలు ౧ కుళపాళ్ళు ౪ చెలికి దున్ని పండించిన ధాన్యం రాజుకు పాలు ౧ కుళానకు పాళ్ళు ౩ SII X, 753 (శ 522)

ధాన్యాలయము: *dhānyālayamu* ధాన్యము లుంచు కొట్టు గాదె *Granary*

సీ॥ తిరుచుట్టుమాలియ దివ్యలింగంబులు । గుళ్ళు వజ్రంపురాకోటి గోపు రములు । పాకశాలగేహములు సోపానభాండాగార వివిధధాన్యా లయములు॥ కా వ మ 70

ధారమండపము *dhāramamdapamu* అభిషేక మండపము *A porch for the bath of the deity* శ్రీ విష్ణువర్ధన విశ్వనాథగణ సమస్తప్రశస్తి సహితులైన విశ్వనాథ జీయన వీరు కటుంచ్చిన ధార మండపము ఎత్తింప్పను శ్రీ నరసింహనాథుని భండారమున పెదగాండి ఖండిక చవుకపొలము పుట్టండు ఈపొలము భోగ్యము సేసి ఇధారమండ పము ప్రతిసంవత్సరమున చేఈంవ్వంగ్గలవాండు SII IV, 1002 (శ 1229)

ధారాదత్తము: *dhārādattamu* ధారాపూర్వకముగా నీయఁబడినది (భూమి మొదలగునవి) *Grant(land etc,) with libation of water* ఒడ్డుంగట్టు చెన్నునిపాడ గ్రామద్వయం తీరనది మాలేటి కూడలి పుణ్య సంగమంలోను ధారాదత్తంచేశి నమర్పించాంస్తిమి NI Kandukur,10

ధారాపూర్వకము *dhārāpūrvakamu* ఉదకధారాపూర్వకము *With libation of water* శ్రీ వెలనాంటి గొంకరాజులు శ్రీ త్రిపు రాంతక దేవర అంగరంగభోగాలకు కమ్మనాటులోని గుండేటురరి శేటల పాడు చతుసీమమూను ధారాపూర్వకము సేని ఇచ్చె SII X, 64 (శ 1088)

ధు

ధుప (ధూప) దీపపాత్రలు *dhu (dhū) padipapātralu* ధూపము నకు దీపమునకు నుపయోగించెడు పాత్రలు దూపారతి దీపారతి *The censer and platter* శ్రీ నరహరి తీర్థ శ్రీ పాదాలు శ్రీ కూమ్మ నథునినగరి యంద్దు ధుపదీపపాత్ర ౨ SII V, 1172 (శ 1225)

ధుప (ధూప) పరిచారకులు *dhupa (dhūpa) paricharakulu* దేవాలయమునందు ధూపారతి కొరకు నియుక్తులైన పరిచారకులు *The temple servants employed in connecton with the offering of incence to the deity* శ్రీ విశ్వనాథభోగాన ప్రసాదన్నరలు దుభపరిచారకులు పడిఎడి వారికింగాయ్యన్ ౧ SII V, 1214 (శ 1214)

ధూ

ధూపఘంట • *dhūpaghamta*, ధూపవేళను ప్రయోగించు ఘంట *Bell to ring at the time of incence to the deity* పరిసుల బరగిన పంచమహాశబ్ద ప్రణవంబులతోం గరం మొప్పు ధూపఘంటెయు నరవయ గొంకేశ్వరునికి పళ్యము యిచ్చెను SII X, 151 (శ 1088)

ధూపదీపార్తులు. *dhūpadīpārtulu* ధూపారతి, దీపారతి చూడుడు ధూపారతి, దీపారతి *A censer and a platter* దానయనాయంక కమువారు పెట్టిన సొమ్ములు శ్రీ బలిదేవరకు ధూపదీపార్తులు SII X, 451 (శ 1202)

ధూపవేల *dhūpavēla* ధూపసమయము *The time of incense* శ్రీ మదమరేశ్వర మహాదేవరకు ప్రభాతకాలమున ధూపవేల యప్పటి మంత్రభోనామైన నివేద్యమునకు నిత్యయేను మానికలు వరిబియ్యము లెక్కను గుత్తగానుం గరన యెల్లయ పెట్టిన బిరుదు లేంకయిగద్యలు SII VI, 235 (శ 1080)

ధూపహార్తి. *dhūpahārti* ధూపకలశము *A ceuser* శ్రీమల్లికార్జున మహాదేవరకు హావిబలిఅర్చనలకు యూరి తూర్పున చెఱ్వు వెనక వీరి పొలము పట్టునేల ఇచితిమి దేవరకు అడ్డేనియయుం పరిలయలమునుం జట్టమునుం ధూపఖండ్డయు ధూపహార్తియు దూపార్తియు అఖండదీపములు రెండును జయఘంటయు సంఖమును నించితిమి NI Kavali, 8 (శ 1110)

ధూపారతి *dhūpārati* ధూపమునకై యుపయోగింపఁబడు పాత్ర *An arati in which the incense is burnt A censer* వెలనాంటిలోని అమృతపురాధీశ్వరుఁడైన అమ్మన శ్రీవల్లభేశ్వర దేవర కిచ్చిన జయ ఘంటా ధూపరతి దీపరతి SII X, 215

ధూపావసరము *dhūpāvasaramu* ధూపసేవ, లేక కొలువు *The service of offering incense to the deity* పొందూరి నాగరాజు అనపోతా రెడ్డింగారికి సుకృతముగాను శ్రీరామరామేశ్వరలింగానకు ధూపఅవసరవేళలకు ధూపానకు గుగ్గిలము పెట్టుకొఅకై దేవక్షేత్రము ఖ ౩ న్ను ఆతోటవట్లునివేశనమున్ను క్రయముగొనిపెట్టెను SII V, 129 (శ 1344)

ధూమ్రవాదము *dhūmravādamu* పొగను దెప్పించు నొకానొకవిధమైన విద్య *Science of smoke (the art of producing optical illusion in smoke)* పదాంజన, ఖడ్గయాగ, ఘుటికా, కన్యకావాద, మంత్రవాద, ధాతువాద, ధూమ్రవాద, గారుడవాద రసవాదవాది గళవీ NI Udayagiri, 14 (శ 1168)

ధే

ధేను (దానము). *dhēnu (dānamu)* గోదానము, షోడశమహాదానములలో నొకటి *One of the sixteen great gifts*

ధేనువు. *dhēnuvu* (సం ధేనువు) పాడియావు *A milk-cow* శ్రీకాకొలని శ్రీవల్లభునికి ఆచంద్రార్కముగా నఖండదీపములకు బెట్టిన ధేనువులు ౧౦౦ SII IV, 970

ధొ

ధొర *dhora* అధికారి *An officer* స్వస్తి శ్రీ మన్మహామహారాయ గవపాహిణి స్వామిద్రోహర గండ గుండయనాయనింగారు మెగతలను రాజ్యంబు సేయుచూ నుండి మగతల సమస్తమైన పరివారము చేతాను గమతల శ్రీ స్వయంభూ మల్లినాథ దేవరకు అంగరంగభోగానకు ప్రతివర్షమున్ను బంటువేరను అడ్డుగు ౧ ధొరపేరను రెండు సిన్నాలుం ఇప్పించి చెల్లించెను H A S 19-38 (శ 1219)

ధ్వ

ధ్వజము *dhvajamu*, (సం ధ్వజః) టెక్కెము పతాకము *A Flag a banner* (1) చెల్వయ భీమేస్వరా మహాదేవరగుడి మీన్దిరెణ్డు ధ్వజములు యచన్ద్రార్క్కము కట్టువె ట్టియువెల్లపుట్టము యఱునెలల యక్కపోరిసరియించునకు డకరేమి కోమట్లు SII IV, 1014 (శ 960) (2) శ్రీ మధుకేశ్వర దేవరగుడి శిఖరమునందు గట్టంగల ధ్వజములకు చిన్నఘంటలు మువ్వలు నెదిరిపులనెఱ్ఱ విలాసమున తొంగొడ్లు నమిలిపురుల కుచ్చుల తోంగూడిన రెణ్డుపడవలకుం పురవరి అజ్జల ఎఱపోతు తూలగాను కాంపుల వనమునం చెట్టున మాడలు ౩ SII V, 1081 (1054)

ధ్వజస్తంభప్రతిష్ఠ *dhvajastambhapratiṣṭa* టెక్కెపుకంభ ప్రతిష్ఠ *The consecration of a flagstaff* శ్రీ చన్నకేశవరాయడుకు ఆత్రేయ గోత్రపవిత్రుండైన హింగ్గిరామరాజు కుమారుండు జంగ్గమరాజు ధ్వజస్తంభ ప్రతిష్ఠను తిరుకళ్యాణ మతినడిపించన శేప శ్రీ NI Kanigiri (1) (శ 1575)

న

నః *na* షష్ఠీ తత్పురుషమునందు ఉదంత జడవాచకమునకు వచ్చు ఆగమము అస్వమేధంబున పలంబు=అస్వమేధముయొక్క ఫలము పణ్డరంగు పరుమమహేశ్వరుణ్డు ఆదిత్యభటారనికి ఇచ్చినభూమి యెనుబదివుడ్ల ఆడ్లపట్టునేల దమ్మపురంబున దమ్ముపులుపీనిరఖిఱ్చినవారికి అస్వమేధంబున పలంబు అగు EII, XIX, 47

నః *na* నకరమునకు గుఱుతు. *An abreviation for nakaramu - a land measure* తాల్లూరి చన్నకేశవపెరుమాళ్ళ ప్రతిష్ఠకాలమైనప్పుడు చింతగుంట పట్టను బిందుం వరిచేను న ౧౦ బాదుమాతడికొడుకు ఈపొలానను బందుముచేను న ౧౦

నంజుడ్లు. *namjudlu*, నంజుడు (ఏ) నంజుడ్లు (బ) భోజనమున కిరవుగా పచ్చడి, కూర మొదలైనవి. వ్యంజనము, ఉపదంశము *Condiment, sauce* గంగ్గగొణ్డచోడవలనాంటి బంటని మాలిణ్డివాడ మారట్టడికము వలయుచుట్ట అలము ఏనువుట్లు నేలగట్టా శేషపల్వినంపదలతోఁగూడం ఆడవల్లదేవరదంష్ట్రాటికి మింత్రభోనమునప్పటికి తేపటిసంధ్యకు. దెల్లంత్రాల

కుంచ్చములు ఎన్మిది వప్పుకుంచెణ్డు నెయివతియణ్డును నంజుడ్లు ౩ ట్టికి గాం శ్రీభీమేశ్వరమహాదేవర సన్నిధానమున నిచ్చి శిలాశాసనము పెట్టించితి SII IV, 1323 (శ 1087)

నంద *namda* తొమ్మిది యను సంఖ్యకు సాంకేతికపదము *The symbolic expression for numeral nine* నంద ద్విపాబ్ది పద శీతమయూఖ సంఖ్యా సంఖ్యాత శక శర దుత్తరసంక్రమాణే SII X, 161 (శ 1089)

నందన *namdana* నందన సంవత్సరము *The twenty sixth cyclic year of the Indian calender* స్వస్తి శ్రీ శకవరుషంబులు ౧౧౩౬ఆగునేంటి నందన సంవత్సర భాద్రపద బ ౧ శు నాంటి వ్యతీపాత యోగ యుక్త SII X, 473 (శ 1214)

నందనాబణము. *namdanābanamu* భక్ష్యవిశేషము *An article of food, kind a of eatable* రాయల సింహాచలశాసనము నైవేద్యా నకు నందనాబణం ౮ SII VI, 695 (శ 1441)

నందాదివియ *namdādiviya* నందాదీపము అఖండదీపము (త నందా విలక్కు) *Perpetual and ever burning lamp kept in the inner sanctum of the temple* శ్రీ మన్మహామండలేశ్వర కరికాల చోడమహారాజులు త్రిపురాంతక దేవర నిత్యపడి నివేద్యమునకు నందా దివియకు నిచ్చిన శాసనపత్రము SII X, 62 (శ 1028)

నందావనము. *namdāvanamu* దేవుని పూదోట *Garden of flowers which are appropriated to the temple* శ్రీ విష్ణువర్ధన మహారాజులు — రాజనారాయణ విన్నగఱారువారి గుడి వెలుపలిపల్లిపీరమున విజయంచ్చేసి ఉద్ది నిబన్ధసేసిన పడి నంద్దావనము చేయువారిద్దటి మాడలు ౩ దిన ౧కి తెరసి త్రాలకుంచ్చాలు ౫ SII V, 66

నందికంబము *namdikambamu* నందివిగ్రహము చెక్కిన పొలము సరిహద్దురాయి *The boundary stones of the fields with the image of a bull engraved on it* శ్రీ ప్రమథకవి సిరిగిరి అయ్యం గారికిని లంకెపాటి పొలాన ప్రిత్తి అఇదుపుట్లు లెకా ఖ ౫ నంద్దికంబాలు పెట్టిన చేలు SII X, 510. (శ 1287)

నందికేశ్వరుడు. *namdikēsvarudu* శివుని పార్శ్వచరు డగు సేవకుడు, నంది *Name of an attendant of Siva, the bull on which he rides* సదానందస్వాములవారు దేవతాప్రతిష్ఠ విగ్రహాలు పార్వతి వీరభద్ర చంన్న కేశ్వర మహిషాసురమర్దని నందికేశ్వరుంన్ని చెసిన వారు HAS. 19-59

నందితూము. *namditūmu* కొలమానవిశేషము నందిపేరున వాడుకలో నుండెడి తూము *A measure which went by that name* నివేద్యా నకు బియ్యము నందితూమున తూమెండు నెయి సోలెండు కూరలు మూండు పెరుగు మానెండును SII V, 125 (శ 1218)

నందిమండపము *namdimamdapamu* నందివిగ్రహ ముంచిన మండపము *The porch of the temple in which the image of the sacred bull is kept* శ్రీమోంగలని శ్రీమూలస్థాన శ్రీభీమేశ్వర శ్రీమన్మహాదేవర ముందటి నందిమండపమునందు ధమ౯గం కెట్టిన శిలాకంబము SII X, 511-13 (శ 1287)

నందిమాన : *namdimāna* నందిముద్రగల మాన *Measure stamped with the image or stamp of Nandi* వీనిం కేకొని కొండనూరెలో యుండు తన పుత్రపౌత్రానుక్రమమున నిత్యనంద్ది మానెండు నెయి నడ వంగలవాండు EI VI, 160.

నందిమానిక *namdimānika* నందిముద్రగల మానిక *A manika measure with the image or stamp of a Nandi* మోదాలు ౫౦౹ వీనింకేకొని నిత్యనందిమానిక మానెండునెయ్యి నడవంగలవాండు SII V, 121 కేతనా దేవసటోయుండు నిత్యనందిమానిక మానెండు నెఇ నడవంగలవాండు SII V, 126 (శ 1218)

నందిమెఱవడు. *namdimeṟavadu* (క మెఱవణి మెఱవణిగె *A public procession*) మెరవడి ఊరేగింపు (శ ర) నంది ఊరేగింపు టుత్సవము *The procession of the idol bull, the vehicle of Siva* (1) శ్రీభీమేశ్వర శ్రీమహాదేవర నంద్దిదేవరకు ఆపటిలి యుపేంద్ర దేవర కొండుక మంగ్గిరాజు నందిమ్మెఱవుండునం దేవరకు ట్టిన మేలు కట్టు SII V, 1019 (శ 1211) (2) నందిమెఱవుడు నంద్దిదేవరకుం SII IV, 1038 (శ 1211)

నంబి. *nambi* (ప నంబి బ నంబులు) వైఖానస లేక పంచరాత్రి గమ సారముగ విష్ణ్వాలయమున పూజ చేయువాఁడు *The priest in the Vishnu temple who performs the worship according to Vaikhanasa or Pancharatragama* ఇ సుంకము ఎత్తి దేవరకు శ్రీగంధమూను గుగ్గిలమూను విడెము పోంకలూను ఆకులూ విళ్ళి త్రికాలఅవసరాలకును నంబులు నడుపువారు(గోపీనాథదేవర) SII X, 422 (శ 1191)

నంబ్యరులు. *nambyarulu* పూజారులు *Temple priests* శ్రీ నరసింహనాథుని తిరుమజాను అవసరమందు గోపినంబ్యరులు అప్పనంబ్యరులు వల్లబనంబ్యరులు మేగాపునరసింహనంబ్యరులు నరహరినంబ్యరులు వరుస ఆలావట్టము నిత్యమును ఒకమాళ తెచ్చిపెట్టను SII VI, 902 (శ 1300)

నకరపురుషుడు. *nakarapurusudu* వర్తకగణనాయకుడు *The headman of merchant guild* కమ్మనైష్యలలో కనుప్పుత్తు కులోత్తుంగ్గచోడ నమున నకరపురుషుండైన నగరీశ్వరతమ్మిసెట్టియైన బ్రమ్మిసెట్టికిం జక్కమనాయకుఞాలికి సుపుత్రుండైన కులోత్తుంగచోడ గాంగేయరాయసమయసేనాపతి యైన కన్నిసెట్టి SII VI, 136 (శ. 1071)

నకరపువాడ. *nakarapuvāda* వర్తక సంఘము కాపురమున్న నగర ప్రాంతము *The merchant quarter of the town* శ్రీమధకేశ్వర దేవరకు వీరచోడదేవర నకరపువాడ పుర ఉరివాకిలి ఉత్తరమునాండు కెట్టిన నైవేద్యభూమి పుట్లు ౮ SII V, 1005 (శ 1024)

నకరము: *nakaramu* వర్తకసంఘము *A merchant guild* పెనుగొండశాసను వెంగినవైశ్యుండు నాజెలగోత్రుండు గోటగొమ్మిసెట్టి శ్రీ జలధీశ్వరమహాదేవర దక్షిణోత్తరములం బెట్టిన యఖండదీపములు రెంటికి నిద్దులసానిమున్నూర్వుర్వరవనమునం బెట్టిన రాజరాజమాడలు పది ఈ ధర్మువు నకరము నూట యిబ్బంద్రు దా రరసి రక్షింపంగలవారు SII X, 115 (శ 1066)

నకరము *nakaramu,* నగరు దేవాలయము *Temple* దర్దపనాయకుని లంజియ మదుగుడిసాని వాసమపెట్టిన అఖణ్డవర్తిఞ దివియఒక్కొణ్టికి నకరమున గొల్లకొణ్డపకామియ బోయుణ్డు ఆచంద్రార్కమ్ము నూనియ నఱపంగలవాణ్డు SII V, 1083 (శ 1080)

నకరానవీడు· *nakarānavīdu* నగరు దేవాలయము *Temple* (1) గురువారమున నకరానవీటి ఎఱదపంపున శాలండ పంద్రెండ్రిలోని తటఞాన SII X, 707 (శ 1075) (2) శ్రీకూర్మనాథునికి నకరానవీట పాయికరాయని కొడుకు అయిన కలుంగుదళనాగు మహామండ్లికుండు పెట్టిన గొఱియలు ౫౦ SII V, 1245 (శ 1215)

నగ: *naga* బంగారు వెండి మొదలగువాని పరిమితి విశేషము (సూ ని) *A kind of weight to gold or silver* నాగనబోయుండు సేయించిన కిరీటము ౧ దీనియెత్తు నగ ౨౮ వన్నె ౧౫ SII.IV, 765 (శ 1189)

నగరము *nagaramu* నకరము నగరమువారు = నకరమువారు చూడుడు నకరము వర్తకసంఘమువారు *Merchant community* స్వస్తిశ్రీ పాకలరామయ్యదేవునికి నెల్లూరి నగరము వారి యందు పదుము విత్తుల మడియ పెర్లసెట్టికొడ్కు నిత్యదిపిళపెట్టిన అఖండదీపంబు NI Kandukur, 25 (శ 1242)

నగరసుంకము· *nagarasuṃkamu* దేవాలయమునకు చెందు సుంకము *The duties or fees payable to the temple or deity* ఒరిగాండి ప్రసన్న చన్నమల్లయదేవ నగరసుంకము అమ్మినను విల్చినను SII X, 419 (శ 1189)

నగరిఅధికారి *nagariadhikāri* స్థానపతి *Temple manager,* కాకతియ్య ప్రతాపరుద్రదేవమహారాజులకుం పుణ్యముగాను బొంపిచెల్లి శ్రీ అనంతగోపినాథదేవరకు వెలివొలము పుట్టెండు ఖ ౫ సేనున్న శ్రీమతునగరి అధికారు లైన కొండపెద్దమంచింగారు యిచ్చిరి SII X, 529 (శ 1242)

నగరికట్నము· *nagarikaṭnamu* నగరివారికి చెల్లించు కానిక *Tax or presents to be paid to the government* శ్రీవీరప్రతాప దేవరాయ మహారాయులకుం బుణ్యముగాను సూర్యగ్రహణపు పుణ్యకాలమునందును దళవాయి దేవరాజయ వడయుల వరస్యానతిం మనూరి దేవతల్కు సేసినదమ్మమము .సుంకపుతలారి దేవలంతీరువ లేక సుంకకమ తలారికట్నం నగరికట్నం నుచితముగాను మాని సర్వమాన్యంసేసిరిగాన NI Ongole 132 (శ 1315)

నగరికమతాలు . *nagarikamatālu* ప్రభుత్వము గాథించిన కమ్మతము *Lands leased out by the state.* కోనేటి చినతింమానాయనింగారు ఇచ్చిన చెరువు ధర్మశాసనం—గ్రామానను పండిన నానాధాన్యానకు నగకమతాలను ములువులను భట్రవిత్తిమాన్యాలును సహా విత్తిన పుటిక పుట్టికి కుంచడు మేరసాగింస్తిమి NI Nellore 124 (శ 1504)

నగరినాయంకులు: *nagarināyamkulu* రాజభవనరక్షకులు *Superintendent of the palace or a palace official or guard* స్వస్తి శ్రీమన్మహామండలేశ్వర కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజుల నగరినాయంకులు శ్రీమతు అహివిమోళయనాయంకులు NI Podili 6 (శ 1284)

నగరిపాలు *nagaripālu* ప్రభుత్వము పాలు *The share of the administration or king* శ్రీమన్‌మహామండలేశ్వర శిద్ధరాజు తింమరాజయ్యదేవ మహారాజులు నాదిండ్లి వద్దను వచ్చి అంగడి ప్రజేకు యిచ్చిన కాంపుకు చేనికి పాళ్ల ౧ నగరికి పాలున్ను బీడుకాంపుకు నాలుగు పాళ్లున్న నగరికి పాలున్న పురిచెవికె కాంపుకు మూండు పాళ్లున్న నగరికి పాలున్న యొడ్లచెలిక కాంపుకు రెండుపాళ్లున్న నగరికి పాలున్న SII IV, 810 (శ 1481)

నగరిపాలు *nagaripālu* ప్రభుత్వముపాలు *The share due to the government or estate* చెవుఞ నిమిత్తం యిసంత్సరాన ప్రజలకు కాలులకు యిచ్చిన వివరం వెలిబొలాను పండినట్టి ధాన్యం క్రాహి౦ లెఖను కాంపుకు పాళ్లు ౩ మూడు నకరికి పాలిలెఖను చెరువుల కింద్ద తండిసట్టు ధాన్యం క్రాహి ౩ లెఖను కాంపుకు పాళ్లు౨ను నగరికి పాలిలెఖను యీ ప్రకారంగాను యవ్వరు యేలినా జరుపువారు NI Atmakur 48 (శ 1544)

నగరిశ్రీవాకిలిఅంగరక్ష *nagarisrīvākiliangarakṣa* రాజభవన ద్వారపాలకుడు *Palace guard* కాకతియ్య రుద్రదేవమహారాజుల నగరి శ్రీవాకిలి అంగరక్ష బల్లయ కాళయ వల్లయనాయంకులు SII XI, 425 (శ 1192)

నటుడు· *naṭudu* నట్టువుడు రాజస్థానీయోద్యోగులలో నొకడు *A dancer, one of the official of the king's court* చూ గ్రామేయక *see Grāmēyaka*

నట్టవ *naṭṭava* నాట్యకత్తె *A dancing girl* శ్రీ కూమ్మనాథ దేవరకు గంగ్గాదేవి మహాదేవింగారు నిబంద్ధ దత్తము ఉభయదీపాలందు ఆలవట్టము ఒక ౧ నట్టవ తల్లు కొలువం గలదు నట్టవ తలాశాన్కినిత్య ప్రశాదము కుడు తు ౧ అప్పముం ౧ విడియము ౧ నట్టవతలుకు జీతము గండమడ ౧ SII V, 1225 (శ 1271)

నట్టువుడు *naṭṭuvudu* నట్టువకాడు వేశ్యాదిజనములకు నాట్యము గరపువాడు *A dancing master* ఈ సంప్రదాయము నట్టువుని జీతము పండాదికి నాలువుమాడలు ఎన్మిదిచిన్నాలును నిత్య నాలువు కుచాలు కూడును తమల మొక్కండును నెలకు అపాలు నాల్వను SII V 1188 (శ 1172)

నట్టవోజు: *naṭṭavōju* నాట్యోపధ్యాయుడు *Dancing master* మూలస్థాన కేశవదేవర నివేద్యము ఖ ౩, ఈదేవరపూజారి ఖ ౩ పౌరాణికుల ఖ ౩ నట్టవోజు ఖ ౬ SII IV, 663.

నట్టువముట్టువకాండు *naṭṭuvamuṭṭuvakāmdu* (త నట్టువముట్టువ కారః) మేళనాయకుడు. వాయిద్యకారుడు *Dancing master and drummer* శ్రీ మన్మహామండలేశ్వర రామరాజు కోనేటయ్యదేవ మహారాజు కొమారుండు తిమ్మరాజుగారు రఘునాయకులకు తిరునాళ్లు సాగించ్చి నడచుమర్యాద—ప్రకారము తేరుమీందను తిరువీధుల వేంచేసియిప్పుడు తేరుమీందను నట్టువ ముట్టువకాండు పరిచారకులు వుండి యంత రువునను వంచాహాణంవారు వొకరం తలపాగచుట్టుక మోలనువచ్చడం పిరిచుట్టు చుట్టుకం నోనల గంధంబొట్టుమాత్రం వెట్టుకొని విడెంకాయకవులిన్ని గూంటమున్ను చేతం బట్టుక చిలకొడవలం తీర్చుకవచ్చువారు NI Udayagiri, 20

నడచివచ్చు · *nadacivaccu* నడచుచున్న సాగివచ్చు *In continuous enjoyment* తిరుమయదేవ మహారాజులుంగారు వీర గంగయ్యకు ఇచ్చిన ధర్మశాసనపత్రిక మానాయంకరానకు జెల్లివచ్చె వుదయగిరి దుర్గమందును శ్రీరగునాయకులకు పూర్వానకు నడచి వచ్చె గ్రామాలు చిల్లరవరకులవచ్చే ఆదాయమున్ను నిత్యమున్ను కోవిలకు నిత్యనై వేద్యాదులు దీపారాధనకు ధారవోశి యిస్తిమి NI Udayagiri, 22 (శ 1474)

నడచు · *nadacu* చెల్లు *To belong, accrue* ఆ ఎఱక సముద్రమున సత్రము వదియేవురకు నడచునట్టుగా మర్తురులు ౩ వండెడివారికి మత్తురు ౧ విద్యార్థులకు గ్రాసవానమ్యులకు మత్తురులు ౪ చలివందిరికి నీడ్లు నడపెడి వారికి అర్ధ HAS 13-39

నడచు *nadacu* ప్రవర్తించు *To behave* యీధర్మానకు యేలా కూడినాకు జంగానీకం గాక తప్పినడచువారు గోహత్య బ్రంహ్మహత్య మొదలయిన పంచమహాపాతకాలాను పొందువారు NI Kandukur, 83 (శ 1448)

నడచు. *nadacu* నిశ్చయపఱచు *To ensure* తంగెళ్ల చెరువు కిందను నిసెలల వ్యవసాయము నడవ బ్రాంహణ స్థానమాన్యాలు నగరి కమరు సహితము గాను NI Kandukur, 83 (శ. 1448)

నడపు. *nadapu* ఇచ్చు *Provide* మొదవులు ౨౫ వీనిం కేకొని నన్దిబోయిండు తనవుత్రానుపౌత్రికము నెఱదీపానకు నిత్య మానెండు పమరు నడపంగలవాండు SII VI, 633 (శ 1184)

నడితరము. *naditaramu* నడిపంక మధ్యభాగము *The central part* మట్టివాడిచెఱువు వెనకమాగలి నడితరం వరిచేను పట్టునినూఱు NI Atmakur, 45

నడుపు. *nadupu* యథావిధిగ జరిగించు *To celebrate with appropriate rites* పెంగ్గి రామరాజు కుమారుండు జంగ్గమరాజు ధ్వజస్తంభ ప్రతిష్టను తిరుకల్యాణమహోత్సవము నడిపించిన శేవ శ్రీ NI Kanigiri, 1 (శ 1575)

నడుపు: *nadupu* నిర్వర్తించు నెఱవేర్చు, *Execute, carry out* ఇ ధర్మానకు లోనై నడ్పక యెవ్వరు కుంఠిత పర్చినాను గంగకత్తర గో బ్రాంహలను వధియించ్చిన పాపానపోదురు NI Kandukur, 80 (శ. 1564)

నడుపు : *nadupu* సాగించు *To continue, to supply* గోపతి ప్రోలబోయండు పల్లెబోయండు నిత్యపోలెండునెయి ప్రోలబోయ్ని కొడుకు మారెబోయిండు నోలెండునెయి నడ్పువారు SII VI, 90 (శ 1168)

నడుము: *nadumu* మధ్యభాగము *An intervening space* శ్రీభావ నారాయణదేవుని తిరుచుట్టుమాలో ఆదిమూలం గుడి గోపాళదేవుళం నడుము క్రొత్తగాను అయిత్తం చేయించి SII. V, 25 (శ.1424)

నడ్మ *nadma* నడుమ మధ్యభాగము *Middle* నాల్గువేలూంటనన్నూట నల్వది నాల్గులింగంబుల నడ్మ వెలసి సిద్ధవంద్యుం డైన చెంజెల్ల కపోతేశ్వర దేవరకు SII VI, 597 (శ 1169)

నడ్మ· *nadma* నడుమకాలము *Meanwhile, the intervening time* దీనివెవ్వరేని నడ్మ వక్రమ్ము సేసిన వారు గంగ్గకఱుత వేయిగవులం వధియించ్చిన పాతకమునం బోదురు SII X, 707 (శ 1075)

నన్నూఱు *nannūru* నాల్గునూర్లు *Fourhundred* నాల్గువేలూంన నూఁటనల్వదినాల్గు లింగంబుల నడ్మనెలసి సిద్ధవంద్యుండైన చెంజెల్ల కపోతేశ్వరదేవరకు. SII VI, 597 (శ 1169)

నఫర్‌నఫర్ : *nafarnafar* (అ నఫర్) ఒక్కొక్కడు, ఒక్కపనివాడు *One hand, workman* ఆమూరు మరాకారం ఖండాలున్ను మొదలుగాను దివాణ్యం ముట్టువచ్చి నానారొఖ్ఖాలకు నాధాబాబులకున్ను లోనుగాన్ను నఫర్‌నఫరుకి ప్రత్యేకాలు మక్తాను తీర్చుచేసిన ప్రకారము SII VI, 711 (శ 1515)

నమయించు *namayiñcu* నిర్మించు *erect* గుడ్లుప్రాకారంబు మంటపంబును నమయించిన నంపన్నుండు SII X, 3

నమస్సవిత్రే : *namassavitrē* సూర్యునికి నమస్కారము. *Salutation to the Sun Invocation of the Sun (Inscription of Jayasimha I)* నమస్సవిత్రే చాళుక్య ప్రథమ జయసింహుని పెదవేగి శాసన ప్రారంభము EI XIX, 43

నమ్మాళువార్లు · *nammāluvārlu* పన్నిద్దఱాళ్వార్లలో నొకడు ద్రావిడ ప్రబంధకర్త *One of the twelve Vaishnavaite saints.* నమ్మాళువార్లుఁ తిరుతేరు తిరునాళ్లు తిరునక్షత్రాల తిరువీధులు వేంచేసి నప్పు డల్లాను SII IV, 280. (శ 1478).

నయకనరకము (నాయకనరకము) *nāyakanarakamu* నికృష్టమైన నరకము నరకములో నధమ మైనది *The worst of the hells* ఈ వృత్తి ఎవ్వండేని అపహరించిన వాని పితృపితామహులు ౬౦ వేలేండ్లు నయకనరకానం పడుదురు (తూర్పు చాళుక్యులు) SII X, 4· (శ 925).

నయనములు : *nayanamulu* నేత్రములు రెండు కండ్లు *Eyes* సంఖ్య రెండు *A symbolic expression for numeral two* శాకాబ్దె నయనే ఖశేందుగణితే గూఢప్రతిశిరగే SII X, 146 (శ 1082)

నానాదేశినగరసంఘము. *nānādēśinagarasaṃghamu* వివిధదేశీయులైన వర్తకుల సంఘము *Guild of merchants from various countries* శ్రీత్రిపురాంతక శ్రీమన్మహాదేవర అంగరంగభోగాలకు శ్రీనగరేశ్వర పాదపద్మారాధకులైన నానాదేశినగరం సంఘానను పొత్తపినాంటి అంతవట్టూను త్రిపురాంతకం వేంట నమ్మిన సరకునకు మాడకు రెండేసి కసరివీసాల లెక్కను మగమ ఇచ్చిరి SII X, 429. (శ 1192)

నానాదేశిపెక్కంద్రు : *nānādēśipekkamdru* నానాదేశిపెక్కుంద్రు వర్తకులు *The merchants who belong to different parts of the country* శ్రీ గోపినాథునికి గణపమదేవులు దీపానకు యొకగానుగును సమర్పణాన నిచ్చి ఉభయ నానాదేసింపెక్కుంద్రును గోపినాథునికి మాడపరకునందు విలిచిరి ఆకుమోపునను ౨౦ ఆకులును ప్రత్తిబొద్దున ఇచ్చిరి. SII X, 381 (శ 1108)

నానాదేశియాగతులైనతపసులు: *nānādēśiyāgatulainatapasulu* వివిధదేశములనుండి వచ్చిన సన్యాసులు *Religious mendicants coming from various countries* సప్తగోదావరీకర్తణసింగ్గల శడారలపెట్టిన మటమునం గుడ్వంగల నానాదేశియాగతులైనతపసులు బ్రాహ్మలునుంగా ముప్పణ్డ్రికుం శెరొక్కనికం బడిఎన్మిదియైన డంగ్గుంబాలకు ౧ మ ౧ గా బ్రాహ్మలముప్పంద్రకు దిని ౧ణ్టికి విడ్వం డంగ్గుబ్రాలకు ౩౨ మ ౯ పప్పు కు ౨ నెయి మ ౩ SII IV, 1248 (శ 1084)

నానాధాన్యాలు: *nānādhānyālu* వివిధరకముల ధాన్యములు *The different kinds of paddy* త్రిపురాంతకము అంగడి బియ్యము పెసలు నువ్వులు మొదలైన నానాధాన్యాలూను అమ్మవచ్చిన సరకులకు మాడకు మానెండేసి కొలుచు లెక్కను ఎల్లకాలమూనుం శెట్టువారుగా నిచిరి SII. X, 473. (శ 1214)

నానావిధపిండివంటలు. *nānāvidhapiṃḍivantalu* వివిధములైన పిండివంటలు *The various kinds of pastry* వల్లభసంబ్యారులు శ్రీనరసింహనాథునికి నైవేద్యములు అప్పాలు పాయసాలు నానావిధ పిండివంటలు విడియాలు లోనైన వస్తువులు ఆరగించ్చుటకు శ్రీభండారమున పెటిన గండమాడలు SII VI, 1140 (శ 1215)

నానావిధపుష్పాలు: *nānāvidhapuspālu* రకరకముల పువ్వులు *The different varieties of flowers* నారాయణసేనాపతులు శ్రీనరసింహనాథుని నగరియందు చేసిన ధర్మ్మణవులు ఇందుల కాయకూర సత్రమునకున్ను నానావిధ పుష్ప మాలలు శ్రీ నరసింహనాథునికిన్ని ప్రతి దివసమున్ను తెచ్చిపెట్టెడి దానరులిద్దరుకున్ను నిబంద్దాలు ఆలువుంగా SII VI, 904 (శ 1218)

నాపితుడు *nāpitudu* మంగలి ఈ శాసనములో మంగళ్ళపై పన్ను సూచింపబడినది *Barber. A tax on barbers is indicated in the inscription* (చూ ఆపణము). *See āpanamu*.

నాభిలగోత్రము. *nābhilagōtramu* ఒకానొక వైశ్యకులగోత్రము *The lineage of a vaisya family* (1) తస్మాదస్మాం నాభిలగోత్రాదత్ర సవిశాత్రిత్పుణ్యచరితాత్రి జువ్వనగుప్తః కన్నయగుప్తస్య మణాయశాం తనయావేతా॥ SII VI, 651 (శ శ 1009) (2) పెనుకొండ నాభిలగోత్ర సోమిసెట్టి SII IV, 754 శ (1057) (3) పెనుగొండ శాసను వెంగిన వైశ్యుండూ నాబెలగోత్రుండు గోటకొమ్మిశెట్టి SII X, 115 (శ 1066)

నామజాదు. *nāmajādu* (హిం నామ్జద్) *Nomination, appointment (f)* హజరతి యిభురాహిం పాదశాహ వొడయులుంగారు తమ నామజాదు అంప్పితేనూ ఘాటిగ వేంగి వుద్దగిరి దార్గొకాని SII X, 751 (శ 1514)

నామసంకీర్తనకొలుపు *nāmasaṃkīrtanakolupu* దేవుని వివిధ నామముల చెప్పుచూ చేయుకొలుపు లేక సేవ *The worship by uttering innumerable appellations of the deity* శ్రీ నరసింహభారతి శ్రీపాదాలు శ్రీ నరసింహనాథుని సన్నిధిని నిత్యమున్ను ఉభయ ధూపాల యందున్ను నామసంకీర్తనము సేయను పెట్టిన కొలువులు ఈ ప్రసాదము భుజించి ఉభయధూపాలను సంకీర్తనము చేయంగలారు దత్వా వృత్తిమయూయుజద్దశజనాన్ ధూపద్వయే సన్నిధౌ గాతుం శ్రీనరసింహ భారతిమునిః స్వాభీష్ట సిద్ధ్యైసదా। SII. VI, 890. (శ 1281)

నామావలి. *nāmāvali* వంశానుక్రమము, వంశవృక్షము *The pedigree* ఇట్టి శ్రీ గొంకరాజుల కిష్టభృత్యుడైన సరణయ నామావలి యొట్టిదె। SII. X, 151 (శ 1088)

నాయంకర(ఱ)ము: *nāyaṃkara(ṟa)mu* కొంత భూభాగముపై సర్వాధికారముగల స్వామ్యము. *A chiefdom, lordship* (1) శ్రీ కులోత్తుంగ్గ చోడదేవర దండనాయక గుండయకొడుకు శ్రీ మన్మహామండలేశ్వర కామదేవ చోడమహారాజులు ఉండ్డ నాయకరామున శ్రీ త్రిపురాంత మహాదేవరకు అఖణ్డవర్తిదీపమునకు ఇచ్చిన SII. X, 68 (శ 1033) (2) కాకతియ్య ప్రతాపరుద్రదేవరాజులు ప్రిథివి రాజ్యముసేయుచు నుండ్డంగాను ఆ నగరి శ్రీ వాకిటి ఎఱ్ఱయ వెంకంగారు తమ నాయంకఱము స్థలము పెనుంబులువు ఉప్పలపాడు SII X, 509 (శ 1236), (3) శ్రీమతు హిందురావు సురథాణి తిమ్మారెడ్డింగారు రావూరి కేశవ పెరుమాళ్లకు ఇచ్చిన ధర్మశాసనము శ్రీ పురుషోత్తమదేవు గజపతిమహారాయలు మాకును కృపసేయను అవధరించ్చిన నాయంకరములోను రావూరను ఖ ౪ SII X, 731 (శ 1418)

నాయంకఱవట్లు. *nāyaṃkaṟavaṭlu* నాయంకరపట్టులు లేక స్థానములు, నాయంకఱమునకై ఇచ్చిన గ్రామాదులు *The villages granted as nayamkaras* కొండపల్లిమొదలైన కొండల నడుము గొల్లపూండి కొఱూరు వెలంగవేఱు యాలప్రోలు మొదలైన రాచఱికాను నాయంకఱవట్లును అగ్రహారాలాను కటాన వస్యతూ మిస్తిమి SII X, 563 (శ 1312)

నాయంకులు. *nāyaṃkulu* ప్రభువు, ముఖ్యుఁడు శ్రేష్ఠుఁడు రఘునాయకులు, రఘుకులముఖ్యుఁడు లేక శ్రేష్ఠుఁడు *The lord Raghu* శ్రీమద్రాజాధిరాజపరమేశ్వర తింమయదేవమహారాయలు అయ్యవారు వజ్రసింహాసనారూఢులై యేలుచునుండి మాకు అమరానకుం జెల్లె తరివేలముస్తితిలోను రావ అనే గ్రామానకు ప్రతినామపు గ్రామము రంఘునాయంకులసేవ నేను కొని వుండేది NI Udayapur 19 (శ 1587).

నాయకంపువారు : *nāyakampuvāru.* నాయంకరము వహించినవారు బిరుదును సూచించును *A title indicating the holding of naya mkara* (1) కాకతియ్య రుద్రదేవ మహారాజులు అంగరక్ష పర్వతనాయంకపువారు SII X, 424 (శ 1191) (2) స్వస్తి శ్రీమతు నిన్యం కవీర శాలా ఇవి మల్లికార్జున నాఇంకపుదారు ఇచ్చినమేర SII X, 422 (శ 1191)

నాయకనరకములు *nāyakanarakamulu* మహానరకములు *Great hells* ఈ ధర్మానకు ఎవ్వరే బాధ సేయుదురు వారికి అనేక బ్రహ్మకల్పాలు నాయకనరకములు HAS 13–27 (శ 1156)

నాయకాణి *nāyakāni* నాయకుని భార్య నాయకునికి మహత్వర్థక రూపము *The fiminine gender of nayaka* (1) శ్రీదమాయి సేనాపతి శ్రీ నరసింహనాథునిసన్నిధి ఒక అఖండదీపము వెలుంగుటకు పెట్టిన మోదాలు ౨౫ వీరి భార్య్యగ శ్రీపార్వతినాయకాణి ఒకఅఖండదీపము వెలుంగుటకు పెట్టిన మోదాలు ౨౫ SII VI, 935 (శ 1219) (2) శ్రీఎరుమహాసేనాపతుల భార్య్యగ ఉమాదేవినాయకాణి పెటిన అఖండదీప మొక్కంటికి మోదాలు ౨౫ SII VI, 938 (శ 1286)

నాయకురాలు *nāyakurālu* నాయకునకు స్త్రీలింగరూపము *The fiminine gender of nayaka* (1) నకరపురుషుం డైన నగరేశ్వర తమ్మిసెట్టియైన బ్రమ్మిసెట్టికిం జక్కమ నాయకురాలికి సుపుత్రుం డైన కన్నిసెట్టి SII VI, 136 (శ 1071) (2) కళింగదళనాగు మహామండలికుండు అతిధర్మ్మశీల యగుచున్న తనభార్య్యగ మాంకనాయకురాలి సహితుండై భూరిగుణాయామాంక మాఖ్యయా నాయక్యాసహ॥ SII VI, 928 (శ 1218)

నాయనింగారు *nāyanimgāru* నాయడు నాయనింగారు కొందఱు సామంతప్రభులకు బిరుదు *A title for certain subordinate rulers* అఱలూరి శ్రీ ఇష్టకామేశ్వర శ్రీ మహాదేవరకు రుద్రనాయనింగారు చేసిన దమ్మదానం। NI Ongole 7 (శ 1286)

నాయకుడు *nāyakudu* ఒక బిరుదు దండనాయకుడు ప్రభువు అధికారి ఈ శాసనములో బ్రాహ్మణ నామాంతముల ప్రయుక్తము *A title, a commander, master, officer, suffix added to the nanmes of brahmins who held that office* (1) శ్రీవేంగీవసుధాంగనాతిలక మై శిష్టతమాదేవ బృందావానంబగు వానరంబుపతి యుద్యత్కీర్తి యజ్ఞత్రయ వ్యావర్ధిష్ణు మహిష్కృత ప్రకటపున్యారంభుం డై యొప్పె నచ్యావిం బోతనసోమయాజి నిచితబ్రహ్మండతేజుం డిలన్ అతనికి నాత్మజుండు సుజనాగ్రణి దొడ్డపనాయకుండు SII IV, 675 (శ 1062) (2) మూలఘటికాన్వయ ద్విజకులతిలకుం డైన భారద్వాజగోత్రుం డైన వెలంట్టూరి దండనాయక వేమనాయకు కొడుకు బడెయనాగరాజు మఱంది నారాయణుండు SII X, 139 (శ 1078)

నాయుడు: *nāyudu* గొప్పవాడు చతుర్థవంశమునకు చెందిన గొప్పవారి బిరుదు *An honorific affix to the names of status belonging to fourth caste* యెల్లగడ్డవారి వంశమనెటి పాలసముద్రమందు పూర్ణచంద్రుడై ఉద్భవించ్చినటువంట్టి రాజానాగేశ్వరనాయుడుగారు. SII V, 79 (శ 1718)

నారికేరాలపట్టు *nārikērālapāṭṭu* నారికేరాలుగల తోట స్థలము. *Field, or part of field, where cocoanut trees are grown.* ఇ బోఇనికి పాఅవల్లిని యరిదక్షిణాన గొడ్లావారి ఇదువ ఇల్లును పెడలును ఒకటి నుఋనారికేరాలపట్టు తాడ్లునాలుగు మావిండ్లుచింతలుసహితము గాను SII V, 126. (శ 1218)

నారుదినము. *nārudinamu* మంగళవారము, *Tuesday (M M A)* అమలశకాబ్దములు గరనహస్రకరశశి సంఖ్యంగం బౌమ్యముసితపక్ష శైవతిథి నారుదినంబున నుత్తరాయణం బమరిన సంక్రమాణంబున (శుద్ధ ౧౦ మంగ్గళవారమున) SII VI, 215 (శ 1122)

నాల్కు : *nālku* (క నాల్కు త నాన్గు) నాలుగు *Numeral four.* ఇరవదియాదినాల్కు మఱున్నుఋనేల EI XXVII, 42-B (600-700*AD*)

నాల్గువేలనన్నూటనలుపదినాల్గు. *nālguvēlanannūṭanalupadinālgu* నాలుగువేల నాలుగువందల నలుబదినాల్గు *Four thousand four hundred fourty four* (1) నాలుగువేల నన్నూట నలువదినాల్గు లింగంబుల నడుమ వెలసి। సిద్ధవంద్యుం డైన చేంజెఋవుల కపోతీశ్వరునకు భక్తశాశ్వతముగ SII VI, 598 (శ 1085) (2) నాల్గువేలూం నన్నూటనల్వదినాల్గు SII VI, 597 (శ 1169)

నాళికేరపుచెట్టు *nālikērapuceṭṭu* కొబ్బరిచెట్టు *Cocoanut tree* వీరమరము నాళికేరపుచెట్లు ఒ ణ్టికి నీడ్లు పోయజెట్టిన చి ఒ SII V, 1268 (శ 1184)

నావకంభము *nāvakambhamu* నామస్తంభము స్వనామాంకితమైన స్తంభము *A stone pillar erected in his own name or by himself* కొట్యదొన శ్రీ బల్లీశ్వరమహాదేవరకుం గలకనివ్వారణముగా గుడి యెత్తించి యిదేవరకుం బూజపునస్కారములకు హావిబలి యచ్చనలకు సానులకు మానులకు విత్తులు వడసి పెట్టించ్చి నిలిపిన నావకంభము. SII VI, 605 (శ 1072)

నాహిడు : *nāhidu* నాయడు సూద్రకుల బిరుదము *A honorific suffix to the names of certain distinguished fourth caste persons* వెల్పునూరి శ్రీరామేశ్వరమహాదేవరకు దన్నవాడ అమరీశ్వరస్థానము ప్రవిత్తిమంతుండైన కడియమనాహినికి దాయమసానికి సుపుత్రుడైన ఎఱ్ఱమనాహినికి SII X, 321 (శ 1170)

ని

నింగిశశులుకలయంతకాలము . *nimgiśaśulukalayamtakālamu.* నింగియును శశియును గల యంతకాలము నింగి=ఆకాశము శశి=ఆకాశము చంద్రుడు వెలయునంత కాలము అనగా శాశ్వతము *As long as the sky and the moon exist* ఇల నమరాద్రినాథునకు

(18

నల్లమహీపతికి కీర్తికిం బొలువుగ వెన్నమాంబికకుం బుట్టిన అతనిగామిదేవి మిక్కిలి సిరినంతతిం బడసి కేశవదేవరకును ముదంబుతో నిలిపె నఖణ్డదీప మొగి నింగ్గికళలుగలయంత్తగాలమును। SII VI, 647 (శ 1070)

నికోబతు *nikōbatu* (ప నికబత్ హిం నకబత్) కీర్తి *Fame* కసుచే తాండికొండ్డితా॥ శ్వరతువనికోబతుప హాన్నవజారతు వశహం మృత్తుదస్తుగహ సైదు అబ్దుల్లాంగారి మొకాసా వుండ్డంగాను SII X, 759 (శ 1585)

నిగావానులు *nigāvānulu* (ప నిగాహ్‌బాన్ హిం నిగహబాన్) కావలావాడు *Watchman* చెర్వుతూము తేజఖాను ఖావందుదారునిగారు కట్టించిరి అశ్రద్ధచేసినవారిచేత దాశభాగం పుచుకొని యవ్వరు నిగావానులు వచిన వచిన దశభాగం చెర్వుకు మరహంమతు చేయింప యీ చెర్వుకు అచ్చెర్దచేశినాడు తి(రు)లు అయిరా మశీదులో పందిని కోశినట్టు తెల్గావారు అయిరా కాశిలో గోహత్య బ్రంహ్మత్య చేసినట్లు SII X, 765. (శ 1600)

నిచ్చఅడ్డెండు. *niccaaddemdu,* నిత్య అడ్డెడు, నిత్యమును రెండు మానికలు *Daily two manikas (measure)* యీదేవరకు నరసియ పెగ్గడ గుండెన దీవమువెట్టించి యిచ్చిన గొఱియలు ౫౫। వీనిం కేకొని పోలిశెటోయు తమ్ముడు కుంద్దనయు నల్లుండు గామెయునుం దమ పుత్రానుపౌత్రిక మొక్కొకడ్లు మానెండుసేసి నెయిగా రెండుదీవములకు నిచ్చ అడ్డెండు నేయిద్దలుం బోయంగలవారు SII IV, 667 (శ 1064)

నిచ్చముప్పంద్రుదేశాంత్రులు *niccamuppamdrudēśāmtrulu* నిత్య ముప్పదిమంది పరదేశవాసులు *Daily attendance for thirty persons belonging to other lands* పొత్తతినాటిలోని అటుతుతేవుల మహాస్థానమునం బరశురామేశ్వరదేవరకు నొకపాలు ఇంద్దలిసత్రం నిచ్చముప్పంద్రుదేశాంత్రలకుంగాను బ్రోలికొండ్డూర SII X, 448 (శ 1209)

నిజకార్తికమాసము. *nijakārtikamāsamu* శాసనములోని కాశయుక్తి సంవత్సరములో రెండు కార్తీకమాసములు వచ్చెను సూర్యసంక్రాంతి లేనికార్తికమాసమునకు అధికకార్తిక మనియు సూర్యసంక్రాంతి గల కార్తికమాసమునకు నిజకార్తికమాస మనియు పేర్లు స్వస్తి శ్రీశుభశక వర్షంబులు ౧౧౮౦ అగు నేంటికాలయుక్తి సంవత్సర నిజకార్తీక శు ౧౫ సుం నాంట్టి సోమగ్రహణ నిమిత్తమున . SII X, 359 (శ 1180).

నిజభ్రిత్యుడు (నిజభృత్యుండు) *nijabhrityudu* స్వకీయసేవకుండు *A personal attendant* అటుమనంగంటి పురవరాధీశ్వరుండును దేవబ్రాహ్మణ పాదానుదానుండును నైన కావయనాయకేశ్వరుని నిజభ్రిత్యుం డైన తుంమిడి ఉప్పలపుంబ్రోలు వేంక SII. IV, 950

నిజనామాంకితము. *nijanāmāṅkitamu* తనపేరు గుఱుతుగా వేయబడినది *Named after oneself.* గంమనాంటిలోనం బావ్వకసముద్రతీరంబున మానోపల్లియందు నిజనామాంకితంబుగా శ్రీ చంద్రేశ్వర శ్రీ మహాదేవుని శ్రీమతు గణపతిదేవమహారాజులకు ధర్మువుగా ప్రతిష్ఠించెను శ్రీమండపసమన్వితంబుగా గుడి ఎత్తించి శ్రీమత్పొయ్యగిరి దండనాయకచంద్రుండు శ్రీ చంద్రేశ్వర శ్రీ మహాదేవునికి అంగరంగభోగంబులకు ఎఱ్ఱచెఱుగొనసపూండిని గణపతిదేవమహారాజులకు ధర్మువుగా నిస్తిమి NI Ongole, 45 (శ 1140)

నిజరాజధాని *nijarājadhāni* స్వకీయ ప్రధాననగరము *The capital of the King His own capital* స్వస్తి శ్రీ మణ్డలేశ్వర కాకతియ్య రుద్రదేవమహారాజులు ఓరుంగల్లు నిజధానిగాను సుఖసంకథావినోదంబుల బృథివిరాజ్యంబు సేయుచుండ్డంగాను SII X, 472, (శ 1214)

నిజస్వామి *nijaswāmi* స్వకీయప్రభువు *One's own master, or superior or lord* శ్రీ మహామండలేశ్వర కాకతియ్యరుద్రదేవమహారాజుల చప్పరవాకిటి అంగరత బొల్లినాయంకులు తమ నిజస్వామి యైన SII IV, 707 (శ 1191)

నిజహితుడు *nijahitudu* తనయిష్టుడు *A friend who gives good advice* మహమదుసాహసులు తాని నిజహితుం డైన మసనద పలికు తుపనమల్కిఒడయులుంగారు SII X, 743 (శ 1452)

నిజాము *nijāmu* (ప నిజాం హిం నిజాం) ప్రధాన పరిపాలకుండు శ్రీ మన్మహమంద్దు కుల్లికుదుపా నిజాం శ్రీపాదశాశానసే। SII X, 750 (శ 1512)

నిజోగము *nijōgamu* నియోగము (సం నియోగః) ఏర్పఱచిన కార్యము *Appointed task or duty, any business committed to one's care* ఇద్దఱవశనను పెటిన మోదాలు ౪౦౦ ఇంటికిన్ని వీరికి జీతానకు పెటిన మోదాలు ౧౨౦ పై ఇనిజోగంపెటను మోదాలు ౨౮౦ ఇనిజోగం అచంద్రార్కస్తఇగాను బెటంగలాండు SII VI, 1124 (శ 1310).

నిజోగి *nijōgi* నియమితుడు నియోగి *A person who is engaged for a work* ఇ దీవనకు నెఇ నిత్య అడ ౧ లెఖతు ౭॥ తెచి పెటను నిజోగి సింగరిఖలారి కొడుక్కు తిపిరి సేనాపతి SII VI, 970 (శ, 1346)

నితుండిగోత్రము *nitumdigōtramu* ఒకానొక బ్రాహ్మణఋషి గోత్రము- *The lineage of a brahmin following from a sage* కుమారస్వామిభట్టః అణ్ణమణిభట్టః ఇతి నితుండిగోత్రజాః EI V, 10 (శ 1024)

నిత్యఅడ్డెండునెయి. *nityaaddemduneyi* నిత్యము అడ్డెండు నెయి ప్రతిదినము అడ్డెడు నెయి *A daily measure of two manikas of ghee* శ్రీ గుండమాంబికా మహాదేవి దనకు ధర్మార్థముగాను ఈ అఖండదీపములు రెంటికని నిత్యఅడ్డెండునెయి వోయంగలవాండు SII IV, 974 (శ 1054)

నిత్యకుంచెండునెయి *nityakuṁceṁduneyi* ప్రతిదినము నాలుగు మానికల నెయి *A daily measure of four manikas of ghee* శ్రీ భావనారాయణదేవరకు మోట్టుబల్లి ఒంనమోనారెబోయుండు దమ తంౘ్రడి రిత్తనల్లెబోయునికినిం దమ తల్లి మాంకాౘ్యసానికిని ధర్మార్త్థముగా నఖండవర్త్తి దివియకుం బెట్టిన గోవులు ౨౦। వీనిం జేకొని తన పుత్రానుపౌత్రికముగాను నిత్య కుంచెండు నెయి ఆచంద్రార్కముగా నడుపువాడు SII VI, 162 (శ 1209)

నిత్యతవెండుచమరు . *nityataveṁducamaru* నిత్యము తవెండు చమురు ప్రతిదినము అర్ధమానిక నూనె *A daily measure (half manika or two solas) of oil* శ్రీకాకొలని శ్రీవల్లభునికి అరదీపము పెట్టి ఈ దీపముతోనే జేకొని నిత్య తవెండు చమురు ఆచంద్రార్కముగా నడుపువాడు SII IV, 964 (శ 1188)

నిత్యతవ్వెండునెయ్యి *nityatavveṁduneyyi* ప్రతిదినము అర్ధమానిక నెయ్యి *A daily measure of half a manika of ghee,* వీరే మఱియు అరదీపానకు నిచిన మాడలు ౧౩ వీనిం జేకొని కావబోయుని కొడుౘ్క కొమ్మనబోయుండు నిత్యతవ్వెండు నెయ్యి నడపంగలవారు SII VI, 99 (శ 1582)

నిత్యతూమెడువడ్లు *nityatūmeduvadlu* ప్రతిదినము తూమెడు ధాన్యము. *A daily measure of one tumu of paddy* శ్రీ శంకర మహాదేవరకు నఖండదీపమునకు నిత్యమానెండు నమరూ నివేద్యమునకు నిత్య తూమెండు వడ్లు నాచంద్రార్కముగా నిచ్చితిమి SII VI, 617 (శ 1067)

నిత్యదీపము· *nityadīpamu* దేవుని సన్నిధానమున ప్రతి దినమును నియతముగా వెలుఁగుటకుఁ పెట్టు దీపము *A perpetual light placed before the deity* శ్రీమతు నరేంద్రీశ్వరదేవర నిత్యదీపానకు శ్రీమన్మహామండలేశ్వర కాకతియ్య దుద్రదేవమహారాజులకుం బుణ్యముగాను శ్రీక్రిష్ణవెణ్ణానదీ తీరంబున కొల్లూరి అడ్డకట్ట సుంకమువలన SII X, 447 (శ 1201)

నిత్యనిబంధము *nityanibaṁdhamu* నిత్యము దేవునికిచ్చు నైవేద్యము *Daily offering in a temple (T L)* శ్రీ భీమేశ్వరమహాదేవరకుం దిరిపీథిం బనియ తపస్సులు పదుణ్డు్రికు నిరుపూట నకుం గ్గవ్పడమునకు నిత్యనిబన్ధము, SII IV, 1048

నిత్యనివేద్యము . *nityanivēdyamu* ప్రతిదినము దేవునికిచ్చు నైవేద్యములి *The daily offering to the deity* శ్రీ త్రిపురాంతక శ్రీ మహాదేవరకు అంగరంగ భోగములకు నిత్యనివేద్యములకు నిచ్చిన ఊరు SII X, 258 (శ 1184)

నిత్యనైమిత్తికకామ్యపూజ *nityanaimittikakāmyapūja* నిత్యము + నైమిత్తికము + కామ్యము + పూజ పూజలు మూఁడు విధములు (1) నిత్యపూజ = నియతముగా జేయఁబడుపూజ (2) నైమిత్తికపూజ = నిమిత్తమునుబట్టి యాయాకాలములందు జేయఁబడుపూజ (3) కామ్యపూజ కోర్కెలుసిద్ధించుటకుఁ జేయఁబడు పూజ. *(1) An obligatory or regularly prescribed worship (2) An occasional worship on account of particular circumstances and (3) A worship performed to get one's desires or a particular advantage* సోయం శ్రీకులోత్తుంగ్గ రాజేంద్రచోడరాజః తుంగ్గభద్రా దక్షిణతీరవాసినే శ్రీ విశ్వేశ్వర మహాదేవాయ కమ్మనాంటి విషయే అప్పికట్ట గ్రామస్య పూర్వతః పెంటపొలము నామక్షేత్రం సార్ద్ధ ఖండుకత్రితయ పరిమితం నిత్యనైమిత్తిక కామ్యపూజార్త్థం సర్వ్వకర పరిహారేణ ధారాపూర్వ్వకం దత్వా SII V, 124 (శ 1094)

నిత్యనైవేద్యకట్టడ *nityanaivēdyakaṭṭada* దేవునికి ప్రతిదినము చేయవలసిన నైవేద్యనిబంధము *A daily offering of eatables presented to a deity or an idol* శ్రీ కృష్ణదేవరాయల శ్రీకాకొళను శాసనము యీ అయిదు గ్రామాలున్ను శ్రీవల్లభునికి సమర్పించి యీ అయిదు గ్రామాల ఆయంవల్లాను శేశిన నిత్యనైవేద్యకట్టడ। దధ్యోదనం పళాలు ౪ అకాళప్రసాదం పళ్యాలు ౪ అప్పాలు ౨౩ కి పళ్లం ౧ అతిరసాలపల్లెం ౧ వడలిపల్లెం ౧ యిడన కుడుముల పళ్లె ౧ పప్పుకూరలు నెయి పెర్గు పచ్చళ్లు ఊరుంగాయల తోడను ఆరగించి పల్లెలు ౩౦ న్ని ఆనవాల ప్రసాదం పల్లెలు వెరశి ఆరగించిపళ్యాలు ౭౪ పల్లె ౧౪ అముతుపడిన 1– తెఖ్కను 1 కస్తూరి కర్పూర పరిమళసహిత గంధంపలాలు ౩ ॥ SII IV, 981 (శ 1440)

నిత్యనైవేద్యకట్టడ : *nityanaivedyakaṭṭada* దేవుని నిత్యనైవేద్యమనకై చేయఁబడిన నియమము *The rule or order for performing the daily offering to the deity* నాదిండ్లమూలస్థాన దేవరకు శ్రీ మన్మహామండ్డలేశ్వర గొబ్బూరి తింమ్మరాజయ్య దేవమహారాజులు అయ్యవారి కార్య్యకర్త్తలైన రామాపండ్డితులుంగారు అనంతములైన దండ్డములు సమర్పించి యిచ్చిన భూదానధర్మ్మశాసనక్రమ మెట్లంన్నను స్వామినిత్యనైవేద్యకట్టడ దీపారాధన అంగరంగ వైభవాలకుంన్న కేసరిపాటి్న ముత్తము క్షేత్రముంన్ను SII IV, 686 (శ 1502)

నిత్యపదేవురుబ్రాహ్మలు *nityapadevurubrāhmalu* ప్రతిదినము పదునైదుగురుబ్రాహ్మణులు *A daily group of fifteen brahmins* శ్రీమన్మహామండలేశ్వర కొండ పడుమటి బుద్ధరాజులు లకు ధర్మ్మార్త్థముగా నుత్తరాయణ ఆచంద్రార్క్కము నిత్యపదేవుర (బ్రాహ్మలకు) భోజనమునకు నాదిండ్ల పడ్మటి లోంబెట్టిన భూమి ఖ౮ SII X, 227

నిత్యపళ్లు (పడి పళ్లు) . *nityapallu (padi, pallu)* దేవతారాధనము నిమిత్తము నిత్యనియమిత సంభారములు మొదలగునవి *Fixed allowances of various articles required for the preparation of food and daily worship of the deity* అంగ్గరంగ్గభోగాలు జరుగుచుండ్డంగాను తంగెడ రాచగాబెను తంగెడదేవస్థానాలతోడి మరియాదను నిత్యపళ్లువడ్ల యిరుసానున పెసలు మానెండును చమురు సోలెండున నైమిత్తిక పర్వమహోత్సవాల పళ్లుంను జరుగుచుండ్డంగాను అనంతగిరి శ్రీ నరసింహునికి అముత పళ్లకు నిచ్చినచేలు SII X, 505 (శ 1818)

నిత్యపుష్పాలు : *nityapuspālu* దైనందిన పూజార్థము కావలసిన పుష్పములు *supply of flowers for the daily worship* శ్రీ

కొప్పేశ్వర శ్రీ మన్మహాదేవరకు నిత్యపుష్పాలకై అనవేమాయరెడ్డింగారి లేంక్క గుండాయమల్లు గొంగాండారి కొప్పుచేతను క్రయముగొని పెట్టిన తోంటపట్టు SII V, 115. (శ 1299)

నిత్యప్రసాదకూడు : *nityaprasādakū u* ప్రతిదినము దేవుని ప్రసాద భోజనము *The daily remnant of food offering to the deity for maintainance* (1) ఈ పొలము శ్రీభండ్డరమునకు కోష్టముగాం గ్గొని ఇద్దఱు దానరులకు నిత్యప్రసాదకూడు తల్యం౧ నెలను అప్పాలు ౮ విడ్యాలు ౧౨ ఏండ్డాదికి జీతము చిన్నలు ౧౪ SII V, 1151 (శ 1227) (2) శ్రీ కూమ్మ్మనాథునికి సనిధిని అనవరతమును ఖండధరా కొల్పు కొల్పి ఉండపెటితిమి ఈ కొల్పునకు నిత్య ప్రసాదకూడు తుమండు కుంచెండు 1 అప్పము అర్ద్ధము విడియము ౧ SII V, 1219 (8) శ్రీ కూమ్మ్మనాథదేవరకు గంగాదేవి మహాదేవింగారు నిబంద్ధదత్తము సానులు వీరుముప్పరును ఉభయధూపాలంద్దును శ్రీ కూమ్మ్మనాథుని కొల్వంగలారు నిత్యప్రసాదము తు ౩ అప్పలు ౩ విడియాలు ౩ SII V, 1225 (శ 1271)

నిత్యమడ్డెండునెయి . *nityamaddemduneyi* ప్రతిదినమును రెండు మానికల నెయి *A daily measure of two manikas of ghee* కమ్మనాణ్టి ప్రేంపల్లి శ్రీ భావనారాయణ దేవరకు ఆ చంద్రాక్కర్ణ మఖణ్డవర్త్తి దివియలు రెణ్టికి నిచ్చిన మొదవులు ౫౦। వీనిం జేకొని ప్రేంపల్లి కరియ అకణ్డు తన పుత్రానుపుత్రికము నిత్యమడ్డెండునెయి వోయంగలవాణ్డు SII VI, 160 (శ 1052)

నిత్యమాచెఱ్లపాటిమానెడుబియ్యము: *nityamācer̤lpātimānedu-biyyamu* మాచెర్లగ్రామమున నిర్ణీతమైన కొలమానమగు మానికతో నిత్యము కొలుచు బియ్యము *The daily supply of rice with the standard measure of 'māna' in vogue at Macherla* గంగావరమేశ్వరికి త్రిసంధి ఉపహారంబియ్యం నిత్యమాచెఱ్లపాటి మానెడు SII. X, 505 (శ 1285)

నిత్యమానెండునెయి· *nityamānemduneyi* నిత్యము+మానెండు+నెయి ప్రతిదినము మానెండునెయి *A daily measure of a manika of ghee* శ్రీకాకొలని శ్రీవల్లభునికి ఆ చంద్రార్క్కర్ణ మఖండదీపానకు ఇచ్చిన మోదాలు ౨౫ వీనిం జేకొని పల్లపురవు కామయబోయని కొడుకు చింతమర బోయుండ నిత్యమానెండు నెయి ఆ చంద్రార్క్కర్ణముంగ నడవ కలవాండు SII V, 976

నిత్యయపడి : *nityayapadi* నిత్యపడి *A fixed daily measure for routine service in the temple* ఇన్నయెడ్లు ఎంప దింటికి నిత్యయపడి సానియంబాట మానిక మానెడునెయి బోయంగలవారు SII V, 12

నిత్యశావ : *nityaśāva* నిరంతరము చేయు సేవ దేవతారాధనము *A perpetual worship (of the deity)* శ్రీలు మాలకొండ్డ నరశిహ్మలకు పుండపము శేశిరి జయవరపు నిమ్మయ నిత్యశావా NI Kandukur 49

నిత్యశేవ *nityaśeva* చిరకాలము చేయు ఆరాధనము *Perpetual devotion or service* గోవిందజంగయామైత్య! అన్వయత్నీచ లక్ష్మణా తత్పుత్ర లక్ష్మణాఖ్యేన ధ్వజస్తంభాః ప్రతిష్ఠకృత్। గోవిందు జంగంశెటి కుమారుడు లక్ష్మపతి నిత్యశేవ HAS 19-56 (శ 1677).

నిత్యసానియంబాటితవ్వెండు. *nityasāniyambāṭitavvemdu* కొలమాన విశేషము సానియంబాడు (గ్రామము) కొలమానము ప్రకారము నిత్యమున్ను తవ్వెండు మాలెనబోయిని కొడ్కు చామనబోయిని వనమున నిచ్చిన యినుపఎడ్లు ౨౫ వీనిం జేకొని నిత్యసానియంబాటి తవ్వెణ్డు నెయివోయుచు సుఖముణ్డంగలవాణ్డు SII X, 79 (శ 1040)

నిత్యసోలెడు *nityasōledu* ప్రతిదినమును సోలెడు *A daily measure of sola two giddas* చేబ్రోలి అయ్యకులతిలక చోడస్వర శ్రీమహాదేవరకు రాజెనబోయిని కొడుకు బోడుగ ప్రోలెబోయుండు అఖండవర్త్తి దీపానకు నిత్య సోలెండు నెయి వోయంగలవారు చూడుడు 'రోడె' SII X, 330 (శ 1172)

నిత్యామృతము *nityāmrtamu* పాలు, నెయి, అన్నము మొదలగు నిత్యోపహారము *A daily offering of food etc , to the deity* పణ్డువరాజు — సోయం శ్రీ మానాలవెల్యగ్రహారే నిమార్ణయాలన్నీల పాషాణబద్ధం రమ్యం హమ్మ్యర్ణం స్వన్యకీర్త్యర్ణ కురాభం భుంజన్విశ్వవర్త్తతే తస్యవిష్ణోః। దివ్యం పం శ్రీనివాసం విచిత్రం కృత్వాతత్రైవాకరోత్తత్ ప్రతిష్టాం భూమిం క్రీత్వాస్మైవ్యదాదత్ర భక్త్యా గ్రామేధీమానేష నిత్యామృతాయ॥ చక్రే బ్రహ్మేశ్వరోపాంతే పంచానాం చ తపస్వినాం, దశానాం బ్రహ్మణానాం చ పంచానాం వామకమ్మణాం। భోక్తుం త్రింశత్కణ్డికా వ్రీహి బీజావాపతేత్రానోతి రాపాకనామ్ని గ్రామే . SII VI, 1239

నిత్యార్చ. *nityārca* నిత్యార్చనము *Daily worship of the deity* శ్రీ నరసింహనాథుని నిత్యార్చన నిమిత్తము శ్రీజలధార పశ్చిమదిక్కున తోంటపట్టుగొని ఇందులు పుష్పాలు తెచ్చి సమర్పించ్చుటకు SII VI, 943 (శ 1214)

నిత్యోత్సవము *nityōtsavamu* దేవుని సన్నిధి నిత్యమును జరుగు ఉత్సవములు పూజ నైవేద్యాది సేవలు ఉత్తమ, మధ్యమ, అధమము లను మూండు విధములు త్రిసంధ్యాకృతము ఉత్తమము ప్రాతఃసంధ్యలందు చేయునది మధ్యమము మధ్యాహ్న సంధ్యయందు చేయునది అధమము

నిత్యోత్సవం త్రివిధ ముత్తమాది విభేదతః
త్రిసంధ్యా సుకృతం యత్ర దుత్తమం సముదాహృతమ్
ద్వికాలానుష్ఠితం యత్తన్మధ్యమం పరికీర్తితం
ఏకకాలేతు మధ్యాహ్నే కృతం తదధమం భవేత్

(శ్రీపురుషోత్తమ సంహితా పుట 190.

The daily worship of the deity, of three kinds, the best of which is done three times in a day (morning, noon and evening) the middle is done two times (morning and evening) and the worst of it done at one time only (noon) శ్రీ వీరసదాశివమహారాయలు . .యేలుచుండంగాను తిమ్మరాజుంగారు . . . భవదేవరకు ఈ రంగ్గమంటపము .. ఆగమోక్తాలైన నిత్యోత్సవాలయందుల నృత్యగీతవాద్యాది వైభవాలకు యోగ్యముగాను . . మర్పించెను. SII VI, 248 (శ. 1467)

నిత్యోపహారము *nityōpahāramu* నిత్యపూజ *Daily worship* చిటిపోతినేనింగారు తమ తండ్రి ముమ్మణ్నేనింగారికిన్ని తమ తల్లి ప్రోలాంబికకున్ను పుణ్యంగాను అనురేశ్వర దేవర నిత్యోపహారానకై పాటిబండను ఖ౧ క్షేత్రమున్ను నివేశనమున్ను కళ్లమున్ను తోంటాను అష్టభోగైశ్వర్య సిద్ధిగాను ధారటోశి ఇచ్చెను SII V, 242 (శ 1349)

నిదిగము : *nidigamu* నియోగము అధికారము *Office* బాహత్తరి నిదిగముల యన్దైవ్వం జెని SII X, 644 (శ 982)

నిదుగటము . *nidugaṭamu* స్వస్తి శ్రీ వల్లభమహారాజాధిరాజపర మేశ్వర భట్టరశ ప్రథివిరాజ్యఞ్చేయన్ పెఞ్జాణ వంశ భుజంగది భూ పాదిత్యులక డాన్ వంగనూల్ల చటువళమ్మఁకఁపుత్ర విన్నళమ్మఁళకు నిదుగటంబున పన్నళ ఇచ్చిరి SII V, X, 604

నిధి . *nidhi* తొమ్మిది యను సంఖ్య (నవనిధులు) *The name for numeral nine* శాకే సంవత్సరేషు ముఁని వసునిధిగే SII IV, 1007 (శ 987)

నిబంధకారు *nibamdhakāṟu* (త నిమన్తక్కార్) దేవాలయ పరిచా రకులు *Temple servants (T L)* ఈధమ్మఁకఁవుదూత్తిక స్థానాధి పతులును సానిమున్నూవ్వఁరు నిబంధకాఱును రక్షింప్పంగలవారు SII X, 12

నిబంధపుపళ . *nibamdhapupala* నిబంధపువడి *The endowment of property to the temple in respect of a fixed allowance or offering to the deity* (1) కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారా జులు రాజ్యముసేయుచుండంగాను స్వస్తి శ్రీ మన్మహారాయ సకళ సేనాధిపతి సోమయ వెంకంగారి కొడుకు పోచు వెంకంగారు కొలంకు లూరి అగస్తేశ్వర శ్రీ మహాదేవరకు సోమవారపు నిబంధపు పళకుపెట్టిన క్షేత్రము ఎనుబందుము SII X, 522 (శ 1240) (2) పోచువెం కంగారు కొలంకులూరి శ్రీ కేశవ పెరుమాళ్లు శనివారపు నిబంధపు పళకు పెట్టిన క్షేత్రము SII X, 523 (శ 1240)

నిబంధము . *nibamdhamu* (1) దేవాలయోద్యోగము (2) నియమిత కాలమున వాగ్దత్తమైన దానిని ఇచ్చెడి నిబంధనము *(1) Service in a temple (T L) (2) A rule on order, anything which has been promised as deliverable annually or, monthly or at any order fixed period (W)* వీరనరసింహ దేవరాజుల మహాదేవి గంగామహాదేవి వీరచత్తపైద్య అల్లు పురుషసూక్తనిబంధము వళలారు వరదయ్యంగారికి జలకనిబంధము భాగవత కేశవభట్లకు ఆలవట్టనిబంధము శ్రీ రంగనాథునికి దివ్యకొలుపునిబంధము పెట్టిన వాళకు ఏండాది జీతము SII VI, 1052 (శ 1272)

నిబంధసమస్య . *nibamdhasamasya* నిర్ణీతమైన దానద్రవ్యము *A fixed endowment* (1) ఇ ప్రసాదము చ్చి ధూపల పల్లలు ఇ కొలుపు కొలువగలాండు నిబంధసమస్య అప్పము వడియము ... కొంచం గలాడు SII VI, 736 (శ. 1802) (2) శ్రీ నరసింహ నాథుని ఉభయధూపాలయందు ఒక గొడుపు పెట్టెను శ్రీ భండారమందు పద్మనిధి గండమాడలు పది ౧౦ పెట్టినిత్యమును రెండుకుంచాలు ప్రసాదంగాను నిబంధసమస్య నిచ్చెను SII VI, 739 (శ 1308)

నిబాతకట్నము *nibātakatnamu* నిబంధ కట్నము *Fixed rates of fees and presents* శ్రీ మన్మహామండలేశ్వర శిద్ధిరాజు తింమ్మ రాజయ్య దేవమహారాజులుంగారు కొండ్డవిడు పాలించుచున్న శ్రీరఘు నాయకుల స్థలం చదలువాడగ్రామానను అంమ్మికొనే పదార్థాల కున్ను ధాన్యాలకున్ను వచ్చే అద్దంకి అమ్మనబోవ్రి కీమల అడగడసుం ఖము మూలవీసాలున్ను శ్రీ రఘునాయకుల స్థలము సుంఖ్యన్నిబాతకటం మున్ను శ్రీ రఘునాయకులకు సమర్పించం స్తిమి NI Ongole 31 (శ 1481)

నిమిత్తము *nimittamu* సమయము *Occasion* విక్రమకాలద సంక్రాన్తి నిమిత్తమున SII X, 25

నిమిత్తము . *nimittamu* కారణము *Reason* క్రిందివారు కోమట్లు గానులవారు వంత్తుల ప్రకారం వెచ్చం యిస్తా వుండ్డరు గనక అది నిమిత్తం గ్రామానకు కోమట్లు గానులవారు చారక వుండ్డగాను SII X, 770 (శ 1619)

నిమ్మలు *nimmalu* నిమ్మచెట్లు *The lime trees* చూడుడుః ఉద్యా నవనము

నియుక్తుడు . *niyuktudu* విషయపతి క్రింది యధికారి *A subordinate of a vishayapati* అస్మాభిః రస్మత్కులగోత్రయ శోభివృద్ధయే వత్సై మౌద్గల్యస గోత్రయ వేకుమారీ గ్రామవాస్త వ్యాయ శివాయా య్యాఁయ సర్వ్వఁపరిహారేణ సావల్లికా దత్తా అపి చ సర్వ్వఁనియోగ నియుక్తా యుక్తక విషయపతి మిత్రైసా పల్లికాపరిహాతఁవ్యా (వేగి నాటి శాలంకాయనుల రెండుక్రొత్త శాసనములు ఆం సా ప ప 11-28

నియోగములు . *niyōgamulu* పదములు ఉద్యోగములు ప్రభువు కొల్వుకూటమున నుండెడి వివిధరాజకీయసైనికోద్యోగములవారు, రాజాంతఃపురసేవకులు, వాద్య, వైద్య, నాట్యాది వివిధ కళాపారీణులు, వేశ్యాజనములు మొదలగు డెబ్బదిరెండు నియోగములవారు గలరు వీరికే బాహత్తరి నియోగములవా రనియు, వీరు వహించు పదవులకు బాహత్తరి నియోగము లనియు పేర్లు *Various kinds of officers, officials in the civil military and royal household professionals in music dance medicine and other various arts-including dancing girls-all devided into seventy two niyogas or, categories of officers-and collectively referred to as bahattari niyogas* అనువమగు బండారము ననఘం బగు సద్విగ్రహ బెక్కు నియోగంబులుం దేజము గొనకొని వడసిన యమాత్య కొమ్మందుబ్రతిని SII VI, 181 (శ 1032)

నిరుతపాలు . *nirutapālu* క్వాథక్షీరము *Milk prepared with a continued or gentle heat* శ్రీ నరసింహ్యనాథునికి నిత్యమున్ను మావటిధూపఅవసరమందు ఆరగింపను అమృతగోటికాకుంచాలు రెంటికిన్ని నిరుతపాలు కుంచాలు ౧౦ త్రిగుణి అర్ధాము పాలు కుంచాలుక

లింటికిన్ని నిరుతపాలు కుంచాలు ౧౨ సేమంతిపాలు కుంచాలు రెంటి కిన్ని నిరుతపాలు కుంచాలు ౬ గ నిరుతపాలు కుంచాలు ౨౮ ఇంటికిన్ని తెచ్చిపెట్టను. నరహరిదేవోభూపాలపావసాపేనిశి శ్వాథక్షీర చతుష్క యాడక మదాక్ సేమంతికా శ్రేయసే సైవేద్యాయ గవాం చతుశ్శ తమధో వింసచ్చిరేకాంబరః। SII VI 1124 (శ 1310)

నిరుతము *nirutamu* నిరతముగా, అవిచ్ఛిన్నము *Lasting always* నిరుతము పేయునిడెబ్బది। బరువడి శకునేం ద్లమర భైరయ గిమేశ్వరునకు నిలిపెను మహిమ్మ్యర మై యుండంగ నఖండ దీపము లొప్పను SII VI, 612 (శ 1070)

నిరుపాదికసొమ్మ(మ్ము) *Nirupadikasomma(mmu)* (చూడుడు నిరూపాధిక వృత్తి) *Amount paid without any limitation*

నిరూపాధికవృత్తి *nirūpādhikavritti* (త నిరుపాతికం = *That which is free from limitation* (T L) సర్వస్వామ్యసహిత మగు వర్తనము *A share in a village granted free from limitation* కశిమికోట గోవయ్యంగారు తూప్పుటావ తోంపు గుంట తూప్పున గట్టున బృందావనము పెట్టించి శావ్వరాన తమ నిరూపాధి కవృత్తి ఖ ౩ వట్లు ఆకుమళ్ల పట్లున ౧ చేను సమప్పించి SII V, 28 (శ 1319)

నిరోహరి *nirōhari* పన్నుపర్యాయములు లేకుండుట *Free from all taxes and burdens* ఈ వరినుడిలో నిరోహరిలేక చెల్లి అట్లుగాను పెట్టితిమి NI Udayagiri, (28) (29) (శ 1392)

నిలిపిన *nilipina* పెట్టిన ఇచ్చిన *Gifted* శ్రీ వీరచోడదేవర దుత్తిక సోమీస్వరమహాదేవరకు నిలిపిన దివియలు మూణ్డు SII X, 59 (శ 1011)

నిలువుమంటపము *niluvumamtapamu* పై అంతస్తు మంటపము *An upstair porch* కుమారారామ చాళుక్య భీమేశ్వరదేవర నగరి మింది నిలువు వాకిటను మంత్రిపెగడ సూరన్నంగారు శ్రీముఖమంట్ట పం గట్టించి సమర్పణ సేసెను ఆ మీంది నిలువువ మంటపమున్ను సూరనం గారే కట్టించినారు SII V, 36 (శ 1344)

నిలువువాకిలి *niluvuvākili* ముఖద్వారము *Front doorway* కుమారారామ చాళుక్య భీమేశ్వరదేవర నగరికింది నిలువువాకిటను మంత్రిపెగడ సూరన్నంగారు ఆచంద్రార్కస్థాయి అవునట్టుగాను శ్రీముఖ మంట్టపం గట్టించ్చి సమర్పణ సేసెను ఆమీంది నిలువుమంటపమున్ను సూరన్నంగారే కట్టించినారు SII V, 36 (శ 1344)

నివబు. *nivabu* నివము (త నివప్పు) గొప్ప ఘనము *Exalted, distinguished* స్వస్తి శ్రీ ఎరికల్ ముత్తరాజుళ్లకుణ్డికాళ్ళు (ని)వబు గాను ఇచ్చిన పన్నస EI XXVII, 42-B (600-700 *AD*)

నివర్తనం. *nivartanam* నివర్తనము ప్రత్యేకమేషాం గోచర్మ మాత్రం క్షేత్రం ప్రకల్పితంఃదశహస్తేన దణ్డేన త్రిశద్దణ్డనివర్తనం।ఆన్యేవ దశగోచర్మ తద్దానా దచ్యుతం పదం। *Each share consisted of one Gocharma That one Gocharma = Ten Nivartanas and one Nivaratana =30 rods measured with a rod of 10 cubits* –Copperplate No 17 Nellure Inscription (శ 1176)

నివర్తనము *nivartanamu* ఇది యొక చదరపు క్షేత్రమానము ఇరు వది దండముల ప్రమాణము ఇన్నూరు వస్త్రముల పరిమితి *A land measure* శ్రీవిష్ణువర్ధనమహారాజః। పఱకివిషయే కుమూలూర నామ గ్రామే పూర్వదిశి క్షేత్రే చత్వారి సహస్ర నివర్తన (సహస్రాణి) చ్ఛేదం కృత్వా। పోటునూజ్యవాస్తవ్యాయ బ్రాహ్మణః నానాగోత్ర ఛందోంగ స్వబ్రహ్మచారిణే యమనియమపారగాయ షట్కర్మనిరతాయ వేద పారగాయ దత్తః EI IX, 50

నివారించు *nivārimcu* అడ్డగించు *Obstruct* మల్లిదేవ చోడమహా రాజులు మహాప్రధాని చెట్మమున్న నాయంకుండు పెట్టిన దేవరత్తి నిది నివారించ్చిన వాండు తమతల్లిదండ్రుల వధించ్చినవాండు NI Ongole 66

నివేదినకానికలు *nivēdinakānikalu* దేవునికి నివేదన సమయమున ఇచ్చుకానికలు *A present of coin at the time of offering rice etc , made to a deity* హంద్రికె పెద్దప్ప అమరేశ్వరుని పున్య ప్రతిష్ఠచేసి శ్రీ అమరేశ్వరు నివేదినకానికలున్ను క్షేత్రాల వచ్చిన ఫలమున్ను శ్వామికిని మూడుపాల్లున్ను। పూజలకు యెమ్మిది యిండ్ల శాగల్లకు పాలు ౧ ని పెట్టిరి। శ్వామికి ఇచ్చిన ఆవుల నెయ్యి దీపారా ధనకు ౩ ఆవులకోడెలు శ్వామికి క్షేత్రాలు దున్నను SII VI, 227 (శ 1548)

నివేద్యభూమి *nivēdyabhūmi* దేవుని నివేద్య వ్యయమునకై యి చ్చిన భూమి *Land gifted to meet the expences of the daily oblation to the deity* శ్రీ రాజరాజ జినాలయమునకు రాజః రాష్ట్రి గాౚిమవర్ధనగా దేవ రట్టడ్ల అన్మతమున వీరల అలము తూప్పున నం ఔట్టిన నివేద్యభూమి పుట్టి ఒక్కణ్డు SII X, 710 (శ 1100)

నివేద్యము *nivēdyamu* దేవతలకు సమర్పించబడు ఫలభోజనాది పదా ర్థములు *An offering of fruits and food etc , to the deity* ఈచెల్వయ యాకానక్షేత్రపాలినికి యిచ్చిన సంధ్యదివియలు రెణ్టి యా చన్ద్రార్కంము నెయి నరియించువారు యీ బోలవసమున పెట్టిన గొఱి యలు ౨౫ నేతియడ్డమన చెల్వయ యీకోమట్లవసమునా యాచన్ద్రా ర్కంము యాకానక్షేత్రపలు నివేద్యము నరియింప్పంగలవరు SII IV, 1014 (శ 960)

నివేద్యముచేను *ninēdyamucēnu* దేవుని నివేద్య వ్యయమునకై దానము చేయఁబడిన పరిమితి *The land gifted to meet the expences of the daily offerings of the deity* దేవరగుడి తూప్పున నివేద్యముచేని ఖ ౨ న ౧౦ (కులోత్తుంగ చోడగోకరాజు) SII, X, 148 (శ 1083)

నివేశనము. *nivēśanamu* ఇల్లు, గృహము, ఇల్లుకట్టుకొనుటకైన స్థలము *An abode, a habitation, building ground* చూడు నివేశనాలు కొలచినగడ

నివేశనాలుకొలచినగడ *nivēsanālukolacinagada* గృహస్థల వైశాల్యముల నిర్దేశించుట కుపయోగించెడు గడ *A pole used to measure the area of house-sites etc*, నివేశనాలు కొలచినగడ-ఇమూరను ఎనిమిది మూరలగడ (కాకతి ప్రతాపరుద్రుని తెంక ఎఱ్ఱయ తెంకశాసనము) SII X, 509 (శ 1226)

నిశాను *niśānu* చిహ్నము (ప నిషాన్ హి నిసాన్) అరిశాన మేక లాసఖాన నిశాను సాహసవిక్రమార్కావతారుండున్ను SII X, 753 (శ 1522)

నిశ్చలభాగినులు *niśchalabhāginulu* ఇతి ప్రతిగ్రహీతారః సర్వేపి సమభాగినః॥ ద్విచత్వారింశదంత్యాస్తు త్రయోనిశ్చలభాగినః॥ NICP 17 (శ 1176)

నిష్కము *niskamu* బంగారు నాణెము మాడ ఇరువది చిన్నముల యెత్తుగలది పదహారు వెండిద్రమ్మల విలువ గల బంగారునాణెము *A gold coin-a māda, a gold coin equal to sixteen silver drammas A gold coin of different values but generally taken to be equal to one varaha or suvarna of 16 mashas* (*A*) శ్రీ వీరచోడచతుర్వేది మంగల నామ్నా సుప్రతిష్ఠాగ్రహారే కృత్య ప్రతిసంవత్సర మచ్ఛ ప్రతిభాగం సార్ధం నిష్కం కరం పరికల్ప్య యదతో న్యత్సిద్ధాయా పెండాయాభినవాదికం యచ్ఛ క్రీడఱకుల్క నామకం యచ్ఛ వణిగ్భ్యః పూర్ణోపజీవిభ్యచ్ఛ రాజగ్రాహ్యం తత్సర్వం పరిహృత్య సర్వకర పరిహారేణ దత్తమితి వీరచోడుని శాసనము EI V, 10 (శ 1024)

నిష్కరష *niskarasa* నిష్కర్షము నిశ్చయము *Settlement, decision* స్న ౧౧౫౬ ఫసలి బందరు రామయపట్నంలోను మీమరం ధర్మం నడిచేటందుకును తలాకు బయజారిలు పత్తె పువ్వుకు ఖ ౧కి రూపాయ నిష్కరష చేసినాము గనుక NI 4 (శ 1668)

నిస్తారకుడు (కుల) *nistārakudu (kula)* కులోద్ధారకుఁడు *One who preserves the succession of the progeny* స్వస్తి శ్రీమత్ తులు నూడ్ల బాదెయరట్టొడ్లు కొలనిస్తారకుండు (రేనాటి శాసనములు) SII. X, 598

నిస్సీమభూదానము *nissīmabhūdānamu* మేరలేని భూదానము *The unlimited gift of lands* స్వస్తి శ్రీ మన్నిస్సీమభూదాననిరతుండైన శ్రీపర్వతాన సోపానాలు నిమ్మిర్మించిన వేమాయరెడ్డింగారు NI Kandukur, 21 (శ 1330)

నీ

నీడ్లు *nīdlu* నీళ్లు, నీళ్లులు (ప నీరు బ నీళ్లు) *Water* వీరమరము నాళికేరపు చెట్లు ౬ ణ్టికి నీడ్లు పోయబెట్టిన చి ౬ SII V, 1268 (శ 1134)

నీరదపథము *nīradapathamu* ఆకాశము శూన్యసంఖ్యకు సంజ్ఞ *Sky Numeral zero* శాకాబ్దే శరవక్త్ర నీరదపథశ్వేతాంశుభి స్సమ్మితే SII IV, 68 (శ 1065)

నీరిమఱ్తులు *nīrimartulu* నీరునేలలు ఊడ్పుభూములు, *Lands fit for wet cultivation* వెల్లంటూరి త్రికోటీశ్వరదేవరకు హాలిబచ అర్చనలకు మట్టెనాయకు నిచ్చిన భూమి ఖ ౩ నీరిమఱ్తులు ౨ స్థానపతి ఈశాన సివిపణ్డితుల ఖ ౨ నీరిమఱ్తులు ౧ SII X 85 (శ 1049)

నీరుకట్టు *nīrukattu* చెరువునుంచి నీరు పొలాలకు వదలు కార్యము *Distribution of water from the tank for cultivation of lands* వీండ్లకు వుండె పఱ్వలు సన్నజీవాలున్ను పుల్లరి లేకుండాన్ను యిదేగాక వీండ్లతోపాటు చెర్వుల అంజీవని చేశే యీనాల్గు గ్రామాదలలో వుండ్డె వొడ్డెలు పుల్లరి మాత్రం లేకుండానున్ను మరిన్నా యీచెర్వుల కింది మాగాణిపొలం యావత్తుకున్నూ వీండ్లే నీరుకట్టువనిన్ని చూచేలాగ్ను నున్నూ NI Kandukur 48 (శ 1573)

నీరునేల *nīrunēla* ఊడ్పునేల *Land fit for wet cultivation* (1) ఈ గ్రామమందు ఎఱాప్రెగ్గడంగారి ప్రవృత్తి వెలిపొలము ఇరువుట్టి ఖ ౨ నీరునేల అఱకట్టను మఱుతు ఒకటి SII X, 73 (శ 1087) (2) శ్రీమన్మహామండలేశ్వర కోట బేతరాజులకు ధంమార్ఘమ్ముగాను రుద్రెశ్వర శ్రీ మహాదేవరం ప్రతిష్ఠసేసి నివేద్యానకు పెట్టినది నీరు నేల మఱుతురు ౧ వెలిసేను ఖ ౩ గణపమదేవుల పెట్టంది నీరునేల మఱుతురు ౧ వెలిసేను ఖ ౧ SII IV, 933 (శ 1163) (3) ఇబోయున్కి ఉడపరెడ్డిపల్లి మున్మంద దేవరాగుడికడన నీరునేలమత్తు ౧॥ SII IV, 766 (శ 1198)

నీరుపట్టుమాన్యము *nīrupattumānyamu* నీరుకట్టువనికి నిచ్చిన మాన్యము పొలములకు వ్యవసాయము నిమిత్తము నీరుపంచు కార్యము నకై యిచ్చిన యీనాము *Grant of land for looking after the distribution of water for wet cultivation* యీ నాల్గుగ్రామాదులలో వుండ్డె వొడ్డెలు పుల్లరిమాత్రం లేకుండానున్న మరిన్నా యీ చెర్వుల కింది మాగాణిపొలం యావత్తుకున్నూ వీండ్లే నీరుకట్టు వనిన్ని చూచెలాగ్నునున్నూ యిందుకుగా మోపాటిపొలంలో నాగులభావిపడమటి బాడవ పట్టున్నూం౮ విత్తనాల పట్టున్ను మాచవరంపొలంలో పెద్దతూము దక్షిణం కట్టకింది నాకపట్టు ౮ విత్తనాలపట్టున్నూ జుమ్లా ఖం 1 ౮ విత్తనాల పట్టు నీరుపట్టు మాన్యంగానున్నూ నిష్కర్ష చేసి యిచ్చేలాగ్ను నున్నూ NI Kandukur 48 (శ 1573)

నీరుపొలము *nīrupolamu* వరిచేను *A wet land* గోప్పాలదేవరకు హావిబలి అర్చనలకు నంజారివసమున నీరుపొలము పుట్టిచెను వెలిసెను ౧౮ నాల్గుపట్టులాను NI Kavali 10 (శ 1109)

నీరువఱడు *nīruvaradu* పూతపోయు శాసనములో "పహిండి నీరు వఱడిన కొములు" అనగా బంగారు పూతపోయబడిన కాండలు అని అర్థము *Gilting Here it means the gold gilted staffs* శ్రీ భీమేశ్వరదేవరకు పహిండి నీరువఱడిన కొముల వెంజామరలు ౨ SII, IV, 1190 (శ 1065)

నీలరత్నము *nīlaratnamu* నీలమణి *The sapphine* పొట్టునూరి ప్రోలునాయకుని కొడుకు సోముపడిరాయడు శ్రీనరసింహనాథుని సన్నిధి అందు తమకు పుణ్యముగా పెటిన నీలరత్నము ౧। ఈ ధర్మువు శ్రీవైష్ణవుల రక్ష (పాదాన్నీలరత్నం చ నిర్మలం) SII VI, 996 (శ. 1265)

నీలి *nīli* నీలిమందు *Indigo* ఉభయనానాదేశి వారు ఇచ్చిన ఆయము నీలి అందు మాడను రెండువీసాలు SII VII, 734 (*AD* 1228)

నీలిగొడుగులు *nīligodugulu* ఛత్రవిశేషము నీలిపట్టుగొడుగులు కావచ్చును *A kind of umbrella with black silk* మహాదేవ రకుం జిల్లేటి వైభోగాలు అన్నిన్నిం జెల్లించి నీలిగొడుగులూను ఇస్తిమి భారతి జయ, మార్గశీర్షము కారెంపూడి శాసనము (శ 1818)

నీళ్లపుల్లరి *nīllapullari* వ్యవసాయము నిమిత్తము చెఱువునుండి నీళ్లు సరఫరా చేయుటకు ఇచ్చు నీటిపన్ను *Tax for the use of tank water for irrigation* ధామెర తింమ్మానాఇనింగారు తెల్లంగడ్డచెరువు గట్టించ్చి గంగ్గాదేవిని శేఇంచ్చి ప్రతిష్టశేఇంచ్చి ఆదేవరకు తూప్పుర్తట్టున కుచ్చుల చేను ధారవోశి ఇచ్చిన ధర్మశాసనం యీచేనికి గాని చెరువుకు నీళ్లపుల్లరిగొని కాని యెవ్వరుధమ్మర్ణం దప్పినాను పాపానం బోవువారు NI Darsi 73 (శ 1509)

ను

నుయి *nuyi* నూయి కూపము *Well* ఊరి పడ్మటం జేయించ్చిన ఇట్టికనుయిని కలుగాడిని SII V, 213. (శ 1159)

నువ్వు *nuvvu* తిలసస్యము ఈ శాసనములో నువ్వుపంటపై విధింపబడు పన్ను సూచితము *Sesamum Here tax on the sesamum crop is indicated in the inscription* ఇతి కరనిశ్చయ మకరో దాచంద్రార్కర్ణం పరాంతకో నృపతిః। నువ్వు పుట్టి ౧కి చి ౪ SII. IV, 1384

నువ్వుంచేను. *nuvvun cēnu* నువ్వుచేను నువ్వుపండుపొలము నువ్వు= ఉష్ణప్రాంతాల్లో పెరిగే ఒకరకము మూనె గింజల చెట్టు (వృ వ కో) *A field where sesamum is cultivated* దీనికి ఈశానమున నెల్లితోడి పుట్టయను దీనికి ఈశానమున నువ్వుంచేనియొద్ద గొంకమ్రానును EI V, 10 (శ 1024)

నూ

నూంటఇబ్బరు· *nūmṭaibbaru* (క ఇబ్బరు=ఇద్దఱు పురుషులు) నూట ఇద్దరు మనుజులు *One hundred and two persons* నూంట ఇబ్బర కున్ను పుణ్యంముగాను సాంగముగాను ఆచంద్రార్కర్కస్థాయి గాను భాస్కరలింగంకు దండంవెట్టి ఇచ్చిన ధర్మశాసనము SII X, 737 (శ 1448)

నూంటపడి *nūmṭapadi* నూటపది *One hundred and ten.* ఇఇద్దఱ వసాన పెట్టిన గొఱియలు నూంటపది ౧౧౦. SII VI,743 (శ 1850).

నూత్ననిధి *nūtnanidhi* నూతనముగా నిచ్చిన ధనము *A fresh payment of money* రాత్రి సెజ్జఅవసరమందున్న ఆలవట్టము పణిమారమ శ్రీకృష్ణనాయుని కొడుక్కు పిళ్లమహాసేనాపతికిని శ్రీభండారమందు నూత్ననిధి పెట్టినభండరకటు పహిండి యేనుమాడలకు ప్రసాదం కు ౧ SII VI, 1016 (శ 1824)

నూనియ *nūniya* నూనె నెయ్యి *Ghee or oil* దద్దపనాయకుని లంజియ మదుగుడిసాని వానమ పెట్టిన అఖణ్డవర్తిద్దివియ ఒక్కొంట్టికి నక రమున గొల్లకొణ్డవ కామియ బోయణ్డు ఆచంద్రార్కర్ణము నూనియ నఅపంగలవాణ్డు SII V, 1083 (శ 1030)

నూనెదీపము *nūnedīpamu* నూనె పోసి వెలిగించెడు దీపము *Lamp lighted with oil* వంకేశ్వర దేవరకు అఖండం నూనెదీపాలు ౩ నాగేశ్వర దేవరకు అఖండం నూనె దీపం ౧ గాన్గ(లాచో)జుగానుగు దేవర దీపాలనూనె నడపువాండు SII X, 334 (శ 1178)

నూనెపెఱుక *nūneperuka* నూనెపెఱిక వర్తక వ్యాపారము నిమిత్తము ఎడ్లు, గుఱ్ఱములపై మోయించెడు నూనె మూటలు (పాత్రలు) *Oil brought on pack for sale in a market* శ్రీమతు ఎనమందల స్థలము పెక్కంద్రు శ్రీమతు గౌణీశ్వరదేవ మహాలింగ్గము అంగరంగ భోగాల కిచ్చిన మగమ క్రమ మెట్లన్నను నూనెపెఱిక వీసాలు ౨ SII IV, 935 (శ 1191)

నూనెబేహారులు *nūnebēhārulu,* నూనెవర్తకులు *Oil merchants* నూనె బేహారు తెల్లాను ఇచ్చిన అయము కడువ నిత్య బఱెడు మరె SII VII, 134 (AD 1228)

నూన్య *nūnya* నూనియ నూన్య నూనె నేయి *Melted butter ghee* నిత్యమున్ను దీపానకు నూన్య మాన ఒకటి SII VI, 1136 (శ 1296)

నూలమలగ *nūlamalaga,* నూలిమలగ ఎద్దుపై గంతతోడ తెచ్చిన నూలుగోనె *Cotton thread brought in a sack by bullock, a bullock load of cotton thread brought in a sack* ఉభయ నానాదేశిని నిచ్చిన ఆయాలు నూలమలగల అందు గొఱివడాల మలగ లందు మలగ జాదిక SII. VII, 734 (AD 1228)

నూలిపర్వమహోత్సవము *nūliparvamahōtsavamu* (క నూలు హుణ్ణురె) శ్రావణపౌర్ణమి *Sravana July–August–the full moon is called Nulu-hunnive because on this day the ceremony is annually performed for renewing the sacred thread Janivar and in sanskrit-yagnopavita (K)* స్వస్తి శ్రీశకవర్షములు ౧౨౫౭ అగు నేటి యువసంవత్సర ఆషాఢ శు ౧౪గు నాడు నూలిపర్వ మహోత్సవ పుణ్యకాల మప్పుడు శ్రీ శ్రీ పర్వతశిరోమణి శ్రీకుమారగిరి శ్రీత్రిపురాంతక శ్రీమన్మహాదేవరకు SII X, 548 (శ 1257)

నూలు. *nūlu* నువ్వులు నూలూను మినులు బియ్యం ఆముదాలుంన్న యీమొదలైన కాయధాన్యములు NI Udayagiri 25.

నూవునేల : *nuvunēla* నువ్వులు పండెడు పొలము నువ్వునేల *A land or field in which sesamum is cultivated* శ్రీ విజయాదిత్య దేవరు నిరవద్యప్రోలివీట విజయంచేసియుణ్డి మల్లీశ్వరమహాదేవర పట్టనమున. ప్రజకు రాజరాజమర్యాద నిచ్చిన పత్రస్త శాసనస్థితి. మెట్టునేల వరినేల పుట్టి యొక్కంటికిం చిన్నములు నాలువును. నూవునేల పుట్టి యొక్కంటికి చిన్నములు SII IV, 1243

నూవులపెంట. *nūvulapem'a* నూవులు మొదలగు కాయధాన్యము లమ్మెడు వర్తకస్థలము *The market-place where gingely seeds etc, are sold* నూవులపెంట అందు స్వదేశిపరదేశిబేహారు లెల్లాను ఇచ్చిన ఆయాలు నూవులు గోధుమలు పెసలు వడ్లు జొంనలు మొదలుగా గల బుసిభండాలందెల్లాను భండిని మానెడు SII VII, 734 (శ 1228)

నృ

నృత్యగీతవాద్యాళివైభవము *nrtyagītavādyālivaibhavamu* నృత్య గీత, వాద్యములు మొదలైన భోగము *The enjoyment of dance, song and instrumental music* తిమ్మరాజుంగారు విద్యానగరము పెద్దఅంగడివీథి మైలసంతకు పడమటనుండే మాధవదేవరకు ఈ రంగ్గమం టపము అంకణాలు ౨౫ ఇరువయి అయిదు అంకణాలున్ను ఆగమోక్తా లైన నిత్యోత్సవాలయందుల నృత్యగీతవాద్యాళివైభవాలకు యోగ్య ముగాను సమర్పించెను SII IV, 248 (శ 1467)

నృపాలకచిహ్నములు. *nrpālakacihnamulu* నృపాలక లాంఛన ములు రాజచిహ్నములు *Signs of kingship* చూడుడు అడప, అందలము, ఆతపవారణము కాహళి పడియము

చం॥ అడపయు నందలంబు వివిధాతపవారణకాహళావళిం
బడియము నాదిగాంగల నృపాలకచిహ్నలు బుద్ధవమ్మచేం
బడసినవాడు నాయకసభామణి సిద్ధపనాయకాంకుండి
ప్పుడమిం దదీయ వీరభటపుంగ్గవు మనుమం డుదాత్తసంపదను
SII X, 89 (శ 1084)

నె

నెంచ్చనము *nemccanamu* న్యంచనము పల్లపుభూమి నివేశనము కావచ్చును *Low land or house site* ఇ బోఇనికి పెనుంగొండలోని వొజ్జవారి నెంచ్చనము యుత్తరాన మట్లనూరపరాజుగారి నెంచ్చనము తూర్పున పన్సంబటితివారి ఇలువట్టును SII V, 147 (శ 1222)

నెత్తురు. *netturu* రక్తము *Blood* ఈ కంభస్తితి నెత్చిన రాజు గర్గె నేని వారణాసి వేయిగవిలల వేవురు బ్రాహ్మల జంపి నెత్తురు ద్రావిన వారు SII X, 645 (శ 982)

నెత్తురువిద్ధ *netturuviddha* నెత్తురుకట్టు, నెత్తురుపెట్టు రక్తమాన్యము అను పేర్లు గల ఈనామ యుద్ధములోం జచ్చిపోయినవారి కుటుంబపోష నార్థముగాని, పరోపకారార్థము శరీరమునందు గాయములు పొందిన వానికిని, వాని కుటుంబమునకుంగాని, ప్రతిఫలముగా నీయంబడిన ఈనామ (ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము సం ౨ అమరకము) శ్రీ మన్మహామండ లేశ్వర కులోత్తుంగరాజేంద్రచోడయరాజుల పడవాలు గొంకయ తమ తండ్రి చోడవ నాయనికిం దమతల్లి కట్టసానికి ధర్మ్మువు గానుం దమ నెత్తురువిద్ధను మ్రోంపఅను శ్రీచోడేశ్వరమహాదేవరకు గుడి యెత్తించి SII X, 172 (శ 1092)

నెమియించు: *nemiyimcu* నిర్మించు *To construct, to build* బెజయరాజు బెజయేశ్వరంబు గళశనిర్వహనంబు సేసి దిశ గుడ్డుం బ్రకా రంబు మటంబును నెమియించి ధర్మవరము శాసనము - భారతి-విభవ, చైత్రము

నెయ్యముడు *neyyamudu* నేఅముడు *The oblation of ghee* సింహాచలశాసనము నెయ్యముడు నరసింహాన మానిక ఏనుమానలు SII VI, 1167 (శ 1142)

నెరసమస్య *nerasamasya* పూర్తిపన్ను *Complete assessment* (1) కాంపులకు ౧కి పంన్ను నెరసమస్యనుంన్ బ్రంహ్మాలు శుభవాసులు తురకవార్కి కచ్చులి ౧కి పంన్ను అర్ధసమశ్యాను కాంపుల యెడ్లుపనులు కొల్చు నెర సమశ్యాను SII X 748, (శ 1499)

నెఱగద్యానములు *neṟagadyānamulu* ఘట్టివరహా పెద్దవరహా *The complete or full varaha* (1) శ్రీ భీమేస్వరమహాదేవరకు సోమగ్రహణ నిమిత్తమున వెలనాంటిగోకన పెగ్గాము సబ్బమ పెట్టిన కనకవలయ ౧ ణ్ణి నెఱగద్యానములు ౯౩ SII IV, 1224 (శ 1043) (2) శ్రీ మన్మహామణ్డలేశ్వర బీరగొట్టమున కణ్టియ బయ్య రాజు శ్రీ మదణారామమున శ్రీ భీమేశ్వర మహాదేవరకుం బెట్టిన సేనసం కల్య ౧ ణ్ణి నెఱగద్యలు ౪౫ SII IV, 1222

నెఱదీపము. *neṟadīpamu* అఖండదీపము *The perpetual lamp* వసిష్ఠగోత్రులైన తంబ్బినాయకు భార్య్యల కోళలమ్మ తన సంతానాభి వృద్ధిగాను మున్ను పెటిన అరదీపానపై గండలు ఆఱు మాడయు రెండు చిన్నాలుంగా నెఱదీపము ఒకట్టిటికి శ్రీభండరమున ఒడ్డు గండమాడలు ౧౨ ని ౫ అమ్మనజియ్యల సన్నిది ఆచంద్రార్కక్క స్తాఇగా చెల్లంగ్గలదు SII VI, 885 (శ 1210) శ్రీ మత్కోలచెంటి ప్రసన్నకేశవదేవ రకు శ్రీమతు దొంతలపాటి పోతపెద్దింగారు అరదీపము పెట్టినారము శ్రీమత్సేనాధిపతి యైన అన్నయంగారు అరదీపము పెట్టినారము ఈరెం డరదీపములును నెఱదీపముగా వెన్నెబోయునికి బెట్టినారము SII X, 386

నెఱపడి *neṟapadi* నిండుపడి *Full allowance of food* శ్రీ తంమ్మన జీయ్యన శ్రీ నరసింహనాథునికి నిత్యమున్ను రాత్రి తిరువ జామున ఒకదొండ వనమాల చాతను శ్రీ బండారానను పద్మనిధి గండ మాడలు పదు (౾) పెట్టి నిత్యమున్ను నెఱపడిని రెండు కుంచాలు ప్రసా దము వృత్తిగా కొని SII VI, 765 (శ 1316)

నెఱసీమ *neṟasīma* మార్గము *Path, way* గ్రామసీమలు నైరు త్యతః కణ్ణఱమను నెఱసీమా ।- సప్తమవిజయాదిత్యుని రెండు నూతన తామ్రశాసనములు - ఆం సా ప ప సంపుటము ౨౪ సంచిక ౧

నెలపడి. *nelapadi* నెలకు సరిపడు నియమిత ద్రవ్యము *A measure or quantity of any article for consumption for a month* ఇ అఖండానకును ప్రతిమ ౧ సమర్పించెను ఇ అఖండన నేతికై మేంకలు నుఱు ౧౦౦ ను పొట్నూరి మల్లబోఇని కొడుకు గారబోయిని వసనను పెరెను ఇతనికిని కుడుజీతమున్ను పెరెను ఇతండు శ్రీ భండారమంద నెలపడి నెయి పడుతుములు కుంచాలు రెండు పోయంగలండు। SII VI, 760 (శ 1320)

నెలవీడు. *nelavīdu* రాజధాని *Capital,* ధర్త్తవాడ నెలవీట సుకసంకథావినోదములు (ఇప్తరు లోని శాసనము) SII X, 646 (శ 984)

నెలసంక్రాంతి *nelasamkrāmti* అయా నెలలో సంక్రాంతి దినము. సూర్యుఁ డొకరాశినుండి మఱియొక రాశిని ప్రవేశించిన దినము *The day on which the sun transits from one sign of the zodiac to another* ప్రతిమాసమున నెల సంక్రాంతి యందు శ్రీ కూర్మనాథుండు లక్ష్మీభూమిసహితులై గ్రామ ప్రదక్షిణము వేంచేసి అరగించె SII V, 1308 (శ 1158)

నెల్లి *nelli* ఒక విధమైన కూరాకు చెట్టు అగ్నిమంథము *Emblic myrobalam* దీనికి ఈశానమున నెలి(ల్లి)తోడి పుట్టయును దీనికి ఈశానమున నువ్వుంచేని యొద్దగొంక మ్రానును-వీరచోడుని పిఠాపురశాసనము EI V, 10 (శ 1024)

నే

నేడు : *nēdu* నాయడు ఒకబిరుదు శూద్రకుల పురుషనామముల తుదను ప్రయుక్తము *A suffix to the proper names of fourth caste* (1) నాదిండ్లకేతినాయుండు తమ తండ్రి భీమినేన్కిం దమతల్లియ ఆకాసాన్కి SII IV, 770 (శ 1177) (2) తమ అన్నలు కొఱ్ఱుపుపాటి ఎఱపోతినాయనికి డొంకెన మార్నేనికి SII IV, 765 (శ 1189) (3) వలంగ లేటి అన్నపనేండు SII IV, 782 (శ 1191)

నేతిదీపము · *nētidīpamu* నేయిపోసి వెలిగించెడు దీపము *The light for the burning of which the ghee is used* వంకేశ్వరదేవరకు అఖండము నేతిదీపం ౧ అఖండం మానెడిపాలు ౩ నాగేశ్వరదేవరకు అఖండం మానె దీపం ౧ SII X, 334 (శ 1178)

నేతిపడి . *nētipadi* ఒక నేతికొలమానము *A fixed measure of ghee* గొంటూరి వరువల మల్లిసెట్టి మల్లీశ్వర మహాదేవరకు అఖండదీపాన కిచ్చిన మోదాలు ౨౫ వీనిం జేకొని రామన బోని కొడ్కులు మానె బోయుండును ముత్తెబోయుండుం బుత్రపౌత్ర క్రమాన నిత్యమానెండు నేతిపడి నడపువారు SII X, 293 (శ 1168)

నేత్రువట్టము . *nētruvaṭṭamu* స్వాధీన పత్రము *Deed of owner ship* భీమనయు నితనిపెండ్లము వల్లెమయు చోండనాణ్టిలోని చోండతోణ్డనేల నేత్రువట్టగాం బడసిన ఎనిమిది పుట్లునేల SII. V, 1014

నేమాన . *nēmāna.* నేయిమానెడు, మానెడునేయి రెండుతవ్వల కొలది నేయి *A mana of ghee* త్రైలోక్యమల్లదేవరవర్ధిని నారాయణ భట్లు కుంతుఱు కుపమ పెట్టిన అఖణ్డవర్తిఁ లోహపుదివియ యొక్కండికిం వనమున నిచ్చిన ఎడ్లు ౩౦ కి చిత్యపడి త్రిభువనాంకుశమునం బోయం గల నేమాన ౧ SII IV, 1010 (శ 977)

నేము : *nēmu* మేము *we* శ్రీ మన్మహామండ్లేశ్వర రామరాజు కోనేటయ్య దేవ మహారాజులుంగారి పుత్రులు అవుభళరాజులుంగారు . తిరుమంగ్గయాళ్వార్ల కోవిలకు వేంచేశిన చరవులకున్ను యింతవట్టు కయింకర్యాలకున్ను నేము సమర్పించిన గ్రామాలు SII IV, 280. (శ 1478).

నేయఁడు : *nēyaḍu* నేడు, నాయకుడు అనుపదములకు పూర్వరూపము *The earlier form of nēdu or nayakudu* స్వస్తి శ్రీ మళయాధిపతి యయ్న చోడయరాజులు పడవాలు నడపనేయకు (నకు) అగ్రహారం బులతోడి పాడి యిచ్చి ఏడు వాడల పాలెపు శాసనము — (శ్రీ రాజరాజనరేంద్ర పట్టాభి షేకసంచిక) (శ 940)

నేల . *nēla* దేశము రాజ్యపాలనా దేశవిభాగము *An administrative division* ఉదయగిరినేల గూబగుండాలనే గ్రామం దేవుని అమృతపళ్లకు NI Udayagiri 8 (శ 1456).

నేల. *nēla* పొలము *Field* ఇరవదియాదినాల్కు మఱున్తుల్లునేల EI XXVII, 42 B (600-700 *AD*)

నై

నైబురాణేదారి . *Naibuthānēdāri* (ప నాయిబ్ థానదార్) ఒక చిన్నపోలీసు ఉద్యోగి *A petty police officer* రాణేదారి అత్తామియ్య నైబు రాణేదారి అయిదరఖాలాంగారున్ను మల్కి వొడయలుంగారికి అరదాసు పంప నవధరించ్చిరి SII X, 745, (శ, 1542)

నైవేద్యకట్టడ · *naivēdyakaṭṭaḍa* దేవుని నైవేద్యము కొఱకై చేసిన నిబంధము ఏర్పాటు *An endowment made for the food offering to the deity* శ్రీకృష్ణదేవరాయలు శ్రీకాకుళ శాసనము యీ అయిదుగ్రామాలున్ను శ్రీ వల్లభునికి సమర్పించి యీ అయిదు గ్రామాల ఆయంవల్లాను శేశిన నిత్య నైవేద్యకట్టడ దద్యోదనం పళాలు ౪ అకాళప్రసాదం పళ్యాలు ౪ అప్పాలు ౨౦కి పళ్లం ౧ అతిరసాల పళ్లెం ౧ వడలి పళ్లెం ౧ యిడనకుడుముల పళ్లెం ౧ పప్పుకూర కూరలు నేయి పెర్గు పచ్చళ్లు ఊరుంగాయల తోడను ఆరగించ్చి పళ్ళెలు ౬౦ న్ని అనవాల ప్రసాదం పళ్ళెలు ౨ పెరసి ఆరగించ్చి పళ్యాలు ౨౪ డెబ్బళ నాలిగిట్టికి పళ్ళె ౧ కి అముతువడి న ౧-లెఖను కస్తూరి కర్పూరపరిమళ సహితగంధం పళాలు ౩ SII IV, 981 (శ 1440)

నైవేద్యభూమి *naivēdyabhūmi* దేవుని నైవేద్య వ్యయమునకై యిచ్చినభూమి *Land granted to meet the expenses towards consecration of food to the deity* శ్రీ మధుకేశ్వరదేవరకు వీరచోడదేవర నకరపువాడ పుర ఉరివాకిలి ఉత్తరము నాం డాచంద్రార్కస్థాయిగాం బెట్టిన నైవేద్యభూమి పుట్లు ౮। SII V, 1005 (శ 1024)

నో

నోము : *nōmu* వ్రతఫలము (మా ని) *The fruit of a religious obligation* ఒడ్డాది అర్జునదేవరాజు దేవి అక్కాసాన్కి నోముగా అర్జునదేవుండు ధారాపూర్వకము చేసి ఆ చంద్రార్కముగం బెట్టిన మడువాతను యూరుఒక్కండు SII IV, 1373 (శ 1197)

నోరు : *nōru* అన్యము *Mouth* దీనిం దెవ్వడు లేదన్నవాని నోర తొంక ప్రుప్పులు దొలు దీనికి విక్రితం చేస్తే వారుగంగకఱుతం గపిలలం బొడిచిన వారు NI Udayagiri 48 (శ 1174)

ప

ప. *pa* పక్షమునకు సంక్షిప్తాక్షరము *The letter of abreviation for fortnight* అన్యశాసనస్యాజ్ఞా విష్ణుకుండ్యధిరాజ్యానో దత్తా సం ౪౭వా ప ౭ ది ౭ శ్రీ॥- రెండవమాధవవర్మ ఈపూరుశాసనము EI XVII 21

ప. *pa* పట్టునకు సాంకేతికాక్షరము *An abreviation for pattu* పూంగినాంటి లోనం దనజీవితవర్గమైన అరమూర బ్రహ్మదత్తము గావించిన వరిపొలము వెంకన్న-సూర్యభట్లకు ప ౨॥ అన్యేభట్లకు ప౧॥ వీరిదేవన పెద్దికి ప ౧॥ ఎత్తిభట్లకు ప ౨ విరికొచురె పెద్దికి ప ౨ పోతెభట్లకు ప ౨ నాగదేవభట్లకు ప ౧॥ అప్పనభట్లకు ప ౧॥ దేవనభట్లకు ప ౧॥ నారాయణ భట్లకు ప ౧॥ NI Kandukur, 29 (శ 1132)

పంకణము *pamkanamu* ప్రేంఖణము పల్లకి *A swing, a palanquin* మండ్డల తంమ్మన్న సహస్రనామచర్చన చామరంబును, పంకణమును మరి ఘన సురంరియు భోగశేవల షోడశోపచార సమేతమైన పూజలు నల్పె మాన్యు డగుచు SII V, 1212 (శ 1180)

పంగ *pamga* పన్ను భాగధేయము దేవబ్రాహ్మణ వృత్తులపై దొరతనమువారు తీసెడి చతుర్థాంశ రూపకమైన పన్ను (శ ర) *A share, or a part, a share in coparcensary village A share of an individual* (*w*) *A pepper corn rent* (*B*) *For discussion* EI XXXIII, 7 (1) శ్రీ మన్మహామండలేశ్వర బల్లిచోడురాజు తన్నేలిన వృత్తి ఖ ౧ న ౧౦ ఇవ్రిత్తికి పంగాము లేదు SII X, 257 (శ 1188) (2) శ్రీ చెన్నకేశవ పెరుమాడ్లకు కొండురి నయంకుఅము ఊడ్లలోను రుద్రదేవనింగారు ఎల్లనాంటికిని పంగము మంనింస్తిమి SII V, 499 (శ 1238) (3) కాంపులకు పంగము పెట్టిన పలుపాపాలం బడువారు SII X, 539

పంగతప్పు *pamgatappu* పంగము చెల్లించనందులకు విధించు అపరాధము *Fine for default of payment of pamgamu* (1)కాకతిరుద్రమదేవి శ్రీ గోపినాథదేవరవ్రిత్తి బెలుకాంపులు ఎవ్వరుదున్నినాను పంగతప్పు పంగసుంకము పన్నుకానిక దిరిశెనము ఏమేరల వారూనూ ఏమీం గొనలేదు SII X, 422 (శ 1191) (2) స్వస్తిశ్రీ సకల సేనాధిపతి రుద్రదేవండు రాజ్యముసేయుచుండంగాను శ్రీమతు గొంగులపోచినాయుండు దుగ్య శ్రీ వంకేశ్వరదేవర అంగరంగభోగాలకు ఇచ్చిన వ్రిత్తి ఇచేలకు పంగతప్పు సులగసుంకాలు సర్వమాన్యం SII X, 482 (శ 1218)

పంగమాన్యము *pamgamānyamu* పంగముమాన్యము *Exemption from the payment of pangamu* (1) కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజులకు ధర్మార్థముగాను ముప్పైనబోయి కదుపు ఒకటి దివ్యగాన.గులు రెండు పోతవరపుకాంపులు ధారవోశినది అమ్మకడ మాడవీసాము ఇవ్రిత్తులకు పంగమాన్యము SII X, 527 (శ 1241) (2) ప్రతాపరుద్రదేవమహారాజునకుం బుణ్యముగాను యుప్పంబ్రాలూరి చెన్నకేశవదేవర పెరుమాళ తిరువిడయావములు యముదుపడి చోతుపాళకు పంగమాన్యముగా విడిచె SII X, 540 (3) కారెంపూడిమూరేశ్వరదేవరవ్రిత్తి ఖ ౮ పుట్లసేను పంగసర్వమాన్యము SII X, 520 (శ 1280)

పంగాయము *pamgāyamu* పంగశుల్కము *The payment of pangamu* శ్రీ మల్లినాథదేవరకు ననాది సంసిద్ధమును జెల్లుచునున్న వ్రిత్తి కుంటలు ౨౨౦ ఆదేవరత్తికి పంగాయములు లేవు NI Ongole, 82 (శ 1197)

పంచ *pamca* అయిదు (సం పంచన్) *Number five* అష్ట పంచ యుగత్రైకసంఖ్యాసంయుతే నృపశకస్యవత్సరాః NI 15 (శ 1258)

పంచకరణాధిపతి *pamcakaranādhipati* ఒకానొక పదవి అయిదు ప్రభుత్వశాఖలపై ప్రధానోద్యోగి *Head of five departments (not known)* శ్రీత్రిపురాంతక శ్రీమహాదేవర అఖండదీపానకు స్వస్తి శ్రీమతు పంచకరణాధిపతి మాధవదేవండు మాకొడుకు కనారదేవనికి పుణ్యముగా ఇచినమోదాలు ౫౦ SII X, 246 (శ 1180)

పంచదివెహరణ. *pamcadiveharana* ఉద్యోగవిశేషము *A kind of supervisory office* శ్రీనారసిహ్యనాథుని భోగపరీక్ష కళింగపారీక్షపాత్ర ధర్మదాన జీయన అదికారమందు శిష్టుకవు మహాసేనాపతి పాంచు ప్రకరణ పంచదివెహరణ విద్యమనమున సంప్రదాయము తంత్రసానికి SII VI, 751 (శ 1298)

పంచపర్వాలు: *pamcaparvālu* అష్టమి, చతుర్దశి, పున్నిమ, అమావాస్య, సంక్రాంతి అను పంచపర్వములు *The eighth, fourteenth, full-moon day, newmoonday and the day of the transit of the sun from one sign into another* పంచపర్వాలకు మాపేరిట పెటిన అగ్రహారం వీధిలోకి రఘునాయకులు వేంచేశే టందుకు గ చరువు ఆంగాళ్మాలవు టాస్తిలోనం శేచక్రాలు గాక నిలిచినఫలం అగ్రహారం చేస్తిమి గనుక। SII V, 874 (శ 1542)
చతుర్దశ్యష్టమీచైవ అమావాస్యా చ పూర్ణిమా।
పర్వాణ్యేతాని రాజేంద్ర రవి సంక్రాంతి రేవచ॥ (*A*)

పంచప్రధానులు. *pamcapradhānulu* మంత్రి, పురోహిత, సేనాపతి, యువరాజ, దౌవారికులను పంచప్రధానులు *Councillor, family priest, commander, heir apparent and doorkeeper* "శాసనసాజ్ఞప్తిః పంచప్రధానాః" EI V, 10 (శ 1024)

పంచభాగి. *pamcabhāgi* అయిదు భాగములు పొందినవాడు *Person who gets five shares* కాకతీయగణపతిదేవుని ఇదుపులపాటి గ్రామాగ్రహారశాసనము — అనేన శాలంఘ్యాయనగోత్రాయ। రుద్రనాయః పంచ్ఛభాగీ SII X, 248 (శ 1181)

పంచమహాపాతకములు *pamcamahāpātakamulu* అయిదు మహాపాతకములు *Five great sins* బ్రహ్మహత్య, సురాపానము, దొంగతనము, గురుతల్పగమనము, అట్టి పాతకము లొనర్పువారితో సంసర్గము *Killing a brahmin, drinking intoxicating liquors, stealing gold, committing adultery with the wife of a teacher, and association with any one guilty of the above sins* దీని నరియింప్పక విఘ్నముసేసినవారు పంచ్ఛమహాపాతకము సేసినవారు SII IV, 1175, (శ 1061)

పంచమహాభూతములు *pamcamahābhūtamulu* పంచభూతములు భూమి, తేజము, నీరు, గాలి, అగ్ని అను అయిదు మూలపదార్థములు *The five elements earth, ether, water, air and fire* ఇటు పంచ్చమహాభూతాలు సాక్షిగాను ముప్పయిమూడుకోట్లదేవతలు సాక్షిగాను వ్రాయించ్చిన శిలాశాసనము NI Kandukur,48 (శ 1578)

పంచమహాశబ్దములు *pamcamahāsabdamulu* అయిదు ముఖ్య వాద్యధ్వనులు అయిదు ముఖ్య కార్యస్థానములు అయిదు వాద్యములు (1) శృంగము (2) మృదంగము (3) శంఖము (4) భేరి (5) ఘనము అయిదు ముఖ్య కార్యస్థానములు (1) మహాప్రతిహారి (2) మహాసంధివిగ్రహి (3) మహాశ్వశాలాధికారి (4) మహాభాండాగారాధిపతి (5) మహాసాధనికుడు *The five great instruments which are (1) horn (2) a tabret (3) a conchshell (4) a kettle drum (5) a gang The five karmastanas are (1) The superintendent of king's chamber (2) Minister of peace and war in forein affairs (3) The superintendent of stables (4) treasurer (5) commander of forces* స్వస్తి సమధిగతపంచమహాశబ్ద మహాసామన్తాధిపతి మహాప్రచణ్డదండనాయకం శ్రీమన్మహాప్రధానం భావప్రెగ్గడ SII IV, 811

పంచమహాస్థానములవారు. *pamcamahāsthānamulavāru* అయిదు ముఖ్యకార్యస్థానాధిపతులు (1) మహాప్రతిహారి (2) మహాసంధివిగ్రహి (3) మహాశ్వశాలాధికృతుడు (4) మహాభాండాగారాధిపతి (5) మహాసాధనికుడు *The five great karmastanams –(1) th superintendent of king's chamber (2) the minister of peace and war on foreign affairs (3) superintendent of stables (4) treasuror and (5) the commander of forces* చక్రగొట్టమునంగల రాచకొడుకులు నాయకులుం పంచమహాస్థానములవారును మేల్పాకాఋచేనలు ఇచ్చిన మర్యాద SII X, 650

పంచమి *pamcami* శుక్ల, కృష్ణపక్షములం దయిదవతిథి *The fifth lunar day of a lunar month* విజయరాజ్యే దశమే సంవత్సరే శ్రావణ్యాం శుక్లపక్షే పంచమ్యాం గౌతమగోత్రాయ EI XXIV, 14

పంచలోహాధిపతులు : *pamcalōhādhipatulu* అయిదు లోహముల అధిపతులు బంగారు, వెండి, రాగి, తగరము, సీసము అను అయిదు లోహముల వర్తకులు *The merchants who deal in the five metals viz gold, silver, copper, tin and lead* ఏకాంగవీరులున్ను ప్రౌఢవీరులు కార్యవీరులున్ను దిశావలయండమంకపరివజితులును పంచలోహాధిపతులు SII IV, 972

పంచలోహాలబేహారము. *pamcalōhālabēhāramu* పంచలోహముల వర్తకము బంగారు, వెండి, రాగి, తగరము, సీసము అను పంచలోహముల వర్తకము *The trading in five metals. vig gold, silver coper, tin and lead* శ్రీ పంచలోహాల బేహారమును ఆడెడి నఖరంము సోమనాథదేవరకు HAS. 13-11

పంచవక్త్రకోహళి: *pancavaktrakōhali* శివాలయములో లింగమునకు పెట్టు మస్తకాభరణము లింగమునకు నాగాభరణ ముండును అది లింగమునకు చుట్టునుండి లింగముపైకి ఐదుముఖములలో నగము ఛత్రాకారముగ నుండును లింగమునకు తగులకుండ పైభాగమున పెట్టిన మస్తకాభరణము *A kind of five faced ornament* యి నరసింహ్వదేవ చక్రవర్తుల్లే ఈదినమందును ధర్మలింగానకు పంచవక్త్రకోహళి భంగారానం జేయించి సమర్పించిరి SII VI, 667 (శ 1384)

పంచవారము. *pamcavāramu* ప్రభుత్వము విధించిన ఆరవవంతు ధాన్యాదిరూపక మగు పన్నులో నైదవవంతు వసూలు చేయుటకు సంబంధించిన యొకసంఘము *"Pancha-vari, the meaning of which apparently is similar to that of the more common pancha-kula"* EI V, 16 E *A committee concerned with the realisation of revenue in kind to the king on certain classes of lands amounting to five shares (pancha-vara) out of the six of the entire assessment* EI XXIII, 4 యత్పుత్రపౌత్రాశవటవో వారగోష్ఠిషు వాగ్మినః పంచవారీం సమాపయ్య సంపూజ్యంతే మహాజనై ః॥ Masulipatam Plates of Chalukya Bhima-II EI V, 16-E

పంచశారసి(శి)కిల: *pamcuśarasi(śi)kila* ఆభరణ విశేషము *An ornament* అఖండదీపస్తప్రతిమను పెట్టి ఈదీపనకు పక్షై మోదాలు పెట్టి నారు గుహిశారకివనమున నెయి నడపను పంచ్చశారసికిల ౧ ముత్యాల సరా ముక॥ "ముక్తాహారత్రయం చాపి హైమం శికిలపంచకం" SII V, 1227 (శ 1268)

పంచహాణంవారు *pamcahānamvāru* వడ్రంగి, కమ్మరి, కంచరి, కంసాలి, కాసె అను అయిదుగురు *Carpenter, blacksmith, brazier, goldsmith ana stonecutter* దేశాల పంచ్చాహణంవారు రామయలింగమునగరి పనిపాటలు చేసి అందుకు కాళ నురానరికి పన్నుగూడు ఆచంద్రాక్కలముగాను మానిరి SII V, 158

పంచాచార్యదేవకర్ములు *pamcācāryadēvakarmulu* దేవునిసేవకులగు పంచాణనంవారు *The five artisan classes who are the servants of the temple* పంచాచార్య్యదేవకర్ములలము ముడిగొండ చోడబ్రహ్మమారాయంచే సాలాభోగమునకు రాజరాజమాడలు ముప్పదియుం జేకొని SII VI, 200

పంచాదులు *pamcādulu* పంచహాణమువారు *The five artisan classes* శ్రీసింహగిరి అధికారులు వరదగిరి శ్రీపాదములు సమస్త పంచాదులున్నై నిర్ణయించిన శిలాశాసనము SII VI, 1179 (శ 1228)

పంచామృతము *pamcāmrtamu* ఆవుపాలు, పెరుగు నేయి, తేనె బెల్లము లేక పంచదార కలపిన ద్రవపదార్థము *The mixture af five nectaarious substances of (1) milk (2) curd (3) ghee (4) honey and (5) sugar* అభిషేకమున పంచ్చామ్రితమునకు వ ॥ SII V, 1249 (శ 1215)

పంచారామములు: *pamchārāmamulu* అయిదు ఆరామములు (చూడుడు ఆరామము) అవి ద్రాక్షారామము, కుమారారామ మను చాళుక్యభీమవరము, క్షీరారామ మను పాలకొల్లు, భీమారామ మను గుణుపూడి భీమవరము, అమరారామ మను అమరావతి- అను ప్రసిద్ధశివక్షేత్ర

ములు *The five aramas viz Draksharamam, Bhimavaram palcole Gunupudi Bhimavaram and Amaravathi the, sacred places of Siva worship* భీమాపురము డాకరేమి పాల్కొలను ద్రాక్షారామపురి శ్రీమదమరడాలు యను నంద్రధరణి పంచారామముల మహాదేవరలకు బుద్ధదేవరకును తేంబ్రోల నమ్మహాసేనునకును SII IV, 949 (శ 1068)

పంచ్ఛేరవిగ్రహాలు *pamccabhēravigrahālu* ధ్రువబేరము, కౌతుకబేరము, బలిబేరము, స్నపనబేరము, ఉత్సవబేరము అను అయిదు విగ్రహములు *The five forms are the immuvable mula vigraha, the small idol used for archana and bath or abhisheka and used also for the enjoyment of pleasures, the small idol that offers food to subordinate entities, the idol which is constantly present in the temple and the medium sized idol which is used for processions* యీదివ్య తిరుపతిస్థలమందును మాశేవకుండయిన సెట్టి వల్లభసెట్టి కుమారుండు పాపి సెట్టింన్ని అధికారము వెట్టి మేము యజ్ఞందిరుమలరాజయ్యదేవదామహా రాజులుం గారికి పుణ్యముగాను సేయించిన శేవలు కోనేరు దేవుళాము మండపప్రాకారాలు గోపురాలు పంచ్ఛేరవిగ్రహాలు దివ్యాభరణాలు తేరులు మొదలైన దళవాహనాలు SII IV, 709 (శ 1480)

పంటభూమి *pamtabhūmi* పంటపొలము వరిపండుచేను *A paddy producing field* కోనమమ్మడిరాజు మహాదేవి రాజాదేవి శ్రీభీమేశ్వర మహాదేవరకు నుత్తరాయణ సంక్రాంతి నిమిత్తమునం బెట్టిన యఖణ్డవర్తిక లోహదణ్డుదివియ ౧కి నాచంద్రార్కంబము నెయి నరియించువారు యినుపవడ్లు ౩౦ దీనికి చెలు వృత్తిపడియకు యిలుపట్టు (౨)౫ పంట్టభూమి ఖ ౧ SII IV, 1156 (శ 1057)

పండితవారము *pamditavāramu* గురువారము *Thursday* నేంటి జ్యేష్ఠ కృష్ణ ద్వాదశియు పండితవారమునాణ్డు SII VI, 885 (శ 1210)

పండితుడు *pamditudu* విద్వాంసుడు బ్రాహ్మణనామాంతబిరుదము *A learned person The suffix to the names of brahmins* వీనిం తేకొని పదువన పండితుల కొడుకు పెమ్మార్యడి పండితులు రు ౩౨ గోకన పండితుల కొడుకు సబ్బనపండితులు SII VI,183 (శ 1078)

పండ్యాణి: *pamdyani* పండావాని భార్య పండా యన ఓఢ్రజాతి బ్రాహ్మణపూజారి *The wife of a panda - an oriya brahmin priest* శ్రీవర్ధనపురమున శ్రీరామపండితుల భార్యాయ ఉయ్యన్న పాండ్యాంణి శ్రీవర్ధనపురాగ్రస్య శ్రీరామవిదుషస్సతీ। భార్యాయ ఉయ్యన్నపండ్యాణీ తంబికనాయకస్సుతా। SII VI,967 (శ 1226)

పంద్రెండుబారలుండెడుఘడ *pamdremdubāralumdedughada* ఒక కొలప్రమాణము పంద్రెండుబారల పొడవుగల గడ లేక కొలతబద్ద *A staff of twelve cubits of length used for measurement of any area* శ్రీమన్మహామండలేశ్వర గణపతిదేవమహారాజులకు ధర్మార్థమము ఆదేవునికి హవిబలిఅర్చనలకు నిచ్చిన క్షేత్రము పంద్రెండుబారలుండెడుఘడ NI Ongole, 86 (శ 1161), (2) NI. Ongole, 89 (శ 1176)

పందిఉత్సవము *pamdiutsavamu* దేవాలయములలో సంవత్సరమున కొకసారి జరుపు ఉత్సవము మహాఖేటక ఉత్సవము *A mahakhetaka festivel A kind of annual festival performed in temples* శ్రీభీమేశ్వరమహాదేవరకు పిట్టమకొడుక్క మడపలి దూంకాండి యైయిన మగధరాయతేబ్రోలునాణ్డం దనరట్టడికమున నర్విసంవదల తోడం మహాదేవరకు పందిపుత్సవమున వెలంగ్గకువరియటిసిరలకు లోపుంగావలసెడి పడిక అగణ్డులోపుగా నిచ్చితిమి SII IV, 1250 (శ 1044)

పందుము: *pamdumu* పదితూములు ఠకాథకి *A measure of ten tuns* విట్టలనాయుండూను గోకినాయుండూను ఆకుమూండి జీకాల పొలములోన గోపాళదేవరకు పెట్టిన క్షేత్రము పందుము। SII X, 377

పండె *pamde* బంటు *A servant, an armed attendant* ఈ యఖణ్డవర్తిదీపమునకు చోడగంగ్గవంశె యైన బందినిగామ తెలికిపెద్దిపోతి నాయకుణ్డును ఎఱియమ నాయకు శెరసినకాంపు లాచంద్రార్కంబము నెయిపోయంగలవారు SII V, 1051

పంపు *pampu* పంపకము దాయావిభాగము *Division of property* నారపరాజు బిడ్డలూను అప్పలరాజు బిడ్డలూం దమలో బ్రిత్తులు పంచిన భంగ్గి రామాపురము రెండు గుడ్లూరినారపరాజుకొడ్కులు భాగంటి రెండు గుత్తో అప్పరాజు కొడుకులు తిక్కన మాలోం బప్పునేండు NI. Nellore, 30 (శ 1190)

పంపు. *pampu* ఆజ్ఞ, నియోగము *Order, authority* మలయ సూరపరాజు పంప్పున శ్రీవీరభద్రేశ్వరమహాదేవర స్థానాధిపతులుం బూజారులుం కరణకమ్మిణికింగ్గాను ఆకుమ్మఱకొనకు ఇచ్చిన సాసననిబన్ధనము SII X, 194 (శ 1088)

పంపు. *pampu* భూమి పొలము భాగవిశేషము *Field, the share of field or land* శ్రీభావనారాయణపెరుమాళ్ళకు చింతలంపూడి కాచన్నంగారు తమతండ్రి కృష్ణమరాజుంగారికిన్ని విన్నమదేవులంగారికిన్ని సుకృతంగాను। మాచిరెడి వంపులోం గల క్షేత్రం జేపటితిరుబోనాన్కై ఆక్షేత్రమున్ను వశెమున్ను దేనువున్ను సమర్పించిరి SII V, 29 (శ, 1824)

పకాళం *pakālam* నీరుకలిపిన అన్నము ఓగిరవిశేషము *A kind of cooked food* కృష్ణదేవరాయలు సింహ్యాంగిరి అవనికినడచే బోగ బిహాణం। నైవేద్యానకు బియ్యం పుటి ౧ పకాళం తూ ౨ SII VI, 695 (శ 1441)

పకీరు: *pakīru* (వ ఫకీర్) తురకబిచ్చగాడు *A mohammadan mendicant* కరణీకవర్తన ౫౦ రాజుకు గోన౧కి కాసు౧ పకీర్ల అన్నవస్త్రాలకు నూలు వేయించను చలివెందిరులు పెట్టించను మొదలైన ధర్మాలకు గోనె౧కి కాసు౧. SII X, 753 (శ. 1622)

పక్కెలపుట్ట. *pakkelapuṭṭa* పిచులవృక్షసమూహము *A pack of tamarisk trees* ఆగ్నేయం కృష్ణరాయపట్ణ ముతుకూరు మామిడి పూడి సంధు పక్కెలపుట్ట NI 14 (శ 1471)

పగ్గము. *paggamu* రజ్జువు త్రాడు *A rope* (భూమిని కొలుచుటకు ముప్పది యెనిమిది మూరలు పొడవు గల త్రాడు విధింపబడినది *Here a standard rope of thirty eight cubits is fixed for measuring land*) పొలం కొల నిన్నఁయం యీ పిడిమూర కమ్మిని పగ్గం ౧ కి ముప్పయి యెనిమిదింటి లెఖను గ్రామాలు ౧౬ టికి చక్రవలయాకారం గాను కొలవగాను అఱపొలము SII X, 748 (శ 1499)

పచుమంత్తాడువారు *pacumanttāḍuvāru* అనవోతాయరెడ్డింగారి కుమారుండు కొమరగిరిరెడ్డింగారు ప్రథివిరాజ్యము సేయుచును చొక్కన సింగ్గనంగారిని తంగ్గెడ యేలంబెట్టినను శ్రీనరసింహ్వండు చొక్కన సింగనంగారికి సంనిధైతేను శ్రీనరసింహ్వునికింని గరుడాడువారికింని పచుమంత్తాడు వారికింని కలుతిరుముట్టలు గట్టించ్చి SII X, 565 (శ 1818)

పచ్చ *pacca* ప్రకాశమానమగు ఒకవిధమైన నాణెము *A bright coin (B)* ఆభంగారుసహితముగా గండఎత్తుగద్యాలు ౨౪ రు ౮ పాది ౨ పచ్చలు ౧ గుజాము ౧ SII V, 1216,

పచ్చపట్టు *paccapaṭṭu* ఆకుపచ్చ లేక పసుపు పచ్చని పట్టు *Green or red silk* ఉభయనానాదేశిని నిచ్చిన ఆయాలు పచ్చపట్టందుకోడె వాడిక SII VII, 734 (1228 *AD*)

పచ్చారిమాను *paccārimānu* ఆరెచెట్టు భేదము పచ్చారె చెట్టు, *Dalbergia paniculata Banhenia spicata (B)* దక్షిణపు వొడ్డున ముష్టిమాను క్రిందను రాయి ఆరాతికి దక్షిణం యర్రచేలల్లో మొద్దు పచ్చారి మాను NI, GP 9, (శ 1608)

పచ్చిపాలు. *paccipālu* కాచనిపాలు *Milk which is not boiled* నిత్యపడిగాను శ్రీనరసింహనాథదేవరకు అమృతమడికీ। పచ్చిపాలు కారా మాడి కుంచ్చాన పదింటికిన్ని అర్ధఁవటముగానుకుంచ్చాలు ౫। SII VI, 1000 (శ 1229)

పటానాయకుడు *paṭānāyakuḍu,* ఓఢ్రదేశమండలి ఒకానొక చతుర్థ కులజుడు *Patnaik, a fourth caste in the Orissa state* శ్రీ దుగఁవరప్రసాద శ్రీకరణపటానాఅక గతేన్వరమహాసేనాపతి కొడుకు శ్రీకరణలింగంమహాసేనాపతి SII VI, 970 (శ 1846)

పటిక: *paṭika* (త. పట్టి) భూపరిమాణవిశేషము *A kind of land measure* కామేశ్వరదేవరకు నివేద్యానకుం బెట్టిన వెలిపొలము ఖ ౧ నీరునేలమత్తుఁ ౧ విడెనకు నీరునేల పటికండు భోగమువారికి వెలిపొలము ఖ ౨ వీరికె నీరునేలపటికండు అఖండదీపానకు వెలిపొలము పెద్దవ్రోతె బోయివికిం బెట్టింది ఖ ౧ వీరికి దీపానకుం బెట్టిన గొఱ్ఱులు ౨౫ SII X, 408 (శ 1188)

పటీదానము: *paṭīdānamu* వస్త్రదానము. అన్నదాన వస్త్రదానము లకు పాత్రాపాత్ర విచక్షణము లేదు. క్షుధార్తులు, వస్త్రహీను లెవరైనను ఈ రెండు దానముల కర్హులు

అన్నాచ్ఛాదన దానేషు పాత్రం నైవ విచారయేత్ ।
అన్నస్య క్షుదితం పాత్రం వివస్త్రో వసనస్య చేతి॥

The gift of clothes, in the case of gift of food and clothing the only consideration is whether the receiver is hungry or in need of clothes and not caste or other qualities (History of Dharmasastra Vol II, Part II, P_846) గోదానం గేహదానం వివిధవరపటీదాన మంబుప్రదానం రత్నచ్ఛత్రప్రదానం HAS 13-50. (శ 1198)

పటు (పట్టు) *paṭu (paṭṭu)* పట్టు వాసస్థానము, ఇల్లు *Residence, residential house* విజయాదిత్యుని పాంబఱ్ఱు శాసనము - పాంబఱ్ఱు నారు గ్రామస్య అస్యక్షేత్రద్వయస్య పూర్వతః బడిరాజుల మజ్జయ పటు IA VIII, 73

పటుండలగోత్రము *paṭumdalagōtramu* ఇదియొక ప్రాకృతవైశ్య గోత్రము *The lineage of the vaisya caste* పటుండలగోత్రము బహఁరి కోనరిసెట్టి కొడుకు చంగప్ప తమతండ్రి కోనేరిసెట్టికిన్ని పుణ్యంగాను NI Nellore, 36

పటుక. *paṭuka* ప్రధాననగరము *Capital* చిర్వలియ పటుకాను రేనాణ్డేలుచు EI XXVII, 42-F (600_700 *AD*)

పటువ *paṭuva* పాలుపెరుగు పోయుటకు తగిన పాత్రము *A vessel to pour milk or curd* ప్రతాపార్జునదేవరాయలు – ఈ మోదా లకు నిత్యోగం పెటింది పెరుగు వాలుగు పటువలున్ను SII VI, 966 (శ 1848)

పటేలు *paṭēlu* (మ పటేల్ హిం పటేల్) గ్రామాధికారి *The head managing officer of a village (M)* చక్కబండివారిరెడ్డి పట్నరెడ్డి హెలిరెడ్డి పటేలు బొచ్చిలొంకల తిప్పారెడ్డి తె శా సం 1- ౩ శా 4 (శ 1467)

పట్ట *paṭṭa* దూలము *Beam* తిమ్మిసెటి కొడుకు పుల్లిసెట్టి అప్పరు సింహ్యద్వారాన లోపలి కోవరగప్పు పట విరిగితేను అవట్టతివిచి క్రొత్తా పట్ట పెట్టించెను SII VI, 926 (శ 1486)

పట్ట: *paṭṭa* (క పట్టికె) కంఠాభరణము *A kind of neklace (K)* శ్రీ పుటనాంథునికి (పుట్టనాథేశ్వర) బసుదేవు సమప్పిఁంచిన బంగారు పట్టలు యీపట్టం ఆచంద్రాకఁస్థాయిగా వుండును NI Nellore, 37

పట్టకారుడు. *paṭṭakāruḍu* పట్టువస్త్రములను నేయువాడు పట్టసాలి వానిపై విధింపబడిన పన్ను సూచితము *A weaver of silk cloth A tax on the person is indicated* (చూ ఆపణము) *See āpanam*

పట్టడాలు *paṭṭaḍālu* పట్టువస్త్రము *Woven silk cloth* నిత్యమై సేవంతిపువులు వేయించి పట్టడాలు జాదులు. SII, V, 110 (శ 1289)

పట్టణము. *pattanamu* సముద్రతీరమున నుండెడు నగరము *A sea coast town* విశాఖపట్టణ మైన కులోత్తుంగచోడపట్టణము SII X, 211 (శ 1112)

పట్టణస్వామి *pattanaswāmi* కులవివాదములను దీర్చు మధ్యస్థుడు వర్తకగణాధ్యక్షుడు *A headman among some of the castes who acts as arbitrator in disputes A head of a merchant guild* స్వస్తి సమస్తభువనవిఖ్యాత పంచాశతవీరశాసనలబ్ధానేకగుణ గణాలంకృత సత్యశౌచాచారచారుచరిత్ర నయవినయ విపులవిజ్ఞాన వీరభద్రరాజ్య సమయధర్మప్రతిపాలకులైన అలంపూరిముమ్మడిబ్రంమ్మి సెట్టి పట్టణస్వామి రవిలిసెట్టి బ్రంమ్మిసెట్టి HAS 13-55 (శ 1221)

పట్టపునెలవు *pattapunelavu* పట్టము+నెలవు పట్టము=రాజ్యము నెలవు=స్థానము రాచవీడు రాజు నివసించునట్టి ప్రధాననగరము *Capital* శ్రీమన్మహామండలేశ్వర నంగనాటి మంగిరాజులు పొత్తపి నాంటువట్టపునెల వైన పొతడ మార్లెల్లపూండి తూర్పున నం శెట్టినఊడువు భూమి రెండు పుట్లు SII VI, 1187 (శ 1100)

పట్టబంధము: *pattabamdhamu* రాజ్యాభిషేకకాలమున నొసటకట్టెడు పట్టెబంధము *Tiara, insignia bestowed at the inauguration of a king* తస్యాగ్రసూను రమ్మరాజ స్తద్వర్షాణి । తత్సుత విజయాదిత్యం కృతకంఠికా పట్టబంధాభిషేకమ్॥ EI V, 16 (E) (934-945 AD)

పట్టభద్దుఁడు. *pattabhaddudu* పట్టబద్ధుడు పట్టభద్రుడు పట్టాభిషిక్తుడు *Person who is anointed or installed* స్వస్త్యనేకసమర సంఘట్టనోపలబ్ధవిజయలక్ష్మీసమాలింగితవక్షస్థల భువనత్రినేత్ర శ్రీమత్ వద్యయుంబమహారాజు సకవర్షమ్మ గగగ గగు నేండు ప్రిథివిరాజ్య పట్టభద్దుణయి(న్) SII X, 636 (శ 894)

పట్టము. *pattamu* పట్టమహాదేవి *The queen* కందూరినల్లభీమదేవ చోడమహారాజుల పట్టము థెన్నమహాదేవులు HAS 19-27

పట్టము *pattamu* పట్టాభిషేక సూచకముగ నొసట గట్టెడు పట్టము *A frontlet or fillet with golden tablet with which a king is decorated at coronation* కుసుమాయుధుణ్ణు గన్నరబల్లహు నిక్కన్త ప్రాప్తంబయ్య రనమద్దకత్తియం దనభుజవీర్యబలపరాక్రమంబున నెచ్చి కత్తియం గట్టి పట్టం శెత్తి ఖడ్గసహాయుడై నేల యెల్లం గావం బూని APGAS 9 2

పట్టము: *pattamu* పట్టాభిషేక కాలమున నొసట గట్టెడు పట్టె, పట్టాభిషేకము *A frontlet of authority, a sign of coronation tied round the forehead* పట్టంబు గట్టిన ప్రథమంబునేణ్డు । బలగవ్వణం బొవ్వంగ శైశేచిసేన । పట్టంబుగట్టిఋ్ఱు ప్రథమణ్డరంగు బఋ్చిన సమత్త పడువతోబోయ EI XIX, 47 (శ. 770)

పట్టశాల: *pattaśala*, (క పట్టశాలె) *A temple, a shrine* వరమే కుండు హరిబుద్ధ స్వరూపుం డై యసురవరుల వచించుతనా। హరి యనియె పట్టశాలం । తిరముగ బుద్ధప్రతిష్ఠ సేసితి భక్తిన్ । HAS 73-56

పట్ట(స)సాహిణి. *patta(sa)sāhini* ప్రధాన అశ్వదళనాయకుడు అశ్వదళనాయకమునకు నియోగింపబడినవాడు *A formally installed and a chief leader of cavalry* (1) శ్రీమతు సకలసేనాధిపతి పట్టసాహిణి బొప్పయదేంవండు SII V, 205 (శ 1182) (2) శ్రీమతు సకలసేనాపతి పట్టసాహిణి పదిరముబొప్పేశ్వర శ్రీమతు రుద్రదేవమహారాజుల దివ్యరాజ్యసంవత్సరములు SII X, 398 (శ 1188) (3) శ్రీమతు కాకతియ్య రుద్రమహారాజుల పట్టసాహిణి బాడిగంన్నయ్య నాయంకులు SII V, 421. (శ 1190)

పటానమహాదేవి *pattānamahādēvi* పట్టపుదేవి *The queen* శ్రీ మదనన్తవమ్మదేవర పట్టానమహాదేవి కలింగమహాదేవి యైన తెయంగొణ్డచోడియంవారు SII IV, 1194 (శ 1050)

పట్టి *patti* (క. పట్టి) పట్టిక నివర్తనము *A land measure equivalent to a nivartanamu* బొల్లిపెద్దింగారికి చేను రెండుపట్ల ౨ యారఅప్పనంగారికి చేను రెండుపట్టి ౨ కామయదేవభట్లకు చేనుపట్టి ౧ మడిఅప్పనంగారికి వద్దచెఱ్వువెనక నీటినేల గు ౨౦౦ వెలిచేను మూండు పట్లు ౩ NI. Rapur, 47 (శ 1188)

పట్టిక *pattika* దిక్కు భాగము *Point* శ్రీమన్మహామండలేశ్వర సింగరాజు విజయనగరమందు విరూపాక్షదేవుని గుడి పడమటి పట్టిక దుగణగుడిన్ని కటించిరి "జగదవనదక్షస్య విరూపాక్షస్య పశ్చిమభాగే దూగాలయోపి" SII VI, 789 (శ 1440)

పట్టిక. *pattika* భూపరిమాణ విశేషము, నివర్తనము *Sanskrit equivalent of nivartanamu* శ్రీకుమారవిష్ణుః కమ్మాంకరాష్ట్రే కవచకారభోగే చెందలూరగ్రామే రాజవస్తుభూత్వాస్థితో చతుర్దికం అష్టాశత పట్టికానమ్మితం సముదాయణి ద్వాత్రింశదయుక్త చతుశ్శతపట్టికా సమ్మితం క్షేత్రం EI VIII, 235

పట్టిక *pattika* రాజశాసనము *Royal edict* (1) విజయసంవత్సర కార్తిక శుక్లపక్షస్య త్రయోదశ్యాం పట్టికాదత్తం EI XVII, 327 (2) ప్రవర్ధమాన విజయరాజ్యసంవత్సరే ద్వితీయే వైశాఖపౌర్ణమాస్యాం గ్రహణనిమిత్తం దత్తా పట్టికా EI VIII, 24 (678 AD)

పట్టు *pattu* భూపరిమాణ విశేషము పట్టిక పట్టికా *A land measure (See pattika)* ఇది ప్రజల ప్రజలతరమున బెజమానిక రెణ్డు మానికలు నెయి ఆచంద్రార్కకము నడపంగలవారు । యీదివియ గూచెనబోయనికిం బళివేల పుట్టెంటి పట్టు నడపంగలవారము SII VI, 98 (శ 1058)

పట్టు. *pattu* సమయము కాలము *Period, time* స్వస్తి శ్రీమతు సకవరుషములు ౧౦౬౭ అవునెండుభావ పట్టుక తిరువేగళళ మహాదేవరకు NI Ongole, 50 (శ 1076)

పట్టు. *pattu* కాలము అంతరము *Period, duration* స్వస్తి శ్రీమతు సకవరుషములు అవునెండు భావపట్టున తిరువేగళళమహాదేవరకు

శ్రీమనుమహాసామంతవియదేలారు కమ్మనాంటిలో వంగలూరు పావి బలి ఆచ్చర్నలకు మూయర్నగ్రహణనిమిత్తమున వ ౧౦ మట్లు భూమి ఇచ్చితిమి NI Ongole, 50 (శ 1076)

పట్టుకప్పడాలు paṭṭukappaḍālu పట్టువస్త్రములు *Silk clothes* పట్టుకప్పడాలు మంజిష్టిసీరలు వెల్లసీరలుంగా ఉరవులు ౧౯ ఇంతవట్టు శ్రీరామనాథునికి పెట్టిరి SII V, 1172 (శ 1215)

పట్టుగొడుగులు . paṭṭugoḍugulu పట్టుగుడ్డ గొడుగులు *Umbrellas with silk cloths* శ్రీ భీమేశ్వర మహాదేవరకు వాల్లెంక్క పోతేనే నింగారు సమప్పించిన వివరము । పట్టుగొడుగులున్నూ SII IV, 1344 (శ 1392)

పట్టుచందువ్వ . paṭṭucaṁdvu నేత్రమయ వితానము పట్టుమేలుకట్టు *A canopy made of woven silk* ప్రదత్తవా న్నేత్రమయం వితానం శ్రీ కూమ్మనాథాయ చ ప్రోలుభూపః॥ శ్రీ శ్రీ శ్రీ పట్టుచందువ్వ సహితముగ చద్వలు ౨ SII V, 1216

పట్టుజాలతగళ్లు. paṭṭujālatagallu మకరతోరణమునకు పట్టుజాలరితో కూర్చబడిన బంగారుబిళ్లలు *Fringes with flat pieces of gota silk (hanging on the head of the makara torana)* శ్రీ వీరప్రతాప శ్రీకృష్ణరాయమహారాయలు తిరువేంగడనాథదేవునికి నవరత్నప్రభావళి ౧ కీర్తిముఖ సహా తగళ్లు ౨౫ టెక్క వొమ్మచ్చు గుండ్లు ౧౫౬౫ కమ్మి సహా తూంకాలు ౧౬ కుందనం తోంకాలు ౬౯౭౭ పట్టుజాలతగళ్లు ౨౦ టెక్క తూంకాలు ౫౪౭౪ సమర్పించిరి TTDES III, 76 (శ 1437)

పట్టుత్రడు . paṭṭutradu పట్టుత్రాడు పట్టుతో పేనినట్టియొకవిధముగు కంఠసూత్రము *A silk cord for the ornamentation of the neck* పట్టుత్రడు ౧ బద్దుఖండ ౧ తరదరలు ౨ ఈంతవట్టు శ్రీరామనాథునికి పెట్టిరి SII V, 1172 (శ 1215)

పట్టునచీరలు : paṭṭunacīralu పట్టువస్త్రములు *Silk clothes* చిరముగ దేవదేవునకు శ్రీబలిదేవరదేవి శంఖు లా భరణము గీతవాద్యములు పట్టునచీరలు ధూపఘంటయుం దిరమగుఘంట వరియలము దీపనికాయము ధేనుసంఘము న్నరుదుగ మనుమమండండు ప్రియం బొనరను రచియించె భక్తితోను॥ SII IV, 672 (శ 1061)

పట్టునూలు . paṭṭunūlu ఒకజాతి పురుగువల్ల గలిగిన దారము *silk thread* ఉభయనానాదేశి నిచ్చిన ఆయాలు పట్టునూలి అందు తులాన చింన్నము SII VII, 734 (1228 *AD*)

పట్టునేతు . paṭṭunētu నేత్రవట్టు పట్టువస్త్రభేదము *A kind of silk garment* పోతానేనింగారు భంగారంపాలికిన్ని ... గున్ను భంగారంసురటిన్ని మొద్దాలూ మఖున్నూ కంచుబిళ్యాలు రెండున్నువట్టునేతున్ను సదువర్ణ చేసెను SII IV, 1344 (శ 1392)

పట్టుపసులు : paṭṭupasulu పసులపై పన్ను *Tax on cattle or animals* శ్రీ సదాశివమహారాయలు , , యీ సఖాన నగరికి శెట్టె బేడిగ ఖడాయం సంగమేశ్వరుని తీర్ధం కానికదానం శ్రీ రంగరాజయ్యవారికి బుణ్యంగాను సంగమేశ్వరునికి ధారపోసి యిచ్చి పట్టుపసులు చిల్లర వరకస్తులు యేటికాల్వ పెట్టి సహా మానితిమి NI Nellore 105 (శ 1492)

పట్టేలు (పటేలు) paṭēlu (హిం పటేల్) గ్రామాధికారి *Head man of the village The head managing officer of a village* శ్రీ మదయ్యాలరేవూరి అశేషమహాజనమును ఈదేవి పూజ నివేద్యములు నడవు మని పట్టేలు కాటన కిచ్చిన చేను ఖ ౧ NI Ongole, 20

పట్టోద్ధతి paṭṭōddhati రాజ్యాభిషేకమునకు యోగ్య మైనట్టిది యువరాణి *Heir-apparent* కాకతియ్య గణపతిదేవమహారాజుల పట్టోద్ధతి యైన రుద్రమమహాదేవి SII X, 422 (శ 1191)

పడకు · padaku, (త పడుకై) వ్యవసాయమున కనువైన భూమి *Land fit for cultivation* ఒక్కో పుట్టియుంబందుము పడ్లపట్టు తోంట పడకు క్షేత్రత్య మూయ్యగ్రహణనిమిత్తే ధారాపూర్వక మస్మాభిర్ద త్తమరి విదితమస్తుమః। మండశాసనము భారతి స్వభాను ప్రావణము

పడగ . padaga (సం పతాకా) ధ్వజము *A flag, banner* శ్రీ నామదేవ పండితులు వంకేశ్వరదేవరం ప్రతిష్ఠసేసి గణపతిదేవమహారాజుం గానిచి కారుణ్యము వడపి మూఋరాయజగదాళపడగాను ఛల మెత్తగండ బిరుదు దెచ్చిన సకలసన్నాహమూ మెఱసి ఎదురువచ్చి కానిపించికొని పడగా బిరుదూ నిచ్చినం జేకొని SII X, 334 (శ 1178)

పడవ . paḍava పడగ ధ్వజము *Banner flag* శ్రీమధుకేశ్వర దేవర గుడిశిఖరమునందు గట్టంగల ధ్వజములకు చిన్నఘంటలు మువ్వలు పెదిరుపుల పెట్టివిలాసమున తొంగొడ్లు నమిలిపురుల కుచ్చులతోంగూడిన రెణ్డుపడవలకుం పురవరి ఎఱపోతు పెట్టిన మాడలు ౮ SII V, 1081 (శ 1054)

పడవాలు . paḍavālu దళవాయి భటాగ్రణి *The commander of an army* శ్రీ కులోత్తుంగరాజేంద్రచోడయరాజుల పడవలు ముప్పినాయకుణ్డు "సోయంభటాగ్రామణిః" SII IV, 1051 (శ 1088)

పడాలు pāḍālu పడవాలు సేనాపతి *Commander of an army* మణ్డలిక కాటమనాయకుని పడాలు చోడినాయకుణ్డు SII IV, 1235 (శ 1021)

పడి : padi (ద పడ్లు) నియమితభక్ష్యభోజనాది ద్రవ్యము *A fixed daily allowance of food etc*, తిరుమడపండ్లు పాయసముపండ్లు గాయ్యాలు పడ్లు SII V, 1249 (శ 1215)

పడిమాఱు . paḍimāṟu (త పడిమాఱు) వినరు *To wave a fan, to render service by fanning* (1) శ్రీ నరసింహ్యానాథునికి వందన అగివేళను చమర పడిమాఱును ప్రసాదము జీతము SII VI, 751 (శ 1298) (2) శ్రీ నరసింహనాథునికి ఉభయధూపాలాన్ను పరిమాఱను రెండువెంజామరలు సమప్పించిచ్చిరి SII, VI, 752 (శ. 1305)

పడియ *padiya* పల్లెలము చిన్నగొయ్యి *Small pit* అల్లయదొడ్డా రెడ్డి కొంకుదురు శాసనము—గ్రామసీమలు దక్షిణముఖమై పుంత నడుము పట్టుకొని నీళ్ళ పడియ నడిమికి వెళ్ళి అంతనుండి పశ్చిమ ముఖమై EI V, 9 (శ 1352)

పడియము *padiyamu* పడిగము కలాచి నృపాలక చిహ్నములలో నొకటి *A spitting pot* అడపము సంద్దలంబు వివిఘాతపవారణకా హాళావలిం బడియము నాదిగాంగల ౹నిపాలకచిహ్నాలు బుద్ధవమ్మ౯చేం బడసినవాడు నాయకసభామణ సిద్ధపనాయకాంకుండె పృథమిం దదీయ వీరభటపుంగ్గవు మనుమం డుదాత్తసంప్పదను SII X, 89 (శ 1054)

పడియరికొలుపు • *padiyarikolupu* పరిహారికొలువు సేవ ద్వారపాల కుని సేవ *The service of the door keeper* గజపతి శ్రీ వీరనరసిం హ్యాదేవరాజుల అవ్వ బిరిజదేవి శ్రీ నరసింహ్యానాథునికి ఒకభోగము సమ ప్ప౯ణ చేశెను ఇ భోగాన కొలిచిన వారికి పెటినదత్తం౹ పడియరికొలుపు నకు భవ్యనరికువననను SII VI, 1006 (శ 1311)

పడియేరిపన్ను *padiyēripannu* ౹ప్రభువుయొక్క పడిహారి జీవితము నకై విధింపబడినపన్ను *A tax levied for the maintenance of royal door keeper* (?)స్వస్తి అనేకసమరసంఘట్టనోపలబ్ధ విజయలక్ష్మీ సమాలింగిత విశాలవక్షస్థల భువనత్రినేత్ర శ్రీమదిరుగెయ దనపట్టంబు గట్టిన సంవత్సరమ్మున వేనాణ్టికాంపులకూ దయసేసిన స్థితి దొగరాచ పణ్ణుము పడెవాళవణ్ణును పడియేరివణ్ణును సంధివిగ్రహివణ్ణును వెలిగాను దక్కమ్మడిన తిపుళ్దేశంబు మొదలుగాను జిరుదెఅల్లె వాయు రా దిత్యమ్ము విడిచె EI XXX, 46 (వైదుంబరాజు శాసనము)

పడివము *paḍivamu*, పడవలు, పడవాలు (సం భటపాలః ప్రా భడ వాలో త పడైయాళ్) సేనాపతి *Commander of the army* శ్రీ మత్ శకాబ్దాలని శ్రీ వలభల్కు సాహసి పడివము బొప్పదేవడు నిత్యమానెడు అలనేత అఖండదీపనకు ఇరువదేను ధేనువుల సమప్పి౯ంచె SII IV, 977

పడిసుంఖము : *paḍisumkhamu* నియమిత మైన సుంకము *The customary fees* బంగారుసుంఖము మానితిమి గంధమునకు బడిసుంఖము పూర్వ మరియాదలోను మూంటను ఒకటి మానితిమి తేలిన సరకులకును బడిసుంఖా పూర్వమర్యాద క్రమాననే కొనువారము అనపోతా రెడ్డి మోటుపల్లిశాసనము రెడ్డిసంచిక అనుబంధము

పడిహారము *paḍihāramu* పడియారము, పళ్యారము *An offering to the deity* దీపము పడిహారము పట్టు (పట్టి) పరిసెను నీరు బొలము నూలు NI Kavali, 9

పడిహారి *paḍihāri* (సం ప్రతీహారి క పడిహారి త పడిక్కారన్) వేత్రిధరుఁడు ద్వారపాలకుఁడు *A herald, a messenger, a door keeper* (1) దేవాంసు వామయ కొడుక్కు శ్రీ భీమేశ్వర మహాదేవర పడిహారి రుద్రయ పెట్టిన అరదివ్య ౧ క SII IV, 1317 (శ 1083) (2) శ్రీ రాజేంద్రచొడిపణ్డయ సప్తగోదావర సంగ్గమమున శ్రీహరి హరేశ్వరదేవరకు సర్వ్వ౯కరపడిహారముగా నిచ్చిరి దేవరపూజారికి నాగదేవనికి ఖ 3 పడిహారికి న ౧౧ SII IV, 1059 (3) శ్రీ ధనదప్రోలిచోడనారాయణదేవరకుం బడిహారి ముత్తినాయకుని కూంతులు కొమ్మమ అఖండదీపమునకుం బెట్టిన బిరుదుగద్యలు ౧౬ SII. IV, 943 (శ 1076) (4) కాకతి గణపతిదేవ మహారాజులు విజయము సేసి పరమండళములు సాధించ్చి నెల్లూరు గాంచి తద్విరోధు లైన పడి హారి బయ్యన తిక్కనల వెరసిన కాత్రవశిరంబుల గండుకక్రీడా వినోదంబు నలిపి SII. X, 376

పడిశేషము *paḍiśēsamu* భగవంతునికి నైవేద్యము ఆరగింపు అయిన తర్వాత మిగిలిన నైవేద్యాది కైంకర్యవస్తువులు *The remains of flowers and other offerings made to the deity and distributed among with worshippers as a holy relique* శ్రీమతు కామయ బోయ్యండు మోటుపల్లె మలమండ్డల వెరుమాళ్లకు సమారా ధనకు అమ్రుతపడి కాత్రములకు చెదలవాడ స్థలమున తిరువడియా రముకుగాను ఇచ్చిన పరిచెని మడులు ౨౦౦ మడు లుండును ఆచంద్రా క౯ము రాముడు పడిశేషముగాను నడవంగలది NI Ongole 54 (శ 12)

పడుమర *paḍumara* పశ్చిమదిగ్భాగము *west* (1) కోమటికుంట పడుమటన ౧౨ తూప్పు౯న న ౧౨ గ నవోటు చతుస్సీమము SII IV, 700 (శ 1184) (2) నియ్యూరి దక్షిణపొలమున దళపాలు తోంటకుం బడుమటు దక్షిణమున గుణ్టక పడువ పడుమటంనం గేసన తోం టయు SII. IV, 1266

పడువ *paḍuva* సైన్యము *Army*
పట్టంబు గట్టిన ప్రథమంబునేణ్డు బలగవ్వ౯ం బొప్పంగ లై లేచి సేన పట్టంబుగట్టిళ్ళ ప్రభుబణ్డరంగు బణ్పిన సమస్తపడువతో బోయ కొట్టంబు ల్వణ్డెణ్డు గొణి EI XIX,

పడువ *paḍuva* పల్లపునేల, లాడువ *A low lying land* ఉత్తరతః క్రుంగుదురు పడువ ఉత్తరమున కట్టయు నయ్యవాడ పొలగరుసు నడిమి ఎంగట్టనేమా ఐశాన్యతః ఇప్పడువ కీశానమున కట్టయసీమా౹ ఆం సా. ప ప 24-5 సంచిక ౧

పడువరంబు *paduvarambu* పడువరము ఒకభూమికి ప్రత్యామ్నా యముగా మరియొక భూమి పుచ్చుకొన్నందుకు ఇచ్చు శుల్కము *Fees paid for exchanging landed property, transfer fee* మాడిసి చేసిన దోసంబునకు వానిజీవితంబ దణ్డువు పరియారబంబు పడువరంబు వెల్లారబంబు ఎరగద్యాణంబు పేరామణి పున్నమనాణ్డు ఏనూఱుం ద్రమ్మ లరిపెట్టి ముఖంబు వంనము APGAS. 9-2

పడువారము *paduvāramu* పడువరము పల్లపునేల *A wet land, a low land* తూప్పు౯న కోటికాఱుతోంటకాయు పడువారంబు ఇచ్చిరి పాంబపడువారంబు ప్లూవిం దేశ్వరంబున కళాకణ్డుగుమిచ్చి కుడుచువారు. SII VI, 584

పడెవాళ్లపన్ను • *paḍevāllapannu* సేనాధిపతి జీతమునకై విధింపబడిన పన్ను. *Tax levied for the a mantainance of the commander of the army* *A military tax* (చూ పడియేరిపన్ను *see padiyeripannu*)

పడ్డ • *paḍḍa* ఈలిచూలి ఆవు లేక గేదె *A female buffalo or cow fit for breeding.(B)* (1) శ్రీమతు మనుమగన్నయ్య శ్రీత్రిపురాంతక

దేవరికి దీపాలకుం బత్తెంచిన మోదాలు ౧౯౫ పడ్డలు పెయ్యలుగాను ౧౨౨ ఎడ్లుం కోడులు ౧౨౦ SII X, 224 (2) పంచామృతాల కును స్థానమునకు నేతికిం బెర్గు పుత్సవానకు నివేద్యమునకుంగాం బెట్టినట్టి మోదాలు ౫ పడ్డలు ౪ NI. Ongole, 59 (శ 1089)

పడ్లు. *padlu.* (ప పడి)) నియమిత భక్ష్యభోజనాది ద్రవ్యములు *Fixed daily allowance of food etc* తిరుమడపండ్లు పాయసము పడ్లు గాయ్యర్లలు పడ్లు SII V, 1249 (శ 1215)

పణము: *panamu* (సం పణః) నాణెవిశేషము కర్షమెత్తురాగిటంకము గవ్వయెత్తు (శర) కర్షమెత్తువెండినాణెము ఎనుబది వరాటకముల వెల గల నాణెము (1) *A particular coin equal in value to eighty cowries (A),* (2) *A coin of particular weight equivalent to eighty cowries (K)* (1) ఆసముద్రాద్రిశశితారకార్క ప్రతిష్ఠ మగ్రహారమ్ కృత్వా సర్వకరపరిహారైశ్చ పరిహృత్య షట్త్రింశదగ్రహార సామాన్యాం చాగ్రహార ప్రదేయమ్। సాంవత్సరీకం సపణాగ్రమ్ శత ద్వయార్ధాన్యాంశమ్ చోపనిబద్ధ్యా తిరిట్టాణవాటకాగ్రహారః బ్రాహ్మణా నాం సంపత్తః। చంద్రవర్మ బొబ్బిలి శాసనము EI XXVII, 33–36

(2) సాంవత్సరిక కరపణాగ్రశతౌ ద్వౌ।
కార్తిక శుక్లపక్ష దివసో ద్వాదశీ।
ఆజ్ఞప్తిః మహాప్రతిహార దూతో మహాదణ్డనాయక జ్యేష్ఠః॥

EI XXX, 20 (3) ప్రతాపరుద్రదేవమహారాజులు ప్రిధ్విరాజ్యము సేయంగాను పదునెనిమిది జాతులవారూంగూడాం జేసిన దమర్మము సకలధాన్యాలూను పసరకమ్మినాను విసామును పణమున నరకాసూ నిర్ణయించి సరకుగొన్నవారు పెట్టెడిది NI Ongole, 58 (శ 282)

పణి *pani* చిత్రము మొదలగువాని వ్రాయుట, విగ్రహము చెక్కుట, శాసనము లిఖించుట మొదలగు కార్యము *Engraving, execution writing* శ్రీ వేళుగుండ్ల ఆచాఙ్లు పణి కేసిరి SII X, 47 (*undated*)

పణి· *pani* నియోగము *Assignment* స్వస్తి శ్రీమత్ సకలలోకా శ్రయ జయసింధువల్లభమహారాజులకుఁ ప్రవర్ధమాన విజయరాజ్యసంవత్సరంబుళ్ ఎణుంబొది అన్నెట్టి అమ్మిఁపూణ్ణమనాణ్డుం మ్లావిండిరాజుల్లె ముట్ఫుకలిముడిరాజుల్ మ్లావిండినముద్రరకై నాకు బణిసేసిన కర్పిపీల రుల్ల మద్దికడుమూటికి ఉత్తరంబున పులొంబున చెఱువు SII VI, 584

పణిమారుట : *panimāruṭa* వీచు *To wave* శ్రీనరసింహనాథుని ఉభయధూపాలయందు చామరమునకు కోలవలమును పణిమారుటకును శ్రీభండారమందు గండమాటలు పెట్టి SII 813 (శ 1288)

పణ్డి : *pandi* వడ్డిధనము (చూడుడు సంస్కృత భాగము - గద్యాణాన్ నకుపీడకాన్ శరమితాన్) శాసనమునందు, ఏనుగద్యాణములు వానిపై వచ్చు వడ్డితో నఖండదీపము నడుపుట తెలుపఁబడినది *It is stated in the inscription that the perpetual lamp shall be maintained with the loan of five gadyanas and interest accrued (there on)* వీరడ్డికొడ్కు గొనసయ యఖండదీపమునకుం బెట్టిన యేనుగ ద్యానములు పణ్డియుం జేకొని యిందుల స్థానాధిపతి సంతానక్రమమ్మున దేవరకుం నఖండవిత్తిఁ యెత్తంగలవాణ్డు

> సత్సేవ్యః కోనసయ్యా తోయధిపథ స్త్రీరే చతుర్ధాన్వయో
> గద్యాణాన్ నకుసీదకాన్ శరమితాన్ రామేశ్వరప్రీతయే
> NI Ongole, 79 (శ 1088)

పణ్డ్య: *pandya* పండ పూజారి బ్రాహ్మణుఁడు *Temple brahmin priest suffix to the names of such brahmins.* కాటబోల పణ్డ్య శాదబోలపణ్డ్య . SII IV, 1120 (శ. 1078)

పతకము. *patakamu* ఉరోభూషణము హారమునందు నడుమ నుండెడు రత్నాదులు పొదిగిన బిళ్ళ *A brooch studded with diamonds in the garland hung at the breast* సింహాచలశాసనము—ప్రతాప అజునదేవరాజులు పతకము సమర్పించెను (రాజద్వ్రజ శతం విభూషణ మురో లక్ష్మీవిలాసావహం) SII VI, 830 (శ 1342)

పత్తిపాళ్లు· *pattipā lu* తెలికవేపురులో జాతిభేదము *One of the thousand sects of oil mongers* (చూ అడ్డనూళ్లు) *See Addanūllu*

పత్యాలు. *patyalu* పచ్చలు గారుడమణులు *Emeralds* శ్రీ వీర ప్రతాప శ్రీవీరకృష్ణరాయమహారాయలు తిరువెంగళనాథదేవునికి సమ ర్పించిన పత్యాలు ౧౬౦ టికి రతులు ౧౦౮ TTDES III, 32. (శ 1434)

పత్రభోగము· *patrabhōgamu* వివిధరకముల పత్రితో పూజ *The worship with leaves (of different kinds)* కాకతి రుద్రాంబ—స్వస్తి శ్రీమత్ మహామండలేశ్వర రుద్రదేవని రుద్రేశ్వరపత్రభోగానకు విడిచిన దత్తి HAS 19

పత్రము· *patramu* వ్యవహారమున పరస్పరము వ్రాసికొనెడు పత్త్రము *A written bond* కుమారతెలుంగురాయనికి ౧౨౦౦ వెయిన్నియినూరు టంకాలకు నిన్ను బూంటపెట్టి దనముపెట్టలేక సూరపరపుపెక్కంద్రముద్దలం జేశిన నిర్ణయం మొదలిధనానకు పత్ర మిచ్చి వడ్డిధనానకై నేం జేసిన సుగ్రుతాలు SII VI, 784

పత్రి *patri* పత్తిరి ఆకులు దళములు బిల్వాదిపత్రములు దేవపూజా నిమిత్తము *Leaves used in worship of the deity* రెంటూరిచిట్ట మరుసుంగారు కాకాండిసి అంగడివీరేశ్వరునిన్ని ప్రతిష్ఠలు చేసి దేవునికి పుష్పం పత్రి దెచ్చి జంగంమల్లయ్యకు క్షేత్రం దంతెలమిట్టపొలాన ౭౨॥ SII IV, 702 (శ 1440)

పదకం : *padakam* (సం పదకమ్) కంఠభూషణము హారము నడుమ నుండెడు రత్నాదులు పొదిగిన బిళ్ల *Necklace. An ornament hanging over the neck like a medal (K) Broach* శ్రీ వీరప్రతాప శ్రీవీరకృష్ణరాయమహారాయలు తిరువెంగళనాథదేవునికి సమర్పించిన పదకం ౧ టికి ముత్తెలు ౬ TTDES III, 32 (శ 1484)

పదకము . *padakamu* పతకము హారమునం దుండెడు రత్నపు బిళ్ల (శ ర) *An ornament of the neck (A)* రాయసం అయ్యపరుసయ్య వారు కొండ్లవీటి సింహాసనము పాలించంగాను ఆయనసేవకుండు చిన బొమ్మనాయండు వీరేశ్వరునికి ప్రాకారముఖమంటపములు సమర్పించెను ఆయన మఱంది శాబాలవీరయ పదకము సమర్పణ SII. IV, 936 (శ 1453)

పదమూడుబారలకొలగోల . *padamūdubāralakolagōla* పద మూడు బారల పొడవుగల కోల *A stick of thirteen cubits in length* ఇ క్షేత్రము కొలచె కొలగోల పదుమూడుబారలకోల NI Kandukur, 63 (శ 1183)

పదహారుబారలగడ . *Padahārubāralagada* పదహారుబారల పొడవు గల కొలతబద్ద బార యనఁగా చాచిన రెండుచేతుల పొడవు *A measuring rod of sixteen Baras (Bara=the length of the two arms extended)* సీమామూలం ప్రతిగ్రామములందున్ను పదహారుబారల ఘడను పెద్దసాగారి ఇమ్మూరుకుంటలున్ను చిన్నపూరికి నూరుగుంట్లక్షేత్రమున్ను యీలాగు నిర్ణయం చేసి యిప్పిస్తిమి EI XXXI, 41 (శ 1257)

పదాంజనము . *padāmjanamu* మనుష్యుని దృగ్గోచరము కాకుండ చేయు పాదలేపనము *Art of painting feet probably a species of magic for making one invisible* సకల సురాసురోరగేంద్ర సిద్ధ విద్యాధరాద్యనేక పరివారపరివిశాస్థానా రస రసాయన పదాంజనఖడ్గ యాగ NI Udayagiri, 3 (శ 1167)

పదార్థములు *padārthamulu* అమ్మకమునకు తెచ్చు వస్తునముదాయము సామగ్రి *Articles (for sale)* శ్రీ రఘునాయకుల స్థలం చదులుచాడ గ్రామానను అంమ్మికొని పదార్థాలకున్ను ధాన్యాలకున్ను తిరునాళ్లలో వర్తకులు అమ్ముకోను తెచ్చే పదార్థాలకున్ను సుంఖ్యం మూలవీసాలు మానితిమి NI Ongole, 31 (శ 1481)

పదినెట్టు *padinettu* పదునెనిమిది *Eighteen* శ్రీ కూమ్మనాథుని భండారమంద్దు పదినెట్టు నై కూమ్మదాసులుగండ పడుమాడలు ప్రవేశము చేశి SII V, 1224 (శ 1278)

పదిపుటులవిత్తుపట్టు. *padiputulavittupattu* పదిపుట్ల విత్తులు జల్లుటకు వీలు గల భూమి *A land fit for sowing ten putties of seeds.* అనన్తపాల దణ్డనాయకులు తమకు ధమ్మార్థముగా మహేశ్వరదేవరకు హవిర్బలియచ్చనలకు గా ఉబ్బుటుంబల్లి పొలమున నిచ్చిన ఖణ్డిక పది పుటుల విత్తుపట్టు SII. VI, 1255.

పదియాఱు . *padiyāṟu* పదియాఱు *Sixteen* తెల్లంబ్రాల కుంచ్చములు పదియాఱు శక్కఱ ఇరువలము SII IV, 1291

పదియెన్మిది . *padiyenmidi* పదునెనిమిది *Eighteen* శ్రీ భీమేశ్వర మహాదేవరవల్లియరకు విజయం చేసి దేవిని దేవరయిని యప్పటి యముదున కుం బదియెనిమిది తెల్లంబ్రాల కుంచ్చములు. SII IV, 1291.

పదియేడు . *padiyēdu* పదిపైనేడు *Seventeen* నిత్యపడివోయంగల పాలకుంచ్చములు పదియేడింటికి విడ్చిన పసులు ముప్పది యెమ్మలు పదియును SII IV, 1291

పదుండ్రు . *padundru* పదుగురు *Ten persons* శ్రీ భీమేశ్వరమహాదేవరకుం దిరివిధిం బనియ తపస్సులు పదుణ్డ్రుకు నిరువూట SII IV, 1048

పదుణ్డ్రు *padundru* పదుగురు *Ten persons* శ్రీభీమేశ్వరమహాదేవరకుం దిరివిధిం బనియ తపస్సులు పదుణ్డ్రుకు SII IV, 1048

పదునెట్టినాంటిశ్రీవైష్ణవులు . *padunettinamtisrīvaishnavulu* పది యెనిమింది, దేశాల శ్రీవైష్ణవులు *Sri vaishnavas of the eighteen countries* 1) సింగళం 2) శోనహం 3) సావహం 4) కన్నడం 5) తుళ 6) కొంగణం 7) కొల్లం 8) తెలుంగం 9) కళింగం 10) వంగం 11) కంగం 12) మగతం 13) గౌడం 14) కుళలిం 15) కడారం 16) శినం 17) కుడహం 18) తమిళం శ్రీనల్లానుగోవింద చక్రవర్తి అయ్యంగారు అఖిలలోకాల పదునెట్టినాంటిశ్రీ వైష్ణవులకూను ఆనతిచ్చి పుత్తెంచిన శ్రీముఖం కారెంపూడి శాసనము భారతి జయ-మార్గశీర్షము (శ 1818)

పదుమూడు . *padumūdu* పదియుమూడు *Thirteen* శ్రీకకొలని శ్రీవల్లభునికి అరదీపానకుం పెట్టిన మొదలు పదుమూడు SII IV, 984

పదులము . *padulamu* ఒక వీశెలో సగము *Half of a viss* ఆస్థానము కొలువ అవధరించ్చి ఆరగించుటకు ఉత్సవము ములకు పదులము బెల్లము మిరియాలు కొడ్లు SII IV, 1167 (శ 1142)

పదేండుము. *padēmdumu* పదియేనుతూములు ఈశాసనములో రెండు పదియేనుతూములు, అనగా ముప్పదితూములు ఒకటిన్నర ఖండికలు (ఖ ౧ న ౧౦) *Fifteen tūms According to the inscription the total of thirty tūms is stated to be one and half khandikas* ఇ దివ్యక్షేత్రము పలుపట్టు పొలానన ఒనమూనెలువు పద్మటం బదేండుము సేను ఇనెఱ్ఱు ఉత్తరానం బదేండుము సేను కెరని ఖ ౧ న ౧౦ సేను SII V, 159 (శ 1199)

పద్మతడుకులు . *padmatadukulu* ఆభరణ విశేషము *A kind of jewel* వీరనరసిహ్యదేవనిదేవులైన గంగామహాదేవులు శ్రీకాకొలని శ్రీవల్లభరాయనికి సమప్పించిన సువస్తువులు పద్మతడుకులు ౨ SII IV, 975 (శ 1275)

పద్మనిధి. *padmanidhi* కుబేరుని నవనిధులలో నొకటి *One of the nine treasures of Kubera* పాలకొండరాజ్యాన సర్వజ్ఞదేవరా జుంగారు శ్రీకుమ్మరాయల శ్రీభండారానకు పద్మనిధిగాను కాలోచిత మూల్యానను మూండుతులాలెత్తు బంగారము పెట్టి రెండుపుట్లు క్షేత్రంగ్గాని SII. V, 1248. (శ 1398)

పద్మనిధిగండ : *padmanidhigamda* పద్మనిధిగండమాడలు పద్మనిధిలో పెట్టిన గండమాడలు *The coins deposited in the treasury named Padmanidhi* ఇదివకొలకు దుమెరు భండరాన పద్మనిధిగండ ౬౦ ఊపెటితి SII VI, 705 (శ 1313)

పద్మనిధి వెండిటంకాలు: *padmanidhivemdiṭamkālu* పద్మనిధియను బండారమున పెట్టిన వెండినాణెములు *The silver coins deposited in padmanidhi* ఇ హరిదాస సాహసములు దతము ఉభయదువలాన శ్రీబలిని వండిపెటను భదరనకు పద్మనిధి వెండిటంకాలు ౨ పెట్టి అంన ప్రసాదము వృతిగా కొని SII. VI, 709 (శ 1388)

పద్మపీఠము: *padmapīthamu* పద్మాకారముగల పీఠము *Lotus shapped seat* స్వర్ణాశ్వ సింధుర నమరభూపాలవాహన పద్మపీఠ రత్నాఢ్యమకుట నైవేద్యభాజనోన్నత కేళీమంటప సోపానమార్గాగ్ర గోపురాదికైంకర్య సంతుష్ట వేంకటాచలపతి TTDES VI-part I (25 శ 1580)

పద్మపువులు *padmapuvulu* ఆభరణవిశేషము *A kind of ornament* శ్రీకూర్మనాథునికి సమర్పణ — పద్మపువులు ౨ SII V, 1190 (శ 1274)

పద్మమొగ్గలు. *padmamoggalu* ఆభరణ విశేషము *A kind of ornament* శ్రీకూర్మనాథునికి సమర్పణ — పద్మమొగ్గల మా ౧ SII. V, 1190 (శ 1274)

పని. *pani* కార్యము *Work* స్వస్తి శ్రీమతు పెద్దబొల్లిసెటి కొడుకు మాడిసెటి చేయించిన పని ఈపురమూను వాకిలి చవికెను HAS 19-21 (శ 1208)

పనిద్దుము. *paniddumu* పది+ఇరు+తూము పంద్రెండుతూములు ద్వాదశాఢకి (మూ ని) పంద్రెండు నకరములు. *Twelve nakarams* రేంకులగడ్డపొలాన కందుల యిచ్చిన చేను పనిద్దుము న ౧౨ SII X, 557. (శ 1265)

పనిముఖము: *panimukhamu* మరమ్మతు శిథిలోద్ధరణము *Repair, restoration of broken parts etc* యీ చెర్వు కుంచ్చాల వల్ల ధాన్యం కొల్వులం మారిచెర్వుల మీందను వీరు వేయించ్చగలవారు మీనులు గలిగినా దేవళాలు పనిముఖాలకు యియ్యగలవారు NI Nellore, 23

పనియతపస్సులు. *paniyatapassulu* సన్యాసులు బైరాగులు *Religious mendicants* శ్రీభీమేశ్వరమహాదేవరకుం దిరిపీథం బనియ తపస్సుల పదుణ్డ్రికు నిరుపూట నకుం గవ్వడముకు నిత్యనిబద్ధము SII. IV, 1048

పనులవారు *panulavāru* ఆజ్ఞానువర్తులు సేవకులు *Servants or subordinates* ఈయాపులను పొడ్డెరాజులు తుయుకరాజులు కరణరాజులు తెలుంగురాజులు వీరుల పనులవారు యెవ్వరుగనుక అపహరించి నా నూ SII. IV, 659 (శ 1407)

పనులు. *panulu* సేవలు. *Services.* శ్రీభీమేశ్వర రశెట్టు పనులు ౫ అనంతనారాయణదేవరకు పనులు ౨ మలయాణ్డి నారాయణదేవరకు పని ౧ ధర్మనారాయణదేవరకు పెట్టుపనులు ౨ SII. IV, 1316 (శ 1068)

పన్నస *pannasa* (క పణ్ణియ త పణ్ణై) వరిపండుపొలము *A paddy field* ("పనాళ" అనురూపము కూడ కనంబడుచున్నది) (1) దుజయ రాజుల ముత్తురాజులు సవప్రియ ముత్తురాజులు వల్ల వ దు క రా జు లు సా ఊ కా ను ఇచ్చిన పన్నస్స EI XXVII, 42-B (600-700 *A D*) (2) తిరువుళపాలకు ఇచ్చిన పన్నం EI XXVII 42-C (600-700 *A D*) (3) తిర్వలూరపనాళ EI XXVII 42-F (600-700 *A D*) (4) చెఱువులు నూరుపన్నసలచింత్యము సత్రము లగ్రహారంబుల్ గుఱుగొని SII X 177 (శ 1098) (5) పన్నసారకుట్టయః కరార్ధః మితి నిశ్చయః పన్నసయు నర్ధాయము గొనంగలవారము SII IV, 1384

పన్నిద్దరుఆళ్వారు *panniddaruālvāru* పంద్రెండుగురు ప్రసిద్ధవైష్ణవ భక్తులు (1) పొయిఘాళువారు (2) పూదత్తాళువారు (3) పేయాళువారు (4) పెరియాళువారు (5) నమ్మాళువారు (6) తిరుమంగయాళ్వారు (7) తిరుమషియాళ్వారు (8) తొండరడిపొడియాళ్వారు (9) కులశేఖరయాళ్వారు (10) తిరుప్పాణియాళ్వారు (11) మధురకవియాళ్వారు (12) నాథమునియాళ్వారు (హంస వింశతి 4-217) *The twelv- Vaishnva saints (1) Poyagaiālvār (2) Bhūdattālvār (3) Pēyalvār (4) Periyālvār (5) Nammālvār (6) Thirumamgayā'vār (7) Tirummasiyā vār (8) Tomdarappodiyālvār (9) Kulasēkharayālvār (10) Tiruppanā'vār (11) Madhurar kaviyālvār (12) Nadhamuniyālvār* మాదిరెండు వుదయగిరి కోనవల్లభరాయనినిథి మీంద దేవుని తూర్పుభాగమందు పన్నిద్దరుఆళ్వారను శ్రీహరిదాసులు వైష్ణవశిష్యులకు సర్వపాపపరిహారంగాను సానంసేయను కోనేరు కట్టించి NI Udayagiri, 42 (శ 1455)

పన్నుకానిక *pannukānika* కానికపన్ను *The fees of customary presents* శ్రీగోపినాథదేవర ప్రతిష్ఠ తెలుకాంపులు ఎవ్వరు దున్నినాను పంగతప్పు పంగసుంకము పన్నుకానిక దిరికెనము ఏమేరల వారూనూ ఏమీం గొనకేరు SII X, 422 (శ 1191)

పన్నుగూడు. *pannugū'u* విధింపబడిన పన్ను *The levy of tax,* దేశాల పంచ్చాహణంవారు రామయలింగము నగరి పనిపాటులు చేసి అందుకు కాళ సురానరికి పన్నుగూడు అంచంద్రార్కముగాను మానిరి SII VI, 158

పన్నుపరాయాలు. *panuparāyālu,* వివిధములైన పన్నులు *The various taxes and fees* (1) అళియరామరాజయ్యదేవమహారాజులుంగారి అనతిని జిల్లెళ్ల రంగపతిదేవమహారాజులుంగారు మానాయంక రానకు తెల్లె పొదిలిశీమ గ్రామాలం మంగళ్లకిచ్చిన ధర్మశాసనం। రాయ రాజ్యాన తమకుంగల మంగలవారికి పన్నుపరాయాలు పెట్టివేములు సర్వమాన్యంగాను మానితిమి NI Podili, 35. (శ 1489) (2) ఆయం అడుకొక్కళ్ళు పన్నుపరాయాలు తొలుయేండు మాన్యం SII IV, 810. (శ 1481)

పప్పుఅటిక: *pappuaṭika* ఒకవిధమైన భక్ష్యము *An edible* ఇ భోగానకు అముదలు ౫ అప్పాలు ౧౩ కుడుములు ౧౨ పప్పుఅటికలు ౨ పానాలు ౨ పెరుపుపచ్చెలు ౨ SII VI, 731. (శ 1328)

పప్పుచీడి *pappucīḍi* భక్ష్యవిశేషము *A kind of edible or eatable* శ్రీ నరసింహనాథు నిత్యమును రేపటి ధూప అవసర వెనుకను ఆరగింపను మడపలి ఒకటియ పప్పుచీడి ఒకటి సమర్పించెను SII VI, 835 (శ 1318)

పప్పునివేద్యము *pappunivēdyamu* సూపనివేద్యము *An oblation of boiled pulse* శ్రీనరసింహ్వనాథునికి దినప్రతినిత్య ప్రథమఅవసర పప్పునివేద్యాలు రెండును SII VI, 845 (శ 1195)

పయిండికుండలు *payiṁḍikuṁḍalu* పసిడికలశములు దేవాలయ శిఖరముపై ప్రతిష్ఠింపబడు బంగారుకలశములు *The golden vessels or vases fixed on the spire of a temple* రెంటూరి చిట్టమరుసుంగారు కాకాండిది అంగడి వీరేశ్వరునింన్ని భద్రకాళినిన్ని త్రిపురేశ్వరనినిం జేయించ్చి ప్రతిష్ఠలు చేసి । గర్భగృహము ప్రాకారం కల్యాణవేది మొదలైనవి కట్టించ్చి సుంనపనులు సేయించి పయిండి కుండలు యెత్తించి SII IV, 702 (శ 1440)

పయిండిపుంతకామతోటివెంజామరము *payiṁḍipuṁtakāmatōḍīveṁjāmaramu* బంగారముతో పూతచేయబడిన కామగలచామరము *A camara or fan with a gold gilted handle* శ్రీ నరసింహ్వ నాథునికి నిత్యమున్ను ఉభయధూపాలం్న పరిమాఅను పఇండిపుంతకామ తోటివెంజామరము ౧ సమర్పించెను SII. VI, 753 (శ 1305)

పరకచేను *parakacēnu* బీడు *An uncultivated land* సోబుకు రాజు హనుమంతుని అమృతపల్లె గాబంటితూము తూర్పున పరక చేనున్ను సమర్పించిస్తిమి NI Darsi. 52 (శ 1519)

పరగణే (పరగణా): *paragaṇe* (వ పర్గన, హిం పరగణా) రాష్ట్ర భాగము *A geographical division of the country* దరుబండిగె హజరత్తు సాహేబులవారి కార్యకర్తలయిన రాజశ్రీ నరసోచందర్సు పంతులు హవాలుదారు పరగనే మదళపల్లిగారు SII X, 77 (శ 1614)

పరజు *paraju* కత్తిఒర పైభాగము *Top of the sheath* శ్రీ వీరప్రతాప శ్రీవీరకృష్ణరాయమహారాయలు శ్రీ తిరువెంగళనాథదేవునికి సమర్పించ్చిన తిరువాభరణాలు కరారి మార ౧ కి పాతవజ్రాలు ౧౩౦ ఈ కరారి పరజు మీది కెంపులు ౨౪ సన్నపు ముత్యాలకుచ్చు ౧ TTDES III, 60 (శ 1485)

పరదేశిబెహారులు : *paradēśibehārulu* పరదేశీయు లగు వర్తకులు *Merchants belonging to a foreign country* పోకమరను స్వదేశి పరదేశి బేహారులూను, నఖరమూను ఇచ్చిన అయము .HAS 13-14

పరదేసివ్యవహారులు· *paradēsivyavahārulu* ఇతర దేశములనుండి వచ్చు వర్తకులు *Merchants belonging to the other countries* శ్రీమతు అనపోతయరెడ్డింగ్గారు మోటుపల్లికిం గోంపు వచ్చు వ్యవహారులకును నరకు అడ్డుపెట్టము పరదేసివ్యవహారులకును అపుత్రికమున్ను కడ్డాయమున్ను మానితిమి SII. X, 556 (శ 1280).

పరనామము *paranāmamu* ఇంకొకపేరు *Otherwise named alias* ఉదయగిరిరాజ్యం పాంకనాండు ప్రభాకరపట్నం శీమలో వేదాద్రికి దక్షిణంన పద్మర కొమరపూడి అనడుపరనామము గల NI Nellore, 34 (శ 1448)

పరపంగము *parapaṁgamu* పంగ మనగా దేవబ్రాహ్మణ వృత్తుల మీద సర్కారువారు తినే చతుర్థాంశము (B) *Onefourth share or rent on the lands granted to the deity and brahmin* కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజులు రాజ్యము శేయచుండంగాను రాచానతిని సోమగన్నయంగారు శాండికొండ కామేశ్వరదేవరవ్రిత్తి నీరునేల వెలిపొలముకు పరపంగము లేకుండానుం సర్వమాన్యముగాను మానితిమి SII X, 492 (శ 1225)

పరపపాత్రలు *parapapātralu* పాత్రవిశేషము *A kind of vessel* వీరనరసింహ దేవరాజుల మహాదేవి గంగామహాదేవి శ్రీ నరసింహ్వనాథునికి సమర్పణ చేసిన వెండిచరకులు సహస్రధార తలియలు పరపపాత్రలు పినఇర్వైవ దీపదండ్లు ౫ SII VI, 1052. (శ 1272)

పరమభట్టారిక *paramabhaṭṭārika* కులదేవత *A tutelary deity.* శ్రీమతి పరమభట్టారికా మహావిహారే స్వాభిప్రవర్ధమానవిజయరాజ్య సంవత్సరె కాదశే కార్తికమాస కృష్ణపక్షేష్టమ్యాచాతుర్దిశార్యవర భిక్షు సంఘ పరిభోగాయ (విష్ణుకుండిన విక్రమేంద్రవర్మ ఇంద్రపాలనగర శాసనము) భారతి 1965 జూలై (శ 488)

పరము . *paramu* పరలోకము *The other world, next world, future state* యీ పుణ్యం యెవ్వరు దాటి నడచినా గాడిదెకడుపునందు పుట్టునట్టివారు పరమందు నరకము అనుభవించెవారు NI Darsi,71

పరవిలాతులు *paravilātulu* పర+విలాయడి=ఇతరదేశములనుండి వచ్చు వర్తకులు *Merchants coming from other countries.* పరవిలాతుల నుండి పేటకు తెచ్చేయందుకున్ను పేటనుండి కొనుక్కొని పోయీ యందుకున్ను సుంకము కందులు పులవలు బుస్తిధాన్యం గోనె ౧ కి ౦ 1 కాయధాన్యము బియ్యము గోనె ౧ కి ౦ 11 నువులు ప్రత్తి గోధుములు గోనె ౧ కి 0 111 SII X, 753. (శ 1522)

పరాభవ· *parābhava* అరువదియింటిలో నలుబదియగు పరాభవనామ సంవత్సరము *The fortieth cyclic year of the Indian calendar* స్వస్తిశ్రీ శుభశకవరుషంబులు ౧౦౯౦ అగు నేటి పరాభవ సంవత్సర చైత్ర శు ౬ ఆదివారము విషువు సంక్రాంతినాండు SII. X, 305 (శ 1168)

పరిచారకుడు: *paricārakuḍu* రాజస్థానీయోద్యోగులలో నొకడు. *One of the officers of the King's court* గ్రామేయక రాజపురుష తళవార దండనాయక రాష్ట్రిక దూత భట నట చేటక పరిచారక నియుక్త అధ్యక్ష ప్రశాస్త్రి సమాహర్త్రి నాయక EI XXXI, 12 (రెండవ విష్ణువర్ధనుని కొనెకి శాసనము) (675-682 *AD*)

పరిచారకుడు *paricārakudu* దేవాలయములో నియుక్తుడైన సేవకుడు పూజారి *A temple servant or priest* ప్రేంపల్లిభావదేవర గుడి పరిచారక మాధవయయు పరిచారక బ్రహ్మదేవణ్ణును SII VI, 200

పరిభోగము· *paribhōgamu* అనుభవము *Enjoyment* చూడుడు పరమభట్టారిక *See paramabhattārika*

పరిమళాలు *parimaḷālu* కస్తూరి, పచ్చకర్పూరము, గంధము మొదలగు సుగంధద్రవ్యములు *Articles of fragrant scent like musk, comphor and sandalpaste etc* శ్రీవీరకృష్ణరాయమహారాయల దేవులు తిరుమలంమ్మదేవులు తిరువెంగళనాథదేవునికి ఆనవాలనై వేద్యం అవెసరానకు పైడిగిన్నె ౧ కి తూకాలు ౩౭౪ పరిమళాలు అవధరించను సమర్పించిన పైడితట్ట ౧ కి తూకాలు ౧౦ న్ని సమర్పించ నవధరించిరి SII IV, 295 (శ 1434)

పరిమాటుమువారు . *parimāṭamuvāru* దేవాలయ పరిచారకవర్గము కొలువువారు *Servants or employees (of the temple)* పండ్య రాజు ఒంగేఋమార్గణములోని గుంట్టూరి శ్రీయగస్త్యేశ్వరమహాదేవరకు మానులకుసానులకు నట్టువునికి మద్దలకోలుకు మొకరికివాంశికులకు శిల్పాచాయ్యర్నికు శంకులవారికిం శెరసిన దేవరపరిమాటకముచారికి SII X, 144 (శ 1080)

పరిమాఱు: *parimāṟu* పడిమాఱు విసరు *To wave a fan, to render service by fanning (T L)* శ్రీనరసింహనాథునికి ఉభయ ధూపాలాన్ను పరిమాఱను రెండువెంజామరలు సమర్పించిరి SII VI, 752 (శ 1305)

పరియల *pariyala* (క పరియళ) ఒకవిధమగు పళ్లెరము *A plate like vessel of metal (K)* చోడగంగదేవని తమ్ముణ్డు పెమ్మడి రాజు పెట్టిన వెణ్డిపరియల ౧ ణ్టి SII IV, 1190

పరియలము *pariyalamu* దేవాలయము *Temple* శ్రీభీమేశ్వర మహాదేవర పరియలమున సోమాణ్డి అయిన శ్రీకరణమానికము కొడుకు కుడియణ్డును SII IV, 1288

పరివారదేవతలు : *parivāradēvatalu* దేవాలయమునందు మూల విగ్రహమునకు చుట్టు పరివేష్టించి యుండు దేవతలు *Attendant gods* (1) ఈ స్థలముమీంద వంకేశ్వరదేవరకూం బరివారదేవతలకూం మధ్యాహ్నపుమావటి జీవిరం బియ్యం సంధ్యాకాల మన్నిటికి పరివారదేవతలకూ దీప మెత్తేది SII X, 334 (శ 1178) (౨) శ్రీ సాళువ తింమరసులుంగారు పూర్వాన రామేశ్వరదేవునికి సాగివచ్చే మడనూరు అర్ధమండప గర్భగృహములు విచ్చి సిఖరం ... భోగ మండపము పరివారదేవరగుళ్ల ప్రాకారం కట్టించ్చియ్యండంకున్ను . NI Ongole, 71 (శ 1421)

పరివారము . *parivāramu* సైన్యము *Army* కోమట్రెండ్డింగారి సుపుత్రుండు శ్రీగిరీశ్వరరెడ్డి రాజ్యము సేయుచుండం కోమటిరాజు యేలెడి పట్నము కందుకూరి విర పరివారము శ్రీపర్వత ఆగ్నేయ ద్వారనివాసి యైన కందసోమేశ్వరదేవరకును అంగరంగ భోగార్థము .. తమ తమ జీతాల వలనం విరను యింటను ఒకొక్కడుగ్గాని లెఖను సమర్పించెను NI Kandukur, 42 (శ 1222)

పరివారస్త్రీలు *parivārastrīlu* దేవుని సన్నిధిని గానము నృత్యము చేసెడు సానులు *The dancing girls who sing and dance before the deity*

ధర సనదవోౖలి వణ్డి
శ్వరదేవర నర్తకి య ద్రివర్గఫల శ్రీ
కరసొక్కమ మహే
శ్వరపరివార స్త్రీలలోనం బ్రస్తుతిం దనరెను SII X, 151 (శ 1088)

పరిహారము *parihāramu* విడుపు పన్ను లోనగువాని నిర్బంధము లేకుండ చేయుట *Exception, Immunity leading to a general privilege, privileged portion*

పరీక్ష *parīksa* అధికారి దేవాలయములపై అధికారి *A head officer or supererintendent or manager of the temple (W)* ప్రతాపరుద్రదేవుగజపతి యీచిసాణం యేపరీక్ష గొన్నను శ్రీ మల్లికాఋ్జన దేవరకు తప్పు SII X, 738

పరీక్ష *parīksa* పరిశీలనము *supervision* దీనికిం బరీక్ష లేదు EI XXX, 46

పరీధావి · *parīdhāvi* అరువదింటిలో నలుబదియారవదగు పరీధావి సంవత్సరము *The fortysixth cyclic year of the Indian calendar* స్వస్తి శ్రీమన్మహామండలేశ్వర కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజులు సుఖసంకథావినోదంబునం బ్రిధివి రాజ్యము సేయుచుండగాను పరీధావి సంవత్సర భాద్రపద బ ౧ శు। SII X, 502 (శ 1234)

పరుమానా . *parumānā* (హిం పరవానా) రాజాజ్ఞ *Written permission, mandate (B)* అంత్తోజి పంతుల హవాలాదారు గారు ఫరగణా కందుకూరు సర్కారు హాయిదరాబాదు హజిర్యతు సుల్తాన్ అబ్దుల్లా పాదుషాహింగారు మొకర్రరుచేసి మాకు పరుమానా దయచేయించి వున్న కంద్దుకూరు కొండ్డముద్యపాలెం మోపాడు మాచవరం యీనాల్గు గ్రామాదుల చెర్వులక్రింద పారుదల మాంగిలి పొలంలో పండించినపంట NI Kandukur, 48 (శ 1573)

పరువడి . *paruvaḍi* విధము,రీతి *In the like manner* సీ ఉరువిచ్చె గంగ్గనాం బరువడి వినివారిం బురుడించునట్లు సరసిజాస్య SII IV, 1007 (శ 987)

పరువతభోగము : *paruvatabhōgamu* సింహాచలనృసింహస్వామికి జెందు దేవభోగగ్రామములు *The villages which form the property or the endowment of the deity who is enshrined on the mountain (of simhagiri)* శ్రీ నరసింహ్వనాథుని ఉభయదూపలాను వెంజామరం పటను అజపరెడి చింగారని కూతుఋ ఎఱసానికి ప్రసాదానకు జీతానకున్ను అవం విద్యాలకున్ను శ్రీనరసింహ్యనాథుని పరువత

భోగం ఉళలోన నరువచతుసీమలోను జెలజే_త్రము నాలుగుపుట్లు ౪ పెళెను SII VI, 786 (శ 1312)

పఱియ . *parıya* నేయి మొదలగునవి కొలుచు పాత్రవిశేషము *A kind of vessel to measure ghee etc*, మంత్రభోనము నవ్వుటికి జేపటి సంధ్యకుం దెల్లంత్రాల కుంచ్పములు ఎన్మిది పప్పు కుంచెడు నెయి పఱియ ణ్లును నంజడు ౩ టికిగాం శ్రీభీమేశ్వరమహాదేవర సన్నిధానమున నిచ్చి శిలశాసనము పెట్టించితి SII IV, 1328 (శ 1087)

పఱుక *paṟuka* వరక, రెండువీసములు *The fraction of one eigth or two annas (B)* ఎడాదికిని తోంట గు_త్త నాలు ౪ మాడ లున్న రెండు ౨ చిన్నలకున్న పాలుపెరువు కుంచనకున్న ౪౦ రెండు మాడలన్న అయిదు ౫ చిన్నలు ఖియము సోలకున్నచిన్నలు ౪ పఱు కలు ౪ అఖండానకున్న రెండు ౨ చిన్నాలు ౨ రెండు పఱుకలు SII VI, 812 (శ 1312)

పఱ్క . *paṟka* వరక, రెండువీసములు *The fraction of one eighth or two annas (B)* శ్రీకుమ్మరనాథునికి ఉప్పన్నఉపకరణ ద్రవ్యా లకుంగా శ్రీ భండారమునం చెల్లే గండమాడలు ౫ ఈమా ౧ నేలపోలిపఱ ౧ లెక్క ఎండాదికి నైన పఱ్కరింలకి ఉపెటిద్యవస్థ SII V, 1249 (శ 1215)

పఱ్కెగండమాడలు . *paṟkegaṇḍamāḍalu* ఎనిమిదవ వంతు విలువ గల గండమాడలు *A mada of 1/8 value* శ్రీకూమ్మరనాథుని శ్రీభండారమునకు ఒడ్కు పఱ్కెగండమాడలు ఏడు SII V, 1168 (శ 1198)

పఱ్ఱు . *paṟṟu* ఉప్పు పండెడు భూమి గ్రామనామాంతముల నను ప్రయు_క్తము *A marsh Suffix to place names* (1) వంగిపఱ్ఱు, కొఱ్ఱ పఱ్ఱు, వానపఱ్ఱు IA, XX, 417 (2) స్వస్తిశ్రీ మోంపఱ్ఱి చోడేశ్వరమహాదేవరనుం SII X, 171 (శ 1092) (3) కోట్టాల పఱ్ఱ నామాయం గ్రామః పానారభూమిగః॥ EI IV, 3 (శ 1280) (శ 1280)

పఱ్ఱు . *paṟṟu* బయలు ఉప్పు పండెడు నేల భూపరిమాణ విశేషము *Marshy land A kind of land measure* వీర శ్రీవిశ్వేర్వర్ర పె గడం గార సంధ్యదీపమునకుం బెట్టిన మాడకు పొలినేల పాదిక పఱ్ఱు నిన్ని కొని ఆచంద్రార్కస్థాయిగా నడపంగలవారు SII V, 146 (శ 1220)

పఱ్లియర్కగోత్రము . *paṟlyarkagōtramu* ఒకానొక బ్రాహ్మణేతర కులగోత్రము *The lineage of a person belonging to a fourth caste* పఱ్లియర్కకులగోత్రంబున చిన్నమసెట్ల కొడుకు కాటమసెట్టి SII V, 73

పలక . *palaka* ఫలకము దూలముక్రింద నుంచెడు పలక *A plank used under the beam* శ్రీ చెన్నకేశవదేవర నగరి ముఖమండపము మధ్య చవులమండ్డుల పడుమటి దూలమున వాయవ్యభాగమండ్డుల కంచ్చుం మీంది పలకాను విఱుగుండ్డంగాను జన్నావుల కనపానాఇనింగాను చేయించ్చిన వరువుంబని SII X, 550 (శ 1386).

పలము . *palamu* (సం ఫలమ్, క పలవు త పలం) ఒక ఉన్మానము రెండు కర్షముల యెత్తు *A weight which equals two or four carshaws* (1) శ్రీభీమేశ్వరదేవరకు మున్నూఱు పలములు లోహము నం జేయించి పెట్టిన అఖండకర్పూరవ_ర్తి SII IV, 1235 (శ 1021) (2) గంధ్యవారూను తగరముపారూను మూసలవారూను ఇచ్చిన ఆయము తగరమునందు సీసమునందు రాగి అందు తులాన పల మెడు HAS 13-14 (3) రేచెర్ల పెద్దగణపతిరడ్డివారు తమకు ధర్మార్థముగాం బెట్టిన లోహపు దీపగంబ్బము ఒకటిపలములు ౧౮ SII IV 1277

పలికించు *palıkımcu* చేరు *Situate* శ్రీమతు శాంతిశివగురుదేవర లకు అమవనకలమారి కంపనము లోన పలికించిన చలమతిగండాపురము అనెడి యూరు చతుసీమమూను త్రిపురాంతకతీ_ర్థము శ్రీరంగే శ్వరదేవర ప్రతిష్ఠ చాయను దక్షిణగాను ధారాపూర్వకము నేసి ఆచంద్రా ర్కస్థాయిగా నిచ్చిరి NI Darsi, 25 (శ 1176)

పలుకు . *paluku* చెప్పు, మాట్లాడు *Speak* దీని కాచి కుడిపిన వారు భూమిదానమ్ము పలమ్ము వక్రపల్కినవారు పంఞ్చపాతకమ్ము పడు EI XXVII, 42 (600-700 A D)

పలుగు *palugu* చెఱువున కడ్డముగా గట్టిన ఆనకట్ట *A weir* అనంత సాగరపు చెరువు తూము ఖలపడివుండంగాను పునరుద్ధారికము చేసినావు కలువాయి చెరువు పలుగు కట్టించ్చి చెవ్వుర నీవు ప్రతిముఖం చేయించిన తోంపులు NI Atmakur, 35 (శ 1534)

పలుగురాతిగుండ్లు . *palugurātigum lu* గుండ్రనికఱకురాళ్లగుంపు *A mass of round and rough stones* ఆ మానుకు దక్షిణంబోటి క్రింద పలుగురాతిగుండ్లు NI 9 (శ 1608)

పల్లకిసేవ *pallakısēva* దేవుని పల్లకిలో నునిచి గ్రామవీథుల నూరేగించు ఉత్సవము *The procession of the deity in a palanquin along the streets of the village* కోనప్పయ్యదేవమహారాజులుంగారు కాశ్యపగోత్రం కృష్ణదానులకు యిచ్చిన ధర్మశాసనము యీతథా తిథి ఆరభ్యంగా తీసుకొని నీవు శావ నడపి పెనుగొండ పట్నంలో పల్లకి సేవ యేగించి SII VII, 556 (శ 1469)

పల్లపలు: *pallapalu* నిమ్నస్థలములు, గుంటలు *Lowlying areas* కోటికాకాండి శ్రీ కీ_ర్తిగోపీనాథునికి గ్రామచతుష్టయమునంగ్గల క్షేత్ర ము తూర్పుర దిగుభాగమున ౫౪ ఎఱ్ఱకాల్వ గుంటన పలు పల్లపలు సహి తము ఖ ౫ SII IV, 700 (శ 1184)

పల్లాయము . *pallāyamu* పల్లాయనము, భృత్యవర్గము *The servant class* అంగ్గరంగ్గభోహపరివారక పల్లాయనైమి_త్తికములకు వినియోగ ములకు భండారముగా నిచ్చిన చేనుగుంటలు ౧౫౦౦ గోవులు ౧౦ NI-Ongole, 89 (శ 1175)

పల్లి . *pallı* ఒక గ్రామము సర్వసాధారణముగా పూర్వకాలమున జైను లకుగాని బౌద్ధులకుగాని నివాసస్థలము నేటి గ్రామనామాంత్యమున నను ప్రయు_క్తము *A village, formerly generally inhabited by Jains or Buddists* తదైవ తదనుజన్మా చోడబల్లిదేవః పూర్వదిశి క్రోశమాత్ర కీదేవల్లి నామ గ్రామం ప్రాదాత్ SII X, 74. (శ 1087)

పల్లిక *pallika* చిన్నగ్రామము *A small village* అస్యస్మాభిరస్మ త్కులగోత్ర శ్రేయశోభివృద్ధయే పతస్మై మౌద్గల్యసగోత్రాయ శేకుమారి గ్రామ వాస్తవ్యాయ సర్వకరపరిహారేణ సాపల్లికాదత్తాః వేగినాటి కాలం కాయనుల రెండు క్రొత్త శాసనములు ఆం సా ప ప సంపుటము ౧౧ సంచిక 2 8

పల్లిపీఠము *pallipīthamu* ప్రభువు కూర్చుండు వేదిక *Royal dais* సర్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధనమహారాజులు రాజనారాయన రాజనారాయనపురమున రాజనారాయన విన్నగరాలువారి గుడి తూర్పున ముకమణ్డపమున వెలుపలి పల్లిపీఠమున విజయంచ్చేసి ఉణ్డి SII V, 66

పల్లిభోగము *pallibhōgamu* దేవునికి చేయు భోగములు భక్ష్యభోజ్యాది కైంకర్యములు *A repast or feast of various kinds of eatables for the oblation of the deity* దీపావలిపల్లిభోగం దేవ ౧—రకు బియ్యం న ౪ు ఆపెసలు ౺ నేయి సి ౧ సంక్రాంతి పల్లిభోగం నేసి బియ్యం న ౺ పెసలు మా। HAS 19-19 (శ 1157)

పల్లెరాలు *pallerālu* పళ్ళెములు, లోహముతో చేయబడిన పాత్రములు *Vessels made of metal* దానయ నాయంకవారు పెట్టిన సొమ్ములు శ్రీబలిదేవరకు పడ్డాలు ౨ పల్లెరాలు ౨ రాగికుండ ౧ SII X 451 (శ 1202)

పల్లెము *pallemu* పళ్ళియము పళ్యము భోజన పాత్రము *A platter* శ్రీకృష్ణదేవరాయలు — శ్రీవల్లభునికి సమర్పించిన యీ అయిదుగ్రామాల ఆయం వల్లాను శేషినిత్యనైవేద్యకట్టడ। దధ్యోదనం పళాలు ౪ అకాశప్రసాదపళ్యాలు ౪ అప్పాలు ౨౬ కి పళ్ళం ౧ అతిరనాల పల్లెం ౧ వడలిపల్లెం ౧ ఒుడనకుడుములు పల్లె ౧ పప్పుకూర కూరలు నెయి పెర్గు పచ్చళ్లు ఊరుంగాయలతోడను ఆరగించ్చి పల్లెలు ౬౦ న్ని ఆనవాల ప్రసాదం పల్లెలు ౨ వెరశి అరగించ్చి పళ్యాలు ౭౪ దెబ్బదినాలిగింట్టికి SII IV, 981 (శ 1440)

పల్లెరాలు *pallerālu* పళ్ళెములు *A saucers, small metal basins* దానయ నాయంకవారు పెట్టిన సొమ్ములు శ్రీబలిదేవరకు పడ్డాలు ౨ పల్లెరాలు ౨ రాగికుండ ౧ SII X, 451 (శ 1202)

పల్లెలగోత్రము *pallelagōtramu* ఒకానొక బ్రహ్మణేతరగోత్రము *A lineage of a nonbrahmin family* పల్లెల గోత్రోద్భవు లైన నాముహోబా నాయనిగారి పౌత్రుండును లింగప్ప నాయనిగారి పుత్రుడున్ను అయినట్టి బారుగుగారు NI Podili, 13 (శ 1564)

పళ *pala* పడి నియమిత ప్రమాణ ద్రవ్యము శ్రీ కుమ్మరనథని బండరన పెటిన మోదలు పబ౪ ౫౦ దీపనకును నెఇ ఎడదికి నఇ పటులు పళ ౧౦ ము పటగలాడు. SII V, 1174 (శ 1344)

పళిగలు. *paligalu* పడులు పళ్లు *Food offerings to the deity* ప్రతిగొండ తిమ్మరాజయ్యవారు వుదయగిరి సీమను అమరం పాలించ్చిన మోగళూరిగ్రామాన చంన్నకేశ్వరరాయన్ని ప్రతిష్టసేఇంచ్చి దేవునివళిగల్కు పరిచేనిడి NI Rapur, 41 (శ 1497)

పళ్యంపఇండి. *pa yapamim ḍi* పళ్యంపహిండి పళ్యపన్ను నివేదన కానిక *A kind of tax in coin on the offerings made to the deity* అమరవరంపు పళ్యంపఇండి దరణకోట కమ ఖేశ్వర దేవరకు మల్లయ మహాపాత్రుని ధర్మశాసనం SII VI, 220

పళ్యపన్ను *palyapannu* నివేదనకానిక *A kind of tax in coin on the offerings made to the deity* అమరేశ్వరపురంచానసం వారు పెట్టి పళ్యపన్నున్ను కమఖేశ్వరదేవరకు సమర్పించ్తిని SII VI, 1219 (శ 1416)

పవడము *pavadamu* ప్రవాళము *Coral* దానయనాయంకవారు పెట్టిన సొమ్ములు శ్రీబలిదేవరకు పడ్డాలు ౨ పల్లెరాలు ౨ SII X, 451 (శ 1202)

పవిత్రారోపణమహోత్సవము *pavitrārōpana mahotsvamu* పవిత్రము యజ్ఞోపవీతము *Innesting the image of a deity with a sacred thread That is supposed to make good all defects and mistakes committed in all pujas* శ్రీ సింగమనాయని అనపోతానాయనింగారు ధర్మరాజ్యము చేయుచును శ్రీమైలారదేవరకు అంగరంగభోగాది సామగ్రి యెల్లవేళలందున్ను సమకూడు నట్లుగాను పవిత్రారోపణమహోత్సవ పుణ్యసమయమందు అష్టభోగసహితముగాను సమర్పించిరి HA 19-74 (శ 1261)

పశుపతిదివసము *paśupatidivasamu* ఏకాదశి ఏకాదశికి శివుడధిపతి *The astrological lord of eleventh lunar day is Siva* విమశే జ్యేష్టమాసేందువారే హస్తర్క్షే ద్రిద్ధియోగే పశుపతిదివసే (జ్యేష్ట శుక్ల ౧౧ దసి సోమవారన) SII IV, 828 (శ 1333)

పశులు *paśulu* ఆవులు, గేదెలు, గొఱ్ఱెలు మొదలైన ఆడజాతి పశువులు వీని పాలు నిత్య దీప, ఊర, నైవేద్యాది కైంకర్యములకు వినియోగము పడుచుండెను *Cows, she-buffaloes, and sheep the milk of which is used for various kinds of daily worship of the deity* కొమ్మనబోయుండు అఖండదీపమునకు నిచ్చిన పశులు ౨౫ SII IV, 739 (శ 1122)

పశ్చర్లగోత్రము *paścarlagōtramu* ఒకానొక బ్రహ్మణేతర కులగోత్రము *A lineage of a nonbrahmin caste* పశ్చర్లగోత్రపవిత్రులున్ను వుడైని వంశపారావార సుధాంశులున్ను చోండకునాయనింగారి పవిత్రుండును పుల్లానాయనింగారి పుత్రుండును అయిన హోబానాయనింగారు NI Nellore, 13 (శ 1585)

పసపు *pasapu* పసుపు హరిద్రము వసంతమహోత్సవ సమయమునకు కుంకుమ చేయుటకు పసుపు సమకూర్చుట సూచితము ఉండవెల్లి అనంతశాయికి వసంతాన కుంకుమకు పసపు వి ౧౦ జయంతికి పసపు వి ౫। SII X, 560 (శ 1264)

పసపుందోట *pasapumdōta* పసుపుతోట *Turmeric field* ఆచంద్రార్కస్థాయిగాను చోంట పసపుందోట టలకున్। అట్టిగ లెఖము NI Kandukur, 83 (శ 1448)

పసపులగోత్రము . *pasapulagōtramu* ఒకానొక బ్రాహ్మణేతర కుల గోత్రము *The lineage of a person belonging to a fourth caste* శ్రీరామఋశిభృత్యుస్సత్ పసపులగోత్ర చూడామణిః । శ్రీసమ్మాజితనాథవాటి విషయాధీశార్జునక్ష్మాపతిః ॥ SII VI, 1176

పసరము : *pasaramu* (సం పశుః) పశువు *An animal, cattle* ఇటువంటి యెకలానఖానునింగారు అద్దంకిసీమలో ధర్మవరమునందు తన పేర యెకలానఖానపుర మని పేట కట్టించి యీపేటకు కొంలు ఇచ్చిన వివరం। పసులబడి కాంపులకు ౧ కాండికి మాన్యం పసరం ౧కి రెండు । యెల్లకాలానకును పసరం ౧కి కొం॥ వ్యవసాయము లేని పొల్లిపసరం ౧కి రొ ॥ గొల్ల గొఱమేంకలు ౧౦౦కి పండి ౧కి గం॥ SII X, 753 (శ 1522).

పసులపుల్లరి *pasulapullari* పశువులు గడ్డి మేయుట కుపయోగపడు భీళ్లపై పన్ను తృణభాగధేయము *A tax on pasture lands, a grazing tax* కాకతియ్య ప్రతాపరుద్రదేవమహారాజులు రాజ్యము సేయుచుండంగాను అనగరి శ్రీవాకిటి ఎఱ్ఱయవెంకంగారు సహిత మైన ఇరువై రెండూళ్ల దేవస్థానాలు పసులపుల్లరి సర్వ్వమాన్యము గాను ధారవోసి శాసనగంథము ప్రతిష్ఠింస్తిమి SII X, 509 (శ 1286)

పసులబడి . *pasulabadi* పసులపై పన్ను. *The tax on animals,* పసులబడి కాంపులకు ౧ కాకాండికి మాన్యం పసరం ౧కి రెండు । యెల్లకాలానకును పసరం ౧కి కొం॥ వ్యవసాయంలేని పొల్లిపసరం ౧కి కా॥ SII X, 753. (శ 1522)

పహిండి . *pahimdi* బంగారము, ధనము *Gold, money* యిభూమి కృషిసేసి యటియచ్చి నడపంగలవారు గాం బహిండి యిచ్చి యిరువంణ్ని బ్రాహ్మణులకు నాచంద్రాకర్కముగ సత్ర నిల్పిరి ... SII IV, 1281

పహిండిఆకు *pahimdiāku* బంగారు చెవికమ్మ కర్ణభూషావిశేషము *A kind of golden ornament for the ear* శ్రీ త్రిపురాంతక దేవరకు శ్రీమతు గండపెండార త్రిపురారిదేవమహారాజులు మూడు వట్టాలును పహిండి అకులు ౨ ను ఇచ్చిరి SII X, 431 (శ 1194)

పహిండికలశము . *pahimdikalaśamu* బంగారుకలశము *A golden pinnacle* అగత్తిసెట్టి తనకూంతులు చిట్టకకు పుణ్యముగాను శ్రీ గోపినాథుని నగరిశిఖరానకు పహిండిక(లశము) SII IV, 938.

పహిండికామఆలవటము . *pahimdikāmaālavaṭamu* బంగారు కామగల ఆలవట్టము *A fan with a gold staff* వీరనరసిహ్యదేవని దేవులైన గంగామహాదేవులు శ్రీకాకొలని శ్రీ వల్లభరాయనికి సమర్పించిన సువస్తువులు పహిండికామఆలవటం SII IV, 975 (శ 1275)

పహిండికామకుంచము . *pahimdikāmakūṃcamu* బంగారుకామ గల కుంచెము, గుత్తిగా కట్టిన నెమిలిపురికట్ట శేక చామరము *A bunch of peacocks' feathers or fly brush with a gold handle or staff* వాల్లెంక పోకానేనింగారు శ్రీ భీమేశ్వర మహాదేవరకు సమర్పించిన వివరము పహిండిపిన్నండును పహిండికుండ్డాను, ఒడరాలున్ను పహిండికామకుంచలున్ను SII IV, 1344 (శ 1812)

పహిండికాయలతోడివెంజామర . *pahimdikāyalatōḍivemjāmara* బంగారుకామగల వీజనము *A fan with a golden staff* వీరనరసిహ్యదేవని దేవులైన గంగామహాదేవులు శ్రీకాకొలని శ్రీవల్లభరాయనికి సమర్పించిన సువస్తువులు పహిండికాయలతోడి వెంజామరలు ౨ SII IV, 975 (శ 1275)

పహిండికుండ . *pahimdikumda* బంగారు కుండ *A gold pot,* వాల్లెంక పోకానేనింగారు శ్రీ భీమేశ్వరమహాదేవరకు సమర్పించిన వివరము పహిండిపిన్నండును పహిండికుండ్డాను ఒడరాలున్ను పహిండి కామకుంచ్చలున్ను SII IV, 1344 (శ 1812)

పహిండికుడుక : *pahimdikuduka* బంగారు పాత్రము *A gold vessel* గంగామహాదేవింగారు శ్రీకూమ్మర్ణనాథుని సన్నిధిని పహిండికుడుక వినమర్పించిరి "సువర్ణ్ణపాత్ర మేకం చ" SII V, 1189 (శ 1265)

పహిండికొలగము : *pahimdikolagamu* (క కొళగ) బంగారుబిందె *A large metal water vessel (K)* శ్రీ కులోత్తుంగచోడదేవరాజుల పెట్టిన పహిణ్డిపల్య గద్యల పహిణ్డికొలగము SII IV, 1142 (శ 1064)

పహిండిపట్టము : *pahimdipaṭṭamu* బంగారు పట్టికము *A golden plate* శ్రీమతు వేమయరడ్డింగారు తమతమ్ముండు మల్లయరడ్డింగారికి అతయ పుణ్యముగాను గుడిమీంది సువర్న్ణకలశాలు ఐదున్ను పహిండిపట్టమున్ను కల్పాంతస్థాయిగా సమర్పణ సేసిరి SII VI, 243 (శ. 1267)

పహిండిపల్య : *pahimdipalya* పహిండిపళ్యము బంగారు భోజన పాత్రము *A gold plate* శ్రీకులోత్తుంగచోడగాంక్యరాజుల పెట్టిన కనకవలయ ౧ ట్టి గద్య ౧౦౦ పీర వఙ్గాళిజపేరం జెట్టించిన కనకవలయ ౧ ట్టి గద్య ౧౦౦ లోహఅద్దము పహిణ్డిపల్య . గద్యల పహిణ్డికొలగము SII IV, 1142 (శ 1064).

పహిండిపాణిసంకులు . *pahimdipānisamkulu* బంగారు చేతికడియములు *Gold bracelets* శ్రీభీమేశ్వరమహాదేవరకు .మాణిక్యములు రెణ్డు గట్టిన పహిణ్డిపాణిసంకులు ౨ నవరత్నములుం గట్టిన పహిణ్డి పానలు రెణ్డు .. SII. IV, 1190 (శ. 1065)

పహిండిపానలు : *pahimdipānalu* బంగారు గిన్నెలు *Gold cups,* శ్రీభీమేశ్వరమహాదేవరకు మాణిక్యములు రెణ్డు గట్టిన పాణిసంకులు౨ నవరత్నములుం గట్టిన పహిణ్డిపానలు రెణ్డు SII. IV, 1190. (శ 1065)

పహిండిపిన్నండు. *pahimdipinnamdu* (త. పిన్నంతండు) బంగారు ఆభరణవిశేషము. (సూ ని) *An ornament made of gold* వాల్లెంక

పోతానేనింగారు శ్రీ భీమేశ్వరమహాదేవరకు సమర్పించిన వివరము పహిండివిన్నాండును పహిండికుండ్డాను ఒడదాలున్ను పహిండికామకుంచ్చులున్ను SII IV, 1334 (శ 1392)

పహిండిపుష్పము. *pahimdipuṣpamu* బంగారుపూవు, భూషావిశేషము *A kind of ornament, a gold flower* చూడుడు దీపగంభము *See dīpagambhamu*

పహిండిపొగడపువులమాల: *phimdipogaḍapuvulamāla* బంగారపొగడపూలతో కూర్చబడిన మాల *A garland made of Mimusops Elengi flowers of gold* కొమిదేవి అమంగారు తమకూంతును సీతామహాదేవికి పుణ్యముగాను పెట్టిన పహిండిపొగడపువులమాల ఒకటి (సువర్ణవకుళప్రసూనశ్రేణీశోభితాం మాలాం) SII VI, 983 (శ 1264)

పహిండిప్రభ. *pahimdiprabha* బంగారు ప్రభ దేవుని ఊరేగింపు వాహనమునకు కట్టియుండు వలయాకార మగు బంగారు చట్టము *A golden frame surrounding the vehicle or chair in which an idol is carried about* దొడ్డయల్లాడ భూపాలునికిం బుణ్య మవునట్టుగాను మంచెళ్ళపిన్నమనాయిని నరహరినేనింగారు శ్రీరారామ రామేశ్వర దేవరకు పసిండిప్రభ ను రథమున్ను సమర్పణ చేశెను

పిన్నజ్మాప సుపుత్రకో నరహరిః । స్వర్ణప్రభాం సద్రథం శ్రీరారామపురీశ్వరాయ మహతే రామేశ్వరస్వామినే SII V, 134. (శ 1387)

పహిండిమొగలిఱేకులు: *pahimdimogaliṟēkulu* బంగారముతోఁ జేయఁబడిన మొగలిఱేకుల వలె నుండు భూషణము *A golden ornament resembling the petal of caldera (pandacus odoratissimus)* శ్రీకూర్మనాథునికి సమర్పణ – శ్రీపాదలు రెండు పద్మమొగ్గల మా ౧ పద్మపువులు ౨ పహిండిమొగలిఱేకులు ౮ పహిడిరచనగరయులు ౪॥ SII. V, 1190 (శ 1274)

పహిండిరసనకామశ్వేతాచామర: *pahimdirasanaśvētacāmara* బంగారుపూతకామ గల తెల్లని చామరము *A flywhisk with a staff of a gold guilding* శ్రీకూర్మనాథుని ఉభయధూపాలను రాగిగా పెటిన పహిండిరసనకామశ్వేతాచామర ౨ SII V, 1167 (శ 1386)

పహిండిశ్రీపాదములు *pahimdiśrīpādamulu* బంగారు దివ్యపాదములు *Feet made of gold presented to the deity* వీరనరసింహ దేవమహారాజుల మహాదేవి గంగామహాదేవి శ్రీనరసింహనాథునికి సమర్పించిన చరకులు పహిండి శ్రీపాదాలు రెండు (సౌవర్ణం పాదయుగ్మకం) SII VI, 933 (శ 1271)

పహిండిసహస్రధార: *pahimdisahsradhāra* స్వర్ణ సహస్రధార సహస్రధార యనగా, నొక పాత్రవిశేషము. అపాత్రకు అనేక మైన చిల్లులు పొడిచి, దానిలో నీళ్లు పోసి, ఆ చిల్లుల ద్వారా నీటిధారలు పడునట్లు దేవునికి అభిషేకము గావింతురు. *A vessel made of gold pierced with a multitude of holes like a shower bath for stream of water for the oblation of an idol (K)* ఒడ్డవాది భీమనపెగడ నృసింహనాథునికి తిరుమజ్జనావసారానకు పెట్టిన పహిండి సహస్రధార ఒకండు. "సోయం స్వర్ణసహస్రధార రుచిరం పాత్రం నిశాత్రభాన్వితం" SII VI, 882 (శ 1287)

పహిండిసూనలు: *pahimdisūnalu* బంగారు పుష్పములు *Flowers made of gold* శ్రీనరసింహ్వానాథునికి నిత్యమున్ను దాతను పహిండి సూనలు తొమ్మిదింట్లున్ను మావత్రిశేకు తొమ్మిదింటను పెటించెను SII VI, 787 (శ 1312)

పహిడిరచనగరయ: *pahidiracanagaraya* బంగారు కామగల వీజనము *A fan with a golden staff* గంగాంబా ధూపకాలే కూర్మనాథస్య పహిడిరచనగరయలు ४॥ విజనం స్వర్ణదండం చ ధారణే కొట్టినామత। SII V, 1190

పహిణ్డినీరువఱడినకొములవెంజామరలు: *pahindinīruvaṟadina komulavemjāmaralu* బంగారుపూత కోలలుగల చామరములు *The flywhisks with goldgilted handles* దక్షిణాయన సంక్రాన్తినిమిత్తమున చోడగంగణ్ణు శ్రీభీమేశ్వరమహాదేవరకు విహారవాడ గంగ్గకఱుతనుణ్డి గంగగొణ్డ చోడగంగ్గ వైరాగి యాణ్డరు చేతంబెట్టి పుత్తెంచిన కేసియ దేవేంద్రుణ్డు ౧ పహిణ్డినీరువఱడినకొములవెంజామరలు ౨ SII IV, 1190 (శ 1065)

పా

పాంగు: *pāmgu* సానుల నామాంతముల ప్రయుక్తమైనపదము అందమైనస్త్రీ సుందరి యను అర్థము కావచ్చును *A beautiful woman, suffix to the names of the dancing girls* స్వస్తిశ్రీ మోపంబుచోళేశ్వరమహాదేవరనుం ద్రిసంధ్యలం గొల్వంగలసానులు దామనపాంగు కూంతుఱు మొదలిసాని ప్రొలమకు భూమి ఖ ౧ న ౧౦ మల్లెపాంగు కూంతుఱు కేతమకు భూమి ఖ ౧ న ౧౦ దామనపాంగు కూంతుఱు పోతమకు భూమి ఖ ౧ న ౧౦ మల్యపాంగుకూంతుఱు నన్దమకు భూమి ఖ ౧ న ౧౦ కొనిపాంగు కూంతుఱు చోడమకు భూమి ఖ ౧ న ౧౦. SII X, 171 (శ 1092)

పాంచరాత్రము: *pāmcarātramu* వైష్ణవాగమములలో నొకటి *A general term for the doctrinal books of various vaishnava sects (K)* ప్రతిష్ఠాకాలే కుర్వీత అచలకం ధారయేత్కృతిమాన్। గృహారామం తథా క్షేత్రం ప్రథమే నిశ్చితావిధిః॥ఇతి పాంచరాత్రవచనం SII X, 777. (శ 1662)

పాంచాలి: *pāmcāli* రాష్ట్రపరిపాలనా విభాగము *An administrative division of a province* కొరసోటక పాంచాలాం తాలమూల గ్రామే IA C XLIV April, 1884

పాంచుప్రకరణ. *pāmcuprakaraṇa* అధికారవిశేషము *A kind of authority* శ్రీనారసింహ్వానాథుని భోగపరీక్షకళింగ్గపారీక్ష పాత్ర ధర్మ్మదాన జీయన అదికారమందు శిష్టు కృష్ణమహాసేనాపతి పాంచుప్రకరణ పంచదిపెహారణ విద్యమనమున. SII VI, 751. (శ 1298)

పాండిమొదవు: *pāmdimodavu* పాడియావు *A milk cow* ఉప్పలపుం బ్రోలువెంక దివి గణంపతీశ్వర శ్రీ మహాదేవరకు దీపాన కిచ్చిన పాండిమొదవు ఒకటిన్ని SII IV, 950 (శ 1248)

పాండుభువము *pāmdubhuvamu* పాండుభూమి వెలిచేను *A dry land* మల్లారెడ్డి చుండిశాసనము - చుండిపురే పాండుభువం చతుష్పటి మర్థ వర్థిశాం తస్మై। ద్వినివర్తనమితి మేష ప్రాదా త్కేదారమేదినీం ప్రాజ్ఞః NI Kandukur, 19 (శ 1880)

పాక: *pāka* దూలము లుంచక కట్టిన యిల్లు గ్రామనామాంతపదము *A hut, a suffix to village names* గుద్రవార విషయ శ్రీమత్ ఉంకలినామగ్రామ రాష్ట్రకూట మహాత్మన్య అస్యావధయః పూర్వతః వ్రంత దక్షిణతః దూద్రుపాకసీమ యేవ EI XXVII, part I

పాగ. *pāga* హాగ ఒకచిన్ననాణెము *A small coin* అల్లి బసదియ కనంగశెవ బోయ వడ్డంగె పాగ వొందు॥ EI IX, 267.

పాచ్ఛాయి: *pācchāyi* (వ పాద్‌షాహి, హిం పాచ్ఛాహ్) పాదుషా రాష్ట్రపాలకుడు *King, emperor* మహారాజాలాయింగారు చెప్పన్నదేశాలకు పాచ్ఛాయి చేస్తుండంగాను . SII X, 772. (శ 1618)

పాటిక: *pāṭika* పాది ఎనుబది గవ్వల యెత్తుపరిమాణము గల రాగి నాణెము (సూ ని) *A kind of copper coin of the weight of eighty cowries* శ్రీ విజయాదిత్యదేవరు నిరెవద్యప్రోలి నీట విజయం చేసియుణ్డి మల్లీశ్వరమహాదేవర పట్టనమున వేంగ్గీమణ్డలమున ప్రజకు రాజ రాజ మర్యాద నిచ్చిన పత్రస్త శాసనస్థితి కొత్తనేల పుట్టి యొక్కంటికి చిన్నములు రెణ్డును పాటికలు రెణ్డును SII IV, 1243

పాటితొడవు. *pāṭitodavu* మరణసమయమున శరీరముపై నున్న ఆభరణములు *Ornaments on the body at the time of death* శ్రీమత్తు ఔజావాడ సాసను లైన తెలికివేవురు సేసిన సమయము యాలు చచ్చిన ఆయాలికిం గలట్టి పాటితొడవు మగనిదశాని యాలివారు పెనంగిరేని మహాపాతకము సేసిన వారు SII. IV, 812.

పాడి *pādi* సంస్థాపనము నిర్దేశము నిర్ధారణము *Settlement order, determination.* చోడయరాజుల పడవాలు నడపనేయకు(నకు) అగ్రహారంబుల తోడి పాడి యిచ్చి అగ్రహారంబ కాను గవరెలువులు దయసేని ఏడువాడల పాలెపు శాసనము చాళుక్యసంచిక (శ 940)

పాడు: *pāḍu* ఒకపెద్దగ్రామమును చేరి యున్న చిన్నగ్రామము గ్రామనామాంతము లందలి పదము *A settlement, a hamlet, suffix to village names* జజీనిమార్గ్గవిషయే ముల్కులపాడునామ గ్రామం భగవత్ శ్రీ అనంతేశ్వరస్య SII. X, 26.

పాడె: *pāde* జాడవపొలము బురదభూమి. *A low lying moist land into which water drains* అల్లారెడ్డి వేమవరానకున్ను వేమసానక్క దొడ్డవరానకున్ను పొలమేల సీమసంద్దులు ఆ పుంత తూర్పు ముఖమై వచ్చి వేమసానక్క దొడ్డవరపుం బొలం లోపలను చన్నుపాడె అనంగాను ఒక చెఱు వున్నది నిమ్మగుంట్ల పాడె నాంగా నొక పల్లమున్నది EI. XIII, 23 (శ. 1866)

పాతంగదినము: *pātamgadinamu* (సం పాతంగి శని) శనివారము *Saturday* శాకాబ్దే యుగనే గదితే సౌ ఫాల్గుణే బహువే పాతంగస్యదినే మనోభవతిథా SII. IV, 1060.

పాతాళగేహము: *pātālagēhamu* భూగర్భనిలయము *underground cell* సీ॥ తిరుచుట్టుమాలియ దివ్యలింగంబులు గుళ్లువప్రంపురాకోట గోపురములు పాతాళగేహములు శా వ మ 70

పాతిమోకరిఆడువారు. *pāṭimōkariāduvāru.* నట్టువులు *Dancers-* దేవభోగమునకు పాతిమోకరి ఆడువారు x మద్యలిండు ౧ లావదొండు ౧ పాత్ర ౧ సంకువాండు ౧ NI Rapur. 47 (శ 1188)

పాతురాయి *pāturāyi* పాతిన సరిహద్దురాయి *A planted demarcated stone* అగ్నేయానకు కుచికాడు పొలమేర కూడిన పాతురాయి మేర .యీశాన్యం కుద్రుగోడ పొలం కూడిన పాతినరాయి మేర NI. CP 15 (శ 1258)

పాత్ర: *pātra* యోగ్యుడు ఒకపదవిని సూచించును *One who is worthy a minister, A kind of office* (1) ఒడ్డది భీమనపెగడ తనకు ఇష్టార్థసిద్ధి పరిపూర్తిగా శ్రీ నరసింహనాథునికి నకల సుకృతసామ్రాజ్య సంవృద్ధహేతో . నరహరి రనిశం పాతుం శ్రీ భీమపాత్రం॥ SII VI, 839 (శ 1278) (2) కంన్ననారాయణ బిరుద పాత్ర రాముజీయన (పాత్రపదోన్నతో గుణనిధీ రామాభిదో జీయన) SII. VI, 734. (శ 1301)

పాత్ర: *pātra* నర్తకి *A dancing girl* (1) శ్రీ గోపీనాథదేవర ప్రతిశ్రీకార్యాలు పాత్రలు x కి భ ౨ SII. X, 422 (శ 1191) (2) ఈభోగపరీక్ష జనార్దన మహాసేనాపతులు భోగానకై గొలిచిడి శ్రీ॥ అజ్జనసుందరా రాజసుందరా జముణసుందరా కంచిసుందరా గౌరాసుందరా లకుమ అజ్జనసుందరా నటుసుందరా వీరు ఎనుమంఋన్ను పాత్రలు SII VI, 1052 (శ 1272)

పాత్రపాగుడము: *pātrapāguḍamu* పానీయపాత్రలు, శేక పూజాది ద్రవ్యముల నుంచుటకు పాత్రలు వస్త్రవేష్టనములు *Drinking or sacrificial vessels and garments* త్రిభువనమల్లిదేవచోడమహారాజులకుం దల్లి మాచలమహాదేవికి ధర్మార్థముగా మా నిజరాజధాని యైన కొట్యదొన త్రిభువనమల్ల శ్రీ కేశవదేవరకు హవిబలియచ్చనలకుం జాత్రపాగుడమునకుం గొట్యదొన దనసెట్టి కట్టించిన చెఱ్వు ధర్మార్థవుగాను SII. VI, 645. (శ 1070)

పాత్రభోగమువారు: *pātrabhōgamuvāru* దేవాలయములో గీతవాయిద్య నాట్యాది కృత్యములకు నియోగింప బడ్డ స్త్రీపురుషులు నట్టువ ముట్టువకాండ్రు *Persons employed in a temple for performing and playing musical instruments, and dancing.* శ్రీగోకేశ్వర మహాదేవర పాత్రభోగము వారికి- పత్రకు భ ౨ న ౧౦ మేకరికి రెండుపుట్లు పందుము మద్దెలకానికి భ ౨ న ౧౦ అవజకానికి భ ౨ న ౧౦ సింహాళితలు ఆడురకు భ ౯ కోళకానికి భ ౨ శంఖువరికి పందుము సాని మాని క్షేత్రం భ 80 SII. X, 91 (శ 1054)

పాత్రసామంతులు. *pātrasāmamtulu* పాత్రబిరుదాంచితులగు సామంతులు *The feudatory chiefs who hold the title of patra* శ్రీ వీరప్రతాప శ్రీకృష్ణదేవమహారాయలు పూర్వదిగ్విజయయాత్రకు విచ్చేసి కొండవీటిదుర్గం లగ్గలు బుచ్చుకొని జన్యాల కనవాపాత్రుండు పశ్చిమబాలచంద్రమహాపాత్రుండు మొదలుగాను పాత్రసామంతులాగు మన్నెవారినిన్ని జీవగ్రాహంగాను పట్టుకొని SII V, 248 (శ 1437)

పాత్రుడు *pātrudu* (సం పాత్రం) దానయోగ్యుడు *A person fit or worthy to receive gift* దాతా కోమటివేమనామ నృపతిః పాత్రం గురుః శంకరః స్థానం చేత్పినపాడు రత్ర తు కవిః శ్రీనాథభట్ట సుకవిః (పినపాడు శాసనము) EI XXXI, 41

పాథశ్శాస్త్రము. *pāthaśśāstramu* జలశాస్త్రవిజ్ఞానము *Science of hydrology* ధర్మార్థో ధనవాన్ సుఖి స్థిరయశో ద్రవ్యాభిలాషో నృపః పాథశ్శాస్త్రవి దగ్రజ శ్చ దృఢమ త్సంశోభితా చోర్వరా (పోరుమామిళ్లతటాక శాసనము) EI. XIV, 4 (శ 1291)

పాదపద్మోపజీవి. *pādapadmōpajīvi* ప్రభువు పాదములను పద్మములపై (తుమ్మెదలవలె) జీవించువాడు, సామంతుడు *Subsisting (like a bee) on the lotuses that the feet (of the master) A feudatory* శ్రీ మన్మహామణ్డలేశ్వర కులోత్తుంగచోడగొంకరాజుల దివ్య శ్రీపాదపద్మోపజీవి యైన సెజ్జ ప్రోలె నాయకుడు SII VI, 240

పాదమాలపరివారము *pādamālaparivāramu* దేవాలయములో దీపస్తంభములపై వెలిగించెడు దీపములకు వత్తుల నమర్చుటకు నియోగింపబడిన పరిచారక వర్గము. *Attendents for supplying wicks to the lampstands in the temple* విజ్ఞాపనేన నందవాటికా గ్రామీయ శ్రీభట్టేశ్వర దేవాయతనాయ ఖండస్ఫుటిత నవసుధాకర్మార్థం గీత నృత్త వాద్యార్థం గంధ పుష్ప ధూప దీప నివేద్యార్చనార్థం పాదమాలపరివారార్థం రాజకీయానామనంగులిప్రేక్షణీయ స్త్రీభోగాభ్యంతర సిద్ధ్యాసవర్ణనమస్యో దత్తః APGAS 6

పాదశా(హ). *pādaśā(ha)* (వ. పాద్‌షాహ్) సమ్రాట్టు రాజు *Emperor, King* (B) (1) శ్రీ మన్మహమంద్దు కుల్లికుదుపానిజాం శ్రీ పాదశా శాసనే। విరోధా చైత్రాది పక్షే దశమ్యాం గురువాసరే చక్రే లంగ్గలవేణ్యాం చ్ఛ తటాకం శ హ భూ ప తిః. SII X, 750 (శ 1512) (2) మాజరతి ఇభురాహిం పాదశాహ ఒడయులుంగారు SII. X, 751. (శ 1514)

పాది: *pādi* ఎనుబది గవ్వల ఎత్తు పరిమాణముగల రాగినాణెము *A kind of small copper coin of the weight of eighty cowries* ఈదత్తము తంబకుండ ౧ ల ఎత్తుపలములు ౪౦ పీరిదత్తము నీలాలు ముత్యలుగా ౩౮ అగిఉంనప్రోంగుదోఈ ౧ అ భంగారు సహితముగా గండఎత్తు గద్యాలు ౨౪ రు ౮ పాది ౨ వచ్చలు ౧ గుజాము ౧ దమ్మంజీయానా। SII V, 1216

పాదిక: *pādika* పాతిక పణములో నాల్గవవంతు, ఒక్కరూక *One fourth of a paṇam, one rūka.* చీరమలభం బాధిక ఖండికట్టం బాదిక తలకట్టం వీసాము సాలియచీరఖండికట్ట నడ్డువు దలకట్టం బాదిక SII VI, 637 (శ 1069)

పానము *pānamu* పానీయ నైవేద్యము. *An oblation of beverage to the deity* పెద్దినాయకు తమ కభీష్టముగా ప్రతిష్ఠవున్న పానము పాయసము నివేద్యము అప్పాలసహితము ౧ ఉత్పన్న మారగింప శ్రీభండారమంద్దు SII VI, 868 (శ 1218)

పానము *pānamu* త్రాగుడుగిన్నె *A drinking vessel* శ్రీ భండారాన గండమాడలు పదాఱు పెట్టిరి ఈపానాలు రెండున్ను ఘటికండున్ను బండారానకు ఉన్న పైడి ఒకండున్ను (పానఘటీద్వయం చ) SII VI, 860 (శ 1283)

పానీయపాత్ర. *pānīyapātra* పానపాత్ర *A goblet* శ్రీకూర్మనాథప్రభోః। మహోపహారాయ చ రౌప్యపాత్రం పానీయ్యపాత్రం రజతార్ఘ్యపాత్రం ద్విపట్టవస్త్రే సిత చామరే చ ధేనూశతార్ధంచ్ఛ పురత్రినేత్రః॥ SII V, 1170 (శ 1457)

పానుసుంకాలు. *pānusumkālu* కల్లంగడులపై కాని మద్యవిక్రయముపై గాని విధించు పన్ను లేక సుంక మని తోచెడిని *Probably a tax or fee levied on the sale of liquor or liquor shop* (ద్రాక్షారామములోని శాసనము) శ్రీవీరముకుంద్ద దేవుమహారాజులుంగారు గౌడ సాధించి కటకసింహాశీను లై విజయశుభరాజ్యంబు చేయుచుమండ్డి రాజమహేంద్రవరపు దండ్డపాట ౨౧ స్థలాలు బలింజపెక్కండ్ర మొదలైన నానా పాటకాల ప్రజలకున్న పెండ్లిశుంఖాలు పానుసుంకాలున్న తమకున్న పుణ్యమౌనట్టు గాను శ్రీ పురుషోత్తమమండ్దుల శ్రీ జగన్నాథుని సన్నిధిని ఆచంద్రాకర్కస్థాయిగాను మానితిమి SII X, 739

పాయకట్టుదొరలు: *pāyakaṭṭudoralu* పరగణా అధికారులు పాయకట్టు=పరగణా *A district (B) The officers of the district* మహమ్మదుకుల్లీ పాదశహ వొడయులుంగారు రాజ్యం పరిపాలిస్తుండంగాను ఖరసంవత్సరంలోను బల్లేరాయండు సాబాజీ అలమఖానుండు ఖానఖాను మొదలైన వారున్న పాయకట్టుదొరలున్న తిరుగాంబడి SII X, 751 (శ 1514)

పాయసనైవేద్యము: *pāyasanaivēdyamu* పరమాన్న నైవేద్యము *An oblation of milk, rice and sugar,* శ్రీనరసింహనాథునికి నిత్యమున్న ఆరగింపుటకు పాయసనైవేద్యములు రెండు SII VI, 1195. (శ 1169)

పాయసము: *pāyasamu* పరమాన్నము నైవేద్యము *An oblation of milk, rice and sugar to the deity* పెద్దినాయకు తమ కభీష్టసిద్ధిగా ప్రతిష్ఠవున్న పానము పాయసము నివేద్యము అప్పాలసహితము ౧ ఉత్పన్న మారగింప .SII VI, 868 (శ 1218)

పారాశరగోత్రము. *pārāśaragōtramu* ఒకానొక వైష్ణవబ్రాహ్మణ గోత్రము *The lineage of a Vaishnava brahmin family* పినపెద్దిశర్మా నాగదేవమంచశర్మా బుడిపెద్దిశర్మా ౬ ఏతేపారాశర గోత్రాః॥ SII. V, 1231 (శ 1077)

పారాశర్యగోత్రము . *pārāśaryagōtramu* ఒకానొక బ్రాహ్మణకుల గోత్రము *The lineage of a brahmin family coming from the sage Parasara* నారాయణభట్టః గోవిందభట్టః ఇతి పారాశర్యస గోత్రజాః EI V, 10 (శ 1024)

పారు *pāru* పైరుచేయు *To produce or cultivate* శ్రీయప్పికట్ట విశ్వనాథని నైవేద్యానకు జగ్గాపండితుల రామాపండ్డితులుంగారు కట్టడ చేసిన ప్రకారన॥ ఆగుడిపూండిని పండ్డిన నానాధాన్యాలున్ను పారినపుట్టి కెల్లాను పుట్టి ఒక్కంట్ని అడ్డెంటి లెఖను సమప్పణ చేస్తిమి SII V, 126

పారుపత్యము: *pārupatyamu* (క పారుపత్య త పారుపత్తియం) పరిపాలనము గ్రామాధికారము ఆయవ్యయాదులపై అధికారము *The duty of office of a manager or superintendent of a village (B)* ఆజరతి గోలకొండ చంద్రగిరి ఘండికోట మొదలైన రాజ్యాలు చేస్తుండి మఖాఅలంఖాను కుమార ముముదుఖానుని గారికి పాళెం యేలుబడి ముఖాసా యిచ్చి వుండ్రి గనుక లింగోజీవంతులకు పారుపత్యం యిచ్చివుండంగాను లింగోజీవంతులు సోంపల్లికరణం నారాయణకు దేవులచెర్వంగ్రామం పారుపత్యం యిచ్చి వుండంగను SII X, 758 (శ 1580)

పార్థివ: *pārdhiva* అరువది సంవత్సరములలో పందొమ్మిదవది యగు పార్థివ నామ సంవత్సరము *The nineteenth cyclic year of the Indian calendar* శాకాబ్దంబులు వేయిమున్నూంటఇరువై యేడులగు పార్థివ సంవత్సవరంబున మాఘ శుద్ధ ఏకాదశి గురువారంబు నందు SII X, 573 (శ 1327)

పార్స్మిసాల్ . *pārsmisāl* ఫారసిదేశము పోలునది పార్సీదేశము తోటలకు ప్రసిద్ధి *Persia like (Parsia noted for its gardens)* శ్రీచాంద్రమాన ప్లవనామసంవత్సరంలోను సులుతాను అబ్దుల్లాపాదుశాహా నయిదుముజాఫరు సరిఖెలుశాహె ముశాలీకు శేకుహసను తోంటకు పార్స్మిసాల్ పేరుపెట్టి కంభం నిలిపినాడు NI Udayagiri, 27-A (1661-62 *A D*)

పాఱ: *pāṟa* పారుడు బ్రాహ్మణుడు, *A brahmin* (1) రాచమానంబున ఏబది తిరువళపాఱకు ఇచ్చినపన్నన బారనాసివేపురపాఱ జమ్మిన వారు ఆం.వ వా పు 7-10 (2) ఈ రెన్డుట్టి అచువరు కళరేని బారనాపి వేగవిలాకు వేడ్లుము వేశెఋవుకు వేపురుపజాను చమ్మిన చన్నంగు భారతి, విభవ సం॥ జ్యేష్ఠము.

పాలి: *pāli* పాలు ఫలసాయములో యజమానికి సగముపాలున్ను, వ్యవసాయదారునకు సగము భాగమున్ను విభజించు ఏర్పాటు *A share, produce of the land shared equally between the landlord and the tenant* భోగము వరిచేలు పాలికి దున్ని పంటాను మూటపపదేను పుట్ల వడ్లు కారువరి సగంబాలికిన్ని పువ్వు (గోగుమ) కారుజొన్న పెసరు వెలిసేను కోకసుంకమ్ము కోర అర్ధిపట్టి ముక్కలుమాడాన్ను లెక్కదుని కాంపు తెల్లకాలము పెట్టంగలవారు NI Atmakur, 25. (శ 1207)

పాలికాంపు: *pālikāmpu* భాగస్వామి *A partner, a shareholder (B)* కులోత్తుంగచోడగాంగేయరాయ సమయ సేనాధిపతి యైన కన్నిసెట్టి . అఖండవర్తి దీపమునకుం బెట్టిన బిరుదు మాడలు పదమూండునూ పీనిం జేకొని పండితుల పెమ్మడియు వీరి గోవింద్దియు అప్పరాజు కొడుకు బవ్వనయు కేతమరాజు కొడ్కు కొంమనయు వీరి సూరనయు వీరి మ్రాలెయు నల్లనారపరాజు మన్మండు దామోదరుండును రాఘవెకామనయు గుండెనారెండును ఇతని తోడి పాలికాంపు పోతన నడ్గునకుంగా గోకనపండితుల ప్రోలెయుంగా సీతొమ్మండ్రు పరిచారకులు దమపుత్రాను పవిత్రకము నిత్యమానెండునెయి వోయంగలవారు SII VI, 136 (శ 1071)

పాలివారు. *pālivāru* పాలకులు *Rulers* యీ వూరి పెలిపొలం వరి మళ్లను వచ్చిన పుట్టి కుంచాల ధాన్యం చెరువుకు కట్ట మీందను వేయించిన గ్రామం పాలివారు యవ్వరు అనుభవించ్చినాను వారణాశిలోను తల్లిదండ్రాజుల వధియించిన పాపాన బోదురు NI Rapur, 33 (శ 1558)

పాలు. *pālu* అధీనము వశము మహాకార్తికపర్వ నిమిత్తమున శ్రీపర్వతభూషణ శ్రీత్రిపురాంతకదేవరకు అఖండదీపానకు ఇచ్చిన పసులు ఇవి మహాదేవరపాలు SII X, 398 (శ 1188)

పాలు . *pālu* వంతు *share* కామదేవపండితుల మేనల్లుండు నాలయపండితులు ఈ గ్రామమందుల మూడవ పాలివారు SII X, 73. (శ 1087)

పాలుకలశలు . *pālukalaśalu* పాలకుండలు *Vessels of milk* శ్రీకూర్మనాథునిశృంగారభోగం పానము కలశల ౨౦ ట్టికి చ అంగుడ్మ వలములు ౫ పాలుకలశ ౧౦ ట్టి అడ్డ ౨ విడిఆలు ౧౦ పోంక్కలు ౨౦ ఇంత పట్టు శ్రింగ్గార భోగమునకు SII V 1214. (శ 1281)

పాలెము . *pālemu.* సేనానివేశము చిన్నగ్రామము గ్రామనామాంత్య ప్రత్యయము *A camping ground, a small village The affix to place names* శ్రీరఘుదేవ నరేంద్రాస్తిరుమల విదుషే వితీర్య దొరపాలెం EI XXXIII, 1 (శ 1877)

పాళిక · *palika* (సం పాలికా) ఆళిందాదిస్తంభము చోపాస్తంభము *Pillar for the terrace before the temple* దుగ్యకాంపుంగొడుకులు దేవరకు నిచ్చిన విప్పద్విపాళికలూను SII X, 334 (శ 1178)

పాషాణము: *pasānamu* ఖనిజము *Minerals* నిధి నిక్షేప సంయుక్తం జల పాషాణసంయుతం అక్షీణ్యాగమిసహిత సిద్ధసాధ్య సమన్వితం॥ ఏకభోగ మిదం సర్వమాన్యమాచంద్రతారకం। స హిరణ్య పయోధారా పూర్వకం దత్తవా న్మదా॥ NI. CP 3 (శ 1351)

పాస్పతులు . *pāspatulu* పాశుపతులు. పాశుపతాగమానుయాయులగు శివభక్తులు *Devotees of siva following the Pasupata doctrine* చాతుమ్మాస్య నెలలు ఆన్ను నిత్యే యేపుర పాస్పతులకు భోజనం లెస్సగాం బెట్టేది। ఇంతవట్టు దేవరకు అంగభోగము SII X, 334 (శ 1178)

పి

పింగళ . *pimgala* అరువది సంవత్సరములలో ఏబదియొకటవ సంవత్సర మగు పింగళనామ సంవత్సరము *The fityfirst cyclic year of the Indian calendar year* స్వస్తి శకవర్షంబులు ౧౧౭౮ అగు నేంటి పింగళ సంవత్సర ఆషాఢశుద్ధ ౫ బుధవారమునాండు SII. X, 355 (శ 1178)

పింగు *pimgu* మగగుఱి *The male genitive organ* యీ పుణ్యాలకు యవండు అసించి కీడాడిన కూడుకి పియ్యి తిన్న వాడె గాడిద శిన్నం చీంకిన వాండే యీ కొలంతి గొని పింగు గుడిచినవాండే।
NI Udayagiri, 47

పిచ్చుమళ్లు *piccamallu* వ్యవసాయమునకు నువువడని భూములు *Lands left fallow, uncultivated lands* లింగోజీవంతులకు పారువత్యం యిచ్చి వుండంగాను లింగోజీవంతులు సోంవల్లికరణం నారాయణకు దేవుల చెర్వు గ్రామం పారువత్యం యిచ్చివుండంగను ఆ నారాయణప్ప దేవుల చెర్వు గ్రామం పరామరిసిక కాయగా క్రితమం నీరారంభం మళ్ళు (పిచ్చలు) శేసివుండ్రి గనక ఆ పిచ్చుమళ్ళు సాయమళ్ళు కావని నారాయణకు లింగో వంతులకు తెల్పుకోగా SII X, 758 (శ 1580)

పిట్టముదు . *pittamudu* (సం పిష్టమ్ క పిట్టు త పిట్టు) పిట్టు రూపమైన నైవేద్యము వానెనమీదఁ బక్వము చేయఁబడిన పిండి *Flour boild in steam* శ్రీభీమేశ్వరమహాదేవరకు తేవటి సంధ్యమం త్రకోనము నప్పటికిం బిట్టముదునకుం దెల్లంగ్రాలకుంచ్చము బిరువయేను SII IV, 1288

పిఠాలునాడీలు . *pithālunādilu* భక్ష్యవిశేషము *A variety of edibles* కృష్ణరాయల సింహాచలశాసనము - నైవేద్యానకు పిఠాలు నాడిల్కు SII VI, 695 (శ 1441)

పిడిమూర · *pidimūra* (పిడి+మూర) పిడికిటికి మోచేతికిని నడుమ నుండు కొలత ముడువబడిన వ్రేళ్ళు గల మూర (శ ర) *The length of a fisted lower arm* పొలం కొలవిన్నయము । యీ పిడిమూర కమ్మని వగ్గం ౧ కి ముప్పయి యేనిమిదింటి లెఖను గ్రామాలు ౧౬ టికి SII X, 748 (శ. 1499)

పిత్తళఅద్యెనకాలు . *pittalaadyenakālu* (క అడ్డణిగె) ఇత్తడి పాత్ర *A plate made of brass* నారాయణ సేనాపతులు కళింగదేశ పరీక్షకై వచ్చి శ్రీసింహగిరి యందు శ్రీనరసింహనాథుని నవరి యందు ౧౪౦ గండమాడ లొడ్కి చేసినధమ్మువులు .. పిత్తళ అద్యెనకాలు ౧ ను SII. VI, 904. (శ 1218)

పిత్రుస్థానము : *pitrusthānamu.* పితృవనము శ్మశానవాటిక *Burial ground* శ్రీ భీమేశ్వరమహాదేవర గుడి ఉత్తర దిక్కునం బిత్రుస్థానము నం మహేశ్వరదేవరసన్నిధానమునం బచ్చిమశ్రోత యైన వత్తగోదావరి కర్తృ సింగ్గలభడారల పెట్టిన మటము. SII IV, 1248.

పిన్నబూరచారి . *pinnabūrachāri.* పిన్నబూరను ఊదువాడు *Person who blows the small trumpet* పిన్నబూరచారికిం తెలుక భూమి ఖ ౭ గరువుభూమి ఖ ౭ SII V, 80

పియ్యి · *piyyi* మలము *Excrement.* యీ పుణ్యాలకు యవండు అసించి కీడాడిన కూడుకు పియ్యి తిన్న వాండె గాడిదె శిన్నం చీంకిన వాండె యీ కొలంతి గొని పింగు గుడిచినవాండె NI Udayagiri, 47

పిరాట్టిదేవి . *pirāttidēvi* స్త్రీదేవత *Goddess* ఈ భోగపరీక్ష జనార్దన మహాసేనాపతులు భోగానకై గొలిచిడి స్త్రీ ... చామరలు వటిడివారు పిరాట్టిదేవికి కాహళ వటిడి నూంకనుభద్ర ఎడ్డపాత్ర ఈ నలువురున్ను మాడికాలు SII VI, 1052 (శ 1272)

పిల్లకోట . *pillakōta* చిన్నకోట *small fort* సవరము చిన్నప్పనాయనింగారు పెనుకొండ పట్టణం ఈ కట్టుక యేలుచున్న తిరుమలదేవ మహారాయల ప్రశాపాన పెనుగొండ్డ పెదకోటకూ ప్రతి పిల్లకోట (ప్రెతి) వాకిళు బురుజులు అగడత మొదలగువని కట్టించి పెదకోట అగడిన్ని దుగఁం కోటాను జీర్ణోద్ధారణం సేయించ్చెను SII VII, 563 (శ 1499)

పిళ (పిళ్ల): *pila(pilla)* అరవనాల్గవజాతివాఁడు *A Tamilian belonging to the fourth caste* శ్రీ కూమ్మఁనాయనిసన్నిధిని అఖండదీపము ఆహోరాత్రమున్ను వెలుంగను పొట్నూరివీటి వెలిగలని అరువ వెలుమ శేళ వాండిపిళకొడ్కు నల్లంశెట్టిపిళంగారి కొడ్కు శెటిపిళంగారు శ్రీ కూమ్మఁనాథదేవరసన్నిధిని నిరంతర మైన అఖండదీపము వెలింగిడ కొఱకై పెట్టిన ప్రతిమ SII V, 1184. (శ 1326)

పీ

పీఠము. *pīthamu.* (స పీఠమ్) ఆసనము దైవపీఠము లేక బలిపీఠము *The pedestal or seat of an idol, a stone altar for offering rice etc* (వండేశ్వరస్వామిదేవాలయము) చోళైచ్చిరేణ చలితేన్య పురాణపీఠే పీఠాంతరం స చతురం విధివద్విధాయ (జయసేనాని శాసనము) EI V, 17

పీతాంబరము: *pītāmbaramu* పసుపువచ్చని జరీ పట్టు వస్త్రము *Yellow lace silk cloth* శ్రీ వీర కృష్ణదేవమహారాయలు తిరుమల మీందికి విచ్చేసి తిరువేంగళనాథదేవుని దర్శించి నవరత్నఖచితమైన పీతాంబరముంను . సమర్పించి TTDES III, 80 (శ 1488)

పీలిగరగవాడు. *pīligaragavādu* నెమిలియీకలతో నలంకరింపబడిన జలకుంభము మోయువాడు లేక తెచ్చువాడు *A person who carries on his head, a water jar decorated with peacocks' feathers* భోడభీమేశ్వరదేవరకు శాండ్లబాండి । వాసుదేవరకు కట్టెం పూండిని ఖ ౨ । చేంబ్రోలి పొలములోనను అనంతజినదేవరకు ఖ ౫ । పూజారులకు ఖ ౧౨ । దేవరబ్రహ్మపురి బ్రాహ్మలు ౧౪ కూ ఖ ౧౪ । శాసనాధికారికి కవచక్రవర్తులకు ఖ౨ । జోస్యునికి ఖ౨ । వైద్యునికి ఖ ౨ । పెగ్గడకు ఖ ౨ । కరణానకు ఖ ౨ । సాములు మున్నూఱువురలోనాను ఎనిమిదేండ్ల వయసున నుండి గుడిగొలిచినవారికెల్లాను ఒక్కొకడ్లకు ఖ ౨ । నడిహారికి ఖ ౨ । నట్టవోనికి ఖ ౨ । ఆవజకానికి ఖ ౨ । మద్దెలకానికి ఖ ౨

ధవళశంఖువానికి ఖ ౨ । ధారవానికి ఖ ౨ । గౌఱువానికి ఖ ౨ । భేరి వానికి ఖ ౨ । వానెకానికి ఖ ౨ । పాదేవారికి ఖ ౨। జగడవానికి ఖ ౨ । జయఘంటవానికి ఖ ౨ । అలంకారికి ఖ ౨ । మాలకారికి ఖ ౨ । పిలిగరగ వానికి ఖ ౨ । కుమ్మరికి ఖ ౨ । వడ్డగికి ఖ ౨ । కమ్మరికి ఖ ౨ । కానె వానికి ఖ ౪ । మడివాలునకు ఖ ౨ । దివ్వెటీనికి ఖ ౨ । అల్లిభోయకు ఖ ౨ । ఇంతవట్టువారు తమతమ పనులు నడిపి వ్రిత్తులు గుడిచి సుఖముం డువారు । VI V, 17 (శ 1085)

పు

పు: *pu* పుట్టికి సంక్షిప్తాక్షరము *Abreviation for puṭṭi* జలక్షేత్రం పు ౧ తు ౫ ఇండ్ల బంధవెనక పు ౧ తు ౧౦ దముకచెరువెనక పు ౧ తు ౫ గా పు ౪ ఇంటవట్టున్ను SII VI, 784. (శ 1352)

పుంఖము. *pumkhamu* బాణము అయిదు అను సంఖ్యకు సాంకేతికమైన పదము *A symbolic expression for the number five* చిత్ర పుంఖ రస పుష్కర రాశై స్సమ్మితేశకసమే SII X, 112 (శ 1065)

పుంత్త . *pumtta* ఉపరత్య పనులు లోనగు వానిరాకపోకలచేత నేర్పడిన ఊరిముందటిదారి (శ ర) యీ బోయనికి సంత్తానము క్రమకాలా నకు ఊరిఉత్తరపొలాన వ ౧౦ । ఆపుంత్తఉత్తరపుపొలాన వ ౧౦ । వెలుదుటితిం తూర్పునన నంది పుంత్త SII V, 151 (శ 1240)

పుచ్చకొలగోత్రము . *puccakolagōtramu* ఒక వైశ్యవంశగోత్రము *The lineage of a third caste family* శ్రీ కాకతిరాజ్య ప్రవర్ధమాన విజయరాజ్య శకవర్షంబులు పుచ్చకొలగోత్రులైన నల్లంకీపి సెట్టి తమతండ్రి కొమ్మసెట్టికిని తమతల్లి కొమ్మసానికి SII V, 217. (శ. 1167)

పుచ్చు : *puccu* పెకరించు, తీసివేయు ఈ శాసనములో దేవాలయముపై మొలచిన వృక్షాదులు కట్టడమునకు భంగము కలుగకుండ పెకలించుట కిచ్చిన జీతము చెప్పబడినది *To remove, root out. Grant is given for removing trees grown on the temple so that they do not cause any distruction to the structure.* వీర శ్రీవిమానము మీంద మొలచిన చెట్టు పుచ్చుటకు నిత్యమున్ను ఒక అప్పము ౧ తెలుటకు అచమా ౨ ఈ అప్పముచెట్టు పుచ్చిన వానికాత్రు కొనంగలారు. (విమానోపరిసంజాత ప్లక్షాశ్వత్థాది వృక్షకార్య ఉద్ధర్తృణం పరిసంశోధ్య స్వాభీష్టఫలసిద్ధయే॥ SII VI, 868 (శ 1218)

పుటికూలి . *puṭikūli* పుట్టి+కూలి పుట్టి=పేములతో పెద్దగంపవలె అల్లి మీంద తోలుకప్పి కట్టంబడిన యేఱుదాటెడు సాధనవిశేషము (శ ర) *A wicker boatwoven of cane and covered with leather(B)* కూలి - పనిచేసినదానికింగా నిచ్చెడు ధనము *Hire or wages paid to carry persons by the wicker boat for purpose of crossing the stream* తంగెడ యెక్కడిలు తమ జీతాలవల్ల దేవర అముతుపళ్లకు లి=నిచ్చిన విశాఖలు పండ్రెండు పుట్లు యెంటను ఖ ౧౨ నానాదేశాలు పెక్కండ్రుదును యిచ్చిన పుడిగమూలవీసాలునను సుంఖగుత్తకాండ్రు యిచ్చిన మరియద యేటితేవునను అనంత్తగిరి శ్రీ నరసింహ్వాని దర్శనింప్పును అంనిపవాన్లాను వచ్చినవారికి పుటికూలి గొనకుండ్వానుంను దేవరసీమ కుంగల పనురము వెయ్యి గొఱ్ఱెమేంక కొలుచులు యిటువంటివి అంమినం గొంనను సుంఖాలు లేకుండ్వా నిచ్చిరి SII X, 565 (శ 1348)

పుటిమాడలు . *puṭimāḍalu* పుట్టిభూమిపై చెల్లింపవలసిన రొక్కరూప మైనపన్ను *Tax paid in cash on each putti (a measure of land)* శ్రీ చెన్నకేశవపెరుమాళ్లకు కొండురినయంకులము ఊళ్లలోను గలవ్రిత్తి ఎల్లవాంటికిని పుట్టిమాడలు మంనింస్తిమి SII X, 499. (శ 1238)

పుట్ట · *puṭṭa* చిన్నపొద *A small bush* దీనికి నాగ్నేయమున ద్రొంచి మ్రానితోడి గొంక మ్రానును దీనికి తూర్పునన ఇలింద్రమ్రానితోడి పుట్ట యు సీమము SI V 10 (శ 1024)

పుట్టి : *puṭṭi* (బ పుట్లు) పుట్టెడు ధాన్యము పండెడుభూమి *The extent of land that produces one putti of grain* శ్రీ మన్మహామండ్లేశ్వర బుజబళ వీరమనుమగండ గోపాలదేవ చోడమహారాజులు . కొట్యదొన శ్రీ చెన్నకేశవ దేవర తిరునాళకై పరమూవరగండ్ల సిద్ధాపురములోన పెట్టిన ఇరువయి పుట్ల వెలిచేను తెఖాను। ఖ ౨౦ ఆచంద్రార్కర్క ముగాను దారవోసి యిచ్చెను SII IV, 661 (శ 1219)

పుట్టించు *puttimcu* కలుగచేయు *To cause, to happen* దీనికి విలంబనము పుట్టించిన వాండు గంగ్గకత్త వేయిగవిలల బొడిచినవాండు SII IV, 989 (శ 1085).

పుట్టికుంచాలు. *puṭṭikumcālu* పుట్టి యొక్కటి కొక కుంచెడు ధాన్యము *A kumchamu of grain for every putti of land* వెలుగోటి వెంకటపతినాయనివారు చెన్నూరుచెర్వుకు వేఇంచిన ధర్మశాసనం । కాంపులు చెఱువువని చెయింవ్చువారు చెరువుల పుట్టికుంచ్చాలు వేయంగలవారు NI Nellore, 7 (శ 1580)

పుట్టికొలుపు: *puṭṭikolupu* ప్రతి పుట్టినేలకు దేవస్థానమునకు సమర్పించవలసిన నియమిత మగు ధాన్యరాశి *The measured heap of grain to be presented to the temple on the produce of putti of land* కాకతియ్య ప్రతాపరుద్రదేవమహారాజులు రాజ్యము చేయుచు మడ్డంగాను అనగరి శ్రీవాకిటి ఎఱ్ఱయవెంకంగారు ఇరువయి రెండూళ్ల దేవస్థానాల వ్రిత్తుల పుట్టిపహిండిని పుట్టికొలుపూను సహితమైన అవనాయాలూను సర్వ్వమాన్యముగాను SII X, 509 (శ 1286)

పుట్టిపహిండి: *puttipahimdi* పుట్టిమాడలు రొక్కరూపముగా చెల్లించవలసిన పన్ను *Tax to be paid in cash on each putti of land* కాకతియ్య ప్రతాపరుద్రదేవమహారాజులు రాజ్యము చేయుచుమడ్డంగాను అనగరి శ్రీవాకిటి ఎఱ్ఱయవెంకంగారు ఇరువయిరెండూళ్ల దేవస్థానాలు వ్రిత్తుల పుట్టిపహిండిని, పుట్టికొలుపూను సహితమైన అవనాయాలూను సర్వ్వమాన్యముగాను ధారవోసి . శాసనగంభము ప్రతిష్టింస్తిమి SII X, 509 (శ 1286)

పుడిగమూలవీసాలు: *pudigamūlavisālu* బుడిగెలపై విధించిన సుంకము బుడిగె మనగా రెండుసిద్దెల ఎద్దు మోచెడు భారము. *A pack or pannier also a leathern oil bottle, two of these form a*

bullock load (B) అనవోతాయరెడ్డింగారి కుమారుండు కొమరగిరి రెడ్డింగారు రాజ్యము సేయుచును చొక్కనసింగనంగారిని సన్నిధై తేను ఆ దేవరకు నానాదేశాలు పెక్కుండ్రును యిచ్చిన పుడిగమూలవిసాలను యీశాసనస్త మైన యంత్రవట్టు ఆచంద్రార్కస్థాయిగా నిచ్చిరి SII X, 565 (శ 1318)

పుట్టిముత్తుమువడ్లపట్టు · *puttimuttumuvadlapattu* ఒకపుట్టి మూడు తూములు విత్తనపువడ్లు చల్లుటకు సరిపడు భూమి *Land required for sowing seeds of paddy of one putti and three tūmūs* శ్రీ విష్ణువర్ద్ధనమహారాజులు శ్రీచోడగంగదేవర ఊకరేమి అయ్యపొలమున తోణ్ణనేల ఒకపుట్టిముత్తుమువడ్లపట్టు వేయుమాంకులతోడం కులోత్తుంగచోడశత్రమునకు నచాంద్రార్కముగా నిచ్చిరి SII IV, 1016 (శ 1009)

పుణికము. *punikamu* యజ్ఞోపవీతము *Sacred thread* (1) ఈం ధుల మూంకి చింగునాయక గోపినాథనాయకునికి గండమాడలు 8 ఈచ్చిరి ఈతవట్టు వతఃఅడికి పొలిసెలకు మూండు పునికలు SII VI, 889 (శ 1281) (2) కళింగపరీతవాత్ర శ్రీపురుషోత్తమ జీయ్యన శ్రీ నరసింహనాథుని ఉపయధూపాలకు చామరపటను పుణికము అందు SII VI, 1064 (శ 1288)

పుణ్యకాలము *punyakālamu* శుభకరమగు సమయము *Auspicious time, holy occasion* శ్రీ రాజాధిరాజరాజపరమేశ్వర శ్రీఅచ్యుత రాయమహారాయలు రాజ్యపరిపాలనం సేయుచున్నప్పటి జయ సంవత్సర వైశాఖ శు ౩ బలరామ మనుశెశి (?)అతఃతదియ మన్వాదిపుణ్యకాలమందు NI Gudur, III (శ 1456)

పుణ్యతీర్థము · *punyatīrthamu* పవిత్రక్షేత్రము *A sacred place* చూ క్రోశము *See Krōśamu*

పుణ్యము . *punyamu* పుణ్యకార్యము *A charitable deed* యీ గ్రామం సుంకం చూవుటోయం మోదలుగాను దేవునికి దారవోసి సమర్పించ్చి యిస్తిమి యీ పుణ్యానకు యెవ్వరు తప్పినడచినాను NI Kanigiri, 5 (శ 1450)

పుణ్యము : *punyamu* సుకృతము *Religious merit* తమతండ్రి కొమర తిమ్మానాయనికి పుణ్యంగాను కులూరిచెఱువు తూప్పున వలుగు కట్టించుమని సభవారు ఆనతిచ్చె గనుక NI Atmakur, 35 (శ. 1584)

పుణ్యము. *punyamu* పుణ్యకార్యము *Act of piety.* మహామండలిపాతశానింగారికి పుణ్యముగాను లాలుఖానునింగారు పొదిలమాకండ సోమయాజులు సదాశివసోమయాజులు ఉప్పమాతులగ్రామం ఏకభోగ సర్వమాన్యఅగ్రహారంగా విచ్చెమ । ఈసేకుఇస్సాపుణ్యం NI. Kanigiri, 22 (శ 1508).

పుణ్యసంగమము: *punyasamgamamu.* పుణ్య+సంగమము పుణ్యము=పవిత్రము సంగమము=రెండుమూడు నదులు కలియు స్థలము *Holy confluence of rivers* ఒడ్డుంగట్టు చెమ్మ నిపాదే గ్రామద్వయం ... క్షీరనది మాశేటి కూడలి పుణ్యసంగమం లోను ధారాదత్తం సేసి సమర్పించ్చిస్తిమి NI Kandukur, 10.

పుణ్యులు *punyulu* పుణ్యపురుషులు *Virtuous or religious persons* యీ ధర్మము ఎరింగిన్ని తిరస్కరించక పాలించ్చిన పుణ్యులపాదపద్మములు తమశిరసున నుండును NI Kandukur, 10.

పుత్తెంచు *puttemcu* సమర్పించు *To present* శ్రీవిక్రమోత్తుంగ రాజేంద్రచక్రవర్త్తి స్వస్తిశ్రీ త్రిపురాంతక శ్రీమన్మహాదేవరకుం బుత్తెంచిన పహిండిచతుర్ముఖకాహళి SII X, 474 (శ 1214)

పుత్రానుపౌత్రికము. *putrānupautrikamu* వంశపరంపర *Successive generations* ఈస్త్రానావతి కూరేశ్వరపండిత్తులు పుత్రుండు సోమనాథండు అతని పుత్రానుపౌత్రికమూ ఎప్పుడు ఆరాధించువాడు SII X, 4 (శ 926)

పునఃప్రతిష్ఠ · *punahpratistha* ఒకసారి ప్రతిష్ఠించిన దేవతావిగ్రహమునకు పూజాదిసంస్కారముల వినాశము సంభవించిన తర్వాత మరల ఆ విగ్రహమునకు పూజ్యత్వము కలిగించు కర్మవిధానము ధరణికోటలోని అమరేశ్వరదేవురకు మూడు ప్రతిష్ఠలు కలిగెను *The consecration of deity for a second or third time etc, after the worship of the same is stopped or abandoned. The God at Dharanikota was consecrated for a third time* (1) శ్రీ మతు వేమనంగారు స్వస్తి సమస్తప్రశస్తి సహితులైన శ్రీమతు అనపోతయరెడ్డింగారికి ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధికిన్ని పుత్రపౌత్రాభివృద్ధికిన్ని అవునట్లుగాను పంచ్చారామంబులకుం బ్రథమారామంబైన అమరారామంబను శ్రీధాన్యవాటిపురంబునకు నధీశ్వరుం డైన అమరేశ్వర శ్రీమన్మహాదేవరను ఆచంద్రార్కముగాను పునఃప్రతిష్ఠ చేసిరి SII VI, 225 (శ 1288) (2) హారిద్ర వంశోద్ధారకు డైన పెద్దప్పంగారున్ను వీరి దేవుల వారు ధరణికోట శ్రీ అమరేశ్వరలింగ్గమును మూడో ప్రతిష్ఠ చేశెనూ, యిందుండు ధాన్యవాటి నమ్మ తేకు ప్రతిష్ట యొనర్చెః పంట్ల రెడ్డింద్రుడు అన్న వేమధరణీశ్వరు చేశె పునఃప్రతిష్ట । శ్రీమాన్ హంద్రికె పెద్దయాఖ్యవిభనో శ్రీ ధాన్యవాటిపురే సంస్థాప్యాం హ్యమరేశ్వరం విజయశే స్రాత్యే గృహే శంభరే SII VI, 227 (శ 1548)

పునగోసిలగోత్రము : *punagōsilagōtramu* ఒకానొక వైశ్య వంశగోత్రము *The lineage of a vaisya family* పెనుంగొండపురవరాధీశ్వరుండును . పునగోసిలగోత్రపవిత్రుండును వైశ్యకులోత్తముండును గంగ్గిశెట్టి SII. IV, 660 (శ 1380).

పునరు : *punaru* పునర్వసు నక్షత్రము *The seventh lunar mansion* విదియ సోమవారమ్బు పునరు పువ్వమ్బు EI. XXVII, 42 (600-700, A D)

పునహా : *punahā* (సం పునర్) మఱల, మఱియొకసారి *Again, anew,* ఆదివెలమవంశోద్భవు లైన వెంకటరెడ్డినాయడు చల్వమ్మ పుత్రు లైన వారి వ్యాపకు డైన చలపతిరావు అనే అతడు యీ ఘనగిరి దుర్గం మీద వుండే వ్యాటరాయస్వామిని దేవస్థానంలో సం॥ రాల కిందట భూస్థాపన శేశి వుండగా పునహా జీ ర్ధానం శేశి దేవుణి ప్రతిష్ఠ సంప్రోక్షణ చినాడు SII VII, 538. (శ. 1778)

పురక *puraka* చిన్న పట్టణము 'క' హ్రస్వార్థము *A small town, 'ka' a taddhita affix added to the word 'pura' in the sense of diminution* సరాజా ప్రవర్ధమాన రాజ్య విజయ శ్రీవర్షేష్టమే పిప్పపురకా దానగ్రహణాన స్తద్యేర్మణః కలూరపురవాస్తిశేన శ్యేష్ఠమా సస్యామావస్యా సూర్యగ్రహణే (రెండవ పులకేశి మారుటూరు శాసనము) APGAS 6 (616 *A D*)

పురము *puramu* పురము గ్రామనామాంత్యపదము *A town The suffix to the village names* అచలపురము కిరనపురము SII X, 2

పురము . *puramu* మూఁడను సంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for number three* గుణపుర గగనేందు సంఖ్యాక శకవర్ష ఖరాభిధానే SII X, 66 (శ 1088)

పురవరి *puravari* పన్నులు వసూలుచేయు అధికారి ఈపదము తమిళ శాసనములలో పెక్కింటియం దుదాహృతము *Revenue officers South Indian Inscriptions* Vol III part III, 301 (1) శ్రీకూర్మనాథదేవరకు బురవరి మంచ్చెన పెగ్గడ దీపదం డుతోగూడం బెట్టిన అఖణ్డదీప మొక్కంటికి SII V, 1314 (శ 1127) (2) రాజనారాయణ గంగ్గకులతిలక వైశ్యమారాయని కొడుకు శ్రీకరణ రాచవడిహస్తు పురవరి సూరపోతూ SII V, 1342 (8) మాత్తాణ్డనాయకుని కొడుకు పురవరి కామదేవపెగ్గడ యైన గంగ్గ మాత్తాణ్డ బ్రహ్మమారాయణ్డు SII V, 1040

పురాణపాఠకుడు *purānapāthakudu* పురాణమును జెప్పువాడు పౌరాణికుడు *Person who recites puāna* కపిగోత్రే సూర్యదేవ భట్టోపద్యాయా పురాణపాఠకాః SII V, 1233

పురాణము *purānamu* సర్గప్రతిసర్గాది పంచలక్షణములతో గూడిన బ్రాహ్మాది అష్టాదశ పురాణములు రామాయణ, భారత భాగవతములు *Eighteen legendary sacred books, Ramayana, Mahabharata and Bhagavata* ఇ భోగవేళను పురాణం చదువను బండారను పద్మ విధి మా ౧౦ పెటి రెండుకుంచ SII. VI, 729.

పురాతనులు : *purātanulu* పూర్వీకులు, గ్రామపెద్దలు *The elderly inhabitants* శ్రీ మత్పెనుంజాక పురాతనులను దేవరభక్తుల అనతి వడసి వరువుంబనులు సేసి SII X, 549. (శ 1210)

పురుడించు . *purudimcu* పోలు, ఎనయు *To resemble, to emulate*

సీ॥ "సోముల దేవిగుడారామ జగదేక
సున్దరి మత్తేభ మందగమన
దొల్లి భీమేశ్వర వల్లభునకు సిత
మణిబద్ధ మిచ్చె సన్మణియుతముగ
నురువిచ్చె గంగనాం బరువడి విని వారిం
బురుడించునట్ల సరసిజాస్య॥

SII. IV, 1007 (శ 987)

పురుషచ్ఛాయ . *purusacchāya* మనుష్యుని నీడ పొడవు *The length of the shadow of man* సీమాలింగాని చాత్ర ప్రదక్షిణక్రమేణ బోద్ధవ్యాని। పూర్వేణ వల్మీకా దారభ్య పురుషచ్ఛాయార్ధునవృతః స్తతో వల్మీక స్తతో వల్మీక సహితకరంజి వృతః॥ EI XIV, 27

పురుషమేధము . *purusamēdhamu* పురుషుడు యజ్ఞపశువుగా విశసింపబడు యజ్ఞభేదము *A ritual wherein human being is offered as a sacrificial victim* విక్రమేంద్రవర్మ చిక్కుళ్ల శాసనములోని ప్రశస్తి—శ్రీ పర్వతస్వామి పాదానుధ్యాతో విష్ణుకుణ్డీనా మ్మనేకదశాశ్వమేధావభృతావధౌత జగత్కల్మషస్య క్రతుసహస్రయాజినః సర్వమేధావాప్త సర్వభూతస్వరాజ్యస్య బహుసువర్ణ పౌణ్డరీక పురుషమేధ వాజపేయ యూధ్యషోడశి రాజసూయ ప్రధిరాజ్యప్రజాపత్యా దనేక యాజినః మాధవవర్మణః EI IV, 193 (556–570 *A D*)

పురుషసూక్తనిబంధము. *purusasūktanibamdhamu* ఋగ్వేదమున పదియవమండలమునందలి తొంబదియవ సూక్తము దేవుని యెదుట పఠించుటకు చేయబడిన నిబంధము *An assignment for reciting the Purushasukta – the 90th hymn of the tenth mandala of the Rigveda before the deity* (1) శ్రీనరసింహనాథుని అభిషేకావసరమందు పురుషసూక్తము చదువ కేశవభాగవతునికి పెటిన నిబంధం "పఠితుం పౌరుషం సూక్తం మదాదేక నిబంధకం" SII VI, 962 (శ 1272) (2) శ్రీ నృసింహభారతి శ్రీపాదాలు సర్వదేవచింగు పాండ్యవల్లను మాడలు ౧౨ కు పురుషసూక్తనిబందనకు దివ్యనిబందన మున్ను క్రయముగొని ఇచ్చిరి SII VI, 858 (శ 1284)

పురుషాకారము. *purusākāramu* కర్తృత్వము *Agency, instrumentality,* సిద్దయదేవచోడమహారాజులు శ్రీమతు వేదమార్గప్రతిష్టాచార్య లైన మాగణము పహిండిముక్కుల వీరతిరువెంగళ కొమారుని పురుషాకారానర్దవలకుంటలు మాగణనారాయణపెరుమాళకు శ్రీగంధము పడికిని ఆచంద్రార్కముగా నిస్తిమి NI Kandukur, 64 (శ 1189)

పురుషుడు *purusudu* మగవాడు భర్త *Husband* నీలీశ్వరదేవరకు నాయకుజాలి కూంతుఱు ఎఱమయ యీమ పురుషుండు బమ్మనపెగ్గడయు అకణ్డవత్తిదీప మొక్కణ్టికి పెట్టిన మాడ ౫ SII. X, 684. (శ 1085)

పురోహితుడు *purōhitudu* శుభాశుభ వైదిక కర్మలను జేయించుచు మేలుకీడులను దెలుపుచుండెడి బ్రాహ్మణుఁడు *A brahmin family priest* శ్రీ కొమార హంబీరదేవుమహాపాత్రులు బెజవాడరాజనారాయణదేవర నగరుకొలిచిన నానాశావకులకున్ను వెనకెపాడు అష్టభోగతేజస్వామ్యముగాను జీతవర్తనలకు యిచ్చిన ధర్మశాసనము పురోహితులకు ఖ ౧ SII X, 740

పురోహితుడు· *purōhitudu* రాజపురోహితుడు రాజకీయోద్యోగులలో నొకడు *The royal priest, one of the officers of the court* సమస్తభువనాశ్రయ శ్రీవిజయాదిత్య మహారాజాధిరాజపరమేశ్వర పరమభట్టారకః వెలనాణ్టి విషయనివాసినో రాష్ట్రకూటప్రముఖాన్ కుటుంబిన్సమస్త సామంతాంతఃపురమహామాత్ర పురోహితామాత్య శ్రేష్ఠి సేనాపతి శ్రీకరణ ధర్మాధ్యక్ష ద్వాదశస్థానాదివతోస్సమాహూయ . .. EI. XXIV, 38

పుఱి. *puṟi* కొలపాత్రము నేపుఱి=నేయి కొలచెడు పాత్రము (సూని) *A vessel to measure liquid oil or ghee* చెల్వయ యూకోమట్ల వసమునా యాచంద్రార్కముగా యాకాసక్షేత్ర వలుని వేద్యము సరింప్వం గలవరు దివసపడి దగుంట్రవల కుంచాలు ౩ పప్పు మ ౧ నేపుఱి SII IV, 1014 (శ. 960)

పులి. *puli* (క హులి) ఉలి *Chisel* సాళువతిమ్మరుసయ్యవారి రాజ్యభారధురంధరులైన రెంట్టూరిచిట్టమరుసుంగారు కాకాండిని వీరేశ్వరునకు పులులు గూంటాలు చీఱిచి కంమలు పుటాభక్తుండు యల్లాభక్తునింగారికి పూరితూపుణన క్షేత్రం ఖ ౦॥ SII IV, 702 (శ 1440)

పులిచెలికె *pulicelike* (పులి=*fresh*) కొత్తగా సాగుచేయక విడిచిన భూమి *A field lately left fallow* శ్రీమన్ మహామండలేశ్వర శిద్ధరాజు తిమరాజయ్యదేవమహారాజులుంగారు వాదింట్లవద్దను వచ్చి బుపుర అంగడి ప్రజలకు యిచ్చిన పులిచెలికెకాంపుకు రెండు పాళ్లున్ను నగరికిపాలున్ను యెడ్లచెలికెకాంపుకు రెండు పాళ్లున్ను నగరికి పాలున్ను యెడ్లచెలికె కాంపుకు రెండు పాళ్ళున్ను నగరికి పాలున్ను SII IV, 810 (శ 1481)

పులుకంటిగోత్రము *pulukaṃṭigōtramu* ఒకానొక బ్రాహ్మణేతర కులగోత్రము *The lineage of a fourth caste family* శ్రీమాన్ శ్రీపులుకంట్టిగోత్రతిలకః పాలూరి వంశోద్భవః పుత్రో వీరమనాయకస్య సుజనః పోతాంబికా గర్భజః స యజ్ఞప్రభుః॥ SII V, 37 (శ 1416)

పులుమామిడికాయపేఱు *pulumāmidikāyapēṟu* బంగారు మామిడి పిందెల హారము *A necklace made of small raw mangoes made of gold* రాంభట్టుమహాపాత్ర భార్య తల్లుమహాపాత్రాణి దీపప్రతిమ స్థాపించను మెడనూలు వెండిచిప్ప పులుమామిడికాయపేఱున్ను పెట్టెను SII V, 1238 (శ 1425)

పులొంబు: *pulombu* పొలము, భూమి *Field, land* విరిపఱితి పులొమ్బున రెణ్డుతోటలు EI. XXVII, 42 G.

పుల్లరి *pullari* తృణభాగధేయము పసులు పచ్చిక మేయుటకై యిచ్చెడు పన్ను *A grazing tax* (1) నఖండదీపమునకు భక్తిదరర(౦) గార వీందుతారకముగ నిచ్చి పుల్లరియును విడిచె భూనుతుండు SII. V, 952 (2) వీరి మిక్కిలి గొఱెలు ఎన్నగల్లను అరి అప్పనము పుల్లరి మన్నన SII X, 427 (శ 1192)

పుల్లరిమాన్యము. *pullarimānyamu* పన్ను లేకుండ పశువులు కసవు మేయుటకై యిచ్చిన బీడు *Land granted exempting grazing tax* కాకతిప్రతాపరుద్రుడు — (1) తోంటలు ౨ దేవరపసులకు పుల్లరి మాన్యమున్ను సుంకం సర్వమాన్యంగానున్న NI Darsi, 35. (శ 1232) శ్రీ వీరప్రతాపవెంకటపతిరాయలు — (2) గణపరపుర శ్రీమాన్ నాగినేనిగారు వెట్ని పుల్లరిమాన్యం ధర్మశాసనం NI Podili, 25 (శ 1468)

పుల్లవట్టము: *pullavaṭṭamu* పూవులమొక్కల తోట *A garden of flowering trees* స్వస్తిశ్రీపోముఃఖరామ పుణ్యకుమార ప్రిథివీవల్లభ చోటమహారాజులకు ప్రవర్ధమాన విజయరాజ్యసంవత్సరంబుళ్ ఏనగువాణ్డు వసన్తిపోఱి చోఱమహాదేవులు తారుమున్ఠి వసన్తీశ్వరంబున పుల్లవట్టంబు వారికి విరివఱితపులంబున రెణ్డుతోంటలు సహితంబున రాచమానంబున మున్నూఱి నేల మాఱ్పడుగు రట్టగుడ్లు ఆణతిగాను వసన్తీశ్వరంబున కిచ్చినది SII X, 599

పుల్లాయములవారు *pullāyamulavāru* పుల్లవట్టమువారు దేవుని పూజార్థము పుష్పములు దెచ్చిపెట్టు పరిజనులు *Temple servants employed in fetching flowers for the worship of the deity* కాకతిగణపతిదేవుడు దెవునిసానివారికి మద్దెలకానికి అమజకానికి పుల్లాయములవారికి క్షేత్రము గు ౨౦౦౦॥ NI Ongole, 88 (శ 1161)

పుళుకాపు *pulukāpu* (త పుళుగుక్కాప్పు) దేవుని విగ్రహమునకు పునుగుపూయు కైంకర్యము *Friday abhishekam or civet oil oblation to the deity* శ్రీ వీరకృష్ణదేవరాయమహారాయలు తిరుమలమీదికి విచ్చేసి తిరువేంగళనాథునిదర్శించి దేవునికి యెనిమిది దినాల వరిశ పుళుకాపుకు తిరుపతిగొడగనాటి సుంకం గ ౧౦౦౦ ఇంత వట్టున్ను సమర్పించ్చి యీసేవ అచంద్రార్కస్థాయిగాను నడవవలెనని యిచ్చిన ధర్మశాసనం T T D E S III, 80 (శ 1438)

పుళోలు *pulōlu* (క పొళల్) ప్రోలు పట్టణము గ్రామనామాంత్యమున ప్రయుక్తము *A town, a suffux to the place or village name* తక్కఃపుళోల పారదాయకెశెవురు (తక్కవోలు) EI XXVII, 42 F (600 700 *A D*)

పుష్కరము *puṣkaramu* ఆకాశము సున్నసంఖ్య కుదాహరణము, *A symbolic expression for zero number* చిత్ర పుంఖ రస పుష్కరరాజైస్సమ్మితే శకసమే SII X, 112 (శ 1065)

పుష్పం. *puṣpaṃ* పువ్వు *Flower* రెంటూరి చిట్టమరుసుంగారు కాకాండిని అంగడివీరేశ్వరునింన్ని ప్రతిష్టలు చేసి దేవునికి పుష్పం పత్రి దెచ్చి జంగంమల్లయ్యకు క్షేత్ర దంతెలమిట్ట పొలాన SII IV, 702 (శ 1440)

పుష్పమహాళి *puṣpamahāli* ఆభరణవిశేషము *A kind of ornament* అనియంకభీమదేవరావతు శ్రీమద్దాక్షారామమున శ్రీభీమేశ్వరమహాదేవరకు తిగ్గియెత్తు గద్యలు ౮౪౦। యింట్ల పుష్పమహాళి సేయించ్చి పెట్టితిమి SII. IV, 1329

పుష్పవాటిక *puṣpavāṭika* పుష్పవృక్షముల తోట *A garden of flower plants* శ్రీపాకవాసుల పురాణనాయకుని తోంట పట్టుగొని ప్రతిదివసమును ఇందుల పుష్పాలు తెచ్చి సమర్పించ్చుటకు ఈపురాణనాయకునికి తమసాలాపునమ జలక్షేత్రము పుట్టండు ధారాపూర్వకము సేసి ఇ పుష్పవాటిక అచంద్రార్కస్థాయిగాను సెల్లంగలదు SII VI, 943 (శ 1214)

పుష్పవాటీనిబంధము *puṣpavāṭīnibaṃdhamu* దేవాలయమున కిచ్చిన పూవుతోటనిబంధము *Endowment for the flower garden of the temple* కాశికగోత్రజుండైన భవపతిరక్కురుకొడుకు లక్కణనాయకుండు శ్రీ పాకపురాయి నాయకుని చేత రెండు మాడ

లున్ను ధరణానకు పూవుతోంట నిబంద్ధము క్రయముగొని శ్రీకండారాన కున్ను తెలికట్టు అచ్ఛిత్రమకు ఇష్టార్థసిద్ధిగాను ఈపుష్పతోంట ఫలవస్తుంగా జేసి ఇందుల పుష్పవనమాలలు ప్రతిదినమున్ను తెచ్చి శ్రీనరసింహనాథు నికి చాతించ్చుటకు ఈనిబంద్ధము ఈపూరా ఇనాయకునికి ధారవోసి ఇచ్చిరి। SII VI, 897 (1220)

పుష్పాంజలి *puspāmjalı* పుష్పములతో గూడిన దోసిలి ఇది దేవుని సమర్పణము నిమిత్తము *An anjalı of flowers for presentation of the deity* శ్రీ పొరనూరి భావనారాయణదేవరకు శాస్త్రర్థముగాను సార్వకాలమున్ను పుష్పాంజలి అవధరించియట్టుగాను కూనవులి అన పోతా నాయనింగారు శ్రీ బ్రిందావనముతోట వల్లవిజాలు సహితము సమర్పించాస్తిమి॥ SII VI, 118 (శ 1388)

పుష్పాలతోట . *puspālatōta* పూవుతోట *A flower garden* అమరేశ్వర శ్రీమన్మహాదేవరకుం బుష్పాలతోంట కాటమరెడ్డి వేమిరెడ్డింగారికిం బుణ్యముగాను ఐతనము పెద్ది పెట్టించ్చెను। SII VI, 226 (శ 1308)

పుష్పాలవారు · *puspālavāru* దేవునిపూజార్థము పుష్పములను దెచ్చి పెట్టువారు *Persons who supply flowers for the daily worship or decoration of the deity* జీతవర్తన పుష్పాలవారు జన౨కి న ౧౦ SII X, 740

పుష్యమి *pusyamı* పుష్యమీనక్షత్రము *The eighth lunar mansion* బిదియ సోమవారమ్ము పునరు పుష్యమ్ము EI XXVII, 42 E (600-700 A D)

పుష్యము *pusyamu* పుష్యమినక్షత్రము *The eighth lunar mansion* స్వస్తి శ్రీ శకవర్షంబులు అగు నేంటి చైత్ర శుద్ధ దశమియు బ్రిహస్పతివారముం బుష్యమినందు NI Kavalı, 31 (శ 1189)

పూ

పూంట . *pūmṭa* పూచి, బాధ్యత *Security responsibility* (1) అఖండదీపమునకుం బెట్టినగొఱియలు వీనిం తేకొని బామెనబోయుని కొడుకు సూయ్యబోయుని పూంటను EI VI, 26 (శ 1093) (2) శ్రీరామేశ్వర మహాదేవరకుం బెట్టిన అఖండదీపములు మూండును పెంద్దులమాచెకు ఈదకొండెకు మేడబోఇని బ్రమ్మెకు పూంట్టవడి వేల్పూరివడుగులున్ను సానిమున్నూర్వరను అందులగొల్లనుంతయును శ్రీ మన్మహామండలేశ్వర కోటకేతరాజునకు ధర్మార్థముగాను నడపింప్పంగలవారము SII X, 208 (శ 1122)

పూంత్తకలేంత్తలు : *pūmttakalēmttalu* ఒకవిధమైనవస్తువు *A kind of ornament* వీరనరసిహ్యదేవనిదేవు లైన గంగామహాదేవులు శ్రీకాకొలని శ్రీవల్లభరాయనికి సమర్పించిన సువస్తువులు పూంత్తకలేంత్తలు ౬ . SII IV, 975 (శ 1275)

పూఉలమండపము *pūulamamdapamu* పూవులమండపము పూవులతో నలంకరింపఁబడిన మండపము *A mandapa decorated with flowers* పూఉలమండపము గరకశిలొలుపు SII VI, 1008 (శ 1311)

పూజపునస్కారములు · *pūjapunaskāramulu* దేవుని అర్చనాదివిషయములు *Service and worship etc , to the deity* కొట్యదొన శ్రీశంకర మహాదేవరకు నాచంద్రార్కమును దేవభోగముగా నిచ్చితిమి న దేవరకుం బూజపునస్కారములకు హవిబలియర్చనలకు నైవేద్యాలకు నఖండ దీపమునకు సానులకు మానులకు నావజకానికి మద్దలియకాఅవుంగా సర్వబాధాపరిహారముగా నిచ్చితిమి SII VI, 624 (శ 1064)

పూజారి *pūjārı* అర్చకుడు గుడిపూజచేయువాడు *Temple priest* ఈదేవరభోగార్థముగాను జోడెరాజునొంచినపాట నిచ్చిన ఖ ౧౩౦ వీనిలో నివేద్యమునకు ఖ ౧౩ పూజారుల ఖ ౩ మూలస్థానదేవరనివేద్యము ఖ ౬ ఈదేవరపూజారి ఖ ౩ SII IV, 663

పూజారివడువులు. *pujārıvaduvulu* బ్రహ్మచారులగు పూజారులు *The bachelor temple priests* శ్రీమదనంతవర్మదేవరవిజయరాజ్య సంవత్సరంబులు శ్రీకామార్ణవదేవర భుజవర్ధనగా అరునగొందుల రావుతసమస్తాయములు చోటి గంగ్గమాధవదేవర హవిబలిఅర్చనలకు నిగుడుంగోలి బేడిసానులకు వాద్యకాఱకు పూజారివడువులు బెరసిన వ్రకిత జీత బుత్యలకు రాచధమ్మవుగా ధారాపూర్వకము చేసి ఇచ్చిరి SII X, 707 (శ 1075)

పూజారివృత్తి: *pujārıvrttı* గుడిపూజ చేయుట కిచ్చిన వృత్తి *Endowment for doing the duty of temple worship* పూజారి వ్రిత్తి పంద్రెండుబారల కొలను పద్మజియ్య దేవజియ్యలకు కు ౨౫౦ NI Ongole, 28 (శ 1175)

పూజాహరి *pūjāharı* పూజారి *The temple priest* షోడశోపచారాలకున్ను అంగరంగభోగాలకున్ను పూజాహరి పెదలింగయ్యను అదిష్టాతంగా జేసి SII X, 737 (శ 1448)

పూణ్టవెట్టు . *pūntaveṭṭu* పూచి వహింప జేయు *To stand security* వెయిన్నినూరుటంకాలకు నిన్నుం బూణ్టవెట్టి SII. IV, 784

పూణ్డి *pūndı* పూండు, పూడు పల్లె *A suffix to place names* (1) ఇయ్యూరియం బిల్లెను పెద్దపూణ్డియు నెరవులయుం బోలగరుమన ముయ్యలికుట్రుసిమా। EI IV, 43 (శ 976) (2) వ ఖవద్విషయే ద్వాదశపూణ్డిసహిత మాలవెల్లినామ గ్రామః పొన్నపట్టనామ గ్రామశ్చ ఉత్తరవరున విషయే అలమినామగ్రామశ్చేతి గ్రామత్రయ మేకీకృత్య EI V, 10

పూతిమాషగోత్రము . *pūtimāsagōtramu* పూతిమాషఋషిసంతతి బ్రాహ్మణకుల గోత్రము *The lineage of the sage Pulımasa A brahmın family* పూతిమాషగోత్రే శాసనాధికారీ కామదేవసేనాధీశ్వరః। SII V, 1233

పూనికి *pūniki.* ప్రతిజ్ఞ *A vow* శ్రీవరాంతక దేవరకు శిరగొట్టమున పూరయ పూనిన పూనిక యేము శ్రీవరాంతక దేవనింగాక జీరిం గొలి చితిమేని మాయాణ్ణి వానికిచ్చినవారము SII IV, 1270-74

పూర్వనాయంకరము *pūrvanāyaṃkaramu* మొదట సంక్రమించిన నాయంకరము *A fief held previously* కొండవీటి రాజ్యములోను తమ పూర్వనాయంకర మై పుల్లనంగంటిసీమలోను కొమ్మవరానను SII IV, 789 (శ 1440)

పూర్వభద్ర: *pūrvabhadra* పూర్వభద్రనక్షత్రము *The twenty fifth lunar mansion* సౌమ్యసంవత్సర భాద్రపద శు ౧౫ పూర్వ భద్ర గురువారమున సోమగ్రహణపుణ్యకాలమునందు కాట్రవాపి అంగారేని తిరువెంగడ భట్టు నిచ్చిన యి కాట్రవాపి అగ్రహారము NI Kavali, 35. (శ 1281)

పూర్వవృత్తి. *pūrvavrtti* పూర్వము సంక్రమించిన వృత్తి *Earlier holding* స్వస్తి శ్రీ చాళుక్యవంశోద్భవ శ్రీవిక్రమాదిత్య మహ(హా)రాజుల రాజ్య(జ్య)మ్ము(మ్బు)నన్దన పూర్వవృత్తికి వక్రింబు వచ్చిన కాడువట్టిరత్తి (Para 2 of ER 1933-34) NI Darsi, 2 (పడవళశాబ్దము)

పూర్వశాసనుడు *pūrvaśasānudu* ముందటి అధికారి *The previous master or owner*

క। విద్వత్సభం జెప్పంద గును
సద్విజు రాయూరి పూర్వశాసను శ్రీభా
రద్వాజగోత్రు శివుచర
ణద్వయపూజితుని వప్పనం బ్రథితయశున్।
SII VI, 215 (శ 1122)

పూర్వాదుత్తము : *pūrvāduttamu* పూర్వదత్తము *Gift which was already given* శ్రీమతు పిన్నసోమరాజుల అల్లుండు రుద్రయకు కొండ నాతవాడిలోని పూర్వాదుత్త మైన మోగల్లు SII VI, 237 (శ 1195)

పూల్లవట్టమ్బు. *pūllavaṭṭambu* పూలతోట *Flower garden* వసన్తి పోటిచోళమహాదేవకు తారుమున్ది వసన్తీశ్వరమ్బున పూల్లవట్టమ్బున వారికి రెణ్డుతోటలు EI XXVII 42 G (600 700 A D)

పూవుతోంటనిబంధము *pūvutōṃṭanibaṃdhamu* పుష్పవాటి నిబంధము *An endowment for the flower garden* కౌశికగోత్రజుం డైన లక్కణనాయకుండు శ్రీపాక పురాయినాయకునిచేత రెండు మాడలున్ను ధరణానకు పూవుతోంట నిబంధము క్రయముగాని శ్రీభండారానకున్ను తెలికట్టు అచ్చి ఈ పుష్పతోంట ఫలవత్తుగాం జేసి ఇందుల పుష్పవనమాలలు ప్రతిదినమున్ను తెచ్చి శ్రీనరసింహనాథునికి చాతింపు టకు ఈనిబంధము— " విరచిత విలసత్పుష్పమాలాప్పణాయ క్రిశ్యా చంద్రార్కకాలకారం వ్యరచయతముదా పుష్పవాటినిబంధం SII. VI, 987 (శ 1220)

పృ

పృథివీసెట్టి : *prdhivīsetti* వణిజనాయకుడు నకరనాయకుడు ఒకా నొక బిరుదు *A title The head of a merchant guild* శ్రీ మత్సుతియమాకొన్కఃనుగండ పంచములగోత్ర పెద్దినాయక మ్మారమాం బ్రికాపుత్ర దేవాంబికామనఃకమలమిత్ర బలెంజధర్మ్మ ప్రతిపాలకుండై పృథివీసెట్టిం గారైన అంకతెలుంగరిసెట్టింగారు SII IV, 1375 (శ 1366)

పె

పెంక్కుటియిల్లు *pemkkutiyillu* ధర్మసత్రనిర్వహణము కొఱకు పెంకుతో వైచిన పైకప్పు గల ఇల్లు *Tiled house constructed to run the free choultry* కలిగిరి సుందరయ్య కొనిదినములు సదరు ప్రకారం ధర్మము నడిపిస్తు వచ్చి దుర్ముఖి సంవత్సర మాఖ శుద్ధ ౫ లు ధర్మసత్రం పెంక్కుటియిల్లు కటించి NI Gudur, 83 (శ 1718)

పెంజెఱువు. *pemjeṟuvu* పెను+చెఱువు పెద్దచెఱువు *Big tank* దక్షిణతః పెంజెఱువు కట్ట డిగ్గు(నా)బ్రోవ। EI VI, 36

పెంటపొలము *pemtapolamu* పశువులు మేయు గడ్డిపొలము *Field set apart for the garzing of the cattle,* అఖండవర్తిదీపము నకు సానులకు మానులకు నిచ్చినకాఱకుంగా మొట్టివెనక పాటివలయు చుట్టును రాజాలపెంట్టపొలము లోనుగా నాచంద్రార్కస్థాయిగా నిచ్చితిమి SII X, 192 (శ 1096)

పెంటికులగోత్రము *pemtikulagōtramu* ఒకానొక వైశ్యకుల గోత్రము *The lineage of a person belonging to a third caste* పెనుగొండ శాసనమందు పెంటికులగోత్రుండు గొంటూరి పరువల మల్లి సెట్టి SII X, 293 (శ 1168)

పెంటియ. *pemtiya* చిన్నవరిమడి *A piece of paddy field* ఆముపడి సాతుపడ్డకు మసికట్టు తొడువు ప్రోలె ఇచ్చిన పెంటియ దీపానకు నామనప్పనమాడ పల్లిరము NI Kanigiri, 24. (శ 1190)

పెండలము *pemdalamu* (సం పిండాలుః) ఒకజాతికూరదుంప *The yam (B)* ఉభయనానాదేశి నిచ్చిన ఆయాలు కంద అందు పెండలమునందు మాడను రెండు వీసాలు SII VII, 734 (A D 1218)

పెండ్లిఆయము. *pemdliāyamu* పెండ్లిపన్ను *Marriage tax* గణపమదేవులు ఈ యూరి పెండ్లిఆయము తులకు ఇచ్చినను ఆవల్లవారు ఆయామము రూకలు శ్రీగోపీనాథునికిని ఇచ్చిరి SII IV, 939 (శ 1184)

పెండ్లితెఱ: *pemdliteṟa* పెండ్లిపన్ను, *Marriage tax.* జోన్నలప్పన కొడుకు గుండిరాజు పహిండిపాటి శ్రీచెన్నకేశవదేవరం బ్రతిష్ఠచేసి దేవరకు స్వస్త్యస్తు। పహిండిపాటి సుంకము పెండ్లితెఱయును రాజేంద్ర చోడమహారాజుల స్వధర్మ్మపుగా నిచ్చితిమి (Imperial Cholas, A private grant) SII X, 135 (శ 1077)

పెండ్లిమహోత్సవము *pemdlimahōtsavamu* దేవుని కళ్యాణోత్సవము *The marriage festival of the deity* శ్రీమహేశ్వరదేవర పెండ్లిమేడ ౧ ఆతోంట ముందరనుంన గాడి ౧ పెండ్లిమహోత్సవానకు మహేశ్వరదేవర ఎక్కి విచ్చేయను చేయించిన రథము ౧ HAS 19-58 (శ 1202)

పెండ్లిమేడ *pemdlimēda* కళ్యాణమండపము *The porch of the temple where in the marriage festival of the deity is celebrated* (చూ పెండ్లిమహోత్సవము)

పెండ్లిరూక *pemdlirūka* పెండ్లిపన్ను *Marriage tax* (1) ఆ మల్లెబోయుని పెద్దకొడుక్కు పారిసెనబోయుండు గుటివాడ కుందేశ్వర శ్రీమహాదేవరకు నిచ్చిన అంగడిసుంకము ఏమిసరకమ్మినాను మాడ వీసాము లెక్కను వెలివ్యెవహారులు పెట్టువారు । కోమటి పెండ్లి కూంతువారు రూక అచ్చువారు SII V, 212 (2) శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాపదేవరాయమహారాయలకుం బుణ్యముగాను దళవాయి దేవరాయజయవడయుణ వరస్యానతిం సేసిన దమ్మర్మము సింగరాయకొండ శ్రీ నరసహ్మదేవుని వసంతపున్నమ తిరునాళ్ళ మహోత్సవం అఖలదేశాల పదిసెన్మిదిమంది శ్రీ వర్ణాశ్రములున్ను యెంబైఆరు దేశాల శాలుమూల వమస్త భక్తులున్ను వేంచేసి కొలువంగాను తిరుపతి మార్గాహాను అందింకొని నరకులకు పాల్గుణ శు ౧౦ మొదలు ఆ బ ౧ తుద గాను ది ౭ లోనున్ను పెండ్లికిమారలూన్ను నుచితముగాను మాని. సర్వమాన్యం సేసిరిగాన NI Ongole, 132 (శ 1865)

పెండ్లివ్రయము. *pemdlivrayamu* దేవుని కళ్యాణమున కగు వ్రయము *The expences on account of the marriage expences of the deity* శ్రీమహేశ్వరదేవరకు పెండ్లివ్రయానకుంను నిత్యపడి HAS 19-58 (శ 1202)

పెండ్లిశుంఖము *pemdliśumkhhamu* పెండ్లిపన్ను *Marriage tax* (1) శ్రీవీరప్రతాప శ్రీవీరనరశింహ్వరాయమహారాయలు విజయనగరమందు పృథివీరాజ్యం సేస్తుంన్నుండంగాను తత్పాదపద్మారాధకుం డైన శ్రీమన్మహాప్రధాన సాళువతిమ్మయ్యంగారు । పెండిసుంఖాలకుంగా వేఇంచిన ధంమ్మశాసనం॥ శ్రీవీరనరశింహ్వరాయమహారాయలు పాలించి మాకు నాయంక్రమై చెల్లేటి గుత్తిరాజ్యంలోనుంన్ను అందుకు చెల్లే పెన్నభడిశిమలోనుంన్ను పూవర్ణను పెండ్లిండ్లకును పెండ్లిసుంఖాలు గొనంగాను ఆవీరనరసింహ్వరాయమహారాయలకు బుణ్యంగాను పెండ్లిసుంఖాలు శివరాత్రి పుణ్యకాలమందు సర్వమాన్యంగాను విడిస్తిమి SII IV, 803 (2) శ్రీవీరముకుంద్దగజపతిమహాదేవులుంగారు గౌడ సాధించ్చి రాజమహేంద్రావరపు దండపాట ౨౦ స్థలాలు బలింజపెక్కంద్ర మొదలైన నానాపాటకాల ప్రజలకున్ను పెండ్లిశుంఖాలు పానుసుంఖాలున్ను శ్రీపురుషోత్తమ మండ్డుల శ్రీ జగన్నాథుని సన్నిధిని మానితిమి SII X, 739 (శ 1488) (3) (పాకనల క్రిష్ణప్పనాయని వారి మాన్యలను దాను పాలించ్చి) కాగొల్లుగ్రామానకు ప్రజలకు అండ పడుచుల పెండ్లిసుంఖం మానివారు NI Nellore, 5 (శ 1576)

పెందెరువు. *pemderuvu* పెను+తెరువు పెద్దత్రోవ విశాలమగు మార్గము *The great way or path, a highway* విజయాదిత్య పెందెరువునకుం దూవ్పున ఉప్పుచేటికఱుకిం బోయిన జేవును తతిణతః దీనికె నైఋతిముచ్చింతటతోడి బయలును దీనికే నిఋతిం చించనికతోడి తాడును దీనికి నైఋతిం దీవనుట్టుదాడును దీని నైరతిని కుమడు తోడి వాడును దీని పడుమట నుప్పుచేలును పొన్నవాడకుం బోయిన వీర చోడచతుర్వేదిమంగలమున పెందెనువున చెవుటి మట్టయు దీనిక పడమటం వోం తెపినాట్టికింబోయిన పెంద్దెరువున తూవ్పున పుట్టయు EI V 10 (శ 1024)

పెగ్గడసాని *peggadasāni* పెగ్గడభార్య *The wife of minister* భారద్వాజగోత్రమున ఒడ్డివాదిమంత్రి ప్రోలెపెగ్గడ భార్య్య మండ్డమ పెగ్గడసాని సంస్కృతభాగము — భారద్వాజసగోత్ర మంత్రితిలక ప్రోలార్యనారీనతి। SII VI, 995 (శ 1209)

పెడలు *pedalu* పెరళ్ళు పెళ్లు గృహపృష్ఠభూమి *The back yard of a house* (1) మొట్టవత్తిర యుత్తరపు వాడను రావితూప్పున, ఇలుపట్లును పెడలూను ఆసంద్రాక్కస్థాగాం బెట్టితిమి SII V,127 (శ 1222) (1) శ్రీ విష్ణువర్ద్ధన మహారాజు లైన నిడుదప్రోలిమహాచక్రవత్తి కూంతురు పినఒడయమహాదేవి అమ్మంగారు తమతల్లిదండ్రులకు ధమ్మ్మవుగాను యుత్తరాయణసంక్రాంతినిత్యమున తీరరామేశ్వర శ్రీమహాదేవరకుం బెట్టిన అఖండదీపము ఖ ౬ ౧ అంద గోష్టకము పడుమటను పెడలు న ౨ SII V, 124. (శ 1228)

పెణ్డంబు *pendlambu* భార్య *Wife* శ్రీమత్ చోళమహారాజు రేనాణ్డుఏలువేలు నేటింగా తుటుమ్మునూడ్ల బాదెయ్య రట్టొడ్లు గుడ్లు ఎత్తిజ్ఞొరి వారి పెణ్డంబు మారకణరు వారి కొడుకు చాముణ్డెయ సత్యాళిమాని పెట్టిత్చ్రి సానసబిదిగల్లు SII X, 598 (600 700 *A D*)

పెదకోట *pedakōṭa* పెద్దకోట *Big fort* సవరము చిన్నప్పనాయనింగారు పెనుగొండపట్టణం కట్టుక యేలుచున్న తిరుమలదేవమహారాయల ప్రతాపాన పెనుగొండ్డపెదకోటకు ప్రతి పిల్లకోట (ప్రెతి)వాకిళు బురుజులు అగడత మొదలగునవి కట్టించి పెదకోట అగడిన్ని దుగంకోటాను జీర్ణోద్ధారణం సేయించ్చెను SII VII, 563 (శ 1499)

పెదకోమటి. *pedakōmati* పెద్దశెట్టి రెడ్డిప్రభువుల బిరుదు *An elderman (B)* (1) చూడామణి నృపాణాం దుమణద పరిపంథి శిఖరి దంభోళిః । సార్వజ్ఞ చక్రవత్తి॥ పెదకోమటి వేమభూపతి జయతి॥ SII X, 571 (శ 1326) (2) పెదకోమటి వేమవిభో ర్మాన్యో భండారి రామనామా॥ SII X, 572 (శ 1327)

పెదమున్నీటిసాని *pedamunnītisāni* పెదమున్నూటి కులమునకు చెందిన స్త్రీ మున్నూరుకాపుకులభేదము *The woman belonging to pedamnnuru caste (one of the branches of fourth caste named "three hundrea")* పెదమున్నూటిసాని యైన వాసాసాని యెఱ్ఱమనాయకు చిమ్మాసాని ఊరిాపత్రి ఉపేంద్రదేవని మహాదేవి యైన అయ్యాసాని శ్రీ భీమేశ్వరదేవరకు అంగరంగభోగ నివేద్యమునకుం బెట్టిన విశ్వనాథ పట్నము అని యూర SII IV, 1245. (శ 1185)

పెదరవలు *pedaravalu* పెద్దరవ్వలు *Big diamonds.* శ్రీ వీరప్రతాప శ్రీ వీరకృష్ణరాయ మహారాయలు శ్రీ తిరువెంగళనాథదేవునికి సమర్పించ్చిన తిరువాభరణాలు స్వరూపాలు పెదరవి పుడుభార ౧ కి పెదరవలు ౫ . TTDES III, 60 (శ 1486)

పెద్దకాంపు. *peddakāmpu* గ్రామాధికారి *The headman of a village (W)* యేకలాసఖానునింగారు యేకలాసఖానపుర మని పేట గట్టించి యీపేటకు కాఁలు ఇచ్చినవివరం మాన్యము పెట్టిన కుచ్చెళ్లు మొల్లాకు ౨ కరణంమంత్రిప్రెగడ వీరరాజు కు ౧ పెద్దకాంపునకుం పెద్ద సెట్టికి ౧ SII X, 753 (శ 1522)

పెద్దకాపు *peddakāpu* గ్రామపెద్ద లేక గ్రామాధికారి *One of the elders in the village or the village headman* గ్రామ కరణం గోపాలుని వెంకటనురుసు వ్రాలు పెద్దకాపులు చిప్పిరి వెంకటపతి అంబత్తిబుచ్చిరెడ్డి వ్రాలు NI Darsi, 15 (శ 1464)

పెద్దగద్యము *peddagadyamu* వెలికడ మెట్టభూమి *Dry land* మేళవెఱ్ఱు మూలస్థానము శ్రీ స్వయంభూదేవరకు రంగభోగానకు అం దుల వెలుమవేగురూను నమస్త్రప్రజలను ఆదేవుని సంవిధిని ధారలువోసి ఇచ్చిన క్రమము దేవబ్రాహ్మణ వృత్తులూను కాత్తికాన నీర్నెల పెద్ద గద్యము పదమూండు మఱ్ఱురుంగాక రాచపొలము ఊరి చతుస్సీమాన రేగడూ వెల్లడూమస్కాను HAS 13-26 (శ 1288)

పెద్దగవుఱ్ఱవారు *peddagavurravāru* పెద్దకాకాఊదువాడు *Person who blows the big horn* శ్రీగోపినాథదేవర రంగభోగాలవారి జీతరావులు, పెద్దగవుఱ్ఱవారు౨ కిన ౧౦। SII X, 422 (శ 1191)

పెద్దఘంట· *peddaghamṭa* పెద్దగంట *A big bell* శ్రీ విష్ణువర్ధన బల్లదేవచక్రవర్తికొడుక్కు భీమదేవచక్రవర్తి స్వస్తి సమస్తభువనాధీశ్వ రుం డైన శ్రీ మతు పలవెల కొవనాథదేవరకు నతిక్తి నాచంద్రార్కం తారకముగాం బెటిన పెద్దఘంట్ట SII V, III (శ 1099)

పెద్దత్రోవ. *peddatrōva* పెద్దదారి *A high way* విజయాదిత్యుని పాంచిఱ్ఱు శాసనము పాంబఱ్ఱునామగ్రామస్య. అస్యక్షేత్రద్వయస్య దక్షిణతః పెద్దత్రోవ IA VIII, 73.

పెద్దబంటు. *peddabamtu* ప్రధానసేవకుడు *The principal servant* శ్రీ మన్మహామండలేశ్వర త్రిభువనమల్లదేవరచోడమహారాజుల కారు ణ్యమున పెద్దబంటు సాదమున యెఱియమనాయకుని కొడుకు సాదము రైరయ SII. VI, 611 (శ 1070)

పెద్దలు *peddalu* పితరులు *Ancestors* వెంగరాజు కొమారుడు పోబుకురాజు తమపెద్దలకు పుణ్యంగాను అనంతము లైన శేవ హను మంతుని అమృతవళ్లకు గాబంటి తూము తూర్పున వరకచేనున్ను నమ పీరం ప్తిమి NI. Darsi, 52 (శ 1519)

పెద్దవెలిగండ్లు. *peddaveligamdlu.* పెద్దవెలికదభూములు *Extensive dryland* శ్రీ మన్మహామండలేశ్వర త్రిణయనపల్లవ సిద్ధయదేవ మహారాజులు బెజవాడమల్లేశ్వర శ్రీ మహాదేవకు హవిర్బల్యార్చన నాదులకు పెద్దవెలిగండ్లు ఆచంద్రార్కంబుముగా నిచ్చితిమి SII IV, 747 (శ 1150)

పెద్దసెట్టి *peddaseṭṭi* ప్రధానకోశదారుడు *The principal banker.* యేకలాసఖానంగారు, యేకలాసఖానపుర మని పేట గట్టించి యీ పేటకు కాఁలు ఇచ్చినవివరం మాన్యముపెట్టిన కుచ్చెళ్లుమొల్లాకు ౨ కర ణం మంత్రిప్రెగడ వీరరాజుకు ౧ పెద్దకాంపుకు ౧ పెద్దసెట్టికి ౧ SII. X, 753 (శ 1522)

పెద్దపువు: *peddapuvu* భూషణవిశేషము *A kind of ornament* శ్రీ త్రిపురాంతకదేవరకు శ్రీ మతుగండపెండార శ్రీ త్రిపురారిదేవమహా రాజులు పెద్దపువు౧ని ఇచ్చిరి "శ్రీ మత్పురారాతయే శ్రీన్వట్టాన్ కుసుమాని సంప్రాదా త్త్రిపురారిదేవనృపతి ర్దేవ్యా స్తథా భూషణః। SII X, 431 (శ 1194)

పెద్ది *peddi* పెద్ద, గౌరవనీయుడు, బ్రాహ్మణనామాంత్యబిరుదపదము *A respectable person A honorafic suffix to the brahmin names* (1) కాశ్యపు లైన కాగదేవిపెద్ది ఆత్రులైన వల్కనపెద్ది కుం డినులైన నాగదేవపెద్ది కౌశికు లైన సర్వదేవపెద్ది SII. X, 281 (శ 1156) (2) కామకాయన విశ్వామిత్రగోత్రు లైన సోమయపె ద్దింగారికి సేతుదర్శనమున్ను సముద్రస్నానమున్ను చేయించిన దక్షిణ మ ఱులు HAS 13-51, (శ 1194)

పెనుమదుంగోత్రము· *penumadumgōtramu* బ్రాహ్మణేతరగోత్ర ము *A lineage of a nonbrahmin* శ్రీ రామేశ్వరదేవదివ్యశ్రీ పాదపద్మారాధకు లైన పెనుమదుంగోత్రపవిత్ర వఱ్ఱూరిపురవరాధీశ్వర నామాది ప్రశస్తిసహితు లైన శ్రీ మతుగుండపనాయనింగారు HAS 19-66, (శ 1128)

పెరటిపట్టు. *peraṭipaṭṭu* పెరటిస్థలము *Backyard of a house* శ్రీరామరామేశ్వర శ్రీ మన్మమహాదేవరకు గండరగండగండభేరుండ బిరుదాంకు లైన అనదేవభూపాలుండు తమ తండ్రి అతిరాజుంగారికిని తమ తలి అనమదేవంమంగారికిని పుణ్యా మౌనటుగాను ఆ పెరటి పట్టున। న్నునివేశనం న। న్ను ఆచంద్రార్కంగా నిచ్చెను SII V, 145 (శ 1385)

పెరుంబడి *perumbadi* (క పెర్బట్టి) విపణిమార్గము *A market road (K)* విశాఖపట్టణ మైన కులోత్తుంగచోడ పట్టణమున అన్యూనవ పెరుం బడికి తూర్పున సేమకంద్ది జూప్రాకారువు దక్షిణ సీమసంద్ది దేవాండియిల్లు మేర పశ్చిమసీమసంద్ది ఉప్పులేఱు ఉత్తరసీమ సంద్ది దమ్మఱుమ్మి వెలకుం గొని విడిచినయిల్లు SII X, 651 (శ 1018)

పెరుమాళ్లు· *perumāllu* విష్ణుదేవుడు *The god Vishnu* ఇందుకు విని యోగం పెరుమాళ్లు ఆరగించిన తళిప్రసాదం శ్రీవైష్ణవులకు జ (౮) కిన్ని చిరావూరి ఆరాధ్యులకు రెండుపళ్ల ప్రసాదమున్ను SII IV, 710

పెరువు: *peruvu* పెరుగు, దధి *Curd* శ్రీ మదమరేశ్వరమహాదేవరకు ప్రభాతకాలమున ధూపవేలయప్పటి మంత్రభోనా మైన నివేద్యమునకు యేమమొదలకాంపుల వనమున నివేద్యముపై పెరువున కిచ్చినమొదవు లేను SII. VI, 235. (శ 1080)

పెరువుకలస: *peruvukalasa.* పెరుగుకుండలు *Vessel of curd.* సింహాద్రి భోగపరీక్ష హరదన సహనములుడు తనకు అభీష్టార్థ సిద్ధిగాను శ్రీ నరసింహ్వానధునికి తెపటిధువఅవసరమందును మధువర్గము ఆర

గింవను పెరుఉకలన ఒకటికి మోదలు ౨౦ పెరెను SII VI, 709 (శ 1338)

పెరువుపట్టువ *peruvupattuva* పెద్దపెరుగుకుండ (వనటి, వనంటి పెద్దఘటము) *A big vessel containing curd* దళగుండు సేనాపతి తనకుని ష్టార్థసిద్ధి (శి) రు వర్ధజాముననందు పెరువుపట్టువ ౧ ను అర్ధవటుపాలకలశలు ఈ ఆరగించ్చిన పెరువుపట్టు ౧ ను ఈ పాలకల శలు వగ్గమైన భట్టారకులకు భుజించుటకు కల్పించ్చె। దళగుండురి శిఖ్యాత స్సేనాపతి పదోన్నతః। సింహగిరీశితుర్దధిపయోనై వేద్య సంసి ద్ధయే ప్రాదాత్ (సంస్కృతభాగము) SII VI, 735 (శ 1218)

పెరుసుంకము *perusumkamu* వ్యవసాయమునకై పొలములకు నీరు పంచెడు వాని కిచ్చుజీతము *A fee paid to a person who is authorised to distribute water for irrigation* కులోత్తుంగ్గ చోడ గొంకరాజులు శ్రీ మన్మహామండలేశ్వర కామరాజుల మల్లిదేవరాజుల గూడి గొడమగూడ అశేషమహాజనాలకు నిచ్చిన శిలాశాసనము యీ యగ్రహారంబున దేవభోగములకు నఖండదీపములకు నైవేద్యములకు నాయూరివలయచుట్టులోనం బుట్టిపెరుసంకము సుంకముల్లె సర్వకారపరిహారముగా నిచ్చితిమి SII X, 119 (శ 1069)

పెరెముడు *peremudu* మహానైవేద్యము *The great food offering* గోమంగ్గల ఆడవ నైన వీరచోడ వైశ్రావనశ్రేష్టి సంవత్సర తిరుశ్రా వున శ్రీరామస్వామి చెఱ్ఱురికి విజయంచేసిన స్పొటిముండఙి అర్ఘ్యముదు ఆచంద్రార్కమము శ్రేష్టియ చేయంపగంవాణ్డు। శ్రేష్టికి ధర్మ్మవుగా జన్నపూణ్డి కాంపులు నల్వం గంట్టయున్న ఉప్పమమేడియు కన్నియయుం సెట్టిచేతం గొన్న మాడ ఒక్కొణ్డు ఇ మాడ పణ్ణట్ట పొలికి ఇద్దఱుంగావుల ఉభయ సంభోగమున ఆచంద్రార్కమము పట్టికా కాపళ్యవున పెరెము దన కుం గాఅపణ్ణు పడాడ గృత్యపుసెంత్రాలు ఉవరిపొల ముమ్మడితూమసం శ్రాల ఖ ౩ అముదుపడితిరికు ౭ పప్పుకుంచ్చ ౪ పెరువుకుంచ్చ ౪ కంద్ద విస్య ౩ గుంమడిపణ్డు ౩ అరటికా ౩౦ వంకాయ ౭౦ కాకరకా ౫౫ బాల కు అ౫ మిరియాలఅరమా ౧ పోంకలు ౩౦౦ అంకులు ౩౦౦౦ సొవానసకు SII V, 65

పెర్మడి *permadi* (త పెరుమ ణడి) గౌరవనీయుడు *Reverened one* కొమరి రాజుకొడ్కు సంకరాజు చేతను శాంత్రశాసనము తొంగూ డంద్దగు వెలవెట్టి తిరివీధి అణ్ణరులు మేడద్దు సొమణ్ణరు పెర్మడిఅణ్ణరు విచ్చిన పొలమునకు SII IV, 1048

పెఱుక *peruka* (క హేఱు) ఈప్రక్కను, అప్రక్కను ధాన్యాదులు పోసి ఎద్దు, గుఱ్ఱము మున్నగు జంతువుల మీద వేసి మోయించెడు గోనె మూట పెరికె *A sack which opens in the middle, each end is filled with grain and it is laid across a bullock (B) A bullock load (K)* చూడుడు పెఱుకఎడ్లు *See Perukedlu*

పెఱుకఎడ్లు *perukaedlu* పెఱుకను మోసుకొని తెచ్చు ఎడ్లు (చూడుడు పెఱుక) *Pack bullocks* శ్రీ త్రిపురాంతక శ్రీమహాదేవరకు అంగరంగభోగాలకు నడచెడి పురము త్రిపురాంతకము లోపలి కాంపులు ఎవ్వరైనాను పెఱుగాడం మీంద ఏమిపెటిగి తెచ్చికొన్నను కాకతియ్య గణపతిదేవమహారాజులకు ధర్మ్మముగా శ్రీమతు నవ్వాధికారి పోచన ప్రెగ్గడగణపయ మున్నూఱు౩౦౦ పెఱుక ఎడ్లకును ఆచంద్రార్కమము ఎల్లకాలముం సుంకము మన్నించి శాసనము పెట్టి ఈత్రిపురాంతకము పెఱుక ఎడ్లకుం సుంకముపెట్టమని ఎవ్వ రడిగినా అడిగినవార తమపెద్ద కొడుకు కపాలమునం గుడిచిన పాపానం బడువారు SII X, 304 (శ 1167)

పెఱుగాడము *perugādamu* గూడుబండి పెట్టెబండి *A common load cart with a frame or box* చూడుడు పెఱుకఎడ్లు *See Perukaedlu*

పెఱుగు. *perugu* మోయించు *To carry* చూడుడు పెఱుకఎడ్లు *See Perukaedlu*

పెఱ్క *perka* పెఱుకఎడ్లు లోనగు వానిమీద వేసి మోయించుకొని తెచ్చు గోనెమూట (త పెఱుక) పెరికె *A sack which opens in the middle, each end is filled with grain (etc,) and it is laid across a bullock (B)* శ్రీమన్మహామణ్డలేశ్వర త్రిభువనమల్లదేవ చోడ మహారాజు భోజనపుమహాజనమున కరము మా సకలము యాయము చీరమలపం బాదిక ఖండికట్టం బాదిక పోంక పెఱ్క నూఱు పోంకలు ఉల్లి పనపు సొంఠి శెల్లము మొదలగు నెత్తిటి ఖండమునం దెల్లం బెఱ్క నెమలము గంచు గద్దె నానం గానియుం గా నిచితిని SII. VI, 637. (శ 1069)

పెశాలిగోత్రము: *peśāligōtramu* ఒకానొక బ్రాహ్మణేతరకులగోత్రము *The lineage of a nonbrahmin caste* పెశాలిగోత్రుండు చింత పట్ల శింగమనేని పౌత్రుం డైన చంచమనేనిపుత్రు లైన రుద్రప్పనాఇనిం గారు NI Rapur, 60 (శ 1584)

పే

పేంటసుంకము *pēmtasumkamu* అంగడులలో అమ్మకపు వస్తువులపై విధింపబడు సుంకము *Fees levied on sales of articles or merchandise in a market place* త్రిభువనమల్ల చోడమహారాజుల ముది సెటి గుండనప్రెగ్గడ నీలకంఠ దేవరకుం బూజాపునస్కారములకు గా నిచ్చిన పేంటసుంక్కము వీరిపసపుంబెఱ్కంబాదికయుం జీరమలాంబాది కయు సొంటిపెఱ్కరెండువీసాలుం బసపుంబెఱ్కవీసామును నుల్లిపెఱ్క వీసామును శెల్లపుంబెఱ్క వీసామును SII VI, 638 (2) క్రొత్తపెల్ల పేంట మొదలైన సుంకెపేంటలు తలపొంకలంచునను, ౧ NI Darsi, 35 (శ 1232) (3) కాకాండిపేంట సుంఖ ౧ వీరేశ్వరుని దీపారాధ నకు సమర్పణ SII IV, 702 (శ 1440)

పేడ్లు *pēḍlu* పేర్లు బిరుదులు *Titles* శ్రీరమణీయుం డుదారుండు ధీరుండు దారిద్రవైరి యను పేర నెగడి। కాకతిరాజులం జేకొని దాయల నిర్జించి రాజ్యంపునిలిపినారి। చెంద్రపతిపత్తులుం దాంద్రశాసనములు నూడ్లుం బేడ్లును నొప్ప బడసి HAS 19-85

పేర *pēra* వేఱువేఱుగా *Separately In the name of.* ఇంతవటు తోయి సర్వపురపుంబొలాన సర్వమాన్యంగాను రేగటి పేరను పుట్టెండేశి చేసున్ను గరువుపేర పండుమేశి చేసున్ను భావయ ప్రసాదించిరి SII V, 26 (శ 1384)

పేరామణిపున్నమ *pērāmaṇipunnama* వైశాఖ శుద్ధపూర్ణిమ *The full moon day in the month of lunar month Vaishakha* పేరామణిపున్నమనాణ్టి ఏనూఱు(దమ్మ లికి వెట్టి సుఖంబు మనుము కొఱవి శాసనము APGAS. 9

పేరాయికము *pērāyikamu* లేఖ్యారూఢ మైన దానపత్రము *Registered deed* ఒఱులసిద్దయ పెరుమాండినంబిగారు చెన్నకేశవకొడు కూను నారపరాజును శింగయాను పెమ్మయను జలదంకి గ్రామము(ద్రమ నందలి నాలగంపాలును జలదంకి చతుస్సీమల (పావయుడిగల నాలుగు వాలును వెలతెగగొని కేశవనంబికి ధారాపూర్వకము సేసి పేరాయి కము పెట్టిరి NI Kavali, 27 (శ 1200)

పేరుకొను *pērukonu* పేర్లనుజెప్పు, స్తోత్రముచేయు *To speak, to praise* జీపిలిసిద్దివల్లభుం జయోంనతుం రెంకణచక్రవర్తి నాజ్ఞా పరిరక్షితాఖిలదిశావలయును ఘనదానకన్యూ లీలావరిపూన్నరమ్యశుభ లక్షణమూర్తి జయంతు నశ్వసిణాపురుహూతుం బేరుకొనంగాం జను జోడ కులైకభూషణును। SII V, 628 (శ 1146)

పేరుకొను. *pērukonu* పేరుపెట్టు *To name after* పుండరీకవం శాను(క్రమంబున నాదిరాజులకంటెం బ్రసిద్ధుం డై కలికాల చోడచక్రవర్తి పుట్టి భానువంశంబు గరికాలవంశంబునాం బేరుకొని చతుస్సాగరపరియంత మహాచక్రంబు నిర్వ(క్రంబుగా వారివాతం బాలించ్చి। SII V, 628 (శ 1146)

పేరుపెట్టు. *pērupeṭṭu* పేరుగా *In the name of* శ్రీ త్రిపురాంతక శ్రీమన్మహాదేవరకు పెంజలి గొంకన బోయిని కూంతుఱు ప్రోలాసాని తనపెనిమిటి గర్య సూరపనాయిని పేరుపెట్టి అఖండదీపమున కిచ్చిన మొదాలు ౫౦ SII X, 311. (శ 1168)

పేరేఱు *pēreṟu* పేరు+ఏఱు పెద్దయేఱు కృష్ణానదికి ప్రతినామము *The big river The synonym for the river Krishna* స్వస్తి సర్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధనమహారాజుల ప్రవర్ధమానవిజయ రాజ్యసంవత్సరంబుల ౪౹ శకవషంబుల ౯౧౦ నేణ్టి ప్లవ సంవత్సరమ్మున (బేరేటి) దక్షనమ్మున యాఱువేలవెలనణ్టి SII X, 8 (శ 988)

పేళ్లు *pēllu* వ్యక్తులు *Individuals* ఈ తోంట శేశెడి దానర్లు నలువురున్ను పూవిలు అలమాలకారలు ఇద్దఱుగా పేళ్ళు ఆఱు వీరికికూడుజీతము నిమిత్తము SII VI, 1142 (శ 1190)

పై

పైండిఅడ్డకట్లు *paiṃḍiaddakaṭlu* ఆభరణవిశేషము *A kind of gold ornament* శ్రీ కృష్ణదేవరాయ మహారాయలు తిరుమలమీందికి విచ్చేసి తిరువెంగళనాథ దేవున్ని దర్శించి పైండిఅడ్డకట్లు సమర్పించి SII. IV, 282 (శ 1436)

పైండికుసుళ్లు *paiṃdikusullu* బంగారు కడియములు *Golden bracelets for wearing on the upper arm* శ్రీ కృష్ణదేవరాయ మహారాయలు తిరుమల మీందికి విచ్చేశి తిరువెంగళనాథదేవున్ని దర్శించి బంణ్నవరం త్రిసరంముత్యాలు ౪౮౩ మాణిక్యాలు ౧౧౯ నీలాలు ౧౨౦ పైండికుసుళ్ళు ౪౮౦ పైండిఅడ్డకట్లు ౧౬౦ వెరశి తూంకాలు ౨౫౦౬ కి సమర్పించిన బణ్నసరం త్రిసరం ౧ న్ని SII IV, 282 (శ 1436)

పైండిగిన్నె *paiṃdiginne* బంగారుపాత్ర *A golden vessel* శ్రీ వీరప్రతాప శ్రీవీరక్రిష్ణదేవమహారాయల దేవులు చిన్నాజి అంమవారు తిరువెంగళనాథదేవునికి అనవారనై వేద్యం అవసరానకు గిన్నె ౧ కి తూం కాలు ౩౩౮ పైడిగింనె సమర్పించ నవధరించ్చిరి SII IV, 294 (శ 1484)

పైండితట్ట *paiṃditaṭṭa* బంగారుపళ్లెము, కంచము *A gold plate* శ్రీ వీరక్రిష్ణదేవమహారాయల దేవులు తిరుమలంమ్మదేవులు తిరువెంగళనాథదేవునికి అనవాల నై వేద్యం అవెసరానకు పైడిగింన్నె ౧ టికి తూకాలు ౩౩౮ పరిమళాలు అవధరించను సమర్పించిన పైడితట్ట ౧ కి తూకాలు ౧౦ న్ని తమ వుభయముగాను సమర్పించ నవధరించిరి SII IV, 295 (శ 1484)

పైండిపటికము *paiṃdipaṭikamu* బంగారుపట్టము *A gold plate* ఒడ్డాది ప్రతాపార్జునదేవరాంజు శ్రీ నరసింహ్యనాథునికి నిత్యమున్ను సాతుకొను సమర్పించిన ఆభరణాలు ౧౫ పైండిపటికము ౧ కి నగరి వీశెను వీ ౨ వ ౩ SII VI, 863 (శ 1348)

పైండిపళ్లెము. *paiṃdipallemu* బంగారు పళ్లెము *A golden plate* కృష్ణదేవమహారాయలు సింహాద్రినాథున్ని దర్శించి దేవునికి సమర్పించిన పైండిపళ్ళెం ౧ కి తూంకాలు ౯ ౪౪౩౯౨ SII VI, 694. (శ 1438)

పైకము *paikamu* ఒక చిన్న రాగి నాణెము *A small copper coin (a farthing or a half penny)* ' పెసలు మినుములు సనంగలు ఉలవలు కంద్దులు అనుములు ప్రవర్తించ త్తవండ్లు కరక్కాయ ఉసిరికెవప్పు కంద చామ చిరుగడం వీనికి గోనె ౧ కి పైకమున్ను EI VI, 23

పైడికమ్మి. *paidikammi* బంగారుతీగ (ముత్యములు చుట్టబడినది) *Goldwire (in which pearls are inserted)* శ్రీ వీరప్రతాప శ్రీ వీరకృష్ణరాయమహారాయలు తిరువెంగళనాథదేవునికి సమర్పించిన ముత్తెలు కూర్చినపైడికమ్మి తూకాలు ౧౫ TTDES III 32 (శ 1434).

పైడిగింనె. *paidigimne.* బంగారుపాత్రము *A gold vessel* శ్రీ వీరప్రతాప శ్రీ వీరకృష్ణరాయమహారాయల దేవులు చిన్నాంజీ అంమవారు తిరువెంగళనాథదేవునికి అనవాల నై వేద్యం అవసరానకుపైడిగింనె సమర్పించ నవధరించిరి TTDES. III, 41 (శ 1484)

పైడిదార : *paididāra* బంగారుతీగె *A gold string* శ్రీ వీరప్రతాప శ్రీ వీరకృష్ణరాయమహారాయలు శ్రీ తిరువెంగళనాథదేవునికి సమర్పించిన తిరువాభరణాలు పెద్దలికపైడిదారం TTDES III, 60. (శ 1435)

పైడిపాళ్లగోత్రము. *paidipallagōtramu* ఒకానొక శూద్రకులగోత్రము *The lineage of a nonbrahmin family* పైడిపాళ్ల గోత్రోద్భవు లయిన గంటాయర్రరెడ్డి ఆతింమ్మారెడ్డి NI. Darsi, 3. (శ 1649)

పైడిమల్లమాడలు. *paidimallamāḍalu* బంగారునాణెభేదము *A kind of gold coin* (నిత్యప్రసాదముకూడు) శ్రీ భండారమండ్లు పెట్టిన పైడిమల్లమాడలు ము ౩౦ ౩ SII V, 1225 (శ 1271)

పైల్లు *paillu* భక్ష్యవిశేషము *A kind of eatable* శ్రీ నరసింహనాథుని నగరియందు తిరుచుట్టుమాలిదేవుళ్లకు ఉ ౪ మణ్డపాలభోగానకై ఖరి అట్టిక ౫ ఇంద్రకుడుములు ౫ పైల్లు యెనిమిది ౮ పానకాలు అఇదు ౫ అరటిపండ్లు ఇరకై పువులు తులం మళలు అఇదు SII. VI, 844 (శ 1394)

పొ

పొడుచు *poḍucu* ఛేదించు చంపు *To break, to kill* రా దివెను దేవసెమ్మునళను ఎవ్వ డైనం బొడిచినవారు గంగకఱుత వెయిగవిలల బొడిచినవారు SII VI, 98 (శ 1078)

పొడ్లు *podlu* పోట్లు (ఏ పోడు) కిటిసాగు అడవికొట్టి సాగుచేయు పొలము, దుక్కి అడవిసాగు (వృ వ కో) *Land cultivated ofter removing brush wood etc* కోన మల్లరాజు దేవి గంగా దేవి యిన్నిఎడ్లు ౫౦ ట్టికి గౌతమేఱ కరవెది యిక్కఱు పొలమున పొడ్లలోనం బెట్టిన భూమి ౫౦ SII IV, 1082 (శ 1057)

పొత్తు *pottu* సమీపము *Nearly, close* పశ్చిమతః సిరిపోడి పూణ్డియు గోంగనప్రోలియు కుల్లయుః బొత్తున కొల్లికుట్టు॥ EI VI, 36

పొదఱు *podaṟu* పెద్దతుప్ప *Bush* గ్రామసీమలు పశ్చిమతః కొఱుకేటి పొదఱు ।– విమలాదిత్యుని రణ స్తిపూడి శాసనము EI VI, 36 పూర్వతః కొమ్మరేటి గట్ట వెదురుపొదఱు సీమా। EI IV, 33 (శ 1124)

పొన్నమావాస్య *pornnamāvāsya* పౌర్ణమి *The full moonday* నేఁటి కార్తీక శుద్ధ పౌన్నమావాస్యయు శనివారమునాణ్డు కమ్మనాణ్టి ప్రేంపల్లి శ్రీభావనారాయణదేవరకు అఖణ్డదీపమునకుం బెట్టిన SII V, 127 (శ 1078)

పొయిగారముపని: *poyigāramupani* కరువు, మూసపనివాడు దేవశాది విగ్రహములను జేయుటకు లోహములను మూసలో కరుగు కమసాలి వృత్తి *The duty of melting in a crucible metals etc, for making images of deities by a blacksmith* ఈ దేవర కిచ్చిన నొంచ్చినిపాటి పొలము ఖ ౧౪౦ ॥ వీనిలో .పొయిగారముపని కెందామర కన్నోజు ఖ ౩ SII IV, 675 (శ 1055)

పొరువు *poruvu* పార్శ్వస్థము *Neighbourhood* విట్టలనాయుండూను గోకినాయుండూను తమ అతుమూడి జీశాలపొలములోన గోపాళదేవరకు పెట్టినక్షేత్రము వందుము॥ దీని పొరువున పొట్టపల్లిదక్షిణమున అతుమూండి ఎక్కటిలు పెట్టినక్షేత్రము పుట్టెండు SII X, 377

పొలగరుసు: *polagarusu* పొలముసీమ *Boundary* (1) పూర్వతః ఇయ్యారియుం బిల్లెమపెద్దపూణ్డియుం బొలగరుసున పల్లమున కొణ్డియ గుంట నడుముసీమా। EI IV, 43 (శ 975) (2) ఉత్తరమున కాలంగ్రాన పొలగరుసు ఈ చతుస్సీమలో . SII V, 1143 (శ 1098)

పొలమేర *polamēra* (క హొలమేర) పొలముమేర పొలము సరిహద్దు గ్రామసరిహద్దు *A boundary, a limit (of a field or village)* శ్రీ కీర్తిగోపినాథునికి గ్రామచతుష్టయమునం గ్గల క్షేత్రము గడ్డిపాటి కాకాండి పొలమేర ఖ ౧ న ౫ నంబూరి పొలమేర ఖ ౧ వెలిగండ్ల పొలమేర న ౧౪ SII IV, 700 (శ 1184)

బేడిగ. *bēdiga* పన్ను, భాగదేయము *Rent, hire, quitrent, or a low rent on lands (W)* (1) శ్రీమన్ మహామండలేశ్వర రామ రాజ శ్రీరంగరాజయ్యదేవమహారాజులయ్యవారి కార్యకర్తలైన వెలిగోటి తింమ్మప్పనాయనింగారు సంగమేశ్వర దేవునికి దండం సమర్పించి యిచ్చిన ధర్మశాసనం। యీసంగాననగరికి బెట్టె బేడిగె ఖరాయం సంగ మేశ్వరుని తీర్థం కానికదానం శ్రీరంగ్గరాజయ్యవారికిం బుణ్యము గాను ధారవోసి యిచ్చి NI Nellore, 105 (శ 1492)
(2) వెలిగోటి కొమార చ్చినతింమ్మానాయనింగారు పొదిలెస్తలం దేవ బ్రాంహణులకు అగ్రహారాలకు పొదిలెసీమలోని గ్రామాల దేవబ్రాహ్మణ భట విత్తిమాన్యాలకు విద్వావసులకు నవరిగాను యిచ్చిన ధర్మశాసనం మీమాన్యాల బేడిగె యెలకాలానకుం మన్నించ్చితిమి XI Podili, 34 (శ 1505) (3) వొడ్డె అర్జునేనికి పౌత్రులైన కోనేటయ్యకు పుత్రులైన వెంకటచలంగారు వుడుమీశ్వరస్వామి స్వాంస్థాను బేడ్గి అయిదు మళు నడుస్తూ వుండ్డె గనుక ఆ అఇదుమాళున్నూ అర్జునేండు కోనేటయ్య గారికి వుణ్యంగాను త్రివాచికంగాను మానితిమి NI, Rapur, 49. (శ 1559)

బేరి *bēri* భేరి వాద్య విశేషము *A kettle drum* దానయ నాయంక వారు పెట్టిన సొమ్ములు శ్రీ బలిదేవరకు జే ఘంటలు ౨ బేరి ౧ SII V X 451 (శ 1202)

బేరిశాల · *bēriśāla* చంద్రశాల (సంస్కృత భాగములో సౌరాధ్యం శిఖరం నవాపి సదృశ శ్చంద్రాఖ్యశాలా యిమే) వేమారెడ్డింగారి సుపు త్రుడు అన్నవేమయరెడ్డింగారు పృధ్వీరాజ్యము సేయుచుండగాను అనవే మయరెడ్డింగారికి నిజభృత్యుం డైన కడియము పోతినాయుండు స్వామి అనమాచమరెడ్డింగారికి బుణ్యంగాను శ్రీకృష్ణమునిసంగమ మైన బదరికా శ్రమ మందు అగస్త్యేశ్వర దేవరకు పిల్లలమఱ్ఱి బేతిరెడ్డిగారు గట్టించిన గర్భ గృహముమీదను శిఖరప్రతిష్ఠ సేసి బేరిశాల కట్టించిరి రెడ్డి సంచిక అనుబంధము-21 (శ 1299)

బేహారులు *bēhārulu* వర్తకులు *Merchants* పోకమరను స్వదేశి పరదేశి బేహారులూను ఇచ్చిన ఆయము పోకల అందు లతను పాదిక SII VII, 734

బై

బైలు. *bailu* బయలు దండయాత్ర *Campaign*

వట్టంబు గట్టిన ప్రథమంబు నేణ్డు
బలగవ్వర్గం బొవ్పంగ బై లేచి సేన
వట్టంబు గటిఞ్చి ప్రభుబణ్డరంగు
బఞ్చిన సమత్త పడువతో బోయ EI XIX (శ 770)

బొ

బొమ్మిడివాడు. *bommidivādu* బొమ్మిడి వాద్యవిశేషము బొమ్మిడి వాయించువాడు శ్రీగోపినాధదేవర రంగభోగాలవారికి బొమ్మిడి వానికి న ౫— SII X, 422 (శ 1191)

బో

బోగమువారు: *bōgamuvāru* ఆటకత్తెలు *Dancing girls* శ్రీమతు గొలపూడి కేశిమనాయకుని కొడ్కులు శ్రీకామానాయకుండును దేవి నాయకుండును ధర్మప్రవిత్తియైన చిఋమన మల్లికార్జునదేవరగుడి రంగ భోగార్త్థముగాను బోగమువారి కిచ్చిన వరిచేను వట్టు నాల్గు NI, Atmakur, 25 (శ 1207)

బోగరపన్ను. *bōgarapannu* బోగర+పన్ను బోగర (సం వ్యో కార, లోహకార, తద్భవము బోగాఱ *A blacksmith (K)*) లోహ కారకులపై విధింపఁబడెడు పన్ను *A tax on artisans.* ఏకాంగవీరు లున్ను ప్రౌడవీరులు కార్యవీరులున్ను కదనప్రచండ దిశావలయండ నుంకపరివర్జితులును, పంచలోహాధిపతు బోగరపంన్ను మొదలుం గాను ఎల్లపన్నును మన్నించి SII IV, 972

బోగవ్రిత్తి (భోగవృత్తి). *bōgavritti* అంగరంగాది భోగములకు దేవర కిచ్చిన మాన్యము *Endowment for the deity for the enjoyment af all festivities* దేవరకు బోగవ్రిత్తి పొందుకమూరి చేలు ఖ ౫ సామంతపూండిని ఉత్తర ఖ ౨ చట్రలకుంటకడ ఖ ౩ వెరసి ఖ ౧౦ ను సర్వమాన్యముగా నిస్తిమి NI Darsi, 10

బోడిగ: *bōdiga*, కావలివాడు *A watchman* శ్రీధర్మదాను జీయన శ్రీనరసింహనాదుని భండారమందు పద్మనిధి గండమాడలు ౪౦ పెటిరి శా కటించిన దమ్మర్ద్వారనకు కొలు ఉండటి బోడిగకు రెండు కుం చాలు ప్రసాదము పండాది జీతము మాడ ఒకటి SII VI, 1136. (శ 1286)

బోడు: *bōdu* ఎత్తైన దిబ్బ *An elevated ground* (1) తూపుర్కు వాగసానికుంట ఆగ్నేయానక ఫలగ్గుల బోడు వందురు NI CP 13 (శ 1468) (2) ఆమానుకు దక్షిణం బోటి క్రింద వలుగురాతిగుండ్లు NI, CP, 9 (శ 1608)

బోయ• *bōya* వాస్తవ్యుడు, బ్రాహ్మణుడు *Resident, inhabitant, brahmin* (1) ఏష గ్రామోస్మాభిః బ్రాహ్మణేభ్యః ఛందోగేభ్యః కౌండిన్యగోత్రేభ్యః షట్కర్మనిరతేభ్యః పతశానవిచ్చిన్న పంచమహాయజ్ఞ క్రియేభ్యః కటూర వాస్తవ్యాయ ద్వే అంశె। వంగ్రబోయాయ ద్వే। కోలకిపులో బోయాయ ద్వే। పిడెనబోయాయ ద్వే। (సర్వులో కాశ్రయ మంగియువరాజు) EI VIII, 238 (673 *A D*) (2) అజ్ఞప్తిః। అల పాకబోల్। పోమయాజుల వెల్లెక్కిబోల్। మారటబోల్। EI VIII, 1

బోయవీళ్లు *bōyavīlu* కొండజాతులు లేక కిరాతకులు నివసించు పల్లెలు *The villages inhabited by mountaineer or huntsman* (1) ఉదయగిరిస్థల బోయవిండ్లలో NI Kanigiri, 10 (శ 1299) (5) శ్రీ వీరరామచంద్రరాయ ఒడయలు ఉదయగిరిన సుఖాన రాజ్యము చేయుచుండు కట్టిగ కంటినాయనింగారి కొడుకు భావినాయనింగారికి అంగడీశానకు బోయవీళ్ళలో నిచ్చిన గుంమ్మళ్లపాటి పొలములోను NI Kanigiri, 4 (శ 1388)

బోలు• *bōlu* బోయకు బహువచన రూపమైన గౌరవపదము *An honorofic plural for the word 'boya'* స్వస్తిశ్రీ విక్రమాదిత్య శ్లోకబిబోళ్గణపతి పన్నిస్వరు దణ్డేశ్వరు పణి సేయిఞ్చినవారు EI XXXIII 13 (700-800 *A D*)

బోసాని• *bōsānı* బోయసాని *Wife of a boya* పోతిభోండు దమ తండ్రి నన్నబోనికిన్ని తమతల్లి లకుమ బోసానికిన్ని పుణ్యముగాను, SII V, 87. (శ 1814)

బ్ర

బ్రమ్మశాక(బ్రహ్మశాఖ). *brammaśāka* ఒకానొక బ్రాహ్మణేతర (వైశ్య) గోత్రము *The lineage of a nonbrahmin (Vaisya) family* విజయాదిత్యదేవచోడమహారాజులకు ఇష్టభృత్యుం డైన లక్ష్మిం సెట్టి కొడుకు బ్రమ్మశాక (గోత్రుండు) శ్రీమతు చివవని సెట్టి NI Rapur, 20. (శ 1169)

బ్రహ్మ• *brahma* బ్రాహ్మణ నామధేయముల తుదను చేర్చు బిరుదు *A suffix of a title added to the names of Brahmins* అరన బ్రహ్మ EI VI, 10 (శ 1024)

బ్రహ్మ. *brahma* విధాత తొమ్మిది యను సంఖ్యకు సాంకేతిక పదము *A symbolic expression for number nine* శాకాబ్దే బ్రహ్మ శైల ఉడి శశి గణితే సౌమ్య గేక్కేౙ SII X, 354 (శ 1179)

బ్రహ్మ(ఆలయము) *brahma(ālayamu)* బ్రహ్మదేవుని దేవాలయము *The temple for God Brahma* (దార యను బ్రాహ్మణుడు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరాలయముల నిర్మించిన విషయము) (1) సోయం పూర్వ్వధరాధినాథచరితో వీరాగ్రగణ్యో రణే బ్రహ్మ శ్రీపతి పార్వ్వతీపతి హావిబ్బల్యర్చనాసిద్ధయే ప్రాదా దిర్ధయశోధనః కృత చతుఃశాల ప్రమాణం భవం చాతుర్వ్వర్ణ్ణ చరిత్ర ఉన్నవిలః శ్రీమాధవీపట్టణే। (2) జాతశ్రీదారనామా ద్రుహిణ హరి వృషాం కాలయ స్థాపనార్త్థం SII X, 27 (శ 1051)

బ్రహ్మకల్పాలు *brahmakalpālu* బ్రహ్మయుగము అనేకవేల సంవత్సరములు *The age of the god Brahma extenaing many thousand years* ఈ ధర్మ్మానకు ఎవ్వరే బాధసేయుదురు వారికి అనేక బ్రహ్మకల్పాలు నాయకనకరములు HAS 13-27 (శ 1156).

బ్రహ్మదత్తము• *brahmadattamu* బ్రాహ్మణులకు చేయబడిన దానము. *Gift to brahmins* శ్రీమన్మహామండలేశ్వర తిరుకాళ్తిదేవ చోడమహారాజుల మూలభృత్యులైన శ్రీ మదేవని కొడుకు పేనాంగులము పూండి నాంటిలోనం దమ జీవితవర్గమైన అరమూర బ్రహ్మదత్తము గావించిన వరిపొలము వేంకసూర్యదేవభట్లకు వ ౨॥ అన్నైభట్లకు॥౨ త్తిభట్లకు వ ౨ NI Kandukur, 29 (శ 1132)

బహ్మదాయము. *brhmadāyamu* బ్రాహ్మణుల కిచ్చిన మాన్యము, *Inam land granted to brahmins* వెలుగోటి వెంకటపతినాయనింగారు కొమ్మిగ్రామానికి యిచ్చిన ధర్మ్మశాసనం యీ గ్రామాన చెర్వు మేర చెర్వుక్రింద్ది స్థాళాయభూములున్ను మాన్యాలకు దేవాదాయ, బ్రంహ్మదాయ మాన్యానకు ధారబంద్దపు పాడిగుంట చెలు ఖ ౧౦। NI. Rapur 34 (శ 1560)

బ్రహ్మదేయము *brahmadēyamu* బ్రాహ్మణానుభోగముగా నిచ్చిన వృత్తి *Any grant or perquisite appropriated to Brahmins* (*W*) (1) యదస్మిన్ గ్రామే లోహచర్మ్మకారాపణ పట్టకార ప్రావారాచ్ఛరరజ్జు ప్రతిహారాపణా జీవికకరాణినా హలముఖధర కూవదర్శక తంతువాయ ద్యూత వివాహనాపి తదేయాదీని చ సర్వపరిహారకారుదేయానిచ సర్వప్రకార బ్రహ్మదేయీ కృత్యదత్తాని EI XXIV, 43 (2) రాజనారాయణ గంగ్గకులతిలక వైశ్యమారాయని కొడుకు శ్రీకరణ రాచవర హత్తుపురవరి సూరపోతు అమలెవెల్లి గ్రామమునన్దు పదిపుట్ల భూమి (తాంబ్రశాసనము— అకరముంగా బడసి దీనిలో నేను పుట్ల భూమి గంగ్గనారాయణ) బ్రహ్మదేయమున మాధవ షడంగ్గవుల కొడుకు మొదలుగా దేవుడు బ్రాహ్మణులకు అగ్రానసమునకు SII V, 1342 (3) బ్రహ్మదేయ మర్యాదయా దేవభోగహలవర్జం న్యాయేన సర్వపరిహారోపేతం EI VIII, 162

బ్రహ్మపురిః *brahmapuri* బ్రాహ్మణ నివాసగ్రామము అగ్రహారము *A Village inhabited by brahmins* మహామండుసాహ సులుతాని నిజహితుం డైన మసనద పలి కుదువనమల్కి ఒడయులుం గారుప్రశాపాన కొండవలి మొదలైన దుగాలు సాధించి కిదరబాజాగడి లంగర సాగించ్చి యి లంగర ధర్మ్మసత్రానకు యిచ్చి పూళు ౨కి కపురున్ను కిదరబాదను కొండవల్లికిం జెరి యిరువయి ఆరుస్తలాలు శికు బ్రహ్మపురి దేవడుము సహా యిస్తేరు SII X, 743 (శ 1452)

బ్రహ్మపురులు. *brahmapurulu* బ్రాహ్మణవాసులు *The brahmin inhabitants* (1) కావయనాయకుడు— మండరాజుసేనాని —మహేశ్వరునిం బ్రతిష్ఠించి — తూంబత్తి దక్షిణదిగ్భాగమునందు దేవభోగముగా నిచ్చిన పొలము ఖ ౧౦౦। బ్రహ్మపురులు కొమ్మనభట్ల దత్తనభట్ల ఖ ౩ పోనభట్ల ఖ ౩ సూర్యభట్ల ఖ ౩ కొమెరభట్ల ఖ ౫ లిజ్జనభట్ల ఖ ౨ కామనభట్ల ఖ ౧ SII X, 89 (శ 1064) (2) బ్రహ్మపురులు కొండెభట్లు ఖ ౧ న ౧౦ దాసెభట్లు ఖ ౧ న ౧౦ వల్లుభొల్లెభట్లు న ౧౦।.

SII X, 98 (3) మల్లిఖార్జునదేవర బ్రహ్మపురులుంగాం బెట్టిన పొలము - దుర్గనభట్లకు ఖ ౨ పెద్దదేవరభట్లకు ఖ ౨ నాగనభట్లకు ఖ ౨ SII X, 159 (శ 1088)

బ్రహ్మమహారాజు. *brahmamahārāju* ఇది యొక బిరుదు కవిబ్రహ్మ, కవిసార్వభౌమ వంటి బిరుదు వేదములకు ప్రభువు *A title* (1) యథా ఆపస్తంభసూత్రాయ భారద్వాజగోత్రాయరభట్టస్య పౌత్రాయ స్వధర్మానుష్ఠానపరస్య రామదేవస్య పుత్రాయ సమస్త భువనాశ్రయ బ్రహ్మమహారాజు ఇతి ప్రసిద్ధాయ అంకయనామ్నే (రాజరాజుమండ తామ్రశాసనము) భారతి స్వభాను శ్రావణము (1) కులోత్తుంగ చోడబ్రహ్మమహారాజః। (2) సేనాపతౌ రాజరాజ బ్రహ్మమహారాజో భాగ చతుష్టయవాన్ కొమార నారాయణ బ్రహ్మమహారాజో భాగద్వయావాన్ EI V, 10. (శ 1024)

బ్రహ్మమారాయడు: *brahmamārāyadu* బ్రహ్మమహారాయడు ఒక బిరుదము *A title* (1) రాయూరి ఆద్యుడు ఇటిల సోమనాయకు పురవరి రాజశిఖామణి గంగ్గబ్రహ్మమారాయండైన దొమ్మన SII V, 1098–99 (శ 1053) (2) ఇవి సంధివిగ్రహి రాజమనోహర బ్రహ్మరాయనిద్రలు SII IV, 1226 (3) కలింగ్గనంతవమ్మమహారాజులైన సేనాపతి చోడయయై గంగ్గకులతిలక బ్రహ్మమారాయడు SII IV, 131

బ్రహ్మవసంతోత్సవము· *brahmavasamtōtsavamu* ఒకానొక గొప్ప ఉత్సవము *Grand annual festival of the deity* ప్రతిమానం భూషయతః ఫణీశ్వరగిరౌ శితుః। వివిధాపూపనైవేద్య విభవోత్యాదనాయ చ। తత్రైవ స్వామినో బ్రహ్మవసంతోత్సవయో రపి। నానాగంధోపచారాయ నైవేద్యాయ విశిష్యచ। EI XIX, 14 (శ 1585)

బ్రహ్మవీణాస్వస్త్యయనము *bramavīnāsvasthyayanamu* బ్రహ్మవీణను వాయించి స్వస్త్యయనము చెప్పుట బ్రహ్మవీణ యొక వీణా విశేషము *Brahmavīna is a variety of Indian lute The benediction after playing on the Brahmavīna* శ్రీ కూర్మనాథుని బ్రహ్మవీణాస్వస్త్యయనమునకు మహాపాత్ర బ్రాహ్మణదాన పండితులు నట్టువునికి నిత్యకాంద్రకుంగా నెల నప్పాలు ౨౬ విద్యలు ౪౦ యింటికింగా భండరునం బెట్టిన మాడలు ౩ సింహాశిత్య లిద్దఱకు దినమున నిద్దుము కూడు రెండు విద్యాలకు బెటిన మాడలు ౮। స్వస్తిశ్రీ శాకవర్షే రవిరవిగణితే మేష శాక్ల్యాం చతుర్థ్యాం సోయం శుక్రస్య వారే వరక మరవిభో బ్రాహ్మ వీణాభి నేతుః। చత్వారింశత్సువీధి రపి చ షడధికాం వింశతిం పిష్టకానాం భండారే తస్య మాడత్రితయ ముపనిధాయాకరోద్యావదిందు అష్టౌమాడాన్పుర దణ్డా గాయిన్యోమ్మార్గణ యుగ్మకం। అన్నం పీఠిద్వయం చక్రే వరం స్వస్త్యయనం విభోః। SII V, 1150 (శ 1212)

బ్రహ్మహత్య : *brahmahatya* బ్రాహ్మణహత్య *The slaughter of a brahmin* యీ ధర్మానకు యెవ్వరు గనుక తప్పినాను గోహత్య బ్రహ్మహత్య స్త్రీహత్య మొదలైన పాపాలు చేసిన దోషానం బోవు వారు। SII IV, 280 (శ 1478)

బ్రహ్మాండము : *brahmāṃdamu* షోడశ మహాదానములలో నొకటి *One of the sixteen great gifts*

సమగ్రహారాన్ దదతో గ్రహారదానం కియద్యస్య వదాన్యమౌతేః।
కింవా బ్రహ్మాత్యఖిలవిశ్వచక్ర బ్రహ్మాండ దాతుః కిమదేయమస్తు।
(ఇమ్మడి నరసింహారాయలు) EI VII 8 (శ 1427)

బ్రహ్మాధిరాయరు . *brahmādhirāyaru* బ్రాహ్మణశ్రేష్ఠుడు ద్విజపతి ఒకానొక బ్రాహ్మణ బిరుదు *The lord of the Brahmanas, A title of the Brahmana* చాలుక్యవంశతిలకస్య పరాంతకస్య సేనాధిపో ద్విజపతి సుజన స్తుతోయం। సప్తమో విష్ణువర్ధనులైన త్రిభువన చక్రవర్తి శ్రీ కులోత్తుంగచోడదేవర ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సర ముత్తరాయన సంక్రాంతి నిమిత్తమునం శ్రీ పరాంతక బ్రహ్మాధిరాయరు శ్రీ భీమేశ్వర మహాదేవరకుం బెట్టిన యఖణ్డవర్తి లోహదణ్డుదివియ SII IV 1324 (శ 1084)

బ్రా

బ్రాహ్మణదేయము : *brāhmanadēyamu* బ్రాహ్మణున కిచ్చిన దానము *Gift to the brahmin* కౌణ్డిన్యస గోత్రాయ తైత్తిరియ సబ్రహ్మచారిణే (భ్యాం) యజ్ఞశమ్మణః పుత్రా(భ్యాం) వప్పశమ్మణాయ సర్వశర్మణాయ చ త్రిణ్యపి గామకాదత్తా(భ్యాం) బ్రాహ్మణదేయం కృత్వాద్విజభోగో విసృష్టస్తదుష్మాభిః శ్రోతవ్యం ఆజ్ఞా చ కర్తవ్యా। EI XXXI, 5

బ్రాహ్మణవృత్తులు . *brāhmanavrttulu* బ్రాహ్మణులకు జీవనాధారముగా నిచ్చిన భూములు మొదలగునవి *Lands etc , granted as a means of subsistance to brahmins* శ్రీమతు రేచెఱ్ల పిల్లల మఱ్ఱి బేతిరెడ్డి పెండ్లము ఎఱకసానమ్మంగారు పిల్లలమఱ్ఱిని తన పేరను శ్రీ ఎఱకేశ్వర దేవరం బ్రతిష్ఠ నేసి ఆదేవరకు అంగభోగ రంగభోగాది సమస్త పూజాసిధ్యర్థమై దమ పెట్టిన దేవవృత్తులలో బ్రాహ్మణవృత్తులుం దమ తోంటల పొలముం దక్కనున్నంత నీరు నేలను వెలిపొలము అంద నాలుగు మఱ్ఱునూ HAS 13–37 (శ 1180)

బ్రాహ్మణోపభోగము . *brāhmanōpabhōgamu* బ్రాహ్మణానుభవము బ్రాహ్మణ వినియోగము *Enjoyment of the brahmin* బాగి పోతయారాజుల రాజ్య మఖిలజనసుఖప్రదం బై ప్రవర్తిల్లుచుండ శపవ్వతంబున మల్లికార్జున దేవునకానందికేశ్వరుం బ్రతిష్ఠించి బ్రాహ్మణోపభోగంబులుగా బెక్కగ్రహారము లిచ్చి SII X 541

బ్రాహ్మలు: *brāhmalu* బ్రాహ్మణులు *Brahmins* (వ బ్రాహ్మడు) శ్రీ కూర్మదేవర నిత్యతూమెండు ప్రాలనివేద్య మారగించ్చిన ప్రసాద మిద్దఱు బ్రాహ్మల కాచంద్రాకర్కము సెల్లునట్టుగా బుడ్డిసెట్టి పెట్టిన గండమాడలు SII V, 1298 (శ 1160)

బ్రూ

బ్రూణహత్య. brūnahatya భ్రూణహత్య గర్భమందలి (శిశువు) పిండమును జంపుట Killing of an embryo యీ స్వాస్థ్యానక్కు యిందుకు యెవ్వడు అవరోధం దలంచినా కాశి గయ ప్రయాగ మందు గోహత్య బ్రహ్మహత్య బ్రూణహత్య చేశిన పాపాన బోవువాండు N I Rapur, 49 (శ 1559)

భ

భ. bha పవర్గ చతుర్థాక్షరము మహాప్రాణము వర్గతృతీయాక్షరమును, అల్పప్రాణమును నగు 'బ'కారమునకు మారుగా వర్గచతుర్థాక్షరమును, మహాప్రాణమును నగు 'భ' కొన్ని శాసనపదములం దుపయోగింపబడినది The use of aspirate fourth letter for nonaspirate third letter (bha for ba) in certain words శ్రీ శకవర్షంభులు SII VI, 939. (శ 1259), ఇంత వట్టును పూర్తిగా భడసి SII VI, 815 (శ 1289), భంగారము సురటి, భంగారం గొడుగు SII IV, 1344 (శ 1392) చెరువులు భావులు SII IV, 709 (శ 1480)

భంగారంగొడుగు bhamgāramgodugu బంగారముతో చేయబడిన గొడుగు A golden parasol, పోతానేనింగారు భంగారంపాలికిన్ని భంగారంగొడుగున్ను భంగారంసురటిన్ని మోచాలు నుఱున్ను కంచ్చు బళ్యాలు రెండున్ను పట్టునేతున్ను సమర్పణ సేసెను SII, IV, 1344 (శ 1392)

భంగారంపాలికి. bhamgārampāliki బంగారు పాలకి A golden palanquin చూడు భంగారంగొడుగు See bhamgāramgodugu

భంగారంసురటి. bhangāramsuraṭi బంగారుచామరము A golden whisk చూడు భంగారంగొడుగు See bhamgāramugodugu

భంగారముగుడి. bhamgāramugudi (సం కనకప్రాసాదము) బంగారముతో చేయబడిన గుడి కానుకగా నీయబడిన చిన్న బంగారు గుడి A gift of a miniature temple made of gold కుడుక శ్రీగిరన్నంగారు తమతండ్రి మల్లాప్రెగడంగారికిన్ని తమతల్లి మల్లమంగారికిన్ని పుణ్యముగాను దాక్షారామ భీమేశ్వరలింగానకు భంగారము గుడి సమర్పించెను "దాక్షారామ పురాధిపాయ కుడుక శ్రీమల్లయ శ్రీగిరిభీమేశాయ సమార్పణవత్సుకనకప్రాసాద మత్యుజ్వలం" SII IV 1354 (శ, 1376)

భండరకటుపహిండి. bhamadrakaṭupahimdi దేవుని భండారమునందు పూటగా పెట్టిన ధనము Money deposited in the temple treasury as a bond or security శ్రీనరసింహ్వనాథునికి నిత్యమున్ను రాత్రి పెజ్జ అవసరమందును ఆలవట్టము వణిమాఱను శ్రీకృష్ణనాయుని కొడ్కు పిళ్ళమహాసేనాపతికిని శ్రీ భండారమందు మాత్ననిధి పెటిన భండరకటుపహిడి పనుమాడలు SII. VI, 1016 (శ 1324)

భండారము: bhamdāramu కోశాధ్యక్షుడు Treasurer (1) శ్రీమతు భండారము గుండనపెగ్గడ కొడ్కు ప్రోలియపెగ్గడ SII IV, 687 (శ 1077) (2) శ్రీమన్మహామండలేశ్వర కొండపడ్మటి మంట్రాజుల భండారము ప్రోలెపెగ్గడ SII IV, 688 (శ 1094)

భండారము bhamdāramu కోశము దేవుని వినియోగమునకు భూరూపకముగా భండారమున కిచ్చిన ద్రవ్యము Endowment of land lien of cash or money given into the treasury of the deity (1) అంగరంగభోగపరివారక పల్లాయ నైమిత్తికములకు భండారముగా నిచ్చిన చేనుగుంటలు ౧౫౦౦ NI Ongole, 89. (శ 1176) (2) శ్రీ కూర్మనాథదేవరకు యిరంవఖపను పూట్లు క్షేత్రము భండరవ కలంపి గ్రామనకు నున్న విడిచిరి "కోశే శ్రీకూర్మనాథస్య దీయ్యతే దీప మూల్యకం" SII 1198-99 (శ 1278)

భండారవ్యాపారి: bhamdāravyāpāri కోరివ్యాపారము చేయువాడు సాహుకారు Banker Wholesale merchant పాట్నూరివీటి భండార వ్యాపారి మారిసెటింగారు శ్రీనరసింహ్వనాథునికి నిత్యమున్ను మాపటి ధూప అవసరమందు ఒక దొండవనమాల SII VI, 880 (శ 1322)

భండారి bhamdāri కోష్ఠాగారాధిపతి Person in charge of the store-house (1) శ్రీకాకొలని శ్రీవల్లభునికి భండారి కొండపరెడి కొడుకు పోతిరడి SII. IV, 983 (శ 1188) (2) ప్రేంపల్లి శ్రీభావదేవరగుడి స్థానపతి విష్ణువర్ధన పండితులు దేవకమ్మిఁ భావనారాయణ బ్రహ్మమారాయణ్డును భణ్డారి మధుసూదనుణ్డును SII VI, 200

భండారు bhamdāru ఉగ్రాణాధికారి Manager of the store-house ధనదప్రోలి శ్రీగోకెశ్వరదేవర భండారు ముప్పననాయకుండు SII. VI, 211 (శ 1099)

భండారుఅధికారి. bhamdāruadhikāri దేవకోశాధికారి లేక ఉగ్రాణాధికారి Superintendent of the temple treasury or store-house కపిలేశ్వర మహారాయల రాజ్యాన రఘుదేవనరేంద్రమహాపాత్రులు రాజమహేంద్రవరపు రాజ్యం వలి కాలమందును శ్రీ త్రినేత్రదేవగణపిళరు భండ్డారు అధికారి శ్రీపురోహిత శ్రీ విశ్వేశ్వర పురోహితుల అధికారమందును SII. V, 100

భండారువు. bhamdāruvu భండారము A store house (1) శ్రీ మన్మహామండలిక భీమెనాయకుని సంధివిగ్రహి సోమనపెగ్గడ అఖండ వర్తి దీవమునకుం బెట్టిన గొఱియలు ౫౫। వీనిం తేకొని వెన్నయబోయండు నిత్యమానెండు నెయి దేవభండారువునకుం బోయంగల వాండు। SII VI 133. (శ, 1069) (2) శ్రీ గోళగిరి విమల

శివాచార్య్యర్కలు శ్రీపాదపద్మారాధకు లైన శ్రీమతు ధర్మ్మర్ శివాచార్య్యర్కలు శ్రీ త్రిపురాంతక శ్రీ మహాదేవరకు భండారువు మరము సేయించిరి SII X 315 (శ 1169) (8) దేవర భండారువుగ గండ పెట్టెడి వాడు బాచె SII X 334 (శ 1178)

భండికట్ట. *bhamdikatta* మోపు ద్రవ్యపోటలిక *A bale of goods* చీరమలవం బాదిక భండికట్టం బాదిక తలకట్టం విసాము సాలియ చీర భండికట్ట నడ్డువు SII VI 637 (శ 1069)

భండిదారి: *bhamdidari* బండ్లునడుచు మార్గము *Cart track* ఉత్తరతః భండిధారి సీమా ఈశాన్యతః కలుమేట చెదలువాడ భండిధారి ముచ్చింద్దసీమా। EI. IV 33 (శ 1124)

భక్తుడు. *bhaktudu* పురుషనామాంతమున నుప్రయుక్తమగు పదము *The suffix to names of certain persons* కప్పెర సూయభక్తుని కొడుకు అంన్నయభక్తునిచే విలిచి ఇచ్చినదత్తి రేగడుముత్తుమున 8 SII X 488 (శ 1221)

భక్తుడు *bhaktudu.* గ్రావకారుల నామాంత బిరుదు *Suffix to the names of masons* వీరేశ్వరుని దేవుళం సేసిన కాశవారు దరణకోట బనువా భక్తుండు। వడ్ల బనువా భక్తుండు। శికాండ్లు సిద్ధులనంద్ది అలింగయ్య కాశధరి నాగాభక్తుండు అంగాభక్తుండు వీరాభక్తుండు SII IV 702. (శ 1440)

భగవతిదేవి. *bhagavatidevi* పార్వతీదేవి దుర్గ *Goddess parvati-the spouse of Siva*

> సీ। భూమురవంశుణ్ణు వాసవనిళళోగి బణపతి సౌజన్యగుణయుతుణ్ణు దీర్ఘాని భగవతిదేవి దేవాలయమున ముందటం గడు ఘనతరముగ మణ్డప మెత్తించె EI IV, 45 (శ 997)

భటరలు. *bhataralu* భట్టారకుడు దేవుడు *A god, deity* ఇరుగణ్ణు గాడ్లపట్టుసేను భటరళకు రట్టొడి ఇచ్చినది SII X 34

భటవృత్తి మాన్యము *bhatavrittimanyamu* బ్రాహ్మణమాన్యము *Inam of Brahmin* కోనేటి చినతింమానాయనింగారు ఇచ్చిన చెరువు ధర్మశాసనం గ్రామానను పండిన నానాధాన్యానకు నగరి కమతాలను ములువులను భటవృత్తి మాన్యాలును సహా విత్తిన పుటికల పుట్టికి కుంచడు మేర సాగిన్తిమి. NI Nellore 124 (శ 1504)

భటాగ్రహారము. *bhatagraharamu* భట్టాగ్రహారము బ్రాహ్మణాగ్రహారము *A brahmin agrahara* శ్రీమతు వెంకటాద్రి అయ్యవారు జీవరతుభట్లు నందిరాజుకు యిచ్చిన ధర్మశాసనం మేము యేలి ఉదయగిరికిం జెలిపచ్చి చెరువుపల్లి అని గ్రామం రామాభట్ల అయ్యవారికి పుణ్యంగాను నీకు భటగ్రహారంగాను మేమును యిస్తిమి. NI.Kanigiri, 17 (శ 1457)

భటుడు: *bhatudu* యోధుడు *Warrior Soldier* రెండవ విష్ణువర్ధనుని శాసనము పల్లి రాష్ట్రే కోరెకినామ గ్రామం సంపదత్తః గ్రామేయకాన్ రాజపురుషతలవార దణ్డనాయక రాష్ట్రిక దూత భట నట చేటక పరిచారక నియుక్తాధ్యక్ష ప్రశాస్త్రి సమాహర్త్రి నాయకాళ్ళ ఆజ్ఞాపయతి EI XXXI 12 (669 A D)

భటుడు *bhatudu* సైనికుడు ఆరెకుడు గ్రామదత్త శాసనములలో సాధారణముగా నీపదము అచట భటప్రవేశమను స్వామ్యమందు ప్రయోగింపబడుచున్నది *A soldier, a police man generally used with an important privilege of a gift village* ఖల్లు ఖండ విషయే మహాసామన్త। దండనాయక। దండపాసిక। అంతరంగ। కుమారామాత్య। ఉపరిక। విషయపతి। గ్రామపతి। భాగిభోగ్యాది విషయజనపదానాం అన్యాంశ్చ చాట భట వల్లభ జాతీయాన్ యథార్హః మానయతి ఆతిశతి చ విదిత మస్తు EI XXIV 133

భట్టారకుడు: *bhattarakudu* (సం భట్టారకః) పండితోత్తముడు *An epithet applied to great and learned men* పినపాడు శాసనము దాశా కోమటివేమనామ నృపతిః పాత్రం గురుః శంకరః స్థానం చేబ్రోనపాడు రత్ర తు కవిః శ్రీనాథ భట్టారకః EI XXXI 41

భట్టారిక: *bhattarika* గ్రామదేవత *A Village goddess* గ్రామోయం శ్రీమత్ కాఞ్చీపొట్టి భట్టారికాయాం బలి నివేద్య చరు నిమిత్తాయ ప్రదత్తః EI XXXII, 24 (089 811 A D)

భట్టు *bhattu* విద్యావంతుడు వేదజ్ఞుడు విద్యావంతు లగు బ్రాహ్మణ నామములతో చేర్చు బిరుదము *A brahmin who professes the knowledge of vedas, a title of respect or distinction used with brahmin names* (1) ఆజ్ఞప్తి రస్య కటకాధరాజః కాప్యానాం కర్త్తార నన్నియభట్టో లేఖకో గండాచార్య్యః। EI IV, 43 (శ 975) (2) అత్తమభట్ట, భాష్కరభట్ట భీమయభట్ట నారాయణభట్ట EI V, 10, (శ 1024)

భట్టోపాధ్యాయులు *bhattopadhyayulu* భట్ట + ఉపాధ్యాయులు ప్రసిద్ధ బ్రాహ్మణపండితాచార్యుల బిరుదునామము *Suffix to the names learned brahmin teacher, title of a learned brahmin teacher* శ్రీ కులోత్తుంగ చోడదేవర విజయరాజ్య సంవత్సరము ల కొడ్డు నీలగ్రీవభట్టోపాధ్యాయుల ముద్రాచాయ్యర్కనన్తభట్టోపాధ్యాయ సోమయాజులునుం కుమారస్వామి భట్టోపాధ్యాయ తరుణేందుశేఖర భట్టోపాధ్యాయ వాజపేయయాజుల కొడుక యజ్ఞమూర్తిభట్లు SII IV, 1186 (శ 1075)

భట్లు *bhatlu* భట్టు విద్యావంతుడు వేదజ్ఞుడు విద్యావంతులగు బ్రాహ్మణనామములకు చేర్చు బిరుదము *(1) A brahmin who professes a knowledge of the vedas or belongs to a family in which they have been taught (W) (2) A title of respect or distinction used with propernames (A)* (1) పెరువలి నగ్గియ షడంగవిభట్లు SII. X, 6 (శ 965) (2) బ్రహ్మపురులు కొమ్మనభట్ల దత్తనభట్ల ప్రోలెభట్ల కొమరెభట్ల SII X, 89 (శ 1054)

భడారి. *bhadāri* దేవుడు *Deity,*

క॥ జలధి రసేందు శకసమ
ములుగా నెఱియందు మకరమున సంక్రాంతిని
వలివేరి భడారికి ని
శ్చలమతి దీపంబు నిలిపెం జంద్రార్కముగాను॥
SII X, III (శ 1064)

భద్రృమండపము. *bhadrmamdapamu* భద్రము భద్రమంటపము శ్రీ మృకండేశ్వరదేవరకు ముందటి భద్రృమండపమును అందు ముత్తడపున్ను కళ్యాణమండపమున్ను దేవరకు నానాభరణమున్ను SII. V, 118 (శ 1860)

భద్రమస్తు. *bhadramastu* (సం భద్రం + అస్తు) శుభ మగుగాక శాసనారంభమున మంగళవాచకము *A benedictory expression at the commencement of the inscription*

భద్రమస్తు శివశాసనాయ సంచ్ఛంద్రప్రతివిధానహేతవే
యన్యవాది మదహ స్తి హ స్తకస్ఫోటనాయ ఘటనే వశీయసే।
SII V 168 (శ 1090)

భద్రము. *bhadramu* భోగమంటపము *An open hall or porch for the God in which festivals are celebrated* శ్రీమన్మహామండలేశ్వర సింగయ్యదేవమహారాజులు శేయించ్చిన ధర్మ్మాలు ఆ ముందరను తొమ్మిదిఅంకణాల రంగమంటపమున్ను। ఆముందరను। భోగ మంటప మైన మూండు అంకణాల భద్రమున్ను కటించ్చి। SII V,189 (శ 1440)

భరణి. *bharani* భరణి నక్షత్రము *The second lunar mansion* శ్రీ కూమ్మనాథదేవరకు లక్ష్మి భూమి సహితముగా మానంప్రతి భరణి నక్షత్రము బలిప్రదానపూర్వకముగా గ్రామప్రదక్షిణము వేంచేయుటకు ఆరగించ్చిడి నివేద్యములు SII V, 1275 (శ 1155)

భలన్దనసగోత్రము· *bhalandanasagōtramu* ఒకానొక బ్రాహ్మణ ఋషి గోత్రము *The lineage of a sage* భలన్దనసగోత్రో దామ స్వామి APGAS-6

భవిడిసంకులు: *bhavidisamkulu* భమిడిసంకులు బంగారుశంఖ వలయములు ఆభరణవిశేషము *A kind of ornament* దానయ నాయంకవారు పెట్టిన సొమ్ములు శ్రీ బలిదేవరకు వద్దాలు ౨ భవిడి సంకులు ౨ SII X, 451 (శ 1202)

భవుడు. *bhavudu* రుద్రుడు పదునొకండను సంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for number eleven* శాకే శశాంక భువభుగ్భవ సంమితేబ్దే SII X, 254 (శ 1181)

భా

భాగ *bhāga* (వ భాగ్) తోట *Garden*

సీ కళమియ్య సాహేబు ఖనకీర్తి రంజిల్ల
శేఖు హుస్యానకు చెల్వు మమర,
పల్లావరంబున ప్రఖ్యాత మైనట్టి
పేట గావించ్చెను పేర్మిశోడ,
జగదేకవిఖ్యాతి జనపతు లెన్నంగ్గా
సంత్త సాగించ్చెను శాశ్వతముగ
సకలజనాధారసరణి యై దనరంగ్గ
భావిలు కల్పించ్చెను ప్రౌఢి మెరయ
సై దిభురాహేము సాహెబు పేరిట
విభురాము భాగని వెలయజేశె
గంరావథంబ్బున గంభీర మైనట్టి
చావళ్ల గట్టించ్చె సాస్వతముగ
గీ అనుచు వ్రజీలు మన్నీలు అభినుతింప్ప
వెలశివి ధరలోన వినుతికెక్క
శేఖు ఆలావద్దీనుగభాజాబ్దిసేకరమున
శేకు ముసామియ్య నృపాలశేఖరముంగా।
SII X, 780.

భాట: *bhāta* మార్గము *Highway* కలిగిరి వెంకటాచలంగారు ముత్యాలపాటి పొలంలో కాశీరామేశ్వరపు భాటలో కోనేరు త్రవ్వించ్చి NI Gudur, 83 (శ 1718)

భానుడు: *bhānudu* ఆదిత్యుండు (ద్వాదశాదిత్యులు) వంద్రెండవసంఖ్య కుదాహరణము *A symbolic expression for number twelve* శాకాబ్దె నిధి భాను భూవరిమితే మేషస్థితే భాన్కరే। SII. X, 210 (శ 1129)

భానువారము: *bhānuvāramu* ఆదివారము *Sunday* సకవరుషంబులు నేంటి చైత్ర బహుళ పంచమి భానువారము నాండు SII, VI, 816 (శ 1289)

భారద్వాజగోత్రము· *bhāradvājagōtramu* బ్రాహ్మణేతర వంశము నకు చెందిన ఒకానొక ఋషిగోత్రము *The lineage of a non-brahmin family claiming descent from sage Bharadvāja* (1) భారద్వాజగోత్ర రాయవల్లభ మహాసేనాపతి పెండ్లము మేడమదేవి. SII VI, 936. (శ 1202), (2) భారద్వాజగోత్రోద్భవ వీరకూట కుశీశ్వర పురుషోత్తమదేవరాజుల కొడుకు నరసింహరాయలు SII VI, 988 (శ 1270) (3) భారద్వాజగోత్ర పవిత్ర పట్టంగతారి రాయబసువ శంకర్కర మీసరగండ సోమవంశోద్భవు లైన వీరగొట్టపు సౌభాగ్యదేవమహారాజులు SII IV, 1343

భారద్వాజసగోత్రము *bhāradvājasagōtramu* స్మార్త వైష్ణవకుల బ్రాహ్మణగోత్రము *The lineage of families belonging to both vaishnava and nonvaishnava brahmin sects coming down from the sage Parasara* (1)భారద్వాజసగోత్రాయ మాదిశమ్మణె IA VI, 38. (శ 618)

(2) జగతి ప్రథితాన్వరామరాణాం చరణం వాజసనేయామస్తి భూయః।
శ్రుతి చోదిత ధర్మయుక్తాం వరయోగీశ్వర యాజ్ఞవల్క్యగృహ్యా॥
తత్ర భవ ద్భరద్వాజ గోత్రః పాత్ర ద్విజోత్తమః।
కల్వకొఱ్ఱునివా స్తవ్యో నామ్నా పాలియ పెద్దియా॥
IA. VII, 15 (శ 867).

(8) శ్రీధరభట్టః నారాయణభట్టః ఇతి భారద్వాజ గోత్రజాః। EI. V, 10. (శ 1024) (4) భారద్వాజ గోత్రః ప్రోలెశమ్మార్య (వైష్ణవుడు) SII V, 1231.

భార్గవగోత్రము. *bhārgavagōtramu* ఒక బ్రాహ్మణేతరకులగోత్రము *The lineage of a nonbrahmin family claiming descent from sage Bhargava* శ్రీమహామండలేశ్వర రామరాజు తిరుమల రాజయ్యదేవమహారాజులుంగారు భార్గవగోత్ర అపస్తంభసూత్ర యజుః శాఖాధ్యాయులైన కృష్ణంపండితులు SII IV, 698 (శ 1486)

భావ: *bhāva* భావనామ సంవత్సరము *The eigth cyclic year of the Indian calendar* స్వస్తిశ్రీ సకవర్షంబులు ౧౦౭౬ గు నేంటి భావసంవత్సర మార్గశిర శుద్ధ ౧౬ గురువారమున SII X, 184. (శ 1076)

భావి *bhāvi* బావి *Well* శ్రీ చక్రధరుడు తమతల్లి తండ్రికి ధర్మము గాను సుకృతంగాను కట్టించినట్టి భావి NI Ongole, 62. (శ 1455)

భి

భిల్లతరువు: *bhillataruvu* లోధ్రవృక్షము *The lodhra tree* అథా గ్రామసీమా। అతః కపిత్థ విష తరుమధ్యమతో భిల్లతరుః EI V, 14 (శ 1191).

భు

భుక్తిసాసనము: *bhuktisāsanamu* భుక్తిశాసనము భుక్తము లేక అనుభవముకొఱ కిచ్చిన శాసనము *Edict for the possession or enjoyment* రాజ్యమున మనుచు వచ్చిన లకుళీశ్వరులు స్థానము వడసి భుక్తిసాసనము SII VI, 114

భుజకీర్తి · *bhujakīrti* వంకి, బాహుపురి *A bracelet worn on the upper arm* శ్రీ వీరప్రతాప శ్రీ వీరకృష్ణరాయమహారాయలు శ్రీ తిరువెంగళనాథదేవునికి సమర్పించ్చిన తిరువాభరణాలు భుజకీర్తి జోడు ౧ క్కి ముత్యాలు ౩౨౨ కెంపులు ౩౬౦ నీలాలు ౮ పాతవళ్రాలు ౨౦౭ T T D E S III, 60 (శ 1485)

భుజగపతితిథి : *bhujagapatitithi* నవమితిథి *The ninth lunar day in a month* శాకాబ్దే శిఖరశ్మి ఉతిధర దినకృత్ సమ్మితే శుక్లపక్షే కన్యార్కేర్క జీవవారే భుజగపతితిథౌ శ్రీ నృసింహస్యభక్త్యా॥ SII VI, 968 (శ 1271)

భుజబలమాడ : *bhujabalamāḍa* నాణ్య విశేషము *A kind of coin* శొంట్టోజు తమ తండ్రికి ధర్మ్మార్థవుగా సంధ్యాదీపమునకుం బెట్టిన భుజబలమాడలు ఒక్కండు।, SII V, 191

భుజము · *bhujamu* చేయి రెండను సంఖ్యకు సాంకేతికపదము. *A Symbolic expression for number two* శాకాబ్దె భుజ దంతి శేంథు గణితే. SII X 147 (శ 1082)

భూ

భూత్తము · *bhūttamu* పృథివ్యాదిభూతములు అయిదు అను సంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for number five* శకాబ్దోచ్చయే భూతే శాసన ఖేందు గణితే। SII IV, 1094 (శ 1055)

భూదానము : *bhūdānamu* భూమిదానము ఉత్తమదానములలో నొకటి అన్నం దధి మధు త్రాణం గో భూ రుక్మాశ్వ హస్తినః। దానాన్యుత్తమదానాని ఉత్తమ ద్రవ్య దానతః। *Gift of land, one of the best gifts Food, curds, honey, protection, cow, land, gold, horse, elephant, the gifts of these are best (History of Dharmasastra Vol, II Part II P 847)* చూడుడు- కన్యాదానము *(See Kanyādānamu)*

భూమి . *bhūmi* భూదేవి *The Goddess of Earth* శ్రీకూమ్మార నాథదేవరకు లక్ష్మీభూమి సహితముగా మాసంప్రతి భరణినక్షత్రము బలి ప్రదాన పూర్వ్వకముగా గ్రామప్రదక్షిణము వేంచేయుటకును ఆరగించ్చిడి నివేద్యములు SII VI, 275 (శ 1155)

భూమి · *bhūmi* రాష్ట్రవిభాగము *A geographical division* శ్రీశైలభూమిని అమ్మనంబ్రోలి సీమలో రామతీర్థం సర్వాగ్రహారమున్ను EI XXI, 267

భూమిచ్ఛిద్రన్యాయము. *bhūmicchidranyāyamu* అటవీభూములను గాని, వ్యవసాయము చేయక విడువబడిన మెట్ట, బీడు భూములనుగాని సేద్యమున కనువుపరచి, దానిపై ఎట్టి పన్నును చెల్లింపక ఆ భూముల భుక్తపరచుకొను పద్ధతి *The custom of allowing one bringing a piece of fallow or jungle land under cultivation and en joying it without payment of rent It speaks of an old custom according to which a person who brings a piece of fallow or jungle land under cultivation for the first time, was allowed to enjoy it without paying any rent* తాంవవా గ్రామ వాహిర పంచాత్రింశత్గ్రామేణ సార్ధం గోనత్త విషయోయం ప్రసిద్ధాక్ప్రతుస్సీమావచ్ఛిన్నః సజలస్థలసర్వ్వపీడావివర్జితః అభట్ట భట్టాప్రవేశో భూమిచ్ఛిద్రపిధానన్యాయేనా చంద్రాక్కార్క ఉతి సమకాలం (మూడవప్రవహస్తుని నరిసీపట్నం శాసనం) EI XI, 14 (శ 967)

భూమిచ్ఛిద్రన్యాయము · *bhūmicchidranyāyamu* రాజునకు గాని, దానక ర్తకుగాని భూగర్భమున నున్న ఖనిజనిధినిక్షేపములపై గల స్వామ్యము *Royal right or the right of the donor to the mineral resources and treasure–trace* చూడుడు భూమిచ్ఛిద్రన్యాయము

భూరిదానము . *bhūridānamu* బంగారము దానముగా నిచ్చుట దశ మహాదానములలో నొకటి కనకాశ్వ తిలా నాగా దాసీరథ మహీగృహాః। కన్యాచ కపిలా ధేను ర్మహాదానాని వై దశః *Gift of gold–One of the ten great gifts (History of Dharmasastra Vol II.*

Part II P 869) భూదానం భూరిదానం రథ తురగ సదా దాన మన్న ప్రదానం కుప్పాంబా కల్పవల్లీ ముహు రకృత సతాం వయ్యర్ఘ శయ్యా ప్రదానం H A. S 13-50 (శ 1198)

భృ

భృంగిమఠము : *bhrmgimathamu* శ్రీశైలక్షేత్రమున మన్న ప్రసిద్ధ శైవమఠము కాకతి గణపతిదేవమహారాజులు విజయముసేని శ్రీపర్వతమున సురేశనాథదేవర సంతానము భృంగిమఠము రక్షించి SII. X, 376

భృగువారము : *bhrguvāramu* గురువారము *Thursday* స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు అవుదేంటి దుందుభి యను సంవత్సర మాఖ శు ౧౫ భృగువార, నాండు NI Kandukur 46 (శ 1604).

భే

భేరి : *bhēri* వాద్య విశేషము *A kettle drum* వీరనరసింహరాజుల మహాదేవి గంగామహాదేవి నరసింహ్యానాథునికి సమర్పణ చేసిన గంగా నరసింహ భోగానకు ఈ భోగపరీక్ష జనార్దన మహాసేనాపతులు భోగానికై గొలిచిడి శ్రీ అవజముని భేరిని వాయించిటి జానక నుందరా SII VI, 1052 (శ 1272)

భై

భైరవము : *bhairavamu* శైవసమయములలో నొకటి భైరవ, వామ, కాలాముఖ, మావిరడ, పాశుపత, శైవములను ఆరు శైవసమయములు *One of the six Saiva creeds or faiths* కుమారగిరి క్షేత్రాసక్త మానసానాం నియతానుష్ఠానరతానాం కృతప్రతిజ్ఞానాం తపోధన బ్రాహ్మణ క్షత్ర సన్యాసి వీరవ్రత మహేశ్వర శైవపాశుపత మహావ్రత కాళాముఖ యామిళ భైరవాదీనా మవ్యశనాచ్ఛాదనార్థ నిఖిల గ్రామాః పరిహృత సకలోపద్రవం ప్రతిపాదయతిస్మ। SII X, 465 (శ 1212)

భో

భోగజీతాలు : *bhōgajītālu* గుడిపరిచారకుల వేతనములు *The salaries of temple servants* శ్రీ మల్లాయరెడ్డిగారు చుండి పట్టణమందును శ్రీ జనార్దనదేవరను ప్రతిష్ఠ శేయించి గుడిన్ని మంటప మున్ను కట్టించి దేవర మహోత్సవాలకు పరివారము చేతను బంటుబడి దుగాండ్లున్ను ధారవోయించి తమ నగరను మానవతు మహోత్సవాలకు వర్లున్ను భోగజీతాలున్ను పెట్టించి NI Kandukur, 18 (శ 1880)

భోగపతి : *bhōgapati* కాపరి, రక్షకుడు *A herdsman* శ్రీభావ నారాయణ పెరుమాళ్ల నగరను అఖండదీపానకు భోగపతి వశమునం బెట్టిన గోవులు ౨౫ SII VI, 130 (శ 1207)

భోగపనులు *bhōgapanulu* దేవునికి నొనర్పు ధూపదీప నైవేద్యాది కార్యములు *The various services incense, food offering etc, to be performed to the deity* కాకతియ్య ప్రతాపరుద్ర దేవ మహారాజుల నగరినాయంకులు శ్రీమతు అహివిమోళయ నాయంకున్కు లకుం బడ్యముగాను చిమట భీమనాథదేవర గుడి భోగానకు భోగపనులకుగాను NI Podili, 6 (శ 1234)

భోగపరీక్ష *bhōgaparīksa* దేవునికి చేయు వివిధభోగకార్యపర్య వేక్షకుడు *The superintendent of the various enjoyments performed to the deity* (1) శ్రీకూర్మ్మభోగపరీక్ష కళింగ పరీక్షపాత్ర శ్రీపురుసోత్తమ దేవ కెనాంకర అధికారె SII V, 1156. (2) కళింగ పరీక్షస్య పురుషోత్తమజియ్యనస్య వెవరణకాళే భోగపరీక్ష కస్య నారాయణమహాసేనాపతి రధికారే ద్వారనాయకస్య కేశవనాథ పండితస్య హస్తే ఆజ్ఞపురస్వరం ఆచంద్రార్కం దత్తం SII V,1205

భోగమండపము *bhōgamamdapamu* దేవుని వినియోగము కొఱకు నైవేద్యాది పదార్థములు వండుకుకు నిర్మింపబడ్డ మండపము *A refectoy of the temple* (1) శ్రీ సాళువ తిమరసులుంగారు పూర్వాన రామే శ్వర దేవునికి సాగివచ్చే మడమూరు అర్ధమండప గర్భగృహములు నిచ్చి సిఖరం గట్టియ్యండంకున్ను భోగమండపం పరివార దేవరగళ్ళ ప్రాకారం కట్టించియ్యండంకున్ను NI Ongole, 71 (శ 1421) (2) తొలినిర్మితమై వుండిన గర్భగృహము ముందరి అంతరాళికమున్ను వదిలం శేయించ్చి। ఆముందరను నల్లశిలపురాళ్ళున్ను అంతరాళిక మును ఆముందరను తొమ్మిది అంకణాల రంగమంటపమున్ను। ఆముందరను భోగమంటప మైన మూండు అంకణాల భద్రమున్ను కట్టించి। SII IV, 789 (శ 1440)

భోగమహిషి *bhōgamahisi* భోగిని పట్టపురాణికాని రాజుభార్య *Wife of a king other than the one consecrated* శ్రీమన్మహా మండలేశ్వర నాగవంశోద్భవులైన మంగ్గనాంటి సెమ్మంగిరాజునకు శ్రీ భోగమహిషి యైన ఎఱక్కమహాదేవులకు నగ్రపుత్రుం డైన మన్నేరు సంక్యరాజు SII V, 55 (శ 1129)

భోగము *bhōgamu* (చూడుడు అంగరంగభోగములు) *The various kinds of enjoyments performed for the deity or idol* శ్రీ మన్మహామండలేశ్వర చోడెరాజు నాదిండ్ల మూలస్థానమహా దేవరకు నఖండవర్తిదీపమునకు నిచ్చిన గొఱియలు ఆ దేవరకు భోగార్థముగాం జోడెరాజు నొంచిన పాట నిచ్చిన ఖ ౧౩౦ SII IV, 663

భోగరాగాలు *bhōgarāgālu* అంగరంగభోగములు *The various kinds of enjoyments performed for the deity,* శ్రీంగారంతోం టలోం గల నారికళపుంగాయలు వీరేశ్వరుని భోగరాగాలకు దేగల పెద వీరాభక్తుండు SII IV, 702 (శ 1440)

భోగవట్టము *bhōgavattamu* భోగము + పట్టము. స్వాధీనపట్టా *Possession-deed* నీవు కాడికొండ్ల సముతువార్కి అపరితువార్కి సాలా బాదు భోగవట్ట నడిపించ్చేది ఆపరిమివారు గరకసాసాయను హాజితులేదు

సంగ్గు శాసనాలు తాడికొండ్డ పొలము భోగవట్ట చొప్పు హద్దుమద్దులను శావరాని జాగాలను సంగ్గు శాసనాలు వేయించ్చేది. SII X, 759 (శ 1585)

భోగసత్రము. *bhōgasatramu* దేవాలయమునకు చెందిన భోజన సత్రము *A feeding house attached to the temple* శ్రీ సర్వ లోకాశ్రయ శ్రీవిష్ణువర్ధన మహారాజులైన శ్రీ బెహారామహాపాత్రలు శ్రీసర్వరాజమహాపాత్రులుంగారు తమకుక్రయలబ్ధమై వచ్చినజంతవార్ఁటి సీమలోను ఉత్తరావల్లి గ్రామం శ్రీనరసింహనాథునికి తమకు ఇష్టార్థ సిద్ధిగానుభోగసత్రానకు ధారాపూర్వకం చేశి సమర్పించిరి SII. VI, 698 (శ 1447)

భోగస్త్రీ *bhōgastrī* పట్టాభిషిక్తురాలుకాని రాజభార్య భోగిని (శ ర) *A king's wife who is not anointed* శ్రీమన్మహామండలేశ్వర కోటకేతరాజుల భోగస్త్రీ యైన గుండదేవులు SII X, 252. (శ 1131)

భోగాంగన: *bhōgāmgana* పట్టాభిషిక్తురాలు కాని రాజభార్య *A king's wife who is not installed as a queen* తనకులాన్వయ వననిధి చేరాసానికి సూరమ జన్మించ్చె వనితారత్నము పొన్నమయును వేంగిగొంక్కవిభు భోగాగ్గన లక్ష్మి వల్లమదేవి యనంగా పురుషవిధానము ఎలుకమయు SII VI, 110 (శ 1185)

భోగాలువారు. *bhōgāluvāru* దేవుని అంగరంగభోగములకు నియుక్తులైన దేవాలయపరిచారకులు *Persons employed to condnct various enjoyments of the deity* కొడూర కోటేశ్వరదేవర కేశవ పెరుమాళ్ల భోగాలువారికి పూర్వానం జెల్లిక్షేత్రంము చెఱువుక్రింద నల్లవ గుంట (వామువడి)ని రాజులచెల్లోను చేనుకుంటలు ౨౦౦ NI Nellore, 32 (శ 1286)

భోజనపుమహాజనము. *bhōjanapumahājanamu* భోజనార్థమై వచ్చు బ్రాహ్మణులు లేక మనుష్యసముదాయము *Brahmins or people who come to be fed* శ్రీమన్మహామణ్డలేశ్వర త్రిభువనమల్లదేవ చోడమహారాజు భోజనపు మహాజనమున కరముమానకలము యాయ ముచీరమలవంకాదిక SII. VI, 637 (శ 1069)

మ

మ *ma* అయిదను సంఖ్యకు సాంకేతికాక్షరము *A symbolic letter for number five* శ్రీశాకే యమ రూప గణితే అబ్దేచ శుక్లాహ్వయే మాఘే శిత పక్షయే। తత్కాలే శశి పర్వణిషు। NI, Kandukur, 28 (శ 1251)

మ *ma* మంగళవారమునకు సాంకేతికము *Abbreviation for Mangalavara—Tuesday* స్వస్తిశ్రీ శకవరుషంబులు వగు నేంటి ఆశ్వి। శు। ౧౧। మ। నాండు NI Kavali, 22 (శ 1197)

మ *ma* మఱ్ఱులునకు క్లుప్తాక్షరము *Abbreviation for Martulu (See Martulu)*

మంగలము *mamgalamu* గ్రామ నామములం దుండెడి అంత్యపదము ఏబదియెనిమిది బ్రాహ్మణకుటుంబములుగల గ్రామము *Suffix to village names = Villages inhabited by Brahmins, when there is an assemblage of fifty eight Brahmin householders it is called Mamgala* (1) ద్విజకుల పరిపూర్ణం వస్తు యన్మంగ లాఖ్యమ్ చూడుడు చతుర్వేది మంగలము *See Caturvēdi mamgalamu*

మంగళగీతాలు : *mamgalagītālu* దేవునికి మంగళహారతి యిచ్చు నపుడు పాడెదు పాటలు *Auspicious songs sung in praise of the deity at the time of waving the lamp* శ్రీనరసిం శ్రీపాదములు తనకు నభీష్టసిద్ధిగాను శ్రీ నరసింహనాథుని సన్నిధిని ఉభయధూపావసరమన్దు మంగళగీతాలు పాడుటకు సాని సంప్రదాయమన్దు ఒకముఖికి నిర్ణయించి లంజ్యలుకుంగా యదోచితము మూల్యమునం గొనిపెట్టిన నిబన్దాలు ఆఱున్ను SII VI, 941 (శ 1221)

మంగళమహాశ్రీ : *mamgalamahāśrī* శాసనాంతమున మంగళ వాచకము మంగళ మగుగాక *May there be great property* NI Ongole, 89 (శ 1175)

మంచి . *mamci* బ్రాహ్మణనామాంతముల ప్రయుక్తమైన పదము *Suffix to the proper names of Brahmins,* శ్రీమతు కాశ్యప గోత్రులైన ఆరివెల్లి మారపోత మంచ్చిం గారు SII. X, 351 (శ 1177)

మంజాళు *mamjālu* (క మంజాడి, త మంజాళి) వజ్రములయెత్తు *A forest tree with scarlet seeds which are used for weighing gold and diamonds (one seed=4 grains) (K)* శ్రీ వీర ప్రతాప శ్రీవీరకృష్ణరాయమహారాయలు తిరువెంగళనాథదేవునికి సమ ర్పించిన పాతవజ్రాలు ౬౨౮ కి మంజాళు ౬౫ మధ్య మాణిక్యం నహా మాణిక్యాలు ౩ నీలాలు ౧౦ వైడూర్యాలు ౧౭ గోమేధికం ౧ నహా తూకాలు ౩౦౬౦ ముత్తెలు ౧౩౩౬ టికి తూకాలు ౬౫ ముత్తెలు కూచ్చిన పైడికమ్మ తూకాలు ౧౫ పెరళి కిరీటం ౧ టికి తూకాలు ౩౩౦౮ TTDES III, 32 (శ 1484)

మంజిష్ఠ *mamjista* మండూకపర్ణి, మంజిడి *Madder, a plan used in dyeing clothes* ఉభయ నానాదేశిని నిచ్చిన ఆయాలు మంజిష్ఠ అందు మాడను అరవీసము SII VII, 734 (1228 *A D)*

మంజిష్ఠసీరలు *mamjistasiralu* ఎఱ్ఱని రంగు గల వస్త్రములు *Clothes of red colour* శ్రీ నరహరితీర్థ శ్రీపాదాలు శ్రీకుమ్మ నథుని నగరియందు శ్రీరామనాథునికి సీతాపరమేశ్వరిన్ని శ్రీ లక్ష్మణ దేవరున్ను ప్రతిష్ఠించి పట్టుకప్పడాలు మంజిష్ఠసీరలు వెల్లసీర లుంగా ఉరువులు ౧౯ ఈంతవట్టు శ్రీరామనాథునికి పెట్టిరి SII V, 1172 (శ 1215)

మండపాలభోగము : *mamdapālabhōgamu* శ్రీ నరసింహనాథుని నగరియందు తిరుచుట్టి మాలి దేవుళ్లకు మండపాలభోగానకై ఖలి అట్టిక ౫ ఇంద్రికుడుములు ౫ SII VI, 844 (శ 1394)

మండలము *mamdalamu* రాష్ట్రము *A territorial division, a province* తొండమండలమందు చంద్రగిరిరాజ్యంలోను తిరుకడియ కోట్టం మోగరాల పత్తునాడు యిరువత్తునిమె SII V, 874 (శ 1542)

మండలమర్యాదలు. *mamdalamaryādalu* దేశమర్యాదలు *The custom of the country* తిరువీధి అణ్ణరులు మేదణ్ణ సోమణ్ణరు పెమ్మడి అణ్ణరు విచ్చిన పొలనకుం ద్రావిడ్డికి అప్పభోగసర్వసంప్ర‌దలు లోపుగా మణ్డలమరియాదలు SII IV, 1048

మండలికాంపులు *mamdalikāmpulu* గ్రామాధికారులు, లేక వారి కన్నను ఎక్కువ హోదా కలిగినవారు కావచ్చును *Head men of the the villages (W) but perhaps of rank superior to ordinary head men* దేశాహి స్తలకరణాలు కసుబా కాంపులు కరణాలు మండలి కాంపులు దేశస్తులు నాయకులు పామకులు చాలుమూలనమస్తపెక్కండ్ర లున్ను NI Kandukur, 41 (శ 1606)

మండలికుడు. *mamdalikudu* మండలిపై అధికారి *The head of a district* ఇందుల బ్రహ్మదేవరకు నొంగేఱు మార్గమున దేసెట్టి మహాసామన్త నంబయకొడుకు మణ్డలిక గణ్డయ యాచంద్రార్కమఖణ్డ వర్తి దివియమొకొణ్టికి నిచ్చిన గొఱియలెంభది SII X, 6 (శ 965)

మండాలు : *mamdālu* భక్ష్యవిశేషము మండిగెలు పాలు నెయ్యి కలిపి పిండితో చేయబడిన పలుచని అట్లు *A very thin cake made of fine flour, milk and sugar (B)* మాపటి ధూపావసరమందు శ్రీవైష్ణవులకు శశిబండా ౧ మండా ౧ సుధారులకు శశిబడా ౨ మండా ౨ SII VI, 1126 (శ 1299)

మండిముంకచింత *mamdimumkacimta,* వంగిన చిన్న చింతచెట్టు *A bent sprout of a Tamarind tree* శ్రీ పుండి గ్రామటికా మయా దత్తా। తస్యా అవధయః ః పూర్వతః మణ్డిమొంక చింత EI XIX-24, 137

మండిరసగోత్రము *mamdirasagōtramu* ఒక బ్రాహ్మణకులగోత్రము *The lineage of a brahmin family claiming descent form sage Mamdira* మండిరసగోత్రాయ నగ్నశమ్మణే తైత్తిరీయక బ్రాహ్మణాయా EI XII, 133

మండ్లికుండుబొడిగలు. *mamdlikumdubodigalu* శ్రీకూమ్మస్వామికి శ్రీవిశ్వనాథభోగాన ప్రసాదమన్ననలు— మండ్లికుండుబొడిగలు గాయ్య ౧ SII V, 1214 (శ 1281)

మంత్రబోనగము *mamtrabōnagamu* మంత్రబోనాము నైవేద్యవిశేషము *A variety of food offering to the deity* శ్రీ భీమేశ్వరమహాదేవరకు రాత్రి ధూపమున మంత్రబోనగమునకు ఇద్దేవరదేవదానమైన గుద్దవాదినాంట్టి దమ్మెల ఎడదవల్లిని తిరువల్లిని విడిచి చతుస్సీమములతో శ్రావణం సుద్దిగా విలిచిన పోంక్కతోంట్ట SII IV, 1021

మంత్రబోనాము *mamtrabōnāmu* (త మంత్రపోనకమ్) నైవేద్యవిశేషము *A variety of food offered to the deity (STI Vol III, Part-II)* శ్రీమదమరేశ్వరమహాదేవరకు ప్రభాతకాలమున దూప వేల యప్పటి మంత్రబోనామైన నివేద్యమునకు నిందులవూజారు లైన వడుగులు తెరసిన యేను మొదల్ల కాంపుల వసమునను నిత్యయేను మాని కలు వరిబియ్యము లెక్కను ఆచంద్రాక్కమునకు గుత్తగానుం గరన యెల్లయ పెట్టిన విరుదు వేంభయి గద్యలు SII V, 235 (శ 1080).

మంత్రవాదము *mamtravādamu* ఇంద్రజాలాది విద్య మోహనవిద్య. *Source of spells* సకలమురామరోరగేంద్రసిద్ధవిద్యాధరారాధ్యదేశపరివారపరిబ్రిశాస్తానా రస రసాయన పదాంజన ఖడ్గయాగ ఘుటికం కన్యకావాడ మంత్రవాద ధూమ్రం గరుడవాద రసవాద NI Udayagiri, (3)—(14) (శ 1167)

మంత్రి : *mamtri* ప్రధాని *Minister* కాకతీయ ప్రతపరుద్రదేవమహారాజులకుం బుణ్యముగాను మోట్టుపల్లి భాష్కరదేవని మంత్రి మలయం కారు SII, VI, 592 (శ 1248)

మందడి *mamdadi* (క మన్దె)- పశువుల బయలు *An open place (in the jungle or a village) where a flock or herd stands a pen or fold (K)* శ్రీ స్వయంభునాథ మహాదేవిని అంగరంగభోగాలకు చాగిపోతరాజులు పెట్టిన నీరునేల వ్రిత్తి క్రొత్తచెఱువు వెనక ద్రుబ్బను మ ౧ మాగపాడను వ। తాడితోంట పడుమటను మ ౧ దుబల కొండమారవునిచేత క్రయముగొన్నది మ। అపరాజుచేత మందడి క్రయముగొని పెటినది మ।= SII X, 274 (శ 1152)

మందడి. *mamdadi* ఉద్యోగవాచకము అశ్వసాహిణి *An office' the chief of cavalry* శ్రీ భువనమల్లదేవ పొత్తపి చోడమహారాజుల యేలెడి భూమియైన కమ్మనాణ్టి రాచకొడ్కులు మందడ్లు నూకనాయకులు SII VI, 639 (శ 1069)

మకరమాసము : *makaramāsamu,* సూర్యుడు మకరరాశిలో సంచరించు కాలము *The month in which the sun is in Capricorn*

స్వస్తి సకవర్షంబులు ౧౦౪౬ నేణ్డి మకరమాస శుక్ల దశమి శనివారము నుత్తరాయన శంక్రాన్తి నిమిత్తమున నిడుంజెఱువు నీలీశ్వరదేవరకు ఆచంద్రార్కమునకుంగా మంగ్గలి కణ్టన పెట్టిన అఖణ్డవత్తి దివి ఒ ౧ టికి మా ౫ శ్రీభుజవర్ధనకా నడపంగలవారు వీని వంచ్చిన సేంరేని గంగకత్తుం గవిలల వధించినవారు SII X, 666 (శ 1046)

మకరసంక్రాంతి. *makarasamkrāmti* సూర్యుడు మకరరాశిలో ప్రవేశించు పుణ్యకాలము *The day on which the sun enters Capricorn* స్వస్తశ్రీ శుభశకవర్షంబులు గు నేంటి విశ్వావసు సంవత్సరవ పుష్య శుద్ధ మంగళవారం మకరసంక్రాంత్తి నిమిత్తమున శ్రీత్రిపురాంతక మహాదేవరకు SII X, 304 (శ 1167)

మఖి *makhi* యజ్ఞములు చేసిన బ్రాహ్మణుడు బ్రాహ్మణ బిరుద నామము *A sacrificer, a title at the end of the brahmin names* వృత్తిమంతో ద్విజవరా లిఖ్యంతే సంప్రతం క్రమాత్। అత్రాగ్ర హారతిలకే సర్వేష్వైకైకభాగినః। గౌతమః। శ్రీ సింగయజ్వ పెరుమాడి మఖీ (ఖి) సుఖి॥ హారితో గుడిమెట్ట శ్రీసర్వదేవ మఖీశ్వరః॥ EI V, 9 (శ 1352)

మఖ్ఖా *makkhā* మక్కా మహమ్మదీయుల పుణ్యతీర్థము *The sacred place of pilgrimage of the mahammadans* ఇ ధర్మానకు లోనై నడ్పక యవ్వరు కుంరితపర్చినాను గంగకతః గోబ్రాంహాలను వధియించ్చిన పాపానబోదురు తురకలు యేలినా యీ ధర్మం నడపించ్చకుంతేను మఖ్ఖాలోను పందిని కోసుకొని తిన్న పాపానపోదురు NI Kandukur 80 (శ 1564)

మగన్ఱు *maganru* (క మగ త మగ) కుమారుఁడు *Son* (1) స్వస్తి శ్రీచోఁడ మహారాజు మగన్టు అరవశమహా(రాజు) SII V, 602 (2) స్వస్తి గణ్డమయ్యలియ్యమగన్టు చుణ్ణతి మగన్టు SII X, 621 (3) శ్రీమహేన్ద్రః మనరవిమాఱురాసి మగన్టు SII X, 632

మగమ *magama* పేంటసుంకము వర్తకులపై, కర్షకులపై, దేవ భోగము నిమిత్తము విధించఁడు సుంకము *Contribution formerly levied on merchants and cultivators for a temple now given optionally, a fee or donation to which an individual may be entitled (W)* (1) కేశవదేవరకు సోమగ్రహణము నాండు అశేష మహాజనాలు మగము ఈచిరి SII X, 309 (శ 1168) నానాదేశినగరం సంఘానను పొత్తపినాంటి అంతవట్టాను త్రిపురాంతకంపేంట నమ్మిన సరకునకు మాడకు రెండేసి కనరివీసాల లెక్కను మగమ ఇచిరి SII X 429 (శ 1192) (2) వీరబలంజ్య ధంమ్మ ప్రతిపాలితులైన పాకనాండిరువై యొక్క వేయింట్టికిని వేంగి మండాలు వేలకూ నన్మకొండ్డపట్టణ స్థలంబునకుం బ్రభుముఖ్యులైన శ్రీమతు ఎన మండల స్థలము పెక్కండ్రు శ్రీమతు గౌణీశ్వర దేవ మహాలింగ్గము అంగరంగభోగాల కిచ్చిన మగమ క్రమమెట్లంన్నను పోంక పెఱుకంగేవరి పాటి ఖ ౧ పోంకమోపున వీసాలు ౨ నువ్వులఖండిం గేసరిపా క ౧ కొలుచుఖండి వీసాలు ౨ ॥ మగమ మీంద మరిన్ని రాగభోగాలకున సీమను కేసరి అడ్డుగు ఈ క్రమాన నుభయ నానాదేశని ఆచంద్రార్కముగా నిస్తిమి। SII IV, 935 (శ 1191)

మగ్గము *maggamu* సాలెవాడు బట్టలనేయు సాధనము ప్రతి మగ్గముపై సాలెవాండ్రు దేవునికిచ్చు వస్తురూపకమగు దంత్తాంశమును శాసనము తెలుపుచున్నది *A loom The contribution of the weavers for the oblation of the deity for each loom is indicated* ప్రతాపరుద్రదేవమహారాజులుకు పుణ్యముగాను కొవ్వరపు వరదనాథునికిన్ని శ్రీరామ లక్ష్మణులకున్ను భోగానను ఆ సాలెవారు పంటను మగ్గానను అడ్డెడు తెఖ్ఖను ధారవోసి భోగానకు ఇస్తిమి SII X, 533 (శ 1245)

మట్టుపడు: *maṭṭupadu* కుదురుపడు, *To fit or suit*
తలంపు సదర్థభావనం దగ్గత సూక్తులం గూడ వన్నెనలు
గొఁఱుసుకొనంగ్గ ప్రావడ్లు గోరిన శంగిక వచ్చిముట్టం గో
మలగతి దేసిమార్గములు మట్టుపడం గ్గటనంబు లొప్ప నా
ద్యుల క్రియం జెప్పనేర్చె నృపదూర్జటి భీమయపండ్డ డిమ్మహిని
SII VI, 103 (శ 1067)

మట్లు *matlu* మఱ్తులు చూ మఱ్తులు, *See martulu* తిరువెంగళ మహాదేవరకు పంగులూరు హావిబలి అచ్చనలకు సూర్యగ్రహణ నిమిత్తమునం ప ౧౦ మట్లు భూమి దారాపూర్వకము చేసి ఇచ్చితిమి NI Ongole, 50 (శ 1076)

మఠము *maṭhamu* సన్యాసులు నివసించు గృహము *A monastery, a building set apart for residence of Hindu religious mendicants* పరగంగ బెజవాడ గొమరస్వామికి భక్తుడై గుడియు నిరుపమతి నృపధాము డైత్తించ్చె నెగి దీచ్చె మఠంబు EI XV (శ 820)

మఠముతోంట *maṭhamutōmṭa* మఠమునకు చెందిన తోట *The garden, for the maintenance of the school or monastery* మఠముతోంట చేశేవారిద్దఱికి వృ ౨ SII X, 388

మఠముభిక్ష *mathamubhiksa* మఠమునకు దానముగా నిచ్చినది, సేవ *A gift to the monastery or school Service in the monastery or school* మఠము భిక్షానకు వృ ౪ SII X, 388

మఠముసత్రము *maṭhamusatramu* మఠమునకు చెందిన సత్రము *The feeding house attached to the monastery* (1) శ్రీ త్రిపురాంతక దేవరగుడి సమీపమునందు కట్టించిన మఠమునందు మఠసత్రము వంటలవాండ్లఱకు వృ ౧ మఠముతోట చేశేవారిద్దఱికి వృ ౨ మఠము బెట్టికొని రాత్రిపగలు కాచియుండెడివారు SII X, 388
(2) పాచకాద్వౌ ద్విజన్మానౌ చత్వారః పరిచారకాః।
తథైవ షట్సమాఖ్యాతా బ్రాహ్మణో మఠసత్రయోః।
చాతుర్వర్ణ్య సముద్భూతా జటిలాచోడదేశజాః।
SII, X, 395 (శ 1188),

మడంబము: *madambamu* రాజ్యవిభాగము *A geographical division* ఏకాదశగ్రామై స్మడంబం పరికీర్తితం — శ్రీకలింగాధిపరనంతవర్మా తోంటాపరే సమతేతాం కుటుంబిన సమాజ్ఞాపయత్యశేష పూర్వమేవాగ్రహారః ఖరపురిమడంబ సామాన్యాం కరప్రదః తేభ్య ఏవస్య ఇదానీం అస్మాభిః పుణ్యాయుర్యహసాం అభివృద్ధయే. ఖరపురి మడంబ వినిర్గతం పట్టనభోగ వినిర్గతం చ కృత్వా. EI, XXIV, 9

మడపలి *ma apali* వంటసాల *Kitchen* (1) ఇందులధాన్యమును ఈదేవర ఊరి ఆయముగాను నిత్యమున్ను ఆలుకుంచాలు మడపలి అరగింప గాను SII VI, 761 (శ 1282) (2) శ్రీనరసింహగిరి యందుల శ్రీవరహ దేవరకు ఔపుతుమండు బియ్యాముమున మడపలిసమారాధన సేసి సమర్పించవనూ SII. VI, 762 (3) ధర్మేశ్వరలింగానకున్ను । వేఇలింగాలకున్ను । న్నిత్య మడపలిభోగసిద్ధిగాను SII VI, 659

మడి . *madi* పొలము పొలములోని భాగము *A field or part of it* శ్రీమతు కామయబోయ్యండు రాజానుగ్రహము తోడ మోటుపల్లె మలమండ్లపెరుమాళ్లకు సమారాధనకు అమృతపడి శాత్రములకు చెదల వాడ స్థలమున కనుపఅతి కామసముద్రం క్రిందను తిరువడియారమునకు గాను నిచ్చిన వరిచేని మడులు ౨౦౦ మడులుండును ఆచంద్రార్కము రాముడుపడిశేషముగాను నడపంగలది NI Ongole, 54 (*undated*)

మడిపొలము *madipolamu* వరిచేను *Paddy field* పడదణ్డనయక పొన్నయ పెట్టిన యఖణ్డదీప మొకణ్డు దీనికి నూనియకు అనంతనియపంప్పన కొంబలుత పడుమటి మడిపొలములోన నిరువుట్టిం పొందుమునేల ఇచ్చె SII V, 1016. (శ 1056)

మడిసుంఖము *madisumkhamu* నౌకావరోహణ స్థలసుంకము, *Fees collected at the landing place or disembarkation of the ship* అనపోతారెడ్డి — మోటుపల్లి శాసనము — తక్కినసరుకులకును మడిసుంఖ ములు పూర్వమర్యాదక్రమానసె కొనువారము SII X, 556 (శ 1280)

మడుగు *madugu* హ్రదము కొలను *A pond, a lake* మాకు గుర్రాలమడ్గుగ్రామం అమరంకు యిచ్చిరి గన్కు NI Podili, 18. (శ 1291)

మణి *mani* రత్నము నవరత్నములు తొమ్మిది సంఖ్యకు సాంకేతికము *A symbolic expression for number nine* తర్కర్ణ మణింద భూమి గణితే రమ్యే శకాబ్దేషునః। SII IV, 1162 (శ 1196)

మణిబన్ధము *manibandhamu* ఆభరణవిశేషము కంకణము *A kind of ornament A bracelet*

సీ। సోమలదేవి గుణారామ జగదేకసుందరి మత్తేభగమన
దొల్లి భీమేశ్వరవల్లభునకు సితమణిబన్ధ మిచ్చె సన్మణియుతమున
SII IV, 1007 (శ 987)

మణిభండాలు *manibhamdālu* మౌక్తికము మొదలగు శ్రేష్ఠమగు వస్తువుల భండాలు *The wares or commodities of valuable things like pearls etc* ముత్యము రుద్రాక్షగాటు బూన మొదలగు మణిభండాలం దెల్లాను మాడవీసాము SII. VII, 734

మణియారవెల్లలు· *maniyāravellalu* వస్తువిశేషము *A kind of article* వీరనరసింహ్యాదేవనిదేవులైన గంగామహాదేవులు శ్రీకాకొలని శ్రీవల్లభరాయనికి సమర్పించిన సువస్తువులు మణియారవెల్లలు ౬. SII. IV, 975 (శ 1276)

మణ్డ. *manda* ప్రమిదె *A saucer for oil used as a lamp* వెణ్డి మణ్డతో నఖణ్డితద్యుతి దీప మమర నిచ్చె విమలకమలనేత్రి (సోమలదేవి శాసనము) SII IV, 1007. (శ 987)

మణ్డియ. *mandiya* ఒక భూపరిమాణ విశేషము మడికి సంస్కృతీకరణము కావచ్చును *A land measure, probably the sanskritised form of madi an extent of land* అర్దంకి రాష్ట్రే పరచూరు గతా దలాఖ్య స్రోతస్తటా ద్వితీయగామిని భూమిభాగే మణ్డియ పంచదశ పరిమితేత్ర సీమాచంద్రార్కచిహ్నితశిలాః పరితోనిఖాతాః॥ NI CP. 1. (శ 1812)

మత్స్యగద్యలు: *matsyagadyalu* మత్స్యముద్రగల గద్యలు లేక మత్స్యవంశపురాజులు ముద్రించిన నాణెములు *Coins stamped with the figure of fish or issued by the matsya chiefs* శ్రీనరసింహదేవరకు అఖండదీపమునకు శ్రీభండారమున నొడ్కు మత్స్య గద్యలు పదియును SII VI, 1201 (శ 1141)

మదతికత్య *madatikatya* గుడిసాని *The temple dancing girl* వీరనరసింహదేవరాజులు మహాదేవి గంగాదేవి శ్రీనరసింహ్యానాథునికి నమర్పణ చేసిన గంగానరసింహభోగానకు మాణిక సుందరా ముగ్ధా సుందరా మదతికత్యలు SII VI, 1052 (శ 1278)

మద్దలెకాడు· *maddalekādu* మద్దెలవాయించువాఁడు *Drummer* శ్రీగోపీనాథదేవర రంగభోగాలవారి జీతరావులు మద్దెలకాంౘ్రు ౨ కి ఖ ౨ SII X, 422 (శ 1191)

మద్ది. *maddi* గ్రామ నామాంత్యపదము *A suffix to place names* శ్రీమద్బ్రాహ్మణోత్తములకు నిచ్చిన ఊర్లు కొండనాతవాడిలోం గుంటి మద్ది ఉప్పలపాడు SII X, 199 (శ 1104)

మద్యమాణిక్యం *madyamānikyam* మధ్యమాణిక్యము *Central ruby* చూడుడు "మంజాళు" *See "mamjālu"*

మద్యలకాంౘ్రు *madyalakāmdru* మద్దెల వాయించువారు *Drummers* వీరశ్రీనరసింహ్యాదేవ సంప్రదాయము సానులు ముప్పంౘ్రును మద్యలకాంౘ్రు ఆలువురును నట్టువ ఒకరుడు మొఖరి ఆవజకాండు కరడకాండు కహళకాండు మేలినాయకుంగా సంప్రదాయమునకు మాడల పొలిభోగము గొని ఆచంద్రార్కము గొల్వంగలారు ఈసంప్రదాయము నట్టువునికి జీతము ఏండాదికి నాలువుమాడలు ఎన్మిదిచిన్నాలును నిత్యనాలువుకుంచాలు కూడును తమలమొక్కండును నెలకు నాలువు అప్పాలును మొఖరికి జీతము మాడలు మూండును నిత్య రెండ్డుకుంచాలు అర్ధకూడును తమలమొకండును నెలకు అపాలు నాల్వును మద్యలకాంౘ్రు ఆలువురును ఆవుజకాండు కరడకాండు కహళకాండు మేలినాయకుంగా పదు్రకు పేరు ఒక్కణ్ణి నిత్యరెండుకుంచ్చాలు కూడును అర్ధతమలమును నెలకును అప్పాలు మూండును ఏండాది జీత కొల్చు నల్వయిరెండు పుట్లు SII. V, 1188 (శ 1172)

మద్యలిండు *madyalimdu* మర్దళిండు మద్దెలకాడు *Drummer* దేవభోగమునకు పాతిమోకరి అందువారు ౨ మద్యలిండు ౧ NI Rapur, 47 (శ 1188)

మధువర్గము *madhuvargamu* దేవుని కిచ్చు పాలు, తేనె, పెరుగు మొద లగు మధుద్రవ్యముల నైవేద్యము *An offering of honey, milk, and curd etc, to the deity* చందుపాప సమలుని కొడుకు సింహాద్రి భోగపరీక్ష హరదస సాహసమలుడు శ్రీనరసింహనాథునికి ఉపటి ధువ అవసరమందును మధువర్గము ఆరగింపను పెరుగుకలస ఒకటికి పాలను కిలారి వనమునను మోదలు ౨౦ పెటెను SII VI, 709 (శ 1888)

మధ్యరంగముకంభము *madhyaramgamukambhamu* రంగ మంటప మధ్యమునందలి స్తంభము *Pillar in the middle of the festive hall* (1) కొట్టికలపూండి నాగరాజు తిప్పనంగారు చేయించిన మధ్యరంగం కంభము SII IV, 694 (శ 1887) (2) కొండ్ల వీటి మూలస్థానము మైలారదేవర కోలవేమసాని పుణ్యముగాను మధ్యరంగము కంభము చేయించి ఎత్తించను SII. IV, 695 (శ 1887)

మధ్యరాత్రినివేద్యము *madhyarātrinivēdyamu* అర్ధరాత్రి చేయు నివేదనము *The midnight offering to the deity* శ్రీమతు భండారము గుండెనపెగ్గడ కొడుకు ప్రొలియపెగ్గడ తమకు ధమార్తముగా ఆచంద్రార్కము శ్రీకేశవదేవరకు మధ్యరాత్రి నివేద్యమునకు నాదిండ్ల పడ్మట దమకట్టించిన చెఱువు వెనుక నిచ్చిన వీరినేల మత్తురు ఒక్కటి SII VI, 687 (శ 1077)

మధ్యాహ్ననివేద్యము *madhyāhnanivēdyamu* మధ్యాహ్నసమయమున దేవునికి పెట్టునైవేద్యము *The midday offering or oblation to the deity* దేవరకు మధ్యాహ్ననివేద్యమునకు రెణ్డు గుంచ్చ ములు బియము ఆచంద్రార్కముం గొటారువునం భడివిడుచునట్లుగా SII. IV, 1133 (శ 1077)

మధ్యాహ్నపుఅవసరాలు *madyāhnapuavasarālu* మధ్యాహ్న సంధ్యాకాలమున దేవునికి చేయు కైంకర్యములు *The services performed to the deity at noon* కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజులు రాజ్యము సేయుచుండగాను శ్రీమతుమహాప్రధాని వేపేటికామయ్యంగారు శ్రీమల్లికార్జునదేవర మధ్యాహ్న అవసరాలకు రేగడు ఖ ౧౦ న్ని ఇస్తిమి। మధ్యాహ్న అవసరాలకు అమృతపడి SII X, 503 (శ 1284)

మధ్యాహ్నసంధ్య *madhyāhnasamdhya* మధ్యాహ్నసంధ్యాకాలము సూర్యోదయాది పండ్రెండు మొదలు పదునెనిమిదిఘడియల మధ్యకాలము *Midday Twelve to eighteen ghatikas from sunrise* ఆది వినాయకదేవరకు మధ్యాహ్నసంధ్య నారగింప్పంగల కుడుములు SII. IV, 1099 (శ 1088)

మధ్యాహ్నసంధ్యఅంగరంగభోగాలు *madhyāhnasamdhya-amgaramgabhōgālu* మధ్యాహ్నకాలమునందు దేవునికి చేయు అంగ రంగభోగములు *The various enjoyments performed to the deity during midday worship* శ్రీమతు గణపతిదేవమహారాజులు శ్రీపర్వతపూర్వద్వార శ్రీత్రిపురాంతకదేవర మధ్యాహ్నసంధ్య అంగ రంగభోగాలకు కంమనాంటిలోని గుండేటి ఉత్తరపుదిక్కున పాడు అనేటి యూరూను పూంగినాంటిలోని ముశిక అతి రేదుమడువల్లి అనెడి యూరూను ...సకలాయసహితముగా నిచ్చిరి SII X, 371 (శ 1182)

మనవర్తి(క)ము *manavartikamu* జీవనభృతి *Maintenance allowance* విస్వా(శ్వ)గోత్రోత్పన్నః పరయమః । తస్యపుత్రః మూవయః । తస్య భార్యా కంచపా । తయోజ్జాతాయ పరయమాయ మూదర మనవర్తికం ప్రదత్తమ్ । అనేన మహాశకాలయే వల్లేమో జాయ స్వర్ణ్ణలోహకారీ చ మనవర్తికాస్మిన్ గ్రామే ప్రదత్తా మూడవ వజ్రహస్తుడు – (శ 982) భారతి అక్షయ వైశాఖము

మనవితికాఱు. *manavitikaṟu* మనవి=విన్నపము, ఇతికాఱు=ఇడు వారు మనవి చేసుకొనువారు విన్నపము చేయువారు *Persons who make respectful representation* శ్రీ మన్మహామండలేశ్వరకొలని మణ్డలిక కేశవదేవరాజుల బంట్లు దాయపువారునువారి అందుల మనవితి కాఱున్ను SII V, 176 (శ 1119)

మనోభవతిథి *manōbhavatithi* మన్మథతిథి త్రయోదశి మన్మథుఁడు త్రయోదశితిథికి అధిదేవత *Cupid is the astrological lord of the thirteenth lunar day* శాకాబ్దే యుగనేత్ర గణితే సౌ ఫాల్గునే బహులే పాతంగస్య దినే మనోభవతిథౌ SII IV, 1060

మనోహరలడ్లు *manōharaladlu* భక్ష్యవిశేషము *An edible* శ్రీనరసింహనాథునికి నిత్యమున్ను మాపటి ధూపావసరమందు మనోహర లడ్లు ౮ ఆరగింపను SII VI, 923 (శ 1300)

మన్నన *mannana* పరిహారము *Exemption from revenue, remission of fees* అరి అప్పనము పుల్లరి మన్నన SII X, 427 (శ 1192)

మన్నియతీఱు *manniyatīṟu* మాన్యములపై విధింపబడిన పన్ను *The tax or fee levied on manya lands* వేంగి బికిరాజు దుత్తిక మన్నియతీఱు సోమీశ్వరమహాదేవరకు అఖణ్డవర్తిదివియకు నాచంద్రార్కము నిచ్చితిమి SII X, 10 (శ 1000) (తూర్పుచాళుక్యులు)

మన్నియతీఱుపయిండ్లి *manniyatīṟupayimdli* మన్నియతీఱు పసిండి మాన్యముపై విధింపబడిన రొక్కరూపక మైన పన్ను *The tax levied in coin on manya lands* శ్రీ మన్మహామణ్డలేశ్వర కొలనియ కెత్తు గణ్డను దుత్తిక వాసుకిరవి సోమీశ్వర మహాదేవరకు నిలిపిన అఖణ్డ వర్తిదీపమునకు నిందుల మన్నియతీఱుపయిండ్లి యాచంద్రార్కము నిచ్చి తిమి SII X, 83 (శ 1047)

మన్నీడు : *mannīdu* (మన్ను+ఈడు) బ మన్నీలు సామంతుఁడు మండలాధిపతులు *A feudal subordinate, The lord of a small tract*

గంరావథంబున గంభీర మైనటి, చావళ్లు గట్టించె సాన్వతముగ
గీ॥ అనుచు వల్లీలు మన్నీలు అభినుతింప - SII. X, 780

మన్నెకావలి *manekāvali* దేశమునందు శాంతిభద్రతలు నెలకొల్పు నియోగము దాని వ్యయాదులకు కొన్నిభూములు, గ్రామములవల్ల వచ్చు ఆదాయము ప్రత్యేకించుట *The duty of preserving the public peace entrusted to the zamindars, revenue of certain lands set apart for the maintenance of a police and expenses for preserving public peace (W)* మండ్రపాటి కుమార రామభద్రరాజుగారు వ్రాయించ్చి యిచ్చిన భూదానధర్మశాసనపత్రికె క్రమ మెట్లన్నను మాకు మన్నెకావలి సరిదేశముఖ మీరాసీల్కుంన్ను యిజారాకుంన్ను నడుస్తూ వున్న చీమకుర్తి సముతులో కొప్పోలు పొలానీ మీకు కయిలుపాటునకు ౨ రెండ్డు కుచ్చళ్లపొలిం సర్వమాన్యం NI Ongole, 102 (శ 1648)

మన్మథ *manmadha* మన్మథనామ సంవత్సరము *The twenty ninth cyclic year of the Indian calendar* స్వస్తిశకవర్షంబులు ౧౦౫౭గు నేంటి మన్మథ సంవత్సర మార్గశిర బ ౨ బుధవారానను SII X, 283 (శ 1157)

మన్మథతిథి *manmadhatithi* త్రయోదశి మన్మథుడు త్రయోదశితిథి కధినాథుడు *Cupid is the astrological lord of the thirteenth lunar day*

శాకాబ్దేంబర నంద ఖేందు గణితే సోయం మసౌమ్యాయనే
రోహిణ్యాం సితపక్ష మన్మథతిథౌ పుణ్యార్థీః
దాక్షారామనివాసినే భగవతే భీమేశ్వరాయాదిశత్
దీపం దీప మఖండ ముజ్వలశిఖం కర్పూర వర్త్యాయుతం।

SII IV, 1203 (శ 1090)

మన్మఱాలు *manmaṟālu* మనుమరాలు *Grand-daughter* (1) మధుకేశ్వరదేవరకుం గూతాండినాయకుని పెండ్లము అమ్మాణ్డి కూంతురు సూరమ మన్మఱాలు గవురమ SII V, 1091 (శ 1045) (2) వంప్పాదిపిరనాయకు మన్మఱాలు కాపాసాని SII V, 89 (శ 1105)

మన్యసుల్తాను *manyasultānu* మన్నెరాజు సామంతప్రభువు *A feudatory chief* శ్రీమహారాజాధిరాజా। విజయరామగజపతిమహారాజు మన్యసుల్తాన్ SII V, 1286

మన్వాదిపుణ్యకాలము *manvādipunyakālamu* వైవస్వతమన్వాది పుణ్యకాలము రథసప్తమి మాఘశుద్ధ సప్తమి చతుర్దశ మన్వంతరము లలో స్వాయంభువ మన్వంతరము మొదలుకొని యేడవమన్వంతర మగు వైవస్వతమన్వంతరము జరుగుచున్నది వైవస్వత మన్వంతరము మాఘ శుద్ధ సప్తమి ప్రారంభము *The seventh day of the bright half of the lunar month Magha* శ్రీ కృష్ణదేవరాయల తిరుపతిశాసనము శ్రీవీరకృష్ణదేవరాయమహారాయలు తిరువెంగళనాథదేవునికి దినం ౧ కి ఆరగించ్చే అమృతపడి నైవేద్యం పళ్యాలు ౧౦ అక్కాలపాయసం మండ్డలు ౨ అప్పవకు ౨ న్ను సోపస్కరసహితంగాను ప్రతిదివసమున్ను దేవుండు ఆరగించేటట్టుగాను కట్టడ చేసి తథాతిథి మన్వాదిపుణ్యకాలమందు ధారాపూర్వకంగాను సమర్పించిన పొత్తపినాంటిసీమలోని తాళ్లపాక గ్రామం SII IV, 282 (శ 1436)

మయూరవాహనము *mayūravāhanamu* నెమలివాహనము *Peacock-vehicle* కనకమోహన మయూరవాహనాసక్త కాళహస్తిగ్రామ నిలగకుండు। TTDES VI, part I, 25 (శ 1530)

మరహంమతు: *marahammatu* (ఉ మరమ్మత్ హి మరమ్మత్) చెర్వుకు మరహంమతు చేయించక యీచెర్వులకు అచ్చెర్ల చేశినాడు తిర్తులు అయిరా మశీదులో వందిని కోశినట్టు SII X, 765. (స 1600)

మ రా *ma rā* మహారాజశ్రీకి సంక్షిప్తరూపము *An abbreviated from for M R Ry* సామి నైవేద్యదీపారాధనలకు మ రా కొండ మరుసయ్యవారు ఉదయగిరిం పాలించ్చిన రాపూరిశీమలో నిజయనిడి లో మానపొలము NI Rapur, 46

మఱ్రిమాను *marrimānu* మఱ్రిచెట్టు *Banyan tree* తూర్పునకు సోంపల్లెవాగు పడమటి వొడ్డున మఱ్రిమాను ఆశాశనాకు నెమలిదిన్నె చినవుప్పరపల్లె కూడలిన మఱ్రిమాను NI CP 8. (శ 1578)

మర్యాద *maryāda* సరిహద్దు *Boundary* స్వస్తి శ్రీమతు విక్రమాదిత్య సత్యాశ్రయ శ్రీపృథివీవల్లభ మహారాజాధిరాజపరమేశ్వర భటారకు పృథివిరాజ్యంబు ప్రథమసంవత్సరంబు ప్రవర్తిల్ల శ్రీ పోర్ముఖరాముల్ వానరాజుల పాలపెన్నమర్యాద పలుచు EI XXX, 4

మర్యాద : *maryāda* వ్యవహారానుకార్యములగు సుంకములు *Customary dues* పిప్పలి మిరియాలు గంధము కరాంభువు జాజికాయ జాజిపత్రి సీసము తగరము రాగి వీని గోనె ౧ కి దమ్మాలు ఆరు। కోకలమల గకు చవెల। ఈమర్యాదను పెక్కంంద్ర చాత మూలవీసాలు ఇప్పించి శ్రీమన్మహాప్రధాన సాళువతిమ్మర్సయ్యగారికిన్ని వారిదేవులు లక్ష్మమ్మగారికిన్ని పుణ్యముగాను నాదిండ్లగోపర్సయ్యంగారు సమర్పించను EI VI, 23.

మఱంది *maṟamdi* బావమఱది *brother in-law* శ్రీమల్లికార్జున మహాదేవరకు మందడి నామినాయకుండును వీరి తమ్ములును వీరి మఱందులునుం గొడుకులును అల్లురును SII X, 164 (శ 1090)

మఱియు *maṟiyu* పునరర్థకము ఇంకను *In addition* (1) ఈ చోడెరాజు తమతల్లి బాదమదేవులకు ధర్మార్థముగా మూలస్థానమహాదేవలకు మఱియు నొక దీపంబున కిచ్చిన గొఱు ౨౫ SII IV, 633 (2) శ్రీమన్మహామండలేశ్వర చోడెరాజు మఱియున్నయేంటి యుత్తరాయణ సంక్రాంతి నాదిండ్లన జన్నెకిచ్చిన ఖ ౨ న ౧౦ తిక్కనభట్ల ఖ ౨ కొమ్మనపడంగవి ఖ ౨ SII IV, 669

మఱుమన్ను *maṟumanna* బీడు *Uncultivated land* *Waste land* స్వర్గాల్ప్రాప్య్ మఱుమన్నమ్ సర్వజాతకమ్ సతోట్టం సజీర వుమ్ సపానీయమ్ EI XXVIII, 62 (578 A D)

మఱ్ఱువు: *mrttuvu* భూమానవిశేషము, నివర్తనము *A certain land measure of* [illegible] *generally used as an*

equivalant to nivartana (1) కొట్టంబున పాఱకు కుండికాళ్లక ఇచ్చిన పన్నస ఇరవదియాదినాళ్లు మఱుతుళ్లునేల EI.XXVII-42-B (500-600 A D) (2) ఈగ్రామమందు ఎఱ్ఱపెగ్గడంగారి ప్రిత్తి పెలినొలము ఇరువుట్టి ౧౨ నీరునేలఅఱకట్టను మఱుతు ఒకటి ౧ SII X,73 (శ 1087) (3) శ్రీ నన్నిచోడమహారాజులు ఇద్దముసేను మఱ్ఱువుగాను డబ్బయి చేమఱ్ఱులును నిచ్చితిమి SII VI, 645. (శ 1081)

మఱ్ఱూళ్లు: marrūllu తెలికవేవురు జాతిభేదము One of the thousand sects of the oilmongers చూ అడ్డనూళ్లు See addanūllu

మలంగు· malamgu తిరుగు మరలు To turn దక్షిణముఖమై పోయి మలంగి యెడ్రప్పి మోచి పడుమర ముఖమై సాగిన పోతుగట్టు మలంగి పెద్దవ్రప్పిమోచెను కాపయనాయకుని పోలవరము శాసనము (శ 1267)

మలక. malaka తురక, తురుష్కుడు అనుచుం గొనియాడుదురు నింన్ను నఖిలనళిల। మలుక మహాబాబు వరపుత్ర కలితఘాత్ర। దానగుణశీల నిమ్మఙ్కలథమ్మఙ్కలోల। మహితగుణసాంద్ర యీశెదిమలక చంద్ర శా ప మం 75 (శ 1389)

మలగ malaga రెండెడ్లబండి A double bullock cart పిప్పలి మిరియాలు గంధము కరాంబువు జాజికాయ జాజిపత్రి సీసము తగరము రాగి వీని గోనె ౧ కి దమ్మాలు ఆరు। కోకల మలగకు చవెల। EI VI, 23

మలపించు. malapimcu మలిపించు నిర్మించు, To construct

సీ॥ శ్రీకుబేరాన్వయశఖరుం డనఘుండు
వానయసెట్టికి వనజపత్ర
నేత్రి దండ్యమకు సుపుత్రుండు గొనసయ
సెట్టి గొట్టియదొనం తెలువు గుడియుం
గట్టించి పరివారగణసహితముగ సో
మేశ్వరదేవర సాశ్వతముగ
నిలిపి తటాకంబు మలపించి శా ప మం 88 (శ 1078)·

మలమూత్రాదులు: malamūtrādulu మలము, మూత్రము మొదలగునవి ఇవి పంద్రెండు వస, శుక్లము, రక్తము, మజ్జము, మూత్రము, విష్ఠ, పింజూషము, నఖము, శ్లేష్మము, అశ్రువు, దూషిక, స్వేదము Feces, all impure secretions of the body దేవరత్తి గొనిరేనిం దన మలమూత్రాదులు దాన భక్షించినవాండు HAS. 13-49 (శ 1188)

మల్లనందిమాడ: mallanamdimāda మాడవిశేషము A kind of coin శ్రీ నరసింహదేవరకు నిత్య ఒక్క నైవేద్యము తెక్క చెల్లుటకు శ్రీభండారమున ఒడ్డు మల్లనందిమాడ లేను SII VI, 1180 (శ 1188)

మల్లమాడ: mallamāda మాడవిశేషము A kind of coin గంగా మహాదేవి భండార మందు తెలికట్టు పదినాలున్నర ౧౪॥ నిభంధాలకు ఈనిబంధ ౧ కి మల్లమాడలు ౬ ట్టి లెక్కగా మల్లమాడలు ౮౭ ఒడికి జెట్టిన థమ్మఙ్కవులు SII VI, 932 (శ 1272).

మల్లలు. mallalu మల్లనిష్కములు మల్లమాడలు A kind of coin (1) వాసుదేవపడిరాయలు తన ధమ్మఙ్కవుగా శ్రీనరసింహ్యానాథదేవరకు ఎల్లప్పుడున్ను గొడవువట్టు నిబంధ్ధాలు రెండికి మల్లలు ముఖయిరెండుచిన్నలు శ్రీ నరసింహనాథదేవర శ్రీభండార నొడికి ఈగొడవుపట్టి నిబంధాలు రెండును ఆచంద్రార్కంగాను కుడువం గలాండుగా "శ్రీనృసింహస్య కోశే। భద్రం తద్వాసుదేవ ప్రతినృపతి రదాత్ స్వస్య ధమ్మాఙ్కభి వృద్ధ్యై మల్లద్వ్యాత్రింశచిహ్నా న్యపి సతత ధృతేశ్చి త్తన స్యాపి భక్త్యై॥"SII VI, 936 (శ 1202) (2) ఈ భద్రమయ్యంగారికిన్ని వరదయంగారికి దివ్యకోల రెండు పట్టను ఈచ్చి భండరమునకు తెలికట్టు మల్లమాడలు ముప్పయాఱు ౩౬ పెట్టి "భండారే మల్లనిష్కాన్నృతు గుణగణికా నప్యర్యిత్వా" SII VI, 933 (శ 1271)

మల్లు· mallu పురుషవాచక అంత్యనామము Suffix to the masculine names నగరేశ్వరదేవ దివ్యశ్రీపాదపద్మారాధకుండును పెనుంగొండ పురవరాధీశ్వరుండున్ను పెనుకొలగోత్రపవిత్రుండును వైశ్యకులోత్తముండు నైన కొండమల్లు SII IV, 940 (శ 1310)

మళియలు maliyalu పూలమాలలు Garlands of flowers శ్రీ కూమ్మఙ్కనాథదేవరు లక్ష్మీభూమిసహితముగా మాసం ప్రతి భరణినక్షత్రము బలిప్రదానపూర్వకము గ్రామప్రదక్షిణము చేంచేయుటకును అరగించ్చిడి నివేద్యములు మళియలాఱుపుష్పాలు మాన్యతో నైన దత్తములు SII V, 1275 (శ 1155)

మసనద. masanada (ప మస్నద్) సింహాసనము Thrown మసనద ఏలి కుడుపనమలిక వొడయులుంగారు హిందురాజుల గెలువ నవధరించ్చిన SII X, 745 (శ 1452)

మసీదు. masīdu (అ మస్జిద్) తురకల ప్రార్థనాలయము A mosque (F) బల్లులాఖానుడు మసీదుకు ఇచ్చిన మాన్యం SII. X, 779.

మసీదుమాన్యము masīdumānyamu మసీదున కిచ్చిన మాన్యము Land granted to a mosque శేజోఖానునివారి మసీదుమాన్యము SII X, 778

మస్కా. maskā మసకనేల, ఎఱ్ఱమన్ను కలసిన రేగడి, రెండుమూడు రకాల మన్ను కలసిన నేల Clayey soil mixed with red soil A soil of mixed variety ఎఱ్ఱయ్యవగడవారి నాయంకఱ మందు నాగిరడ్డి బొల్లయరడ్డివారి యధికారాన మేకచెఱ్వు మూలస్థానము శ్రీ స్వయంభూదేవరకు రంగభోగానకు రాచపొలము ఊరి చతుస్సీమాన రేగడూ వెల్లడూ మస్కాను చాలువారి వారినంతవట్నుకూను పుట్టికి చిన్నముతెక్కాను ధారవోస్తిమి శె శా శా శా 50 (శ 1288)

మహజ్జరు. mahajjaru, (ప మహ్జర్ హిం మహజర్) దరఖాస్తు A general petition, affidavit కూచిఙ్కపాలెం యెడ్లపల్లి కింద జమచేశి మహజ్జరు చేశి హుజూరుకు పంపిన తర్వతను యేల్నివారు సిత్తగించి SII X, 767 (శ 1602)

మహతాజు *mahatāju* (వ మహ్తాబ్) చంద్రుడు *Moon* వరిమి తనఖా మహతాజు కిల్లెమజుకూరువారు గరకసా శిజారు చేస్తుఉండ్డంగాను SII X, 759 (శ 1685)

మహత్తరులు *mahattarulu* పెద్దలు విషయ మహత్తరు లనగా విష యమునందలి పెద్దలు *The elders of the visaya* విష్ణుకుండి మాధవ వర్మశాసనము—
అప్యసౌ మహీతల నృపతి భాస్కరః పరమబ్రహ్మణ్యో
మాతాపితృపాదానుధ్యాతః జనాశ్రయ మహారాజః
గుడ్డవాదివిషయే విషయమహత్తరానధికార
పురుషాం శ్చ ఇమ మిత్థ మాజ్ఞాపయతి
భారతి-ప్రమోదూత భద్రపదము

మహమందు *mahamamdu* (వ మహమ్మద్ హిం మహమద్) మహమందుపాహ సులుతాని నిజహితుం డైన మసనదవలి కుతుపనమల్క- ఒడయలుంగారు SII X, 743 (శ 1462)

మహసూలు *mahasūlu* (వ మహ్సూల్ హిం మహసూల్) పంట పన్ను *Tax on produce of land* ఆవరిమివారి మాట రద్దు ఆయను శామీ మహసూలు మీరు మామీను తేసుకొని సంగ్ర శాసనాలు కానరాని జాగాలను వేయించేది SII X, 759 (శ 1685)

మహాఅముదు *mahāamudu* పర్వకాలమునందలి మహానైవేద్యము *An oblation of food to the deity on a great auspicious occasion* శ్రీ విష్ణువర్ధనమహారాజులు రాజనారాయణపురమున రాజనారాయన విన్నగరాణువారికి నిబన్ధసేసిన పడి అమావాస్య మహా అముదునకు ముమ్మడిబీమ తూమునం గొల్వుతూములు SII V, 66

మహాఉపహారము *māhaupahāramu* దేవునికిచ్చు మహానైవేద్యము *A great offering or oblation to the deity* స్వస్తి శ్రీమతు అన వోతయరెడ్డింగారి ఆనతిని అడపవేమనంగారు గౌరీపరమేశ్వరికి నేతి నూనెను అభిషేకమున్ను మహాఉపహారమున్ను ఖ ౩౦ పుట్లు బియ్యాన్ని పను విఘ్నేశ్వరునకు యంత్రాలును (త్రిపురాంతకము) SII X, 555. (శ 1278)

మహాకాయస్థుడు. *mahākāyasthudu* గొప్ప వ్రాయసకాడు ఒక పదవి *A great scribe or writer* మహాకాయస్థ సన్ధివిగ్రహి మావు రయస్య సూనునా దామోదరేణ లిఖతమ్। మహాయకశాలి మంకమోజున్య సూనునా వల్లెమోజేన ఉత్కీర్ణితమే। —మూడవ వజ్రహస్తుని బొడ్డపాడు తామ్రశాసనము (శ 982) భారతి-అక్షయ సం।-వైశాఖము

మహాకార్తికపర్వము *mahākārtikaparvamu* కార్తిక శుద్ధ పూర్ణిమ *The full moon day in the month of karthika* శ్రీమ న్మహామండలేశ్వర పేఱువ మనుమిలిదేవరాజులు ప్రభవ సంవత్సర కార్తిక శు ౧౫ నాటి మహాకార్తికపర్వణనిమిత్తమున శ్రీత్రిపురాంతక శ్రీమన్మహాదేవరకు అఖండదీపాని కిచ్చిన మోదాలు ౨౫ SII X, 417 (శ 1189)

మహాకార్తికపుణ్యకాలము *mahākārtik pu yakālamu* కృత్తికా నక్షత్రమందు గురుడు కలసిన పౌర్ణిమ *The full moon with moon and jupiter in the asterism kritthika* శ్రీమతు వేమరడ్డింగారు మన్వాది మహాకార్తికా పుణ్యకాలమునందు అమరేశ్వర శ్రీమన్మహా దేవరకు తమ తమ్ముండు మల్లయరెడ్డింగారికి అక్షయపుణ్యముగాను గుడిమీంది పవన్నకలిశాలు ఐదున్ను పహిండిపట్టమున్ను కల్పాంతర స్థాయిగాను సమర్పణ చేసి SII V, 243 (శ 1267)

మహాక్షశాలి. *mahāksaśāli* గొప్ప అకసాలి శాసనములను చెక్కు విశ్వ కర్మకులజుడు *A great engraver belonging to the artisan caste* మహాకాయస్థ సన్ధివిగ్రహి మావురయ సూనునా దామోదరేణ లిఖతం॥ మహాకసాలి(శాలి) వల్లెమోజే నోత్కీర్ణం॥—అనంతవర్మ చోడగంగదేవుని కొర్ని శాసనములు భారతి-క్రోధన సం॥ శ్రావణము (శ 1003)

మహాఖేటకక్రీడ *mahākhētakakrīda* తిరువేట *The sport of a great hunt* అద్వైతస్యాకార్షీత్ ప్రతిమకరసంక్రాంతిదివసం మహా ఖేటకక్రీడాశ్రమవిధుతయే మంటప మహా "జయసేనాని కుమారస్వామి దేవాలయమునకు మంటపనిర్మాణము" —జయసేనాని చేబ్రోలుశాసనము EI V, 17 (శ 1185)

మహాగ్రహారము *mahāgrahāramu* గొప్ప అగ్రహారము *A big brahmin village*
అనేక గోచర్మమహాగ్రహార దాతా సుధీరల్లయవేమభూపః।
పట్కాలసంపూజితపార్వతీశో హేమాద్రిదానాని సదా కరోతి॥
SII IV, 1382

మహాగ్రామము *mahāgrāmamu* పెద్దగ్రామము *A great village* (1) ఊరిగెనామ విఖ్యాత మహాగ్రామస్య దక్షిణదిగ్భాగస్థితో గ్రామః ఔల్మాగ మితి నామ్నా విశ్రుతః॥—అరికేసరి కొల్లిపఱ శాసనము భారతి ప్రమోదూత-శ్రావణము (2) వంగిపఱ్ఱు నామ మహాగ్రామ వాస్తవ్యో గౌతమాన్వయః శ్యాక్కియ క్రమకోనామ్నా తురాపాడ్వికవో జని। EI. V, 16 (రెండవ చాళుక్యభీముడు)

మహాచీని *mahācīni* మహాచీనాదేశమునకు సంబంధించినది (చూ చీని) *Relating to the Greater China* శ్రీ త్రిపురాంతక మహా దేవాయ చీని మహాచీని హంసమాలాలంకృత సితక్షౌమ రక్తక్షౌమ దివ్యసిచయ నిచయ సమర్పణాయ SII X, 465 (శ 1212)

మహాజనము *mahājanamu* బ్రాహ్మణవర్గము గ్రామములోని పెద్దలు. (1) *An assembly of the principal inhabitants of a village, Brahmins collectively specially when head of villages and cultivators (W)* (2) *The collective body of the Brahmins of the village* (1) శ్రీమన్మహామండలేశ్వర చోడరాజు శకవర్ష ముల్ ౧౦౫౪ గు నేంటి యుత్తరాయణ సంక్రాంతి యందు మహాజనము నకు నాదిండ్ల నిచ్చిన వ్రిత్తులు పెన్నెభట్ల ఖ ౨ కొమ్మనభట్ల ఖ ౧ బొల్లె భట్ల ఖ ౨ మల్లెభట్ల ఖ ౨ త్రిలోచనభట్ల ఖ ౩ కామనభట్ల ఖ ౩ SII IV, 667 (శ 1054) (3) కావూరి త్రికోటి నఖండవర్తిదీవం బున కిచ్చిన గొఱియలు ౫౫ వీనిం గావూరి మహాజనముసు సాను లొప్పం గొమ్మబోయ కొడుకు ముదుపె సేకొని నిత్యమానెండు నెయిగా నాచం ద్రార్కంబుం బోయంగలవాండు SII IV, 918.

మహాదండవాసి. *mahādaṃḍavāsi* మహాదండవాసి (సం దండపాశక) గ్రామతలవారి *A village watchman, a police man* శ్రీమదనంతవమ్మదేవర ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరంబు ౬౮ గ్రాహి ఉత్తరాయణసంక్రాంతి నిమిత్తమున శ్రీపూన్నకోటి కూమ్మస్వామి దేవరకు మహాదణ్డవాసి బయ్యనసాయకుని SII V, 1281 (శ 1064)

మహాదేవర *mahādēvara* మహాదేవుడు ఈశ్వరుడు శివుడు *The God Siva* శ్రీమన్మహామండలేశ్వర మన్నమండయ నాదిండ్ల శ్రీ మూలస్థానమహాదేవరకు రెండు దీపములకు నాచంద్రార్కముగా నిచ్చితి SII IV, 665 (శ 1065)

మహాద్వాదశి *mahādvādaśi* కార్తిక శుద్ధ ద్వాదశి ప్రబోధోత్సవ లేక ఉత్థాన ఏకాదశి *The tewelth lunar day of the waxing moon of the month of karthika* స్వస్తిశ్రీ శకాబ్దాలు ౧౦౬౭ తులా సుద్ధ బ్రియస్పతివారము మహాద్వాదసి నిమిత్తమున నిడుంజెఱ్ఱున నీలీశ్వర దేవరకు ప్రితివిదేవి పెట్టిన అఖణ్డవర్తిదీపము SII. X, 698 (శ 1067)

మహాధర్మిష్ఠి *mahādharmiṣhi* ధార్మికశ్రేష్ఠుఁడు *A great benefactor, a great charitable person* శ్రీమన్మూర్తివడాలు కాటయకు రాజీవాడిసూరాంబ భూభామా సన్నిభనా జనించ్చె వినుతప్రాధాన్య దత్కాంత కుద్దాముశ్రీ జనిమించ్చె వెన్నమ మహాధర్మిష్ఠి SII IV, 806 (శ 1072)

మహానసగృహము *mahānasagṛhamu* దేవాలయమునకుఁ జెందిన వంటసాల *A temple kitchen* శ్రీమాండుకేశప్రభో రమ్యాన్నిమ్మితవా న్మహానసగృహం శ్రీమంచిరాజః కృతీ॥ NI Ongole, 78. (శ 1275)

మహానియోగపదవి *mahāniyōgapadavi* స్వామికార్యనిర్వహణ మహోద్యోగము *The office of a great minister of state*

తస్య శ్రీధరనాయకస్య వనితా సూరాంబికా సువ్రతా
దంపత్యో స్తనయ స్తయోః శుభకర స్సాహిత్యవిద్యాధరః।
కంటః శ్రీవెలనాంటి గొంకనృపతిం రాజేంద్రచోడాత్మజం
భక్త్యారాధ్య మహానియోగపదవీం ప్రాప్యస్థిరం వర్తతే॥

SII IV, 614 (శ 1060)

మహానైవేద్యారము *mahānaipanjāramu* భక్ష్యవిశేషము పణ్ణేరము *A great food offering* శ్రీమతు ఉండవెల్లి అనంతశయనదేవరకు వసంతమహోత్సవ సంక్రాంతి అనంతవతుద—సి దీపావళి తిథి శ్రీజయ-తిదివ్యేతిము। ।పతుంబులలోను తిరి క మ్హాసైన్యారం నన కులు ఇచిన బియ్యం ఖ ౧। పెసలు న ౧ SII X, 560. (శ 1264)

మహాపాత్ర *mahāpātra* మంత్రి పాత్రులలో పెక్కువవాడు *A minister, a minister higher in rank than the patra* శ్రీ కూమ్మస్వామి దేవకు భారద్వాజగోత్ర్యలైన మహాపాత్ర కొన్యనాయనింగారి గండి సుపుత్రుండైన గోవిందదేవ మహాపాత్రునింగారు SII V,1167 (శ 1386)

మహాపాత్రాణి. *mahāpātrāṇi* మహాపాత్రుని భార్య *The wife of a mahāpātra* (చూ పులుమామిడికాయపేఱు) *See pulumāmiḍikāyapēṟu*

మహాప్రధాని *mahāpradhāni* ముఖ్యమంత్రి *The great minister or chief minister* రాజనారాయణ విష్ణుదేవరకు శ్రీమతు త్రిభువనమల్లదేవచక్రవర్తియ మహాప్రధాన సంధ్దివిగ్రహి దణ్డనాయక కామనయ్య పెట్టిన అఖండవర్తిదివియలు రెణ్డు SII V, 63 (శ 1019)

మహాబలాధికృతుడు *mahābalādhikṛtuḍu* మహాసేనాపతి *A great commander of forces* (మాఠరవంశ అనంతశక్తివర్మ శాసనము)—దూతా కుమారామాత్యో మహాబలాధికృత దండనేత్రి శివభోజక వసుదత్తా। EI XXVIII, 39

మహాబృహస్పతిపుణ్యకాలము *mahābṛhaspatipuṇyakālamu* గురుడు సింహరాశిలో ప్రవేశించు పర్వకాలము గోదావరీ పుష్కర పుణ్యకాలారంభము *The auspicious occasion on which the Jupiter enters the sign of Leo A feast held once every twelve years at the Godavari river when the Jupiter entirs Leo* చూ ఆనతిక్రమము *See ānatikramamu*

మహామండలిక *mahāmaṃḍalika* మహామండలికాధికారి సామంతమండలేశ్వరుఁడు *The lord of a mahamandala* (1) శ్రీమన్మహామండలిక కోనకంద్రవాడి సుబ్బయ తల్లి ముప్పమంగారు SII, IV, 722 (శ 1062) (2) శ్రీమన్మహామండలిక బొద్దన నారాయణదేవని ప్రధాని సోమనపెగ్గడ దత్తన బెజవాడ శ్రీమల్లేశ్వరమహాదేవరకు నఖండదీపమున కిచ్చిన నొాటియలు SII IV, 753 (శ 1077) (3) శ్రీమన్మహామండలిక గొంటూరిఒడయరాజుల సమస్తసేనాధిపతి యైన రాయనపెగ్గడ మలెశ్వర శ్రీమహాదేవరకు అఖండదీపమునకు ఇచ్చిన ఇనుపయెడ్లు ౩౩ SII IV, 712 (శ 1138)

మహామన్త్రాధిపతి *mahāmantrādhipati* ప్రధాని *The chief minister* చూడుడు ఉద్యోగము ధర్మవరములో మూడవ విజయాదిత్యుని నాటి శాసనము భారతి విభవ సం॥ చైత్రమాసము

మహామహత్తర *mahāmahattara* మహామహత్తకుడు గ్రామపరిపాలక సంఘాధ్యక్షుడు లేక వారిలో శ్రేష్ఠుడు *The head of the village council or cheif among village headmen* ఆజ్ఞా మహామహత్తర శివశమ్మా॥ —తూర్పుగంగ ఇంద్రవర్మ పుర్లి శాసనము EI XIV, 27

మహామాత్యుడు *mahāmātyuḍu* మంత్రిపుంగవుఁడు *A great minister* కాకతి బేతభూపాల కులక్రమాగతం, తదీయ రాజ్యభరనిరూపిత ఘన గాత్యపదవీ విరాజమాన శ్రీకాకతిబేతరసన సచివం వైజదండాధినాథ॥ EI XI, 5.

మహామాత్ర *mahāmātra* ఒక గొప్పకార్యనిర్వాహకోద్యోగి, మంత్రులలో పెద్దవాడు *A high executive officer, a senior minister* (1) తదస్మ త్రాజ్యే సర్వ్వానమహామాత్రాధ్యక్ష రాజపురుషాః సఞ్చరన్త శ్చైనం గ్రామం సర్వపరిహారైః పరిహర న్తు, పరిహారయన్తు చ యో హ్యస్మ చ్ఛాసనమతి లంఘయేత్స పాపః (పల్లవశాసనము) APGAS 6 (2) సమస్త భువనాశ్రయ శ్రీ విజయాదిత్య మహారాజాధిరాజపరమేశ్వర పరమభట్టారకః । వెలనాణ్డివిషయనివాసినో రాష్ట్రకూటప్రముఖాన్ కుటుంబిన స్సమస్తసామంతాంతఃపుర మహామాత్ర పురోహితామాత్యశ్రేష్ఠి సేనాపతి శ్రీకరణ ధర్మాధ్యక్ష ద్వాదశస్థానాధిపతో న్సమాహూ యేత్థ మాజ్ఞాపయతి EI XXIV, 38 (రెండవ అమ్మరాజు శాసనము)

మహారాజరాజశ్రీ *mahārājarājaśrī* రాజులకును, ఉన్నతోద్యోగులకును, పూజ్యవ్యక్తులకును ఉపయోగించు బిరుదనామము *An honorofic title applied in courtsey to every rajah or to any person of high rank or deemed holy* మ-రాజ-శ్రీవారు *m-rāja-śrī vāru* మహారాజశ్రీవారు బిరుదునామము *An honorofic title* శ్రీ నీలకంఠేశ్వరస్వామివారికి మహారాజరాజశ్రీ వెలుగోటి కుమారయాచమనాయ ువారు తుంబూరు పొలంలో ప్రతిపొధుం వి త్తనాల పట్టు ఖండ్రిగె నయి ఎవ్వంముఖకు తిరునాళ్ళయున్ను చేయించువారు NI Sulurpet, 18 (శ 1716) యిట్లు మ రాజ శ్రీవారు యిచ్చిన ధర్మశాసనం NI Rapur, 73 (*undated*)

మహారాజ్యభండారము *mahārājyabhaṇḍāramu* మహారాజు యొక్క భాండాగారాధిపతి *The King's treasurer* స్వస్తిశ్రీ మన్మహామండలేశ్వర కాకతీయ్య రుద్రదేవమహారాజులు ప్రథివిరాజ్యము సేయుచుండంగాను ఆ మహారాజ్యభండారు కిరణము రామయంగారు HAS 19-58. (శ 1202)

మహారాయలు *mahārāyalu* (సం మహారాజః) మహారాజు చక్రవర్తి *Emperor* (1) శ్రీమన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీకృష్ణదేవమహారాయలు పృథివీసామ్రాజ్యం శేయుచుండ్డంగాను SII IV, 702 (శ 1440) (2) శ్రీమన్ మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీవీరసదాసివదేవమహారాయలు విజయనగరమంద్ధు పృథివి సాంమ్రాజ్యమును చేయుచునుండంగాను శ్రీమన్ మహామండ్డలేశ్వర రామరాజు తిరుమలరాజయ్యదేవమహారాజులుంగారు SII IV, 698. (శ 1486)

మహారుద్రుడు *mahārudrudu* మహేశ్వరుడు పదునొకండవ సంఖ్య *A symbolic expression for number eleven* ధాత్రీ శక్కా మహారుద్ర గణితే శకవత్సరే। SII IV, 1110 (శ 1161)

మహావడ్డోలగము. *mahāvaḍḍōlagamu* పేరోలగము పెద్ద నిండు కొలువు. *A great assembly* శ్రీ మల్లికార్జునని శ్రీకార్యము నిమిత్తమయి శ్రీశైలానంమీంది క్షేత్రవాసి అసంఖ్యాతమహామహేశ్వరులం గణమరము శ్రీవీరభద్రదేవర ముఖమంటపమునను మహావడ్డోలగం బై యుండగాను చూడుడు 'ఆరాధ్యప్రెగ్గడలు' *See ārādhyapreggadalu*

మహావిహారము. *mahāvihāramu* బౌద్ధమఠము *A buddist monastery* చూడుడు 'పరమభట్టారిక' *See paramabhaṭṭārika'*

మహాశిరఃప్రధాని *mahāśiraḥpradhāni* అమాత్యశ్రేష్ఠుడు *The prince minister* శ్రీమన్మహాశిరఃప్రధాన సాళువతిమ్మరుసయ్యవారి రాజ్యభారధురంధురు లైన కొ [illegible] ఆపస్తంభ సూత్ర యజుశ్శాఖాధ్యాయు లైన రెంట్టూరి చిట్టమరుసుంగారు SII IV, 702 (శ 1440)

మహాసన్ధివిగ్రహికుడు *mahāsandhivigrahikudu* విదేశరాజ్యాంగ మంత్రి శాసనములను వ్రాయు నధికారి *The minister for foreign affairs, who was also the writer of important documents* (1) మహాసన్ధివిగ్రహిక శ్రీజయసేనేన లిఖిత మిదం శాసనం .. APGAS 6 (2) మహాసన్ధివిగ్రహిక శ్రీజయసనాథరాజస్య జామాత్రా పుణ్యవల్లభేన లిఖిత మిదం శాసనం। APGAS-6 (3) శ్రీ చోడగంగ్గ దేవర మహాసన్ధివిగ్రహి సేనాపతి SII X, 716

మహాసామన్తాధిపతి *mahāsāmantādhipati* సామంతపుంగవుడు *A great feudatory* స్వస్తి సమధిగతపంచమహాశబ్ద మహాసామన్తాధిపతి మహాప్రచణ్డ దండనాయకం శ్రీమన్మహాప్రధానం దండనాయక నన న్తపాలం పెగ్గడ రేవనంమనాయకులు SII IV, 811

మహాసామన్తుడు *mahāsāmantudu* సామంతులలో గొప్పవాడు లేక అధికుడు *The great feudatory or tributory* ఇందుల బ్రహ్మదేవరకు నొంగ్గేలు మార్గ్గాముసు దేసెట్టి మహాసామన్త నంబయ కొడుకు మణ్డలిక గణ్డయ SII X, 6 (శ 965),

మహాసేనము *mahāsēnamu* మడపలి *The temple kitchen* శ్రీమను మహామణ్డలేశ్వర నంబయ యిచ్చిన గొఱియ ౩౦ । వీనిం చేకొని సంత్తానక్రమంబునం గాచి మహాసేనమున నిత్యమానెయ్యి నేయి వోయం గలవాణ్డు EI VI 21 (శ 1049)

మహాస్థానము *mahāsthānamu* మహా + స్థానము స్థాన మనఁగా పవిత్రక్షేత్రము (*sthāna = A holy place*) గొప్ప దివ్యస్థలము *A great holy place* శ్రీ మన్మహామండ్డలేశ్వర కాకతియ్య గణపతి దేవమహారాజులకు ధమ్మార్థ్థము వేల్పునూరి రామేశ్వర మహాస్థానమునకు SII X, 314 (శ 1169)

మహాస్థానాధిపతి *mahāsthānādhipati* దేవస్థానాధిపతి *The trustee or manager of the temple* శ్రీ బ్రహ్మేశ్వరదేవర మహాస్థానాధిపతు లైన పెదమల్లం మల్దేవరాజు ముఖ్య మైన రాజులచేతను HAS 13-46 (శ 1221)

మహాహారము *mahāhāramu* మహానైవేద్యము *An offering of all sorts of eatables to an idol in a temple* అనంతశాయి పరమేశపాయాత్ ఆశ్మా నమహైర్ళ్ళ మహాహారే నాస్యేవినం శ్రీమతు ఉండవెల్లి అనంతశయనదేవరకు శకవషంబులు ౧౧౮౬ విషు సంవత్సర SII X, 560 (శ 1264)

మహి *mahi* భూమి ఒకటి యను సంఖ్య కుదాహరణము *A symbolic expression for number one* శకసమములు మహిగుణ వృషధ్వజ సంఖ్యగం చైత్ర కృష్ణ ఏకాదశిథిం SII X, 249, (శ 1181)

మహిషాసురమర్ధని *mahisāsuramardani* మహిషాసురుని మర్ధించిన దుర్గాదేవి *The Goddess Durga who killed the asura who assumed the shape of a buffalo* సదానందస్వాములు వారు దేవతా ప్రతిష్ఠ విగ్రహాలు పార్వతి వీరభద్ర చన్న కేశ్వర మహిషాసురమర్ధని నందికేశ్వరున్ను చెసినవారు HAS 19-59

మహేంద్రము *mahemdramu* మహేంద్రపర్వతము తూర్పు కనుమల యందు మహానది మొదలు వ్యాపించిన పర్వతశ్రేణి భరతఖండమునందలి సప్తమహాపర్వతములలో నొకటి *One of the seven principal chains of mountains in India identified with Eastern ghats* ఈధర్మ్మనకు విఘ్నము సేసినవారు గయ విరజ మహేంద్రముల యందు వేయుసేనూఱు గవిలలను బ్రాహ్మణులనుం జంప్పిన పాపమునం బోదురు SII VI, 1200 (శ 1097)

మహోత్సవము *mahōtsavamu* దేవుని గొప్ప తిరునాళ్ళు *A great festival of the deity* మలాయరెడ్డింగారు చుండిపట్టణమందును శ్రీజనార్దనదేవరను ప్రతిష్ఠచేయించి గుడిన్ని మంటపమున్ను కట్టించి దెవర మహోత్సవాలకు పరివారముచేతను బంటుపడి దుగ్గాండ్లున్ను ధార వోయించి తమ నగరను మాన పత మహోత్సవాలకు పడ్లున్ను భోగ జీతాలున్ను పెట్టించి ఆచంద్రార్కస్థాయైన మహాదమర్గాం చేశి NI Kandukur, 18 (శ 1380)

మహోపహారము *mahōpahāramu* మహా+ఉపహారము (చూడుడు ఉపహారము) శ్రీ గంగశివః శిలాన్వయవిభుః ప్రఖ్యాత్య ఖడ్గం పయో రాశౌ కాకతపల్లికాం సమదిశత్ శ్రీకూర్మనాథ ప్రభో॥మహోపహారాయ చ రౌవ్యపాత్రం పానీయ్యపాత్రం రజతోప్యర్ఘపాత్రం। ద్వివట్టవస్త్రే సిత చామరే చ ధేనూశతార్ధంచ పురత్రిణేత్రః। SII. V, 1170. (శ 1457)

మా

మా *mā* మానికకు సంక్షిప్తాక్షరము *Abbreviation for mānika (a measure)* హనుమంతుని భోగానకు ది ౨ కి అప్పాలు ౨ కి దు ౧ వుప్పు మా ౨ SII VI, 699 (శ 1457)

మా॰ *mā* మాడకు హ్రస్వరూపము *An abbreviation for māda* శ్రీ కూర్మ్మదేవరకుం బెట్టిన అఖండా దీప ౧ ట్టికి గండమా ౫ వీరనిత్య పడిపుష్పాలు చాత ఆచంద్రార్క్కమం బైన గండ చి ౧౦౦ ను వీరనిత్య మడపలి రెండు కుంచాలు అచంద్రార్క్కమం బెల్లం బెట్టిన గండమడలు ౨ చి ౪ వీరమరము నాళికేరపుచెట్లు ౬ కి నీళ్ళుపోయ బెట్టిన చి ౬ దీపదణ్డ నకు బెటిన చి ౫ గా బెటిన మా ౯ చి ౫. SII. V, 1268 (శ 1184)

మాంగాణి. *māmgāni* వరిపొలము *Wet land irrigated for cultivation* శ్రీమతు వేమయరెడ్డింగారు వ్రాయించి యిచ్చిన భూదాన ధర్మ్మ శాసనము . గ్రామములు ఐదింట్టియందును వెలిపొలమున్ను చర్వుల క్రింద మాంగాణిలోనున్ను ఆకుతోంటలు చెరుకుతోంటల లోను భూమి చతుర్థాంశం సర్వమాన్యంగానున్ను EI XXI, 41-A

మాంటు. *māmtu* తడవ, తూరి *Time, occasion*

చ గరుమరణోచితం బయిన కోపమునం జమదగ్నిజుండు ము
న్నిరువదియొక్కమాంటు ధరణీశుల నెల్లనుం జంపి
శా వ మం-69 (శ 1300)

మాక్తా *māktā* (అ మక్త) శిస్తు ఒడంబడిక ఫలసాయము *Rent, produce* కాపులు యిచ్చిన వివరం తోట గొ ౨ కి సర్వం మాక్తా గ ౬ ఆరు యిచ్చినాము NI. Darsi, 15 (శ 464)

మాఖా *mākhā* మొఖాసా ముకాసాగ్రామము *A village which is granted either free (as a reward) or on a light rent* మీకున్ను మాకు హాజీకొతి సులతాను అబ్దుల్లాహాదుశాహింగారు మాఖా సాయించిన కందుకూరిలో మాగ్రిత్తి చెరువుల క్రింద్ద పండించిన వడ్లకు నక లాయం NI Kandukur, 44 (శ 1578)

మాగలి. *māgali* మాగణి వరిపొలము *Wet land irrigated fo cultivation* మట్టివాడి చెఱువు వెనుక మాగలి నడితరం వరిచేను పట్టిని నూఱు NI Atmakur, 45.

మాఘమాసము *māghamāsamu* పదునొకండవ చాంద్రమానమాసము *The eleventh lunar month* రెండవ విష్ణువర్ధనుని శాసనము — ఆపస్తంభసూత్రాయ కండేఱు బోయ బ్రాహ్మణాయ ఆతుకూరు వాస్త వ్యాయ మాఘమాసే సోమగ్రహణకాలే EI XXXI-12 (700 *A D*)

మాఘాంత్తదర్శనోత్సవము॰ *māghamttadarśanōtsavamu* క్రొత్త అమావాస్య మాఘబహుళ అమావాస్య *The new moon dav of the month of magha The penultimate new moon day of a lunar year* శ్రీమేశస్య జగద్గురో రథినవం మాఘాంత్త దర్శోత్సవం సానందం విరచయ్య సోదరతయా స్వస్యాగ్రజయా అపి SII IV, 1162

మాఘాంతదర్శోత్సవము *maghāmtadarśōtsavamu* మాఘ + అంత+దర్శ+ఉత్సవము దర్శ = అమావాస్య మాఘమాన బహుళ ఆమావాస్య దినమునఁ జేయు ఉత్సవము *The festival that is celebrated on the new moonday of the month of magha* నిమ్మార్గయారామరేఖాం వివిధతరులతాం చ యై స్వప్రగోదాతీరం సవ్వర్గం శిలాభిప్తత కనకదలైర్భిర్గమనాథాలయాగ్రం। దత్వా సౌభాను నామ్నా పురమపి మకరాద్యాగ్రహారేషు సద్యః సంక్రాంతౌ పౌరవిట్యంతవనిధి రచనాం క్రొత్తమావాస్యయాత్రాం।శ్రీమేశస్య జగద్గురో రథినవం మాఘాంత్త దర్శోత్సవం సానందం విరచయ్య సోదరతయా స్వస్యాగ్రజయా అపి। SII IV, 1162 (శ 1198)

మాజేటిడేరావిమానము: *majētiderāvimānamu* ఎఱ్ఱనిపట్టుచందువా *A canopy made of red silk cloth* (శ్రీ)(శ్రీ)(శ్రీ) పట్టుచంద్వుసహిత

ముగా చద్వలు ౭ మంజితెర ౧ శ్రీహస్తము ౭ ౧ పట్టుగ్రడు ౭ ౧ చోనాం పడ్డి పళ ౭ ౧ మాణేటి దేరావిమానము "ప్రదత్తవాన్నైగ్రమయం వితానం శ్రీకూర్మనాథాయ చ ప్రోలుభూపః॥" SII V, 1216

మాడ. *māda* ఒకవిధమైన నాణెము అర్ధదీనారము వరహాలు ఆంధ్ర దేశములోని శాసనములలో వివిధవాణెముల నామములు గలవు అవి ఆనాటి ప్రభువుల పేరనుగాని, వారి బిరుదనామములతోగాని లేక ముద్రనామము లతోఁగాని వెలయుచుండెను *A kind of coin Half of a pagoda The names of various coins are mentioned in the inscriptions issued by the Kings of the time in their names or in the name of their titles or stamp affixed on them* ఉత్తమగండ మాడ, కులోత్తుంగమాడ, గండమాడ, చామరమాడ, గంధహస్తిమాడ, గంధవారణమాడ, జయమాడ, బిరుదుమాడ, భుజబలమాడ, మధురాంతకమాడ, రాజరాజుమాడ EI VII, 130

మాడపల్లిరము *mādapallıramu* స్థాంబాళము *A big plate* ఉభయ నానాదేశి యేవి అముదుపడి సాతువండ్లకు మసికట్టు తొడువు ప్రోలె ఇచ్చిన పెంటియ దీపానకు నామదివ్వవ మాడపల్లిరము మల్లికామన ఇచ్చినది తేఘంట NI Kanıgırı, 24 (శ 1190)

మాణికము *mānıkamu* మాణిక్కము దేవదాసి సాని *Dancing girl attached to the temple* (1) శ్రీసింహగిరి నివసించెడి సానులు సాంప్రదాయము మాణిక్కములుం చేసిన వ్యవస్థ మాలో నెవ్వరైన అపాయము చేసినవారు కళ్ళిన మా పొత్తునకు వెలి SII VI, 1202 (2) అక్కమదేవి శ్రీనరసింహనాథుని సన్నిధిని నిత్యమున్ను అఖండ దీపము వెలుంగం బెట్టిన మోదాలు ౫౦ ఈ దీపప్రతిమ ౧ దీపము యెత్తుటి మాణికము ౧ ఇచ్చెను "పుణ్యానదీపం ప్రాదా దఖండం సవది ప్రతిమా మేకాం దాసీం చ విమలాశయా। SII VI, 833 (శ 1292)

మాతంగము *mātamgamu* ఏనుగు అష్ట సంఖ్యకు సాంకేతికము అష్ట దిగ్గజములు *A symbolic expression for number eight* సోయం సుపుణ్య నిరతో మకరం గతేర్కే మాతంగ విశ్వజగతి ప్రమితే SII, IV, 712 (శ 1188)

మాతాపితాళ్లు. *mātāpıtāllu* తల్లిదండ్రులు *Parents* చఱకూరి అగస్తీశ్వర శ్రీమహాదేవరకు తంములు విపనసోమయాజులు మోద లుకా బ్రాహ్మలకు అర్ధమున్ను తమమాతాపితాళ్లకు ధర్మువుకాను ఆచంద్రాకర్కస్థాయికా నిచిరి SII VI, 205

మాతృగోత్రము *mātṛgōtramu* ఒకానొక బ్రాహ్మణేతర కులగోత్రము. *The lineage of a nonbrahmin family* మాతృగోత్రోద్భవ మండల తమ్మన్న SII V, 1212. (శ 1132)

మాతృస్థానము. *mātṛsthānamu* ప్రధాన స్థలము నగరము *The principal seat or town* శ్రీ వాణావంశోద్భవులైన అరబితసట సాహేబులవారు సౌరాష్ట్రదేశంబ్యులకు మాతృస్థానంబైన ఘనగిరి . సింహాసనం మొదలైన అయిదు పరగణాల ప్రభుత్వం సేయుచుండ్గాను . SII VII, 558 (శ 1778).

మాదారిక్కం. *mādārikkam* ఒకవిధమైన పన్ను మేదరులపై విధింప ఎడిన పన్ను కావచ్చును *A tax, probably tax levied on the basket makers* శ్రీవీరప్రతాప శ్రీవీరకృష్ణదేవమహారాయలు తిరుమల మీదికి విచ్చేసి తిరువేంగళనాథదేవుని దర్శించి దేవునికి ప్రాకునైవేద్యం కడమకు తిరుపతి గొడగర్లాటి నిత్యమూలవిసంవాడు తలారిక్కం మాదారిక్కం సహా గ ౫౦౦ వరహాలు సమర్పించి తిరిగి విజయనగరానకు విచ్చేసి TTDES. III, 80. (శ 1438)

మాదాలగోత్రులు *mādālagōtrulu* ఒకానొక బ్రాహ్మణేతర కుల గోత్రము *The lineage of a nonbrahmin family* మాదాల గోత్రోద్భవులైన రాయపినాయని గోపాళనాయని వారి ప్రపవుత్రినున్ను రంగప్పనాయనింవారి పౌత్రికానున్ను వెంకటాద్రినాయనివారి పుత్రికాను అయినట్టువంటి తమనూరిగోత్రులైన మేదరమెట్ల పెద్దమ్మంగారు గట్టించిన పెద్దసముద్రంచెర్వు NI, Darsı, 31 (శ 1594)

మాధవమాసము. *mādhavamāsamu* వైశాఖమాసము *The lunar month Vaiśākha* సోయం జయచమూపతే గ్గిరి శరజ్యా చంద్రసంఖ్యే శకేంద్రడ్డే మాధవమాస శుద్ధ గిరిజాతిథ్యం శనేర్వాసరే। EI VI, 5 (శ 1157)

మానదీపము· *mānadīpamu* అఖండదీపము *Perpetual lamp* (1) నాగేంద్రదేవ చక్రవర్తుల దేవి యైన అన్నమదేవి పంచధారల ధర్మేశ్వరలింగానకు ప్రతిదినమున్ను మానదీపానకై గొఱ్ఱెలు ౫౦ న్ని SII VI, 656 (శ 1389) (2) పంచ్ఛధారల ధర్మేశ్వరలింగ్గానకు మానదీపానకు నిరువదేను మోదాలు యేంభయి మేంకలు SII VI, 663 (శ 1354) "అన్యాంబో పంచధారా పురకృత వసతేరీశ మాచంద్రతారం దేవీప్రాదా దఖండం ఫలమనుదినం నాగభూమీశ్వరస్య॥" (సంస్కృతభాగము 656)

మానపొలము· *mānapolamu* మాన్యము *A gift of land fee of taxes* స్వామి నైవేద్యదీపారాధనలకు మరా కొండమరుసయ్యవారు ఉదయగిరిం పాలించ్చిన రాపూరిశీమలో నిఱయనిడిలో మానపొలము NI Rapur, 46

మానవ్యసగోత్రము *mānavyasagōtramu* చంద్రవంశియులగు తూర్పు చాళుక్య ప్రభువుల గోత్రము *The lineage of the Eastern Calukya family of Kings belonging to lunar race and tracing descent to sage Mānavyasa* తూర్పుచాళుక్యుల వంశావళి స్వస్తి। శ్రీమతాం సకలభువనసంస్తూయమాన మానవ్యసగోత్రాణాం హారితిపుత్రాణాం EI. IV, 43 (శ 975)

మానవ్యసగోత్రము *mānavyasagōtramu* ఒకానొక బ్రాహ్మణవంశ గోత్రము *The lineage of a Brahmin family tracing descent from sage Mānavyasa* మానవ్యసగోత్రాయ వాసుదేవాయ ..IA VI, 38. (శ 618)

మాని: *māni* (త మాణాక్కన్=బ్రహ్మచారి సం మాణవకః). దేవాలయ పరిచారకులు *Temple servants* దీని మున్నూర్వుఱరు సానులు మున్నూర్వుఱరు యెయ్యనులు మానులుం బ్రతిపాలింపం గ్గలవారు SII

VI 101 (శ 1075). (2) ఇందుల మానులు వేమభదయు తిక్కభదయు నడపం గ్గలవారు SII IV, 992 (శ 1078) (3) రూక మాడలు ౩ వీనిం జేకొని యుండలి మానులు సానులు నడపంగలవారు. SII X, 5 (శ 1087) (4) [క్రాంజి శ్రీ] నరేంద్రేశ్వరమహాదేవరకు కనవనబోయిని కొడుకు చోడయ తమ తల్లిదండ్రులకు ధర్మ్మార్థవుగాం బెట్టిన సంధ్యదీపములు రెండు వీనిం జేకొని ఇందుల మాని తిక్కభదర జరుననయు వేమభదర కొడుకు మూరెయు ఆచంద్రార్కస్థాయిగాను నడపం గలవారు SII V, 991 (శ 1094)

మానికాలు. *mānikālu* (చూ మాణికము) గుడిసానులు *Dancing girls attached to the temple* (1) శ్రీవిశ్వనాథ భోగమున [ప్రసాద మన్ననలు। మానికాలు గాయ్యర్ం ౧ SII V, 1214 (శ 1281) (2) ఈభోగపరీక్ష జనార్ధనమహాసేనాపతులు భోగానకై గొలిచిడి శ్రీ చామరలు పటిడివారు పిరాట్టిదేవికి కాహళి పటిడి మాంక సుభద్ర ఎడ్డపాత్ర ఈనలువురున్ను మాణికలు SII VI, 1052 (శ 1272)

మాను *mānu* ఘనత, యోగ్యత, అతిశయము *Proper, worthy, excellence*

సీ॥ వననిధివేష్టితావనిలోనం గల యగ్ర
హారంబులకు మణిహారలీల
మానై న పెరువలి SII 664 of 1920

మాన్యము *mānyamu* మన్నన *Exemption free from duty* ఆయం అడుకోక్కళ్ళు పన్నువరాయాలు తొలుయేండు మాన్యం రెండోయేండు ౧కి పంగ యెల్లకాలనకుం గడ్డికి మాన్యం సుంకం మాన్యం SII V, 810.

మాన్యస్వామ్యాలు *mānyasvāmyālu* మాన్యమిచ్చి దానిపై సర్వస్వాతంత్ర్యముల నిచ్చుట *The right or title of freehold land* విరిం డ్లకు ముందరగతి గల్పించవలెను విండ్లకు మాన్యాస్వామ్యాలున్ను కాణ యాచిస్వాస్థ్యం యిప్పించవలెను NI Kandukur, 41 (శ 1606)

మాపటిపాలు. *māpaṭipālu* రాత్రివూట నైవేద్యమునకై పాలు *Milk for the night oblation* నంకేశ్వరకొమార గురువు మహాపాత్ర్యల కొమారుండు తిరుమలదాను మహాపాత్ర్యండు సమర్పించిన ఆవులను తేవటివూంట పాలు మర్త్యైరంగ్గం మీందంబడం బిడుకువారు మాపటిపాలు దేవరకు సమర్పించ్చి తమ్మకవారు అనుభవించువారు SII IV, 659 (శ 1407)

మామిడికాయలు' *māmidikāyalu* మామిడికాయలు మామిడికాయలపై అమ్మకపు పన్ను సూచింపబడినది *Raw mangoes Tax on sales of such is indicated.* మామిడికాయలు వీనికి గొనె ౧ కి అరపైకం లెఖను EI. VI, 235–239 (శ 1442)

మామిడిపండ్లు: *māmidipamdlu* చూతఫలములు మామిడిపండ్లపై అమ్మకపు పన్ను సూచితము *Mango fruits A tax on the sale of them is indicated* కూరకాయ బేహ్హారుశెల్లాను ఇచ్చిన ఆయాలు కూరగాయ ఖండ్లయందు , మామిడిపండ్లు మొదలుగాగల వలదాతు అరి దెల్లాను ఖండని పాదిక SII VII, 734 (1228 *A D*)

మామీను *māmīnu* (వ మామూన్) వినాయించినది కేటాయించినది *Seperated, divided* కామీమసానూలు మీరు మామీను చేసుకొని సంగ్గ శాసనాలు కానరాని జాగాలను వేయించేరి॥ SII X, 759 (శ 1585)

మామూళు *māmūlu* (వ మామూల్) వాడుక *Custom, habit (F) Usage (B)* నీకవులు ప్రజల ఘమిగ్రామాలు మామూళు అవుచున్నవి కొండవీటిసీమలోను ఐందరు నిజాంపట్నము వుప్పలాలకు నడచి గ్రామాలు పేటలు బెజిలాయిన వని వుపాయచూచి కవుల్లియిచ్చి మామూళు సేఖమని వానికి యిచ్చి పంప్ప నవధరించ్చెను। SII IV, 711 (శ 1515)

మారగళినీరాటనము *māraga'inīrāṭanamu* మాఘమానమునందు జరిపెడు తెప్పోత్సవము *The floating festival celebrated in the lunar month of magha* యీ రెండు గ్రామాల ఫలప్రత్యయాలలో కార్తీకమానం ఉత్తరాపాడానక్షత్రం తకాను ఘటికాచలంలో వేంచేశే టందుకు వనభోజనానకు ౧౫ మారగళి నీరాటనకు చూడుకుత్తనాచ్చారు వేంచేశెటందుకు గ ౫ SII V, 874 (శ 1542)

మార్తండవారము *mārtaṇḍavāramu* ఆదివారము *Sunday* శాకాబ్దే బాణనాగాంబర శశిగణితే కృపక్షపే విధాతు స్తిధ్యాం మార్తండ వారే దినకృతి విషువే SII IV, 1071 (శ 1085)

మార్గణము *mārganamu* బాణము అయిదు సంఖ్య *A symbolic expression for number five* శాకాబ్దే జలరాశిమార్గణ వియత్తా రాధినాథై మ్మితే SII IV, 662 (శ 1157)

మార్గశీర్షము *mārgaśīrsamu* మార్గశీర్షమానము *The lunar month of Margasira* ఆజ్ఞాపాను దేవః। సంవత్ ౩౦ మార్గశీర్ష ది ౨౦। (ఉమావర్మ బృహత్ప్రోప్తశాసనము) EI. XII, 2

మార్దలికుడు *mārdalikudu* మార్దంగికుఁడు మద్దెలవాయించువాఁడు *Drummer* మార్దలిక మాచెపాఖ్య దేవభోగ దశభాగ SII X,74

మాఱుంఛమఱుమన్న' *maṟumñcamaṟumanna* ఇది యొక భూస్వామ్య విశేషము మరుంఛ, మరుమన్న కావచ్చును పన్నుపరాయములు లేకుండ ఇచ్చిన మెట్టనేల *A grant of rent free dry land* త్రివిక్రమ శర్మణే పేదవేదాంగపారగాయ పెదకుళ్ళిషయే అలికుంటెగ్రామే మాఱుఞ్చ మఱుమన్నో తస్మిన్నేవగ్రామే రాజమానే నాష్టోత్తరశత నివర్తనం క్షేత్రం దత్తం విజయాదిత్యుని మాయలూరిశాసనము భారతి భాత చైత్రము.

మాలకారి *mālakāri* మాలకరి పువ్వులమ్ముపాడు వానిపై పన్ను విధింపబడిన విషయము సూచింపబడినది *A flower-seller A tax on such persons is indicated in the inscription* ఇతి కరనిశ్చయ మకరో దాచంద్రార్కస్థాయిం పరాంతకో నృపతిః। మాలకారి ౧ ట్టికి చి ౪ SII IV, 1384

మాలమగ్గము: *mālamaggamu* మాలలు బట్టలునేసెడు మగ్గము *A loom that is used by pariahs for weaving cloths* వకలాస ఖానునిరిగారు యెకలాసఖానపుర మని పేట కట్టించి యీపేటకు కొలు

ఇచ్చిన వివరం సాలెవాండ్రవారు మొదలివహి ౧౦॥ రెండోవహి ౧౦। = మూండోవహి మాలమగ్గానకున్ను ౧౦। SII X, 753 (శ 1522)

మాలమాదిగలు *mālamādigalu* మాలలు మాదిగలు *Pariahs and cobblers* ఇందుక్కు యల్పప్పటికి అచ్చెరువు యవ్వరు చేయక అధాన్య పుచ్చుకున్నాను వారు గంగకత్తణం గోబ్రాంహ్మనిం జంపిన పాపానం బోవును వానిమానం వల్లూరి సెట్టి మాలమాదిగెవాండ్లకు ఇచ్చినవాండె NI Gudur, 109 (శ 1532)

మాలమోదలిపట్టు *mālamōdalipaṭṭu* మాలపట్టు, దానిపై విధింప బడిన పన్ను సూచితము *A kind of silk woven by the pariahs* ఇతి కరనిశ్చయ మకరో భాచంద్రార్కమం పరాంతకో నృపతిః। మాల మోదలిపట్టు ౧ ట్టికి చి ౫ SII IV, 1384

మాలు *mālu* (వ మాల్) పకీర్ల అన్నవస్త్రాలకు మాలు వేయించను చలివెందిరులు పెట్టించను మొదలైన ధర్మాలకు గోనె ౧ కి కాసు ౧। SII X, 753 (శ 1522)

మాల్మి *mālmu* (వ మాలుమ్) విదితము తెలిపినది *Representation* అతాడికొండ్ల సముతువారున్ను, అపరిమివారున్ను దరహులుకు వచ్చి మాల్మా చేశిరి SII X, 759 (శ 1585)

మావు *māvu* భూపరిమాణవిశేషము వెలిలో ఇరువదియవ భాగము *1/20 of the land masure called veli* మటప్పరయుతం కొరెక్కి శిప్పల సమన్వితం। కారుకుచ్చా మర్ధయుక్త పంచమావు సమన్వితం EI III, 34 (శ 1556)

మాశి *māśi* మాశినెల కుంభమాసము *The solar month in which the sun moves in the zodaic of Kumbha* చెంగల్పట్టుజిల్లా కూవంగ్రామశాసనము— స్వస్తిశ్రీ శాలివాహనశకాబ్దంబులు ౧౬౬౨ నేటి విరోధికృతు సంవత్సరం మాశి మాసం SII X, 763 (శ 1592)

మాసంప్రతి. *māsaṁprati* ప్రతిమాసము *Every month* శ్రీకూర్మ నాథదేవరు లక్ష్మీభూమిసహితముగా మాసంప్రతి భరణినక్షత్రము బలి ప్రదానపూర్వకము గ్రామప్రదక్షిణము వేంచేయుటకును ఆరగించ్చెడి నివేద్యములు 'సర్వమాసోత్సవస్య' SII V, 1275 (శ 1175)

మాసోత్సవము. *māsōtsavamu* మాసమున కొకసారి దేవునికి జరిగించు ఉత్సవము *The monthly festival of the deity* శ్రీ వీరప్రతాప శ్రీ సదాశివదేవమహారాయలు విజయనగరమందును పృథివిసామ్రాజ్యం చేయుచుండ్డంగాను అవుభళరాజుంగారు తిరుమంగ్గయాళ్వార్లకు నిత్యోత్సవ మాసోత్సవ మొదలైన సర్వకయింకర్యాలున్ను SII IV, 280 (శ 1478)

మాహే *māhē* (వ మాహ్) నెల *Month* మాహే సవ్వాలు నన అలవు ౧౦౧౦ అగుచేండు SII X, 751. (శ 1514)

మి

మింది: *mimdi* మింది మీది పైభాగము *Top*
సీ।
అభినవరైవతకాద్రిణి నొప్పిన
గిరిమింది విహగేంద్రకేతనునకు SII IV, 644 (శ 1072)

మిక్కిలి. *mikkili* అధికమైన *Extra or additional* దేవరకు మిక్కిలి పడ్లకు అమరుచతుర్దశని సోమవారలకు ఇచ్చిన ఉప్పువాములు పెద్దగంజాన వాము ౧ SII. X, 427 (శ 1192)

మిట్టతూము. *miṭṭatūmu* ఎత్తుప్రదేశమున కట్టిన తూము *High level sluice* రుద్రప్పనాఇనింగారు ఇచెర్వుకు వాంఛతూము కట్టించినారు పూర్వాన నడిపించిన మిట్టతూము కిలపడిందినిం గాన ఆ తూము కటించి నారు NI Rapur, 60 (శ 1584)

మిడ్డికులగోత్రము. *middikulagōtramu* ఒకానొక బ్రాహ్మణేతరకుల గోత్రము *The lineage of a person belonging to a fourth caste* శ్రీ జలధీశ్వర మహాదేవరకు ఇందుల సెట్టి మిడ్డికులగోత్రుం డైన వల్ల కొమ్మిసెట్టి మన్మండు మారిసెట్టి SII. X, 264 (శ 1142)

మితముచేయు. *mitamucēyu* సరిహద్దు నిర్ణయము గావించు *To fix the limits, boundary* అమ్మనబ్రోలి శీమలోను మానాయంకరానకు సాగివచ్చి నూతులపాటినం చెరువు వుత్తరవుకొమ్మునుండి పూర్వానికి యండ్లూరి పొలిమేరాను పశ్చిమానికి పిఱుందల గుడిపాటి పొలిమేరాను దక్షిణోత్తరానికి మైనంపాటి పొలిమేరాను మితంచేశి NI Ongole, 131.

మినుంగుతోడినూలు *minumgutōdinūlu* ఆభరణవిశేషము *A kind of ornament* స్వస్తి శ్రీత్రిపురాంతకదేవరకు శ్రీమతు గండపెండార త్రిపురారిదేవమహారాజులు మూడుపట్టాలూను గంగావతారమున్ను పెద్ద పువు ౧ ని ఒయారము మినుంగుతోడి నూలు ౧ ని ఇచ్చిరి SII X, 431 (శ 1194)

మియ్య: *miyya* (వ మియా హిం మియా) యజమాని *Master* రాణేదారి అత్తమియ్య నైబురాణేదారి ఆయిదర జాలాంగారున్ను మల్క వొడయులుంగారికి అరదాసు పంప్ప నవధరించ్చిరి SII X, 745. (శ 1452)

మిరియాతోర్లసంబారాలు. *miriyātōrlasambārālu* భక్ష్యవిశేషము *An edible* (రాయల సింహాచల శాసనము) సింహ్యాగిరి అపనికి। నైవే ద్యానకు మిరియాతోలసంబారాలు ౫ SII VI, 695 (శ 1441)

మిరాశి. *mirāsi* వంశపారంపర్యముగా ననుభవించు భూస్వామ్యము కాణి యాచి *Inheritance, inherited property or right, lands held by absolute heriditary proprietorship (W)* శ్రీవరద రాజస్వామి వారి సన్నిధానమందు తుల్లిళ్ల పెమ్మరాజు కట్టించ్చి ముఖమంట్ట పము యీయనకు మిరాశి కోచర్లదేశపాండ్యగిరి సఖముంన్ను బండిచెలి గండ్లలో సఖం NI. Darsi, 41 (శ 1067)

మిఱుతికొలగోత్రము॰ *mirutikolagōtramu* ఒకానొక వైశ్యవంశ గోత్రము *The lineage of a third caste family* శ్రీకాకతిరాజ్య ప్రవర్ధమానవిజయురాజ్య శకవర్షంబులు ఉత్తరాయణ సంక్రాంతి నిమిత్తమున మిఱుతికొలగోత్రు లైన పించ్యము అన్నిసెట్టిని పోతమసెట్టిని పోతమసెట్టిని తమతండ్రి నాగిసెట్టికిని SII V, 216 (శ 1162)

మిఱ్ఱు *mirru* ఎత్తైనభూమి గ్రామనామాంతముల నుప్రయుక్తము *Rising ground Suffix to the village names* శ్రీమద్బ్రాహ్మణోత్తములకు నగ్రహారములుగా నిచ్చిన గుంటూరు పొలసలమిఱ్ఱు కొర్చెఱ వంగిపురము ఇనుంగల్లు ఉప్పుటూరు కారెమచేడు అన సెగడిన సప్తగ్రామములు SII VI, 228 (శ 1119)

మిశ్రుడు. *miśrudu* పూజ్యుడు పండితుల నామములతుదను జేర్చు గౌరవ వాచకము *An honorary affix to the names of scholars* సంగమదేవరాయలశాసనము — శ్రీ దేవరాజ మిశ్రోయం వ్యలిఖ ద్ధర్మ శాసనం॥ NI CP I (శ 1312)

మిహిరవాసరము *mihiravāsaramu* సోమవారము (సం మిహిరః= చంద్రుఁడు) *Monday* శరగిరివియదిందుగణన మై పరగంగా శకునేండ్లు ఆశ్విశ్రీయ్యయు మిహిరవాసరమున శాశేందుశేఖరుధరుం డయిన బెజవాడ మల్లీశ్వరగౌరివల్లభునకు SII IV, 731

మిహ్వరి *mihvuri* వాద్యవిశేషము *A kind of drum* వీరనరసింహదేవరాజుల మహాదేవి గంగాదేవి శ్రీనరసింహ్యనాథునికి సమర్పణ చేసిన గంగానరసింహభోగానకు గొలిచెడి స్త్రీ మిహ్వరి వాయించిటి ఉమాసుందరా SII VI, 1052 (శ 1272)

మీ

మీంద *mīmda* తర్వాత *After* స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౪౭౬ చెల్లంగా నామీంద నడచే భావసంవత్సర జ్యేష్ట బ ౨ లు NI Udayagiri, 40 (శ 1486)

మీంద *mīmda* మీద, నిమిత్తము *For the purpose of, regarding* దీని చెరువులకుం గాను నిర్ణయించెను మేరధాన్యాలు నగరం శెట్టక చెరువుల మీందను వనిముఖం శేయించంగలవారు అని నిర్ణయం చేశి శిలాశాసనం చేయింస్తిమి NI Rapur, 5 (శ 1558)

మీద॰ *mīda* జరుగుచున్న *Current* శుభమస్తు స్వస్తి శ్రీవిజయాభ్యుదయ శాలివాహన శకవరుషాలు ౧౪౦౪ టి మీద నడచే అంగిరస సంవత్సరము TTDES. III, 41. (శ 1404)

మీనమాసము: *mīnamāsamu* సూర్యుడు మీనరాశిలో సంచరించు నెల *The solar month in which the sun moves in Pisces* స్వస్తి శకవర్షంబులు . గు నేణ్డు మీనమాసమున సుక్రవారమున . SII X, 697 (శ. 1066).

ము

ముంగారు. *mumgāru* మూడుకారులు గ్రీష్మ వర్ష శీతాకాలములలో పండెడు పంట *The produce of the three seasons summer, rainy and winter* నాహిణింగరి అనతినిరే ముంగారు ఇరుగారు పాజ గొనవి జగెరానకు ఇచ్చినది మ ౧ SII X, 274 (శ 1152)

ముంజికము *mumjikamu* విందు *Feast* వేతాళభాకిరీభూతంబు ూర మీకును ముంజికం బని కుడువం జెప్పి తాళ్ళప్రొద్దుటూరు శాసనము— భారతి-ఈశ్వర

ముంద్రేవు *mumdrēvu* ముందురేవు ఎదుటిరేవు నదిలో స్నానము చేయు ఘట్టము *The bathing place in the forefront* ముదమంద వేమాద్రి (వేదాద్రి) ముంద్రేవు క్రిష్ణకు సొపానములు దీర్చెఁం జతురుండితండు శా స మం 75 (శ 1339)

ముంత *mumta* మానిక కుంచములో నాల్గవ భాగము *One fourth of kuncam* అచ్యుతదేవమహారాయలు వ్రాయించ్చి యిచ్చిన భూదాన ధర్మశాసనక్రమము యట్లన్నను కూచిపూడి అనె గ్రామములో ౧౦ పది కుంచ్చళ్ల పొలము మర్రిపూడి చెరువుకింద్ద పందుము విత్తుల పరిమడి శివమాలము గ్రామాదులకు పూరికి ఆరకుచ్చల పొలము పండిన ఫలాదులుక్కుట్టికి ముంతెడు మెర యీశిమ యెత్తిన రూకలు్క నూటికి మాడ తెఖరునుము యీలాగు నిర్ణయము చేశి NI CP 23 (శ 1270)

ముక్కలు(ముక్కాలు) *mukkalu (mukkālu)* (మూడు+కాలు) నాల్గింటిలో మూడుభాగములు *Three quarters of any whole three fourth* భోగము వారి వరిచేలు పాలికి దున్ని పంటాను నూటపపదేను పుట్లు వడ్లు కారువరి సగం పాలికిన్ని కోకనుంకమ్ము కోర అర్థిపట్టి ముక్కలు మాడాన్ను కాంపు తెల్లకాలము బెట్టంగలవారు NI Atmakur, 25. (శ 1207)

ముక్కారు *mukkāru* మూడు కాలములు వర్షకాలము, చలికాలము, వేసవికాలము *The three seasons, the rainy, cold and summer* యీ పుణ్యానకు యెవ్వరున్ను తప్పక నడుపువారు ముక్కారున్ను పండ్డినాను యీ మాన్యానకు యెవ్వరు అళించినాను కీడు దలంచినాను పంచమహాపాతకాలు శేసిన పాపానం బోపువారు NI Kavali, 42

ముక్కుంట్ట *mukkumtta* మూడు గుంటలు (చూడుడు కుంట) *Three pits or holes* డాంకాం బోయి మగుడి ఉత్తరముఖ మై ఊడుగుల కరబట్టి వచ్చి రెల్లంబడియ దాపున మూడూళ్ళ ముత్తలనుండి దేశము డొంక్కకు వచ్చి కుని వడమటికి దిగి వందులు దాపున మగుడి ఉత్తరానకుం బోయి దేశముక్కుంట తూర్పున మగుడి పినపాడుశాసనము EI-XXXI, 41

ముక్కోటితీర్థము. *mukkōṭitīrthamu* తిరుపతిలోని యొక తటాకమునకు పేరు దేశములోని పెక్కు తీర్థముల పుణ్యా మీ యొక్కతీర్థమునందే యేకీకృత మైనదని భావము *The word "three crores" denotes that the tank has the collective virtue of so many waters in the country* ముక్కోటితీర్థ నాచ్చారితెప్ప దివ్యోత్సవేషు చ। శరద్వ్యర్థం చ సతతపుష్పదామార్పణాయ చ॥ . EI. XIX, 14 (శ 1585)

ముఖమంటపము *mukhamaṁṭapamu* అంతరాళికమునకు ముందుండెడి మండపము *The entrance porch of a temple* శ్రీ వరదరాజస్వామివారి సన్నిధానమందు పెమ్మరాజు కట్టించ్ని ముఖమంటపము NI Darsi, 41 (శ 1057)

ముఖము *mukhamu* దిక్కు, భాగము *Direction, quarter* అల్లాడ్డెడ్డి వేమవరానకున్ను వేవసానక్క దొడ్డవరానకున్ను పొలమేర సీమ సంద్దులు—ఆ గట్టులకై తూర్పుముఖమై రాంగాను వేవసానక్క దొడ్డవరపుం బొలము లోపలను నిమ్మగుంటపాడెనాంగా నొకపల్ల మున్నది EI XIII, 23 (శ 1856)

ముఖాసా *mukhāsā* మొఖాసా శిస్తు లేకగాని, స్వల్పశిస్తు విధించిగాని యిచ్చిన గ్రామము *This is a well-known tenure in northern circars It implies tenure subject to service (W) A village that is granted either free (as a reward) or on a light rent* శ్రీవీరరామదేవరాయలయ్యవారు ఆనెగొంది శింహ్వాసనమందు సామ్రాజ్యం సేయుచున్న తదంత్తరమందు అజరతి గోలకొండ చంద్రగిరి మొదలైన రాజ్యాలు చేస్తుండి మఖాఅలంఖాను కుమార మముదుఖానునింగారికి పాళెం ఏలుబడి ముఖాసా యిచ్చిఉండ్రి గనుక SII X, 758 (శ 1580)

ముఖ్యాగ్రహారము *mukhyāgrahāramu* పౌరోహిత్య, యాజకత్వ, ప్రభుత్వ, జ్యోతిస్సార, హేమముద్రాపరీక్షా, సాముద్ర, లేఖక, యాజమానము లనెడు భోగాష్టకములతోను, నిధి, నిక్షేప, జలాశ్మసార, అక్షీణ, ఆగామి, సిద్ధ, సాధ్య మను అష్టతేజస్వామ్యములు గలిగిన అగ్రహారము *An agrahāra endowed with all the rights associated with the enjoyment of property, with full rights of possession* శ్రీ వేమభూపాలః శ్రీవల్లభశిష్టనామధేయ ద్విజాయ కుండినీనామ నగర ప్రాగ్భాగే భద్రానదీ పశ్చిమతీర ప్రాంతదేశే కృష్ణానదీ పశ్చిమ యామ్య దిక్సంధిస్థ జనపదేశు ప్రసిద్ధ మంచాళ్లాఖ్య గ్రామ మతిముఖ్యాగ్రహార దానం కర్తు మిచ్ఛః మంచాళ్ల శాసనము —రెడ్డిసంచిక

ముగ్గుట్ట *muggutta* మూడు గుట్టలు *Three hillocks*, (సీమా వివరములు) అందుకు వివరం తరుమితె గోవిందపురం గురుగుండు కనుమ ముగ్గుట EI XIV, 25 (శ 1470)

ముచ్చంద్దిసీమ *muccaṁddisīma* మూడు సంధులు ఎల్లలు కలసిన చోటు *The meeting place of three boundaries* ఈశాన్యతః కులుమేటి చెదులువాడ ఖండిభారి ముచ్చంద్దిసీమా। వాయవ్యతః చెదులువాడ కారాడ ముచ్చంద్దిసీమా। EI IV, 228 (శ 1124)

ముట్టించు *muṭṭiṁcu* వెలిగించు *To light* ఆచంద్రార్కము ఒక సంధ్యాదీపము ముట్టించమని ఇచ్చిన గొఱ్ఱలు తొమ్మిది NI Kavali, 30 (శ 1199)

ముట్టు *muṭṭu* తాకు, అంటుకొను *Touch* అంతట వేమవరపు పొలములోను పుంత దగ్గరను ఒక కపచెట్టు ఉన్నది దక్షిణం ముట్టిన పడుమట ముఖమై పుంత వచ్చెను EI XIII, 23 (శ 1856)

ముడ్లు *muḍlu* గ్రామాధికారి *A headman of the village* (1) వసణ్ణిముడ్లు వెటన్దల చరువయ్య అహదనకరశాసనము (2) స్వస్తి శ్రీ మ(ం)గిదొగరజుల ముడ్లు విట్టజుల ప్రతమరాజ్యంబున కదువండ్లుల ఇచ్చిన రెన్డునటి లక్ష్మిపురపు శాసనము భారతి విభవ-జ్యేష్ఠ

ముతాలికు *mutāliku* (ఉ ముతఅల్లిక్) సంబంధించిన *Belonging to connected with, a relation or kinsman (F)* ముతాలికుల SII X, 767 (శ 1602)

ముత్తతాత. *muttatāta* ముత్తాత మూడవతాత *A great grandfather*

శ్రీయాజ్ఞవల్క్య ప్రసిద్ధాన్వయమునందు
ముఖ్యుండు రామయ్య ముత్తతాత
గురు భరద్వాజ సద్గోత్రోద్భవుం డైన
ధన్యుం డనంతయ్య తాత తాత
SII X, 732 (శ 1422)

ముత్తల *muttala* (1) మూడు+తల=ముత్తల మూడు చోట్లు, ప్రదేశములు గలసిన స్థలము లేక పొలిమేర సరిహద్దు పొలము (1) *A field where three villages adjoin* (2) ముత్తలు (క) *Environing surrounding (K)* డాంకాంబోయి మగుడి ఉత్తరముఖమై ఊడుగులకర బట్టివచ్చి రెల్లంబడియ దాపున మూడూళ్ళ ముత్తల నుండి దేశము డొంక్కకు వచ్చికుని పినపాడుశాసనము EI XXXI, 41

ముత్తుము *muttumu* మూడు తూముల నేల *A land of three tūms* చీకటి ధమ్మరాజుల శిష్టు అచ్యుతప్రధానులు శ్వేతతీర్థమున ఈశాన కోణమందు ముత్తుము క్షేత్రానకు కాలోచిత మూల్యము శ్రీభండారమందు పెట్టి ఈతోంట ద సరులు ఇద్దఱకున్ను ముత్తుము కూట్టికిన్ని జీతానకున్నగా శ్రీభండారమందును గండ్డపఱ్క మాడలు పదినాలు మా ౧౪ పెట్టినాండు SII V, 1240 (శ 1267)

ముత్తెలు *muttelu* ముత్యాలు *Pearls* చూడుడు "మంజాళు" *See 'mamjālu*

ముత్తో *mutto* ముత్తవ్వ పితామహి *Father's mother* ఇంకా మా తాత తిరుమలరాజుంగారికిన్ని మా ముత్తో పెద్దమ్మ దేవులంమంగారికిన్ని మాతండ్రి అనవోతరాజుంగారికిన్ని మాతలి చెంనమదేవులంమంగారికిన్ని పుణ్యంగాను NI Ongole, 85 (శ 1350)

ముత్యాలతిరుణామము *mutyālatirunāmu* ముత్యాలతో కట్టబడిన తిరునామము వీరనరసింహదేవర దేవు లైన గంగామహాదేవులు శ్రీకాకొలని శ్రీవల్లభరాయనికి సమర్పించిన సువస్తువులు ముత్యాలతిరుణాము ౧ SII IV, 975 (శ 1275)

ముత్యాలతులాపురుషము *mutyālatulāpurusamu* ముత్యాలతో తూగిన తులాపురుషదానము *A weighment of a person against an equeal weihgt of pearls and their distribution amongst priests and brahmins* శ్రీ వీరముకుందదేవ మహారాజులుంగారు గౌడ సాధించి గౌడీశ్వరున్కి అభయహస్తము యిచ్చి గంగలోను ముత్యాల తులాపురుషం మొదలైన షోడశమహాదానాలున్ను చేశి SII X,739

ముదలి· *mudali* తమిళ చతుర్థకులములలో నొక కులమువాఁడు ఆ కుల మువారి నామాంతమున ప్రయుక్తము *One of the sects of the fourth caste of the Tamilnad and suffix to the names of the persons beloging to that caste* శ్రీజగన్నాథని అజ్ఞను తమ్మమ్మముదలింగారి కుమారుండు కూముఁమముదలి SII VI, 699 (శ 1457)

ముదాము *mudāmu* (అ ముదామ్) శాశ్వతము *Permanent, lasting (F)* చూ దరోబస్తు *See darōbastu*

ముదిసెలి *mudiseli* భుజనహాయుడు ఒకానొక పదవి *A kind of office* (1) శ్రీవిష్ణువర్ధనమహారాజుల ప్రవర్ధమాన విజయరాజ్య సంవ ౩ణ్డగు నేంటి కన్యసంక్రాంతి నిమిత్తమున స్థానపతులు నారుద్ర దేవర ముదిసెలి సుప్పునాకుణ్డు SII IV, 1013 (శ 986) (2) వెలనాణ్టి రాజేంద్రచోడయ ముదిసెలి నారాయణపెగ్గడ (శ్రీశరాజేంద్రచోడ క్షితిపభుజసహాయో మంత్రి నారాయణ) (సంస్కృతభాగము) SII IV, 1228 (శ 1042) (3) ఒంపిచెఱ్ఱుల ప్రోలినాయకు కొడుక్కు మల్లినాయకు ముదిసెలి జేతనబోయుణ్డు SII VI, 636 (శ 1078) (4) శ్రీమన్మహామణ్డలేశ్వర కులోత్తుంగచోడ గొంకరాజుల ముదిసెడ్లు దారవనాయకుండును౦ జామెనపెగ్గడయు SII IV, 996 (శ 1077)

ముదిసెలితలయంటు *mudiselitalayamtu* సంస్కృతభాగములో శిర సిజప్రక్షాళనైకక్షము దనియు, పతికార్యదక్ష దనియు ముద్దనాయకుడు వర్ణింపబడుటచే నిది యేదో పదవివిశేష మని తోచెడిని *As the epithet sirasijaprakṣālanaikakṣama and patikāryadakṣa used in the sanskrit portion of the inscription It is presumed that this is the name of an office* శ్రీమన్మహామణ్డలేశ్వర కులోత్తుంగచోడ గొంకరాజుల ముదిసెలి తలయంట్లు ముద్దనాయకుణ్డు— "కీర్తిః శ్రీమహిమాస్పదో మహాతం శ్యాయోర్జ్జితో బ్యాతతే శ్రీమద్గొంక్క మహీపతే శ్శిరసిజప్రక్షాళనైకక్షమః ప్రఖ్యాతః పతికార్యదక్షయితి రాజతే ముద్దనాఖ్యః" SII IV, 1165 (శ 1076)

ముద్గలగోత్రము *mudgalagōtramu* ఒకానొక బ్రాహ్మణగోత్రము *The lineage of a sage by name Mudgala* కాలకాలభట్టః ఇతి ముద్గలగోత్రజాః EI V, 10 (శ 1024)

ముద్రకర్త. *mudrakarta* కార్యనిర్వాహకుడు *Minister, secretary* (1) శ్రీమతు వెలుగోటి వెంకటపతినాయని ముద్రకర్త అకుల పెదవెంగన్న NI Rapur, 33 (శ 1558) (2) అజరతిహ నబాబుగారి ముద్రకర్తః నబాబు SII X, 757 (శ 1572) (3) రావెల ముద్దుక్రిష్ణప్పనాయనివారి ముద్రకర్త గురవప్పలితభానంగారు NI Gudur, 52 (శ 1684)

ముద్రధారి. *mudradhāri* ముద్రకర్త. ఒకానొక పదవి *Officer in charge of royal seal* కులోత్తుంగ గాంగేయ . భండారము ముద్రధారి అనంతనపెగ్గడ SII VI, 1205

ముద్రసుంకము· *mudrasumkamu* బజారునకు అమ్మకమునకై కొని తెచ్చు ధాన్యాది రాశులపై వేయు ముద్రకొఱకు ఇచ్చెడు పన్ను. *The duty or tax levied to stamp the heaps of grain brought for sale in the market* వేల్పూర అడ్డవట్టమేర అంతవట్టూను యేమి యేనాను విలిచిన గుఱ్ఱము విల్చిన యెద్దు విల్చిన కొల్చు విల్చిన కెలవుగనం దెచ్చి అమ్మినాను గానువుల ముద్రసుంకము వరుసరూకలు సహితను ఇమేరలు ఎవ్వరు దప్పికొన్న గణపతిదేవమహారాజు లానా SII X, 314 (శ 1169)

ముద్రహస్తుడు *mudrahastudu* దేవాలయసేవకులలో నొకడు *Designation of a class of servents in the temple* మధుకేశ్వర దేవరకు తొలచిప్రోలినయకు కొడుకు ములభణ్డారమున ముద్రహస్తుంణ్డై మఱియూ నాపురవరిపోతయ పెట్టిన అఖణ్డదీపమున యేనుమాడలకు SII V, 1041

మునషి *munasi* (హిం మున్షీ) వ్రాయసకాడు భాషను నేర్పువాఁడు *A writer, a teacher of a language* అరచితనటసాహెబుల వారి మునషీదప్తరధారులైన ఆదివెలమవంశోద్భవులైన వెంకట రెడ్డినాయడు SII VII, 558 (శ 1778)

ముని *muni* తపస్వి ఏడను సంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for number seven* భూవిదిత శకమహీశాబ్దావలి ముని వారి విధి వియత్ చంద్రమిత విస్వావసు సంవత్సరమున SII. X, 84 (స 1047)

మునికులగోత్రము *munikulagōtramu* ఒకానొక బ్రాహ్మణేతరకుల గోత్రము *A lineage of a person belonging to a fourth caste* మునికుల గోత్రోత్భూతుండైన పొట్టనూరి జిష్ణమశెట్టికొడుకు లకుమన శెట్టి SII VI, 791 (శ 1285)

మున్నూటిసాని *munnūtisāni* మున్నూటి కులమునకు జెందిన స్త్రీ త్రిశతకులమునకు జెందిన ఆడుది (చూ, మున్నూరుఅయ్యలు) *The woman belonging to the "three hundred' fourth caste* శ్రీభీమేస్వరమహాదేవరకు దక్షిణాయన సంక్రాంత్తి నిమిత్తాన యి యూరి మాని మున్నూటిసాని గామాసుగ్గల కూంతుఱు గొమరి శ్రీభీమేశ్వర మహాదేవరకుం బెట్టిన అఖణ్డవర్త్తిః లోహదణ్ణు దివియ SII IV,1043

మున్నూర్వురుఅయ్యలు *munnūrvuruayyalu* మున్నూరు కాపు కులమునకు చెందిన ప్రధానపురుషులు త్రిశతవంశమను సంఖ్యాపూర్వక వంశమునకు జెందినవారు, బలిజెవారు మున్నూఱుకాపులు *The principal persons belonging to the fourth caste called 'three hundred'* శ్రీ కుమారస్వామిదేవరకు నఖణ్డవర్త్తిఃదివియలు రెంటికిం బెట్టిన వెల్లెడ్లు నూఱును వీనిం జేకొని శస్త్రానక్రమమునంగాచి యొ చంద్రార్కస్థఃము అఖణ్డవర్త్తిఃదివియలు మూంటికిం గొమ్మబోయి కొడుకు దిక్కియ ముహాసేనమున నిత్య మూణ్డుమానికలునెయి వోయం గలవాణ్డు నేఱ్ప్రోలి స్థానపతియును మున్నూర్వురుఅయ్యలు మున్నూర్వురుసానులు ప్రతిపాలింపంగలవారు SII VI, 109 (శ 998)

మున్నూర్వురుసానులు : *munnūrvuru-sānulu* మున్నూరుకులమునకు చెందిన సానులు *The wamen belonging to the munnūr-kāpu caste* అఖణ్డవర్త్తిఃదివియలు మూంటికిం గొమ్మబోయుని కొడుకు

దిక్కియ మహాసేనమున నిత్య మూణ్డుమానికలు నెయి వోయం గల వాణ్డు। సేబ్రోలి స్థానపతియను మున్నూర్వుర్ఱరులయ్యలు మున్నూ ర్వుర్ఱరు సానులుం బ్రతిపాలింపం గలవార SII VI, 109 (శ 998)

మున్నూఱు *munnūṟu*, మూడు నూర్లు Three hundred రాచ మానమ్మున మున్నూఱు నేల EI XXVII-42-G (600 700 A D)

ముప్పంద్రు *muppamdru* ముప్పది మంది Thirty persons ఈ సంప్రదాయము కలుంగ్గ మండలనాయకు కూంత్తులు ముప్పంద్రకు ఈ పేరు ఒక్కంట జీతము కూడుంగా కొల్చు పండాదికి కొల్చు పుట్లు నల్పయి రెండు SII V, 1188, (శ 1172)

ముప్పందుము *muppamdumu* ఒక పుట్టెడు పై ఒక పందుము మూడు పందుములు వీరికి ప్రత్తి ఒడ్డివర్తిర్ఱ తూర్పుర్ఱన పొలకుంబాడె లోనం బుట్టెండూ సేను శివకోటి తూర్పుర్ఱన పాటిక్షేవం బందుం సేను తెరసి ముప్పందుము సేను సేసి కుడువంగలాండు SII V, 140, (శ 1172)

ముప్పదివుట్లువిత్తువట్టు *muppadivuṭluvittupaṭṭu* ముప్పదిపుట్ల విత్తనములు జల్లుటకు సరిపడు భూమి Land required for sowing seeds of thirty puttis శ్రీ కులోత్తుంగ్గచోడదేవర అనుంగు గొద్ద వాదినాణ్టి పెద్దడాకిరేమి పెద్దమున్నూటి సమరమొదలి బేతినాయకు కూంతఱు జయమ యిండ్డుల యమిరీశ్వరమహాదేవర సన్నిధానమున నుత్తరాయణ సంక్రాంత్తి నిమిత్తమునం బెట్టించిన కులోత్తుంగ్గచోడ సత్ర మునకుం బ్రోలునాణ్డి శుంకటూరి దక్షనామున చెఱువు దక్షనామున ముప్పదివుట్లువిత్తువట్టు సర్వార్ఱకరపరిహారముగా నిచ్చి SII IV, 1015, (శ 1006)

ముప్పఱ్ఱు *muppaṟṟu* ముప్పది Thirty యెజ్ఞవరాహదేవర ప్రసాద మున కుత్తరభాగక్షేత్రము నాలువుమాడలకు క్రయముగాం గొని మరము కట్టించ్చి ఈ మరమునందు ప్రతిదివసమున్ను ముప్పఱ్ఱు బ్రహ్మ లకు యథేష్టభోజనాలు పెట్టుటకు SII. VI, 904 (శ 1218)

ముప్పాతిక *muppātika* మూడు పాతికలు Three fourth శ్రీమతు వేమయరెడ్డిగారు వ్రాయించి యిచ్చిన భూదానధర్మశాసనము గ్రామములు బదింట్టి యందున్ను వెలిపొలమున్ను చర్వుల క్రింద మాంగాణిలోనున్న ఆకుతోంటలు చెరుకుతోంటలలోను భూమి చతుర్థాం శం సర్వమాన్యంగామున్ను మిగిలిన ముప్పాతికభూమిని పండిత నానా భరాదులకున్ను EI XXI—41 A

ముప్పూటనివేద్యము *muppūṭanivēdyamu* మూఁడుపూటల నొసఁగు నివేద్యము మూఁడు + పూట ముప్పూట సంధ్య మూడుపూట లనగా ప్రాతర్, మధ్యాహ్న, సాయం సంధ్యాకాలములు The offering to the deity in the morning, noon and the evening చోడేశ్వరమహాదేవరకు ముప్పూట నైవేద్యమునకుం బెట్టిన ఖ 8 SII X, 176 (శ 1098)

ముప్పైరెండుజేనలకొల : *muppai-remdu-jēnala-kola* చూడుడు మహాస్థానాధిపతి

ముముదు . *mumudu* (వ మహ్మూద్) మహమ్మదు Mohammad మఖా అలింఖాను కుమార ముముదుఖాను నిగారికి SII X, 758 (శ 1580)

ముమూరు· *mumūru* మూడు ఊళ్ళు Three villages ఆశవేముల విలారిలింగం అర్లపల్లె వొడకుమార వెంకటాద్రినాయనిగారికి పుణ్యంగా సర్వాగ్రహారంగా దారదత్తం చెసి మీకిస్తిం గనుక ముమూరు చేసుక పుత్ర పవుత్రపారంపర్యం అనుభవించి బ్రతికేది NI Udayagiri, 47

ముమ్మడి *mummadi* మూడవ Third శ్రీసత్యాశ్రయవల్లభస్తదపి చ శ్రీసర్వలోకాశ్రయో దేవో ముమ్మడిభీమనామ నృపతి ర్యోర్ఱ వంశ కర్త్రార్ఱభవత్ EI IV, 36

ముమ్మడిభీమకుంచము *mummadibhīmakumcamu* ముమ్మడిభీముని పేర బరగిన కుంచము ముమ్మడి భీము డనునది రాజరాజు తండ్రి విజయా దిత్యుని బిరుదము The measure of kumcamu named after Mummadibhīma, the title held by Vimalāditya, the father of Rajārāju శ్రీచోడగంగ్గదేవ రిచ్చి శత్రమునం గుడ్వంగల బ్రాహ్మ లిరువణ్డకు దిన ౧ కిం బేర ముమ్మడిభీమకుంచ్చమున నిరువుర నడ్డెణ్డుగా నెనవెంబ్రలకుం కుంచ్చ ౩౦ దిం బదియెన్మిదిగా నైన దంగ్గుంబ్రాల కుంచ్చ ౭౦ ది SII IV, 1015 (శ 1006)

ముమ్మడిభీమతూము *mummadibhīmatūmu* ముమ్మడిభీముని పేర బరగిన తూము The measure tūmu named after Mummadibhīma శాసనము పెట్టినపడి ఉల్పరికొట్టరబన్డమైన వడ్లపుట్టి ౧ ట్టికి ముమ్మడిభీమతూమున ఖ ౧ SII IV, 1384

ముమ్మడిభీమమానిక *mummadibhīmamānika* ముమ్మడిభీమమానిక The measure mānika named after of Mummadibhīma (1) వాసుకిరవిసోమేశ్వరమహాదేవరకు అయనవురమున పోతియభట్ల పెట్టిన అఖణ్డవర్తిర్ఱదీపమునకు నిచ్చినవి ౩౦ ఇనుపయెడ్లు వీనిం జేకొని గేతియబోయణ్డు నిత్యపడి ముమ్మడి భీమమానిక మానెణ్డునెం నెయివోసి నడపంగలవాణ్డు SII. X, 12 (2) నిత్యపడి ముమ్మడిభీమమానిక మానెండు నెయి వోసి SII. X, 268 (శ 1143)

ముయ్యద్ద *muyyadda* మూడర్ధములు One and half దేవాయాస్మై నివేద్యార్థం దత్తా భూశ్మాలి మాలినీ। మాత్రా బ్రోలమదేవ్యాస్య సార్ధర్ఱ మత్తుర్ఱక సంజ్ఞికా। ముయ్యడ్డ॥ SII X, 333 (శ 1173).

ముయ్యద్ద *muyyadda* మూడు అర్ధములు Three halves or one and half (రాజేంద్రచోడుని దానము)— (1) కన్నిరడ్డిచెఱ్వుదేవరకు నివేద్యమున కిచ్చింది ముయ్యద్ద శ్రీకొండకంచి స్థిత శ్రీకణ్థాయ) SII X, 118 (శ 1068) (2) తన ప్రతిష్ఠ సేసిన మైలాంబికేశ్వరదేవరకు నైవేద్యార్థర్ఱమై తమ స్థలమునం దిత్తాలు అనియెడి ఊరిచెఱువు వెనుక ఇరుగారూ ముయ్యద్ద సేసి వృత్తిన్ని దీపార్థర్ఱమై ఇరువైయేను మేంక లాను ఆచంద్రార్కార్ఱస్థాయిగా నిచ్చె। (కాకతి గణపతిదేవుని చెల్లెలు మేలాంబిక ఇచ్చినది) SII X, 254. (శ 1181)

ముయ్యర్ధము *muyyardhamu* మూడు అర్ధములు *Three halves or one and half A hybrid compound of Telugu and Sanskrit words* కోటిలోయస్య భరద్వాజగోత్ర శాదికమ్మణ ముయ్యర్ధణశః IA VII 185-92 (శ 590)

ముయ్యలగుట్ట *muyyalaguṭṭa* మూడు ఎల్లలు కలిసినచోటి గుట్ట *A heap of stones or mound where three boundaries meet* అల్లయదొడ్డారెడ్డి కొంకుదురు శాసనము — గ్రామసీమలు — దొడ్డవరపు పొలమేర ముయ్యలగుట్ట నందికంజానకు వెళ్ళి అంతనుండి దక్షిణముఖమై పుంతనడుము వట్టుకొని EI V, 9 (శ 1362)

ముయ్యలికుట్టు *muyyalikuṭṭu* మూడు ఎల్లలు కలసినచోటు *Place where three boundaries meet* నైరిత్యతః పాలూరియుం గోఋకోటియు రణ్ణపూండియు ముయ్యలికుట్టున చిన్నగుణ్ట EI VI, 347 (శ 988)

ముయ్యలికుట్టు *muyyalikuṭṟu* మూండు ఎల్లలు కలసిన తావు *The place where three boundaries meet* గ్రామసీమలు— నైరిత్యతః పాలూరియుం గోఋకోటియు రణ్ణపూణ్డియు ముయ్యలికుట్టున చిన్నగుణ్ట॥ ఈశానతః ఎల్లయు బ్రోమ్తుక త్తియు రణ్తిపూణ్డియు ముయ్యలకుట్టు॥ — విమలాదిత్యుని రణ్తపూడి శాసనము EI VI, 36 అగ్నేయతః ఇయ్యూరియుం బిల్లెముపెద్దపూణ్డియు నెరపులయుం బొలగరునున ముయ్యలికుట్టసీమా —నందంపూడి శాసనము ఆం సా ప ప సం ౧ సంచిక ౧

ముయ్యేదుము *muyyēdumu* మూడు ఏదుములు తోరజువారిద్దఱకుం న్ను ముయ్యేదుము ముప్పందుమ తె శా శా శా 42

ముర *mura* ఒకానొక ధాన్యమానము *A measure of capacity of grain* శతమురా ధాన్యోత్పన్న భూమిశ్చ స్వస్య శేషయిత్వా। అస్య గ్రామస్య ఉత్పన్నక్షికరై। రాజ్ఞాం దేయమ్ శతమురధాన్యై రష్ట మాదైశ్చ భారతి రక్తాక్షి మాఘము (శ 1059) —మూడవ వజ్రహస్తుని చికాకులవలన శాసనము శ 1159 భారతి రక్తాక్షి- మాఘము

మురక *muraka* భూమి *Field* విజయాదిత్యరాజునకు ధర్మంగా మురక ౧ మీదేవరకు NI, Rapur, 20 (శ 1169)

మురకము. *murakamu* ధాన్యమానవిశేషము *A measure of capacity of grain* కోటీశ్వరదేవాలయ ఆచంద్రార్కపర్యంతం నిర్విరోధా। బలిచరు నైవేద్యదీప పూజాద్యర్థం ధాన్య మురక శతద్వయాత్మత్వా భూమి ర్దత్తా — వజ్రహస్తుని శాసనము EI IX, 98 (శ 984)

ముఱ్ఱిచు *muṟcilu.* (క్రి ముఱియు, మురియు) భగ్నముచేయు లేక ముచ్చిలు అపహరించు *To break or to steal* (కొలవిశాసనము)- ధమ్మర్ణవులు ముక్కు దఱిగినను వఱిచినను చురియంలెఱికినను ముఱ్ఱిలినను అంకాడినను APGAS 9-2, (920 *A.D*)

ములుము(వు) *mulumu(vu)* పైరువంటకువయోగింపబడు భూమి తోట భూమి *Land cultivated for various kinds of millets, garden land* (1) తిమ్మారెడ్డి మాన్యగాక వెంకటాద్రిములుము NI Rapur, 73 (2) ఆచినకోనేటి తిమ్మనంగారికి పుణ్యంగాను ఆచంద్రార్కంగాను గ్రామానను పండిన నానాధాన్యానకు నగరికమతాలను ములుపులను శటవృత్తిమాన్యాలును సహా విత్తినపుటికల పుట్టికి కుంచదుమేర సాగింస్తిమి NI Nellore, 124 (శ 1504)

ముల్కు *mulku* (వ ముల్క్ హి ములికి) ప్రదేశము ప్రాంతము స్థానికము *Relating to the country, land or revenue affairs* (*F*) పెరుమాళ్ళభండను శాసనం వేశిన వివరం॥ ముల్కు రెండ్లుఅడుగుల ఘడను తూము ముప్పైగుంటలు వినయం శేశినారం॥ SII X, 772 (శ 1618)

ముల్లోకవిభుడు *mullōkavibhuḍu* మూడు+లోక+విభుడు మూడు లోకములకుప్రభువు పాతాళ భూలోక ఊర్ధ్వలోకము లనెడు మూడు లోకములు *The lord of three worlds namely elysium, earth and heaven*

శా॥ శ్రీమత్కౌస్తుభరత్నభూషణరుచిశ్రీరమ్యవక్షస్థలుం
డామందారలతాంత్రదామ నవదివ్యామోద పాదాబ్జజా
తామేయామరసంద్ధవారిక్రితపూతాసేషలోకుండు నాం
గా ముల్లోకవిభుండు నక్కి గలం డైక్యవ్యాప్తిదానాద్యుండై

SII VI, 628, (శ 1146)

ముళుద *muluda* గ్రామాధికారి *The head man of the village* (1) మహారాజశ్రీ నందివర్మ ప్రాలూరగ్రామే మునుదసహితా గ్రామే యకాణ సమాజ్ఞాపయతి —నందివర్మ పెదవేగిశాసనము భారతి రక్తాక్షి శ్రావణము (2) మహారాజసిరి విజయదేవవమ్మణ స్వనయదేన ఎలూరి ముళుదవము ఖొగామొ భాణితవ్వో। — వేంగివిజయదేవవర్మ ప్రాకృత శాసనము EI IX, 7

ముళిపెసలు *muḷipesalu* ముడిపెసలు పొట్టుతీయని పెసలు *The greengram without removing the husk* యేంటను ముప్పైయఱు పుట్లు కొల్పున్నుం రెండుపుట్లుంను ఎనమందుము ము పెసున్ను శ్రీభాండారమందు వసము చేయంగలందు SII VI, 35 (శ 1318)

ముష్టాముష్టి. *n. ā.* ఒకరి నొకరు ముష్టితో గుద్దులాడుకొనుట *Fist to fist* రాజనరేంద్రుని కలిదిండిశాసనములో యుద్ధవర్ణన – ముష్టాముష్టి క్వచిచ్చిర్దృష్టమ్ కేశాకేశ్య భవత్ క్షణం। దండాదండి క్వచిత్రోప్తమ్ కుంతాకున్తి నిరంతరమ్॥ EI XXIX, 8

ముష్టిమాను. *mustimānu* ముష్టిచెట్టు ముండి *The plant nuxvomica* ఆ రాతికి దక్షణం గారపాపాయిగారి చింతమాను క్రింద రాయి ఆ రాతికి దక్షణం తదినాల కుంటలోకి వచ్చే వొందురు దక్షణపువొడ్డున ముష్టిమాను క్రిందనురాయి NI CP, 9 (శ 1608)

ముసాబు *musābu* (అ ముసాహెబ్ హిం ముసాహెబ్) స్నేహితుడు *Companion, friend* (*F*) యిధమ్మశాసనకంథంలోని మరియాదయేరాజు దప్పిన, తురకరాజు దప్పెనా ముసాబుకుం దప్పిన దోషాన తమగురువులు పేరులను హత్తె సేసిన దోషానం బోవువారు SII X, 745 (శ 1452)

ముసిండిమ్రాను. *musimdimrānu* ముసిడిమ్రాను ముష్టిచెట్టు *Strychnos nuxvomica* తూర్పునకు నియ్యేటి కత్తు ముచ్చింతమ్రాంకులును దీనికి తూర్పుఁన పేటికత్తిచెమడును వేమును ముసిణ్డిమ్రాంకులును EI V, 10 (శ 1024)

మునునూర్లగోత్రము *musunūdlagōtramu* తేలికకులగోత్రము *The lineage of a oilmonger caste* శ్రీమత్ బెజవాడశాసను లైన తెలికివేపుర మైనద్దు మునునూర్లిగోత్ర కేతిసెట్టి SII VI, 149. (శ 1076)

ముస్తయిదు. *mustayidu* సిద్ధము *Proper, worthy (F)* కిల్లేవరగణే కావేరిపాకకట్టించిన మశీదునకిలా। వఖాని స్న౧౦౭౭ యేడు మొదలుకొని ౧౦౭౮ యిందు ముస్తయిదు ఆయను SII X, 762 (శ 1591)

మూ

మూండోవహి *mūmdōvahi* వహి యనగా లెక్క *Third count* ఖోజా అల్లిజరగర ఒడయులుంగారు నిలిపిన శిలాశాసనక్రమ మెట్లన్నను– నానారోక్షాలకు నానాబాబులకున్ను లోనుగానున్న నఫరునఫరుకి ప్రత్యేకాలు మక్తాను తీర్పుచేసినప్రకారము సాలెవారికట్నములకు మొదలివహి మగ్గం। కి ర్ ౨ (2) రెండోవహి ౧॥ (1½) మూండోవహి ర్ ౧ (1) నాలుగోవహి ॥ (½) SII X, 711 (శ 1515)

మూడుసంధ్యలనైవేద్యములు *mūdusamdhyalanaivēdyamulu* ప్రాతఃకాల, మధ్యాహ్న, సాయంసంధ్యలయందు దేవుని కిచ్చు నైవేద్యము *The offering to god during three divisions of day morning, noon and sunset* శ్రీరాజనారాయణదేవరకు మూణ్డుసంధ్యల నివేద్యములకు విత్యపతి గుండ్రము కుంచమున నలుగుంచ్చములు SII V, 90 (శ 1099)

మూలబేరము *mūlabēramu* మూలవిగ్రహము మూలమూర్తి గర్భగృహములోని దేవతావిగ్రహము *The principal image in the temple in the sanctum* శ్రీకూమ్మనాధునికి శ్రీనరహరితీర్థ శ్రీపాదములు రిపథ శుక్ల పౌర్ణమి జ్యేష్ట నక్షత్రమందు ప్రతిసంవత్సరమందున్ను మూలబేరమునకు (భైరవమున) ఉత్సవపెరుమాళ్లకుంగా దేవస్థాన అభిషేక పంచ్చామ్రిత ద్రవ్యాలకు ఉప్పన్నఉపకరణ ద్రవ్యాలకుంగా శ్రీభండారమునం చెల్లేగండమాడలు ౫ SII V 1249 (శ 1215)

మూల(భ్రి)భృత్యుడు *mūla(bhri)bhrtyudu* భటశ్రేష్ఠుడు వంశపరంపరగా వచ్చుభటుడు (నూ ని) *A best soldier A hereditary soldier* అది యట్లుండె భోగంబు గాకున్న నేమి నీకుం గార్యంబులు నాయెఱింగిన తెఱంగున నుపదేశించుచు మైత్రిపాటించియునికి గర్హణీయం బైన భవదీయ మూలభృత్యు లసూయచేసి భేదింతురు దాన నొవ్వమి వచ్చు భార శాంత 8-59 (1) శ్రీమన్మహామండలేశ్వర త్రిభువనమల్లదేవచోడమహారాజుల మూలభ్రిత్యుం డైన భైరవనాయకుండు SII VI, 163 (శ 1012) (2) వెలనాంటి చోడయరాజుల మూలభృత్యుండు నూంకినాయకుండు SII IV, 1037 (శ 1100) (3) శ్రీకులోత్తుంగ రాజేంద్రచోడయరాజుల మూలభృత్యుం డైన చోడపనాయకుడు ౧సీ త్రస్త్రభ–్రా శ్రీమాంళ్యోడయనాయకో SII IV, 1335 (శ 1102)

మూలవీసాలబడి: *mūlavīsālabadi* మూలవీసాలసుంకము (చూ మూలవీసాలు) శ్రీ రఘునాయకులకు రంగపరాజయ్యదేవ మహారాజులుంగారు చదలువాడ మల్లవరము అలవలపాడు మోదలైన గ్రామాల అడ్డగడసుంకం వివాతకట్నాలు స్థలభరితాలు సుంకం మూలవీసాలబడి మోదలైన సుంకఆదాయము ధారవోశి సమర్పించిరి NI Ongole, (29) (శ 1488)

మూలవీసాలు *mūlavīsālu.* (1) అమ్మకము నిమిత్తము తెచ్చు సరకులపై విధింపబడు సుంకము (2) వర్తకుని లాభముపై విధింపబడు పన్ను (3) హణములో పదునాల్గవ భాగము హణ మనగా నాల్గణాలు (1) *Fees levied on articles brought for sale* (2) *The original tax levied proportionately upon the profits of trader (W)* (3) *1/16 of a hana-hana as four annas* గోకర్ణచక్రవర్తి మహాదేవు అంమ్మంగారి వివాహా మప్పుడు ధారాదత్తం చేయించింది దేవగ్రామమును సంతలోను। మూలవీసాలు గొనెంకి థ ౧॥ న్ను చీరలమోపు ౧ కి థ ౨న్ను SII X, 239

మూలస్థానము *mūlasthānamu* మూల విగ్రహ ముండు స్థలము ఇక్కడ మూలస్థాన మనగా మూలవిగ్రహ మని యర్థము స్ఫురించును *The chief image in a temple* శ్రీమతు ముప్పడినాయనింగారు నాగులు ఉప్పలవాటిమూలస్థాన మల్లినాధునికి ఇచ్చిన వృత్తి కు ౫౦౦ NI Ongole, 87 (శ 1219)

మూసెఱవారు *mūseṟavāru* లోహములను కరగించు మూసల నమ్ము వారు లేక తయారుచేయువారు *Persons who manufacture or sell crucibles* శ్రీవీరభద్రేశ్వరదేవర అంగరంగభోగానకు తగరం వారూను మూసెఱవారూను ఇచ్చిన ఆయము తగరమునందు సీసమునందు రాగిఅందు తులాన పలమెడు SII VII, 734 (1228 A D)

మృ

మృడాన్యతిధి: *mrḍānyatithi* తృతీయ తృతీయతిథికి శివుడు అధిపతి *The third lunar day of which Siva is the lord* శాకాబ్దే సురవర్మ రామ శశి భృద్వింశంభరా సంఖ్యయా సంయుక్తే విభవాఖ్య వత్సరవరే జ్యేష్ఠ మృడాన్యస్తిథౌ శుక్లాయాం శశివాసరే జనసుత శ్రీలింగము శేర్గలై॥ HAS 13–42 (శ 1130)r

మృష్టాన్నభోజనము. *mrstānnabhōjanamu* రుచికర మైన ఆహార పదార్థములతో గూడిన భోజనము *Eating delicious or savoury meal* ముదిగొణ్డ చోడబ్రహ్మమారాయరిచే సాలాభోగమునకు పెమ్మడి రాజరాజమాడలు ముప్పదియుం జేకొని చంద్రాదిత్యవరె నిత్య మిపురు అపూర్వ్వబ్రాహ్మనులకు మ్రిష్టాన్నభోజనమునకు నొక్కనికి తిరుమడపల్లికి అచెడి కుంచము ౨ పడిని నాల్గుకుంచములు SII V, 200

మె

మెంటచేను· *memtacēnu* మెట్టచేను *Dry field* తీయంరాజు మానాయంక రావకూ జెంల్లె వీర చిరుదపల్లి పొలంలోను కొత్తకోట నెత్తిపాటి పొలిమేరం మెంటచేను గోపాళునిచెరువుకు సర్వం మాన్యంగాను యిస్తిమి 200 కు— NI Ongole, 47.(శ 1441)

మెచ్చు• meccu సంతోషము *Pleasure* మహిమధన, యిష్టపూర్తఫలము లెల్లకాలంబును, మెచ్చుతోడ దమకు నిచ్చుచుండ EI IV, 45 (శ 997)

మెట్ట metta మెరకభూమి గ్రామనామాంత్య ప్రత్యయము *Upland, high level ground Suffix to village names.* శ్రీమన్మహామండలేశ్వర కోటకేతరాజుల కంద్రవాడి లోని గుడ్లపూండి అందుకూరు కుంచుల పల్లి కొన్నాతవాడిం గంటాలమెట్టం గొండపడుమటి సెట్టంగుంట్లలు SII V, 229

మెట్టునేల mettunela మెరకభూమి *A high lying land* శ్రీవిజయాదిత్యదేవరు నిరెవద్యప్రోలి పీలు విజయంచేసియుణ్డి మల్లీశ్వరమహాదేవపట్టనమున వెంగ్గీమణ్డలమున ప్రజకు రాజరాజమయ్యార్గాద నిచ్చిన పత్రశాసనస్థితి ఉపునేల పుట్టి ఒక్కంటికి చిన్నము లాఋను మెట్టునేల వరినెల పుట్టి యొక్కంటికిం చిన్నములు నాలువును SII IV, 1243

మెట్టువరి mettuvari మెట్టవరి వర్షాధారముతో పండెడి వరి *The paddy crop is grown with the help of rain or rainy season* ఇతి కరనిశ్చయ మకరో దాచంద్రార్కకాలం పరాంతకో నృపతిః। మెట్టువరి వణ్డిన నేలకు పుట్టి ౧ ణ్టికి చి ౧౦ SII IV, 1384

మెడనూలు medanulu బంగారుతీగెలహారము (శ ర) *A golden necklace.* శ్రీకూర్మనాథుని సంమ్ముకానను రాంభట్టు మహాపాత్ర్యల భార్య తల్లు మహాపాత్రాణి దీపప్రతిమ స్థాపించను మెడనూలు వెండిచిప్ప పులుమామిడికాయపేఋన్ను పెట్టెను SII V, 1228 (శ 1425)

మెఋకు• meruku (త మెరుకు) పరిపాలనమున ఉత్కర్షవహించు, వన్నెగాంచు *To rule with great celebrety and esteem* శ్రీమాన్నోళిజమహారాజులు జడచోడిమహారాజు కలుకేడు నియ్యంబున మహారాజు తిబలూర మెఋకు చుణ్డి నానమిపాటి ఆయిత నమ్మర్గారికి ఆ సా వ వ 49 సం 2-8

మెలవు melavu మెలగు, మరలు, తిరుగు *To take a turn* (వీరచోడుని పిఠాపురము శాసనము — గ్రామసీమలు)— దీని వడుమట వడగొండి యేఋ ఉత్తరమించి మెలవిన మెలవంక కొల్లిప్రోలును మల్లప్రోలును గూడిన చోటి పుట్టయ సీమము EI V, 10 (శ 1094)

మే

మేగాపు• megapu దేవాలయపు కావలివాడు *A temple watchman or guard* శ్రీ కొమార హంబీరదేవుమహాపాత్రులు బెజవాడ నారాయణదేవర నగరు కొలిచిన నానాకావకులకున్ను జీతవర్తనలకు యిచ్చిన ధమ్మశాసనం। మేగాపులు జన ౨ కి న ౧౦। SII X, 740

మేగాపుచందనము: megapucamdanamu దేవుని విగ్రహమునకు చేయు చందనపులేపనము *Smearing of sandle paste to the idol of the deity* శ్రీవరహ దేవర నగర మేగాపుచందనకు వీకికి నిత్యప్రసాదాము కుంచండు పండాది జీతము రెండుమాడలు ఇంతపట్టును ఇద్దఋను పంచి కుడిచి వరాహదేవర నగరి మేగాపుచందనము చేయంగలారు SII VI, 759 (శ 1296)

మేడ• meda దేవళము, దేవాలయము *Temple* జీవరాతు మాచెలరా చెన్నుని కొడుకు వీరుల కొమర జీవరాతు తిమన చీలమనాయిని కొంతము పురినచోట మేడ కట్టించినాండు SII X, 585 (శ 1867)

మేడచారి. medacari మేళచారి మేళనాయకుడు *The head of the band of musicians etc, employed in a temple* శ్రీమహోత్సవము చేయునాణ్డు కొమ్మరారట్టడికము ఎమ్ముణ్డుౕనయకులకు ప్ర తి సంవత్సరంబులు దోయణ్డేను పుట్టములు ప్రసాదించువారు మేడచారికిం తెలుకభూమి ఖ ౫ గరువుభూమి ఖ ౫ SII V, 80

మేడమటము• medamatamu మేల్మాళిగ *An upper story* శ్రీభీమేశ్వరమహాదేవరకు— దణ్డనాయకుణ్డు ముమ్మడిచోడపల్లవరియణ్డు పెద్దదాకిరేమిదేవర సన్నిధానమున తమపేరం కెట్టించిన మేడమటము నిల్పి తమపేరి SII, IV, 1296

మేణత menata ముట్టడి *Beseige* శ్రీవీరప్రతాప శ్రీవీరక్రిష్ణరాయ మహారాయలు వుదయగిరిదుగ్గంమీద విడిశి ప్రతాపరుద్రగజపతిని కొండవీడు ఎర్భంతం విరుగంబొడిచి వుదయగిరిదుగ్గానకు మేణత వేయించి దుగ్గం పుచ్చుకొని NI Udayagiri, 40 (శ 1486) వేణత వెట్టి NI Udayagiri, 38

మేదడ్లు. medadlu మేదరవాండ్రు *Persons belonging to the basket maker caste* తిరివీధి అణ్డరులు మేదడ్లు సామణ్డరు పెమ్మాడి ఆణ్డరు విచ్చిన పొలనకుం ద్రావిణ్డికి అవ్వభోగసరివి సంపదలు లోపుగా SII IV, 1048

మేర mera ఎరిహద్దు *Boundary* పడుమటను పడిదిలానకు వచ్చిన లోంతుం గాలువమేర మంద్రాజుచెఋనకు వచ్చిన అలుగుగాలువ మేర కెదారసముద్రపి పడుమటికొమ్ము మేర శేతప్రోలి మాచపురము నడిమి పెద్దబండ మేర తె శా-కా-శా 82 (శ 1180)

మేర mira• (త మేరై) ధనరూపకముగా గాని, ధాన్యరూపకముగా గాని విధింపబడిన సుంకము *A fee in grain or money fixed for the maintenance or up keep of certain services* (1) అరి సుంకము వన్ను కానిక ఎల్ల మేరలూరు సర్వమాన్యము SII X,422 (శ 1191) (2) ప్రతాపరుద్రదేవమహారాయలు ఓరుంగంటను సాంమ్రాజ్యము సేయుచుండంగాను ముమ్మడి జుట్టయవెంకంగారు పాద్యము శ్రీవీరనారాయణదేవుని రంగభోగము చెల్లను ధారాపూర్వకమై యిచ్చిన మేరలు పానెమందు బలికెవారు రె ౨౦। స్థలకరణాలు రె ౧౦। సుంకఆధికారి రె ౧౦। ఆకుతోటవారు రె౧౦। కోమట్యు రె౧౦। బచ్చునడువారు రె ౫। గాన్గులవారు రె । రాజులు రె । తొగటసెవారు ౧౦। ఊరతలారి రె ౫। వెరశి ఊర్కు తూమెడు సంతరాశి ధాన్యమును SII X, 528 (శ 1241)

మేరగాండ్లు. meragamdlu ధనరూపకముగాగాని ధాన్యరూపకముగా గాని, ఆయా స్వాస్థ్యములను గాని, చెల్లించు గ్రామీణులు *Villagers who pay fee in grain or money for the up keep of certain offices, services or institutions* యాప్రకారముగా శాసనము వేయ్యించి నిధినిక్షేపపాషాణములతో కూడా సర్వఅగ్రహారము అయ్యె

వార్లగారికి శ్రీ సీతారామార్పణముగా సమర్పిస్తిమి గనుక అయ్యవార్ల గారు ౧౩ స్వాస్త్యములు నిర్ణయించి గ్రామకరణాలు గోపాళయ గారికి కరిణీకంలో కూడా ౩ స్వాస్త్యములు నిర్ణయించి ఆయా మేరగాండ్లను నిర్ణయించి వాండ్లకు తగుమాత్రం పొలం యిచ్చి అగ్రహారము మీస్వాధీనము చేశిరి గనుక NI CP 8 (శ 1572)

మేరధాన్యము *mēradhānyamu* ధాన్యరూపముగా చెల్లించెడు పన్ను లేక సుంకము *A fee or tax paid in grain* శ్రీమతు వెలుగోటి వేంకటపతినాయనింగారు ఆకుపల్లెచెరువు వేయించిన ధర్మశాసనం యి గ్రామాన చెరువు మేరలుపూర్వాన యేదారిగాను నడిచినవో ఆమేర ధాన్యం చెరువు పనిమోఖం శాయం గట్టడ శేయించ్చినారు NI.Rapur, 3 (శ 1560)

మేరస్వాస్త్యము *mērasvāstyamu* మేర+స్వాస్త్యము చెఱువుల సంరక్షణార్థమై ధనరూపముగాఁగాని ధాన్యరూపముగాఁగాని విధింపబడిన పన్నుచెల్లించుటకు నిచ్చిన స్వామ్యము *The right to collect the fee in grain or money paid by villagers for the up keep of tank* వేజెర్లనరసరాజుగారు వేయించినధర్మశాసనక్రమ మెట్లన్నను కందుకూరు శీమలోను మాకు అమరం నడిచె ఆనెమడుగుగ్రామాన చెర్వుకు నడుచెడివైన మేర స్వాస్త్యమును నడపెడువారంము NI Kavali, 1 (శ 1564)

మేలుకట్టు *mēlukattu* వితానము *Canopy* శ్రీభీమేశ్వర శ్రీమహాదేవర నంద్దిదేవరకు ఉపరితి యుపేంద్రదేవరకొడుక్కు మంగ్గిరాజు నందిమైలవుండునం దేవరకు బెట్టిన మేలుకట్టు యిందులవహిండి ఘంటలుంగాను ౩౧ వెండిపువులు ౧౦౦ బెరసి యుభయం దొడువు SII IV, 1019. (శ 1211)

మేలునాయకుడు *mēlunāyakudu* మేళమునాయకుడు *The head of a set of dancing girls, musicians and their performance* (1) ఈదేవర కిచ్చిన నొంచ్చినిపాటి పొలము ఖ ౧౪౦ వీనిలో మేలునాయకు ఖ SII IV, 677 (2) ఈదేవరకు బోగార్థముగా నొంచినిపాట నిచ్చిన ఖ ౧౬౦ వీనిలో మేలునాయకు ఖ ౨ SII IV,663 (3) ఈసాహసమల్లుండు తనచేసిన ఈధర్మ్మంవులు మద్యలకాండ్రు ఆఱువురును ఆపుజకాండు కరడకాండు కహళకాండు మేలినాయకుంగా పదుడ్రకుపేరు ఒక్కణ్ణి నిత్యరెండుకుంచ్చాంలు కూడును అర్ధతమలమును నెలకును అప్పాలు మూండును ఏండాది జీతకొల్చు నల్వయిరెండుపుట్లు SII V, 1188 (శ 1172) (4) శ్రీ మన్మమహామణ్డలేశ్వర వేంగ్గివేంగీశ్వరదేవరాజులు ఆచంద్రార్కస్థాయిగా సానిమాని నిబంద్ధకాఱ జీతాలకుం బెట్టించిన పొలములు మేలునాయక కూచెమనాయకుండు గుణ్డెటి చెరువు ముక్కిలము వెనుకం బెట్టిన వరిచేను ఖ ౧ మేలునాయక వెంగినాయకుండు వెంచ్ఛ పడుమట బహిండికొలి చేరువం బెట్టిన వరిచేను న ౧౦ SII VII, 737

మేళ: *mēla* వేశ్యాదినాట్యబృందము *The set of dancing girls, musicians etc* రామలింగసాని సర్వసాని నైతమైనమేళ ౧కి కాకాండిని గ్రామం తిరుమలంమంగారి చెర్వు క్రింద వరిమడి ఖ SII IV, 702. (శ 1442)

మేళము *mēlamu* వేశ్యాదిజనసమూహము నాగసరములోనగువానిజత *A band, a set of dancing girls, musicians and singers and their performance* బెజవాడ పాపవినాశనదేవరకున్ను రుద్రపాదలకున్ను ప్రిథివి మీందంగల గోత్రంవారు దండ్డంపెట్టి ఇచ్చిన దర్మశాసనము మాకు అన్నిరాజ్యాలానుం గలవార్కి ఆయాస్తానల చెల్లి జీతానను ౧కి ద ౩న్ను పెండ్లి రెంణంకాలు మేళానను నొకపాలున్ను ఇదర్మవు పనులకును ఆచంద్రార్కస్తాయిగాను ఇస్తిమి SII IV, 773.

మేషమాసము *mēsamāsamu* సూర్యుడు మేషరాశిలో నుండు మాసము *The month in which the sun is in the Aries*

ఉ। అంబికసాయశాంబర భ్రమింగాక్కమితంబగుచుండగా శకా
బ్దంబులు మేషమాస సితపంచ్చమి నిర్జరనాథమంత్రివా
రంబున దేవదేవునకు రాగముతోడ నఖండదీపర
త్నం బొనర్చించ్చె నారవిసుధాకరతారక మై వెలుంగ్గంగాను

SII IV, 677 (శ 1052)

మేషసంక్రాంతి *mēsasamkrāmti* సూర్యుడు మేషరాశిలో ప్రవేశించు కాలము *The transit of sun into the solar month of Aries* స్వస్తిశ్రీ శుభశకవర్షంబులు గు నేంటి దుర్మతి సంవత్సర మేష సంక్రాంత్తియందు శ్రీ మోంగొలని శ్రీమూలస్తాన శ్రీభీమేస్వర శ్రీమన్మహాదేవరనగరి శ్రీగణేశ్వరునికి SII. X, 531 (శ 1248)

మై

మైత్ర. *maitra* (సం మైత్రీ) అనూరాధనక్షత్రము *The lunar mansion called Anūrādha* గిరి రస కు్య సంఖ్యాబ్దే శక సమయే మార్గశీర్షామాసేస్మిన్ కృష్ణత్రయోదశదినే భృగువారే మైత్రనక్షత్రే ధనుషిరవౌ ఘటలగ్నే ద్వాదశవర్షేతు జన్మనః పట్టం॥ NI CP 19 (శ 867)

మైత్రేయగోత్రము *maitrēyagōtramu* ఒకానొక ఋషిగోత్రము *The lineage of a sage* ఋగ్వేది మైత్రేయో లక్ష్మణ ఘటశాసినామకోఽర్ధాంశే EI XXXIII, 43

మైలసంత *mailasamta* మత్స్య మాంసాదులు విక్రయించుసంత *A market where fish and mutton is sold* వల్లభరాజుంగారి కుమారుండు తిమ్మరాజుంగారు విద్యానగరము పెద్దఅంగడివీధి మైలసంతకు పడమట నుండే మాధవదేవరకు ఈ రంగ్గమంటపము అంకణాలు ౩౪ సమర్పించెను SII IV, 248 (శ 1467)

మైలి. *maili* మాలి తోటమాలి *A gardener* యీ తోంట సేసి మూడుంగాలాలాను దేవరకు పుష్పాలు తప్పకుండాను పెట్టి మైలికిన్ని దేవుకున్ను దేవక్షేత్రము క్రయముగాం గొని వీరివృత్తి ఖ ౩ నివేశనమున । పెరదున॥ ఆచంద్రార్కస్థాయిగాను ఇస్తిమి SII V, 155 (శ 1307)

మొ

మొకరారు. *mokarāru* (హిం మొక్రర్) నిష్కర్ష *Determination, certainity (B)* సర్కారు హైదరాబాదు హజరతు సుల్తాను అబ్దుల్లా పాదుశాహిం గారు మొకరారు చేసి ఇచిన కందుకూరు శిమాలోని చెఱువు NI Kandukur, 47 (శ 1528)

మొకరి. *mokari* మొకరి యూదువాఁడు *A person who blows the conchshell* దేవరకు హవిబలి యచ్చనలకు మద్దలకాఁలకు మొకరికి వాంశికులకు బెరసిన పరిమాటము వారికి వలయుచుట్టు పొలము SII X, 144 (శ 1080)

మొఖరి. *mokhari* ముఖర మూదువాఁడు *A person who blows the conchshell* వీర శ్రీనరసింహ్వ దేవసంప్రదాయము సానులు ముప్పం డ్రును మద్యలకాంద్రు ఆఱువురును నట్టువుం ఒకరుడు మొఖరి ఆవజకాండు కరడకాండు కహళకాండు మేలినాయకుంగా సాంప్రదాయమునకు మాడల పొలిభోగము గొని ఆచంద్రార్కము గొల్వం గలారు మొఖరికి జీతము మాడలు మూండును నిత్యరెండ్డుకుంచాలు అడ్డకూడును తమల మొకండును నెలకు అప్పాలు నాల్వును SII V, 1188 (శ 1172)

మొఖాసీ *mokhāsī* ముఖాసాదారుడు చూ ముఖాసా *The holder of a village or lands, at a quit rent or rent free or condition of service, the holder of an assignment, the farmer of a certain portion of the revenue of a village (W)* యేకలాస ఖానునింగారు తనపేర యేకలాసఖానపుర మని పెంట గట్టించి యీపేటకు కొంలు ఇచ్చిన వివరం। — రాజుకు గోన ౧ కి కాసు ౧ పకీర్ల అన్నవస్త్రాలకు మాలు వేయంచను చలివెందిరులు పెట్టించను మొదలైన ధర్మాలకు గోనె ౧ కి కాను ౧ యీ కానులవల్ల అయిన పదార్థం మొఖాసీలు అతికార్లు కాంపులు కరణాలు తాము పుచ్చుకొని దివాణాన జమ సేసిరా SII X, 753 (శ, 1522)

మొగడ. *mogada* మొగసాల *The entrance hall* హనుమంతు పెరుమాళ్ళ నగరు మొగడ SII VI, 653

మొగమాడువు *mogamāduvu* ముఖమండపము *The front porch of the temple* రమనతో బెజవాడ కెల్ల బెడంగును రతుయుంగాను న్దమశాత మల్లపరాజు వేరెఱు దానుం గట్టించెం గ్రమబున దానిక కలశ బడ్డట్లుగా మొగమాడు వమరంగ శ్రీయుద్ధమల్లు దైత్తించె నమితతేజుండు తన ధమ్మ్మ వొడంబడి కాచు నృపులకున్ద EI XV, 9

మొగరితనము *mogaritanamu* మొకరి యూదుకార్యము *The function of blowing the conchshell* గంగా నరసింహ భోగానను కొలువను శ్రీరామవైష్ణవునికి మొగలితనమున్ను ఇతని కొడుకు పురాయి వైష్ణవునికి నట్టవమున్ను పెట్టిరి వీరిద్దఱకున్ను నిత్యపడిప్రసాద కుంచలు రెండు అర్శలు రెండు విడియాలు రెండు SII VI, 1049

మొగసాల. *mogasāla* తలవాకిటి పంచ (శ ర) నడవ (ప్రా) *The entrance* ఆదక్షిణపువీథిని ౩౧ సేతులు ఆవీథి దక్షిణపుశ్రేణి నిడుపు ఆదక్షిణపువీథి ఎన్మిదిసేతులు ఆదక్షిణపు ని మొగసాల నిడుపు ౩౪ యిటి బెఱెమని నాయ మగు చున్నది SII.X, 438 (శ 1198)

మొదడ్లకాంపులు *modadlakāmpulu* ప్రధాన గ్రామవాసులు లేక వ్యవసాయదారులు *The principal inhabitants or cultivators of the village* శ్రీమ దమరేశ్వరమహాదేవరకు ప్రభాతకాలమున ధూపవేల యప్పటి మంత్రబోనా మైన నివేద్యమునకు నిందుల పూజారు లైన వడుగులు నబ్బనకొడ్కులు కాపెపేరయలున్ గోకనకొడ్కు బేతెయును అమరనయు వీరిమాదెన భీమెయునుం గొండ్రేనిమనుమలు సూరెకొండయ కుప్పయలు ముద్దన భిమెయ మనుమలు యెలమ ప్రోలెగోకినయు బెరఎన యేను మొదడ్లకాంపుల వసమునను నిత్య యేనుమానికలు వరిబియ్యము లెక్కను ఆచంద్రార్కమునకు గుత్తగానుం గరనయెల్లనయ పెట్టిన బిరుదు తేంభయిగద్యలు లెక్కన బిరుద గ ౫౦ వీనిం జేకొని యేనుమొదడ్ల వడుగులునుం దమ పుత్రానుపౌత్రికము నడపంగలవారు యేనుమొదడ్ల కాంపుల వసమున నివేద్యముపై పెరువున కిచ్చిన మొదవు లేను SII VI, 235 (శ 1080)

మొదలారి *modalāri* అరవ శూద్రులలో నొక తెగ *Person of one of the fourth caste persons in Tamilians* శ్రీ వెంకటేశ్వరస్వాములు కట్టడ శెశినది ధర్మకర్త సేనామొదలారి కృష్ణయగారికి ప్రతి సంవత్సరానకున్ను గ ౨౪ వరహాలు తోటవాకిట చలివెంద్రకున్ను EI XIX, 14 (శ 1535)

మొదలి *modali* ముఖ్యుఁడు ప్రధానుడు *A chief, a headman* కులోత్తుంగ రాజేంద్రచోడయరాజుల ముదిసెలి గుద్దవాది మొదలి భీమనయకుణ్డు SII IV, 1054

మొదలిదుర్గము. *modalidurgamu* ప్రధానదుర్గము *The chief fort* రాయసింహాసనానకు మొదలిదుర్గమైన వుదయగిరిదుర్గాధిపతిత్వము సేయుచు NI Kandukur, 78. (శ 1458).

మొదలిధనము *modalidhanamu* మూలధనము *Prinicipal amount* మొల్లగుంట్ట కూనిసెట్టి యిచ్చిన శాననముం— కుమార తెలుంగురాయనికి ౧౨౦౦ వెయిన్నియినూఱుటంకాలకు నన్నుం బూంటవెట్టి దనము వెట్టలేక సూరవరపు పెక్కండ్ర ముందఱం జేసిన నిన్నయం మొదలిధనానకు పత్రమిచ్చి వడ్డిధనానకై నేంజేసిన సుగ్రుతాలు॥ SII IV, 784

మొదలిపట్టణము: *modalipattanamu* రాజధాని *Capital* స్వస్తిశ్రీ మన్మహామండలేశ్వర కాకతియ్య ప్రతాపరుద్రదేవమహారాజులు ఓరుంగల్లు మొదలి పటణముగాను సుఖసంకథావినోదంబున బ్రిథ్వీరాజ్యంబు సేయుచూనుండంగాను SII X, 504 (శ 1285)

మొదలిమాడలు. *madalimādalu* మూలధనముగా నిచ్చిన మాడలు *The amount deposited in coin as principal amount* (1) చన్నకేశవదేవరగుడికి సంధ్యాదీప నకు నిచ్చినది మాడ గ ౧ దీని వడ్డికి సంధ్యాదీపము సెల్లుపెట్టి దా నడవం గలవారు న౯బులు మొదలిమాడ బండారుకై యుండంగలది NI Kavali, 25 (శ 1166)

మొదలివహి. *modalivahi* ప్రజలు రాజుంగారికి పుణ్యంగ్గాను నమ్మికకవుళ్ళం దయచేసి ప్రజలను రప్పించ్చి ఖోజాఅల్లీజరగరఒడయులుంగారు నిలిపిన శిలాశాసనక్రమ మెట్లన్నను। నరాన దేవిరాళం ఆసూరు సురాకారం ఖండ్డాలున్ను మొదలుగాను దివాణ్యం ముట్టవచ్చి నానారొఖ్ఖాలకు నానాబాబులకున్ను లోనుగాన్ను నఫరునఫరుకి ప్రత్యేకాలు మక్తాను తీర్పు చేసిన ప్రకారము। చాలునమండే కోమట్ల తెల్లాకులవారికి మొదలివహి ర్ ౩ రెండ్డోవహి ర్ ౨ మూండోవహి ర్ ౧ నాలుగోవహి॥ సాలెవారికి కట్నములకు మొదలివహి మగ్గం ౧ కి ర్ ౧ గవుళ్ళ గొల్లలు . వూరివారు మొదలైన చిల్లర రాజేనికులకు మొదలివహిర్ ౧

రెండోవహి ౹౹౹ మూండోవహిర్ ॥ నాలుగోవహిర్ ౹ గడ్డిం ఖరీదులు మానితిమి SII IV, 711 (శ 1575)

మొదలిసాని *modalisāni* మేళనాయకురాలు *The head of the band of female singers and dancers* మధుకేశ్వరదేవరకు నకరపువాడ విష్ణుదేవరగుడి మొదలిసాని కామకోటినాయకురాలి సెలియలు చిన్నమనాయకురాలు పెట్టిన అఖండవర్తిదివి SII V, 1049

మొదలు *modalu* మూలధనము *Capital* అంత్రరాయ వెద్దాయ సమస్తాయములకు నేంళ్లేంట్ల నిరువదేను మాడలునర మొదలుకట్టి ఆచంద్రార్కస్థాయిగా మునకు నానతిఇచ్చిన వీరచోడ తమ్మాడి పల్లవరయరి ప్రాలతోడ తిరవాకెడి పురవరి నొచ్చినపడి SII V, 59

మొదవులు *modavulu* పాడియావులు *Milch cows* అఖణ్డవర్తి దివియకు రెణ్డికి నిచ్చిన మొదవులు ౫౦ SII VI, 160 (శ 1052)

మొల్లా *mollā* (ప ముల్లా) న్యాయాధిపతి *Judge* ఇటువంటి యేకలాసఖానునింగారు అద్దంకిసీమలో ధర్మపరము నందు తనపేర యెకలసఖానపుర మని పేట గట్టించి యీపేటకు కౌలు ఇచ్చినవివరం మాన్యము పెట్టిన కుచ్చెళ్లు మొల్లాకు ౨ SII X, 753 (వ 1522)

మొల్లి *molli* (క మొళె) గుంట *A pit* గ్రామసీమలు పశ్చిమతః కోరుమిల్లి నారనపెద్దరి చేని మొల్లి మొననుణ్డి తూర్పిరించి వచ్చిన నారన పడంగవుని చేన నుణ్డి నుత్తరమిరచిపోయిన కోరుమిల్లి పొలగరుససీమా। —సప్తమవిజయాదిత్యుని రెండునూతనతామ్రశాసనములు ఆం సా ప-ప సం ౨౪ సంచిక ౧

మొవలి *movali* మొగలి *Pandanus odoratissimus* క్షేత్రసీమానః పూర్వాంతం సముద్రః ఆగ్నేయ్యాందిశి పొన్నవాడ పొలము నీయూరిపొలముం గూడినచోటు మొవలి తోడి ఇసుకమెట్టయు దీనివడమటి రిట్టమాని తోడితాదును ఎమా। EI V, 10 (శ 1024)

మో

మోగసాలి *mōgasāli* మొగసాల *Front hall* చోడదేవ చోడమహారాజును మలిదేవరాజును చిక్కరాజునుం దమతల్లిదండ్రులకు దమ్మవుగా మోదపాలి కట్టించ్చి మడపాలి గటించ్చి NI Kandukur, 22 (శ 1159)

మోచు *mōcu* మొదలుకొను మోచెను మొదలుకొనెను ప్రారంభించెను (1)ఆపుంతపడుమఅయ ముఖమై వచ్చి వసులపూణి వేమవరవునడిమి ప్రాంతపుంత మోచెను (2) తుంగభద్ర దక్షిణపు ధరి మోపుకొని రెండూళ్ల పొలాల నడుమ పూర్వమద్దుల ప్రాంతపుంత దక్షిణపుముఖమై వచ్చింది Vemavaram Raja of Allaya Vema Reddy EI XII, 23 (శ 1356)

మోటుపొలము *mōtupolamu* మెట్టనేల *A high lying land* అదముపటును పదుమనసీమన ఇ బోగానను దివ్యపటను దుగ్గమరాణి కొడ్కు గంగాధర జియ్యనకును ముమ్మడివారును సడకపొలము పుటండు ౧ మోటుంబొలము పుటండు ౧ SII VI, 729

మోతర్పాకాంపులు *mōtarpākāmpulu* మోతర్పాపన్ను చెల్లించు వృత్తులు కలవారని తోచుచున్నది వివిధవృత్తులు అవలంబించు వారిపై విధింప బడిన ఒకవిధ మైన తలపన్ను *Those who pay tax levied on their trades and professions like artificens, weavers, traders, shopkeepers etc* అమ్మనంబ్రోలు గ్రామదేవళ్లకు మంగళ్లకు మోతర్పాకాంపులు కరణాలు స్థలకరణాలు దండం సమర్పించి ఇచ్చిన ధర్మశాసనము NI Ongole, 12

మోతిమదవులతు *mōtimadavulatu* (వ ముతమద్ దౌలత్) అగు నేండు మోతిమదవులతుల అవియు తలలఅవియా అయాలతుల శాహి రామల్క అమీమలక వొడయలు SII X, 751 (శ 1514)

మోదాలు *mōdālu* మొదవులు పాడియావులు *Milch cows* భారద్వాజగోత్రజుం డైన హరిదేవపాండ్య కొడుకు పొల్లిభండ్య శ్రీనరసింహనాధుని సన్నిధిని నిత్యమున్ను ఒక అఖండదీపము వెలుంగుటకుం బెట్టినమోదాలు డెబ్బైమూండు ౭౩ 'సద్భక్త్యా హొల్లిపండ్య స్త్రిమిరచయభిదం దీప మేకం సదండం దత్త్వా తస్మై స్త్య శుద్దై వి‍మల మతిరదాత్ సప్తతిస్త్రైణచికీనాం'' (సంస్కృతభాగము) SII VI, 834 (శ 1256)

మోపు *mōpu* ఆనించు, అనునట్లుచేయు తుంగభద్ర దక్షిణపుధరి మోపుకొని రెండూళ్ల పొలాలనడుమ పూర్వమద్దుల ప్రాంతపుంత దక్షిణపుముఖమై వచ్చినది EI XII 23 (శ, 1356)

మోభరత *mōbharata* నట్టువు *Dancer* శ్రీగోపినాథదేవర రంగభోగాల వారిజీతరావులు మోభరతకు ఖ ౧ SII X, 422 (శ 1191)

మోరు. *mōru* పర్వతశిఖరము *The peak* అందుకు దక్షిణం చినమెట్టకోనపాగు తిప్పనడుముగాను గురుగుంటు కనుమమేర వేములకొండ పడుమటి మోరుగురుతు। EI XIV, 25 (శ 1470)

మోషగోత్రము *mōsagōtramu* ఒకానొక ఋషిగోత్రము *The lineage of a sage* శ్రీమోషగోత్రి వరవంశభవో ద్విజేంద్రస్తస్యాత్మభో బుధనిధి న్నయశాస్త్రశాలీ। శ్రీపోతభూపసచివోత్తమ ఏష SII VI, 218

మౌ

మౌంజె *maumje* (వాం మౌజా) గ్రామము *Village (F)* శ్రీరామరాజ శ్రీగుంమడప్ప రాఘవప్ప నాయినింగారికి మిశాహాకు నడిచె మౌంజె దివ్యరంలో శిసువెంకటపతి ఖావి తవించి ధర్మం చేసె గనుక NI Darsi, (శ 1464)

మౌద్గల్యగోత్రము *maudgalyagōtramu* ఒక బ్రాహ్మణేతరకులగోత్రము *The lineage of a fourth caste family claiming descent from sage Mudgala* మౌద్గల్యగోత్రుం డైన డవాశె చముశెతు తమ కొడుకు జంనయకు SII V, 1165 (శ 1365)

మ్బు

మ్బు (బు) *mbu* ప్రథమావిభక్తి ప్రత్యయ మగు 'ము' నకుపూర్వరూపము *The old form of 'mu' The sign of the nominative case* బిదియసోమవారమ్బు ఫునర్వసుప్సమ్బు EI XXVII, 42 (600-700 A, D)

మ్రా

మ్రాంకులపట్టు· *mrāṅkulapaṭṭu* ఫలవృక్షములు మొదలైనవి పెంచుట కనువైనభూమి *Land fit for planting fruitbearing trees etc* తాడి పడమట పిల్లిడొంగు దక్షిణమున నే ౧౦౦౦ మ్రాంకులపట్టు శ్రీసూరీశ్వర మహాదేవరకు స్థానాధిపతి పోలయభట్టు దేవభోగ మిచ్చె SII X, 67 (శ 1034)

మ్రు

మ్రుగువెట్టు *mruguvettu* ముగ్గుపెట్టు దేవాలయమును అలికి ముగ్గుపెట్టుకార్యము దానికై ఇచ్చిన నిబంధము సూచితము *The service of ornamenting the floor of the temple with flour or lime powder ofter cleaning and sweeping and here a grant for the same is shown* (1) నిళదేవి మహాదేవి తనకు అభిష్టార్థసిద్ధిగాను శ్రీనరసింహ్యనాథునికి ఉభయధువళ౦దును నిత్యమున్ను మ్రుగువెట్టను నరువపెదియక్కకు శ్రీభండరమందు నాలుగుమాడలు పద్మనిధిగాం బెటి కుంచప్రసాదము దీనికిం బెటిరి ఇ ప్రసాదము భుజించి ఇ కొలువు ఆచంద్రార్కస్థాయిగాను కొలువంగలదు SII VI, 1072 (శ 1385) (2) శ్రీనరసింహ్యనాథునికి నిత్యమున్ను తేపటి చందనలొగి వేళను అద్దంపట్టను మ్రుగువెట్టను SII VI, 1099

మ్రో

మ్రోంతువు: *mrōmtuvu* మోదుగు పలాశము *The tree Butea frondosa Roxb* క్షేత్రసీమానః దీనిక ఉత్తరమున మ్రోంతువును దీనిక ఉత్తరమున మ్రోంతూవును దీనిక తూర్పున మ్రెంతెవును EI V, 10 (శ 1024)

మ్రోదుగు *mrōdugu* (స కింశుకః) మోదుగుచెట్టు *Butea frondosa* అంతట పొద మ్రోదుగున్ను మూండు కడములు నున్నవి EI XIII, 23 (శ 1356)

య

య· *ya* ఒకటి యను సంఖ్యకు సాంకేతికాక్షరము *A symbolic letter for number one* శ్రీ శాకే య మ రూ వ గణితే అబ్దే చ శుక్లాహ్వయే మాఘే శితపక్షయే । తశ్చాలే శశివర్వణిసు NI Kandukur, 28 (శ, 1251)

యంణేకాంపు *yamnēkāmpu* (క ఎణ్ణె త ఎణ్ణై) నూనె దేవునికి తైలాభ్యంగనము *Anointing the deity with oil* శ్రీమహారాజాధిరాజ రాజ పరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీవీరరామదేవ మహారాయలుంగారు పెనుగొండ్డనగరమందు్ద రత్నసింహాసనారూడుం డై । ఘటికాచలమందు్ద వేంచేశి వుండే రఘునాయకులకున్ను వెంకటేశ్వరులకున్ను సమర్పించిన భూదానధర్మశాసనము । మా పేరిటి అగ్రహారంలో వేంచేశి వుండే కులశేఖరాళ్వార్లకు యంణేకాపుకు యెండు ౧ కి గ ౧౨ SII. V, 874 (శ 1542)

యజనము. *yajanamu* యజ్ఞము యజ్ఞముచేయుట బ్రాహ్మణునికి విధింపబడిన షట్కర్మములలో నొకటి *Performance of sacrifice One of the six acts or duties enjoined on the Brahmanas collectively* శ్రోత్రియస్య సకలదిగన్తప్రథితయశసో యజనయాజనాధ్యయనాధ్యాపనదానప్రతిగ్రహనియమనిరతస్య సర్వాగమవిశేష ప్రతిపాదనశ్చా దర్శకాలవరరుచి ఇతి విఖ్యాతస్య మహాసేనశర్మణః పుత్రాయ విదుశర్మణే బ్రాహ్మణసూత్రమన్త్రితంశ్రోపనిషద్వ్యాఖ్యానకత్యనేకవిద్యావిదుషే తైత్తిరీయక చరణాయ EI XXXI, 12.(669 *A D*)

యథాంశము· *yadhāmśamu* అంశానుక్రమణము *Due proportion, proportionate share* శ్రీవీరప్రతాప శ్రీవీరరామదేవ మహారాయలుంగారు సమర్పించిన భూదానధర్మశిలాశాసనము మాపేరిటిన అగ్రహారంలో నిత్యవాసం చేసుకుండే యిరువైనలుగురు యధాంశాలుగా పంచుకోనేటట్టు నిర్ణయం చేశి SII V, 874 (శ 1542)

యలైయముదు *yalaiyamudu* (త ఎలై ముతు) తమలపాకులు *Betel leaves* (శ్రీకృష్ణదేవరాయల తిరుపతి శాసనము) తమ తండ్రిగారు నరసానాయక వొడయలకును తమతల్లిగారు నాగాజంమ గారికిన్ని ధర్మముగా తిరువెంగళనాథదేవుని అడాకాయముదు 300 న్ను యలైయముదు ౬౦౦ న్ను తైమాసవత్సరమహోత్సవమందు మాపేరిటను అవధరించి T T D E S III, 65 (శ 1435)

యవర్యము· *yavaryamu* గోధుమ పండెడు భూమి *Land in which wheat is cultivated* యద్వైవాన్యమయాగ్రామః । నతయో విప్రనత్కృతః। తదాప్రభృతి తన్నామ్నా భువిరుదోన్యమావరః। త్రైహేయ, శాలేయ యవర్య యవ్యభూమి నమేతోన్నవరాగ్రహారః॥EI XXXVI, Part V (శ 1307)

యా

యాజనము *yājanamu* యాగము చేయించుట బ్రాహ్మణునికి విధింపబడిన షట్కర్మములలో నొకటి *The act of causing a sacrifice to be performed One of the six duties enjoined on the Brahmanas collectively* చూడుడు యజనము *See yajanamu*

యాజ్ఞవల్క్యుడు *yājnavalkyudu* శుక్లయజుర్వేద ప్రవర్తకుడైనముని గోత్రబ్రాహ్మణుడు *A brahmin who belongs to the lineage of Yajnavalkya, the author of white yajurveda aphorisms* (1) అత్తిలి నాంటిలోపలి విల్లూరికాశనుండున, ఆజ్ఞవల్కిశాఖయుం గార్గ్య గోత్రుండును సైనవింజరాజు SII IV, 728 (శ 1152) (2) ద్విజవర వర్యో యాజ్ఞవల్కికు । భద్రే కౌశిక్యగోత్రే నిఖిలగుణవిధిః ప్రోల నాయ్యా సుపుత్రో చివ్వాఖ్యాయాం SII IV, 982 (శ 1178)

యాదవగోత్రము. *yādavagōtramu* యాదవకులము గొల్లజాతి *The shepherd caste* దేవర దొనకొండ గంగావరమేశ్వర్కి యాదవ గోత్రంవారు సంతోషించ్చి క్రిష్ణరాయ మహారాయలకు విన్నపము సేసి NI Darsi, 22 (శ 1447)

యాపనీయసంఘము *yāpanīyasamghamu* జైనమతశ్వేతాంబర భిక్షుకసంఘము *A jaina svētāmbara sect of reformists* (రెండవ అమ్మరాజు శాసనము) — కటకాభరణశుభాంకితనామ చ పుణ్యాలయే వసతి । శ్రీయాపనీయసంఘ ప్రపుజ్యకోటి మడువ గణేశముఖ్యోయః EI IX, 6

యామినీనాథుడు *yāminīnāthudu* చంద్రుడు ఒకటి యనుసంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for number one* శ్రీమత్ శకాబ్దే వసు రస వసుధా యామినీనాథ సంఖ్యే । SII X, 309 (శ 1168)

యామిళము *yāmilamu* తంత్రశాస్త్రభేదము సిద్ధియామలము, రుద్ర యామలము, బ్రహ్మయామలము మొదలగునవి *Tantric shāstrās are called Yāmalās and Dūmarās such as the yāmalas, Siddhi Yāmala, Brahma Yāmala etc* తపోధన బ్రాహ్మణక్షత్ర సన్యాసినీ వీరవ్రతమహేశ్వర పాశుపతమహావ్రత కాళాముఖ యామిళ భైరవాదీనామప్యశనాచ్ఛాదనార్థం మనివారిత సత్రప్రదానార్థం SII X, 465 (శ 1212)

యు

యుగము *yugamu* కృతాదికాలము నాలు గను సంఖ్యకు సాంకేతిక పదము *A symbolic expression for number four* శాకాబ్దె యుగ ఖేందు రూప గణితే। SII X, 198 (శ 1104)

యుగళము *yugalamu* (సం యుగలం) రెండు సంఖ్యరెండు *Number two* అష్టపంచయుగలైకసంఖ్యాసంయుతే నృపశకస్య వత్సరాత్ NI CP 15 (శ 1258)

యువ. *yuva* యువనామ సంవత్సరము *The ninth cyclic year of the Indian Calendar* స్వస్తి శ్రీ శకవరుషంబులు ౧౧౧౯ అగు నేంటి యువసంవత్సర చైత్ర శుద్ధ ౧ గురువారము నాండు SII X, 425 (శ 1197)

యువరాజు *yuvarāju* (1) పట్టాభిషేకమున కర్హతగల రాజకుమారుడు (2) ఒకానొక పట్టపువిరుదు పూర్వచాళుక్యప్రభు వైన రెండవఅమ్మరాజు యువరాజపదవిని యొకానొక దండనాథున కొసగిన విషయము రెండవ యుదాహరణమునుబట్టి తెలియనగును (1) *A heir-apparent* (2) *A title bestowed by the king as a subordinate evidently for any help rendered by the later* (1) తదనుజ యువరాజా ద్విక్రమాదిత్య నామ్నః ప్రభూ రభవ దరాతిప్రాతతులాన కౌఘః EI V, 16-D (918-925 *A D*) (2) అథ తస్యాః పట్టవర్ధనియాః వమ్మ నాఖ్యాయః సుతాయ యువరాజ బల్లాలదేవ వేలాభటాయ బొడ్డియ నామ్నే పాంబఱ్ఱునామ గ్రామస్య దక్షిణాయాం దిశి నోమి క్షేత్రం అమ్మరాజో రాజమహేంద్రో దత్తవాన్ EI IV, 16-F. (945 970 *A D*)

ర

రంకు *ramku* వ్యభిచారము వ్యభిచారవృత్తిపై సుంకము *The tax or fee levied on prostitutes* తిరునాళ్లు మహోత్సవం ధ్వజారోహణం మొదలు పాల్గుణ బ ౩౦ యీ పర్యంతం చదులువాడ స్థలమందు రంకు తలారికాలు మానితివి SII V, 511 (శ 1481)

రంగభోగము *ramgabhōgamu* దేవుని ఉత్సవవిగ్రహమునకు జేయు నృత్య, గీత, వాయిద్యాది వైభవములు, వసంత, కళ్యాణ, శయన డోలాది ఉత్సవములు *Different forms of enjoyment like dance, music etc , festivals like spring, marriage and swinging etc , associated with the processional deity* (1) శ్రీగోపీనాథదేవర రంగభోగాలవారి జీతతావులు మద్దెలకాండ్రు ౨ కి ఖ ౨ ఆదజకానికి ఖ ౧ కాళకానికి ఖ ౧ వాసెకానికి ఖ ౧ మోభరతకు ఖ ౧ పాత్రలు ౩ కి ఖ ౨ పాడిడిసియాదెతలు ౧౦కు ఖ ౨ న ౧౦ వీరణ తిండ్లవారుతికు ఖ ౧। బొమ్మిణ్వానికి న ౩॥ జేగంటలవారు ౨కి న ౧౦। ఎకసంకులవారు ౨ కి న ౧౦ । ధవళసంకులవారు ౨ కి న ౧౦ పెద్దగవుజ్జువారు ౨ కి న ౧౦ సన్నగాళవానికి న ౩ । గ్రాడగువానికి న ౩ । దివ్యకోలవానికి న ౩ । అంగరేకకు న ౩ । సూవానికి న ౩ । SII X, 422 (శ 1191) (2) రేచెఱువుల నామిరడ్డి శ్రీమన్ నామేశ్వరదేవర స్థానపతికి రంగభోగమువారికిం బిల్లలమఱ్ఱికోట లోపల ధారాపూర్వకముగాను ఇచ్చిన ఇండ్లు — గంగజియ్యల ఇల్లు । ఆవుజముముప్పోజు ఇల్లు । మద్దెల మలోజు ఇల్లు । మద్దెలదామన ఇల్లు । మద్దెలబ్రమ్మ ఇల్లు । పాత్రసీతమ ఇల్లు। పాత్రఅన్నమ ఇల్లు । పాత్రపార్వతి ఇల్లు । పాత్ర ముత్తమ ఇల్లు । వాసెకార పోతన ఇల్లు । మోకరిదామ ఇల్లు । పాడి త్రిపురమ ఇల్లు । పాడిజక్కయిల్లు । పాడి బ్రమ్మక ఇల్లు । పాడి మారక ఇల్లు । పాడి హారిపిమలెఇల్లు । పూజారి రామజియ్య ఇల్లు । పూజారి ప్రోలజియ్య ఇల్లు పూజారి కొమ్మజియ్య ఇల్లు । HAS 13-37

రంగమంటపము *ramgamamṭapamu* ఉత్సవమూర్తికి రంగభోగములు జరిగెడు మండపము *Assembly hall of the temple where all the festivals like music and dance etc, are celebrated to the deity* తమ తాత మాధవవమ్మకుం బ్రత్యక్ష మైన దుర్గాదేవికి తొలి నిమ్మింతమై వుండిన గర్భగృహము ముందరి అంతరాళికమున్ను పదిలం శేయించి। ఆముందరను। నల్లశినవురాళ్ళున్ను అంతరాళికమును ఆముందరను తొమ్మిది అంకణాల రంగమంటపమున్ను "దుర్గాయా వరాలయేన సహ రంగమంటపో భోగమంటపో" SII IV, 789 (శ 1440)

రంతు. *ramtu* విఘ్నము *Disturbance, annoyarce* ఎవరు రంతు చలంచినాను గంగకరత గోవు బ్రాంహ్మనిం జంపిన పాపాన పోవువారు NI Sulurpet, 20

రంధ్రము. *ramdhramu* కండ్లు నోరు మొదలగు నవరంధ్రములు తొమ్మిది యను సంఖ్యకు కథనము *A symbolic expression for number nine* శాకాబ్దేంబుధి రంధ్ర భూ శశి మితే వర్షేంగిరస్సంభవే SII. X, 431 (శ 1194)

రక్తక్షామము *raktaskāmamu* ఎఱ్ఱని పట్టువస్త్రము *Cloth woven with red silk* శ్రీ త్రిపురాంతకమహాదేవాయ చీనిమహాచీని హంసమాళాలంకృత సితక్షామ రక్తక్షామ దివ్యనిచయ నిచయ సమర్పణార్థం SII X, 465 (శ 1212)

రక్తాక్షి *raktākṣi* రక్తాక్షినామసంవత్సరము *The fifty eighth cyclic year of the Indian Calendar year* శ్రీ శకవర్షంబులు ౧౧౮౬ అగు నేంటి రక్తాక్షిసంవత్సర మాఘ సుద్ధ ౧౫ గు। సోమగ్రహణ నిమిత్యంబునం SII. X, 402 (శ 1186)

రచియించు *raciyimcu* ఇచ్చు, సమర్పించు *To present* పద్యము—
కమలదళాక్షి వెన్నమ ప్రకాశము గాంగ్గ నఖండదీప ర
త్నము రచియించె నా రవిసుధాకరతారక మై వెలుంగంగాను॥
SII IV, 666 (శ 1061)

రచ్చ *racca* (సం రథ్య) మార్గము, త్రోవ రాజమార్గము *A high road* విజయాదిత్యుని పాంబఱ్ఱు శాసనము — పాంబఱ్ఱునామ గ్రామస్య అన్య క్షేత్రద్వయస్య ఉత్తరతః రచ్చ IA VIII, 73.

రజతసింహాసనము. *rajatasimhāsanamu* బంగారుసింహాసనము *A golden throne* శ్రీవీరప్రతాప శ్రీసదాశివదేవమహారాయలకు ప్రధానాగ్రగణ్యులున్ను కర్ణాటకమహారాజ్య విద్యానగర రజతసింహాసన సామ్రాజ్యధురంధరులు దైన రామరాజయ్య SII IV, 699 (శ 1468)

రజతార్ఘ్యపాత్రము *rajatārghyapātramu* వెండితో చేయబడిన అర్ఘ్యపాత్రము *Silver vessel for respectable oblation (to the deity)* శ్రీ గంగక్షితిపః శిలాన్వయవిభుః ప్రక్షాళ్య ఖడ్గం పయోరాశౌ కాకతపల్లికాం సముదిశత్ శ్రీకూర్మనాథప్రభోః॥ మహోపహారాయ చ శౌవ్యపాత్రం పానీయపాత్రం రజతార్ఘ్యపాత్రం। ద్విపట్టవస్త్రే సిత చామరే చ ధేనూ శతార్ధం చ పురత్రిణేత్రః॥ SII V, 1170 (శ, 1457)

రజితతుల *rajitatula* రజితతులాభారము వెండితో తులాభారము తూగుట *The weighment against silver and its distribution as a gift to brahmins* రజితతుల। కాంస్యతులాభారాలు ప్రతాపరాయండు తూంగెను — శ్రీవిరతేశపదపంకజ నిత్యభక్తః। తిమాజీనామ విదితస్య మహాన్ ప్రతాపరాయో దదౌ రజితకాంస్య తులే ద్విజేభ్యః॥SII V, 1215 (శ 1519)

రజు *raju* రాజునకు హ్రస్వరూపము స్వస్తిశ్రీ మగిదొగరజుల ముద్దువిట్టజుల ప్రథమరాజ్యంబున లక్ష్మిపురపు శిలాశాసనము భారతి విభవ సం॥ జ్యేష్ఠమాసము

రట్టకుట్టు *rattakuṭṭu* రట్టగుడికి పూర్వరూపము రట్టడి రడ్డి రెడ్డి అతిశయ రట్టకుట్ట నర్కుప రట్టకుట్ట EI. XXVII, 42 E

రట్టగుళ్లు *raṭṭagullu* రట్టగుడికి బహువచనరూపము *The plural of Rattakuttu* తొల్పకామి రట్టగుళ్ళు, చోళియ రట్టగుళ్ళు, అతిశయ రట్టగుళ్ళు EI XXVII, 4 (600 700 *A D*)

రట్టడము. *raṭṭadamu* (సం రాష్ట్రకూటము) ప్రభుత్వము *Lordship* (1) గుద్దవాడి నాంటి క్రిందుటం రట్టడము యష్టభోగసర్వసంపదలతోం గూడ విలిచి వెల్ల యందుల పన్నస యన్నివట్ల విలిచి (కులోత్తుంగచోడదేవస్య చతుస్త్రింశ ద్వత్సరేషు గతేషు) శ్రీభీమవాదం ప్రభుం దాక్షారామపురే సతా మనుదినం విద్యాధికాయ్యేకషిణ్యభోక్తుం తత్ర మరం విధాయ విధివతభక్త్యా శతానా మిహ క్రుందోగ్ర్రామే రాష్ట్రకూటం సభోగం వెల్లగ్రామే పన్నసక్షేత్ర SII IV, 1281 (2) సతు గుద్దవాదివిషయే క్రొవ్వల్లి గ్రామరాష్ట్రకూటం క్రీత్వా పాదాదాచంద్రార్కం వింశతి శివయోగినాం చ నిత్యం భోక్తుం SII IV, 1237

రట్టడి: *raṭṭadi* రెడ్డిపదమునకు పూర్వరూపము *The earlier form of word Reddi* (1) కమ్మనాణ్టిలోని చింగ్గరమున రట్టడి పెన్నయ SII VI, 168. (శ 1084) (2) కొణ్డనతవాడి రట్టడ్లు—కొణ్డపరడ్డి యలవరడ్డి SII VI 250 (3) సివ్వవరట్టడికూంతురు రాజేంద్ర చోడకులతిలక బ్రహ్మమారాయరు దైన దద్దపనాయకుని లంజియ మదు గుడిసాని వాసమ SII V, 1083 (శ 1030) (4) చిత్రవాడ ప్రోలియ రట్టడి పెద్దామ SII V, 72 (5) దీనిక సాక్షిక ఱవ్వన విట్టపరట్టడియుం బోనిరట్టడియు నడకుదురి సురపరట్టడియు అణ్డపురి అయితమరట్టడియు బెణ్డనిపూణ్టి కామిరట్టడియు SII IV, 1174

రట్టడికము. *raṭṭadikamu* రట్టడము ప్రభుత్వము అధికారము *Lordship* (1) గుద్దవాదినాణ్టి కడలునా నపల్లి రట్టడికము నాలవు పాలు SII IV, 1029 (శ 1022) (2) మహేశ్వర దేవర దేవదాన మైన వేల్పూరిం రట్టడికము SII IV, 1248. (శ 1084) (3) మావిణ్డివాడ మా రట్టడికము వలయుచుట్టలము ఏనువుట్లునేల . SII IV, 1323 (శ 1087)

రట్టోడి: *rattōli* రట్టడికి మారురూపము *The alternate of the word rattadi* ఇరుగణ్డు గాడ్లపట్టుసేనుభటరళకు రట్టోడి యిచ్చినది SII X, 34

రడి: *radi* రెడ్డిపదమునకు ప్రాచీనరూపము *The earlier form of the word reddi* (1) కడలునాణ్డిలోని మంజేటి గంగ్గిరడి తనప్రితి యైన అలము SII, IV, 1361 (శ 1065) (1) దాడికొమ్మిరడి తమతండ్రి నారపరడికి SII IV ,767 (శ 1182) (3) నడ్పిరడి ప్రోలిరడి SII IV, 721. (శ 1160)

రడిసాని *radisāni* రెడ్డిభార్య *The wife of a reddi* (1) అత్తిలి పెదపోలిరడి తమతండ్రి మాఱెడికిని తమతలి సూరమ రడిసానికిని SII. X, 510 (శ 1287) (2) అత్తిలిదేవయరడి తమతలి మేడమరడి సానికి తండ్రినాగిరెడికి SII X, 511 (శ 1287)

రడ్డి: *raddi* చతుర్థజాతివారిలో నొకతెగవారి బిరుదు రెడ్డిపదమునకు పూర్వరూపము (1) సురపరడ్డి పోతిరడ్డి SII IV, (శ 1058) (2) వీరపరడ్డి కూంతుఉ SII. IV, (శ 1059) (3) కాకెతిరాజ్య సమధురంధరైన రేచఙ్లరుద్రిరడ్డి SII IV, (శ 1184)

రడ్డి: *raddi* నాయకుడు విభుడు *Leader, chief* శ్రీమన్మహామణ్డలేశ్వర వెలనాంటి రాజేంద్రచోడరాజున కిష్టభృత్యుండైన యీవనికంద్రవాడిలోని కుఱుంగంటికి వెలనాంటిలోని డావులూరికి రడ్డియైన అయ్యమనాయకునకు గులాంగన యైన అయ్తమాంబిక డావులూరి శ్రీగోకేశ్వర దేవరకు నఖండవర్త్తిదీపమున కిచ్చిన గొఱియలు ౫౫ భూభూషణోయీవనికంద్రవాటీ కుఱంగలుగ్రామవిభు ర్బభూవ తస్యేష్టభృత్యస్య నృపాలకస్య ధీరస్య తామాయ్తమ నాయకోయః॥ SII X, 109 (శ 1063) SII. X, 112 (శ 1065)

రడ్డికము *raddikamu* ప్రభుత్వము సంస్కృతభాగములలో రాష్ట్రకూట మనిన్ని, ప్రభుత్వము అనిన్ని చెప్పబడినది (1) శ్రీపరాంతక పడందివరాయణ్డు గంగగొణ్డచోడవలనాణ్టి గుద్దవాది నాణ్టి కడలునా(ణ్టి) నపల్లి రట్టడికము నాలవుపాలు అపనేల నాలవుపాలు అపనేల నాలువు పుట్లాను SII IV, 1029 (శ 1022) (2) సతు గుద్దవాదివిషయే క్రొప్పల్లిగ్రామ రాష్ట్రకూటం క్రీత్వా ప్రాదా దాచంద్రార్కకం వింశతి శివయోగినాం చ నిత్యం భోక్తుం। SII. IV, 1237 (శ 1029) (3) శ్రీ భీమేశ్వరమహాదేవర యుత్తరదికు యయిన మహేశ్వర దేవర దేవదాన మైన పెల్వూరిం రట్టడికము గండ్డం యశేషసర్వసంపదలతోడం గూడం ఙక్రవర్తి శ్రీపరాంతక దేవరకు ముప్పదిమాడలు పెట్టి సింగ్గల భడారుణ్డు విల్లిచ్చికొని SII IV, 1248 (శ 1034) (4) శ్రీభీమేస్వరమహాదేవరకు పిట్టమకొడ్కు మడపలి నూంకాండి యైయిన మగధ రాయ జేబ్రోలునాణ్డం దమరట్టడికమున కవడ్డ రట్టడికమున అలమునకు ఉత్యునేల SII IV, 1250 (శ 1044)

(5) శ్రీదావులూరో స్వహశాసనేన ప్రాదాత్ప్రభుత్వం వెలనాంటిదేశే।
తద్దేశకూటావలి సన్నిధానే సోయంవిభుః కొమ్మయనాయకాయ॥

శ్రీ మన్మహామండలేశ్వర వెలనాటి రాజేంద్రచోడగాంగ్గేయరాయని కొడుకు శ్రీమన్మహామండలేశ్వర గోకరాజు బేతనాయ్తమనాయకు కొడుకు గొమ్మనాయకుండు వెలనాటిలోని డావులూరి రడ్డికము శాసన పూర్వకముగాం బడసి SII. X, 91 (శ. 1384) (6) ఏము శ్రీపరాంతక దేవర ణ్డమున రట్టడికాము ప్రతిగ్రహించి అష్టభోగసర్వసంపదలతో ననుభవించ్చి వచ్చుచున్నదాని నమ్ముచుణ్ణ గంగగొణ్డచోడ వైరాగియాణ్డారిచేతం బుత్తెంచిన నూట ఇరు ణ్డుమాడలకుం దగువెలగాం జేకొని అణ్డమూరి రట్టడికములతోడం అష్టభోగసర్వసంపదలతో SII IX, 1186 (శ 1075) (7) శ్రీ మహోత్సవము సేయునాణ్డు కొమ్మరా రట్టడికము ఎమ్మణ్డు్రినాయకులకు దోయణ్డేసి పుట్టములు ప్రసాదించువారు SII. V, 80

రడ్రికము: *radrikamu* రడ్డికము రట్టడికము, రట్టడము సమానార్థకములు ప్రభుత్వము *Ones lordship* శ్రీభీమేశ్వరమహాదేవర దాన మైన పంద్రవాడ అలము రడ్రికము అష్టభోగసర్వసంపదలతోంగ్గూడ జేవటి నివేద్యమునకు నిచ్చితిమి SII IV, 1371. (శ 1175)

రతి: *rati* రత్నముల తూనికయం దుపయోగించు పరిమాణవిశేషము *Carat The seed of Abrus precatorius used as a weight* శ్రీ వీరప్రతాప శ్రీవీరకృష్ణరాయమహారాయలు తిరువెంగళనాథదేవునికి సమర్పించిన పత్యాలు ౧౬౦ కి రతులు ౧౦౮ TTDES III, 32 (శ 1434)

రత్నధేనుమహాదానము: *ratnadhēnumahādānamu* ఇది షోడశమహాదానములలో నొకటి గోవుయొక్కయు, దూడయొక్కయు విగ్రహములను జేసి వానిని నవరత్నఖచిత మొనర్చి దానము చేయవలెను ఆవు నోటిలో 81 పద్మరాగములు, నాసికాగ్రమున నూరు పుష్పరాగములు, మొగమున బంగారు తిలకము, కండ్లలో నూరు మౌక్తికములు, రెండు కనుబొమలపై నూరు విద్రుమములు, రెండు చెవులకు రెండు పెద్ద మౌక్తికములు, బంగారు కొమ్ములు, నూరు వజ్రములతో తలకాయ, మెడపై నూరు వజ్రములు, మూపున నూరునీలములు, నూరు వైడూర్యములు, ప్రక్కలను, మొదలుగా గోవును, దానిలో నాల్గవవంతు దూడ నదేవిధముగా చేసి వానిరెంటిని బ్రాహ్మణులకు దాన మీయవలెను *The figure of a cow is to be made of precious stones Eighty one ruby stones are to be placed in the mouth of that figure, a hundred puspa-raga stones in the tip of her nose, a golden tilaka on her forehead, a hundred pearls in the eyes, a hundred pieces of coral on the two eye brows, two pieces of mother o'. pearl represent the years, there should be golden horns and the head should be of one hundred diamond stones with one hundred on the neck, one hundred sapphires on the back, a hundred lapis-lazuli on the sides, crystal on the belly, a hundred saugandhika stones on the waist, hoops of gold and tail of pearls and a calf is to be made into 1/4 of what is required for the cow and then both are donated* H of D Vol II, Part II, p 877 శ్రీ వీరప్రతాప శ్రీకృష్ణదేవమహారాయలు కృష్ణవేణ్యానదీతీరమంద్దు అమరేశ్వరదేవుని సన్నిధిని తులాపురుషమహాదానం శేయ నవధరించ్చి తమదేవులు చిన్నాదేవమ్మచేతను రత్నధేనుమహాదానమున్ను తిరుమలదేవి అమ్మవారి చేతను సప్తసాగరమహాదానమున్ను సేయించ్చ నవధరించ్చి తమతండ్రి నరసానాయనింగారికిన్ని తమతల్లి నాగాదేవిఅమ్మకు పుణ్యముగాను అమరేశ్వరదేవుని నైవేద్యమహాపూజలకు ధారాపూర్వకముగాను సమర్పించిన పెదమద్దూరిగ్రామం SII VI, 248 (శ 1487)

రత్నము: *ratnamu* మణి నవరత్నములు తొమ్మిది యను సంఖ్యకు సాంకేతికము *A symbolic expression for number nine* శక్కేఽ రత్న ధరణీందు సంఖ్యయా భావితే తు శకరాజవత్సరే SII IV, 1084 (శ. 1196)

రత్నసింహాసనము *ratnasimhāsanamu* రత్నఖచితసింహాసనము *A diamond throne* శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీసదాశివదేవరాయలు విజయనగరమందును రత్నసింహాసనారూఢులై పృథివిసామ్రాజ్యం చేయుచుండగాను SII IV, 280 (శ 1478)

రత్నాఢ్యమకుటము: *ratnādhyamakuṭamu* రత్నములతో పొదుగబడిన బంగారుకిరీటము *Gem-set gold crown* చూడుడు సమరభూపాలవాహనము *See samarabhūpālavāhnamu*

రథదానము: *rathadānamu* దేవుని రథోత్సవనిమిత్తము తేరు దానమిచ్చుట దశమహాదానములలో నొకటి కనకాశ్వ తిలానాగా దాసీ రథ మహీగృహాః। కన్యా చ కపిలాధేను ర్మహాదానాని వైదశ॥ *Gift of a chariot to the temple One of the ten mahadanas the others being gifts of gold, horses, sesame, elephants, maids, chariots, land, house, a bribe and a dark-brown cow (History of Dharmasastra, Vol II, Part II, P 869)* భూదానం భూరిదానం రథతురగ సదాదాన మన్నప్రదానం కుప్యాంబా కల్పవల్లీ ముఖ రకృత సతాం వయ్యాఽ శయ్యాప్రదానం HAS 13-50 (శ 1198)

రథసప్తమి *rathasaptami* మాఘ శుద్ధ సప్తమి సూర్యజయంతి వైవస్వతమన్వాది *The seventh day of bright fortnight of the lunar month māgha, so called as the begining of manvantara when sun ascends the car* ధర్మదానుతీవారు శాలివాహన శకం ౧౭౦౪ రక్తాక్షి సం॥రం మాఘశుద్ధ రథసప్తమీ గురువారం అశ్వినీ నక్షత్ర మీనలగ్నమందు వెదయాది ౪౫ గడియలకు (బృందావనం) పతిష్ఠ చేయబడ్డది T T D E S VI, Part I, 132 (శ 1782)

రథోత్సవమంటపము *rathōtsavamamṭapamu.* దేవుని రథోత్సవమునకు పూర్వము విగ్రహమును రథారోహణోచిత సమయానుకూలముగ నలంకరణాది విశేషములతో వేంచేసి యుండుటకు నిర్మింపబడిన మంటపము *A pillared hall seperately constructed for keeping the deity before he is placed in the car for the car festival* శ్రీదుగ్గాపరప్రసాదులైన శ్రీ మాధవవమ్మ వంశోద్భవులైన సింగరాజుంగారు విజయనగరమందు విరూపాక్షదేవుని గుడి పడుమటి వట్టుకదుగ్గా గుడిన్ని। రామచంద్రదేవుని రథోత్సవమంటపమున్ను కనకగణపతి శివాలయములున్ను కటించిరి।

"రామచంద్రస్య రథారోహణ సమయోచితో
మంట పోపి కనకగణపతి శివయోః ప్రతిష్ఠాప"

SII IV, 789. (శ. 1440)

రదెలు: *radelu* భాగధేయము ఒకవిధమైన పన్ను లేక సుంకము *A kind of tax or fee.* శ్రీమన్మహామండలేశ్వర రామరాజు శ్రీరంగరాజులుంగారి పుత్రులైన యరందిరుమలరాజయ్యదేవమహారాజులుంగారు మానాయంకరానకు పాలించ నవధరించ్చిన కొండవీటిరాజ్యంలోను మంగళగిరి శ్రీనరసింహ్వాల దిగువతిరువతి స్థలానం గాపురమున్న నానావన్నాలప్రజలకును పన్ను సిధాయాలు సుంకసూత్రాలు కట్నంగానికలు రదెలు వేటివేముల మొదలైన వచ్చి చత్రిస్నావేదనలున్ను ప్రివాచకంగాను మానితిమి SII IV, 709 (శ 1480)

రద్దు: *raddu* (వ రస్ద్ హిం రద్) త్రోసివేయబడుట *Cancellation* ఆ పరిమివారి మాట రద్దు ఆయను SII X, 759 (శ 1585)

రద్దోడి. *raddōdi* రట్టడి, రడ్డి రెడ్డిపదమునకు పూర్వరూపము *The old form of the word 'reddi'* కాస్యపగోత్ర కరిఖాలాన్వయ శ్రీమాత్తోడియరాజు తమ్మలూరి వంకయరద్దోడి NI Podili,23 (పదియవశతాబ్దము చోడశాసనము 1000 A D)

రధితరగోత్రము *radhitaragōtramu* ఒకానొక ఋషిగోత్రము *The lineage of a sage by that name* కేశవభట్టః గోవిందభట్టః ఇతి చత్వారో రధితరగోత్రజాః EI V, 10 (శ 1024)

రయరి *rayari* రాయరు, రాయడు, రాజు, నాయకుడు, ప్రభువు *King master, lord* వీరచోడ తమ్మాడివల్లవరయరి ప్రావలతోడ సంవత్సర ౩౩ గు ప్రాహిదినములు ౩౦౨౮ దిరువాకెడి పురవరి సొచ్చి నవడి SII V, 59

రవి. *ravi* సూర్యుడు (ద్వాదశాదిత్యులు) పండ్రెండవ సంఖ్యకు కథనము *A symbolic expression for number twelve* శాకాబ్దేషు రవి నేత్ర చంద్ర గుణితేషు వికృతిసంవత్సర భాద్రపద బహుళ పంచదశి భౌమవార యుతే SII X, 465 (శ 1212)

రవికిరణములు· *ravikiranamulu* (చూడుడు అర్కరశ్మి) వెయి సంఖ్యకు సాంకేతికము *A symbolic expression for number 1000* శాకాబ్దే పంచ షష్ట్యధిక రవి కిరణే మేషసంక్రాంతికాలే సౌమ్యే వారే SII V, 1139 (శ 1065)

రవివారము *ravivāramu* ఆదివారము *Sunday* శకవరుషంబులు నేంటి చైత్ర బహుళపంచమియు సోమవారమునాండు SII IV, 815 (శ 1288)

రవీందుతారకము. *ravīmdutārakamu* రవి+ఇందు+తారకము ఆచంద్రార్కతారకము సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు వెలయుకాలము *As long as the sun, moon and stars endure Eternally* వెలనాంటిలోపల వినుతింపంగా తేరుగలిగి క్రిష్ణాబ్ధిసంగమమునందు బోలుపైన పెదదీవిపురమున గణపతీశ్వరదేవునకు గొని కరముచేతయింటి నొసగి పెయ్యతేంభది వెరసి నూరును నఖండదీపమునకు భక్తి దనరంగా రవీందుతారకముగ నిచ్చి పుల్లరియును విడిచె భూనుతుండు . SII IV, 952 (శ 1185)

రసనగరయాలు: *rasanagarayālu* మలామా చేయబడిన కుండలు, సంస్కృతభాగములో 'లిప్తాన్ సకుంభాన్' అని యున్నది బంగారుతో

మలామా చేయబడిన కుండలు *Vessels smeared with gold* వీర నరసింహ దేవరాజుల మహాదేవి గంగామహాదేవి శ్రీనరసింహనాథునికి సమర్పించిన చరకులు రసనగరయాలు నాట "చతురో హేమలిప్తాన్ సుకుంభాన్" SII VI, 933 (శ 1271)

రసము *rasamu* షడ్రసములు ఆఱు అనుసంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for number six* శ్రీశకనృపాబ్దంబులు రసోదన్వదంబరచంద్రస్థితసంఖ్య SII. X, 82 (శ 1046)

రసవర్గాలు *rasavargālu* రసవర్గములు ఉప్పు, మిరియము, మిరపకాయలు మొదలగునవి *All condiments (as pepper salt etc) collectively* ఉపేంద్రదేవచక్రవర్తుల సుపుత్రులైన రాయనారా (ఈణ) చక్రవర్తులు శ్రీభీమారామ శ్రీమహాదేవరకు తమకట్టించిన శనివారమండపము అందుల శనివారమహోత్సవాలకు వారంవారాన నివేద్యములకు బియము తూమెండూను దీపవలి మహోత్సవాల నివేద్యాలకు పందుమేసిబియమును ఇనివేద్యాల మీందికబ్యాముదుల రసవర్గాలకునై క్షేత్రము పెట్టితిమి SII V, 138 (శ 1238)

రసవాదము *rasavādamu* పాదరసమును కట్టి బంగారము చేయువిద్య *Alchymy* సకలసురాసురోరగేంద్ర సిద్ధవిద్యాధరా ద్యనేకపరివారపరిద్రిశాస్థానారస రసాయన పదాంజన ఖడ్గయాగ ఘటిక కంన్యకావాద మంత్రవాద ధాతువాద ధూమ్రవాద గారుడవాద రసవాద వాదిగళినీ సిద్ధవ్యాళి NI. Udayagiri, 3-4 (శ 1168)

రసాయినము *rasāyinamu* వృద్ధాప్యమును అడ్డి వయస్సును వృద్ధిపొందింపజేయుఔషధము *A medicine preventing old age and prolonging life, elixir of life* రస, రసాయిన, పదాంజన, ఖడ్గయాగ ఘుటిక, కంన్యకావాద, మంత్రవాద, ధాతృవాద, ధూమ్రవాద, గారుడవాద, రసవాద NI Udayagiri, (3) (శ 1168)

రహస్యాధికృతుడు *rahasyādhikrtudu* అంతరంగిక కార్యదర్శి *Private secretary* (1) ఆజ్ఞప్తి ర్మ్నాలకురభోజకః। లిఖితం రహస్యాధికృతేన కాటుకులునా। భా రణాఖి శ్రావణము (2) ప్రభో స్వముఖాజ్ఞాపత్య రహస్యాధికృతేన అచ్యుతేన లిఖితం మిదం శాసనమ్॥ EI XXIV, 43

రా

రాక్షస *rākṣasa* రాక్షసనామసంవత్సరము *The forty ninth cyclic year of the Indian Calendar* స్వస్తిశ్రీ శుభశకవరుషంబులు ౧౧౭౭ అగునేంటి రాక్షస సంవత్సర శ్రావణశుద్ధ ౧౫ మంగళవారము నాండు సోమగ్రహణనిమిత్తమున SII X, 346 (శ 1177)

రాగభోగాలవారు: *rāgabhōgālavāru* రంగభోగాలవారు చూడుడు అంగరంగభోగములు గణపద్దేవమహారాజులకు ధంమ్మువుగాం కొండమ్రుట్టుకేశవదేవరకుత్తరాయణసంక్రాంత్తినిమిత్తమున ఇచ్చినవత్తి ఖిల చెఱ్వు, వెనక మత్తు ౧ రాగభోగాలవారికి, శ్రీకార్యర్గా .. SII X, 379

రాగి: *rāgi* లోహభేదము. *Copper* శ్రీవీరభద్రేశ్వరదేవర అంగరంగభోగానకు గంధ్యంవారూను తగరంవారూను మూసెలవారూను ఇచ్చిన ఆయము తగరమునందు సీసమునందు రాగిఅందు తులాన పలమెడు SII VII, 734 (1228 A D)

రాగికుండ *rāgikumda* రాగితో చేయబడినకుండ *A copper vessel* మల్లవోలి చిమ్మికేశ్వరదేవరకు దానయనాయంకమువారు పెట్టిన సొమ్ములు శ్రీబలిదేవరకు రాగికుండ ౧ SII X, 451 (శ 1202)

రాచఆయము *rācaāyamu* ప్రభుత్వమునకు చెల్లించవలసిన పన్ను *The share of income due to the state* కొప్పేస్వరదేవర అచ్చకులా పోయా శ్లసుభవించేది వారలకుంను రాచఆయముంను అవసాయముంను సర్వమాన్యముగాను మానితిమి SII V, 114

రాచఊళ్లు *rācaūḷu* ప్రభువుస్వంతగ్రామములు *The villages belonging to the king, royal property* కుమారగిరి నృపాలో భూపాలోత్తమః। (1) కొండపల్లి మొదలైన నడుము గొల్లపూండి కోటూరు వెలంగవేలు మొదలైన రాచఊళ్లాను కటాన వన్యతూమిస్తిమి॥ (2) వసంతరాయ లక్ష్మీనృసింహస్యముదంప్యాదాయి గ్రామేషు సర్వేషు ప్రపివర్లః వేప్యారకమాత్రధాన్యం॥ SII X, 563 (శ 1312)

రాచకొడ్కులు. *rācakodkulu* రాజకుటుంబములోనివారు *Members of the royal family* స్వస్తి శ్రీమన్మహామండలేశ్వర త్రిభువనమల్లదెవ పొత్తపిచోడమహారాజుల యేలెడిభూమి యైన కమ్మనాణ్టి రాచకొడ్కులు దేసట్లునూకనాయకులు నై కూడి కొట్యదొన శ్రీకేశవదేవరకు నిచ్చిన కాన్కి యూరరూకయు నుల్వరిపాదికయి యిచ్చితిమి SII VI, 639 (శ 1069)

రాచగాతె *rācagāte* రాజఘట్టము ప్రభుత్వపుసుంకము మొదలగునవి వసూలుచేయుస్థలము *The place or abode where the royal dues or fees are collected* శ్రీఅనంతగిరి నరసింహ్యానికి అంగ్గరంగ్గభోగాలు జరుగుచుండ్డంగాను తంగ్గెడ రాచగాతెను తంగ్గెడదేవస్థానాలతోడి మరియాదను నిత్యపళ్ల పడ్లు యిరుసాను వ పెసలుమానెండును చమరు సోలెండున SII X, 56 (శ 1318)

రాచగురుదేవర. *rācagurudēvara* ప్రభువువారిగురువు *The royal preceptor* శ్రీమతు రాచగురుదేవర ఆనతిక్రమమున శ్రీమతు కాశీశ్వర శివాలయ్యంగరు సానిద్రిత్తులు పెట్టినవైయినము SII X, 396. (శ 1188)

రాచచేను. *rācacēnu* రాచపొలము *The land belonging to the king or government* అస్యావధయః- పూర్వతః వంశ్రదక్షిణతః దూద్రుపాక సీమ యేవ పశ్చిమతః రాచచేను EI XXVII Part 1. (మొదటిఅమ్మరాజు చెరువుశాసనము)

రాచతండరి *rācatamdari* ఒకపదవి విశేషము. *A kind of office* శ్రీమధకేశ్వరదేవరకు ఆర్యవెల్లి కాయస్త మేడపనాయకునికి పోతము నా

యకు జాలికి సుపుత్రుం డైన శ్రీకరణ రాచ్చుతణ్డరి రాజవిద్యాధర గంగ వైశ్య మారాయ ణ్డయిన భీమనాథని పెట్టిన అఖణ్డవర్తిదీపము SII V, 1056 (శ 1054)

రాచదండము *rācadaṁḍamu* రాజశిక్ష *The punishment by the ruler or king* ఇధర్మ్మానకుం దప్పినవారు రాచదండానం బడువారు సమయదండానం బడువారు H A S 19-55 (శ 1242)

రాచధర్మువు: *rācadharmuvu* ప్రభువు చేసినధర్మము *Royal gift* (1) చోళగంగీశ్వరదేవరకు తాలాండినాగమనాయకు కొడుకు ఎఱపోతు రాచధర్మ్మువు SII X, 702 (శ 1071) (2) శ్రీకామాన్నవదేవరభుజవర్ద్ధనగా రాచమఱంది అరునగొండ్లరావుత తమసర్వ్వశ్యాంతర మైన జీతవట్టులోపల రాచధర్మ్మువుగా ధారాపూర్వ్వకము సేసి ఇచ్చితిమి SII X, 707 (శ 1075)

రాచపడిహస్త: *rācapaḍihasta* రాజప్రతినిధి *Representative of the king,* శ్రీమధుకేశ్వరదేవరకు మాలియనాయక దెమాణ్డి నాయకుని కొడుకు రాచపడిహస్త పురవరి సూరపోతు పెట్టిన అఖణ్డవర్తిదీపం ౧ SII V, 1052 (శ 1055)

రాచపొలము. *rācapolamu* ప్రభుత్వమునకు చెందినభూమి *Government land* ఎఱ్ఱయప్రగడవారి నాయంక అమందు నాగిరడ్డి బొల్లయరడ్డి వారి యధికారాన మేళచెఱ్వు మూలస్థానము శ్రీస్వయంభూదేవరకు రంగభోగానకు రాచపొలము ఊరిచతుస్సీమాన రేగడూ వెల్లడూ మస్కాను చాలువారినంత వట్నకూను పుట్టికి చిన్నము లెక్కాను ధారవోస్తిమి తె శా కా శా 50 (శ 1283)

రాచభాగము. *rācabhāgamu* రాజునకుగాని ప్రభుత్వమునకుగాని రావలసినవంతు *The share of the king or the government* ఆక్షేత్రానం బండ్డినధాన్యాదులను రాచభాగంవల్ల చెరువుకట్ట నేఇంచంగలవారు NI Ongole, 79

రాచమంగలి: *rācamaṁgali* రాజుకొల్వున నుండు మంగలి *Royal barber, king's barber* మధుకీస్వరదేవరకు రాచమంగ్గలి రామన తమ అయ్యపోతాయ తమయమ్మ సిడపపేరంగాం బెట్టినఅఖణ్డదీపము కూడ ఖ SII V, 1009 (శ 1049)

రాచమఱంది: *rācamar̤aṁdi* రాజశ్యాలకుడు *The brother in-law or wife's brother of the king* శ్రీకామాన్నవదేవర భుజవర్ద్ధనగా రాచమఱంది అరున గొండల రావుత తమసర్వ్వశ్యంతర మైన జీతవట్టులోపల రాచధర్మ్మువుగా ధారాపూర్వ్వకము సేసి ఇచ్చితిమి SII X, 707. (శ 1075)

రాచమానము: *rācamānamu* ప్రభుత్వము నిర్ణయించిన కొలమానము *The standard royal measure* (1) చోళమహారాజుల్ల పళ ఎరిగల్ తుగరాజుల్లి ఇచ్చినపన్నాన రాచమానమ్బున పబది EI XXVII, 42 C (600-700 *A D*) (2) విరిపటితి పులోమ్బున రెణ్డుతోటలు రిహితంమ్బు రాచమానమ్బున మున్నూరుసేల EI XXVII, 42-G (600-700 *A.D*)

రాజగురువు: *rājaguruvu* ప్రభువుయొక్క గురువు *The royal preceptor* (1) మల్కాపురశాసనము (గణపతి చక్రవర్తి గురువు విశ్వేశ్వర శివాచార్యులు)– ఆరభ్య విప్రానివారితానాం చండాలపర్యన్తముపాగతానాం। అన్నప్రదానాయ చ సర్వ్వకాల మకల్పయ ద్రాజగురు మ్మహాత్మా SII X, 395 (శ 1188) (2) శ్రీమతు రాజగురుదేవరలకు SII X, 399 (శ 1184)

రాజనారాయణగద్య. *rājanārāyaṇagadya* రాజనారాయణ బిరుదాంకితు డైన ప్రభువు వెలయించిన నాణెము *The coin issued by Rajanarayana a king of that title* శ్రీ కులోత్తుంగచోడదేవ దివ్యరాజ్యసంవత్సరంబులు కొల్లూరి యనంతీశ్వరమహాదేవరంకు అఖణ్డవర్తిదీపమునకు బెట్టిన రాజనారాయణగద్య ౫ SII X, 101 (శ 1059)

రాజనారాయణనిష్కము. *rājanārāyaṇaniṣkamu* రాజనారాయణ నిష్కమను నాణెము చూ రాజనారాయణగద్య *See rājanārāyaṇagadya* శ్రీ రాజనారాయణ నిష్కపంచకం దీపార్థం। SII X, 100 (శ 1059)

రాజనారాయణవిణ్ణగరాఱువారు: *rājanārāyaṇaviṇṇagarār̤uvāru* రాజనారాయణ నామాంకిత విష్ణుదేవుడు *The God Vishnu named after Rajanarayana* రజనరయనవిణ్ణగరాఱుంవారికి మణ్డియసెడి అచియనంగ్గు వి త్తియుంగాను SII V, 81

రాజపురుషుడు: *rājapuruṣuḍu* రాజకార్యకర్త దేశాధిపతి *Agent af the King, a subordinate official of Vishayapati or Desadhipati* (1) తదస్మి న్రాజ్యే సర్వ్వమహామాత్రాధ్యక్ష రాజపురుషాః A P G.A S -6 (2) తదవగమ్య దేశాధిపత్యా యుక్తక వల్లభ రాజపురుషాధిభి స్సర్వ్వపరిహారై ఋపరిహర్తవ్యాని (శాలంకాయన నందివర్మ పెదవేగిశాసనము) భారతి-రక్షాతి-శ్రావణము (3) రెండవ విష్ణువర్థనుని కోనెకిశాసనము EI XXXI, 12

రాజమాననివర్తనము: *rājamānanivartanamu* ప్రభుత్వము నిర్ణయించిన నివర్తన భూపరిమాణ విశేషము *The measure of land, a nivartana, as per the royal standard measure* చాగిబేత రాజు పల్లిదేశ శతత్రయాన్తర్వ్వర్త్తి నాగేశ్వరనదీ ప్రాగ్భాగావస్థిత సత్పైయ పల్యాం రాజమాననివర్తన శతద్వయ పరిమితాం భూమిం ప్రదాత్। SII X, 66 (శ 1088)

రాజమానము. *rājamānamu* ప్రభుత్వము నిర్ణయించిన కొలమానము *The standard royal measure* (1) బీరపాఱునామగ్రామః తస్య గ్రామస్య దక్షిణ పూర్వ్వస్యాం దిశి రాజమానేన ద్వీపంఞ్చ వింశతినివర్తనం దత్తం॥ EI. XI, 35 (700 *A D*) (2) తెక్కను రెండుదివ్వలకు విడిచిన ఇన్నఎడ్లు ౧౦౦। వీనికి నాచంద్రార్కమ్ము నిత్యమూ తెణ్డుగా రెణ్డుదివ్వలకు రాజమానమున రెణ్డుమానికలు నెఇ వోయంగలవారు- SII V, 63 (శ 1019)

రాజరాజమాడలు *rājarājamādalu* తూర్పు చాళుక్యనృపతి యగు రాజరాజు వేయించిన నాణెము *The coins issued by Rajaraja the eastern chalukyan King* (1) శ్రీ రాజరాజ సంవత్సరములు శ్రీజలధీశ్వరమహాదేవరకు నఖండవ ర్తిఁదీపమునకు సోమరదన తలి దండ్రులకును దనకును ధమ్మఁవుగా నిందులసాని మున్నూఱ్వుర వసమున బెట్టిన రాజరాజమాడలు ౫ SII X, 145 (శ 1081) (2) కులో త్తుంగ చోడదేవుడు— వత్సరాయరు వ్యతియుపాత నిమిత్తమునం గడలు నాంటి శిలరట్టడికము పదియేడు రాజరాజమాడలు వెట్టి వలయుచుట్టు అంతయుం జతుస్సీమములో సర్విసంపదలతోం గూడ విల్చికొని SII IV, 1291

రాజవల్లభుడు *rājavallabhudu* రాజునకు ప్రియుడు పాత్రుడు *The royal favourite* ఊరువుపల్లిశాసనము — తస్మిఁ విషయే నర్వాఁయుక్తకాన్ సర్వఁనై యోగికాః రాజవల్లభాః సంచారాంతక శ్చ। IA V, 50

రాజవిషయాధ్యక్షుడు *rājavisayādhyaksudu* సామంతమండలాధికారి *The royal superintendent of the district* అమ్మణంగురు నామ గ్రామే దక్షిణ దిగ్భాగే రాజవిషయాధ్యక్ష సత్కారపూర్వకం దశకారికోద్రవ బీజావాపక్షేత్ర మాదాయ అడ్డెకినామగ్రామే ఉత్తర దిగ్భాగే పూర్వవద్దశఖారి కోద్రవ బీజావాపక్షేత్ర మాదాయ యేతస్మి న్గ్రామే అభ్యంతరీకృత్య రెండవ అమ్మరాజు వేములపాడు శాసనము EI XVIII, 25

రాజశ్రీ *rājaśri* ప్రభువులు, అధికారుల నామములకు మొదటచేర్చు గౌరవవాచకపదము *A honorofic prefix to the names of kings or dignitaries* హిజరత్తుసాహేబులవారి కార్యకతఁ లయిన రాజశ్రీ నరసోచందర్సుపంత్తులు హావాలుదారు వరగణే మదళపల్లిగారు SII X, 770 (శ 1613)

రాజసూయము *rājasūyamu* ఇది యొక యాగవిశేషము ఒకరాజు తక్కిన రాజులను జయించి సర్వాంగీకృత సామ్రాజ్యమునకు గుర్తుగా సామంతరాజుల సహాయముతో పట్టాభిషేక సమయమున జేసెడి పెద్ద యజ్ఞము (సూ ని) *A great sacrifice performed by a universal monarch (in which the tributary princes also take part) at the time of his coronation as a mark of his undisputed sovereignty (H)* చూడుడు పురుషమేధము విష్ణుకుండిన విక్రమేంద్రవర్మ చిక్కుళ్లశాసనము నందలి ప్రశస్తి *See purusamedhamu*

రాజాధ్యక్షః *rājādhyaksa* ఒకానొక మహోన్నతపదవి రాజప్రతినిధి *A great office, representative of the king and acting on his behalf* (1) శ్రీ మన్మహామణ్డలేశ్వర కులోత్తుంగచోడ గొంకరాజు పెగ్గడ కంటెపున విద్దనపెగ్గడ జన్నాసాని కొడవానవపెగ్గడ శ్రీమత్కులోత్తుంగచోడ గొంకవిశ్వంభరావిభోః। రాజాధ్యక్ష పదారూఢ సూయ్యాఁమాత్యస్య సోదరః । కంటిపు గ్రామ వాస్తవ్య విద్దనామాత్య నందనః । జన్నాంబికా వరసుతో భరద్వాజకులోత్తమః ।. శ్రీమద్గొంక క్షితిప సచివో వాసనామాత్య వషః॥ SII IV, 1293 (శ 1061) (2) శ్రీ మన్మహామండలేశ్వర త్రిభువనమల్లదేవ పొత్తప్పిచోడమహారాజుల రాజాధ్యక్ష విద్దనపెగ్గడ కొడుకు మల్లయపెగ్గడ SII VI, 132 (శ 1073) (3) శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగచోడ గొంకరాజుల మంత్రి రాజాధ్యక్ష నల్లసూరయపెగ్గడ యల్లుండు ప్రెంపత్తి దామనపెగ్గడ SII VI, 154 (శ 1074)

రాజి *rāji* అధికారము *Authority* యిటని మారాజిని వ్రాయించి యిచ్చిన దానపత్రము సరి NI CP 4 (శ 1668)

రాజికము *rājikamu* రాజ్యోపద్రవము *Act of king, political vicissitudes* రామరడిదేవరకు వైశాఖమాసమునను ఏంటాను ముప్పది మాడలు పెట్టంగలవారు రాజికము దైవికము అతివ్రిష్టి అనావ్రిష్టి అరసికొనువారు గుత్త ఆచంద్రార్కఁము స్థాయికంము చెల్లేది NI Atmakur 7 (శ 1168)

రాజు. *rāju* చంద్రుడు ఒకటి యను సంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for number one* చిత్రపుంఖ రసపుష్కరరాజైస్సమ్మితే శకసమే SII X, 112 (శ 1065)

రాజు *rāju* ప్రభువు పురుషనామాంతముల గల బిరుదనామము *Lord, prince, a honorofic suffix to the names of men in general* (1) చోళమహారాజుల్ల ఏళఎరిగల్తుగరాజుల్ల ఇచ్చిన పన్నాస EI XXVII, 42-C (600-700 A D) (2) శ్రీమత్కొడయరాజు గుణగణాభరణుణ్డు SII. X, 3 (3) త్రైవేంగిబికిరాజు SII. X, 10 (4) మలయమునతమ్ముంప్రోలిరాజు SII X, 13 (5) పడవలుకత్తిరాజు SII X, 20

రాజ్యంవారు: *rājyamvāru* పరిపాలకులు *Rulers* యిచ్చెరువుకు కట్టడ నాను రాజ్యంవారు నడ్ప్రకవిఘాతం జేసినాను గంగకత్తఁగోవు బ్రాంహ్మనిం చంప్పిన పాపాన పోవువారు NI. Ongole, 98 (శ 1282)

రాజ్యరాష్ట్రగ్రామవర్ధన. *rājyarastragrāmavardhana* ప్రభుత్వదేశ, గ్రామాభివృద్ధి *The prosperity of the kingship, kingdom, and the vilages* నానాదేసి విక్రమగంగ వీరపేంట్ట యైన భోగాపురమున నెన్నపదేసటికొడుక్క దేసియాభరణ సెటి యెత్తించ్చిన శ్రీరాజరాజజినాలయమునకు రాజ్యరాష్ట్రగ్రామవర్ధఁనంగా దేసిరట్టడ్లఅన్మతమున వీరల అలము తూప్పఁనం బెట్టిన నివేద్యభూమి SII.X, 710 (శ 1100)

రాజ్యశాసకుడు: *rājyaśāsakudu*, కార్యకర్త *Agent* పాలుకొలని క్షీరారామేశ్వర శ్రీమహాదేవరకు కోనసత్యరాజు రాజ్యశాసకులైన మధురాంతకు సింగిరెడ్డికొడుకు సూరపరడ్డి SII V, 139 (శ 1129)

రాజ్యసమర్థుడు. *rājyasamardhudu* రాజ్యరక్షణసమర్థుడు *Person skilled in protecting the realm or kingdom* "శ్రీరుద్రరడ్డి ప్రభోః, క్షోణీరక్షణదక్ష దక్షిణభుజాదణ్డస్య సన్మన్త్రిణః" శ్రీ భీమేశ్వర మహాదేవరకు కాకెతిరాజ్యసమర్ధుఁండైన రేచల్లరుద్రిరడ్డి సామంతుడైన రాజనాయకుండు SII IV, 117 (శ 1184)

రాటము: *rāṭamu* నూలువడికెడుదారుయంత్రము. రాటముపై విధింపబడిన పన్ను సూచితము *Spinning wheel, a tax on the same is*

indicated ఖానే అజ్యం ఖాజ్రే అవులు సాహేబులుగార్కి పుణ్యంగాను సాగించ్చినధర్మకార్యాలు వివరం భూమినిం గాసిన కాయధాన్యం గోనె ౧ కి ధ। తెఖాను రాటం ౧ కి ధ॥తెఖాను శెల్లా ౧కి వం। లెఖ్ఖాను చిల్లరలో ౧ కి న।తెఖ్ఖానం యీప్రకారం నినఁయంబడి చేసి నడిపివున్నానుగన్క NI. Ongole. (37)

రాట్నము *rāṭnamu* జలయంత్రము *water lifting pully* దోన పాటిరుద్రయ హరిహరదేవనికి శ్రీతొండేశ్వరదేవరనగరికి అయూరి దక్షిణపువలని తనతోంటన ౫ రాట్నముకలవ ఆడి ఎడ్ల ౨ సహితముగా నిచ్చె H. A S 19.

రాతికట్నము *rātikatnamu* రాతికట్టనము నాల్గుదెసల రాళ్లతో నిర్మింపబడిన గట్టు *An embankment with a stone revetment or masonry* రెంటూరిచిట్టమరుసుంగారు కాకాండిని అంగడివీరేశ్వరునిం న్ని ప్రతిష్ఠలు చేసి దేవునికి అంగరంగవైభవాలుంన్ను సాగించి దేవునినగరి ఉత్తరానను చెరువు గట్టించ్చి రాతికట్నం గట్టించి ఆచం ద్రార్కఁస్థాయిగాను నిలిపెను SII IV, 702 (శ, 1440)

రాతిమాన్యంధర్మశాసనము *rātimānyaṁdharmaśāsanamu* మాన్య దాన మిచ్చుచు వ్రాయించిన శిలాశాసనము *A charitable edict on stone granting a tax free land* సదాశివరాయలయ్యవారి ఆనతిని రామరాజుంగారు మంగళ కొండ్డోజును మనించ్చి యిచ్చిన రాతి మాన్యంధమఁశాసనము NI Atmakur, 17 (శ 1471)

రాత్రిధూపము. *rātridhūpamu* రాత్రివేళ దేవుని కిచ్చు ధూపము *The incense offered to the deity during night* శ్రీ నరసిహ్యనాథు నికి నిత్యమును రాత్రిధూపావసరమందు జీను అరగింపను SII VI, 874 (శ 1299)

రాదివె· *rādive* రాతితో నిర్మింపబడిన దీపస్తంభము *A lamp post made of stone* రాదివెను దేవసెమ్ముళను ఎవ్వడైనం బొడిచినవాడు గంగకఱుత వేయిగవిలల బొడిచినవారు SII VI, 98 (శ 1058)

రాదెంచు *rādemcu* వచ్చునట్లు చేయు, కలుగజేయు *To allow to happen, to cause* గాల్పఱితి బఱరియకు వక్రంబు రాదెంచు వేవురబ్రాహ్మణులను వేగవిలలను వేగుడ్లుళను SII X, 35

రాద్దోడి *rāddōdi* రద్దోడి రెడ్డి రెడ్డిపదమునకు పూర్వరూపము *The older form of the word 'reddi'* వీనికిం బూవ్వఁస్థావనంబునవారు మూయావ్పఁన కొల్లియరాద్దోడియు ఖలిగఙ్విచాముద్దరాద్డి NI Podili, 22 (పదియవ శతాబ్దపు చోడశాసనము (900-1000 *A D*)

రామానుజకూటము *rāmānujakūṭamu* వైష్ణవబ్రాహ్మణులకు వసతి, సత్రశాల *Building set apart for the accommodation and boarding of Srivaishnavas* శ్రీమత్పమ్మటి సోమయస్వామినం చిన్నహకృతం శ్రీరామానుజకూటే చ ప్రత్యహం భోజనస్య చ।. EI XVI, 345. (శ 1884).

రాముడు *rāmudu* శ్రీరామ బలరామ పరశురాములు రామత్రయము మూఁడనుసంఖ్య కుదాహరణము *A symbolic expression for number three* శాకాబ్దే వ్యోమరామాంబర శశిగణితే SII X,64 (శ 1080)

రాయరి. *rāyari* రాయరు రాయడు ప్రభువు బిరుదునామము *A king, a title* శ్రీ మన్మహామండలేశ్వర వెలనాటి రాజేంద్రచోడ గాంగ్గేయరాయరి కొడుకు శ్రీమన్మహామండలేశ్వర గోకరాజు SII X, 91 (శ 1054)

రాయసం *rāyasam* కార్యదర్శి *Secretary* కృష్ణరాయమహారా యుల ఊడిగం బాగూరిమల్లరసు కృష్ణరాయమహారాయల రాయసం శ్రీపతి॥ TTDES. III, 95

రాయసింహ్వాసనము *rāyasimhvāsanamu* రాయల ప్రభుత్వము *The King's government* శ్రీమన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీవీరక్రిష్ణరాయమహారాయులు విజయనగర మందు వజ్ర సింహాసనారూఢులై సకలసాంమ్రాజ్యము చేయుచుండ్డంగాను రాయసిం హ్వాసనానకు కాయఁకర్తఁలైనట్టి మహారాజశ్రీ రాయసం కొండమరు సయ్యంగారు NI Atmakur, 6 (శ 1444)

రాయస్త *rāyasta* రాయసము కార్యదర్శి *Secretary* విజయనగర పరిపాలనమున నొక యుద్యోగము కరణము. *An office durimg the Vijayanagar administer, clerkship* రాయస్త తిరుమలయ్య సదా సేవె T D I VI, 37 మగతలయ్య నరసయ్య కొమారరాయస్త చంద్రయ్య సదాసేవె TTDES VI, part I, 38

రాయిసపత్రశాసనముసిలాశాసనము *rāyisapatraśāsanamusilā-śāsanamu* ప్రభువు వ్రాతపూర్వకముగా నిచ్చిన శిలాశాసనము *A royal charter in stone* ఏఅవాంతరరాలుం బుట్టకుండాను సవఁ మాన్యంగాను రాయలు ఇచ్చిన రాయిసపత్రశాళనముసిలాశాసనముగాను NI Ongole, 56 (శ 1848)

రావించు· *rāvimcu* రప్పించు *To send for* కుసుమాయుధు పెద్ద కొడుకు ఇష్టవిషయకామభోగంబు లనుభవించుచు సుఖం బుణ్డి యొక్క నాణ్డు కొలవినల్లమెరయ కొడుకు పెద్దన రావించి APGAS 9-2

రావిఆకుఅడ్డిగలు. *rāviākuaddigalu* రావిఆకురూపమున చేయబడిన అడ్డిగలు కంఠాభరణమున గ్రుచ్చుటకై చేయు చిన్నవస్తువులు *Addigās in the shape of leaves of peepul tree intended for forming a necklace* శ్రీ వీరప్రతాప శ్రీవీరకృష్ణరాయమహారాయలు శ్రీ తిరు వెంగళనాథదేవునికి సమర్పిఁంచిన తిరువాభరణాలు రావిఆకుఅడ్డిగలు ౩౦ కి ముత్యాలు ౩౦ కెంపులు ౨౧౦ వజ్రాలు ౫౦ పచ్చలు ౫ TTDES III, 60. (శ 1436)

రావు: *rāvu* (మ. రావ్) శ్రీమత హిందురావుసురథాణి స వల్లి తిమ్మారెడ్డిగారు SII. X, 731 (శ 1418)

రాష్ట్రకూటము: *rāṣṭrakūṭamu* రట్టడికము ప్రభుత్వము *Lordship* నతు గుద్దవాదివిషయే కొవ్పల్లిగ్రామ రాష్ట్రకూటం క్రీత్వా పాదాదాచం

ద్రాక్కర్ణం వింశతిశివయోగినాం చ నిత్యం భోక్తుం। SII IV, 1237. (శ 1029)

రాష్ట్రికుడు *rāṣṭrikuḍu* విషయాధిపతి Ruler of a province (HOD III, 1003) చూడుడు గ్రామేయకులు *See grāmēyakulu* EI XXXI, 12

రి

రిట్టమ్రాను *riṭṭamrānu* వృక్షవిశేషము (మహా 8౭౮) *Sapindus emarginatus* చూ మొవలి *See movali*

రిశభమాసము *risabhamāsamu* సూర్యుడు వృషభరాశియం దుండు నెల సౌరమానము *The solar month in which the sun is in the Taurus*, "శాకాబ్దే గిరివేదరుద్రగణితే యాతే రవౌ గోపతిం వారే దేవగురౌ" రిశభశుద్ధచతుర్దశియు గురువారమునాణ్టి స్వస్తి సమస్త లోకాశ్రయ శ్రీవిష్ణువర్ధనమహారాజులైన గొనగచక్రవర్తి కొడుకు వుదయచంద్రదేవచక్రవర్తి సోమగ్రహణనిమిత్తమునం బెట్టిన అఖండ వర్తిలోహదండు దివ్య SII. IV, 1025 (శ 1147)

రు

రు *ru* మాడ రూకలకు హ్రస్వరూపము *An abbreviation for Rūka* ఇనన పెగ్గడ అల్లుండు జక్కన అచంద్రార్కం మఖండవర్తిదీవమునకుం బెట్టిన బిరుదుమాడలు ౧౨౦ వీనిం జేకొని వడువనపండితుల కొడుకు పెర్మాడిపండితులు రు ౨౪ గోకనపండితుల కొడుకు సబ్బనపండితులు రు ౨౪ మారాయరిబావన రు ౨౪ బవ్వనపండితుల కొడుకు మాం కనభట్లు రు ౨౪ కేతరాజు కొడుకు భండారి ఎఱపోతు రు ౨౦ గాం దమపుత్రానుపవిత్రకము నిత్యమూనెండు నెయి పోయంగలవారు SII VI, 183 (శ 1078)

రుద్రుడు *rudruḍu* శివుడు ఏకాదశరుద్రుడు పదునొకండవ సంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for number eleven* శాకాబ్దే శశిశైలరుద్రగణితే SII X, 326 (శ 1171) శాకాబ్దే గగనేభరుద్రగణితే మేషాదిగే శ్కేర్క SII. X, 57 (శ 1180)

రుధిరోద్గారి *rudhirōdgāri* రుధిరోద్గారినామసంవత్సరము *The fifty seventh cyclic year of the Indian Calendar* (1) సంవత్సరంబు రుధిరోద్గారి వైశాఖశుద్ధ బృహస్పతివారము SII X, 643 (శ 945) (2) స్వస్తి శ్రీశకవర్షంబులు ౧౧౦౫ అగునేంటి రుధిరోద్గారి సంవత్సర వైశాఖ శు ౩ గు కూడిన అక్షయ తృతియనాండు SII X, 400 (శ 1185)

రుసుము: *rusumu* (హిం రుసుమ్) రాబడి, పన్ను *Fees, dues* అచ్యుతదేవమహారాయులు వ్రాయించ్చి యిచ్చిన భూదాన ధర్మశాసన క్రమము యట్లన్నను కూచిపూడి అనే గ్రామములో ౧౦ పదికుచ్చళ్ల పొలము మద్రిపూడిచెరువుకింద పండ్డుము విత్తుల ఎరిమిడి శిమామూలము గ్రామాదులకు పూరికి అరకుచ్చలపొలము పండిన ఫలాదులుకు పుట్టికి ముం తెడుమేర యూశీమ యెత్తిన రూకల్కు నూటికి మాడలెఖను రుసుము యీలాగున నిర్ణయము చేసి NI CP 23 (శ 1270)

రూ

రూ (ర) *rū(ra)* రెండనుసంఖ్యకు సాంకేతికాక్షరము *A symbolic title for number two* శ్రీశాకేయమరూపగణితే అబ్దే చ శుక్లాహ్వయే మాఘే శితపక్షయే । తత్కాలే శశివర్యణిషు। NI Kandukur, 28 (శ 1251)

రూక *rūka* నాణెవిశేషము గద్యాణము *A silver or gold coin* (1) నరేంద్రేశ్వరమహాదేవరకు సంధ్యదీపమునకుం బెట్టిన బిరుదురూకలు పది SII IV, 992 (శ 1076) (2) ముప్పసానికొడుకు యల్లయ దనకు ధర్మ్మార్థవుగాం గ్రాంజనరేంద్రేశ్వర దేవరకు సంధ్యదీపమునకుం బెట్టిన పద్దిరూకలు SII IV, 990 (శ 1080)

రూకమాడలు. *rūkamāḍalu* వెండిమాడలు *Silver coins-Madas* బమ్మన తమతండ్రి మావిసెట్టికి తల్లి కొననసానికి ధర్మ్మార్థవు కనగడంవ త్తి దీపమునకుం బెట్టిన రూకమాడలు౩ SII X, 5. (శ 1087)

రూపము *rūpamu* ఒకటి యనుపదమునకు సాంకేతికపదము *The number one, arithematical unit (A)* శాకాబ్దేయుగభేందు రూప గణితే। SII X,198 (శ 1104)

రూపాయ: *rūpāya* (హిం రూపాయా) రూపాయి *A rupee (B)* బందరు రామయపట్నంలోను మీమరం ధర్మం నడిచేటందుకు మశాలకు చియజారిలు వచ్చెవున్నకు ఖ ౧ కి రూపాయనిష్కరషచేసినాము గనుక NI C. P 4 (శ 1668)

రూపాలయాబ్దము. *rūpālayābdamu* రూపాలయ అబ్దము కటపయాదిసంఖ్యలెఖ్ఖప్రకారము ర=2, ప=1, ల=8, య=1=1812 *According to katapayādi system of reckoning to number of the year, the date arrived at is 1312* తస్మిన్నుత్తుంగతుంగ జలమహిత మరుత్సేవితే పుణ్యదేశే శాకే రూపాలయేబ్దే నరపతితిలకో దేవరాయః ప్రమోదే॥ NI I C P I (శ 1812)

రూపావతారుడు *rūpāvatāruḍu* శిల్పి. విగ్రహములు చేయువాడు *A maker of images, sculptor* చూడుడు-గుణవృత్తి జయసేనాని చేబ్రోలుశాసనము

రూపు. *rūpu* దానము ధర్మము *Gift* (1) ల కులీస్వరులు స్థానము వడని భుక్తిసానను గడుగాలా న్తరస్థాయి కిచ్చినసాసనము వలయు నని చెంబ్రోల లకులీస్వరభటారలు శాకోటమండి కుమారస్వామిముస్టట కంభము బెట్టిరి ఇరూపు నరియింపక యెు పిదవారు బారనని వచ్చినవారు వేవురుబ్రాహ్మ్మలవేయుగవిలలం జంపినవారు SII VI, 114 (2) స్వస్తి। సంవత్స రమ్మలు రెణ్డవునేణ్టి చేంబ్రోలలు చన్ద్రిసెకర భటరలు దనంజపణ్డదపతిమ రట్టాడికి నిచ్చినరూపు SII VI, 115.

రూపుచేసుకొను *rūpucēsukonu* చెల్లించుటకు నిశ్చయము చేసుకొను శ్రీకృష్ణదేవరాయలు తథాతిథిమన్వాదిపుణ్యకాలమందు ధారాపూర్వకంగాను సమర్పించిన పొతపినాంటిసీమలోని శాల్లపాక గ్రామం ౧ ఈ గ్రామమందుఁగల బొఖధాన్యాలు సవర్ణమున్ను దేవుని శ్రీభండారానకు

రూపుసేసుకొని దేవునికి దిన ౧ కి ఆరగించే అమృతపడిసై వేద్యం ఆచంద్రార్కస్థాయిగాను నడపంగలవారు SII IV, 282 (శ 1436)

రె

రెండాడు *remdādu* ద్రోహము దలచు, శత్రుత్వము వహించు *To become treacherous or hostile* రూడిగళిజ్జనదను రెండాడిన భూపతుల శిరములసిముఖమునం రెండాడుచుం గయ్యము లిరుమడి పడెన్నంగం బొడిచె జయమహీవల్లభుం డై SII V, 628 (శ 1146)

రెండు. *remdu* ఇద్దఱు ఇరువురు, ఇచ్చట రెండు శబ్దము మహన్వర్థక బహువచనరూపమున వాడబడినది ద్విశబ్దవాచకము వల్లభేశ్వర మహాదేవర పూజారి సూర్య్యాచరణ పండితులకు రెండుదేవరలకు బెరని ఖ ౩ రెండుదేవరలకు బెరని ఖ ౧ SII X, 188 (శ 1095)

రెండుజేనకోల *remdujēnakōla* రెండుజేనల పొడవుగలకొలతబద్ద *A measuring rod of two spans* భూమి రువురికి రెండుజేనల కోలం గొలచిపెట్టిన పుట్లు రెం తూములు పదిన్ని దిని నాచంద్రార్కము నడపిచ్చ్పగలవారు నకరపువాడనాయకులు SII V, 1052 (శ 1055)

రెండుసంధ్యలు *remdusamdhyalu* రెండుసంధ్యాకాలములు *Morning and evening* సురుచిర పద్మినీపురము సోమున కబ్జభవేంద్రుదుద్ర వత్సరముల నుత్తరాయణము సంక్రమణంబున రెండుసంధ్యలం జిరముగ బెట్టె దీప మొగి SII V, 182 (శ 1114)

రెంణంకాలు. *remnamkālu* రెంటిపై పావు *Two and onefourth* మాకుఅన్నిరాజ్యాల మంగలవార్కి ఆయాస్తానాల చెల్లి జీతానను ౧కి ద౨న్ను పెండ్లిరెంణంకాలు మేంకానను నొకపాలున్ను ఇధర్ముపు పనులకును ఆచంద్రార్కస్తాయిగాను ఇస్తిమి SII. IV 773.

రెన్డు. *rendu* (క ఎరడు త ఇరణ్డు) రెండు అను సంఖ్యావాచకము *Two* ఇచ్చిన రెన్డువటి మిరియమ్బు బోశజకు ఱంగరి పెడశిన రెన్డువట్టి ఈరెన్డుట్టియు లక్ష్మీపురపు శిలాశాసనము శారతి విభవ సం॥ జ్యేష్ఠ మాసము

రెన్డువట్టి *renduvaṭṭi* రెండుపుట్లు *Two puttis* స్వస్తిశ్రీ మంగి దొగరజుల ముద్దు విట్టజుల ప్రవతమరాజ్యంబున కడవండ్లుల ఇచ్చిన రెన్డువటి ఱంగలి పెడశిన రెన్డువట్టి ఈరెన్డుట్టి అచువరు కళలేని ళా విభవ జ్యేష్ఠము

రెడి: *redi* రెడ్డి పదమునకు ప్రాచీనరూపము *The earlier form of the word reddi* (1) శ్రీమతుముత్తసానింగారి కాటమరెడిని సై ఱడిని వారిచెల్లెలు పెంనసాని SII IV, 933 (శ 1168) (2) ఊడపరెడి కొడుకులు ప్రోలిరెడ్డి SII IV, 766 (శ 1190)

రెడ్డి *reddi* చతుర్థజాతిలో నొక తెగవారి బిరుదు *A title and suffix to the persons of one sect of the fourth caste.* (1) కేతిరెడ్డి ముత్తిరెడ్డి SII IV, 762 (శ 1058) (2) అనీ ద్వరపరెడ్డి రితి విఖ్యాతో వినయాకర॥ SII IV, 1043 (శ 1174) (3) కొమ్మిరెడ్డికి తమతల్లి సురసానికి తమఅన్న ప్రోలిరెడ్డికి SII IV, 733 (శ 1162)

రెడ్డినాయడు. *reddināyadu* చతుర్థకులజు లగు పురుషులనామాంతమున నుండెడి బిరుదు *A title at the end of the names of persons belonging to the fourth caste* అదివెలమవంశోద్భవులైన వెంకటరెడ్డినాయడు SII VII, 558 (శ 1778)

రే

రే *rē* రేగడునకు హ్రస్వరూపము *Abbreviated form for rēgadu*, చింతలచేని మొగవాతరే। వెరసి వెలిపొలము రేగడు ఇరువుట్టి ఖ ౨ SII X, 526 (శ 1241)

రేగడిపోడు. *rēgadipōdu* రేగడు+పోడు (చూడు పోడు) నల్లమట్టి నేల యైన పోడు అడవి కొట్టి సాగుచేయు రేగటిభూమి *The black cotton soil fit for cultivation after removing the jungle* రుద్రదేవంగారు శ్రీగోపీనాథునికి నీరునేల కాతీక వైశాఖాలకును జెల్ల బెట్టింది మఱుతురునకు రేగడిపోడును సర్వమాన్యముగాను ధార పోస్తిమి తె శా- సం 1-32)

రేగడు: *rēgadu* రేగటినేల నల్లమట్టినేల *Clayey soil* ఎఱ్ఱయప్రగడవారి నాయంకఅమందు నాగిరడ్డి బొల్లయరడ్డివారి యధికారాన మేళచెఱ్వు మూలస్థానము శ్రీస్వయంభూదేవరకు రంగభోగానకు రాచపొలము ఊరి చతుస్సీమాన రేగడూ, వెల్గడూ, మస్కాను చాలువారినంత వట్నకూను పుట్టికి చిన్నము లెక్కాను ధారవోస్తిమి తె శా శా 50 (శ 1288)

రేచఱ్లగోత్రము *rēcerlagōtramu* పద్మనాయకకులగోత్రము *The lineage of one of the families of Padmanayaka a branch of fourth caste* దేవరకొండ రేచెఱ్లగోత్రులైన సూరారాయని తమ్ముండు చింగమనాయని కొడుకు పినమాదానాయండు SII V, 1242 (శ 1367).

రేయుట్టిసంధ్య *rēyuttisamdhya* సాయంకాలసంధ్య లేక పూజాసమయము *The evening adoration to the deity* కరిమానిక్కఱు వారికి జేవటిసంధ్యకుం చేటి ప్రాలకుంచ్చలు ౪ వీరిక మధ్యాహ్నసంధ్య అముదునకుం ప్రాలకుంచ్చలు ౪ వీరికి రేయుట్టిసంధ్య అముదునకుం ప్రాలకుంచ్చలు ౪ SII V, 66

రొ

రొఖధాన్యాలు. *rokhadhānyālu* రొక్కరూపముగను, ధాన్యరూపముగను వచ్చు ఆదాయము. *The income derived in cash and grain* పొతపినాంటిలోని శాల్లపాకగ్రామము ౧ ఈ గ్రామమందుంగల రొఖధాన్యాలు సర్వమున్ను దేవుని శ్రీభండారానకు రూపు సేసుకొని దేవునికి దిన ౧ కి ఆరగించే అమృతపడి సై వేద్యం। SII IV, 282 (శ.1436)

రొఖము *rokhamu* సొమ్ము *Money* వుదయగిరిరాజ్యంలోని సంగాము స్తళమందును తాము వేయించిన తోంపును మావల్ల ఫలవరుపుటకు రొఖం సంగమేశ్వరు దీపారాధనము సాగె యట్లుగాను ధారవోసి నమపించ్రాస్తిమి NI Nellore, 104 (శ 1478)

రొఖ్కా *rokhkā* (వ రుక్కా హిం రుక్కా) ఉత్తరము చూ నఫర్ నఫర్ SII IV, 711. (శ 1515)

రో

రోజు *rōju* (హిం రోజ్) దినము *A day* వికృతినామసంవత్సర మార్గశిర శుద్ధ 8 శుక్రవారం రోజుం యీదిప్పిపొల్నా యిక్కడనేలదిప్ప గుడి దాపున హనుమంతుని సమీపాన వుండ్డే మావంశావళిశాసనపు బండమీద చెక్కించినపేర్లు NI Kandukur, 48 (శ 1573)

రౌ

రౌతు. *rautu* అశ్వసాహిణి *The commander of cavalry* కాకతి గణపతిదేవరాజుల తంత్రపాల ప్రోలరౌతు SII X 263 (శ 1140)

రౌద్రి *raudri* రౌద్రినామసంవత్సరము *The fifty fourth cyclic year of the Indian Calendar* శాకాబ్దేషు మితేష్వథ వసు భూచంద్ర సంఖ్యయా రౌద్రబ్దే ఫాల్గునే మాసి శుద్ధాష్టమ్యాం బృహస్పతే వారే SII. X, 373 (శ 1182)

రౌప్యపాత్ర *raupyapātra* వెండిగిన్నె *A silver vessel* మహోవ హోరాయ చ రౌప్యపాత్రం పానీయపాత్రం రజతార్ఘ్యపాత్రం॥ SII, V, 1170

ఱ

ఱంకు. *r̤amku* దూషణము పరివాదము *Slander, scandal* (కొలవిశాసనము) ధమ్మువుల ముక్కుదఱిగనను వఱిచినను చురియం బెరికినను ముఱ్ఱలినను ఱంకాడినను APGAS 9-2. (920 *A D*)

ఱా

ఱాకంబాలు *r̤ākambālu* రాతిస్తంభములు *Stone pillars* చిమ్మిశ్వరదేవరనగరి ఱాకంబ్బాలు సేసిన కాసె నాగోజునకు సాఱకొండి పొలాన సేను ఖ ౧ SII X, 451 (శ 1202)

ఱాకట్నము *r̤ākaṭnamu* రాతితో గట్లు కట్టిచేయుట *Stone rivet. ment* కొండమన సోమయాజులు చేసిన ధర్మాలు కందుకూరను ఉత్తరాసను చెఱువు వెనుకను ఱాకట్నము మంచినీళ్లమయ్యి ఆకందుకూరి కోవూరి నడుమను కట్టించ్చిన చెఱువున్ను ఱాకట్నమును NI Kandukur, (16) (శ 1352).

ఱాగుడి *r̤agudi* రాతిచే నిర్మింపబడిన దేవాలయము *Temple constructed with stone* శ్రీ మన్మహామండలేశ్వర కాకతీయ కుమార రుద్రదేవ మహారాజులు ప్రిథివిరాజ్యము సేయంగాను శ్రీ పుష్పగిరిమఠ సాంతానికు శైవ శ్రీమతు సోమశివాచార్యులు కడలుపురి నాగేశ్వర శ్రీమహాదేవరకు ఱాగుడి కట్టించ్చినారు SII VI, 81 (శ 1214)

ఱానగరు *r̤ānagaru* ఱాగుడి *Temple constructed with stone.* ద్వాపరయుగమునాడు గొంత్తిదేవి ప్రతిష్ఠగాన మాధవయ్య నగరు సున్నము వేయించ్చెను లక్ష్మీదేవమ్మను ప్రతిష్ఠ చేయించ్చి ఱానగరు కట్టించెను SII VI, 675

ఱాప్రాకారువు. *r̤āprākāruvu* ఱాతితో కట్టబడిన ప్రాకారము *A surrounding wall constructed with stone* తూర్పున సీమ ఱాప్రాకారువు మేర SII X, 211 (శ 112)

ఱామంటపము *r̤āmamṭapamu* రాతితో నిర్మింపబడిన మంటపము *Pavilion constructed with stone* బ్రమ్మిరెడ్డి ఱామంట్టపానకు ముప్పయి మాడ్లు ఇచ్చిరి SII X, 476 (శ 1215).

ఱాయి *r̤āyi* రాయి *Stone* దీనికి పడుమటికట్టమీంది ఱాయును దీనికి పడుమటి కట్ట నమసిన చోటి చవిటిమెట్టయును ఉత్తరవరున మల్ల ప్రోలును పొన్నవాడయుం గూడనచోటి ఱాయును —వీరచోడుని పిఠాపురపు శాసనము EI V, 10 (శ 1024)

ఱు

ఱు. *r̤u* 'డు'' నకు పూర్వరూపము ప్రథమావిభక్తి మహన్వర్థక ఏకవచన ప్రత్యయము *Particle nominative masculime singular, ancient form for "du"* (ఎరి) కర్ ముత్తురాజు ధనఞ్జయుఱు EI, XXVII, 42 A (600-700 *A D*)

ఱె

ఱెల్లిగడ్డ. *r̤elligadda* ఱెల్లు=ఒకజాతిదర్భ, నీటివారలలోను చెమ్మనేలల్లోను పెరిగే గడ్డిమొక్క *Saccharum spontaneum* (వ్య వ. కో) చూ కఱ్ఱు *See kar̤r̤u*

ఱే

ఱేడు: *r̤ēdu* ప్రభువు *King* (1) సంకిలాద్దను ఱేనిబింక ముడిచె భారతి-విభవ-చైత్రము (2) శ్రీభీమేశ్వరమహాదేవరకు కోనరాజుపఱేని కొడుక్క సత్తిరాజు SII IV, 1080 (శ. 1057)

ఱేపటిపూంటపాలు. *ṟēpaṭipūmṭapālu* ప్రాతఃకాలమునకు దేవుని విని యోగమునకు కావలసిన పాలు *The milk refined for the early morning for the use of worship etc , of the deity* తిరుమల దాసు మహాపాత్రుండు సమర్పించిన అవులను ఱేపటిపూంటపాలు మర్త్యే రంగ్గం చీందం బడం బిదుకువారు SII IV, 659 (శ 1407)

ఱేపటిసంధ్య. *ṟēpaṭisamdhya* ప్రాతఃకాలసంధ్య లేక పూజాసమయము *Morning adoration to the deity* కరిమానిక్కలు వారికి ఱేపటిసంధ్యకుం చేటి ప్రాలకుంచ్చలు ౪ SII V, 66

ఱేపటిసంధ్యాక్షీరస్నపనము. *ṟēpaṭisamdhyākṣīrasnapanamu* ప్రాతఃకాలమున చేయు క్షీరాభిషేకము *The bathing with milk in the early morning* శ్రీ భీమేశ్వరమహాదేరకు ఱేపటి సంధ్యాక్షీర స్నపనము పాలకుంచ్చములు ౨ మల్లిరాజు యిస్సినా మొదవులు ౧౫ SII IV, 1176-A (శ 1059)

ఱేపు. *ṟēpu* ప్రాతఃకాలము *Morning* విశ్వేశ్వరదేవరాజులు తమకు తమదేవులు మనుమరుద్రయంగారికి పుణ్యంగా నిత్యము ఱేపటి తిరుమంజె నము కుండండు తెచ్చి పెట్టు అప్పనంభళ SII VI, 840 (శ 1299)

ఱేల *ṟēla* రేల అరగ్వధవృక్షము వీరచోడుని పిఠాపురశాసనము— గ్రామసీమలు — ఈ శాసనమున వెంపమ్రానును దీనిక ఈశాసనమున వేముతోడి చింతమ్రానును దీనిక తూర్పున ఱేలతోడి చంద్రుమ్రానును EI V, 10 (శ 1024)

ఱేవుపర్వతభోగసుంకము. *ṟēvuparvatabhōgosumkamu* పర్వతపు దిగువభాగమున (అడివరమున) కొండ యెక్కుటకు పూర్వము యాత్రికులపై విధించు సుంకమని తోచెడిని *It is presumed that the a fee levied on the pilgrims at a particular place at the foot of the hill, before they ascend the hill* శ్రీనరసింహనాథుని నగరియందు అచండప్రచండగరుడదేవర మొదలైన తిరుచుట్టిమాలిదేవుళ్లకు మణ్టపాలభోగానకై ఇంతవ్వట్టుకై కళింగభండారాన పెద్దసుంఖానకుం జెల్లివచ్చి సింహాద్రి అటివారాన ఱేవుపర్వతభోగసుంఖ్యం నెలకు సను కొణి టంక్కాలు ఇరువైయేను ట ౨౫ లెఖను యేండాదికిన్ని సమకాణి టంకాలు ట ౩౦౦ మున్నూఱు ఇభోగానకు అచంద్రాక్కస్థాయిగాను ఇచ్చెను SII VI, 844. (శ 1394)

ఱేవులు: *ṟuvulu* గ్రామనామాంత్యపదము *Suffix to the village names* బొత్తపినాంటి లోని అఱతుఱేవుల మహాస్థానమునం బరకురామేశ్వరదేవర SII X, 448 (శ 1201)

ఱేవుసుంకము *ṟēvusumkamu* ఱేవు దాటించుటకు విధింపబడు సుంకము, ఱేవు దగ్గిఱకు తీసుకొనివచ్చు ఎగుమతి దిగుమతి సరకులపై విధింపబడెడు సుంకము *Dues levied for crossing the river, on articles brought for sale or purchase at the landing place* శ్రీమను మహామండలేశ్వర కకేత గణపతిదేవమహారాజులకు ధర్మవుగాను దోచిరాజు గణపయ చెఱకూరి చెన్నకేశవదేవరకు ఓంగేరుఱేవు సుంకమును బొజ్జపూండిలోని సుంకమును అచంద్రతారకముగా నిచ్చితిమి SII VI, 652.

ఱో

ఱో *ṟō* అలగాబీడు-గయాళు దున్నకుండ విడుచునట్టి భూమి *Land allowed to lie waste or uncultivated* భోగమువరిచేలు పాలికి దున్ని పంటాను మూట పపదేను పుట్లువడ్లు కారువరి సగం ఖాలికిన్ని కాంపు తెల్లకాలము ఱెట్టంగలంవారు దేవరచేలు ఱో వెట్టంగలవారుకారు NI Atmakur, 25 (శ 1207)

ల

ల. *la* మూడనుసంఖ్యకు సాంకేతికాక్షరము *A symbolic letter for number three* శాకే రూపాలయాబ్దే నరపతితిలకో దేవరాయప్రమోదే। జ్యేష్ఠారాకాఖ్య పర్వణ్యుశనాసిదివసే। NI C P 1 (శ 1312)

లంగర. *lamgara* (హిం లంగర్). అన్నసత్రము లంగరుఖానా *A poor house* మసనరపలి కుతువనమల్క ఒడయులుంగారు కొండపలి మొదలైన దుర్గాలు సాధించి దీనాంధకృపణవంగులు మొదలైన తిరిపెలకు లంగర సాగించి SII X, 743 (శ 1452)

లంఘనము. *lamghanamu* తిరస్కారము కీడు *Affront, Harm,* ఇధర్మవునకు ఎవరేని లంఘనము తలంచినవారు గంగాతీరమందు తన పెద్దకొడుకు కపాలము వట్టుకొని SII X, 332. (శ 1172)

లంచము: *lamcamu* లంచము అపహారము *A bribe* దేవస్వంబు లఞ్చంబుగొన్నవాన్ఱు వారనాశి నచ్చినపాపంబు గొణ్నవాన్ఱు SII X, 611 (600-700 *A D*)

లంజియ. *lamjiya* (సం లంజికా, ప్రా లంజిఆ, క లంజె) వెలయాలు *A concubine* (1) రాజేంద్రచోడకులతిలక బ్రహ్మమారాయకు డైన దద్దపనాయకుని లంజియ మదుగుడిసాని వాసమ పెట్టిన అఖణ్డవర్తిదివియ SII V, 1083 (శ 1080) (2) శ్రీమధుకేశ్వరదేవరకు పోతయసేనాపతి లంజియ కుపమనాయకుఱాలు SII V, 1090. (శ 1045)

లంజ్యపెండ్లము. *lanjyapemdlamu* భోగస్త్రీ *A concubine* శ్రీమన్మహామండలేశ్వర కోట దొడ్డభీమరాజు లంజ్యపెండ్లము ప్రోలాసాన్కిదమ

తండ్రి అమడాఽసోమినాయకునికిం దల్లి వొల్లాసానికి ధర్మార్థముగాను SII VI, 249

లంబాడీ· *lambādī* బంజారి *A certain class of gypsies, also called brinjaries, who trade in bullocks salt, grain etc* పాకల బింగినపల్లె తుమ్మలపెంట సరకారుసర్వేపల్లి యిశికపల్లి గోగులపల్లి అల్లాగుసరకారు కంభం వగైరా కరవాక బందలలో వచ్చె లంబాడీలు యెకులవారు పట్టునా సదరపా ప్రాశినప్రకారం మీమరానకు ధర్మం నడిపించంగలవారము NI CP 4 (శ 1668)

లకులీస్వరులు *lakulīsvarulu* లకులీశ్వర శైవమతసంప్రదాయులు *The persons who profess doctrine of saiva faith* రాజ్యమున మనుచువచ్చిన లకులీస్వరులు స్థానము వదసి భుక్తిశాసనము గడుగాలాత్తరస్థాయి కిచ్చిన సాననము వలయు నని లకులీస్వరభటారలు తాకోట నుండి కుమారస్వామి ముస్దట కంభము పెట్టిరి SII VI, 114.

లక్క *lakka* (సం లక్ష క లక్క) నూరువేలు *One lac* ఒకొక్కగుణము కల్గుదు । రొక్కటగా కొక్కలక్క లే పెవ్వరికిఁ లెక్కింప నొక్కలక్కకు । మిక్కిలి గుణపక్షపాతి గుణమతి గుణముల్॥ (జినవల్లభుని గంగాధరశాసనము) క్రీ శ 900-1000_భారతి మార్చి, 1967

లక్షణి· *laksani* మంచిగుణములు గలస్త్రీ *A woman of excellent character* ఇల నమరాద్రినాథునకు నల్లమహీపతికి కీర్తిఁకిం బోలుపుగ వెన్నమాంబికకుం బుట్టిన లక్షణి గామిదేవి SII VI, 647 (శ 1070)

లక్ష్మీనారాయణవ్రతం *lakshmīnārāyanavratamu* పాల్గుణమాన పూర్ణిమమొదలుకొని ప్రతిమాసపౌర్ణమినాడు లక్ష్మీనారాయణులనుగూర్చి చేయువ్రతము *A vrata performed every full day in a month commencing from the full moon day of phalguna in respect of goddess Lakshmi and God Narayana*
శ్రీకోనవంశ నిజశేఖర బుద్ధయాఖ్యపుత్రీ పవిత్రచరితా భరితాగుణాప్తై శృంగారసారకరణిః కరణీయదక్షా కుప్పాంబికాజని చ తస్యసతీకలత్రం॥ లక్ష్మీనారాయణాఖ్యం జలశయనమథాకూర్మశయ్యాభిధానం సా సానంతారుంధతీయం వ్రత మసితసితద్వాదశీషు వ్రతం చ।
H A S· 13-50 (శ 1193)

లగ్గ (లు) *lagga(lu)* కోటలోనికి నిచ్చెనలపై నెక్కి ప్రవేశించుట ముట్టడి దుర్గలంఘనము *Escalade* శ్రీవీరప్రతాప శ్రీకృష్ణదేవమహారాయులు పూర్వదిగ్విజయయాత్రకు విచ్చేసి కొండవీటిదుర్గం లగ్గలం బుచ్చుకొని SII V, 248 (శ 1487)

లగ్గన *laggana* (క లగ్గె) ముట్టడి లగ్గన చొచ్చి యనఁగా ముట్టడి వేసి లగ్గె=ముట్టడి *An assault a storm* శ్రీమన్మహామండలేశ్వర కృష్ణరాయులయ్యవారు కళ్యాణకలుచిరిగిలో జాకువేసినపుడు పెద్దవీర చిన్నయకొమారుడు పెద్దబోయతోకూడ లగ్గన చొచ్చి JAHRS IV, 199-202.

లగ్నము *lagnamu* శుభముహూర్తము *An auspicious moment or time* ఇదేవప్రతిష్టలకు లగ్నము సెప్పిన సూరియభట్లు భ ౩ SII. X, 151 (శ 1088)

లవణాకరాధికారి. *lavanākarādhikāri* ఉప్పువంటపైనను, సుంకముల పైనను అధికారి *Superintendent of salt, an excise officer* శాలింగ్గావనినగరే శ్రీమన్మరుకేశ్వరరాయ శవ్వార్యాయ। అశ్యాండిపుత్రో గంగన నామా లవణాకరాధికారీ ధీమాన్। ఖండిగ్రామనివాసీ శ్రీవిక్రమగంగ్గ ధారుణీపతిమంత్రి గంగనారాయణో వేలిదీపం ప్రాదా దఖండితం॥ SII V, 1035.(శ 1055)

లె

లెంక *lemka* భటుడు, సేవకుడు వార్తాహరుడు *A soldier, servant, messenger*, (1) శ్రీమదుకేశ్వరదేవరకు కన్నది ఎఱియమ నాయకుని కొడుకు వీరచోడదేవరలెంక్క సూరయ పెట్టిన అఖండవృత్తి దీవమొక్కణి మాడ లేమ SII V, 1093 (శ 1042) (2) శ్రీకొప్పేశ్వర శ్రీమన్మహాదేవరకు నిత్యపుష్పాలకై అనవేమాయరెడ్డిగారి లెంక గుండాయమల్లు గొంగాండారికొప్పుచేతను క్రయము గొని పెట్టిన తోంట వట్టు SII V, 115 (శ 1299)

లెక్క *lekka* సంఖ్యారూపము *In figures* శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగచోడ గొంకనరేశ్వర శ్రీపాదారాధకుండును నైన కొమ్మినాయకుండు శ్రీమదమలేశ్వర మహాదేవరకు నఖండవర్తిఁదీపంబున కిచ్చిన గొఱియలు యేంభయేను లెక్కను గొఱియలు ౫౫ SII. VI, 239 (శ 1077)

లెఖసంప్రతి *lekhasamprati* కోవిలలెక్కలువ్రాయుట *Preparation of the accounts of the temple* శ్రీరగునాయకులకు పూర్వానకు నడిచివచ్చేగ్రామాలు చిల్లరసరకులవల్లను వచ్చే ఆదాయమున్ను నిత్యమున్ను కోవిలకు నిత్య నైవేద్యాదులు దీపారాధన జటిగించెడి ఉపహాజాలును యీప్రియోాలు మాటలాడుతాను దేవునిగుడిలో లెఖసంప్రతినకు ధారవోసి యిస్తిమి NI Udayagiri 22 (శ 1424)

లెయ్యలు *leyyalu* లాజలు *Fried grain* జీహరినాయకుండు తనకు నభివృద్ధిగాను శ్రీనరసింహనాథునికి కుమారపున్నమనాంటి రాత్రియందు ఆరగింపును నైవేద్యములు అప్పాలు నారికేళఫుంగాయలు లెయ్యలు లోనైనవస్తువులకు వీరుశ్రీభండారమున పెట్టినగండమాలలు రెంట్టికి పంచేట ఈఉత్పన్నము చెల్లంగల్దు। ప్రత్యబ్దం సమకల్పయత్ నారికేరఫ లోల్లాసి లాజా పూపాదికం హవిః। SII VI, 706 (శ 1220)

లెస్సైచేయు *lesaiceyu* లెస్సయిచేయు, చక్కగాచేయు *To perform well* ఇఅయిదు గుడ్లకుంను తపోధములు ఎఱకజియ్య। ఎల్లఆగన్నజియ్య। వెరసి ముగురున్ను మూడువాడ్లాను ఓగిరాలు దీపాలు నడపి పూజలు లెస్సై చేయువారు H A S 19 58. (శ 1202)

లే

లేటు. *lēṭu* (ఇం లేట్) చనిపోయిన *Late* శ్రీశ్రీశ్రీకూర్మనాథ స్వామివారి చరణసన్నిధికి జయపురంలేటు జమీదారుగారయ్యును శ్రీవిక్ర

మదేవమహారాజులుంగారి ద్వితీయ్యపుత్రుల మయిన శ్రీకృష్ణచంద్రదేవ మహారాజులుంగారు అనే మేము హాజరుల మై శేవిస్తిమి SII V, 1192 (శ 1788)

లొ

లొట్టి: *loṭṭi* కల్లుకుండ *Toddy pot* ఆచెర్వుకుంచాలు పుప్పలఁవెశాన యిచి చెర్వుమీంద వేయించక యెవరు ఆశించినాను గంగకత్తఁను గోవు బ్రాంహ్మణి చంపిన పాపానం బోదురు తనమానము చాండాలునికి యిచ్చి గాడిదను యెక్కి లొట్టి మెడగటుకొని యమపురికి యెంగును NI Kavali, 49. (శ 1558)

లో

లోకపాలగోత్రము. *lōkapālagōtramu* ఒకానొక బ్రాహ్మణేతరకుల గోత్రము రావెలవారు కమ్మవారు *The lineage of a non brahmin Ravelakamma family* శ్రీ వీరప్రతాప శ్రీవీరవేంకటపతి రాయులవారు వజ్రసింహాసనాసీనుం డై పృద్విసాంమ్రాజ్యం చేస్తుండగాను లోకపాలగోత్రోద్భవులున్ను శ్రీవేంగళప్పం పౌవుత్రు లైన రావులవెంకటప్ప పుత్రులు రావులవెంగళప్ప వీరన్న కనుపూటి విశ్వేశ్వర స్వామికిన్ని యిచ్చిన ధర్మశాసనం NI Gudur, 112 (శ 1538),

లోకము· *lōkamu* మూఁడను సంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for number three* శాకాబ్దే వేదలోకేశ మితే శ్రీముఖ వత్సరే। SII X, 259 (శ 1184)

లోని. *lōni* లోను, లోపల లోనునకు పూర్వరూపము *The inflection of 'lōnu' Inner, inside* కోరుమిల్లిపొలమును మావుణ్డేటి పొలము నడిమి అవుటుగడ్డల లోని పల్లమసీమా। ఐశాన్యతః కోరుమిల్లిపొలగరుసును మావుణ్డేటి పొలగరుసును నడిమి అవుటుగడ్డలలోని పల్లమున నుణ్డి దక్షిణ మించిపోయిన కోరుమిల్లిపొలమున మొల్లిమొన ఆ సా వ ప 24-1 సప్తమ విజయాదిత్యుని రెండు నూతనతామ్రశాసనములు

లోపైన *lōpaina* మొదలుగాగల *Etcetera* కలుంగమండలా మైన కులవంత్తనియ నకరానవీటి మదుకేశ్వరదేవర స్థానావతి యైన రామీశ్వర అండారియూ వరాహవంత్తనియ సింహపురమున ఆదిత్యనాయకులోపైన నాయకులును శ్రీకూర్మ్మఁమున నారకనాయకలోపైన నాయకులును ఇప్పిలి గంగ్గమనాయకు లోపైననాయకులును SII V, 1290 (శ 1152)

లోవ: *lōva* లోయ *A valley* మాతాలూకు కలఁపూడి హన్మంతు లోవశేరిలో సదావత్తిఁపొలం J A.H R S X, Part II, P 13-14

లోహఅద్దము. *lōhaaddamu* బంగారము లేక వెండి చట్రముగల అద్దము *A looking glass with a gold or silver frame* శ్రీకులోత్తుంగ చోడ గొంక్కరాజుల పెట్టిన కనకవలయ ౧ ణ్టి గద్య ౧౦౦ లోహ అద్దము. SII. IV, 1140-42 (శ 1064)

లోహకారుడు. *lōhakāruḍu* *See Butchireddipalem plates of Simhavishnu II* చూ ఆపణము *See āpanamu*

లోహదండు: *lōhadamdu* లోహముతో చేయబడిన దండము లేక కామ *A staff or handle made of metal* శ్రీమన్మహామండలేశ్వర వెలనాణ్టి శ్రీకులోత్తుంగచోడగొంక్కరాజు శ్రీభీమేశ్వరమహాదేవరకుం బెట్టి అఖణ్డవత్తిఁ లోహదణ్డు ది ౨౦ ణ్టికి SII IV, 1140

లోహదివి· *lōhadivi* లోహదివియకంభము లోహముతోఁ జేయబడిన దీపస్తంభము *A lamp stand made of any metal* అఖండవత్తి లోహదివి SII IV, 1009 (శ 1014)

లోహధూపారదివియ. *lōhadhūpāradiviya* ధూపము వేయుటకు లోహముతోఁజేయఁబడిన పాత్రవిశేషము లోహధూపారతిదివియ. *A metalled plate or stand to provide incense to the deity* శ్రీభీమేశ్వరదేవరకు బెట్టిన యఖణ్డవత్తిఁ లోహపుధూపారదివియ SII IV, 1011 (శ 995)

లోహపప్పరదివియ *lōhapapparadiviya* లోహదండుదివియ *A lamp-stand made of metal* చోడమణ్డలమున ఊయకొణ్డచోడవల నాంట్టి మరుత్తువకుడి మరుత్తుకుడయామాశిఖామణి యైన మాలవరాయుణ్డు శ్రీభీమేశ్వరమహాదేవరకుం బెట్టిన అఖండవత్తిఁ లోహపప్పరదివియ ౧ ణ్టికి SII IV, 1187

లోహపుకంబ్భము *lōhapukambbhamu* లోహముతో చేయబడిన స్తంభము *A metal lamp-stand* ఇ దీపానకు పెట్టిన లోహపుకంబ్భము ఎత్తువిస్యలు ౭, SII V, 137 (శ 1220)

లోహవరదండములు *lōhavaradamdamulu* వెండితో గాని బంగారముతోగాని చేయబడిన దండకడియము *A bracelet made of gold or silver* కనకవలయములును ఘనలోహవరదండములు నఖండదీపములుం బెట్టి SII X, 123 (శ 1071)

లోహాసనము *lōhāsanamu* బంగారుసింహాసనము *A golden throne*

సీ॥ లోహాసనం బెక్కి రాహను నొడిచిన
వల్లభు కొల్చిన నెల్లనెలుంగ
భారతి, విభవ సం॥ చైత్రమాసము పుట 619

లోహితగోత్రము *lōhitagōtramu* ఒకానొక ఋషిగోత్రము *The lineage of sage of that name* కోవణ్డానుభట్టః మనత్తికినియాన్ సహస్రః ఇత్యేకాదశ లోహితగోత్రజాః EI V, 10 (శ 1024)

లోహితగోత్రుడు· *lōhitagōtrudu* ఒకానొక ఋషిగోత్రమునకు చెందినవాడు *The lineage of a sage* (1) లోహితగోత్రుండు దామనాయ్యఁతనూజుండు పోచనాయ్యఁపుత్రుండు దామనామాత్యుడు SII. X, 337 (శ 1178) (2) లోహితగోత్రః పోతయఘటశాసీ అర్ధాంశభాగ యజుర్వేదీ।. EI XXXIII, 43 (శ. 1265)

లౌ

లౌహితులు *lauhitulu* లోహితగోత్రులు ఒకానొక బ్రాహ్మణగోత్రము బహువచనము గౌరవసూచకము లోహితఋషిగోత్రులు *The lineage of sage Lohita Honorofic plural* కోట గణపతిదేవమహారాజులు తమకుం ధర్మార్థంబుగా నిచ్చిన వ్రిత్తులు లౌహితులైన సర్వదేవ పెద్ది ౧ ౧ SII. X, 281 (శ 1156)

వ

వ *va* వడ్డవారము (శనివారము) నకు సాంకేతికాక్షరము *Abbreviated letter for Vaddavāra Saturday* నేంటి సాధారణ సంవత్సర పుష్య బ ౧౦ వ॥ NI Darsi, 33 (శ 1292)

వంక *vamka* వైపు, దిక్కు *Side* పొంత్తలులోయాను కాఖేనిలో యాడొంకవత్తిఁతెవుఁ రెండువంకలాను ఎనుమదలతెర్వు రెండువంకలూ సవాతిముగాను ఖ ౧౬ SII X, 501. (శ 1284)

వంక్యపొలము. *vamkyapolamu* (త వఙ్కియం) రెల్లుమడి *A field of containing reeds or bamboo* శ్రీకూర్మనాథదేవరకు నిత్య ముత్తుముప్రాల నైవేద్యము పూటకు తోనేంగ్గి చెఱువు లోపల వంక్య పొలమునం శెట్టిన పుట్టెండు పరియలము SII V, 1284 (శ 1157)

వంగపువ్రిత్తులు *vamgapuvrittulu* స్థానవృత్తి *The temple endowment* గరికకుంటలోని పెద్దతోంటను దేవకిదేవరల వంగపువ్రిత్తులు తె శ కా శా, 40

వంచన *vamcana* మోసము *Deceipt* అఖండవ త్తిదివియ ౧ కి మా ౫ శ్రీభుజవర్ధనకా నడవంగలవారు వీని వంచ్చన సేసిరేని గంగకత్తం గవి లల వధించినవారు SII X, 666 (శ 1046)

వంజనంబు *vamjanambu* వంచనము *Fraud, cheating* స్వస్తి శ్రీ జూవిపోటికి ఇరుగణ్డకు అల్లవట్టునేల ఇచ్చిరి తీనికి వక్రింబు వచ్చినవారికి పారనాసికి వేవురు పాఅను కవిలళను చంపిన తీనికి వక్రంబు వచ్చిన వారి తీనికి వంజనంబు SII X, 217

వంటచెఱకులు. *vam acherakulu* వంటకట్టియలు *Firewood for cooking* దేవుర ఆలమువున 7½ వంటచెఱకులకు న ½ సంకువానికి న 1½ తోంటవానికి న ½ కసపువానికి న ½ గిడవవారికి న ½ సంకువానికి వరిచేను గు ½ NI Atmakur, 25 (శ 1207)

వంత్తువాసులు *vamttuvāsulu* తమతమ వంతుల ప్రకారము వృత్తిమంతులుగాని వర్తకసంస్థలుగాని ప్రభుత్వమునకు చెల్లించు ద్రవ్యవిభాగము *A share, a part, a portion (of an estate) of a contribution, of a mercantile concern etc (W)* హజరతి మహమ్మజాధరాసాహే బులవారి శల్యున వ్రాయించ్చిన శబ్దశాసనం। పుల్విందుల పేటపాతైవర్తకులు చారక ఉండిరి గనక యిందునిమిత్తం బస్వవట్నం రెబ్బశిగ చెన్నప్ప మలకప్ప మొదలైన వ్రళ వరస్థళం దేశం వారికి ప్రజలకు ఇచ్చిన కౌలు క్రితం దివాణానకు కోమట్లు గానులవారు వంత్తుల ప్రకారం వెచ్చం యిస్తావుండ్దురు గనుక అదినిమిత్తం గ్రామానకు కోమట్లు గానుల వారు చారక వుండ్దగాను వంత్తువాసులు పెట్టికదాయములు మన్నించ్చి నారం SII X, 770 (శ 1612).

వందురు *vamduru* చిన్న వంటకాలువ *A supply channel* తూపుఁకు నాగసానికుంట ఆగ్నేయానక ధలగ్గుల బోడు వందురు। దక్షిణానకు కంచాదులగుంట దక్షిణపు కొంము యరవందురు। NI CP 13 (శ 1468)

వంశకారుడు. *vamśakārudu* వాంశికుడు పిల్లంగ్రోవి యూదువాడు *A piper* నాదిండ్లమూలస్థానదేవరకు భోగార్థముగాం బోడెరాజు నొంచినపాట నిచ్చిన ఖ ౧౩౦ వీనిలో వంశకారు ౨కు ఖ౬ SII IV, 663

వంస్సధ్వని *vamassadhvani* పిల్లంగ్రోవి యూదువాడు *A piper* ఈదేవర కిచ్చిన నొంచ్చినిపాటిపొలము ఖ ౧౪౦ వీనిలో వంస్సధ్వని మల్లె ఖ ౫ వీనిఒత్తువాని ఖ ४ SII IV, 677 (శ 1055)

వక్రంబు *vakrambu* వక్రము, అడ్డు, మోసము *Obstruction, fraud* (1) దీనికివక్రమ్ము వచ్చినవాన్డు పఞ్చమహాపాతకు అగు EI XXVII-42 c (600-700 *A D*) (2) చోడమహారాజు వేడ్డికొని యీ భటరలకు నిచ్చిన దియ్యార్రి వడుమట రాజమానంబున వ్రితుడ్లు నేలయు నొక్కగానుగు నిచ్చినదీనికి వక్రంబు వచ్చినవారు SII. X, 593 (3) శ్రీమత్భికిరజు విల్పినధత్తి అపిమనగొరవల కిచ్చినచల నూటయిరువది మఱుతుడ్లు దీనికివక్రంబువచ్చువాణ్డు SII X,594 (5) ఇన్నేలకు వక్రంబు వచినవారు భారనసి న్దచ్చినవారు SII 597 X,

వగ *vaga* తీర్పు, పరిష్కారము *Settlement, decision* అప్పావదిఱులు అద్దంకిసీమలోని వేళవలి సర్వమాన్య అగ్రహారాన అప్పావధుల నాగదేవసోమయాజుల వగన. ఈశ్వరాయ దొడయదొడ్ల నరసయంగారి వల్లను క్రయం పుచుకొన్న వ్రితులు ౬౫ ను అనంతయవగను అనంతయ చిన్నంకాక రామయ తాండవతిఁ అబ్బయంగారి వల్ల క్రయం పుచుకొన్న వ్రితులు ౩౽ న్ని పుథయముంను సాగివచె వ్రితులు ౭౪ గుంన్ను SII IV, 698 (శ 1486)

వగచు vagacu, తలపెట్టు (వగచిన, వగసిన = తలపోసిన) To think of హిర్దమ్ముల్వురకూ సహితము వగచినవారు లింగభేదము సేసినవారు SII V, 50

వగైరా vagairā (హిం వగైరాహ్) మొదలైన గురించిన Etcetera, and so forth యీచెర్వుల అల్గుల్కున్నూ తూములకున్నూ వర్షాకాలంలో అంజీలు కట్టకోవ డర్యాతనున్ను పోశేలాగూను అంజీలతో పాటు అంజీపని చేశేలాగూను నిండుచెర్వు లప్పుడు అపాయం వచ్చే స్థలాల్కుం కనిపెట్టి పనిముఖం చేయిస్తున్నూ గ్రామస్తులు ముఠాం పెట్టి మాది గలు వగైరాలతో కూడా చెర్వులు కాపా డేలాగున్ను NI Kandukur, 46 (శ 1578)

వజారతు vajāratu (ప విజారత్ హిం విజారత్) ప్రధానమంత్రి కార్యాలయము The office of the Primeminister కమతే తాండి కొండ్ర తాః శ్యరతు పనికోబతు వ పోన్న వజారతు వశహంమ్మత్తు దస్తగహ సైదు అబ్దుల్లాంగారి మొకాసా వుండ్డంగాను మః పరిమి తనఖా మహతాజు కిల్లె మజుకూరు వారు గరకసా శిజారుచేస్తు ఉండ్డంగాను SII X, 759 (శ 1585)

వజీరు vajīru (ప వజీర్ హిం వజీర్) మంత్రి Minister హజరతు అలం గార వజీరలు SII X, 764 (శ 1599)

వజ్రమాణిక్యాలకడియాలజోడు vajramāṇikyālakaḍiyālajōḍu వజ్రమాణిక్యములతో కొదుగఁబడిన వలయాకారముగా నుండు హస్త భూషావిశేషము గాని, లేక పాదభూషావిశేషము అవిరెండు Two bracelets or anklets studded with diamonds and rubies శ్రీవీరప్రతాప కృష్ణదేవమహారాయలు ఎంహాద్రినాథున్ని దర్శించి దేవునికి సమర్పించిన వజ్రమాణిక్యాల కడియాలజోడు ౧ SII. VI, 694 (శ 1438)

వజ్రమాణిక్యాలశిఖరము vajramāṇikyālaśikharamu వజ్రమాణిక్యాల కిరీటము Crown made up of diamonds and rubies శ్రీవీరకృష్ణదేవమహారాయలు తిరుమల మీందికి విచ్చేశి తిరువెంగళనాథ దేవున్ని దర్శించి సమప్పించిన వజ్రమాణిక్యాలశిఖరం SII IV, 282 (శ 1436)

వజ్రసింహాసనము vajrasiṁhāsanamu వజ్రఖచితసింహాసనము Diamond throne శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర తిమ్మయదేవమహారాయలు అయ్యవారు వజ్రసింహాసనారూఢులై యేలుచుండి మాంకు అమరానకుం జెల్లె అరినేలము స్తితిలోని రావ అనే గ్రామానకు ప్రతినామ గ్రామము రఘునాయంకుల సేవసేసుకొని వుండేది NI Udayagiri 19 (శ 1587)

వజ్రీడు vajrīḍu (బ వజ్రీలు). వజీరుడు యోధుడు Minister, warrior

గంరావథంబ్బున గంభీర మైనట్టి । చావక్కు గట్టించె సాన్వతముగ
గీ॥ అనుచు వజ్రీలు మన్నీలు అభినుతింప . SII X, 780

వట్టము vaṭṭamu పరివర గ్రామకూటము Subsidiary villages, grouped villages వట్టగ్రామేయకాః కువర్ న్వితరే పరిహారన్తు పరిహారయన్తు చ EI XXIV, 43 (పల్లవ రెండవసింహవర్మశాసనము)

వడగర vaḍagara గట్టు తీరము దరి Bank రాజేంద్రచోడమణ్డలమైన గోదావరి వడగర నకట మనవినాటి చాలుక్య భీమేస్వరదేవరకు SII V, 42

వడలిడు · vaḍaliḍu చీలిపోవు విచ్చిపోవు To be cracked, to split మగతల స్వయంభు మల్లినాథదేవర గుడియిటిక వడలిడితేని స్వస్తి శ్రీమన్మహారాయ గజసాహిణి గుండ్డయ్య సాహిణి పరివారము । పల్లి నాంటి విక్కరినాయంకులూను ఆబంటును ఆమల్లినాథదేవర నిరాల్యానకు ఇట్టిక సెట్టి కళాశనివ్వార్ణముగాను జీర్ణోద్ధారము సేసి HAS 19–37 (శ 1280)

వడలిపల్లెం vaḍalipallem వడ లుంచిన పళ్లెము A plate containing cakes made of pulses చూడుడు అకాళప్రసాదంపళ్యాలు See akā aprasādampaḷyālu

వడలిపళ్లెము vaḍalipaḷlemu గారెలపళ్లెము వడలతళిగె A plate of cakes made of black gram and fried in oil శ్రీకృష్ణదేవ రాయల శ్రీకాకుళశాసనము— శ్రీవల్లభునికి సమప్పించి యీ అయిదు గ్రామాల ఆయం వల్లాను శేశిన నిత్యనైవేద్యకట్టడ వడలిపళ్ళెం ౧ SII IV, 981 (శ 1440)

వడుగు vaḍugu సేవకుడు బ్రహ్మచారి Servant bachelor శ్రీరామేశ్వరమహాదేవరకుం బెట్టిన అఖండదీపములు మూండును వేల్వారి వడుగులును సానిమున్నూర్వ్వరును గొల్లమంత్రయిును నడపింప్పంగ్గల వారము SII X, 208 (శ 1122)

వడ్డచి vaḍaci వడ్రంగి Carpenter క్ట్రోచినవాన్ను వెన్నవడ్డచి కు బ్రమ్మవడ్డచి (1) SII X, 604 (2) ఆ సా ప ప సం 24 6

వడ్డరావళము vaḍdarāvaḷamu ఒకవిధమైన పన్ను A kind of tax శ్రీ మన్మహామండలేశ్వర కులోత్తుంగ్గచోడ గొంకరాజుల ముదిసెలి యుంసెనపెగ్గడ పల్లినాంటిలోనుం డమకు నడచెడు వడ్డరావళము పాలును

శ్రీ మన్మహామండలేశ్వర కామరాజుల మల్లిదేవరాజుల ఎఱయనపెగ్గడ బుయ్యెన పెగ్గడ గూడి రాజులకు ధమ్మవుగాం గొడనుగూడ అశేషమహాజనాలకు నిచ్చిన శిలాశాసనం కెట్టన్న యాయగ్రహారంబున దేవభోగములకు నఖండదీపమునకు నైవేద్యములకు సన్యాసులకు విద్యార్థులకు సర్వకాలంబులు నడవునట్లుగా నాయూరి వలయు చుట్టులోనం బుట్టు శెరునుంకం వడ్డరావళము తీరదాలు సుంకము లెల్ల సన్వకారపరిహారముగా నడచునట్టుగా నిచ్చితిమి SII X, 199 (శ 1069)

వడ్డవారము. vaḍdavāramu శనివారము. Saturday (1) శ్రీశక వర్షంబులు ౧౦౬౧ యగు నేంటి పౌష్యబహాల సప్తమి వడ్డవారము SII IV, 666 (శ 1061) (2) శకవర్షంబులు ౧౧౫౦ గు నేంటి మాఘ శుద్ధ ౧౦ వడ్డవారము SII IV, 747 (శ 1150) (3) శకవర్షం

బులు ౧౧౯౩ నేంటి ప్రజాపతి సంవత్సర భద్రపద బహు ౧౫ వడ్డవారాన SII IV, 766 (శ. 1193)

వడ్డివి *vaddavi* వడ్డంగి, వడ్లంగి ఈ శాసనములో వడ్లంగివారిపై విధింప బడిన పన్ను సూచితము *Carpenter A tax levied on carpenters is indicated in the inscription* ఇతి కరనిశ్చయ మకరో దాచం ద్రార్కస్థం వరాంతకో నృపతిః । వడ్డలి పేరు ౧ ట్టికి చి ౮ SII IV, 1384

వడ్డిధనము *vaddidhanamu* వడ్డిసొమ్ము, *Interest* పినకూనుబాబా బత్తునిన్కి మెల్లగుంట కూనిసెట్టి యిచ్చిన శాసనముం కుమార తెలుంగురా యనికి ౧౨౦౦ వెయిన్నియినూఱు టంకాలకు నిన్నుం బూంట వెట్టి దనము వెట్టలేం సూరవరపు పెక్కంద్రముద్దఅం జేశిన నిర్ణయం మొదలిధనా నకు వత్రిమిచ్చి వడ్డిధనానకై నేం జేసిన సుగ్రుతాలు॥ ఆకిరివల్లిని నే వేయిం చ్చిన చెఱువున్ను ఆచెఱువువెనక తాళున్ను ఆమామిళున్ను ఆరావులున్ను యెకోట్టి గణాలున్ను బ్రావ స్థలకుం జేయించిన వడుగులు పెణ్డిండ్లున్ను అతిధి అభ్యాగతికిం బెట్టిన సుగ్రుతాలున్న యింత్తవటు నీకు యిస్తిని SII IV, 784 (శ 1200)

వడ్లపట్టు *vadlapattu* వ్రీహివాపాక్షేత్రము *A land measure sown with grain* 'విరసకటమంతనినాంటి చిందడ మైన రాజేంద్ర చోడ చతుర్వేది మంగలమున మహాజనమేనూట యిద్దఅచే నీయూరి చింత వల్లి పొలమున విప్రంగా మున సముదాయక్షేత్రమున నిరువదిజేనకోల నిరువదిపుట్లు వడ్లుపట్టు విడిచికొని వినాయకుముందటి తోంటకు శాలకుంగా బుట్టెండు వడ్లగట్టును విలిచి యిచ్చి' SII IV, 1281

వడ్లు *vadlu* ధాన్యము *paddy* (ఈ ప్రాచీనశాసనములో ప్రథమా విభక్తి బహువచనప్రత్యయముగా 'ళు' ప్రయోగింపబడినది *The affix 'lu' is used as a plural of nominative case mislead of 'lu' The former is the oldest form* సంస్కృతశాసనము— తెలుగువద ములు — స్వామి చన్ద్రశమ్మణః పుత్రాయ కన్నశమ్మణే చేడూలి గ్రామే గంగమహాదేవీ విజ్ఞాపనాయ రాజమానేన వఙ్చాశన్నివర్తన పరి మాణం క్షేత్రం ఖణ్డగ వడ్ళసహితం దత్తం । తద్గ్రామే చ వత్సగో త్రస్య మహీసరస్వామినః పౌత్రాయ శాతమ్మస్వామినః పుత్రాయ పాదమ్మ స్వామినే రాజమానేన వఙ్చాశన్నివర్తన మానం క్షేత్రదత్తం। తద్గ్రామం కన్నశమ్మణే చ వఙ్చాశన్నివర్తన పరిమాణం దత్తం సలగె సహితం EI X, 22 (శ 596)

వణమ్ *vanam* (త వణమ్) నివేశనము ఇలువట్టు *Abode, residence (TL)* చోళమహాదేవుళ్ చిఱుమ్బూరు ఏలన్ యూరవళుపాళ్ల పాకాటుళున వణమ్ పరియారము మరుతున్తుపా ప్రసాద చేసిరి ఆ-వ వా పు 10

వణితము *vanitamu* రాజ్యవిభాగము *An administrative division* ఉదయగిరియగిరి రాజ్యం నెల్లూరి వణితంలోను రావూరిసీమలోను పెనుబంతిప్రతినామ మనేటి కృష్ణరాయసముద్ర మనే అసర్వమాన్య అగ్రహారమందు NI Rapur, 49. (శ 1559)

వణ్డువైష్ణవులు. *vanduvaisnavulu* వంట చేసెడి వైష్ణవులు *Vaishnava cooks* వణ్డువైష్ణవు లార్వురకు పేరచిన్నాలు ౧౪ గా వెరం ఆర్వురకు మాడలు ౩ SII V, 66

వత్సగోత్రము . *vatsagōtramu* ఒక ఋషి గోత్రము బ్రాహ్మణవంశ గోత్రము *The lineage of a brahmin family claiming descent from sage Vatsa* శ్రీవత్సాన్వయ గోత్రవార్ధిః విలసత్ సంపూర్ణ చంద్రః స్వయం జన్మోపాత్త తపఃప్రభావగుణతః దామోదరాచార్యః తోయం వై నిత్యపవిత్రచారుచరితం సూరాంబికాజీ జనత్॥ SII IV, 1366

వత్సగోత్రుడు *vatsagōtrudu* వత్సగోత్రమునకు చెందినవాడు *A person who belongs to Vatsagōtra* కేశవభట్టః పద్మనాభభట్టః గంగాధరభట్టః ఇత్యేకో త్తరషష్టిర్వత్సగోత్రజాః EI V, 10 (శ 1024)

వనభోజనము *vanabhōjanamu* ఇది యొక ఉత్సవవిశేషము ఉత్సవ మూర్తిని యొక వనమున కూరేగింపుతో తీసుకొనిపోయి అ తోటలో చేయు విందుపూర్వకమైన సేవ *A festival in which the utsava-murti (the processional deity) of a temple is treated to pic-nic (TL)* శ్రీ వీరప్రతాప శ్రీ వీరరామదేవమహారాయులుంగారు పెనుంగొండ నగరమందు రత్నసింహాసనారూడుండై । పృథివీసామ్రా జ్యం చేయుచుండంగాను । కాశ్యపగోత్రం ఆపస్తంభసూత్రం యజుశ్శాఖా ధ్యాయు లైన భోగరాజుగారి పౌత్రు లైన చిన్నతిమ్మంరాజుగారు । శ్రీ ఘటికాచలమందు వేంచేశివుండే । రఘునాయకులకున్ను । నంబెరుమాళ కున్ను । వెంకటేశ్వరులకున్ను వరదరాజులకున్ను సమర్పించిన భూదానధర్మశిలాశాసనక్రమ మెట్లంనను యీ రెండుగ్రామాల ఫల ప్రత్యయాలలో కార్తీకమాసం ఉత్తరాషాడానక్షత్రం తకాను ఘటికా చలంలో వేంచేశేటందుకు వనభోజానకు గ ౧౫ SII V, 874 (శ 1542)

వనము. *vanamu* ఉద్యానము సప్తసంతానములలో నొకటి *Garden One of the seven kinds of great deeds or meritorious acts* తనపెంచిన సన్తానముం దనసన్తానంబుం గ్రితియుం దనవల్లిలును వనమును జెఱువును గుడియునుం జనవినుతము లైన సప్తసన్తానంబులు HAS 13–56 (శ 1092)

వనిమ్రాను *vanimrānu* (క బన్ని త వన్ని) జమ్మిచెట్టు శమీ వృక్షము *Name of a tree* దీనికి నాగ్నేయమునం ద్రొంచిమ్రాని తోడి గొంకమ్రానును దీనిక తూర్పున వనిమ్రానును దీనిక తూర్పున ఇలిందమ్రాని తోడి పుట్టయు సీమము EI V, 10 (శ 1024) క్షేత్రసీమానః । దీనిక ఉత్తరమున దక్కలపూండి పెద్దెరువునకు ఉత్తర మున వనిమ్రాని తోడి చింతమ్రానును EI V,10 (శ 1024)

వన్నిబ్బఱు *vannibbaru* (క, వత్తు+ఇర్బరు) వన్నిబ్బఱు పంద్రెండు గురు శాసనములో పంద్రెండుగురు బ్రాహ్మణుల నామము లుదాహరింప

బడినవి *Twelve persons, names of twlve brahmanas are mentioned tn the inscription* చతుర్వేదవిధాభ్యాం జ్యేష్ఠకొణ్డ భీమస్వామిభ్యాం జనస్వామినే పణ్డరంగస్వామినే దివాకరస్వామినే భోజస్వామినే రేవస్వామినే జన్నస్వామినే ఆదిత్యస్వామినే విష్ణుస్వామినే వామస్వామినే గోవస్వామినే చ వన్నిబ్బఅు వ సహిత్య మారుటూరన్నామ గ్రామమహాగ్రహార నతావట భాగన్యాయేనదత్తవా రెండవపులకేశి మారుటూరుశాసనము APGAS 6 (616 *A D*)

వన్నె *vanne* బంగారు రత్నాదుల కాంతి *Torch of precious metals* శ్రీ మల్లేశ్వరమహాదేవరకు (బెజవాడ) నాగనబోయుండు నేయించిన కిరీటము ౧ దీనియెత్తు నగ ౨౮ వన్నె ౧౫ SII, IV,765 (శ 1186)

వరహా. *varahā* బంగారు నాణెము మూడున్నరరూపాయిలు విలువగలది *A gold coin (termed pagoda) equal to three and half rupees* శ్రీవీరప్రతాప కృష్ణదేవమహారాయులు సింహాద్రినాథున్ని దర్శించి తమదేవుడు తిరుమలదేవంమంగారి చాతన సమర్పించిన పదకం ౧ వరహాలు ౧౫౦౦ SII VI, 694 (శ 1438)

సకలసేనాపతి *sakalasēnāpati* సమస్తసైన్యాధ్యక్షుడు *The commander-in-chief* (1) స్వస్తి శ్రీమతు రుద్ర (దేవమహా) రాజుల సకలసేనాధిపతి మహాగజసాహిణి దాడిసోమయసాహిణి SII X, 468 (శ 1218) (2) స్వస్తి శ్రీమన్మహామండలేశ్వర కాకతియకుమారరుద్ద్రిదేవమహారాజులకు పుణ్యముగాను రాయలసఖలసేనాధిపతి సోమయాదులరుద్ద్రిదేవనింగారు SII X, 469 (శ 1218) (3) శ్రీమన్మహామండలేశ్వర సకలసేనాధిప రేచెర్లకులోత్తము లైన కొంకాలనాగినాయుని కొడుకు శ్రీమతుముంమడినాయుండు SII X, 471 (శ 1218)

సకలాయసహితము *sakalāyasahitamu* సమస్తాయసహితము *The whole income received by taxes and fees etc* గండపెండారగంగయసాహిణి గణపతిదేవ మహారాజునకుం తమకు నభ్యుదయపరంపర గావలయు నని శ్రీత్రిపురాంతక శ్రీమహాదేవరకుం దమ సంధ్య అంగరంగభోగాలకు మొట్టవాదిలోని పులచెఱ్ఱు సకలాయసహితము గాను ఆచంద్రార్కస్థాయిగా ధారాపూర్వకము శేశి యిచ్చె। SII X, 346 (శ 1177)

సకలోపద్రవములు *sakalōpadravamulu* సకలబాధలు, సమస్తమైన ఆపదలు, ప్రతిగ్రహీతలకు దానకర్త ఇచ్చెడు అభయము *The protection granted to the donees by the donor to protect the grant from all impediments or obstacles or troubles A privilege* నిఖిలగ్రామాన్ పరివృత సకలోపద్రవం ప్రతిపాదయతిస్మ SII X, 465 (శ 1212)

సక్కు *sakku* సక్తువు పేలపిండి *The flour of barley, barley meal* దంగ్గుంభ్రాలకుంచ్చ అంది పప్పుకుంచ్చా కె నేతి కు ం నంజుడ్లు ళ మిరియముల అరసోల ం సక్కు పల ఠ . SII IV, 1015 (శ 1006)

సఖము: *sakhamu* సగము *Half* శ్రీవరదరాజస్వామివారి సన్నిధాన మందు తుల్లిళ్ల పెమ్మరాజు కట్టించ్చి ముఖమంటపము యీయనకు మిరాశీకోచెర్ల దేవపాండ్యగిరి సఖమున్ను బండిపెలిగండ్లలో సఖం NI Darsi, 41 (శ 1059)

సతి *sati* దుర్గ (దేవత) గ్రామదేవత *The village goddess* స్వస్తిశ్రీ సతికి దత్తునాలునువుట్టు పన్నంబు ఆ(డ్ల) బ (వ) ట్టు 40 Para of ER 1933-34 NI Darsi, 7 (700-A D)

సత్రమఠపతి. *satramaṭhapati* సత్రపర్యవేక్షకుడు సత్రాధికారి *The superintendent of the choultry* సత్రమఠపతికినిబంధం ను ఈమఠపరిచయ్యకు నిబంధం ను SII VI 904 (శ 1213)

సదరు *sadaru* (హిం సదర్) పైన చెప్పబడిన *Aforesaid above mentioned* యీప్రకారం వీండ్ల పుత్రపౌత్రపారంపర్యా ఆచంద్రార్క స్థాయిగా అనుభవించేలాగ్ను మేమున్ను యిప్పుడు వుండ్దే సదరు ప్రభువులున్నూ వారివ్యాపారస్తులున్నూ సహా యిస్తిమి NI K. [illegible] 48 (శ 1578)

సదావర్తి. *sadāvarti* సదావృత్తి బైరాగులకు బాటసారులకు నిత్యము సత్రములో వండుకొనుటకు ఇచ్చు భోజనసామాగ్రి *Rice etc daily bestowed on mendicants or travellers at a choultry for preparing the food by themselves* శ్రీరఘునాథజగదేవుమహారాజులుంగారు సదావర్తిహరిదాసుబావాజిగార్కి వ్రాయించి దయచేసిన పట్టా మాతాలూకు కలపూడి హన్నంతులోవశేరిలో సదావర్తిపొలం సంతోషోలా గడ్డపన్ను యీ చొప్పున యేర్పాటు చేసి ఇవ్వడ మైనది గనుక విరివి ఫలపరుకుని అతిథు అభ్యాగతులకు సదావర్తి శిదా యిస్తు త్రికాలయందు మమ్ములను కళ్యాణం చేస్తు సుఖాగా శ్రీరఘునాథ జీవనం చేస్తు వుండేది గ్రామాల్కు యెటి కొట్నం మాపుచేసినాము J D H R S IX, Part II P13-14 (1762 A D)

సన *sana* (ప సన్ హిం సన్) స్న సంవత్సరము *Year* సైనుతి స్వామియా చ ం మాహే సవ్వాలు సన అలవు ౦౦౦౦ SII X, 751 (శ 1514)

సన్తతిభోగము *santatibhōgamu* వంశపరంపరగా నడుపువర్తనము *Endowment granted for conducting by successive generation* అన్నగూరి అగస్తీశ్వర భటారనికి ఇచ్చినభూమి సన్తతి భోగము నడపేవారు NI Podili, 38 (శ 890)

సన్ధివిగ్రహి *sandhivigrahi* ప్రభువాజ్ఞచొప్పున రాజశాసనములవ్రాయువాడు శాంతియుద్ధముల తీర్మానించువాడు (1) *An officer who drafts the grants of the king as dictated by the king* (2) *Person charged with peace and war* (1) శ్రీమన్మహామండలిక భీమనసన్ధివిగ్రహిసోమనపెగ్గడ SII IV, 749 (శ 1068) (2) సన్ధివిగ్రహిపోతనపెగ్గడవ్రాలు SII. IV, 1098 (3) శ్రీమన్మహామండలిక భీమెనాయకుని సన్ధివిగ్రహి సోమనపెగ్గడ SII VI, 133 (శ. 1069) (4) శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగచోడగొంగరాజుల శ్రీమత్సంధివిగ్రహి కొమ్మనపెగ్గడ SII VI, 181 (శ 1082)

సన్నగాళవాడు *sannaglāvādu* సన్నగాళమును వాయించువాఁడు సన్నగాళె=వాద్యవిశేషము *A musical instrument* (B) *A person who plays a musical instrument* శ్రీగోపినాథదేవర రంగభోగాలవారి జీతరావులు సన్నగాళవానికి న ౪ SII X, 422 (శ 1191)

సన్నదు. *sannadu* (హిం స్నద్) ఆజ్ఞాపత్రిక *An order or written grant* వీండ్లకు వుండే పశ్వులు సన్నజీవాలుంన్నూ పుల్లరి లేకుండానున్నయిదెగ్కా వీండ్లతోపాటు చెర్వుఁలఅంజీవని చేశే యీనాల్గుగ్రామాదులలోవుండ్డె వొడ్డెలు పుల్లరిమాత్రం లేకుండానున్నూ వీండ్లే నీరుకట్టు పనిన్నిచూచేలాగ్నునున్నూ కట్టకింది వాకపట్టు ౧౪ వి త్తనాల పట్టున్నుజ్నలా ఖ ౦ । ౩ వి త్తనాలపట్టు నీరుపట్టు మాన్యంగానున్నూ నిష్కర్షచేసి యిచ్చేలాగ్నునున్నూ మహారాజేశ్రీకట్టడ ప్రకారం మేరామాన్యములు పుల్లరింన్ని సర్వం యింనాము గా స్నదు దుంబాలాలుకూడ పనిలేకుండా యిచ్చేలాగున నిర్ణయించి NI Kandukur, 48 (శ 1572)

సన్నపుముత్యాలకుచ్చు *sannapumutyālakuccu A small tassel made of pearls* చూడుడు "పరజు" *See "paraju"*

సన్నిధిసంప్రదాయము. *sannidhisampradāyamu* సన్నిధి=సమీపము *Presence* సంప్రదాయము=మతానుసారముగా జేయుపూజావిధానము *A religious doctrine inculcating to worship of a particular deity* (A) ఆయాదేవతాసమక్షమున మతానుసారముగా జేయు పూజావిధానము *A religious doctrine inculcating the worship of a particular deity in its presence* శ్రీనరసంహ్యానాథుని సన్నిధిసంప్రదాయము కొలువులు ౧ ౨ కి చామరలు ౨ నంభ్యలు కు ౨ పరిచరం కు ౩ గరకటి వులుమంద కు ౨ SII VI, 823. (శ 1310)

సపంగుకానికమన్నన *sapamgukānikamannana* సంగుకానిక సహితముగా మన్నన, *Exemption from the payment of both pangu and Kanika* స్వస్తి శ్రీమన్మహాప్రధాని రాయస్థాపనాచార్యుఁ శ్రీమతు గణపద్దేవమహారాజులు నండూరి కన్దరీశ్వరదేవరకూ దళమీశ్వరదేవరకూ నిచ్చినక్షేత్రం ఖ ౨ సపంగుకానికమన్నన SII X, 450. (శ 1202)

సపరి. *sapari* సర్వహక్కులతో స్వాధీనము *With possession of all rights* వెలుగోటి చ్నితింమ్మానాయనింగారు పొదితెత్తలం దేవబ్రాంహణులకు అగ్రహారాలకు దేవబ్రాహ్మణభట వృత్తిమాన్యాలకు విద్యాంసులకు సపరిగాను ఇచ్చిన ధర్మశాసనం NI Podili, 34. (శ 1505)

సప్తగోదావరి: *saptagōdāvari* ఏడుగోదావరులు (1) తుల్య (2) ఆత్రేయి (3) భరద్వాజ (4) గౌతమి (5) వృద్ధగౌతమి (6) కౌశికి (7) వసిష్ఠ *The seven branches of the river Godavari* (1) *Tulya* (2) *Ātrēyi* (3) *Bhāradvāja* (4) *Goutami* (5) *Vrddhagoutami* (6) *Kauśiki* (7) *Vasiṣṭha*। రాజనరేంద్రుని మండ తామ్రశాసనము — గ్రామ పొలిమేరలు — దక్షిణః సప్తగోదావరియ సీమా।- భారతి-స్వభాను-శ్రావణము

సప్తసంతతులు *saptasamtatulu* సప్తసంతానములు ఏడుసంతానములు అగ్రహారము, కుమారుడు, దేవాలయము, ఉద్యానము, చెఱువు, కృతి, నిధానము *Seven offsprings — Brahmin village, son, temple, garden, tank, writing a book and treasure trace*

వెట్టి గొంట్టూరం జెఱ్వులుం జెక్కు గుడ్లు । నిల్పి సప్తసంతతుల సంఖ్యలుగం జేసె। దత్తెనామాత్యసోముండు ధర్మ్మపరుండు । దారభానుజుండాచంద్రతారకముగ SII IV, 749 (శ 1068)

సప్తసంతానములు. *saptasamtānamulu* ఏడు సంతానములు అగ్రహారము, పుత్రుడు, దేవాలయము, ఉద్యానవనము, చెఱువు, కృతి, నిధానము *Seven offsprings — Brahmin village, son, temple, garden, tank, writing a book and treasure trace*

(1) పూని మహాగ్రహారపుర పుత్త్ర సమున్నతి దేవతాల యో
ద్యాన తటాక సత్కృతి నిధానము లాశశితారకంబు సు
స్థానము లై మహిం బరగ జంగమమల్లయపేర సప్తసం
తానము లొప్ప నిల్పెదు ముదంబున శత్రుభుసాజ్ఞ పెంపునన్
(కు సం)

(2) దానదధీచి సోముం డన దాత యశఃప్రసారుణ్డు పుత్రసం
తాన సమృద్ధుం డై చెఱ్వు ధర్మ్మవివాహము దేవగేహ ము
ద్యానము సత్ప్రబంధము నిధానమునం జనుచున్న సప్తసం
తానములుం బ్రసిద్ధముగ ధారుణిపై నిలిపెం గ్రమంబునన్

SII IV, 1130 (శ 1110)

(2) శ్రీ బ్రంమజియ్య పుత్రులుం గలిగి బ్రతుకువారు వారు సప్తసంతానంబు బొందినవారు NI Kanigiri, 7 (శ 1236)

సప్తసాగరమహాదానము *saptasāgaramahādānamu* షోడశమహాదానములలో నొకటి ఏడు మొదలు వెయ్యిపలముల తూకము గల ఏడు బంగారుకుండలను జేయించి, వాటిలో నొక్కొకదానియందు ఉప్పు, పాలు, నెయ్యి, బెల్లము, పెరుగు, పంచదార, పుణ్యతీర్థము (జలము)ను బోసి, వానిలో బంగారుతో చేయబడిన బ్రహ్మ, విష్ణు, శివ, సూర్య, ఇంద్ర, లక్ష్మి, పార్వతి విగ్రహములను ముంచి, ఆభరణములతో నింపి, ఆ కుండలను సప్తసాగరముల నావాహనించి దాన మిచ్చుటయే సప్తసాగరమహాదానము *Seven vessels should be made from gold weighing from seven palas to thousand palas The seven vessels should be respectively filled with salt, milk, clarified butter, jaggery, curds, sugar, holywater In the several vessels golden images of Brahma, Vishnn, Siva, Sun, Indra, Lakshmi and Parvati should be dipped and all jewels should be thrown in them The donor should invoke the seven oceans (Symbolized by the seven vessels) and then should be donated* శ్రీకృష్ణదేవమహారాయలు కృష్ణవేణ్యానదీతీరమంద్దు అమరేశ్వరదేవుని సన్నిధిని తులాపురుషమహాదానం శేయ నవధరించ్చి తమదేవులు చిన్నాదేవమ్మ చేతను రత్నధేనుమహాదానమున్ను తిరుమలదేవిఅమ్మవారి చేతను సప్తసాగరమహాదానమున్ను సేయించ్చ నవధరించ్చి SII VI, 548 (శ 1437)

సప్తాంగములు *saptāmgamulu* రాజు, మంత్రి, సుహృదుఁడు, కోశము సైన్యము, భూమి, కోట లనెడు ఏడు రాజ్యాంగములు *The constituen*

ments of a state (1) the King (2) the minister (3) the allies (4) treasure (5) army (6) territory (7) fortress ప్రో॥ షాడుణ్య్రప్రతిభానిధి శ్చతురం పాయాయత్త నిత్యక్రియ స్సప్తాంగస్థిరధీ ప్రశక్తినిరత స్త్రైకాల విజ్ఞానవిత్ SII. IV, 1070.

సభవారు *sabhavāru* గ్రామస్థులు *An assembly of villagers* తమ తండ్రి కొమార తిరుమానాయనికి పుణ్యంగాను కులూరిచెరువు తూర్పు వలుగు కట్టించు మని సభవారు నూనంనా ఆనతిచ్చె గనక NI Atmakur, 35 (శ 1584)

సమము *samamu* సంవత్సరము *The year* శావయసందనుండు ఘనుండు బయ్యనసెట్టి సంక్రాంతితిథి నిమిత్యమున నేత్రత్రైలవియత్త శేందు సంఖ్య సక ధారుణిపాలు సమము లమరం బ్రబలుచుండ నఖండదీపంబు నిలిపె SII V, 644 (శ 1072)

సమయకార్యము *samayakāryamu* వర్తకసంఘవిషయములు *The affairs relating to the guild of merchants* నానాదేశపెక్కం డ్రును గూడి సమయకార్యార్థమై శ్రీ త్రిపురాంతకమహాదేవర సన్నిధికి వచ్చి తమతల్లితండ్రులకుం బుణ్యముగాను శ్రీత్రిపురాం తక దేవర అంగరంగభోగాలకూను అఖండదీపాలకూను ఎఱ్ఱమొటవాడ వెలిగండ్ల దొరణా నల్లాను ఊరూరను పంట నొక్కొకక్క శానిక ఇచ్చిరిడ SII. X, 473 (శ 1214)

సమయకార్యము *samayakāryamu* మతము లేక సంఘవిషయ మైన పని *The affair relating to the religious creed or society* నానాదేశపెక్కండ్రు గూడి సమయకార్యానికై త్రిపురాంతకమహాదేవర సన్నిధికి వచ్చి శ్రీత్రిపురాంతక దేవర అంగరంగభోగాలకును అఖండ దీపాలకును ఊరూరను పంట నొక్కొకక్క శానిక త్రిపురాంతకము అంగడి బియ్యము పెసలు నువ్వులు మొదలైన నానాధాన్యాలును అమ్మ వచ్చిన తెహ సరకులకు మాడకు మానెండేశి కొలుచు తెక్కను ఎల్లకాల మూను బెట్టువారు SII X, 473. (శ 1214)

సమయచక్రవర్తి *samayacakravarti.* వర్తకసంప్రదాయపరిపాల కుడు *The head of a mercantile convention* శ్రీమన్మహామండ లేశ్వర కులోత్తుంగ ప్రిథ్వీశ్వరమహారాజుల వశపాలజీవనమున వ్యాపారి బోయరాండి బల్లకొడుకు సావసాండిబల్ల యైన మావంగ్గరివల్లభ సమయ చక్రవర్తి కిచ్చినశాసనము SII X, 211 (శ 112)

సమయదండము *samayadamdamu* సాంఘిక, సాంకేతిక మైనశిక్ష *Punishment according to established rule or custom of a congregation* ఇధర్మార్ధనకుం దప్పినవారు రాచదండానం బడువారు శ్రీసమయదండానం బడువారు H A. S 19-55 (శ 1242)

సమయద్రోహులు *samayadrōhulu* పరస్పరసమ్మతముతో చేసికొన్న ఏర్పాటునకు కీడుచేయుతలపుగలవారు *Persons who contemplate of doing harm to the stipulation or agreement* మగమ మీంద మరింగ్ని రాగభోగాలకునసీ మను శేనరిఅడుగు ఈక్రమాన నుభయనానా దేశిని ఆచంద్రార్కస్థాయిగా నిస్తిమి। దీనికి నెవ్వ రడ్డపడ్డాను సమయద్రో హులు SII IV, 935 (శ 1191)

సమయము *samayamu* మతధర్మము *Religious obligation* భావనారాయణ పెరుమాళ్లగుడ్డలసరియ పొలనను జంగ్గాలు నందికంఖాలు వేస్తేను ఆకంఖాలు విరుగమొత్తి సమయంనివర్తహించ్చిన సమయములకు చెట్నిన ద్రిత్తులు SII V, 26 (శ 1384)

సమయసేనాపతి *samayasēnāpati* వర్తకసంఘాధ్యక్షుడు *The head of a mercantile congregation* కులోత్తుంగచోడ గాంగేయ రామసమయ సేనాపతి యైనకన్నిసెట్టి SII IV, 136. (శ 1071)

సమయసేనాపతి. *samayasēnāpati* మతవిషయక మైనకార్యములను పరీక్షించువాడు అధికారి *Religious chief a superintendent of religious functions* హిమవత్సేతుపరియంత్ర శ్రేష్ఠసెట్టిగణాధీశ కమ్మవైశ్యలలోం గమన్నత్తి కులోత్తుంగ్గచోడ నమున నకరపురుషుం డైన కులోత్తుంగచోడ గాంగేయరాయ సమయసేనాధిపతి యైన కన్నిసెట్టి SII V, 136 (శ 1071)

సమయులు *samayulu* శైవసమయపక్షమువారు మత, సమాజములకు జెందినసభ్యులు *Adherents of a Saiva Samaya, members of a congregation or religion* శ్రీభావనారాయణపెరుమాళ గుడ్డల సరియపొలనను జంగ్గాలు నందికంఖాలు వెస్తేను ఆకంఖాలు విరుగమొత్తి సమయం నివర్తహించ్చిన సమయులకుం జెట్నిద్రిత్తులు SII V, 26 (శ 1884)

సమరభూపాలవాహనము *samarabhūpālavāhanamu* యుద్ధరథా కారముగలవాహనము *A vehicle in the shape of a war chariot* (మట్లకుమారఅనంతరాజుశాసనము —) స్వర్ణాశ్వసింధురసమర భూపాలవాహన వద్మపీఠ రత్నాఢ్యముకుట నైవేద్యభాజనోన్నత శేషిమం టప సోపానమార్గాగ్ర గోపురాది కైంకర్య సంతుష్టవేంకటాచలపతి T T D E S VI, Part I, 25 (శ 1530)

సమరు *samaru* చమురు నెయ్యి *Ghee* (1) శ్రీశంకరమహాదేవ రకు నఖండదీపమునకు నిత్యమానెండునమరూ నివేద్యమునకు నిత్యమూ మెండు వడ్లూ నాచంద్రార్కమ్ముగా నిచ్చితిమి SII. VI, 617 (శ 1067) (2) మొదవులు ౨౫ ఏవిం శేకొని నద్దిబోయిండు తనపుత్రాను పౌత్రికము నెఱదీపానకు నిత్యమానెండుసమరు నడపంగలవాండు SII VI, 633 (శ 1184)

సమస్తప్రజ *samastapraja* అఖిలజనము *The entire community* స్వస్తి శ్రీమన్మహాసామాంతచెఱకు జగద్దాళుమారయ గణపయరడ్డివారి కిం బుణ్యముగాను శాడువాయ శ్రీచెన్నమల్లికార్జున మహాలింగదేవునికి అందులసమస్తప్రజాను కేతూలెంకంగారున్ను ఆచంద్రార్కస్థాయిగాను అంగరంగభోగానకుం దాడువాయసర్వాయ మందున్ను గరుణాన మాడ బడికెండేసిపీసాలలెక్కను ఇచ్చిరి ఇదేవునికెసెలమ్ము సమస్తప్రజాను ఆయూరిసర్వాయమందున్ను యిక్రమానసె యిచ్చిరి . SII X, 849 (శ 1222)

సమస్తప్రతాని *samastapratāni* సర్వప్రధాని సకలామాత్యుడు, *The chief minister* త్రిభావనచక్రవర్తి శ్రీమద్బల్లహదేవర సమస్తప్రతాని అనన్తపాలదణ్డనాయకులు SII IV, 1255

సమస్తసేనాధిపతి *samastasēnādhipati* సకలసెనాధిపతి *A commander of all forces* నాగదేవరాజులకు సమస్తసేనాధిపతియను చికిత్సగోత్రుండున చెన్ననామాత్యపుత్త్రుండును వెన్నమాంబికావరతనూజుండును నైన పోతనామాత్యుండు SII IV, 755 (శ 1164)

సమస్తాయము *samastāyamu* సకలమైనపన్నులు, సుంకములు ఫలసాయములు *All kinds of income in taxes, fees and produce* శ్రీమదనంతవమ్మదేవర ప్రవర్ద్ధమానవిజయరాజ్యసంవ్వత్సరంబులు నరరానవీట ఎఱదపంప్పన తాలండవంద్రెడ్డిలోని తటజానవలయు చుట్టున భూమిసమస్తాయములు కోరుఅంత్తరయ అభినవాయములు కానికిలో పుగానిండులు చోడగంగ్గమాధవదేవర హవిబలిఅచ్చనలకు రాచమఅంది అరుసగొండ్దలరావుత ధారాపూర్వకము సేసి ఇచ్చితిమి SII X 707 (శ 1075)

సమస్య. *samasya* (సం సమస్యా) ఏకీకృతము నిర్వర్తనము పూర్తి *To be thrown together, to be compounded or combined, to be made entire or complete(K) Completing or filling up what is incomplete* తంగెళ్ల చెరువు కిందను నిసెల వ్యవసాయము నడవ బ్రాంహణస్థానమాన్యాలు నగరికమరు సహితముగాను యెవ్వరైనాను పండిన ధాన్యానకు సంతరాశిని ఖ ౧ కి న ౧ తూమింట్టి సమస్య నుద్దిళ్లవెసి ఆధాన్యానను యేంటెంటను చెరువు పైకట్ట బహుబాగా వేయించువారు NI Kandukur, 83 (శ 1448)

సమారాధకులు *samārādhakulu* దేవుని సమారాధన చేయువారు పూజారులు *The temple priests who perform the worship of the deity* శ్రీకొమారహంబీరదేవుమహాపాత్రులు బెజవాడ రాజనారాయణదేవర నగరుకొలిచిన నానాశావకులకున్ను వెనకపాడు అష్టభోగతేజస్వామ్యంగాను జీతవర్తనల యిచ్చిన ధమ్మశాసనం। క్షేత్రం కేసరిపాటిని సమారాధకులకు ఖ ౪ స్తలకరణాలకు ఖ ౧ SII X, 740

సమారాధన. *samārādhana* బ్రాహ్మణ సమారాధనము పూజలు *A feast given to Brahmins as a meritorious act, Worship of the deity* శ్రీమతు కామయబోయ్యుండు మోటుపల్లె మలమండ్డల పెరుమాల్లకు సమారాధనకు అమ్రుతపడి చాత్రములకు తిరుపడియారముకు ఇచ్చిన వరిచెవిమడలు ౨౦౦ NI Ongole, 54

సమాహర్త్రి *samāhartri* సుంకములు పన్నులు వసూలు చేయుటకు నియమింపబడ్డ ఉన్నతాధికారి *Collector general (HOD Vol III)* రెండవ విష్ణువర్ధనుని శాసనము— పల్లిరాష్ట్రే కోటెకి నామ గ్రామం సంప్రదత్తః। గ్రామేయకాన్ రాజపురుష తళవార దణ్డనాయక రాష్ట్రిక సూత భట నట చేటక పరిచారక నియుక్తాధ్యక్షప్రశాస్త్రి సమాహర్త్రి నాయకా శ్చాజ్ఞాపయతి EI XXXI, 12 (700 *A D*)

సముఖము: *samukhamu* సమక్షము *Presence* శ్రీకాకొల్ని నాగిశెట్టిం జుక్కలగడ్డనాగిసేండు వీరు మొదలైన ప్రజలు మాసముఖానుకు వచ్చి విన్నపం చేసిన వివరాలు సర్వమున్ను వింట్టిమి। SII VI, 80

సముతు *samutu* రాజ్యవిభాగము *An administrative division* రాయలవారు మన్నించిన మా జాగీరు శీతారామపురం సముతులో శింగారెడ్డిపల్లె మాచిరెడ్డిపల్లెకు ప్రతినామము అయ్యవారిపల్లె అని నిర్నయించి NI C P 8 (శ 1578)

సముదాయక్షేత్రము *samudāyaksētramu* సమిష్టిగా వ్యవసాయము చేయబడు భూమి ఒకరిచేతనే గాక పలువురు వ్యవసాయదారులు కలసి సహకార వ్యవసాయము చేయు భూమి *Land not allotted to an individual but cultivated in common (W)* మాత్తండమూవేంద వెఁగారు చింతపల్లిపొలమున విప్పల మున సముదాయక్షేత్రమున నిరువది జేనకోల నిరువదివుట్లు వడ్లుపట్టు విలిచియిచ్చి యీభూమి గృషిసేసియరి యచ్చి ఈ కులోత్తుంగచోడ శాల నిత్యపడి యరువణ్డ్రు బ్రాహ్మణలక ఆచంద్రార్కము భోజనము సేయింపంగలవారుగా ధమ్మము నిలిపిరి SII VI, 1281

సముదాయక్షేత్రము *samudāyaksētramu* సాముదాయపు పొలము భూమి *Land held in common* వీరసకటమంతని నాంటి చిందడమైన రాజేంద్రచోడచతుర్వేది మంగలమున మహాజన మేనూటయిద్దఱచే నీయూరి చింతపల్లిపొలమున విప్పలగా మున సముదాయక్షేత్రమున నిరువది జేనకోల నిరువదివుట్లు వడ్లుపట్టు విడిచికొని వినాయకు ముందట దోంటకు శాలకంగా బుట్టెండు వడ్లపట్టును విలిచియిచ్చి SII IV, 1281

సముద్రము *samudramu* పెద్దచెఱువు *A big tank* శ్రీమన్మహామండలేశ్వర బుద్ధరాజుల కులపతి అయిన గుండమదేవులు నాదిండ్లదక్షిణమునం దమకట్టించిన గుండసముద్రము యీ మూలస్థాన శ్రీమహాదేవరకు నివేద్యమునకు ఆచంద్రార్కముగా నిచ్చితిమి॥ SII IV, 684

సమ్మంధము *sammamdhamu* సంబంధము *Proximity* దుగ్గజేలపూండి అశేషమహాజనులును ఇవని దుగ్గమపూండి మొలమపూండి పొలమెర సమ్మంధము గణపతిదేవమహారాజు దివిపటు వెలనాండు చేకొని తన పెగ్గడ మల్లపరాజును రుద్రపరాజును భూమి నిల్పిం బుత్తెంచె। SII X, 261 (శ 1136)

సరకులు *sarakulu* దినుసులు, వస్తువులు *Commodities merchandise* ప్రతాపరుద్రదేవమహారాజులు ప్రిధ్విరాజ్యము సేయంగాను గుండ్డేటి దక్షిణాన కలువది రామనాథదేవరకు కామయబొప్పండూను, దేవయరెడ్డింగారూను, రడ్లూను, కాంపులూను, సెట్లూను పదునెనిమిది జాతులవారూం గూడం జేసిన దమము దేవక్షేత్రము ఎంత్తగలవారు పంగ్గము సిల్లర సుంక్కము లేకుండా నిస్తిమి తమసరకమ్మి ధమము సురమఖండ్డి వరువుడు చీర, సకలధాన్యాలూను ఏ సరకమ్మినాను విసామును పణమున సరకాసూ నిర్నయించి సరకు గొన్నవారు సెట్టెడిది NI Ongole, 58 (శ 1282)

సరదారు *saradāru* (ప సర్దార్) నాయకుడు *Leader, chief, commander (F)* సవరము చిన్నప్పనాయనింగారు విభవసంవత్సర వైశాఖమాసమున పంచిన మాలిఖానుండు మొదలఇన సరదారుల జయించెను SII VII, 563 (శ 1577)

సరపదకం: *sarapadakam* చక్రపతకము *A round medal like ornament in the necklace, a broach* కృష్ణదేవరాయదేవులు

తిరుమలదేవమ్మంగారు తిరువెంగళనాథదేవునికి వజ్రాలు ౧౩౨ మాణిక్యాలు ౮౫ పచ్చలు ౮౭ ముత్యాలు ౬౬ సహితంగాను తూంకాలు ౨౨౫ ను సమర్పించిన సరపదకం ౧ TTDES III, 74 (శ 1486)

సరస్వతీభండారికుడు *sarasvatībhaṁḍārikuḍu* పుస్తకభాండాగారాధికారి *Librarian* శ్రీప్రతాపరుద్ర రాజ్యము సేయుచుండంగా స్వస్తి శ్రీ సర్వస్వతీభండారక శ్రీ ట్యకాలనాయకు లైన రెడ్డింగారి నియోగులు SII X, 519 (శ 1237) (శాసనము పూర్తిగా చెడినది)

సరిఖేలు *sarikhēlu,* (హిం సరిఖైల్) ఇష్టుడు అనుంగు *The King's favarite (B)* శ్రీ చాంద్రమాన ప్లవనామ సంవత్సరంలోను సులుతాను అబ్దుల్లాపాదుశాహాసయిదు ముజాఫరు సరిఖేలు శాహిముశాలికు శేకుహసను లోటకు పార్సిమిసార్ పేరుపెట్టి కంథం నిలిపినాడు NI. Udayagiri, 27 (శ 1662)

సరియ *sariya* సరియక్షేత్రము వరిభూమి *A paduy field* ఈంత వట్టు ఆచంద్రార్కస్థాయిగా చెల్లుటకు పెట్టిన గండమాడలు ౪౦ టికి పడియలాన సరియక్షేత్రము విల్చిపెట్టినాండు SII V, 1204 (శ,1219)

సరియించు *sariyiṁcu* అఖండదీపమునకు నేయి జాగ్రత్తచేయు *To supply, to fill (a lamp) with ghee or oil (B)* (1) భీమీస్వర దేవరకు నిచ్చిన యాఖణ్డవర్తిర దివియ ౧ దీనికి యాచన్ద్రార్క్కము నెయి సరియించువాడు SII IV, 1014. (శ 960) (2) ఇరూవు సరియించక యె సినవారు శారవని ప్రచ్చినవారు SII VI, 114

సరిహద్దు *sarihaddu* (వ సర్హద్) ఎల్ల *Boundary* ఆహజరతి మహమద ఖుల్లికుతుబుపాదశహా వొడయులింగారి పంప్పున అళ్యరాయనింగారు కొప్పులవారి కొలాము వీరగొరాము యరజల్లలు సాధించ్చి ముకుంద్దబహు బళింద్రునిని సరిహద్దువెల్లదరిమి SII X, 755 (శ 1526)

సరుకారు *sarukāru* (వ సర్కార్) ప్రభుత్వము సుభాలోఒకభాగము *Governanent a subdivision of a subha (F)* యినాయతుఖాను(బిపి)ఃఫౌజుదారునరుకారు గురంకొండ్ల హజేఖానుబి(దు) ఃదేశముఖునరకారు గురంకొండగారుంన్ను SII X,772 (శ 6118)

సరువు *saruvu* సరియించు అఖండదీపమునకు నూనె, నెయి జాగ్రత్త చేయు *To supply (to fill) a perpetual lamp with ghee or oil* నెయిసరువంగలవాణ్డు SII IV, 1110 (శ 1161)

సరుస *sarusa* సరస, సమీపము *Near, closely* అవల్లంసరుసనుండి ఆగట్టు విళనకట్టువంపై ఆయిధు (దు) శారలుమేరంత్తి పుత్తరపుముఖమై వచ్చెను EI XIII (శ 1356)

సర్కారు *sarkāru* (వ సర్కార్) ప్రభుత్వము *Government* సర్కారు హైదరాబాదు హజిరతుసుల్తాను అబ్దుల్లాపాదుశాహింగారు మొకరారు చేసి ఇచిన కందుకూరు శిమాలోని చెఱువుక్రింద పండి వచ్చిన వడ్లకు సకలాయం NI Kandukur, 47. (శ 1572)

సర్య *sarya* చర్య సేవ *Rite observance of all rites or customs* శ్రీరారామీశ్వర శ్రీమహాదేవరల సర్య్యలునేయించెడి బోయజీతనకు కోనభీమవల్లభరాజుల అనతిని చింగరాజు నాగనబోయుండు దేవరభణ్డారాన కానికాపెట్టుర్యలు ౧౦। SII V, 156 (శ 1286)

సర్వకరపరిహారువు *sarvakaraparihāruvu,* సమస్తకరవర్జితము సర్వమైనపన్నులవిడుపు *Exemption from all taxes* సరస్వతీకణ్ఠాభరణసాయాష్టాదశావధారణ చక్రవర్తి దన్నినారాయణాయ భవద్విషయేనంద మపూణ్డినామ గ్రామో గ్రహారీకృత్య సోమగ్రహణనిమిత్తే పూర్వక మస్మాభి స్సర్వకరపరిహారేణ దత్త మితి EI IV, 43 (శ 975)

సర్వకరభరపరిహారము *sarvakarabharaparihāramu* సమస్తమైనపన్నులు మొదలగుభారములు లేనిది *Exemption from all taxes and immunities* అస్మాకం స్వపుణ్యాయుర్యశోభివృద్ధయే ఆచంద్రార్క ప్రతిష్ఠితం అగ్రహారంకృత్వా అకరగ్రాహికగ్రామా న్న కృత్వా సర్వ శారాకరభరపరిహారై ః పరిహృత్య EI XXVIII, 47

సర్వజిత్తు *sarvajitu* సర్వజిత్తునామసంవత్సరము *The twenty first cyclic year of the Indian Calendar* స్వస్తి శకవరుషంబులు ౧౦౨౮ అగు నేంటి సర్వజితుసంవత్సర కార్తిక పర్వ నిమిత్తమున SII X, 63 (శ 1028)

సర్వధారి *sarvadhāri* సర్వధారినామసంవత్సరము *The twenty second cyclic year of the Indian Calendar* స్వస్తి శ్రీ శుభశక వరుషంబులు ౧౧౫౦ అగు నేంటి సర్వధారి నాంటికిం పరమేస్వరునకు SII X, 273 (శ 1150)

సర్వనమస్యము *sarvanamasyamu* సంపూర్ణమైన అభివాదనము *Complete obeisance* విజ్ఞాపనేన నందవాటికా గ్రామీయ శ్రీభట్టేశ్వర దేవాయతనాయ ఖండస్ఫుటిత నవసుధాకమార్థం గీతనృత్తవాద్యార్థం గంధ పుష్ప ధూప దీప నివేద్యాచనార్థం పాదమూల పరివారార్థం రాజకీయానమనంగులి ప్రేక్షణీయ ప్రిభోగాభ్యంతర సిద్ధ్యాసర్వనమస్యో దత్తః APGAS 6

సర్వనమస్యము *sarvanamasyamu* సకలజనపూజనీయము (సం నమస్యా పూజ గౌరవము) *Worshippable by all or respectable by all* ఎఱకసానమ్మంగారు శ్రీఎఱకేశ్వరదేవరకు సమస్తపూజార్థమై ఎఱకపురమునం దముపెట్టిన దేవబ్రాహ్మణవృత్తులు దక్కనున్నంత వెలిపొలమున్ను ఎఱకసముద్రమునం దమతోంటల పొలమున్ను చతుస్సీమను సర్వనమస్యము ఆచంద్రార్కముగా నిచ్చె Hy Arch 13-42 (శ 1187)

సర్వనియోగి *sarvaniyōgi* విషయపతిక్రింద ఉద్యోగి *A subordinate of Vishayapati* అస్యస్మాభిరస్మత్కులగోత్ర యశోభివృద్ధయే ఏతస్మై మౌద్గల్యసగోత్రాయ లేకుమారీగ్రామవాస్తవ్యాయ శివాయార్యాయ సర్వపరిహారేణ సావల్లికా దత్తాః అపి చ సర్వనియోగనియుక్తాయుక్తక విషయపతి మిశ్రైః సావల్లికో పరిహర్తవ్యా- వేగినాట్యశాలంకాయనుల రెండు క్రొత్తశాసనములు అంసా ప వ సం 11 28 సంచిక ౨౩

36)

సర్వనైయోగికవల్లభులు: *sarvanaiyōgikavallabhulu* సమస్తమైన అధికారవర్గము *All officers of the state* (1) కమ్మరాష్ట్రే చెందలు గ్రామే గ్రామేయకో సత్రగత సర్వనైయోగికవల్లభాం శ్చాజ్ఞాపయతి। EI VIII, 239 (678 A D) (2) కుమారవిష్ణుః। కర్మాంకరాష్ట్రే చెందలూర గ్రామే గ్రామేయకాన్ అత్రాధికృత సర్వనైయోగికవల్లభా శ్చాజ్ఞాపయతి। EI VIII, 235

సర్వపరిహారము. *sarvaparihāramu* సమస్తమైన పన్నులు లోనగు నిర్బంధములు లేనిది *Free from all taxes or immunities* శ్రీ సింహవర్మణః ముణ్డరాష్ట్రే పికిరె గ్రామే కాశ్యపాయ తైత్తిరీయాయ విలాసశర్మణే సర్వపరిహారోపేతో దేవభోగహలవర్జం బ్రహ్మదేయీ కృత్యాస్మాభి సంప్రత్తస్తత స్సర్వపరిహారై యంగ్రామః పరిహర్తవ్యః పరిహారయితవ్య శ్చ EI VIII, 15

సర్వపీడావివర్జితము *sarvapīḍāvivarjitamu* సర్వబాధాపరిహారము *Free from all immunties* వరాహవర్తన్యామ్ నవగ్రామ శ్చతుస్సీమావచ్ఛిన్నస్సజల స్థల స్సర్వపీడావివర్జిత మాచన్ద్రార్క క్షితిసమకాలమ్ మూడవ వజ్రహస్తుని గంజాముశాసనము భారతి భావ సం॥ మాఘమాసము (శ 991)

సర్వప్రధానులు. *sarvapradhānulu* అఖిలఅధికారవర్గము (సం ప్రధానః) కార్యనిర్వాహకులు లేక మంత్రివర్గము *All the principal officers or ministers of the state* శ్రీరాజరాజదేవో గుద్దవాది విషయే మణ్డనామ గ్రామ మధివసతో రాష్ట్రకూట ప్రముఖాన్ సమాహూయసర్వప్రధానసమక్ష మిత్థ మాజ్ఞాపయతి రాజరాజుమండ శాసనము భారతి-స్వభాను-శ్రావణము

సర్వబాధాకరపరిహారము. *sarvabādhākaraparihāramu* సమస్తమైనబాధలపన్నులమాన్యము *From all molestations and taxes exemption* హిరణ్యరాష్ట్రే సుప్రయోగనద్యా దక్షిణతీకే బిరపాలు నామగ్రామఃతస్యగ్రామస్యదక్షిణ పూర్వస్యాం దిశి రాజమానేన ద్వంసం జ్ఞవింశతి నివర్తనం క్షేత్రమ్ం సర్వబాధాకర పరిహార న్దత్తం॥ EI XI, 35

సర్వబాధాపరిహారము. *sarvabādhāparihāramu* సర్వోపద్రవపరిహారము *Free from all molestations* (1) ఊరిస్వాముళ్ ఇచ్చిన స్తితి రెండువాడల పట్టనావురకు అరియు డగు తెలెయు సిద్ధాయంబు దణ్డు దన వరాధంబును సర్వబాదపడియారువు ఊరుదాయనెసిఇచ్చి అం సా ప వ

సర్వభోగసామ్యత *sarvabhōgasāmyata* సకలభోగస్వామ్యము (చూడుడు అష్టవిధభోగస్వామ్యము) *The enjoyments of eight kinds of rights (See aṣṭavidhabhōgasvāmyamu.)* స్వస్తి శ్రీ మన్మహాప్రధాని గోవిందనాయంకులు నిల్పినప్రతిష్ఠ। శ్రీమాధవపెరుమాడ్లకును అంగరంగభోగనైవేద్యదీపముఖ్యమయిన సర్వవస్తుభోగమునకు ఇచ్చిన దంముఃవు। పండలూరు సర్వభోగసాంమ్యతగాను ఇచ్చిరి కుంటలు ౧౨౫౦౦। NI Ongole, 150 (శ 1174)

సర్వమాన్యము: *sarvamānyamu* సర్వకరపరిహారము ఈసామ్యముదేవాదాయబ్రహ్మదాయముల కిచ్చిన భూములకుగాని గ్రామములకుగాని వర్తించును. *Exemption from all taxes This is applied to village or portions of land allotted to temples or Brahmins*

నిజజనకజనన్యో ర్నిత్యవైకుంఠసిద్ధై।
కరణికకరమేరాః సర్వమాన్యా నకర్షీత్॥
EI VI, 108–133 (శ 1489)

సర్వవస్తుభోగము: *sarvavastubhōgamu* సకలవస్తు (భాగ్యము, ముఖ్యపదార్థము) భోగము *The enjoyment of prosperity and all other kinds of essential things* స్వస్తి శ్రీమన్మహాప్రధాని గోవిందనాయంకు నిల్పిన ప్రతిష్ట। శ్రీమాధవపెరుమాడ్లకును అంగరంగభోగనైవేద్యదీప ముఖ్యమైన సర్వవస్తుభోగమునకు ఇచ్చినధంమ్ముఃవు NI Ongole, 150 (శ 1174)

సర్వాక్రాంతము *sarvākrāṁtamu* సర్వస్వాధీనము మాన్యము *Entire possession, a rent free inam* రాయసంకొండమఝ్యయ్యంగారు పొదిలశీమలోని తూర్పు ముశికి పడమటిగడ్డ చిలుమకూరి గ్రామంము సర్వాక్రాంతముగాను దేవళ్లకు యిద్దరికిన్ని అంగ్గరంగ్గవైభవాలకున్ను యిస్తిమి NI Podili, 4 (శ 1487)

సర్వాగ్రహారము *sarvāgrahāramu* సర్వకరపరిహారముగా నిచ్చిన గ్రామము *A village free from all taxes. (T C M)* శ్రీమతు వేమయరెడ్డింగారు వ్రాయించి యిచ్చిన భూదానధర్మశాసనం॥ మద్భుజాదండపరిపాలనమైన సాంబ్రాజ్యమందు శ్రీశైలభూమిని అమ్మనంబ్రోలి శీమలో రామతీర్థంసర్వాగ్రహారముంన్నూ EI XXI, 271–272

సర్వాధికారి *sarvādhikāri* ఒకనిపక్షమున వ్యవహరించుటకు సర్వాధికారములు పొందినవాడు *An agent-general* (కాకతీయులశాసనములు) శ్రీ మతుసర్వాధికారి కఒసాటిసూరారెడ్డి SII X, 368 (శ 1161) (2) జంన్నిగదేవమహారాజులు శ్రీమతు సర్వాధికారియైయ్న గండ్డపెండారుమెఇదేవరాజులు SII X, 402 (శ 1186)

సర్వాధికృతుడు *sarvādhikṛtuḍu* అమాత్యవర్యుడు *Minister general* హస్తిధ్యక్షధర్మః చన్ద్రసూనునా సర్వాధికృతేన కామ్బపురోహ్యయేనోత్కీర్ణమాదిత్యభోగికతనయేన ఖణ్డిచన్ద్రేణేతి। తూర్పుగాంగ ఇంద్రవర్మ పుర్లితామ్రశాసనము EI XIV, 27

సర్వాధ్యక్ష *sarvādhyakṣa* సర్వాధికారి ముఖ్యపరిపాలకుడు *A general superintendent, a chief administrator* పల్లవానాం ధర్మమహారాజ శ్రీసింహవర్మః ముణ్డరాష్ట్రే పికిరెగ్రామే గ్రామేయకాన్ అత్రాధికృతాన్ సర్వాధ్యక్ష వల్లభ శాసనసంచారిణ శ్చాజ్ఞాపయతి EI VIII, 15

సర్వాధ్యక్షము· *sarvādhyakṣamu* సర్వాధ్యక్షుడు. చూ సర్వాధ్యక్ష. *See Sarvādhyaksa.* శ్రీమన్మహామండలేశ్వర త్రిభువనమల్లదేవ

పొత్తపిచోడమహారాజుల సర్వార్ఘ్యతము మల్లయపెగ్గడ SII VI, 643

సర్వాభ్యంతరము *sarvābhyamtaramu* సర్వస్వామ్యములు నొకఁడే యనుభవించుటకు శేయఁబడిన గ్రామభూదానవిశేషము *A grant with full and complete rights of enjoyment made solely to one grantee (I A, Vol XIX Sep' 1890)* అనంతవర్మశాసనము – భోగపురమున దేఎరట్టల్ల చేత లోక్రిమానిసెట్టి సెట్టుఁగ్రొచ్చు ద్రవ్యమిచ్చి చెట్టుక్రింద ౩౮ శేనకోల పుట్ల సర్వార్ఘ్యంతరముగా వెలగనాడ మా కమి సేసి సంక్రాంతిదాన మిచ్చిరి SII X, 665. (శ 1027) శ్రీకామన్నవదేవర భుజవర్ధనగా రాచమఱంది అరుపగొండుల రావుత తమ సర్వర్భ్యంతరమైన జీతపట్టులోపల రాచధమ్ముర్వుగా ధారాపూర్వకము సేసి ఇచ్చితిమి SII X, 707. (శ 1075)

సర్వాయము. *sarvāyamu* సమస్తాయము *The entire income, the income from all sources* అంగరంగభోగానకుం దాడువాయ సర్వా యమందున్న గశెనాన మాడబడి రెండేసివీసాలలెక్క ను ఇచ్చిరి SII. X,489 (శ 1222)

సరి *sari* అంత్యము *The end* యిటని మారాజిని వ్రాయించ్చి యిచ్చిన దానపత్రము సరి । NI CP, 4 (శ 1668)

సరి *sari* సమానము *Equal*

ఆ వె సకల వసుమతీశమకుటలసద్రత్న
కిరణరుచిరాజిచరము ణ్ణయిన
నిజభుజప్రధాని బెజియితదేవని
కూంతుసరియ పోల్పం గాంత లెందు

SII IV, 1007 (శ 987)

సలగఎద్దు *salagaeddu* (క సలగ) ఎద్దులమందలోని వృషభరాజము *The leader of a herd of bulls, a bull (K)* సవర అంబయరడి వారు స్వస్తి శ్రీత్రిపురాంతకదేవరకు తమ తండ్రి తల్లి పుణ్యమునకు గాను అఖండదీపానకు ఇచ్చిన మొదవులు ౩౦ యేంభది (సలగ) యెద్దు ౧ ఆబోతు ౧ SII X, 460 (శ 1210)

సలగె *salage* సలక భూపరిమాణవిశేషము రెండున్నరతూములు *One eighth of a putti being two and a half of Tumu (B)* విక్రమాదిత్యుని గద్వాలశాసనము (చూ వడ్లు) *See vadlu* తదాశ్రమం కన్న శమ్మర్ణేచ పఞ్చాశన్నివర్తన పరిమాణం దత్తం సలగె సహితం EI X, 22 (శ 596)

సలతనత: *salatanata* (వ సల్‌తనత్) సలతనతల అయాలతుల బాహి రామల్క అరుమలక వొడయలుగారు చేశిన ప్రశావ ధర్మశాసనము SII X, 751 (శ 1514)

సలాసు. *salāsu.* (వ సాలిస్) మూడు *A third* యేకలాసఖానునిం గారు అద్దంకిసీమలో ధర్మవరమునందు తనపేర యేకలాసఖానపుర మని పేట గట్టించి యీపేటకు కౌంలు ఇచ్చిన వివరం । మొదలిపంటికిన్ని రెండో పంటికిన్ని కాకితంలో కౌలుప్రకారమే మూండో పంటనుండి యెల్లకాలా నకున్ను సలాను మింద్ద వాల్గోపాలు । SII X, 753 (శ 1522)

సలుపు: *salupu* నిర్వహించు *Execute* పుణ్యకుమారుని మాలెపాడు శాసనము — దే(దీ)ని నల్పినవానికి వేగుకువుదేనేఱుపుకు, వేవాష్టుఖ్యు నిల్పినం పుణ్యంబ దీనికి వక్రంబు వచ్చువాస్తు EI XI, 25

సల్విసంపదలు *salvisampadalu* చెలువు, చెల్వియు, సంపదయును *Felicity and wealth,* శ్రీవిష్ణువర్ధనమహారాజులు అణ్ణమూరి యలము సిద్దయ సమస్తాయ అంతరాయ అభినవాయములు సల్విసంపదలు గణ్ణులోపుగా దేవభోగము సేసి SII IV, 1268

సవరణ *savarana* సవరింపు బాగుచేయుట మరమ్మతు *Repairs* లేదా సరంజాము ఆయుధసామగ్రి సమకూర్చుట (*B*) పరికరము(శ ర) *Supply of various weapons of war* ప్రభవసంవత్సర మాగ బ ౫ లు కలిమిలి బొప్పరాజు కుమారుడు మాదిరాజు దుర్గ్గం సవరణ శేయి చ్చును NI Venkatagiri, 22

సవతిశంఖు. *savatiśamkhu* శంఖవిశేషము శంఖముతో చేయబడినకం కణము (?) *A kind of conch shell, a bracelet made of conch shell (?)* ఈ యర్ధజాము అవసరానకు వీరసెట్టినపల్లెరము విస్యలు ఇ వ ౧౭ అద్దెనఎత్తు విస్యలు ౨ వ ౨ చట్వము వ ౦౦ దూచిఘంట్ట విస్య ౧ వ ౮ సవతిశంఖు విస్య ౧ వల ౧౦ SII V, 131 (శ 1218)

సఉ(వు)కపొలము *savukapolamu* చవుకపొలము *Saline soil* ఇ భోగానను దివ్యవటను దుగణమరాబి కొడ్కు గంగాధరజియ్యనకును ముమ్మడివారును సఉకపొలము పుటెండు ౧ మోటుంబొలాము పుటండు ౧ SII. VI, 729

సవుకభూమి. *savukabhūmi* చవుకభూమి *Salin soil* ఆవ డిగ్గుట పుట్టెండుం బందుము సవుకభూమి SII VI, 1167 (శ 1142)

సవ్వాలు. *savvālu* (వ సవ్వాల్) మహమ్మదీయుల పదియవనెల *Tenth month of the mohammadan year* వైశాఖ శు ౩ గురువారం ను॥ వై నుతిస్యామియా చ ౧ మాహే సవ్వాలు సన అలపు ౧౦౦ SII X, 751 (శ 1514)

ససుకాణిటంకాలు. *sasukānitamkālu* స్వస్తుకాణిటంకాలు సస్కాని టంకాలు పసీకానిటంకాలు రెండుడబ్బులనాణెము (శ ర) *Half a panam, a brass farthing (B)* (1) మారటూరి సింగరిభట్టు శ్రీనరసింహ్యనథుని తిరుమజ్యనగరయ తెచ్చిపెట్టను జోస్యవరదు నాయనికిని సను కానిటంకలు ఆరు కుంచప్రసదవకు బెలెను SII VI, 1019 (శ 1328) (2) పంచధారల పంచోలులున్ను నాయిలున్ను గొలవాడ బుద్దసానికిని యిచ్చిన క్రయక్షేత్రం మీచేతులను కాలోచిత మూల్యముపెట్టి స్వస్తుకాణిటంకాలు లెఖ్ఖా ౧౦౦ పుచ్చుకొని మాపూరి కొలను నలుతూముక్షేత్రము అనుభవింప నిస్తిమి SII VI· 666 (శ 1359) (3) శింహాద్రి అప్పరు భండారానకు। ససాకానిటం

కాలు ౩౦ పెట్టి SII. VI, 699. (శ 1457)

సస్యక్షేత్రము· *sasyaksētramu* పంటభూమి *A cultivable land* గుండెబోయుండు గుడివాడకుందేశ్వర శ్రీమహాదేవరకుం పెట్టునఖండదీవ మొక్కటి। దీనికిమొదవుళు ముప్పై సస్యక్షేత్రము చవుటపల్లి యుత్తర మున కోటికఱుత పుట్టెండుం బదేందుము SII V, 218 (శ 1165)

సహవాసి· *sahavāsi* కలసి నివసించువాడు *A companion, a person who lives together* పురవరిమావిండినాయకుండు నకరవువాడ ఉత్తరసీమలో సహవాసిసూరపోతు త్రాంపించిన గుండానకు పడుమటి పలాన యిరువదిరెండు జేనలకోల బుట్టెండుభూమి SII V, 1114 (శ 1085)

సహస్ర *sahasra* బ్రాహ్మణనామముల కంఠమునజేర్చినబిరుదము *An honorofic suffix to the names of Brahmins* అరులారసహా॥స భరతసహస్ర। అయ్యవణసహస్ర। చెల్వసహస్ర EI V, 10 (శ 1024)

సహస్రతార్కకుడు· *sahasratārkakudu* బ్రాహ్మణపండితునిబిరుదు *A title of a learned brahmana* కౌశికసగోత్రాయ సహస్రాతార్కకాయ ఆదిత్యస్వామినే భారద్వాజగోత్ర సహస్రతార్కకాయ విష్ణుస్వామినే (రెండవ పులకేశిమారుటూరుశాసనము) A P G A S 6 (616 *A D*)

సహస్రనామము: *sahasranāmamu* విష్ణుసహస్రనామములు *The one thousand names of Vishnu recited before the deity* ఈ భీమనపెగ్గడ తనకు నిష్టార్థసిద్ధిగా నిత్యమును పవలు సహస్రనామ రెండు జనము నరసింహకవచము ఒకరున్ను జపించి SII VI. 839 (శ 1287)

సహస్రనామార్చన *sahasranāmārcana* ఒక్కొక్క నామమున కొక్కొక్క పుష్పము చొప్పునగాని, తులసిదళము చొప్పునగాని, బిల్వ పత్రము చొప్పునగాని, దేవునికి సహస్రనామములతో అర్పించుట *Worshipping an idol by putting thousand flowers or Tulasi, or Bilva leaves mentioning one of thousond names of the idol at each flower etc* మండ్డల తిమ్మన్న (శ్రీకూర్మనాథునకు) అరయ సహస్రనామచఱన చామరంబును పంకణమును మరి ఘనసురం రియు భోగశేవల షోడశోపచారనమేతమైన పూజలు సల్పె మాన్యు డగుచు SII V, 1212 (శ 1132)

సహస్రబిల్వదళసమర్పణ *sahasrabilvadalasamarpana* సహస్ర=వేయి, *Thousand* బిల్వదళ=మారేడుదళములు, *Leaves of cratoeva relegiosa*, సమర్పణ=ప్రదానము *offering* వేయిమారేడుదళముల సమర్పణము మారేడుదళార్చన శివునికి ప్రీతి *offering of thousand leaves of cratoeva religiosa (especially sacred to Siva)* ఆంధ్ర రాపలింగస్వామి వార్కి అచ్యుత దేవమహారాయలు వ్రాయించ్చియిచ్చిన భూదానధర్మశాసనక్రమము యట్లన్నను యిందుల పలం నివెదన దీపారాధనల్కు నవరాత్రిళ్లు కార్తీకమాసము ధనుమాసము శివరాత్రి మహోత్సవాదుల్కు పరిచారకుల్కు యిందువాసరమున సహస్రబిల్వదళ సమర్పణవేళను NI. CP, 23 (శ 1270?)

సహస్రభోజనము *sahasrabhōjanamu* వేయినూటఎనిమిది బ్రాహ్మణులకు దేవుని అష్టోత్తరసహస్రనామములను చెప్పుచు జేయు సంతర్పణము *Feeding of 1008 Brahmins invoking one by one each of the 1008 names of the deity (T L)* విజయాదిత్యుని శాసనము నకవర్ష ౯౯౬ అనన్త నేట్టిఉత్తరాయణ సంక్రాన్తి వ్యతి పాత ఆదిత్యవారమునన్దు తెక్కల్లకొమ్మిసెట్టి కూంతుఱు చుంచుదెమ్మి సోదరి ముమ్మనమ్మ విప్పఱుత చెఱువునుం గుడియుంని సేయించె। సహస్రభోజనవునుం బుఱెకు అనేట్టిచరివన్దిరిసేసె SII VI, 586 (శ 996)

సహాయబు *sahāyabu* సాహెబు అధికారి కడ్మయిబ్బి కొల్వుకు అర్థనమళ్యను సహాయబు పాదాలాని తప్పక నడిచ్చుకొనువారు SII X, 748 (శ 1499)

సహిరణ్యోదకధారాపూర్వకము *sahiranyōdakadhārapūrvakamu* బంగారము దక్షిణ సహితముగా ఉదకధారతో కూడినది *With offering made in money and libation of water* శ్రీవీరసదాశివ దేవమహారాయలు కొండవీటి దుగార్ణనకుం జెల్లివచ్చె అర్ధం కిసీమలోనివోలవలిఅనే గ్రామము సహిరణ్యోదకధారాపూర్వకముగాను ధారవోసి యిచ్చిన అగ్రహారము NI Ongole, 141 (శ 1466)

సా

సాంకృత్యాయనగోత్రము *sāmkrtyāyanagōtramu* ఒకానొక బ్రాహ్మణ ఋషిగోత్రము *The lineage of a brahmin from a sage* సాంకృత్యాయనగోత్ర దేవశమ్మ APGAS 6

సాంతానికుడు *sāmtānikudu* శైవసంఘమునకు చెందినవాడు *Person belonging to the Saiva community* ఆంధ్రేషు స్థానపతయః షట్టమ్మార్గణ తపోధనాః సాంతానికాశ్చ సర్వేత్ర సాక్షిభూతా భవంతు తే। SII X, 395 (శ 1188)

సాంత్తానికుడు *sāmttānikudu* స్థానపతి *The head of the monastery* శ్రీమన్మహామండలేశ్వర కాకతియ్య కుమారరుద్రదేవమహారాజులు ప్రిథివిరాజ్యము సేయంగాను శ్రీపుష్పగిరిమర సాంత్తానికు లైన శ్రీమతు సోమశివాచాయ్యులు SII VI, 81 (శ 1214)

సాంత్రాలగోత్రము· *sāmtrālagōtramu* ఒక వైశ్యకులగోత్రము *The lineage of a person belonging to the third caste (Vaisya)* (1) కమరహరేశ్వారు సాంత్రాలగోత్రః। అచ్చాఖణ్డ ప్రదీప్తైలతితరుగుణో ఐయ్యనశ్రేష్టిపుత్రః పండిశ్రేష్టి SII V, 1269 (శ 1178) ప్రాదాత్సాంత్రాలగోత్రీ నరహరి భవనేశ్వాకుసెట్టి సుఖస్వాః పంచాళత్ ఒయ్యనాఖ్యః పవరతర వణిక్ సూను రాచంద్రతారం। SII VI, 704 (శ 1192)

సాంప్రదాయముసానులు *sāmpradāyamusānulu* వంశపారంపర్యముగా దేవుని సేవ చేయు దేవదాసీలు *The dancing girls who serve deity from successive generations* శ్రీకూమ్మఁస్వామి దేవరకు— వీరశ్రీనరసింహ్వదేవ సంప్రదాయము సానులు ముప్పంద్రును మేలినాయకుంగా ప్రదాయమునకు మాడల వోలిభోగము గొనిశ్రచంద్రాక్కఁమము గొల్వంగలారు SII V, 1188 (శ 1172)

సాకు. *sāku* నెపము, వ్యాజము *A pretence, pretext* అందరిగాలాను పూర్వం సాకు మాట్లాడెడివారు అడ్డంకి పెట్టెట్టు నడుపువారు యేమి కీడాడినను నారయకొండోజు నడుపువారు NI Ongole,12

సాక్షి *sāksi* ప్రత్యక్షముగా నెరిగినవాడు *Witness* దుజయరాజుల ముత్తురాజులు నవప్రియ ముత్తురాజులు వల్లవదుకరాజులు సాక్షికాను ఇచ్చిన వన్నన EI XXVII, 42–B (600 700 *A D*)

సాక్షిపురుషుడు *sāksipurusudu* సాక్షి. *An eye-witness.* నిజస్థాపితం బైన చంద్రాదిత్యా నన్దనవనంబును దానికి ఇచ్చినది ఇల్లుగా దీనికిం గమ్మఁనాణ్డు బుద్ధనాయకుణ్డును కరణము (మి)నాయకుణ్డు సుంకయ రేమయనాయకుణ్డు శ్రీకరణము (మి)నాయకుణ్డు రాజగురులు రుద్రపండితులు కొమార నారాయనసెట్టియు నదియంకలసెట్టియు అంగడి దుగ్గిసెట్టి వీరు సాక్షిపురుషులుగా నీస్వరయప్రాలు SII X, 645 (శ 982)

సాక్షిపురుషులు *sāksipurusulu* సాక్షులు *Witnesses* దీనికిం గమ్మలనాణ్డు బుద్ధనాయకుణ్డును కరణము మినాయకుణ్డు సుంకయరేమయనాయకుణ్డు శ్రీకరణము మినాయకుణ్డు రాజగురులు రుద్రపణ్డితులు కొమార నారాయనసెట్టియు నదియంకలసెట్టియు అంగ్గడి దుగ్గిసెట్టి వీరు సాక్షిపురుషులుగా నీస్వరయప్రాలు —(బస్తరుశాసనము) SII X, 645 (శ 982)

సాక్షిమంతులు. *sākshimamtulu* సాక్షిపురుషులు సాక్షులు *Witnesses* దీనికిం బూర్వఁస్తాపనంబున వారు మూయావ్వఁన కొల్లియరాద్దోడియు ఖలిగణ్వి చాముణ్డరాద్దోడ్లు ఖరనమున శమ్ముద్రయ్యరు వేమనపెగ్గేడలు సుంకరీ మూలియ్యయు ఈయేవురు శాక్షిమన్తులుగానూ NI Podili, 22 (పదియవశతాబ్దము)

సాగించు *sāgimcu* జరిపించు *Perform, execute* రెంటూరిచిట్టమరుసుంగారు కాకాండిని దేవునికి అంగరంగవైభవాలుంన్ను సాగించి కృష్ణదేవమహారాయల చేత వెలిగండ్లు అని గ్రామము యిప్పించి SII IV, 702 (శ 1440)

సాతుపడి *sātupadi* చందన, కస్తూరి, కర్పూర, కుంకుమపువ్వులతో మిశిత మైన సుగంధద్రవ్యము దానిపడి *Compound ointment of sandal, camphor, musk and saffron,* కాకతీయ రుద్రదేవమహారాజులు ఆ దేవరకు అముదపడ్లకు సాతుపడ్లకు అంగరంగభోగాలకు ఊరు కొల్లిమిరులు SII X, 427 (శ 1192)

సాత్వికదానము *sātvikadānamu* ఉదకపూర్వకముగా నీయని దానము *An offering or oblation (without pouring water)* శ్రీవిజయస్కంగవర్మణః వచనేన కర్మరాష్ట్రే అధికృతాః ఆయుక్తాః ఓంగోడుగ్రామశ్చ వక్తవ్యాః అస్మై కాశ్యపాయ ద్వివేదాయ షడంగపారగాయ గోలశర్మణే ఏషః ఓంగోడుగ్రామః సాత్వికదానేన దేవభోగహాలవర్జః బ్రహ్మదేయీకృత్య అష్టాదశవిధపరిహారైః స్వహసం ప్రతః తస్మాత్ సర్వ పరిహారైః పరిహర్తవ్యః యోస్మచ్ఛాసన మతిక్రామే తదనురూపం దండం అర్హతి EI XV

సాదము *sādamu* ఒకవిధమైన పన్ను *A kind of tax* (1) శ్రీమన్మహామండలేశ్వర మన్మమండయ నాదిండ్ల శ్రీమూలస్థానదేవరకు నొంచినిపాటు పెరుసుంకముం సాదమును రెండుదీపములకు నిచ్చితి SII IV, 665 (శ 1060) (2) కాకతియ్యప్రతాపరుద్రదేవమహారాజులు నెలందలూరి మహాజనాలకు నెలందలూరూను గ్రామగ్రానపువల్లలు ఆందపూరు మందడము మంనూరు అస్త్యాపురము ఇఅఇదు ఊళ్ళాసుంకమూను సాదమూను మాడలు అఇన అవనాయాలూను క్రితమున పలినవారు కొండురని విద్వాంసులు మాకుం జెప్పిరి వారుంగొంట అన్యాయముగాన మేమీకు సుంకమూ సాదమూ అవనాయాలు లోనైన అష్టభోగతేజస్వామ్య సహితముగాను సర్వఁమాన్యముగా నిస్తిమి SII X, 496 (శ 1231)

సాదిరు *sādiru* (వ సాదిర్) ఉత్తరవు *Proceeding, going forth* సంగుశాసనాలు వేయించ్చుమని వెల్మవారికి తాఖీదు సాదిరు అయితేను మాణిక్యరాయుడు వచ్చి సంగ్గుశాసనాలు వేయింస్తేను SII X, 767 (శ 1602)

సాధారణ· *sādhārana* సాధారణనామసంవత్సరము *The forty fourth cyclic year of the Indian Calendar* స్వస్తి శ్రీశుభశకవషఁంబులు ౧౧౭౨ అగునేటి సాధారణ సంవత్సరము విషువు పంక్రాంతి నిమిత్యమున SII X, 329 (శ 1192)

సాధ్యము. *sādhyamu* అనిష్పన్నము, అశోధితము *Outstanding* నిధి నిక్షేప సంయుక్తం జల పాషాణ సంయుతం। అక్షిణ్యాగమ సహితం ఎద్ధ సాధ్య సమన్వితం॥ ఏకభోగ మిదం సర్వమాన్య మాచంద్రతారకం। సహిరణ్యపయోధారాపూర్వకం దత్తవా న్మదా॥ NI CP, 3, (శ 1851)

సాని *sāni* బోగముది, వాంద్రనామాంత్యమున వచ్చుపదము *Dancing girl A suffix to the name of a dancing girl* సానులు మానులు విద్యామంతులు SII X, 107 (శ 1061) మైలాసాని బ్రోలాసాని ముప్పరిసాని క్రొమ్మసాని మారాసాని కాటాసాని SII. X, 177 (శ 1093)

సానిమానినిబంధకాంద్రు *sānimāninibamdhakāmdru* దేవాలయ పరిచారకులగుసానులు మానులు *The temple servents* ఇంత్తవటు సానిమానినిబంద్ధకాంద్రకు ఇచెను SII. X, 405 (శ 1187)

సానియంబాటిమానిక *sāniyambātimānika* ఒక విధమైన కొలమానిక స్థలనామముతో వ్యవహారమునందున్న మానిక *A kind of measure, which went by the name of the place in which it was in vague and used as a standard one* ఇన్ప్రయెడ్లు ఏంపదింటికి

నిత్యయపడి సానియంబాటిమానిక మానెరునెయి భోయంగలవారు SII V, 12

సానివాడ *sānivāda* సానులు నివసించువీధి *The street where the dancing girls live* శ్రీనరేంద్రేశ్వరమహాదేవరకు సంధ్యదీపము సానివాడ వేయుచుట్టున బిందృసాని మున్నూర్వర్తర వసమున నాచంద్రతారకముగా నిచ్చె SII IV, 989 (శ. 1086)

సానివ్రిత్తి *sānivritti* దేవాలయములో రంగభోగమునకు నియుక్తమైన సానుల కిచ్చిన వృత్తి *The endowment of lands granted to dancing girls employed in the temple* శ్రీమతు రాచగురుదేవర అనతి క్రమమున శ్రీమతు కాశీశ్వరశివాఅయ్యంగరు సానివ్రిత్తులు పెట్టిన వైయినము। ప్రోలాండిసెట్టి కుంత్తులు కామ్నల అక్కసానికి ఖ ౧ తు ౧౦ నల్లదేవిసెట్టి కుంత్తులు నలమరసనికి ఖ ౧ తు ౧౦। నమయమంత్రి కుంత్తులు విశ్వేశ్వరమాణిక్యానకు ఖ ౧ తు ౧౦। ఆందరి కుంత్తులు గోశగిరిమాణిక్యానకు ఖ ౧ తు ౧౦। సూర్య్యదేవని కూంతులు తిరుముత్తసానికి ఖ ౧ తు ౧౦। SII X, 396 (శ 1183)

సానులు మానులు విద్యామంతులు *sānulu mānulu vidyāmamtulu* సానులు మానులు వాద్యకాండ్రు *The dancing girls, temple servants and the musicians, drummers etc, attached to the temple* సానులు మానులు విద్యామంతులకు భోగార్థముగా శెట్టినపొలము ఖ౨౨ SII X, 107 (శ 1061)

సాబాజీ *sābājī* (ప శహ్‌బాజ్) ఉత్తముడైన లేక కులీనుడైన ప్రభువు *A noble prince* ఖర సంవత్సరంలోను బల్లేరాయండు సాబాజీ అలమఖానుండు ఖానఖాను మొదలైన వారున్ను పాయకట్టు దొరలున్ను తిరుగాంబడి హరాంఖోరులై కొండవీటిశీమలోను వుండంగాను హజరతి పాదుశహ వొడయులుంగారు తమ పట్నానకు ప్రధాని అయిన SII X, 751 (శ 1514)

సామంతకములు *sāmamtakamulu* సామంతులు పరిసరప్రాంతముల పాలించు రాజు *A neighbouring King* విక్రమాదిత్యచోళమహారాజు వేళశ చోళమహాదేవుళ్ ఉత్తమాదిత్య సామంతకముల్ చిఱుంబూరు విళ EI. XXII, 42-H (600-700 *A D*)

సామంతచిహ్నములు *sāmamtacihnamulu* సామంతలాంఛనములు. రాజు తనసామంతునకు, మండలేశ్వరునకు, మంత్రికి గౌరవపూర్వకముగా నిచ్చు లాంఛనములు అవి వివిధములు అవి పట్టము, భేరీశంఖకాహళాది వాద్యములు, ఆందోళిక ఛత్రచామరాదులు *The insignia of a feudatory These are bestowed by the king to honour them and variously stated to be a palanquins, conch, drum, fly whisks etc* శ్రీగొంక్కక్షితిపాలకస్య దయయా సంపూర్ణ్ణపుణ్యోదయః ప్రోలః శ్రీలలితోన్నతి ర్విజయతే సామంతచిహ్నైర్వ్రితః। మేఘాడంబర చామరాంబర వితానం పీలశంఖాదికం ప్రాప్యైశ్వర్య్య మమాత్య మండల కిరీటాద్యైర్ధ్దుర్భాస్వన్మణిః పాద్యుర్న్యప్రతిభానిధి శ్శతురుపాయాయత్త నిత్యక్రియస్సన్మార్గ స్థిర ధీస్త్రిశక్తి నిరత స్త్రైకాల విజ్ఞానవిత్। SII IV, 1070

సామజధ్వజము *sāmajadhvajamu* గజచిహ్నములుగల జెండా *Elephant banner* ఉదయాచలాధీశ్వరోపధీకృత దమామీ సామజధ్వజ భానమానుండు। T T D E S VI, Part I 25 (శ 1580)

సామ్రాజ్యచిహ్నములు. *sāmrājyacihnamulu* సామ్రాజ్యపరిపాలనా లక్షణములు సింహాసనము, ఢక్క, పింఛ్చము, కుంతము శంఖము మొదలగునవి *The insignia of sovereignty The throne, drum, armour, spear, the conch etc* సోయం రాజేంద్రచోడభూపతిః స్వపితామహేన శ్రీమద్రాజాధిరాజ రాజేంద్రచోడ ప్రసాదాల్లబ్ధాదిని సింహాసన ప్రతిఢక్క పించ్ఛ కుంతైక శంఖాద్యఖిల సామ్రాజ్య చిహ్నాని సమాదాయ వేంగీభూభర్తా మభవత్ EI VI, 10 (శ 1117)

సాయంకాలఅవసరము. *sāyamkālaavasaramu* సాయంకాలమునందు దేవునికర్పించుపూజావ్యసన్కారనైవేద్యాదికములు *The various kinds of offerings to the deity during the evening time* శ్రీ వీరప్రతాపశ్రీసదాశివదేవమహాదేవమహారాయలు పృథివి సామ్రాజ్యం చేయుచుండంగాను అవుభళరాజులుం గారు తిరుమంగ్గయాళ్వార్లకు మధ్యాహ్నఅవసరం సాయంకాల అవసరం మొదలైన సర్వ్వకయింకర్యాలున్ను సమర్పించ్చి SII IV, 280 (శ 1478)

సాయకము *sāyakāmu* బాణము అయిదనుసంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for number five* శకసమసంఖ్యావారినిధి సాయక ఖేందుమితంబు గాగ SII X, 89 (శ 1054)

సారసేతులు *sārasētulu* భక్ష్యవిశేషము *A kind of edible* రాయలసింహాచలశాసనము నైవేద్యానకు సారసేతులు ౮ SII VI, 695. (శ 1441)

సాలస్యగోత్రము *sālasyagōtramu* ఒకానొకబ్రాహ్మణేతరగోత్రము *A lineage of a fourth cast person*

సాలస్యగోత్రతిలకో బచ్చిసేనాపతేస్సుతః।
ధర్మ్మాయిసేనాధిపతిస్స్వపుణ్యసిద్ధయే॥
SII VI, 935 (శ 1219)

సాలాబాదు *sālābādu* (ప సాలాబాద్ హిం సాలాబాద్) పన్నుకట్టుకొని యనుభవించుభూమి *A field cultivated after paying usual tax* ఆ పరిమివారు కాండికొండ్డ పొలము గరకసా చేశేది యేమిపనిగ్నా బరసింబత్తు సాలాబాదు భోగవట్టా పొలము శలవు యిచ్చినాము గ్నాయిందుకు నీవు కాండికొండ్డ సముతువార్కి అవరిమివార్కి సాలాబాదు భోగవట్ట నడిపించ్చేది SII X, 759 (శ 1585)

సాలాభోగము· *sālābhōgamu* బ్రాహ్మణసత్రమునకై యిచ్చినభోగము *The endowment for the maintenance of feeding house for brahmins* పంచాచార్య్యదేవకర్మ్మలము ముదిగొండ్డ చోడబ్రాహ్మమారాయనిచే సాలాభోగమునకు పెమ్మడికొడుకు

రాజరాజమాడలు ముప్పదియుం జేకొని చంద్రాదిత్యవరె నిత్యబవురు అ పూర్విఞ్ణబ్రాహ్మణులకు మిష్టాన్నభోజనమునకు నొక్కొనికి తిరుమడవల్లికి అచెరికుండము ౩ పడిని నాల్గుకుంచములు SII, VI 200

సాలు *sālu* (హిం సాల్) సంవత్సరము *A year*, సర్వప్పఅశ్వరాయ నింగారు శివ్వాద్రిన్నశిహ్వుని నిత్యనైవేద్యాలు తిరువళికలు రాగభోగాలకు క్రోధినామసంవత్సర మృగశిర సాలు మొదగాను నరవగ్రామము సర్వమాన్యముగాను సమర్పణ చేశి SII X, 755 (శ 1526)

సాళువ *sāluva* సారువా వర్షాకాలమందు నీరసరానువండెండువల్లపు వంట (శ ర)*Land cultivable with the help of rain* అంమ్మంనం బ్రోలిగ్రామానను కేశవదేవమేర పూర్వ్వం సాగివచ్చేది కాంపులమయ్యిమావళ్లసాళువ ఖ ౧౦ వెలిస్సేను ఖ ౪ న్ను తదాతిథి పెద్దైన చెర్వునుఁ(ళ) ల మంద్దునున్ను యీ అధికారం సాగించినది మంన్నా కూడాను NI Ongole, (12)

సావడి *sāvadi* పరిపాలనాభూభాగము *An administrative territorial division* అద్దంకిసావడిని మాకు నాయంక జానకుం జెల్లి పరచూరను పూర గరణము వహిబ్రమాణ నం జెల్లిమీరుఅనుభవించిన బ్రిత్తిక్షేత్రాలకు మీరు పెట్టి క్రోశియకట్నాలు ఆయమేర లు SII X, 586. (శ 1870)

సాసనికుడు *sāsanikudu* శ్రీమధుకేశ్వరదేవరకు పోతియపాంగ్గపెండ్లము శిసుమకొడుకు శ్రీకామార్ణవదేవరసాసనికు ముప్పన బణవతి అఖండవత్తిదీపము SII V, 1061 (శ 1058)

సాసిర్బరు *sāsirbaru* (క సాసిర సం సహస్ర) వేయి *One thousand* ఉభయనానాదేశినిచ్చిన ఆయాలు పోకలిందు లతను పాదికసాసిర్బరు SII VII, 734 (1228 *A D*)

సాష్టాంగదణ్ణము *sāṣṭāmgadannamu* ఎనిమిది యవయము లతోఁగూడి చేసిన ప్రణామము రెండుచేతులు, రెండుమోకాళ్లు, రెండుపాదములు ఫాలము, వక్షము భూమిని ఆనుకొని సాగిలిచేయు నమస్కారము *Prostration with eight limbs or members of the body viz hands, breast, forehead, knees and feet* రావురిరాఘవ రెడ్డింగారు లింగ్గాలకొండ సోమేశ్వరునికిన్ని బగాదిగంగ్గకున్ను సాష్టాంము న్ను దణ్ణము పెట్టి సమర్పించ్చినధర్మశాసనము NI Kanigiri, 33 (శ 1448)

సాహిణి *sāhini* అశ్వదళనాయకుడు తురగేంద్రుడు *The commander of cavalry* శ్రీదణ్డాధిప లక్ష్మరాజు తురగేన్ద్రో లక్ష్మరస దణ్డనాయకుని సాహిణి గొన్నిసెట్టి కొడుక్కకల్లయసాహిణి పెట్టిన యఖణ్డవర్తిఞ లోహదణ్డుదివియ ౧ SII IV, 1217 (శ 1045)

సాహిబు. *sāhibu* (వ శాహిబ్) యజమానుడు ప్రభువు *Master* సైదుఅబ్దుల్లా సైదుమహ్మదుసాహిబు చాముదవులత్తుహుయిజతులైయ్యబు సైదుమీరాసైదల్లిహ SII X, 759. (శ 1585)

సాహేబులవారు *sāhēbulavāru* యజమానుడు ప్రభువు *Master* శ్రీమన్ మహారాజరాజాధిరాజ శ్రీఅదరంగపాదుశాసాహేబువారు హస్తి పురం ప్రతినామ మైన ఆముదానగరమంద్దు రత్నసింహాసినారూఢులై పృథివి సామ్రాజ్యం చేయుచుండంగాను SII X, 773 (శ 1619)

సి

సింగనాదముపన్ను *simganādamupannu* శృంగనాదము ఊదుటకు నియోగింపబడినవాని జీవితమునకై విధింపబడిన పన్ను *The tax levied for the maintenance of the person who blows the horn or trumpet* స్వస్తి శ్రీమన్మహామండలేశ్వర కాకతియ్య ప్రతాపరుద్రదేవమహారాజులు — మగతల స్థలమందు గుండాయనాయనింగారున్ను అప్రధాని కొండనాయంకులు రౌతు బంటు ముఖ్యమై శ్రీ అవు ళశనాథని నగరి పెనుంగూటానకు వరుంబని సేసెడి కొడంగిసింగనకు ఇచ్చిన ఎంగనాదము వంను H A S 19

సింఘమాసము. *simghamāsamu* సింహమాసము సూర్యుడు సింహరాశిలో సంచరించు నెల *The month in which the sun moves in Leo* శ్రీమదనన్తవర్మ్మ ఎర ప్రవర్ధమాన విజయరాజ్య శకవషం బులు గు నేణ్టి సంవత్సరం ౹౭ బ్రాహి సింఘమాసమున సుక్ల సుక్రవారమునాండు SII X, 674 (శ 1058)

సింధురవాహనము: *simdhuravāhanamu* గజవాహనము *Elephant vehicle* చూడుడు సమరభూపాలవాహనము *See—samarabhūpālavāhanamu*

సింహబృహస్పతి. *simhabrhaspati* సింహరాశిలో గురుడు ప్రవేశించు సంక్రాంతిదినము గోదావరీ పుష్కరపుణ్యకాలము *The auspicious day on which the Jupitor enters Leo Here the Godavari pushkara is meant* శ్రీ మన్మహామణ్డలేశ్వర కోన సత్యరాజాదిత్త చోడగంగ్గ డాకరేమి శ్రీమహాదేవర వడుమటి సత్రము పరదేసి తపస్సులకు గుడ్డవాదిలోని చతుస్సీమములతోంగ్గూడ సర్వ్వకారవరిహారముగా సింహబృహస్పతియు విషువుసంక్రాంత్తిని సప్తగోదావరీతీరమున ధారాపూర్వ్వకము సేం ఇచ్చితిమి SII VI, 1104 (శ 1072)

సింహళిత్య. *simhalitya* గాయిని *Songstress* వీరశ్రీ నరఎంహదేవర సింహాశిత్య లిద్దఅకు దినమున నిద్దుము కూడు రెండు విద్యాలకు పెట్టిన మాడలు ౮

> అష్టౌమాడాః పునర్దత్వా గాయిన్యో ర్మాణయుగ్మకం।
> అన్నం వీరిద్వయం చక్రేవరం స్వస్త్యయనం విభోః।

SII V, 1150 (శ 1212)

సితక్షౌమము *sitaksaumamu* తెల్లనిపట్టువస్త్రము *The cloth woven with white silk* శ్రీత్రిపురాంతకమహాదేవాయ అంగరంగభోగ ధూపదీపనైవేద్య తాంబూల శ్రీగంధ కుంకుమ కస్తూరి కప్పూరాగరు సుగంధ ద్రవ్యా ద్యుప భోగార్థం చీనిమహాచీని హంసమాకాలంకృత సిత

ఛామరక్త ఛామ దివ్యనిచయనిచయ సమర్పణార్థం SII X, 465 (శ 1212)

సితచామరము *sitacāmaramu* తెల్లచామరము *A white fan (to wave the head of the idol in a temple)* శిలాన్వయ శ్రీగంగన్నవ మహోద హారాయ చ రౌప్యపాత్రం పానీయ్యపాత్రం రజతార్ఘ్యపాత్రం ద్విపట్టవస్త్రై సితచామరేచ ధేనూశతార్థం పురత్రిస్తే SII V, 1170 (శ 1457)

సిద్ధాయము *siddhāyamu* ఒకవిధమైనపన్ను హెచ్చుతగ్గులులేక ఒకే సారి ప్రభుత్వము నిర్ణయించిన భాగదేయము గ్రామకూటము దేవభోగ ములపై రాబట్టుపన్ను *Tax fee (B) Fixed assessment in accordance with revenue records, a tax realised by the village assembly from toe devadana lands (M E R 1917 18 P 143)* (1) ఊరిస్వాముల్ ఇచ్చినస్తితి రెణ్డువ డల పట్ట నాపురకులరియుడగు తెఱయసిద్ధాయంబురణ్ణు దనపరాధంబును సర్వ్వ బాదపరియారువు ఊరుదాయసెసి ఇచ్చి అం సా ప ప సం ౨౨ సంచిక ౫ (2) యదతోన్నసిద్ధాయావేంకాయభిన వాదికం యచ్చ క్రీడోఅశుల్కనామకం యచ్చవణిగ్భ్యః పూర్ణోపజీవిభ్యశ్చ రాజగ్రాహ్యం తత్సర్వం పరిగృహ్య EI V, 10 (శ 1024) (3) గంగగాం డచోడవలనాణ్టి అణ్ణమూరియల మునిద్ధయనమస్తాయ అంతరాయ అభినవాయములు నర్వ్వసంపదలుగణ్డులోపుగా దేవభోగముసేసి శ్రీ భీమే శ్వరమహాదేవరకు హాలిబలియర్చనలకుంగా నిచ్చి శిలాశాసనము వెట్టిం చిరి SII VI, 1268 (4) ఇపన్నసకు సిద్ధాయము SII VI, 114 (5) నాలుగుస్తానంబులవారును దీనికివక్రంబువచ్చువారు వేపుర్గవిలల శారవాసియు వచ్చినవారు తోణ్టయినిల్పట్టునకు సిద్ధాయంబు రెండుగ ద్యలు ఎర్రోక్కపున్నమం బెట్టువారు SII X, 597 (6) శ్రీమన్మహా మండలేశ్వర రామరాజు శ్రీరంగరాజులుం గారిపుత్రులైన యరందిరుమ లరాజయ్యదేవ మహారాజులుంగారు మానాయంకరానకు పాలించ నవ ధరించిన కొండవీటిరాజ్యంలోను మంగళగిరి శ్రీనరసింహుల దిగువతిరుపతి స్థలానం గాపుర మున్న నానావర్ణాలప్రజలకున్ను పన్నుసిద్ధాయాలు సుంకసూత్రాలు కట్నంగానికలు రదెలు వెటివేములు మొదలైనవచ్చి చత్రిస్యావేదనలున్ను త్రివాచకంగా మానితిమి SII IV, 709 (శ 1480)

సిద్ధార్థి *siddhārdhi* సిద్ధార్థినామసంవత్సరము *The fifty third cyclic year of the Indian Calendar* స్వస్తి శకవర్షంబులు ౧౧౮౧ అగు నేంటి సిద్ధార్థి సంవత్సర చైత్ర శు ౧౫ మం। నాంటి దవనపర్వ నిమిత్తమున శ్రీత్రిపురాంతక శ్రీమహాదేవర అఖండదీపాన కిచ్చిన మో దాలు ౨౫ SII X, 362, (శ 1181)

సిద్ధిరస్తు *Siddhirastu* (సం సిద్ధిః+అస్తు) వాంఛితప్రాప్తి యగు గాక జయమగుగాక శాసనప్రారంభమునఁ జెప్పఁబడెడి వాక్యము *Let there be attainment of object, prosperity or success A benedictory expression at the beginning of the inscription* శాసనప్రారంభము— (కళింగాధిపతి) శక్తివర్మ రాజోలుశాసనము EI XII, 1

సియానెత *siyāneta* గాయిని *Songstress* శ్రీ గోపీనాథదేవర విత్తేత్రాలు రంగభోగాలవారి జీతరాలులు సియానెతలు ౧౦ కు ఖ ౨ న ౧౦ SII X, 422 (శ 1191)

సిరస్థాయి *sirasthāyi* చిరకాల ముండునది *Everlasting* శ్రీమ త్రిభువనమల్లదేవర విజయరాజ్య ముత్తరోత్తరాభివృద్ధి ప్రవర్ధమాన మాసాంద్రార్కతారకం సిరస్థాయిగా SII IV, 1250 (శ 1044)

సిల్లఅసుంకము *sillarasumkamu* చిల్లరవస్తువులపై విధింపబడు పన్ను *Miscellaneous dues of fees* ప్రతాపరుద్రదేవమహారాజులు పృథ్వీరాజ్యము సేయంగాను గుండ్లేటి దక్షిణానకటువది రామనాథదేవరకు రడ్లూకాంపులూరు సెట్లూను పదునెనిమిది జాతుల వారాూం గూడం జేసినధర్మము వంగ్గము సిల్లఅసుంకము లేకుండా నిస్తిమి NI Ongole, 58 (శ 1232)

సీ

సీతుంగాలము *sītumgālamu* శీతకాలము *Winter season* ఇంద్ర సీతుంగాలమునకు అగుష్టియుడాకాలమునకుం జరివంద్దిరియుం బెట్టించి SII V, 1342

సీసము. *sīsamu* లోహభేదము *Lead* శ్రీవీరభద్రేశ్వర దేవరఅంగ రంగభోగానకు గంధ్యంవారూను తగరం వారూను మూనెఅవారూను ఇచ్చిన ఆయము తగరమునందు సీసమునందు రాగిఅందు తులానపలమెడు SII VII, 734 (1228 A D)

సీమ *sīma* రాష్ట్రపరిపాలనా విభాగము *An administrative division* అమ్మనబ్రోలి సీమలోను మా నాయంకరానకు సాగివచ్చి నూతల పాటినం చెరువు NI Ongole, 131

సీమము *simamu* మేర సరిహద్దు *Boundary* అరియపట్టనమున విడ్చిన ఊడ్పునేల పడువుట్లకుం జతుస్సీమములు ప్రమల ఆవకుం దుప్పణన అలము సీమము దక్షిణము మావిణ్డివాడ పొలగరున సీమము పడుమట గరువసీమము ఉత్తరమున ఎఱసీమము SII IV, 1364 (శ 1049)

సు

సుంకగుత్తకాడు *sumkaguttakādu* సుంకమును రాబట్టుకొనుటకు గుత్తతీసుకొనువాడు *A person who takes the contract for the collection of fees* అనవోతాయరెడ్డింగారి కుమారుండు కొమరగిరి రెడ్డిగారు పృథివీరాజ్యము సేయుచుండు। చొక్కన సింగనంగారిని తంగ్గెడ యేలంబెట్టినను। ఆనంతగిరి శ్రీనరసింహ్యానికి సుంఖగుత్తకాండ్రు యిచ్చిన మరియాద యేటేటేపునను అనంతగిరి శ్రీనరసింహ్యానిదర్శ నింప్పను అంనివర్ణాలాను వచ్చిన వారికి పుటుకూలి గొనకుండ్డానుంను దేవరసీమకుంగల పసురము వెయ్య గొట్టె మేంక కొలుచులు యిటువంట్టివి అంమినం గొంనను సుంఖాలు లేకుండా నిచ్చిరి SII X, 565 (శ 1318)

సుంకపుతలారి *sumkaputalāri* సుంకపుతలారికము సుంకమును వసూలుచేయుటకు నియమింపబడిన పర్యవేక్షకుడు *The superintendent or officer appointed to supervise the colleetion the collection of tolles and fees,* శ్రీ వీరప్రతాపదేవరాయమహారాయలు తిరుపతిమార్గహేను అంమికొని సరకులకు ఫాల్గుణ శు ౧౦ మొదలు ఆ బ ౧ తుదగాను ది ౩ లోనున్న పెండ్లికి యూకలూనున్ను బండిశానిసెలు గుఱ్ఱాలు యెద్దులుం బసులు యెనుపశులు మొదలైనజీవధనాలున్ను నానా ధాన్యాలున్ను రసవర్గాలు చీరసరుకులు మొదలైనటువంటి రమ్యమైన సరకులకున్ను సుంఖపుతలారి దేవలం తీరువ సుంఖకము తలారికట్నం నగరి కట్నంనుచితముగాను మాని సర్వమాన్యం సేసిరి NI Ongole, 132 (శ 1366)

సుంకము. *sumkamu* శుల్కము *Duty on goods, custom, toll* (1) వ్వస్త్యస్తు-పహిండిపాటి సుంకమూ పెండ్లితెలయును రాజేంద్రచోడ మహారాజుల స్వధమ్మార్థవుగా నిచ్చితిమి SII X, 135 (శ 1077) (2) శ్రీమత్ప్రసన్న కేశవదేవరకు కొలవేంటిసుంకము గణపతిదేవమహారాజులకు ధమ్మార్థవుగాను ఆచంద్రతారకముగా నిచ్చితిమి SII X, 317 (శ 1170) (3) శ్రీరఘునాయకులస్థలం చదలువాడగ్రామానను అంమ్మె పదార్థాలకున్ను ధాన్యాలకున్ను వచ్చే అద్దంకి అమ్మనంబ్రోలి సీమల అడగడ సుంఖము మూలదీపాలున్ను శ్రీరఘునాయకుల స్థలసుంఖ్యన్ని ఖాతకట్నమున్ను శ్రీరఘునాయకులకు సమర్పిస్తిమి గనుక స్థానంవారే సుంఖము రఘునాయకులకు నగరికి అయముశేశి కొనుకాపోయి వర్తకులకు రెండు సీమల సంఖ్యాలకుంన్ను చెల్లుంజెల్లుపెట్టువారు రఘునాయకుల నిత్యనైవేద్యాలకు కొండవీడుశీమలోను కొనితెచ్చేవడ్లు మోదలైన పదార్థాలకున్ను తిరుణాల్లకు కొనితెచ్చేవడ్లు మొదలైన పదార్థాలకున్ను తిరుణాల్లలో వర్తకులు అమ్ముకోనుతెచ్చే పదార్థాలకున్ను తిరుణాళ్లలో వర్తకులు కొనుక్కపోయే పదార్థాలకున్ను అద్దంక్కి అంమ్మనంబ్రోలి శీమలసంఖ్యం మూలవీసాలుమానితిమి NI Ongole, 31 (శ 1481) (4) చదలువాడ శ్రీరఘునాయకులకు చదలువాడ మల్లవరము అలవలపాడు మోదలైనగ్రామాల అడ్డగడసుంకం విహితకట్నాలు స్థలభరిశాలు సుంకంమూలవీసాలుబడి మోదలైన సుంకఆదాయము దానధారాపూర్వకముగాను సమర్పించిరి NI Ongole, 29 (శ 1488) (5) పరవిలాతులనుండి పేటకుతెచ్చేయందుకున్ను" పేటనుండికొనుక్కొని పోయీయందుకున్ను సుంక్కము కందులు వులువలు బుస్తిధాన్యముగొనె ౧ కి ర్ ౦ । కాయధాన్యము బియ్యము గొనె 1 కి ర్ ౦ ॥ నువులుప్రత్తి గోధుమలు గొనె 1కిర్ ౦ ।॥ కంట్లం ౧ కి దూది చిరివేరు మొట్టడానికి బెల్లం పంచధార కొబ్బెర ర్ ౧ ।॥ పొదివిరివేరికి పోంకలుమిరియాలకు ౯ ౨ (క)ఖాదంకు ర్ ౧ ॥ అలిఆకుకురె ౧ । ఇనతులకురెం ।॥ నగ ౧ కి నూనె నేతికి ర్ ౧॥ నీలి బిల్లలకు ర్ ౦॥ మణుంగు ౧ కి వెల్లనూలు నీలిబిల్లలకు ర్ ౦ ॥ అల్లం మద్ద చెక్కకు ర్ ౦= ఆకులుమావటం ౧కి ర్ ౦ । గుఱ్ఱము బండ్లు శానిశబండి గొఱు మేంకల క్రయం గ ౧ కి ౯౧ యెద్దు యెనుమున ౧ కు ౯ ౧ ఆవుకోడెయెనుబోతున గ ౧ కి౯॥ పచ్చడం ౧ కివెల్లకు కాసులు ౨ గరీబుచవుడాగార్లకు సుంకం అర్ధము పేటకువచ్చేవారికి పోయీవారికి యిక్కడసుంకం తెరిడిగడిలేదు కరణీకవర్తన ౪౦ రాజుకు గొనె ౦కి కాసు ౧ పకీర్లఅన్నవస్త్రాలకు మాఖు వేయించను చలివెందిరిలు పెట్టించను మొదలైన ధర్మాలకు గొనె ౧ కి కాసు ౧ SII X, 753 (శ 1522)

సుంకసూత్రాలు: *sumkasūtrālu* సుంకమును చెల్లించుటకై చేయు ఏర్పాటులు *The rules for the levy of fees* శ్రీమన్మహామండలేశ్వర రామరాజు శ్రీరంగరాజుంగారి పుత్రులైన యరందిరుమలరాజయ్యదేవమహారాజులుంగారు మానాయంకరానకు పాలించ నవధరించ్చిన కొండవీటిరాజ్యంలోను మంగ్గళగిరి శ్రీనరసింహ్యాల దిగువతిరువతి స్థలానం గాపురమున్న నానావర్ణాల ప్రజలకుంన్ను పన్నుసిధాయాలు సుంకసూత్రాలు కట్నం గానికెలు రదెలు వెటివేములు మొదలైన వచ్చి చత్రిన్నా వేదనలుంను త్రివాచకంగాను మానితిమి SII IV, 709 (శ 1480)

సుంకాధికారులు *sumkādhikārulu* సుంకమును రాబట్టు అధికారులు. *An excise officer, a chief collector of customs, a custom house officer (W)* శ్రీమన్మహామండలేశ్వర కందూరి ఉదయనచోడ మహారాజుల సుంకాధికారులు శ్రీమతు కిబ్బశెట్టిమేల్వశెట్టి దండనాయక నల్ల సిద్ధయ యఅసిద్ధమయ్యలు కోడూరిశ్రీస్వయంభూ సోమనాథదేవరకు రెండునందాదివియలకుం గొసని నివేద్యానకుం గంగాపురమువద్ద సుంకాన నడపముగాను నెలకు ఖ సేసి కోడూరి గోకర్ణసింగరూక లిచ్చిరి తె శా ఇ శా 6 (శ 1084)

సుంక్యఅధికారి *sumkyaadhikāri* సుంకములరాబట్టు ఉద్యోగి లేక అధికారముగలవాడు *An officer or superintendent of tolls and fees* శ్రీవీరనారాయణదేవుని రంగభోగము ఆచంద్రార్కస్థాయిగాను చెల్లను ధారాపూర్వకమై యిచ్చిన మేరలు ఫ నెమందు సుంక్యఅధికారిరె ౧౦ క్రోనాల సుంక్యఅధికారి రె ౧౦ SII. X, 528. (శ 1241)

సుంఖవిహితకట్నము *sumkhkhavihitakatnamu* నిర్ణీతమైనసుంకాధికట్నములు *The prescribed fees or tolls to be paid* శ్రీమన్మహామండలేశ్వర శిద్ధిరాజు తింమ్మరాజయ్య మహారాజులుంగారు కొండ్డవీడు పాలింపుచున్న వుండ్డంగాను మందపాటి అప్పలరాజులుంగారు సిద్ధిరాజుతిమ్మరాజయ్యవారికి పుణ్యముగాను అమ్మనంబ్రోలిశీమలోని చదలువాడస్థలమందు నిలిపిన శాసనస్తంభక్రమ మెట్లన్నను శ్రీరఘునాయకుల స్థలం చదులువాడగ్రామానను అంమ్మెకొనే పదార్థాలకున్ను ధాన్యాలకున్ను వచ్చే అద్దంకిఅమ్మనబ్రోలిశీమల అడ్డగడసుంఖము మూలవీసాలున్ను శ్రీరఘునాయకుల స్థలము సుంఖవిహితకట్నమున్ను శ్రీరఘునాయలకున్ను సమర్పించస్తిమి గనక వారేసుంఖము రఘునాయకుల నగరికిఆయముశేశి కొనుకోపోయి వర్తకులకు రెండుశీమలసంఖ్యాలకున్ను చెల్లుంజెల్లువెట్టు రఘునాయకులవారు నిత్యనైవేద్యాలకు రెండుశీమలాను కొనితెచ్చేవడ్లు మోదలైనపదార్థాలకున్ను తిరునాల్లకు కొనితెచ్చేవడ్లుమొదలైన పదార్థాలకున్ను తిరునాళ్లలో వర్తకులు అమ్ముకోను తెచ్చేపదార్థాకున్ను తిరుణాళ్లలో వర్తకులు కొనుక్కపోయే పదార్థాలకున్ను అద్దంక్కిఅమ్మనంబోలిశీమల సుంఖంమూలవీసాలు మానితిమి తిరుణాళ్లమహోత్సవం ధ్వజారోహణం మొదలు ఫాల్గుణ బ ౩౦ యీపర్యంతం చదులువాడ

స్థలమందు రంకుతలాలికాలు మానితిమి SII V, 511 (శ. 1481) NI Ongole, 31

సుంనపనులు *sumnapanulu* వెల్లవేయుకార్యములు. గచ్చువని *White washing or plastering with lime* రెంటూరిచిట్టమరుసుంగారు కాకాండిని అంగడివీరేశ్వరునింన్ని భద్రకాళినింన్ని। ప్రిషభేశ్వరునింనిం తేయించ్చి ప్రతిష్టలుచేసి। గర్భగ్రహం కళ్యాణవేది మొదలైనవి కట్టించ్చి సుంనపనులు సేయించి SII IV, 702 (శ 1440)

సుకృతము. *sukrtamu* పుణ్యము *Religious merit* శ్రీమల్లికార్జునదేవుని అంగరంగభోగాలకుంన్ను సత్రభిక్షాలకుంన్ను నియతిసేసి క్రితయుగ త్రేతద్వాపారకలియుగాల చక్రవత్తులుంన్ను మండలేశ్వరులుంన్ను రాజులున్ను వాయంకులూను మన్యనాయంకులూ సాటిగాంగల భక్తిజను లైన ధర్మ్మపరులు తమకు సుకృతాత్థమ ఇచ్చిన ఊడ్ల చెఱువుల గుడ్డవ్రిత్తుల SII. X, 504 (శ 1285)

సుఖవాసి: *sukhavāsi* ఇల్లువాకిలిమొదలగు స్థిరనివాసము లేక వర్తక వ్యాపారము పైగాని భూమికౌలునకిచ్చి దానిఫలభోగము పైగాని జీవనముగడుపువాడు *A person who is not bound by any particular spot by the possession of houses or lands but lives comfortably by trade or industry, person who lives by the produce of rented lands* (W) ఏకలాసఖానునింగారు అద్దంకిసీమలో ధర్మవరమునందు తనపేర యెకలా సఖానపురమని పేట గట్టించి యీపేటకుకౌలువివరం। తురుకలు దొరలు బ్రాహ్మణులు కరణాలు సుఖవాసులు చెలికిడున్ని పండించిన ధాన్యం రాజుకు పాలు ౧ కు శానకుపాళ్లు ౩ SII, X, 748 (శ 1499)

సుఖసంకథావినోదము. *sukhasamkadhāvinōdamu* సామంతాదులతో సంతోషవిషయకమగు ప్రసంగకాలక్షేపము ప్రభులక్షణము వినోదము *Pleasure of an agreeable or friendly interchange of conversation with feudatories, a kind of royal attribute or pastime* సమస్తభువనాశ్రయ శ్రీపృథ్వీవల్లభ మహారాజాధిరాజ పరమేశ్వర పరమభటారక సత్యాశ్రయ కులతిలక సలుక్యాభరన శ్రీమత్త్రిభువన మల్లదేవరు జన్నాధపురమువీటిన సుకసంకాదావినోదమున రాజెంబుసేయుచున్నండి SII. V, 51.

సుగంధపుష్పవనమాల: *sugamdhapuspavanamāla* సువాసనగలిగిన పుష్పములతో గుచ్చినదండ *A garland made of fragrant flowers* శ్రీవరదగిరి శ్రీపాదములు తమకు సభీష్టసిద్ధిగాను శ్రీనరసింహాధునిసన్నిధిని సుగన్ధపుష్పవనమాలలు తెచ్చిసమప్పింంచుటకు SII VI, 941 (శ 1221).

సుచిమనసి: *sucimanasi* సన్యాసులు *Mendicants* శ్రీమత్వల్లభ రాజుల దేవులా .యేమాలు విరిపతితి నూశెన్నణ్ణకును ఇచినదత్తి . . తయకునకు తూమెండుప్రలూను మానెణ్డునెయియును మేయు సుచిమనసు [illegible] ప్రలూను అడమానెణ్డు శెయుఇచ్చువరు SII X, 29

సుదర్శనశిలాస్థాపనము. *sudarśanaśilāsthāpanamu* సుదర్శన చక్రాంకిత మైన సరిహద్దురాయి *Boundary stones set up with the seal or stamp of Sudarsana Chakra* చూ సంధ్యావందన మంటపము *See samdhyavamdana mamṭapamu*

సుధాకర్మ. *sudhākarma* వెల్లవేయుట సున్నమువనిచేయుట *White wash, plaster* అస్య సమస్తభువనాశ్రయాఖ్య దేవాలయస్య దీపమథా కమ్మా సత్రనివేద్యనిమిత్త (రెండవఅమ్మరాజు) EI XXIII, 25.

సున్నము. *sunnamu* వెల్ల *White wash* బెజవాడమల్లీశ్వర శ్రీమహాదేవరకు శ్రీమనుమహామండలేశ్వర చాగిపోతరాజులు ఆచంద్రతారార్కముగాం కొండపడ్మటి ప్రాంతజక్కమమవూండి అందురెండువాడ్లను నొంచెడ్లపురమును సున్నమునకు నిచ్చితిమి SII IV, 748 (శ 1121)

సున్నమువెట్టు *sunnamuveṭṭu* వెల్లవేయు *To white wash* నరేంద్రేశ్వరదేవరగుడికి సున్నమువెట్టి నారాయణదేవర బ్రహ్మదేవరలం బ్రతిష్టలుసేసి పరివారదేవతలగుడ్లకు సున్నమువెట్టి SII X, 544.

సుపర్వగోత్రము *suparvagōtramu* ఒకానొకవిశ్వకర్మకులగోత్రము *The lineage of a goldsmith's caste* విశ్వకర్మవరోన్నద్భవులైన సుపర్ణస్యాగోత్రోద్భవ ఆపస్తంభసూత్రులైన అద్దంకినాయకుండు వీరప్ప పౌత్రులైన అక్కనపుత్రుండును శాణాలింగన యిచ్చినభూదాన ధర్మశాసనపత్రికె NI Ongole, 83 (శ 1327)

సుబా *subā* (హిం సూబా) రాజ్యము రాష్ట్రము *A province* సువాలాలాయింగారు చెప్పన్నదేశాలకు పాచ్చాయి చేస్తువుండంగాను అమారతు అయాలతుపనహామొకద్రబుల హాజరతు సుబేదారుల జెహద హైదరాబాద్ను సుబాచేస్త ఉండంగా హారిసాయిబులు యినాయతుఖాను బిపిణి ఫౌజుదారు సరుకారు గురంకొండ్ల SII. X, 772 (శ 1618)

సుబేదారు. *subēdāru* (హిం సూబేదార్) రాష్ట్రపతి సైనికోద్యోగి. *Governor of a province a native military officer holding the rank of a captain* (F) అయాలతు పనహామొకద్రబుల హాజరతు సుబేదారుల జెహద హైదరాబాద్ను సుబా చేస్త ఉండంగా SII X, 772. (శ 1618).

సుమతి *sumati* ద్వైతమతావలంబకుల బిరుదనామము *A standing designation of the followers of Dwaita school* శ్రీకమలవిలాసల హారిపాత్రం కరిప్రొన్మిలత్ క్లేశక్లిష్టజనేఖలతితతలేసంతైనబోధోదయే। స్వీయశ్రీపదపంకజైకశరణాన్ సంరక్షతుం సన్మనిర్గాతః శ్రీపురుషోత్తమాభిధ మహాతీర్థసుమత్యగ్రణీః। *Srikurman Inscription of Narahari Tirtha* EI VI, 25. (శ 1208)

సురంతి: *suramṭhi*, సురటి—పట్టువ విసనక్ర (శ ర) చామరము *A whisk* అరయసహస్రనామచర్చన చామరంబును పంకణమును మరి ఘనసురంతియు .భోగశేవల షోడశోపచార సమేత మైన పూజల సల్పెమాన్యదగుచు SII V, 1212 (శ 1180).

సురత్రాణి. *suratrāṇi* సురథాణి ప్రభువు *Ruler, lord* అరివీరా సురత్రాణి శ్రీగిరి వాంధునికి NI Rapur, 78 (శ 1328)

సురత్రాణులు: *suratrāṇulu* సుల్తానునకు సంస్కృతీకరణము *The sanskritised form af Sultan* (1) హిందురాయ సురత్రాణో దుష్ట శార్దూలమర్దనః NI C P 10 (శ 1450) (2) శ్రీమతు దావు సురత్రాణులు సర్వబలైవ మారదత్తంగారు NI Atmakur, 43 (శ 1609)

సురపతితిథి *surapatitithi* సురపతి=ఇంద్రుడు ఇంద్రుడు సప్తమి తిథికి అధిపతి సప్తమితిథి *The seventh lunar day of which Indra is the lord* శరగుణరవి మితశక సమానిత పుష్యసురపతితిథియును గురుదినమును SII IV, 952 (శ 1135)

సురభిమాడ. *surabhimāda* మాడవిశేషము *A kind of māda* పురవరిమంచిపెగ్గడ కొండ్డపోతిదేవికి పెట్టిన అఖండదీప మొక్కండ్టికి పెట్టిన సురభిమాడలు ౫ SII X, 713 (శ 1127)

సురభులు. *surabhulu* (సం సురభిః) సురభి ఆవులు సురభులు ఆవులు *Cows* వీరిడ్చిన సురభులు ౩౫ నును ఇద్దేవర సన్నిధానమున తత్త్వము కలుతం గుడువంగల శివయోగులు పదుణ్డ్రికు బేరొక్కనికిం బదియెన్మిది యైన డంగుంబ్రాల కుంచ్చములన్ SII IV, 1288

సురాగారము *surāgāramu* దేవాలయము *A temple* ఆరుద్రేశ్వర దేవా। గారసమీపంబునందు గవనీయ్యసురా। గారంబు సేసి నిల్పితి। గౌరి వల్లభుం ద్రిణేత్రుం గామాంగహరును। H A S 13 56 (శ 1092)

సులతాని. *sulatāni* (హిం సుల్తాన్) *Sultan* మహామందుసాహు సులతాని నిజహితుం డైన మనసద ఏలికుతుపనమల్క ఒడయులుంగారు SII X, 743 (శ 1452)

సువర్ణకంఠాభరణము *suvarnakaṃthābharaṇamu* బంగారు గొలుసు *A golden necklace* గోపాలమహాసేనాపతులకొడుక్క నారాయణసేనాపతులు కళింగదేశపరీతులై వచ్చి శ్రీసింహగిరియందు చేసిన ధర్మ్మ్యవులు రత్నఖచిత మైన సువర్ణకంఠాభరణ మొకండును "మణిగుణగణితాంకణసౌవర్ణభూషాం" SII, VI, 904. (శ 1213)

సువర్ణకలశము. *suvarnakalaśamu* దేవాలయశిఖరముపై పెట్టుబంగారుకలశము *The gold vase as the pinnacle of a pagōda-tower* శ్రీమతువేమయరడ్డింగారు తమతమ్ముండు మల్లయరడ్డింగారికి అక్షయపుణ్యముగాను గుడిమీంది సువన్నకలశాలు ఐదున్ను వహించివట్టమున్ను సమర్పణ సేసిరి SII VI, 243 (శ 1267)

సువర్ణఖచితము. *suvarnakhacitamu* సువర్ణము+ఖచితము బంగారముతో బొదుగబడినది *Fastened with gold* చోడవంశోద్భవు లైన శక్తిరాజుంగారి కుమారుడు అనదేవమహారాజు శ్రీమద్దాణామపురాధీశ్వరుం డైన శ్రీభీమేశ్వర శ్రీమన్మహాదేవుని గుడిమీందని సువర్ణఖచితము

శేసి సువర్ణవృషభములాను సువర్ణకలశమున్ను ఆచ SII IV, 1347 (శ 1326)

సువర్ణవృషభము *suvarnavrsabhamu* బంగారము+వృషభము బంగారముతో జేయంబడిన నంది *A bull made of gold* చూ సువర్ణఖచితము *See suvarnakhacitamu,*

సువర్ణాదాయము *suvarnādāyamu* రొక్కరూపముగాం జెల్లించు పన్ను *Rent or revenue receivable in money not in kind(W)* కాకతీయప్రతాపదేవరుద్రరాజులు పృథ్వీరాజ్యము సేయుచుండగాను స్వస్తిశ్రీ మన్మహాప్రధాని పురవరి మహాదేవనాయంకులు శేకుంకెడ్ల అష్టాదశ ప్రజలఅనుమతిని ఆశేకుం బెడ్లఅస్థలము ఊడ్లసువర్ణాదాయము వలనీ భూమింగూలిమాడకు మాడబడిపాతుక లెఖను ఆయూరి మూలస్థానం భోగపాత దేవరభోగానకై ఇచ్చిరి H A S 13-54 (శ 1280)

సువస్తువు *suvastuvu* మంచివస్తువులు ఆభరణములు *Good ornaments Ornaments in general* వీరనరసింహ్యదేవని దేవులైన గంగామహాదేవులు శ్రీకాకొలని శ్రీవల్లభరాయనికి సమర్పించిన సువస్తువులు పిన్నలి ౧ బత్తులు ౨ పద్మతడుకులు ౨ ముత్యాలతిరుణాముల ౧ 'ప్రకటితమకరో దుత్తమై వస్తుజాతైః' ॥ SII IV, 975 (శ 1275)

సుహ్రు *suhi* (ప షహర్) నెల *Month* శార్వరిసంవత్సరనిజశ్రావణ శు ౭ బు సుహ్రూనః॥ SII. X, 753 (శ 1522)

సూ

సూత్రధారి *sūtradhāri* శిల్పకాచార్యుడు *The architect of the temple* (1) నావోజునం తిపోజను మిల్లియ సూత్రధాంగళ్ "ఆదిత్యనిమ్మిత దేవప్రాసాదాయ నావోజులపోతోజు తిపోజు నామ్నే శిల్పకాచార్యాయ దేవప్రతిష్ఠా వేలాయాం నివర్తనషష్టిపరిమితాం ప్రాదాత్" SII X, 66 (శ 1088) (2) మేడాంబికానందనే ప్రిథ్వీం శాసతి వీరకామనృపతౌ శక్రేందుతుల్యక్రమే నాగస్తంభసమున్నతిం పదుచితా మాదిత్యనామాకరోత్। నావోజుతిపోజు సూత్రధారులు॰ SII X 72 (శ 1085)

సూమంతకాహళి *sūmaṃtakāhali* కాహళివాద్యవిశేషము *A kind of trumpet* వీరనసింహదేవరాజుల మహాదేవిగంగాదేవి— మిహ్వారివాయించుటి ఉమాసుందరా బ్రహ్మముహరిన్ని సూమంతకాహళిన్ని వాహించిటి తుళసామాదును SII VI, 1052 (శ 1272)

సూవాసి *sūvāsi* (త చోవాచి) సుఖవాసి భూమిని సేద్యముచేయు కవులుదారు *A cultivating tenant (T L)* (కాకతిరుద్రమహాదేవిశ్రీగోపీనాథదేవర రంగభోగాలవారి జీతరావులు సువాసికివ ౫ SII. X, 422 (శ 1191)

సె

సెజ్జఅవసరము. *sejjaavasaramu* పవ్వళింపుసేవ శయ్యాభోగసమయము *The occasion when the deity is treated to bed and sleep* శ్రీనరసింహ్యనాథనికి ఒడ్డరి అర్జునదేవరవారు ముందు గంచలు కుంచండుగాం గావినపాలు పదిగుంచాలు నిత్యమున్ను నరసింహ్యగోగనవెనక సెజ్జఅవసరాన ఆరగింపను వలకుంబెట్టిన మోదాలు మున్నూఱు 300 SII VI, 789 (శ 1808)

సెట్టి. *seṭṭi* తెలికకులమువారు నామాంతమునపెట్టుకొను బిరుదము *The title assumed by the oil monger caste* (1) కామిసెట్టి అమసెట్టి కొమరిసెట్టి బొల్లసెట్టి చెరసిన తెలకవేవురు SII X, 209 (శ 1124) (2) శ్రీబెజవాడశానను లైన తెలికివేవురు సేసినసమయము కొండిసెట్టి తమతంద్రికిధర్మార్థము SII X, 221

సెట్టి. *seṭṭi* వైశ్యకులమువారు నామాంతమున పెట్టుకొన్న బిరుదము *The title assumed by the vaisya caste* వైశ్యవంశ్యులు గుబేర ప్రాభవులు గొనసెట్టికొడుకు గానిసెట్టి SII X, 82 (శ 1046)

సెట్టిగణాధీశుడు *settiganādhīśudu* వర్తకసంఘనాయకుడు *The head of the mercantile or trading body* ధర్మపట్టనాధిష్టాయక హిమవత్సేతుపరియంత్రశేష్ట శ్రేష్టసెట్టిగణాధీశ ప్రతిపత్తి శ్రీ తైలాభిధానోత్తమ వైశ్యాగ్రహారంబున కమ్మవైశ్యులలోం గమునఎఱ్ఱు కులోత్తుంగచోడ నమున నకర పురుషుం డైన నగరీశ్వర తమ్మిసెట్టి యైన బ్రమ్మిసెట్టికిం SII VI, 136 (శ 1071)

సెనిసెట్లగోత్రము: *senisetlagōtramu* ఒకానొక వైశ్యవంశగోత్రుడు *The lineage of a third caste family* సెనిసెట్లగోత్రకుల జుండు పవ్వలిశమిసెట్టి కొడుకు అమరుపడిరాయండు SII V, 1237 (శ 1272)

సెల్లియ *selliya* చెల్లెలు *Younger sister* శ్రీముద్రాజభూషణమహారాజులకుం సెల్లియ మానకదేవి SII X, 650

సెల్లుపెట్టు *sellupeṭṭu* చెల్లుచూచుకొను సరిపెట్టు *To consider a sum as paid* (వడ్డిధనముతో సంధ్యాదీపము వ్రయము భరించుట యని యర్థము) శ్రీచెన్నకేశవదేవరగుడికి సంధ్యాదీపానకు నిచ్చినది మాడగ ౧ దీనివడ్డికి సంధ్యాదీపము సెల్లుపెట్టి NI Kavali (25) (శ 1166).

సే

సేకు. *sēku* (హిం. షేయిక్) *A chief, prelate* (*F*) మహమందు కులి పాతశానింగార్కి పుణ్యముగాను లాలుఖానునింగారు పొదిలమార్కండసోమయాజులు దీక్షితులుంగారికి ఉప్పుమాతులగ్రామంపకభోగ సర్వమాన్య అగ్రహారంగా నిచ్చెను। ఈ। సేకు ఇస్మాపుణ్యం। ...NI Kanigiri, 22 (శ 1508)

సేనాపతి. *sēnāpati* ఒకవిధమైనపదవి *An officer* శ్రీకూర్మనాథనికి శ్రీకూర్మనాథుని శాంద్రకాంపు ఎనమడలోస్నిత కోమటిమాకు సేనాపతి పెట్టిన మోదాలు ౫౦। SII V, 1160 (శ 1814)

సేను *sēnu* చేను *Field* తనకట్టించ్చిన చెఱ్వువెనకను మఱ్ఱురు సేను SII X, 103 (శ 1059)

సేమంతిపాలు. *sēmamtipālu* మెల్లనివిప్పుసెగపై కాచినపాలు క్వాథక్షీరము *Milk boiled with a continued gentle heat* శ్రీనరసింహ్యనాథునికి నిత్యమున్ను మాపటిధూప అవసరమందు ఆరగింపను సేమంతిపాలు కుంచాలురెంటికిన్ని నిరుతపాలు కుంచాలు ౬

నరహరే ధూపావసానే నిశి। క్వాథక్షార చతుష్టయాఢక మదాత్ సేమంతికాం ప్రేయసే నైవేద్యయగవాం చతుశ్శతమథోవింశచ్ఛి రేశాంబరః।

SII VI, 1124. (శ. 1810)

సేవకుడు. *sēvakuḍu* భృత్యుఁడు లేక సామంతుఁడు *Subordinate or servant* రాయసం అయ్యవరునయ్యవారు కొండ్లవీటిసింహాసనము పాలించంగాను ఆయనసేవకుండు చినబొమ్మనాయండు వీరేశ్వరునికి ప్రాకారముఖమంటపములు సమర్పించెను SII IV, 936 (శ 1458)

సొ

సొచ్చు. *soccu*, కడగు, ఉద్యమించు, ప్రారంభించు *To undertake, to set to work, to commence* శ్రీవిష్ణువర్ధనమహారాజులు వీరసెమ్మాడిదేవరకు చాముదిడ్డికి విజయంచ్చేసి నగరిలో సెజపై విజయంచేసి ఉడ్డి వీరచోడమొనదరయరి విన్నపమువిని పురవరి వారికి నానతిచ్చినవడి రాజనారాయణపిన్నగరాడ్వారి ఉడ్లమఊడ్ల విడిచిన తుది (పని) నేలలను సంవత్స ౩౦ గు ప్రాహి మొదలుంగానం అంత్రరాయ పెన్డాయ ఒమస్తాయములకు సేంట్బెంట్ల నిరువదేనుమాడలు నర మొదలుకట్టి ఆచంద్రార్కముసకు నానతి ఇచ్చినవీరచోడతమ్మాడి పల్లవరయరి ప్రాలతోడ సంవత్స ౩౩ గు ప్రాహిదినములు ౩౦౭ ణందిరువాకెడి పురవరి పొచ్చినవడి SII V, 59

సొన్నటంకము: *sonnaṭamkamu* బంగారుటంకము స్వర్ణటంకము *A gold coin* శ్రీనరసింహ్యనాథునికి నిత్యమును దుపశాలించెలగాను ఆఱుకుంచాలు బియం మడపలికిని శ్రీ భండారమందు పద్మనిధిగాను అయిదుకుంచాలు బియ్యానా సొన్నటంకాలు అయిదు SII VI, 806 (శ 1818)

సో

సోదుమనోహరము. *sōdumanōharamu* భక్ష్యవిశేషము *A kind of edible* రాయలసింహాచలశాసనము నైవేద్యానకు సోదుమనోహారాలు ౮ SII VI, 695. (శ 1441)

సోపస్కరము *sōpaskaramu* ఉపస్కరసహితము ఉపస్కర మనగా సంబారము, గుణధాయకద్రవ్యము *Condiment or seasoning for food an ingredient, Together with the condiments or ingredients* కృష్ణరాయల తిరుపతిశాసనము— తిరువెంగళనాథదేవునికి దినం ౧ కి ఆరగించ్చే అమృతపడినైవేద్యం పళ్యాలు ౧౦ అక్కాలపాయసం మండ్గలు ౨ అప్పవళు ౨ సోపస్కరసహితంగాను ప్రతిదివసమున్ను దేవుండు ఆరగించేటట్టుగాను కట్టడచేసి SII IV, 282 (శ 1436)

సోమగ్రహణము *sōmagrahaṇamu* చంద్రగ్రహణము *The eclipse of the moon* స్వస్తి సర్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధన మహారాజుల ప్రవర్ధమాన విజయరాజ్యసంవత్సరములు ౧౭ నేణ్టి శ్రావణమాసము పున్నమయు శనైశ్చరవారమునాణ్టి సోమగ్రహణనిమిత్తమున SII X, 13

సోమయాజి *sōmayāji* యజ్ఞమును జేసిన బ్రాహ్మణుడు అట్టివానిబిరుద నామము *A title assumed by a brahmin who has celebrated a sacrifice* దామోదరభట్ట సోమయాజి నారాయణభట్టసోమయాజి పార్థసారథిభట్టసోమయాజి సర్వదేవభట్టసోమయాజి EI V, 1((శ 1024)

సోమవారపునిబంధపుపళ *sōmavārapunibhamdhapupala* ప్రతి సోమవారమునాడు దేవునికి కైంకర్యాదుల నొనర్చుట కిచ్చిన నియమిత ద్రవ్యము *A fixed measure of grain etc, granted for the service to the deity on each Monday* పోచువెంకంగారు కొలంకలూరి అగస్తీశ్వర శ్రీమహాదేవరకు సోమవారపు నిబంధపుపళకు పెట్టిన క్షేత్రము ఎనుబందుము లెఖన ౮ SII X, 522 (శ 1240)

సోమవారము. *sōmavāramu* వారములలో రెండవది *Monday* బిదియసోమవారమ్బు పునరు పుష్యమ్బు EI XXVII-42 E (600–700 *A D*)

సోమోపరాగపుణ్యకాలము *sōmōparāgapuṇyakālamu* సోమ+ఉపరాగ+పుణ్యకాలము చంద్రగ్రహణపుణ్యకాలము *The auspicious time of lunar eclipse* వెలుగోటి కస్తూరి రంగపాతి నాయనింరుగా నిత్యఅఖండమునకు సోమోపరాగ పుణ్యకాలమందు సమర్పించినారు NI C P 12 (శ 1860)

సోల *sōla* తవ్వలోసగము ఒకపరిమాణము *A measure of capacity* ఏడాదికిని తోంటగుత్త నాలు ౪ మాడలున్ను రెండు ౨ చిన్నలకున్ను పాలుపెరువుకుంచనకున్ను ౪౦ రెండు మాడలున్ను అయిదు ౫ చిన్నులు బియము సోలకున్న చిన్నలు ౪ పఱుకలు ౪ SII VI 812 (శ 1812)

సౌ

సౌమ్య *saumya* సౌమ్యనామసంవత్సరము *The forty third cyclic year of the Indian Calendar* స్వస్తి శకవరుషంబులు ౧౧౭౧ అగునేంటి సౌమ్యసంవత్సరము ఉత్తరాయణసంక్రాంతినిమిత్తమున. SII X, 327 (శ 1171)

స్త

స్తలకరణము *stalakaraṇamu* ఇరువది లేక ముప్పదిగ్రామముల కరణము *An accountant for a sthala* శ్రీమహాదేవి చెఱ్ఱ చన్న కేశవపెరుమాళకు పూర్వద్వారపాలకులను బయ్యెనప్రెగడ కటకరాజుంగారికొమారుడు బయ్యెనప్రెగడంగారు చేయించ్చినవి ఇలమయితేను ఆయనకుమారుండు కోండ్లపల్లిస్తలకరణము బయ్యెన ప్రెగడ గోవింద్యరాజు మహాపాత్రులుంగారు చేయించిన వరుంబని SII X, 736 (శ 1448)

స్తలసుంఖకటనము *stalasuṅkhakaṭanamu* దేవాలయమునకు చెల్లించవలసిన సుంకముకానుక *The present of tax or tolls to the temples* శ్రీమను మండలేశ్వర రామరాజు కోనప్పయదేవ మహారాజులయ్యవారు పెనుగొండ శ్రీలక్ష్మీనారసిహ్వదేవనికి నందదీపంనకు సమర్పించిన స్తలసుంఖకటన అచేనాలుగురూకలు నాలుగుతారాలు SII VII, 573

స్తో

స్తోత్రపాటనిబంధము *stōtrapāṭanibaṃdhamu* దేవునియెదుట నిత్యము స్తోత్రపుపాటపాడుటకుఁ జేయబడినవర్తనము. *An endowment for singing hymn of praise before the deity* మంగిపూండి ముమడినాయందు శ్రీనరసింహ్వనాథునికి నిత్యమున్ను కొలువను కొలుపులు పతినొకండు సమర్పించెను మేగాపుచింగునాయుని వశానను స్తోత్రపాటనిభంధం ఒకటి SII VI, 1090 (శ 1810)

స్తోత్ర *stōtra* దేవాలయమున స్తోత్రపాఠకుడు *Person who sings hymns of praise in a temple)* శ్రీభావదేవరగుడి భణ్డారి మదుసూదనుండును తిరుమంజనవెల్లిమూర్తిః భట్లును స్తోత్ర కేశవ భట్లును SII VI 200

స్త్రీ *strī* ఆడుది భార్య *Woman Wife* నీలీశ్వరదేవరకు ఎఱపోతసెట్టికొడుకు ప్రోలిసెట్టియు ఇతనిస్త్రీ ప్రోలమయుం బెట్టిన అఖండవత్తిదీప మొక్కణ్టికిమాడలు ౫ SII X, 677 (శ 1058)

స్త్రీహత్య. *strīhatya* స్త్రీవధ *The murder of a woman* యీధర్మానకు యవ్వరుగనక తప్పినాను గోహత్య బ్రహ్మహత్య స్త్రీహత్య మొదలైనపాప లు శేసినదోషానం బోయినవారు SII IV 280 (శ 1478)

స్థ

స్థపతి. *sthapati* శిల్పి *An architect* శ్రీవిశ్వేశ్వరశివాచార్యుల శాసనము —

ఏతే స్థపతి సంయుక్తాః కారునాపిత శిల్పినః

దశవృక్ష కృత్యం కుర్వాణా భటాస్స్య వ్వర్ణరముష్టిభిః।
SII X, 395 (శ 1183)

స్థలకరణము. *sthalakaranamu* ఇరువది లేక ముప్పది గ్రామముల కరణము, *The accountant for twenty or thirty villages* (1) శ్రీ కొమార హంబీరదేవు మహాపాత్రులు ఇచ్చిన ధర్మ్మశాసనం। క్షేత్రం కేసరిపాటిని నమారాధకులకు ఖ ౪ స్థలకరణాలకు ౫ ౧ పూరకరణానకు న ౧। SII X, 740 (2) యి శాసనం స్థలకరణ గోవిందరాజు గోవరాజు మహాపాత్రులు శాసనకంఠ SII X, 743 (శ 1452)

స్థలభరితాలు *sthalabharitālu* దేవాలయస్థలములకు విధింపబడు పన్నులు లేక సుంకములు *The taxes or fees levied on the articles brought for sale on lands round the temple* శ్రీ రఘునాయకులకు చదులువాడ మల్లవరము అలవలపాడు మోదలైనగ్రామాల అడ్డగడసుంకం విహితకట్నాలు స్థలభరితాలు సుంకం మూలవీసాలు బడి మొదలైన సుంక ఆదాయము రంగపరాజయ్యదేవ మహారాజులుంగారు చదులువాడ శ్రీరఘునాయకులకు ప్రథమైకాదశి పుణ్యకాలమందును సమర్పించిరి NI Ongole, 29 (శ 1488)

స్థలభరితాలు *sthalabharitālu,* స్థలగ్రామములందు విధింపబడిన పన్నుపర్యాయాలు *All taxes and fees levied in the villages pertaining to the sthala Sunkas from the residents of sthala* శ్రీరఘునాయకులకు చదలువాడ మల్లవరము అలవలపాడు మోదలైనగ్రామాల స్థలభరితాలు మొదలైన సుంకఆదాయము NI Ongole, (29) (శ 1488)

స్థలము *sthalamu* ఇర్వది లేక ముప్పదిగ్రామములు గల రాజ్యవిభాగము *A tract, or district a subdivision* కాకతియ్య ప్రతాపరుద్రదేవరాజులు కమ్మనాంటిలోని రావినూంతుల స్థలమున బ్రమ్మాని పాటం గట్టున NI Ongole, 129 (శ. 1215)

స్థలము *sthalamu* దేవాలయప్రాంతము దేవాలయము *The station or the ground belonging to the temple, temple* శ్రీ రఘునాయకుల స్థలం చదలువాడ గ్రామానను అంమ్మికొనే పదార్థాలకున్ను ధాన్యాలకున్ను శ్రీరఘునాయకుల స్థలము సుంఖ్యన్ని శాతకట్నమున్ను శ్రీరఘునాయకులకు సమర్పించిస్తిమి NI Ongole, 31 (శ 1409)

స్థలవృత్తి *sthalavrtti* దేవాలయమున కిచ్చిన వృత్తి *The endowmetnt the temple* ఏకాస్థలవృత్తయ। అష్టభోగోపభోగేన దేవేనైవోపభోజ్యాః అవాన్తరబాధాభ్యః రాజాభిరేవరక్షణీయా॥ SII X, 66 (శ 1088)

స్థా

స్థానపతి. *sthānapati.* గుడిపారుపత్తెదారుడు *The manager of a temple* (1) స్థానపతులు నారుద్రదేవర ముదిసెలి నుప్పనాయకుణ్డు శ్రీభీమేశ్వరమహాదేవరకు నిచ్చిన ఆఖండవర్త్తిలోహడివియ ౧, SII IV, 1013 (శ 986) (2) వేయిమ్రాంకులపట్టు శ్రీనూరీశ్వరమహాదేవరకు స్థానాధిపతిప్రోలయభట్టు దేవభోగ మిచ్చె SII X, 69 (శ 1034) (3) ఈధర్మ్మువు స్థానపతులను సానిముమ్మానువ్వురు వదవంగంవారు SII X, 13, (శ 1142)

స్థానప్రాప్తి: *sthānaprāpti* దేవస్థానమునకు వచ్చుభాగము *The share belonging to the temple,* మంగ్గళగిరి శ్రీనరసింహ్యాలుకు విశేషముగాను యెంత్తనైవేద్యము అరగించినానున్ను అందులోను నాలుగో భాగము స్థానప్రాప్తియిచ్చువారము SII IV, 710

స్థానమాన్యాలు *sthānamānyālu* దేవస్థానమాన్యములు *The lands endowed to the temple* శ్రీచినబొమ్మనాయండు వీరేశ్వరునికి సాగించిన భోగరాగాలు అమృతపళ్లు మొదలైనధర్మమున్ను స్థానమాన్యాలున్ను యవ్వరుసాగింతురు వారిపాదాలు మాతలమీదనుండ్డును SII IV, 936 (శ 1458)

స్థానము *sthānamu* (సం స్థానం) స్థలము ప్రదేశము *A place, locality* దాతాకోమటివేమనామనృపతిః పాత్రం గురుః శంకరః స్థానం చే త్రినపాడు రత్ర తు కవిః శ్రీనాథభట్టసుకవిః (పినపాడుశాసనము) EI, XXXI, 41

స్థానము *sthānamu* దేవాలయము *Temple* (1) శ్రీగోయిన్దపోహేరి మన్మజాళు పోహేరికున్తుట్ లోకమనిల్పినస్తానము SII X, 56 (2) శ్రీమన్మహామండలేశ్వర కోటకేతిరాజుల భోగస్త్రీలు వీరితండ్రి తన్నేలినస్వామికి ధర్మ్మవుగా ఉండవెల్లిస్థానమునకు యుత్సవదేవరం జేయించ్చియిచ్చి SII X, 260 (శ 1185)

స్థానము *sthānamu* పట్టణము *City, town* విజయశ్రీ పెటక్కడ స్థానాత్ ముద్దరాష్ట్రే నెడుజ్గరాయ గ్రామేయకా భారతి-వృష-జ్యేష్ఠము

స్థానసమ్మతి *sthānasammati* స్థానమువారి అనుమతి *The approval of the temple authorities* శ్రీమత్కుమారారామ చాళుక్యభీమేశ్వర శ్రీమన్మహాదేవరలకు అల్లాడభూపాలుని కుమారుండు వేమారెడ్డింగారి దేవులు జియ్యమల్లసానమ్మ తనుకు అక్షయసుకృత మౌనట్టుగాను వీరారెడ్డింగారి ఆనతిక్రమానను కుమారారామ భీమేశ్వరస్థానసమ్మతిని భీమవరము ఉత్తరసమీపాన కుమారనదిపశ్చిమధరిని నానాతోయాల పుష్పాల ఫలవృక్షాలతోంట పట్టుట ఆ కి క్రయముగొని SII V, 34 (శ 1356)

స్థానాచార్యులు *sthānācāryulu* స్థానపతి *The manager of the temple* శ్రీకూర్మక్షేత్రస్థానాచార్యులైన భావ్యం అప్పలాచార్యులంగారి కొమాళ్లక్రిష్ణమాచార్యులు రాఘవచార్యులయ్యవారు SII. V, 1164 (శ 1569)

స్థానాపతి *sthānāpati* స్థానికులగు అధికారులు *The local officers of the temple,* కొండపలమ్మరాజు బందరుశాసనము వెలనాణ్డు విషయనివాసినో రాష్ట్రకూట ప్రముఖాః కుటుంబినస్సమస్త సామాన్తాంతఃపుర

మహామాత్ర పురోహితామాత్య శ్రేష్ఠిసేనాపతి శ్రీకరణ ధర్మాధ్యక్ష ద్వారస్థానావతో స్సమాహూయేత్థ మాజ్ఞాపయతి EI XXIV, 35

స్థానావంతులు *sthānāvamtulu* స్థానపతులు *The suprintendents of the temple* ఈ గుడి స్థానావంతులు మల్లిజియ్యను పోలజియ్యాను ముఖము యనుభవించువారు NI Podili 9 (శ 1179)

స్థానికుడు. *sthānikuḍu* స్థానపతి గుడిపారుపత్తెదారుడు *The manager of the temple* దీనిస్థానికుండు ప్రోలజియ్యల పుత్రపౌత్రులకు ఆచంద్రార్కంముగా నిచ్చెను NI Ongole, (67) (శ 1176).

స్థాపితశిల· *sthāpitaśila.* స్థాపింపబడిన సరిహద్దురాయి *The boundary stone which is fixed* గ్రామసీమానిర్ణయము దక్షిణతః స్థాపితశిలా॥ వాయవ్యతః స్థాపితశిలైవ॥—రెండవఅమ్మరాజు మలియపూండి శాసనము EI IX, 6

స్థావరంమడి· *sthāvarammaḍi* ఇల్లు, వాకిలి, దొడ్డి, మొదలైనవాని కిచ్చినభూమి *Immovable property like houses etc, (B)· fixed, stationary, immovable applied to real property·* కంప్పిలి మూంగాణి స్వామ్యానకు చెల్లివచ్చే విరలాపురం శ్రోత్రియంమడి సహా ధారవోయించ్చి తామ్రశాసనం తీశి యిచ్చిన విరలాపురం గ్రామం ౧ వొకటిన్ని SII IV, 280 (శ 1478)

స్థావరంమడి *sthāvarammaḍi* అన్యాక్రాంతము లేక పరాధీనము చేయుటకు హక్కులేని స్థిరాస్తి (భూమి) *Immovable property (such as land) which cannot be alienated, real estate (K)* రామరాజయ్యవారిచేతను సదాశివరాయలకు విన్నపం చేయించ్చి కంప్పిలిమూంగాణి స్వామ్యాలకు చెల్లివచ్చే విరలాపురం శ్రోత్రియంమడి స్థావరంమడి సహా ధారవోయించ్చి తామ్రశాసనం SII, IV, 280 (శ 1428)

స్థాహి *sthāhi* స్థాయి స్థిరము నిలుకడ *A permanent state or condition* ఆచంద్రార్కస్థాహి SII V, 1194 (శ 1377)

స్థి

స్థితి *sthiti* దత్తి *Endowment* (1) స్వస్తి ప్రిథివివల్లవపట్టణమున ఊరివారు కరిగళ్లవడవరికి ఊరిస్వాముళ్ ఇచ్చినస్థితి అం సా వ వ సం ౨౨ సం ౫ (2) దీనిం తే(బో)లు యేలెడు(వా) రతిరం బేలు వారొణ్డ పోటి గొరగలును చెట్టువేరుగను జను యీస్తితి సేకొాణికావువార దీనిస్థారు నిల్పినవారు స్థితిదప్పియఋవులు నావంపుగాన EI XV, 9.

స్న

స్న *sna* (సన్) సన సంవత్సరము *Year* స్న ౧౧౫౬ ఫసలి బందరు రామయపట్నం లోను మీమతం ధర్మం నడిచేటందుకు NI CP, 4 (శ 1668)

స్నపనవిధి· *snapanavidhi* స్నానకార్యము *The bathing function* (దానవులపాడులోని జైనదేవాలయములోని శిలాపీఠముపై నున్న శాసనము) శాన్తిః ప్రాచీకరత్ శ్రీస్నపనవిధిం శిలాపీఠమిష్టార్థసిద్ధై॥ SII X, 28. (రాష్ట్రకూటశాసనము) (రాష్ట్రకూటులకాలము)

స్యా

స్యాదతు. *syādatu* (వ సియాదత్) అధిక్యత గొప్పతనము *Superiority* స్యాదతువనికాబత్తు వినాహవజారతు యిజలాలు ఎకుబాలు దస్తుగావా సైదులబ్దుల్లా సైదుమహ్మదుసాహెబు SII X, 759 (శ 1585)

స్రా

స్రాహి *srāhi* శ్రాహి సంవత్సరము *A year* అనియంకభీమకోలను ముప్పందుముభూమి యఖండదీపమునకు ఈస్రాహినిం గాలముఖ మైనక మ్మంయ నిండుపంద్రెండు కాలువులు నై పెట్టిరి SII. X, 702. (శ 1071)

స్వ

స్వదేశిబేహారులు *svadēśibēhārulu* దేశస్థులగు వర్తకులు *Resident merchants of the country* పోకమరను స్వదేశి పరదేశి బేహారులలోను, నఖరమూను ఇచ్చినఆయము H A S 13-14

స్వభాను *svabhānu* స్వభానునామసంవత్సరము *The seventeenth cyclic year of the Indian calendar year* తూర్పుచాళుక్యులు - స్వస్తిశకవర్షంబులు ౯౬౫ నేఁటి సుభాను సంవత్సరంబున నుత్తరాయణ నిమిత్తమున SII X, 6 (శ 965)

స్వముఖము *svamukhamu* (సం స్వముఖమ్) ముఖము=నోరు, మొగము భణితము *Mouth, face, utterance (A)* సమక్షము స్వయముగా నిచ్చినమాట *By the word of our mouth, in the presence of* చీకూరవిషయాధిపతిః వరముబ్రహ్మణ్యః పులకగ్రామ్యాన యుక్తకాశ్చైవ మాజ్ఞాపయ త్యస్తి ఆజ్ఞప్తిః స్వముఖమ్ కరభపరము శాసనము

స్వరూపము *svarūpamu* వస్తువిశేషములు *Kind of or varieties of articles* శ్రీవీరప్రతాప శ్రీవీరకృష్ణరాయమహారాయలు శ్రీతిరువేంగళనాథదేవునికి సమర్పించిన తిరువాభరణాలు స్వరూపాలు T T D E S III, 60 (శ 1485)

స్వర్ణపుష్పి *svarṇapuṣpi* చంపకవృక్షము *The campaka tree.* అథా గ్రామసీమా॥అత స్వర్ణపుష్పి అతః క్షీరతరుః అతః క్రోలువాల్మీకం EI. V, 14 (శ 1191)

స్వర్ణాశ్వవాహనము *svarnāvśavāhanamu* బంగారుఅశ్వవాహనము *Golden horse vehicle* (మట్లకుమార అనంతరాజు శాసనము) స్వర్ణాశ్వ సింధుర సమరభూపాలవాహన పద్మపీఠ రత్నాధ్యమకుట నైవేద్యభాజ నోన్నత కేళిమంటప సోపానమార్గ గ్రగోపురాది కైంకర్య సంతుష్ట వెంకటాచలపతి। T T D E S VI, Part I-25 (శ 1580)

స్వస్తి *svasti* శుభము మంగళము *May it be well with (one) amen* ఈమంగళవాచకము శాసనప్రారంభమునందు బహుళముగాను శాసనాంతమునందు విరళముగాను ప్రయోగింపబడెను ఈక్రిందిశాసనమునందు శాసనప్రారంభమునను శాసనాంతమునందునుగూడ ప్రయోగింపబడినది *A sanskrit indeclinable denoting auspiciousness used mostly at the beginning of inscription, and at times at the end also* (శాసనప్రారంభము) — పల్లవ శెండవసింహవర్మశాసనము స్వస్తి జితంభగవతా (శాసనాంతమున)— ప్రభోః స్వముఖా జ్ఞాప్త్యా రహస్యాధికృతే నాచ్యుతేన లిఖితం శాసనమ్। స్వస్తి (స్వస్తి) EI XXIV, 43

స్వస్తిగోబ్రాహ్మణేభ్యః *svastigōbrāhmanebhyah* గోవులకు బ్రాహ్మణులకు స్వస్తి శాసనాంతమున మంగళవాచకము *May all the well to the cows and brahmins expressed as a benediction at the end of the inscription* పుణ్యకుమారుని మాలెపాడుశాసనము EI XI 35

స్వస్తిశేవలవారు *svastiśēvalavāru* దేవాలయములలో స్వస్తివాచకముచెప్పెడుబ్రాహ్మణులు *Brahmins employed in the temple to read the benidictory verses* శ్రీసర్వలోకాశ్రయ విష్ణువర్ధన మహారాజులు రాజనారాయణపురమున రాజనారాయన విన్నగరాఋ వారిగుడి తూర్పున ముకమణ్డపమున వెలుపలపల్లిపీఠమున విజయంచ్చేసి ఉద్దినసంవత్సరంబులు ౩౦ యగు శాహి మొదలుగా నిబన్ధసేసినపద్ధి స్వస్తిశేవలవారు ౩౪ కు ఎన్నాలు ౧ దిన ౧ తెరఌ ౩౪ కి పాల కుంచ్చ ౧౩౬ SII V, 66

స్వస్త్యస్తుగోబ్రాహ్మణేభ్యః *swastyastugōbrāhmanēbhyah* గోవులకు బ్రాహ్మణులకు శుభ మగుగాక శాసనాంత్యశుభాకాంక్ష *Let there be welfare of cows and brahmanas Benedictory portion of the inscription* స్వస్త్యస్తు గోబ్రాహ్మణేభ్యః। పశ్చిమచాళుక్యమొదటివిక్రమాదిత్యుని తలమంచిశాసనము శ్రీ శ, 600 EI IX, 12 (600 *A D*,)

స్వస్త్యస్తుప్రజాభ్యః *swastyastuprajābhyah* సమస్తప్రజలకుశుభమగుగాక *Let there be welfare to all men* గోబ్రాహ్మణానం దత్తుస్వస్త్యస్తుప్రజాభ్యః శెండవ(పల్లవ) కుమారవిష్ణు చందలూరిశాసనము EI VIII, 23

స్వస్త్యస్తుసర్వభూతేభ్యః *swastyastusarvabhūtēbhyah* సమస్తజీవరాసులకు శుభ మగు గాక *Let there will be welfare for all living creatures* స్వస్త్యస్తు సర్వభూతేభ్యః। పాంబెయేన సర్వోత్తమే నాధర్మేన లిఖితమ్। (తూర్పుచాళుక్యులు) EI VII, 24 (678 *A D*)

స్వా

స్వామి. *swāmi* దేవుడు *God* రాజ్యంపల్లిశ్రీగోపీనాథనదేవరను ప్రతిష్ఠ సేఇంచ్చిరి అయ్యరాజుకుంటముందిరను ౨ క్షేత్రంస్వామికి సమర్పించ్చెను NI Darsi, 63 (శ 1824)

స్వామి *swāmi* బ్రాహ్మణనామాంతపదము శాసనములోని పదునొకండుగురు బ్రాహ్మణులనామములు స్వామిపదములోనంతమున కల్గియున్నవి *An affix or title to the names of brahmins* కౌశికసగోత్రాయ సహస్రశార్కాయ ఆదిత్యస్వామినే। భారద్వాజ గోత్రసహస్రశార్కాయ విష్ణుస్వామినే। వాసిష్ఠగోత్రాయనామస్వామినే।
A P G A S 6 Mamteru Plates of Pulakesin II. A P G A S 6

స్వామి. *swāmi* (సం స్వామి) విద్వాంసు డగు బ్రాహ్మణుడు ధర్మనిష్ఠుడగువిప్రుడు ఈయర్థముననే బ్రాహ్మణనామాంతముల ప్రయుక్తము *A learned brahmana or a religious man of high order, (A)* చూడుడు "వన్నిబ్బఱు" ఈశాసనములో పంద్రెండుగురు బ్రాహ్మణనామముల తుద నీపదము ప్రయుక్తము *See- "vannibbaṟu" In the inscription quoted the names of twelve brahmins end with the suffix swami*

స్వాములవారు. *svāmulavāru* సన్యాసి *An ascetic* బహుధాన్య సంహ్వత్సర జేష్ఠ శు ౧౫ సోమవారంనాడు సదానందస్వాములవారు దేవతాప్రతిష్ఠ విగ్రహాలు పార్వతి వీరభద్ర చంన్న కేశ్వర మహిషాసురమర్దని నందికేశ్వరునిన్ని చేసినవారు H A S 19-59

స్వాస్త్యము *svāstyamu* అగ్రహారములోని బ్రాహ్మణులకు చెంది వంశపారంపర్యముగా ననుభవించుభూమి *Wealth, property especially Mirasi or heriditary land and privilages possessed by Brahmans (W) A share in the brahmin village (B)* యాప్రకారముగా శాసనము వేయ్యించి నిధినిక్షేప పాషాణములతో కూడా సర్వఅగ్రహారము అయ్యవార్లగారికి శ్రీశీతారామార్పణముగా సమర్పిస్తిమి గనుక అయ్యవార్లగారు ౧౨ స్వాస్త్యములు నిర్ణయించి గ్రామకరణాలు గోపాళయగారికి కరణీకంతో కూడా ౨ స్వాస్త్యములు నిర్ణయించి అయామేరగాండ్లను నిర్ణయించి NI C P 8 (శ 1578)

స్వాస్థ్యనము *svāsthyanamu* నిబంధము వృత్తి *Endowment* పెచుబరితి ప్రతినామమనేటి క్రిష్ణరాయసముద్ర మనే సర్వమాన్య అగ్రహారమందు వుడుమేశ్వర స్వామికి నడిచె స్వాస్థ్యనం బేడ్గి అయిదుమకు నడుస్తూవుండె గనుక త్రివాచికంగా బేడగ అయిదుమాటున్ను మానితిమి NI. Rapur, 49 (శ 1569)

హ

హంసకళీలు. *hamsakalīlu* భక్ష్యవిశేషము *A kind of edible* రాయలసింహాచలశాసనము నైవేద్యానకు హంసకళీలు ౮ SII VI, 695 (శ 1441)

హజరతి: *hajarati* (హిం హజరత్) ప్రభువునకు గాని, గొప్పవానికి గాని చెప్పబడెడు బిరుదు *Highness, excellency, a title applied to any great man* హజరతి పాదుశహా వొడయలుంగారు తమపట్టానకు ప్రధాని అయిన మల్కాఅమి　　లిం శలవు ఇచ్చి యీ తిరుగంబడ్డ హరాంఖోలఁను దండించి శీమ కుదురు పరచి రమ్మని శలవు దయ చేస్తేను SII X, 751 (శ 1514)

హత్తె. *hatte* హత్య *Murder* యి ధర్మశాసన కంభంలో మరి యాద యేరాజు దప్పినా తురకరాజు దప్పినా ముసాబుకుం దప్పిన దోషాన గురువులు పేరులను హత్తె చేసిన దోషానం బోవువారు SII X, 745 (శ 1452)

హద్దుపత్రికె. *haddupatrike* హద్దులను నిర్ణయించు పత్రిక, లేక శాసనము *The document delienating boundaries* సాధులింగరాజుగా రిలిఖితప్రకారము బొగ్గవరపు నాగాబత్తుడు చెక్కిన హద్దుపత్రికె NI 8 (శ 1573)

హద్దుమద్దులు: *haddumaddulu* (ప హద్ద్ హిం హద్) హద్దు సీమ హద్దుమహద్దులు అన్నిప్రక్కలు *From side to side* (*B*) సంగ్గుశాసనాలు తాండ్డికొండ్డ పొలము భోగవట్ట చొప్పు హద్దుమద్దులను కానరాని జాగాలను సంగ్గుశాసనాలు వేయించ్చేది SII X, 759 (శ 1585)

హనుమంతశాసనమురాయి. *hanumamtaśāsanamurāyi* హనుమంతునివిగ్రహము చెక్కిన సరిహద్దురాయి *Boundary stone with the figure Hanuman engraved on it* రాజెరాజేశ్రీవాద పెదవెంకటాద్రినాయనింగారు వ్రాయించి యిచ్చిన భూదానధర్మశాసనపత్రికె అష్టదిక్కులకు పొలిమేర యేర్పరచి శాసనములు వేయించి యిప్పించుమంటిరి గనుక శాసనములు వేయించిన వివరము తూర్పునకు సోంపల్లె వాగు పడుమటి వొడ్డున మర్రిమ్రానుదగ్గరను హనుమంతశాసనము NI 8 (శ 1578)

హరాంఖోర్లు. *harāmkhōrlu* (హిం హరాంఖోర్) దుష్టమతులు కపటవర్తనులు *Corrupt persons, dishonest fellows* బల్లేరాయండు　ఖానఖాను మొదలైన వారున్ను పాయకట్టు దొరలున్ను తిరుగాంబడి హరాంఖోలైఁ　యీతిరుగంబడ్డ హరాంఖోలఁను దండించి SII X, 751 (శ 1514)

హరితగోత్రము. *haritagōtramu* ఒకానొకబ్రాహ్మణ కులగోత్రము *The lineage of a brahmin family coming down from sage Parasara* శ్రీరామభట్టః పెరియనంబిభట్టః ఇతి హరితగోత్రజాః E. IV, 10 (శ 1024)

హరితసగోత్రము: *haritasagōtramu* ఒకబ్రాహ్మణవంశగోత్రము *The lineage of brahmin family coming down from sage Haritasa* దేవరస్థానాపతి హరితగోత్ర ఆపస్తంభసూత్రుం డైన మేడపోత SII VI, 1335 (శ 1057).

హరితులు: *haritulu* హరితసగోత్రుడు బహువచనప్రయోగము గౌరవ సూచకము *Person who belongs to Haritasa gōtra. The plural signifies honour* కోటగణపతిదేవమహారాజులు తమకుం ధర్మార్థంబుగా నిల్పినప్రిత్తులు హరితు లైన విశ్వనాథసోమయాజులకు ఖ ౧ తు ౧౦ SII X, 281 (శ 1186)

హరివాసరము *harivāsaramu* దీనికి మహాతిథి యనియు, వైష్ణవతిథి యనియు బేర్లు అనూరాధానక్షత్రయుక్త ఆషాఢశుద్ధద్వాదశి, శ్రవణానక్షత్రయుక్త భాద్రపద శుద్ధద్వాదశి, రేవతీనక్షత్రయుక్తకార్తిక శుద్ధ ఏకాదశికి హరివాసర మనిపేరు *A common term for the twelth lunar day of the bright fortnight of the months of Ashadha Bhadrapada, and Kartika on the day on which the star Anuradha, Sravana and Revati respectively* సాళువతిమ్మరుసు కొండవీటిని జయించ్చినదినము (శ 1437) (23 7 1515 *A D*)

సాలువాంకశకవత్సరగణ్యాషాఢశుద్ధహరివాసరశారా।
సాళ్వతిమ్మసచివేన గృహీతం కొండవీటినగరం నగరాజం॥
కృష్ణరాయల మంగళగిరిశాసనము EI VI, 12

హలక్షేత్రము. *halaksētramu* ఒక్కనాగలితో దున్నుటకు పరిమితిగల భూమి (సం హలః=నాగలి *A plough*) (సం క్షేత్రము=భూమి *field*) *A field, which can be brought under cultivation with a single plough* ఊరువుపల్లిశాసనము I A V 52.

హాలికము: *halikamu* సేద్యగాండ్రు–వ్యవసాయదార్లు *Cultivators*

38)

గ్రామం గుంపిణి నామకం న హలికం సైశ్వర్యభోగాష్టకం విప్రేభ్యో ల్లయ దొడ్డభూపతి రదా దాచంద్రమాతారకం EI V, 9. (శ 1352)

హవాలాదారు. *havālādāru.* (హిం హవాలదార్) ఒక సైనికోద్యోగి కరగ్రాహి ఆరక్షకాధిపతి *A military officer of inferior rank, a native collector of revenue, a native head of police* రాజాధిరాజ మహారాజ యిభురాంశహ వొడెలుంగారి నిరూప ప్రకారానను అక్కొనా రుసు హవాలాదారు కరియాయతి రాదివుండిస్థలం గ్రామాల ప్రజలు సమ్యా సొరుచుల తమలోం దాము వొప్పి చేసుకొన్న పొలం కొల నిన్నణయం SII. X, 748 (శ 1499)

హవిబలిఅర్చనలు: *havibaliarcanalu* హోమద్రవ్యసమర్పణము పూజోపహారము అర్చనము *An oblation of ghee, presentation of the food and worship of the deity* వెల్లంటూరి త్రికోటీశ్వరదేవరకు హవిబలిఅచ్చణనలకు మట్టెనాయకు నిచ్చినభూమి ఖ ౩ నీరి మత్తులు ౨ SII X, 85 (శ. 1049)

హస్తము: *hastamu* చేత నిర్వహణము *Execution* (1) జన్యావుల కనవానాఇనింగారు చేయించ్చిన వరువుంబని ఆవూరిమాచోజుహస్తము వరువుంబని SII X, 580 (శ 1386) (2) పోతాబత్తుని కొమారుండు యీశ్వరబత్తుండు మా చన్న కేశవరాయనికి శికరపుగంట తనహస్తం వరువుంబని SII X, 583 (శ 1351)

హస్తము: *hastamu* ముంజెయ్యి మూర, భుజము, కొలపరిమాణము *The hand, cubit, arm A measure* (చూ గ్రామోపకంఠము) *See gramōpakamṭhamu*

హస్త్యధ్యక్షుడు: *hastyadhyaksudu* గజసాహిణి *The commander of elephant forces* ప్రవర్ధమాన విజయరాజ్యసంవత్సరా ౧౦౦ ౪౦ ణ పుష్యం ౨౦ లిఖిత మిదం శాసనం హస్త్యధ్యక్షధమ్మణ చన్ద్రిసూనునా సర్వాణధికృతేన శామ్బపురోధ్యాయే నోత్కీణ్ణణమాదిత్యభోగిక తనయేన ఖణ్డచన్ద్రే) ణేతి॥ ఇంద్రవర్మ పుర్లిశాసనము EI XIV, 27

హా

హాజితు *hājitu* (ఉ హాజత్ హిం హాజత్) అవసరము *Necessity* ఆవరిమివార్కి సాలాబాదు భోగవట్ట నడిపించ్చేది ఆ వరిమివారు గరకసాశాయను హాజితు లేదు . SII X, 759 (శ 1585).

హాజరు: *hājaru* (ప హాజీర్). *Presence, attendance, in person* శ్రీశ్రీశ్రీ కూమ్మణనాథస్వామివారి చరణసన్నిధికి జయపురం లేటు జమీదారు గారయ్యిను శ్రీవిక్రమదేవుమహారాజులుంగారి ద్వితీయ పుత్రులమయిన శ్రీకృష్ణచంద్రదేవుమహారాజులుంగారు అనే మేము హాజరుల మై శేవిస్తిమి SII. V, 1192. (శ 1788)

హాటకవృషభవాహనము. *hātakavrsabhavāhanamu* బంగారపు ఎద్దువాహనము *Golden-bull vehicle.* హాటక వృషభవాహన సమారోహణాభీష్టద సిద్ధవటేశ్వరుండు T T D E S VI, Part I 25 (శ. 1530)

హాట్కము: *hāṭkamu* బంగారము *Gold* వరమట త్రికోటీశ్వరమండ్డపాన్కు దక్షిణద్వారం। హాట్కమగు ద్వారభద్రము హాట్కమని జనులు పొగడ। ఆచంద్రాకర్కణ। హాటరంమ్యకుధరము హాట్కమగు SII IV 919 (శ 1672)

హిందూరాజులు: *hmdūrājulu* హైందవప్రభువులు *The Hindu rulers* వొడ్డిరాజు కన్నడ హిందూ రాజులు దప్పిరా యింద్రకీలాద్రి పుణ్యక్షేత్ర క్రిష్ణవేణ్యాతీరమంద్దు గోవు బ్రాహ్మణి జంప్పిన దోషానం బోవువారు SII X, 745 (శ 1452)

హిందూరావుసురథాణి *hmdūrāvusurathāni* ఇదియొకబిరుదు హిందూపదము పారశీకము రావుపదము మహారాష్ట్రిము. సురథాణి-అరబ్బీపదము *A title containing three words a persian, Maharatta and Arabic respectively.* శ్రీమత హిందూరావుసురథాణిన వల్లి తిమ్మారెడ్డింగారు రావూరి చెన్నకేశవ పెరుమాళ్లకు దండ్డం పెట్టి ఇచ్చిన దమణశాసనము SII X, 731 (శ. 1418)

హిందూవారు. *hmdūvāru* హైందవులు *The Hindus* హిందూవారు తప్పిరా గంగకర్త గోబ్రాహ్మణ SII X, 753 (శ. 1522)

హింశ: *hmśa* (సం హింసా) నష్టము *Injury* చెఱువులు నూఱు పన్నసలంచిం త్యము సత్రము అగ్రహారములు గుఱుకొని లక్ష గంగులొక కోటి శివాలయం బఱువదివేలువావులు శతాధ్వరములు వదివేలుబ్రహ్మమునుం జెటిచిన యంత్ర వాతకము సిద్దము ద త్తికి హింశ సేసినను SII X, 149. (శ 1083)

హిజుహైనెస్సు: *hijuhainessu* ఇది ఆంగ్లప్రభుత్వము మహారాజులకిచ్చినబిరుదము *His Highness–a title bestowed on the Maharajahs by the British* శ్రీసూర్యవంశసంభవః పూషపాటికులప్రదిపో హిజుహైనెస్సు శ్రీమహారాజాధిరాజా। విజయరామ గణపతిమహారాజు మన్యసుల్తాన్ SII V, 1286.

హి

హిరణ్యగర్భమహాదానము: *hiranyagarbhamahādānamu* ఇదిషోడశమహాదానములలో నొకటి డెబ్బదిమైదువేళ్ల పొడవు నలుబదియెనిమిదివేళ్ల వెడల్పును గల యొక మురజాకారముగల బంగారుకుండను జేయించి, తిలలు కుప్పగా బోసి, ఆపాత్రను దానిపై నుంచవలెను ఆబంగారుకుండకే హిరణ్యగర్భమని పేరు దానిలో దాత ఉత్తరముఖమై కూర్చుండి రెండు చేతులలోను బహ్మ, ధర్మరాజ హేమవిగ్రహములు పట్టుకొని తల మోకాళ్లసందున నునిచి అయిదుసార్లు ఊపిరిపట్టవలెను ఇట్లు చేయుట

మాతృగర్భమున నున్న పిండము ననుకరించు నట్లగును తర్వాత పురోహితుడు గర్భాదాన, పుంసవన, సీమంతోన్నయనమంత్రము లాపాత్రపై చదువును తర్వాత దాత ఆకుండనుండి లేచి వచ్చును పిమ్మట అన్నప్రాశనాది సంస్కారములు జరుపబడును అప్పుడు దాత హిరణ్యగర్భు నుద్దేశించి తా నిదివఱకు మాతృగర్భమున మర్త్యుడై జన్మించితి ననియు నిప్పుడు హిరణ్యగర్భసంజాతు డౌటచేత దేవత్వము సిద్ధించె ననియు చెప్పి కనకాసనమున గూర్చుండి 'దేవస్యత్వా' అనుమంత్ర జపముతో అభిషేకమును బొందును తర్వాత ఆబంగారుకుండను గురువునకు, పురోహితులకు పంచి యిచ్చును *The donor should bring forward a golden kunda (basin or vessel) 72 fingers high and 48 broad having a shape of muraja The golden vessel is called Hiranyagarbha It should be placed on a heap of seasame He should then enter the golden vessel, sit facing the mouth, hold in his hands golden images of Brahman and Dharma-raja and hold his head for five breath between his knees(to simulate the position of the foetus in his mother's womb) The guru then repeats on the golden vessel the mantras of garbhadana pumsavana and simantonnayana the guru there after makes the donor rice of the golden vessel to the accompaniment of auspicions music Then the remaining twelve samskaras are performed symbolically on the donor who repeats the mantra to Hiranyagarbha and says, 'formerly I was born from my mother but only as a mortal now being born of you I shall assume a divine body' Then the donor seated on a golden seat, is bathed with the mantra, 'devasyatva' and he distributes the golden vessel among the guru and other priests* H D II Part II P 872 అనందగోత్రస్య అవస్య గోసహస్రానేక హిరణ్యగర్భో వస్య మహారాజశ్రీదామోదరవర్మణా వచనేన EI XVII,327

హిరణ్యదానము: *hiranyadānamu* బంగారమును దాన మిచ్చుట షోడశమహాదానములలో నొకటి. *Gift of gold One of the sixteen great gifts* చూడుడు కన్యాదానము. *See - Kanyādānamu*

హిరణ్యోదకదానధారాపూర్వకము: *hiranyōdakadānadhārāpūrvakamu* ఉదకపూర్వకముగా బంగారము దానము చేయుట హిరణ్యదానము షోడశమహాదానములలో నొకటి *The gift of gold with libation of water One of the sixteen great gifts* శ్రీమన్మహాప్రధానపాటువతిమ్మయ్యంగారు . తాడిపత్రి రామేశ్వర దేవరకు పూజనయివేద్య అంగరంగవైభవాలు నడచెటందుకు యీగ్రామం తథా శిథివి మహావయిశాఖ పుణ్యకాలమందు సహిరణ్యోదకదానధారాపూర్వకముగాను ధారవోశి యిస్తిమి SII IV, 802 (శ 1481)

హివాలాశిలేదారు. *hivālāśilēdāru* హవిల్దారునకు క్రిందియుద్యోగి *Area subordinate to a Havildar* ఖానె అజ్యం ఖాజ్జే అవులుసాహేబుల గార్కి పుణ్యంగాను హివాలాశిలేదారును కాలునదండున్ను పెట్టి యేకలసాపురం చాలుపురాల సమస్తపెక్కండ్రున్ను సాగించ్చినధర్మకార్యాలవివరం NI Ongole, 37

హిస్సాబిని. *hissābīni* (ప హిసబ్) లెక్కలు *Accounts* అందుక్కొండవీటిదుగణం మామూలివారిపేరను అమరహిస్సాబిని తేరుగడ శెయ్యీము మని ఫర్మాను సాదిరులై వుండ్డంగాను దుగణంవారు వచ్చి SII X, 767 (శ 1602)

హీ

హీనవాది: *hīnavādi* దిక్కులేనివాడు నీచుఁడు గతిలేనివాడు *A forsaken man* (K) ఇమర్యాద యవ్వరు దప్పినాను మల్లికార్జునలింగానుకుం దప్పినదోషానం బోవారం। ఇదిదప్పి నడిచినవారు హీనవాదులు SII IV, 797 (శ 1475).

హు

హుకుం. *hukum* ఆజ్ఞ *Order, sentence, degree, verdict* చూ. ఆగోస్తు *See āgōstu*

హుజూరు. *hujūru* (హిం హుజూర్). ప్రభుసముఖము, *The royal presence, the presence of any monarch or high dignitary* కూచిణపోలం యెడ్లపల్లికింద జమచేశి మహజ్జరు చేశి హుజూరుకు పంపిన తర్వతను సిత్తగించి యేల్నివారు రాజ శ్రీరుస్తుంరాయనిగారికి సంగుశానాలు వేయించ మని SII X, 767 (శ 1602)

హుడయరి. *hudayari* ఒడయడు ఒడయరి ప్రభువు ఇచ్చట దేవుడని యర్థము *A king, ruler, here the meaning is the God himself* రాజరాజదేవరు తమగురుసానము సోమీస్వార మహాదేవరకు గొమ్మర దక్షిణంమున సోమేస్వార హుడయరికి నిచ్చిన సరియ SII V, 50

హుతభుక్ *hutabhuk*, అగ్ని మూఁడనుసంఖ్యకు సాంకేతికపదము *A symbolic expression for number three.* శాకేశశాంక హుతభుగ్భవ సంమితేబ్దే SII X, 254 (శ 1181)

హూ

హూణవంశోద్భవులు: *hūnavamsōdbhavulu* పాశ్చాత్యవంశజుడు.

అంగ్లేయుడు (సం హూణః) *A foreigner here it means the Englishman* శ్రీమద్రాజాధిరాజరాజ శ్రీహూణ వంశోద్భవు లైన అరబతనట సాహేబులవారు SII VII, 558 (శ 1778)

హే

హే: *hē* హేమంతఋతువునకు సాంకేతికాక్షరము *The letter of abbreviation for Hemanta season* ఆజ్ఞప్తిః పరమేశ్వరవర్మ్మణ సం ౧౦ ౮ హే ౮ ది ౧౦ ౫ (మొదటిచాళుక్యజయసింహుని శాసనము) EI XXXI, 20 (శ 580)

హేమంతము. *hēmamtamu* హేమంతఋతువు ప్రాచీనాంధ్రపల్లవ సంస్కృతశాసనములో చాంద్రమానములకు మారుగా గ్రీష్మ వర్ష హేమంతఋతువులే చెప్పబడినవి *The winter season In the pallava inscriptions the seasons are stated instead of lunar months* విజయసంవత్సరే త్రయస్త్రింశే ౩౦ ౩ హేమంతపక్షే తృతీయే ౩ త్రయోదశ్యాం లిఖితంఇదం శాసనం॥ (ఒంగోడు + విజయస్కందవర్మ శాసనము) EI XV-II A

హేమకారాగ్రగణ్యుడు. *hēmakarāgraganyudu* హేమకారులలో శ్రేష్ఠుడు *The best of goldsmiths*

> పుత్రః శ్రీమాధవస్య స్ఫుట మిదంమాలిఖ చ్ఛాసనం
> కట్టయాఖ్యః పరహితనిరతో హేమకారాగ్రగణ్యః॥

EI V, 16-B (చాళుక్యమూడవవిజయాదిత్యునిశాసనము.) (848-92 *A D*)

హేమమయకలశము: *hēmamayakalaśamu* బంగారుకలశము *Golden vase* శిరసి స్ఫురతు సుమెరో ర్హరిదశ్వ ఇవైష హేమమయకలశః T T D E S VI, Part I. 135 (1908 *A D*)

హేమాద్రిదానాలు· *hēmādridānālu* యాదవ భూపాలుడైన మహాదేవరాజు మంత్రియగు హేమాద్రి వ్రాసిన చతుర్వర్గచింతామణి యను గ్రంథమునందలి దానకాండమునందు నిర్వచించినదానములు *The various kinds of gifts (Dana) enumerated by Hemadri (the minister of Yadava king Mahādeya) in section 'Dana' of his digest Caturvarga Cintamani* జగనొబ్బగండ్ల జగతగోపాల పల్లవాదిత్య పల్లవత్రినేత్ర వైరితీరబసవ శంకరాది బిరుదులుంగల వాండైన శ్రీప్రవ్వఃశాన సోపానాలు నిమ్మిఃంచి నిస్సీమభూదానమును హేమాద్రిదానాలున్ను చేశినవేమాయరెడ్డింగారు NI Kandukur, 18 (శ 1330)

హేరి. *hēri* (సం హేరకః క హేరిక హేరిగ) చారుఁడు *A spy, secret emissary or agent (K) (A)*

> ఉ। పన్నితురంగమంబునకుం బక్కెరవెట్టినవార్త హేరిచే
> విన్నభయంబునం గలంగె వీసరనాండునుం జక్రగొట్టమును
> మన్నియ

(1) తాళ్లప్రొద్దుటూరుశాసనము (శ 1300) భారతి (2) శాసనపద్యమంజరి సంఖ్య 69

హేవిళంబి. *hevilambi* హేవిళంబినామసంవత్సరము *The thirty first cyclic year of the Indian calendar* స్వస్తి సకవర్షంబులు ౧౦౪౦ గు నేంటి హేవిలంబి సంవత్సరమున ఉత్తరాయన సంక్రాంతినిమిత్తమున SII X, 78 (శ 1040),

హో

హోమమంటపము. *hōmamamṭapamu* దేవాలయములలో యాగాది క్రతువులు చేయుటకు నిర్మింపబడినమంటపవిశేషము *A porch or portico set in a temple for the performance of various sacrifices* నంద్దిదీపావలి నాట్యకల్యాణ హోమశనిచారగయాకఁమంటపములు SII IV, 1379 (శ 1308)

హోలీపూఱీలు· *hōlīpūṟīlu* (క హోళిగె) ఒకవిధమైన పూపము *A kind of cake* శ్రీమల్లిఖార్జునదేవరకు మధ్యాహ్నపుఅవసరాలకు . హోలీపూఱీలకు SII X, 503 (శ 1234)

అనుబంధము-1.

అ

అ. *a* అడ్డకు సంక్షిప్తము కావచ్చును *An abbreviation for a ida* అనంతభట్లు శాసనం వేఇంచెను శ్రీహనుమంతుడుమేర ఖ ౧ కి అ ౨ లెఖ NI Darsi, 51

అంక. *amka* ఇది గజపతుల పరిపాలనకాలసంవత్సరములు తెలుపుచిహ్నము భాద్రపద శుద్ధద్వాదశినాటినుండి పరిపాలనసంవత్సరములు లెక్కకు వచ్చును అంగ్లములోని ఉపోద్ఘాతమును చూడుడు *The amka reckoning begins from the Bhadrapada Sukla 12 (See page 38 Sewell and Dikhits, Indian Calendar)* స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౪౧౨ అగు నేంటి సౌమ్యసంవత్సర కార్తిక శు ౧౫ మ కృత్తికా యోగాన వీరశ్రీగజపతి గౌడేశ్వర నవకోటి కర్నాటకలుబరిగేశ్వర ప్రతాపపురుషోత్తమదేవ మహారాజాంక్కర విజయరాజ్య సమస్తవుశ్రి శాంకసౌమ్య సమ్వత్సరాన EI XIII, 12

అంతరాత్మ: *amtarātma* హృదయము మనస్సు *The heart or mind* చంద్రసూర్యులూ భూదేవి చరాచరకూమ్మి అంతరాత్మా సాక్షిగాను గణపయ్య ధారాపూర్వకము చేసి సర్వకామన్యముగా నిచ్చిన గ్రామము పెద్దపల్లి H A S 19-63 (శ 1146)

అంత్యజతటాకము *amtyajataṭākamu* మాలలచెరువు *The tank used by the harijans* అథాగ్రామసీమా। అతో వాల్మీకం అతో అంత్యజతటాక సేతూత్తరకోణః। EI V, 14 (శ 1191)

అంద్దిశాతసుంకము *amddiśātasumkamu* అంట్టిచేతసుంఖ్కం: *amṭṭicētasumkhkam* అంట్టిశేతసుంక్కాము. *amṭṭiśētasumkkāmu* ఇది యొక కరవిశేషము గోలకొండనవాబుల కాలమున విధింపబడినపన్ను పంచాననంవారిపై, ఇతరకులవృత్తులపై విధింపబడినపన్నుగా తోచినది *A tax levied during the time of the Golkonda regime Perhaps a tax on professions of various castes* (1) మనసరఫలి కుడుపనమలక వొడయలంగారు హిందురాజుల గెలువ నవధరించి కొండపల్లిరాజ్యము చేకొని నవధరించ్చిన నాండు ఈసీమస్థల కరణం గోపరాజుమహాపాత్రులున్ను ప్రజలున్ను అంద్దిశాతసుంఖం మాంటకు విన్నపము సేస్తేను మల్కిపొడయలుంగారు అంద్దిశాతసుంఖం మాని ఆ పంచ్చాణం వారికి సయితము అదిశాతసుంఖం మాని ధర్మశాసనకంభం వేయించ్చ నవధరించ్చిరి SII X, 745 (శ 1452) (2) హాజరత్ ఖాన భో (ఉ)వంద్దు అజుమురజమనిమిఖానఅజం షరఖాదమహమ్మదుమ్మరహూ వొడయరుగారు మొదలైనప్రజలుమాన మొఖానుకు వచ్చి విన్నపం చేసిన వివరాలు సర్వమున్ను వింట్టిమి। కొండపల్లి దండపాట కల్లాదు అంట్టి పెవసాయాలకల్లా మాను అంట్టిచేతసుంఖ్కం మానితిమి యీకవులు తప్పకనడుపువారము। కమసాల అంట్టి శేతసుంక్కామును మానితిమి SII VI, 80

అక్షిణి *aksini* భూదానధర్మశాసనములలో చేర్కొనబడిన అష్టభోగస్వామ్యములలో నొకటి, వాస్తవమైన స్వత్వము *One of the eight privileges attached to the land grants, actual privilege* వీరవెంకటపతి రాయలశాసనము —అక్షిణ్యాగమి సంయుక్త మేకభోగ్యం సభూరుహం। వాపీకూపతటాకైశ్చ కచ్ఛారామైశ్చ సంయుతం। పుత్రపౌత్రాధిభోగ్యం క్రమా దాచంద్రతారకం। దానాధమన విక్రీతి యోగ్యం వినిమయోచితం NI CP, 6 (శ 1524)

అఖండము: *akhamdamu* అఖండదీపము *The perpetual lamp* మావినాయకుణ్డు నూతెక్కిం గేశవదేవరం బ్రతిష్ఠ సేసి గుడి గట్టించ్చి అఖణ్డమునకు నిచ్చిన యినుపఎడ్లు SII X, 79 (శ 1040)

అగరు *agaru* అగరుకట్టనుండి తీసిన పరిమళద్రవ్యము *A kind of fragrant substance* శ్రీకృష్ణదేవమహారాయల సింహాచలశాసనం। సింహ్యాగిరి అవనికి నడిచే భోగనిహాణం కటడు దినం ౧ కంటికి శ్రీ అంగభోగానకు గంధం పలం॥ అగరు మా ౨ కర్పూరం చిన్నం కస్తూరి చి॥ పంనీరు చి॥ SII VI, 695 (శ 1441)

అగ్గించు: *aggimcu* (సం అర్ఘః పా అగ్ఘ) స్తుతించు, పొగడు *To praise*

శా। తన్నగ్గించుచు నెఱ్ఱమండఞ్ఞు బుధాధారుండు వన్నంగ న మ్మన్నేటం గనయంబుల నృపులకు న్మాపెప్పెట్టి యోడించ్చి పే క్కొఃన్న న్మణ్ణవ గంధవారణ సమాఖ్యుం జేసి తూంబత్తి పై నెన్న న్విత్తిగ నాతుకూరు దయతో నిచ్చె న్నిజస్వామియును SII X, 89 (శ 1054)।

అగ్నిష్టోమము. *agnisṭōmamu* యాగభేదము *A kind of sacrifice* కొమ్మనసోమయాజులు తమధమ్మఃపత్ని లక్కమాంబ యందుం బడసిన పుత్రులు రామచంద్రుడున్ను। నారాయణదేవరాను చేఇంపంగాను చుండికోట ఉత్తరానను తూములేటి తొంపేటి మధ్యమందును। అగ్ని ష్టోమ। అతిరాత్రి యజ్ఞాలు రెండున్ను చేసినపుణ్యస్థలమందును NI Kandukur, 16 (శ 1352)

అగ్రగోపురము. *agragōpuramu* గాలిగోపురము *One of the great towers on the way of the seven hills of Tirumala* స్వణాః శ్వసింధుర వమరభూపాలవాహన వద్మపీర రత్నాఢ్య మకుట నైవేద్యభా జనోన్నత కేళీమంటవ సోపానమాగాఃగ్రగోపురాది కైంకర్యాది సంతుష్ట వేంకటాచలవతి (మట్లకుమార అనంతరాజుశాసనము) TTDES VI, Part I 25 (శ 1530)

అట్టు *aṭṭu* అట్లు అవిధముగా *In that way* శ్రీగోపినాథదేవర ప్రవిత్తిక్షేత్రాలు సేసినక్రమము ఊలిగవు జానెసెకు న ౪ సంప్ర దాయము వెన్నకూతవానికి న ౪ అట్టువిరసి జీతరావుల వారు ౪ కూను SII X, 422

అడవు. *aḍavu* అడవు *pledge, deposit* శ్రీమన్మహామండలేశ్వర అడవునప్రముచెకొమ్మన బోఇన్ని అడ్వమును SII V, 1032 A (శ 1180)

అడికముడు. *adikamudu* పోకచెక్కలసమర్పణ-నైవేద్యము *The offering of areca-nuts* అవుళరాజుంగారు తిరుమంగయాళ్వార్లకు శేయించ్చిన కయింకర్యవివరం। అడికముడు యెలెముదు పరిమళద్ర వ్యాలు SII IV, 20 (శ 1478)

అడ్డ: *aḍḍa* నూతినీళ్లతో సేద్యము చేయఁబడు భూభాగము *One of the (usually) two divisions of land watered by a well* (J T P) శ్రీ చెన్నగోపీనాథునికి చింతామణి దేవయంగారు రాజానం పాటి పెద్దచెఱువు వెనక దక్షిణవుం గొమ్ము వృత్తి నీరునేల। కార్తీకకశై శాఖాలం జాల్లు అఖండదీపానకు అడ్డ ఆచంద్రస్థాయిగా ఇచిరి Hy Arch 13 20

అడ్డ: *aḍḍa* (సం అర్ధం క అడ్డ) కుంచములో సగము తూములో నాల్గవవంతు నాల్గుఅడ్డలు ఒకతూము ఇరువదితూములు ఒకపుట్టి *A measure Half a kumcamu* ఇ అఖండానకు నిత్యమున్ను అడ్డ నే లెఖను పంటాదికి పుట్లు ౪ తూ ౧౦ ఈలెఖను ప్రతి సంవత్సరమందున్ను

నెయి నగరం దెచ్చి కొలయంగలవాండు SII V, 1184 శ 1325)

అడ్డంకి. *aḍḍamki* ఆటంకము *Obstruction.* అవిన్ని పుట్టి పుట్లు పెచ్చున పుర్వ తక్కునను కీడాడి దినికిని వారు కేరమారినా పుత్రకం గాను శాంపులు కరణాలు అందరిగాలాను పూర్వం సాకు మాట్లాడెడివారు అడ్డంకి పెట్టెట్టు నడుపువారు NI Ongole, 12

అతిథి: *atithi* ఆకలిగొని భోజనసమయమునకు వచ్చినవాడు *A guest* ఆకిరిల్లినినేవేయించ్చిన చెఱువున్ను ఆచెఱువువెనక శాళున్ను ఆమామి ళున్ను ఆరావులున్ను యెకోట్టిగణాలున్ను బ్రాహ్మలకుం జేయించిన వడుగులు పెణ్ణిండ్లున్ను అతిథి అభ్యాగతికిం బెట్టిన సుగ్రుశాలున్ను యింత వట్టు నీకు యిస్తిని SII IV, 784 (శ 1200)

అతిరసాలపళ్లెం: *atirasālapallem* తియ్యని భక్ష్యము లుంచిన వళ్లె ము *A plate containing sweet cake or edible* శ్రీకృష్ణదేవరా యల శ్రీకాకుళశాసనము— శ్రీవల్లభునికి సమప్పించి యీ అయిదు గ్రా మాల ఆయంవల్లాను శేశిన నిత్యనైవేద్యకట్టడ అతిరసాలవళ్లెం ౧ SII IV, 981 (శ 1440) శ్రీకాకుళవు తెలుంగ్గురాయలకు శ్రీకృష్ణ దేవరాయ మహారాయలుంగారు సమప్పించ్చిన అతిరసాలవళ్లెం ౧ SII IV, 981 (శ 1440)

అతిరాత్రి: *atirātri* (సం అతిరాత్ర) యాగభేదము *An optional part of jyotishtoma sacrifice* చూ – అగ్నిష్టోమము, *See - agnistōmamu*

అతివ: *ativa,* స్త్రీ భార్య *Wife* శ్రీరమ్య మగు పరసీపురి సోమేశ్వరు నకును విష్ణుదేవునకు భక్తి యమరంగ్గ నిరునంద్దియల యంద్దు నెంతయు వెలుగంగ ధారుణి వలయనాయడగు కేళవాధీశు నతివ శ్రీగుడుపూండి గోకనఃదేవునకును ముదమున SII. V, 192 (శ 1150)

అధిక ఆషాఢమాసము: *adhikaāsādhamāsamu* ఏచాంద్రమానమా సములో సంక్రాంతి లేదో ఆమాసమునకు అధికమాన మని పేరు ఆషాఢ మాసములో కర్కాటకసంక్రాంతి లేనిచో అది అధికమాసము *An intercalary month (See Telugu Encyclopaedia Vol II) of Asādha in which the Sun does not enter Cancer* శకవషః౦బు ౧౬౦౭అగునేటి రక్తాక్షిసంవత్సర అధిక ఆషాఢ NI Rapur, 15 (శ 1607)

మహాదండనాయక. *mahādamdanāyaka.* (సైన్యాధ్యక్షుడు- మండలాధిపతి లేక రాష్ట్రపతి *A chief leader of forces, Official designation of a military officer often employed as the governor of a District or Province* EI XXXIV, 1 202 EI XX, 1 A

మహాదానపతిని. *mahādānapatini* (మహాదానపత్ని) మహాదానశీలయగు స్త్రీ *A mistress of munificence* EI XX, 1 A

మహాదేవి *mahādēvi* పట్టపుదేవి *An empress* L L 1123, 1126 EI XX, 1 B C G H

మహాధంమ్మకాథిక *mahādhammmakāthika* (మహాధర్మకాథిక). ధర్మబోధకులలో గొప్పవాడు ఒకానొక స్థవిరుని బిరుదు *A great preacher of Dharma-the epithet of a sthavira Dharma gosha* EI. XX, 1 H

మహానస *mahānasa* (మహానసము) వంటయిల్లు *Kitchen* EI. XXXII (R E I)

మహానావిక *mahānāvika* నావికశ్రేష్ఠుడు *A master mariner* EI XXVII, 1

మహాభోజ *mahābhōja* ఒకానొక రాజబిరుదము *The title of a King* L L 1037, 1040, 1052, 1058

మహాభోజి *mahābhōjia* మహాభోజుని భార్య *The wife of Maha bhōja* L L 1037, 1045

మహాభోయ *mahābhōya* (మహాభోజ) చూడుడు మహాభోజ *See Mahābhōja* L L 1054

మహామాత *mahāmāta* (మహామాత్రః) ఒకానొక రాజకీయోద్యోగి. *An official* L L 1144

మహామాతుకా *mahāmātukā* మాతామహి *A grand mother* EI XX, 1 F

మహారధి *mahāradhi* మహారధుడు మహాయోధుడు *A great warrior or hero* L L 1100

మహారధిని *mahāradhini* మహారధి భార్య *The wife of a Mahāradhi* L L 1111

మహారాజ *mahārāja* మహారాజు రాజుయొక్క బిరుదము *The title Mahārāja* L L 1338, 1345, 1347.

మహారాజ *mahārāja.* ఇక్ష్వాకురాజులు వహించిన బిరుదు. *Royal title applied to Ikṣvāku Kings* EI XXIX, EI XXXIV.

మహారాజ *mahārāja* మహారాజు, సాలంకాయన విజయదేవవర్మ బిరుదు *A great King, the title of Salankayana Vijayadeva varma* EI IX, 7

మహారాజకుమార *mahārājakumāra* (మహారాజ కుమారుడు) ఇక్ష్వాకు యువరాజైన వీరపురుషదత్తుని బిరుదనామము *A title held by Iksvāku prince Vīrapurusadatta* EI XXXIV, 19

మహారాయ *mahārāya* మహారాజు *A great King* EI XXXII, 8-1. (100 200 *A, D*)

మహావిహార *mahāvihāra* గొప్పబౌద్ధమఠము *A great buddhist monastery* EI XX, 1 B. F. EI XXI, 11 M

మహావిహారవాసిన *mahāvihāravāsina* (మహావిహారనివాసి) మహావిహారమునందునివసించువాడు *The inhabitant of a mahāvihāra* EI XXXVI, 46

మహాసామియ *mahāsāmiya* ఒకానొక ఉద్యోగి *A certain official* L. L 1125

మహాసేణాపతి· *mahāsēṇāpati* మహాసేనపతి *mahāsēnapati* (మహాసేనాపతి) చూడుడు – మహాసేనాపతి *See - mahāsēnāpati* (1) L. L, 1146, (2) L L 1124

మహాసేణాపతిని *mahāsēṇāpatini* మహాసేనాపత్ని మహాసేనాపతి భార్య *The wife of a great general* L L 1146 EI XX, 1 B

మహాసేనాపతి *mahāsēnāpati* (మహాసేనాపతి) సామంతప్రభువు మహారాజ మహాసామంతతుల్యశ్రేణికిచెందినవాడు *A feudal lord and according to Dr Fleet it denotes equal rank with Maharaja Mahasamamta (a commander-in chief)* EI XX, 1 A

మహాసేనాపతి· *mahāsēnāpati* మహాసైన్యాధ్యక్షుడు ఇక్ష్వాకురాజ కుమారుడగు వీరపురుషదత్తుని బిరుదు *A chief commander of forces, a title of the Iksvāku prince Vīrapurusadatta* EI XXXIV, 19. 1-8. EI XIV, 9

మహిసాసక *mahisāsaka* (మహిశాసక). థెరవాదప్రతిశాఖగము ఆంధ్రదేశములో వర్ధిల్లిన ఒకబౌద్ధమతశాఖ *Name of a Buddhist sect, It was a subdivision of Theravadins and appears to have flourished in to Andhra Country* EI XX-1 G

మా

మాఠరీపుత్ర: *māṭharīputra* మాఠరగోత్రకులకాంతకు జన్మించిన కుమారుడు *Son of a lady born in a family belonging to Mathara gōtra, Metonymic of the Iksvāku king Vīrapurusadatta* EI XXXIV, 19

మాడబిక *mādabika* (మాడంబిక) మాడంబాధిపతి *The chief of a Mādamba district* EI, I I. L L 1200

మాత *māta* తల్లి *Mother* EI XX, I A

మాతాపితు *mātāpitu* (మాతాపితరులు). తల్లిదండ్రులు *Parents.* EI XXXII-1 (M R E II)

మాధులియ *mādhuliya* (మాధుర్యము) మనోజ్ఞము *Pleasing,* EI XXXII-1 (R E XIV)

మి

మిగ *miga* (మృగః) లేడి *Deer* EI XXX-I (R E I)

మిగవియః *migaviya* (మృగవ్యం) వేట *Hunting* EI XXXII-1 (R E VIII)

మిత *mita* (మిత్ర) స్నేహితుడు *Friend* EI XXVII 1

ము

ముగుదశమ *mugudaśama* ఒకానొక పురుషనామము *A proper name of a person* L L 1232

ముదుకుతలః *mudukutala* ఒకానొక పురుషుని నామము *The name of a male,* L L 1266

మునిస *munisa* (మనుష్యః) మనుజుడు *Man* EI XXXII-1 (M R E I)

మునిసచికిస *munisacikisa* (మనుష్యచికిత్స) మనుష్యుల రోగనివారణము *Medical treatment of humanbeings,* EI XXXII-1 (R E II)

ముల *mula* మూలం మూలిక *Herb* EI XXXII-1 (R E. II)

ములసిరి· మూలసిరిః *mulasiri mūlasiri* (మూలశ్రీ) ఒకానొక పురుషునినామము *The name of a male.* L L 1213, 1222, 1003

ములుడ. *muluda* ఒకానొక రాజకీయోద్యోగి *A certain official* L L 1194

ముళుడ. *muluda* చూడుడు– ములుడ *See – muluda* EI IX, 7

మూ

మూల *mūla* ఒకపురుషనామము *The name of a male* L L 1239

య

యఖ. *yakha* (యక్షః) యక్షుడు దేవయోని విశేషము *A class of demigods* L L 1143

యఘాపట *yaghāpaṭa* చిన్నపలక *A tablet* L L 1207

యతి *yati* సన్న్యాసి *Monk* L L 1146, 1199

యస *yasa* (యశస్సు) *Fame* EI XXXII-1 (R E X)

యు

యుత. *yuta* (యుక్త) ఒకఉద్యోగి *An officer* EI XXXII-1 (R E III)

యువమహారాజ. *yuvamahārāja* యువమహారాజు *The crown Prince* EI VI, 9

యూ

యూగ్యాచరియ *yūgyācariya* (యుగ్యాచరిత) సారథి *Charioteer* EI XXXII-1, (M R EII)

యొ

యొజనసత. *yojanasata* (యోజనశత) యోజనశతము వంద యోజనములు *Hundred yojanas* EI XXXII I (R E XIII)

యొనలాజ *yonalāja* యవనరాజు *The Yavana King* EI XXXII-1, (R EII).

యో

యోన. *yōna* (యవన) యవనులు (గ్రీకుదేశీయులు) పరదేశీయులు *Originally meant for Greeks, subsequently for foreign nationals* EI XXXII-1, (R E V)

ర

రజుక. *rajuka* (రజ్జుక) మండలములోని ఉద్యోగులు *Officers of districts* EI XXXII-1 (M R EII)

రజ్జుక. *rajjuka* ఒకానొక ఉద్యోగ విశేషము క్షేత్రమాపకుడు *An official, a surveyor* L L 1195

రట్ఠ: *raṭṭha* రాష్ట్రము *Province* (సాతాహాని రఠ్ఠాగామె చిల్లరక కొడుంకె రఞిణసేమం) EII, I

రట్ఠిక *ratthika* (రాష్ట్రిక) మండలాధిపతి *One who rules over a district* EI I I

రఠ. *raṭha* రఠ్ఠ: *raṭhṭha* రాష్ట్రము, మండలము *District* (1) L L 1202 (2) L L 1200

రఠిక. *raṭhika* (రాష్ట్రిక) రాష్ట్రపరిపాలకుడు *Governor of a territorial unit called rasthra* EI XXXV-6 B, EI XXXII-I (M R E II)

రణ *rana* (రాణ) రాజు *King* EI XIV, 9

రహసాధికత *rahasādhikata* (రహస్యాధికృత) అంతరంగిక మంత్రి *A privy councillor* EII, 1

రా

రాజకుమార *rājakumāra* రాజకుమారుడు *Royal prince* L L 1200 EI I, 1

రాజతలాక. *rājatalāka* రాజతటాకము *The royal tank* EI VIII, 12

రాజన్: *rājan* రాజు ఇక్ష్వాకురాజుల బిరుదు *A King, royal title of Iksvaku Kings* EI XXXIV, 19, EI II, 25

రాజపాముఖ *rājapāmukha* రాజప్రముఖుడు *Chief among the Kings* EI II, 25 (No 6).

రాజమచ *rājamaca* రాయామచ *rāyāmaca* రాజామాత్యుడు *Royal minister* L L 1053, 1141

రాజరాజన్. *rājarājan* రాజరాజు రాజబిరుదము *The title of a King* L L 1123

రాజవేజ *rājavēja* రాజవైద్యుడు *Royal physician* L.L 1190 1191

రామస్యేవ సర్వ్వజనాభిరామస్య *ramasyēva sarvvajanābhi rāmasya* శ్రీరామచంద్రునివలె సర్వజనాభిరాముడు ఇక్ష్వాకు కుల రాజు వర్ణనము *One who is loved by all people like Sri Rama used in the description of the Iksvāku King Chantamula* EI XXXIV 19

రాయన్. *rāyan* రాజు *King* L L 1113

రాహల *rāhala* ఒకానొక కుటుంబికుడు *A house holder* L L 1260

రు

రుంబరభవ *rumbarabhava* (ఉదుంబరభవ) ఉదుంబరభవుడు అష్ట భుజస్వామి దేవుని బిరుదు *Born or made out of Udumbara wood, epithet of God Astabhujaswāmi* EI XXXIV, 203

రుద్రవెంహ్నుజ *rudravemnhuja* ఒకానొక బ్రాహ్మణుని పేరు *The name of brahmin* L. 1328

రో

రోహనీగుత్త. *rōhanī gutta* రోహిణిగుప్తుడు ఆజ్ఞప్తి పేరు *The name of an executor* EI VIII-12

రోహణీయశ్వా *rōhanīyaśvā* ఒకానొక స్త్రీ నామము *The name of a female.* L L 1327

ల

లజూక. *lajuka.* (రజూక) చూడుడు రజూక *see rajuka* EI XXXII. 1 (R E III)

లఠిక *laṭhika* (రాష్ట్రిక) చూడుడు రఠిక *See–raṭhika* E I XXXII-1 (R E V)

లతి *lati* (రతి) సుఖము *Pleasure* EI XXXII-I (R E VIII)

లయన. *layana* (లయనం) గుహ *Cave* L L 1145

లహుదండ *lahudamda* లఘుదండము లఘుప్రతీకార ప్రయోగములు *Light corrective measures* EI XXXII-1 (R E XIII)

లా

లాజ *lāja* (రాజ్ఞ) రాజు *King* EI XXXII-1 (R E I)

లి

లిపికలాపలాధ. *lipikalāpalādha* (లిపికరాపరాధ) లిపికారుని దోషము *A fault of the scribe.* EI XXXII-1 (R E XIV)

లు

లుఖ. *lukha* (వృక్ష) చెట్టు *Tree* EI XXXII-(R E II)

లూ

లూప. *lūpa* (రూపం) రూపము *Form representation* EI XXXII-1 (R E IV)

లే

లేఘక: *lēghaka* లేఖకుడు *Clerk.* L L 1291

లేణ *lēna* లేన *lēna* (లయనం) గుహ *Cave* L L 1344, 1346

లో

లోకపాల. *lōkapāla* లోకపాలుడు లేక దిక్పాలుడు. *The guardia of a quarter* L L 2 111

లోహవాణియ: *lōhavāniya* (లోహవాణిజ) ఇనుపవర్తకుడు. *Iron–monger.* L L 1055

వ

వంగః vamga వంగదేశము The modern Bengal EI XX-I,F

వచ. vaca వర్చస్సు మలము పురీషము Ordure EI XXXII, 1 (R E VI)

వచగుతి vacaguti (వచోగుప్తిః) వచోనిగ్రహము Restraint in regard to speech EI XXXII, 1 (R E XII)

వచభూమిక vacabhūmika (వ్రజభూమికాః) కోష్ఠాగారాధిపతులు Inspectors of cow-pens, officers-in-Charge of cattle and pasture lands EI XXXII-1 (R E XII)

వచ్ఛ (వత్స). vacca (Vatsa) ఒకానొక ఋషి గోత్రము The lineage of sage Vatsa L L 1337

వటన్యాసన ప్రేమనిష్ఠ. vaṭnyāsanaprēmanisṭha వటవృక్షము లను పాతి, పెంచుటయందు నిష్ఠగలవాడు One who is steadfast in his love for planting banyan trees EI XXXIV, 203

వఢకి vadhaki వర్ధకి (వడ్రంగి) Carpenter L L 1092

వఢాకి. vadhāki (వర్ధకి) వడ్రంగి, శిల్పి A Carpenter, builder, architect, mason EI XX 1 F

వణిజ(క) vanija(ka) (వణియకః) యాచకుడు, బిచ్చగాడు Beggar, mendicant EI XX, 1, A

వణిజ. vanija వణిజుడు వర్తకుడు Merchant L L 1198

వణియినీ. vaniyinī వానియినీ: Vāniyinī (వాణిజినీ) వర్తకుని భార్య Wife of a merchant L L 1285, 1292.

వత్థ vattha (వంధ, బంధ) భృత్యుడు Servant E I I, 1

వత్ససగొత vatsasagota వత్సగోత్రము The lineage of sage Vatsa E I. I

వథవ. vathava (వాస్తవ్యః) నివాసి Resident E I XIV-9, E I XXVII-1

వధః vadha (వధ) హత్య Slaughter E I XXX-1 (R E XIII)

వనవాసక vanavāsaka వనవాసి anavasi ఉత్తరకనరా ప్రాంత భూమి A country corresponding north Kanara EI XX-1 F

వమ్మ vamma వర్మ (పాలంకాయన విజయదేవవర్మ) రాజుల నామాంతరముల చేర్చబడెడి పదము Suffix to the names of Kings E I IX-7

వరిసనతసహస్సాతిరేకసమకాల. varisasatasahassātireka samakāla వంద వేయి సంవత్సరములకు మించినకాలము A period exceeding one hundred thousand years EI I, 1

వరుణ varuna ఒకానొక పురుషనామము The name of a male EI II, 25-3

వల్లవ vallava గోపుడు Herdsman L L 1200, EI I, 1

వస vasa (వర్ష) సంవత్సరము Year EI XXXII-1 (R E III)

వసకర. vasakara (వాంశకర) మేదరవాడు Bamboo-maker L L 1165

వసనత. vasasata ప్రవర్ధమాన విజయము Existence of the power of the king-same import as the phrase "pravardhamāna Vijayarājya" E ,I5 1

వా

వాచక. vācaka వాచకుడు Preacher EI XX, 1 C.

వాడక vādaka (వాటక) తోట Garden, L L 1200

వాథవ. vāthava (వాస్తవ్య) నివసించు Residing at EI XXI, 1 C F

వానియ. vāniya వణిజుడు Merchant L L. 1213, 1214

వాపత vapata (వ్యాపృత) ఒకానొక పదవి An office L L 1250

వాస vāsa వర్షాకాలము Rainy season EI I, 1 L L 1202

వాసపఖ vāsapakha వర్షపక్షము A fortnight of rainy season EI. XXI 11 L M

వాసనతసహస్స vāsasatasahassa నూరువేలసంవత్సరములు One hundred thousand years EI 1

వాసుమిత. *Vāsumita* ఒకానొక గృహస్థుడు *A householder* L L 1277

వి

వింసయ. *vimsaya* ఇరువదియవ *Twentieth* E I XXXI, II L

విజయ *vijaya* జయప్రదమైన *Victorious* (సిరివిజయ వెణ్గపురా) E I IX, 7

విజయపురి *vijayapuri* విజయపురి ఈ పట్టణమునకు బోధిశ్రీ నిర్మించిన మఠము తూర్పుగా నున్నది *A town to the east of which the apsidal temple founded by Bodhisrī was situated* E I XX,1 F

విథట *vithata* (విస్తృత) విస్తరిల్లిన, వ్యాపించిన *Elaborate* EI XXXII-1 (R E XIV)

విధిక. *vidhika* చర్మకారుడు *Leather maker* L L 1273, 1295

వినిత. *vinita* (వినీత) గుఱ్ఱము బండి మొదలగు వానిపై పోవునపుడు లేక సవారి చేయునపుడు *While riding* EI. XXXII-1 (R E VI)

విభజవాద. *vibhajavāda* (విభజ్యవాద) విభజ్యవాద బౌద్ధ సంఘశాఖా భేదము *A branch of Buddhist Sangha* EI XXXVI, 46

విమాన. *vimāna* (విమాన) దేవతల రథము *Celestial car* E I XXXII-1 (R E IV)

వియ *viya* (వ్యయః) వ్రయము *Expenditure* EI XXXII-1 (R E III)

వియంజన *viyamjana*, (వ్యఞ్జన) జీవము *Spirit* EI XXXII-1 (R E III)

వివాహ *vivāha* (వివాహ) పెండ్లి *Marriage* EI XXXII-1 (R E IX)

విసక *visaka* (విశ్వక) ఒకానొక పురుషనామము *The name of a male* EI II, 25-3

విసయవాసి *visayavāsi* విషయవాసి *The resident of a province* EI I, 1

విసయేస *visayēsa* విషయేశ్వరుడు *Lord of a province* EI I, 1

విహార *vihāra* బౌద్ధవిహారము *Buddhist monastery* L L. 1137, 1186 EI XX-I F G H

విహాలయాత. *Vihālayāta* విహారయాత్ర *Pleasure-tours* EI XXXII-1 (R E VIII)

వీ

వీసం *Visam* (వింశతి) ఇరువది *Twenty* EI IX, 7

వు

వుగాళక: *Vugālaka* ఉగ్రాళక ఒకానొక పురుషుని నామము *The name of a male* L L. 1332 EI II, 25-3

వుధ. *vudha* (వృద్ధ) ముదుసలివాడు *Old man* EI XXXII 1 (R E V)

వె

వెజి· *Veji* (వైద్య) వైద్యుడు *Physician* L L 1048

వే

వేతికా. *vētikā* వేదిక *Rail* L L 1211 1269

వొ

వొచ్చిన (అవొచ్చిన)· *Voccina* (అవచ్ఛిన్న) ఎడతెగకుండ *Continuous* EI XX, 1 A

వ్య

వ్యజనవినిచ్ఛయవిసరద· *vyajanavinicchayavisarada* (వ్యఞ్జన వినిశ్చయ విశారద) అంతరార్థ, సమన్వయముల నిర్ణయించుటయందు ప్రవీణులు *Experts in the determination of the meaning and implication* EI XXXVI, 46

శ

శాక్యభిక్షు: *śākyabhiksu* బౌద్ధ సన్న్యాసి. *Buddhist monk* L L 1044

శాలావడి: *śālāvadi* (సారవృద్ధిః) అధ్యాత్మిక బలవద్ది ధర్మప్రధాన విశేషాభివృద్ధి *Increase of spiritual strength, growth of essentials of Dharma* EI XXXII-1 (R E XII)

శు

శుక్లపక్ష *śuklapaksa* శుక్లపక్షము *The bright fortnight* EI XXXII, 149

శ్రే

శ్రేణి: *śrēni* శ్రేణీ *śrēnī* సేణి *sēni* సేణీ. *sēnī* వర్తక సంఘము *Guild* L L 1137, 1162, 1165 1133

ష

షబిక. *sabika* (సభిక) ఒకానొక పురుష నామము *The name of a male* EI II, 25 8

షముగ *samuga* (సముద్గః) కరండకము *A casket* E I II, 25

షముద *samuda* (సముద్ర) ఒకానొక పురుషనామము *The name of a male* EI II ,25 3

స

సంఖిత. *samkhita* (సంక్షిప్త) సంక్షిప్తము *In a concise form* EI XXXII-1 (R E XIV)

సంఘ *Samgha* (సంఘ) బౌద్ధమత సంఘము *Buddhist order of Clergy* EI XXXII-1 (M R E I)

సంచారాంతక. *samcārāmtaka* వేగులవాండ్రు, *Spies* EI I 1

సంపటిపతి: *sampatipati* (సంప్రతిపత్తిః) గౌరవము మర్యాద *regard, respect* EI XXXII-1. (R E. IV)

సంవ· *samva* సంవత్సరము *Year* EI I 1.

సంవచ్ఛర: *samvaccara* సంవత్సరము *Year* I A XI, 259. (L L 1202). EI XX, 1-E, EI XXXIII, 37.

సగగత: *sagagata*, (స్వర్గగత) స్వర్గగతమైన *Gone to heaven* EI XXI, II. L

సఘ. *sagha* సంఘము బౌద్ధమత సంఘము *Buddhist order* L L 1230

సఘరఖిత. *sagharakhita* సంఘసంరక్షకుడు ఒకానొక పురుష నామము సంఘమును రక్షించువాడు *The name of a male, probably the protector of Samgha* L L 1218, 1250

సఘా సఘదాసీ. *saghā–saghadāsī* సంఘదాసి ఒకానొక స్త్రీ నామము (సంఘసేవకురాలు?) *The name of a woman Probably the female servant of Buddhist Samgha* L L 1218

సచ *saca* (సత్యం) సత్యము *Truth* EI XXXII-1 (M R E II)

సత (సత్త) *sata* (సప్త) ఆఱునొక్కటి *Seven* EI XX-1 F

సతరి సతం. *satari satam* (సత్తరి సతం) నూట డెబ్బది *One hundred and seventy* EI XX-1, B

సతీకపుత *satīkaputa* (సతీకపుత్ర) సత్య పుత్రులు సత్యపుత్ర దేశ ప్రజలు *The people of Satyaputra country* EI XXXII-1 (R E II)

సథవాహ *sathavāha* (సార్థవాహుడు) వర్తకుడు *Trader* L L 1062

సనానపోధి. *sanānapōdhi* స్నానము చేయుటకుపయోగింపబడుచెఱువు, *Bathing tank* L L 1056

సపట *sapata* (సపట్ట) పలకలతో గూడినది *Laid with slabs* L L 1282

సపటసంథర *sapatasamthara* (సపట సంస్తరము) బాళ్లుపఱిచిన నేల, *Flooring made of slabs* EI XX, 1 F

సమణ *samana* (సం శ్రమణ) ఒకానొక పురుషనామము *The name of a male* EI II, 25 3 *and* 8

సమణ, *samana* సమన· *samana* (శ్రమణ) బౌద్ధసన్యాసి *Buddhist ascetic* EI II 25, EI XXXII-1 (R E II)

సమణదాష· *samanadāsa* (సం శ్రమణదాసః) ఒకానొక పురుష నామము *The name of a male* EI II, 25 3, 4, *and* 8

సమణ బమ్హణ కవణ వణిక దీనానుగహ వెలామిక దీన పటిభాగ వొచ్ఛిన్న ధార పదాయిని : *Samana- bamhana - kavana – vanika – dīnānugaha – velāmika dīna–patibhāga*

vocchinna – dhāra – padāyini (శ్రమణబ్రాహ్మణకృపణ వనీయక దీనానుగ్రహ మైత్రీలామిక (?) దానాప్రతిఘాగావ్య వచ్ఛిన్న ధారా ప్రదాయిని శాంతిశ్రీ, కనికరము గలిగి బౌద్ధబిక్షువులకు, బ్రాహ్మణులకు, దీనులకు, బీదవారికి, దిక్కులేనివారికి అతులమును, నిరంతర మును నగు దానములు ధారవోయునది *The woman who bestows match less and ceaseless flow of gifts, out of compassion, on monks, brahmins and those who are miserable, poor and destitute, an epithet of cāmtiśrī* EI XX, 1 A

సమనికా *samanikā* సమనికీ. *samanikī* (శ్రమణిక) బౌద్ధ సన్యాసుల శిష్యురాలు *A lay female disciple of the ascetics* (1) L L 1242, (2) L L 1258

సమాజ *samāja* (సమాజః) పండుగ సమావేశము *Festival gathering* EI XXXII-1, (R EI)

సముద. *samuda* ఒకానొక వర్తకుని పేరు *The name of a merchant* L L 1261

సముదనీ. *samudanī* (సముద్రా) ఒకానొక స్త్రీ నామము *The name of a Woman* L L 1202

సమ్మ *samma* శర్మ (గణశర్మ) బ్రాహ్మణ నామాంత్యమున చేర్పు పదము *The suffix to the brahmin name* EI IX, 7

సమ్మసంబుద్ధ *sammasambuddha* (సమ్యక్సంబుద్ధ) పరిణత జ్ఞానోద్దీపితచిత్తుడు బుద్ధుని బిరుదు *Perfectly enlightened, an epithet of Buddha* EI XX-1, A

సయక. *sayaka*, (సాయక) ఆయుధము *Weapon.* EI XXXII 1, (R E XIII)

సయమ *sayama* (సంయమః) నిగ్రహము *Restraint* EI XXXII-1, (R.E IX)

సరద ససి సోమ దరిసన *sarada sasi soma darisana* శారద శశి సౌమ్యదర్శన శరత్కాలచంద్రసౌమ్యదర్శనుడు బుద్ధుని బిరుద నామము *Person whose sight is lovely as that of the au tumnal moon, an epithet of Buddha* EI XX, 1 F

సవ *sava* సంవత్సరమునకు సంక్షిప్తరూపము *Abbreviation for year* EI XIV, 9

సవగుతజ *savagutaja* (సర్వగుప్తార్య) ఒకానొక బ్రాహ్మణునిపేరు *The name of a Brahmin* L L 1328

సవథెసు అపతిహత సంకప: *savathesu apatihata samkapa.* (సర్వార్థేషు అప్రతిహత సంకల్ప) సర్వార్థములయందును అప్రతిహత సంకల్పుడు *A person of unimpeded purpose in all his aims* శ్రీ చాంతమూలుని విశేషణము *An epithet of the King Cāmtamūla* EI XXI, II G

సవనియుత: *savaniyuta* (సర్వనియుక్త) సమస్తము అమర్చబడిన *Provided with every thing* EI XX, I E.

సవలొకచితమహిత *savalokacitamahita* సర్వలోకచిత్త మహిత సమస్తలోకభావనామహిమాస్పదుడు *Person who is magnified by the thoughts of all the world epithet of Buddha* EI XXI, E

సవలోకహిత *savalōkahita* (సర్వలోకహిత) సమస్తజనక్షేమము *Welfare of all people* EI XXXII-1, (R E VI)

సవసతానుకంపక *savasatānukampaka* సర్వసత్త్వానుకంపక సర్వ జీవులయందును దయగలవాడు బుద్ధుని బిరుదు *Person who is kind to all sentient beings–epithet of Buddha* EI XX-I, A

సవసాధు వచ్ఛలా *savasādhuvacchalā* సర్వసాధువత్సలా సద్గుణ సంపన్నులగు సమస్తప్రజలందును అనురాగము కలది, మహాతలవారి శాంతిశ్రీ బిరుదు *Person who is devoted to all the virtuous, the epithet of śāmtiśrī* EI XX-1, A

సవిజ, *savija* ఒకానొక బ్రాహ్మణుని పేరు *The name of a Brahmin* L L 1328

సహత్తలిఖిత; *sahattalikhita* స్వహస్తలిఖితము *One's own handwriting* EI I, 1

సహోదరా, *sahodarā* సోదరి *Born of the same mother* EI XXI, II L M

సా

సాధు *sādhu* శ్లాఘ్యమైన *Meritorious* EI XXXII-1, (R E III)

సామంత *sāmamta* ఇరుగుపొరుగువారు *Neighbours* EI XXXII-1, (R E II)

సామక: *sāmaka* (శ్యామక) ఒకానొక పురుష నామము *The name of a person* EI II, 25 8

సామి: *sāmi* (స్వామి) ప్రభువు, *Lord a royal title found associated with the name of the another King Siripulumavi also* EI XXI, II L

సారిపుత *sāriputa* ఒకానొక బౌద్ధగురువు నామము *The name of a Buddhist teacher* L L 1230

సావక. *sāvaka* (శ్రావక) ప్రఖ్యాపకుడు *Officer appointed to make proclamations* EI XXXII-1, (R E VI)

సావన *sāvana*, (శ్రావణ) ప్రకాశనము *Proclamation* EI, XXXII-1, (M R E I)

సి

సిధ. *sidha* (సిద్ధ) జైన సన్న్యాసి *A Jaina saint* L L 1345.

సిధథ *sidhatha* (సిద్ధార్థ) ఒకానొక పురుషనామము శిల్పి, గృహపతి, ధనాగారాధిపతులు వహించిన పేరు *The name of a person who is an artisan, a householder, and a treasurer* L L 1202, 1244, 1247

సిధథనికా *sidhathanikā* (సిద్ధార్థా) స్త్రీ నామము *The name of a woman* L L 1202, 1203, 1204

సిద్ధం. *siddham* శాసనారంభమున ప్రయోగింపబడు మంగళవాచకము జయము *Success* EI I, 1

సిరి: *siri* (శ్రీ) *Prosperity* EI IX, 7

సిరి *siri* (శ్రీ) నామముల మొదటను, తుదను చేర్చిన గౌరవసూచకమగు పదము సిరిచాంతమూల సిరియెహువల భదసిరి మహాకందసిరి *An honorific term used as prefix and suffix to the names of distinguished persons–siri–Cāmtamūla, siri–yehuvala, Bhada–siri, Mahā–kandasiri* EI, XX–I

సిరిపవత *siripavata* (శ్రీపర్వతము బోధిశ్రీ చైత్యాగారమును నిర్మించిన ప్రదేశము *The site where Bōdhiśrī founded the monastery* EI XX, 1 F

సిల *sila* (శీలము) సత్ప్రవర్తన *Good conduct* EI XXXII, 1 (R E IV).

సివక. *sivaka* (శివక) పురుషనామము *The name of a person* L L 1209

సివఖండవమ్మ *sivakhamadvamma* శివస్కంధవర్మ ఒకానొక పల్లవరాజు పేరు *The name of a Pallava King* EI VI, 9

సిష: *sisa* (శిష్య) శిష్యుడు విద్యార్థి *Pupil* L L. 1233

సిహతభ *sihatabha* (సింహస్తంభ) సింహలాంఛనము గల స్తంభము *A pillar with the sign of a lion* L L 1088

సిహధాన *sihadhāna* (సింహస్థాన) సింహాసనము *A throne* L L. 1223

సీ

సీహళవిహార *sīhala vihāra* సింహళ విహారము *The Ceylonese Monastery* EI XX. 1 F

సు

సుంన్హా *sumnhā* (స్నుషా) కోడలు *Daughter-in-law* EI XX, 1 F

సుచి *suci* సుజి: *suji* సుయి *suyi* (సూచి) అడ్డరాతిదూలములు *Railbars* (1) L L 1254, 1261, 1263 (2) L L, 1241 (3) L L 1247

సుత *suta* (శ్రుత) ఒకానొక పురుషనామము *The name of a male*, EI II, 25 3

సున్దరపద, *sundarapada* చక్కని ప్రదేశము *A pleasant locality* EI IX, 7

సున్హా *sunhā* (స్నుషా) కోడలు *Daughter–in–law* EI XXI II G F

సుప *supa* (సూప) సూపము *Soup* EI XXXII-1, (R E I)

సుపరిగహ *suparigaha* (సుపరిగ్రహ) సుపరిగ్రహము *Graceful acceptance* EI XX, 1 F

సువణకార, *suvanakāra* (సువర్ణకార) స్వర్ణకారుడు *Goldsmith* L L 1117

సువామి *suvāmi* (స్వామి) అధికారి *Master* EI XXXII-I (R E XI).

సె

సెఠిన్ *seṭhin* (శ్రేష్ఠి) ధనాగారాధిపతి *Banker* L L. 1261.

సెఠిపముఖ *seṭhipamukha* (శ్రేష్ఠిప్రముఖ) శ్రేష్ఠిప్రముఖుడు *The chief banker or merchant* EI XXXV, 1 B

సెనాపతి *senāpati* పెక్కురు వహించిన యొకానొక పదవీ సంజ్ఞ *Official designation that several persons held* EI XXXIII, 149

సెని *seni* శ్రేణి *Guild* EI XXXV-1

సెలఖంభ *selakhambha* (శైలస్తంభ) శిలాస్తంభము *A stone pillar* EI XX, 1 C

సెలమంటప *selamaṁṭapa* (శైలమండప) శిలామండపము *A stone pavilion or shrine* EI XX, 1 E

సెలమడప *selamadapa* శిలామండపము *A stone-built mandapa or shrine or hall* EI XXVII, 1 (మంటశాల)

సెలమడవ *selamadava* (శైలమండప) రాతితో కట్టబడిన మండపము *A stone-built hall* EI XXXV

సే

సేనగోప *sēnagōpa* (సేనాగోప) సేనానాయకుడు *A general* L.L 1266.

సేనాపతి *sēnāpati* సైన్యనాయకుడు *General* EI. I 1

సేలరూపకమ *sēlarūpakama* (శైలరూపక్రము) రాతిపై చెక్కడము *Stone carving* L L 1045

సేలాఘర *sēlāghara* (శైలగృహ) బౌద్ధగుహ *A buddhist cave* L L 1087

సో

సోణుత్తర *sōnuttara* (శ్రమణోత్తర) ఒకానొక పురుషనామము *The name of a person* EI II, 25 8

సోథికపట *sōthikapata* (స్వస్తికపట్ట) స్వస్తిక చిహ్నమైన పట్టము *A slab with the sign of Swastika* L L 1287

సోదరాభగిని *sōdarābhagini* స్వంతచెల్లెలు *One's own sister* EI XX, 1 A

స్వ

స్వగ: *svaga* (స్వర్గ) స్వర్గసుఖము స్వర్గము *Heavenly bliss, heaven* EI XXXII-1 (M R E I).

స్వస్తిగోబ్రాహ్మణలేఖకవాచకశ్రోత్రియ (శ్రోతృ) *svastigō-brāhmaṇa-lēkhaka-vācaka-śrōtriya* గోవులకు, బ్రాహ్మణులకు లేఖకునకు, చదివినవానికి, విన్నవానికి స్వస్తి యగుగాక *Welfare to cows, brahmins, the writer, the reader and the listener* EI I, 1

స్వా

స్వామి *svāmi* రాజులయొక్కయు దేవతలయొక్కయు బిరుదు *Title of kings and deities* EI XXXV-1

హం

హంఘ· *haṁgha* పరిమళద్రవ్యములను చేయువాడు *Perfumer* L L 1271, 1272

హంఘా *haṁghā* ఒక భిక్షుకి నామము *The name of a buddhist nun* L L 1262

హంఘీ *haṁghī* ఒక గృహస్థుని పేరు *A householder's name* L L 1274

హగ. *haga* ఒకానొక గృహస్థుడు *A householder* L L 1216

హగిసిరీ *hagisirī* ఒక స్త్రీనామము *The name of a female* L L 1284

హతి *hati* (హస్తి) ఏనుగు *Elephant* EI XXXII-1 (R E IV)

హథి: *hathi* (హస్తి) ఏనుగు *Elephant* L L 1089

హథియారొహన *hathiyārohana* (హస్త్యారోహణ) ఏనుగుపై సవారి చేయువారు *A rider of the elephant* EI XXXII-1 (M R E II)

హరిఖినా. *harikhinā* ఒకానొక స్త్రీనామము *The name of a woman* L L 1350

హరిస· *harisa* (హర్ష) సంతోషము *Pleasure* EI XX, 1

హా

హార. *hāra* రాష్ట్రము పరిపాలనా విభాగము. *Kingdom or district,*

an administrative unit EI XIV, 9

హారితసగొత *hāritasagota* హారితస గోత్రము. *The lineage of sage Harita* EI I, 1

హారితిపుత *hārītiputa* (హారితీపుత్ర) హారితీగోత్ర సంభవురాలైన దేవి కుమారుడు *The son of Hārītī, the queen belonging to the Hārīta gōtra* EI XXXII, 8 1 (100-200 *A D*)

హాలకియ. *hālakiya* (హాలకీయ) వ్యవసాయదారుడు *Ploughman* L L 1121.

హాలిక *hālika* హాలికుడు, వ్యవసాయదారుడు *ploughman L L* 1084

హి

హిదలొక *hidaloka* (ఇహలోక) ఇహలోకము *This world* EI XXXII-1, (R E XI)

హిమల *himala.* ఒకానొక పురుషనామము *The name of a male* L L 1277

హిరణకార: *hiranakāra* (హిరణ్యకార) కోశాగారాధిపతి *Treasurer.* EI 11, 25

హిలంనపటివిధాన. *hilamnapativіdhāna* (హిరణ్యప్రతివిధాన) హిరణ్యదానము, ధనము జీవనార్థము ఏర్పాటు చేయుట *Distribution of gold as alms, making provision of money* EI XXXII-1, (R E VIII)

హె

హె *he* హేమంతమునకు సాంకేతికాక్షరము *An abbreviation for Hēmamta, winter season* EI XVIII.

హెట్థ. *heṭṭha* క్రింద *Below* EI VIII, 12

హెమంతపఖ. *hemamtapakha* హేమంతపక్షము *The winter fortnight or season* EI XX, I E

హే

హేతు. *hētu* (హేతుః) కారణము *Intention, object* EI XXXII-1, (R E III)

హేమ *hēma* హేమంతఋతువు *Winter season* EI. XIV, 9

హేరణిక: *hēranika* హేరనిక *hēranika* (హిరణ్యక) కోశాగారాధిపతి *Treasurer* (1) L L 1239 (2) L L 1247

అనుబంధము – 3

అ

అంగరేకు *aṅgarēku* (క అంగరక్క) అంగరక్షకుడు కావలివాడు *Guard* కొండమనాయకుండు చంద్రూరి శ్రీనాగేశ్వర మహాదేవరకు నఖండదీపమునకు బెట్టిన మేంకలు ౫౫ వీని నంగ్గరేకు నడ్విసెట్టికొడుకు రబ్బెనసెట్టి సేకెని రక్షించేది NI Ongole, 28 *A* (శ 1089)

అచ్యుతగోత్రము *acyutagōtramu* ఒకానొక బ్రాహ్మణేతర కుల గోత్రము *The lineage of a non brahmana family* శ్రీమదఖిలాణ్డకోటి బ్రహ్మాణ్డనాయకులైన శ్రీపరుష వెంకటేశ్వరస్వామి వారి తళిఘ దీపారాధన నిత్యోత్సవకు పక్షోత్సవ మాసోత్సవ అర్చక స్తుతి మొదలైన కైంకర్యాలకై స్వస్తి శ్రీ ... శాలివాహన శకవర్షంబులు 1659 అగునేటి పింగల నామ సంవత్సర మాఘ శు 15 లు శ్రీమద్యయజనాది షట్కర్మనిరతులైన పరాశరగోత్రులైన బోధాయనసూత్రులైన యజుశ్శాఖాధ్యాయులైన పాంచరాత్రాగమ శాస్త్రప్రవీణులైన ఈ తిరుచానూరి తిరువేంగళాచార్యుల వారి పౌత్రులైన రామాచార్యుల పుత్రులైన కృష్ణమాచార్యులవారికి శ్రీమన్మ ... లైన అచ్యుతగోత్ర పవిత్రులైన నారాయణ సూత్రులైన ధనుశ్శాఖాధ్యాయులైన గుమ్మినాయని తిమ్మనాయనివారి పౌత్రులైన కదిరప్పనాయని పుత్రులైన నరసింహనాయనివారు మానాయంకానకు చల్లెగుయలూరి స్థలంలో చల్లె పోతులదొడ్డి గ్రామమును చల్లె కాడారంభ నీరారంభ సకల సువర్ణాదాయముసున్న ప్రాకు యీ గ్రామాన్ని మొరుటుపల్లె చెరుపుకింద నడిచె యనిమిది తు ముటమడి గాక నూతనముగా యిద్దము అంతు పస్దువంన్నా యీ గ్రామం సర్వమాన్యముగా నడిపించుతు రామని దుర్గ మిది రాణువవారిలోకూడ నిస్కర్షివంచి వ్రాయించిన శిలాశాసనం E C X, Bagepalli, 31 (శ 1659)

అటుగనక *atuganaka* కాబట్టి *Therefore* యెవ్వరు యీ ధర్మానుకు లప్పినాను తప్పించినాను వారు తీర్థప్రసాదాలకు దప్పనవారు అటుగనక మీ శిష్యపారంపర్యం సుఖాన యీధర్మం నడిపించ్చి A P G A S 3 40 (శ 1525)

అఠవణము *aṭhavanamu* (క అటవణి) రాబడి, ఆదాయము *Revenue* నగిరికరిశో ముస్న్న మీకు నిష్కర్ష చేసి దానపూర్వకంగా యిచ్చినారము గనుక మాదుర్గం తాలూక అఠవణ కందాచారం బొక్కసంతెఖలు సహా వ్రాసుకొని నిర్వహ్చనగ వుండేది అని వ్రాయించి యిచ్చిన భూదానధర్మ శాసనము E C X, Bagepalli 36 (శ 1675)

అడఅందళం *adaamdalam* అడ్డపల్లకి *Palanquine carried crossway* అడ అందళం భూచక్రగొడుగు పగలుదీవిటి నగారు నవబత్తు వుదాసుపావడం కలికితురాయి బంగారుబాశింగం మంగళసూత్రం బంగారు కంటు బొటుతుదికాలు పాపోసులు యీబిరుదులు రాయలవారు ఇచ్చిరి EI XII, Pavugada 18 (1366 *A D*)

అదాల్తుకోర్టు *adāltukōrtu* న్యాయస్థానము *A judge s court* స్వస్తి శ్రీ ... నేటి చిత్రభాను నామ సంవత్సర అధిక ఆశ్వీజ బ ... రవారంన్న ౧౨౩౨ ఫసలి మం॥ భయిరవురపాడు భూపతి ఘానుడిపేటకు మధ్య జరిగిన పొలిమేర వ్యాజ్యానకు చన్నపట్నం సదరు అదాలతు కోర్టువారు తీర్చిన తీర్పు (శ 1744) (పూ శా ఆం సర్వ పు 212).

అన్మతము *anmatamu* సమ్మతి *Consent* అఱులూరి పెళ్లూరి స్థలము యెన్మిది యుళ రెడ్డును వీరి యుభయాన్మతమ్మున నంగోలిని బొట్టుపీటి ప్రోలిరడ్డికిం NI Ongole, (101) (శ 1194)

అన్మ *Anmu* అనుము, ధాన్యవిశేషము *A kind of paddy* పెసరు మిన్మ అన్మ లోనైన ఎణ్బు9నకు వుట్టిణ్టికి చి ౬ SII IV, 1384

అరలకోట *aralakōṭa* గూడులుగల ప్రాకారము *A wall with niches or nooks* రామనబోయిడు వరివడ్డు ౧౦౦ సహితంగా తోడుక వచ్చి కంటించిన యనిమిది అరల కోటి ౧ శివాలయం ౧ లక్ష్మీదేవిగుడి వ ౧ తొమ్మిది అరలకోట వ ౧ పద్నాలుగు అరల కోలు వ ౧ E C XII, Pavugada 96 (1417 *A D*)

అటారిగోత్రులు *artārigōtrulu* ఒకానొక బ్రాహ్మణేతరగోత్రము *The lineage of a non-brahmin family* అటారిగోత్ర్యులైన శామినేనిపౌత్ర్యులైన ముమ్మణిని పుత్ర్యులైన భాస్కరయ్యంగారు NI Darsi (65) (శ 1460)

అలంకారి *alamkāri* దేవతాది విగ్రహముల నలంకరించువాడు *Person who decorates the deities in the temple* ఈ శాసనములో వృత్తులు చెప్పబడ్డవి అలంకారికి ఖ ౨ EI V, 17 (శ 1185)

అశ్రిణం *asrinam* ముద్రాంకితము *Consecration by branding with a seal* తెలుగుబణజ తిమయమనమరాలుకు అశ్రిణం మడిచెరు మంగళసూత్రం ప్రసాచి చెంకం విసదకర్ర ధవళళంకు దమణ మలహారి వాజయం అనుటు గరుడటంకంపెటు పవడ మోదలైన కొండికోల బిరుదులు ప్రసదించినము E C VI, Kadur, 46 (1864 *A D*)

అష్టభాషాకవిత్వము *astabhāṣākavitvamu* అష్టభాషలయందు కవిత్వము చెప్పుట ఇది నాచనసోముని బిరుదు శాసనము సంస్కృతము ఆంధ్రము, కర్ణాటము అను మూడు మహారాష్ట్రి, శౌరసేని, మాగధి, ప్రాచ్యా, అవంతి యను పంచవిధభాషలు *Sanskrit*, *Andhra*, *Karnāṭa*, *Mahārāstri*, *sourasēni*, *Māgadhi*, *Prācyā and Avamti* అష్టభాషాకవిత్వశ్రీవాణీవిజితసంపదే. సోమాయవాచనాంబోధేః సోమయామిత తేజసే E C X, Goribidanur, 46 (1370 *A D*)

అహణాలు *ahanālu* అహణాలవారు *The artisan class* ఈ వుదయాగిరి రాజ్యనంగల పంచహాణంవారును పృథివి దేశైనాలుగు అహణాలు

మొదలయిన పంచహాణం హారున్ను దండంపెట్టి యిచ్చిన శో NI Udayagiri (21)

ఆ

ఆకస (కాశ) భైరవదేవర: *ākāsa(kāśa)bhairavadēvara* ఆకాశ క్షేత్రపాలుడగు భైరవదేవర *The guardian-deity of the temple going the name of Bhairava* శ్రీ పరాంతక వింజలాన్ధు శ్రీ భీమేశ్వర మహాదేవర గుడిలోని ఆకస భైరవదేవరకుం బెట్టిన అఖణ్డ వర్తిఁ యినుపనెగలమున దివియ SII IV, 1283

ఆకాశక్షేత్రపాలి *ākāśaksētrapāli* పుణ్యక్షేత్రమును పాలించు భైరవాదిదేవత *The guardian-deity of the sacred place- usually called a Bhairava deity* చెల్వయ యాకాస క్షేత్రపాలినికి యిచ్చిన సంధ్యదివియలు రెణ్డి యాచన్ద్రార్కకాలము నెయి సరించువారు SII IV, 1014 (శ 960)

ఆచ్ఛేదన: *ācchēdana* విఘ్నము ధ్వంసము *Cutting, cutting off* వెంకటసుబ్బరాయలువారు వ్రాయించి ఇచ్చిన భూదానధారాగృహీత ధర్మశాసన దానపత్రం సన్ ఫసలీ ౧౧౫౨ ఈ హోసకోట శీమలో సమ్మతు సర్జాపురం తర్ఫ ముగళూరిలో జెల్లే వంజరే నెరిగం అనే గ్రామం మా జహాగీరు మీకు భూస్వాస్త్యం ఇచ్చిన వివరం త్రిపురుషోద్దేశముగా త్రిశాచికముగా త్రికరణశుద్ధిగా భూదానం మీకు సర్వమాన్యంగా యిచ్చినాము . యవ్వరు గనుక యాచ్ఛేదన జేసినా బ్రహ్మణులేకాని శూద్రులేకాని హిందూలు ముసల్మానులు కాని తమ తమ కులాచారధర్మాన చాయరాని పాపాన పోదురు E C IX, Anekal, 13 (1798 *A D*)

ఆడిఎడ్లు *ādiedlu* ఏతమునకు కట్టు ఎడ్లు *The bullocks that are harnessed to the picotta* దోసపాటి రుద్రయ హరిహరదేవనికి శ్రీ తొండేశ్వరదేవర నగరికి అయూరి దక్షిణపు వలని తన తోంటన ౫ రాట్నము కలవ ఆడిఎడ్ల ౨ సహితముగా నిచ్చె H A S 19-68 (శ 1176)

ఆబాదు *ābādu* (క ఆబాదు) (ప అబాద్) అభివృద్ధి సాగుబడి *Well-peopled, cultivated (B)* యిటికెదుర్గం తాలూకు జహగీరుదారుడు యినుమాల సాహేబులవారి టాలు వుమ్మ సాహేబులవారు రెడ్డి కరణాలు వడగెరెడ్డి చన్నయ్యకు వ్రాయించి యిచ్చిన దశవంద శాసనక్రమం యెట్లన్నను మారుగాని కుణ్టవ శిథమైన మజరా మాదప్పగారి పల్లెదగ్గర నీవు శేతినుంచి రూకలు వెచ్చంచేసి కుణ్ట ౧ శావులు ౩ సహాదురస్తు చేయించి వందు అయిన ఆయికట్టు నీరారంభం జమీనులో కుణ్టకింద రెడ్డికరణాలయి శామ్మతిలో మైగా నిలవభూమి ఖం 2/5 యనిమిద్ది భూముల్కిక్కి చతుర్భాగం మడి ఎమానిలావికి తూర్పు మిటగెవిమె ఆబాధు శేసుకొని పోటిలోని మడి ౨ యిదుము మడి నీకు దసవందం నిష్కరుషచేసి యిచ్చినాము గనుక గ్రామం ఆబాదు చేసుకొని సుఖాన వుండేది E C X, Bagepalli, 32 (శ 1690)

ఆర్స *ārsa* (ఓ అరిసా) అరిశ *Rice cake* (తెలుగులిపిలో ఓఢ్రభాషా శాసనము) శ్రీ నరసింగనాతదేఉంకర అమృతమణహికి (చి)యాఇలా నిశాంకభాణు భోగ ౧ ల ఆర్స ౪ SII VI, 720

ఆసూరు. *āsūru* అషూర్ ఖానా వాడుకలో సత్రము చలిపందిరి *(B) A choultry, a place where travellers are supplied with water* (చూడుడు కత్తి See Katti)

ఇ

ఇక్షుక్షేత్రము *iksuksētramu* చెఱకుపండు భూమి *Land where sugarcane is cultivated and a tax on the same is indicated in the inscription* పరాంతకుని శాసనము— ఇక్షుక్షేత్రేక ఖణ్డికాయ ద్వావింశతి చిహ్నవాం నిశాంద్రక్షకరకో ణవత్। SII VI, 1384

ఇలిందమ్రాను *ilimdamrānu* ఇంద్రవల్లి జేదురు వృక్షవిశేషము *A variety of tree* దీనికి నాగ్నేయమువం ద్రొంచిమ్రాని తోడి గొంకమ్రానును దీనిక తూర్పుఁన వనిమ్రానును దీనిక తూర్పుఁన ఇలిందమ్రాని తోడి పుట్టయు సీమము వీరచోడుని పిఠాపురము శాసనము EI V, 10 (శ 1024)

ఉ

ఉఞ్ఛ *uñcha* ప్రాచీన పశ్చిమ చాళుక్యుల శాసనములలో "ఆదిత్యఞ్ఛములుమన్నొ, మాటుఞ్ఛములుమన్నొ ఉఞ్ఛపన్నాసవృత్తిః," అని ఉఞ్ఛపదము మిగిలిన పదములతో కూడి చెప్పబడినది ఇదియొక కర విశేషమని ఫ్లీటు దొర అభిప్రాయపడి యున్నాడు శ్రీ సోమశేఖరశర్మగారు దీనిని భూపరిమాణపదముగా నన్వయించిరి ఇదియునుగాదు అదియునుగాదు ఇదియొక భూవిభేద మని యొక పరిశోధకుడు వక్కాణించి యున్నాడు ఈ శాసనములో ఉఞ్ఛ మనియు, ఉఞ్ఛపన్నాసమనియు చెప్పబడినది శర్మగారి యభిప్రాయము చొప్పున నిదియొక భూపరిమాణ మని భావింతును *A tax according to Dr Fleet, an extent of land according to Sri M S Sarma and according to Sri Panchamukhi, a kind of land* (చూడుడు భారతి- ధాత- చైత్రమాసము *and J O R* XI, 165-166 *a note by Sri R S Panchamukhi*) చలుక్యవిషయే సాస్తనూరు పళికులోపు గ్రామయోమ్మఁధ్యేజుకులుతీర్థఁ సమీపే

చింఘేలు దక్షిణతచే తుమ్మెయలూరి ఆదిత్య ఉఞ్చ సవన్నాన మొల్లళ న్లికు ఉఞ్చ సహిత మురకపూర్వకం (రెండవపుల కేశితుమ్మెయ నూరు శాసనము) A P G A S 6 (*7th century A D*

ఉత్తర *uttara* ఉత్తరానక్షత్రము *The twelth lunar mansion* కాలయుక్తి సంవత్సరాన వైశాఖ శుద్ధ ఏకాదశిని ఆదివారమూను ఉత్తర నక్షత్రమున శ్రీపతినాయుండు తమ తండ్రులకు ధర్మువుగాను NI Kavali, (51) (శ 1120)

ఉభయవేదాంతప్రవర్తకులు *ubhayavēdāmtapravartakulu* ద్రవిడ సంస్కృతవేదప్రవర్తకులు *Person versed in both the Dravida and Sanskrit Veda* శ్రీమతే రామానుజాయనమః శ్రీ మద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యోభయవేదాంతప్రవర్తకు లైన శ్రీమాన్ తిరుకోవిలూరు యతిరాజస్వామి తిరువడి సంబంధు లైన E C IX Bangalore, 104 (1879 *A D*)

ఎ

ఎడ్రవప్పి *edavrappi* శేత్రవప్పి దక్షిణముఖ మైపోయి మలంగి యెడ్రవప్పి మోచి పడుమర ముఖమై సాగిన పోతుగట్టు మలంగి పెద్దవప్పి మోచెను కాపయనాయకుని పోలవరశాసనము (శ 1267)

ఏ

ఏపించు *ēpimcu* ఏర్పరచు *To establish* పాశెచెరువు కొండుకొండ్ల చేలూరు చెంచలి పట్టు గ్రామాల పొలిమెర్ల చెలువిం గటించి పలయ వమన శాసనములు ఏపించి E C X, Bagepalli, 74 (శ 1607)

ఒ

ఒణ్డు *ondu* ఒండు అన్యము *Another* జననుత చేబ్రోలనుణ్డి బెజవాడ జాత్రకు వచ్చి త్రిణయననుతు ణ్డొణ్డు సోటు మెచ్చక తివిరి యిన్నెలవ (యుద్ధమల్లుని బెజవాడశాసనము) EI XV

ఒళన *olana* (క ఒళ) అధీనమున *Subject to, dependent upon* స్వస్తి శ్రీ సోటమహారాజుల్లో శన ఇమ్మటోలి అణపోతులు రేవణకాలు ఇచ్చిన పన్నన (పొట్లదుర్తి మాశెపాడు శాసనము) వ్యాస సంగ్రహము, పుట 801-810

క

కందాచారం *kamdācāram* దేశీయపటాలము, రక్షకదళము *The native militia, police* (K) (చూడుడు-అఠవణము *See aṭhavanam*)

కటుగోడగి *katugadagi* పన్ను లేకుండ అనుభవింపబడు భూమి *Land hold free of any charge or tax* (K) మహానాయంకరాచార్యుల యిన కొవర అవుబలనాయని కొమార నాగునాయనింగారు సుగటూరి చిక రాయ తమ్మయ గవినివారి అవణకూడ హోళూరికి అగ్రహారం మహాజనాల సమ్మతిని జనులు నలుగురికి కటుగోడగి ధర్మశాసన వివరం E C X Kolar 220. (శ 1549)

కట్టుగొడిగెమాన్యమడి *kattugodigemānyamadi*, చూడుడు కట్టుకొడిగె *kaṭṭukodige* శ్రీమతు తమ్మప్పగౌనిగారు ఎళచెగౌనికి యిచ్చిన కట్టుగొడిగె మాన్యమడి 21 ౪ కొళగ ఖ E C X. Mulbagal. 144 (1459 *A D*)

కత్తి *katti* భూపరిమాణ విశేషము నలుబది ఎకరముల పొలము *A measure of land, considered to be as much as a man can reap one day, in government accounts a katti is noted as 40 acres* (B) రాజుగారికి పుణ్యము గాను మశీదు గట్టించి మొల్లాలు మొదలైన వారి జీతాలకు కత్తి ౧ న్ని దీపానకున్ను ఆసూరుకున్ను సుబరాతుకున్ను కత్తి ౧న్ని కూడా రెండు కత్తులపొలము యిచ్చెను (పూ శా అం సర్వ పు 137)

కపురమసాచందనకలిసి. *kapuramasācamdana kalisi* కర్పూరము చందనము మిశ్రిత ద్రవ్యముల కలశము *A jar for sandal paste mixed with camphor* (తెలుగు లిపిలో ఓఢ్రభాషా శాసనము) శ్రీ నరసింగ నాతదే ఉంకర అమృతమణహికి నిశాంక భాణుభోగ కపురమసా చందనకలిసి SII VI, 720

కప్పము *kappamu* పన్ను *Tribute* వెంకటపతిరాయలవారు భక్తిపూర్వకంగా వ్రాయించిన దానశాసన మూలాగ్రం ఎట్లన్నను నగిరికిరాదగినా తప్పు। శాకు। కానిక। కప్పములూ। పెండ్లిసోములు మొదలుగా గల శుభప్రస్తాయందు మణిపై కానికి యిచె ఆగమాలుసహ। యీదేవతసేవకు చన్న పరడిగారి ముఖాంత్రము యిచుకొని పచేది E C XII. Tumkur. 51 (1516 *A D*)

కర్తపాలు *kartapālu* వాఙ్మూలము సాక్ష్యము *deposition* గులాం అల్లిఖాన్ సాహెబవారు కర్తవ్యులు పుచ్చుకొని నలుగురు సాధ్యులనికూడి ఉభయత్రుల కర్తపాలు కొని మన ఆచారి ముఖమున నాడులు విని అ

వర్తమానం నగరంవారిని పిలిపించి ఆచారివారి చాత కర్తపాలు పుచ్చుకొని వారి ముఖవచనం విని E C X, Mulbagal 98 (శ 1624)

కమ్మ్రకారకుడు· *kammakārakudu* కమ్మరి గ్రామకారుకులలో వొకడు *Blacksmith one of the village servants* తక్షకస్వర్ణకారాశ్చ ఘోరికః కమ్మ్రకారకః కులాలస్తిల హంత్రాచ ప్రదత్తా గ్రామకారుకః, EI V, 14 (శ 1191)

కలావర్తకము *Kalāvarttamu* వర్త మనగా జీవితాధారము జీవిత వర్గము ఏదైన ఘనమైన సహాయమునకు ప్రతిఫలముగ ప్రభువు ఇచ్చిన భూభాగము *A part of country granted in lieu of considerable service or help rendered to the overlord* కుసుమాయుధు పెద్దకొడుకనేక రిపున్నపతి మణిమకుట మకరికాకషణ మశృణిత చరణ యుగల కలావర్తకంబు రాజ్యంబు సేయుచు (కొరవిశాసనము) A P G A S 9 2

కలికితురాయి *Kalikituraāyi* కొంగతల యీకలతో చేసిన శిరోభూషణము *An ornament for the turban, a plume, a crest* (K) చూడుడు అడఅందళము, *See —adaamdalamu*

కళాకండుగుము *Kalākamndugumu* (క కళా=కొలగము, *A kind of measure* (క) కణ్డుగభాటిరి ఒకపుట్టి పొలము *A land of twenty kolagas*) ఒక భూ పరిమాణము *A land measure-extent of Khari* విశ్వజిత్ ఉత్తరంబున పులొంబుర చెఱువు వడుమాటి కోటన్ ఎఱుంబొదిపుట్టు అల్లపట్టుచేను తూర్పునకోటిశాలు తోంటశాయువడు వారంబు ఇచ్చిరి పాఆపడువారంబు మ్లావిండీశ్వరంబున కళాకణ్డుగు మిచ్చి కుడుచువారు SII VI, 584 (జయసింహవల్లభుని విప్పర్ల శాసనము)

కళింగదండపాటపరీక్ష *Kalimgadamdpātaparīksa* కళింగదండ పాటపై అధికారి *The supervising officer of the administrative division 'damdapāt a' in Kalinga Country* కళింగదండ పాటపరీక్ష మహాపాత్ర గొండదేవు SII VI, 793

కళింగదళ *Kalimgadala* కళింగదేశములోని దండనాయకుడు *The Commander of an army in Kalimga* పత్మపాయకరాయని కొడుకు కళింగదళ నాగుమహామండలికుండు "శ్రీ నాగు మండలికాఖ్యః కళింగ్గదళమండనః" SII VI, 928 (శ 1218)

కళింగబెహరణ *Kalimgabeharana* కళింగదేశములోని యొక అధికార బిరుదు *The title of an office in the Kalimga Country.* కళింగదండపాటపరీక్ష మహాపాత్ర గొండదేవురతు యంకర అదికశే కళింగ బెహరణ SII VI, 793

కళింగమాణ *Kalimgamāna* కళింగదేశములోని యొక గౌరవ [illegible] *A respectable designation in the Kalimga Country*

కవిరాజ్య గోత్రులైన జగోస్వరమహాసేనపతి సుపుత్రుండు అఇన కళింగ మాణ్ శ్రీ విశ్వనధజునంగరూ SII V, 1239 (శ 1240)

కళ్యాణవేది: *Kalyānavēdi* దేవుని కళ్యాణ మహోత్సవమునకు మండపములో నిర్మింపబడిన వేదిక *A raised seat of ground in the mandapa constructed for performance of the marriage festival of the deity* అల్లాడభూపాలుని అడపం పెద్దనంగారు శ్రీకొంతేయను గంగ్గానదీతీరమందుల వలపెల కొవ్వలింగ్గముకు కళ్యాణ మవధరించ్చియ్యవ్వటికి తాండవదేవర నగరి ముందటను కల్యాణవేదితోడి మండ్డపం గట్టించి సమర్పించెను SII V, 113 (శ 1388)

కా

కాణిక *Kānika* కానుక *A present* (చూడుడు కాకు *See tāku*)

కాలువలు *Kāluvalu* పల్లెలు శివార్లు *Hamlets* భణ్డారం అవరసయ కుమారు తిమ్మరసయ్య కొణ్డప్పయవారు తమ నాయక తనాదకు చెలె పెనగొణ్డకు తూర్పున గుయ్యలూరి సీమలోను మారగానకుణ్టలో గ్రామం చతుశ్సీమలోను అయిన కాలువలు సహ E C X Bagepalli,37 (శ 1461)

కాళచిమాన్యం *Kālacimānyam* కాళాంజిమాన్యము తమ్మపడిగము పట్టుకొనుట కివ్వబడిన మాన్యము *An inam granted for carrying spittoon* శ్రీ మతు నాగినాయడు మల్లపగారు యింకనరప పకులకు వీరయకు కాళచిమాన్యం E C X, Sidlaghatta taluk (1588 A D)

కాళింగవెహారలు *Kālimgavehōralu* కళింగదేశములోని దేవాలయములందలి యొక ఉద్యోగవిశేషము *A Kind of office (prabably in respect of a temple) in the Kalimga Country* శ్రీవిశ్వనాథభోగాన ప్రసాద మన్ననలు కాళింగి వెహారలకు వడము... SII V, 1214 (శ 1281)

కాళింగిముద్ర *Kalimgimudra* కాళింగదేశములో దేవాలయములందలి యొక ఉద్యోగి *An officer in charge of a temples in the Kalimga Country* శ్రీవిశ్వనాథభోగాన ప్రసాదమన్ననలు కాళింగ్గిముద్రకు కుంచాలు ...గాయ్యల SII V, 1214 (శ 1281).

కాసెవాడు *Kāsevādu* గ్రావకారుడు జాతిపనివాడు. *A mason, a builder in stone or brick (for service in the temple)* ఈ శాసనములలో వృత్తులు చెప్పబడ్డవి కాసెవానికి ఖ... EI V, 17. (శ 1185)

కు

కుర్పచేయు: *kurpaceyu* కుఱుపచేయు. *To give as a token*

(క. కుఱుప–*a token a sign*) యీ కాలరెడ్డిపల్లె స్థలంరెడ్డి కక్కనకు నూతనముగాని కుర్పచేశి యిచ్చినారం E C X, Bagepalli 22 (శ 1658)

కొ

కొండికోల *Komdikōla* దండము *Staff* (చూడుడు – ఆశ్రిణం *See – āśrinam*)

కొట్టకము. *Kottakamu* కోటబురుజు *Bastion* (చూడుడు –జపశాల *See – Japaśāla*)

కొరడబడ. *Koradabada* (ఒ కొరబడ) పెద్ద తీపి పదార్థములు *Large sweets* (తెలుగులిపిలో ఒడ్రభాషాశాసనము) శ్రీనరసింగనాథదేఉంకర అమృతమణహికి నిశాంకభాణుభోగ పొరడబడ ౪ SII VI, 720

కొళల్చు *Kolalcu* (క కొఉ) వశపఱచుకొను *To seize, to lay hold of* కొట్టం బుల్వరెణ్డు గొణి వేంగినాణ్టిం గొళల్చి యాత్రిభువనాం కుశబణ నిల్పి (అద్దంకి శాసనము) EI XIX, (శ 770)

కో

కోటమాన్యం. *Kōtamānyam* కోటకట్టినందులకు ఇచ్చిన మాన్యము *Gift of land given for constructing the fort* పూరికి కోటలు కటినందుకు కోటమాన్యం దేవరాయహాళం ఖ ౧ గంపదింపలమానం ఖ ౦౧౦ E C XII Pavugada, 96 (1417 *A D*)

కోడిస్తలము *Kōdistalamu* అలుగు, కలుజు *Water-gate, sluice* మా కులవురానుకు యిచ్చిన హోళూరు గ్రామాన చలవద చరుకింద కోడిస్తలాన కామదె తేగ - జాణ కొనిపించి విడిచిన మరి E C X, Kolar, 220 (శ 1549)

కోని *Kōni* పురుషనామాంతపదము *The suffix to the name of male* ఇందుల గొల్లభీమయబోయుని కొడుకు కాటియబోయుడైన శ్రీ పురుషోత్తమ కోని వనమునం బెట్టిన ఇన్నయెడ్లు SII V, 17, 18

క్షౌ

క్షౌరికుడు *Ksaurikudu* మంగలి గ్రామకారుకులలో నొకడు *Barber– one of the village servants* (చూడుడు గ్రామకారుకులు - *See Grāmakārukulu*)

ఖ

ఖండమంచె : *Khamdamamce* కాష్ఠఫలకము *Shelf* తెలుగు లిపిలో ఓడ్రభాషాశాసనము శ్రీ నరసింగనాథ దే ఉంకర అమృతమణహికి నిశాంక భాణం భోగ ఎతక ఖండమంచె SII VI, 720

ఖండాధరా కొలువు *khamdadharā Koluvu* ఖండాధర=*The person who holds the sword* కొలువు=*Service* శ్రీకూర్మనాథునికి సనిధిని అనవరతమును ఖండాధరా కొల్వుకొల్చి ఉండపెటితిమి ఈ కొల్వునకు నిత్యప్రసాద కూడుకు నుండు కుంచెడు అన్నము అర్ధణము విడియము ౧ SII V, 1219

ఖా

ఖాసా. *khāsā* (అ ఖాస్) స్వంతము *Private, own* శేవకమాన్య నిరూపం। మహామండలేశ్వరు తైనషువంటి ప్రతాపరాయ కైనవారు మాయీ కొల్లాపురం దేశాయి పెద్ద చెంనప్ప రడికి వ్రాయించి యిచిన శేవక మాన్యాల పట్టు నిరూపక్రమ మెట్లంన్నను మన ఖాసాగుర్రాలుకు త్రుణగ్రానం తెచుకొని వుండరగినందుకుగా మీనముద్రకులాచారంవారు అనుభవింస్తు వుండే భూమికి గుత్త నత్త సోటీకాలూ సుంక తప్పు నెవ్వలూ వీరికి వనిలేరని సర్వమాన్యంగా E C XII, Tumkur, 52. (1447 *A D*)

గ

గచ్చురు *gaccuru* శ్రీ ప్రభాకర శాస్త్రిలవారు 'గచ్చురకు' అని యుండ బోలునని వ్రాసి, 'పొగరుబోతులకు' లేక 'రతుకులు' అని యర్థము చెప్పిరి మాయలమారులు, దంభకులు అని యర్థము పొసగునేమో! *Deceivers, arrogant persons* (?) దీనికి వక్రంబు తెరువచ్చినవారు గళరెని ఊరిస్త్రి దప్పినవారు దినికి వక్రంబు వచ్చిన గచ్చురు రెణ్డువడల ఎలెము వరు లెముల చేసినదియు చన్ను (అహదనకర శాసనము)

గడెసాని *gadesāni* గడసాని దొమ్మరిసాని *A rope dancing woman Tumblerwoman* ఆ పొలాన న ౮ పెరెడి గ్రామ కాండూరి గడె సానుల అప్పిచాతను క్రయము గొనిపెట్టిన వ్రిత్తి బచ్చెళ్ళపాటు తెరువు తూర్పున చేనున ౪అవడమట న ౪ (శ 1164) (పూ శా ఱం పర్వ వు 258)

గణసంఖ్య: *ganasamkhya* లెక్కకు వచ్చిన సంఖ్య *The number*

by count గణసంఖ్యా ౨౫ గురు గణసంఖ్యా యిరువై అయిదు వృత్తులు చేసి మా తల్లి మల్లయ్యక్కగారి చరమకాలమందు E C X, Srinivasapur, 37 (శ 1682)

గవి *gavi* గుహ *A (Covered or sheltered) place of resort, a Cave (K)* శ్రీమతు బాగెపల్లి స్థలం కమ్మర గంకప్ప బాలమ్మ కుమారుడు కుణ్టూరప్పగారికి యీ స్థలం రెడ్లు కరణాలు సహా వ్రాసి యిచ్చిన దానపత్రక్రమం ఏమన్నను యీ గడిదము కొణ్డలో గవి కట్టించిన గవిలో యీశ్వరప్రతిష్ఠ చేయించి చైత్రాలుతో యిచి వనాంతరం వేయించుకొని E C X Bagepalli, 23 (శ 1746)

గా

గాడు *gādu* గ్రామ ఆయగాండ్ల (నౌకరీ) నామము తుదను ప్రయుక్తము *A cowman appellation added to the names of menial servants* చాకలగుండం కదిరిగాడు కుంమరి తిమడు మాల కొండయ మాదిగ నరసుడు వోబలిగాడు E C XII, Pavugada, 6 (1757 *A D*)

గానువులముద్రసుంకము *gānuvulamudrasuṃkamu* గానుగులు ఆడుకొనుటకై విధింపబడిన పన్ను *Tax or fee levied for running an oil-mill* వేల్పూర అడ్డవట్టమేర అంత్రవట్టూను యేమి యేనాను విలిచిన గుఱ్ఱము విల్చినయెద్దు విల్చిన కొల్చువిల్చిన కెలవునం దెచ్చి అమ్మినాను గానువుల ముద్రసుంకము నరునరూకలు సహితము ఇమేరలు ఎవ్వరు దప్పికొన్న గణపతిదేవమహారాజు లానా॥ SII X, 314 (శ 1169)

గి

గిరి *giri* పర్వతము ఏడను సంఖ్యకు సాంకేతిక పదము సప్తపర్వతములు *A symbolic expression for number seven (seven mountains).* శరగిరి గగణేందు సమ్మిత సకరాజ వత్సరంబుల SII X, 133 (శ 1075)

గు

గుత్త *gutta* గుత్తకు తీసుకొనబడినది *A contract, a manopoly of a tenure, an exclusive right of sale or supply of any commodity, form, or rent an income of variable amount sold or letout for a fixed sum* (చూడుడు – ఖాసా *See – khāsā*)

గువగో: *guvagi* పోకచెక్కలు *Betelnuts* (తెలుగు లిపిలో ఓఢ్ర భాషా శాసనము) శ్రీ నరసింగ నాతదే ఉంకర అమృతమణిహికి నిశాంకఖాణు ళో ౧ .గువగో ౫ SII VI, 720

గృ

గృంజ్జనం *grimjjanam* గృంజనము వెల్లుల్లి పండెడు భూమి *Garlic field* గ్రామనిరుఋత్యాం విషతరు పశ్చిమ గృంజ్జనం అత ఇష్టక ధిష్టి: EI V, 14 (శ 1191)

గో

గోనె *gōne* ధాన్యము మొదలగునవి నించెడి జనపనార సంచి ప్రాచీన కాలమున ధాన్యాది వస్తువులపై పన్ను లేక సుంకము విధించుట కేర్పడిన పరిమాణము *A pack-sack, generally used to levy tax or fee for carrying various articles of grain etc* కొండ్డవీటి శ్రీయజ్ఞ వాటికారఘునాయకులకు శ్రీకృష్ణదేవ మహారాయల సామ్రాజ్య ధురంధర శ్రీమన్మహాప్రధాన సాళువ తిమ్మర్సయ్యంగారి మేనల్లుడైన కౌశిక గోత్ర ఆపస్తంబసూత్ర యజుః శాఖాధ్యాయులైన నాదిండ్ల తిమ్మరాజుంగారి కుమారుండైన గోపర్సయ్యంగారు దేవునికి శిఖరము గట్టించ్చి శిఖర మంటప గోపురాలు మున్నపనులు చేయించి పయిడికుండలు యెత్తించి తిరుచుట్టుమాలెదు ప్రాకారమున్ను కట్టించి ఉత్సవ విగ్రహాల సమర్పించి అంగ్గరంగ్గ వైభవాలకున్ను అమృతపడి ఉత్సవాలకున్ను పూర్వాన సాగివచ్చిన లెంచ సాగించ్చి మైందవ గ్రామము సమర్పించ్చి సీమలోని సుంఖము సాగినచోటనల్లాను మూలవీసాలు కొండవీడు వుండు వసంత్తగగుఉలాను ఆరువంత్యాలాను ఉప్పలాలు కరవటాలాను తిరుమల పర్వతాలు మొదలైన వచ్చిపోఇ హాది మా ననిర్నయ జొన్నలు కోఅలు ఆ ఉప్పు మామిడికాయలు ఉసిరికెకాయలు వోంకాయలు ఇండ్డుపకాయలు మావెన వీనికి గోనె ౧ కి అరపైకం లెఖను పెసలు మినుములు సనంగలు ఉలువలు కంద్దులు గోధుమలు నువులు ఆమదాలు కారామళలు అనుములు ప్రత్తి చింతపండ్డు కరకాయ ఉసిరికెపప్పు కంద చామ చిరుగడం వీనికి గోనె ౧ కి పైఇకమున్న ఉల్లి పసుపు గుగ్గిలం మెంతి జీలకఱ ఆవాలు కొత్తగోనెల సలిగ అల్లం నిమ్మపండులు టెంకాయలు వీనికి గోనె ౧ కి దమ్మమున్న। బెల్లము దూది నెఇ ఆముదం సంగడి ఇప్పపూ శొంఠి ఇనుము ఉక్కుటులులు వీనికి గోనె ౧ కి దమ్మాలు రెండున్న। మామిడితాండ్ర గోనె ౧ కి దమ్మాలు ముండు। పంచధార పోంకలు మాలు తమలపాకులు వీని గోనె ౧ కి దమ్మాలు నాలుగు। పిప్పలి మిరియాలు గంధము కరాంభువు జాజికాయ జాజి, పత్రి సీమము తగరము రాగి వీని గోనె ౧ కి దమ్మాలు ఆరు। కోకల మలగకూచవెల। ఈ మర్యాదను పెక్కంౘ్ర చాత మూలవీసాలు ఇప్పించి శ్రీ మన్మహాప్రధాన సాళువ తిమ్మర్సయ్యగారికిన్ని వారి దేవులు లక్ష్మమ్మ గారికిన్ని పుణ్యముగాను నాదిండ్ల గోపర్సయ్యంగారు సమర్పించను॥ EI VI, 23

గౌ

గౌఉువాడు· *gauuvādu* గౌరు యూదువాడు కాహళికాడు *Person who blows the big drum (in the temple)* ఈ శాసనములో వృత్తులు చెప్పబడ్డవి గౌఉువానికి ఖ ౨ EI V, 17 (శ 1185)

గ్రా

గ్రామగౌడిరికం: *grāmagaudirikam,* గ్రామాధిపత్యము *The*

office of the headman of the village బుక్కరాయదేవ మహారాయల య్యవారు పృథ్వీ సామ్రాజ్యం శేయుచుండ కుందురిపి రాజ్యం కన్యలఖరికో చెలె భద్రంపలకు గ్రామ గౌడికుం కుంచకావులింగన గౌనికి యిందులో నడిచెపాలంలో E C XII, Pavugada, 74 (1859 *A D*)

గ్రామదానధర్మశాసనము. *grāmadānadharmaśāsanamu* గ్రామము దానమిచ్చుటకు వేయించిన ధర్మశాసనము *The charitable edict granting the gift of a village* గోపాలరాజుగారి పౌత్రులైన శ్రీరంగరాయదేవ మహారాయలయ్యవారు వెంకటగిరి శాస్త్రిలుకు ఈ తథాతిథి సూర్యోపరాగ పుణ్యకాలమన్దు ధారపోసి ఇచిన జనపల్లి గ్రామ దానధర్మశాసనము E C X, Kolar, 225 (శ 1568)

చ

చండాలయోని· *caṃḍālayōni* చండాలగర్భము చండాల కుటుంబము *The womb of a low cast woman, the low caste family* యెవ్వరు యీ ధర్మానుకు తపి\నాను తప్పించినాను ఆ చంద్రార్కంగా చండాల యోనుల జన్మించువారు A P G A S 3-40 (శ 1525)

చా

చాలాబాదు: *cālābādu*, సాలాబాదు దేవాలయము మొదలైనవానికి నిలకడగా గ్రామములోనుండి యిచ్చు శలవు మొదలైన ఖర్చులు *The permanent charges of a village as those for a temple (pagoda)*-(B) బాగెపల్లి స్తళాన యీ దేవునికి నడచే మాన్యములక్కు చాలాబాదు యిచ్చె కాణ్కుబేడిగలక్కు అరువేల రాణ్పమాతో దేవ స్థానంలో మన్వి చేస్రి గనక E C X, Bagepalli, 73 (1671 *A D*)

చి

చిన్నము: *cinnamu* మాడలో పదియవభాగము *One tenth of a māda- a gold coin* స్వస్తిశ్రీమన్మహామండలేశ్వర కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజులకూను ఉభయ నానాదేశి పెక్కంద్రున ఉప్పసుంకము.. కరణాలూం దీవఁరులూను కొలకాంద్రును శ్రీ త్రిపురాదేవికి అంగరంగ భోగాలకై ఇచ్చిన అయము సుంకము వల్లను బదు శేశిపెటుకలు శడ్లు శటవిటను దరణము శేశి మాన్యగాంద్రు మాన్యము మాన మాడబడి చిన్నము ఈ క్రమాన ఇచ్చువారు SII X, 480 (శ 1218)

చే

చేపించు: *cēpimcu* వేయించు, స్థాపించు *To establish*, గుమ్మినాయని కదిరప్పనాయని కృష్ణప్పనాయని కారియకర్తలైన చాకినేల గారు చేపించిన ధర్మశాసనం E C X, Bagepalli 75. (శ 1588)

జ

జగడవాడు: *jagadavādu* (క జాగటి) చేతాళము వాయించువాడు *Person who plays the cymbal (in the temple)*, (*jāgati*) *A circular metal plate, a gong, a kind of cymbal (K)* ఈ శాసనములో వృత్తులు చెప్పబడ్డవి జగడవానికి ఖ ౨ EI V, 17 (శ 1185)

జపశాల . *japaśāla* జపతపముల నొనరించుటకు నిర్మింపబడిన శాల *A hall for performing prayers etc* దళవాయి సుబ్బప్పగారు కళ్యాణగిరి యందు ఆచంద్రార్కస్థాయిగ వుండవలెనని పెటించిన కాశి పని-కుంభివాక జపశాల సత్రం కోట కొట్టకములు E C X, Bagepalli, 68 (శ 1684)

జయరేకు. *jayarēku* జయరేఖ జయపత్రిక *A record of victory* నారాయణ స్మరణ చేసి వ్రాయించిన జయరేకు శ్రీముఖం E C VI, Kadur Taluk, 46 (1864 *A D*)

జయరేఖ: *jayarēkha* జయపత్రిక *A record of victory* శ్రీమద్రాజాధిరాజరాజె శ్రీ రాణా పెద్ద జగదేవరాయలై యణంగారు మా అమరానకు పాలించ్చి యిచ్చిన హైసలనాడు హుచ్చమారుడునికి సహా వ్రాంసి యిచ్చిన జయరేఖ యేమంటె E C III. I Mandya, 86 (1688 *A D*)

జహగీరు *jahagīru* జాగీరు *jāgīr* (చూడుడు-ఆబాదు *See ābādu*)

జి

జిల్లాకోటుౙ: *jillā kōrṭu* మండలన్యాయస్థానము. *The District Court* మచిలీపట్నం జిల్లా కోటుౙవారి ఆజ్ఞ ప్రకారం బయ్యవర్సం రెడ్డి వగయిరా జిల్లా బంట్రోతులు వచ్చి (శ. 1744) (పూ శా అం సర్వ పు 20)

జీ

జీహరి: *jīhari* శీయహరి విష్ణుదేవుడు, *The God Hari, Vishnu* వీరడివులనాంటి కొల్లిమెటలిరట్టడము యష్టభోగసర్వ సంపదలతోంగూడ విలిచి జీహరి నరసింహదేవర పన్నిధానమున SII IV, 1281

జె

జెఉటఘలులాదిక : *jeuṭaghalulādika* ఒకానొక పుల్లటి వ్యంజనము (కిపుత- *A tree bearng sourish edible fruits like mangosteen*) (తెలుగులిపిలో ఓఢ్రభాషాశాసనము) శ్రీ నరసింగ నాతథే ఉంకర అమృతమణహికి నిశాంక భాణభోగ జెఉటఘలులాదిక SII VI. 720

జై

జైమినీసూత్రము *jaiminīsūtramu* పూర్వమీమాంసాదర్శనము తత్ స్థాపకు డగు జైమినీ మహర్షి వ్రాసిన శాస్త్రగ్రంథము *The school of pūrvamīmāṁsa philosophy of Jaimini* భాగణవగోత్ర జైమిని సూత్రసామశాఖాధ్యాయి అయిన పిట్లవగవకు చోళిఎంకటపతి E C III, Part I Srirangapattana, 12 (1664 *A D*)

డ

డెబ్బదిరెండునియోగములు : *debbadireṇḍuniyōgamulu* (1) గురు, (2) మహాప్రధాన, (3) సామంత, (4) సేనాపతి, (5) ద్వారపాలక, (6) అవసరిక, (7) ఘటికానిర్ధారిక, (8) గణక, (9) లేఖక, (10) పౌరాణిక, (11) పురోహిత, (12) జ్యోతిషిక (13) కావ్యజ్ఞ, (14) విద్యజ్జన, (15) దేవతార్చక, (16) మాల్యకారక, (17) పరిమళకారక, (18) గోష్ఠాధికార, (19) గజాధికార, (20) అశ్వాధికార, (21) భాండారాధికార (22) ధాన్యాధికార, (23) అంగరక్షక (24) సూత, (25) సూద (26) భేతాళ, (27) మత, (28) తాంబూలిక, (29) తాళవృంతక, (30) నరవాహక, (31) ధాత్రిక, (32) చామరిక, (33) కళాచిక, (34) కరశాఖిక, (35) పాదుకాదార, (36) నర్తక, (37) గాయక, (38) వైణిక, (39) శాకునిక, (40) మాగధ, (41) వైతాళిక (42) పరిహాసక (43) వైదిక, (44) కాంచుక, (45) క్షౌరక, (46) రజక, (47) సౌచిక, (48) చర్మకారక, (49) ముద్రాధికార (50) పురపాలక, (51) వనపాలక (52) నరవైద్య, (53) గజవైద్య, (54) అశ్వవైద్య, (55) పశువైద్య (56) భేరివాదక, (57) మురజవాదక, (58) రోమక, (59) శిలాచ్ఛేదక, (60) కాంస్యకారక , (61) కుంభకారక, (62) చిత్రకారక, (63 వ్యవహారిక, (64) మృగయార్థి, (65) పక్షిపోషక, (66) ఫణిహారక, (67) రాయభారక, (68) ఉగ్రాణాధికార, (69) వేశ్యాజన, మొ అంగ్లచారిత్రక పీఠికలో నీ డెబ్బదిరెండు నియోగములు వివరింపబడినవి *See the introduction ' the ancient Andhra administration' where in the offices are detailed* దేవరసేవకులకున్ను డెబ్బైరెండు నియోగాలకున్ను జీతవర్తనలు SII X, 239

త

తక్షకుడు *takṣakuḍu* వడ్రంగి. గ్రామకారుకులలో నొకడు *Carpenter - one of the village servants* (చూడుడు గ్రామకారుకులు- *See grāma kārukulu*)

తటాక నిర్మాణ నిర్ణయ శిలాశాసనము. *taṭākanirmāṇanirṇaya śilāśāsanamu* చెఱువు త్రవ్వుటకు నిర్ణయించబడిన రాతిశాసనము *The edict in stone determining the construction of a tank* శ్రీ మన్మహానాయకాచార్యులైన గురమ్మనాయని కదిరప్పనాయని నరసింహనాయనింగారు లాయమన్నావన కుమారుడు వెంకటపతి వ్రాయించి యిచ్చిన తటాకనిర్మాణనిర్ణయశిలాశాసనము E C X, Bagepalli, 22 (శ 1658)

తవరించు *tavarincu* ప్రతిష్ఠించు నెలకొల్పు *Consecrate, establish*

చం వెలయ నుమేశ్వరాయతన విస్తర మొప్పంగం జేసి యందు నం దులం దవరించి చిత్రవితతులు ప్రతిభ ప్రచియింపం బంచి పే శలముగ మంటపంబు విల స్నతి విత్తముగా నొనర్చుటటం బొలుపుగం బ్రస్తుతింపం దగుం బోచయదాముని గీర్తిభాముని శా స మం 61 (శ 1178)

తప్పినవారు *tappinavāru* దేవాలయములందు తీర్థమును ప్రసాదమును బొందుట కర్హులుకారు *Person who forfeit the right (to get the holy water and sacred food in the temple)* యెవ్వరు యీధర్మానుకు తప్పినాను తప్పించినాను తీర్థప్రసాదాలకు తప్పినవారు A P G S 3 40 (శ 1525)

తప్పినవారు *tappinavāru* (మంత్రతంత్రముల) జపించుటకు అధికారము లేనివారు *Persons who forfeit the right to chant (spells and devices or recite Vedas and prayers to please certain deities)* యెవ్వరు యీ ధర్మానుకు తప్పినాను తప్పించినాను మంత్రతంత్రాలకు తప్పినవారు A P G A S 3 40 (శ 1525)

తప్పినవారు: *tappinavāru* పోగొట్టుకొన్నవాడు *Person or persons who have forfeited the rights in the village* ఊరుదాయ చెసి ఇచ్చి దినికి వక్రంబు చెదు వచ్చినవారు గళ రెని ఊరి స్తితి దప్పినవారు (అహదనకర శాసనము)

తప్పినవారు. *tappinavāru* (విభూతి రుద్రాక్షలను) ధరించుటకు అర్హత లేనివారు. *Persons who are not entitled to apply the ashes of cow-dung, and wear rosary* యెవ్వరు యీ ధర్మానకు తప్పివాను తప్పించినాను విభూతి రుద్రాక్షలకు తప్పినవారు A P G A S 3 40 (శ 1525)

తప్పినవారు: *tappinavāru* (ఆయా దేవతలకు) అపచారముచేయు లేక పాపమును గావించువారు *Persons who will commit sin (towards deities)* యెవ్వరు యీ ధర్మానకు తప్పివాను తప్పించినాను త్రిమూర్తులకు తప్పినవారు శివునికే తప్పినవారు భూదేవతకు తప్పినవారు A P G A S 3 40 (అలంపురము) (శ 1525)

తప్పు *tappu* అపరాధమునకు విధింపబడిన జుల్మానా *A fine levied for committing an offense* (చూడుడు – ఖాసా *See Khāsā*)

తర్ఫు: *tarphu* తరపు (అ తరఫ్) పక్కదేశము *Side, quarter (B)* (చూడుడు ఆచ్ఛేదన *See ācchēdana*)

తలకుట్టు *talakuṭṭu* తలలో పువ్వులు ముడుచుట *Decorating the head with flowers* రజకునికి అ యీశ్వరుండు నినగాయం చేసింది। అగంకట్టు సుగంకట్టు దొబ్బుడుగింజలు। నానకాలుకట్ట గంజిప దిగుగ్గుళ్ళు। మురికొంగు నడివిదికుంచాలు। మొగశివు బుట్టితె రూపాయి ౧ ఆడశివు బుట్టితె అర్ధరూపాయి రజస్వల అయితె వస్త్రం। పారె వస్త్రం। నెయి। ముంతడు కోకకొంగున అకుంతలబియ్యం సోలలు। వక్కలు ౧౨। ఆకులు ౧౨। పసుపుగొంములు ౧౨। యీ ప్రకారంగా దేశములోనగల జనులు చాకలవానికి నడిపించగలవారం తలకుట్టుకు గం॥ పెండ్లికి గం॥ ౬ E C IX Kankanahalli, 89 (1700 *A D*)

తా

తాంబూలము. *tāmbbūlamu* (సం తాంబూలం) తమలపాకులు పోక చెక్కలు సున్నము సుగంధద్రవ్యములు కలసినది *Betel leaf a betel nut spices and caustic lime* భామ్కరాచార్య కృపాలబ్ధ వైభవులున్ను కుబేరవల్లభులున్ను ఆయిన యాంభైయారుదేశాల మాటయిబ్బం్రడు నగరసముద్రమున్ను మాతల్లి దండ్రులకున్ను మాకున్ను పుణ్యముగాను త్రివాచకంగాను దేవునికి దీపధూప నైవేద్యతాంబూలాలకు ఫు త్తరదేశనకు కట్టడి చేసిన వివరం A P G A S 3 40 (అలంపురము) (శ 1525)

తాకు *tāku* ఒకవిధమైన రాజస్వము *A Kind of tax or import* (చూడుడు - కప్పము *See Kappamu*)

తి

తిగుణిదుదుకుంచ *tigunidudukumca.* మూడు పురులుగల చామరము *A coarse chowry with three strands* తెలుగులిపిలో ఒడ్ర భాషాశాసనము శ్రీ నరసింగనాథదే ఉంకర అమృతమణిహికి నిశాంకభాణుభోగ తిగుణి దుదుకుంచ SII VI, 720

తిరుపల్లి *tirupalli* పవిత్రస్థలము *Holy place* సుబ్బరాయలుశాయుడు కలి ౪౯౮౧ కి సరియైన ప్రమాదినామ సం॥ భాద్రపద బ॥ దశమి అపరి నెల ౨౭ తేదీ బుధ వారంరాత్రి ౧౧ ఘడియలకు ఆచార్యుల తిరువడి గళు చేరిన తిరుపల్లి E C IX, Bangalore, 104 (1879 *A D*)

తిరువడిగళు *tiruvaḍigaḷu* పవిత్రమైన పాదములు *Sacred feet* (చూడుడు - తిరుపల్లి (*see tirupalli*)

తిరువళికె. *tiruvaḷike* (త విళక్కు) దేవుని సన్నిధియందు వెలిగించెడు దీపము *The light set before the deity* అనంతగిరివద్ద ఒక పుష్పాల తోంటను తిరువళికె చమురుకు గోపులా నిచ్చినది SII X, 565 (శ 1318)

తిరువోలక్కచెరుపు: *tiruvōlakka cerupu* ప్రసాదము నైవేద్యము *Prasadam food offering* (చూడుడు తిరువద్యేనము- *See - Tiruvadyēnamu*)

తిలహంతకుడు *tilahamtakuḍu* తిలఘాతకుడు తెలికవాడు గ్రామకారుకులలో నొకడు *Oilmonger one of the village servants* (చూడుడు గ్రామకారుకులు *See Grāmakārukulu*)

తిలోదకము *tilōdakamu* నువ్వులతో తర్పణముచేయు జలము *Seasamum seeds and water used as an oblation* వన దేవతలు వచ్చి సీతాభగవతికి ప్రసన్నమై నిలిచిన తావు సుగటూరు చిక్కతమ్మయగౌడువారి అక్కగారు పాలనరాతమ పురోహిత కృష్ణభట్ట తిరుమలసోమయాజుల చాత దేవతుల పాదాలు దక్షిణగయా తిలోదక పిండ్రప్రదానం చేశ కాశి ప్రయాగ అందు చేసిన ఫలం వాల్మీకిప్రోక్తం E C X Mulbagal 76 (1500 *A D*)

తె

తెరుగడపత్రిక *terugadapatrika* పరిష్కార పత్రిక *A deed of settlement* సుబ్బాశాస్త్రిలు మననగరంవారు మా శిష్యులని ముట్ట లేదు ఇట్లని వ్రాసి ఇచ్చిన తెరుగడపత్రిక E C X Mulbagal, 98 (శ 1624)

ద

దశవండశాసనము *daśavamdaśāsanamu.* చెరువుగాని, కాలువ గాని త్రవ్వినందులకు ఇచ్చిన భూమి లేక రొక్కము *An edict granting an allowance of land or revenue as compensation for the construction of a tank or channel* (చూడుడు – ఆబాదు *See –ābādu*)

దు

దురస్తు *durastu* (వ దురుస్తు) మరమ్మతు *Repair* (చూడుడు – ఆబాదు. *See –ābādu*)

దె

దెవసము. *devasamu* దివసము దినము *Day* భీమయ విష్ణుదేవర నఖణ్డవర్తి దీపములకు విడిచిన ఎడ్లు ౩౦। రాజమానమున దెవసము మానెడ్లు SII V, 74

దే

దేవహాలము: *dēvahalamu* దేవునిభూమి దేవునిమాన్యము *The endowed land to the deity* అస్తి అస్మద్ధర్మ్మ యశోభివృద్ధ్యర్థమ్ త్రిలోకనాథస్యవిష్ణుగృహస్వామినః తొఙ్త్రవజపాలకానాం క్లృప్తం దేవహాలం అకృత్వా అస్మాభి భూమినివర్తనాని దశ ౧౦ (శాలంకాయన నందివర్మ పెదవేగి శాసనము) భారతి-రజతో-శ్రావణము

దొ

దొండమాళ: *dom 'amāla* దొండామాల *Large garland* శ్రీనరసింగనాతదే ఉంకర అమృతమణహికి నిశాంకుఖాణ భోగ దొండమాళ SII VI, 720

ధ

ధనుశ్శాఖాధ్యాయులు *dhanuśśākhādhyāyulu* ధనుర్వేదాధ్యాయులు *A reader of the science of archery* (చూడుడు – అచ్యుత గోత్రము *See acyutagōtramu*)

ధర్మరాజ్యము: *dharmarājyamu* ధర్మపరిపాలన గల రాజ్యము *A righteous administration* శ్రీరంగరాయ అయ్యవారు ప్రిథ్వీ సామ్రాజ్యం సెయుచుండంగాను సుగటూరి తమ్మప్పగౌని అయ్యవారు ధర్మరాజ్యం సెయుచుండగాను E C X, Sidlaghatta, 51, (శ 1507)

ధర్మశాలామఠము *dharmaśālāmaṭhamu* బాటసారులు విశ్రమించుటకై కట్టబడిన భవనము లేక శాల *A building erected for the accommadation of travellers* కెంపయగౌని అయవారికి అచంద్రార్కంగాను పుత్రపౌత్ర పారంపర్యము ధర్మంకొరకు గుజ్జరి విశ్వనాథు కట్టించిన ధర్మశాలామఠం E C IX, Bangalore, 2

ధా

ధారవాడు *dhāravādu* దారయూదువాడు కాశా పట్టువాడు *Person who blows the horn in the temple.* ఈశాసనములలో వృత్తులు చెప్పబడినవి ధారవానికి ఖ-౨ EI V, 17 (శ 1185)

న

నంజ *namja* (త నంజై) మాగాణిభూమి *Land under wet cultivation* శ్రీ వీరప్రతాప శ్రీ వీరవెంకృట దేవమహారాయ అయ్యవారు సామ్రాజ్యం శేయుచున్నండ్డగా శ్రీ విజయరంగ చొక్కనాథ నాయనయ్యవారు శ్రీధర వెంకటేశ్వర శాస్త్రిలవార్కి భూదాన ధర్మశాసనం వ్రాయించియిచ్చిన క్రమమెట్లన్నను వరకుకుడి గ్రామస్వామి కోవిలకు శిలాశాసనం వేయించి యిచ్చిన యల్లచతురశ్రమ మధ్యమంద్దు యుండే నంజ పుంజలున్న కోవిల వేదవృత్తి పురాణవృత్తి స్థాయిగా పుత్రపౌత్ర పారంపర్యముగా విక్రయములకు యోగ్యమౌనట్టుగాను-అనుభవించుకొని ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, సం 2 పు 222-233 (శ 1634)

నగరిపరీక్ష *nagariparīksa* దేవాలయ పరిపాలకుడు *Superintendent of the temple* వీరప్రతాప కపిలేశ్వర దేవమహారాజాంకృర విజయరాజ్య సంవత్స ౨౪ రాజ్యకాలానను తెలుంగురాయలనగరిపరిక్ష మార్కండేయ వేశినధర్మశాసనము SII IV, 988

నగారు. *nagāru* భేరి *A large kettle-drum* (చూడుడు - అడఅందళము *See aḍa amdalamu*)

నట్టనవ్రిత్తి *naṭṭanavritti* నట్టువున కిచ్చిన వృత్తి *Land granted to a dancer* శ్రీమతు శ్రీరామేశ్వరమున సానిమున్నూర్వుర వాడల నాయకులు మల్లమారేనికి నట్టవ్రిత్తియు నావజవ వ్రిత్తియు నాచంద్రార్కముగా నిచ్చితిమి SII V, 162

నన్ని: *nanni* (క నన్ని) సత్యము ప్రియము *Truth, affection, attachment* (1) రాజనరేంద్రుని నందంపూడి శాసనము - తస్మై సకలజగదభినుత గుణశాలినే సర్వశ్రుతికర్ణావతంసాయాష్టాదశావధారణ చక్రవర్తినే నన్ని నారాయణాయ EI IV (శ 976).

నవబత్తు *navabattu* చిన్నఢంకా *A small kettle-drum* (చూడుడు - అడఅందళం- *See – ada aṁdalam*)

నా

నాడు *nāḍu* ఆదేశ మని శ్రీ ప్రభాకరశాస్త్రిగారి యర్థము 'వీరివయి నాడువరుగల్గిన' అనగా ఈ యధికారులమీద ఆదేశించువారుండురేని యని వారు సెలవిచ్చిరి విమర్శించు, విచారించు అని కన్నడములో నాడు పద మున కర్థము *To seek, inquire, desire greatly* (*K*) దినికి వక్రం బు కెడు వచ్చినవారు గళరెని ఈ ద్రిస్తితి దప్పినవారు దినికి వక్రంబు వచ్చి నగచ్చురు రెణ్డువడల ఎలెమువరు వెముల చెసినదియు చన్ను విరివయి నాడు వరుగల్గిన ఎలెముల చేసినసెయుడు సను- (అహదనకర శాసనము.)

నాడుకర్త *nāḍukarta* కొన్నిగ్రామములపై అధికారి ఆయాగ్రామ ములయందలి కులకలహములను దీర్చు ఊరిపెద్ద *A headman of several villages, a headman of a district who in a private way settles disputes among caste people* శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర వీరప్రతాప శ్రీవీరశ్రీరంగరాయదేవ మహారాయ్యవారు నాడుకర్తలైన చిన్న చినజియగౌనికి E C X, Mulbagal, 139

నాయబు *nāyabu* (క నాయబ) ప్రతినిధి నియుక్తుడు *A deputy* యిమ్మడి ఆచార్యులవారి నాయబు వర్తిగ సహాయశాస్త్రులవారి తిరు వాలంగాడు తూర్పు అభినవధర్మ శివాచార్యులవారి నాయబు వీరరాజవ శాస్త్రి వ్రాసి యిచ్చిన పత్రిక E C X, Mulbagal, 98 (శ 1624)

ని

నిలువుదోపు *niluvudōpu* బహుమతిగా నిచ్చిన దేహముమీది సర్వాభరణ వస్త్ర విశేషములు *The ornaments and clothes etc, presented to be worn on the body* యీ మూడు పూర్లం కటిన వడవారికి రాజు దేవగౌడు యిచ్చినది నిలువుదోపు బంగారు కడియాలు అయిదుజోళు శాహ లవులు ౨ నారాంజి సాలవులు వెలిపెటికు అర్లు E C. XII, Pavugada, 18 (1866 *A. D*)

నూ

నూఋశిల: *nūṛuśila* ఆయుధములు, పనిముట్లు మొదలైనవానిని సాన బట్టుట కుపయోగపడురాయి *A grinding stone for sharpening weapons and tools.* సర్వశాస్త్ర కౌచ్చశిలా అతః ప్రాచ్యాం నూఋశిలా EI V, 14. (శ 1191)

నె

నెగుచు· *negucu* వెన్నాడించు, తరుము *To pursue,*

క॥ వీరుణ్డు పరనయచోడి మ
హీరాజేంద్రుణ్డు మెచ్చ (నే) ఊరియనిని
శూ (రా) రిం కెండరాయని
వారిధి సొరనెగిచి వైరి(వర్గ)ముం జంపను
శా ప మం 46 (శ 1088)

నెత్తరగూటిమాన్యం. *nettaragūṭimānyaṁ* నెత్తురువిద్ధ (*See - netturuviddha*) *A land gift to the relatives of the diseased warriors who sacrificed their lives in the service of a King or state.* ప్రమాదీచ సంవత్సర ఆశ్విజ బ ౧౦ లు పాలసముద్రం యర్ర య తుమ్మలవారి కార్యంలోను సనిపోయ గనుక అదినిమిత్యంగాను గడం వళిసిద యిచిన నెత్తరగూటిమాన్యం E C X, Bagepalli, 57 (1793 *A D*)

నెప్పు *neppu* ఒకవిధమైన పన్ను లేక సుంకము *A Kind of tax or import* (చూడుడు - ఖాసా *See –Khāsā*)

ప

పంచరాత్రాగమము: *paṁcarātrāgamamu* ఇది వైష్ణవ మతభేదము లలో నొకటి దీనికి ప్రమాణగ్రంథము పాంచరాత్రాగమము *A general term for the doctrinal books of various Vaishnava sects* చూడుడు - అచ్యుతగోత్రము- *See – acyutagōtramu*)

పండ్యా *pāṁdyā* పండా ఓఢ్రదేశమునందలి పూజారిజాతి బ్రాహ్మ ణుడు *A person belonging to the priestly class of Brahmins in Orissa* భోగపరీక్ష నరసింఘదాసు పండ్యాంకర అధికారే। SII V, 1213

పట్టణసామి. *paṭṭanasāmi* పట్టణస్వామి *The headman of the merchant guild of the town* శ్రీ వీరబుక్కణ్ణ వొడయర కుమా రుణ్డు కమ్పణ్ణ వొడయరు ప్రిథివీరాజ్యము సేయుచుణ్డగాను . రాచయ

దేవ మహారాజుల అనతి ఉభయ నానాదేశి సమస్త పెక్కన్డ్రున్ను దువనెనిమిది సమయాలవారున్ను కయివారాన సంత గట్టించి ఈ సంతకు పట్టణస్వామి మారప్పసెట్టి తమ్ముణ్డు పెరియనాయన పట్టణసామింగా నిల్పి... E C X, Chintamani, 95 (శ 1288)

పణకళిసి *panakalisi* నీటిజాడి, నీటికుండ *Water jar* (తెలుగులిపిలో ఓఢ్రభాషా శాసనము) శ్రీ నరసింగనాతదే ఉంకర అమృతమణిహికి నిశాంక భాణుభోగ పణకళిసి SII VI, 720

పత్రిపళ *patripala* చిన్నతబుకు లేక కంచము *Small plate or dipper* (తెలుగు లిపిలో ఓఢ్ర భాషా శాసనము) శ్రీ నరసింగనాతదే ఉంకర అమృతమణిహికి నిశాంకు భాణుభోగ పత్రిపళ ౧ SII VI, 720

పదనూలగోత్రము: *padanūlagōtramu* ఒకానొక వైశ్యవంశ గోత్రము *The lineage of a Vaisya family,* శ్రీమతోప్పమిశెట్టి వైశ్యతనయ శ్రీ మల్లిశెట్టి ప్రభోః సీతానంతరామ లక్ష్మణ విభోర్వై ప్రాణప్రతిష్ఠామధాత్. పదనూలగోత్రభూషో గుణవా న్మగుల్ల పోతన సుకృతిః SII V, 119

పదునెనిమిదిసమయాలసమస్తప్రజః *padunenimidisamayāla samastopraja* పదునెనిమిదిజాతుల ప్రజలు *The eighteen castes* శ్రీమల్లానాథదేవుని ఆయూరి పదునెన్మిది సమయాల సమస్త ప్రజానురంగ భోగానకై తంమేలిన కాకెతియ్య ప్రతాపరుద్రదేవమహారాజుల బుణ్యముగాను పెట్టినవ్రిత్తి H A S 13-50 (శ 1225)

పనువిడియ *panuvidiya,* తమలపాకులు *Betel leaves* (తెలుగు లిపిలో ఓఢ్రభాషాశాసనము) శ్రీ నరసింగనాతదే ఉంకర అమృతమణహికి నిశాంకభాణుభోగ పనువిడియ ఖ SII VI, 720

పరదేసితపస్సులు: *paradēsitapassulu* పరదేశీయులగు సన్యాసులు *The asetics belonging to other lands* శ్రీభీమేశ్వర మహాదేవర పదుమటి సత్రము పరదేసితపస్సులకు గుద్దవాది లోపలి చతుస్సీమముల తోంగ్గాడ SII IV, 1104 (శ 1072)

పరువులు: *paruvulu* (ఏ పరవ) ఉప్పువాములు *Salt marshes* క్షేత్రసీమాని పూర్వతః ముయ్యలికుట్టున శామీ ఆగ్నేయతః గుదక్షిణతః గుణ్డేటియ కటితివేపులగోను (వా) రితతః వెంచదక్షినము పరువులు పశ్చిమతః పటియకటితి చటలు (రెండవ అమ్మరాజువేముపాడు శాసనము). EI XVIII, 25

పల్జుపోవులు: *paljupōvulu* మాగాణికి నీరు పెట్టునపుడు కాలువలగట్టులు తెగి గాని, గండుపడి గాని, నీరు ప్రక్కలకు పారి వ్యర్థమై పోవును అట్లు పోవుట 'పల్జుపోవుట' అందురు *The wastage of water either the breaking of bunds etc, during the watering of the field at the time of cultivation* గ్రామస్థులు ముదాంవెట్టి మాదిగలు వగైరా ... కూడాచేర్చ్వలె శాపాదేలాగ్నను గ్రామాదుల మామూలు ప్రకారం దరోబస్తు మాగాణికి విస్తరించి పల్జుపోనివ్వకుండా నీళ్లు కట్టించేలాగున నమ్మూ కట్లు చేస్తిమి NI Kandukur, 48 (శ 1578)

పా

పాతురాయి *pāturāyi* పాతినపరిహద్దురాయి *A planted boundary stone* పోతగాని పలెకు నైరుత్యం గరకలోటికి శ్రవణంకొండ అంచుస్వేతశిలనుశాసనం పశ్చిమంకన్యలకురికి భద్రంపల్లెకు వంక అంచుపాతురాయి వాయువ్యం కాలిఅంచుపాతురాయి వుత్తరం యర్రదిన్నను పాతురాయి . EI. XII, Pavugada, 74 (1864 A D)

పాపోసులు *pāpōsulu* ముచ్చెలు *A shoe or slipper* (చూడుడు అడఅందళం, See - adaamdalamu)

పు

పుంజ *pumja* (శ పుంజై) మెట్టభూమి *Land under dry cultivation* (చూడుడు - నంజ *namja*)

పుడ్లులు: *pudlulu* పుట్లు *Puttis of land* పట్టునకై పెట్టినక్షేత్రము అదుపుట్లు ఇరెండు ధర్మాలకుంగాను దేవాదవాడ మట్టలి ఆక్షేయము సెర ఉప్పుంజెలువు తూర్పునాను రాచెఱువు పడుమటాను శెరసి పదేను పుడ్లులు నేను పెట్టితిమి SII V, 125 (శ 1218)

పురాణవృత్తి: *purānavrtti* దేవాలయములో పురాణమును జెప్పుట కేర్పరువబడినవృత్తి *A grant made for reciting Purana in the temple* (చూడుడు నంజ See *namja*)

పులిమాన్యం: *pulimānya* పెద్దపులిని జంపినందుల కిచ్చినమాన్యము *A gift of land for killing a tiger* ఆ వీరప్ప పులి చంపినందులకు మెచ్చి తిరుమలప్పనాయడు దళవాయ రంగప్ప యీరప్పయి వీరు మెచ్చి మావూర వాథయకుణ్ట ముందర తూర్పు పులిమాన్యం E C X Srinivasapur, 101 (1728 A D)

పుసిఇల్లదాట్మి *pusilladāzmi* మోసము(పుసి)లేని తాలిమి లేక సైరణ కలవాడు ఎప్పుడును తాలిమి గలవాడు *Person who always keeps patient* శ్రీవెంకయాచోట మహారజు తెంకణాదిత్యుణ్డు కొమరుర భీముణ్డు పుసిఇల్లదాట్మి (వెంకయచోడుని దొంగలసాని శాసనము) త్రిలింగ రజతోత్సవ సంపుటము 352-364

పె

పెండ్లినోములు *pemdlinōmulu* పెండ్లి జరిగించుకొనుటకు ఇచ్చు కట్న

ములు *The fees levied for performance of a marriage* (చూడుడు - తాకు *See - tāku*)

పెటుపావడ: *petupāvada* ఉత్సవములకు ముందు పట్టుకొనెడి వస్త్ర విశేషము *Cloth waved in front of procession* (చూడుడు - ఆశ్రిణము *See-āśrinamu*)

పెదరియాకుచింత *pedariyākucimta* రాతికట్టుము ప్రక్కను పెరిగిన ఒక పెద్ద చింతచెట్టు *A big tamarind tree adjoining the stone fencing* వాగఱుమధ్యే శ్రీపుండినామ గ్రామటికా మయా దత్తః ఈశానతః బోదియలోలయద్ద పెదరియాకు చింత EI XI, 24

పెసరు *pesaru* పెసర, (క పెసట్) పెసలు *The greengram* పెసరు మిన్ముు అన్మ లోపైన ఎద్దుగినకు పుట్టిద్దికి చి ౬ SII IV, 1384

పొ

పొలిమేరవ్యాజ్యం: *polimēravyājyam* గ్రామ సరిహద్దు లను గూర్చి జరిగిన వ్యాజ్యము *The boundary dispute between villages* (చూడుడు అదాలతుకోర్టు - *See adālatu kōrtu*)

బ

బంగారుకంటి. *bamgārukamṭi* బంగారుకంటె *A golden collar* (చూడుడు అడఅందళం *See ada amdalamu*)

బంగారుబాశింగం. *bamgārubāśimgam* బంగారు బాసికము *An ornament of gold worn on the fore-head of the bride and bride-groom (k)* (చూడుడు అడఅందళము *See ada amdalamu*)

బరహా *barahā* (క బరహ) అక్షరములు, లిపి, లేఖనము *Writing, written letters (k)* సూత్రధారి కొమ్మోజన బరహా శ్రీశ్రీశ్రీ ఆడపగట్టు దేవరకు జేను (కుమార సోమేశ్వరుని గూడూరు శాసనము) ఆం సా ప ప సం 50 సంచిక 5-6

బల్ల. *balla* భూము భూపరిమాణము మైసూరు ప్రాంతములో ఎనుబదివందల చదరపు గజముల మెట్టభూమి, మూటఇరువదియైదు చదరపు గజముల పల్లపు భూమి *A land measure requiring 800 spuare yards of dry and 125 square yards of net land in Mysore* యీ గ్రామానికి తురుమ ఖ ం 1110 1 వక బల్ల భూమ్మనుభ వించుకొని గ్రామ గౌడికె రెండు పాళ్ళు మిగ్గిద పుత్ర పౌత్రులూ వరకు అన్యుభవించుకొని వర్తేది అని వ్రాయించి యిచ్చిన జయరేఖ E C III, Part I Mandya, 86 (1688 *A D*)

బా

బాఘలా: *bāghalā* ఒకానొక దినుసు భోజన పదార్థము *A variety of food (?)* (తెలుగు లిపిలో ఒడ్ర భాషాశాసనము) శ్రీ నరసింగ నాథదే ఉంకర అమృతమణహిక (చి) యా ఇలా నిశాంక ఖాఙు భోగ ం బాఘలా SII VI, 720

బాషపత్రము. *bāsapatramu* వాగ్దత్తము చేసి యిచ్చిన పత్రము *A deed of promise* శ్రీమన్మహానాయంకాచార్య వాళప్ప బొమ్మినాయడున్ను ఏకముగాని కొడుమడుకున్ను బాలమద్దు కొడ మద్దుకున్ను యిచ్చిన బాషపత్రక్రమం E C X, Bagepalli, 46 (శ 1840 ?)

బి

బిళ్లబంట్రోతు: *billabamṭrōtu* దవాలి బిళ్ళ ధరించిన జవాను *A peon who wears a round badge on his belt* మచిలీపట్నం జిల్లా కోర్టువారి ఆజ్ఞ ప్రకారం బయ్యవర్సు రెడ్డి వగయిరా బిళ్ళ బంట్రోతులు వచ్చి (పూ శా. ఆం సర్వ పు 212) (శ 1744)

బొ

బొక్కసంలెఖలు. *bokkasamlekhalu* ఖజానా లెఖలు *The accounts of the treasury* (చూడుడు అఠవణం - *See aṭhavaṇam*)

బొమ్మలాట *bommalāṭa* తోలుబొమ్మలాట *Puppet play* శ్రీ గంగరాయదేవ మహారాయలయ్యవారు బొమ్మలాట పరువతి పురాణం వీరవ కొమారుడు క్రిష్ణవకు సాదలి చేతో ఉపకుంటిపకె సర్వ మాన్యంగా మనించిన ధర్మశిలాశాసనము E C X, Sidlaghatta Taluk, 100 (1521 *A D*)

బో

బోధాయనసూత్రము. *bōdhāyanasūtramu* బ్రహ్మసూత్ర వృత్తి కారుడగు బోధాయనుడు వ్రాసిన శాస్త్ర గ్రంథము *The school of the author of the Brahmasūtra vritti-the sage of Bōdhāyana* (చూడుడు అచ్యుతగోత్రము *See achyutagōtramu*)

భ

భాతుతళి: *bhātutalı.* అన్నపుతళిగె *Plates of rice* కుప్పి సాహన మల్లదత్త మద్యాన్నబేళా ఉత్తరె భోంగెకై భాతుతళి ౧౩ SII V, 1213

భాగ౯వగోత్రము. *bhārgavagōtramu* భార్గవమునిగోత్రము *The lineage of the sage Bhārgava* (చూడుడు జైమినీ సూత్రము - See *Jaımini sūtramu*)

భూ

భూచక్రగొడుగు: *bhūcakragodugu* గుండ్రటి గొడుగు *A round umbrella* (చూడుడు అడఅందళము - See *adaamdalamu*)

భే

భేరివాడు: *bhērıvādu* భేరి వాయించువాడు. *Person who beats the drum (ın the temple).* ఈ శాసనములో వృత్తులు చెప్పబడ్డవి భేరివానికి ఖ-౨ EI V, 17. (శ 1185)

భో

భోగము: *bhōgamu* రాజ్యపాలనావిభాగము *A territorial division of a kingdom* త్రికళింగాధిపతి శ్రీ మహారాజేంద్ర వమ్మణ ఓంకార భోగ సంబంధ జిజ్జికాగ్రామే సవ్వజనమవేశాన్ కుటింబినః సమాజ్ఞాపయతి J A H R. S III, 49-53

మ

మంగళసూత్రం. *mamgalasūtram* బంగారుగొలుసు. *Gold necklace* (చూడుడు అడఅందళము - See *ada amdalamu*)

మంత్రతంత్రములు. *mamtratamtramulu.* మంత్రములు తంత్రములు వేదమంత్రములు, కొందఱు దేవతల ఉపాసనకై జపించు మంత్రములు. *Vedic hymns and spells and devices.* (చూడుడు తప్పినవారు - See *tappınavāru*)

మకరతోరణం: *makaratōranam* మొసలిరూప మేర్పడ చేసిన తోరణము *A torana ın the form of a crocadile which is an emblem of distinction for an idol or deity* శ్రీ వీరప్రతాప శ్రీ కృష్ణరాయ మహారాయలు తిరువేంగడనాథ దేవునికి నవరత్న ప్రభావళి ౧ ఆ మకరతోరణం ౧ టెంక్క ౨౧౧౨౫ తూంకాలు సమర్పించిరి T T.D III, 76 (శ 1437)

మగంశాసనము. *magamśāsanamu* సుంకముల విధించుటకిచ్చిన శాసనము *Edict for customs duties* దళవాయి నరసింహన్నగారికి కదిరవనాయని పాళ్యం మొదలైన చతుర్దిక్కుల పిడిలయిన చిలరుదేశంవారు వ్రాయించి యిచ్చిన మగంశాసనం స్థలమాన్యములకు నరవర్గానకు గొనె ౧ కి ౯ వంతు యీ సం॥ గొనె ౧ కి ౩ వంతు E C X, Bagepallı, 64 (శ 1666)

మజరా: *majarā* (మజ్రా) ఒక పెద్దగ్రామములో చేరిన చిన్న పల్లె *A hamlet (B)*

మడిచెరు: *madıceru* మడిచీర పట్టువస్త్రము *silk cloth* చూడుడు - అశ్రిణం *See – āśrinam*

మడి(ళి)గసుంకము. , , (త మళిగై క మడి) అంగడిపైసుంకము *Tax on a Warehouse or a shop* శ్రీమన్మహామండలేశ్వర కందూరి ఉదయనచోడమహారాజుల సుంకాధికారులు ఉత్తరాయణ సంక్రాంతి నిమిత్తమై కోడూరి స్వయంబు సోమనాథ దేవరకు రెండు నందాదీపములకు గోవగి నివేద్యానకు గంగాపురము మడిగ సుంకాన నాచంద్రార్కతారాము నడుచునట్లుగాను నెలకు x వేసి కోడూరి గోకర్ణసింగరూక లిచ్చిరి H A S 19-20 మళిగ సుంకాన H A S 19-30 (చా వి శ 1084)

మడివాలు. *madıvālu* చాకలి *Washerman (for services ın the temple).* ఈశాసనములో వృత్తులు చెప్పబడ్డవి మడివాలునకు ఖ=౨ EI V, 17 (శ 1185)

మణిపైకము: *manipaikamu* మణిపైకము *Tax on a wholesale shop* (చూడుడు - తాకు *See – tāku*)

మద్యక్రయము: *madyakrayamu* కల్లు అమ్మట ఈ శాసనములో కల్లు అమ్మకముపై పన్ను విధించుట సూచితము *Sale af liquor on its sale ıs indicated in the inscription* పరాంతకచోళుని శాసనము తిలమాలాక్పన్మద్యక్రయకృతాంకర గాంఋతవ ధాన్యజ్యా ద్వితీయాబ్దా SII IV, 1384

మద్యాన్నబేళాఉత్తరభోంగ. *madyānnabēlāuttara-bhōmga* దేవుని మధ్యాహ్న భోగము *The sacred midday offering to the deity* కుప్పిసాహన మల్లదత్త మద్యాన్నబేళాఉత్తరెభోంగకై భాతుతళి ౧౩ SII V, 1213.

మధ్యాహ్న సెజ్జభోగము: *madhyāhnasejjabhōgamu* మధ్యాహ్న కాలమున దేవునికి చేయు శయ్యా అవసరము శ్రీవిశ్వనాథదేవ జీయ్యన దమకు నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధియుం బుత్రపౌత్రసమృద్ధిం గల్గ శ్రీ కూర్మనాథుని మధ్యాహ్న సెజ్జ భోగాన మేలుకాంచిగర యా అవసరానంతరమునమడి SII V, 1214

మహాదేవి: *mahādēvi* పట్టపుదేవి *Queen* శ్రీపురుషోత్తమమున వీర చోడ విన్నగరాడ్వారికి శ్రీవీర పెమ్మడిదేవర మహాదేవి చోడమహాదేవి పెట్టిన అఖణ్డవర్తి దివియ SII V, 15

మహానాయకాచార్యులు *mahanāyakācāryulu* నాయకాగ్రగణ్యుడు *The chief among the great leaders* (చూడుడు – అచ్యుతగోత్రము *See – acyutagōtramu*)

మా

మాగాణి *māgāni* రాష్ట్రపరిపాలనా విభాగము *An administrative unit* అష్టభాషాకవిత్వ శ్రీవాణీవిజిత సంపదే। సోమాయనాచనాం భోధేః సోమయామిత తేజసేః గుత్తిదుర్గాభిధే రాజ్యే కోడూరాఖ్యమహీతలే। పెన్న మాగాణి విఖ్యాతే సర్వసస్యోపశోభితే॥ E C X Goribidanur, 46 (1870 A D)

మాణిసి *mānisi* మానిసి మనుష్యుడు, *Man* చూడుడు ముక్కుదఱిగినను *See mukkudarıginanu*

మామీపుత్రపౌత్రపారంపర్యము *māmīputrapautrapāramparyamu* ఉభయుల వంశపారంపర్యము కొత్తపాలెం వెంకటపనాయని రంగప నాయునిగారు కొణ్డమర్ల యెఱ్రపకు వ్రాయించి యిచ్చినది మామీ పుత్రపౌత్రపారంపర్యాంతరము అనుభవించుకొని సుఖాన పుణ్డవలెను E C X Chintamani, 4 (1794 A D)

ము

ముక్కుదఱిగినను *mukkudarıginanu* ముక్కుకోసినను *When the nose is cut off* ముక్కుదఱిగినను వఱిచినను చురియంబెఱికినను ముఱ్చిలినను అంకాడినను ఇరువాద్యది పేనుంద్రమ్మలు మాణిసి చేసిన దొసంబునకు వాని జీవితంబ దణ్డువు A P G A S 9

ముఖవచనము *mukhavacanamu* ముఖస్థము *Evidence from the mouth* (చూడుడు – కర్తపాలు *See – kartapālu*)

ముఖాంత్రము *mukhāmtramu* ద్వారమున, ద్వారా *Through* (చూడుడు – కప్పము *See – kappamu*)

ముఱ్చిలు *murcilu* ముచ్చిలు-అపహరించు చూడుడు – 'ముక్కుదఱిగినను' *See "mukkudarıginamu"*

ముసల్మాను. *musalmānu* మహమ్మదీయుడు *A musalman* (చూడుడు – ఆచ్ఛేదన *See – ācchēdana*)

మూ

మూడ్లు: *mūdlu* మూరలు మూరకు బహువచనము శ్రీ వైష్ణవులూను యూరివాయకలు పోతోజునకు వృత్తిగా పద్దెణ్డుమూడ్లు ఇలుపట్టును చవుకభూమి ఖ ౪ గర్వుభూమి ఖ ౪ ఆచంద్రార్కముగా నిచ్చితిమి SII V, 70 (శ. 1199)

మే

మేముమేమై: *mēmumēmai* మాయంతట మేము *We, ourselves* శ్రీ క్రిష్ణరాయ సార్వభౌములవారు పృధ్విసాంమ్రాజ్యం సల్పుచు ఉభయ కావేరీమధ్య రత్నసింహాసనారూఢులై యుండగ కులదైవమైన శ్రీ వెంకటేస్వర సుగ్రీవస్వామివారికి సహ పడితర దీపారాధన నిత్యోత్సవ పక్షోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సవాది ఉత్సవములు నడిపించేటందుకు మేముమేమై మా కులదైవములకు వ్రాయించి ఇచిన దానశాసనం E C IX, Bangalore, 4 (శ. 1752)

మొ

మొల్లా *mollā* ముల్లా మహమ్మదీయ విద్వాంసుడు *A learned mohammadan* (చూడుడు – కత్తి *See katti*)

ర

రక్తగొడుగుమాన్యంచేను: *raktagodugumānyamcēnu* (చూడుడు నెత్తురువిడ్డ *see– netturuvidaa*) శ్రీమతు నుగుటూర ముమ్మడితిమ్మయగౌని అయవారి అవగౌని చిన్నాగయుకు గంగినాయడు యిచిన రక్తగొడుగు మాన్యంచేను E C X, Chintamani, 155 (శ 1588)

రా

రాజశ్రావితము *rājaśrāvitamu* ప్రభుత్వ ప్రకటనము *Royal proclamation* స్వస్తి శ్రీవిజయాదిత్య సత్యాశ్రయ శ్రీ పృథివీవల్లభ మహారాజాధిరాజపరమేశ్వర భటారక విజయరాజ్య సంవత్సరంబు నాలుగు వర్తమానంబుగాను వాణరాజుల్ వణ్ణనూర్విషయంబు పళన్ చప్పిలేన్లు రాజుల సమక్షంబున పూల్లముక్క బోళకణమయారు పెఱుక

వరికి పురెంబునరాచ ఎప్పుడిమా పహ్నాపరాజ్రశావితము కావించి యిచ్చిరి (చాళుక్య విజయాదిత్యుని కొట్టూరు శాసనము) EI XXX, 15 (c 618, 696 A D)

రాణువ: *rānuvā* సైన్యము An armed force an army (K) (చూడుడు - అచ్యుత గోత్రము see - acyutagōtramu)

రామటెంకిలు: *rāmaṭemkīlu* ఒక విధమైన నాణెము A kind of coin దీనికి యింత్కు ముట్టె వరహాలు రామటెంకిలు ౧౦౫౦ లక్ష్మీపతి వరహాల్లు ౧౦౭౦ ప్రథళిశ్యాల్లు ౨౦౫౦ వరహాలు ఖర్చుచేశి E C XII, Pavugada, (c 1394)

రాష్ట్రము: *rāstramu* రాజ్యము రాజ్యపరిపాలనా దేశవిభాగము ఈ రెండింటి అర్థములకు ఈశాసన ముదాహరణములు A kingdom a territory, region formed for administrative purposes తస్య ప్రియో(భ్రాతా పౌరుష్ఖరామ పురుషార్థాల మార్గవచిత్త విలాస్యార్య నేకనామధేయః శ్రీమాన్ పుణ్యకుమారావామన్యపతి రథవత్। అసౌ హిరణ్యరాష్ట్రి నహితాన్ స్వరాష్ట్రనివాసిన నర్వాన్ ఇత్థ మాజ్ఞాప యతి EI. XI. 35 (పుణ్యకుమారుని మాలెపాడు శాసనము)

రాహుత్త *rāhutta* (మ రావుత) రావుతు, అశ్వసైనికుడు A horseman, a trooper Here is a title attached to a name సారంగదేవరాడియర మగ లఖప్ప రాహుత్తగారు E C X, Bagepalli, 76 (1729 A D)

రు

రుద్రాక్షలు. *rudrāksalu* రుద్రాక్షవృక్షము యొక్కకాయ Rosary (చూడుడు 'తప్పినవారు' See tappinavāru)

ఱ

ఱో: *r̥ō* లంచము Bribe స్వస్తిశ్రీనూట యెనబొన్త ఇడ్డనమయంబు ఋపాలజెవి యన్తయేనియు ఱోగొణ్ణవాస్తు నిచ్చినవాస్తు చెడువాస్తు SII. X. 612 (రేనాటిచోళులశాసనము)

ల

లక్ష్మీనారాయణయోగము. *laksmīnārāyanayōgamu.* ఇదియొక 'అలభ్యయోగవిశేషము భాద్రపదశుక్లపిశాదశి శ్రవణానక్షత్రము సోమ వారముగాని గురువారముకాని అతిగండయోగముగాని సుకర్మయోగ ముగాని వీట్లయొక్కనంబంధము పగలుగాని రాత్రిగాని ముహూర్తత్రయ పరిమితికాలము A kind of rare yōga విరోధినంవత్సర నిజభాద్రపద శు ౧౧ బు లక్ష్మీనారాయణయోగమందుభారద్వాజ నగోత్రమైన అఘ తల తిరుమలభటు నారాయణ ప్రీతిగాను శెజవాడకురువ సువర్ణంగాను కటించను SII IV, 793 (c 1511)

లక్ష్మీపతివరహాలు. *laksmīpativarahālu* నాణెవిశేషము A kind of coin యీ మూడు పూర్లు తరుగు పూడిచి కట్టె అందుకు ముట్టినవి లక్ష్మీపతివరహాలు గ ౬౭౦ వరహాలు నబ్బరవి గ ౨౦౦౦ వరహాలు పుత్తళి కాసులు ౧౫౦ E C XII, Pavugada, 18 (1366 A D)

లో

లోపదినము: *lōpadinamu* క్షయతిథి కావచ్చును An interlocutary day శకవరుషంబులు ౧౬౧౨ గు నేంటి చైత్రకృష్ణ చతుర్థిని భను వారమునాండు పొటునూరి కటకానను లోపదినమందును పంక్యమిద రజు లు నేంచేసి ఉండగాను SII VI, 790

వ

వడి *vadi* వేగము Swiftness. కావేరిదరులు గట్టంగ,వేవేవల్లవుండు దన దుపెట్టికి రామినిం దావానినుదుటి కనుహోం, గా వడిం గరికాలవిభుండు గాలందుడిచెను (కొణిదెనశాసనము) SII VI, 628 (c 1146)

వయ్యేటి. *vayyezi* ఈపదమును వయ్యేటి అని చదివి వయ్యేలుఅని ఇంటి పేరు కలవారని శ్రీప్రభాకర శాస్త్రులవారు చెప్పిరి. ఇది నమంజసము గా నోపదు ఒయ్యు,వయా,వయ్యుకన్నడక్రియలు నిర్వహించు అని యర్థము To cunduct, to carry, to convey ఊరిదనిన ప్రసివరవయ్యేటిమహాన ఖిళ్వయ్యేటి మహాభిళ్వనికొలుచె నెరక పట్టిన ప్రసివయ్యేటి (అహదనకరశాసనము)

వళితము *valitamu* (క వళిత) పరిపాలనావిభాగము A district, a territory (K), An administrative unit (చూడుడు అబాదు- See - ābādu)

వా

వాలి *vāli* అతిశయించి preeminent, exceedingly well

ద్రి। వరగిన మల్లిదేవజనపాలుడు పొత్తపిచోడవంశశే ఖరుం డినవంశకర్తృ యనంగాం గడు వాలి విరోధిరాజనం

హరుణుండు దొంటి శాతలక్రియం దగు పాత్రసి రాజధానిగా ధర సకలంబు నేలె విదితం బగు బాహుపరాక్రమంబునను SII VI, 628 (శ 1146)

వాసనకెక్కు vāsanakekku కీర్తిపహించు Become famous అమరాద్రి భీమేశ్వరావాన మత్రిన ప్రకము శ్రీన ప్తగోదావరంబు, వలయాచలేంద్రంబు వజ్రపు జాకోట గులపర్వతంబులు గోపురములు, దిరుచుట్టు మాలియ యరవింద జాండ్డమమత్యల లోకము నాట్య మంట్టపంబు, పరివార దేవతా భవనంబు లీ చతుర్దశభువనంబులు దారకములు, గనకకుంభతతులు గాంగ దాజారామ మన్నపోంతు వేమనానుజుండ్డు గడున పూర్ణక్రిష్టి గావించి వాసన కెక్కె శ్రీ వేమసితయకుండ్డు SII IV 1380

వి

విజయశాసనము vijayaśāsanamu జయమును సూచించు శాసనము An edict of victory శ్రీమన్మహా రాజాధిరాజ పరమేశ్వర వీరప్రతాప వీరకృష్ణదేవ మహారాయలు చేఇంచిన విజయశాసనము (గయాశాసనము) EI XXXIII, 20 (శ 1444)

విషయమహత్తరులు viṣayamahāttarulu విషయమహత్తరులు మండలాధికారులు District oficers జనాశ్రయ మహారాజః గుద్దావది విషయ్యే విషయ మహాత్తరా నధికారపురుషాంశ్చ ఇమమర్థ మాజ్ఞాపయతి (విష్ణుకుండి మూడవ మాధవవర్మ శాసనము)భారతి ప్రమోదూత భాద్రపదము.

వు

వుంబళిశాసనము vumbaliśāsanamu (క ఉమ్బళిగె) పన్ను యివ్వనక్కఅలేకుండ ననుభవించు గ్రామము లేక భూమి ఉంబళిక, మొఖాసా An enjoyment gift, a rent free grant of a plot of ground or village (k) నీ వుంబళిగాను యిందుకు చెలె చతుశ్శీమ చేను మడిన్ని వుంబళిగానున్ను అను భోగాలున్ను అనుభవించగల వాడవు అని యిచిన వుంబళిశాసనం E.C X Bagepalli, 40 (శ 1539)

వుడాసుపావడం vuḍāsupāvaḍam (క ఉడాన) పట్టువస్త్రము Silk cloth చూడుడు – అడ అందళం- See ada amdalamu)

వుప్పలుఆ vupparlu ఉప్పరులు కందుకూరిలో మ్రావిళ్ళి చెరువుల క్రింద్ద పండించ్చిన వడ్లకు సకలాయం పుట్టి ౧కి కుంచ్చండ్డి లెఖను చెర్వు కుంచాలు కట్టడా చేసి వచ్చిన ధాన్యం వుప్పలకవశాన యిచ్చి NI. Kandukur, 44, (శ 1578)

వె

వెఱికిన: verikina పెఱుకు-పెఱికిన ఊకదీయించిన Uprooted (చూడుడు –'ముక్కుదఱిగినను, See ,–Mukkudariginamu

వే

వేదవృత్తి: vēdavrtti దేవాలయములో వేదపారాయణ కేర్పడిన వృత్తి Grant made for reciting Vedas in the temple (చూడుడు – నంజ See – namja)

వేము: vēmu వేపచెట్టు The margosa tree క్షేత్రసీమానః ఈశాన మున పుట్టయును దీనికి ఈ శానమున వేముతోడి మూండు వంగ్గల చింత మ్రానును EI V, 10 (శ 1024)

వై

వైడూర్యాలు· vaidūryālu పిల్లికన్నతనము, నవరత్నములలో నొకటి Cats-eyes–one of the nine gems శ్రీవీరప్రతాప శ్రీవీరకృష్ణ రాయ మహారాయలు తిరువెంగళనాథ దేవునికి సమర్పించిన నవరత్న ఖచిత మైన కిరీటం ౧కి వైడూర్యాలు ౧౩ TTDES III 32 (శ 1484)

వ్ర

వ్రచ్చు. vraccu చంపు (ఈ క్రియకు కర్మ యేదో తెలియదు To kill దేవస్వంబు లఖ్ఖంబు గొన్నవాన్ను వారణాశి వ్రచ్చిన పాపంబు గొణ్నవాన్ను, SII X 611 (పదవ శతాబ్దము)

శే

శేవకమాన్యం. śēvakamānyam నౌకరీమాన్యము Inam granted for rendering any particular service (చూడుడు – ఖాసా, See ,–Khāsā)

శ్రే

శ్రేయము śrēyamu పుణ్యముకొఱ కిచ్చిన దానము, Gift given for religious merit ఈదేవర ఆయవారు సూర్యచంద్రలు కలిగిన వరకు యీ శ్రేయమును అనుభవించుకొని స్థిరముగ సుఖం ఉన్నవలె యని

వ్రాసి యిచిన శాసనం E C X, Mulbagal, 156 (1497 *A D*)

స

సంబళము *samba'amu* (క సమ్బళ) నెలవారిగా గాని సంవత్సర వారీగా గాని యిచ్చు జీతము *Pay or salary paid monthly or yearly* యిమ్మడి చిక్కరాయ తమ్మగౌనయ్యగారు సంబళముగా స్త్రళం యీనఫజీవారికి మన్నించిన దానపత్రం E C X, Mulbagal, 241 (1451 *A D*)

సత్త *satta* (క సత్తిగి) గొడుగువట్టేవానికి ఇచ్చిన భూమి *Field or land granted to an umbrella bearer* (చూడుడు – 'ఖాసా' *See – Khāsa*)

సమాధి *samādhi* గోరీ *Tomb* రాయదుర్గ సంస్థానపు కల్యాణ దుర్గం మానావతి వేంకటరమణప్ప నాయనివారి సమాధి E C IX, Bangalore, 5 (శ 1781)

సమ్మతు: *sammatu* సముతు రాజ్యపాలనా విభాగము *An administrative division*, (చూడుడు – ఆచ్ఛేదన- *See –ācchēdana*)

సరాభు. *sarābhu* (సర్రాఫ్) సరాబు *Banker, a cash-keeper* —సరాభు పెద్దన్న వేశిన తాంబ్రశాసనము E C, X, Bagepalli, 32 (శ 1690)

సర్కారు *sarkāru* (ప సర్కార్) అధికారము లేక పరిపాలనా విభాగము *Government, a subdivision of a subha* (*Fallon*) అంత్తోజి పంతులు హవాలదారుగారు పరగణా కందుకూరు సర్కారు హాయిదరాబారు హాజిర్యతు సుల్తాన్ అబ్దుల్లా పాదుషాహింగారు మొక ర్రరు చేసి మాకు పరుమానా దయచేయించి వున్న కంద్దుకూరు గ్రామాదుల చెర్వుక్రింద NI Kandukur, 48 (శ 1573)

సా

సామలు *sāmalu* స్వాములు అధికారులు *Master* బండితిప్ప నాయని కుమారలు మదురయ కొత్తె చిన్నయ తిమ్మయగారు వారి సాములు వారసింహనాయని నరసప్పనాయనిగారికి E C X, Sidlaghatta taluk, 104 (శ 1454)

సామశాఖ: *sāmaśākha* సామవేదశాఖ (చూడుడు – జైమినీసూత్రము *See – Jaimini sūtramu*)

సి

సిద్ధము *siddhamu* వాస్తవములు *Actuals* (చూడుడు సాధ్యము (*See - sādhyamu*)

సిల్లరసుంకము *sillarasumkamu* అల్ప వివిధ సంభారములపై విధింప బడుసుంకము *Dues or fees levied on miscellaneous ordinary articles* వంగ్గము సిల్లర సుంక్కము లేకుండగా నిస్తిము NI Ongole, 58 (1810 *A D*)

సు

సుస్తి. *susti* ఆలస్యము విలంబనము *Delay* ఈ ధర్మం నడిపించక సుస్తిచేశినాను కాశిలోను గోబ్రాహ్మణ వధ చేశిన పాపాన పోవువారు (పూ. శా అం సర్వ పు 140)

సొ

సొన్నటంకాలు. *sonnatamkālu* బంగారుటంకములు శ్రీ భండారం మందు పద్మనిధిగాను అయిదుకుంచాలు బియ్యానా సొన్నటంకాలు అయిదు లెఖను x SII, VI, 806 (శ 1818)

స్త్రీ. *stri* (సం స్త్రీ) ఆడుది భార్య *Woman, wife* ఎఱపోతసెట్టి కొడుకు ప్రోలిసెట్టియు ఇతని స్త్రీప్రోలమయుం శెట్టిన అఖండవత్తి దీపము SII, X, 677 (శ 1058)

స్వ

స్వర్ణగిరిగోత్రము: *svarnagirigōtramu* ఇది పద్మనాయక (వెలమ) కులగోత్రము *The lineage of the Padmanayaka-Velama family* శ్రీలక్ష్మీనృసింహస్వామివారి ఖాయమానకటాక్ష ప్రేరనవల్ల స్వర్ణగిరి గోత్రులున్ను అయిన్న రాజా కల్వకోలను వెంకటనృసింహ రాయ పద్మనాయకశిఖామణి (పూ శా ఆ సర్వ పు 211)

స్వస్త్య: *svastya*, (సం స్వాస్త్య) స్వాస్త్యము *Land either liable to a trifling quitrent or altogether exempt from tax* కోవిల పడిధరస్వాస్త్యాలు । వ్యాశేటందులకు ఖాటూరి అవరసుగారికి కరణీకం మును ధారబోశి దేవుని కోవిలకు స్వస్త్యులు సమర్పించిన వివరం SII VII, 569 (శ 1502)

స్వస్త్యైనబ్రాహ్మలు: *svastyainabrāhmalu* స్వస్తివాచకము చెప్పు

బ్రాహ్మణులు *Brahmins who recite the mantras for performance of propitiatory rites* ఈ సాహసమల్లుండు తనసేసిన ఈధర్మ్మక వులు నిమ్మార్ణత్యయ్యర్ణమునం శెల్లునట్టుగా ఈతిరుపతి శ్రీవైష్ణవుల అనభవించ్చి వారికి కట్టంబెట్టి ఈ ఆరగించిన ప్రసాదతల్యలు పదింట్లో ఈ శ్రీవైష్ణవశాశనికులకు పనుతల్యలున్ను స్వస్తైన బ్రాహ్మలకు పనుత ల్యలును SII VI, 1188 (శ. 1172)

హా

హారిపుణ్యతిథి *haripunyatithi* రథసప్తమి (హారి=సూర్యుడు శాసనము మాఘ శుద్ధ సప్తమినా డొసగబడినది) దానయోగ్యకాలము) *Ratha-saptami-very auspicious for gifts* శ్రీ రంగరాయలవారి పుణ్యంగాను హారిపుణ్యతిథినాడు పెనుగొండ తిరుమల తాతాచాయ్యర్ణల అయ్యవారికి మారగాని కుణ్ట అనే యీగ్రామం సర్వమాన్య అగ్రహారంగాను ధారపోసి యిచ్చివేయించిన శిలాశాసనం E C X, Bagepalli, 38 (శ 1514)

హరిహరాదులు. *hariharādulu* విష్ణువు, శివుడు, మొదలైన దేవతలు *The Gods Vishnu, Siva, etc.* శాసనగ్రస్తంగగా యిచ్చినారు మీ పుత్రపౌత్ర పారంపర్య అనుభవించేది యిందుకు సాక్షులు హరిహరాదులు E C X, Mulbagal, 241 (1461 *A D*)

అనుబంధము – 4

అర్థనిర్ణయము చేయవలసిన పదముల పట్టిక

అ

అంగాయివారిక *amgāyi-vārika* గంగకోగావ మగఇవారిక ముస్తాళన జీతాము అంగాఇవారు సోమరెడ్డి ఎఱునహాసుమలువికి, తద్రం కి పొలములు కుటు వెటిన ప్రిత్తి ఎఱరాణి మలయ్య విడిపించికొని పుత్ర త్రైమై ఈటంకాలు పెటినాండు కాన ఇ అంగాయివారిక ముస్తాళము ప్రిత్తిమలయ్య అప్పరుం గొల్లిళి బ్రదుకువాండు SII VI, 744 (శ 1375)

అధుమితిరువము: *adhumi tiruvamu* శ్రీ భీమేశ్వర మహాదేవ రకు వెలివడ వృత్తి నచనంభల్లి వృత్తియు నైన తనవృత్తి శ్రీ పరాంతక అనలరాయరు కు నిచ్చిన దశారు దేవర గ్రామమునకు తిరువెంటనాణ్టి దేవ రు విజయంసేసివ యధుమి తిరువమువకు వడ్లక SII IV, 1385

అనుపములు *anupamulu* ప్రతాపాజుఁనదేవరాజులు తమకు అభీష్టత్ఠఁ సిద్ధిగాను శ్రీనరసింహ్యానాథునికి నిత్యమున్ను పజా అవసరమందు అర సోళను త్రిగుణి అనువము అటికలు ౨ కై రెండు కుంచలు వీరు ఇ అనుప ములు రెండు కుంచలు న్ను నలుపమున నిత్యమును పెరుమళకు తెచ్చి పెట్టువాండు SII VI,829 (శ 1334)

అనుమరేగలు: *anumarēgalu* (ఈపదము కారెంపూడి శాసనములో నున్నది (చూడుడు ఉప్పరపు గొడుగులు *See upparapu godugulu*)

అయ్నవణ్డినవేల: *aynavandinanēla* ఇతి కరనిశ్చయ మకరో దా చంద్రార్కర్ఁం వరాంతకో నృపతిః। అయ్నవణ్డివనేలకు పుట్టి ౧ కి చి ౫ SII IV, 1384

అమ్మఁపూణ్ణమ (అర్మపూర్ణిమ) *armmapūnnama* తూర్పు చాళుక్య జయసింహ వల్లభరాజు శాసనము-స్వస్తి శ్రీమత్ పకలలోకాశ్రయ జయ సింఘ వల్లభ మహారాజులాకున్ ప్రవర్ధఁమాన విజయరాజ్య సంవత్స రంబుళ్ ఎణుంబోది అన్నెణ్టి అమ్మఁపూణ్ణమ వాణ్డుం SII IV, 584

అఱకట్టు *arakattu* ఈ గ్రామమందు విఱశ్రెగ్గతంగారి ప్రిత్తి వెలి వొలము ఇరువుట్టి ఖ ౨ నీరునేల అఱకట్టను మఱుతు ఒకటి ౧ SII X, 73 (శ 1037)

ఆ

ఆతుపాసి: *ātupāsi* [దీనికి అర్థము పచ్చని (తులసి మొదలైన) ఆకులతో కట్టబడిన మాల అయి యుండవచ్చును *This may mean a garland made of green leaves, such as tulasi etc*] శ్రీ నరసింహనాథునికి నిత్యమున్ను ఒక తిరుమాల ఆతుపాసి వాలు మూళు ౪ చాతింపను 'ప్రతి దిన మమలాంమాలికాం SII VI, 746 (శ 1289) శ్రీ నరసింహనథునికి నిత్యమున్ను ఒక తిరుమాల చాతను ఐదుమాడలకు కుంచ ప్రసాదము టూవుపటి కోమటిచింగు కొడుకులకు మనకుం శెట్టెను ఇతర ప్రసాదము టించి నిత్యమున్ను అతుపాశి నాలుమూళ్ల తిరుమాల తెచ్చిపెట్టంగలాండు SII VI, 780 (శ 1289)

ఈ

ఈంప్ప: *Imppa* ఈ దీపమునకు అండమురు మొన తూర్పుఁన పెద్ద చెఱువు క్రింద్ద ఆ యూరి ఈంప్పగాను పెట్టి మాడలువెట్టి విల్చికొన్న SII V, 1047

ఉ

ఉత్యునేల *utyunēla* శ్రీ భీమేస్వర మహాదేవరకు పిట్టమ కొడ్కు మడపలి నూంకాండి యైయిన మగధరాయ జేప్రోలునాణ్డు దమ రట్టడికమున కవడ్డ రట్టడికమున అలమునకు ఉత్యునేల SII IV, 1250 (శ 1044)

ఉన్ఱి: *unṟi* శ్రీ వెళకూరు రట్టగొడ్డు మయిన్దఅగ రాముణ్డులుగను కణంబున వారు (అచ్చ) మఱుతువేఱ ఉన్ఱి ఇచ్చిరి SII X, 217

ఉల్పరికొట్టరబన్ధము. *ulparikoṭṭarabandhamu* కులోత్తుంగ్గచోడ మణ్డలమున ఎన్దెపిబల్లెఱనడ్మ సంవత్స ౪౭ గు శ్రాహి ఎదురేణ్డు మోద లుగా శాసనము పెట్టిన పడి ఉల్పరి కొట్టరబన్ధమైన వడ్ల పుట్టి ౧ ణ్టికి ముమ్మడి భీమతూమున ఖ ౧ SII IV, 1384

ఉవ్వికె: *uvvike* [దీనికి అర్థము "మిగిలిన" అయి యుండవచ్చును This may mean "the remaining"] విశ్వేశ్వర సముద్రమూను వెలిపొలమూను మూండుపాళ్లు సేసి అందులోను ఒక పాలు గలంత మల్లయకు ఉవ్వికె రెండు పాళ్ళు ఎలుకుర్కి ప్రసన్న విశ్వేశ్వరదేవరకు సమర్పించినందుల వినియోగము భోగమువారు పదునెనిమంద్రకు ఎనిమిది మఱుతురూను అడ్డగాడికిన్ని చలివందిరికిని అడ్డ H A S 13–1

ఎ

ఎన్దెపిబలెఱనడ్మసంవత్సరము *endepiballeṟanadmusamvatsaramu* వేంగ్గనాంన్దైన కులోత్తుంగచోడమణ్డలమున ఎన్దెపిబల్లెఱనడ్మ సంవత్స ౪౭ గు శ్రాహి ఎదురేణ్డు మొదలుగా SII IV, 1384

ఎరకత్తి. *erakatti* ఇతి కరనిశ్చయ మకరో దాచంద్రాక్కాం పరాంత కో నృపతిః ఎరకత్తి ౧ ణ్టికి పడి చి ౪ SII. IV, 1384

ఎలిగావసము: *eligāvasamu* ప్రొతెనాంట్టిలోపలి కొమ్మర పొంగు పూండ్డి యొలము ఎలిగావసము చుట్టును సర్వ్వకరపరిహారముగా ధారా పూర్వ్వకము సేసి యిచ్చితిమి SII V, 90. (శ 1099).

ఏ

ఏతరత్తి: *ētaratti* ఇతి కరనిశ్చయ మకరో దాచంద్రాక్కాం పరాం తకో నృపతిః యేతరత్తి ౧ ణ్టికి చి ౮ SII IV, 1384

క

కంచము *kamcamu* మహాదేవి చెఱ్ఱ శ్రీ చెన్నకేశవదేవర నగరి ముఖమండపము మధ్య చవుకమందుల పడుమటి దూలమున వాయవ్య భాగమంద్దుల కంచ్చం మీంది పలకాను విఱిగుండ్డంగాను క్రొత్త పెట్టించ్చిన దూలమున్ను పలకాను తమ తండ్రి జన్యావుల శింగమనాఇనింగారికిన్ని తమ తల్లి దేవసానికిన్ని పుణ్యముగాను జన్యావుల కసవానాఇనింగారు చేయించ్చిన వరువుంబని SII X, 580 (శ 1886)

కత్తణాలు: *kattanālu* కత్తణాలు ఇద్దఱకున్ను రెండు అడ్డలుం రెండు పందుములుంను (తె శా కా శ 42)

కనగడంవత్తిదీపము *kanagadamvattidīpamu* అనంతీశ్వర మహా దేవరకు నిందలి సాని కొడుక బుమ్మన తమ తండ్రి మావిసెట్టికి, తల్లి కోనసానికి ధర్మ్మవు కనగడంవత్తి దీపము SII X, 5. (1165 A D)

కన్యకలశి. *kanyakalaśi* బోడంపలె స్తళంలో పెదచరువు కన్యకలశి వుణ్డగా యీ దినం మున్దరి మేలారం పని చేయించువని మీ వశాన యిచ్చిన నిర్నయం E C X, Chintamani, 14 (శ 1668)

కప్పడము. *kappadamu* స్వస్తి శ్రీ మయంకదళ భటరలు నంగ లూ పొలంబున వానపాతుల ముచ్చియకు కప్పడంబు గట్టిన నిచ్చిరి పట్టెణ్డు మఱ్తులు నేల ఇన్దుల తపసులకు (బని) సేసి మనువణ్డు SII X, 599 (600 700 A D)

కరాకాలితిరుఫమంటపము. *karākālitiruphamamṭapamu* శ్రీ విశ్వనాథ భోగాన ప్రసాద మన్ననలు కరాకాలితిరుఫమండపము గాయ్యం ౧ SII V, 1214. (శ 1281)

కరిమాణిక్కఱువారు: *karimāṇikkaṟuvāru* సంవత్సరంబులు 80 యగు శ్రాహి మొదలుగా నిబన్ద సేసిన పడి కరిమాణిక్కఱువారికి తేపటి సంధ్యకుం చేఱ ప్రాల కుంచ్చులు ౪ SII V, 66.

కర్మూర్చనయాయవారు. *karmūrcanayāyavāru* కర్మూర్చన యాయవారికి జేవటి అముదువకుం గ్రాలకుంచ్చలు ౪ SII V, 66

కా

కాపుసంధి. *kāpusamdhi* ఆచంద్రార్కముగా నఖణ్డవర్తి దివియకుం బెట్టిన గన్ధహస్తిమాడ ౬ వీనింతేకొని గ్రేంపల్లి కాపు సంధి ఎఱియమ విత్య౦డు। SII VI, 197

కామశిగుళ్ళు: *kāmaśigullu* (చూ ఉప్పరపు గొడుగులు-కారెంపూడి శాసనము - See *Upparapu godugulu*)

కృ

కృచ్ఛ్నము *krcnamu* [అంతయు అని అర్థము అయి యుండవచ్చును *This may mean "entire"*] భీమవరపు భీమేశ్వర లింగానకు మాదిరాజుంగారి కొడుకు వీరనంగారు లిక్కవొలి స్థలంలోని అగ్రహారం పినవేంద్రలోను తమకుం గ్రయలబ్ధమైన చతుర్థాంశము గృహారామ సస్యక్షేత్రాలు కృచ్ఛ్నమున్ను నిత్యనైవేద్యానకు ఆచంద్రార్కస్థాయిగాను ధారవోశి సమర్పించెను SII V, 49 (శ 1880)

కొ

కొడ్లువీసాము. *kodluvīsāmu* శ్రీమన్మహామండలేశ్వర మన్మ మండయ నాదిండ్ల మూలస్థాన మహాదేవరకు వొంచినపాటి పెరుసుంకముం గోటివీసామునుం గొడ్లువీసామునుం గొమరవీసామును బీరనము పాదమును రెండుదీపములకు నాచంద్ర కర్కముగా నిచ్చితి SII IV, 665 (శ 1060)

కొమరవీసాము *komaravīsāmu* శ్రీ మన్మహామండలేశ్వర మన్మ మండయ నాదిండ్ల శ్రీ మూలస్థాన మహాదేవరకు నొంచినిపాటి పెరుసుంకముం గోటివీసామునుం గొడ్లువీసామునుం గొమరవీసామును బీరనము పాదమును రెండు దీపములకు నాచంద్రార్కముగా నిచ్చితి। SII IV, 665 (శ 1060)

కొమారునిగృద్ధవరారువు *komārunigrddhavaṭhāruvu* కొమరగిరిపురవు శృంగారరాయనికి ముక్కంటిరాజుంగారు కాటమరెడ్డి వేమారెడ్డిగారి దేవులై తమ తోడంబుట్టువైన కొమారుని గృద్ధవరారువు మంల్లపానంమంగారికిని తమ తండ్రికిన్ని బోరాజుంగారికిని సుగృతముగాను నగరికిం గాలోచిత మూల్యం సమర్పించి SII V, 103 (శ 1880)

కొర్చ్ఛశిల: *korcchaśila* అథ గ్రామసీమా। గ్రామ వాయవ్యే శాన్యకోణాగ్ర కొర్చ్ఛశిలా అతః ప్రతీచ్యాం నూఱు శిలా EI V, 14 (శ 1191)

కోలంతి(కోలది): *kolamti* యీపుణ్యాలకు యవండు ఆసించి కీడాడిన కూడుకి పియ్యి తిన్నవాండె గాడిదెశిన్నం చీంకినవాండేయీ కోలంతి గొని పింగు గుడిచినవాండే। NI Udayagiri, 47

కోల్వపోదు: *kolvapōdu* ఎంగ్రాన్తివేల నిశ్చలభక్తితో దీప మాచంద్రతారార్కమై వెలుంగ్గ నెత్తించ్చెం బరమేశు నిందుశేఖరుం డమరేశ్వర దేవర కోల్వపోదు ధూపకాలము ప్రతిత్రి తోడ నివేద్యమినని SII VI, 224 (శ 1080)

గ

గరకలికోలుపు: *garakalikolupu* వీరనరసింహ్యదేవరాజుల తల్లి అమజియ్యతారాదేవి శ్రీ నరసింహనథునికి నిత్యమును అరగింపను ఒక భోగము సమర్పణచేసెను పండాది జీతలు ఇనాపకుల మండపము గరకళి కోలుపు SII VI, 1007 (శ 1811) పూఉల మండపము గరకళికోలుపు SII VI, 1008 (శ 1811) పుఉల మండప ౨ గరకళికోలుపులు ౨ SII VI, 1009 (శ 1811)

గరకళి: *garakali* ఇబోగానను దివ్యపటన దుగ్గమరాణి కొడ్కు గంగాధర జియ్యనకును ముమ్మడివారును నఉకపాలము పుటండు ౧ మోటుంబొలాము పుటండు ౧ నంబ్యకుకు జీత్తము చినలు ౫ గరకళికి జీతంము మాడ ౧ SII VI, 729

గు

గుండకుడ్క: *gum akudka* [దీని అర్థము 'తిరుచూర్ణమును నిలువ చేయుటకు ఉపయోగించెడు కుడుక'' అయి యుండవచ్చును *This may mean "a small receptacle to store the tiruchurna"*] శ్రీ నరహరి తీర్థ శ్రీపాదాలు శ్రీ కుమ్మనథుని నగరియందు శ్రీరామనాథునికి సీతాపరమేశ్వరిన్ని శ్రీలక్ష్మణదేవరన్ను ప్రతిష్టించ్చి కంచు తల్య ౧ కోర ౧ గుండకుడ్క ౧ చిప్పలు ౩ ధుపదీపపత్రలు ౨ ఈ ఘంట ౧ అంట్టన్య ౧ గా ఉరువులు ౧౦ SII V, 1172 (శ 1215)

గుహిబారకి. *guhibāraki* శ్రీ కూమ్మనాథుని సన్నిధిని। అఖండ దీపస్త ప్రతిమనుపెట్టి ఈకులుదావదీక్షై మోపెన పట్టినారు గుహిబారకి వనమున నెయి నడపను మాని ప్రదీపస్య ఘృతానయనకర్మణి। గవాం పంరశతజే చైవ నియుక్తో గుహిబారకి॥. SII V, 1227 (శ 1288)

గ్రా

గ్రాడగువాడు· *grāḍaguvāḍu* శ్రీ గోపినాథదేవర రంగభోగాల వారి జీతరావులు గ్రాడగువానికి న ౫ SII X, 422 (శ 1191)

గ్రానడ్లు *grānaḍlu* శ్రీ పురుషోత్తమమువ వీరచోడ విన్నకరాడ్యారికి శ్రీ వీరపెమ్మాడిదేవర మహాదేవి అడ్డారు చెంబియం గ్రానడ్లు పెట్టిన అఖణ్డవర్తిదివియ SII V, 16

చ

చక్రచ్చాయ. *carkaccāya* ఆ తమ్ముండు మంచిరాచుంగారు శ్రీ పర్వతలింగాలం దెప్పించి మాండుకేశ్వర లింగో(లూ)ర చక్రచ్చాయను రావినూంత్ల పర్వత మల్లినాథలింగమని ప్రతిష్ఠసేసె NI Ongole, 78 (శ 1275)

చఱంగుడ్మ· *caṟamgudmu* నైవేద్య మారగించు చెఱంగుడ్మ పలములు ౬ చఱంగుడ్మ పలములు ౫ SII V, 1214 (శ 1281)

చా

చావాటుశాసనం *cāvāṭuśāsanam* చూడు నెత్తురు విద్ధ (*See nethuruviddha*) గుమ్మినాయని నరసింహనాయనివారి వసంతనాయని గారు గనకం వెంకటపకు వ్రాయించి యిచ్చిన చావాటుశాసనం మీ తండ్రి చిన్నన తుమ్మలవారి కార్యంలో మృతమాయె గనుక యిచ్చినాము గనుక మీ పుత్రపౌత్రపారంపర్యంతము అనుభవించుకొని మా తప్పక కొలువుకొలుచుకొని సుఖాన వుండేది EC X, Bagepalli, 50 (శ 1689)–See also Bagepalli, 25, 53, 54 etc

చీ

చీటు. *cīṭu* చూడుడు- సుంఖనిహిత కట్నము *See sumkhanihita-kaṭnamu*

చో

చోనాంపడ్లిపళ. *cōnāmpaḍlipaḷa* ప్రదత్తవా న్నేత్రమయం వితానం శ్రీ కూమ్మనాథాయ చ ప్రోలుభూపః। చోనాంపడ్లి పళ ౧ SII V, 1216

జ

జరఝంపా: *jarajhampā* కళింగదండపాటు శెహర శ్రీ భావసాహవ మల్లుండు తనకు అభిష్టార్థ సిద్ధిగాను శ్రీనరసింహ్యనాథునికి నిత్యముమ్ము తిరుమజ్జాను అవసరమందును సాతను తాత్కాలిక పుష్పరొండావన మాల జరఝంపా సహితముగాను ఒకటి ౧ సమర్పించెను SII. VI. 1085 (శ 1260)

జయిరాలు *jayirālu* కందూరి నల్లభీమదేవ చోడమహారాజుల పట్టము ధెన్నమహాదేవులు తుమేంటి శ్రీరామేశ్వరదేవరకు జయిరాలకు నిత్యతుమెడిలెక సంవత్సరాదిం ఖ ౧౮ అఖండదీపనకు నిత్య మనదు నూన్య లెక్కను H A S 19–27

జే

జేటి: *jēṭi* కలిదిమ్మరాజు విడ్చిన స్థితి డాగునుండుగడు జేటియు పెట్టియుం గొవకుణ్డ నయియక్కో దీని నైప్పి చేసిన వాణ్డు పఞ్చమహాపాతకం చేసిన వాణ్డు SII V, 58

డ

డంభాళికవోలి. *ḍambhāḷikavōli* భావనారాయణదేవర స్థానదలు నక్షత్ర ఆదిత్య చపుణ్డమయ్యం మూవరు బ్రాహ్మణ నక్కెఆచంద్రార్కతారంబరం నడుమ వంత్రాగి కొట్టి గన్ధవారణ మాడలు ౧౬ జ్జిలోం పరివివారు సేకొన్న మాడలు పను డంభాళిక వోలి పెట్టంగలవారు SII V, 196

త

తరుజావు· *tarujāvu* స్వస్తి శ్రీ మన్మహామండలేశ్వర ప్రతాపరుద్రదేవ మహారాజులవారు యిచ్చిన ప్రవిత్తి హోవిబలిమునవు వేకంబ నిత్యముగాను పుట్టి ఆ ట్టి కూడు తరుజావిచ్చెను.

తా

తాంబ్రకాంపు· *tāmbrakāmpu* శ్రీకూమ్మ శ్రీకూమ్మనాథుని తాంబ్రకాంపు ఎనమదలాన్తి కోమటి మాకుసేనావతి శ్రీకూమ్మనాథుని సన్నిధి అఖండదీపమునకు పెట్టినమోదాలు ౨౦ SII V 1160 (శ. 1814)

తి

తిరుగారాకార్చిసేయుబ్రాహ్మడు: *tirugārākārcisēyubrāhmaḍu* తిరుగారాకార్చిసేయు బ్రాహ్మనికి మాడ ౧ దిన ౧ ప్రాల కుంచ్చలు ౩ SII V, 66

తిరుమంజనవెలి *tirumamjanavelli* (దీనిఅర్థము 'దేవునివిగ్రహమునకు స్నానము నిమిత్తము నీటని తెచ్చుఉద్యోగి లేక పూజారి' అయియుండ వచ్చును *This may mean the priest who has to fetch water for bathing the deity*) [చేంవల్లి శ్రీభావదేవరగుడి స్థానాపతి విష్ణువర్ధన పండితులు దేవకర్మి భావనారాయెణ భణ్డారి మదుసూదనమణ్ణను తిరుమంజనవెల్లి మూర్తిభట్టును SII VI, 200

తిరుశ్రావున *tiruśrāvuna* వీరచోడ చైత్రావన శ్రీష్టిసంవత్సర తిరుశ్రావున శ్రీరామస్వామి చెఱ్ఱుకిక విజయంచేసిన SII V, 65

తిస్ఫా. *tisphā* అలవు (వ) కు ౧౦౦౮ (ఇహారి) అఃపుచండ్డు పపరు ననతిస్ఫాఅలవు SII X, 753 (శ 1522)

తె

తెరిడిగడి *teridigadi* ఇటువంటి యెకలాసఖానునింగారు అర్దంకిసీమలో ధర్మవరమునందు తనపేర యెకలాసఖానపురమని పేట గట్టించి యీ పేటకు కౌంలు ఇచ్చినవివరం। వరవిలాతులనుండి పేటకు తెచ్చే యందుకున్ను పేటనుండి కొనుక్కొనిపోయీ యందుకున్ను సుంకము। పేటకువచ్చేవారికి పోయీవారికి యిక్కడిసుంకం తెరిడిగడిలేదు SII X, 753 (శ 1522)

తెలుకట్టు. *telukattu* శ్రీనరసింహ్యనాథునికి నిత్యమున్ను అఖండదీపం వెలుంగను బండారాన మోదాలు ౩౦ ఈపసులను కాచి వానికి క్షేత్రం పుట్యండుకై బండారాన తెలుకట వెండ్లుటంకలు ౨౦। SII VI, 1024 (శ 1285) శ్రీనరసింహనాథుని భండారమందు తెలికట్టు వంద్రెండు గండమాడలు ౧౨ పెట్టి నిత్యమున్ను రెండుకుంచ్చాలు పెట్టెటి పెరువు వ SII VI, 1025 (శ 1295)

తొ

తొరజువారు *torajuvāru* తొరజువా రిద్దఱకున్ను ముయ్యేదుము ముప్పాదుము తె శా శా శా 2

ద

దెలూపనములు *delūpanamulu* మంగళకేశమినాయుండూను గండావరము పొలిమేర చెన్ని నివేద్యమునకు ... ఇచ్చిన వరిచేనుగుంటలు ౧౦౦ ధూపాద్యాదీపావకు కాను మ౧ పకదశి దెలూపనముల శిరసురూకాను ఉత్తర శాసన్యాము గోవూను NI Kavali, 51. (శ 1120)

దే

దేవిలి: *devili* ఇతి కరవిక్ర్యయ మకరో దాచంద్రాకర్కం వరాంతకో నృపతిః। దేవిలి ౧ ట్టికి చి x SII IV, 1384

దో

దోలకము *dōlakamu* సోమరాజువల్లి పొలాన పండిన నానాధాన్యం దోలకం ఖ౧కి ఆరుమానికల లెఖను యీసూర్యగ్రహణపుణ్యకాలమందు యేర్పాటు చేస్సి ఖరారు NI Kandukur, 80 (శ 1564)

ద్వా

ద్వాత్రింశన్మహాపురుషలక్షణ *dvātrimśanmahāpurusalaksana* ముప్పదిరెండు మహాపురుష లక్షణములుగల *Having the thirty two auspicious marks upon the body as in the case of a Mahāpurusa* భగవతో దశబలినః చతుర్వైశారద్య విశారద స్యాష్టాదశవేణిః బుద్ధధర్మాః సమలంకృతమూర్తే ద్వాత్రింశన్మహాపురుషలక్షణ వరోపలక్షితస్య (విష్ణుకుండిన గోవిందవర్మ ఇంద్రపాలనగర శాసనము) భారతి జూన్ 1965 (శ 489)

న

నాంటగి *nāmtagi*

ఉ। శ్రీవిలసద్విలాసజితవిష్ణునిచే నహసీమ క్రిష్ణుచే
దేవసమానుచేత నరదేవశిఖామణిచేత ధాన్యవా
టీవరవ్రిత్తి శాసనవటీయశి నాంటగి మేలు నాయక
శ్రీవిభుం డొప్పెం బోతయ వశీక్రిత సజ్జనలోకుం డై భువిని

కా వ మం 46 (శ 1088)

నూ

నూకనాయకులు *nūkanāyakulu* స్వస్తి శ్రీ శ్రీమన్మహామణ్డలేశ్వర త్రిభువనమల్లదేవ పాత్తవిచోడమహారాజుల యేలెడిభూమి యైన కమ్మనాణ్టి రాచకొడ్కులు మందడ్లు నూకనాయకులు మొట్టవాడ గుణ్డక త్రి రాచకొడ్కులు దేసట్లు నూకనాయకులుసై కూడి కొట్యదొన శ్రీకేశవదేవరకు నిచ్చిన కాన్కి యూరదూకయు నువ్వరి పాదికయు నిచ్చిరి SII VI, 639. (శ 1069)

ప

పందివుత్సవము• *pamdivutsavamu* (ఇది కిరాతార్జునీయ గాథను సూచించు ఉత్సవము అయి యుండవచ్చును *This may mean the 'festival depicting the story of kirātārjunīyam held in the temple af Bhīmēśwara* శ్రీభీమేశ్వరమహాదేవరకు పందివుత్సవమున వెలంగ్గకు పరియట సీరలకు అగడ్డులోవు కానిచ్చితిమి SII IV, 250

పడయము. *padayamu* పడయమున పేరియకు చెలుకభూమి ఖ ౫ గురువుభూమి ఖ ౪ SII V, 80

పడుమహస్తనిరూపితము *padumahastanirūpitamu* శ్రీమనుమహా మణ్డళేశ్వరం జంన్నిగ దేవమహారాజులు పానుగల్లాదిగా త్రైవారము కోట దాంకా ననేకదేశంబు లేలుచు ప్రిథ్వీరాజ్యం సెయ్యం దన పడుమ హస్త నిరూపితంబున శ్రీమతు సర్వాధికారి యైన గండపెండారు మెఱ దేవరాజులు SII X, 422 (శ 1186)

పడ్లె *padle* అఖణ్డదీపమునకుం బెట్టిన గొఱియలు ౫౫ వీనిం జేకొని కేతియబోయిని పడ్లె దనపుత్రానుపౌత్రికము నిత్యమానెండు నెయి వో యంగలవాడు SII X, 98

పతినచీరలు *patinacīralu* శ్రీభీమేశ్వర మహాదేవరకు వాల్లెంక్క పోతానేనింగారు సమర్పించిన వివరము పహిండిపిన్నండున్ను పట్టుగొడుగులున్ను SII IV, 1344 (శ 1892)

పరియటసీరలు *pariyaṭasīralu*, (దీని అర్థము 'వేటకు వెడలునప్పుడు రాజులు ధరించెడి తెల్లని దుస్తులు' అయియుండవచ్చును *This may mean 'the pure white robes worn by kings while going out for hunting*) శ్రీభీమేశ్వరమహాదేవరకు పందివుత్సవమున వెలంగ్గకు పరియట సీరలకు అగడ్డులోవు నిచ్చితిమి . SII IV, 250

పరీక్షబసానము: *parīksabasānamu* శ్రీ ప్రతాపరుద్రదేవు గణపతి మహారాజులుంగారు అమృతవర్లకు జెల్లివచ్చి యీవాలుగు గ్రామాల లోను దుగ్గాప్రసాద కొండ్లవీటి దండపాట పరీక్షబసానం యంతవట్టు అంతవట్టును శ్రీ మల్లికార్జునదేవరకు అమృతవర్లకు సమర్పణసేస్తిమి SII X, 738.

పా

పామకులు: *pāmakulu* దేశాహి స్త్రలకరణాలు కముశాకాంపులు కరణాలు మండలికాంపులు దేశస్తులు వాయకులు పామకులు చాలుమూల సమయ సమస్తసెక్కండ్రులున్ను NI. Kandukur, 41 (శ. 1606)

పి

పిచ్చకవ్వ *piccakavva* దేవభోగమునకు పాతిమోకరి ఆండువారు ౫ మద్దలిండు ౧ లావదొండు ౧ పాత్ర ౧ సంకువాండు ౧ కోంటవాండు ౧ పిచ్చకవ్వ ౧ NI Rapur, 47 (శ 1188)

పిఠాభోగము *piṭhābhōgamu* శ్రీ సాళ్వదా జేహరా మహాపాత్రులుంగారు వైభోగరాయలకు సన్నిధి పిఠాభోగము చాయనవు ధరించిన ధర్మశాసనము పూ శా అం. సర్వ పు 289.

పిసాణం *pisānam* గౌడకపిళేశ్వర మహారాయల రాజ్యాన పాత్ర శెహరాలకు సుకృతంగాను మానికలు బియ్యం ప్రసాదమున్ను దమపిసాణం కొలుచు వీఱకళ్లాన తూర్ధశేహారి కొలుచున్ను అష్టలోకపాలంగ సాక్షిగాను ఇస్తిమి SII V, 101

పో

పోయాళు *pōyāllu* శ్రీమల్లేశ్వరదేవరకుంను స్వస్తి శ్రీభవరోగవయితకోప్పెస్వరదేవర అర్చకులపోయా ళ్లసుభవించేది SII V, 114 (శ 1845).

బ

బద్దుఖండ. *baddukhamda* శ్రీ నరహరి తీర్థపాదులు పట్టుత్రడు ౧ బద్దుఖండ ౧ తరవరలు ౨౦ గాఈంతవట్టు శ్రీరామనాథునికి పెట్టిరి SII. V, 1172 (శ 1215)

బి

బిక్కాదమ్మము *bikkādammamu* పెరను దుగ్గాణి వోఇ నిమూణ్య బిక్కాదమ్మము లెఖ్కను అప్పరు భండారానకు ఆయం చేసుకొని SII. VI 699 (శ 1457)

బే

బేడిసానులు *bēdisānulu* చోడగంగదేవర హవిబలి అర్చనలకు నిగుడింగోలి బేడిసానులకు వాద్యకాలకు పూజారి వడువులు శెరనిన ప్రకృతి జీతబుత్యులకు ... ధారపూర్వకము సేసి ఇచ్చితిమి. SII X, 707. (శ 1075).

ము

ముక్కొడు *mukkodu* శ్రీత్రిపురాంతకము స్థానాధిపతి యైన వ్యాస రాసి పండితులు త్రిపురాంతకము మ్రోలి మిరియమువల్లి పొలము ఆచంద్రార్కస్థాయిగా ముక్కొడుక్కు కోరికి నిచ్చె SII. X, 196 (శ. 1099)

ముస్తాళము *mustālamu* గంగభోగాన మగఇవారిక ముస్తాళన జీతాము అంగాఇవారు సోమరెడ్డి ఎలుసాహసమలునికి తద్రంకి పొలములుకూటు వెటినవ్రిత్తి ఎలరాణిమల్లయ్య విడిపించికొని పుత్రత్త్ర మైఈటంకాలు పెటినాండుగాన ఇ అంగాయివారిక ముస్తాళము వ్రిత్తి మలయ్య అవ్వరుం గొల్లిళి బ్రుదుకువాండు SII VI, 744 (శ 1875)

వ

వరియారము *variyāramu* మాణిని చేసిన దొనంబునకు జీవితంబ దణ్డువు వరియారంబు పదువరంబు వెల్లారబంబు ఎరగద్యాణంబు పేరామణి వున్నమవాణ్డు ఏమాఋంద్రమ్మ లరివెట్టి సుఖంబు మనము A P G A S 9–2.

వసదియబీడు: *vasadīyabīdu* [దీని అర్థము "అంతవరకు సాగుకాని నేల' అయియుండవచ్చును *This may mean "a virgin soil or so far uncultivated land"*] వెంగివాంట్టిలోపల చాలుక్య భీమాపురమున మణ్డయగుడి శ్రీ కేశవదేవరకు హవిర్బలి యచ్చనలకు దొమ్మరభుమి లోపల వసదియబీడు పదుమటి నాల్గు వుట్లు భుమి ధారాపూర్వకము సేసి యిచ్చిన సాసనము SI1 V, 68

వి

వివాహబిహణము *vivāhabihanamu* వివాహబిహణం గోకంన్న చక్రవర్తి భండా రొఖం ఎ 80న్ను అందుల రికి వివాహమప్పుడు పట్టునేత్రకు బిహణం SII X, 239

వె

